# ప్రౌఢవ్యాకరణ వ్యాఖ్యానుశీలనము

- డా॥ అంబడిపూడి నాగభూషణం

1వ భాగం




MOHAN PUBLICATIONS

Mohanpublication.com

Granthanidhi.blogspot.in

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆరోగ్యాది అనేక విషయాలు తెలుసుకోండి... ఫేస్‌బుక్

మోహన్ పబ్లికేషన్స్

కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,

రాజమహేంద్రవరం – 533 101.

www.mohanpublications.com

# ప్రౌఢవ్యాకరణ వ్యాఖ్యానుశీలనము

## ( ప్రథమభాగము )

## సంజ్ఞా సంధి శబ్ద పరిచ్ఛేదములు

డాక్టర్

అంబడిపూడి నాగభూషణం

www.mohanpublications.com

# ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యానుశీలనము

## ప్రథమభాగము

ప్రణయనం - 2008 సంక్రాంతి

Book is available for free download at
www.archive.org

You can reach the author at:
bhushanam54@yahoo.co.in

డాక్టర్ అంబడిపూడి నాగభూషణం
డాక్టర్. కె.వి.కె. సంస్కృతకళాశాల,
అరండల్ పేట, గుంటూరు-2

ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారి మార్గనిర్దేశంలో కూర్చఁబడి
ఆచార్యనాగార్జునవిశ్వవిద్యాలయంనుండి
1985లో పిఎచ్.డి. పట్టం పొందిన
సిద్ధాంతవ్యాసగ్రంథం

www.mohanpublications.com

# నాంది

జననీజనకులు ఆదిలక్ష్మీప్రసాదులకు –

లక్షణాక్షరభిక్షఁ బెనిచి యాదరముతో నన్నివిషయములఁ
బ్రోత్సహించుచు నీగ్రంథరచనకు నిటువంటిగ్రంథములరచనకు
మూల మై, విద్యావంశమున జనకు లైన మాపూజ్యగురువర్యులు
డాక్టర్ బేతవోలు రామబ్రహ్మం గారికి – పాదాభివందనములు.

ఈగ్రంథము కూర్పునకుఁ దోడ్పడినగ్రంథములకును,
తత్తద్గ్రంథకర్తలకును,

అమూల్యము లైనయాయాగ్రంథముల నందించిన
ఆచార్య తూమాటి దొణప్ప గారికిని బ్రణతులు.

అనుమతించిన ఆత్మీయులు మాకళాశాల కరస్పాండెంట్
శ్రీ చెన్నావఝుల లక్ష్మీనరసింహమూర్తి గారికి,

ఈగ్రంథ మీరూపు దాల్చుట కెంతయు సహకరించిన మాకళాశాల
కరస్పాండెంట్ పూజ్యులు ఆచార్య బేతనభట్ల శ్యామసుందర్ గారికి,

పరిశోధనలో నగణ్య మైనసహాయసహకారప్రోత్సాహము లందించిన
మాకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యేలూరిపాటి అనంతరామయ్య గారికి,

సహకారశ్రమ నందిన గురువులు, గురుతుల్యులు
నైన మాకళాశాల అధ్యాపకబృందమునకు,

కావలసినగ్రంథముల నందించిన
కళాశాలగ్రంథాలయమునకును కృతజ్ఞతలు.

పరిశోధనావ్యాసంగములోఁ దోడు నిల్చిన
మాకళాశాల గుమాస్తా శ్రీ కొండూరు సుబ్బరామయ్య గారికి,

పూర్వప్రస్తుతశిష్యబృందమునకు అభినందనలు.
వ్యాకరణశాస్త్రముపై నభిమానము గలిగినవారికి,
అవసరము గలిగినవారికి,
ఇది ఏకొంచె మైన ఉపయోగించిన
ఈప్రయత్నము సార్థకమైన దని తృప్తిచెందువాడ. కృతజ్ఞతలు.

అంబడిపూడి నాగభూషణం

www.mohanpublications.com

# ప్రస్తావన

సత్యము శ్రేయము జనులకు
సత్యము దక్కొండు లేదు సద్ధర్మ మదే
యత్యలఘుతనఃఫల మిదు
నిత్యతఁ బాటిల్లు దాన నిఖిలార్థంబుల్ –

బహుజనపల్లి సీతారామాచార్యులు.

ఇప్పద్యమందలిగ్రంథకర్తయభిప్రాయములను వివరించుచో సుబోధిని బాలవ్యాకరణము హరికారికావళిగా సంస్కృతీకరింపఁబడి బాల. తన్మూలక మనునసత్యప్రచారము దిరస్కరించుటకే బ.సీ. ఇట్లు చెప్పినట్లు పెద్దల యభిప్రాయము వివరించినది. (3 పుట) కానీ సూత్రకర్తయభిప్రాయ మది యవు నని నిశ్చయముగాఁ జెప్పలేము. ఇతడు సూరిని గాని, సూరి వైయాకరణత్వ మును గాని యిటఁ బ్రస్తావింపకపోవుటే యందుకుఁ గారణ మనవచ్చును. ఇంక నట నట సూరియభిప్రాయములను దాను విమర్శించెను. కావున నట్టివానిని దిరస్కరింపక మంచిమనసుతో గ్రహించి భాషాజ్ఞానమను నర్థమును బొందఁ దగు నని సూచించె నేమో యని యనుమానము. గ్రంథర్త పీఠికలో 'ఇందలి లక్షణము లసాధారణము లనియు నియ్యది విద్యార్థుల కత్యంతోపకారక మనియు మంచిమనసుతోఁ బరికించువారల కెల్లఁ జక్కఁగాఁ దెల్లము కాఁగలదు. అనుట నిట స్మరింపఁదగును. మంచిమనసుతోఁ బరికించుట యనుదానిప్రస్తావనము పైయంశములనే సూచించుచున్నది. నిఖిలార్థములను బాటిల్లఁజేయు 'సత్యము' వలన నీగ్రంథము 'అత్యంతోపకార మగుట'ను గమనింపఁదగును గదా! గ్రంథకర్త కభిప్రాయ మేది యైనఁ గానిండు. సత్యప్రభావ మిందు సముచితముగా వర్ణితము.

సత్యాన్వేషణమునకై యత్నించుటయే యేతద్రచనాప్రయత్నమును. ఒక గ్రంథమునకుఁ బెక్కు వ్యాఖ్యలు వెలువడుటకు నందలిసామంజస్యాసామంజస్య వివరణముతో గ్రంథకర్త్రభిప్రాయమును బ్రకటింపఁబూనుటయే కారణ మనఁ దగును. ప్రౌఢవ్యాకరణమునకును వెలువడినవ్యాఖ్యలు ప్రయత్నమున నుత్తరోత్తరము గా బహుధా శ్రమించినవి. తదనుశీలనమునందు నిట నదియే లక్ష్యము.

www.mohanpublications.com

ఇంతటితో నిది సమగ్ర మనియు నింకఁ జెప్పవలసిన దేమియు లే దనియుఁ జెప్ప సాహసింపలేము. తరువాతివారి కేతత్ప్రయత్నమునఁ గొంతవఱ కేని బ్రాతిపదికముగా నిలువఁగలిగిన నీప్రయత్నము సఫలమే.

వివిధవ్యాఖ్యలను బరిశీలించుచో నందలిసిద్ధాంతము లంగీకారయోగ్యము లైనతావుల నిందుఁ బునరుక్తము చేయఁదలపలేదు. అభిప్రాయభేదము గల్గిన సందర్భములనే గ్రహించుట యందువలననే. కావున నన్యథాభావన కవకాశము లే దని మనవి.

ఇయ్యది వ్యాఖ్యానముగా వ్రాయఁదలపెట్టినది గాదు. కావున మూలగ్రంథము నందలిసూత్రక్రమము యథాతథముగా ననుసరింపలేదు. తోఁచినమేరకు సందర్భ సామ్యము ననుసరించి యాయైలక్షణముల నాయాపరిచ్ఛేదములందుఁ గలుపుట జరిగినది.

మూలగ్రంథము నెత్తివ్రాయఁదలపలేదు. లక్ష్యములవివరములు మూల గ్రంథముననే గుర్తింపఁదగును. ఇట్టిప్రయత్నమువలన గ్రంథవిస్తృతి కొంత యేని దగ్గు నని యభిప్రాయము.

అనుశీలములో నభిప్రాయభేదములయెడ సరళమార్గము పూనికతో నాశ్రితము. ఎట నేఁ బారుష్యస్ఫూర్తి కలిగిన నది యనుద్దిష్టముగా గ్రహింప వేఁడికోలు. ఇట్టి అభిప్రాయముతోను, ప్రధానలక్ష్యము వ్యాఖ్యాగతవిషయములను బరామర్శించుటే కావునను, గ్రంథభాగమున వ్యాఖ్యాతలకు మాఱుగా వ్యాఖ్యలపేర్లే యుద్ధృతములు.

శ్రద్ధ చూపినను దప్పులు దొరలక తప్పదు. యథాశక్తి సరిచేయఁ బ్రయత్నము జరిగినది. కంటఁబడక తప్పినవాని నుపేక్షించి యభిప్రాయమునౌచిత్యమును బరిగ్రహింపఁ గోరిక.

ఇంక రంగమునఁ బ్రవేశింతము –

www.mohanpublications.com

# ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యానుశీలనము

## ప్రథమభాగము

### విషయసూచిక

1. నాంది 2. ప్రస్తావన

అకారాదిసూత్రానుక్రమణిక 10

**ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యానపరిచయాదికము** 21

1. త్రిలిఙ్గలక్షణశేషము 23
   1. గ్రంథావతరణము 23
   2. గ్రంథస్వరూపస్వభావాలు 27
2. త్రిలిఙ్గలక్షణశేషము–నామసార్థక్యము 29
   1. చింతామణిశేషము 31
   2. వికృతివివేకశేషము కాదా 33
   3. ఇతరాధారములు 53
   4. బాలవ్యాకరణమాత్రశేషమా 65
   5. త్రిలింగలక్షణశేషము – స్వాతంత్ర్యము 69
3. ప్రౌఢవ్యాకరణము – నామసార్థక్యము 72
4. వ్యాఖ్యానము 76
5. ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యానములు 79
   1. కుమారదేవపండితీయము 79
   2. సుబోధిని 80
   3. తత్త్వబోధిని 81
   4. బాలప్రౌఢవ్యాకరణసర్వస్వము 5. ఘంటాపథము 82
   6. సుగమబోధిని 7. లఘువ్యాఖ్య 84

www.mohanpublications.com

# సంజ్ఞాపరిచ్ఛేదము (85-187)


1. ఆంధ్రవర్ణములు 85
   (ఌా)కారము 89
   శకటరేఫము 90
   క్షకారము 92
2. కారేఫప్రత్యయములు 92
3. హ్రస్వమునకు దీర్ఘము 99
4. దీర్ఘము 103
5. రాజు 106
6. రాజు వైకృతమా? 110
7. ద్రుతము 116
8. అకప్రత్యయాంతము 138
9. తద్భవములు-అలఘురేఫము 143
10. లఘురేఫ కలఘురేఫము 145
11. అలఘురేఫకు లఘురేఫము 147
12. కారము 149
13. కోట - పేఁట 153
14. కఱకంఠుడు 158
15. ప్రాణగొడ్డము 168
16. కపిలము - కవిల 172
17. గ్రామ్యము - ప్రయోగార్హత 178
18. అనుకరణరహిత సంస్కృతప్రయోగము 181
18. రెన్నాళ్లు 335


# సంధిపరిచ్ఛేదము (188 -379)


1. ద్వితీయావిభక్త్యుకార సంధ్యభావము 185
2. క్త్వార్థకేకారసంధి 195
3. ద్రుతద్విత్వము 204
4. పెన్వాదిద్విత్వము 221
5. ఆర్యాద్యర్థకపరకసంధి 232
6. చిట్టడవి 243
7. గసడదవాదేశము 249
8. ద్రుతమునకు మకారము 257
9. నిగాగమమునకు బిందువు 270
10. నవర్ణకము - బిందువు 273
11. ఎల్ల - అవ్యయమా 276
12. తామరపాకు 289
13. ముగాగమము 294
14. నుగా(మా)గమలోపము 296
15. పూ 300
16. నుమాగమాదులు 310
17. నెఱ-నెఱి 333
19. చన్నే - ఉన్నే 341
20. స్వరలోపము 346

www.mohanpublications.com
21. నిలస్వరలోపము 350
22. లురువర్ణకములు - ఉత్వలోపము 355
23. మిలోపము 360
24. మధ్యమములోపము 362
25. కృతహ్రస్వదీర్ఘము 367
26. ఇమ్మునకు - ఈ 375
27. రాపొందు 378

# శబ్దపరిచ్ఛేదము (380-685)

## నామప్రకరణము (381-557)

1. శబ్దద్వైవిధ్యము 382
2. విశేష్యము - విశేషణము 385
3. షడ్విధవిశేషణములు 387
4. విశేష్యము లగువిశేషణములు 390
5. విశేష్యవిశేషణముల వ్యత్యాసము 394
6. ఉభయములు 398
7. విశేష్యలక్షకవిశేషణములు 399
8. వ్యవధానము 399
9. విశేష్యప్రాధాన్యము 402
10. విశేష్యము - పశ్చాద్వ్యాప్యత 404
11. ఓ - వ్యవధానము 408
12. రోశబ్దము 413
13. కాన - అల 417
14. ఇగా 421
15. ఇయ - ఇత్వలోపము 426
16. చేయి మొ. హ్రస్వద్విత్వాలు 429
17. విధము 436
18. అర్ఘువు మొ. 441
19. రాహు - బాహు 447
20. విశ్వకర్ముఁడు 451
21. మల్లురు 453
22. చూపఱు 457
23. ఎడ్లు - దేవళ్లు 458
24. బహువచనాంతతుల్యనామము - బహువచనము 460
25. కుపరకనగాగమాభావము 467
26. కంటెపరకనగాగమము 472
27. అందుపరకనగాగమము 474
28. ఉన్లోపము 480
29. నిత్యైకవచనాంతములు 488
30. బహువచనాంతతుల్యములు 499
31. నిత్యబహువచనాంతములు 500
32. పూజ్యార్థము-బహువచనము 508
33. పూజ్యతాతిశయము - ఆత్మార్థకప్రయోగము 511

www.mohanpublications.com

34. సంబంధము - బహువచనము
35. కిమేకార్థకములు - బహువచనము 515
36. గారు 519
37. వారు 527
38. అర్థవిశేషములు - ద్విరుక్తి 538
39. ధ్వన్యనుకరణశబ్దాలు - ద్విరుక్తి 541
40. క్రియావ్యవహితత్వము 543
41. నుశబ్దము 546

## సర్వనామప్రకరణము (558-685)

42. అంతాదులు 558
43. అన్ని - మొ. 561
44. అందఱు - మొ. 565
45. త్రికము - మహదమహద్రూపాలు 569
46. లులలకు రురలు 570
47. ఇత్వము 574
48. త్రికము - పూజ్యార్థకరూపాలు 576
49. ఏవాఁడు - ఆయది 580
50. ఎవ్వఁడు 582
51. అది - అవి అమహద్రూపాలు 585
52. ఏ, ఒక - మహతీరూపాలు 596
53. యుష్మదాద్యర్థకవిశేషములు 606
54. ఏకార్థకరూపాలు 613
55. సంఖ్యావాచకములు - గువర్ణాగమము 624
56. బిందుపూర్వకడకారము 627
57. అంత్యాక్షరలోపము 630
58. ఇరుగురు 59. ఇద్దరు 637
60. ముగురు - పలుగురు 638
61. పదునొకఁడు మొ. 642
62. యువర్ణవ్యవహితత్వము 644
63. పలుగుంఁడ్రు 647
64. అవ కగు 660
65. ఏఁడీ మొ. 661
66. ఆశబ్దము - అర్థశూన్యత 664
67. నామపునర్గ్రహణము - తచ్ఛబ్దము 665
68. నామాదిపునర్గ్రహణము - ఆత్మార్థకము 669
69. ఆత్మార్థకము - అర్థవిశేషములు 677
70. తదాదులు - స్వయమర్థము 679
71. అంత - స్వయమర్థము 681
72. అంతట - పృథగర్థము 683
73. ఒక - అల్పార్థము 684
74. అనిర్దిష్టార్థము 685

www.mohanpublications.com

# అకారాదిసూత్రానుక్రమణిక


| | | |
|---|---|---|
| శబ్ద. 88 | అంతాదులకు వారు పరం బగుచో వాకు లోపంబును రులలకు ఋఌ లాదేశంబు లగు. | 591 |
| శబ్ద. 35 | అందఱ్వాదులు నిత్యబహువచనాంతంబులు. | 496 |
| సంజ్ఞా. 8 | అకప్రత్యయాంతావ్యయంబు కళయు. | 136 |
| శబ్ద. 112 | అత్యంతార్థంబునందు నగు. | 535 |
| శబ్ద. 36 | అదరులు లోనగుశబ్దములును. | 498 |
| శబ్ద. 62 | అది యిది యెది యనువానికిఁ దృతీయాసప్తమ్యేకవచనంబులయందు దాన దీన దేన ననియు, వానిబహువచనంబులయందు వాన వీన వేన ననియు రూపంబు లగు. | 589 |
| సంధి. 13. | అనుకొను లోనగుధాతుజవిశేషణంబులయంత్యోకారంబునకు హల్లు పరం బగునపుడు లోపం బగు. | 343 |
| శబ్ద. 52. | అమహదర్థంబున భిన్నవస్తుసముదాయం బర్థం బగుచో నేకవచనంబున నంతాదులతకారంబునకు ద్విరుక్తనివర్ణం బగు. | 557 |
| శబ్ద. 61. | అయ్యది తృతీయాదివిభక్తులు పరంబు లగుచో నాగమంబుగా నగు. | 587 |
| శబ్ద. 65. | అయ్యది యేకత్వంబున సమాసగత షష్ఠ్యంతయత్కిమర్థకాన్యైకార్థకశబ్దంబులపయి నగు. | 593 |
| శబ్ద. 5. | అయ్యది యేకాంతంబు మహద్విశేష్యకంబు సమస్తంబు కాదు, వ్యస్తం బగుచో బహువచనాంతం బగు. | (చూ. కారక) |
| శబ్ద. 25 | అర్ఘాదులకడయచ్చున కుత్వంబును, మీఁద వువర్ణకంబును వైకల్పికంబుగా నగు. | 438 |
| శబ్ద. 42. | అర్థవిశేషంబునం దేకత్వంబునను గొన్నిశబ్దములమీఁద వారు చూపట్టెడు. | 531 |
| ముక్త. 2. | అలఘురేఫము లుప్తాచ్క మగుచో లఘురేఫం బగు. | 145 |
| సంజ్ఞా. 1 | ఆంధ్రభాషకు వర్ణంబు లేఁబదియైదు. | 83 |
| శబ్ద. 56. | ఆఈఏశబ్దములకుఁ బూజ్యతయందు మహదేకవచనంబునఁ దవర్ణాగమంబును, వానిదీర్ఘంబునకు వికల్పముగా హ్రస్వంబును, | |

www.mohanpublications.com


మహత్యేకవచనంబున వానికంటెఁ బరం బయిన అక అప అమ
శబ్దంబులతొలియకారమునకు లోపంబును,
తుదియకారంబున కెకారాదేశంబు నగు. 572

శబ్ద. 53. ఆఈశబ్దములకును, ఏశబ్దమునకును మహదర్థమున నన్నివిభక్తుల
యందును వకారంబు నిత్యంబుగాను, వైకల్పికంబుగాను,
అమహదర్థమునం బ్రథమేతరవిభక్తులయందు
వచనద్వయంబునం గ్రమంబునం దకార వకారంబులు
నిత్యముగాను బూర్వాగమంబు లగు. 565

శబ్ద. 57. ఆఈశబ్దములును ఏశబ్దమును నమహదర్థంబునం బ్రథమావిభక్తి పరం
బగునపుడు నిత్యముగాను, వైకల్పికముగాను
గ్రమంబున హ్రస్వంబు లగు. 567

శబ్ద. 78 ఆత్మార్థం బొకానొకచో నామాస్మదర్థాభిధాయియు నగు. 673

శబ్ద. 111. ఆదరార్థంబునం ద్విరుక్తి యగు. 534

సంధి. 23. ఆమ్రేడితంబు పరం బగునపుడు కృతహ్రస్వంబునకు దీర్ఘం బగు. 364

శబ్ద. 55 ఇట నే హ్రస్వం బగు. అగుచో వాదీర్ఘంబునకు హ్రస్వంబును
ద్విత్వంబునకు లోపంబును, విభాష నగు. 578

సంధి. 2. ఇప్రత్యయాంతావ్యయంబునకు సంధియుఁ జూపట్టెడి. 193

సంధి. 21. ఇయ్యవి క్రియావ్యవహితంబులు నగు. 540

శబ్ద. 97. ఇరు రెండున కాదేశం బగు. 633

శబ్ద. 51 ఈ ఏ ఒక శబ్దములకంటెం బరం బయినయంతశబ్దమునకారంబునకు
లోపం బగు. అగుచో నీయేలదీర్ఘమునకు హ్రస్వమును,
ఒకకు వర్ణవ్యత్యయసంహితలు నగు. 554

శబ్ద. 21 ఉదంతము లగునమహత్తుల కందువర్ణకంబు పరం బగునపుడును
నగాగమంబు కొన్నియెడలఁ గానంబడియెడి. 470

శబ్ద. 106. ఊరుచోటుమేన్వాదు లున్లుగ్విషయంబులు. 477

శబ్ద. 83. ఎక్కటి యొక్కటి. 619

శబ్ద. 50. ఎద్దు దేవరశబ్దములకు లులలు పరంబు లగునపుడు
దకారంబునకు డకారంబును, డకారంబునుత్వంబునకు లోపంబును

www.mohanpublications.com
వికల్పముగాను, రేఫమునకు ళకారమును,ళకారంబునత్వంబునకు
లోపంబును నిత్యముగాను గ్రమంబుగ నగు. 457
శబ్ద. 101. ఎనిమిదినివర్ణంబున కత్వం బగు. 632
శబ్ద. 70. ఎవ్వరితాదులందలిరివర్ణంబునకు లోపంబు విభాష నగు. 599
శబ్ద. 87. ఏఁడేరేదేవిశబ్దంబు లర్థవిశేషంబునం దీకారాంతంబు లగు. 658
సమా. 24. ఒకండ్వాదులు పరంబు లగుచో దఅచుగ నున్ బది కగు. 639
సంజ్ఞా. 3. ఒకచో హ్రస్వంబు దీర్ఘం బగు. 94
శబ్ద. 84. ఒకశబ్దం బొక్కచో నల్పార్థకం బగు. 681
క్రియా. 2. ఒకానొకచోఁ దద్ధర్మార్థకంబు లగు నుండు చను చేరు కొనులు
ప్రశ్నార్థకైకారపరకంబు లగునపుడు వానికడయచ్చులకు లోపంబు
విభాష నగు, అగుచో నుండుడకారంబునకు నకారం బగు. 332
సంజ్ఞా. 5 ఒకానొకచో జకారం బుభయంబు నగు. 104
శబ్ద. 85 ఒకా నొకచో ననిర్దిష్టార్థమం దొకశబ్దమునకుం
బూర్వాగమం బగు. 681
సంజ్ఞా. 15. ఒకానొకచో ననుకరణవిరహితంబుగ
సంస్కృతవాక్యంబు గానంబడియెడి. 179
శబ్ద. 98. ఒకానొకచో నిరుగురున కిద్దఱాదేశం బగు. 634
క్రియ. 11. ఒకానొకచో రండుపొండులకు రాపొం డనియు
రూపంబు గానంబడియెడి. 375
శబ్ద. 8. ఒక్కచో విశేషణంబులును విశేష్యంబు లగు. 387
శబ్ద. 76 ఒక్కొకచో నామంబె యగు. 663
శబ్ద. 9. ఒక్కొకచో విశేష్యవిశేషణంబులు వ్యత్యస్తంబులు నగు. 391
శబ్ద. 80 ఒక్కొకశబ్దంబులయత్వంబున కొత్వంబు విభాష నగు. 610
శబ్ద. 81 ఒక్కొకాదులకు రువర్ణకంబు పరం బగునపుడు..... 611
శబ్ద. 13. ఓశబ్దం బొక్కచో సంబోధ్యవాచకమునకు ముం
దితరశబ్దవ్యవహితం బయి కానంబడియెడి. 405
శబ్ద. 105. ఔపవిభక్తికాంతంబు లగుచేయినేయి లోనగుశబ్దంబుల
యాద్యచ్చునకు హ్రస్వంబును మీఁదిహల్లునకు ద్విత్వంబును

www.mohanpublications.com

| | | |
|---|---|---|
| | ప్రథమైకవచనంబునందు వైకల్పికంబుగ నగు. | 426 |
| శబ్ద. 20. | కంటెవర్ణకంబు పరం బగునపుడును గొన్నియెడల నగాగమంబు చూపట్టెడి. | 468 |
| శబ్ద. 30. | కతిపయసంభారవాచకశబ్దములును. | 490 |
| సంజ్ఞా. 13. | కపిలశబ్దభవము కవిలశబ్దం బొందు గానంబడెడి. | 170 |
| శబ్ద. 79. | కర్తృబహుత్వంబునఁ దనతనకుఁ దమతమయు నగు. | 670 |
| సమా. 27. | కఱకంఠుఁడు బహువ్రీహి. | 156 |
| సంజ్ఞా. 10. | కారము క్షారశబ్దభవము. | 147 |
| శబ్ద. 47. | కిమేకార్థకశబ్దంబులు క్రమంబుగ నజ్ఞాతవస్తూద్దేశ్యప్రశ్నమునందును నిర్దిష్టస్త్రీపురుషాన్యతరప్రశ్నమునందును నిర్దిష్టస్త్రీపురుషాన్యతరగ్రహణమునందును అనిర్దిష్టస్త్రీపురుషాన్యతరవ్యాహారమునందును దఱచుగ బహువచనాంతం బగు. | 512 |
| శబ్ద. 19. | కువర్ణకంబు పరం బగునపుడు కవిత్రయంబువారిప్రయోగంబులం దక్కఁ దక్కినమహాకవిప్రయోగంబులందునుం గొన్నియెడల నగాగమంబు చూపట్టదు. | 463 |
| శబ్ద. 95. | కొండొకయెడ ఋఌవర్ణకములు పరం బగునపుడు నత్వం బగు. | 454 |
| సంధి. 10. | కొన్నిచోట్ల షష్ఠీసమాసంబునం దుకారంబున కచ్చు పరం బగునపుడు నుగాగమంబునకు లోపంబు నగు. | 294 |
| శబ్ద. 34. | కొన్నియవ్యయంబులు బహువచనాంతతుల్యంబులు నగు. | 496 |
| సంధి. 5. | కొన్నియెడలఁ దెనుఁగులమీఁది సాంస్కృతికకతపలకు గదవలు గానంబడియెడి. | 246 |
| సంధి. 3. | కొన్నియెడలఁ బ్రామాణికప్రయోగంబులం ద్రుతంబున కచ్చు పరం బగుచో ద్విత్వంబు చూపట్టెడి. | 202 |
| శబ్ద. 113. | కొన్నియెడలం ద్వరితానాదరార్థంబులు రెంటను నగు. | 536 |
| సంధి. 6. | కొన్నియెడల ద్వంద్వంబునం బదంబుమీఁదిచతపలకు సదవలు గానంబడవు. | 250 |
| శబ్ద. 103. | కొన్నియెడల నవ కగు కానంబడియెడి. | 677 |

www.mohanpublications.com
సంధి. 15. కొన్నియెడల నవర్ణంబు పరం బగునపుడు
పూర్వపదాంత్యడకారంబు నకారం బగు. 332
సమా. 26. కొన్నియెడల నీసమాసపదంబులు యువర్ణవ్యవహితంబులు నగు. 640
శబ్ద. 54. కొన్నియెడల మహదర్థంబున నేశబ్దంబునకు వాఁడు వారును,
అమహదర్థంబుం ద్రికంబున కదియవులును స్వార్థమున
నేకబహువచనంబులం గ్రమంబుగ ననుప్రయుక్తంబు లగు. 576
శబ్ద. 69. కొన్నియెడల రేఫసంయుక్తవర్ణంబుముందటి
యొక్కాదుల కోత్వం బాదేశం బగు. 600
శబ్ద. 109. కొన్నియెడలషష్ఠ్యంతతదాదిశబ్దపూర్వకంబులు గాకయు
నవి స్వయమర్థకంబు లగు. 656
శబ్ద. 114. కొన్నిశబ్దంబు లర్థవిశేషంబున ద్విరుక్తంబు లయి
యదంతంబులు నగు. 536
సంజ్ఞా. 11. కోటపేఁటలు వైకృతములు. 151
శబ్ద. 38. క్రీడావిశేషవాచకశబ్దములును. 502
సమా. 7. క్రొత్తాదులు లుప్తశేషంబులు దేశ్యంబులతోడంబలెఁ
దత్సమంబులతోడం గొన్నియెడలఁ గర్మధారయం బగు. 318
శబ్ద. 33. గుణరసవాచకము లయినదేశ్యవిశేషణశబ్దములును. 493
సమా. 14. గుణవాచకంబు క్రియావిశేషణం బగుచో నొక్కెడ నవర్ణకంబునకు
బిందువు గానంబడియెడి. 270
సమా. 13. గుణవాచకంబులు కొన్నింటినిగాగమంబునకుఁ
బరుషంబు పరంబు లగునపుడు బిందు వగు. 267
సంజ్ఞా. 14 గ్రామ్యంబు తత్తజ్జాతివర్ణనంబునం బ్రయోగార్హం బగు. 176
సంధి. 4. చిట్టడవిఁ జిట్టి. 241
శబ్ద. 18. జడపదంబుమీఁదితోడకు మెయిమైలు విభాష నగు. (చూ. కారక)
సంజ్ఞా. 16. జయపదం బనుకరణవిరహితంబ తఱచుగ నగు. 183
శబ్ద. 82. టివర్ణం బమహదర్థంబున నొక్కఁడాదులడువర్ణకంబునకు
విభాష నగు. 617
శబ్ద. 41. డుమంతంబు లగుతత్సమాదిశబ్దంబులకుం గొన్నింటికి
ద్వితీయాబహువచనంబు మీఁదం బూజ్యతయందు

www.mohanpublications.com
గారునకు మాఱుగ వా రగు. 523

సంజ్ఞా. 9. తద్భవములందును నలఘురేఫము గలదు. 141

సంధి. 9. తఱచుగఁ గర్మధారయసమాసంబునం బెన్వాదులకడహల్లున
కచ్చు పరం బగునపుడు ద్విత్వంబు గానంబడియెడి. 219

శబ్ద. 37. తఱచుగ ధాన్యవాచకశబ్దములును. 501

శబ్ద. 39. తఱచుగా స్త్రీసమంబు లగుదేశ్యశబ్దములకుఁ గడపలఁ
గొన్నింటి కేకవచనంబునం బూజ్యతయందు గారుశబ్దం బగు. 515

శబ్ద. 68. తవర్ణకంబు పరం బగుచో రేఫంబుమీఁదియిత్తునకు
లోపంబు విభాష నగు. 598

శబ్ద. 64. తవర్ణకంబు స్వార్థకం బగు. 512

సంధి. 8. తామర కాకు పరం బగునపుడు పుగాగమం బగు. 287

శబ్ద. 74 తాము తమరు తారు నగు. 607

శబ్ద. 22 తెనుఁగునం గొన్నితత్సమదేశ్యశబ్దములకంటెం బరంబుగ
నేకవచనంబున నీచత్వద్యోతకం బయి యిగా యనునొక్కశబ్దంబును,
దానిపై డువర్ణకాదులునుం జూపట్టెడి.
సంబోధనంబున డువర్ణకంబు చూపట్టదు.
తుదిదీర్ఘంబునకు హ్రస్వంబు వైకల్పికంబు. 418

శబ్ద. 10. తెనుఁగునం గొన్నిశబ్దములు విశేష్యవిశేషణంబు
లుభయంబును నగు. 395

శబ్ద. 58 త్రికంబున కమహదర్థంబునం బ్రథమైకవచనబహువచనంబులం
గ్రమంబుగ దివివర్ణకంబు లగు. 583

శబ్ద. 66. దానియత్వంబున కిత్త్వైత్వంబులు పర్యాయంబున నగు.
ఆదేశౌత్వంబుమీఁదిదాని కెత్వంబు రాదు. 597

సంజ్ఞా. 4. దీర్ఘంబు దీర్ఘంబ. 101

ముక్త. 1 దీర్ఘపూర్వక మగునలఘురేఫము
హ్రస్వపూర్వక మగుచో నలఘురేఫం బగు. 143

శబ్ద. 48 దేశ్యంబునం గొన్నియెడల మహన్మహత్యర్థకబహువచనాంతనామంబులపై
మఱల బహువచనప్రత్యయంబులు చూపట్టెడు. అచ్చో వారు వీరు మీరు

www.mohanpublications.com

| | | |
|---|---|---|
| | శబ్దంబులయంత్యోకారంబున కకారం బగు. | 484 |
| శబ్ద. 15. | దేశ్యంబునం గొన్నియెడల స్త్రీవాచకస్త్రీసమంబు లగు సంబోధ్యవాచకశబ్దంబులమీఁద నేకవచనంబునఁ గానశబ్దం బొందును, అల యనునవ్యయం బొందును గానంబడియెడి. అల దీర్ఘాంతంబు నగు. | 413 |
| శబ్ద. 28. | దేశ్యంబునం దక్కడాదులు నిత్యైకవచనాంతములు. | 457 |
| శబ్ద. 90 | ద్వితీయాదులం దసంయుక్తరవర్ణకంబునత్వంబున కిత్వంబు తఱచుగ నగు. | 570 |
| శబ్ద. 40. | ద్వితీయాదులందు రు రి యగు. | 521 |
| శబ్ద. 60 | ద్వితీయైకవచనబహువచనంబుల రెంటను వివర్ణకం బగు. | 585 |
| శబ్ద. 23. | ద్విత్వయుక్తలాంతంబుమీఁదిలులలకు రుర లాదేశంబు లగు. | 450 |
| ముక్త. 3 | ద్విత్వరహితం బగుద్వితీయావిభక్తియుకారమున కచ్చు పరం బగుచో సంధి రాదు. | 186 |
| సంధి. 20. | ధ్వన్యనుకరణశబ్దంబులు ద్విరుక్తంబుల యగు. | 537 |
| సంధి. 19. | ధ్వన్యనుకరణశబ్దముల కనుధాతువు పరం బగుచోఁ గొన్నియెడల ముగాగమం బగు. | 291 |
| సంజ్ఞా. 7. | నకారం బసాధారణంబు ద్రుతంబు. | 114 |
| శబ్ద. 77 | నామతదేతద్వ్యత్క్రిమర్థంబులుకుం బునర్గ్రహణంబునఁ బ్రథమాద్యంతమయి పూర్వపరంబులుగ నాత్మార్థం బభిహితం బగు. | 666 |
| శబ్ద. 115. | నామపదంబు లార్యాద్యర్థపరకంబు లయి వ్యతిరేకవ్యంజకప్రశ్నార్థకంబు లగు. | (చూ. క్రియ.) |
| శబ్ద. 75 | నామపునర్గ్రహణంబున భిన్నంబు నభిన్నంబు నయి తచ్ఛబ్దార్థంబు తత్పర్యాయం బగు. | 662 |
| శబ్ద. 116. | నామసర్వనామంబులకును గళ లగునవ్యయంబులకును గడపల సముచ్చయార్థవిశేషపాదపూరణంబులయందు నుశబ్దంబు తఱచుగ నగు. కళ లగుననుదంతశబ్దములమీఁద నయ్యది యువర్ణపూర్వకంబుగ విభాషగ నగు. మఱియు లాగమాంతబహువచనంబుమీఁదను సముచ్చయమునం జూపట్టెడి. | 542 |

www.mohanpublications.com
శబ్ద. 73. నిన్ను నన్నుఁ దన్ను వీనియందలిద్విత్వమున కేనియు, ద్విత్వయుక్త
నువర్ణంబున కేనియు మిమ్ము మమ్ముఁ దమ్మువీనియందలి
ద్విత్వంబునకును లోపంబు వైకల్పికంబు. 605
సంజ్ఞా. 2 నిర్దేశవిధానోచ్చారణంబులం దఱచుగ 'అ'వర్ణాదులు
కారప్రత్యయాంతంబులును రవర్ణ మిఫప్రత్యయాంతంబు నగు. 96
శబ్ద. 71. నీమీనేమేహల్లులకు లోపంబు విభాష నగు. 603
సంధి. 14 నెన్నడాదులన్ నెఱి దగు. 330
శబ్ద. 6. పదాద్యగతం బాశబ్దం బమహదర్థకంబు
సమస్తంబు వ్యస్తంబు నయి కొన్నియెడల నర్థశూన్యం బగు. 660
సమా. 23. పదికి రెం డిరు దొమ్మిదులు పరంబు లగునపుడు
బిందుపూర్వక దకారంబును, ద్విరుక్తనివర్ణంబును,
బిందువును గ్రమంబున దివర్ణంబున కగు. 644
శబ్ద. 102. పదియిత్వంబున కుత్వం బగు. 626
సమా. 26. పది యుత్తరపదం బగుచోఁ బూర్వపదంబుదీర్ఘంబునకు హ్రస్వం బగు.
ఏను నేకు రాదు. 649
సమా. 24. పది యుత్తరపదం బగుచో నేనుదొమ్ముల నుమ్ములకు బిందువును
ఎని కెనును, ఏడునకు వర్ణవ్యత్యయంబును,
ఆపరుషంబునకు సరళంబును గ్రమంబుగ నగు. 647
శబ్ద. 96 పలుశబ్దంబునకు రురలు పరంబు లగునపుడు గువర్ణంబును,
వలయుచో మీఁద బిందుపూర్వకడకారంబును విభాష నగు. 653
శబ్ద. 43. పూజ్యతయం దొక్కచో నామతదేతద్యుష్మదస్మచ్ఛబ్దంబుల
యేకవచనంబునకు బహువచనం బగు.
అగుచో సంబోధ్యవాచకంబు బహువచనాంతంబు కాదు. 504
శబ్ద. 45 పూజ్యతాతిశయంబున యుష్మదర్థబహువచనంబునకు మాఱుగ
నాత్మార్థబహువచనంబు ప్రయుక్తం బగు. 507
సంధి. 11. పూ పూవు. 298
శబ్ద. 7. ప్రధానంబు పశ్చాద్వాచ్యం బగు. 401
సంజ్ఞా. 12. ప్రాణగొడ్డ మగ్రామ్యంబు నాఁ దగు. 166

www.mohanpublications.com
శబ్ద. 100. ప్రాప్తహ్రస్వంబు లగుమూడేలమీఁదివర్ణంబులకు
ద్విత్వంబు బహుళంబుగ నగు. 636
క్రియ. 11. ప్రార్థనాదులం దన్ప్రత్యయాంతక్రియలమీఁదియిమ్మన కీకారంబు
విభాష నగు. 372
సంధి. 22. ప్రాసంబున మకారంబు పరం బగుచో
ద్రుతంబునకు మకారాదేశం బగు. 254
శబ్ద. 72. బహుత్వంబున మేకు నే విభాష నగు. 605
శబ్ద. 94 బిందుపూర్వకడకారంబు పరం బగుచోఁ
దుదియిత్తోత్వముల కత్వం బగు. 625
సంధి. 18 మధ్యమపురుషమువర్ణకంబున కచ్చు పరం బగునపుడును
గొన్నియెడల లోపంబు చూపట్టెడి. 359
శబ్ద. 17. మహత్సమూహార్థకశబ్దం బమహత్కార్యయుక్తం బయ్యుఁ
దద్విశేషణక్రియలు మహత్కార్యయోగ్యంబులు విభాష నగు. (చూ. కారక)
శబ్ద. 104. మహద్విశేషణసంఖ్యావాచకంబులకుం
గొన్నియెడల నమహత్కార్యంబు చూపట్టెడి. (చూ. కారక)
శబ్ద. 49. ముత్తియశబ్దేతరంబులయందును దఱచుగ
నిత్యలోపంబు గానంబడియెడి. 423
సంజ్ఞా. 6. రాజు వైకృతం బని కొంద ఱందురు. 108
శబ్ద. 26. రాహుబాహుశబ్దంబుల కంతట వువర్ణకలోపంబు వైకల్పికంబు. 444
శబ్ద. 93 రురవర్ణకంబులు పరంబు లగునపుడు కొన్నింటికి నిత్యముగాను,
గొన్నిటికి వైకల్పికముగాను బిందుపూర్వకడకారంబు
పూర్వాగమం బగు. 623
శబ్ద. 91 రురవర్ణకంబులు పరంబు లగునపుడు సాధారణంబుగ
సంఖ్యావాచకంబులకు గువర్ణంబు పూర్వాగమం బగు. 620
శబ్ద. 67 రేఫసంయుక్త బగుచో
నొక్కొకశబ్దంబులమీఁదితకారంబున కుత్వంబు నగు. 601
శబ్ద. 14. రోశబ్దం బొండు సంబోధనంబున స్త్రీవాచకంబునకుఁ బరంబుగ నగు.
అయ్యది హ్రస్వాంతంబును నయ్యెడి. 410

www.mohanpublications.com
| | | |
|---|---|---|
| శబ్ద. 30. | లోహవాచకశబ్దములును. | 490 |
| శబ్ద. 89 | వాలోపంబుతఱి వానితకారంబునకు దకారం బగు. | 561 |
| శబ్ద. 24. | విధాశబ్దంబు సంస్కృతంబునం బుంలింగంబు నగు. | 435 |
| శబ్ద. 99. | విభక్తి పరం బగుచో మూఁడునాలుగులదీర్ఘంబునకు హ్రస్వంబు బహుళంబుగా నగు. | 635 |
| శబ్ద. 12. | విశేషణంబులు కొన్నియెడల విశేష్యలక్షకంబులు నగు. | 396 |
| శబ్ద. 11. | విశేషణంబులు కొన్ని వ్యవహితంబులు నగు. | 396 |
| శబ్ద. 6. | విశేష్యంబు ప్రధానం బితరం బప్రధానంబు. | 399 |
| శబ్ద. 3. | విశేషణము జాత్యాదిభేదంబుచే షడ్విధంబు. | 384 |
| శబ్ద. 2. | విశేష్యము నా విశేషణముచేఁ దెలుపఁబడువిశేషము కలది. విశేషణము నా జాత్యాదివిశేషములను దెలుపునది. | 382 |
| శబ్ద. 27. | విశ్వకర్ముఁ డనియు రూపంబు. | 448 |
| శబ్ద. 1. | శబ్దములు విశేష్యములు విశేషణము లని ద్వివిధంబులు. | 379 |
| సంధి. 1. | శ్రేష్ఠతావాచకంబు లగునార్యాంబాద్యర్థకశబ్దంబులు పరంబు లగుచో నన్ని యచ్చులకు సంధి నిత్యము. | 230 |
| సంధి. 17. | షష్ఠీసమాసమందలినిలలమీఁదియచ్చులకు హల్లు పరం బగుచోఁ గొన్నియెడల లోపంబు గానంబడియెడి. | 347 |
| శబ్ద. 108. | షష్ఠ్యంతతదేతద్యుష్మదస్మదాత్మశబ్దపూర్వకంబు లగుప్రథమాంతతదాది శబ్దంబు లవధారణార్థకాంతంబులు తఱచుగ స్వయమర్థకంబు లగు. | 676 |
| శబ్ద. 108. | షష్ఠ్యంతతదేతద్యుష్మదస్మదాత్మశబ్దపూర్వకం బంతటశబ్దంబు పృథగర్థకం బగు. | 679 |
| శబ్ద. 4. | సంఖ్యాప్రయుక్తవిశేషణ మేకాంతం బయి యమహద్విశేష్యక మయ్యుఁ దదంశాంతం బయి మహదమహద్విశేష్యక మయ్యు సమస్తంబు వ్యస్తంబు నగుచో విశేష్యంబు క్రమంబుగ నుత్తరపదంబు నేకవచనాంతంబును, పూర్వపదంబు బహువచనాంతంబు నగు. | (చూ. కారక.) |
| శబ్ద. 92 | సంఖ్యావాచకంబులకు విభక్తి పరం బగునపుడు గొన్నింటియంత్యాక్షరంబులకు లోపం బగు. | 627 |

www.mohanpublications.com

| | | |
|---|---|---|
| శబ్ద. 46. | సంబంధంబున యుష్మదస్మచ్ఛబ్దంబులకుం గొన్నియెడల బహుత్వం బగు. | 510 |
| శబ్ద. 44. | సంబోధ్యవాచకంబు బహువచనాంతం బయ్యుఁ గ్రియలమీఁదియమ్మాదు లేకవచనాంతంబుల యగు. | (చూ. క్రియ.) |
| శబ్ద. 107. | సద్రుతం బంతశబ్దంబుతనతమపూర్వకంబు స్వయమర్థకం బగు. | 677 |
| శబ్ద. 32. | సమానార్థకము లయిన యీాడెనసరిసాటి లోనగుదేశ్యవిశేషణశబ్దములును. | 480 |
| సంధి. 12. | సమాసమందుఁ దత్సమంబు పరం బగునపుడును నుమాగమాదులు గానంబడియెడి. | 307 |
| శబ్ద. 86 | సర్వనామంబులకు మహదర్థంబునం దఱచుగ లులలకు రుర లగు. | 566 |
| సంధి. 7. | సర్వపర్యాయం బయినయెల్లశబ్దమునకు సప్తమియు నసమాసంబున విశేష్యమునకు ముందు ప్రయోగంబునుం జూపట్టెడి. | 274 |
| శబ్ద. 29. | సస్యవాచకశబ్దములును. | 489 |
| శబ్ద. 16. | హలవసానంబులు పరంబు లగునపుడు లురువర్ణకంబులయుత్వంబునకు లోపంబు వైకల్పికంబుగ నగు. | 352 |
| సంధి. 16 | హలవసానంబులు పరంబు లగునపు డేమిశబ్దముయొక్క మికారమునకు లోపంబు వైకల్పికంబు. | 357 |
| శబ్ద. 59. | హ్రస్వవ్యస్తత్రికంబుమీఁదిదివులకు ద్విత్వంబు నగు. | 583 |

00000

www.mohanpublications.com

# ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యానుశీలనము

## ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యానపరిచయాదికము

ఆంధ్రవ్యాకరణవాఙ్మయమున బాలవ్యాకరణమును వెన్నంటి దాదాపుగా నంతటిఖ్యాతి నందినది ప్రౌఢవ్యాకరణము. బాలవ్యాకరణమునకుఁ దర్వాతి గ్రంథముగా దీనికిఁ బ్రత్యేక మైనగౌరవము లభించినది. బాల. పిదప వివిధ ప్రణాళికలతో వ్యాకరణములు కొన్ని యుద్భవిల్లినవి. కానీ తెలుఁగున వ్యాకరణము లన్న నివియే యనియు నెంచునంతగా బాలప్రౌఢవ్యాకరణములు స్థిరపడినవి.

చింతామణి, వికృతివివేకములును బాలప్రౌఢవ్యాకరణములును సమాన మైన ప్రామాణికత్వమును బ్రచారమును బొందినలక్షణగ్రంథములు. స్థూలముగా బాలవ్యాకరణము చింతామణి ననుసరించినది. కాఁగాఁ బ్రౌఢవ్యాకరణము వికృతి వివేకము ననుసరించి, చింతామణికి వికృతివివేకమువలె బాలవ్యాకరణమునకు శేషగ్రంథ మనఁదగియున్న దనునభిప్రాయము విన్పించును.

చింతామణితో వికృతివివేకమునకుఁ గలసంబంధము వికృతివివేకకర్త వాక్యములలోఁ దెలియుద మన్న నద్దానికిఁ బీఠికయే కాక కవిశిరోభూషణముతో సంబంధము లేక, ప్రత్యేకముగా నాగ్రంథ మొకటి గానరాకున్నది. అది చూడ వలయు ననుకోరికనే విడువు డనె నహోబలుఁడు. (కవిశి.కృత్యాది. 8.శ్లో) కొందఱు దీనికిఁ జింతామణితో సంబంధమే లే దనియు, నిదియు నొకస్వతంత్రవ్యాకరణమే యనియు భావించిరి. అహోబలుఁ డి ట్లని తలఁచె నని వఝలవా రందురు. (బాలస.పీఠిక. 26)

కానీ ప్రౌఢవ్యాకరణ మట్లు గాదు. తద్గ్రంథారంభమున గ్రంథమును గూర్చి గ్రంథకర్త ప్రస్తావన యున్నది. కానీ యందుఁ గానీ మఱి యెక్కడను గాని ప్రౌఢ వ్యాకర్త బాలవ్యాకరణమును స్మరింపలేదు. అయినను గ్రంథకర్త ముందుగాను ముఖ్యముగాను బెట్టుకొన్న త్రిలిఙ్గలక్షణశేష మనుపేరికంటెఁ బ్రౌఢవ్యాకరణ మను పేరే లోకమున వాడుక కెక్కియుండుట దీనికి బాలవ్యాకరణముతోఁ గల

www.mohanpublications.com
సంబంధముచేతనే యని యూహించుట కవకాశము లేకపోలేదు. గ్రంథమున బాల.ను దృష్టియం దుంచుకొని చేసినలక్షణ ముండుటవలనను సూత్రపద్ధతిలో బాల. ప్రభావము గలిమిచేతను బాలవ్యాకరణమును స్ఫురింపఁజేయుటనుబట్టి యిది బాలవ్యాకరణశేష మనునభిప్రాయము నేర్పడియున్నది.

బాలవ్యాకరణమునకు 'హరికారికావళి' యనుపేర సంస్కృతానువాదము వెలసినది. ప్రౌఢవ్యాకరణమునకును "హరికారికావళీశేషసర్వస్వ" మనుపేర సంస్కృతానువాదము పుట్టినది. సంస్కృతగ్రంథమునకు నీతెలుఁగుగ్రంథమే మూల మని క్రొత్తగాఁ జెప్ప నక్కఱ లేదు (రమ. 514) (అం.వ్యా.వి. 348) బాల వ్యాకరణము హరికారికావళి గావున హరికారికావళీశేషసర్వస్వమునకు మూల మైనప్రౌఢవ్యాకరణము బాలవ్యాకరణశేష మనునభిప్రాయమును విస్పష్టము చేయుచున్నది.

బాలవ్యాకరణశేష మనునట్టియభిప్రాయము సైతము ప్రౌఢవ్యాకరణము ప్రశస్తికిఁ గారణ మైన దనవచ్చును.

చింతామణికిఁ బిదప బాలవ్యాకరణమునకు, బాలవ్యాకరణమునకుఁ బిదప ప్రౌఢవ్యాకరణమునకును బెక్కు వ్యాఖ్యలు వెలయుట దీనిప్రశస్తిని సూచించుచున్న దనవచ్చు. ఈయది పాఠ్యగ్రంథముగా నుండుటయు నేతద్గ్రంథప్రచారమునకును బెక్కువ్యాఖ్య లేర్పడుటకుఁ గారణమైన దని చెప్పనగును.

ఈగ్రంథమును రచించిన శ్రీ బహుజనపల్లి సీతారామాచార్యులను గూర్చి క్రొత్తగాఁ బరిచయము చేయుట యవసరము గాదు. ప్రసిద్ధము లైనరచనలే తత్కర్తల నెంతయుఁ బ్రసిద్ధులను జేయును గదా! శతాబ్దరత్నాకర మనఁబడు నాంధ్రనిఘంటువు ఆచార్యులవారికీర్తిని శాశ్వతము చేసినది. వీరు వైకృతదీపిక, అలఘుకౌముది మున్నగుశబ్దశాస్త్రసంబంధిరచనలనే కాక పెక్కితరరచనలును జేసి యుండుట ప్రౌఢవ్యాకరణపీఠిక ననుసరించి గ్రంథకృద్వాక్యములతోనే తెలియ వచ్చును.

శబ్దరత్నాకరమునకుఁ దరువాత సీతారామాచార్యులవారికీర్తికిఁ గారణ మై ప్రసిద్ధ మైనయీప్రౌఢవ్యాకరణమునవతరణమును స్పృశింతము.

www.mohanpublications.com

# త్రిలింగలక్షణశేషము

## గ్రంథావతరణము

బాలవ్యాకరణము రచింపఁబడినపిదప (1858) సుమారు ముప్పదేండ్లకు (1885) నీప్రౌఢవ్యాకరణము రచింపఁబడినది. (అం.ర.1.69) సూరి యంతకు ముందే తెలుఁగునకు వ్యాకరణము లున్నను దొరకుచున్నవి సంస్కృతసమసాధనము ప్రధానముగాఁ గల వగుటచేత వానిం జదువువారికి బహులక్ష్యములతో శ్రమించినం గాని వచనరచన సేయుకౌశలము రానేర దనియు సర్వలక్షణ పరిజ్ఞానము లక్ష్యపరిశీలనముచేతనే సాధించుట మిక్కిలి దుష్కర మగుటచే నాకొఱఁ తను వారింపఁబూని సూత్రాంధ్రవ్యాకరణమును సంస్కృతమున రచించి బాలురకు సుసాధ మగుటకై యందలిసూత్రములు కొన్ని తెనిఁగించి బాలవ్యాకరణము రచించినట్లు బాలవ్యాకరణపీఠికలోఁ బేర్కొనెను. దీనింబట్టి 1. పూర్వాంధ్ర వ్యాకరణము లసమగ్రము లనియు 2. లక్ష్యపరిశీలనశ్రమ లేకుండుటకై భాషా సమష్టికి లక్షణగ్రంథ మవసర మనియు 3. బాలవ్యాకరణము తెలుఁగునకు లక్షణము కొంతయే చెప్పుచున్న దనియు స్పష్ట మగుచున్నది.

తెలుఁగు(త్రిలింగ)లక్షణము సమగ్రముగాఁ జెప్పవలసియుండుటచే నట్టి కార్యమునకు సీతారామాచార్యులవారు పూనుకొని రన్నమాట. వీరు నిఘంటు నిర్మాణమున భిన్నదృక్పథముతో నైనను భారతాది(లక్ష్య)గ్రంథపరిశీలనము చేసి యుండుటచే దానివలనివిశేషలక్షణపరిజ్ఞానమును బ్రౌఢవ్యాకరణముగాఁ గూర్చిరి. (శ.ర.లోనే యాయయిశబ్దములయెడ విశిష్టలక్షణము నిరూపించుట గానవచ్చు).

ప్రాచీనలక్షణగ్రంథము లసమగ్రము లగుటచేత సమగ్ర మగులక్షణమును బ్రత్యేకముగాఁ జెప్పవలయు నని సూరితలంపు. అందుచే బాలవ్యాకరణమందును దానికి మూలము లయినసూరిగారియితరవ్యాకరణములందును బూర్వవ్యాకర ణోక్తము లగునంశములును జెప్పఁబడియున్నవి. కానీ యీవ్యాకర్త యపూర్వముగాఁ ద్రిలింగలక్షణశేషముగాఁ జెప్పఁదలంచుటచేత నసమగ్రము లయినపూర్వ వ్యాకరణములం దనుక్తము లగునంశములను జెప్పఁదలఁచియుండవలెను.

సూరి యింకను బాల.ఆరంభమున –

www.mohanpublications.com

**దిక్ప్రదర్శనముగc దెలిపెద నిందు ల**
**క్షణము గానc బూర్వకవులలక్ష్య**
**ములను లాcతిలక్ష్మములc గాంచి తక్కుల**
**క్షణ మెఱింగికానుcడు చతురమతులు.**

అని చెప్పెను. సూరి యిట ననుక్తము లగు నాంధ్రలక్షణములను బూర్వకవి ప్రయోగములను, నితరలక్షణగ్రంథములను జూచి తెలిసికొ మ్మనెను. లక్షణ గ్రంథములం దున్నలక్షణము దెలిసికొనుట సులువే. లక్ష్యగ్రంథములనుబట్టి లక్షణ మెఱుcగుటయే దుష్కరము. అందుకు కాcబోలును, ప్రౌఢవ్యాకర్త "భారతాది గ్రంథపరిశీలనముచే దొరకినవిశేషప్రయోగముల నేర్చి కూర్చి" యీవ్యాకరణమును రచించెను. దానివలనc బూర్వోక్తము లగులక్షణములు చెప్పక యనుక్తములను జెప్పుటయుc ద్రిలింగలక్షణముగా రచించుటయు జరిగినది.

ఆరంభమునc బూర్వకావ్యములను లక్షణగ్రంథములను జూచి తక్కులక్షణ మెఱిcగికొ మ్మన్నసూరి బాలవ్యాకరణాంతమున నేలకో –

**తెనుcగునకు శబ్దలక్షణ**
**మనయం బరయంగ వేడ్క నందినవారల్**
**తనరcగ నీవ్యాకరణ**
**బునమూలం బయినకృతిని బోలc గనcదగున్.**

అని సూత్రాంధ్రమును జూడు మనెను. భాషాసమష్టికి సమగ్రలక్షణగ్రంథ మవసర మగుటచేc దననేర్పుకొలcది సూత్రగ్రంథమును వ్రాసితి ననుటచే సూత్రాంధ్రవ్యాకరణము సమగ్రలక్షణ మని సూరి తలంచెనా? అ ట్లన వీలు లేదు. సూత్రగ్రంథారంభమునందును సూరి **'శాసన మిదం దిక్ప్రదర్శనమ్ – ఇదం శాసన మధిజిగమిషూణాం ప్రథమప్రవృత్తా వుపకారకం భవతి'.** అనెను **'శాసనం బీయది దిక్ప్రదర్శనంబు'** (ఆం.శ.శా.) ఇట్లు బాల.వలె నవియు దిక్ప్రదర్శనముగనే చెప్పినట్లు స్పష్టము. పూర్వవ్యాకరణములకంటె సమగ్రముగాc జెప్పc బ్రయత్న మందుc గాననగును. కానీ యది బాల.వలె సమగ్ర మగు ప్రణాళిక కలది గాదు. బాల. రచనకుc బ్రయత్నచిహ్నముగా సూత్రగ్రంథాదులు గానవచ్చును. పునరుక్తులతో భిన్నాభిప్రాయములతో నయ్యది ప్రత్యేకగ్రంథముగా గుర్తించుట కష్టసాధ్య మని నేcడు లభ్య మగుచున్నసూత్రగ్రంథమునుబట్టి

www.mohanpublications.com
తెలియనగును. కానీ బాల.లో లేని సర్వనామశబ్దములప్రక్రియ ము న్నగునంశము లావ్యాకరణములం దుండుట మాత్రము యథార్థమే. ప్రౌఢవ్యాకర్త సూరి యితర వ్యాకరణములను గూడఁ బరిశీలించె నని గుర్తింపఁదగు. కాఁగా వానికిని నీ ప్రౌఢవ్యాకరణము శేషగ్రంథముగా నుద్దిష్టము.

చింతామణివృత్తి రచనముతో (1840 అం.ర.) (ఇది ముద్రిత మఁట. నేఁడు దొరకుట లేదు. తె.వ్యా.వి. దీని నుపయోగించినట్లు సూచన కలదు. కానీ యాగ్రంథమును దత్కర్త యెటఁ జూచెనో స్పష్టము చేయలేదు. గ్రంథభాగమున వృత్తియుద్ధరణ మున్నట్లు గానరాదు.) నారంభమై 1855 లో బాలవ్యాకరణము రచనమువఱకును బదునయిదేండ్లకుఁ బైఁగా వ్యాకరణరచనమునకు సూరి పరిశ్రమించెను. అందువలనఁ గూడ బాల.నిబంధనము మిక్కిలి విశిష్ట మైన దనవచ్చు.

ప్రౌఢవ్యాకరణమురచన మట్లు గాదు. భారతాదిప్రయోగములు నిఘంటు రచనము ప్రధానలక్ష్యముగాఁ బరిశీలింపఁబడినవి. అట్టియెడల శబ్దలక్షణముపై నీగ్రంథకర్తకు దృష్టి గల దనుటకు శ.ర.లో నాయైచోట్ల వివరణములే యాధారములు. కానీ యిట్టిదృష్టి యప్రధానము. శ.ర. రచింపఁబడిన పిదప నీ ప్రౌఢవ్యాకరణ మొకటి రెండు నెలలలోనే పూర్తి యైయుండవలయును. శ.ర.1885లోఁ బూర్తి యైన దందురు. (అం.ర.) 1885లోనే ఫిబ్రవరిలో ప్రౌఢవ్యాకరణము ముద్రింపఁబడినది గదా.

వ్యాకర్త యేతద్గ్రంథపీఠికలో నిట్లు పేర్కొనెను. “ఆంధ్రశబ్దరత్నాకరం బను నిఘంటు వొకటి వ్రాయ నుద్యమించి -- పరిసమాప్తిం బొందించితిని. ఇంతకు ముందు నాషష్టిపూర్తిసమయంబునఁ బ్రపన్నపారిజాత మనునొకప్రపత్తిగ్రంథము నఱువదిపద్యములు గలదానిగా నొకటి సంతరించి ముద్రింపించితిని. తుద కిప్పుడు దీని వ్రాసితిని”. దీనింబట్టి శ.ర.పూర్తి యైనపిమ్మటనే వ్యాకరణము రచింపఁబడినట్లు స్పష్టము శ.ర. పరిసమాప్తి యగుటకు ముందే గ్రంథకర్తకు షష్టి పూర్తియు నైనది. సీతారామాచార్యులవారిరచనలలో నిది చివరిది గావచ్చును.

వైకృతదీపిక మున్నుగాఁ బేర్కొన్నగ్రంథము లన్నియు రచించుటతోపాటు ముద్రింపించుటను గూడ గ్రంథకర్త పేర్కొనెను. శ.ర. మాత్రము వ్రాసి పరిసమాప్తిఁ బొందించితి ననియెనే కాని ముద్రింపించితి ననలేదు. ఆపిదపఁ బేర్కొన్న ప్రపన్న

www.mohanpublications.com
పారిజాతము రచనముతోపాటు ముద్రింపించుటయుఁ బేర్కొనెను. కాఁగాఁ బ్రౌఢవ్యాకరణము రచించునాఁటికి శర. రచనము పూర్తి యైనది, కానీ ముద్రింపఁ బడలే దనుట కవకాశము గల్గుచున్నది. కానీ "తుద కిప్పుడు" అనుగ్రంథకర్త వచనమునకు రమ. 1885లో నిఘంటువు ప్రకటించినయనంతర మని (502) యర్థము చేయుట విశేషము. శ.ర. 1885లోనే మొదటిముద్రణ మందినది. ప్రౌఢ. సైతము 1885లో ఫిబ్రవరిలోనే ముద్రితము. ఫిబ్రవరియే యగుటం బట్టియు నీ ప్రౌఢ. ముద్రణ మైనపిదపనే శ.ర.ముద్రణము పూర్తి యైయుండు నని యూహింపవచ్చును.

ప్రౌఢ. రచనమునాఁటికి గ్రంథకర్తకు షష్టిపూర్తియు నైనది. గ్రంథకర్త కాలము 1827 – 1891గాఁ బేర్కొనఁబడుచున్నది. 1827లోఁ బుట్టుక యైనచో షష్టి పూర్తి 1827 + 60 = 1887 అగును. 1887 తరువాత రచింపఁబడినగ్రంథములు 1885లోనే ముద్రితము లగుట యె ట్లన్నది ప్రశ్నము. షష్టిపూర్తిసమయమున వ్రాసితి నని చెప్పినగ్రంథకర్త 'ప్రపన్నపారిజాతము' రచనాకాలమును 1887గా అం.ర. (69) పేర్కొన్నది. 1827+60 అనుపైరీతి లెక్క కిది సరిపడుచునే యున్నది.

ప్రౌఢ. రచనము గ్రంథకర్త పేర్కొన్నక్రమము ననుసరించి (చివరిది గాక పోయినను) ప్రపన్నపారిజాతమునకుఁ దరువాతి దనుట మాత్రము నిశ్చయమే కద. శ.ర. కూడ నిట్లే. అట్టియెడల ప్రౌఢ. శ.ర.లముద్రణము 1885 (1885 – అనుఅం.ర.ముద్రణము పొరపాటు) కాఁగాఁ బ్రపన్నపారిజాతము 1887 నాటిదను అం.ర.అభిప్రాయమున విరోధము గల దనక తప్పదు. ప్రపన్న పారిజాతమే ప్రౌఢ. పిదప రెండేండ్లకు రచింపఁబడుట యన్నది పైసూత్రకర్త వివరణమున కనుగుణము కాదు గదా! ఇకఁ బ్రపన్నపారిజాత మేసమయమున ముద్రిత మని గుర్తించుట కాగ్రంథము లభ్య మయినది గాదు. అం.ర. అనుసరించి ప్రపన్నపారిజాతముద్రణకాలమును గ్రహించుటకు వీలు లే దని మాత్రము నిశ్చయింపవచ్చు. కొంతసామ్యము ననుసరించి ప్రపన్నపారిజాతముద్రణకాలము 1877 గా గుర్తించుచో నాచార్యులవారిజననకాలము 1827 అని కాక 1817 అని చెప్పవలసియుండు. అం.ర. 20–3–1891 అని యీవ్యాకర్తనిధనమును స్పష్టము చేసినది. జననకాల మట్లు నిర్ణయించుట కాధారము లభింపకపోయి యుండవచ్చును.

www.mohanpublications.com

అట్టియాధార మిప్పుడును లభ్యము గాకపోవుటంజేసి యెట్లును నిర్ణయింప రాకున్నది. మూఁడు నాలుగేండ్లు ముందుగనే గ్రంథకర్త షష్ఠిపూర్తి జరుపు కొనె ననుటయు నుచితము గాదు గదా.

కాఁగా సీతారామాచార్యులవారిజననకాలము 1827 కాకపోవచ్చు నని మాత్రమే చెప్పఁదగును. ఏమైనను ప్రౌఢ. 1885లో రచిత మై ముద్రిత మగుట నిశ్చయము.

## గ్రంథస్వరూపస్వభావాలు

'త్రిలిఙ్గలక్షణశేషము అనుప్రౌఢవ్యాకరణము' అనునామమే గ్రంథస్వరూప స్వభావములను సూచించుచున్నది. ఉపోద్ఘాతములో గ్రంథకర్తయే “తుద కిప్పుడు తద్భారతాదిగ్రంథపరిశోధనంబుచే దొరకినవిశేషలక్షణప్రయోగముల నేర్చి కూర్చి త్రిలిఙ్గలక్షణశేష మనునొకయపూర్వవ్యాకరణము దీని వ్రాసితిని. ఇందలిలక్షణము లసాధారణము లనియు” అని పేర్కొన్నాఁడు. ఇందు మూఁడు లక్షణము లున్నవి. 1. భారతాదిగ్రంథపరిశోధనమువలన దొరకినవిశేషలక్షణప్రయోగముల నేర్చి కూర్చినగ్రంథ మిది. 2. ఇది యపూర్వవ్యాకరణము. 3. ఇందలిలక్షణము లసాధారణములు. ఈమూఁడును దాత్పర్యమున నొకేయంశమును బ్రతిపాదించు చున్నవి.

ఇంతకు ముందు తెలుఁగువ్యాకరణములందుఁ జెప్పఁబడనివియుఁ గవి ప్రయోగములందు నసాధారణము లయి కన్పించునవియు నైనత్రిలింగభాషా లక్షణములే యిందు నిరూపింపఁబడుచున్న వని సారాంశము.

విశేషలక్షణముల నేర్చి కూర్చి - అనుచో నభిప్రాయ మదియే. విశేష లక్షణముల నేర్చి - ఏర్పఱచి, విశేషప్రయోగములను కూర్చి - ఇది రచింపబడినది.

అసలు లక్ష్యమే చూపకుండ లక్షణము చెప్పుట చింతామణ్యాదులందు గానవవు. బాలవ్యాకరణము లక్ష్యములను గూర్చినది. స్పష్టము చేయలేదు. కాని యందుఁ బెక్కులు కవిప్రయుక్తములే. ప్రౌఢ. కవిప్రయోగములనే యుద్ధరించినది. కావున నిది కొంత విశేషమే. కవిజనసంజీవిన్యాదిలక్షణ గ్రంథములందును లక్షణముతోఁ గవిప్రయోగమును జూపుట కలదు. ప్రౌఢ.లో

www.mohanpublications.com
నది విస్తరించిన దనఁదగు. సూత్రగ్రంథమునఁ గవిప్రయోగము లిచ్చుటయు నొకయపూర్వతయే యని గ్రంథకర్త తలఁచియుండనవు. ప్రధానముగా నందలిలక్షణము పూర్వోక్తము గా దనియు విశేషలక్షణము నేర్పరించుటచేత నపూర్వవ్యాకరణ మైన దనియుఁ జెప్పుట గ్రంథకర్తయభిప్రాయము గావలె ననఁ దగు.

అసాధారణలక్షణ మనుటలో నిం కొకయభిప్రాయమును గమనింపవచ్చును. భాషాసాధారణలక్షణములు గాక విశేషముగా నాయైయెడలఁ గవిప్రయోగములం దుండి యటను గుర్తింపఁదగిన వసాధారణము లవును.

ఉదాహరణమునకు 'క్త్వార్థం బైనయిత్తునకు సంధి యవుట' యన్నది భాషలో సాధారణముగాఁ గానవచ్చునది కాదు. కావున నసాధారణము. దానిని బేర్కొను నప్పుడు కవిప్రయోగములు ప్రమాణములుగాఁ దప్పక చూపవలెను. అట్టి లక్షణములే యీవ్యాకరణమునఁ జెప్పుటచే నిందుఁ గవిప్రయోగములు కూర్పఁ బడిన వనవచ్చును. ఆయాలక్షణములు పెక్కిటఁ 'జూపట్టెడి – కానంబడియెడి' ననురీతిదళములు నీయంశమును స్పష్టము చేయఁజాలియున్నవి.

దీనినిబట్టి చూచినచో – తాఁ జెప్పులక్షణము పూర్వలక్షణగ్రంథములలో జెప్పఁబడినను, జెప్పఁబడకున్నను భాషకు సాధారణము గా కున్నచో నట్టి యసాధారణలక్షణమును బూర్వవ్యాకరణములనుండి కానీ, లేదా స్వతంత్రముగాఁ గానీ చెప్పవచ్చును. ఇట్లు దలఁచిన నీవ్యాకరణమందలిలక్షణ మెల్లఁ బూర్వోక్తము కానిదే యని చెప్ప నక్కఱ లేదు. కానీ పూర్వవ్యాకరణములందుఁ జెప్పఁబడిన యంశములును నిందుఁ జెప్పుచో నీయది యపూర్వవ్యాకరణ మగుట యెట్లు?

నిజమునకు నీతఁ డిందలిలక్షణము లసాధారణము లనెఁ గదా! పైని బేర్కొన్న రీతి యసాధారణలక్షణములు మాత్రమే యిందుఁ జెప్పఁబడిన వనవచ్చునా? రామయ్య మున్నగుచోట్ల సంధి యసాధారణము కాదు. సర్వనామములప్రక్రియ మొద లగునవి గమనింపఁదగును.

ఇట్టియెడలఁ బైయభిప్రాయముతోపాటు సూత్రకర్త యుద్దేశ మిం కొకటియు ని ట్లూహింపఁదగును. విశేషలక్షణము, అసాధారణలక్షణము, అపూర్వలక్షణము నని పేర్కొనుటతోఁ బూర్వవ్యాకరణములందుఁ జెప్పఁబడినయంశములే మఱలఁ జెప్పుట సూత్రకర్త కభిమతము గా దనఁదగు. అనగాఁ బైరీతియసాధారణలక్షణము

www.mohanpublications.com
లిందుఁ బ్రధానముగా నున్నను సాధారణలక్షణ మసలు లే దనరాదు. అసాధారణ లక్షణముసయితము పూర్వోక్త మయియున్నచో మఱలఁ జెప్పుట విశేషమును గాదు. కాఁగాఁ బూర్వానుక్తవిషయములను జెప్పుట లక్ష్యము గావలయును. దీనికి గ్రంథకర్త యుంచిన త్రిలిఙ్గలక్షణశేష మనునామము నీయభిప్రాయమునే స్పష్టము చేయుచుండె.

పూర్వవ్యాకరణోక్తము లగునంశములు నిందు బ్రతిపాదింపఁబడుట యసలు లే దనియుఁ జెప్పరాదు. అట్టియెడల నీయుపోద్ఘాతమునందుఁ జెప్పఁబడినది యెంతవఱకు యథార్థము? అనునంశము త్రిలింగలక్షణశేష మనునామము దీని కెంత వఱకు సార్థకము? అనుప్రశ్న ముత్పన్నము చేయుచున్నది. అది పరిశీలింతము.

## త్రిలింగలక్షణశేషము - నామసార్థక్యము

గ్రంథకర్త తనగ్రంథమున కీనామమును బ్రముఖముగాఁ జూపెను. ప్రౌఢవ్యాకరణ మనునామాంతరమును ముఖపత్రముపైఁ జేర్చినను గ్రంథము నందు ద్రిలిఙ్గలక్షణశేష మనునామ మొండ పేర్కొనెను.

ఈనామమును గూర్చి అం.వ్యా.వి. 'త్రిలిఙ్గ' అనురీతిగా ననునాసికమును వ్రాయుట యనవసర మని తలఁచినది. అది యుక్తమే. తెలుగునఁ బ్రాసాది ప్రయోగముల ననుసరించి యిట్టియెడలఁ దత్సమములందు బిందులేఖనమే యుచితము. గ్రంథకర్తయే చూపినతీరు గదా యని యిట నిద్దానికిని 'ద్రిలిఙ్గ' లక్షణశేష మని యనునాసికము స్వీకృతము.

త్రిలింగలక్షణ మనఁగాఁ దెలుఁగుభాషాలక్షణ మని యర్థము. కాఁగాఁ ద్రిలింగలక్షణశేష మనఁగా నింతకు ముందు చెప్పఁబడియున్న తెలుఁగు లక్షణమునకు శేషము. ఇంతకుఁ బూర్వము గ్రంథములలోఁ జెప్పఁబడకపోవుట వలన శేషించియున్న త్రిలింగభాషాలక్షణమునే యీగ్రంథము చెప్పు నని త్రిలింగ లక్షణశేష మనుగ్రంథనామము ననుసరించి యర్థము గుర్తింపవలెను.

సుబోధినీవ్యాఖ్య "ఇంతకుఁ బూర్వము తెలుఁగుభాషకు లక్షణములు చాల వెలసియున్నవి. వాని నన్నిటిని బరిశీలించి అందు చెప్పబడనివిశేషములను

www.mohanpublications.com
స్వీకరించి శ్రీ బహుజనపల్లి సీతారామాచర్యులవా రీవ్యాకరణమును రచించి యున్నారు. కావున నిది త్రిలింగలక్షణశేష మని పిలువఁబడుచున్నది. (1) అని స్పష్టము చేసినది. కానీ పిదప బాల.మాత్రశేష మన్న దీవ్యాఖ్య. అది పైని జూతము.

త్రిలింగలక్షణ మనుపేరితోఁ దెలుఁగునఁ బ్రత్యేకముగా నొకవ్యాకరణము లేమినిబట్టి యీప్రౌఢ. ఏదో యొకలక్షణమునకుశేష మని నిర్ణయించుటకు నీ గ్రంథనామము సహకరింపదు. రావిపాటి గురుమూర్తి శాస్త్రిగారి తెలుఁగువ్యాకరణ మొకటి యున్నది. దానికిని ద్రిలింగలక్షణ మనుపేరు లేదు. అర్థము ననుసరించి యట్లు గ్రహింత మన్నను సూత్రకర్త య ట్లని స్పష్టము చేయకపోఁగా నీగ్రంథాంత ర్విషయములును నీయది తెలుఁగువ్యాకరణశేషమాత్ర మవుటకు నిరూపకములు గావు. కనుక సుబో. ముందుగా భావించినట్లు తెలుఁగునందలివ్యాకరణము లన్నింటికి నిది శేష మనవలెను. ప్రత్యేకముగా నున్నవ్యాకరణగ్రంథములకే కాక యలంకారగ్రంథాదులలోఁ జెప్పఁబడినత్రిలింగలక్షణమునకు సైత మీవ్యాకరణము శేషగ్రంథ మనియే చెప్పవలెను.

ప్రౌఢ.కుఁ ద్రిలింగలక్షణశేష మనుపేరు మిక్కిలి విస్తృత మైన దనియు గ్రంథమునకు మించిన దనియు రమ. (802) పేర్కొన్నది. ఇది సార్థకము గా దని యభిప్రాయము. గ్రంథకర్త బుద్ధిపూర్వకముగనే పెట్టుకొన్న యీనామమును ఘం. సమన్వయించుటకు యత్నించినది.

"త్రిలింగలక్షణశేషము పద్యగ్రంథము కాకుండుటచేఁ బూర్వపద్యాంధ్ర లక్షణముల కిది శేషగ్రంథముగా నుద్దిష్టము గాలే దనుట స్పష్టము. (ఘం.267) ఇది యొకవేళ పద్యలక్షణగ్రంథములకు శేషము గాకపోవుఁ గాక. కానీ య ట్లనుటకు నిది పద్యగ్రంథము కాకుండుట హేతు వనుట యుక్తియుక్తము కాదు. "త్రిలింగలక్షణ" మనునది పద్యపద్యేతరలక్షణమున కంతటికి వాచక మవుటలో నవరోధము లేదు.

ఇంక నిది తెలుఁగున వ్రాయఁబడినవ్యాకరణము గావున సంస్కృతమున వ్రాయఁబడినగ్రంథములకు శేషముగా నుద్దేశింపఁబడలే దన్న నె ట్లుండును? పద్యరూపమున సంస్కృతమున వ్రాయఁబడినలక్షణమున కిది శేష మవునా? కాదా?

www.mohanpublications.com

## చింతామణిశేషము

ఈయది చింతామణికి శేష మనువర్ఝులవారియభిప్రాయము నీవ్యాఖ్య యంగీకరించినది (ఘం. 267). చింతామణి పద్యాంధ్రవ్యాకరణము కాదా? తెలుఁగున సూత్రములలో నున్నప్రౌఢవ్యాకరణము సంస్కృతమునఁ బద్యరూపమున నున్నచింతామణికి శేష మయినపుడు తెలుఁగులోనే యున్నపద్యాంధ్ర వ్యాకరణములకు శేషము గా దని నిర్ణయించు టెట్లు?

ఇది చింతామణికి శేష మనువర్ఝులవారియభిప్రాయమున కుపబలకముగా ఘం. ఒకహేతువుఁ జూపినది. 'లులకు రుర లగు' (శబ్ద. 23) అనుసూత్ర రచనాక్రమము 'లాంతా త్తు రురౌ తయోః క్రమేణ స్తః' అనుచింతామణిసూత్ర రచనాక్రమమునకు స్ఫోరకముగ నుండుట యీయభిప్రాయమును బలపఱచును (267). ఇది సరి యైనయాధారము గాదు. చింతామణిరచనను స్ఫురింపఁజేయుచోఁ జింతామణి ననుసరించినది గావచ్చును, గాని దానికి శేష మనుట యెట్లు? శేషగ్రంథ మయినచో మొదటిదాని ననుసరించియే రచింపవలెనా? అనుసరించినఁ దచ్ఛేషమే కావలె ననియు లేదు. వ్యాకర్త దేనికిని శేషముగాఁ గాక స్వతంత్రముగనే గ్రంథము రచించుచో నే మనవలెను. చింతామణి ననుసరించుచో నీయనుసరణము శేషమే యని నిరూపింపఁగలదా?

సూత్రరచనాక్రమము చింతామణికి స్ఫోరకముగా నుండుట కిచ్చినచింతామణి సూత్రమును సరిపడునదిగాఁ గానరాదు. లాన్తా త్తు రురౌ తయోః – అనుచోటి తచ్ఛబ్దము జశ్శస్సులను బోధించుచున్నది. (పూర్వసూత్రము 'లు జసో ల శసో ऽలాన్తా' త్తనునది) కావున నీసూత్రముచే జశ్శస్సులస్థానమున రుర లగును. లులలకు రురల నీసూత్రము చెప్పుట లేదు. 'లు జసో ల శసో ऽలాన్తా' త్తనుచో 'అలాన్తా' త్తనుటవలన నిట లాంతములపై లులలే రావు గదా! లులలకు రుర లన్న ప్రౌఢ. సూత్రము లాన్తా త్తు – అనుచింతామణిరచనకు స్ఫోరక మగుటయే లేదు. ఇంకను దీనికంటె 'నిత్యం దారాదే శ్చ స్యా ల్లో ర్లులయో రురౌ చ తత్ర స్థః అనుసూత్రమును జూపఁదగును. అది లులలకే రురలు చెప్పుచున్నది.

కానీ యింతమాత్రమున నీయది చింతామణి ననుసరించినదే యని చెప్పవలసినయవసరమును లేదు. 'నిత్యం లులౌ రురౌ స్యాతా' మిత్యాది వి.వి.

www.mohanpublications.com
రచనకుఁ గాని "లులలకు రురలు రవర్ణకాఖ్యంబు" లనురీతి సూరియితరవ్యాకరణ రచనకుఁ గానీ స్ఫోరక మేల గారాదు? లులలకు రురలు పెక్కురు చెప్పుచుండఁ గాఁ జింతామణినే యనుసరించె ననుట ప్రబల మైన యాధారముగాఁ గుదురదు. చింతామణికి శేష మనుట కది యొకయాధారమును గాదు.

వఝులవారికి ముందే ప్రౌఢ.వివరణ పీఠికలో 'నార్మగం పిళ్లె' గారు "సర్వనామ ప్రక్రియ బా.వ్యా.లో అసలు లేకపోఁగా చింతామణిలో సంక్షిప్తముగా నున్న దానిని విడచి కొఱవడినదానినే త్రిలింగలక్షణశేషము సాధించినది. కావున నియ్యది కొన్నియెడల బాలవ్యాకరణమునకుఁ గొన్నియెడలఁ జింతామణికిని శేష మని చెప్పఁదగియున్న దని పేర్కొనిరి. (ఈగ్రంథమును వఝులవారు చూచినట్లు తోఁ పదు. కావున నీప్రౌఢ. చింతామణిశేష మగుట వారు స్వయముగనే గుర్తించి రనఁదగు.) నీ నా తా మన అనుసర్వనామములప్రక్రియను జింతామణి చెప్పినది. ఇది మాత్రము ప్రౌఢ. పేర్కొనలేదు. చింతామణియందుఁ జెప్పబడుటయే యీ యుపేక్షకు హేతు వనఁదగును. కావున నీయది చింతామణికి శేష మనుభావన సముచితమే.

'ఊరు చోటు మేన్వాదు లున్లుగ్విషయంబులు' అనుసూత్రముసందర్భమున నున్లోపమునకే యయ్యవి విషయము లని వ్యాకర్త పేర్కొనె. చింతామణిసూత్రము నిచ్చెను. ఈయున్లోపమును బ్రత్యేకముగా విధింపఁదలఁచినచో 'కేషాఞ్చి దుదన్తానా' మ్మను మున్నగుచింతామణిలక్షణము ననువదింపవలసియున్నది. అ ట్లీతఁడు సూత్రింపక చింతామణిలక్షణముచేతనే సాధించెను. ఊరు+నన్ అనుచో నున్లోపమును 'ఉన్లుగ్విషయంబు' లనునీసూత్రము సాధింపదు. ఇంక 'ఔపవిభక్తిక నామ్నా' మనుసూత్రముచే నత్వము రాక 'కేషాంచిదుదన్తానా' మనుసూత్రముచేత నున్లోపమే వచ్చు నని సూత్రకర్తయే వివరించెను. ఇట్టివివరణముల ననుసరించి చింతామణియందుఁ జెప్పఁబడినయంశములు మఱలఁ జెప్పుతలం పీవ్యాకర్తకు లే దని స్పష్టము. కాఁగా నీయది చింతామణికి శేష మనఁదగును.

కానీ 'అన్యతరలు క్చ యుక్తస్య' యనుచింతామణిసూత్రము నిను, మిము ననురీతివానిని సాధించుచునే యుండఁగాఁ బ్రౌఢవ్యాకర్త. శబ్ద.73 సూత్రముచే మఱల వానిని సాధించెను. దీనిని సమర్థించుట యెట్లు?

www.mohanpublications.com

మన శబ్దమునకుఁ దృతీయాదులలో మనచేత, మనలచేత ననురీతిగా సూరి ద్వైరూప్యమును జూపెను. "ప్రాగ్వ ద్భిసాదికే ఽన్యత్ర" అనుచింతామణిలక్షణము మనచేత – అనురీతి నొక్కరూపమునె సాధించుచున్నది. రెండవదానిం గూర్చి చింతామణి పేర్కొనకున్నను (సూరి చూపినను) బ్రౌఢవ్యాకర్తయుఁ జెప్పలేదు.

ఇట్లు చింతామణి చెప్పినదానిం గూడఁ జెప్పుటయుఁ జెప్పనిదానిం జెప్పకుంటయు నరుదుగ నిందుఁ గలదు. అయినను నీమాత్రమున నీగ్రంథము చింతామణికి శేష మనరా దనుటయు నొప్పదు. నీప్రభృతులప్రక్రియ నీతఁడు చెప్పలేదు గదా! ఏది యే మైనను నీప్రౌఢవ్యాకరణము త్రిలింగలక్షణమునకు శేషముగాఁ జెప్పఁబడిన దగుటచేతను జింతామణియుఁ ద్రిలింగలక్షణమే కావునను దచ్ఛేష మగుట సహజమే.

ఇంక నీత్రిలింగలక్షణశేష మనుపేరు సార్థకము గా దనవలె నన్న నిందుఁ జెప్పఁబడినలక్షణ మింతకు ముం దేవ్యాకరణమునం దైనఁ జెప్పఁబడియుండ వలెను. అట్టిమూలములను నిర్ణయించిన నిది సార్థకము గా దనుట యొప్పును. నామము సార్థకమే యని తలచియు ఘుం. "అథర్వణకారికలయందలి పెక్కు లక్షణవిశేషములు త్రిలింగలక్షణశేషమున గ్రహింపఁబడినవి. కావున నిది వికృతి వివేకమునకు శేషగ్రంథముగా నుద్దిష్టము గాలే దని (267) పేర్కొని, మూడవయనుబంధమున నామూలములు నిరూపించినది. (208 నుండి 276)

## వికృతివివేకశేషము కాదా?

ప్రౌఢ. లక్షణములకుఁ గొన్నింటికి మూలములు వికృతివివేకమునందుఁ గాననగుటంజేసి యిది వి.వి.శేషము కా దని నిర్ణయింప వలనుపడదు. శేష గ్రంథముయొక్క లక్షణ మేమి? బాల.శేష మని పేర్కొనుచు నీఘుం. శేషలక్షణమును 1. వివరణము 2. సవరణము 3. పూరణము – శేషపూరణము (నూతనము) అని మూఁడు తెఱఁగులుగాఁ బేర్కొన్నది. చింతామణికి వి.వి. శేషగ్రంథ మవుటలోఁ గూడ నీలక్షణములను గమనింపఁదగును. కానీ దీని ననుసరించి పరిశీలింపఁ గా వి.వి. కిది శేషగ్రంథ మనుటలో ననుమానింప నక్కఱ లేదు. ఇందు– వి.వి. వివరణములు పెక్కు లగుటచే వి.వి. లక్షణానువాదమె జరిగిన దని తలంపరాదు.

www.mohanpublications.com
వి.వి. మూలముగాఁ గలప్రౌఢ.లక్షణమున వివరణాదు లగుపైశేషగ్రంథ లక్షణములు గమనింపనవు. ఆవివరణాదు లుచితములా? కాదా యన్నది ప్రస్తుతము గాదు. వి.వి. లక్షణము యథాతథముగా స్వీకరింపమి నీయది యనువాదము కాక శేషగ్రంథ మనుట యొప్పును. ప్రౌఢలక్షణమం దెవి యే లోపము లున్న నయ్యది ప్రత్యేకాంశమే యగును, గాని ప్రస్తుతనిర్ణయమునకు బాధకము గానేరదు.

ఘం. మూలములుగాఁ జూపిన వి.వి.లక్షణములను గూర్చి సంగ్రహముగాఁ బరిశీలింతము. ప్రౌఢ.లక్షణముల విస్తరభీతి నిటఁ జూపుట లేదు.

సంజ్ఞా. 2. దీనికి మూలము (దీర్ఘ స్స్యా ద్వర్ణనిర్దేశే) 'ప్రత్యయే నాత్ర కుత్రచిత్, కేషాంచిత్ప్రత్యయే నైవ తత్ప్రయోగ స్తు సమ్మతః' అన్నది. దీర్ఘ స్స్యా ద్వర్ణ నిర్దేశే యనుదానింబట్టి ప్రత్యయముతోడిప్రయోగముగా నయ్యదియు వర్ణనిర్దేశమందే యనుట స్పష్టము. కాగాఁ బ్రౌఢ. విధానోచ్చారణములు విశేషములుగా సూత్రమునఁ జూపినది. అది పూరణ మనఁదగు. ప్రత్యయ మని వి.వి. పేర్కొన్నది. 'వర్ణా త్కారః, రా దిఫః' అని సంస్కృతవ్యాకరణమునుండి యవి గ్రహింపవలె. కారేఫప్రత్యయములను బ్రౌఢ. స్పష్టము చేసినది. ఇది వివరణము.

సూత్రమునఁ దఱచుగ నని పేర్కొనె. 'తఱచుగ ననుటచేఁ గేవలవర్ణోచ్చారణ మం దీవిధి నిత్యము కా' దని ప్రౌఢ చెప్పినది. ఇది విశేషమే కద.

సూత్రకర్త సిద్ధాంతము సమంజసమా? కాదా? అన్నది విషయాంతరము. వి.వి.లక్షణము నీతఁ డనువదింపలే దనుటే ప్రస్తుతము.

సంజ్ఞా. 3. దీర్ఘ స్స్యా ద్వర్ణనిర్దేశే – మూలము. వర్ణనిర్దేశే యని యది చెప్పుచుండఁ గాఁ బ్రౌఢ. 'ఒకచో' నని సూత్రించి నిర్దేశవిధానములం దని వివరించినది. విధానము, విశేషము. పూరణము. వర్ణోచ్చారణమునం గారేఫ లగుటయో లేక దీర్ఘ మగుటయో నియత మని ప్రౌఢ.సారము. ఈయంశము వి.వి.లో స్పష్టము గాదు.

సంజ్ఞా. 14 : గ్రామ్యం తత్త ద్విధా సాధు – అన్నది మూలము. తత్త ద్విధా – అనుదానికి "వినియోగో ऽపి తత్తత్స్వభావవర్ణనే కార్యః' అని యహోబలుఁడు వివరణము చేసెను. ఆవివరణమును గూడఁ గొంత వఱ కాధారముగాఁ జేసికొని ప్రౌఢ. తత్తజ్జాతివర్ణనంబులన్ – అన్నది. వివరణము.

www.mohanpublications.com

సంజ్ఞా. 15. వి నానుకరణం కేచి దాద్యశబ్దం ప్రయుజ్యతే. ఆద్యశబ్ద మన నేమి? పదమా? వాక్యమా? రెండునా? సంస్కృతవాక్యం బనునది వివరణము.

సంజ్ఞా. 16. దీనికిని బైకారికయే యాధారము. 'జయపదం' బనునది వివరణము. 'జయ శీతాంశుకులావతంస నిషధస్వామీ ఇత్యాది వాక్యాని ప్రయుక్తాని' (కవి. శి. 252) యని యహోబలపతి వ్యాఖ్యానమందలివిశేషము. సూత్రముచే స్పష్టము గానపుడు దానిని బ్రత్యేకించి చెప్పుట శేషలక్షణనిరూపణమే యగు.

సంధి. 1. సంధి ర్నిత్యం ప్రత్యయాచ స్త థార్యాదిగతస్య చ. అనునది మూలము. ఆర్యాదిగతస్య చ అచః – అనుదానికి నార్యాద్యర్థకశబ్దాదిస్వరము పర మగునపుడు పూర్వస్వరమునకు సంధి నిత్యము అని యర్థము చేయవలె. ప్రౌఢ. ఇది స్పష్టము చేయుచున్నది. సామాన్య మగు వి. వి. విధానముచేత నార్యాద్యర్థకములు పర మైనయన్నియెడల సంధి రావలె. చూచితిన్+అయ్య – చూచితిన్+అమ్మ మున్నగుచోట్లను సంధి రావలె. రామయ్య యనురీతిస్థలములే యిట నుద్దిష్టములు. 'అర్యాంబాదికశబ్దా స్స్యుః శ్రేష్ఠతావాచకా యతః' అనుమున్నగుకారిక రామయ్య యనురీతిరూపములను బ్రస్తావించుచున్నది. అట్టిచోట్లనే సంధి యవు నని స్పష్టము చేయుటకు 'నార్యాంబాదికశబ్దా స్స్యుః శ్రేష్ఠతావాచకాః' అనుకారిక స్ఫురించునట్లుగా బ్రౌఢ. 'శ్రేష్ఠతావాచకంబు లగునార్యాంబాద్యర్థకశబ్దము' లని చెప్పె. అట్టియెడ వి. వి. అస్పష్టాభిప్రాయమును స్పష్టము చేయుటచే నీయది వివరణ మనఁదగును.

సంధి. 3. నో వా ద్విత్వం క్వచిత్ శ్లిష్టః పరప్రాణేన సంగతేః – అన్నది మూలము. అహోబలుఁ డీకారికకు ద్రుతద్విత్వమే యర్థము చేసెను. ఈ ప్రౌఢ. సూత్ర మా కారికార్థమే యనక తప్పదు. వి. వి. తరువాతఁ గూడ ఛందోదర్పణాదులు ద్రుతద్విత్వమును దుస్సంధిగా నెన్నుటచే నీయంశము పునఃప్రసక్త మయ్యెను. కజ్యంతమును సూరి కళయే యని నిరూపించినను, నితరవ్యాకరణాభిప్రాయమును దిరస్కరించుటకు 'అకప్రత్యయాంతావ్యయంబు కళయ' యన్నట్లుగా నిట ద్రుతద్విత్వమును జెప్ప నవసర మేర్పడుట యంగీకార్యమే. వివరణాదు లగు విశేషములు గానరావు.

సంధి. 9. ఘం. దీనికిని బైకారికయె మూల మన్నది. ప్రౌఢ. లక్షణ మిది యొక్కనకారమునకు మాత్రమే ద్విత్వము చెప్పునది గామి సంధి. 3–9.

www.mohanpublications.com
సూత్రములను గలిపి చెప్పఁదగు నన్న తత్త్వ.ను విమర్శించి యట్లు చెప్పఁదగ దన్నయీవ్యాఖ్య మూలము నిట్లు పేర్కొనుట విశేషము. అన్నిష్టన ఖీత్యాదులకు 'నో వా ద్విత్వ' మ్మన్నది మూల మన్నను పెన్నుద్దీ యిత్యాదులసాధన మిందు విశేషమే. కావున ఘం. ననుసరించియే యిది పూరణ మగును. నకారపక్షమునకు బెన్వాదుల కంట వివరణము. 'కర్మధారయంబులందు' అనుట యిందలివిశేషము.

సంధి. 20. కాన్తిశబ్దాదిశబ్దా స్తు ద్విరుక్తా స్సన్తి నైకకే. కాన్తిశబ్దాదిశబ్దాః – అనుదానికి 'ధ్వన్యనుకరణశబ్దములందు' అన్నది వివరణ మగు. 'ద్విరుక్తముల యగు'ట ప్రౌఢ.లో విధేయాంశము. వి.వి.లో 'నైకకే సన్తి' అనునది విధేయము. కాఁగా నీలక్షణము వి.వి.అభిప్రాయమునకు వివరణము.

సంధి. 23. అన్యేషాం చ ద్విరుక్తౌ స్యు ర్బహులోపాగమా మతాః. అహోబలపతి (512) యట రారమ్ము – అనియు నుదాహరించుటచే నిది మూలము కావచ్చును. 'లోపాగమాః' అనులక్షణ మస్పష్టము. ఈప్రౌఢ.సూత్రము లోపానంతరము హ్రస్వమునకు దీర్ఘము నాదేశించుచున్నది. లోప మిట బాల.సిద్ధము. వి.వి.లో లోపము నీకారికచేతనే సాధింపవలెను. కావున నీప్రౌఢ.లక్షణము స్వతంత్ర మనుటయే యుక్త మని తోఁచుచున్నది. లేదా పైకారికకు వివరణ మని యేని యంగీకరింపక తప్పదు.

శబ్ద. 85–107–108–114 మున్నగుసూత్రములకును బైకారికయే మూల మన్నది. ఘం.ఈకారిక మూల మనుటకంటె దీనికి నహోబలుఁ డిట్టివి లక్ష్యములుగాఁ జూపుటచే నహోబలునివివరణమే బల మైనయాధారముగాఁ జెప్పఁదగు. అహోబలుఁ డివ్వాని నీకారికచేతనే సాధించెను. కావునఁ గారికయే మూల మన్నను నద్దానికిని వివరణము లని నిశ్చయింపవలె. అకారికయం దిట్టి యర్థము స్పష్టముగా లేదు గదా!

శబ్ద. 14. రో ఇతి స్త్రీవాచకో భవేత్ పర త్రైవ. 'అయ్యది హ్రస్వాంతంబును నయ్యెడి' నన్నది పూరణము.

శబ్ద. 15. క్వచి దామన్త్రణే కానో వైకృతా త్పరతో మతః. వైకృతా త్తనుదానిచే నాచ్ఛికము లెల్ల గ్రహింపఁబడును. క్వచిచ్ఛబ్దము కొన్నియెడల, క్వాచిత్కము ననునర్థము గల్గినది. ప్రౌఢ.లక్షణము స్త్రీవాచక, స్త్రీసమంబు లని పేర్కొనుటచేఁ గ్లీబసమాదులను బరిహరించుచున్నది. అల్లుఁడు కాన, దయ్యము కాన – అనుట

www.mohanpublications.com
సరి కాదు. వి.వి.లో క్వచిచ్ఛబ్దమున కీయర్థము గల దని చెప్పుకొనునెడల గ్వచిచ్ఛబ్దమున కిది వివరణ మనవలయును. లేనిచో నవరణ మగును. ఏకవచనంబున ననునంశము వి.వి.లో లేదు. కావున నయ్యది పూరణము. ఈ సూత్రము విధించుచున్న 'అల' విషయము వి.వి.లో లేమి నూతనాంశము.

శబ్ద-16. సర్వషా మేవ చోదన్తశబ్దానాం కౌ పరే భవే న్నః ప్రాయ స్స్యా దృకారా చ్చ సర్వపండితసమ్మతేః. కాని ప్రౌఢ.కు ముం దహోబలుఁ డీకారికా వివరణమున దీనిచేఁ గూడ నుకారముపై నవర్ణాగమము నిత్య మనియే చెప్పి వంతుకు ప్రాచేతసుకు నిత్యాదు లసాధువు లనెను. (కవిశి.375) ఒకవేళఁ బ్రౌఢ వ్యాకర్తయే ప్రాయశ్శబ్దముచే నుకారాంతములకు నవర్ణాగమము రామి నర్థముగా నూహించెను. సూరి నిత్య మనుటచే లేమిని జెప్ప నవసరమే. 'కవిత్రయంబువారి ప్రయోగంబులం దక్క' ననునది విశేషము. ఈయంశము వి.వి.లో స్పష్టము గాదు గదా! వివరణము.

శబ్ద-22. అర్థభేదే క్వచి చ్ఛబ్దా దిగా స్స్యా చ్చ తతో ऽపి డుఙ్, నామన్త్రణే డుఙ్ హ్రస్వ స్స్యా ద్ప్లుతా త్వత్ర నేష్యతే. ఈయర్థమే సూత్రమునను బ్రధానము. క్వచిత్ - శబ్దా త్తనుదానికిఁ 'గొన్నితత్సమదేశ్యశబ్దంబులకంటె' ననునది వివరణము. అర్థభేదే - అనుదానికి 'నీచత్వద్యోతకం బయి' యన్నది వివరణము.

శబ్ద-25. పువర్ణకో భవ త్యత్ర క్వచి న్నిత్యం క్వచి త్తు వా. అన్నది మూల మని ఘుం. ఇది సంగతముగాఁ గానరాదు.

"ద్వితీయాచార్యేణ తు అమహదుదంతేభ్యో ऽపి వు ర్వా విహితః. తేన బాహప్పళించి - రాహు భానునిబట్టె (ఘుం.271.) అనునహోబలపంక్తులు పైకారికనుబట్టి యేర్పడినవి కావు. "ఉతా మత్ర భవే ద్వా వు రస్త్రియాం ల్వాదివర్ణకే ప్రాయశో వైకృతపదే లోపో దీర్ఘ శ్చ మో రతః" – అనుకారికయందలిపూర్వభాగము ననుసరించి చెప్పఁబడినవి. పైకారికలో 'ల్వాదివర్ణకే' యనుదాని నుత్తరార్ధములో మాత్రమే యన్వయించినవాఁ డగుటచేత (జొంపాలు మొ.) నహోబలునిమతమున 'నుతా మత్ర భవే ద్వా వు రస్త్రియా' మనునదే ప్రస్తుతాంశ మైనది. కాఁగాఁ బ్రథ మైకవచనస్థలమునను పువర్ణము వికల్ప మనునర్థము సిద్ధించి యాకారికచేతనె రాహు, బాహు అని యేర్పడె నని చెప్పెను. (414) ఈరెండే కాదు. "తేన తరు - తరులు అనియుఁ బేర్కొనుటచే నమహదుదంతముల కెల్ల నస్త్రీలింగములకు వు

www.mohanpublications.com
వర్ణము వికల్పమే యనియు, దానికి మూలము ఉతా మత్ర – అనుకారికయే యనియు భావించుట స్పష్టము. అది సమంజసముగాఁ గనరామి ననుసరించియే ప్రౌఢవ్యాకర్త ప్రత్యేకముగా రాహుబాహుల కీవిధానము స్వతంత్రముగాఁ జేసె నన్నను బొసఁగును. 'వువర్ణకో భవ త్యత్ర' యన్నది రాహుబాహులకు సాధక మని యెంచిననహోబలుఁ డిటనే యాకారికను జూపియే యుండెడివాఁడుగదా. ప్రస్తుతస్థలమునకుఁ దరువాత నెక్కడనో 'నిత్యం దారాదే శ్చ' సూత్రమునొద్ద చూపెను. కనీసము ప్రస్తుత స్థలమునకుఁ బూర్వమునను లేదు. అటఁ గూడ అన్నువు అనుచో వికల్ప మనియు నర్థము చేసెను. (473) దానింబట్టి చూడ నది యాచ్ఛికములకు సంబంధించినవిధానముగా నహోబలపతి తలంచె నేమో యనియు నూహింపఁదగును. ఆకారికార్థనిర్ణయ మిట నప్రస్తుతము. ఇంక నహోబలునియభిప్రాయమే సరి గా దనియు రాహుబాహులు 'వువర్ణకో భవ త్యత్ర' అనుదానికే లక్ష్యము లనియు భావించుచో ఘం. అహోబలునిపంక్తుల నుద్ధరించునపుడు అతనియభిప్రాయము సమంజసము గా దని వివరింపవలసి యున్నది. కాని వ్యాఖ్య యట్లు చేయలేదు. కాగా నీప్రౌఢ.లక్షణమునకు 'వువర్ణకః – అనుపైకారిక మూల మనుట యొప్పదు. వువర్ణకో భవ త్యత్ర – అనుదానినే యనుసరించి యీప్రౌఢ.లక్షణము ప్రసక్త మైన దనుచో నందు వువర్ణనిత్య స్థలములను బేర్కొనుచున్నపూర్వార్ధమును విడుచుట యేలకో యర్థము గాదు. పోనీ, యుత్తరార్థమునే స్వీకరించె నన్నను 'క్వచి త్తు వా' అనుచోటఁ గ్వచిచ్ఛబ్దమునకు రాహుబాహుశబ్దంబుల కని యర్థము చేయుట వివరణ మని యేని చెప్పకతప్పదు.

శబ్ద–28. బహుత్వం క్వచి దేకత్వమ్. ఈ వి.వి. ఏవి యేకవచనమందు మాత్రమే యుండునో యేవి బహువచనమందు మాత్రమే యుండునో స్పష్టముగా నిర్ణయించుట లేదు. కావున ప్రౌఢ. చెప్పిన నిత్యైకవచనారతముల – నిత్య బహువచనాంతములసూత్రముల కన్నింటికి నిదియే మూల మన్నను నిబ్బంది లేదు. ప్రౌఢ. మఱచిన వే మైన నున్న నవ్వానిం గూడ నీకారికచే సాధింపనగును. అవుఁ గాక. పైకారికకు వివరణప్రాయము లని యేని నంగీకరింపక తప్పదు గదా! 'కేలు ఇత్యాద్యా ఏకవచనాన్తాః' అనునహోబలునివివరణము ననుసరించియే ప్రౌఢ. ఇది యేకవచనాంత మనియుండవచ్చును. అది వివరణమందలియంశము 'అక్కడాదు' లని సూత్రమునందుఁ జెప్పినయంశము విశేషమే కద.

www.mohanpublications.com

శబ్ద–29. 'ఏకత్వే సస్యవాచిత్వమ్' – మూలము నిటc బ్రౌఢ. త్రిప్పి చెప్పుటలో స్పష్టత కలదు. అదియే విశేషము.

శబ్ద–34. బహుత్వప్రత్యయః క్వచిత్ – క్వచి త్తనుదానికిc గొన్నియవ్యయము లన్నది వివరణము. 'బహుత్వప్రత్యయః' అనుదానియభిప్రాయమే బహువచనాంత తుల్యము లనుప్రౌఢ.లక్షణము స్పష్టము చేయుచున్నది.

శబ్ద–37. బహుత్వే ధాన్యవాచితా. బ్రౌఢ. తఱచుగ నని చేర్చి బియ్యము జీలకఱ్ఱ అను మొ.ధాన్యవాచకము లేకవచనాంతములే యవుట విశేషించి చెప్పెను. ఇది సవరణ మనcదగియున్నది.

శబ్ద–39. పూజ్యత్వే సద్రుతో గారుః. సద్రుతః అన్నది బ్రౌఢ.లక్షణమున లేదు. 'తఱచుగా స్త్రీసమంబు లగుదేశ్యశబ్దంబులకుc గడపల" – ననునది వి.వి. వివరణ మనcదగియున్నది. ఘం. చూపిన తరువాతి 'తచ్ఛబ్దస్య బహుత్వం స్యా' త్తను వ్యా.సం.స.పాఠమునుబట్టి యిటc బ్రౌఢ.లక్షణమున "ఏకవచనంబున" అనునదియు విశేషమే. కానీ యహోబలుcడు 'తచ్ఛబ్ద స్స్యా ద్బహుత్వే స్యాత్' అని చూపినయుత్తరభాగమందలిపాఠమునుబట్టి పూర్వార్థమునc జెప్పcబడిన యీ గారు ఏకత్వమం దగు నని యర్థము చేయవచ్చును. పూజ్యత్వే సద్రుతః కారుః' అనుపాఠ మిట నహోబలగ్రంథమునc గానవచ్చును. ఏది యే మైనను బ్రౌఢ. లక్షణము వి.వి.వివరణసవరణాత్మకమే.

శబ్ద–40. తచ్ఛబ్దస్య బహుత్వం స్యా త్తథా తత్ర ద్రుతస్థితిః. డుమంతములు – కొన్నింటికి మీcద – అనుప్రౌఢ.లక్షణము వి.వి. వివరణము. తథా తత్ర ద్రుతస్థితిః – అనుదానికి ద్వితీయాబహువచనంబుమీcద – అన్నది సవరణము.

అహో. చూపిన 'తచ్ఛబ్ద స్స్యా ద్బహుత్వే – అనుపాఠములోc దచ్ఛబ్ద మని మాత్రమే చెప్పcబడినది. వారు – అనుబహువచనాంతమే యవు ననుట ప్రౌఢ.లో వివరణము. కారికలో 'బహుత్వే' అని యున్నది. ద్వితీయాబహువచనము మీc దనె యైనను నర్థము బహుత్వమం దుండదు. కాcగా నీప్రౌఢ.లక్షణము వి.వి. వివరణసవరణాత్మకమే.

శబ్ద–43. స్యా త్పూజ్యత్వవివక్షాయా మ్మహతాం బహుతా మతా. అన్నది. ఘం.మూలముగాc జూపినది. ప్రౌఢ.లక్షణమున నస్మచ్ఛబ్దమునకు నీకార్యము

www.mohanpublications.com
విహితము. దానికిఁ బైకారిక తరువాతిభాగ మగు “క్వచిత్ స్వస్య భవే దిష్టా రుచి స్స్యా ద్యది మానసే’ యన్నది మూలము. ప్రౌఢవ్యాకరణము తదేతద్యుష్మచ్ఛబ్ద ములను జేర్చుట విశేషమే. వి.వి. అస్మదర్థకమునకుఁ బ్రత్యేకముగాఁ బేర్కొనుటచే నితరసర్వనామములకుఁ గల దనుట ప్రౌఢ. యభిప్రాయము గావచ్చును. సంబోధ్య వాచకము బహువచనాంతము గా దనునది ప్రౌఢ.పూరణము. మహతా మ్మనునది ప్రౌఢ. పరిహరించెను. అమహదర్థకములకు నిట్టిబహువచనము సాధించుట యుద్దేశము గావచ్చును. కానీ యట్టిలక్ష్య మటఁ జూపలేదు. అట్టివానిని వెదుక వలసియున్నది.

శబ్ద–48. ఇయాంతత్వే కుత్రచిత్ స్యా దేత్వం య శ్చాపి తద్భవే, లఘు స్సో ౽పి చ సంయుక్త ఇతి కేషాంచి దీరణా. ఈకారిక ‘కన్య’ అనురీతివానిని సాధించుచునే యున్నను సూరి ముత్తియశబ్దేతరంబులం దిత్వలోపము మృగ్య మనుటచేత వి.వి. అభిప్రాయము సమ్మతింపకుంట స్పష్టము. కావునఁ బ్రౌఢ. దీనిని బ్రారంభింపవలసివచ్చినది. ఇంక వి.వి. ‘ఇయకు’ – ‘య’ అనునది యాదేశముగాఁ జెప్పుచున్నది. అ ట్లాదేశముగా వచ్చినయకారము లఘు వనియుఁ బైకారికయభిప్రాయము. కానీ సూరి యాదేశ మనక ఇయయం దిత్వలోప మనెను. ప్రౌఢ. ఆమార్గమునే యనుసరించినది. ఈబాల.ప్రౌఢవ్యాకర్తలమతమున ముత్యము కన్య యిత్యాదులలో నున్నయకారము లఘువు కాకుంటయు గమనింపఁదగు. విధానము భిన్నమార్గమం దున్నది.

శబ్ద–52. ప్రౌఢవ్యాకర్త సర్వనామములప్రక్రియను దనకుఁ దోఁచినరీతిని స్వతంత్రముగఁ జెప్పుటకే యుద్దేశించినట్లు తోఁచుచున్నది.

జడతావాచకత్వే తు న్యంతతా తత్ర దృశ్యతే – భిన్నవస్తుసముదాయం బను ప్రౌఢ.లక్షణమునకు వి.వి.లో నాధారము లేదు.

శబ్ద–53. భవే త్తదాదిశబ్దే వో డుజాది స్తు భవే న్న చోత్, జసః స్థానే రు రత్ర స్యాత్ క్వచి దత్వం భవే ల్లులే, తయో శ్చసాదౌ రేమాత్ర ఉదతోః ప్రాయశో ౽త్ర ఇత్. డుజాదు లగుట అత్వమున కుత్వము లేమి రువర్ణ మగుట, ఉత్వాత్వముల కిత్వ మగుట అనుకారికయందుఁ జెప్పఁబడినయంశము లీప్రౌఢ.లక్షణమున నసలు లేవు. ఇంక నీసూత్రమందుఁ జెప్పినప్రథమేతరవిభక్తులందలిదకార వకారాగమంబులు కారికయందుఁ జెప్పఁబడలేదు. కాఁగా ఘం.మూలముగాఁ

www.mohanpublications.com

జెప్పినకారికలలో 'భవే త్తదాదిశబ్దే వః' అనుభాగము మాత్రమే యిటఁ జూపఁ దగిన దనుట స్పష్టము. భవేత్తదాదిశబ్దే వః - అని వి.వి. వకారము చెప్పినది. తదాదు లనఁగాఁ బ్రౌఢ. ఆఈఏ లనుట వివరణము. ఇంక నీవకారము పూర్వాగమ మగు ననియు ఆఈశబ్దములకు నిత్యము. ఏశబ్దమునకు వికల్పము అని చెప్పుటయుఁ బ్రౌఢ.లో విశేషము. వి.వి.లో దీని కాధారము లేదు గదా!

'దుజాది స్తు భవే' త్తనుదానింబట్టి మహదర్థమం దని యట గ్రహింపనగును. ఇట స్పష్టము చేయఁబడినది.

అసలు "భవేత్తదాదిశబ్దే వః" అనుపాఠము వఝలవారు చూపినది. అహో. శబ్దేభ్యః - శబ్దేభ్యో అనుపాఠమునే చూపుట గమనింపఁదగును. వఝలవారు చూపినపాఠము ప్రౌఢవ్యాకర్తకుఁ దెలియు టెట్లు? కాఁగా నీసూత్రమునకుఁ బైకారిక మూల మనరాదు.

శబ్ద-65. అద్విత్వం చ భవే ద్ద్విత్వం దీర్ఘో హ్రస్వ శ్చ కేషుచిత్, ద్యంతా త్తదాదిశబ్దా ద్బహుత్వే వివర్ణకః - దాని ర్దేని ర్దీని రమి వాన్యాది శ్శసి తూచ్యతే. అనుకారికలు శబ్ద-54-55-58-61 సూత్రములకు మూలములుగా ఘం. పేర్కొన్నది. ఏవాడు - ఏయది - యనురీతిగాఁ దచ్ఛబ్దానుప్రయోగమును జెప్పిన 54 - సూత్రమునకుఁ బైని జెప్పినకారికలయం దెందును నాధారము లేదు.

శబ్ద-55. - ఎవ్వాఁడు అద్విత్వం చ - అనునది మూల మనవలె. అహో. దీని కిట్టిరూపము లుదాహరించె. కాని కారిక ద్విత్వము చెప్పుచుండఁగా నీ సూత్రము ద్విత్వమునకు లోపము చెప్పుచున్నది. 'దీర్ఘో హ్రస్వ శ్చ' అన్నది మూల మనవచ్చును. కెమ్మోవి యిత్యాదులును గారికకు లక్ష్యములే యనవలసి యుండుటచే నయ్యది సర్వనామములకై ప్రత్యేకముగాఁ జెప్పినది కాదు. కాని యహో. ఎవఁడు ఇత్యాదు లిట నుదాహరించుటచే నిది మూల మన్న ననవచ్చు. ఏశబ్దమున కయిన విశేషముగా నాశబ్ద మయినయీవిధి స్వతంత్ర మనుటయే యుక్త మని తోఁచుచున్నది.

శబ్ద-58. ద్యంతా త్తనుకారిక - అదియవి యనురీతిరూపములను బ్రస్తావించు చున్నమాట నిజమే. కానీ త్రికముపై దివు లనుట హ్రస్వము ననురీతిగా నిట బ్రౌఢ.ప్రక్రియ సమగ్రము నైయున్నది. దీనికిఁ గారికతో ముడిపెట్టకుండుటయే

www.mohanpublications.com
యుక్తము. వానిని జూచియే ప్రౌఢవ్యాకర్త యిట్లు సూత్రించె నన్న నీయది పూరణ మనక తప్పదు.

ఇట్లే దాని ర్దనిః – అనుకారికయు నారూపములను సిద్ధములను బేర్కొనుచున్నదే కాని యాయాప్రాతిపదికలనుండి యేర్పడువిధానమును స్పష్టము చేయుట లేదు. ఇంకఁ బ్రౌఢవ్యాకరణము ఆఈఏల కమహదర్థమునందు ద్వితీయాదులలో దవలయాగమము నివర్ణక న్యాగమములు ననురీతిగా వీనిప్రక్రియను నిరూపించి యున్నది.

దాని ర్దనిః – అనుకారిక 61 సూత్రమునకు మూల మను ఘం. అభిప్రాయము సరి గాదు. కారిక ద్వితీయాంతరూపములను గూర్చి పేర్కొనుచుండఁగా 61 సూత్రము వీనికిఁ దృతీయాదులలో నివర్ణ మాగమ మవుటఁ జెప్పుచున్నది. ద్వితీయయందు నివర్ణకమును జెప్పుచున్న 60 సూ. దవలను జెప్పిన 53 సూత్రమును నిట స్మరింపఁదగును.

శబ్ద–62. అ త్తు టాఙ్యో శ్చ. టా, ఙి యనునేకవచనములనిర్దేశముచే నీ యత్వము బహువచనమునకు రా దేమో యనవచ్చును. కానఁ బ్రౌఢ. వాన వీన వేన ననుబహువచనాంతరూపములను బేర్కొను టుచితముగా నున్నది. వివరణము – పూరణ మనుటయే యుచిత మనిపించు. వి.వి. అత్వమును విధింపఁగా బ్రౌఢ. సిద్ధరూపము లేల చూపెనో? అత్వవిధానము బా గున్నది.

శబ్ద–68. రవర్ణస్య తయోగ స్స్యా ద్విత్వాదేశా భవన్తి చ. దీనికి నొక్కొరిత ఒక్కర్త ఇత్యాద్యుదాహృతులను నహో. చూపలేదు. కవిజనమండనము చూపినది. ద్విత్వవిధానమునకుఁ బ్రయోజన మెక్కడ? ఎవ్వర్త – అనుచో ద్విత్వము అద్విత్వం చ అనుదానిచే సిద్ధించును గదా! ఈకారిక యీయర్థమునే యుద్దేశించినను నయ్యది యస్పష్టము. వివరణ మని యైనఁ జెప్ప నేల? 'తవర్ణకంబు ద్వ్యర్థకం బగు' మొద లగునీవ్యాకర్త ప్రత్యేకమును విస్పష్టము నగుప్రణాళిక నేర్పఱచుకొనెను.

శబ్ద–70. ఇట ఘం. 'నామ్నః కవర్ణక స్స్యాత్ స్వార్థే స్యా దుత్వ మపి పరే తస్మిన్' అనునది చూపినది. 70 సూత్రమున కిది మూల మని ఘం. అభిప్రాయము గా దనఁదగు. స్వార్థంబునం గప్రత్యయంబు రా – మొద లగువ్యాకర్తవివరణము నుద్దేశించియుండును. దీని నిట మూలముగాఁ జూపక యాసూత్రవ్యాఖ్యాన

www.mohanpublications.com

మందుఁ జెప్పఁదగును. వివరణమం దైనను సూత్రకర్త దీనిని విధింపలేదు గదా 70 సూత్ర మిట స్వతంత్రమే.

శబ్ద-71. యుక్తాయుక్తా వపి మతౌ నమౌ. కవిజనమండనకర్తకువలెనే వఝల వారికిని బ్రత్యేకముగా వి.వి. దొరుకలేదు. కానీ యట నట నహో. చూపని పాఠము నిచ్చుట కాధారము మాత్రము వారు స్పష్టము చేయరు. పైకారిక యట్టిది. ఇట నహో. "యుక్తాయుక్తా వపి మతౌ నుమూ" - అనుపాఠమునే చూపి 'తనున్' అనురీతిరూపములనె సాధించెను. కవిజనమండనము నిట్లు చూపినది. నమౌ అనుపాఠమందలియసంగతులు తద్గ్రంథపరామర్శనమున స్పష్ట మగును.

శబ్ద-81. ఏకత్వే రుః క్వచి ల్లోపే భవే ద్వ శ్చ డుజాదయః. ఘం. చూపిన యీపాఠముసయితము వఝలవారిదే. అహో. ఏకత్వే డుః క్వచి ల్లోపే భవే ద్రు శ్చ డుజాదయః. అనుపాఠమును జూపి ఒండ్లు - ఒండ్లు - ఒరుఁడు - ఒరులు ఇత్యాదిగా నుదాహరించెను. (520) కవిజనమండనము నిదే పాఠమును జూపినది. వఝలవారి కాపాఠ మెక్కడ లభ్య మైనదో. అధర్వణప్రయుక్త మని యది తోఁచియుండవచ్చును.

కాఁగాఁ బ్రౌఢ.కు ముం దున్నయస లైన వి.వి.పాఠముతో దీనికి సంబంధము చాలఁ దక్కువ. అమహదర్థమున ఒండు సాధించుట, మహదర్థమున రురు వుగాగమములు, మున్నగువానికి వి.వి.లో నాధారము లేదు. మహదర్థమున నట సాధింపఁబడిన యొండు రూపమును బ్రౌఢ. తలపెట్టనే లేదు.

శబ్ద-86. "కేషాంచిద్ ర్వన్తశబ్దానాం తథా డుజ్ వా రురౌ స్మృతౌ". పెక్కంద్రు - పలువుంద్రు - పగతురు - కాల్వురు - అనురీతిలక్ష్యములను అహో. చూపెను. ప్రౌఢ. పలువుంద్రు ఇత్యాదులను సూత్రాంతరము (881) చే సాధించెను. కావున 'వా రురౌ స్మృతౌ' యన్నది మూల మనవలె. ర్వన్తశబ్దానా మ్మనునది మహదర్థసూచక మని తలంచినచోఁ బ్రౌఢ.సూత్రమందలి 'మహదర్థంబున' ననునది వివరణ మనఁదగును. సర్వనామంబుల కనుటయు వివరణమ.

శబ్ద-88,89. భవం త్యజడవాచిత్వే ఋ్వంతా శ్శబ్దా మనోహరాః. అన్ని ఇత్యాదులు న్యంతము లనియు నందఋ్వాదులు ఋ్వంతము లనియు వి.వి. చెప్పును. అట అంత నుండి అన్నిని సాధించుట కాకారిక మూల మనియు, నందఋను దాని

www.mohanpublications.com
కీకారిక మూల మనుట కుదురునా? ప్రౌఢ. అంత+వారు అనురీతిగా విభాగించి ప్రక్రియ నడిపినది. ఋ్వంతము లన్న వి.వి. అభిప్రాయ మిది యగు నని చెప్పుట కాధారము లేదు. కావునఁ బ్రౌఢ.విధానము స్వతంత్ర మనుటయే యుక్తము. లేదా ఋ్వంతము లగుటలో నీయభిప్రాయమే వి.వి.కుఁ గల దని తలఁచినను నీ ప్రౌఢ.లక్షణము వివరణ మనవలె.

శబ్ద-91. ఆదేశ శ్చ వురూ రు శ్చ సబిన్దు ర్ద స్తు మాత్పరః. ఇటఁ బ్రథమా బహువచనములనే యహో. కవిజనమండనమును జూపినది. వురు - రు - అనుటనుబట్టి గావచ్చును. ప్రౌఢ. 'రురవర్ణకంబులు పరంబు లగునపు' డని యితరవిభక్తిపరకత్వమున నగుటను స్పష్టము చేసెను. వివరణము. సంఖ్యా వాచకముల కనునంశము కారికయందు లేదు. ఇట వివరణము కారిక వురు - అని చెప్పఁగా సూత్రము గుగాగమ మనుటలో వి.వి.కంటె బాల.ప్రభావమే కాననగుచున్నది.

శబ్ద-93. దీనికిని బైకారికయే మూలము. 'సబిన్దు ర్ద స్తు మాత్పరః' అని వి.వి.లో నుండఁగా 'మాత్పర' యనునియమము ప్రౌఢ.లో లేదు. తొంబండ్రు ముప్పండ్రు మొ. కొన్నిటికి నిత్య మగును. కొన్నిటికి వైకల్పికముగను - అనునీ సూత్రము విశేషము. ప్రౌఢ. పేర్కొన్న సర్వనామములప్రక్రియకు వి.వి.తో సంబంధము మిక్కిలి తక్కువ యనక తప్పదు.

శబ్ద-106. కేషాంచి దుదన్తానామ్ నేతి విభక్తా వునో లుక్ స్యాత్. దీనిని వ్యాకర్తయే చూపెను. ఈప్రౌఢ.సూత్ర మున్లోపమును విధించుట లేదు. కేషాంచి త్తనుచింతామణిలక్షణముచేతనే యున్లోపము చేయవలె నని వ్యాకర్తృవివరణము స్పష్టము చేయుచున్నది. ఉదంతమునకు, నవర్ణకపరకత యనున వీసూత్రమున నిర్దేశింపఁబడకుండుటయు గమనింపఁదగును. ఇది యున్లోపమును విధింపమిం జేసి చింతామణికి వ్యాఖ్యయే కాని యాలక్షణము వేఱు కాదు. కాన మూలముగాఁ జూప నవసరము లేదు.

శబ్ద-116. యువర్ణక స్యా ద్యాన్తాత్తు నువర్ణక ఉతో భవేత్. ద్యోతకా వర్థ భేదస్య చాన్య త్రాపి క్వచి ద్భవేత్ యునూ సు స్యేవ నియతా వయుతా వచి సంయుతౌ. వఝలవా రిట ఉవర్ణక శ్చా ద్యాన్తా త్తు - అని మొదలుగాఁ గారికను మార్పులు చేసి చూపిరి. ఈవ్యాఖ్య తఱచుగా వఝలవారిపాఠములనే చూపున

www.mohanpublications.com
దయ్యును నిట మాత్రము యువర్ణక యను నహో.పాఠము చూపుట విశేషమే. ప్రౌఢ. యువర్ణపూర్వక మగు నని చెప్పుటనుబట్టి యిట్లు చూపియుండవచ్చును. అయినను నహో. 'యువర్ణక స్స్యా ద్యన్తా త్తు' అనుపాఠమునే చూపుట గుర్తింప వలసియున్నది.

ఈకారిక (ఘం.పాఠమునుబట్టి ఇ+అ – య+అన్త – యాన్త – అనురీతిగా) నికారాకాంతములపైని యువర్ణకమును జెప్పుచున్నది. ప్రౌఢ. ఉదంతములపై, నుదంతేతరములపై నుశబ్దమునే చెప్పి యుదంతేతరములపై నది యువర్ణపూర్వక మగు నన్నది. 'అర్థభేదస్య ద్యోతకౌ'– అని వి.వి. వీనిని బృథగ్వర్ణకము లన్నది.

అర్థభేదస్య – అనుదానికి సముచ్చయార్థవిశేషము లనియు 'అన్యత్ర' యనుదానికిఁ బాదపూరణ మనియుఁ బ్రౌఢ.వివరణము. వి.వి. వీనిని బ్రత్యయము లన్నది. ప్రౌఢ. నుశబ్ద మని నువర్ణ మవ్యయ మగుపద మగుటను సూచించుచున్నది.

సు స్యేవ – అని వి.వి. ప్రథమయందే చెప్పినది. ప్రౌఢ. 'నామసర్వనామము లకు' నని సామాన్యముగాఁ జెప్పి యితరవిభక్తులయందును సాధించి యుదాహరించినది.

అచ్చు పర మైనపుడు యునులు సంయుతము లై వచ్చుటను గారిక చెప్పు చున్నది. యువర్ణపూర్వకతను విభాషగా సాధారణముగా విధించి, హరియును సిరియును ననురీతి రూపములను సాధించుట యిందలివిశేషము. అట్లే శేషషష్ఠిలో బాంధవులయు ననురీతిరూపసాధనమును బ్రౌఢ.లో విశేషమే.

కావున వివరణ,సవరణ,పూరణాత్మక మైనదిగా నీప్రౌఢ.లక్షణము గుర్తింపవలెను. వి.వి.తో సంబంధము మిక్కిలి తక్కువ యనుట స్పష్టము.

కారక–12. కేచి న్నాన్తా చ్చ గుర్వాదేః ద్వ్యక్షరా త్పట్టి మూచిరే. ఇందు గుర్వాదేః, ద్వ్యక్షరాత్ – అనునియమములు ప్రయోగానుగుణములు గామి సూత్రకర్త విడిచిపెట్టుటను ఘం.పేర్కొన్నది. అనఁగా నీయది సవరణ మనుట స్పష్టము. కానీ ఘం.వ్యాఖ్య యిచ్చోట నిట్లు వివరించుటనుబట్టి మూలములుగాఁ జూపినయితరస్థలములం దెల్ల వి.వి.లక్షణములను బ్రౌఢ. అనువదించియున్న దని యభిప్రాయపడుట కవకాశము గలదు. అది సరి కాదు గదా. (వికృతి

www.mohanpublications.com
వివేకము) మూలములు గలస్థలములందు నెల్ల ప్రౌఢ. వివరణాద్యాత్మక మై శేషగ్రంథ మయియుండుట స్పష్టమే.

కార-20. అన్యస్యాః క్వచి ధ్భవే చ్చాన్యా. అన్నది మూలముగాఁ దన సూత్రార్థమును జింతామణిసూత్రము సాధించుచున్నట్లు వ్యాకర్తయు స్పష్టము చేసెను. మఱి చెప్పు టేల? ఇటఁ జూపఁబడినలక్ష్యములు చింతామణిచేతనే సాధించుటకు నవకాశ మున్నను నందు స్పష్టముగాఁ జెప్పఁబడదు గదా. కావున నీప్రౌఢ.లక్షణము చింతామణికి వివరణప్రాయ మైన దని ప్రౌఢవ్యాకర్తయే వివరించుచున్నాఁడు.

సమా-2. ద్వ్యక్షరాదిచతుర్వర్ణపర్యన్తజననామసు. లోప స్స్యాద్వాదివర్ణానామ్. క్వచి దత్వం క్వచి చ్చాత్వం క్వచి దిత్వం క్వచి త్పుతా, క్వచి న్మత్వం యథాయోగ మన్య చ్చ వ్యవహారతః. ఇందుఁ జతుర్వర్ణపర్యంత మనుదానిని విడచి ప్రౌఢ. ద్వ్యక్షరము లని మాత్రము పేర్కొన్నది. రాజాదికే పరే - అనుదానికిఁ 'గర్మధారయంబు బిరుదాద్యుత్తరపదం బయ్యె నేని' యన్నది వివరణ మని యైనఁ జెప్పవలెఁ గదా. ఇట్లే జననామసు - అనుదానికి 'స్త్రీ పుం సంజ్ఞావాచకం బగు' ననునది వివరణము. వి.వి. అత్వమును విధింపఁగాఁ బ్రౌఢ. పూర్వపద మదంతము గావలె నని చెప్పి, దీర్ఘమును విధించినది. కారిక ద్వాదిలోపమును నత్వమును జెప్పగా బ్రౌఢ. కర్మధారయం బియ్యది మిశ్రంబు సిద్ధసమాస మట్ల యగు' నని చెప్పి పూర్వపద మవికృతాంత మవు నని వివరించెను. కాఁగా ద్వాదిలోపమును నత్వమును బ్రౌఢ.సంగ్రహింప నక్కఱ లేకపోయినది.

'క్వచి దిత్వ' మ్మనుచోటియిత్వమును సమా-3 చే సంగ్రహించెను. బహుళ మనుట విశేషము.

క్వచి త్పుతా - క్వచి న్మత్వ మ్మని వి.వి. చెప్పుచుండఁగాఁ బ్రౌఢ. 'కొన్నియెడల నిచ్చో ననాపామాయాగమంబు లగు' నని (అన) అప, అమ, (అయ) అనువాని నాగమములుగా విధించెను. (అ) న (అ) య అనువానివిధానము 'క్వచి దన్య చ్చ' అనుదానికి వివరణము.

ఇట్లు చూడఁగా నీరూపములను వి.వి. ననుసరించి ప్రౌఢ. గ్రహించియుండ నగు నేమో కాని ప్రక్రియను మాత్రము విలక్షణముగా స్వతంత్రమార్గములోనే

www.mohanpublications.com
చెప్పె ననఁదగును. అనుసరించె ననక తప్పు దన్న సవరణాద్యాత్మక మైనట్లు గుర్తింపవలసియుండును.

సమా–9. తచ్ఛబ్దవస్య లోప స్స్యా దదాతోః క్వచి దేకతా. ప్రౌఢ. వాక్షరమునకు లోపము చెప్పుచుండఁగా నద్దాని కిది మూల మగుట యసంభవము. వఝలవారు తచ్ఛబ్దమునకును దచ్ఛబ్దవకారమునకును లోప మగు నని వ్యాఖ్యానించిరి. కానీ అహో.మాత్రము వకారలోపమే చెప్పె. 'అధాతోః' అనుపాఠమును జూపిన అహో. ధాతుజవిశేషణములపై మాత్రమే 'వ'లోపమును బేర్కొనెను. ఈప్రౌఢ.కు వి.వి. మూల మనుట కవకాశము చాలదు.

సమా–17. విశేషణసమాసో ఽపి క్వచి దిష్టో భవే న్మమ. దీనింబట్టియే ప్రౌఢ.లక్షణము చెప్పఁబడియుండు. కారిక కిట్టియర్థము నూహించుటకు 'మెత్తని వలుదపొదుగు, విననికననిమహిమలు' అని యహో. చూపినలక్ష్యము లాధారము లనవచ్చు. 'ఆయీత్యాదిఘటితంబు' లనుట వివరణప్రాయము. విశేషణసమాస మనుదానిని విశేషణోభయపదకర్మధారయ మనుటయు విశేషమే.

సమా–22,23. ఏకాదశాదిసంఖ్యాయా మునో డు శ్చ సబిన్దుకః, ఆదేశః క్వచి దున్మాత్ర మాదేశ స్స్యా త్త థైకతా. ఏకాదశాదిసంఖ్యాయా మ్మనుదానికి 'ఒకండ్వాదులు పరంబు లగునపుడు పదికి' – అనుప్రౌఢ. వివరణ మనఁదగును. 'తఱచుగ ఉన్' అని చెప్పుటలోఁ గారిక యుత్తరార్థము ప్రయోజనమును బ్రౌఢ. సాధించినది.

సమా–23 సూత్రమునందలి పంద్రెండ్రు అనుదానిప్రక్రియకుఁ గొంత యాధార మనఁదగును. రెండు పర మగునపుడే యవుటను బ్రౌఢ. స్పష్టము చేయుచున్నది. పన్నిరుగురు, పన్నిద్దఱు అనువానిసాధనముతోఁ బ్రౌఢ.లక్షణము పూరణము నై యున్నది.

సమా–31. ద్వంద్వః కేషాంచి దిష్ట స్స్యాత్ క్త్వార్థశబ్దేన కుత్రచిత్. వచ్చిరాములు, చేసిచేయములు మున్నగు నహో. చూపినలక్ష్యముల ననుసరించియు 'ఇట క్త్వార్థ మనునది భావార్థపర మనఁదగును. క్త్వార్థకమునకును భావార్థకత్వమును గలదు' (274) అని ఘం. పేర్కొన్నది. వఝలవారు 'త్వార్థ' అనుపాఠమును (పాక్షికముగా) నంగీకరించిరి. పాక్షికముగ నంగీకరించుటచేతఁ గాని లేక భావార్థకము నగుట చేతఁ గాని యీవ్యాఖ్య యహో.పాఠము చూపుట యుచిత మయియున్నది.

www.mohanpublications.com

ఇంకఁ గారికయందలి క్త్వార్థశబ్దమునకు భావార్థమును దత్కర్త యూహించి యుండె ననుట యనుమానము. అహో. కూడ భావార్థక మని వ్యాఖ్యానింపలేదు. ప్రౌఢవ్యాకర్త యేని ఘం.వ్యాఖ్యవలె భావించె నేమో యనుటకు నాతఁడును క్త్వార్థకమునకు హేత్వర్థమును జెప్పెనే కాని భావార్థమును జెప్పియుండలేదు.

వినివినములు అనుచో 'విని' యనుక్త్వాంతము భావార్థక మని ఘం. అభిప్రాయము. కానీ వ్యాకర్త మాత్రము వినికి+వినమి అనియే విభాగించెను. దీనింబట్టి క్త్వార్థకమునకు భావార్థమును సూత్రకర్త భావించియుండలే దని చెప్ప నవకాశము గలదు. విని+వినమి – అనురీతివిభాగము సూత్రకర్త కిష్టము గాకయే వినికి – అనురీతిగా విభాగించె ననఁదగును. చేసిచేయములు అనురీతి సమాసములు వ్యాకర్త యంగీకరించె ననుట కాధారము లేదు.

అది య ట్లుండఁగాఁ బై వి.వి.వచనము సమాసమును విధించునది కాఁగా నీప్రౌఢ.లక్షణ మట్టిది గాదు. ఇంక సమాసమునందు (సమాస మైనపిదప) భావార్థకటవర్ణకమునకు లోపము చెప్పుచున్నది. ఈయంశమును గారిక చెప్పుట లేదు. అహో.వివరణమునందు సైత మట్టిభావప్రత్యయలోపస్థితి లేదు. అట్టి యెడల నీలోపవిధానమున కాసమాసవిధానము మూల మనుట యెట్లు గుదురు? ఇంకను ఘం. ననుసరించి యిట సమాస మాకారికచేతనే సిద్ధింపఁగా నందలి భావార్థకప్రత్యయమున కీసూత్రము లోపము చెప్పుచున్న దన్న నేమి సమాధానము? అపుడు నయ్యదియే మూల మగునా? ప్రౌఢ.లక్షణము స్వతంత్ర మనఁదగును.

సమా–32. క్వచి త్సమాసే ఽన్తగస్య శబ్ద స్యాదా వపి స్థితిః. ఈకారికా వివరణసందర్భముననే వఝులవారును బ్రస్తుతప్రౌఢ.లక్షణమును జూపిరి. పుట్టు గ్రుంకుగట్లు అనుచో గట్లను నంత్యావయవము పుట్టు అనుపూర్వపదముతోఁ గూడ నన్వయించు నని కారికాభిప్రాయము. పూర్వపదాంత్యావయవమునకు లోప మగు నని ప్రౌఢ. అభిప్రాయము. అన్వయవిధానముకంటెఁ బూర్వావయవ లోపవిధానము శబ్దశాస్త్రానుగుణ మైయున్న దనుట తప్పు గాదు. ప్రౌఢ. భిన్న మార్గము నవలంబించుట వివరణ మని యేని చెప్పక తప్పదు. (సవరణ మనుట యొప్పు.) పుట్టుగట్టు – క్రుంకుగట్టు – అని యన్వయము నేకవచనాంతముగనే యుండఁదగియుండఁగా 'గట్లు' అనుబహువచనాంతము పూర్వపదముతో నన్వయింపఁజేయుటలో సారళ్యము తక్కువ యనక తప్పదు.

www.mohanpublications.com

క్రియా –2. 'క్వచి డ్డో శ్చ'. క్వచి న్నవర్ణే డే ర్లోపః క్వచి డ్డో శ్చ తథా భవే త్తను నది కారిక. క్వచి డ్డో శ్చ – అనుచోఁ గూడ నవర్ణమే నిమిత్తమా? అస్పష్టము. ఉన్నయనున దహోబలుఁ డుదాహరించెను. ఉండునె – అనుచోటిది నవర్ణకము కాదు గదా! కాఁగాఁ గారికయందలిక్వచిచ్ఛబ్దమునకుఁ 'దద్ధర్మార్థకము – ప్రశ్నార్థకైకారము పర మగుట' యనునది ప్రౌఢ.విపృతి.

క్రియా–5. కిలార్థా దుభయో ర్యోగః. కిలార్థా త్తని కారిక. అఁట – అను దానిం బేర్కొనుచుండఁ బ్రౌఢ. అటు అనుదానిం జెప్పినభేదమును ఘం. గుర్తించినది సవరణము.

పైగా 'నుభయో ర్యోగః' అనుదాని కహోబలుడు 'ఉభయశబ్దేన కదా కిలార్థకౌ గృహ్యేతే' యని యర్థము చేసె. దయాంబురాశివి గదమ్మ, ఆఁకొంటివిగదన్న అనురీతివానిని బ్రౌఢవ్యాకర్త (క్రియా. 29) సాధించినను నవి యటు శబ్దపూర్వకము లగుట యసంభవము. నిజమునకుఁ గిలార్థా త్తను దాని కహోబలుఁడు చెప్పిన యర్థమే యుచితముగాఁ గానరాదు. 'ఉభయో ర్యోగః' అనఁగా నంతకు ముందు ప్రస్తావింపఁబడిన కదా శబ్దమును నార్యాద్యర్థకశబ్దములును నుభయశబ్దముచే గ్రహింపవలసియున్నది. 'అవు నఁటగదవమ్మ' అనురీతివి లక్ష్యము లనవలె. ప్రస్తుతప్రౌఢ.సూత్ర మాయర్థమును జెప్పునది గాదు. కాఁగా దీనికి వి.వి. మూల మనుట సరి గాదు.

క్రియా – 9. ప్రార్థనార్థే భవే న్నాంతా త్క దేత్యర్థవిశేషదః, ఆర్యాదిశబ్దో యుక్త స్స్వా దసంబంధో కర్థబోధనే. – నోభయోపరి వర్ణకః. నాన్తా త్తనుదానికి నప్రృత్య యాంతక్రియ లని ప్రౌఢ. వివరణము. దీనిపైఁ గదా చేరు నని కారిక చెప్పుచున్నది. 'కద కదవుపూర్వకంబు లన్నాదు లనుప్రయుక్తంబు లగు' నని ప్రౌఢ.లక్షణము. ఆర్యాదిశబ్దో యుక్తః అనుదానిచే నయ్యాదుల యనుప్రయోగము చెప్పఁబడిన ట్లూహించుటచేతనే ఘం.ఆకారిక నిటఁ జూపియున్న దనవచ్చు. కానీ యహో. దీనికిఁ బ్రోవవయ్య, రావయ్య ఇత్యాదులే చూపెను. కాని రాఁగదయ్య యనురీతిగా నుజ్యంతముపైని గద పైని – అయ్య చూపలేదు. క.మం.(158) అహో.నే యనుసరించినది. తదనుగుణముగాఁ జూచిన నీప్రౌఢవిధానము విశేషమే యవును. కదవు కారికయం దనుక్తము. పూరణము.

నోభయోపరి వర్ణకః – అన్నది దేనికి మూలమో ఘం.స్పష్టము చేయలేదు.

www.mohanpublications.com
కానీ దీని కహోబలుఁడు "ఉభయశబ్దేన కదా కిలార్థకౌ గృహ్యేతే. తయో రుపరి కైశ్చిత్ రువు వర్ణకౌ ప్రయుజ్యతే – వచ్చుఁగదవె – కదరె. వచ్చునటవె. అటరె – ఇతి తాదృశం రూప మసంజస మితి నిరాచష్టే నోభయోపరి వర్ణక ఇతి" అని పేర్కొనెను. ఇట బ్రోవఁగదవె – అనురీతిగా నుజ్యంతముపైని 'కదవె'తో రూపము చూపఁబడలేదు. ఈకారికచేతనే రూపము నథర్వణుడు నిషేధించె నని యహోబలుఁ డు పేర్కొనెనో వానిని ప్రౌఢవ్యాకర్త క్రియా–29 చే సాధించుచు వియపురాల వైతిఁ గదవే యని యుదాహరించెను. అపు డది. వి.వి సవరణ మవుచున్నది. క.మం.పై యహో.వ్యాఖ్య సరి గా దనియు, వచ్చుఁగదవె – అనురూపములు సాధువులె యనియు వచ్చితివఁట కదవె – అనురీతిగా ఆట, కదలు రెండును వచ్చి, వానిపై వురు లగుటయే నిషిద్ధ మనియుఁ బేర్కొన్నది. (159)

పైకారికల. కహో.వివరణమునుబట్టి వివరణము సవరణ పూరణాత్మకముగా నీప్రౌఢ.లక్షణము చెప్పె ననుట యుక్తము.

క్రియా–10. అన్యే శబ్దవిశేషే స్యు రర్థే శ్రుతిమనోహరాః. ఈకారికలోఁ బ్రస్తుతసూత్రార్థము గోచరించుట లేదు. అందుకే ఘం. కానిమ్ము – ఇత్యస్మి న్నర్థే కానీ శబ్దః అనునహో.వ్యాఖ్యను జూపినది. (275) వివరణ మనుటకంటెఁ గూడ ప్రార్థనాదులందు – అన్నప్రత్యయాంత క్రియలమీఁది – యిమ్మునకు – ఈ కారము అనునీవిధానము స్వతంత్ర మనుటయే యుక్త మనిపించును.

క్రియా–18–19. అన్యా శ్చాప్యర్థఘటకాః స్యా దనేకార్థక తాపి చ. అన్నంత క్రియ చేయుయోగమునఁ బ్రేరణార్థ మవుట యనునంశ మీకారికలో స్పష్టము గాదు. (18) వివరణ మందము – 19 సూత్రమునకును నిదియే మూల మన్న నదియు వివరణమే. కానీ శ.ర. ననుసరించి చూడ నీతఁ డిది స్వతంత్రముగనే చెప్పె ననిపించు.

క్రియా–29. "అన్యత శ్చాపి న భవేత్ – క్వచి దర్థవిశేషతః ఉత్తమాదా వపి భవేత్, ప్రశ్నాద్యర్థవిశేషతః. అర్యాదిశబ్దో యుక్త స్స్యా దసంబంధో కర్థబోధనే"। ఈకారికలు మూఁడు నీలక్షణమునకు మూలము లనుటచేతనే ప్రౌఢ.లక్షణము సంక్షేపింపఁబడుట స్పష్టము. అన్యత శ్చాపి – అనుదానికిఁ గ్రియలమీఁది' యన్నది వివరణము. (శబ్ద–115) 'ఉత్తమాదా వపి' అనుదానికి నుత్తమపురుష క్రియ యర్థము గావలె (క.మం.158) నీయపురాల వైతిఁ గదవే యను మధ్యమ

www.mohanpublications.com
పురుషక్రియ నుదాహరించెను. ఉత్తమపురుషను బ్రత్యేకముగాఁ బేర్కొనుటలోఁ బ్రయోజనము లే దని భావము గావచ్చును. ఇట వ్యాకర్త యుత్తమ పురుశక్రియ నుదాహరింపకుంట విశేషము. 'క్రియలమీఁద' ననెను గదా. అట్టి ప్రయోగము లున్నను బాధ లేదు. అర్థవిశేషప్రస్తావనము కారికలోవలెఁ బ్రౌఢ.లో లేదు.

వాక్య - 1 మొ॥ సాహిత్యదర్పణమునుండి యివి యనువదింపఁబడుట స్పష్టము. అయిన సా.ద. త్రిలింగలక్షణము గాదు గావునను, ద్రిలింగలక్షణములం దిట్టివిధానము లింతకు మున్ను లేవు గావునను నిది త్రిలింగలక్షణశేష మవుటకు బాధ లేదు.

వాక్య - 23. క్వచిత్ కులకసంబంధో ఽప్యత్ర నాహితక్ర ధ్భవేత్. కారిక దీని యథాతథముగా ననుసరింపకున్నను బ్రౌఢ.లో విశేషము లే దనఁదగును.

ఘం.ఇట్లు ప్రౌఢ.కు మూలములు వి.వి.లోఁ జూపినది. కానీ యింతకంటెను నధిక మైనసన్నిహితసంబంధముతోఁ బ్రౌఢ.కు మూల మనఁదగిన యాధారములను బరిశీలించిన నట్టియెడలఁ బ్రౌఢ.లక్షణములకు వి.వి.కంటె నవియే మూలము లని నిర్ణయించుట కవకాశము గుర్తింపఁబడెడిది.

ఏది యే మైనను బైరీతి బరిశీలింపఁగాఁ బ్రౌఢ.లో వి.వి.ప్రభావము గలమాట వాస్తవమే. కానీ యిది బాల.శేష మనుట కెట్టిలక్షణములను హేతువులుగా నెంచిరో వి.వి.లక్షణములు మూలముగా నున్నసందర్భమున సయిత మట్టి హేతువులచేతనే యీప్రౌఢ. వి.వి.కు సయితము శేషగ్రంథమే యని గుర్తింపఁదగియున్నది. అయిన నిందు వి.వి.వివరణములు గొంత యధికము గావచ్చును. చింతామణి నాయా సందర్భములందు వ్యాఖ్యానించునట్లే వి.వి. సైతము వివరింపఁబడుటనుబట్టి చింతామణికివలెనే విక్రుతివివేకమునకు సయిత మిది శేషగ్రంథమే యని గ్రహింపఁ దగియున్నది.

కాగాఁ బ్రౌఢవ్యాకరణము వికృతివివేకమునకును శేషగ్రంథమే.

ఇట ఘం.ప్రౌఢ.లక్షణములకుఁ గొన్నియెడల నహో.వ్యాఖ్యానము మూలముగాఁ జూపుట కాననగును. సంజ్ఞా.4-9 శబ్ద-20,81. మొ. ఈ యంశములకుఁ గొన్నింటి కితరలాక్షణికులలక్షణమే యాధారముగాఁ గాననగు. అది పైని స్పష్ట మగు. ఇంక వ్యాఖ్యానమునందలివిశేషాంశములు లక్షణగ్రంథమున

www.mohanpublications.com
స్పష్టము చేయcబడకుండcగా శాస్త్రగ్రంథము నాయంశములను సూత్రించుట బాధకము గాదు. (ఘం.వ్యాఖ్యాత వ్రాసినముక్తలక్షణకౌముదిలోనికొన్ని యంశములు వ్యాకరణసంహితాసర్వస్వాదివ్యాఖ్యానములందుc జెప్పcబడినవే యగుట గుర్తింపవచ్చును) అయినను బ్రౌఢ.లక్షణమునకు మూలము చూపుటయే ఘం.ఉద్దేశము గాని దానివలనc ద్రిలింగలక్షణశేష మగుట బాధింపcబడు ననుట కా దని యెంచిన నిబ్బంది గలదు. కాని యిట్లు వి.వి. మూలములను జూపుటకు మున్ను వి.వి. శేషముగా నుద్దిష్టము గాలే దనుట యవరోధ మైయుండుటచేc బైరీతి నెంచుట కవకాశము చాలకున్నది.

అది య ట్లుండcగాc గ్రియా 1. సూత్రమునకు 'త త్రాచార్యైః కాల మవివక్షిత్వైవ ధాత్వర్థమాత్రే వివక్షా క్రియతే. ఆత ఏవ తద్ధర్మ ఇ త్యన్వర్థా సంజ్ఞా' తస్య ధాతో ర్ధర్మః వాచ్యార్థమాత్ర మితి' అనునహో.వ్యాఖ్య మూల మనుట సరిగా లేదు.

క్రియా–1. సూ.చేc దద్ధర్మార్థకవిశేషణము ధాత్వర్థమాత్రమును బోధించుట లేదు. ఇంక వర్తమానాదియర్థములను బోధించు నని సూత్రమునర్థము స్పష్టము. కాcగా నిట వర్తమానాదికాలవివక్ష కల దని చెప్పవలెను. అహో.వ్యాఖ్య కిది విరుద్ధాభిప్రాయము గదా. మూల మగుట యెట్లు?

ధాత్వర్థమాత్రమును బోధింపవలసియున్నను వర్తమానాద్యర్థములం దుంట విశేషముగాc జెప్పె నని తలంచినను నీయది మూలము కాదు గావున నీ యహో. వివరణ మిట మూలముగాc జూపుట సరిగా లే దనక తప్పదు.

www.mohanpublications.com

## ఇతరాధారములు

ప్రౌఢవ్యాకరణమునందుఁ జెప్పఁబడినయాయయిలక్షణములకు నితర వ్యాకరణములందును నాధారములు గానవచ్చుచున్నవి. అయిన నీతఁడు పూర్వాంధ్రవ్యాకరణము లన్నియుఁ బరిశీలించెనో లేదో యని యనుమానము. (కొన్నింటిని జూపిననిదర్శనములు గానరావు.) తెలుఁగువ్యాకరణాదులను విమర్శించుట యట నటఁ గాననగును. పైఁగాఁ బూర్వవ్యాకరణముల నీతఁడు చూచియుండఁ డనుట యొప్పదు. ప్రౌఢ.కుఁ ద్రిలింగలక్షణశేష మనుపే రుంచినయీతఁడు త్రిలింగలక్షణములను బరికింపకుండఁడు గదా.

ఇంక నాయయిత్రిలింగలక్షణములందుఁ జెప్పబడినయంశము లిందుఁ గానవచ్చున్నను వివరణాద్యాత్మకము లయి తచ్ఛేష మనుటకు వీలుగాఁ దఱచుగా గానవచ్చున్నవి. ఇట నాయాధారములు మాత్రము చూపఁబడును. ప్రౌఢ. భేదము నూహింపఁదగును.

## సంజ్ఞాపరిచ్ఛేదము

1. అక్షరము లెల్ల నేఁబదే నబ్జనాభ. (పద్య–7)

7. వివరణము – విభక్త్యాగమచార్థో నుర్ద్రుతః (సూత్ర.)

14. గ్రామ్యములకు – ఇట్టివి తెగడునెడ నగవుతఱిఁ దగు (ఆం.కౌ–13)

పరులఁ దెగడుచోట్ల చెప్పఁదగునది (స.సా.సం.గ్రామ్య–3) (స.సా.సం. ఏడ గ్రామ్యమని తిక్కనప్రయోగము చూపినది)

భాసిల్లు గ్రామ్యములు నా హాసోక్తులఁ దెగడుచోట నవియును నొప్పున్ (కా.చూ. 9–21)

5–16. అనుకరణవిహీన మయ్యు నసంకీర్ణవాక్య మిందుఁ గూర్పవచ్చు నంద్రు, కొంద ఱార్యు లిట్లు గూర్చ నౌ నవికృతి, పదము సత్ర్పయుక్తివలన శౌరి. (పద్య–46)

www.mohanpublications.com

## సంధిపరిచ్ఛేదము

1. సంజ్ఞావాచకములకు చేర్చబడ్డప్పుడు - అయ్య - అమ్మ - అక్క - అన్న - అవ్వ - అప్ప - అత్త - అనుశబ్దములు పరము లగునపుడు నిత్యముగా సంధి వచ్చును. కామాక్షి+అమ్మ-కామాక్షమ్మ (తె.వ్యా.సంధి.-48) మొ.

2. క్వాపి సవర్ణే దృశ్యతే (సూత్ర)

ఇడగ వచ్చును ల్యప్పుపై నిత్యసంధి, మాత్ర మొక్కొకచోటను మట్టుమీఱు. గొలుతు నఘ మడంపఁ గో రిందుశేఖరు. నన్నయట్లు కవిజనానుమతిని. (కవిసం. 1-16).

3. తెల్లంబుగను నకారపుఁ, బొల్లులకు న్నచ్చు సంధి పొసఁగుఁ గవులకున్, గొల్లలుగ రంగధరణీ, వల్లభుఁ డిచ్చు న్నపారవస్తువులనన్ (ఆనంద-4-6)

నకారపుఁబొల్ల నూఁదగఁదగు నచ్చుపై నగునెడ నందిని యన్నేటితరఁగ నా వెన్నుఁడు నరున కిచ్చె న్నుదుటున (ఆం.కౌ. 5.పు)

5. నాచ్ఛికా దప్రాసే సాంస్కృతికానామ్ (సూత్ర)

అంతట నవలు బహుళంబు లని కొంద ఱార్యులు (ఆం.శ.శా)

ప్రాసంబుల కెల్లవానికి బహుళంబు (శ.ల.సం. 2-81)

చింతామణి యాదేశము రా దని చెప్పుచున్న దనుచునే ఎవ్వండు వఠించు - ఇట్లు దపంబు - పెంపు వరీక్షింపమొ, అనుచో నాదేశమ గల దని స.సా.సం. (116-117-118) చూపినది. 'చొక్కులాఁడు దత్త్వవిదుఁడు' - (గసడద వాదేశమునకు లక్ష్యముగా నీఁబడె) (కా.చూ. 9-68)

'ఎంత గుమతులు' (కవిసం. 1 - 34) సమాసమున నీయాదేశమునకుఁ బ్రయోగ మిది చూపఁబడె)

8. వేపాకు - తామరపాకు (ఆం.శ.శా.సంధి-166)

9. పెన్ను రచి (సూత్ర) ప్రౌఢ. ఇటఁ జూపిన అన్నిష్టసఖివంటి 'అన్నేటి' యను దానిని ఆం.కౌ. (5పుట) ద్రుతద్విత్వముగాఁ జూపినది.

10. తగు నుకారాంతములకర్మధారయము. షష్ఠి యగుచోఁ బైనచ్చు సంఘటిల్లె

www.mohanpublications.com
నేని సంధులయెడ నన్నిలుచు కొన్ని, యెడలు గలుగకయుండు మహీశతాంగ (సపా.సం.సంధి–57) నన్నిలుచు అనుచో 'టనల్ నిలుచు' అనునది యుండం దగును. నన్నిలుచు ననుచో గణభంగమును. నిపధరాజంతవాని (66) గట్టు రాజల్లుడు (67) అన్నన్న (68)

ఇ దుదంతసంస్కృతపదములపయిం దెనుంగుసమాసపుందెఱంగు లెఱింగింతు, మునిపట్టి తరువాకు (19పుట) పుటాదేశ మొక్కెడ లే దుదంతాల మిన్నేఱు మొగమంద మన్నయట్లు (17పుట) అని అం.కౌ.చూపినది. కానీ 'షష్ఠ్యర్థమున నుకారాంతశబ్దములపై న చ్చున్న దగు నకార మధిపునానతి నభవునాజ్ఞ యనంగ (18పుట) – అని రాకుండుటకు లక్షణము చేయలేదు.

11. పూవు పువు పువ్వు పూ యన (స.సా.సం.–శబ్ద–1)

15. పాడునూ రనంగ, మూండునా ళ్లనంగను బాడును య్యనంగం బరగు శబ్దములనకారములును వలనొప్ప మూండునా ళ్లనంగను బాడును య్యనంగ బరగుశబ్దముల నకారములును వలనొప్ప దూలతో శ్లిష్ట మగుచు నుండు శ్రీ మహేశ. (స.సా.సం. సంధి.124) ఏణ్బూరు (125) రెణ్బాళ్లు (126).

17. అఱ్ఱంతములకు షష్ఠ్యర్థమౌ నిఱ్ఱంతములకు కూరిచిపలుకుతఱిని (స్వరలోప మగును) చెలికానిరాక నాంగ చెలికాన్రా కనంగం దగు. (ఆంకౌ–5 పుట) ఇది 'యింద్రు న్వలెన్' అనుదానికి మూల మనవచ్చును. రమ. (506) మూలము లేనివానిలో నిది చూపుట విచార్యము.

18. ఏయి మేయి మనంగాం బాయక యే యే యనంగా, నీయుభయముం జెల్లుం గ్రియల నిడ నొక్కొకచోన్ (కా.చూ.9–49) – అఖిలప్రబంధములందలి లక్ష్యము ల్వేర్వేఱ యొకకొన్ని విస్తరింతు (3పుట) అని చెప్పి.ఆం.కౌ. వేయి మేయి మన నేయే యనంగ వెలయుచునుండు (4పుట) అన్నది. ఏయేయి మనుప్రయోగ మెక్కడిదో తెలియరాలేదు. కా.చూ.నం దుండియే యుద్ధరింపం బడె నేమో.

ద్రుతంబునకు మకారంబు రా విభాష నగు. శలసం.5–64.

27. మధ్యమముడుఱులు రా హ్రస్వం బగు – తల్లోపంబునం గలుగదు (ఆం.శ.శా.ప్రకీ – 37) (శలసం.3–56–57)

www.mohanpublications.com

## శబ్దపరిచ్ఛేదము

10. కొన్ని దేశ్యశబ్దములు విశేష్యములుగానున్ను విశేషణములుగానున్ను ప్రయోగింపబడుచున్నవి. (తె.వ్యా.218) ఇందుఁ బ్రౌఢ. స్ఫూర్తి కొంత యున్నది.

14. మీఁదట రో కానయు నగు (శల.సం.3.82)

19. లలి తృతీయాదులకు విభక్తులకు నెల్ల – గలుగుమధ్యనకారంబు దొలఁగుచుండు రాముచే రాముకొఱకు శ్రీరాముకంటె – రాముకును రామునందు రాజభూష. (స.సా.సం.విభ.25) నిషధేంద్రుబచ్చుకున్ (29)

ప్రాచేతసుకున్ – నీతూపుకోర్వక. పువర్ణముపై నగాగమము నిత్య మని ప్రౌఢ. పేర్కొన్నది. ప్రౌఢ వ్యాకర్త యిది చూచెనో? లేదో? చూచినఁ దిరస్కరించెనో?

ఉకారాంతశబ్దములకు కునులు పై నగునెడల నకార మాది నిల్చు – ననుటచే నలిబలమున క్రిందజిత్తునకు దేవగురునకు ననఁదగు నిక – వరుసఁ బెండ్లాముకు వంతుకు రాజుకు కైలాసముకుఁ బ్రయోగములు గలవు – మొనయగ నలిబలముకు నింద్రజిత్తుకు నని యిట్లు ముకు తుకు లమర వెందు. (అం.కౌ.12) ముతులపై నాగమము తప్ప దని యభిప్రాయము. అట్టిప్రయోగములు చూపుచునే యమర వనుట విశేషము.

సుతునివలన సుతు కొదవును సుతుని కొదవు. (కా.చూ.989.110) కొందఱు షష్ఠికి నకారలోపము లే దందురు. బాలసరస్వతివ్రాఁతకు భంగము వచ్చును గనుక రాముకు అని చెప్పవచ్చు. (స.సా.సం.విభ.35)

21. పరఁగ లోకమునం దని పలుకుచోట – లోకమునయం దనఁగ వచ్చు (కవి.సం.1.100) 'ఉరమునయందు' లక్ష్యము. మనమునను మనమునందును మనమునయం దనఁగ మఱియు మనమం దనఁగాఁ – దనరారి పెక్కుతెఱగులఁ బనిగొను నీసప్తమీవిభక్తులు గృతులన్. (కవి.సం.2.76)

కదిసి ముకారాంతము లగు పదములపై సప్తమీవిభక్తి యొదవుచో – హ్రదమున, హ్రదమునయందున్ – హ్రదమందున్ – హ్రదమునందు ననఁ జను శర్వా. (స.సా.సం.విభ.1.49)

జడా దుతో ఽందో ర్నః – తస్య క్వాపి న గందౌ (సూత్ర)

23. మల్లు లనుశబ్దమునకు – మల్లులు మల్లు రని కృతుల మానుగఁ

www.mohanpublications.com
బలుకం జెల్లును గవియనుమతి నహివల్లభకాయా. దురితవారవిదూరా. (స.సా.సం.13) మల్లు లని తిమ్మన చూపినతిక్కనప్రయోగమును ప్రౌఢ. ప్రస్తావింప లేదు. స.సా.సం. ప్రౌఢ. చూడలేదా? భారతప్రయోగమును గూడ నం దైనఁ జూడలేదా?

25. కర్మాదే రత ఉః, తస్య గోవ ద్వ్యుకౌ - వర్గాదే ర్వా (సూత్ర) కొన్నిటి కదంతంబుల కుత్వమాత్రం బగు. ధర్మాదులకు వువర్ణకంబు నగు (శల.సం. 3.37.38) ధర్మపు ధర్మంబును (కవి.సం.2.98)

కర్మము కర్ము వనఁగఁ దనరఁగ ధర్మము ధర్ము వు నాఁ జెల్లు. (ఆం.కౌ.7). (కవిజన.1.37)

26. రాహువు బాహువు తరు వనంగ - రాహు బాహు తరు నన రాజభూష (స.సా.సం.విభ.84) బాహునకు బాహప్పళించి యనునదే యిటఁ జూపఁబడినది.

స్త్రీలింగపదములయందు ఉప్రత్యయంబె వచ్చును. ధేనువు వధు వనుగతి నింకఁ దక్కిన యలయుదంతముల కెల్ల వుత్వంబు గలుగుఁ బోవును, రాహువు రాహు నా, బాహువు బాహు నాఁగ మేరు మేరు వనంగ నూ రూరు వన. (ఆం.కౌ.7) ( ఆనంద.4.27.-కవిజన.2.1)

28. వివ. కే లేకవచన మరయఁగ - బాలును దెమ్మెరలు సహజబహు వచనంబుల్ (కా.చూ.9.91) (కవిజన.2.29)

35. ఇందఱు ఎందఱు అందఱు కొందఱు అనుసర్వనామములకు ఏకవచనము లేదు. బహువచనము మాత్ర మున్నది. (తె.వ్యా.206)

37. నిత్యం వ్రీహిభ్యః ఫలే బహవచనమ్ (సూత్ర) సస్యవాచికి ధాన్యంబున నిత్యంబు. (అం.శ.శా.ప్రకీ.13) కొఱ్ఱ లాళ్లు వడ్లు గోధుమ లనుములు కొఱ్ఱ లనెడువీని కెల్ల నిట్లు - ప్రకటితంబు లయ్యె బహువచనంబులు నేకవచననియతి యెపుడు లేదు. (కా.చూ.9.92) (ఆంభా.భూ.80)

39. పూజ్యత్వంబున గారు బహుత్వంబునం దగు. ప్రకృతి ప్రథమైకవచనాంత తుల్యం బగు. (ఆం.శ.శా.తత్స.154)

40. శసాదులం దీ రువర్ణంబు రివర్ణంబు. (ఆం.శ.శా.155)

43. ఎదుటివానియందు పూజ్యత నెంచి మాట్లాడునపుడు ఏకవచనమునకు

www.mohanpublications.com
మారుగా బహువచనమును ప్రయోగించుచున్నారు. (తె.వ్యా.192)

45. (ఎదుటివానియందు) మిక్కిలిగొప్పతనము నెంచి మాట్లాడునపుడు తాము తమరు–దేవరవారు ఇటువంటిశబ్దములు ప్రయోగింపఁబడుచున్నవి. (తె.వ్యా.192)

48. వాఁడు వీఁ డనునివి బహువచనములను వాండ్రు వారు వార లనఁగ వీండ్రు నా వీరు నా వీర లనఁగ (11 పుట) నీవు మీ ర్మీర లనఁగ (9 పుట – ఆం.కౌ.) వారలు వీరలు (కా.చూ.9.85)

50. మహతాం నిత్యం వక్ (సూత్ర)

వేఁడి వేఁడీఁ దగు నొకో – వేరీ (స.సా.సం.శబ్ద. 25.26)

వుట్టు విభక్తి రా నగు. (అమహదేకవచనమునకు వచ్చుచుండఁగా) అమహదేకవచనంబు రా దు ట్టగు (ఆం.శ.శా) (శల.సం.3.164.157)

54. తదాదులకుం దచ్ఛబ్దం బనుప్రయుక్తం బొండె నగు – మహత్త్వంబునం గాదు. ఏ కొండె (ఆం.శ.శా.)

55. హ్రస్వంబుమీఁదివుట్టుపై దీర్ఘంబు హ్రస్వం బగు. ద్విత్వలోపంబున నిత్యంబు (ఆం.శ.శా) (శల.సం.3.178.179)

56. తగాగమం బాయీయేలకు మహత్త్వంబునం దేకవచనంబు రాఁ బూజయం దగు. స్త్రీత్వంబున మ(?)మెపెకె లగు. (ఆం.శ.శా.) (శల.సం. 3.176. 177.172)

58. సుజస్సులకు దివి యగు (ఆం.శ.శా.) (శల.సం.3.169)

57. అవి రా హ్రస్వం బగు – ఏ కొండె. (ఆం.శ.శా) (శల.సం.3.170.171)

59. ది(టి?)వులకు తృతీయాదిబహువచనంబు రా నగు. (శల.సం.166.)

62. దాన దీన దేన నని తృతీయాసప్తములం జూపట్టెడు. (శ.ల.సం.184)

త్రే రమహతః (సూత్ర) (తృతీయా సప్తమ్యో ర)

64. (66) తితర్తులు మహత్యర్థంబునం దగు. (ఆం.శ.శా)

66. వర్ణకాంతంబున (కే?) కెత్వంబు గానంబడియెడి. (ఆం.శ.శా)

69. రుదాదివర్ణకంబులు రాఁ దొలిద్రాయి శేషించి నిడుద యొండె నగు. (ఆం.శ.శా) (ఓర్తి మొ.)

www.mohanpublications.com

71. నమలు లోపించు నొండె (వురులు రా) (ఆం.శ.శా) (శల.సం.3.192)

72. మువర్ణకంబు రా నొండె. (ఆం.శ.శా) (నే+ము అనుచో 'బహత్వంబున నకారంబునకు మకారంబు' అని రావలసినమకార మిట వికల్పము చేయఁ బడినది. కావున మేము - నేము అని రూపము లుండును.

74. రువర్ణకంబు రా నొండె. (ఆం.శ.శా) (తమ యని బహుత్వంబునందు - అని బహుత్వమున రావలసిన తమ యన్నది రు పర మైనపుడు వికల్పము గావున తమరు. రాకున్న తారు. దాని కస్మచ్ఛబ్దంబునకుం బోలె సుప్పు లగు - ననుటచే రువర్ణకము సిద్ధించును. ఇట్లు తాము తమరు తారు క్రమముగ సిద్ధించుచున్నవి.) ఆత్మనో ఽస్మదత్రృథమయోః - జసో రు ర్వా (సూత్ర సర్వనామ)

80. (ఒక్క యన నేకంబు) దానియత్వంంబున కొత్వంబు విభాష నగు (ఆం.శ.శా.)

82. టివర్ణంబు మువర్ణంబుం బోలె సూ కగు. డు జొండె. (ఒకటి?) (ఆం.శ.శా)

83. ఎక్కటి. (సూత్ర.సర్వనామ)

86. మహత స్సర్వనామ్నః. (సూత్ర - అజన్త.)

90. అనాగమా ద్రటో నిత్యం రిః.

(అసంయుక్తరటో నిత్య మిః) (త్రికముపై) (సూత్ర)

91. (96) పల్వాదే రుతో గుక్-వేః పలునకు వు క్కగు (సూత్ర- శ.ల.సం.3.158)

92. నిత్యం దే ర్వింశత్యాదే ర్లోపః (సూత్ర)

93. అతో సిద్దస్య ద్వక్ - అతో లఘౌ ద్యక్. (లఘౌ - కొందఱు) (సూత్ర)

94. పెక్కో ర ద్వా (సూత్ర) పెక్కున కక్కు డుట్టు రా నగు. (శల.సం.3.159)

96. పలో రువో వా - పదే ర్యగ్‌లోపౌ. (సూత్ర)

97. ఇరు రువర్ణకసమాసంబులందు. (ఇరుగురు, ఇరుసెవి)

నలు నాలుగునకు (రువర్ణక సమాసములందన్నమాట నలుగురు నలుగడలు) (ఆం.శ.శా) ద్వివాచిన ఇరుః. (సూత్ర)

98. మహత్త్వంబున రెండున కిద్దయుఁ బై ఱుఅలు నగు (ఆం.శ.శా)

(ఇరో రిద్దః సూత్ర)

www.mohanpublications.com

99. (92.94) నిత్యం నాలుగోః నలుః. మూడో ర్డుజో లోపః –

తతో హలో ద్వే (సూత్ర)

101. అష్టనవార్థయో రెనమ తౌమ్మౌ (సూత్ర)

102. దే రుక్సంఖ్యాయా మాష్టం ద్వంద్వే. (సూత్ర)

105. వేయి వెయి వెయ్యి వే యన

కోయిల కోవెల యనంగఁ గొమరొప్పంగా

నేయి నెయి నెయ్యి నే యనఁ

బాయక కబ్బముల నిల్చు పర్వతనిలయా. (స.సా.సం.)

(శబ్ద.114) ప్రౌఢవ్యాకర్త 'వే' సాధింప లేదు. (శ.ర.లో జూపెను)

116. మూఁడు లింగంబులకును సముచ్చయార్థ

ములఁ దెనుంగునఁ గలపదములకు నెల్ల

యునులు వచ్చు నికారాంతమున కొక్క

తఱిని బొల్లనకారంబు దరియు నభవ. (స.సా.సం.సంధి.181)

వాలిం గీలియు మఱిం గడియలో ఏమిని జేయఁగ లేమి (స.సా.సం.)

## కారకపరిచ్ఛేదము

1. క్రియకు హేతు వనంగఁ దగునది కారక మనుపేరు గాంచునదియు రహి గర్తృ కర్మ కరణ సంప్రదానముల్ కడు నపాదా నాధికరణము లని యాఱువిధముల నగు గారకమ్ము లివియె. (ఆం.కౌ.15 పుట)

2. అవలఁ గూ ర్చనుద్వితీయకు గుఱించి యవును

హరి గుఱిం చని రిట్టు లమరు లనగ (ఆం.కౌ.6)

ఇతఁడు నిను లనునవి రెండు ద్వితీయనఁ జెలంగు (5 పుట) అని కూర్చిని ద్వితీయగాఁ జెప్పలేదు. ద్వితీయార్థమందు కూర్చి పద మైన దని తలఁచె నేమో.

(చేసి తృతీయ యనుట గమనింపఁదగును. 6 పుట)

నినుల – కూర్చి – గుఱించి – గుఱిచి – ఇవి ద్వితీయావిభక్తి (తె.వ్యా.84)

www.mohanpublications.com
ఇందు గుఱిచిలో ఖండానుస్వారము చూపుట విశేషము.

కూరిచి కుఱిచి కుఱియించి కర్మప్రవచనీయకంబులు. (శ.ల.సం.5-72 సూరి ఖండమును జూపుట విశేషము.)

4. హేతౌ మనవలనాభ్య శ్చేసి ర్వానుప్రయుజ్యతే. (సూత్ర.)

అల చేసి యనుతృతీయకు వచ్చుటంజేసి యనంగ రాజిల్లు (అం.కౌ.6)

ధర్మవాచక మైనశబ్దముకంటె పరముగా - మెయి - మై - చేసి - అనే విభక్తులు వచ్చును. (తె.వ్యా.90)

8. తోడ యనువర్ణకమునకు - నీ డై యుండునది యైన నిక్కము ధరణిం దోడుత పద మవ్యయ మని పాడుదురు కవివరులు ప్రాపణ్యమునన్ (పట్టా - శబ్దా-122)

చేత చే తోడ తో తోడుత అఱు అఱుత పొంటె మై మెయి ఇవి తృతీయావిభక్తి (తె.వ్యా.84)

9. పొంటెను విభక్తిగా అం.కౌ. గుర్తించినది. కానీ పంచమి యన్నది. కతన వలన కంటెను పొంటె యనంగను పంచమి యై యెసంగు (అం.కౌ.5) పొంటెకు పట్టి యనుపాఠాంతరము సరి కాదు. "పంచమికిఁ బొంటె యనంగ దనరారు బుధుఁ డెవ్వఁడు నలువపొంటె ననక కృష్ణునికంటెను కృష్ణుకంటె నన (12) అని తరువాత కంటె నర్థముగలదిగాఁ (పొంటెను) బంచమిగా నిరూపించుట గానవచ్చును.

తె.వ్యా. పొంటెను తృతీయాప్రత్యయ మన్నది. శ.ల.సం.5.38. పొంటెను చూపినది.

12. అన్యస్మా దపి దృశ్యతే. (పట్టి) (సూత్ర)

14. అవధినిర్దేశే సర్వస్మా న్నిత్యం షష్ఠీ (సూత్ర)

15. సమాసే షష్ఠీ. (సూత్ర) అన్నది నా యొనర్పం బూనిన అనుదానికి మూల మని తోఁచుచున్నది. మూలము లే దని రమ. (506)

ధాతుజవిశేషణంబులతో సమాసంబున షష్ఠి యగు. (శ.ల.సం.5-111)

మహి నకారాంతములు తత్సమంబు చేయునెడల ప్రథమకు వచ్చు డుల్ చెడు సమాసములను నొక్కెడ ఘను సేయుపుణ్య మనిన నదియె కొందరు షష్ఠి

www.mohanpublications.com
యం చంద్రుడు శర్వ. (స.సా.సం.విభక్తి-1) జనమేజయుచేయు సర్పయాగము అనుజుపడుట మొ. అట లక్ష్యములు. ఇట దులోప మయ్యె నని తిమ్మకవి సిద్ధాంతము. అయ్యును కొందఱు షష్ఠి యందు రనుట గమనింపఁదగును.

16. కూర్చి యనుద్వితీయకును నొక్క షష్ఠికి విభక్తి గానబడఁగ రాక యడిగి యుండుఁ గృతుల నాచార్యుఁ బ్రణమిల్లి రాజుకొడు కనంగ రాజమకుట. (స.సా.సం.విభక్తి.14) ఎవ్వనియేని అనునిచ్చటిలక్ష్యమును (15) ప్రౌఢ. యొక్క లోపమున కుదాహరించినది. రాజుకొడు కనుచో సమాసమున యొక్క లోపించె ననుట యుక్తము. కులోప మనుట (స.సా.సం.) అనవసరము.

20. ఒనరఁ దృతీయకు సప్తమి - కిని నొక్కెడఁ బ్రథమ వచ్చుఁ గృతుల సుఖం బుండెను చి చ్చుఱికె ననంగా - ఘనతరగోరాట్తురంగ కలుషవిభంగా. (స.సా.సం.విభక్తి.66) చి చ్చుఱికె నేని (68) జూద మోడిన పైఁడి (69) తిమ్మకవి యిటఁ జూపిన సుఖం బుండె ననుదానిని సూరి ఒకానొకవిభక్తికి అనుసూత్రమునకు లక్ష్యముగాఁ జూపెను. కాఁగా చిచ్చుఱికె నన్నది సైత మటనే సమన్వయింప వచ్చును. అయినను స్పష్టముగాఁ జెప్పుట యుక్తమే యనఁదగును.

11. అగు ననుక్రియతోఁ బాసియుఁ దగు బెక్కువిభక్తులం బ్రథమ చెందును. (కవిసం.143) మాతండ్రి పరాశరసుతుచేతన్ (44) నృపధర్మోదయుఁ డర్జునుతోడను పార్థివప్రాగ్రసరుండు ధర్మసుతుపన్ను, భుజాటోపభయంకరుఁ డర్జునుకోపాలనము అనువానిం గూడ కవిసం. ఇటనే చూపియున్నది.

క్వాపి భేదకస్య కోః ప్రథ మాన్యతరస్యామ్ -

కృశమధ్య ల్పదివేవు రంగనలతో - అత్ర సర్వనామ్నా సహ విశేషణానాం చ ప్రథమా. (సూత్ర.కార.27)

## సమాసపరిచ్ఛేదము

1. షష్ఠీ సమాసే (నక్). (సూత్ర) నగాగమంబు షష్ఠికి సమాసంబునయం దగు (శ.ల.సం. 3-58)

3. జననామంబులకు రాజాదులు రా నత్వం బాత్వం బిత్వంబునుం గానంబడియెడు. (ఆం.శ.శా.ప్రకీ.46)

www.mohanpublications.com

5. అప్పయమంతిరి అన్నమరా జచ్చినాయఁడు వేంకటరాయ లనెడి నామము ల్సంభావనాపూర్వపదకర్మధారయం బగుచుఁ బొల్పారుచుండు – (ఆం.కౌ.21)

6. గ్రామ మానుష బిరుదశబ్దంబులకు సంస్కృతంబుతో సమాసం బగు (ఆం.శ.శా.ప్రకీ.47)

9. అట్టివాఁ డిట్టివాఁ డెట్టివాఁ డౌట కౌ నట్టిఁడు నిట్టిఁడు నెట్టిఁ డనఁగ. (ఆం.కౌ.27). ఎఱుక గలవారె యనుచోట నెఱుక గలరె – యిట్టివారె యనుచోట నిట్టిరె యగు. చేయలవారె యనుచోటఁ జేయగలరె. (కవిసం.2–100)

9. వివ. దేశ్యవిశేషణశబ్దములు లింగవిభక్తివచనములను గుఱించిన భేదములను బొందవు. (తె.వ్యా.209)

13. వెలిదమ్మికమ్మఁదూపులు. (కా.చూ.9–124)

16. రాజవీరుం డన దొరబం టనంగ నీదారి నెసంగుఁబేళ్లు రహి విశేష్యము పూర్వపదముగాఁ గలకర్మధారయ మౌచుఁ జెన్నారుచుండు. (ఆం.కౌ.21)

17. చలివేఁడి కనుగవ వెలిగప్పు చందునా నీరెండుపేరుల దారినుడులు విశేషణోభయపదకర్మధారయముగా రహికి నెక్క (ఆం.కౌ.21)

22. పదే రనుత్తరపదస్య సంఖ్యాయా మునుక్ (సూత్ర)

ఏకాదులు రాఁ బది కుత్వంబు (ఆం.శ.శా.తత్స–92)

పది కుగాగమం బేకాదులు రా నగు (95)

దానికచ్చు రా నుమ్మగు. (96)

23. పదికి రెండు రా (ఆం.శ.శా.తత్స.104) (దిలోపమును, డుట్టును వచ్చి, పండ్రెం డగు నని యర్థము)

ఇత్యాదులు రాఁ బదికి బ న్నగు (ఆం.శ.శా) తొంబది అన్యథా సాధించెను.

30. రేవగల్వాది రేకవచనమ్ (సూత్ర)

రేవగలు ప్రభృతుల కేకవచనంబు (ఆం.శ.శా) (శ.ల.సం.5–117)

37. పురమునందలివా రని పొసఁగఁ బలుకునెడ పురంబునవా రని యిడగ వచ్చు. (కవిసం.–1–124)

www.mohanpublications.com

## తద్ధితపరిచ్ఛేదము

10. ఒప్పిదము - క్రొవ్విదము - బెట్టిదము - వెల్లిదము - ఎల్లిదము. (సూత్ర.కార.40.వివ)

13. చెలికారము చెలిమి. (ఆం.శ.శా.తత్స-16)

14. చలిమిరి చలిమిడి చలువ శీతంబు (ఆం.శ.శ.తత్స-172)

## క్రియాపరిచ్ఛేదము

2. ఉండెనె అనుదానికి ఉన్నె అనురూపము కద్దు. (తె.వ్యా.142.పుట)

చనునె - చన్నె (కవిసం.2-99)

9. ప్రార్థనంబునందు సమర్థంబు మీఁద నెత్వాద్యంతం బై కద యగు (ఆం.శ.శా.)

14. టవర్ణకంబునకు కొఱకు కంటెలు రా (ఆం.శ.శా. సంధి.30)

టవర్ణకంబు కొఱకు కంటెలు రా లోపించ నొండె (ఆం.శ.శా. తద్భవలక్షణము)

టవర్ణకంబునకు గొఱకు కంటె పొంటె రా నగు. (శ.ల.సం.5-38)

18. (న్యా) ణ్యర్థంబునం దుమర్థంబుతోఁ జేయుక్రియ వాడంబడు చనుప్రభృతులకు నిత్యంబు. (ఆం.శ.శా.కియా.76) (శలసం.4-113-114)

సమస్తధాతువులకు ణిజర్థంబునందు చేయుధాతు వనుబంధకం బగు. అపుడు పూర్వధాతువు తుమున్ ప్రత్యయమువలె రూపమును బొందును. (తె.వ్యా.313)

16. ఇతరము లైనచువర్ణాంతధాతువులకు నిమిత్తార్థకపదమునందు చకారము వికల్పముగా పకార మగును. దీవించ - దీవింప, దీవించుదును - దీవింపుదును, దీవించుము - దీవింపుము. (తె.వ్యా.292) (స.సా.సం.సంధి-207)

దువారించన్ - కావించఁడె - వర్తించరా దని (209 -210-211 - స.సా.సం)

17. వర్తమానక్రియాకాంక్షాసమాపకపదమును నిష్పత్తి చేయుటకై చేర్చబడ్డ చున్న అనునది ......... పరము లైనపుడు ధాతువుయొక్క చువర్ణము వికల్పముగా పువర్ణ మగును. దీవించుచున్న - దీవింపుచున్న (తె.వ్యా.292).

ముక్తలక్షణ.5. ఏకేతరసంఖ్యావచనం సమానాధికరణే నామహతా సమస్యతే (సూత్ర) మొ.

000000

అంబడిపూడి నాగభూషణం

www.mohanpublications.com

## బాలవ్యాకరణమాత్రశేషమా

ఈప్రౌఢవ్యాకరణము బాలవ్యాకరణమునకు శేష మనునభిప్రాయము ప్రసిద్ధము. దీనిం గూర్చి ప్రథమప్రకరణమునఁ బ్రస్తావింపఁబడినది. హరికారికావళీశేష మనుప్రౌఢవ్యాకరణము సంస్కృతీకరింపఁబడినగ్రంథము నామము ననుసరించి ప్రౌఢవ్యాకరణము హరికారికావళికి బాలవ్యాకరణమునకు శేష మని యూహించినట్లు నిర్ణయింపఁదగును. ప్రౌఢవ్యాకరణసుబోధినీవ్యాఖ్య "పరిశీలించి చూడఁగా నిది శ్రీచిన్నయసూరి రచించిన బాలవ్యాకరణమునకు శేషగ్రంథ మని తోఁచుచున్నది. (1. పుట) ప్రౌఢవ్యాకరణము అనునామాంతరము కూడ నిది బాలవ్యాకరణమునకు శేష మనియు అందలిలోపములను సవరించుటకొఱకే యియ్యది రచింపఁబడిన దనియు స్పష్ట మగుచున్న" దనె. (2.పుట) దీనింబట్టి ప్రౌఢవ్యాకరణము బాలవ్యాకరణమునకు మాత్రమే శేషముగాఁ దత్కర్తచే నుద్దేశింపఁ బడిన ట్లూహించినట్లు తెలియవచ్చును.

కానీ యీయభిప్రాయమునకు భిన్న మైనయాధారమును అం.వ్యా.వి.స్పష్టము చేసినది. బాలవ్యాకరణము కజి, నుజి అనురీతిగా విధించినవానిని గ్రహింప వలయుచో ప్రౌఢవ్యాకర్త కప్రత్యయము, అన్నంతము అనురీతిగా గ్రహించుట యట్టిది. బాలవ్యాకరణమునకు మాత్రమే శేషముగా నుద్దేశించినపుడు బాల వ్యాకరణము ననుసరించి కజ్యంతము నుజ్యంతము ననురీతిగాఁ బేర్కొని యుండెడి వాడే కదా యని యనుననుమానించినది. వీనిని జింతామణి యసలు పేర్కొనలేదు. వికృతివివేకమును నహోబలపతివ్యాఖ్యానము ననుసరించి యిట 'క-ను' అనునవి ప్రత్యయములు గాఁగా, 'వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్' అనుసూత్రముచే ముం దత్వము మాత్రమే విధింపఁబడె. చింతామణి తత్సమక్రియలను సాధించుటయే ప్రధానలక్ష్యముగాఁ గలది యగుటచేత నట నత్వమాత్రవిధానము సరిపోయినది. ఈక, కాన్ ఇత్యాదిగ విశేషము లాచ్ఛికములయందే యగుట స్పష్టము.

ఇది కొంతవఱకు బాలవ్యాకరణముపద్ధతియే యనవచ్చును. చింతామణ్యాదులు ఈప్రత్యయములను అక, అన్ అనుతీరుగా విధించినవి కాదు. కావున చింతామ

www.mohanpublications.com
ణ్యనుసరణ మనుటకు అక, అన్ అనువ్యవహార మాధారముగాఁ జెప్పుటకు వీలు లేదు.

ఇంక - నుమాగమాదులు కానంబడియెడి (సంధి. 10. సూత్రమునను నుమాగమ మనియే యుంచె నేమో) ఇటఁ బోఁడి పరం బగుచో నెల్లడ ను' మ్మగు అని మిత్తుగాఁ బేర్కొనుట మొద లగునంశములు బాలవ్యాకరణమును గాక చింతామణినే తలపింపఁజేయును.

ఈవ్యాకర్త ప్రౌఢవ్యాకరణమునం దెచ్చటను బాలవ్యాకరణమును గానీ సూరిని గానీ స్మరించుటయే కానరాదు. గ్రంథాంతర్భాగమున సయిత మాయైయెడలఁ జింతామణివికృతివివేకములప్రసంగమే చేసెను గాని బాలవ్యాకరణమును బ్రస్తావింపలేదు. బాలవ్యాకరణమునందును సూరి యప్పకవ్యహోబలాదుల యభిప్రాయములను గొన్నింటిని దిరస్కరించుట ప్రసిద్ధమే. అయినను నట నప్పకవ్యాదులనామము లుగ్గడింప లేదు. నన్నయాథర్వణులను మాత్రమే (సంధి. 13,3) ప్రస్తావించెను. అట్లే ప్రౌఢవ్యాకర్తయు బాలవ్యాకర్తను గాని బాల వ్యాకరణమును గాని స్మరింపకపోవుట విశేషము గా దని తలఁచె నేమో.

ప్రౌఢవ్యాకరణమునం దాయైలక్షణములు బాలవ్యాకరణము నుద్దేశించియే ప్రారంభింపఁబడిన వని తప్పక చెప్పవలసిన తావు లున్న వనుట పూర్వప్రసిద్ధము. ముత్తియేతరశబ్దములందును, వలన కాదేశము లగుద్వితీయాసప్తములు, మొద లగువిధానములు బాల.నే కేవలము దృష్టియం దుంచుకొని చేయఁబడిన వనుట స్పష్టము.

ఇంక నీప్రౌఢవ్యాకరణము త్రిలింగలక్షణశేషముగా రచింపఁబడుటచేతను బాల. గూడ నొకత్రిలింగలక్షణమే యవుటచేతను బాల.కుఁ గూడ నిది శేషముగా రచింపఁబడుట యుద్దిష్ట మగుటచే నాయాలక్షణములు పైరీతిగా బాలవ్యాకరణ మునకు సవరణాద్యాత్మకముగా చేయఁబడుట విరుద్ధము గానేరదు.

కొట్టక, తిట్టక అని వ్యతిరేకక్త్వార్థకములను సూరి కళలలోఁ జేర్చి కళలుగా స్పష్టము చేసెను. బాల.కు మాత్రమే శేషముగా నుద్దేశించినయెడల 'అకప్రత్యయాం తావ్యయంబు కళయ' యని చెప్పవలసినయవసరము లేదు. బాల.కు వలెనే యితరత్రిలింగలక్షణములకు నీయది శేష మవుటచేతనే యిది వికల్పముగా ద్రుత ప్రకృతిక మగు నన్నతెలుఁగువ్యాకరణాభిప్రాయమును సవరించుట కాయది ప్రసక్త

www.mohanpublications.com

మైనది. లేనిచో 'అయ్యున్' అనునదియు ద్రుతాంతమే కాని ద్రుతప్రకృతికము గా దని చెప్పవలసియుండు.

త్రిలింగలక్షణశేషము అనుపేరును నీయది బాలవ్యాకరణమాత్రశేషము గా దనునభిప్రాయమును స్పష్టము చేయుచున్నది. (బాలవ్యాకరణముతో సంబంధము లేనియంశము లిందుఁ బెక్కులు గలవు గదా.)

బాల. వెలువడిన ముప్పదియేండ్లలోపుగనే ప్రౌఢ. రచిత మవుట గమనింప వలెను. అనఁగా సమీపకాలిక మవుటచే బాల.ను బ్రామాణికము చేసి తచ్ఛేషమునే చెప్పవలయు నని ప్రౌఢవ్యాకర్త తలంచియుండకపోవచ్చు నని యనుమానము మాత్రము కల్గుచున్నది.

అం.వ్యా.వి. ఇది కొంత బాలవ్యాకరణమునకును గొంత చింతామణికిని శేష మనుటకయి ప్రౌఢవ్యాకరణము, త్రిలింగలక్షణశేషము అను పే ర్లుంచిన ట్లూహించినది. అనఁగాఁ బ్రౌఢవ్యాకరణ మనునామముచే బాల.శేష మను నభిప్రాయమును సూత్రకర్త కలిగియుండె నని తత్పర్యము. కానీ పీఠికయందుఁ గానీ గ్రంథాంతర్భాగమున, నింక నెచ్చటను గాని సూత్రకర్త తనగ్రంథమునకుఁ బ్రౌఢవ్యాకరణ మనుసంజ్ఞను బేర్కొనుట గానరాదు. గ్రంథరచనమం దాతని కట్టియభిప్రాము మొదటనే యున్నచో నాపేరును గూడ ముందుగనే పేర్కొని యుండెడివాఁడు గదా.

గ్రంథరచన మంత పూర్తి యైనపిదపఁ జూచికొన నీయది బాలవ్యాకరణ శేషముగా నున్నట్లు సూత్రకర్త గుర్తించి ప్రౌఢవ్యాకరణ మనుపేరు పెట్టెను. అని తలంచుచో త్రిలింగలక్షణశేషము అనుపేరు దొలఁగించియుండవచ్చును గదా. అదియు నేల నిల్పెను. త్రిలింగలక్షణ మనుపేరే యిది యంతకు ముందఱితెలుఁ గువ్యాకరణములకెల్ల శేష మని పేర్కొనుచుండుటచే బాలవ్యాకరణమును ద్రిలింగ లక్షణమే గావున నీయది బాల.కును శేష మనునభిప్రాయము త్రిలింగలక్షణశేషము అనుపేరు ద్వారాననే సిద్ధ మగుచుండఁగా నందుకయి మఱలఁ బ్రౌఢవ్యాకరణ మన నేల? ప్రౌఢవ్యాకరణముచే బాలవ్యాకరణ మనునర్థమును సూచించినచో ద్రిలింగలక్షణశేష మనుపేరు దీనికిఁ దగ దని సూత్రకర్తయే యెంచెనా? దాని నేల తొలఁగింపలేదు. కావున బాలవ్యాకరణశేష మనునభిప్రాయమును

www.mohanpublications.com
సూచించుటకయి ప్రౌఢవ్యాకరణ మనుపేరును సూత్రకర్త యుంచె నని నిశ్చయించుటకు వీలు లేదు.

అసాధారణము లయినలక్షణములతో నపూర్వముగను విశేషప్రయోగములను గూర్చియును జెప్పుటచే నీలక్షణము ప్రౌఢ మయియున్న దనునభిప్రాయముతోఁ బ్రౌఢవ్యాకరణ మనుపేరు నుంచియుండవచ్చును.

కాగా నీవ్యాకరణమునందలిలక్షణము ప్రౌఢి ననుసరించి ప్రౌఢవ్యాకరణ మనియు నిందలిలక్షణము పూర్వ మున్నత్రిలింగలక్షణమునకు శేష మవుటచేఁ ద్రిలింగలక్షణశేష మనియు సూత్రకర్త తలఁచె ననుట యుచితముగా నుండును.

(అసలు బాలవ్యాకరణము సయితము చింతామణివికృతివివేకములకు వ్యాఖ్యానరూప మైనదిగాఁ బ్రౌఢవ్యాకర్త తలఁచె నేమో యనియు ననుమానము గల్గుచున్నది. శబ్ద – 104 మొద లగుచోట్ల వివరణము లిందు కాధారములు.)

మొత్తముమీఁద నీప్రౌఢ. బాల.కు మాత్రమే శేషముగా నుద్దేశింపఁబడలే దనుట మాత్రము స్పష్టము. అయినను బాల.ను జింతామణియు ననునీరెంటికి మాత్రమే కాక వికృతివివేకాదులకు సయిత మనఁగా మొత్తము త్రిలింగలక్షణము లకు నీయది శేషగ్రంథముగా నుద్దిష్ట మయిన దని చెప్పుటయే యుచితము. బాలవ్యాకర్తయును నప్పకవీయాంధ్రకౌముద్యాదులనుండి లక్షణములను సంగ్రహించెను. విమర్శించెను. కానీ పేరుపెట్టి వివరింపలేదు. అందుచేఁ బ్రసిద్ధము లైనప్రామాణికగ్రంథము లవుటంబట్టి చింతామణివికృతివివేకములనే ప్రౌఢవ్యాకర్తయును బ్రస్తావించియున్నను నితరత్రిలింగలక్షణములను గూడ దృష్టియం దుంచుకొనియే త్రిలింగలక్షణశేష మనుపే రుంచె నని చెప్పఁదగును. ఇతరగ్రంథములం దాధారము లున్న పూర్వముగా పేర్కొనఁబడ్డస్థలముల సైతము ప్రౌఢవ్యాకర్తృవిధానము విశిష్టత గలిగి శేషగ్రంథ మగుట గమనింపవచ్చును.

www.mohanpublications.com

## త్రిలింగలక్షణశేషము - స్వాతంత్ర్యము

పూర్వత్రిలింగలక్షణగ్రంథములందు నసలు ప్రస్తావింపఁబడనిలక్షణములు నీప్రౌఢవ్యాకరణమున సగమునకుఁ బైఁగాఁ జోటుచేసికొన్నవి. వాని కింతకు ముం దెట్టియాధారమును లేదు. కావున వానిని గేవలము నీవ్యాకరణమందలి విశేషములుగానే గుర్తింపవలసియున్నది.

(ప్రౌఢవ్యాకరణమునం దన్నిపరిచ్ఛేదములందును గలిసి మొత్తము 116+23+116+27+43+19+35+7+23+5 = 314 సూత్రము లున్నవి. ఇందులో -

| | | |
|---|---|---|
| సంజ్ఞా - | 5-6-10-11-12-13 ............ | 6 |
| సంధి - | 4-7-12-13-14-16-19-21 ............. | 8 |
| శబ్ద - | 1 నుండి 13-17-24-27-28-30 నుండి 33-36-38-42-44-46-47-50-63-75 నుండి 79-84-95-103-104-109-111 నుండి 114 ............ | 43 |
| కారక- | 3-5-6-7-11-16-17-23 నుండి 27 ........... | 12 |
| సమాస- | 5-7-8-10-11-12-15-21-26-29-31 నుండి 35-37 నుండి 43 ............ | 22 |
| తద్ధిత- | 2 నుండి 6-8-11-12-15-18-19 ........... | 12 |
| క్రియ- | 1-3 నుండి 8-10 నుండి 13-15-16-17-20 నుండి 28-30 నుండి 34 ............. | 28 |
| కృత్ - | 1 నుండి 7 ............. | 7 |
| వాక్య - | ఇందుఁ గొన్ని సంస్కృతమునుండియే యనువదింపఁబడి యున్నను నయ్యవి పూర్వత్రిలింగలక్షణములం దుక్తము గాకుండుటచే నిటఁ బరిగణింపఁదగియే యున్నవి. 1 నుండి 17-20 నుండి 22 ............. | 20 |

www.mohanpublications.com

ముక్త- 3-4 ............. 2

ఈపేర్కొనఁబడిన 160 సూత్రములును నింతకు ముందఱితెలుఁగు వ్యాకరణములయం దెందును బ్రస్తావింపఁబడినట్లు గానరాలేదు. (ఇంకను నిశితముగాఁ బరిశీలింపఁదగును.)

వీనిని విశేషములుగా గుర్తించుచున్నపుడు తెలుఁగువ్యాకరణము లన్నింటికిని శేష మనఁదగును.

సర్వనామములప్రక్రియను వికృతివివేకసూత్రాంధ్రాదు లగుపూర్వవ్యాకరణ ములు పేర్కొనియున్నవి. అయినను బ్రౌఢవ్యాకర్త కేవల మాలక్షణముల ననుసరింపక స్వతంత్రమార్గము నాశ్రయించెను. ఆంధ్రభాషానుశాసనమునందలి సర్వనామప్రక్రియతోఁ బ్రౌఢ.లక్షణము కొంత సన్నిహిత మైయుండుటను గమనింప వచ్చును. సర్వనామములలో సంఖ్యా వాచకములప్రక్రియయు స్త్రీవాచకముల ప్రక్రియయును బ్రౌఢ. ఎక్కువగా స్వతంత్రముగానే చెప్పినది. పందొమ్మిది, తొంబది అనురీతిరూపములను బాల. సాధించుచున్నను బ్రౌఢ. పునః ప్రారంభించుటనుబట్టి ప్రౌఢవ్యాకర్త విలక్షణదృష్టి వ్యక్త మగుచున్నది. కాగా శబ్ద - 64 నుండి 74, 80 నుండి 83, 85, 86, 88 నుండి 94, 96 నుండి 102, సమాస - 24 - 25 (దాదాపు 35) లక్షణములు నిట్టివానిలో జేర్పఁదగియున్నవి.

ఆపిదప నాయయివ్యాఖ్యానములం దీషదాధారము లున్నను నంతకు ముందఱి వ్యాకరణములయందు వానికి లక్షణము చేయఁబడమింజేసి యిట లక్షణము చేయఁబడినవి కొన్ని గలవు. శబ్ద - 20 - 35 - 87 - 107 - 108 - 114. కారక - 13 - 18 - 21. సమా - 28. తద్ధిత - 7 - 10 - 14. క్రియ - 17 మున్నగునవి స్వతంత్రలక్షణములుగానే గుర్తింపఁదగును.

ఇంక నాపిదపఁ బూర్వవ్యాకరణములందుఁ గొన్నింటఁ బ్రస్తావింపఁబడినను దద్భిన్నముగా నితరవ్యాకరణములందుఁ జెప్పఁబడినవిరుద్ధాంశములను దిరస్కరించుటకై ప్రారంభింపఁబడినలక్షణములును - అట నటఁ జింతామణికి వ్యాఖ్యగాఁ జెప్పఁబడినలక్షణమును స్వతంత్రములకోవలోనే చేరుట కిబ్బంది లేదు. శబ్ద.106 మొద లగునట్టివి.

ఇతరవ్యాకరణములం దాధారములు గలలక్షణములు నూటివరకు నిందుఁ

www.mohanpublications.com
గలవు. అయినను వివరణసవరణాద్యాత్మకము లయినయాలక్షణములును బాలవ్యాకరణమున కెట్లో అట్లే వికృతివివేకాదు లగునితరవ్యాకరణములకు నట్లే శేషము లనఁదగియున్నవి.

ఇట్లు పరిశీలింపఁగా నీప్రౌఢ.లక్షణములు కేవలానువాదముగాఁ బరిగణింపఁ దగినవి వ్రేళ్లపై లెక్కింపఁదగినన్ని మాత్రమే యనవచ్చును.

ఏది యే మైనను నిందు లక్షణము స్వతంత్రముగాఁ జెప్పినది యసలు లే దనలేము గదా. ఆధారము లున్నస్థలములు సైతము శేషగ్రంథ మనఁదగుటకు నిరూపకము లైయున్నవి. కావున నీప్రౌఢవ్యాకరణము బాలవ్యాకరణమునకు వలెనే యితరము లగుతెలుఁగువ్యాకరణములకును (త్రిలింగలక్షణములకును) శేష మగుచున్నది.

కాఁగాఁ బ్రౌఢవ్యాకరణము బాలవ్యాకరణమునకు మాత్రమే శేష మన వీలు లేదు. పూర్వసిద్ధము లైన పద్యపద్యేతరాంధ్రవ్యాకరణములకు సంస్కృతాంధ్రము లందుఁ గూర్పఁబడినవాని కెల్ల శేషగ్రంథముగనే దీనిని గుర్తింపఁదగును.

కావునఁ బ్రౌఢవ్యాకరణమునకు "త్రిలింగలక్షణశేషము" అనునామము సార్థకమే యని గ్రహింపవచ్చును.

00000

www.mohanpublications.com

## ప్రౌఢవ్యాకరణము - నామసార్థక్యము

సీతారామాచార్యులవారియీలక్షణగ్రంథమునకు త్రిలింగలక్షణశేషము అనుపేరికంటెఁ బ్రౌఢవ్యాకరణ మనుపేరే ప్రసిద్ధ మయి ప్రచారమం దున్నది. త్రిలింగలక్షణశేష మన్నదానికంటెఁ బ్రౌఢవ్యాకరణ మన్ననే యీగ్రంథము వెంటనే స్ఫురణకు వచ్చుటయుఁ గానవచ్చును.

గ్రంథకర్త పీఠికయందును, గ్రంథాంతర్భాగమునను త్రిలింగలక్షణశేష మనుపేరే యుంచెను, గాని ప్రౌఢవ్యాకరణ మని పేర్కొనుట గానరాదు. అందువలననే దీనికిఁ బ్రౌఢవ్యాకరణ మని పే రెవరు పెట్టిరో యని కొందఱు (కు.పం.పీఠిక. సర్వ.మొ.) అనుమానించుటయు జరిగినది.

గ్రంథకర్తయే స్వయముగా ముద్రింపించుకొన్నతొలికూర్పులోఁ గూడ మొట్టమొదటలో దీనికిఁ బ్రౌఢవ్యాకరణ మనునామాంతరము సూచింపఁబడినట్లు సుబో. (2) పేర్కొనుచున్నది. దీనింబట్టి యీగ్రంథమునకుఁ బ్రౌఢవ్యాకరణ మను పేరును గ్రంథకర్తయే యుద్దేశించినట్లు తెలియవలసియున్నది.

ప్రౌఢవ్యాకరణవివరణము(కుమారదేవపండితీయము), బాలప్రౌఢవ్యాకరణ సర్వస్వము మున్నగురీతిగా వ్యాఖ్యలును ప్రౌఢవ్యాకరణశబ్దమును బ్రధానముగా స్వీకరించుట గానవచ్చును. ఇంతగాఁ బ్రసిద్ధ మైనప్రౌఢ వ్యాకరణ మనుపేరు గ్రంథమున కెంతవఱకు సార్థకమో పరిశీలించుట యవసరమే.

సుబో. బాలవ్యాకరణము బాలుర కుపయోగించునది కాఁగా "ప్రౌఢ వ్యాకరణము ప్రౌఢుల కుపయోగించునది" (2) అని వ్యాకర్తయాశయముగాఁ బేర్కొన్నది.

ప్రౌఢ మైనవ్యాకరణము అని యర్థము చేయుట సరి కా దనియుఁ బ్రౌఢుల కొఱకు ప్రౌఢులప్రయోజనము నుద్దేశించి రచించినవ్యాకరణ మనియు ఘం. దీనిసార్థక్యమును బేర్కొన్నది.

అనఁగా బాలవ్యాకరణమును జదివి, యందువలనఁ బ్రౌఢు లైనవారికై యుపయోగించునది గావున నిది ప్రౌఢవ్యాకరణ మని ఘం.తలంపు.

(బాల.ను దృష్టియం దిడుకొనియే యీతఁడు దీని కీపే రుంచె నని యెంచునపు

www.mohanpublications.com
డి ట్లర్థము చేయుట గ్రంథకర్తయుద్దేశము గావచ్చును.) పీఠిక ననుసరించి యిది యపూర్వవ్యాకరణ మనియు, నసాధారణలక్షణములునుబట్టి యిది ప్రౌఢ మైన గ్రంథ మనియుఁ, గావునఁ బ్రౌఢవ్యాకరణ మనియుఁ జెప్పుటయే గ్రంథకృదభిప్రేత మనఁదగును.

ఈయర్థము సరి గా దనుటకు ఘం. రెండు కారణములను జూపినది.

1. దీనికంటె బాలవ్యాకరణమే ప్రౌఢ మైనది. కావునఁ బ్రౌఢవ్యాకరణ మను దానికిఁ బ్రౌఢ మైనవ్యాకరణ మని యర్థము గాదు.

2. బాలవ్యాకరణ మనఁగా బాల యైనవ్యాకరణ మని యర్థము చెప్పరాదు గావునఁ బ్రౌఢవ్యాకరణమునకును బ్రౌఢ మైనవ్యాకరణ మని యర్థము చెప్పరాదు.

ఇవి రెండును సరి యైనకారణములు గావు. ప్రౌఢవ్యాకరణము ప్రౌఢ మైన దని చెప్పఁగా బాలవ్యాకరణము ప్రౌఢము గా దని యర్థము చేయ నేల? బాల వ్యాకరణము ప్రౌఢమా, యప్రౌఢమా యన్న దిట నుద్దేశము గానేరదు. బాల వ్యాకరణమును బ్రౌఢగ్రంథమే యైనను దనగ్రంథము ప్రౌఢ మైన దనునుద్దేశము గ్రంథకర్త కున్నపుడు దాని కట్లు పే రుంచుకొనుటలో నడ్డంకి యే మున్నది? ఇంక నిందు విశేష మగుప్రయోగముల నేర్చి కూర్చితి ననియు నిందలిలక్షణము లసాధారణము లనియు గ్రంథకర్త పేర్కొన్నదాని ననుసరించి లక్షణ మసాధారణ మై, యపూర్వ మైయుండుటచేత నీగ్రంథము ప్రౌఢ మైన దనునభిప్రాయమే గ్రంథకర్తకు గల దని తెలియుట యుక్తము. త్రిలింగలక్షణశేష మనునపూర్వ వ్యాకరణము దీని వ్రాసితి ననుపీఠికయందలియభిప్రాయమున కనుగుణముగనె 'త్రిలింగలక్షణశేషము అనుప్రౌఢవ్యాకరణము' అనురీతిగాఁ బే రుంచినాఁ డని యెంచుచో అపూర్వతనుబట్టియు నిది ప్రౌఢ మైనవ్యాకరణ మని గ్రంథకర్త స్పష్టము చేసినట్లును నిశ్చయింపవచ్చును.

బాలవ్యాకరణమే దీనికంటెఁ బ్రౌఢ మైయుండుటచే నిం దంత ప్రౌఢి లే దని యెంచుచో దీనికిఁ బ్రౌఢవ్యాకరణ మనుపే రుంచుట యుక్తము గా దనఁదగును గాని ఇంతకంటెఁ బ్రౌఢగ్రంథ మిం కొకటి గలదు గావున నీయది ప్రౌఢ మన రా దనుట సమంజసమా?

శాస్త్రప్రణాళిక ననుసరించి బాలవ్యాకరణమందుఁ బ్రౌఢి యున్నది. త్రిలింగ లక్షణశేషమునందలిలక్షణ మపూర్వ మసాధారణమును. అనఁగా నిందు

www.mohanpublications.com

విషయమునందుఁ బ్రౌఢిమ గల దని తత్కర్త భావించె నన్నమాట. సూత్రగ్రంథ మును జదివి లక్షణపరిజ్ఞానమును బడయలేనివారికి సులువుగా నవగత మవుటకు బాలవ్యాకరణము రచింపఁబడఁగా (266 ఘం.) ప్రౌఢవ్యాకరణ మాయుద్దేశముతో రచింపఁబడినది కాదు. అపూర్వ మైనవిశేషలక్షణము చెప్పి విద్యార్థుల కత్యంతోపకారము చేయఁదలఁచినది (ప్రౌఢ. పీఠిక). పూర్వలక్షణగ్రంథములు (బాలవ్యాకరణమును) వదిలి సాధారణ మైనలక్షణపరిజ్ఞానమును బడసినవార లసాధారణ మైన యీప్రౌఢవ్యాకరణమును జదివి ప్రౌఢులు గాఁగల రని గ్రంథకర్త భావించె ననుట యుచితము.

అసాధారణలక్షణము తెలియుటకు ముందు సాధారణలక్షణ మెఱుఁగ వలయును. గావున పూర్వలక్షణముల(బాలవ్యాకరణము)పరిజ్ఞాతలే యా ప్రౌఢవ్యాకరణము చదివి ప్రౌఢు లగుదురు.

కాగా బాల. ప్రౌఢ మగుటచే నిది ప్రౌఢ మైనవ్యాకరణ మని యర్థము చేయరా దనుట యుక్తము గాదు.

ఇంకఁ దరువాత బాలవ్యాకరణమునకు బాల యైనవ్యాకరణ మనురీతిగా నర్థము చేయుట లేదు గావున నిటఁ గూడఁ బ్రౌఢ మైనవ్యాకరణ మని యర్థము చేయరా దనుటయు నుచితము గాదు. (అసలు బాల యైనవ్యాకరణ మని చెప్పుట యెట్లు? వ్యాకరణశబ్దము నపుంసకలింగమునది కాఁగా విశేషణము బాలశబ్దము స్త్రీలింగమునం దుండుట కుదురునా?)

బాలవ్యాకరణమున సూరి తాను దానిని బాలురకొఱకు వ్రాసితి నని చెప్పుటచే బాలురకొఱ కైన వ్యాకరణముగనే దానిని గ్రంథకర్త యభిప్రాయము ననుసరించి గ్రహింపవలసియున్నది.

అదే విధముగా నీలక్షణ మపూర్వ మసాధారణము నని చెప్పుకొన్న త్రిలింగ లక్షణశేషకర్తవాక్యముల ననుసరించి యీవ్యాకరణము ప్రౌఢ మైనది. కావునఁ బ్రౌఢవ్యాకరణ మని చెప్పుటయే గ్రంథకర్త కభిమత మనవలసియున్నది. కావున బ్రౌఢ మైనవ్యాకరణము గావున నిది ప్రౌఢవ్యాకరణ మని చెప్పుట నిర్దుష్టమే.

భాషాసాధారణములు గాక యాయయికవిప్రయోగములలో విశేషముగా గన్పించు (నసాధారణ) లక్షణమునే యిందుఁ బ్రధానముగా గ్రంథకర్త చెప్పనున్నాఁ

www.mohanpublications.com
డు. కావునఁ బ్రౌఢవ్యాకరణ మనునామ మీగ్రంథమునకు సార్థకమే యని నిర్ణయింపఁదగును.

త్రిలింగలక్షణశేషము అను ప్రౌఢవ్యాకరణము అనుటలో గ్రంథకర్త యభిప్రాయము నిట్లు గుర్తింపఁదగును.

కవిప్రయోగములం దసాధారణ మై కన్పించువిశేషలక్షణము చెప్పఁబడుటంజేసి విషయమునందలిప్రౌఢినిబట్టి యీయది ప్రౌఢవ్యాకరణమే. పూర్వము లగుత్రిలింగ లక్షణములందుఁ జెప్పఁబడక మిగిలినలక్షణమునే చెప్పుటంజేసి యిది త్రిలింగ లక్షణశేష మవుచున్నది. కావున నిది త్రిలింగలక్షణశేషము అను ప్రౌఢవ్యాకరణము.

కాఁగా నీరెండు నామములు నీగ్రంథమునకు సముచితముగానే యుంచఁ బడినట్లు గ్రహింపవచ్చును.

ఇంకఁ దరువాత– దీనికి రచింపఁబడినవ్యాఖ్యానములను గూర్చి చూతము.

www.mohanpublications.com

## వ్యాఖ్యానము

చక్షిఙ్ (వ్యక్తాయాం వాచి) ధాతువునకు వి - ఆఙ్ అనునుపసర్గద్వయ పూర్వకమునకు కర్త్రర్థము(వ్యాచష్టే)న అచ్ ప్రత్యయము (నందిగ్రహిపచాదిభ్యో ల్యుడిన్యచః) (3.1.134) రాఁగా, ధాతువునకు ఖ్యాదేశ మై (చక్షిఙః ఖ్యాఞ్ 2.4.54) టాబాదికముతో వ్యాఖ్యా శబ్ద మేర్పడుచున్నది. ధాతువునకు నిద్దానికే భావార్థమున ల్యుట్ (ల్యు ట్చ - 3.3.115) ప్రత్యయ మై, దాని కనాదేశమును, ధాతువునకు ఖ్యాదేశమును రాఁగా, వ్యాఖ్యానశబ్దము నేర్పడుచున్నది. వ్యాఖ్యా - వ్యాఖ్యాన మితి వి+ఆ+ఖ్యా. ఆత శ్చోపసర్గే. ఇతచ్. తత ష్టాప్. వివరణమ్ ఇతి హలాయుధః అని శబ్దకల్పద్రుమము.

వాఖ్య - వివరణము. వ్యాఖ్యానము - వివరణము చేయుట, అనియే శ.ర. అర్థము చెప్పినది. (సూ.ని.)

ఇది యైదు లక్షణములు గలది.

**పదచ్ఛేదః పదార్థో క్తి ర్విగ్రహో వాక్యయోజనా,**
**ఆక్షేప శ్చ సమాధానం వ్యాఖ్యానం పంచలక్షణమ్.**

అనుశ్లోకమును సూ.ని. చూపినది.

'వ్యాఖ్యానతో విశేష ప్రతిపత్తి, ర్న హి సందేహా దలక్షణ' మ్మనుప్రథమపరిభాషా వివరణమున భైరవమిశ్రునిచే **"పదచ్ఛేదః పదార్థోక్తి ర్విగ్రహో వాక్యయోజనా–ఆక్షేపో ఽథ సమాధానం వ్యాఖ్యానం షడ్విధమ్ మత మితి – ప్రసిద్ధ మేవ.** (పరిభా. భైరవీవ్యాఖ్య (పుట. 5) అని షడ్విధముగాఁ జెప్పఁబడినట్లు శ్లోక ముద్ధృత మైనది. ఆక్షేపసమాధానములు రెండు నొక్కటిగా నైదువిధము లగు నని పంచవిధపక్షమున గుర్తింపఁదగును.

ఇందుఁ బదచ్ఛేద మనఁగా, సూత్రాదిగతము లయినసంధ్యాదులను వేఱుచేసి చూపుట.

సూత్రగతము లైనపదములయర్థమును దెల్పుట పదార్థోక్తి. (పదార్థపదం వృత్త్యా పదబోధ్యపరమ్. పరిభా.భైర. 5పుట) అనఁగా నాయాపదములచే బోధింపఁ బడుదానిని బేర్కొనుట.

www.mohanpublications.com

సూత్రమునందలిసమాసాదివృత్తులయర్థమును దెలియుటకై, యందలి పదములను, ప్రత్యయాదులను వేఱుచేసి వివరించునది విగ్రహము.

ఆపిదప వీనియన్నింటిచేత నేర్పడినయర్థము మొత్తము నొకవాక్యముగాఁ గూర్చుట వాక్యయోజన.

ఈనాలుగులక్షణములచే సూత్రాదులయందలియభిప్రాయము స్పష్ట మగును. తరువాతియాక్షేపసమాధానములచే నందలిదళములసార్థక్యము మున్నగు విశేషములు స్పష్టము చేయఁబడును. పూర్వపక్ష,సమాధానములవలన నావిధానమందలిసార్థక్యాదులు దెలియఁగా నప్పటికిఁ దదభిప్రాయవివరణము సమగ్ర మగును.

సులభావగతికై గ్రంథముల కిట్టివివరణ మవసరమే. అందును లక్షణ గ్రంథములయెడ నీయవసర మింకను నధిక మనుట పొరపాటు కాదు.

**అల్పాక్షర మసందిగ్ధం సారవ ద్విశ్వతోముఖమ్,**
**అస్తోభ మనవద్యం చ సూత్రం సూత్రవిదో విదుః.** (ముగ్ధబోధటీక) (శ.క.)

అని ఇట్లు సూత్ర మల్పాక్షరాదిలక్షణములతో నుండుటచేఁ దదభిప్రాయావగతికి వ్యాఖ్యానావసరము మెండే గదా. ఇందులకే సూత్రాదులయందలియభిప్రాయము లింకను సమగ్రముగా స్పష్టము చేయుట కొకేగ్రంథమునకుఁ బెక్కులు వాఖ్యలు వెలయుచున్నవి.

ఎల్ల సూత్రవివరణములందుఁ బైలక్షణము లాఱును నియతముగా నుండుట గానరాదు. (కావ్యవ్యాఖ్యానములలోఁ దెలుఁగునఁ గొన్నిస్థలములయందు మాత్రమే పదచ్ఛేదము, పదార్థోక్తి, విగ్రహనిరూపణమును జరుగుచుండును.) పతంజలి మార్గమున యత్నించి ఆంధ్రవ్యాకరణవ్యాఖ్యానమును నొరవడిపెట్టిన యహోబలుఁ డిట్టిమార్గమునే యనుసరించెను. 'ఆదంతపాదిశబ్దే తు' అనుకారికావివరణ సందర్భమున ఆ అ దితి చ్ఛేదః (291) అని పదచ్ఛేదము చెప్పె. ఇట్టిపదార్థోక్తి విగ్రహవివరణాదులను సులభావగతి గుదురనపుడే చెప్పుట గ్రహింపఁదగు. సాధారణముగా సూత్రార్థమును వాక్యముగాఁ గూర్చి (సూత్రార్థమును) చెప్పుటలోనే పదచ్ఛేద పదార్థోక్తి విగ్రహనిరూపణము లూహింపఁదగియుండును. ఇట్టిసూత్రార్థ వివరణమునందు 'వాక్యము' ప్రధానముగా నుండి ముందరిమూఁడింటిని సూచించుట సామాన్యముగా నీవ్యాఖ్యలలోఁ గానవచ్చును.

www.mohanpublications.com

ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యానములలోఁ గూడ నీలక్షణములు గుర్తింపవచ్చును. (కు.పం. కొన్నియెడల సూత్రార్థమును గాక విశేషమును మాత్రమే వివరించుట గన్పించును.) ఈవ్యాఖ్యలలోఁ గొన్ని ప్రత్యేకదృష్టితో వెలసినవి గావున సుగమ. లఘువ్యాఖ్యలవంటివానిలో నీలక్షణములు గుర్తింపరావు.

ఇట వ్యాఖ్యానములలోఁ బూర్వపక్షసిద్ధాంతములే ప్రాధాన్యము వహించుట గమనింపఁదగును. బాలవ్యాకరణమునప్రాయముల నిది ఖండించిన దని మున్నగు రీతిగాఁ దలంచుటచేతఁ గాఁబోలును నిందు నాక్షేపసమాధానాంశము ప్రధానముగాఁ గానవచ్చును. పూర్వపూర్వవ్యాఖ్యలయాక్షేపముల కుత్తరోత్తర వ్యాఖ్యలు సమాధానములు చెప్పుట గమనింపవచ్చు. ఘంటాపథము వ్యాఖ్యాన భాగమునుండి వేఱుచేసి యాక్షేపసమాధానములను బ్రత్యేకముగా నొక యనుబంధముగా నిచ్చినది.

ఈయాక్షేపసమాధానము లనునంశము ననుసరించియే శాస్త్రముయొక్క నిర్మాణాదులలోనిగౌరవము సువ్యక్త మై, సంప్రదాయానుగుణముగ గ్రంథమునకుఁ బ్రామాణ్యము సిద్ధించును. కారణ మే మైనను బ్రౌఢవ్యాకరణవ్యాఖ్యానములలో సమాధానములు లేనియాక్షేపము లధికముగా వ్యాఖ్యాతలు గుర్తించి, వివరణ ములను బ్రతిపాదించుట జరిగినను, జరుగుచున్నను బ్రౌఢవ్యాకరణగౌరవమునకు భంగము రాలేదు.

ఇంకఁ బ్రౌఢవ్యాకరణమునకు వెలసినయాయయివ్యాఖ్యలను గూర్చి సంగ్రహముగాఁ బరిచయము చేసికొందము.

www.mohanpublications.com

## ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యానములు

బాలవ్యాకరణముతరువాత నంతటిప్రామాణ్యప్రచారము లందికొన్నను బాల వ్యాకరణమున కేర్పడినన్నివ్యాఖ్యలు ప్రౌఢవ్యాకరణమున కేర్పడలేదు. బాల. ప్రౌఢ. లకు గలసంబంధము (గొంత) ననుసరించి బాలవ్యాకరణవ్యాఖ్యలయందును ప్రౌఢవ్యాకరణప్రసక్తి యట నటc గాననవును. అయినను నయ్యవి ప్రౌఢవ్యాకర ణాభిప్రాయమును వివరించుటకుc బ్రధానముగాc బూనుకొన్నవి కాదు గావున వానిం గూర్చి ప్రత్యేకముగాc బ్రస్తావింప నక్కఱ లేదు. బా.గు.ప్ర., బా.సా.పే.లతో పాటు వ్యా.సం.స. కూడc బ్రౌఢవ్యాకరణవిషయములను బ్రస్తావించినది. అయినను నవి మొద లగునవి ప్రౌఢవ్యాకరణమునకుc బ్రత్యేకవ్యాఖ్యలు గావు.

వ్యాఖ్యానవిషయపరిశీలనమే యిందుc బ్రధానోద్దేశ మగుటచేత (ప్రౌఢ వ్యాకరణ) వ్యాఖ్యాతలను గూర్చి వివరింపcదలcపలేదు. అయవసరమును నంతగా లేదు. ప్రథమవ్యాఖ్యాత యైన ఆర్ముగం పిళ్లగారిని గూర్చినపరిచయము తద్గ్రంథమున ప్రకాశకులవిజ్ఞప్తి స్పష్టము చేసినది. రమ. అం.వ్యా.వి.లు ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యానములను గొన్నింటిని గూర్చి పరిచయాదికము చేసియున్నవి. అయినను గ్రంథసందర్భము ననుసరించి వ్యాఖ్యానగ్రంథములస్వరూప స్వభావములను సంగ్రహముగాc జూతము.

## 1. కుమార దేవ పండితీయము

ప్రౌఢవ్యాకరణము 1985లో న చ్చయినది. తరువాత దాదా పేcబదియేండ్లు దాటినపిదప 1947లో మొట్టమొదటిసారిగా శ్రీతాళ్లూరు ఆర్ముగం పిళ్లగారు కుమారదేవపండితీయ మనుపేర వ్యాఖ్య చేసిరి. అర్ముగం పిళ్ల అనునదే సంస్కృతీ కరింపcబడి కుమారదేవపండితుcడు కాcగాc దత్కృతగ్రంథము గానc గుమార దేవరపండితీయ మనుపే రుంచcబడిన దని అం.వ్యా.వి.(325) స్పష్టము చేసినది. 'బాలబోధసుధ' అనునది నామాంతరముగా నీయది ప్రౌఢవ్యాకరణవివరణముగా గ్రంథకర్త పేర్కొనినాcడు. (పరిచ్ఛేదాంతములందును నీయది ప్రౌఢవ్యాకరణ వివరణ మనియే పేర్కొనcబడినది.)

www.mohanpublications.com

గ్రంథముఖపత్రముపై A comentary on proudhavyakaranam in comparision with Balavyakaranam (By Sri T. Armugam pillai. Personal Assistant to the Hon'ble the president legislative Council, Madras) అని పేర్కొనcబడినది. బాలవ్యాకరణముతోc బోల్చుచుc బ్రౌఢవ్యాకరణమునకు వివరణము చేయుట దీనిప్రధానోద్దేశ మనుట స్పష్టము. స్పష్టముగాc జెప్పకున్నను బ్రౌఢవ్యాకరణమున కిది సంగ్రహముగాc జేయబడినవివరణము.

అర్థనిర్ణయాదులలో మొదటివ్యాఖ్యగా దీనివిశిష్టత నంగీకరింపవచ్చును. మిగిలినవ్యాఖ్యలు అమోదించుటకుc గాని, తిరస్కరించుటకు గానీ, విశేషము లూహించుటకుc గానీ యిది కొంతవఱ కాధార మగుట విశిష్టతయే గదా.

## 2. సుబోధిని

శ్రీబులుసు వేంకట రమణయ్య గారు సుబోధిని యనుపేర బాలవ్యాకరణమునకు (లఘుటీక)వలెనే దీనికిని వ్యాఖ్య చేసిరి.

ఈవ్యాఖ్యాత ప్రత్యేకత - ప్రౌఢవ్యాకరణము విషయమున సూత్రకర్త యుదాహరించిన యాయయి కవిప్రయోగములను వెదకి పద్యసంఖ్య నిచ్చుట. సూత్రకర్త శ.ర.లో వలెనే కవిప్రయోగముల నిచ్చుచోc గావ్యనామముతో నాశ్వాససంఖ్యను మాత్రమే పేర్కొనె. కు.పం.వ్యాఖ్యయుc దదనుగుణముగనే చూపినది. పద్యసంఖ్య నిచ్చుటకై యాయయిగ్రంథము లన్నింటిని బరిశీలించుట లోనిశ్రమ సామాన్యము కాదు. పద్యసంఖ్య నిచ్చుటచే దరువాత వారి కెంతయు సౌలభ్యము చేకూరినది. వారికృషి బహుధా ప్రశంసనీయము. ఇట్టిపద్యసంఖ్యలతో సుమారుగా కు.పం. ముద్రింపcబడునాcటికి (1947) ప్రౌఢవ్యాకరణము ముద్రణమునకు వచ్చినట్లు వీరు పేర్కొనిరి. (నివేదిక)

తమవ్యాఖ్యను గూర్చి వీరు నివేదికలో (కుమారదేవపండితీయమున) ఉదాహరణములసాధుపాఠము లావివరణసహితప్రతిలోని కెక్కలేదు. మఱియుc జాలచోట్ల సూత్రవివరణములు సంగతముగాc గానరాలేదు. ఇంకను విపుల మగువ్యాఖ్యానము నావశ్యక మని తోcచినది. కావున సుబోధిని వ్రాయcబడిన దనిరి. అనగా 1. సాధుపాఠములు చూపుట 2. కు.పం.లోనియసంగతులు

www.mohanpublications.com

తొలఁగించుట 3. కు.పం.కంటె విపులముగా వ్యాఖ్యానించుట, అనుమూఁడు లక్ష్యములతో సుబోధిని వ్రాయఁబడిన దన్నమాట.

ఆపిదప ఈసుబోధినీవ్యాఖ్య "మూలాభిప్రాయమును వెల్లడించుటకు మాత్ర ముద్దేశింపఁబడినది. ఎడనెడ మూలమునందలిబాగోగులు చూపఁబడినవి" (నివేదిక) అనఁగా వ్యాఖ్య విపులముగనే వ్రాయఁదలచినను కు.పం.లోని యసంగతులు నిరూపించుట యిత్యాదులే కాని సమగ్రముగాఁ జేయఁబడిన వ్యాఖ్య కా దని వ్యాఖ్యాతయే స్పష్టము చేసెను. ఇది పెక్కుమార్లు ముద్రిత మై మిగుల ప్రచారమునం దున్నది.

## 3. తత్త్వబోధిని

శ్రీభాష్యం వేంకట నరసింహభాస్కరాచార్యులవారు రచించిన తత్త్వబోధినీ వ్యాఖ్య ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యలలో మూఁడవది, సుబోధినికంటె ముందే (సుమారు 1884) ప్రాంతములో (వ్రాయఁబడియున్నను సుబోధినికిఁ బిదప న చ్ఛయినది.) అయినను గుమారదేవపండితీయ, సుబోధినీవ్యాఖ్యానములు గూడఁ జూచిన పిమ్మట గొన్ని యంశములం జేర్చి (విజ్ఞప్తి) చెప్పఁబడినది. కావున దీనిని మూఁడవవ్యాఖ్యగా గుర్తించుట యుక్తము.

తత్త్వబోధిని యనునామమే యీవ్యాఖ్య విపుల మవుటను దెల్పుచున్నది. ఆయాసూత్రము లావశ్యకములో కాదో వివరించుటయు సూత్రములందలిగుణ దోషములను వివరించుటయు (విజ్ఞప్తి) జరిగినది. కావున లక్షణముతత్త్వము బోధించుటకు సమర్థ మనఁదగును. అభిప్రాయభేదము లేగ్రంథమువిషయమున నైన సామాన్యమే. కావున నది య ట్లుంచినఁ ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యలలో నీయది విస్తృత మైనది.

తత్త్వబోధనమునకై లక్షణమును బహుధా పరిశీలించి వివరించుటచేతఁ బ్రౌఢవ్యాకరణవ్యాఖ్యానమార్గము దీనితో మలుపు తిరిగిన దనవచ్చు. ఆపిదప వెలువడినవ్యాఖ్య లాయాయంశములు నిరూపించుటలో నీవ్యాఖ్యాభిప్రాయములను దిరస్కరింపవచ్చును. కాని దీనిప్రభావమునకు లోఁబడుట యచ్చట నచ్చటఁ గానవచ్చుచున్నది.

www.mohanpublications.com

1962లో మొదటిసారిగా ముద్రిత మైన యీవ్యాఖ్య కొన్ని సవరణములతో 1970లోఁ దిరిగి గ్రంథకర్తచేతనే ముద్రింపఁబడినది.

## 4. బాలప్రౌఢవ్యాకరణసర్వస్వము

స్ఫూర్తిశ్రీగాఁ బ్రసిద్ధు లైన శ్రీ టి.భాస్కరరావుగారు బాలప్రౌఢవ్యాకరణ సర్వస్వము అనుపేర బాలవ్యాకరణముతోఁ గలిపి ప్రౌఢవ్యాకరణమునకు వ్యాఖ్య వెలయించిరి. ఇది 1969లో మొదటిసారియు, 1972లో రెండవసారియు ముద్రింపఁబడినది. వీ లయినంత సమగ్రముగా వివరించుచు వ్యాఖ్యానము వ్రాయుట యీగ్రంథలక్ష్యముగా భూమికలోఁ దత్కర్త పేర్కొనెను. ప్రతిపదార్థ ప్రాయముగా నర్థము చెప్పుట, లక్ష్యలక్షణసమన్వయము చేయుట, ఇతర సూత్రములతో సంబంధము చెప్పుట అనునీయంశము లన్నియు వీ లయినంత సంగ్రహముగాఁ జెప్పుటకు యత్నించినట్లు వ్యాఖ్యాత పేర్కొనె. (24) సంగ్రహించుటలో సమగ్రత విశేషము.

రెండు సంపుటముల వ్యాఖ్యానభాగమునకుఁ బిదప మూఁడవసంపుటముగా సమీక్షాభాగము రచించుట కుద్దేశించినట్లు వ్యాఖ్యాత భూమికలోఁ బేర్కొనె. బాలప్రౌఢవ్యాకర్తలు చెప్పనిలక్షణము చెప్పుట మున్నగునంశములతో సర్వస్వ మనుపే రాడంబరార్థము గాక సమర్థ మగునట్లు చేయవలె నని వ్యాఖ్యతలంపు (భూమిక). కానీ యీమూఁడవసంపుటము వెలువడలేదు. కావున రచింపఁబడిన భాగము ననుసరించియే విషయపరిశీలన మిట జరుగుచున్నది.

పూర్వవ్యాఖ్యలయభిప్రాయమును బరామర్శించుట గలయిది విపులవ్యాఖ్యయే యనఁదగును. ఇది ప్రచారమున కెక్కినవ్యాఖ్య.

## 5. ఘంటాపథము

ఇది ప్రౌఢవ్యాకరణమున కైదవవ్యాఖ్య. బాలవ్యాకరణమునకు ఘంటాపథ మనుపేర సంగ్రహవ్యాఖ్య వ్రాసిన శ్రీవంతరాం రామకృష్ణరావుగారు ప్రౌఢవ్యాకరణ మునకును ఘంటాపథ మనుపేర విపులవ్యాఖ్య వ్రాసి 1975లో ప్రకటింపఁ జేసిరి.

www.mohanpublications.com
ఘంటాపథస్వరూపమును గూర్చి

**అతిసులభగమ్యము, పరిష్కృతవివాదాంశసముపబృంహితము, ప్రతి ష్ఠితశాస్త్రార్థము ధీపరిగతశాస్త్రకృదాశయ మొకఘంటాపథమే.**

అని పేర్కొనిరి. ఈవ్యాఖ్యయందు రూపప్రక్రియానిరూపణము మిగిలిన వ్యాఖ్యలకంటె విలక్షణ మగుప్రధానలక్షణము.

వివాదాంశపరిష్కరణముతో శాస్త్రకృదాశయప్రకటనమునకై యిందు విశిష్ట మగుప్రయత్నము జరిగినది. తత్త్వాన్వేషణమే ప్రధానలక్ష్యముగా మాత్రమే యితర వ్యాఖ్యలపరామర్శనము జరుపుగ్రంథకర్తయాశయ మెంతయు నుచితముగా నున్నది. ఏగ్రంథమునం దైనను నిట్టిలక్ష్యమువలన నేర్పడుసిద్ధాంతములు ప్రామాణికము లవు ననుట నిర్వివాదము. ఈయాశయమువలననే వఝలవారి యభిప్రాయములు నిందు యథోచితముగాఁ బరామర్శింపఁబడినవి. చివరలోఁ "జేర్పులు-కూర్పులు" అనునంశము గ్రంథకర్తయీయాశయమును స్పష్టము చేయుచున్నది.

ఈవ్యాఖ్యానముగౌరవము నినుమడింపఁజేయున విందలియనుబంధములు. త్రిలింగలక్షణశేషనామసార్థక్యాదు లింతకు ముందటివ్యాఖ్యలకంటె నిందు విపులములు.

వఝల(వారికి సన్నిహితు లవుటంజేసియుఁ గాబోలును)వారిసిద్ధాంత ప్రభావము లిం దధికముగాఁ గానవచ్చును. ఇందలి "ప్రయోగపరిశీలనము" విశిష్టము. వ్యాఖ్యానరచనమున వివిధలక్షణగ్రంథములపరిశీలనముతోపాటు లక్ష్యగ్రంథములపరిశీలనమువలనిప్రయోజన మెంతటియధికమో దీనివలన స్పష్టము. అట్టికృషి ప్రశంసార్హము. తత్త్వబోధినీపరామర్శన మిందుఁ బ్రత్యేకముగఁ గానవచ్చును.

బా.ప్రౌ.సర్వస్వము దీనికి ముందటిదే యైనను దానిప్రస్తావన మిందు లేదు. మొత్తముమీఁద నీవ్యాఖ్య స్వీయలక్ష్యములను సమగ్రముగ సాధించిన దనవచ్చును.

ప్రామాణికత్వము ప్రచారమును గలయీవ్యాఖ్య యవశ్యపఠనీయము.

www.mohanpublications.com

## 6. సుగమబోధిని

శ్రీవారణాసి వేంకటేశ్వరులు గారు 'సుగమబోధిని' యనుపేర వ్యాఖ్యానము చేసి 1977లోఁ బ్రకటించిరి. తమవ్యాఖ్య యాశయమును 'ఇది బి.ఏ.స్పెషల్ తెలుగు, ఎం.ఏ. తెలుగు, భాషాప్రవీణ, విద్వాన్, బి.ఓ.యల్. మొద లగు విద్యార్థులకు మిగుల ఉపయోగపడఁగల దని పేర్కొని యిది ముఖ్యముగా విద్యార్థుల పరీక్షాపద్ధతికిఁ దగినట్లుగా చేయఁబడిన దని పేర్కొనిరి.

ఈవ్యాఖ్యానలక్ష్యమే వే అయినను నిటఁ బరిశీలనార్హమే. వ్యాఖ్యానమును బరిశీలింప నీయది తత్త్వబోధినియభిప్రాయములనే స్వీకరించినట్లు గానవచ్చును. సుబోధిన్యాదులయభిప్రాయము లరుదుగ నున్నవి. ఈవ్యాఖ్యరచనలో నుపకరించిన వ్యాఖ్యలకు కృతజ్ఞతలు చెప్పుటలో పైయంశము స్పష్టము చేయఁబడినది.

## 7. లఘువ్యాఖ్య

విద్యార్థులయుపయోగము ప్రధానలక్ష్యముగా శ్రీవేదాలరాజగోపాలాచార్యులు గారు లఘువ్యాఖ్య వ్రాసిరి. ఇది 1980 అక్టోబరులో ముద్రితము.

ఇట్లే ప్రౌఢవ్యాకరణమున కింకను వ్యాఖ్యలు భావికాలమున నెన్ని వెలువడఁ గలవో ప్రస్తుత మివి మాత్రమే చూచుట కవకాశము గల్గినది.

ఇంక వ్యాఖ్యానములందలివిషయములను బరిశీలింతము.

www.mohanpublications.com

# ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యానుశీలనము

# సంజ్ఞాపరిచ్ఛేదము

వ్యాకరణశాస్త్రములయందు ముందు ముందు పయోగింపఁబోయెడియాయా సంజ్ఞలను గూర్చి వివరించునది యిది. స్థూలముగా శాస్త్రమున కీయది ప్రవేశికవంటి దని గ్రహింపవచ్చును.

తెలుగులాక్షణికులు లక్షణగ్రంథములందు వర్ణనిర్దేశము చేయుటయును గొన్నియెడల గానవగుచున్నది. భాషాసిద్ధికి మూలము వర్ణ మగుటచేత వర్ణములను గూర్చి పేర్కొనుట యుచితమే. బాలవ్యాకరణము సంస్కృతప్రాకృతాంధ్రవర్ణములను గ్రమముగాఁ బ్రత్యేకప్రయోజనముతోఁ బేర్కొనెను. ప్రౌఢవ్యాకర్తయు నాంధ్ర వర్ణమాలానిర్దేశముతోడనే లక్షణగ్రంథము నారంభించెను.

## ఆంధ్రవర్ణములు

**1. ఆంధ్రభాషకు వర్ణంబు లేఁబదియైదు.**

తెనుఁగునకు సహజముగా నున్నవర్ణములు 36. సంస్కృతసమంబులం గూడివచ్చు ఋ ౠ (లు,లూ) మొద లగువర్ణములు 19. మొత్తము తెలుఁగు భాషకు వర్ణము లేఁబదియై దైన వని తాత్పర్యము.

ఈసూత్రారంభమును గూర్చి కు. పం.వ్యాఖ్య "ఋకారాదివర్ణములలోఁ గొన్ని తత్సమములనుండియే కాక యన్యదేశ్యములం గూడియు నాంధ్రమున వ్యవహరింపఁబడుటంజేసి యన్నింటిని సంగ్రహించుటకుఁగాఁ బేర్కొన్నది (7 పుట) అన్నది. అనఁగా నన్యదేశ్యములం గూడ గ్రహించుట సూత్రకర్తయభిప్రాయ మన్నమాట. కాని యిది సరి కాదు. సూత్రకర్త యీవ్యాకరణమునం దెచ్చటను నన్యదేశ్యములను గూర్చినప్రస్తావన చేయలేదు. (శ.ర.లోఁ బ్రస్తావించెను). ప్రస్తుత సూత్రవివరణమునందు సైత మన్యదేశ్యములప్రస్తావన తేలేదు. కు.పం.వ్యాఖ్య

www.mohanpublications.com
అన్యదేశ్యములం గూడ దేశ్యములలో నొకభేదముగఁ బరిగణించె నని తోఁచెడి. అన్యదేశ్యములు దేశ్యములలోఁ జేరు ననుట యుచితముగాఁ గానరాదు. త్రిలింగ దేశవ్యవహారసిద్ధ మగుటంజేసి (యన్యదేశ్యములను) దేశ్యము లన్నచో దానికి దేశ్యభిన్నము లనునర్థ మగునన్యదేశ్యవ్యవహారము సరి గాదు గదా. దేశ్యములలోనే చేరునపుడు సంస్కృతసమేతర మైనయాభాష యచ్చతెనుఁగే యగుటంజేసి సంస్కృత సమంబులం గూడి రావలసిన 19 వర్ణములలోఁ గొన్ని యైనను సంస్కృతసమేతర మగుదేశ్యశబ్దములయం దుండుట యెట్లు.

వఝులవారు బాలవ్యాకరణమువలెనె ప్రౌఢవ్యాకరణము సైత మన్యదేశ్యములను బరిగణింప లే దని స్పష్టము చేసిరి. (బా.ఉ.) కాఁగా బాల.సంజ్ఞా 3.4. సూత్రముల యర్థమును సంగ్రహించుటే యిందలిలక్ష్యము, గాని యన్యదేశ్యమును గ్రహించుట యనుట కాధార మీగ్రంథమున నెచ్చటను లేదు.

ఇట కు.పం.వ్యాఖ్య "ఇది బాలవ్యాకరణమందలిమొదటినాలుగు సూత్రములకును బూరక' (7) మన్నది. ఆనాలుగుసూత్రములందుఁ జెప్పఁబడని విశేషము లిందుఁ జెప్పఁబడినవా? దీనివలన సంస్కృతవర్ణములు గాని ప్రాకృత వర్ణములు గాని (అచ్చతెనుఁగువర్ణములు గాని సంస్కృతసమములతోఁ దెలుఁ గునఁ జేరువర్ణములు గాని) యెఱుఁగఁబడునా? కాఁగా బాల.1–2 సూత్ర ములతో దీనికి సంబంధము లేదు 3–4 సూత్రములను గలిపి యిది చెప్పఁ బడినది.

కు.పం.వ్యాఖ్య 'సంస్కృతాదిమిశ్ర మగుమనభాషనే (సంస్కృతసమములతోఁ గూడినయాచ్ఛికభాష యని భావము) నన్నయాదులు తెలుఁగు, తెనుఁగు వికృత్యాంధ్రనామముల వ్యవహరించియుండఁగా శుద్ధజాతీయపదజాలము తెనుఁ గనియు సంస్కృతప్రాకృతసంకలిత మాంధ్ర మనియు భ్రమ ఈప్రౌఢ.ప్రథమ సూత్రమువలనఁ గలుగుచున్న దని దూసి వ్యాఖ్యాత లనిరి. అట్టిభ్రమ గలవారి కది యుండుఁ గాక. అందులకు హేతువు ఈసూత్ర మనుటకు నాస్పదము చాల' (7) దన్నది. ఇది సమంజసము. కాని యన్యదేశ్యాదులను బేర్కొనుటచే నీవ్యాఖ్య ననుసరించి యది సత్యమే యనవలసియుండును. సూరి తత్సమ, తద్భవ, దేశ్య(గ్రామ్య) రూప మయినది తెనుఁ గనెను. అన్యదేశ్యములను గలిపిన కు.పం.మతమున భేదము గలదు కదా. సుబోధినియు తెలుఁగు, తెనుఁగు,

www.mohanpublications.com
ఆంధ్రము ననునవి యభిన్నము లనియే యెంచి తెనుఁగునకు నేఁబదియై దక్షరము లని వివరించినది. (4పుట) (సుగమ. 2) తత్త్వబోధిని తెలుఁగు, ఆంధ్రము భిన్నము లని యటఁ బేర్కొనలేదు గాని తద్ధి-18 సూత్రమునందలితెనుఁగు అనుపదమునకు 'తెనుఁగునకు వర్ణములు ముప్పదియాఱు' అనుచోటం బోలె నాచ్ఛికము అనియే అర్థము గ్రహింపవలయును. తత్సమములకును నియ్యది విధింపఁదలఁచె నేని ఆంధ్రభాషకు వర్ణంబు లేఁబదియైదు అనుచోటంబలె నాంధ్రపదమునే గ్రహించి యుండు నని యూహింపఁదగు (333) నన్నది. కాఁగాఁ దెలుఁ గనఁగా నాచ్ఛిక మనియు నాంధ్ర మనఁగా సంస్కృతసమసహిత మగునాచ్ఛిక మనియు భేదమును బేర్కొన్న ట్లయినది. ఈయభిప్రాయమును సర్వస్వవ్యాఖ్య స్పష్టముగా 'సాహిత్య లౌకిక వ్యవహారములందు తెనుఁగు ఆంధ్రము అనునవి పర్యాయపదములె యైనను అచ్చతెనుఁగు అనుభావముతో బాలవ్యాకరణకారుఁడు తెనుఁగు అనుశబ్దమును వాడఁగాఁ దత్సమాదులను గలియఁగలుపుకొన్నభాషను బోధించుటకు ప్రౌఢవ్యాకరణకారుఁడు ఆంధ్రభాష యని వాడెను. దీనినిబట్టి తెనుఁగు, ఆంధ్రము అనునవి భిన్నము లని యనిపించును. వ్యాకరణమునందు మాత్రము ఇట్లు వేరుగా పరిగణించుట యిర్వురువ్యాకర్తలకును సమ్మతము'. (29) అని పేర్కొన్నది. బా.సా.పే. భ్రమించుట కవకాశము గల దనుట కీవ్యాఖ్యలు లక్ష్యము లైనవి.

తెలుఁగు లేదా తెనుఁ గనుదాని కాచ్ఛిక మని మాత్రమే యర్థ మైనచో సూరి 'సంస్కృతసమేతరము లయినతెలుఁగుశబ్దములయందు' (సంజ్ఞా. 16) అని యేల చెప్పెను? సంస్కృతసమేతరమే కదా తెలుఁ గనగా. సంస్కృతసమేతరము లనుట వ్యర్థ మనవలయునా? కాఁగా సంస్కృతసమ మనఁ దెలుఁగే యనియుఁ బరుష సరళములకు ముందే బిందు వుండుట యన్నది తెలుఁగుపదములలో సంస్కృత సమములు గానివానియందే యనియు స్పష్టము.

ఋఋూ మొద లగు 19 వర్ణములును సంస్కృతసమంబులం గూడి తెలుఁ గున వ్యవహరింపఁబడు ననఁగా దెనుఁగునందలిసంస్కృతసమములలోఁ గల వని గదా యర్థము. సంస్కృతసమములు చేరినపిదప భాషకుఁ దెలుఁ గను వ్యవహార ముండకపోవు టెట్లు? అ ట్లయిన సూరి యచ్చటనే యేల వివరింపలేదు.

ప్రౌఢవ్యాకర్త మతమున సైత మివి భిన్నము లని నిర్ణయింప వలనుపడదు 'తెనుఁగునం గొన్ని తత్సమదేశ్యశబ్దంబులకంటె' నని శబ్ద. 22. సూత్రమున నున్నది.

www.mohanpublications.com
తత్సమశబ్దము సంస్కృతసమ మని బాలిగాఁడు అనుప్రథమలక్ష్యము స్పష్టము చేయుచున్నది. తెనుఁగు కానిచోఁ దెనుఁగునం దత్సమశబ్ద మనుట యెట్లు? గుదురును. ఆంధ్రమున అని ప్రయోగింపవలదా. దీనివలనఁ దత్సమశబ్దమును దేశ్యశబ్దములును దెనుఁగు లనుట స్పష్టము. అనఁగా సంస్కృతసమములకును దెనుఁగువ్యవహారము గల దన్నమాట. సంస్కృత సమములం గూడి తెనుఁగున వ్యవహరింపఁబడు ననునది యిట్టిదే.

అచ్చతెనుఁగులనే యుద్దేశించునపుడు బాలవ్యాకర్త యాచ్ఛికశబ్దము లనియుఁ బ్రౌఢవ్యాకర్త దేశ్యశబ్దము లనియు వ్యవహరించుట తఱుచుగాఁ గానవచ్చును.

అయినఁ 'దెనుఁగులమీఁదిసాంస్కృతికపరుషములకు..' (నాచ్ఛికా దప్రాసే సాంస్కృతికానామ్. సూత్ర) 'అనుదంత మగుతెనుఁగుడుమంతమునకు..' ఇత్యాది స్థలములలోఁ దెనుఁ గన నేమి? అట నాచ్ఛికమే యని సూరి తలఁచె ననుట కవకాశము లేకపోలేదు. (బా.సూ) అట్టియెడల 'న వికృతిశబ్దా త్పరత స్సాంస్కృతికానా' మ్మనుసూత్రమున వికృతిశబ్దమున కచ్చతెనుఁ గని సమేతరంబు లయినతెనుఁగుశబ్దములయందు నహోబలుఁ డర్థము సాధించినపద్ధతి అనుసరించుట యుక్తము. సంస్కృతసమేతరంబు లయినతెనుఁగుశబ్దములయందు మొద లగుచోట్ల వైయర్థ్యము నాపాదించుటకంటె నిట్టిమార్గ ముచితము గదా.

ఇట సర్వస్వవ్యాఖ్య తత్సమాదులను గలియఁగలుపుకొన్నభాష యాంధ్ర మనుట (29)యు సంగతము గాదు. తత్సమములోనిప్రాకృతసమ మాచ్ఛికమునందే చేరుచున్నది. కావునఁ దత్సమ మనుటకంటె సంస్కృతసమ మనుట యుక్తము. అది య ట్లుండగా నాదిశబ్ద మేల? ఆచ్ఛికభాషలో సంస్కృతసమము మొద లగునవి కలియవలె నన్న నాంధ్రభాష యగుట కిం కేమి చేర్పవలెను? ఆదిశబ్దము వ్యర్థము. అన్యదేశ్యములను గూర్చి సర్వస్వవ్యాఖ్య యిటఁ బ్రస్తావింపలేదు.

కాఁగాఁ దెనుఁగు, ఆంధ్రము అనునవి భిన్నము లని తలఁచుటయుఁ బైఁగా నది యిర్వురు వ్యాకర్తలమత మనుటయును సమంజసములు గావు.

నిజమున కిట సూరి చెప్పనిప్రయోజన మొకటి సిద్ధించునవకాశము గలదు. సూరిలక్షణము ననుసరించి యచ్చతెనుఁగునందలి 36 వర్ణములకంటె భిన్నములు సంస్కృతసమములయందే యుండవలయును. కాని తెలుఁగుననే యట్టివర్ణములు అనుకరణశబ్దంబులందుఁ గలవు. ఘల్లు మన్న (మను. 4.76) వలువ పింజలు

www.mohanpublications.com
ఫెళ ఫెళ యనంగ (పారి. 1. 19.) మొనసి ఫెడిలు ఫెడి ల్లనుమ్రోఁత (కువ. 5. 81.) ఘురఘుర మనుశబ్దము (భాగ. 4. 823) భోరు మని మ్రోసె (అని. 4. 24) ఖణిల్ఖణి ల్లనన్ (హంస. 2. 14.) అనుచో ధ్వన్యనుకరణశబ్దములందు వర్గయుక్కులు గాన నవుచున్నవి. ఇట్టివానిని ముందుగా సంస్కృతమునఁ గల్పించి యాపిదపఁ దెలుఁ గులోనికిఁ దెచ్చుకొనుటకంటెఁ దెలుఁగుననే యనుకరణశబ్దములం దిట్టివర్ణముల యునికిని గుర్తించుట యుక్తము గదా. (బా. ఉ.) ఇట్లె యన్యదేశ్యములను గ్రహింపవచ్చును. ప్రౌఢవ్యాకర్త సూరివలె నియమింపక యాంధ్రమునందలి వర్ణము లని సామాన్యముగాఁ జెప్పుటచే ననుకరణాన్యదేశ్యములం దీవర్ణస్థితి యంగీకరించుట కవకాశము గలదు. కానీ సూత్రకర్త యన్యదేశ్యమునే గాక యిట్టిధ్వన్యనుకరణశబ్దములను సైతము మొత్తము వ్యాకరణమున నెచ్చటను బ్రస్తావింపలేదు.

కు. పం. వ్యాఖ్య అచ్చతెనుఁగువర్ణములు ముప్పదియాఱింటితో సంస్కృత సమాన్యదేశ్యాదులం గూడి వ్యవహరింపఁబడు ఋకారాదివర్ణములు పందొమ్మిది యుం జేరగా (7) అన్నది. అన్యదేశ్యాదు లనుచో ఆదిశబ్దముచే నెది గ్రహింపఁ బడునో చెప్పలేదు. అనుకరణశబ్దములు గ్రహించుట కవకాశము గల దని మన మూహింపఁదగును.

వానిం బ్రస్తావించి వివరించుట, సూత్రసాధ్య మయి సముచితముగా నుండెడిది. తెలుఁగులోనివర్ణములం గూర్చి వివాదస్థలములలోఁ బ్రౌఢవ్యాకర్త సంగ్రహముగా వివరణము చేసెను. (ఌ) కారాదివర్ణములపరిగణమువిషయమై యహోబలాదులు చర్చించిరి. ఆచర్చలసారమునే సూరి వర్ణమాలానిర్దేశముతో సిద్ధాంతము చేసెను. దానినే యిటఁ బ్రౌఢవ్యాకర్త వివరించుచున్నాఁడు.

### (ఌ)కారము

**(ఌ)కారగ్రహణము సంస్కృతప్రాకృతభాషావ్యాకరణజ్ఞుల సమ్మతము. అయ్యది మంత్రశాస్త్రప్రసిద్ధము.**

ఆంధ్రవర్ణమాలలో (ఌ)కారము గ్రహింపఁబడుటను గూర్చి యీవివరణము చేయఁబడినది. (ఇట సుగమ. అక్షరమాల యనుట విచార్యము.) అచ్చతెనుఁ గున నీవర్ణము లేదు గాబట్టి సంస్కృతసమములద్వారముననే తెలుఁగులోనికి రావలె. ప్రాకృతములో లేదు. ఉన్నను నట్టియనాంధ్రవర్ణములు ప్రాకృతసమముల

www.mohanpublications.com
నుండి చేర వని బాల.సం. 4.సూత్రముచే గ్రహింపవచ్చును. సంస్కృతసమములం దుండు ననఁగా సంస్కృతమునం దుండవలె. కాఁగా సంస్కృతమునందు (లూ)కార మున్నదా లేదా యనుదానికి వివరణ మిది. 'వ్యాకరణజ్ఞులసమ్మతము' అనుటకంటె వ్యాకరణజ్ఞులకు సమ్మత మని చెప్పినసూత్రకర్తవివరణవాక్యము మిక్కిలి సుబోధ మైయుండెడిది.

కాఁగా సంస్కృతవైయాకరణులు సంస్కృతమునందు దీర్ఘ మగు(లూ) కారము గల దని యంగీకరించి రని యర్థము. ఈయంశము నహోబలుఁడు స్పష్టము చేయుటను ఘం. స్పష్టము చేసె. (293) వరరుచిహేమచంద్రాచార్యులను బ్రస్తావించుటలో సుబో. (5) కూడ నహోబలునివివరణమును దృష్టియం దుంచుకొనుట స్పష్టము. కాని ప్రాకృతమున (లూ)కారము కల దనియు, హేమచంద్రుఁడు సుప్రసిద్ధవ్యాకర్త యనియుఁ, బేర్కొనుటచే హేమచంద్రుఁడు ప్రాకృతములో (లూ)కారము నంగీకరించె నని సుబో. తలంచిన ట్లున్నది. కానీ యిట నహోబలుఁడు చూపినహేమచంద్రోక్తిలో **'ఋ(లు)వర్ణౌ హ్రస్వదీర్ఘా వై జాద్యా వనునాసికౌ, శషౌ చ దశ తే న్యూనాః ప్రాకృతోక్తిషు సర్వతః'** అని దీర్ఘ మైన (లూ)కారమును బ్రాకృతమున లే దనియే చెప్పఁబడినది. (అప్ప. 2. 56)

పైవివరణముచే సంస్కృతప్రాకృతవ్యాకరణజ్ఞుల కసమ్మత మనుపాఠకల్పనము సరి కా దని ఘం. తిరస్కరించుట (293) యుచితమే.

అయ్యది మంత్రశాస్త్ర ప్రసిద్ధ మని చెప్పుటకుఁ బ్రయోజనమును తెలుఁ గులో మాతృకాపూజలో నుపయోగ మన్నది ఘం. (2-294 పుటలు) అయినఁ గావచ్చును. కాని మాతృకాపూజకాకే (లూ)కారము నంగీకరించె ననుట సముచితముగాఁ గానరాకున్నది. సూరి (లూ)కార మని యుదాహరించియుండుట యిట గమనార్హము.

**శకటరేఫము**

తరువాతిది శకటరేఫము. ద్వివిధము లైనయవలలను (నొకటి)వర్ణమాలలోఁ బరిగణింపలేదు గావున శకటరేఫమును బరిగణింపరా దనుట అప్పకవ్యహో బలాదులమతమును సంస్కరించున దై సముచిత మైయున్నది.

ఇట సర్వస్వవ్యాఖ్య 'యలవ అనువానిని సంస్కృతప్రాకృతవ్యాకర్తలు రెండు

www.mohanpublications.com
విధములుగా లఘువులు, నలఘువు లని పరిగణింతురు. అయినను అలఘువులను వర్ణాంతరములుగా నంగీకరింపలేదు. అట్లే తెలుఁగునందలిరకారము రెండు విధముల నుండును. వానికి కానట్లే దీనికిని అలఘురూపమున భిన్నవర్ణము అంగీకార్యము కా' (29) దన్నది.

ఇది యసంగతము. సంస్కృతమున లఘువులే వర్ణసమామ్నాయమునఁ (మాహేశ్వరసూత్రములందు?) బరిగణింపఁబడె ననరాదు. 'వ్యో ర్లఘుప్రయత్నతరః అని వయలకు లఘుప్రయత్నము చెప్పఁబడినది. లఘుప్రయత్నముతోడిదానికి లఘు వనువ్యవహారము మనము చేసినను నట్లు కానిదానికి నలఘు వనువ్యవహారము సంస్కృతమున లేదు. యవలకు లఘుప్రయత్నము విశేషముగా విధింపఁబడియుండుటంజేసి యట వర్ణమాలలో లఘువులే పరిగణింపఁబడిన వనునభిప్రాయము సరి కాదు గదా. (ఇట్లె చెప్పవలసి వచ్చిన నలఘువులే పరిణింపఁబడె ననవలసియుండును.)

అట్లే తెలుఁగునను వర్ణమాలలో లఘువయలలే పరిగణింపఁబడి యలఘువులు పరిగణింపఁబడనట్లే యలఘురేఫము వర్ణమాలలోఁ జేర్పలేదనుటయు సముచితము గాదు. వర్ణమాలలో నిర్దేశించినయవలు లఘువు లనుట యెట్లు? వర్ణమాలలోనివి యడాగమయకారమును, పాదేశవకారమును నగునా? ఇట్లు చూడఁగా వర్ణమాలలోఁ బరిగణింపఁబడినయవలలు తెలుఁగునను నలఘువులే యనవలెను. ఆక్రమమునఁ జూపినచో లఘులకారమును దొలఁగించి ళకారమును (పాళులు), సాధురేఫమను దొలఁగించి శకటరేఫమును నిలుపవలసియుండును.

కావున నీసర్వస్వవ్యాఖ్య వివరణము సమంజసము గాదు. అందుకే సూత్రకర్త వివాదమునకుఁ దావు లేకుండఁ బ్రయత్నభేదంబుచే ద్వివిధంబు లని మాత్రమే పేర్కొనెఁ గాని యలఘువులే వర్ణమాలయం దున్న వని గాని, లఘువులే యున్న వని గాని చెప్పలేదు.

యవలకు, లరలకును లఘ్వలఘువిషయమున వర్ణపరిగణనములో సామ్యము గానరాకున్నది (చూ.బా.సూ.)

www.mohanpublications.com

**క్షకారము**

ఇది వ్యాకరణములందును నిఘంటువులందును షాంతములలోఁ బరిగణనము గలిమింజేసి కకారషకారములసంయుక్తాక్షరము గావున వర్ణాంతరముగాఁ బరిగణనము లే దని సూత్రకర్త వివరించెను.

ఱ–క్ష–ళ అనువర్ణములవిషయమున వర్ణనిర్దేశముచేతనే సూరి తన సిద్ధాంతమును సూచింపఁగాఁ బ్రౌఢవ్యాకర్త స్పష్టపఱచెను.

అనంతుఁడు క్షకారమును గ్రహించి ళకారమును విడచెను. తెలుఁగువ్యాకరణ కర్త (లూ)కారమును గ్రహింపక క్ష – ఱలను గ్రహించెను. (తె. వ్యా. అక్షర–1) పైఁగా కకారషకారములఁ గూడి క్షకార మైనది గనుక ఇది వర్ణాంతరముగా నెంచఁదగ దని కొందరియభిప్రాయము. (ఇతఁడు వర్ణాంతరముగా నెంచుటచే కా దనునభిప్రాయము సరి కా దని తలఁచె ననవలె. (లు)వర్ణదీర్ఘ మనఁగా (లూ)కారము మంత్రశాస్త్రమునందుఁ బ్రసిద్ధము. ఆ(లూ)కారమును జేర్చుకొన్న పక్షమున వర్ణము లేఁబదియేడు అవుచున్న (2.సూ) వనెను. ప్రశ్నో. ఇట్లే పరిగణించి 57 వర్ణము లన్నది (10 పుట) ఇట్లు సమీపకాలికలక్షణగ్రంథము లందును బైవర్ణములపరిగణనమున నభిప్రాయభేదములు గానవచ్చుచున్నవి. సూరిసిద్ధాంతమును సూచించినను దానిని విస్పష్టముగాఁ జెప్పి నిర్ణయించు నుద్దేశముతోఁ బ్రౌఢవ్యాకర్త యీవివరణమున కిటఁ బ్రసక్తి కల్గించెను. దీని కయ్యును నేఁబదియైదు వర్ణము లని చెప్పుట యవసరమనఁదగియున్నది.

## కారేఫప్రత్యయములు

**2. నిర్దేశవిధానోచ్చారణంబులం దఱచుగ అవర్ణాదులు కారప్రత్యయాంత ములును రవర్ణమిఫప్రత్యయాంతము నగు.**

దేని నుద్దేశించి విధింపఁబడునో యది నిర్దేశము. ఉకారమునకు. దాని కేది విధింపఁబడునో యది విధానము. అకారము. వర్ణోచ్చారణమునందును నిట్టి ‘అ’ మొద లగువర్ణములకుఁ గారప్రత్యయమును, రవర్ణమున కిఫప్రత్యయము నగును. రేఫము.

సర్వ. ‘సూరియే నిర్దేశవిధానోచ్చారణములలోఁ గారప్రత్యయము చేయలేదు

www.mohanpublications.com
గాన నీవిధి ప్రాయికమే కాని నిత్యము కా' (31) దని పేర్కొన్నది. ఇది యుచితమే. ఏ లన సూత్రకర్తయే యిది నిత్యవిధి యనలేదు. 'తఱచుగ' ననుదానికిఁ బ్రాయిక మనియే యర్థము. కానీ కేవలవర్ణోచ్చారణమునం దీవిధి నిత్యము గా దని సూత్రకర్త వివరించుటవలన నిర్దేశవిధానములందు నిత్య మనునర్థము సిద్ధించుచున్నది. ఆవివరణము నేని సూత్రకర్త చెప్పకుండవలసినది.

సర్వ. చూపిన 'చజలు' 'కచటతపలు' అనునవి రెండు నిర్దేశములు. గజడదబ లనుచో ద్రుతకార్యములసందర్భమున విధాన మగును. వర్ణోచ్చారణమునకు నుదాహృతి చూపెను. 'నిర్దేశవిధానోచ్చారణములం' దనుట యుక్త మగును.

సూత్రమున 'తఱచుగ అవర్ణాదులు' అని ద్రుతము నకారముతోఁ గలుపక విడిగాఁ జూపుట గానవచ్చుచున్నది. తఱచుగ నవర్ణాదు లన్నను నిబ్బంది లేదు. నకారాదు లన నకారమును గ్రహింతు రేమో యని యనుమానించుటకు వీలు లేకుండఁ జెప్పఁదలఁచినచో 'అవర్ణాదు' లనుదానితో సూత్రమును బ్రారంభించిన నిట్లు మధ్యలో ద్రుతలోపము చేయవలసినయవసర ముండెడిది గాదు.

సూరి 'అకారము, రేఫము' అనురీతి ప్రయోగించినను కారేఫప్రత్యయములు విధింపలేదు. కావున నాలోప మి ట్లితఁడు దీర్చె నని (6) సుబో., కు. పం. (8) ననుసరించి పేర్కొన్నది. కానీ టుక్కు, నుక్కు మొద లైనచోట్ల కిత్వము మొద లైనవి యుపయోగించినను లక్షణము చెప్పమి నవి యాద్యవ్యాకరణోక్తము లగుట కారణము గావచ్చు నని (7) సుబో. యూహించినది. సూరి కీయుద్దేశ మిట సైతము గల దని గుర్తింపవచ్చును గదా. తత్త్వ. యిది గుర్తించి 'వర్ణా త్కారః, ర స్యేఫః' అనుసూత్రములచేఁ గారేఫప్రత్యయములు సంస్కృతవ్యాకరణోక్తములే యవుటవలనఁ దెలుఁగున విధింప నక్కఱ లే దని, యీసూత్ర మనావశ్యక మని (4) స్పష్టము చేసినది. ఇతరవ్యాఖ్య లీయంశము నంగీకరించినవి. (సర్వ. 21) (ఘం. 3)

తెలుఁగున నీయది విధింప నక్కఱ లే దనుట కింకను గొన్ని యాధారములు గలవు.

కార, ఇఫ అనుప్రత్యయములు తెలుఁగున విధింపఁబడుచోఁ దెలుఁగు ప్రత్యయములే కావలెను. సంస్కృతప్రత్యయములను దెలుఁగున విధించుట యెట్లు?

www.mohanpublications.com
ఇఫ అనుచో ఫవర్ణ మెట్లు? ఇది తెనుగునందలి 36 వర్ణములలో లేదు. కావున నీయది తెలుఁగుప్రత్యయ మనరాదు. సంస్కృతప్రత్యయమే యైన 'రా దిఫః' అనుదానిచే సంస్కృతముననే యిఫ ప్రత్యయముతో రేఫ అనురూపము సిద్ధించుచుండఁగాఁ దెలుఁగునఁ జెప్పు టేల? తత్త్వ. ప్రభృతులు 'ర స్యేఫః అని చూపినవి. 'రా దిఫః' అని వార్తికము గాననగుచున్నది. శ.ర.లో నీవ్యాకర్తయే రేఫము – సం.వి.అ.పుం.రవర్ణము. అని చూపెను. ఇట్లు రేఫ అనునది సంస్కృతశబ్ద మైయుండఁగా రవర్ణముపైఁ దెలుఁగున ఇఫప్రత్యయ మైన దనుట సమంజసము కాదు. రేఫ అనుసంస్కృతప్రాతిపదికనుండి రేఫము అనునది తత్సమముగా సిద్ధించుచున్నది. 'రామ' మున్నగుసంస్కృతప్రాతిపదికలయందలిప్రక్రియ యిటఁ దెలుఁగువ్యాకరణములం దెట్లు నిరూపింపఁబడ నక్కఱ లేక నిరూపింపఁబడుట లేదో, యట్లే రేఫ అనుదానిని తెలుఁగువ్యాకరణము సాధింప నక్కఱ లేదు. దీనిసాహచర్యమున అకారము అనుచో కారప్రత్యయము సయితము సంస్కృతమే యనియు 'అకార' అనుసంస్కృతప్రాతిపదికమే తెలుఁగున 'అకారము' అనురీతిఁ దత్సమ మైన దనియు గుర్తింపఁదగును. కావున కారేఫల నిట జెప్పనక్కఱ లేదు.

రవర్ణముపై నీసూత్రముచే ఇఫప్రత్యయము చేయుదము గాక. అనాంధ్ర వర్ణ మున్నను దెలుఁగుప్రత్యయమే యని సర్దుకొందము. ర+ఇఫ అని యుండఁగా నపదాదిస్వరపరకసంధి జరిగి, 'రిఫ' అని కదా రూపము కావలసినది. రేఫ అని యె ట్లయినది. ర + ఇఫ – రేఫ యని యైన దనఁగా 'ఆ ద్గుణ' యని గుణ వర్ణ మేకాదేశ మైన దనవలెను. ఇటఁ దెలుఁగునఁ బ్రత్యయము విధింపఁబడు చుండగాఁ దెలుఁగుసంధికార్యము జరుగక సంస్కృతసంధికార్యమునకుఁ బ్రసక్తి గలుగుట యెట్లు? ఏఫ ప్రత్యయ మని చెప్పలేదు గదా.

తెలుఁగున లఘ్వలఘుభేదమువలన శకటరేఫ మగు ఱవర్ణ మిం కొకటి కలదు. కావున 'రవర్ణ మిఫప్రత్యయాంతము నగు' అనులక్షణముచే ఱవర్ణముపై నిఫ ప్రత్యయము రావలెను. ఱ+ఇఫ – ఱిఫ అనియో, లేక ఱేఫ? అనియో కావలెను. కానీ యట్టివి లేవు. వానికి సూత్రమున నిషేధమును లేదు.

రేఫము ఱకారము అని యుదాహరించుటలో రవర్ణముపైవలె ఱవర్ణముపై నిఫప్రత్యయము రా దని సూచించుటయు సూత్రకర్తయుద్దేశ మైయుండును.

www.mohanpublications.com

రేఫ అనుచోటి సంస్కృతసంధికార్యము ననుసరించియు నీరూపము సంస్కృతమునందు సిద్ధించునదే యగుట స్పష్టము. ఇట్టిది సంస్కృతసిద్ధ మగుటచేతనే అవర్ణముపై నిఫప్రత్యయముతో ఱేఫ అనురీతిరూపము లే దని గుర్తింపఁదగును. సంస్కృతమున ఱవర్ణము లేదు గదా.

కానీ ఱకారము అనుచో శకటరేఫపైఁ గారప్రత్యయము మాత్రము గన్పించుచున్నది. ప్రయత్నభేదముచే నేర్పడినందువలన వర్ణమాలలోఁ బరిగణింప మింజేసి ఱవర్ణముపై నిఫప్రత్యయము రా దని సమర్థించుచో నదియే కారణముచేఁ గారప్రత్యయము సైతము రా వీలు లేదు గావున ఱకార మని సూత్రకర్త యుదాహరించుటయు విరుద్ధము గాఁగలదు.

సంస్కృతమున లేదు గావున ఱవర్ణముపై నిఫప్రత్యయము రా దని యూహించి నప్పటికి నదే కారణముచేఁ గారప్రత్యయమును దీనిపై సంస్కృతమున సిద్ధింపదు. అట్టియెడ ఱకారాదులు సంస్కృతముననే సిద్ధించినవి గావునఁ జెప్ప నక్కఱ లే దనుచో ఱకారము సిద్ధింపదు గదా యని యనుమానము గల్గుట సహజము. సంస్కృతమున లేని ఎ–ఒ మున్నగు వానిపైని గూడఁ గారప్రత్యయము తెలుఁ గునఁ గలదు. ఎకారము. (ఎకారము అనుమొద లగువానిని సూత్రకర్త యుదాహరింపను లేదు.)

కావున వీనికొఱకైనను దెలుఁగునఁ గారప్రత్యయవిధానము తప్ప దనవలెనా? అయిన నవసర మగు వీనికిఁ జెప్పక యన్నింటికిఁ జెప్ప నేల? ఇబ్బంది లేనపు డట్లు చెప్పినను దొసఁగు గాదు. కాని యిఫప్రత్యయ విధానమువలన నిది యెల్ల సముచితము గాకుండఁబోయినది గదా.

తెలుగునఁ బ్రత్యేకముగా విధింపకున్నను ఎకారము మున్నగునవి సిద్ధింప వని తలంప నక్కఱ లేదు. అంద్వాదులు, ఏమ్యాదులు అన్నంతక్రియ అనురీతిగనే ఎ ఒ మున్నగు, సంస్కృతమున లేక, తెలుఁగున నున్నవర్ణములను సంస్కృతము లోని కనుకరించి సంస్కృతములుగాఁ జేసికొని కారప్రత్యయమును సాధించుకొనుట కవకాశము గలదు. కాఁగా సంస్కృతానుకరణమునఁ దెనుఁగువర్ణములకును 'కార' వచ్చుట సుసంభవమే యవుచున్నది.

అయిన ఱవర్ణమున కిఫ రావలదా యని యనుమానము. వర్ణము లన్నింటికి

www.mohanpublications.com
సాధారణముగాఁ జెప్పిన 'కార' వచ్చును గాని, 'రా దిఫః' అని వర్ణమునకు విశేషముగాఁ జెప్పినయిఫప్రత్యయము అవర్ణమునకు రా దని గ్రహింపఁదగును.

సర్వ. 'శకటరేఫమును అకారము అని యనుటచేత సాధురేఫమును రకార మనియు ననవచ్చు' (31) ననుట సరి కాదు. రేఫము, అకారము అని సూత్రకర్త చూపుటచేతనే రవర్ణమునకే యిఫ యగును. కాని అలఘు వగుఅవర్ణము కిఫ రా దని సూత్రకృదభిప్రాయముగా గుర్తింపఁదగును. కావున అకారము మున్నగు వానిపైవలెఁ గారప్రత్యయమే యగు నని స్పష్టము చేసె ననఁదగును.

అకారము అని కార చూపెను గాన రవర్ణము పెని గూడఁ గార యగు నన్నచో నద్దానినే తిరుగవేసి రేఫ మనుచో నిఫప్రత్యయము చూపెను గావున అవర్ణముపైని గూడ నిఫప్రత్యయము చేసి ఱేఫ అనవచ్చు నన్న నె ట్లుండును?

రవర్ణముపైఁ గార వచ్చునా, రాదా యన్నది యైన వివాద మగు నేమో కాని అవర్ణముపై నిఫప్రత్యము లే దనుట నిర్వివాదము.

అం.వ్యా.వి. రేఫ మనియే యనవలెను గాని రకార మనరా దని శాబ్దిక సిద్ధాంతముగాఁ బేర్కొన్నది. (344) అనఁగా సాధురేఫముపై (6) కార లే దని భావము.

'రా దిఫ ఇతి – వాచ్య ఇతి శేషః. వా సరూపవిధినా కారప్రత్యయో ऽపి. బా.మ. (635) వాసరూపవిధినా కారో ऽపి రేఫస్య. తేన 'రకారాదీని నామాని శృణ్వన్ మమ పార్వతి' ఇత్యాది ప్రయోగః సాధు రేవ. కాఁగా రకార మనుట నిర్దుష్టము.

కు.పం. 'కారప్రత్యయము వర్ణముల కన్నింటికి విహితము. రవర్ణమునకు మాత్రము కార ప్రత్యయమును, ఇఫ ప్రత్యయమును రెండును విహితము' (9) లన్నది. 'రవర్ణ మిఫప్రత్యయాంతము నగు' ననుచోటినుశబ్దముచే కార గూడ నగు నని యీవ్యాఖ్య తలంచిన దేమో. అది సరి గాదు. అవర్ణాదులు కారప్రత్యయాంతము లగుట రవర్ణ మిఫప్రత్యయాంత మగుట యనురెండంశములు విధింపబడుటచే రెండుచోట్ల నుశబ్దము ప్రయుక్త మయినది. ఒకవేళ సూత్రకర్త కాయభిప్రాయ మున్న రేఫ మని యిచ్చి యూరకొనఁడు. రేఫము, రకారము అనియే చూపియుండును. కావున నీసూత్రము రవర్ణమునకుఁ గార చెప్పుచున్న

www.mohanpublications.com

దనుట నిరాధారము. ఈప్రౌఢ. ననుసరించి రకార మనుట తప్పు. అవర్ణాదులు కారప్రత్యయాంతము లనువిధానముచేఁ బ్రాప్తించు కార 'రవర్ణ మిఫ...' అనుదానిచే బాధింపబడి ఇఫయే వచ్చును. సంస్కృతమునందు నిట్లే. కానీ 'వాసరూపో ఽస్త్రియా' మ్మనుదానిచే నట రాకు కారప్రత్యయము సాధింపఁబడినది. తెలుఁగునం దట్టియవకాశము లేదు. (దీనినిబట్టియు వీనిం దత్సమము లనుట యుక్తము.)

ఇట ఘం. 'అలఘురేఫమునకు కారప్రత్యయమే యగు ననియు ఇఫ ప్రత్యయము కా దనియుఁ జెప్పవలసినయావశ్యకతను బురస్కరించుకొని వ్యాకర్త యిట్లు సూత్రించె నని గ్రహింపనగు' (4) (269) ననుటయు సరి గాదు.

శకటరేఫముపై నిఫప్రత్యయము రా దని యీసూత్రము చెప్పుచున్న దనుట కాధార మేమియో తెలియకున్నది. పైఁగా రవర్ణ మిఫప్రత్యయాంత మనుటవలన శకటరేఫముపై నిఫయే రావలసియున్నది. రవర్ణ మనుటచేత సాధురేఫమునే గాని శకటరేఫమును గ్రహింపరా దని నియమింపవచ్చునా?

ఏఱులు – ఏర్లు (బాల. ఆచ్చి. 12) ఏళులు (అచ్చి. 13) తూఱుపు – తూర్పు (ప్రకీ. 16) సూత్రములలో స్వరలోపాదులు శకటరేఫమునఁ గూడ రాలేదా? అటఁ గూడ నిర్దేశింపఁబడినది రవర్ణమే కదా! అదే విధముగా నిచ్చటను రవర్ణశబ్దముచే శకటరేఫమును గ్రహించుట కవకాశము లే దనరాదు.

అసలు అవర్ణమునకు కారయే యగు ననియు నిఫ రా దనియు నెప్పుడు చెప్పవలె? ప్రాప్తించునపుడు. పైలక్షణము ననుసరించి శకటరేఫముపై ఇఫ వచ్చుచున్నదా? రా దని చెప్పుటకు? అనఁగా 'కారేఫప్రత్యయములు సంస్కృతముననే విధింపఁబడినవి గావునఁ జెప్ప నక్కఱ లేదు గాని అవర్ణముపై నిఫ రా దనుటకై చెప్పవలె నన్న దీవ్యాఖ్య. (3) అనఁగా సంస్కృతలక్షణములచేతనే అకారముపైఁ గూడ గారేఫప్రత్యయములు ప్రాప్తించుచుండఁగా ఇఫ నీసూత్రముచేఁ బ్రౌఢవ్యాకర్త నిషేధించె ననవలయును. అనఁగా రా దిఫః (ర స్యేఫః?) అనుదానిచే నిట శకటరేఫముపైఁ గూడ ఇఫప్రత్యయము ప్రాప్తించుచున్నదా? అ ట్లయిన సంస్కృతవ్యాకరణమందే (రస్య) రాత్ అనుదానిచే శకటరేఫము గ్రహింపఁబడి ఇఫ వచ్చుచుండఁగా 'రవర్ణ మిఫ ప్రత్యయాంతము నగు' ననునాంధ్రలక్షణమున రవర్ణము శకటరేఫము గ్రహింపఁబడక పోవు టేమి? అట్లు గ్రహింపఁబడగా నిటఁ గూడ ఇఫప్రత్యయము విధింపఁబడినట్లే యైనది.

www.mohanpublications.com
కా దని చెప్పిన దెక్కడ? రా దిఫః అనుదానిచే శకటరేఫ గ్రహింపఁబడ దందురా? ఇఫప్రత్యయమునకుఁ బ్రాప్తియే లేదు. కావున కా దని చెప్పవలసినయవసరమును లేదు. ఇంక సంస్కృతమున అవర్ణము లేమి 'రా దిఫః' అనువిశేషశాస్త్రము సంస్కృతములోని కనుకరింపఁబడినశకటరేఫమునకు వర్తింప దని చెప్పుట కవకాశము గల దేమో. సంస్కృతమున లేనిహ్రస్వ మగు'ఎఒ'లపైఁ గారప్రత్యయ మగుట గుర్తించితిమి. ఏ మైన రవర్ణ మిఫ ప్రత్యయాంతము నగు ననుప్రస్తుతాంధ్ర లక్షణమునందు రవర్ణముచే శకటరేఫము గ్రహింపఁబడకతప్పదు.

కాఁగా శకటరేఫకు ఇఫప్రత్యయ మంతకు ముందు ప్రాప్తించుట లేదు గావున నిషేధింప నక్కఱ లేదు. ప్రాప్తించుచున్న దన్న నీసూత్రముచేతను బ్రాప్తించును. ప్రాప్తింప దన్నను నిట నీసూత్రముచేఁ బ్రాప్తించును. ఇఫప్రత్యయము శకటరేఫమునకు నిట నిషేధింపఁబడిన దనుట కెట్లును వీలు లేదు.

ఇంక నెట్లో ప్రాప్తించుచుండఁగా రా దని చెప్పుటయే యవసర మని తలంచినప్పటికి అవర్ణమున కిఫప్రత్యయము లే దని యింకను కార ప్రత్యయ మగు నని సూత్రించుట యుక్తము. అంతే కాని అవర్ణాదులు కారప్రత్యయాంతము లిత్యాదిగా సూత్రింప నేల? ఘం. దృష్టియే సూత్రకర్త కున్నచో సూత్ర మి ట్లుండెడిది గా దని చెప్పవచ్చును. కావున ఘం. సమర్థనము సరి కాదు.

ఇట తత్త్వ. 'ఆలోచింపఁగా నిర్దేశమునందు అని యొక్కమాటతో విధించినఁ జాలును. అట్లు విధించినచో వర్ణమును నిర్దేశించుప్రతిస్థలమునను నీకార్యము వచ్చును. సంస్కృతమున నట్లే 'వర్ణా త్కారః' ఇత్యాదులచే విధింపఁబడెను' (4) అన్నది. ఘం. ఇట్లే (4) భావించినది.

వర్ణా త్కారః (2227) ఇక్శ్తిపౌ ధాతునిర్దేశే (2226) అనుదానినుండి నిర్దేశే యనున దనువృత్త మగును గావున) నిర్దేశే ఇ త్యేవ. అకారః కకారః. రా దిఫః (2228) రేఫ. అ ఇ ఉ ఇత్యాదివర్ణానాం నిర్దేశే కర్తవ్యే వర్ణానుకరణాత్ అ ఇ ఉ ఇత్యాదిప్రాతిపదికాత్ స్వార్థే కారః ప్రత్యయః స్యా దిత్యర్థః అని .బా.మ.వ్యాఖ్య.

సంస్కృతమున నిర్దేశమునందే చెప్పఁబడఁగా విధానోచ్చారణములను సూత్రకర్త విశేషముగాఁ జెప్పుచున్నాఁడు గావున నీవిధాన మవసర మని భావింప నక్కఱ లేదు. స్థామ్నో ऽకారః – లోమ్నో ऽపత్యేషు బహు ష్వకారః – అశ్వత్థామః. ఉడులోమాః. అనుచో అకారప్రత్యయము సంస్కృతమున విధింపఁబడినది.

www.mohanpublications.com
విధానస్థలమునం దిట అవర్ణముపైఁ గారప్రత్యయము వచ్చినదే కదా. ఇంక నీవార్తికమునొద్ద అకారః అవర్ణ ఇ త్యర్థః అని వివరణము. ఇట్లే రేఫః అనుచో నున్నది కేవలవర్ణోచ్చారణమే కదా. కాఁగా నీతఁడు చెప్పినమూఁడర్థములందును గారేఫలు సంస్కృతముననే సిద్ధించుచున్నవి. అట నిర్దేశమునందు విధింపఁబడినట్లే యిటఁ గూడ నిర్దేశమునం దని చెప్పఁదగును. సూత్ర మిట్లు చెప్పు టనవసర మని తత్త్వ. ఘం.లు చెప్పుట యుక్తమే. 'నిర్దేశః ఆజ్ఞాయాం కథనే ఉపదేశేషు. నిర్దిశ్యతే అభిధీయతే అనేన ఇతి కరణే ఘఞ్' అనువాచస్పత్యాది నిఘంటువులనుబట్టి నిర్దేశశబ్దము కథన మనునర్థమున వర్ణములను గూర్చి చెప్పుసందర్భము లెల్ల గ్రహింపఁజేయుటచే విధానోచ్చారణములందు నీప్రత్యయము లగును.

అంతే కాక సంస్కృతమున 'ఇహ కారప్రత్యయస్య ధాతో రవిహితత్వే ఽపి అధికారబలాత్ కృత్సంజ్ఞా. అతః ప్రాతిపదికత్వాత్ సుబుత్పత్తిః.' అని యిట్లు కారప్రత్యయమును (ఇఘయు) గృత్తుగాఁ జెప్పుటవలనఁ దదంతములు ప్రాతిపదిక లవుటచే సుబ్విభక్తుల నందు. కాఁగాఁ దెలుఁగున అకారము, రేఫము ఇత్యాదు లగును. ప్రస్తుతము సంజ్ఞాపరిచ్ఛేదమునందుఁ జెప్పఁబడిన యీసూత్రముచే విహితము లగుప్రత్యయము లెట్టివి? అకార ఇత్యాదులపై ముపర్ణక మె ట్లయినది? ఈయేర్పాటునకుఁ దెలుఁగున నాధారము లేదు గదా! రేఫ అనుచో గుణమునకు వలెనె వీనిప్రాతిపదికత్వమునకును సంస్కృతము నాశ్రయింపవలసినదే. అట్టియెడఁ దెనుఁగున నీవిధానమువలనఁ బ్రయోజన మేమియు లేదు.

## హ్రస్వమునకు దీర్ఘము

**3. ఒకచో హ్రస్వంబు దీర్ఘం బగు.**

ఒకచో ననుదానికి 'నిర్దేశవిధానంబులన్' అని సూత్రకర్తయే యర్థము చెప్పెను. నిర్దేశవిధానంబులం గారేఫప్రత్యయములు రానియెడల హ్రస్వమునకు దీర్ఘము వచ్చు నని యర్థము.

వెనుక సూత్రమునఁ గేవలవర్ణోచ్చారణమునం దీవిధి నిత్యము గా దని చెప్పఁబడినది. దానివలన నిర్దేశవిధానములందుఁ గారేఫప్రత్యయములు నిత్యముగా వచ్చు నని యర్థ మగుచున్నది. కాని యిట కారేఫలు రానియెడల దీర్ఘం బగు

www.mohanpublications.com
ననుచున్నాడు. కావున నిర్దేశవిధానములందును గారేఫలు రాకపోవుటకుఁ దఱచు శబ్దమునే యాశ్రయింపవలెను. అట్టియెడలఁ బైని వర్ణోచ్చారణమునం దీవిధి నిత్యము గా దనకుండఁ గొన్నియెడల గారేఫలు రాకుండుట గల దని చెప్పిన నొప్పెడిది. ఇంక నీసూత్రమునఁ గేవలవర్ణోచ్చారణమునందు దీర్ఘము ప్రాప్తింపమి నటఁ గారేఫలు మాత్రమే రావలసియుండుటనుబట్టి యట్లు వివరించె నేమో. దానివలన నటఁ గారేఫలు వచ్చుట రాకుండుటలు మాత్రమే సిద్ధించును. తత్త్వ. 'ఈదీర్ఘవిధాన ముచ్చారణార్థము గృహీత మగుస్వరమున కైనను రావచ్చును. కనుకనే 'కాకు గావచ్చును' అని యుదాహరించెను. ఇచ్చట కగలమీఁది స్వరము లుచ్చారణార్థములే కదా. (6) అని వివరించుట యుచితమే. (సుగమ. 4)

వర్ణా త్కారః విధింపఁబడినకారప్రత్యయము సైతము కకారము ఇత్యాదిగా నుచ్చారణార్థము వచ్చినయకారముపైనే యగుచున్నది. 'కకార ఇతి కవర్ణ ఇత్యర్థః ప్రకృతా వకార ఉచ్చారణార్థః. న పునరంతరే ణాచః వ్యంజన స్యోచ్చారణం భవతి. (బా.మ.635) కాఁగా నుచ్చారణార్థము వ్యంజనములపై స్వరము (అకారము) చేర్పఁబడుచున్నది. కావున నిట నాయకారమునకు దీర్ఘ మగు ననుట యుచితమే. కేవలవర్ణోచ్చారణమునందు దీర్ఘము లే దనుసూత్రకర్త యభిప్రాయమున కిది విరుద్ధము గా దని గ్రహింపవచ్చును.

యాకు సకారం బగు (బాల.క్రి.54) డాకు ణకారం బగు (ప్రకీ.13) దాకు జకారము (ప్రకీ.14) ము న్నగురీతిగా సూరియు నిర్దేశమునందు దీర్ఘము చేయుటను సర్వ. నిరూపించుట యుచితము. 'ఐకారం బీతుల్యం' బనుచో విధానమందును దీర్ఘము గల దని కొండొకచో వినిపించినది. అది సరి కాదు. దీర్ఘేకారతుల్యవిధాన మిటఁ బ్రయోజనవంత మని తత్తద్వ్యాఖ్యలలోఁ గాననగును.

ఇదే బాల.కు సమ్మతము గా దనునభిప్రాయమును తత్వ. రెండవ ముద్రణమున తొలఁగించుకొన్నది. కాని సుగమ. ఈవిధానము సూరిసమ్మతము గా దనుట (4) సరి గా దని సర్వస్వవివరణము స్పష్టము చేయుచున్నది.

కానీ యిట నిర్దేశవిధానములందుఁ గారేఫప్రత్యయములు రానియెడల దీర్ఘం బగు ననుటచే కారేఫప్రత్యయములో లేక దీర్ఘమో నియతముగా నుండవలసినదే. కాని అ ఇ అనురీతిగా వర్ణములను జూపుట దోష మని నిర్ణయించిన ట్లయినది. చజలు, ఋఋూ, మొద లగుచోట్ల నిట్టికారప్రత్యయము గాని దీర్ఘము గాని

www.mohanpublications.com

లేమి నిట్లు నియమించుట సరి గా దని సర్వ (31) పేర్కొన్నది. కానీ సంస్కృతమునందే కారేఫప్రత్యయములు నియతములు గావు. 'బహులగ్రహణాత్ క్వచి న్న – అస్యచ్యౌ– ఇత్యాదౌ తు కారప్రత్యయాభావో బాహుళకా దేవ' ఇ ట్లిది బాహుళక మవుటచేతనే వర్ణసమామ్నాయపారాయణాదులలోఁ గారేఫ ప్రత్యయములు రాకుండుట విరుద్ధము గాదు. (వ్యా.సం.స. 53) అని వఝులవారు స్పష్టము చేసిరి. కావునఁ దెలుఁగునందలియిట్టిస్థితి సంస్కృతానుగుణమె యైయున్నది.

వర్ణమాలలోను ఋఋూ అనురీతి సూత్రస్థలములందును గేవలవర్ణోచ్చారణమే యగును. కేవలవర్ణోచ్చారణమునందు దీర్ఘ మెట్లును లేదు. కారేఫప్రత్యయములు ననిత్యములే. కావున నట్టియెడల అ ఆ ఇత్యాదిప్రయోగము నిర్బాధ మని సూత్రకర్త తలంపు. ఇతడును వర్ణమాలను జూపెను గదా. చజలు, అఆఉఊఒఓఔలు అనునవి సమాసములు.

కానీ నిర్దేశవిధానసందర్భములందు మాత్రము కారేఫప్రత్యయములో, దీర్ఘమో దాదాపు నియతముగానే కన్పించుచున్నవి. డాకు ణకారం బగు. మొ. 'కకు గ యగు' అనురీతిస్థలములు గానరావు. ఇట్లు పరిశీలింప నీవిధాన ముచితమే అని నిశ్చయింపఁదగును.

తత్త్వ మొ.వ్యాఖ్యలు తలఁచినట్లు దీర్ఘ మగుట తెలుఁగులోనివిశేషము గావున నీవిధాన ముచితమే.

కానీ 'ఒక్కచో' అనుదళమునకు నిర్దేశవిధానంబులం దనురీతి యర్థ మెట్లు సంభవము? సూత్రకర్త వివరించిననే కాని యది స్పష్టము కాదు. దీనికంటె సూత్రమునందే 'నిర్దేశవిధానంబులన్' అని చెప్పుట యుక్తము కదా. కేవల వర్ణోచ్చారణమునందు వారింపఁబడుటకు నిర్దేశవిధానములం దనఁదగును.

ఇట సూత్రకర్త మూఁడు లక్ష్యముల నిచ్చెను. ఈమూఁ డుదాహరణము లిచ్చుటలో సూత్రకర్తకుఁ బ్రత్యేకాభిప్రాయము గల దని కు.పం. తలఁచినది.

'కారేఫప్రత్యయములు నిత్యములు గామి కారప్రత్యయముం దొరంగి నిర్దేశ విధానంబులం దీర్ఘత నందు ననుటకు అచ్చులకు నుదాహరణము– ఆకు ఊ వచ్చును. హల్లులకు – కాకు గా వచ్చును. వర్ణము లన్నిటితోపాటు తన కగు కారప్రత్యయమును తనకుఁ బ్రత్యేకముగఁ జెప్పఁబడినయిఫప్రత్యయమును రెంటిం

www.mohanpublications.com
దొరంగి రవర్ణమును నిర్దేశవిధానంబులం దీర్ఘత నందు ననుటకు నుదాహరణము లాకు రా వచ్చును. (9)

ఇట హల్లునకు దీర్ఘ మనగా హల్లుపై నుచ్చారణార్థము చేరినయచ్చునకు దీర్ఘ మని గ్రహింపవలెను. హ్రస్వాదిభేదము హల్లులకు లేదు గదా. రవర్ణమును హల్లే కావున హల్లుల కొకటి రవర్ణమున కొకటి చూప నేల? కాకు గా వచ్చు ననునది తొలఁగించి లాకు రా వచ్చు నని మాత్రమే యుదాహరించినను, రవర్ణముపై గారేఫలు (2 సూత్రముచే నగు నని యీవ్యాఖ్యతలఁపు.) రానపుడు దీర్ఘ మయిన దనుటకును, హల్లునకుఁ గార రానపుడు దీర్ఘ మైన దనుటకును, (లాకు) లక్ష్యము సిద్ధించునే కదా. ఈమూఁడులక్ష్యము లిచ్చుటనుబట్టి రవర్ణమునకు రెండు ప్రత్యయము లగు నని నిర్ణయించుట కు.పం.అభిప్రాయముగాఁ దోఁ చుచున్నది. అది సరి గాదు.

మూఁడుదాహృతు లిచ్చుటలలో రవర్ణమునకుఁ గారప్రత్యయము లే దని చెప్పిన ట్లూహించుటకే యవకాశము గలదు.

విధానమునఁ గార రానపుడు దీర్ఘము వచ్చె ననుటకు కాకు గా వచ్చు నన్నది లక్ష్యము. ఇటఁ గారయే కాని యిఫ లేదు కదా. కావున విధానమునకు నిఫ రాక దీర్ఘ మైనందుల కిం కొకయుదాహరణము, లాకు రా వచ్చును. రవర్ణము పైనే కారేఫలు రెండును వచ్చు నన్న వానిరెంటిని బాధించి దీర్ఘ మగు ననుటకు లాకు రా వచ్చు ననునొక్కలక్ష్యము చాలును. రవర్ణముపైఁ గారప్రత్యయము లేదు గనుకనే అలక్ష్యమునుబట్టి ఇఫయే రానట్లు కాఁగా, కార రాకుండుటకు కాకు గా వచ్చు నననిం కొకలక్ష్యమును జూపవలసివచ్చిన దని తలఁపవలెను.

కానీ విధానస్థలమునఁ గారేఫలు రెండు రాకుండుటకు వేర్వేఱుగా లక్ష్యము లిచ్చుచో నిర్దేశవిషయమున నీ నక్కఱ లేదు. కాకు లాకు రెండుచోట్లఁ గారయే గదా రానిది. రాకు గా వచ్చును, లాకు రా వచ్చు నని చూపిన నట్టియుద్దేశము సూత్రకర్తకుఁ గల దని యెంచవచ్చును. అ ట్లీయమి సూత్రకర్త మూఁడులక్ష్యములను జూపుటలో ప్రత్యేకదృష్టి యేమియు లే దని చెప్పుటయే యుక్తము.

మొత్తము మీఁద నీదీర్ఘవిధాన మవసరమే యనఁదగియున్నది.

www.mohanpublications.com

# దీర్ఘము

**4. దీర్ఘంబు దీర్ఘంబ.**

**నిర్దేశవిధానవిషయము లైనవర్ణములు దీర్ఘము లయ్యె నేని అవి యట్లే యుండు నని యర్థము. ఐకి ఔ వచ్చును.**

పూర్వసూత్రము హ్రస్వమునకు దీర్ఘము చెప్పుటచే దీర్ఘమున కెట్టివికారమును బ్రాప్త మగుట లేదు గావున దీర్ఘంబు దీర్ఘంబ యని చెప్పుట యనావశ్యక మని తత్త్వ. తలంచినది. (6) ఇది యుచిత మగు నేమో పరిశీలింతము.

రెండవసూత్రము కారేఫప్రత్యయములు తఱ చన్నది. తఱ చనుటచేతఁ గేవలవర్ణోచ్చారణమం దాకార్య మనిత్య మనుటచే నిర్దేశవిధానములందు నిత్య మనియే చెప్పవలసియున్నది. అట్టియెడ హ్రస్వమునకు దీర్ఘము మూఁడవసూత్రము చెప్పినది. ఒకవేళ నట్టివర్ణము సహజముగా దీర్ఘ మైన నేమి కావలెను? 3 సూత్రముచే దీర్ఘమునకు దీర్ఘము రాదు. (రా నక్కఱ లేదు) కావున దీనికిఁ గారప్రత్యయము నిత్యముగా రావలసియున్నది. ఐకారమునకు ఔకారము వచ్చు ననవలయునే కాని ఐకి ఔ వచ్చు నన వీలు లేదు. అనఁగా దీర్ఘమునకుఁ గారప్రత్యయము నిత్యముగా రావలసియుండగా రాకపోవుటను సాధించుటకై యీసూత్రము చెప్పఁబడిన దన్నచో నీవిధి సార్థకము గాఁగలదు.

ఇట వఝలవారు 'దీర్ఘంబు దీర్ఘంబ' అనుదానిలోనియవధారణముచే కారేఫలు రారా దనునర్థము సంభవించుచున్నది. దీర్ఘస్థలములలోఁ గారేఫములే రావలె ననునధర్వణాశయము ప్రౌఢవ్యాకర్త చూచికొన్నట్లే తోఁపదు. (వ్యా.సం.స.53) అని పేర్కొనిరి. ఇట ఇఫ ప్రత్యయమును బేర్కొనుట యవసరము గా దని తోఁచుచున్నది. ఇఫ రవర్ణముపై మాత్ర మవును. అది దీర్ఘముపై రావలయు నన్న 'రా' అనుదానిపై రావలె. 'రా' అనుచో నాకార ముచ్చారణార్థముగాఁ దలఁప రాదు గదా! రేఫమునాకారము గల 'రా' అనునక్షరముపై నిఫ వచ్చు నని తాత్పర్యము నెన్నవలసియుండును. అట్లే రి+ఇఫ – రీఫ, రు+ఇఫ – ర్విఫ అనురీతిని గూడ నుండునా యని యనుమానము గల్గుట సహజము. కాఁగా దీర్ఘప్రసంగము చేయునపు డిఫప్రత్యయమును బ్రస్తావింప నక్కఱ లేదు.

www.mohanpublications.com

వర్ణులవారు 'ఆకారమున కీకారము వచ్చును' మున్నగుచోట్ల దీర్ఘవిధాన మర్థసందేహజనక మగును గాన దీర్ఘాక్షరములకుఁ గారప్రత్యయప్రయోగమే సమ్మత మగు నని భావము. అట్టిసందేహము కల్గనపుడు ఐకి ఔ వచ్చును. అనురీతిని దీర్ఘమె నిల్చుట నిర్బాధము (53) అని పేర్కొనిరి. ఆకారమున కీకార మనుచో దీర్ఘవిధాన మేల? అర్థసందేహము లేని 'ఐకి ఔ' అనుచో దీర్ఘము విధింపఁబడిన దనఁదగునా? ప్రౌఢవ్యాకర్త హ్రస్వమునకు దీర్ఘ మగు ననెను.

దీర్ఘములపైఁ గారప్రత్యయము నిత్యముగా వచ్చు నన్నదే యధర్వణాశయ మైన నయ్యది సవరింపవలసియున్న దనకతప్పదు. 'ఐకారం బీతుల్యంబు' 'ఇచ్చునకు సర్వంబున కీ యగు' అనురీతిస్థలములలోఁ గారప్రత్యయము లేకయే దీర్ఘవర్ణములు ప్రయుక్తము లయియున్నవి. ఇవి విధానస్థలములు గావున 'దీర్ఘ స్యా ద్వర్ణనిర్దేశే ప్రత్యయే ఽన్యత్ర క్వచిత్' అనుదానిచేఁ గార రా దని చెప్పరాదు. యాకు సకారం బగు, ఉకారమున కకార మగు నిత్యాదిస్థలములలో విధానమునకును గారప్రత్యయము గలదు గదా.

ఇంక నింతకును 'దీర్ఘంబు దీర్ఘంబ' అనుచోటియవధారణార్థకమువలన నిట గారప్రత్యయ మసలే రా దని తాత్పర్య మందమా? 'ఇమ్మున కీకారంబు విభాష నగు' (క్రియ. 10) అనుచో నీసూత్రకర్తయే దీర్ఘములపైఁ గారప్రత్యయమును బ్రయోగించెను. (అకారంబున కామ్రేడితంబునకు - ఐకారంబు అనురీతిగా సూరియుఁ బ్రయోగించెను). కావున దీర్ఘముపైఁ గార యసలు లే దని ప్రౌఢవ్యాకర్త తలంచె ననరాదు. మఱి యెట్లు? అనఁగా నిర్దేశవిధానంబలం గారేఫప్రత్యయములు రానియెడల నిర్దేశవిధానవిషయము లైనవర్ణములు దీర్ఘము లయ్యె నేని (ఈ పక్షమున ఇఫగ్రహణ మక్కఱ లే దని గుర్తింపఁదగును) అవి యట్లే యుండు నని పూర్వసూత్రము ననుసరించి యర్థము చేయవలయును.

కాఁగా కారప్రత్యయము దీర్ఘముపైని గూడ వచ్చును. రానియెడల మాత్రము హ్రస్వము దీర్ఘ మైనట్లుగా దీర్ఘ మెట్టివికారమును బొందక యట్లే యుండును. ఇ ట్లర్థము చేయుటతోడనే ప్రస్తుతసూత్రము వ్యర్థ మైనది. ఏల యన కారప్రత్యయము రానపుడు గదా దీర్ఘ మట్లే యుండు నని చెప్పునది. అనఁగా రెండవసూత్రమందలి తఱచు శబ్దముచేఁ గారేఫలు రాకుండుటయుఁ (హ్రస్వదీర్ఘములపై) గల దన్నమాట. అట్లు రానపుడు హ్రస్వములు దీర్ఘము లగు ననుపూర్వసూత్రము

www.mohanpublications.com

ననుసరించి దీర్ఘముల కెట్టివికారమును బ్రాప్తించుట లేదు గావున నవి యట్లే యుండు నని చెప్ప నక్కఱ లేదు. అనఁగాఁ దత్త్వ. భావించినట్లు సూత్ర మనావశ్యకమె యైన దన్నమాట.

రెండవసూత్రమునొద్ద దీర్ఘముపైఁ గారప్రత్యయము నుదాహరింపకుండుటయు నిట నిర్దేశవిధానవిషయము లైనవర్ణములు దీర్ఘము లయ్యె నేని అవి యట్లే యుండు నని సామాన్యముగాఁ జెప్పుటయు, దీర్ఘంబ అనుచోటిఅవధారణార్థకము ననుసరించియు దీర్ఘముపై నసలు కారప్రత్యయమే రా దని చెప్పుదమా? సూత్రారంభము సముచితమే యగును గాని సూత్రము లక్ష్యవిరుద్ధ మగును. ఈ సూత్రకర్తయే ఈకారము అని ప్రయోగించుట గమనించితిమి. అట్లు కా దని కారప్రత్యయ మగు నని తలంతుమా? తఱచుశబ్దముచే రాకపోవుటయుఁ గల దనవలెఁ గాన రానపుడు దీర్ఘ మట్లే యుండు నని చెప్పుట వ్యర్థ మగును. రెండవసూత్రమందలి'తఱచు'శబ్దమును సూత్రకర్తయే సరిగా నుపయోగించు కొనలేదు. దాని నె ట్లుపయోగించినను నీసూత్ర మనావశ్యక మనుట తప్పదు.

ఇంకఁ దఱచుశబ్దముచే కేవలవర్ణోచ్చారణ మందె కాక నిర్దేశ విధానము లందును గారేఫలు నిత్య మనవలయును. కారేఫలు రానపుడు హ్రస్వమునకు మాత్రము దీర్ఘము వచ్చు ననుట యుచితమే. కాఁగా ఐకి ఔ వచ్చును. అనురీతిని రెండవసూత్రమందలి తఱచు శబ్దముచేతనే సాధ్యములు గావున నీసూత్రము వ్యర్థ మగును. ఇంక నట్లు గాక కేవలవర్ణోచ్చారణమునందు నిత్య మనుటచే నిర్దేశవిధానములందుఁ గారేఫలు నిత్య మనియే యట సూత్రకర్త భావించియున్నాఁ డనుచో మూఁడవసూత్రమునొద్ద 'కారేఫప్రత్యయములు రానియెడల' అనుట సరి కాదు. కారేఫలో, దీర్ఘమో నియత మని భావించియున్నాఁడు గనుక ఒక్కచో ననఁగా నిర్దేశవిధానంబులం గారేఫప్రత్యయములు రాక హ్రస్వమునకు దీర్ఘము వచ్చు ననుట యొప్పును.

ఇంక దీర్ఘమున కిటఁ బ్రత్యేకవిధానము లేమిఁ గారప్రత్యయము నిత్యముగనే రావలెను. 'దీర్ఘంబు దీర్ఘంబ' అన్నాఁడు గనుక రాకపోవుట గల దని యర్థము చేయ వీలు లేదు. దీర్ఘముపైఁ గారప్రత్యయము నిర్దేశవిధానములందు నిత్యముగా రావలసియుండఁగా 'దీర్ఘంబు దీర్ఘంబ' అనుటచేతఁ గారప్రత్యయ మసలు రా దని వఝులవారు పేర్కొన్నయర్థము లక్ష్యవిరుద్ధముగా సిద్ధించును. దీర్ఘంబుపయి

www.mohanpublications.com
యొక్కచోఁ గార చూపట్ట దనవలె. (ఇఫకుఁ బ్రసక్తి లేదు గావున) రెండవ సూత్రమునందలి తఱచు శబ్దమే యాయర్థమును సాధింపఁజాలు చుండఁగా మఱల నిట్లు సూత్రించుట వ్యర్థము. కాఁగాఁ బ్రస్తుతసూత్ర మనావశ్యక మను తత్త్వ. యభిప్రాయ ముచితమే.

కాని ఘం. హ్రస్వములు 3.చే దీర్ఘముపయి దీర్ఘములు దీర్ఘములుగానే యున్నపుడు నిర్దేశవిధానములకు విషయము లైనవర్ణములు హ్రస్వములా దీర్ఘములా యన్నసందేహము కలుగవచ్చును. సందర్భమునుబట్టి యీ విషయమును నిర్ణయించుకొనవలసినదే. కాని దీర్ఘములు నిర్దేశవిధానములలో హ్రస్వము లగు నని మాత్రము భ్రమపడ రా దనుట కీసూత్రము రచింపఁ బడెను. కావున నీసూత్రము స్పష్టప్రతిపత్తి కుద్దిష్ట మనఁదగును. (5) అన్నది. ఇది సరి గాదు.

దీర్ఘమునకు హ్రస్వ మగు నను భ్రాంతి కలుగుట కాధార మేమి? హ్రస్వమునకు దీర్ఘము వచ్చు ననఁగా దీర్ఘమునకు హ్రస్వము వచ్చు నని భ్రమించుట కవకాశ ముండునా? హ్రస్వములు దీర్ఘము లై దీర్ఘము లట్లే యుండఁగా నేది హ్రస్వమో నేది దీర్ఘమో తెలియ దనుకొందము. అట్టి తెలియనుపాయ మే దని చెప్పవలెను గాని యసలు సందేహము గలుగుచోటు విడచి సందేహమునకుఁ గారణ మైన దీర్ఘ మట్లే యుండుటను విధింప నేల? దీర్ఘము హ్రస్వ మగు నేమో యనుభ్రాంతికే యీశబ్దశాస్త్రమున నవకాశము లేమి నీవిధాన మందుకుఁ జేయఁబడిన దనుట సరి గాదు.

కావున నీలక్షణము సమర్థించుటకు నెట్టియవకాశమును లేదు. అనావశ్యక మనుట యుక్తము.

## రాజు

### 5. ఒకానొకచో జకారం బుభయంబు నగు.

సూత్రమునర్థమును సూత్రకర్తయే 'శ్లేషయందు జకార మొక్కటియె యొక యర్థమున దంత్యమును, వే ఱొకయర్థమునఁ దాలవ్యమును నయ్యెడు' నని వివరించెను.

పాండురాజ యశ మెన్న వైతి. అనుచో పాండురాజ అనుచోట భారతార్థమున

www.mohanpublications.com
దంత్యమును, పాండుర+అజయశ అని రామాయణార్థమునఁ దాలవ్యము నయ్యె నని యభిప్రాయము.

కు. పం.లో నీసూత్ర 'ముభయం బగు' అనురీతి న చ్ఛుయినది. సముచ్చయార్థక నుశబ్ద ముండవలయును.

పాండురాజు అనుచో జకారము దంత్య మనుటను కు.పం. ఆమోదించినది. (10) రాజుశబ్దము దంత్యయుక్త మనుసూరియభిప్రాయము ననుసరించి భారతార్థమున రాజశబ్దములో జకారము దంత్యమే యని యభిప్రాయపడిన దీవ్యాఖ్య. సుబో. (10)

పాండురాజు అనుచోటితాలవ్యతను సాధించుటకు గు.ప్ర.చేసినసమన్వయము నెల్లరు విమర్శించిరి. రాజు అనురీతిగా నుత్వముతో నున్నపుడే దంత్య మగు ననియుఁ 'బాండురాజ' అనునీస్థలమున నిది తాలవ్యమే యనియు వ్యాఖ్యలు స్పష్టము చేసినవి. (సర్వ.39. తత్త్వ.9, ఘం.బాల.9) ఇట తత్త్వ. 'చంద్రా! రాజవా' అనుచో దంత్యత గల దనుట సరి గాదు. 'రాజవు' దంత్య మైనపుడు 'రాజ' దంత్యము గాకుండు టేలో తత్త్వ. వివరింపలేదు. ఘం. ఇది తాలవ్యమే యని స్పష్టము చేసినది.

ఈసూత్ర మప్పకవిలక్షణమును దృష్టియం దుంచుకొని ప్రారంభించినట్లు తోఁచుచున్నది. అప్పకవి

**దంత్యతాలవ్యచజలకు ధరణి వ్రాయు**
**తతిని శుద్ధాంధ్రలిపిని భేదంబు కలిమి**
**ద్వ్యర్థకృతులను దలకట్టు లనుచు నొకట**
**నిదియు నొకదాన నదియును నిడఁగ రాదు.** (అప్ప.ద్వి.135 ) అని చెప్పెను.

తలకట్టు లున్నపుడు తెలుఁగున దంత్యములును సంస్కృతమునఁ దాలవ్యములు నగును. తెలుఁగులో దంత్యతాలవ్యచజలకు లిపిలో భేదము గలదు గావున ద్వ్యర్థికావ్యములందును నట్టిదంత్యతాలవ్యములను గలుపరా దనెను. 'దంత్యచజౌ గురురలౌ చ బిందుయుతౌ' అని తాలవ్యములకు భిన్నముగా దంత్యములపై బిందు వుండును. ఇట్లు లిపిలో భేద ముండుటచే వీనిని గలుపరా దని చెప్పి 'ఆకట పాండురాజ యశ మెన్నవైతి' అను నీపద్యమునే యుదాహరించి 'పాండురాజు' అనుచో కేవలాంధ్రులు దంత్యాక్షరముగా నుచ్చరింతు రది లాక్షణికమతము కాదు.

www.mohanpublications.com
అద్యప్రకృతియందు దంత్యచజలు లేవు గనుక రెండర్థములయందును దాలవ్యమే యగుటచే దంత్యతాలవ్యములను గలుపుట యట లే (అప్ప. 2.137) దనెను. ఇది తాలవ్య మని యప్పకవి యభిప్రాయపడఁగా సూరి రాజుశబ్దమును దంత్య యుక్త మనెను. ప్రౌఢవ్యాకర్త యుభయ మను చున్నాఁ డనఁగా రాజు తాలవ్య మన్నయప్పకవిమతము నంగీకరింపక దంత్య మన్న సూరిమతమునె ప్రమాణీకరించె నన్నమాట. ఇట్లు దంత్యముగా భావించుట చేత నప్పకవి యింతకు ముందు దంత్యతాలవ్యములు శ్లేషయందుఁ గలుపరా దని చెప్పినలక్ష్యస్థలమునందే దంత్యతాలవ్యములు కలుపఁబడిన ట్లయినది. కావున దంత్యతాలవ్యములు శ్లేషయందుఁ గలుపరా దనునప్పకవియభిప్రాయము సరి గా దని నిరూపించుటకే యిట నీలక్షణము చెప్పఁబడియుండును. ప్రౌఢవ్యాకర్త యప్పకవి యుదాహరించినదానినే చూపుటయు, జకార మని (చకారమును విడిచి) యొకటే చెప్పుటయు నియ్యది యప్పకవియభిప్రాయమునకు సవరణమే యని తెలుపుచున్నది.

అప్పకవి లేఖనమునందలిభేదమునుబట్టి కలుపరా దనెను. నాఁ డె ట్లున్నదో కాని నేఁడు దంత్యతాలవ్యతలలిపిభేదము పాటించుట (దంత్యచిహ్న ముంచుట) తఱుచుగాఁ గానరాదు. లిపిభేద మ ట్లుంచి యుచ్చారణమునందే భేదము గలదు గదా. శబ్దశాస్త్రమునకుఁ బ్రధాన మైనప్రమాణము ధ్వని యనఁగా నుచ్చారణమే. అట్టిభేదము గలయవి గలుపఁబడుటనుబట్టి యుభయ మని చెప్పియుండును.

సఖండనిర్బిందుమేళనము మున్నగునవి వి.వి. పేర్కొన్నది. దంత్యతాలవ్యములు గలుపుట పూర్వవ్యాకరణములం దనుక్త మవుటచేఁ జెప్పుట యుక్తమే యగును.

కానీ శ్లేషయం దొకయర్థమున దంత్యమును, నిం కొకయర్థమునఁ దాలవ్యము నవుటను జెప్పుటకు ననఁగా దంత్యతాలవ్యములను శ్లేషయందుఁ గలుప నగు ననుటకు 'ఉభయంబు నగు' నని చెప్పుట యుక్తమా?

పూర్వలక్షణగ్రంథములందు చజలు దంత్యము లనియుఁ దాలవ్యము లనియు రెండువిధములుగాఁ జెప్పఁబడెను. ఇట నుభయ మనుటచే దంత్యతాలవ్యోభయ మగు నని యర్థము. అనఁగా దంత్యోచ్చారణమును, దాలవ్యోచ్చారణమును రెండును నొకేపర్యాయ ముండవలెను. అ ట్లుండుట యసంభవము. అట్లు చెప్పుట సూత్రకర్తయభిప్రాయమును గాకపోవచ్చును. జకార మొక్కటియ ఒకయర్థమున

www.mohanpublications.com
దంత్యమును వేఱొకయర్థమునఁ దాలవ్యమును నగు ననుటలో దంత్యమును దాలవ్యము నగుట వేర్వే ఱర్థములందే కావున నొకే సారి యుభయోచ్చారణము గల దని చెప్పుట సూత్రకర్తయభిప్రాయము కాదు.

సుగమ. బాలవ్యాకరణమును సవరించి 'శ్లేషయందు దంత్యతాలవ్యోచ్చారణము వేఱుగాఁ జేయుట (న?) యసాధ్యము గదా. అట్టిచో నీభేదము పాటింపరా దని యీవ్యాకర్త యుద్దేశించినట్లు తెలియును. జకారవిషయమున నీభేదము పాటింపరా దనునట్లు శ్లేషయందు చకారమునకును దంత్యతాలవ్యభేదము గమనింపకుండుటకై సూత్రీకరించుట లెస్స యగు (5) నన్నది. ఈవాక్యములు సరిగా నన్వయింపకున్నవి. మొత్తముమీఁద సారాంశము మాత్రము శ్లేషలో దంత్యతాలవ్యభేదము లే దని సూత్రకర్తయభిప్రాయముగాఁ జెప్పుట తోఁచుచున్నది. అది యసంగత మని సూత్రకర్తవివరణమే స్పష్టము చేయుచున్నది. పింగళి సూరన

ఒకకథ వినియెడితఱి వేఱొకకథపై దృష్టి యిడిన నొకయర్థము దోఁ
పకపోవుఁ గాన నేకార్థకావ్య మె ట్లట్ల వినఁగఁ దగు నొకటొకటిన్. (రాఘవ. 1 – 18 – పీఠిక) (వై.పా. 581) అని యేకకావ్యమువలెఁ జదువ మని చెప్పెను. అది యుక్తము. తదనుగుణముగా నిట నుచ్చారణమునందు సాంకర్యము గూడ నసంభవమే. ఉదాహరణమునకు 'ధర్మరాజితరక్షమాపాల' అనుచో ధర్మరాజు+ఇతర క్షమాపాల అనునర్థము ననుసరించి దంత్య మగుటయు, ధర్మరాజిత – అను నర్థమునఁ దాలవ్య మగుటయు బాలవ్యాకరణసిద్ధములే. ఏయర్థమున కాయర్థము ననుసరించి యుచ్చారణమునందు సాంకర్యమును లేదు. అనఁగా జకార మొకేసారి దంత్యమును దాలవ్యము నగుట లేదు. కావున సూత్రకర్త చేసినవివరణము సముచితముగానే యున్నది. కాని 'ఉభయంబు నగు' అనుసూత్రము మాత్ర ముచితముగా లే దనక తప్పదు. జకార మొకే సారి దంత్యము తాలవ్యము రెండు నగునపుడే యుభయ మనుట యొప్పును. అట్టివి భాషలో లేవు. కావున నుభయత్వవిధాన మనవసరము.

ఉభయ మనుటలో వివరణము ననుసరించి వ్యాకర్త దంత్యతాలవ్యములు రెండు నొకేచోటఁ గూడియుండుట మాత్రమే యుద్దేశించి, యేకకాలమున నుభయోచ్చారణము నుద్దేశింపలే దన్నచో నది తప్పు గాదు. కాని సూత్ర మట్టి యర్థమును జెప్పుట లేదు.

www.mohanpublications.com

ఇది యేదో విశేష మన్నట్లుగాఁ దత్త్వ. 'దంత్యతాలవ్యంబు లయినచజలకు సావర్ణ్యమును బాలవ్యాకర్త విధించెను. ఇయ్యది వ్యాకరణమునందు మాత్రమే యని భావించినచో నీసూత్ర మావశ్యకమే. అట్లు గాక యాసావర్ణ్యము వాఙ్మయము నం దంతటను అని భావించినచో -- తాలవ్యజకారము దంత్యజకారార్థమును దంత్యజకారము తాలవ్యజకారార్థము నిచ్చును (7) అని పేర్కొన్నది. సావర్ణ్యము వాఙ్మయమునం దంతట చెల్లుట యేమో? దానికిఁ బ్రయోజనముగాఁ జెప్పిన యర్థము ననుసరించి పూజారి (ఆచ్ఛికము. పూజ–అరి. అరి మత్వర్థకము) అను చోటిదంత్యజకారము పూజారి (సంస్కృతసమము. పూజ–అరి. అరి శత్రు వని యర్థము) యనురీతి తాలవ్యజకారార్థము నిచ్చిన నె ట్లుండును? వాఙ్మయమునం దంతట నిట్టిస్థితి యెన్నిచోట్లఁ గల్గునో. సూరి తాను జెప్పినసవర్ణతకుఁ బ్రయోజనమును దానే వివరించెను. దాని ననుసరించి తాలవ్యచజలచేఁ గ్రమముగ దంత్యచజలు గ్రహింపఁబడుటయే (శాస్త్రమునందు) కాని దంత్యచజలచే దాలవ్యచజలు గ్రహింపఁబడుస్థితి లేదు. అట్టియవసరమును లేదు.

తత్త్వ. చకారమునకుఁ గూడ నిట్టిస్థితి (8) నంగీకరింపవలె నన్నది. (సర్వ. 39)

చకారము నంగీకరించినను శ్లేషయందు (దంత్య)తాలవ్యములు గలిపి యుండుటనే కాని వ్యాకర్తవలె నుభయము లగు నని మాత్రము తలఁపరాదు. కావున శ్లేషయందు దంత్యతాలవ్యచజల'మేళన' ము గల దని మాత్రము చెప్పఁ దగును.

## రాజు వైకృతమా?

**6. రాజు వైకృతం బని కొంద ఱందురు.**

కొందఱమతములో రాజు తద్భవశబ్ద మని భావము. శ.ర.లో సంస్కృత సమముగానే చూపి 'దీనిఁ గొందఱు వైకృతపదముగా వాడియున్నారు. అది చింత్య' (664) మనెను. వై.దీ.లోఁ గూడ వైకృతశబ్దముగాఁ జూపలేదు. కావున నీయది వైకృత మనునభిప్రాయము సూత్రకర్తకుఁ గల దనుట యనుమానము.

అనుమాన మేల యన వైకృత మనునాకొందఱమతము తన కిష్టము గానిచో గా దని పేర్కొనియుండవలె. అట్లు పేర్కొనకపోఁగా 'అపుడు తత్సమమునందలి

www.mohanpublications.com
చజలు దంత్యములు గా వని యూహించునది' యని వివరించెను. అనఁగా నీయది వైకృత మనుపక్షము నంగీకరించుచోఁ దత్సమములలో దంత్యచజలు లే వనఁదగు నన్నమాట. అనఁగా నయ్యది వైకృత మనఁదగునా? లేదా? యను విషయమున నిశ్చయము కలుగ లే దని తాత్పర్యము. ఈయది వైకృత మనుటకుఁ బ్రమాణ మేమి? అనగా నీతఁడు చూపినది. 'రాజు చూడంగ జెప్పంగ రానికడిమి' అనుయయాతిచరిత్రప్రయోగము.

దీనింబట్టి యిది వైకృత మని యంగీకరించిన నిఁకఁ దత్సమములలో చజలు దంత్యములే లేకుండఁబోవునా? సూరి అర్చులు, వాజు లిత్యాదులలో దంత్యతను నిరూపించెను. అవియును దాలవ్యములే యగునా? రాజుశబ్దము దంత్యయుక్త మని భావించుటచేతనే కదా, ప్రౌఢవ్యాకర్త 'జకారం బుభయంబు నగు' అని సూత్రించి 'పాండురాజుయశ' మని యుదాహరించినది. తత్సమమునందు చజలు దంత్యములు లేనిచో 'పాండురాజ'శబ్దములోఁ గూడ దంత్యము లేదు. ఇంక ఉభయ మగు టేడ? ఆసూత్రమో యీసూత్రమో యేదో యొకటిమాత్రమే నిలుచును.

కావున రాజు వైకృత మనుట యీతనిసిద్ధాంతము కా దని చెప్పవచ్చును. ఇంకఁ గేచిత్పక్షముగా దానిం జూపుటచే నచ్చతెనుఁగుకావ్యంబునం బ్రయుక్త మగునట్టివానిని గూడ గ్రహింపఁదగు నని సూచించుటే లక్షణకర్తయుద్దేశ్య మనుట లెస్స. రాజు తత్సమమే యయ్యుఁ గొందఱు తద్భవ మనుట గల దనియు నయ్యదియు గ్రాహ్యమె యనియుఁ జెప్పఁదలఁచె నేమో సూత్రకర్త.

సర్వ. ప్రస్తుతసూత్రమును భ్రాంతిజన్య మనుట యుచితము గాదు. (41) అచ్చతెనుఁగుకావ్యములలో నుండుటనుబట్టి లక్షణము చేయుచుండఁగా నిట భ్రాంతి యేమి?

రమ. రాజు తత్సమమే యని నిరూపించుచుఁ జెప్పిన కొన్నియుక్తులను ఘం. విమర్శించినది. అందు మొదటియంశము ఇందలిదంత్యోచ్చారణానుభవము ప్రత్యక్ష మనుట (రమ. 271) దీనిం గూర్చి ఘం. నేఁటియపభ్రష్టోచ్చారణమునుబట్టి ప్రమాణీకరింప రా దని (ఘం. 286) పేర్కొనె. నేఁటియుచ్చారణానుభవము పూర్వకవిప్రయోగాదులకు విరుద్ధ మని యీవ్యాఖ్య నిర్ణయించినది. దంత్య తాలవ్యతలు కవిప్రయోగములందు దొరకునా? పూర్వకవులు దంత్యములకు దంత్యతాచిహ్నము నిలిపిరా? ఉచ్చారణమునుబట్టి నిర్ణయింపవలసినయీదానిని

www.mohanpublications.com
ప్రయోగములనుబట్టి నిర్ణయించు టెట్లు సంభవము. ఉచ్చారణమందలియపభ్రష్టత యనునీసిద్ధాంతమును వర్ఘులవారు ప్రతిపాదించిరి. ఇది యపభ్రష్ట మనునిర్ణయ మెట్లు? చింతామణి సూత్రింపకుండుటా? చింతామణి పదాదియకారమునె కాక యం దెత్వమును నంగీకరించినది. అది యసాధు వని యప్పకవ్యాదులనిర్ణయము. చింతామణిమతాన సాధు వైనది యప్పకవ్యాదులమతమున నపభ్రష్ట మయిన దను టెట్లు?

బాలవ్యాకరణము వ్యావహారికభాషావ్యాకరణము గా దనుట యథార్థమే. సూత్రాంధ్రము వ్యావహారికవ్యాకరణమా? విశేషములు సూత్రాంధ్రమునుండి తెలియు మని సూరి చెప్పియున్నాఁడే. జడ ఇత్యాదులు దంత్యములుగాఁ జూపిన సూరి వానియందలితాలవ్యతను సూత్రాంధ్రమునఁ బేర్కొనె ననఁగా నయ్యది విశేషాంశము గావచ్చును గదా. ఇది యపభ్రష్టోచ్చారణ మని నిర్ణయించువా రెవ రైనను దాలవ్యముగా నుచ్చరింతురా? ఎవఁడు అనురీతి నుచ్చరించుటయు లేదు. కాని యిద్దానిని బూర్వకవిప్రయోగానుగుణముగా గ్రహించునవకాశము గలదు. యవఁ డనురీతిగాఁ గవులు ప్రయోగింపలేదు కావున. మఱి యీదంత్యత?

ఇ ట్లయ్యు ఘం. అర్చులు, వాజులు ఇత్యాదులలోఁ దాలవ్యమే యని నిర్ణయింప కుండుట గమనింపఁదగును.

అప్పకవి దంత్యము గా దని నిర్ణయించినమాట వాస్తవమే. కాని దీనింబట్టి యింతకు ముందె (ఖగరాజు) పాండురాజు ఇత్యాదులలో దంత్యోచ్చారణము గల దనునంశము మాత్రము గ్రహింపఁదగియున్నది. వైకృతచంద్రికాకర్త యిందలి దంత్యతను బేర్కొనుటను తె.వ్యా.వి. స్పష్టము చేసినది. (1–78) అట్టియెడల ఖగరాజు ఇత్యాదులు దంత్యయుక్తము లనుట లాక్షణికాంగీకృతము కాని యంశమును గాదు.

ఖగరాజు వైకృతము కాదు. కావున నందలిదంత్యత యంగీకరించుచో రాజు వ్యస్తపదమున సైతము దంత్యత యంగీకరింపఁదగు నన్నరమణీయము నభిప్రాయములో తత్సమరాజుశబ్దము కల దని నిరూపించుట యుద్దేశ మని భావింప వలను గాదు. అట దంత్యత కలదు గావున తత్సమరాజుశబ్దములో దంత్యత నంగీకరింపఁదగు ననియే రమణీయాభిప్రాయము.

www.mohanpublications.com

ఇంకఁ బూర్వలాక్షణికులు చెప్పలేదు గావునఁ దద్భవము నంగీకరింపవలసిన అవసరము లే దను రమణీయాభిప్రాయమును గూడ ఘం. తిరస్కరించినది.

అం.భా.భూ. 'వలరాజు దేశ్యంపుతెలుఁగు లనెను. వలరాజు అనునది తత్సమము గా దన్నను దేశ్య మగునా? వైకృత మని నిర్ణయించుట కది యాధారము కాఁగలదా? అంతకు ముందే 22 పద్యమున అతడు తద్భవములను వేఱుగా నిరూపించియున్నాఁడు. నవలాశబ్దమువలె వలరాజు దేశ్య మని యతఁడు తలంచినచో వైకృత మగు టెట్లు? కఱకంఠుడు గరకంఠభవముగా వైకృతముగా వైకృతదీపిక (పుట.30)లోఁ దత్కర్త భావించెను. అందు కంఠము తద్భవము అనఁగలమా? అట్లే వలపు దేశ్యము కాగా వలరాజు సమాసమును దేశ్యముగా తత్కర్త భావించె నేమో. వలరాజు వైకృత మని (698) శ.ర. పేర్కొనఁగా మిశ్ర మని సూ.ని. (102) పేర్కొన్నది. ఏది యే మైనను నిట రాజు తద్భవ మనుటకుఁ దత్కర్త యది తద్భవముగాఁ జెప్పకుండుటచే బల మైనప్రమాణము గానేర దనుట స్పష్టము. వలపు+రాజు–వలరాజు అని మిశ్రసమాసములో రాసుతుఁ డిత్యాదు లందువలె వర్ణలోపము చెప్పుకొనుట మేలు.

అడిదము సూరకవి 'ఓలిఁ గొన్నిటి కాదేశ ముత్వ మవు' (కవిసం.3–4) నని లక్షణము చెప్పి, రాజు అనువైకృతరూపము నుదాహరించెను (288) అని యిం కొకప్రమాణము చూపినది ఘం.వ్యాఖ్య. ఇదియు సరి గాదు. 'ధర యథాపూర్వవర్ణ శబ్దప్రతతికి నోలిఁ గొన్నిటి కాదేశ ముత్వ మవును' అని చెప్పి యట నుదాహరించిన 'వృద్ధు మూర్ఖు దుష్టు ధూర్తు అనువానిం గూడ నీవ్యాఖ్య వైకృతము లనియే చెప్పునా? అస లింతకు నీవ్యాఖ్య పొరవడినది కాని కవిసం. కర్త రాజుశబ్దమును దీని కుదాహరింపలేదు. 'ఆ ఇ ఉ లేకారంబు లాదేశములు' (3–4) అని అందలిమూడవయంశ ముకార మాదేశ మవుటకు రాజన్ – రాజు, తేజము – తేజు ఇత్యాదిగాఁ జూపెను. (65) ఘం. చూపినలక్షణవాక్యము భిన్నస్థలమునది. ఇటఁ జూపిన వెల్లఁ దద్భవములే. కావున రాజు తద్భవ మని వ్యాఖ్యయభిప్రాయము గావచ్చును. కవిసం. రాజు అనుచోటవలెనె వయసు, తపసు, మనసు అనువానిని గూడ నుత్వము వచ్చినందు కుదాహరించెను. రాజు తద్భవ మనుట కిది ప్రమాణ మన్న నట్టియాప్రమాణముచేతనే వయసు, తపసు, ము న్నగునవియుఁ దద్భవము లనవలె. అ ట్లనఁగలమా? అని యెల్ల దత్సమములు గాఁగా రాజు అనున

www.mohanpublications.com
దొక్కటే తద్భవ మనుట కిది యెట్లు ప్రమాణము గాఁగలదు. కావున కవిసం.కర్త పొరవడె ననుట యొకటే మార్గము. లేక వృద్ధు ప్రభృతులను గూడఁ దద్భవము లనవలె.

పూర్వలాక్షణికులవాక్యము లిట్లు ప్రమాణీకరించుటకు వీలు లేకున్నవి. ఇంక నవసరమును గూర్చి 'వైకృతరాజుశబ్దము నంగీకరించినప్పుడే యచ్చతెనుఁగు కావ్యములయందలిప్రయోగములు సిద్ధించు' (288) నని ఘం. పేర్కొన్నది. యయాతి. తప్ప నితరముల నుండి యీవ్యాఖ్య ప్రయోగమును జూపకయే యచ్చ తెనుఁగుకావ్యము లనుట విశేషము. సూ.ని. ఇం కొకప్రయోగము చూపినది. నీలా. మొ.వానిలో నిది గానరాదు. (అట్టియెడ నిది కూచిమంచితిమ్మకవి సమ్మత మనుసుబోధినియభిప్రాయమునకు మూలము తెలియ రాలేదు) ఇది తద్భవమే యగుచో నచ్చతెనుఁగుకావ్యములందు (ఇతరములందు) ప్రయుక్తము గాకుండుటయు విశేషము.

రమ.వ్యాఖ్య తత్సమములందును దంత్యత గల దనియే యుచ్చారణాను గుణముగ గ్రహించెను. కావునఁ దత్సమతద్భవములనడుమ భేదము లేకుండుటను ప్రశ్నించినది. ఘం. తత్సమమునందు తాలవ్యమే యని యుచ్చారణము (ఇది యపభ్రష్ట మని వీరినిశ్చయము)నకు విరుద్ధముగా నంగీకరించుటచేఁ దత్సమ తద్భవములకు భేదము గన్పించినది. (288) కావున నారంభమునందే భేద ముండుటచే నిట ఘం.అభిప్రాయములో విశేషము లేదు.

యయాతి.లో 48 సార్లు రాజు ప్రయుక్త మవుటచే నది యనవధానతవలనఁ బ్రయుక్త మయినది గా దని ఘం. పేర్కొనుట సముచితముగా నున్నది. అనవధానత గాదు గాని యది పొరపా టనవచ్చు. మిగిలినయచ్చతెనుఁగు కావ్యములలోఁ బ్రయుక్తము గాకుండుటయే యిది పొరపా టనుట కాదరువు. (అప్ప.నుబట్టి రాజులోఁ దాలవ్యతయే యుండవలసియుండఁగా దంత్యతనుబట్టి యిది వైకృతముగాఁ దెలఁగన్న తలఁచె నేమో) తెలఁగన సింధురా జంపె నని యొకచోఁ బ్రయోగించె. సింధుయొక్కరాజు సింధురాజు అనురీతిగా నీయది మిశ్రసమాస మనుటకు నవకాశమును గలదు గాన నీయది సిద్ధసమాసమే యనియు రాజు తత్సమమే యనియుఁ జెప్ప వలనుపడకున్నది కాని యయాతి.లోనే చిత్తగింపు అనునది గానవచ్చు. చిత్తము సంస్కృతసమమును దద్భవము నయిన

www.mohanpublications.com
దనవలయునా? వర్ఘులవారు గుగాగమము తత్సమముల కంగీకరింపక 'చిత్తం గచ్ఛ తీతి చిత్తగః' అనురీతి నేర్పడిన చిత్తగ శబ్దముపై నించుక్కు చేరిన దందురు (బా.సూ.)

ఆంధ్రభాషార్ణవాది తెలుఁగునిఘంటువులలో నిది గల దనుట యొక
యాధారమే. కానీ యివి యాధునికములే యగుట గమనింపవలెను. (యయాతి. తరువాతివే) వేంకటేశాంధ్రకర్త రాజును జూపలేదు. (మానవ. 34) వలరాయుఁడు అని మాత్రమే చూపెను. వలరాజు చూపలేదు. (దేవ.10) ఆం.నా. కర్తయు రాజును జూపలేదు. (మానవ.1) అం.శే. కూడ. సంగ్రహింపలేదు (వలరాజు కల దని ఘం. చెప్పినది. వెదుకవలసియున్నది. కాఁగా రాజు తద్భవముగా గల దనుటకుఁ బ్రబల మైనప్రమాణము గానరా దనక తప్పదు.

అందుకే ప్రౌఢవ్యాకర్త సయితము 'కొంద ఱందు' రని పేర్కొనె. అచ్చతెనుఁగు కావ్యకర్త లెల్ల దీనిని వైకృతముగా భావించి ప్రయోగించినను నిఘంటువు లెల్ల నేకముఖముగా వైకృత మని తలఁచినను కొంద ఱందు రని చెప్పవలసినయవసర మేమి?

ప్రౌఢవ్యాకర్తయే 'తఱచుగా స్త్రీసమంబు లగుదేశ్యశబ్దములకుఁ గడపలఁ గొన్నింటి కేకవచనంబులకుఁ బూజ్యతయందు గారుశబ్దం బగు' (శబ్ద. 39) నను లక్షణమునకు 'రాజుగారు' అని యుదాహరించెను. ఇది వైకృత మని తనమతముగా నిశ్చయించె ననవచ్చునా? అట రాజుశబ్దము నుదాహరింపకున్న బాగుండెడిది. వైకృత మని నిశ్చయించుచో 'జకారం బుభయం బగు' ననుచో నుదాహరించుట దుష్టము కాక తప్పదు. తత్సమ మని చెప్పి వైకృతమును జూపు టెట్లు?

అగుఁ గాక. వైకృతరాజు సుప్రసిద్ధమే యైనను దత్సమరాజుశబ్దమునందును, సిద్ధసమాసములందును గలదంత్యతను వారించి యసహజముగా నుచ్చరింప నియమింప నేల? వ్యాకర్త లంగీకరించినంతవఱ కైనను స్వీకరింపఁదగునే కదా.

కాఁగా ప్రౌఢ. భావించినట్లు యయాతి.లోనిప్రయోగము సంగ్రహింపఁ బడుటకు గొందఱమతమున నీయది వైకృత మయ్యును గల దందము. కానీ యింతమాత్రమునఁ దత్సమరాజుశబ్దముజకారమును దాలవ్యముగనే యుచ్చరింప వలె ననుట సరి కాదు. అప్పకవికి ముందునుండియు నీదంత్యత వ్యవహారమం దుండి, లాక్షణికులు గొందఱచే నంగీకృత మయియున్నది గదా.

www.mohanpublications.com

# ద్రుతము

**7. నకారం బసాధరణంబు ద్రుతంబు.**

'ద్రుతాఖ్యో నః' అని చింతామణియు 'నకారంబు ద్రుతం' బని బాల వ్యాకరణమును (సాధారణముగా) నకారము ద్రుత మని పేర్కొన్నవి. అట్టిసాధారణ మైనది కాక యసాధరణ మనఁగాఁ గొన్నివిశేషలక్షణములు గలనకారమే ద్రుత మగు నని సూత్రకర్త ప్రస్తుతలక్షణమును బ్రారంభించుచున్నాఁడు.

దానియసాధారణత్వము నిట్లు చెప్పెను. 'ప్రత్యయాగమావ్యయాత్మక మై యుత్వ విశిష్టం బయిన నకారంబు ద్రుతసంజ్ఞకం బని యర్థము' ప్రత్యయమో, యాగమమో, యవ్యయమో యయి యుత్వముతోఁ గూడిననకార మనఁగా నువర్ణము ద్రుత మని సిద్ధాంతము.

'విభక్త్యాగమచార్థో ను ర్ద్రుతః' అనుసూరిసూత్రాంధ్రలక్షణమున కీప్రౌఢ. వివరణము అనువాదమే యని గ్రహింపవచ్చును. చార్థక మన నుశబ్దము. అదియే యవ్యయ మని ప్రౌఢ. వివరణము. ఇట సూరిమతము గూడ నించుక స్పృశింప వలసియున్నది. బాల. లోని 'నకారంబు ద్రుతంబు' అనులక్షణము 'ద్రుతాఖ్యో నః అనుచింతామణి ననుసరించినదే. ఇట సూరి నకారపుఁబొల్లే ద్రుత మని చెప్పిన ట్లయినది. ఇచ్చోట లక్ష్యములందును నాచేతన్, నాకొఱకున్ ము న్నగురీతిగా నకారపుఁబొల్లునే చూపెను. తానునేనుపదముల మాత్రమే ద్రుతమును నువర్ణముగాఁ జూపెను.

కానీ ద్రుతమున కాయాకార్యములు విధించినసందర్భములలో మాత్రము దాదాపుగ నన్నిచోటులయందును ద్రుతమును నువర్ణముగానె చూపెను. పూచెను కలువలు, పాడెను గంధర్వుడు మొ. పూచెను గలువ లనుచో ద్రుతస్వత్వమును 'ను' వర్ణముగానే చూపెను. ఇ ట్లాయాస్థలములలో నువర్ణమును ద్రుతముగాఁ జూపి, యిట ద్రుతప్రకృతికములను వివరించుసందర్భమున మాత్రము నకారపుఁ బొల్లునే చూపుటయు 'నకారంబు ద్రుతం' బని చెప్పుటయును నెట్లు గుదురును. చింతామణి లక్ష్యములను జూపియుండమింజేసి తన్మత మెట్టిదో బాల. వలె గ్రహించుట కవకాశము చాలదు. ఇంక 'నకారంబు ద్రుతం' బని సాధారణముగాఁ జెప్పుటలో నభిప్రాయ మేమి? అనఁగాఁ జింతామణియందు 'ద్రుతాఖ్యో నః'

www.mohanpublications.com

అనుటఁగూర్చి ప్రౌఢ. యిట్లు వివరించెను. 'శబ్దశాసనుఁడు ద్రుతాఖ్యో నః అని కేవలనకారగ్రహణము చేయుట ద్రుతమునకు స్థిరత్వసిద్ధికై యని తెలియవలయు'. ఈవివరణమును వివాదములకు దారిదీసినది.

దీనిం గూర్చి కు.పం. 'చింతామణికర్త కూడ నుత్వవిశిష్ట మగునకారమే ద్రుత మనుట సమ్మత మయ్యును, ద్రుతాఖ్యో నః అనునది స్థిరా ఇతరే అనువ్యంజనములకు స్థిరాదిసంజ్ఞలను విధించుప్రకరణమునం దుండుటచే నుత్వవిశిష్టనకారమును గ్రహించినచో స్థిరసంజ్ఞ కూడ నుత్వవిశిష్టనకారమునకే చెంది పొల్లునకుఁ జెందక పోవుం గాన సామాన్యముగా 'న' యని వ్యంజనమాత్రమును గ్రహించియున్నాఁ డన్నది. ఈవివరణము సరి కాదు. స్థిరాదిసంజ్ఞ లనరాదు. వ్యంజనములకు విధించినసంజ్ఞలలో స్థిర మన్నది చివరిది. 'హలః స్యు స్సమాసతః ప్రాణినః, ద్రుతాఖ్యో నః, కచటతపాః పరుషాఖ్యాః, గజడదబా స్తు సరళాః, స్థిరా ఇతరే' అనుక్రమమునఁ జెప్పెను. హల్లులకుఁ బ్రాణు లని సంజ్ఞను దెల్పి హల్లులలో నాయైవానికిఁ బ్రత్యేకము లైనవిశేషసంజ్ఞలను బిదపఁ దెల్పెను. 'స్థిరా ఇతరే' అనుదానికిముందు' ద్రుత, పరుష, సరళములు చెప్పఁబడినవి కావున నా మూఁడును గాని హల్లులకే స్థిరసంజ్ఞ సిద్ధించును. అట్టియెడల ద్రుతము నువర్ణ మన్నచో నానువర్ణమును, పరుషసరళములును గానిహల్లులకు గదా స్థిరసంజ్ఞ సిద్ధించును. అపుడు నువర్ణేతర మగునకారమునకు ననఁగాఁ బొల్లునకును స్థిరసంజ్ఞ వచ్చుటలో సిబ్బంది లేదు. ఉత్వవిశిష్ట మైననకారము ద్రుత మగుటచే నుత్వవిశిష్టము గానినకారమునకు స్థిరసంజ్ఞ సిద్ధించును. ఇంక నుత్వవిశిష్ట మగునకారమునకు మాత్రమె రాదు. అట్టియెడల కు. పం. నువర్ణమునకు స్థిరసంజ్ఞ కలుగు ననుటయు మిగిలిననకారమునకు స్థిరసంజ్ఞ కలుగ దనుటయు రెండును బొరపాట్లే. పరుషసరళ స్థిరసంజ్ఞలు వ్యంజనములకు విధింపఁబడినవి. కాఁగా ద్రుతసంజ్ఞను 'ను' అనుదాని కనఁగా నుకారస్వరవిశిష్టమునకుఁ జెప్పినచో నయ్యది విశేషము గనుక నకారవ్యంజనమునకు స్థిరసంజ్ఞ (ద్రుతాఖ్యో నుః అని సూత్రించినను) సిద్ధించుట కవకాశము లేకపోదు.

ఇంకఁ జింతామణివ్యాఖ్యాతలు భావించినట్లు పరుషసరళేతరములు స్థిరము లని యితరశబ్దముచే ద్రుతమును గ్రహింపక విడిచినయంశము నీవ్యాఖ్యయు గ్రహించినచో నకారమునకు స్థిరసంజ్ఞ సిద్ధించును. కాని నువర్ణమునకు స్థిరసంజ్ఞ

www.mohanpublications.com
యవుట జరుగదు. ద్రుతపరుషసరళేతరము స్థిర మనుచో నెట్లును (న) ద్రుతమునకు స్థిరసంజ్ఞ యుండదు. కాఁగా నెట్లు పరిశీలించినను కు.పం. భావించినట్లుగా నువర్ణమునకు స్థిరత్వము సిద్ధించుట యసంభవము. వ్యంజనములకే సంజ్ఞలు విధింపఁబడుచున్న వని యీవ్యాఖ్య గుర్తించినది. అట్టియెడల 'ను' స్థిర మగు నని తలఁచు టెట్లో యర్థము గాదు.

ఇంక కు. పం. ననుసరించి 'ద్రుతాఖ్యో నః' అన్నపుడే నకారమునకు స్థిరత్వము వచ్చు నన్నయభిప్రాయమును సుబో. స్పష్టముగా 'సామాన్యనకారమునకు స్థిరత్వము సిద్ధింపఁజేయుటకై చింతామణిలో 'ద్రుతాఖ్యో నః' అని సూత్రింపఁబడె. ప్రౌ.వ్యా. వివరించుచున్నాఁ డని పేర్కొన్నది. (సుబో.13)

ఇది తనయభిప్రాయముగా నీవ్యాఖ్య చెప్పుకుంట కొంత నయమె. కాని సూత్రకర్త యభిప్రాయ మనుట యుక్తమా?

అసలు ద్రుతాఖ్యో నః అన్నపుడే నకారమునకు స్థిరసంజ్ఞ కలుగదు. ద్రుతము నకారము, పరుషములు కచటతపలు, సరళములు గజడదబలు కానివి స్థిరములు కావలెను. కాఁగా కచటతపాదులకువలెనే నకారమును గానిహల్లునకే స్థిర మని పేరు. కావున 'ద్రుతాఖ్యో నః' అని సూత్రించినపుడే నకారమునకు స్థిరసంజ్ఞ సిద్ధింపదు.

ఇట తత్త్వ. 'స్థిరా ఇతరే' అనుచో నితరము లనఁగాఁ బరుషసరళభిన్నము లని మాత్రమే యర్థ మనియు 'ద్రుతాఖ్యో నః' అనుదానిని స్పృశింపనే యక్కఱ లే దనియుఁ గావున నకారము స్థిరమే యనియుఁ బేర్కొన్నది. ఇది యవసర మైన యర్థమే కావచ్చును. కానీ చింతామణిసూత్రక్రమము ననుసరించి చూచినచో మాత్రము 'ద్రుతాఖ్యో నః' అనుదానిని స్పృశింప నక్కఱ లే దనుట తగదు. 'హల స్స్య స్సమాసతః ప్రాణినః' అని హల్లులను బేర్కొని ఆవెనుక వరుసగా ద్రుతము పరుషములు, సరళములు, అవి కానివి స్థిరము లనుచుండఁగా ద్రుతము పరిగ్రహింపఁబడకుండు టెట్లు? ద్రుతమును బరిహరించి పరుషసరళేతరమే స్థిర మని చింతామణిసూత్రక్రమముచే గ్రహింపఁబడుటకు వీలు లేదు. 'వ్యాఖ్యానతో విశేషప్రతిపత్తిః' అన్నారు గనుక పరుషసరళేతరమే స్థిర మనువిషయమును వ్యాఖ్యలను బట్టి గ్రహింపఁదగు ననుట యొప్పును.

అంతకు ముందు తత్త్వ. యి ట్లన్నది. 'పూచెం గుముదము' ఇత్యాదులలో

www.mohanpublications.com
నుత్వవిశిష్ట మగుకకారమునకుఁ బరుషసంజ్ఞ లేకపోయెనా? అట్లే 'ను' అనుదానిలో నున్ననకారము గూడ స్థిరసంజ్ఞ నె ట్లయినను బొందుచుండును. ఇందుకు 'ద్రుతాఖ్యో నః' అనుసూత్రనిర్దేశముతో నెట్టిసంబంధమును లే (13) దన్నది. అనఁగా 'ద్రుతాఖ్యో నః' అని చెప్పినను 'ను' లోనినకారమునకు స్థిరసంజ్ఞ కలుగు నన్నమాట. తత్త్వ. ఉత్వవిశిష్ట మగుకకారమునకుఁ బరుషసంజ్ఞ కల దనుట సరి కాదు. దీనివలన ఉత్వముతోఁ గూడినకకారము మొత్తము పరుష మగు ననునభిప్రాయము గల్గును. నిజమున కిట కువర్ణములో కకారమునకు మాత్రమే గదా పరుషసంజ్ఞ. దానిపై నున్నయకార మచ్చే గాని పరుష మె ట్లగును? దీనిని సర్వ. ఆమోదించుటయు సరి గాదు.

ఇంకఁ గువర్ణములోఁ గకారము పరుష మైన మాత్రమున 'ద్రుతాఖ్యో నః అని చెప్పినను నువర్ణములో నకారము స్థిర మగు ననుట సరి కాదు. ఈవ్యాఖ్య 'ద్రుత్యాఖ్యో నః' అనుసూత్రముతో స్థిరసంజ్ఞకు సంబంధము లే దని తలఁచినది. (వెనుక నున్న 'ద్రుత్యాఖ్యో నః' అనుసూత్రముతో సంబంధము లే దనియు స్పృశింప నక్కఱ లే దనియుఁ దత్త్వ. పేర్కొన్నది. కాని దానికిఁ గారణ మేమో, యెందుకు స్పృశింపరాదో చెప్పకుండుట యుచితముగా లేదు. (కావునఁ బైయర్థము తద్వ్యాఖ్యకు 'నః' అన్నను 'నుః' అన్నను సమానముగానే సిద్ధించునది గాని అది యథార్థము గాదు. ద్రుతపరుషసరళేతరములు స్థిరము లని యున్న దున్న ట్లర్థము చెప్పిననువర్ణములోని (ద్రుతము) నకారమునకు స్థిరత్వము గలుగదు.

సిద్ధాంతపక్షమున కు. పం. సుబో. మార్గమునే తత్త్వ. యనుసరించుటయే కాననగుచున్నది.

ఘం. పైతత్త్వ.ను గూర్చి 'ఇట వ్యాఖ్యాతలకు సూత్రకర్త యాంతర్యము బోధపడలే దని చెప్పి యాయాంతర్యము నిట్లు పేర్కొన్నది.' 'ద్రుతాఖ్యో నః – స్థిరా ఇతరే అని సూత్రించినచో నువర్ణేతరములు స్థిరములు గావలసివచ్చు ననియు నపుడు నువర్ణమునకు ద్రుతసంజ్ఞయే కాని స్థిరసంజ్ఞ కలుగ దనియు ప్రౌ. వ్యా. భావించెను. నువర్ణమునకు స్థిరసంజ్ఞ కలుగనిచో 'త్రవ్వెను నూతులు' ఇత్యాదులలో నువర్ణము పర మగునపుడు ద్రుతలోపము సిద్ధింపకుండఁబోవును (295).

ద్రుతాఖ్యో నుః అనుచో నువర్ణేతరములు స్థిరములు గావలసివచ్చు నను టేమి? ఇతరస్వరములతోఁ గూడినను నకారము స్థిరము గావలసియే యున్నది.

www.mohanpublications.com
అనగా స్థిర మవుట యనిష్టము గాదు గదా! 'నువర్ణేతములు గావలసివచ్చుం గాని నువర్ణము స్థిరము గాకుండఁబోవు ననుట' యుద్దిష్టార్థము నిచ్చుట లేదు.

నకారమునకు స్థిరత్వము వచ్చును గాని నువర్ణమునకు స్థిరత్వము వచ్చుటకై 'ద్రుతాఖ్యో నః' అని చెప్పవలసివచ్చిన దనుటనుబట్టి యీవ్యాఖ్యమతమున సూత్రకర్త యాంతర్యము నిట్లు గుర్తింపవచ్చును. 'ద్రుతాఖ్యో నుః' అనుచో ద్రుతము (పరుషసరళములు) గానిదే స్థిరము గావున నువర్ణము గానిదే స్థిర మగును. న– ని – నె. మొ. ఆనువర్ణము గూడ స్థిర మగుటకు 'ద్రుతాఖ్యో నః' అన్నాఁడు. ఇది మఱియు విపరీతముగా నున్నది. 'ద్రుతాఖ్యో నుః' అన్నపుడు నువర్ణము గానిది స్థిర మగుచున్నపుడు 'ద్రుతాఖ్యో నః' అనుచో ద్రుతము గానిది అనఁగా నకారము గానిది స్థిరము. అనఁగా నకార మెప్పుడును స్థిరము గాదు. ఉదాహరణ మునకు 'కచటతపాః పరుషాఖ్యాః' అని చెప్పఁబడినది. కకారవ్యంజనము పరుషము. కాఁగా దానిపై నేయ చ్చున్నను కకారము హల్లు పరుషమే యగును. కాని స్థిరము గాదు గదా. అట్లే 'ద్రుతాఖ్యో నః' అనుచో నకారము ద్రుతము. ఆనకార మేయచ్చుతోఁ గూడియున్నను హల్లు ద్రుతమే కావలెను గాని స్థిర మగుటకు వీలు లేదు. కొండనాలుకకు మందు వేయఁగా నున్ననాలుక యూడిన ట్లయిన దేమి? అది గూడ స్థిరము చేయుద మని 'ద్రుతాఖ్యో నః' అనఁగా నిది స్థిరము గాలేదు సరి గదా, దీనితోపాటు మిగిలినచోట్లను నకారము స్థిరమే కాకుండఁ బోయినది. సూత్రకర్తయాంతర్య మిదియే యగునా? కావున ద్రుతమునకు (నువర్ణమునకు) స్థిరత్వసిద్ధికై 'ద్రుతాఖ్యో నః' అని సూత్రించినట్లు ప్రౌఢ. వివరించె (298) నను ఘం.వచనము సరి గాదు.

'ద్రుతాఖ్యో నః' అని చెప్పినపుడు నకారము స్థిరము గావలయు ననఁగా 'స్థిరా ఇతరే' అనుసూత్రమునకుఁ బరుషసరళేతరము లని మాత్రమే యర్థము చేయవలె నపుడే పరుషసరళేతర మైననకారము స్థిరము కాఁగలదు. 'ద్రుతాఖ్యో నుః' అన్నపుడు గూడ పరుషసరళేతరమే స్థిర మనవచ్చును గదా. అపుడు నువర్ణము (ద్రుతము) నందలినకారము కూడఁ బరుషసరళేతరమే. కావున స్థిరమే యగును. కాఁగా 'ద్రుతాఖ్యో నః' అని చెప్పినను లేక 'నః' అని చెప్పినను 'స్థిరా ఇతరే' యనుచోఁ బరుషసరళేతరము లని మాత్రమే యర్థము చేసిన నకార మెల్లయెడల స్థిర మగును. 'ద్రుతాఖ్యో నుః' అనునపుడు ద్రుతపరుషసరళేతరములు స్థిరము

www.mohanpublications.com
లనియు 'ద్రుతాఖ్యో నః' అనుచోఁ బరుషసరళేతరములు స్థిరము లనియు ఘం. అర్థము చేసినట్లు తోఁచుచున్నది. అది సక్రమము గాదు.

ప్రౌఢ. యొక్క యీయభిప్రాయము త ప్పని ఘం. పేర్కొన్నది. ప్రౌఢ. కీయభిప్రాయ మున్న నది తప్పే. ఉన్న దనుటయే యొప్పునా?

అది య ట్లుండఁగా, త్రవ్వెను+నూతులు అనునుదాహరణము సైతము ఘం. చూపినతీరు సరిగా లేదు. 'ద్రుతాఖ్యో నుః' అన్న నువర్ణము స్థిరము గాదు గావున నది పర మైనపుడు స్థిరపరకకార్యము లే దందము. త్రవ్వెను+నూతులు అనుచోఁ బరమైనది దీర్ఘోకారాంత మగునకారము. 'ద్రుతాఖ్యో నుః' అనుచో 'నూ' వర్ణము గూడ ద్రుతమే యగునా? కానిచో ద్రుతనువర్ణేతరములలోనినకార మీవ్యాఖ్య స్థిర మనియే సమన్వయించినది గదా. అపు డిది స్థిరమే యగుచుండఁ గా స్థిరపరకద్రుతకార్యములు ముందటినువర్ణమున కగుటలో నిబ్బంది యే మున్నది. 'నుః' అన్నచో 'నూ' అనునది గూడ ద్రుత మగుచోఁ బ్రౌఢ. మతమునను నూవర్ణము ద్రుతము గాదు గదా. 'రాముని+నుతించె' వంటి విచ్చుకొనవచ్చును.

అస లింతకును 'స్థిరా ఇతరే' యనుచోఁ బరుషసరళేతర మని మాత్రము చెప్పి ద్రుతము స్పృశింపకుండవలెనా యన్నది గూడఁ బరిశీలింపవలసియున్నది. సూత్రములక్రమము ననుసరించి ద్రుతమును బరుషసరళములును గానివే స్థిరము లని చెప్పక తప్పదు. కాని బాలసరస్వత్యాదు లగుచింతామణివ్యాఖ్యాతలు పరుష సరళేతరము స్థిర మనురీతిగనే పేర్కొనిరి. అహో. తత్ప్రయోజనముతో నిట్లు వివరించెను. 'ఇతరే పరుషసరళవ్యతిరిక్తా స్సర్వే ప్రాణినః స్థిరసంజ్ఞికాః భవంతి. తేన నస్య ద్రుతాఖ్య స్యాపి పున స్థిరసంజ్ఞా. తేన మెచ్చెన్+నలినాక్షుడు ఇత్యాదౌ నలోప స్సిధ్య తీతి జ్ఞేయమ్. (కవిశి. 242) ద్రుతమునకు స్థిరసంజ్ఞ లేనిచో మెచ్చెన్ నలినాక్షుఁ డనుచో ద్రుతమునకు లోపము రా వీలు లేదు గావున నందుకై ద్రుతమునకు స్థిరసంజ్ఞ గావలెను. అందుచేఁ బరుషసరళేతరమే స్థిర మని యభిప్రాయము. నలినాక్షుఁ డనుచో మొదటినకారము ద్రుతమే యగునా యని ప్రశ్నము. అప్పకవి ననుసరించి యహో. శబ్దమున నకార మెచ్చట నున్న ద్రుతమే యని భావించె ననవలయును. 'మధ్యమవర్గయుతానునాసికము నిశ్చయముగ ద్రుతమునకుఁ జెల్లు (అప్ప. 3-105) అల ద్రుతమునకు మధ్యమానునాసికమును జెల్లు ననునాసికయతు లనఁగ (అప్ప. 3-62) అను మున్నగురీతిగా నప్పకవి

www.mohanpublications.com
నకార మని చెప్పవలసినచోట్లఁ బెక్కెడల ద్రుత మని చెప్పుచుండును. అహో. అప్ప. ననుసరించియుండవలయును.

దీనిం గూర్చి వఝులవా రొకచోఁ 'బదాంతేతరస్థలస్థితనకారము ద్రుతము కాదు. ఉదా. అనుచు– అన్చు – అంచు. దీనిలోని 'ను' అనుదానికి స్వరద్రుతియుఁ బూర్ణానుస్వారాదేశమును గల్గినను నది ద్రుత మనిపించుకొన' (వ్యా.సం.స. 92) దని స్పష్టము చేసిరి. పదాంతేతరస్థలస్థితనకారము ద్రుతము గా దనఁగాఁ బదాంతమం దున్నపుడే నకారము ద్రుత మవును. కావున వీరియభిప్రాయము ననుసరించి నలినాక్షుఁ డనుచో నున్ననకారము ద్రుతము గాదు. కావునఁ బరుష సరళములును, ద్రుతమును, గాని యీనకారము స్థిర మవుటలో నిబ్బంది లేదు.

కానీ వఝులవా రీవివరణము బాల.సందర్భమునఁ జేయుట యవసరము గాదు. సూరిపక్షమున ద్రుతము నుస్వరూపము గల దని వీరును జెప్పిరి. కావున స్వరద్రుతి నందినను ద్రుతము గా దనవలసినయక్కఱ యేమి? వీ రిట్టి సమన్వయమను జింతామణియందుఁ (స్వరలోప మైన నకారము ద్రుత మగు నని) జేసిరి గావున నాసందర్భమునఁ జెప్పుట యుచితము గాఁగలదు.

కానీ పదాంతమం దున్ననకారమె ద్రుతము, గాని యితరస్థలములం దున్న నకారము ద్రుతము కానేర దని చెప్పుటకుఁ చింతామణిలో నాధారము గలదా? అన్నచో నాధారము లేకపోలేదు. 'తిజ్మధ్యశేషషష్ఠీ' మున్నగుకళలను నిర్ణయించు సూత్రమునఁ జింతామణి 'ద్రుతో న యేషాం స్యా' త్తన్నది. ఇటఁ గళ లగు నీపదములకుఁ జివర ద్రుతము లే దని సూత్రము చెప్పుట లేదు. ఇంకఁ గళలకే ద్రుతము లే దనుచున్నది. కళలకు ననుషక్తిచే ద్రుతము కళ కెచ్చట నుండదో స్పష్టముగాఁ జెప్పఁబడలేదు. ద్రుతప్రకృతికము లనుజీవితద్రుతము లన్నది చింతామణి. అనుజీవిత మన నాశ్రిత మని యర్థము. అది పదాంతమం దున్ననే యాశ్రిత మను టెట్లు? నయము అనుశబ్దము నకారాశ్రితము గాదా. కళలకు ద్రుత ముండ దనుటచేఁ గళాపదములయందు ద్రుతముండ దని యర్థము చేసిచూతము. పదమునం దెచ్చట నున్నను నకారము ద్రుతమే యగు నన్నచోఁ గళాపదములం దెచ్చటను నకార ముండదా? అహో. చూపిన నలినాక్షుఁ డనునది స్వంత మగుటచేఁ గళయే యైనది గదా. మఱి యిందు నకారము లేకపోయెనా? రెం డున్నవే. అనఁగా నేమి? ద్రుతము లే దన్నాఁడు గనుక పదమునం దెచ్చటను

www.mohanpublications.com
నకారము లే దని యర్థమా? ఉన్నను నానకారము ద్రుతము గా దని యర్థమా? పదమం దెచ్చటను నకారము (ద్రుతము) ఉండరా దని యర్థము చెప్పుటకంటె నంతమునందు నకారము లేనివే కళ లనురీతిగా నర్థము చేయుట యుక్తము గదా. అదియే సూత్రకర్తయభిప్రేత మనుట యొప్పును. కాఁగా దీని ననుసరిచి 'అన్యే ద్రుతప్రకృతయః యే స్యుర్వ్యనుజీవితద్రుతా నిత్యమ్' అనుస్థలమునఁ దుదిని ద్రుతము (నకారము) గలవి ద్రుతప్రకృతికము లనుట కుదురుచున్నది.

పదమునం దెచ్చట నున్నను నకారము ద్రుతమె యని భావించినవారు సైత మీసూత్రములకడఁ బదాంతమున నకారము లేకుండుట, యుండుటలనే పేర్కొనిరి. అహో. 'యేషా మంతే ద్రుతః నకారః న స్యాత్' 'అనుజీవితద్రుతాః అనుస్మృతాంత నకారాః' అనురీతిగనే వ్యాఖ్యానించెను.

పదాంతేతరస్థలములం దున్ననకారము ద్రుతము గా దనునర్థమును జింతామణియం దిట్లు గుర్తింపనగును.

నలినాక్షుఁ డిత్యాదులలోఁ గళాపదములందు సయితము నకార (ద్రుత) ముండగా, 'ద్రుతో న యేషాం స్యా' త్తనువిధానము వ్యర్థ మనఁదగియున్నది. అన్చు – అంచు అనుచో బిందువిధానమును గూడ నిందు కాధారముగాఁ గాన వచ్చును. ఇ ట్లిది వ్యర్థ మై, యెల్లచోట్ల నున్ననకారము ద్రుతము గా దనియుఁ బదాంతమునం దున్ననకారమే ద్రుత మగు ననియు నర్థమును జ్ఞాపకము చేయును. దీనివలన నలినాక్షుఁ డిత్యాదులలోఁ బదాంతేతరస్థలములయం దున్న నకారమునకు ద్రుత మనుసంజ్ఞ చెల్లదు. కావున నది ద్రుతము గాదు. కాఁగా నలినాక్షుఁడు ము న్నగుకళాపదములయం దున్ననకారము ద్రుతము గామింజేసి 'ద్రుతో న యేషాం స్యా' త్తనువిధానము సార్థక మగును. అ ట్లద్దానిని ద్రుతము చేయకుండుట దీనివలనఁ బ్రయోజనముగా గుర్తింపవచ్చును. "జ్ఞాపకసిద్ధం న సర్వత్ర" అనుపరిభాష ననుసరించి పదాంతమునందు నున్ననకారము ద్రుతము కావలయుట నిత్యము గాదు. కావున చేను, పేను, కన్ను మొ. కళాపదములయం దంతమున నకార మున్నను నయ్యది (శబ్దగతనకారము) ద్రుతము గాదు. పదాంత మునం దున్ననకార మెల్లయెడల ద్రుత మైన ద్రుతాంతము లైనవి ద్రుత ప్రకృతికములు. కానివి కళలు అగును. కావున, ద్రుతాంతములు గానివి కళలు, ద్రుతాంతము లైనవి ద్రుతప్రకృతికము లనియుఁ జెప్పిన తీరిపోవుదానికిఁ

www.mohanpublications.com
గళలపట్టిక యేల అనియు నాలోచింపఁదగును. అట్లే జ్ఞానమున్‌బట్టి, తపముంగూర్చి మున్నగుచోట్లఁ బదాంతేతరస్థలమునం దున్నను నుగామమ సయితము ద్రుతత్వము నందుటను గ్రహింప నవకాశము గలదు. 'యేషా' మ్మనుషష్ఠినుండి యిట్లు గ్రహించినచోఁ బదాంతేతరస్థలములందలినకారము ద్రుతము గా దనునర్థము సాధించుకొనుట కవకాశ మేర్పడుచున్నది. కావున నట్లు చేయఁదగు నని తోఁచుచున్నది.

కాఁగా దీని ననుసరించి చింతామణియందుఁ బదమునంతమందు నున్న నకారమే ద్రుత మగు నని నిశ్చయింపఁదగును.

దీనివలన ద్రుతము కానినకారమును గల దని స్పష్ట మవుచున్నది. 'స్థిరా ఇతరే' యనుసూత్రమునొద్ద ద్రుతమును, బరుషసరళములును గాని హల్లులు స్థిరము లనురీతిగా నర్థము చేయుచో ద్రుతము గానినకారమున కనఁగాఁ బదాంతేతరస్థలాదులయందలినకారమునకు ద్రుతత్వము లేమి స్థిరసంజ్ఞ సిద్ధించుటకు నవకాశము గల్గుచున్నది. పరుషసరళేతరము లైనకకారాదులు లేవు గావున గకారాదులు స్థిరము లవుట కెట్టియవకాశమును లేదు. కాని నకారము ద్రుత మనుచోట మాత్రము ద్రుతము కానినకారము గలదు గావున దానికి స్థిరసంజ్ఞ యేర్పడుట సమంజసమే యగుచున్నది. దీనివలన నలినాక్షుఁ డిత్యాదులలోనినకారము స్థిరమే యవుచున్నది. కావునఁ దత్పరకత్వమున స్థిరపరక ద్రుతకార్యము లగుట కభ్యంతరము లేదు. కాఁగా నకారపరకతలో స్థిరపరకతలో నగుకార్యములు వచ్చుటకయి ద్రుతమును (నకారమును) స్థిరముగాఁ జెప్పవలయు ననియు నందువలన (ద్రుతము గాక) పరుషసరళేతరములు మాత్ర మయిన హల్లులే స్థిరము లనియు నర్థము విశేషముగాఁ జెప్పవలసినయవసరమును లేదు.

దీనివలన ద్రుత మయిననకారమునకు మాత్రమే స్థిరసంజ్ఞ యుండదు. దానికి స్థిరసంజ్ఞ లేకపోవుటవలన నెట్టియిబ్బందియును లేదు. స్థిరసంజ్ఞ నంగీకరించుట వలన నెట్టిప్రయోజనమును లేదు. పదాంతమునం దుండున దగుటచే నది పర మైనపుడు స్థిరపరకకార్యములు రా వేమో యని భావించి యది నష్టముగాఁ దలఁప నక్కఱ లేదు గదా. 'ద్రుతా ద్ద్రుతః' ఇత్యాది కతిచిత్‌స్థలములలో ద్రుతముపై ద్రుత ముండుట గలదు. (రెండవ) ద్రుతమునకు స్థిరసంజ్ఞ యుండుటవలన

www.mohanpublications.com
మొదటిద్రుతమునకు లోపాదివికారములయవకాశము లేకపోయినదే యను బాధయు లేదు. అట్లు లోపించినదిగా సమన్వయించుచోట్ల ద్రుతముపై ద్రుతము వచ్చిన దని తలంపనే యక్కఱ లేదు గదా. పైఁగా 'ద్రుతాద్ ద్రుతః' అనుటచే నావచ్చినద్రుతము ద్రుతముపైనే నిలిచియుండవలయుటయు గమనింప వలసియున్నది. కావున ద్రుతమునకు స్థిరసంజ్ఞ లేకపోవుటవలన నెట్టియనర్థమును లేదు. కాబట్టి ద్రుతమును, బరుషసరళములును గానిహల్లులే (ఇందు ద్రుతము గానినకారమును గల దన్నమాట) స్థిరము లని యర్థము చేయుటలో నెట్టి విరోధమును లేమి నట్లె యన్వయించుట సూత్రకర్తయభిప్రాయముగా గుర్తించిన నష్టము లేదు.

కావున నీప్రౌఢ.లోని స్థిరత్వసిద్ధికై యనుదానికి స్థిర మనుసంజ్ఞయొక్క యర్థమును గ్రహింపవలసినయవసరము లే దను (48) నభిప్రాయముతోనే గు.ప్ర. 'వాగనుశాసనుఁడు కేవలనకారమునకు ద్రుతాఖ్యో నః అనుసూత్రంబున ద్రుతసంజ్ఞ విధించుట నుశబ్దంబుయొక్క ఉకారం బుచ్చరింపఁబడకున్నను శేషించిన నకారము మాత్రమే విశిష్టం బైన నుశబ్దార్థంబును జెప్పు నని తాత్పర్య (9) మనెను. అది యీప్రౌఢ.అభిప్రాయమునకు వివరణమే యగు నేమో.

సర్వ. 'ను' అని చెప్పిన న్ – ని అనురెండును ద్రుతము కాకపోవలసి వచ్చును. అందువలన ను,ని,న్ అనుమూఁడురూపములందును సమానముగా నున్ననకారమునే గ్రహించి ద్రుత మనుట జరిగెను. ఇట్లు చెప్పుటవలన పై నేయ చ్చున్నప్పటికిని ద్రుతత్వమునకు లోపము కలుగదు. అదే యభిప్రాయము చిన్నయసూరికి కలదు. ఇదే యభిప్రాయము నన్నయభట్టారకునకును గలదు. దీనిని గ్రహించుటయందు ప్రౌఢవ్యాకరణకారుఁ డేమియు పొరపడలే(45) దన్నది. ఈసర్వస్వాభిప్రాయములోఁ బైప్రకాశికాభిప్రాయప్రభావము గాననగుచున్నది.

కానీ యీయభిప్రాయమును సముచితముగాఁ దోఁపకున్నది. 'ను' అనియే గ్రహించినచో ని, న్ అనునవి ద్రుతములు గాకపోవలసివచ్చు ననుట యుక్తమా? ను,ని,న్ అనిమూఁడురూపములయందును మొదటిదే ప్రధానరూప మనియుఁ దక్కినరెండును దానికి రూపాంతరములే యనియు ఆయన నిశ్చయ (46) మని సర్వస్వవ్యాఖ్య ప్రౌఢ.అభిప్రాయమును జివరకు గుర్తించినది. కాని యంతకు ముందు 'ఉత్వవిశిష్ట మైననకారము అని అనుటవలన కేవలనకారమును, ఇత్వవిశిష్ట మైన

www.mohanpublications.com
నకారమును ద్రుత మనుసంజ్ఞకు పాత్రములు గాకపోవలసివచ్చును. అనగా అవ్యాప్తిదోషము పట్టును (43) అని ప్రౌఢవ్యాకర్త వివరణమునం దవ్యాప్తిదోష మేల చూపినదో.

ఈయవ్యాప్తిదోషమును బరిహరించుటకై ప్రత్యయాగమావ్యయాత్మక మై యుత్వేత్వవిశిష్టం బయిననకారమును గేవలనకారమును ద్రుత మనవలయునా? అపుడు డుమంతమునకు ద్వితీయాద్యేకవచనంబు పరం బయినపుడు విధించిన నిగాగమమును గర్మధారయమందు నల్లాదులకుఁ జెప్పిననిగాగమమును (వి.వి. ఇటఁ జెప్పిన నివర్ణకమును) ద్రుతములు గావలసివచ్చును గదా. అప్పు డది యతివ్యాప్త మగును.

అయిన నుత్వవిశిష్టం బై యనుప్రౌఢ.వివరణము కేవలము సమగ్రము గాదు. 'కొన్నియెడల ద్రుతంబుమీఁద నకారంబు కానంబడియెడి, నది యుత్వవిశిష్టము గాదు. అయినను దానికి ద్రుతత్వము లే దన్నపక్షమున సరళాదేశాదిద్రుతకార్యము లెట్లు?

ఇంక 'ను' అనుద్రుతమే ని-న్‌లుగా వికారము నందినపు డయ్యవి ద్రుతము లగుచున్నవి. కావుననే ను - ని - న్ - అనువానిలో మొదటిదే ప్రధాన రూప మనుసర్వ.వచనము సముచిత మగుచున్నది. ఇట్టియెడల నువర్ణమే ద్రుత మనఁ దగును. అపుడు 'ను' అనుదానిలో నుత్వమున కిత్వము వచ్చి 'ని' అని యైనను స్వరలోపముచే 'న్' అని యైనను 'ఏకదేశవికృత మనన్యవ త్తను' పరిభాషచే నవి (ని,న్) ద్రుతములే యగును (ఘం.10)

కావున దీనినిబట్టి ముప్వురకు నుత్వవిశిష్ట మైననకారములే సమ్మతము లనియు కాని, దానిని కంఠోక్తిగాఁ జెప్పిన 'న్,ని' అనువానికి ద్రుతసంజ్ఞ కలుగ దని మాని రనియు సర్వ. పేర్కొనుట సరి కాదు. హరికి ననుచో 'కి' షష్ఠి యైనట్లే, హరిని అనుచో 'ని' ద్వితీయ యయినట్లే, యిదియు.

'ప్రథమాబహువచనం బగులుప్రత్యయంబునకు ఉకారంబు లేకున్నను 'వనముల్, ఫలముల్' ఇత్యాదులయందు శేషించినలకారమే వెనుకటి ప్రథమార్థమును దెలిపినట్టులు ద్రుతసంజ్ఞ గలిగిన'ను'శబ్దముయొక్క ఉకారం బుచ్చరింపఁబడకున్నను మిగిలిననకారము మాత్రమే మునుపటియర్థంబు విడువకుండు' (గు.ప్ర. 9) నని స్వరలోపము వచ్చినను నకారము ద్రుతమె

www.mohanpublications.com
యగు నని స్పష్టము చేసి ప్రౌఢ.వలె 'ఉత్వవిశిష్టం బయిననకారం ' బని చెప్పుటయే యుక్త మని నిర్ణయించినది. (గు.ప్ర.9) ఇట్లే యిత్వమును బొందినద్రుత మగు'ను' వర్ణమును (ని) ద్రుతమె యగును. కావున నువర్ణము ద్రుత మన్నను దద్వికారము లగు ని, న్ అనువానికి ద్రుతత్వము సిద్ధించును. కాఁగా ను – ని – న్ అనువానికి ద్రుతత్వము సిద్ధించుటకై 'నకారంబు ద్రుతం' బన నక్కఱ లేదు.

ఇంక ని – న్ అనునవి (ద్రుత) నువర్ణమునుండి యేర్పడిన వగుటచే నువర్ణము ద్రుత మన్నచో ను–ని–న్ అనునవి మూఁడును ద్రుతములే యవును గాని నకారంబు ద్రుతం బనుచో 'ను–ని' అనునవి ద్రుతములు గావుటకు వీలు లేదు. ద్రుత మైన నకారముపై ఉకారేకారములు విధింపఁబడుట యెచ్చటను లేదు గదా. 'ను' లో ఉకారమే ఇత్వ మగుటయు, లోపించుటయుఁ జెప్పఁబడుటచే 'ను' అనుదాని నుండి ని,న్ లు ద్రుత మగుట సిద్ధించును. ను,ని,న్ అనువానిలో 'ను' అనునదే మొదటిరూప మని (సర్వ.46.,ఘం.10) వ్యాఖ్యలు స్పష్టము చేసియేయున్నవి. కావున దానిని విడిచి తద్వికృత మైననకారమే ద్రుత మనచో ను,ని ద్రుతములు గాకుండఁబోవును. (వఝలవారు మొ.వ్యాఖ్యాతలు చింతామణిలో స్వర లోపానంతరమే నకారము ద్రుత మవు నని భావించుటకు నిది కారణముగా గుర్తింపఁదగును.) కాఁగా నీమూఁడింటికి ద్రుతత్వమును సాధింపవలయు నన్న 'నువర్ణంబు ద్రుతం' బన్నపుడే సాధ్య మగును గాని 'నకారంబు ద్రుతం' బనుచోఁ గుదురదు.

అందుచే 'ద్రుతమునకు స్థిరత్వసిద్ధికై' యనుటలోనియభిప్రాయ మిది యైన నది ప్రౌఢ. పొరపా టని, నిజముగాఁ జింతామణికర్తకే యాయభిప్రాయ మున్న నయ్యది చింతామణికర్త పొరపా టని చెప్పవలసియుండును.

చింతామణిమతమున ద్రుతము నకారవ్యంజనమే యగుటచే నీప్రౌఢ. ఆశయము సరి గా దని ఘం. పేర్కొన్నది. చింతామణిమతమున ద్రుత మనునది విస్తృత మగునంశ మగుటచే నిటఁ బ్రస్తావింపఁబడుట లేదు. కాని సూరి ద్రుతమును నువర్ణముగా నుద్దేశించె ననుట ప్రసిద్ధము గదా. అయినను 'నకారంబు ద్రుతం' బని చెప్పెను. సూరి యెట్టియభిప్రాయముతో నట్లు చెప్పెనో యదే యభిప్రాయముతోఁ జింతామణియుఁ జెప్పియుండు నని మాత్రము గ్రహించి యిట విరమింతము.

www.mohanpublications.com

స్థిరత్వసిద్ధికై యనుటలో ప్రౌఢ.అభిప్రాయ మేమి? అన్నది స్పష్ట మగుట లేదు. కాని సర్వ. ఆధారముగాఁ జేసికొని యి ట్లూహింతము. చింతామణి మతమునను ద్రుతము నువర్ణమే. కానీ 'ద్రుతాఖ్యో నః' అని సూత్రించెను. ఏల యన ద్రుతమునకు స్థిరత్వసిద్ధికై. అనఁగా 'ను' అనునదే ద్రుత మని చెప్పినచో ద్రుతమునకు స్థిరత్వము లేదు. అనఁగా నువర్ణమునకు స్థిరత్వము లేదు. దానికి స్థిరత్వము లేకపోవు టెట్లు?

ఇకారాదులపై నున్నపు డది యిత్వమును బొంది నివర్ణ మగుచున్నది. అదియు ద్రుతమే. హరిని, రాముని, రామునికిని, ఏమిని అనురీతిగాఁ బ్రత్యయాగమావ్య యాత్మకము లైననువర్ణములు మూఁడును ని ట్లిత్వము నందుచున్నవి. హరిని బూజించెను అనురీతిదె యిట స్వత్వ మగును గదా.

అవసానమునందు నువర్ణమున స్వర ముండకపోవుట గలదు. స్వర పరకత్వమున నువర్ణము నిలుచుటయే లేదు. అనఁగా నిట ద్రుతస్వరలోపము దాదాపు నియతముగనే యున్నది. అనఁగా ద్రుతము 'ను' అనునదే యైనను నది యారూపముతో స్థిరముగా నుండుట లేదు. (బింద్వాదులు దానికి విశేష కార్యములు గావున వాని నిటఁ బ్రస్తావింప నక్కఱ లేదు) అది ని – న్ అనురూపములు గూడ నందుచున్నది. ఇట్లు 'ను' అనునది స్థిరముగా నుండక ని,న్ అనురీతిగా మార్పుల నందుచున్నది. ఇం దిట్టి మార్పులకు లో నగునది నకారముపై నున్నయుకారమె కాని నకారము గాదు. అనఁగా నకారము మాత్రము స్థిరముగా నున్నది. అట్లె స్థిరత్వముతో నున్నదానిని నిరూపించుటకై 'ద్రుతాఖ్యో నః' అని చింతామణి సూత్రించియుండె నని ప్రౌఢవ్యాకర్తయభిప్రాయ మగు నేమో (సర్వ. 41) పరిశీలింపవలెను.

ఇట్టియెడల నకారంబు ద్రుత మన నెల్లయెడల నకారము ద్రుతము గావలెను గదా యనవచ్చును. అనఁగా నేయచ్చుతోఁ గూడియున్నను నకారము ద్రుతమే యనవలయును. 'ను,ని,న్' అనువానింగూర్చి మాత్రమే ప్రస్తావించుట యెట్లు పొసఁగు ననవచ్చును. పైని బేర్కొన్నదాని ననుసరించి చింతామణియందు బదాంతేతరస్థలములం దున్న నకారము ద్రుతము గా దని స్పష్టము.

ఇంకఁ బదాంతమునం దున్నదానిం గూర్చియే పరామర్శింపవలయును. క్రియాపదములచివర 'ను,ని,న్' అనువానికి భిన్న (ద్రుతము) నకార ముండదు.

www.mohanpublications.com
సుబంతములలో ద్వితీయాదివిభక్తులలోను, ప్రథమాబహువచనమునందు నట్టిస్థితి లేదు. ఇంక ప్రథమైకవచనస్థలములందు అన, అని, గోనె ఇత్యాదిగా నకార మితరస్వరములతో నుండవచ్చును. అవి యెల్ల ద్రుతము లనవలయు నను నిబ్బంది లేదు. సుసంతములు కళలు గావున 'ద్రుతో న యేషాం స్యా' త్తనుదాని ననుసరించి యందలినకారములు ద్రుతములే గావు. ప్రథమాంతములు కళ లన్న చింతామణి మఱియు సూరిమతములలో నిట్లు శబ్దగతనకారము ద్రుతము కాదు. చింతామణి వి.వి.మతమున శబ్దగతనకారము ద్రుత మనునభిప్రాయము సరి గా దని యాగ్రంథపరామర్శనమున స్పష్ట మగును.

కాగా 'నకారంబు ద్రుతం' బనునది సాధారణముగా నకారమును ద్రుత మని చెప్పుచున్నను గళాద్రుతప్రకృతికములవివరణము దీనియర్థమును నియమించుచున్నది. కావున నేయచ్చుతోఁ గూడియున్నను నకారము ద్రుతమే యనునభిప్రాయమున కవకాశము లేదు. నకార మని చెప్పుచోఁ బై నేయచ్చు లున్నను ద్రుతత్వమునకు లోపము కలుగ (45) దను సర్వ.వచన మస్పష్టముగా నున్నది. వ్యాఖ్య ఉకారేకారములనే చూపినది. కాని యేయచ్చుతోఁ గూడిన ననుచో అకారాద్యచ్చులతోఁ గూడినను, నకారమునకు ద్రుతత్వ ముండు నని యర్థ మగుచున్నది.

అయిన వచ్చునే, హరినో ఇత్యాదులలోఁ బ్రత్యయాదుల నువర్ణమే కదా యన్నది. అది యితరస్వరములతోఁ గూడిన ద్రుత మగునా? అనఁగా నట నాయైస్వరము లర్థవిశేషములందుఁ జేరినవి. కావునఁ దదంతములు కళలే యనియు వానిలోఁ జివరినకారము ద్రుతము కా దనియు గుర్తింపఁదగును. తిఙ్మధ్యశేషషష్ఠీత్యాది సూత్రమున 'కి మేవాం శ్చ' యని చెప్పఁబడగా నట నహో. 'ఏవ – ఏవార్థః, నిన్నె ఇత్యాద్యాః' అని యవి కళలుగా స్పష్టము చేసెను. ఏవార్థక మగునకారము నెకారమును గళ లన నేల? 'ఏవార్థకాదు లవ్యయంబులు' అని సూరి చెప్పె (శ.ల.సం.5-130) దాని ననుసరించి యర్థవిశేషములం దగుస్వరముతోఁ గూడినవి కళలే యని గుర్తింపఁదగియున్నవి. కాఁగా నాస్వరమును బట్టి యది ద్రుతము గా నక్కఱ లే దని స్పష్టము.

కాఁగా ద్రుతత్వమును నియమించుచున్నయితరలక్షణముల ననుసరించి ద్రుత లక్షణమును నియమించుకొనవలసినయవసరము లేకుండ విస్పష్టముగాఁ

www.mohanpublications.com
బ్రత్యయాగమావ్యయాత్మక మై యని చెప్పుట యెంతయు నుచితముగా నుండు నని యెంచి, ప్రౌఢ. ఇట్లు చెప్పియుండును.

ద్రుతము నువర్ణ మనుట యుచితమా, కాదా యన్నది పరిశీలనార్థ మయి యున్నది. ఏల యనఁ బ్రత్యయాగమాద్యయాత్మక మయి అనురీతి నీతఁడు చేసిన వివరణము 'విభక్త్యాగమచార్థో ను ర్ద్రుతః' అనుసూరిసూత్రమున కనువాదమె. కాని సూరి బాల.లో 'నకారంబు ద్రుతం' బనియే చెప్పెను. నువర్ణము ద్రుత మనుట సరి కా దని చివరకు నిశ్చయించుకొనెనా?

సూత్రాంధ్రమునందు సూరి 'విభక్త్యాగమచార్థో ను ర్ద్రుతః' అనియు 'ఆగమ విభక్తిటికాన్తచార్థో ను ర్ద్రుతః అనియుఁ బేర్కొనెను. కాని యాపిదప 'చయః పరుషాః జశ స్సరళాః, శేషాః స్థిరాః, నో ద్రుతః' అని నకారము ద్రుత మని చెప్పెను. కచటతపాః పరుషాః, గజడదబా స్సరళాః, హలః పరే స్థిరాః అని యింతకు ముందు చెప్పిన పరుషసరళస్థిరములవివరణ మిట మాఱలేదు. కాని ద్రుతస్వరూపము మాఱినది. ముందు నువర్ణ మని, పిదప నకార మనుటలో నే దేని విశేష ముండవలయును. పిదప వ్రాసిన శబ్దలక్షణసంగ్రహాదులలో 'నకారంబు ద్రుతం' బని మాత్రమె చెప్పెను. (శ.ల.సం. 1-17) బాల.లోను 'నకారంబు ద్రుతం' బనియె కదా చెప్పెను.

ప్రత్యయము, నాగమము, నవ్యయము నైననువర్ణము ద్రుత మని చెప్పుటలో నిబ్బంది యేమి? 'నకారంబు ద్రుతం' బనుసూత్రమునొద్ద లక్ష్యము లన్నింట నకారవ్యంజనమునే చూపె. (తానునేనులు దప్ప) ని-న్ అనునవి సైతము ద్రుత మగునువర్ణము వికృతులే. కాన నువర్ణము ద్రుత మన్నను నీవానికి ద్రుతత్వము సిద్ధించుచునేయుండ నకారంబు ద్రుతం బన నేల?

ప్రత్యయాగమచార్థనువర్ణము ద్రుత మనునభిప్రాయమును విడిచిపుచ్చె ననఁగా నట్టిది కానినకారము ద్రుత మగుట కల దనవలెను. అనఁగా ద్రుత మగు నువర్ణమునుండి స్వరలోపముతో నేర్పడిన నకార మెట్లును (ద్రుతము నువర్ణ మన్నను) ద్రుత మగును గావున (నకారంబు ద్రుతం బనుటచే) ద్రుతము గానినువర్ణము లేదా యితరమునందు స్వరము లోపింపఁగా మిగిలిననకారము ద్రుత మైయుండవలెను. ద్రుతము నువర్ణ మన్నచో నట నువర్ణము లేదా యితర స్వరయుతనకారము ద్రుతము గామిఁ దత్స్వరలోపముచే నేర్పడిననకారము ద్రుతము

www.mohanpublications.com
గాకుండఁబోవును. కావున దానికిని ద్రుతత్వము సిద్ధింపఁజేయవలయు నన్న 'నకారంబు ద్రుతం' బన్నపుడే కుదురును.

ద్రుతము కాని ను(ని)వర్ణమునందు స్వరలోపముచే మిగిలిననకారము ద్రుత మగుట యెచ్చట గల దన్నది ప్రశ్నము. నకారంబు ద్రుతం బనుసూత్రము కడఁ జూపిన వన్నియుఁ బ్రత్యయాగమావ్యయ 'ను'వర్ణసంబంధినకారములే. చువర్ణకంబు ద్రుతాంతం బనుచో 'చును' మొత్తము ప్రత్యయము. అట్లే ఎడును, మొ.

రమ. (193–194) కన్వాదులలో శబ్దగతనకారము ద్రుత మని సూరిమతము గాఁ బేర్కొన్నది.

'సూత్రాంధ్రమున సంధిపరిచ్ఛేదమునందు 'కన్వాదిభ్యో కన్తలోపిభ్యః పరుషాణాం గబా మతాః' – క న్గెదరె ఇతి వా కన్నెదరె ఇతి వేతి సందేహః' అని యుత్వలోపా నంతరము మిగిలిననకారముపైని బరుషములు సరళము లగు నని చెప్పియును నవునా, కాదా యని యనుమానించెను.

పిదపఁ దద్ధితపరిచ్ఛేదాంతమున సంధివిషయములు ప్రస్తావించుచు 'కృతోల్లోప స్తనాదిభ్యః కపానాం తు గబా మతాః. చన్గవ – కన్గవ – చన్గొండలు. అస్య ద్రుతత్వాభావా న్నానుస్వారః' అని యుత్వలోపానంతరము పైపరుషములు సరళము లగు నని నిర్ణయించుకొనెను. కానీ యుత్వలోపానంతరము మిగిలిన నకారము ద్రుతము గామి ననుస్వారము రా దనెను.

'ద్రుతప్రకృతికా త్పరుషాః' అని ద్రుతప్రకృతికములపైఁ బరుషములకు సరళములు చెప్పి మరలఁ బ్రత్యేకముగాఁ గన్వాదులకుఁ బైని గబాదేశము చెప్పుటనుబట్టియు 'చన్' ప్రభృతులలోనినకారము ద్రుతము గా దనియే సూరి తలఁచుట స్పష్టము చేయుచున్నది.

కాగా సూత్రాంధ్రమునాఁటికి నుల్లోపానంతరము కన్ ప్రభృతులపై పరుషములు సరళము లగు ననియు, నానకారము ద్రుతము గాదు గావున బిందువు రా దనియుఁ దలఁచె నన్నమాట. ఇట బిందువు లేకుండుటకుఁ గారణము ద్రుతము కాకపోవుట. అనఁగా బిందుస్థితి యున్నచో నీనకారము ద్రుత మగు ననియే నిశ్చయించెడివాఁడు.

పిదప బాల.లో 'వర్గయుక్సరళ' సూత్రమునొద్ద కన్+దోయి – కందోయి

www.mohanpublications.com
అని యుదాహరించెను. అనఁగా నిట కన్ శబ్దములో నుత్వము లోపింపఁగా మిగిలిననకారమునకు బిందువు నైన దన్నమాట. కాఁగా ద్రుతము గాదు గాన బిందువు లే దని (ద్రుత మైనచో బిందువు రావలయును.) సూత్రాంధ్రమునఁ జెప్పి యిట బిందువును జూపుటచేతను, నుత్వము లోపింపఁగా మిగిలిననకారమునే చూపుటచేతను దీనిని సూరి ద్రుత మనియే భావించె ననవలెను.

సూరియభిప్రాయమును రమ. పైనట్లు గుర్తించుట యెంతయు విశేషము. కానీ రమ. పైసూత్రములక్రమమును మార్చి చూపినది. 'కృతోల్లోపస్తనాదిభ్యః కపానాం గబా మతాః. చన్గవ యనునది ముందు చూపుటచే ముందుగా సూరి సరళాదేశమును నిశ్చయించుట స్పష్టము. ఆపిదప 'క న్జెదరె – క న్చెదరె ఇతి వేతి సందేహః' అనుదానిం జూపుటచే – ముందు సరళాదేశము చెప్పి ద్రుతత్వము లే దని ఆపిదప సరళాదేశము సైత మనుమానించె ననవలసియున్నది. ఇట్లు చూడ నీనకారము ద్రుత మెంతమాత్రమును గా దను నిశ్చయమున కభిముఖముగా సూరియభిప్రాయము నడచె ననవలసియుండును. తనయభిప్రాయముల నొక్క సారిగ బాల.లో మార్చుకొనె నన్నను దప్పు లేదు. కానీ సాహిత్యపరిషత్ప్రతి ననుసరించి ద్రుతత్వము ననుమానించినసూత్రము తద్ధితపరిచ్ఛేదమునందును గాననగుచున్నది. కావున నాసూత్రములను యథాక్రమముగా గ్రహించిన నందలి క్రమపరిణామ మిట్లు గుర్తింపనగు.

1. సూత్రాంధ్రమునారంభములో కన్భృతులలోనినకారమునకుఁ బై పరుషములు సరళము లగునా కాదా యని యనుమానము. 2. సూత్రాంధ్రము నంతమునఁ బైపరుషములు సరళములే యగును, గాని నకారము ద్రుతము కాదు గావున బిందువు లేదు. (అనఁగా మీఁదిపరుషములను సరళములను జేయుటనుబట్టి యది ద్రుత మనవలసియున్నను, నానకారమునకు బిందువు లేదు గనుక నది ద్రుతము కాదు. అనఁగా బిందు వున్నచో ద్రుత మని నిశ్చయింపఁ దగు ననియే తాత్పర్యము నూహింపవచ్చును.) 3. పిదప బాల.లో. 'ద్రుతమునకు' బూర్ణబిందువు గల దని చెప్పి, కన్+దోయి–కందోయి అని చూపెను. అనఁగా కన్ ప్రభృతులలోనినకారము ద్రుతమే యని భావించె ననవచ్చును. ఇట్లు బాల. నాఁటికి సూరి కన్వాదులలో శబ్దగతనకారము ద్రుత మనునభిప్రాయమునకుఁ జేరుకొనె ననఁదగు.

www.mohanpublications.com

పై మూఁడువిధానములయందును నొకయంశము సమానముగా నుండుట గుర్తింపవచ్చు. సూత్రాంధ్రసూత్రములు రెండింట కన్వాదిభ్యో కస్తలోపిభ్యః – కృతోల్లోపస్తునాదిభ్యః' అని కన్వాదులలో నుత్వము లోపించినపుడే పైపరుషములు సరళము లగు ననెను. బాల.లో సయిత మీసూత్రము నొద్ద పాడెను+గంధర్వుడు అనురీతిగా నంతకు ముందఖిలక్ష్యములందు ద్రుతమును 'ను'వర్ణముగానే చూపియు, నిట మాత్రము కన్+దోయి యనురీతిగా నకారపుఁబొల్లే యనఁగాఁ జివరియుకారము లోపించినదానినే చూపెను.

కాఁగాఁ బైపరుషములు సరళములు గావలె నన్నను, (ద్రుత మై, దానికి) బిందువు రావలె నన్నను, కనుప్రభృతులలోనియుకారము లోపింపవలయును. అనఁగా ఉకారము లోపింపనిచో నది ద్రుతము గానేరదు. ఉత్వము లోపింప కున్నను నయ్యది ద్రుతమే యగుచో నిట నైనను కను+దోయి అనియే చూపి యుండును.

దీనినిబట్టి కనుప్రభృతులలోనిచివరినకారము స్వరసహిత మయినపుడు ద్రుతము గానేర దనియు స్వరలోపానంతరమే ద్రుత మవు ననియు సూరి భావించుట స్పష్టము.

సర్వ. 'కన్ను – కను – కన్ అనువానిలోనినవర్ణమును పూర్వప్రయోగముల బలమునుబట్టి సూరి ద్రుతముగనె నిర్ధారించి వ్యవహరించుచున్నాఁ డనుట స్పష్ట' (107) మన్నది. నవర్ణ మనుటలో కన్ను – కనులలోని న్ను,నులు కూడ ద్రుతము లనియే యీవ్యాఖ్య తలఁచినదనవలె. సూరియు నట్లే తలంచియున్నపుడు కన్+దోయి అని నకారపుఁబొ ల్లేల చూపెను. కన్ను+దోయి అని యీక పోయిన మానె. పాడెను గంధర్వుఁ డనుదానివలె కను+దోయి అని యైన నీవచ్చునే. దీనిప్రత్యేకత తెలియవలె నన్న నుత్వలోపము చేసిచూపవలెనా? నువర్ణము ద్రుత మైనపు డదియే చూపుట యుక్తము. ప్రత్యేకతను స్పష్టతకై వివరించుకొనవచ్చును.

కావున నుత్వలోపము లేనపుడు వీనియందలినకారము ద్రుతము కాదు. పైపరుషము లట్లే యుండును. కనుపాప, చనుకట్టు మొ. 'ను' ద్రుత మన్నచో నుడితొలిహ్రస్వముమీఁదిది గావున లోపింపకున్నను సరళాదేశాదులు రావలయును గదా. కంబాప చంగట్టు అని కావలదా? ఇట నకారముపైఁ గొన్నియెడల నైన ద్రుతకార్యములు కల వేమో కాని, న్నునులపై మాత్ర మెటను

www.mohanpublications.com
లేవు. (నుగాగమ మైన కన్నుఁగవ.) అట్టియెడల విభాషకు వ్యవస్థ చేసి బిందువు వారింపఁదగు నేమో కాని సరళాదేశ మెట్లు వారింపఁబడును? పైఁగా 'ను' అను ద్రుత మట్లే నిలిచియున్న నయ్యది స్వత్వ మగును. సమాసమున స్వత్వ మెట్లు? ఇవి ద్రుతములు గా వనుట యుచితము. అందుకే సూరి సూత్రాంధ్రమున రెండుచోట్ల నుల్లోపమును బేర్కొనుటయే కాక బాల.లో నుల్లోపము చేసిచూపెను.

కాఁగా నిట నువర్ణము ద్రుతము కాదు. కానీ స్వరలోపానంతరము నకారము మాత్రము ద్రుత మయినది. 'నువర్ణంబు ద్రుతం' బని సూత్రించిన నిట్టివి సంగ్రహింపఁబడుట కవకాశము గలదా? వచ్చెను అనుచో నువర్ణము ద్రుతము గావున స్వరలోపానంతరము నకారము ద్రుతమె యైనది. ఇట 'కను' అనుచో నువర్ణము ద్రుతము కాదు. కావున స్వరలోప మైనపిదప నకారము ద్రుత మగుట కవకాశ మేది? ఇట్టివి 'నువర్ణంబు ద్రుతం' బని సూత్రించుచో సిద్ధింపవు గావున 'నకారంబు ద్రుతం' బనుట యుక్త మగును. కన్ మొ. వానిని వలెప్రభృతులలోఁ జేర్చుకొనవలసియుండును. (ఇట్లే ఏని(ఏనియును)–ఏన్–ఏ మేఁ గర్మము)

కన్+దోయి అనుబాల.స్థలమున నది శబ్దగతనకారము గా దనియు నాగమ మనియుఁ గొందఱు భావించిరి. అవి యెల్ల విమర్శించుట కిటఁ దావు లేదు. గ్రంథాంతరమునఁ జూడఁదగును.

'కొన్నియెడల ద్రుతంబుమీఁద నకారంబు కానంబడియెడి' ననుచోట నయితము కేవలనకారమే విహితము. కాఁగా నిట్టివానిని గూడ సంగ్రహించులక్ష్యముతో సూరి 'నకారంబు ద్రుతం' బని చెప్పియున్నపుడు 'నువర్ణంబు ద్రుతం' బనుట యొప్పు ననిపింపదు.

కందో యీత్యాదులనుబట్టియే సూరి శబ్దగతనకారమును ద్రుత మని కొన్ని యెడల నేని భావించియున్న, నయ్యది యవసర మని నిర్ణయింపఁజాలము.

సూత్రాంధ్రములో కన్గవ చన్గవ ఇత్యాదులలో ద్రుతత్వము లేమి బిందువు రా దనెను. బాల.లో బిందువు జూపినను నట కన్గవ అనురీతివానిని జూపలేదు. మఱి యిది ద్రుత మను టెట్లు?

అరయ గన్గవ చన్గవ యనెడిరెండు – నుడుల పొల్లులు బిందుతను గని ప్రాస సంగతి సంధిగత మగుఁ గంగవ యనఁ – జంగవ యన బిందుయతి యెసంగ నెందు (ఆనంద–3–76) అనుచో నధర్వణచ్ఛందమునుండి యీ పద్య మొసంగఁ

www.mohanpublications.com
బడినది. ఇందు గంగన, చంగవ అనురూపము లంగీకరింపబడుటయే యీపద్య మొసంగcబడినది. ఇందు గంగవ, చంగవ యనురూపము లంగీకరింపcబడుటయే కాక (నాల్గవపాదమును గా దన్నను) మూcడవపాదములోc బ్రాసయతిస్థానమునc బ్రయుక్త మైనది. దీనినిబట్టి నాల్గవపాదమునను బ్రాసయతి యుద్దిష్ట మైన దనవచ్చును. కాని దీని కిది యొక్కటి దప్ప నిం కొకప్రమాణ మెదియో తెలియదు. నిఘంటువు లిట్టివి చూపలేదు. (చన్గవ. సూ.ని. 40)

కన్నుcగవ – కనుcగవ – కన్గవ (వాల్గంటి) అనరీతిగా నీరూపములు మార్గాంతరమున సాధింపcబడును. రమ. తలంcచినట్లు కందోయి యనురూపమును సాధించుటకు ద్రుతత్వాంగీకార మిట ననవసరము.

అయినను శబ్దగతనకారము ద్రుతముగా భావింపని వి.వి. 'వినా ద్వితీయం స్యా దస్మదాత్మనో స్స్వన్తయో రపి – నో రన్య స్యాపి సర్వ స్యా ద్బహుళం సత్ప్రయోగతః అని శబ్దగతనకారమునకును బహుళముగా ద్రుతకార్యము లంగీకరించెను. కావున నదే విధముగా నిచ్చోట సైత మట్టివిధాన మొకటి ప్రత్యేకముగాc జేసికొని (ఆయవసరము గానరాదు, కాని యాయారూపములను సాధించుటలో లాఘవము ప్రయోజన మనcదగును) శబ్దగతనకారమును ద్రుతముగా నంగీకరింప కుండుటయే యుక్తము. 'కొన్నియెడల ద్రుతంబుమీcద నకారం' బనుచో టొక్కటి విలక్షణముగా నుండును. నకారం బనుదానిచే ద్రుతము గ్రహింపcదగును. అట్టియెడc బ్రయోగానుసారముగా నయ్యది గ్రాహ్యము గావున స్వత్వము లేకుండుటను గుర్తింపవచ్చు. 'ద్రుతంబుమీcదిద్రుతంబునకు స్వత్వంబు లే' దని (ఆం.శ.శా.) సూరియే చెప్పెను.

కాcగాc బ్రత్యయాగమావ్యయాత్మక మైయుత్వవిశిష్టం బగునకారంబు ద్రుతం బనువివరణమే ద్రుతస్వరూపమును జాలవఱకు సంగ్రహించుచున్న దనవచ్చును.

దీనివలన ద్రుతవిషయక మైనయెఱుకకు ద్రుతప్రకృతికములవిధానము నాశ్రయింప నక్కఱ లేదు. (తానునేనులనువర్ణము సైతము ప్రత్యయమే కావున నీపక్షమునను దానిద్రుతత్వమునకు బాధ లేదు) బాల.లో ద్రుతప్రకృతికముల పట్టికను జూచి యందుc బేర్కొనcబడియున్నచో నాచివరినువర్ణము ద్రుత మని తెలియవలసినదే కాని వే ఱాధారము లేదు. ఉదాహరణమునకు – నాచేతను. నకారంబు ద్రుతం బనుసామాన్యలక్షణముచే నిం దేది ద్రుతము? మొదటిదా?

www.mohanpublications.com
చివరిదా? చివరి దాగమనువర్ణమే. కాని ఆగమనువర్ణము ద్రుత మనుట కట నాధారము లేదు. కావున నిట ద్రుతము నెఱుగుట యెట్లు? ద్రుతాంతము లైన పదము లనుసూత్రము నొద్ద 'ప్రథమా కయి పట్టియొక్కేతరము లయినవిభక్తు' లని వివరించెను. కావున, నిది యట్టిది యవుటచేతను ద్రుతప్రకృతిక మనఁగా ద్రుతాంతము గావునను దీనిచివర నున్ననువర్ణము ద్రుత మని తెలియవలసి యుండును. సంధిపరిచ్ఛేదమునం దాయాచోట్ల నుగాగమము విధింపఁబడినది. కానీ యవి ద్రుతము లనుట కాధార మేమి? ఏసూత్రముకడనో దానికి ద్రుతమునకు నగుకార్యములు వచ్చుటను గూర్చి దానిద్రుతత్వమును జ్ఞాపితము చేసికొనవలసి యుండును.

ఇంతటి క్లిష్టకల్పన మేల? శబ్దమునం దెల్లెడల నున్ననకారము ద్రుతము గాదు. 'నకారంబు ద్రుతం' బని సాధారణముగాఁ జెప్పుటకంటె దాని యసలు స్వరూపమును స్పష్టముగా నిరూపింపవచ్చును గదా. ద్రుతప్రకృతికముల వివరణముచే (గళలను దెలియుటయుఁ బ్రయోజనాంతరమే) ద్రుతప్రకృతికము లేవో తెలియును. వాని ననుసరించి ప్రత్యయాగమావ్యయాత్మక మైననువర్ణంబు ద్రుతం బనియుఁ దెలియవచ్చును. కానీ యాయంశమును స్పష్టముగాఁ జెప్పవచ్చును గదా.

'విభక్త్యాగమచార్థో ను ర్ద్రుతః' అని చెప్పియు సూరి మఱల వెనుకకుఁ దగ్గుట లోనిప్రయోజనవిశేష మేమి? వలె ప్రభృతులలో నవ్యయావయవ మగునకారము ద్రుత మగుట కావలెను. చార్థక మవ్యయమే ద్రుతము గాఁగా, వలె ప్రభృతులలోని నువర్ణ మవ్యయము గాదు. అవ్యయావయవము.

ఇట సూత్రకర్త వివరణమును చూతము.

ప్రత్యయాత్మక మైననకారమునకు వ్యాకర్త తాను, నేను మున్నగున వుదాహరించెను. దీనిం గూర్చి ఘం. 'తాను నేను పదములయందలి'ను'వర్ణము ద్రుత మనుట ప్రయోగవిరుద్ధము. పూర్వలాక్షణికమతవిరుద్ధ (7) మన్నది. వఝల వారియాయభిప్రాయము సంగతము గాదు. (చూ.బా.సూ.) చింతామణివికృతి వివేకములమతమునను తానునేనులు ద్రుతప్రకృతికములే యని గ్రంథాంతరమున స్పష్ట మగును.

www.mohanpublications.com

ఇయ్యవి ప్రథమాంతము లగుటచేతనే సూరి ప్రత్యేకముగా 'తాను,నేనులు ద్రుతప్రకృతింబు' లని చెప్పెను. వలెన్ మొద లగునవ్యయములకు సైతము సుప్రత్యయము చేసి, స్త్రీసమత్వమునుబట్టి లోపింపఁజేయగా నవి ప్రథమాంతములే యవును. అవి ద్రుతప్రకృతికములు గావా?

ఆగమమునకు సూత్రకర్త నన్నును, నాచేతను, చదువుచును, చదువుడును, అనునవి యుదాహరించెను. ఇందు నన్నును అనుచోట 'ను' ప్రత్యయమే కాని యాగమము కా దని ఘం. పేర్కొన్నది. బహుశః ప్రౌఢవ్యాకర్త చింతామణి ననుసరించి చెప్పియుండవచ్చును. 'న్నుమ్మూ హ్రస్వ శ్చాదే రమి శసి చ' అనుచో విభక్తిపరిణామముచే న్నుమ్ము లమ్మస్సుల కాదేశములు కాఁగా (న న్నేలె – మ మ్మేలె) 'అన్యే ద్రుతప్రకృతయః' అని ద్రుతము చేరఁగా, నన్నును అని యగును. ఈనువర్ణ మాగమమే కద. (చింతామణిలో 'అన్యే ద్రుతప్రకృతయః' అని యాగమ మగునది నువర్ణ మని చెప్పవలయుట విశేషము. చును, డునులలోను బ్రౌఢవ్యాకర్త మత మిట్లు చెప్పవలసియుండును)

చదువుచును, చదువుడును అనుచోటినువర్ణ మాగమము గా దని కు.పం. స్పష్టము చేసినది. 'ఈరెండింటియందలినకారమును బ్రత్యయావయవ మగునే కాని యాగమ మనుటకు వీలు లేదు. (కు.పం.12)

కానీ తత్త్వ. 'చున్ డున్ అనునవి పూర్ణముగా ప్రత్యయములే యన్నచో చునువర్ణకంబు డునువర్ణకంబు లేదా చున్వర్ణకంబు, డున్వర్ణకంబు అనియే విధించి యుండును. చింతామణి ననుసరించి బాలవ్యాకర్తయు నిందు 'ను' అనుదాని నాగమముగానే విధించెను (12) అన్నది. ఈయభిప్రాయమునే సర్వ. కూడఁ. (43) బేర్కొన్నది. చున్వర్ణక మనుటలో అంచున్నాడు, అంచున్ అనుచో నిబ్బంది గలుగును గావున నట్లు చెప్పలే దని రమ. (385) పేర్కొన్నది. డున్వర్ణక మనఁ దగినను బూర్వోత్తరసూత్రముల ననుసరించి డువర్ణకంబు ద్రుతాంతం బని చెప్పినట్లు (385) రమ. స్పష్టము చేసినది.

'ను' ఆగమముగాఁ జెప్పిన దనుట కాధార మేమియో తత్త్వ. చూపలేదు. 'చువర్ణకంబు ద్రుతాంతంబు' 'డువర్ణకంబు ద్రుతాంతం' బనురీతిస్థలములలో ద్రుతాంతం బనునది విశేషణము. కావున ద్రుతాంత మైనచువర్ణకం బనురీతిగనే యర్థము చేయవలె. ఇట ద్రుత మాగమ మగు నని చెప్పఁబడిన దనుట కాధారము

www.mohanpublications.com
లేదు. చును, డును మొత్తము ప్రత్యయమే యని గ్రహింపవలె నను (కు.పం.) అభిప్రాయ ముచితము. (ఘం.8) కానీ ప్రౌఢ. చింతామణినే దృష్టియం దుంచుకొని యిట్లు చెప్పియుండవచ్చును. అపు డీనువర్ణ మాగమమే యగును. (కు.పం.12) దువర్ణకమును జింతామణి వికృతివివేకములు విధింపకున్నను మిగిలినవాని సామ్యమున నిటఁ గూడ నువర్ణ మాగమమే యైన దని చింతామణిపక్షమునఁ బ్రౌఢ. ఊహించియుండును. అపు డివి యాగమమునకు లక్ష్యములు గాఁగలవు.

కానీ బాల.ప్రక్రియను జింతామణిప్రక్రియ నిట్లు కలిపివేసినచో శాస్త్రము నందుఁ దడఁబాటున కవకాశ మేర్పడును.

ఉన్నాను ఇత్యాదులం దుకారమునకు లోపము గలుగ దని సూత్రకర్త పేర్కొనెను. ఇది 'అవసానంబునం' దనుసూత్రములోని విభాషాపదముచే సిద్ధించుచున్నట్లు సర్వ. పేర్కొన్నది. (43) అవసానంబునం దనుసూత్రము (బాల.సంధి.20) 'బహుళంబుగా నగు' నని చెప్పుచున్నది. విభాష యనుట పొరపాటు. బహుళశబ్దముచేత నీయభావమును సాధించుకొనవచ్చును.

ఉన్నాను ఇత్యాదులలో ఉకారమునకే కాక ద్రుతమునకును, నట్లే చదువఁ గలను ఇత్యాదులలోను ద్రుత(స్వర)మునకును లోపము లే దని ఘం. (8) పేర్కొనుట విశేషము.

## అకప్రత్యయాంతము

### 8. అకప్రత్యయాంతావ్యయంబు కళయ.

సూత్రకర్త వ్యతిరేకార్థకభూతకాలికాసమాపకక్రియ యని వివరించుటచే అక ప్రత్యయాం తావ్యయ మనఁగా 'కజి వ్యతిరేకక్త్వార్థంబునం దగు' నను సూత్రముచేఁ జెప్పఁబడిన కజిప్రత్యయము చివరఁ గలిగిన దని గ్రహింపవచ్చును. 'వ్యతిరేక క్త్వార్థంబునందు కజి యగు' నని సుగమ.లో సూరి సూత్రము తిరుగఁబడినది. కజ్యంతము లనవలసియుండఁగా అకప్రత్యయాంత మనుట తగ దని సుబో. 14, తత్త్వ.14, సర్వ.50. ఘం.10. పేర్కొన్నవి. అక అనుటలోని యిబ్బందిని గూర్చి తత్త్వ. 'పూర్వమున నుకార ముండినచో నయ్యది అకారముగా మారును. ఇంక నేవర్ణ మున్నను అకారముగా మాఱదు. తొఱంగనీక, లేక మున్నగు

www.mohanpublications.com
నుదాహృతస్థలముల 'అక' అనునాకారముతోఁ బ్రత్యయము కానరా (15) దన్నది. సుగమ. దీని ననువదించినది. ఇందుఁ గొంత సమంజసము గాదు. ఈక – లేక అనుచోఁ గూడ ఇచ్చు+క, కలుగు+క అని ముం దుకార ముండును. పిదప కజీయందలి జిత్త్వముచేతఁ బ్రత్యేకవిధానము ననుసరించియు ధాతువులకు ఈ, లే యనునాదేశము లగును. కావున ముం దుకార మున్న నకార మగు నని సామాన్యముగాఁ జెప్పుట కుదురదు. ధాతువునుకారమునకు మాత్రమె యత్వము వచ్చును. కావుననే వినకువె – వినకురె యనుస్థలములందు వుజీ, రుజీ పరకత్వమున నుత్వమున కత్వము రాలేదు. ఇట్లు జిత్త్వమునకు విశేషప్రయోజనము లున్నవి. అత్వమును మాత్రమే చెప్పుట తగదు. 'క్త్వార్థే తు వ్యతిరేకార్థే' యను వి.వి.లక్షణముచే కప్రత్యయ మగుచో 'వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యాత్' అని చింతామణి వ్యతిరేకార్థమున నత్వము మాత్రము విధించినది. దాని ననుసరించి ప్రౌఢ. 'అక' అని చెప్పియుండును.

'అభావే ऽకః' అనుబార్హస్పత్యసూత్రము నథర్వణుఁడు త్రిలిఙ్గశబ్దానుశాసనము లోఁ జూపెను. వ్యతిరేకక్త్వార్థములో అక ప్రత్యయవిధానము స్పష్టముగా నిందుఁ గాననగును. (సా.త్రి.శ.క్రియ.119)

కాని సమగ్ర మగుప్రణాళికతో నున్న బాల.పద్ధతి నుపేక్షింపవలసిన యవసరము లేదు. సారాంశముగా అకప్రత్యయ మనరా దనువ్యాఖ్యలనిర్ణయ ముచితమే.

ఇట్టికజ్యంతము 'కళయ' అని సూత్రము చెప్పుచున్నది. చివరి యవధార ణార్థకముచే నీయది ద్రుతప్రకృతిక మనునభిప్రాయము నీసూత్రము తిరస్కరించుచున్న దనుట స్పష్టము. ఇది ద్రుతప్రకృతిక మని భ్రమియించెదరు. అని సూత్రకర్తయుఁ జెప్పెను.

ఇట్లు భ్రమించినవా రెవ్వ రన్నది ప్రశ్నము. కు.పం. 'వ్యతిరేకక్త్వార్థకము ద్రుతప్రకృతిక మని బాలసరస్వతీయమునఁ జెప్పఁబడియున్న (13) దన్నది. 'క్త్వా=ప్రకాశించి, వరించి, ఇత్యాదిక్త్వాప్రత్యయాంతములును కళలు (బా.స.12) అనుటచే బాలసరస్వతి వ్యతిరేకక్త్వార్థకములను ద్రుతప్రకృతికము లని తలఁచిన ట్లీవ్యాఖ్య యెంచియుండవచ్చును. కానీ యటనే పిదప 'ఊరక, చేయక అనునవి

www.mohanpublications.com
క్త్వాప్రత్యయార్థము లేదు. మఱియుఁ బ్రాఁదెనుఁగున నే మైనా ఉంటే ఆదిశబ్ద మున్నది గనుక కళాప్రదేశములుగాఁ దెలియున (12) దని 'చేయక' యనునది క్త్వార్థకమే యనియు నిట్టివి కళలే యనియుఁ బేర్కొనెను. దీని ననుసరించియే యహెూ. 'క్త్వార్థః – పోయి, వచ్చి, ఊరక, చేయక ఇత్యాదయః(254) అని వ్యతిరేకక్త్వార్థకములను క్త్వా అనుదానిచేతనే చింతామణియందు సంగ్రహించెను. కావున బాలసరస్వతి వ్యతిరేకక్త్వార్థకములను గళ లనియే చెప్పినట్లు గ్రహింపఁ దగును.

ఈభ్రమ తె. వ్యా.లోఁ గానవచ్చును. 'కొట్టక – చేయక అనునవి మొదలుగా గల వ్యతిరేకక్త్వాప్రత్యయాంతములు కళలలోను ద్రుతప్రకృతులలోను జేరుచున్నవి. (తె.వ్యా. 34) అని యిట్లు ప్రత్యేకముగా వ్యతిరేకక్త్వార్థకములను మాత్రము కళాద్రుత ప్రకృతికములలోఁ జేరు ననుటచే నివి ద్రుతక్రృతికము లనుట తె.వ్యా. భ్రమయే.

త్రిలిఙ్గశబ్దానుశాసనములో (ద్వితీయాద్యుత్తమా శ్చాపి లడంగాంతా అ)కాదయ స్సంకీర్ణా స్స్యుః పరే నాన్తా ద్రుతప్రకృతికా మతాః, అనియును, (చూ.త్రి.శ.పుట.68) సారస్వతత్రిలిఙ్గశబ్దానుశాసనములో 'ద్వితీయాద్యుత్తమ లడకాంగనంతాదయ స్సంకీర్ణాః (సంధి.24) అనియు, వైకృతచంద్రికలో 'అందు కి కు చు కా వా' (సంధి.9) 'అందుః, జమాదేశౌ కికూ చ, వర్తమానే చువర్ణక శ్చ, క్త్వాదేశః క శ్చ సద్రుతసంజ్ఞా వా స్యుః' అని క్త్వాంత మగు(అ)కప్రత్య యాంత మును వైకల్పికద్రుత ప్రకృతికముగాఁ బేర్కొన్నవి. ఆయభిప్రాయమును గూర్చి ప్రౌఢ.ఇట్లు పేర్కొని యుండవచ్చును గూడ. దీనిని అకప్రత్యయ మనుట ఆగ్రంథములందుఁ గలదు.

కానీ యీభ్రమను వారింపవలసినయవసరము ప్రౌఢ.కుఁ గానరాదు. సూరియే 'ద్రుతప్రకృతులు గానిశబ్దములు కళ' లని చెప్పి కళలలో 'గొట్టక, తిట్టక' యని యుదాహరించెను. ఇందు 'కొట్టక' యనునది తె.వ్యా. వికల్పముగా ద్రుతప్రకృతిక ముగాఁ బేర్కొన్నదే. ఆ 'కొట్టక' యనుదానినే తెచ్చి చెప్పి, తిట్టక యుండఁగనే గురుమూర్తిశాస్త్రియభిప్రాయమును సూరి సముచితముగాఁ దిరస్కరించెను.

ఇంక నీప్రౌఢ. ప్రత్యేకముగా సూత్రింపకుండఁగనే యుద్దిష్టార్థము సిద్ధ మై యుండుటచే నీసూత్రము స్పష్టతకు మాత్రమే యని చెప్పుకొనవలసియుండును. బాల.లో వ్యతిరేకక్త్వార్థకము కళ యని చెప్పుటలో నస్పష్టత యేమియు లేదు.

www.mohanpublications.com

ప్రౌఢ. ఇట 'లేకను. ఇది ద్రుతాంతముగా నుండుటవలనఁ గొంద ఱయ్యది ద్రుతప్రకృతిక మని భ్రమియించెద' రన్నది. అనఁగా లేకను అనునది ద్రుతాంతమే కాని ద్రుతప్రకృతికము గా దన్నమాట. బా.సా.పే. 'పోలెన్ ఇత్యాదులు ద్రుత ప్రకృతికములు. దక్కుం గలవి ద్రుతాంతములు నయ్యెడి' ననుటను వఝలవారు తిరస్కరించుచు (91) ద్రుతాంతములకు ద్రుతప్రకృతికములకుఁ గల భేదమును నిరూపించిరి. (వ్యా.సం.స.92) సముచ్చయాద్యర్థక మైన 'ను'శబ్ద మంతమందుఁ గల(కళ)ది ద్రుతాంత మనియు, సహజద్రుతాంతము ద్రుతప్రకృతిక మనియు వఝలవారియభిప్రాయము సారముగా గుర్తింపనగును. ద్రుతాంతములు ద్రుత ప్రకృతికములు ననునవి వే అని భావము. సూరి 'ద్రుతాంతము లయినపదములు ద్రుత ప్రకృతికము' లని సూత్రించి, నాచేతన్, అయ్యున్ అనురీతిగా నీరెండింటిని గలిపియే యుదాహరించెను. ఈయభిప్రాయము చింతామణి కనుగుణ మై సమంజస మైయున్నది. ద్రుతాంతములు (ద్రుతోపజీవులు) అనురీతివిభాగ మనవసరము. అనర్థకము గూడ. (చూ.బా.సూ.) సముచ్చయాద్యర్థకనుశబ్దాంతము గూడ ద్రుతప్రకృతికమే యనుచో – 'లేక' అని యున్నపుడు కళ. ఎ ట్లేని 'లేకను' అని యైనపు డిది ద్రుతప్రకృతికము. కావున ద్రుతప్రకృతికములలోను గళలలోను జేరు నన్న తె.వ్యా. అభిప్రాయము సమంజసమే గదా యనవచ్చును. కాని యిట్టిస్థితి వ్యతిరేకక్త్వార్థకమున కొక్కదానికే కాదు. అయ్యున్ అని సూరి యుదాహరించెను. అయి కళ. అయ్యున్ ద్రుతప్రకృతికము. కావున క్త్వార్థకమును వికల్పముగా ద్రుతప్రకృతిక మగు ననవలయును గదా. ఇవియే యేల. రాముఁడును, కృష్ణుఁ డును అనురీతిగాఁ గళ లన్నియును నీనుశబ్దము చేరుటచే ద్రుతప్రకృతికములే యగును. అట్టియెడలఁ దెలుఁగునఁ గళాద్రుతప్రకృతికవిభాగ మెట్లు? నిత్యద్రుతప్రకృతికములు, వికల్పద్రుతప్రకృతికములు ననవలయునా? అ ట్లైనను వ్యతిరేకక్త్వార్థకములు మాత్రమే ద్రుతప్రకృతులును గళలు నగు ననుట సంగతము గాదు.

ఇట్టివానిని ద్రుతప్రకృతికము లన్నసూరియభిప్రాయమును గూడ ప్రౌఢ. తిరస్కరింపఁదలచినచో సూరి ద్రుతప్రకృతికములకుఁ జెప్పినద్రుతకార్యములు ద్రుతప్రకృతికములు గానియీద్రుతాంతములకు రా వీలు లేదు. గాన ద్రుతాంత ములపై నాకార్యములను బ్రత్యేకముగా విధింపకుండఁగనే ఊఱకం దిగిచి, చిగురుఁ

www.mohanpublications.com
గొమ్మం జేవ యిత్యాదిరూపములు చూపుట యెట్లు?

ఇటఁ దత్త్వ. 'లేక అనునది నువర్ణముతోఁ జూపట్టుటచే నిట్టియవ్యయములు ద్రుతాంతము లని కొందఱు భ్రమపడుచుందురు. అట్టిభ్రాంతిని బోగొట్టుటకై యీసూత్రము రచింపఁబడె' (14) నన్నది. ఇది సూత్రకృన్మతవిరుద్ధము. ద్రుతాంత మగుటవలన ద్రుతప్రకృతిక మని భ్రమింతు రని సూత్రకర్త వివరించుచుండఁగా నిది ద్రుతాంత మన్నదే భ్రమ యని చెప్పఁబూనుట యుక్తము గాదు. ప్రౌఢ. వ్యాకర్తయే ద్రుతాంత మనెను. అనక తప్పదు. ఏల యన నవ్యయాత్మక మైన నువర్ణము ద్రుత మని ప్రౌఢ. గూడఁ జెప్పెను గదా. మఱి తదంతము ద్రుతాంతము గా దనుట యెట్లు?

సర్వ. లేకను ఇచ్చటి 'ను' సముచ్చయార్థక మైన'ఉను'లో తొలివర్ణము లోపింపఁ గా మిగిలియున్నరూప మనియు, అర్థవిశేషమునఁ గలిగె ననియుఁ బ్రౌఢ.కారుని నిశ్చయ'(50) మన్నది. సముచ్చయార్థకము 'ఉను' శబ్ద మనుటయు, నందలి తొలివర్ణము లోపించె ననుటయుఁ, బైఁగా నయ్యది ప్రౌఢ.కారుని నిశ్చయ మనుటయు నసంగతములు. శబ్ద.116 సూత్రము సముచ్చయాద్యర్థవిశేషము లందుఁ జెప్పినది, 'ను'శబ్దమునే కాని 'ఉను' శబ్దము కాదు. ఇంక నయ్యది కళ లగుననుదంతశబ్దములమీఁద యువర్ణపూర్వకముగా విభాషగా వచ్చు ననెను. విభాష యనుటచే యువర్ణపూర్వకము గాకయె యిట నుశబ్దము వచ్చిన దనుట సూత్రకర్తమతముగాఁ జెప్పవలసియున్నది. సముచ్చయార్థకము సూత్రకర్త పేర్కొన్నట్లుగా నుశబ్దమే కాని 'ఉను' శబ్దము గా దని, లేక+ఉను అనుచో సంధి వచ్చిన లేకును అనియో, సంధి రానిచో లేకయును అనియో కావలెను గాని ఉవర్ణలోపమునకు నాధార మేమి? కావున ఉనుశబ్ద మనుట సరి గాదు.

లేకను అనుచో నువర్ణము అర్థవిశేషమం దైన దనియు నర్థవిశేషము తెలియనివా రది ద్రుతప్రకృతిక మని భ్రమింతు రనియు సర్వ. పేర్కొనుటయు సమంజసము కాదు. సూత్రకర్త 'లేకను' అనుచోట నుశబ్దము పాదపూరణార్థమునం దయిన దని చెప్పుట నట గమనింపవచ్చును. పాదపూరణార్థమునందు వచ్చె నని సూత్రకర్తయే చెప్పుచుండఁగా నర్థవిశేషమునం దయ్యె ననుట యెట్లు? పాదపూరణ ములందలిపాదపూరణార్థము నర్థవిశేషమునకు భిన్నముగా నేల చూపెను.

www.mohanpublications.com

ద్రుతాంతముగా నుండుటవలన ద్రుతప్రకృతిక మని భ్రమింతు రనుటలో ద్రుత మంతమం దున్నది గదా యని వ్యతిరేకక్త్వార్థకము ద్రుతప్రకృతిక మను కొనరా దనియు నది సహజముగాఁ గళయే యనియు నట ద్రుతాంతముగా గన్పించుట నుశబ్దము చేరుటవలనఁ గావున నది ద్రుతప్రకృతిక మైనను వ్యతిరేక క్త్వార్థకము సహజముగా ద్రుతప్రకృతిక మని తలంపరా దనియు సూత్రకర్త తలంచె నేమో. అట్టియెడల ద్రుతాంతత – ద్రుతప్రకృతికత యనునవి భిన్నములుగా సూత్రకర్త తలఁచె నని చెప్పవలసినయవసర ముండదు.

'రాకన్ మానవు హానివృద్ధు' లనుచో 'రాకన్' అనుదానిని వ్యతిరేకక్త్వార్థక ముగాఁ గాక కృదంతముగా సమన్వయింపఁదగు నని కు. పం. పేర్కొన్నది.(13) ఇట్లు కృదంతముగా సమన్వయించుటలోఁ గ్లిష్టాన్వయ మేర్పడు నేమో యనిపించుచున్నది. లేకను అనుచోటవలె రాకను అనునది సైతము నుశబ్దాంతమే యనుట మేలు. ఇట్టిప్రయోగములు లేకపోలేదు గదా! ఊఅడకం దిగిచి అని యిట్టిదానిని సూత్రకర్తయే స్థలాంతరముననుు జూపియున్నాఁడు.

## తద్భవములు – అలఘురేఫము

### 9. తద్భవములందును నలఘురేఫము గలదు.

తద్భవములలోఁ గూడ నలఘురేఫము గల దని యర్థము. బాల.లో సూరి 'శకటరేఫము తత్సమతద్భవములందు లే' దని చెప్పెను. కావున నాప్రమాదమును సవరించుచున్నయీలక్షణము సముచితమే యని (58) సర్వ. పేర్కొన్నది. కానీ ఘం. సూరి యిటఁ దద్భవములలో నలఘురేఫ లే దన్నను "నిఘంటువులో కాఱియశబ్దము తద్భవ మనియు, నరుదుగా శకటరేఫము తద్భవములలోఁ గల దనియు సూరి వ్రాసెను. క్వచి త్తద్భవే ఽపి శకటో దృశ్యతే. కాన తద్భవములలో శకటరేఫ ముండనే యుండ దని కొందఱు సెల విచ్చుట సూరిహృదయమునకే విరుద్ధము. తద్భవములలో శకటరేఫ మరుదు గావునఁ దద్భవములలో శకట రేఫము లే దనులాక్షణికమతము నిట సూరి సూచించె నని గ్రహింపఁదగు" (19) ననె. సూరిహృదయమున కది విరుద్ధము గాకపోవచ్చును. కానీ యరుదుగ నైనఁ దద్భవములలో నలఘురేఫము కల దని గుర్తించినవాఁడు, ఇట లే దని

www.mohanpublications.com
చెప్పుట యుక్తమా? అరుదు గావున నరు దని చెప్పఁదగును గాని లే దనుట యేల? ప్రాచీనలాక్షణికు లంగీకరించిరి గదా యని యెల్లవిషయములను వారి ననుసరించియే చెప్పెనా? కావున సూరిహృదయ మెట్టి దయినను బాల.లో లే దని చెప్పియుండెను గావున దాని నిట్లె చెప్పినపూర్వలాక్షణికులమతమును సవరింపవలసియే యున్నది. (వై.పా.453. మొ.)

అహోబలుఁడు 'నను పాఱుశబ్దస్య యది తద్భవత్వం తర్హి గురురేఫః కథ మితి చే న్నైష దోషః. ఉక్కెఱ కఱకు మొఱకు ఇత్యాది తద్భవే ష్వపి చ తచ్ఛ్రవణాత్ అత ఏ వాథర్వణః లక్ష్యానురోధేన ఉచ్చారణస్య కల్ప్యత్వ మాహ' (కవిశి.432) యనెను. 'యది తద్భవత్వం తర్హి గురురేఫః కథ' మ్మనుప్రశ్న యేర్పడుటనుబట్టియే తద్భవములందు లఘురేఫము లేకుండుట యుక్తమును, సామాన్యము ననఁదగి యున్నది. కాఁగాఁ దద్భవములం దలఘు వుండుట యసాధారణ మని యహో. నిరూపించిన ట్లయనది.

కావునఁ దద్భవములం దలఘురేఫము గల దని సూత్రించుట యవసరము నుచితము నైయున్నది.

సూత్రకర్త చూపినవానిలోఁ గొన్ని దేశ్యము లని వఝలవారు నిరూపించిరి. ఉదా. పెఱ (వై.పా.450) గొఱ్ఱె (వై.పా.455) మొ.

కవిత్రయములో నన్నయయెఱ్ఱనలు తద్భవములలో నలఘురేఫము నసలే ప్రయోగింపలే దనియుఁ దిక్కన మాత్రము కాఱియ యనుచోఁ బ్రయోగించె ననియు వఝలవారు సిద్ధాంతము చేసిరి. (వై.పా.)

సూరియును 'ఇయకు మాఱుగ నామాంతంబున కెత్వం' బనుసూత్రమునొద్ద 'కాఱియ' యనుదానిని జూపెను. అది తద్భవముగా నిఘంటువులోఁ జెప్పినట్లు తెలియుచున్నది. (ఘం.19 బాల) – అయినను దద్భవములం దలఘువు లే దని యేల చెప్పెనో స్పష్టము కాకున్నది.

'క్వాపి సవర్ణే దృశ్యతే' యని క్వార్థకేకారసంధిని సూత్రాంధ్రమున నంగీకరించియు బాల.లో 'క్త్వార్థం బైనయిత్తునకు సంధి లే' దని చెప్పినట్లే తద్భవములం దలఘురేఫము గుర్తించియుఁ బేర్కొనక మానెనా? గుర్తింపలే దనలేము. నిఘంటువులోఁ జెప్పుటయే కాక యంతకు ముందే యహో. తద్భవములలో దీనియునికిని (అధర్వణసమ్మతముగా) బేర్కొన్నాఁడు గదా! క్త్వార్థ

www.mohanpublications.com
కేకారసంధి యన్నఁ గవిత్రయాదులలో లేమి ననుసరించి యసాధారణ మని చెప్పక మానుఁ గాక. తిక్కన కాఱియలో నలఘురేఫము చూపఁగా బాల.లోనే 'కాఱియ'శబ్దమును జూపుచునే తద్భవములలో లే దనుటవలన నట విరోధ మేర్పడుట లేదా? (అరుదుగా నైనను) కల దని చెప్పియుండిననే సముచితముగా నుండెడిది.

## లఘురేఫకు నలఘురేఫ

**దీర్ఘపూర్వక మగులఘురేఫము హ్రస్వపూర్వక మగుచో నలఘురేఫం బగు. (ముక్త.1)**

లఘురేఫకు ముం దున్నదీర్ఘము హ్రస్వ మగుచోఁ బిదప నాలఘురేఫ కలఘురేఫ మగు నని యర్థము. 'చేకూరు'– దీని నారాటాదులలోఁ జేర్చిన ప్రథమేతర దీర్ఘమునకు హ్రస్వ మయి, చేకురు అని కాఁగాఁ గృతహ్రస్వముమీఁద నున్న లఘురేఫ మలఘు వయి, 'చేకుఱు' అని యగును.

ఇట సర్వ. ఒక్కయెడ నని సూత్రమునందు నిబద్ధము చేయుట యవసరము. ప్రస్తుతసూత్రము రచనారీతిని 'గొరువంక' మున్నగుచోట్లఁ గూడ శకటరేఫము రావలసివచ్చును. అది ప్రయోగవిరుద్ధ (555) మన్నది. ఇది యథార్థము. ఆరయు అరయు, బేహారము బేహరము, పెండారము పెండరము ఇత్యాదిస్థలములం దిట్లు కృతహ్రస్వముపై నున్నలఘురేఫమున కలఘువు వచ్చుట లేదు. కావున నిద్దానిని సామాన్యము చేసి చెప్పుటకంటె 'ఒక్కెడ' ననుట యుచితము.

ఇట సర్వ. ఊరక అనుచో గూడ హ్రస్వము రాఁగా ఉరక మున్నగువిధముగా లఘువే యుండును గావున ప్రస్తుతసూత్రము నిరర్థక మనియు చేకూరు – చేకుఱు అని సూత్రించినఁ జాలు ననియుఁ (555) బేర్కొన్నది. దీనినిబట్టి చేకూరు అనుదానియందుఁ దప్పు నిం కెచ్చటను నీకార్యము లే దని యీవ్యాఖ్య భావించినట్లు స్పష్ట మగుచున్నది. కాని ఉరక అనుచో లఘురేఫ కల దనుట యుక్తముగా లేదు. ఊరక యుండక (సూ.ని.) అనుచో సాధురేఫ ముండగా ఉఱక ధనంజయుండు (సూ.ని.) అనునన్నయప్రయోగమున గృతహ్రస్వముపై నలఘురేఫమే యున్నది. అర్థము సమానమె (పలుకక). ఉరక అనుచో

www.mohanpublications.com
సాధురేఫముతోను సూ.ని. ప్రయోగములు చూపినది. కాని యివి (ప్రాస ఘటితములు గాకపోవుట య ట్లుంచి) యర్వాచీనములు నగుటచేఁ బ్రాచీనుఁ డై నన్నయప్రాసఘటితప్రయోగము ననుసరించి కృతహ్రస్వముపై లఘురేఫ మలఘు వైన దనియే నిశ్చయింపఁదగియున్నది. తరువాత నలఘురేఫస్థానమున సాధురేఫ తోడిప్రయోగము లేర్పడె ననుట యుక్తము.

కావున లక్ష్యాంతరము నుండుటచే చేకూరు – చేకుఱు అని మాత్రమే సూత్రించుట యొప్పదు.

ఘం. చేకురు అనులఘురేఫఘటితరూపములును బ్రయోగములలో నుండుటచే నిట నలఘురేఫము నిత్య మనుట సరి కా (257) దన్నది. చేకురు అని లఘు రేఫముతోడిరూపము ప్రయోగములలో నున్నది. అని బహువచనమునఁ జెప్పిరి గాని 'వలచేకుర బొమరిండ్ల' నని చూపిన సూ.ని. ప్రయోగాంతరము కనఁ బడలే దని చెప్పుచున్నది. ఇంకఁ జేకుఱు అనుశకటరేఫఘటితరూపమున కనేక ప్రయోగము లటఁ గలవు.

ఏది యే మైనను రేఫశకటరేఫములను గూర్చి నేఁడు నిర్ణయించుట మిక్కిలి కష్టము. నిర్ణయింపఁబూనిచచో నట్టిభేదమును నియతముగాఁ బాటించిననన్నయ భారత మొక్కటే ప్రమాణము చేసికొనవలసియుండు. ప్రాసఘటిత మవుటంబట్టి ఉత్తరహరివంశప్రయోగమును సూత్రకర్త యిచ్చియుండనోపు. ఇంకను నయ్యది నన్నయమతానుగుణమే కావున నట్లు చూపుటలో భేదము లేదు. అట్టియెడలఁ బ్రౌఢవ్యాకర్త యీయాదేశము నిత్యముగాఁ జెప్పుట దుష్టము గానేరదు. కానంబడి యెడి నని కాని, వైకల్పిక మని కాని, ప్రాయిక మని యేని చెప్పినను లక్షణము లక్ష్యానుగుణ మైయుండునా?

సూత్రమునం దనవసర మైనదైర్ఘ్య మేర్పడిన దని తోఁచుచున్నది. 'దీర్ఘపూర్వక మగులఘురేఫము హ్రస్వపూర్వక మగుచో' ననఁగా లఘురేఫమునకుఁ బూర్వ మున్నదీర్ఘము హ్రస్వ మగుచో ననియే గదా యర్థము. అనఁగా నయ్యది కృతహ్రస్వ మన్నమాట. అట్టియెడల 'నొక్కచోఁ గృతహ్రస్వముమీఁదిలఘురేఫంబున కలఘు రేఫం బగు' నని చెప్పుటలో ననవసర మైనదైర్ఘ్యము తగ్గియుండెడిది.

www.mohanpublications.com

# అలఘురేఫకు లఘురేఫ

**అలఘురేఫము లుప్తాచ్క మగుచో లఘురేఫం బగు. (ముక్త.2)**

శకటరేఫమునందలియచ్చు లోపించినపు డాయలఘురేఫము లఘురేఫ మగు నని యర్థము.

ఇట 'నాచ్ఛికంబులం బదమధ్యంబులనలడరలయుత్వంబునకు లోపంబు బహుళంబుగా నగు' (బాల.ప్రకీ.17) ననుసూత్రముచే నుత్వము లోపింపఁగాఁ బ్రస్తుతసూత్రముచే రేఫము లఘు వయి, 'తీర్చు' అని యగు. 'ఓర్చి భంగపాటు తీర్చికొనుము' అనుప్రయోగ మిట లక్ష్యము. ఇట్లె ఏఱు+లు-ఏర్లు మొ.

లుప్తాచ్క మనుటచే నచ్చు లోపింపనియెడ నలఘురేఫ మట్లే యుండు. తీఱుచు ఏఱులు మొ.

ఇట సర్వ. 'చేకూరు-లఘురేఫము, తీఱు-అలఘురేఫము అని కుండలీకరణ ములయందు వ్యాకర్త తెలిపెను. లఘురేఫ మన నేమో అలఘురేఫ మన నేమో యిక్కడఁ జూపవలసినయవసరము లేదు. పూర్వసూత్రమునందే యీప్రసంగము కలదు. అందులకై కా దనుకొన్నఁ దాను లక్ష్యమునందుఁ జూపిన ఓరుచు, తీఱుచు అనువానిని స్వస్వరూపముతోఁ బ్రదర్శించుట స్పష్టతకు సహకరించును. అంతే కాని పైలక్ష్యమునకు సంబంధము లేనియీప్రదర్శనము ప్రయోజనవంతము కా (557) దని విమర్శించినది.

సూత్రకర్త లఘు వేదో యలఘు వేదో చూపుట కిట్లు ప్రదర్శింపలేదు. అట్లు చూపుట కిట సంబంధము లే దనుటయు సరి కాదు.

ఇంతకు ముందుసూత్రమునుదాహృతిలో చేకూరు అనుచో మొదట (నాసూత్రము ప్రవర్తింపకముందు) లఘురేఫమే యుండుటచే నాయలఘురేఫమే యలఘు వైన దని చెప్పక తప్పదు. కావున నావిధాన ముచితమే. తీఱు ధాతువులో శకటరేఫ మున్నది. కావున నయ్యది లుప్తాచ్క మైనపుడు సాధురేఫ మయినది గావున నీవిధానమును సార్థక మనియు సూచించుటకే యిట్లు మొదటిరూపములఁ జూపెను. ఇ ట్లివి పైరెండుసూత్రములకును సంబంధించిన వగుటచేతనే యిటఁ జూపెను. ఈప్రసంగము పూర్వసూత్రమునొద్దనే కల దని సర్వ. తలఁచుట సరి కాదు. పూర్వసూత్రమునొద్ద చేకూరు అనునొక్కదాని ప్రసంగమే కలదు.

www.mohanpublications.com

అట్లు గాక చేకురు అనుదాని కచ్చుటను, తీఱు అనుదానికిచ్చుటను బ్రసక్తి గలదు గావున వీని నేసూత్రముకడ నద్దానింగాఁ జూపవలె నన్నను గొంత యిబ్బంది గలదు.

పై రెండు సూత్రములకు సంబంధించిన వి.వి. వచనముల నిట సూత్రకర్త చూపుచున్నాడు. 'లఘు ర్భవే ద్గురుః, కుత్రచి ద్గురు శ్చ లఘు స్తథా (తత్త్వ. గురు శ్చ లఘు ర్భవే' త్తని యిచ్చుట సరి గా దని యహో. చూపినకారికనుబట్టి గ్రహింపవచ్చును) యనుకారికార్థ మీరెండవసూత్రముకడనే పూర్తి యయినది. అనఁగా 'లఘు ర్భవే ద్గురుః కుత్రచిత్' అనుదానియభిప్రాయమును బూర్వసూత్రము చెప్పుచుండఁగా 'కుత్రచి ద్గురు శ్చ లఘు స్తథా' అనుదానియభిప్రాయము నీ రెండవసూత్రము చెప్పుచున్నది. కాఁగా రెండవసూత్రముకడనే యథర్వణ కారికార్థము పూర్తి యగుటచే నీకారిక నిచ్చుట చూపుటయే లాఘవము. (ఈ కారికార్థము నిట్లు నిరూపించినప్రౌఢవ్యాకర్త యొకేశబ్దములోఁ బర్యాయమున రెండురేఫము లుండ నగు ననురీతిని దీనికిఁ బూర్వవ్యాఖ్యాతలు చేసినయర్థము సరి కా దని సూచించుచున్నాఁడు. ప్రౌఢ. అభిప్రాయము యుక్తమే.)

అంతే కాక పైరెండుసూత్రములందు లఘ్వలఘురేఫము లలఘువును లఘువునుగా మాఱిన వని చెప్ప నేల? అనఁగా 'నాన్యేషాం వైధర్మ్యం లఘ్వలఘూనాం రయో స్తు నిత్యం స్యాత్' అనిచింతామణియును 'అనయో స్సంగతిం యస్తు కరోతి కవితాకృతౌ, అస్యా అత్యంతదోషత్వా ద్దుష్కవి స్స హి కథ్యతే' యని వి.వి. లఘ్వలఘురేఫములకు యతిప్రాసమైత్రిని దిరస్కరించినవి. (సర్వ. 556) కావుననే పైరెండుసూత్రములలక్ష్యములందును బ్రాసప్రయోగము ననుసరించి యవి పూర్వరేఫములనుటకు వల్లకా దని సూత్రకర్త వివరించెను. ఇ ట్టీలక్ష్యము లకును నథర్వణవచనముతో సంబంధము గలదు. కావుననే రెండవసూత్రముకడనే రెండులక్ష్యములను జూపుట యుక్తము లేనిచో నీచింతామణి వికృతివివేకముల వచనములును నీవివరణమును రెండుసూత్రములకడ జేయవలసియుండును. సూత్రకర్త చేకూరు, తీఱు అని రెండింటి నిట జూపుట సముచితమే యని ప్రకరణము నిరూపించుచున్నది.

ఇట నిట్లు చూపుటకు సంబంధము లే దనుటయు సరి కాదు. పూర్వరేఫంబులే

www.mohanpublications.com
యనుటకు వల్లకా దని చెప్పుచున్నాఁడు గావున పూర్వరేఫము లేవో తెలుపుట యవసరమే కదా.

అయిన చేకూరు అనుచో లఘురేఫము గల దనియు తీఱు అనుచో నలఘు రేఫము గల దనియుఁ బేర్కొనుట విశేషమా? యన నయ్యది విశేషము కాదు గనుకనే కుండలీకరణమునఁ జూపె నని గ్రహింపఁదగును. కావున స్పష్టతయే దానికిఁ బ్రయోజన మని సూత్రకర్తయే స్పష్టము చేసిన ట్లయినది.

కాగా వీని నిటఁ జూపుట యెంతయు నుచితము. కాన సర్వ. విమర్శించుటయే యుచితము గాదు. 'యవలలు లఘ్వలఘువులు మైత్రిం బొరయు రేఫంబులు పొరయ' వని సూరిసూత్రము పేర్కొనఁగా నీతఁడు చింతామణివికృతివివేకములను జూపుట వానిపై నీతనికి గలయనితరప్రామాణ్యబుద్ధిని స్పష్టము చేయుచున్నది.

## కారము

### 10. కారము క్షారశబ్దభవము.

కారము, కారో యనుప్రాకృతశబ్దముతో సమ మని (కటుః – కారో – కారము. బాల.సం.19) తత్సమముగా సూరి చెప్పెను. అది సరి గా దనియు 'క్షారలవణవర్ణనం చ' అనుస్థలమునుబట్టి కటుశబ్దపర్యాయముగా సంస్కృతమున క్షారశబ్దము గలదు. కావునఁ దెనుఁగునందలి 'కారము క్షారశబ్దభవ' మనియుఁ బ్రౌఢవ్యాకర్త పేర్కొనుచున్నాఁడు. కారము ప్రాకృతసమముగాఁ దత్సమ మని సూరి యభిప్రాయపడఁగా నయ్యది సంస్కృతభవముగాఁ దద్భవ మని ప్రౌఢవ్యాకర్త పేర్కొనెను.

సుబో. ప్రౌఢవ్యాకర్తయభిప్రాయము సమంజస మని తలఁచినది (16). కానీ కారము కటుశబ్దభవ మైనట్లు బాల.లో. 19 సూత్రపువివరణమునఁ గల (16) దనుట యుచితము గాదు. సూరి దీనిని గటుశబ్దభవ మనలేదు. అ ట్లన్నచో నయ్యది తద్భవ మగును. 19వసూత్రము 'సంస్కృతప్రాకృతతుల్యం బగు భాష తత్సమం' బనునది. ఆసూత్రమునందు వివరించుటచే నయ్యది తత్సమమే యవును గాని తద్భవము గాదు. పైగాఁ బ్రాకృతసమ మని సూరియే స్పష్టముగా జెప్పెను. ఇట్టితత్సమములను జెప్పునపు డాప్రాకృతమునకు మూల మైనసంస్కృత

www.mohanpublications.com
శబ్దములను సూరి చూపుచున్నాఁడు. అంతే కాని ప్రాకృతసమము లెల్లఁ దద్భవము లని సూరియభిప్రాయము కాదు. ఇంకఁ బ్రాకృతమందలి 'కారో' యనుదానికి 'కటు' మూలముగా నెంచవచ్చును. కాని కారమునకు మూలము కటు వనరాదు.

సూరి కటుశబ్దభవ మన్నట్లు తలంచి కటు అనుదానికంటె క్షార అనుదానికి కారము అనుదానితో సారూప్యము గలదు, కావునఁ గటుశబ్దభవ మనుటకంటె క్షారశబ్దభవ మనుట యుచిత మని సుబో. తలంచియుండవచ్చును. కానీ యట్టి సారూప్యమునుబట్టి నిర్ణయించుచో సంస్కృతమందలి 'క్షార' అనుదానికంటెఁ గూడఁ బ్రాకృతమందలి 'కారో' అనుదానికే కారముతో సారూప్య మెక్కువ. కావున బ్రాకృతసమ మనుట యుచితమే.

ఇట సుగమ. 'బాలవ్యాకరణమున సూరి సంజ్ఞ 19. సూ. కారము కటు శబ్ద భవ మనియు ప్రాకృతసమ మనియు వ్రాసెను. కటుశబ్దభవమే యను చిన్నయసూరి మతమే సమంజస మనియుఁ గొంద ఱందురు. (10) ఇది పరస్పరవిరుద్ధము. ప్రాకృతసమ మయి సంస్కృతభవ మగుట యేమి? ప్రాకృతసమ మై తత్సమ మైనయాశబ్దము సంస్కృతభవ మై తద్భవమును నయ్యె ననుట యుక్తమా? అయిన ప్రాకృతసమములు సంస్కృతభవములే యగుచో 'సంస్కృతతల్యం బగు భాష తత్సమం' బని సూత్రింపక ప్రాకృతతుల్యమునకును దత్సమసంజ్ఞ యేల విధించెను? కాఁగా సూరి దీనిని దత్సమముగాఁ జూపుటచే సంస్కృతభవ మనునభిప్రాయము సూరికి లేదు. ఆపిదప నీ సుగమ. దానిని సవరించుట కీవ్యాకర్త కారము క్షారశబ్దభవ మనుట తగు ననియు నిశ్చయించె నని పేర్కొని యాపిదప ప్రౌఢవ్యాకర్త కారము కారో అనుప్రాకృత శబ్దభవ మనదగును గాని క్షారశబ్దభవ మనఁదగ దనెను (10) ఈయభిప్రాయములు రెండును పరస్పరము విరుద్ధము లగుటయే కాక ప్రౌఢవ్యాకరణమున లేని 'కారో' యనుప్రాకృతశబ్దముప్రస్తావన సూత్రకర్త కంటఁగట్టుట యసంగతము నైయున్నది.

కారము క్షారశబ్దభవ మనుటకు సూత్రకర్త రెండు కారణములు చూపెను. మొదటిది యిందు సారూప్యము గానంబడెడి ననునది. దీని ననుసరించియే సుగమ. తత్సమతద్భవములను నిర్ణయించునపుడు వర్ణసామ్యము ననుసరింపవలె ననియు వ్యాకర్త నిశ్చయ మన్నది. సారూప్యముకంటె నర్థము ప్రధానము అర్థమునందు సామ్యమును ముందుగాఁ బ్రదర్శించి యాశబ్దమున సారూప్యమును

www.mohanpublications.com

బేర్కొనుట యుక్తము. సారూప్యమే ప్రముఖకారణ మైన క్షారశబ్దభవ మననేల సూరి చూపిన 'కారో' యనుప్రాకృతపదముతోనే కారమునకు సారూప్యము గలదే గద. (ఘం.11) స్తమ్భః (ఖంభో) కంబము అను నాకారసామ్యము లేకున్నను బ్రాకృతవ్యాకరణపద్ధతి ననుసరించి కంబము స్తంభశబ్దమూలకము. సంస్కృత భవము నని ప్రౌఢవ్యాకర్త తన వై.దీ.లో నంగీకరించెను. కంబము – గుంజే స్తంభః (వై.దీ.–25పుట) (వ్యాసంస.153) అని వఝలవారు సముచితముగా నిరూపించిరి. ఇట్టిదానిని నిర్ణయింపవలసివచ్చుచోఁ దత్త్వ. పేర్కొన్నట్లు ప్రాకృతమునందలి 'కారో' యనుపదము క్షారశబ్దభవ మైయుండు నని వ్రాయఁ దగును (19). (సర్వ.63) బా.గు.ప్ర (18) బా.పా.పే. (32) వ్యాఖ్యలు నిట్లే కారో అనుప్రాకృతమునకు మూలము క్షారశబ్ద మనుట వఝలవారు తిరస్కరించిరి.

వఝలవారు "స్మరకట్వో రీసరకారే. అనయో ర్యథాసంఖ్యం ఈసర కార ఇత్యాదేశౌ భవతః. కటుశబ్దే స్మరకట్వో రీసరకారా వితి కారాదేశే కారో ఇత్యాది రామవత్.' అనుప్రాకృతవ్యాకరణసూత్రములవివరణచొప్పునఁ బ్రాకృతమున కారో యనునది కటుశబ్దభవ మై యేర్పడెను. కావున సూరి యుదాహృతి సమూల మగుచున్న" (వ్యా.సం.స.152) దనిరి.

పైఁగాఁ దద్భవములలో వర్ణవికారములు పెక్కురీతులుగా నుండుట సహజము. 'వర్ణలోపాగమా నైకే సర్వస్మిం స్తద్భవే పదే' యని వి.వి. కూడఁ బేర్కొనియున్నది. (అహో.182)

పిదప నర్థమునందుఁ గలసామ్యమును స్పష్టము చేయుచు నియ్యది కటుశబ్దపర్యాయ మనియు 'క్షారలవణవర్జనం చ' యనుచో నిదియే యర్థ మనియుఁ బేర్కొనెను. క్షారశబ్దమున కీయర్థము లే దని వఝలవారు స్పష్టము చేసిరి. (వ్యాసంస.152, ఘం. 276) కాఁగా క్షారము కటుశబ్దార్థకము గాదు.

ఇట సర్వ. ఆంధ్రసంస్కృతనిఘంటువులయందు క్షారశబ్దమునకు కారము అనునర్థము కూడ సూచింపఁబడియున్నమాట వాస్తవము. కావున అర్థ నిర్ణయమునకై లక్ష్యాంతరములయవసర మెంత మాత్రమును లే (63) దని నిశ్చయించినది. అనఁగా క్షారశబ్దమునకుఁ గార మనునర్థము సుప్రసిద్ధము గావున దాని కొకలక్ష్యమె చూపవలసినయవసరము లే దని తాత్పర్యము. ఇది యుక్తముగా లేదు. ఈవ్యాఖ్య యేనిఘంటువులంబట్టి యిట్టిప్రసిద్ధిని గుర్తించినదో

www.mohanpublications.com
స్పష్టము గాదు. ఆంధ్రనిఘంటువు ల ట్లుంచి సంస్కృతనిఘంటువులం దెందు నిది లే దని అం.వ్యా.వి. (346) స్పష్టము చేసినది. ఎందే నుండుఁ గాక. అది ప్రసిద్ధ మవుట యెట్లు నిర్ణయింపఁబడును.

ఆంధ్రనిఘంటువు లన్నచో శ.ర. ఈయర్థము చూపినది. ప్రౌఢవ్యాకర్తయే శ.ర.కర్త యగుటయు సూ.ని., శ.ర.ప్రౌఢ.ల ననుసరించియే చెప్పుటనుబట్టియు నయ్యవి (ఈవిషయమున) ప్రమాణములు గా వని అం.వ్యా.వి. (346) పేర్కొనుట యుచితముగా నున్నది. శ.ర.లోఁ గూడ నీసూత్రకర్త క్షార మనుదానికిఁ గార మనునర్థమునకు నీయాపస్తంబసూత్రవాక్యమునే ప్రమాణముగాఁ జూపుట గమనింపవలెను. సూ.ని. కూడ నిదే చూపినది. ఆయర్థమునందుఁ బ్రసిద్ధ మగుట సంస్కృతనిఘంటువులయందే యుండుచో నిఘంటువువాక్యమునే ప్రమాణముగాఁ జూపియుండెడివాఁ డనవచ్చును. దీనింబట్టి కార మనునర్థమున క్షారశబ్దము నాంధ్రకవులును బ్రయోగింపలే దని యూహింపనగు నేమో యని తోఁచుచున్నది. (వ్యా.సం.స.152)

కావున నీ సర్వ. అభిప్రాయ ముచితము గా దనవచ్చును. కానీ యీవ్యాఖ్య యాతరువాత "ప్రాకృతమునందలి కారోశబ్దమునకు సంస్కృతమూలము కటు శబ్దమా, క్షారశబ్దమా యనుప్రశ్న మిగులును. కటుశబ్దమే యైనయెడల అర్థ సామ్యము గల దనవచ్చును. క్షారశబ్దమే మైనయెడల అర్థమున మార్పు కలిగె నని యనవలసివచ్చు" (63) ననుట విశేషము. క్షారశబ్దమునకుఁ గార మనునర్థము సూచింపఁబడియే యుండఁగా నది మూల మైనపు డర్థమున మార్పు కలిగె నన నేల? క్షారశబ్దమునకుఁ గలయితరము లగునర్థములు లేకుండుట యర్థమునందు మార్పుగా నీవ్యాఖ్య యెంచె నేమో.

ఎ ట్లైనను కారో యనుప్రాకృతశబ్దముతో రూపసామ్యము నర్థసామ్యము నుండుటచేఁ బ్రాకృతసమ మనఁదగు నని (64) సర్వ. పేర్కొనుటచేత క్షారశబ్దమునకుఁ గార మనునర్థము నీవ్యాఖ్య ప్రమాణీకరింపలే దనవలె.

ఒకవేళ క్షారశబ్దమునకుఁ గార మనునర్థ మున్న దన్నను నయ్యది యప్రసిద్ధ మని నిశ్చయముగాఁ జెప్పవచ్చును. అట్టియెడల (65) దానినుండి యిది తద్భవ మైన దనుట సరి కాదు. సర్వ. (65) పేర్కొన్నట్లు తత్సమతద్భవములు ప్రసిద్ధము లయి, వ్యవహారమునందుఁ గలవానినుండి యేర్పడుటయే సహజము.

www.mohanpublications.com
నిఘంటువులలో నొదిగియున్నపదములనుండి యేర్పడుట యసంభవము.

కావున కారో యనుప్రాకృతమునకు సమముగా కారము అనుశబ్దమును గుర్తించిన సూరియభిప్రాయమే యుక్తము.

కావున వై.దీ.లో నీవ్యాకర్త క్షారః – కారము – షడ్రసములలో నొకటి (32 పుట) యని చెప్పుట తగ దనవచ్చును.

కారము క్షారశబ్దసమ మను(సంస్కృతసమము) పేటికాభిప్రాయమును వఝలవారు తిరస్కరించుట యుక్తము. (వ్యా.సం.స. 152)

క్షారము – కారము అని కవిసం. పేర్కొన్నమాటను వఝలవారు తిరస్కరించిరి. అదియు యుక్తమే. కవిసం. తపసు మనసు వృద్ధు రాజు మున్నగువానిఁ గూడఁ దద్భవము లన్నది. అవి యెల్లఁ దద్భవము లనుట సమంజసము గాదు గదా.

కావునఁ దద్భవములనిర్ణయించుపట్టున కవిసం.అభిప్రాయము ప్రమాణముగా స్వీకరింప నక్కఱ లేదు. (ఘం.ఇది ద్రావిడభాషాసంబంధి యనునూహను సూచించినది. 276)

## కోట – పేఁట

### 11. కోట పేఁటలు వైకృతములు.

ఇట్లు సూత్రించుటలో వైకృతములు గా వనునభిప్రాయమును దిరస్కరించుట సూత్రకర్తయుద్దేశ మైనట్లు తోఁచుచున్నది. సూరి కోట, పేట యనువానిని దేశ్యములుగాఁ జూపెను. దేశ్యములు గా వని యీతనియభిప్రాయము.

ఇందుఁ గోట వైకృత మగుటంగూర్చి రెండభిప్రాయములు వెలువరించెను.

కోట్టశబ్దభవము కోట. ఇది తద్భవము.

కోట యనునది సైతము సంస్కృతమున నీయర్థముననే కలదు. వఝలవారు శబ్దార్థచింతామణిలో నుంట చూపిరి. (వ్యా.సం.స. 164) మేదినీవిశ్వకోశములలోఁ గల దని ఘం. (277) పేర్కొన్నది – కోట కుట ఘఞ్ కౌటిల్యే – దుర్గే చ (శబ్దస్తో – 135) కావున కుండ మున్నగువానివలె కోట యేర్పడియు నుండవచ్చును.

ఇట్లు రెండువిధములుగాఁ దలంచుటం గూర్చి కు.పం. 'సంస్కృతమునం

www.mohanpublications.com
గలకోట శబ్దమును తెనుఁగునందలికోటశబ్దమునకుఁ బ్రకృతిగాఁ గొనునెడల నప్పు డయ్యది తత్సమ మగును. వర్ణానుపూర్వియందును అర్థమునను గొంచెమే భేద మున్నప్పుడే తద్భవముగా నంగీకరింపవలయును. కోట్టపర్యాయము కోటశబ్ద ముండగా తత్సమ మనక తద్భవ మనుట కర్థభేదమే కారణ' (15) మన్నది. 'తత్సమ మగు కోట కేయర్థమో తద్భవ మగుకోటకు నదియే యర్థము. తెలుఁగు లోని కోట తద్భవ మనుట కర్థభేదము కాక ముప్రత్యయము చేరకుండుటయే కారణ మని గ్రహింపవలె (18) నని సుబో. కు.పం. అభిప్రాయమును ఖండించినది. తత్సమమును, దద్భవమును నని రెండు కోటశబ్దములు లేవు. కోటశబ్దసమ మైన నర్థభేద ముండరా దను కు.పం. అభిప్రాయమును దిరస్కరించుటకు సంస్కృతమునందలి కోటశబ్దమునకును దెలుఁగునందలి కోటశబ్దమునకును నర్థభేదము లే దనుట యుచితము.

ఇంక నర్థభేదము గలదా? లేదా? యన్నది. కోట్ట శబ్దపర్యాయమే కోట అని సూత్రకర్తయే చెప్పెను. కోట్టశబ్దభవ మనుచో నర్థభేదము ననుసరించి తద్భవ మైన దన నక్కఱ లేదు. వర్ణవికారమునుబట్టియుఁ గుదురును. కానీ 'కోట దుర్గము కోట్టః (వై.దీ.37) అనుచోఁ బట్టణముచుట్టు గలప్రహరి యన్నది యర్థవిశేషముగాఁ జూపినది. (శ.ర.) కోట్టశబ్దపర్యాయమే కోట. కోట – కౌటిల్యే దుర్గే చ యని కౌటిల్యార్థ మున్నది. తెలుఁగున లేదు. తెలుఁగునఁ గోటకుఁ బట్టణముచుట్టు ప్రహరి యన్నది విశేషార్థము. కావునఁ గోట తత్సమ మన్నచో నట్టివిశేషార్థము కుదురమి నీయది తత్సమ మనరాదు. కాఁగాఁ గోట్టశబ్దభవ మనియే చెప్పఁ దగు ననియు భావించిన కు.పం. అభిప్రాయ ముచితమే యనక తప్పదు. కావున సుబో. తత్సమ మగు (సంస్కృత మైన) కోటశబ్దమునకును దెనుఁగులోని కోట శబ్దమునకును నర్థమునందు భేదము లే దనుట సరి కాదు.

కానీ యి ట్లర్థభేదము గానవచ్చునపుడు కోటశబ్దసమ మనుట కుదురదు. మఱి యర్థభేద మెట్లును గానవచ్చునపుడు కోట్టశబ్దభవమే యన నేల. కోటశబ్దభవ మనియు ననవచ్చునే కదా. వర్ణానుపూర్విలోఁ గాని యర్థమునం దేని భేద మున్నఁ దద్భవ మనఁదగు నని కు.పం.పేర్కొన్నది. కోటశబ్దముకంటె నర్థభేదము గల దని యంగీకరించినది. కావునఁ గోటశబ్దభవ మనవచ్చును. అనవచ్చు ననియే సూత్రకర్త చెప్పుచున్నాఁడు. కోటవలనఁ గలిగిన దనుచోఁ గుండ లోనగు

www.mohanpublications.com

వానివంటి దనుటలో నభిప్రాయ మదియే. కలిగిన దనుమాటలో సూత్రకర్త తద్భవత్వమును సూచించె నని ఘం. (277) పేర్కొనుచున్నది. కాఁగాఁ గోట్టయే మూల మన్నను లేదా కోటయే మూల మన్నను నీయది తద్భవమే యనియుఁ గావున వైకృతమే యనియు సూత్రకర్తయభిప్రాయము సూత్రానుగుణ మైయున్నది.

కాని కు.పం., సుబో. వ్యాఖ్యలు కోటశబ్దమునుండి యేర్పడిన దన్నచో నయ్యది తత్సమ మగు నని భావించినవి. అర్థభేదము కారణ మను కు.పం.అభ్యంతరమును ముపర్ణకము కావలసివచ్చు నను సుబో. అభ్యంతరమును నీయది కోటశబ్దభవ మనుపక్షమునఁ దొలఁగిపోవును. కానీ యిట సుబో. 'కోట తత్సమ మగు నేని కోటము కావలసియున్నది. కుండశబ్దము తత్సమము అగుచో కుండము అగును. వైకృత మగునపుడే కుండ అగును. ఆవిధముననే కోట వైకృత మైన దని గ్రహింప వలె (17,18) నని పేర్కొనుట యుక్తమా? అహో. కుండశబ్దమును కుశాదులలో జేర్చి ములోప మైనట్లు పేర్కొనెను. దీని నామోదించుచు వఝలవారు 'కవిజన మండనటీకాకర్త వ్రాసినట్లే కుండశబ్దము మృత్పాత్రార్థకముగ సంస్కృతకోశములం దున్నను నట్టియర్థమున ముపర్ణకముతో కుండము అనురూప మాంధ్రమహా కావ్యములం దెచ్చటను గన్పట్టలేదు. శబ్దరత్నాకరమందును సూ.రా. నిఘంటువు నందును కుండము అనునది సంస్కృతసమముగాఁ జూపఁబడెనే కాని దానికిఁ బ్రయోగము చూపఁబడలేదు. ఈకోశములు రెండింటను కుండ అనుశబ్దము చూపఁబడినను నది వైకృతముగాఁ జూపఁబడెనే కాని చరిత్రాదులలోని దనుటకు వీలుగా సంస్కృతసమముగఁ జూపఁబడలేదు. సూరిగారును గవిజనమండ నాశయమును బాటింపక కుండశబ్దమును జరిత్రాదులలోఁ జేర్పక విడిచికొనిరి (వ్యా.సం.స.590) అని పేర్కొని కుండ చరిత్రాదులలోని దని సూచించిరి. కుండ మనురూపము లేమి నిట ములోపము నిత్య మన్నమాట. కావునఁ దత్సమ మైనమాత్రమున కోటము అనియే యుండవలె నని నిర్బంధ మేమి? ముపర్ణకము చేసినను, దర్భాదిత్వమువలన ములోప మగును గావున కోట యని యుండుట విరుద్ధము గానేరదు. కావున 'ము' లేకపోవుట యన్నది దానితద్భవత్వమునకుఁ బ్రమాణ మని సుబో. అభిప్రాయపడుట యుచితము గానేరదు. ఇది యిట్లే యైన దర్భ మున్నగునవి సయితము వైకృతము లనవలసివచ్చును.

కోటశబ్దమునుండి కలిగి దన్నచో కుండ లోనగువానివంటి దనుటలో నిది

www.mohanpublications.com
తత్సమ మనియా? తద్భవ మనియా సూత్రకర్తయభిప్రాయ మేమి? కుండతోఁ బోల్చుటలోఁ గుండ తత్సమమా, తద్భవమా యని యాలోచింపవలసియున్నది.

పైని వఝులవారు కుండశబ్దము సంస్కృతసమ మని భావించుట గమనించితిమి. కానీ వీరు బా.ఉ.లో దర్భ కుశ పనస ఇవి దర్భాదు లనిరి. వీనిలోఁ గుండను జేర్పలేదు. కుండము అనురీతిరూపములు లే వనిరి గదా. అట్టియెడల దర్భాదులలోఁ జేర్పక విడిచె నని సూరిని మాత్ర మిటఁ దిరస్కరించిరి. వఝులవారియభిప్రాయమును నిశ్చయించిచెప్పు టెట్లు?

ఇటఁ దత్త్వ. వ్యా.సం.స.లోనివఝులవారియభిప్రాయమునే యనుసరించి యిది తత్సమ మని చెప్పి(సుబో. అభిప్రాయమును ఖండించి)నది. తత్సమ మనియు దర్భాదులలోవలె ములోప మయిన దనియు సర్వ. (64) పేర్కొన్నది. కాఁగా కు.పం. ప్రభృతివ్యాఖ్య లెల్లను కోట మూలరూప మైనచోఁ దత్సమము కావలయు నని భావించినవి. అనఁగాఁ 'గుండ' తత్సమ మన్నవి.

కానీ 'ఘం. మాత్రము కుండ లోనగుతద్భవములవంటి దని తెలిసికొనవలె' (12) నని కుండ తద్భవముగాఁ బేర్కొన్నది.

'కలిగిన దందు రేని' అని వివరణము తద్భవత్వమును సూచించుచున్న దనవచ్చును. కానీ యది ప్రబలాధారము మాత్రము గాదు.

శ.ర.లో నివి వైకృతములుగనే చూపఁబడుట ప్రబలాధారము.

శ.ర.లో సంస్కృతమునందుఁ జెప్పఁబడనియర్థము లనేకములు తెలుఁగు గ్రంథములయందుఁ జెప్పఁబడియుండుటంజేసి దీనిని వైకృతముగానే గ్రహింప వలయు (కుండ) నని చెప్పఁబడినది. ఆపిదప – కుండము. వంటకుండ. ఈయర్థమునం దిది యాకారాంతస్త్రీలింగము నగు నని చెప్పఁబడినది. కాఁగా మట్టికుండ యనునర్థమున నిది తత్సమమును గావచ్చు ననియే శ.ర. అభిప్రాయపడె ననవలయును. (అంతే కాక ఇట పుం. కొండ అని యున్నది. కొండ అనునర్థము దీనికిఁ గానరాదు. సూ.ని. కూడ చూపలేదు. కుండ యనియే సూత్రకర్త యుద్దేశించినచోఁ బుంలింగమందును గుండశబ్దము తత్సమముగా నున్న దనవలసి యుండు) ఇట్లు శ.ర.లో నభిప్రాయము నిశ్చయముగాఁ గానరాదు. వై.దీ. 'కుణ్డమ్' అనుదానివైకృతరూపముగా కుండను జూపెను (34). కానీ యిటఁ

www.mohanpublications.com
జూపినయర్థము లెల్లఁ బ్రకృతిభిన్నములే. అట్టియెడల నీయది తద్భవ మనుటకంటె దేశ్యమే యనఁదగును. కుండ. క.కుండం.త (సూ.ని.) ఏది యే మైనను వై.దీ. అనుసరించి కుండ శబ్దభవముగా కుండను నిరూపించుటచేఁ గుండ తద్భవ మనఁదగును. తరువాతిరచన మగుశ.ర.లో నిది తద్భవ మగుటయుఁ బేర్కొనఁ బడినది. కావునఁ గుండ తద్భవ మని యాతఁ డభిప్రాయపడియుండవచ్చును. వై.దీ. చూడు మని వ్యాకర్త పేర్కొనుటనుబట్టియు కుండ వైకృత మనియే నిశ్చయింపఁ దగును.

కోట శబ్దభవముగాఁ గోట యనున దేర్పడుచో నయ్యది యాచ్ఛిక మవుటచే స్త్రీసమ మై, ప్రథమైకవచనలోప మందును. కుండకు నిట్లే యని గ్రహింపవచ్చు. కుండ లోనగువానివంటి దనుటలో వర్ణవికారములు లేకున్నను వైకృత మని గుర్తింపఁదగు నని సూత్రకర్త యభిప్రాయపడినట్లు తెలియఁదగును. వై.దీ. కోట్ట శబ్దభవ మన సూ.ని. కోట యొక్కటే చూపినది.

సూరియును తమనిఘంటువున కోట – కోట్ట కోట్ట దుర్గే పున స్సమే ఇతి హేమచంద్రః. అని వ్రాసియున్నారు. కావున నిది వారియభిప్రాయమునందును వైకృత మన నగు నని (277) ఘం. పేర్కొన్నది. అయిన నిట కోటను దేశ్యములలో నేల చూపెను. పైనట్లు చూపుటలో సూరి కాయభిప్రాయ మున్నదో లేదో నిశ్చయము గాదు. సూ.ని. కోట (సం. కోటః – ప్రా. కోట్ట – కోట – క. కోటె) అని ప్రాకృతమునందును కోట శబ్దమును జూపినది.

కోట్టశబ్దభవ మనుటను వఝులవా రంగీకరించిరి. ఇవి వ్యవహారమునం దుండమి, నప్రసిద్ధము లవుటచే నిట్టివానినుండి తద్భవము లేర్పడుట యుచితము గాదు గాన కోట దేశ్యమే యని సర్వ. భావించినది. (65) దేనిని గాని నిర్ణయించుటకు నాధారము లిప్పటికి దొరకినవి కావు.

పేఁట, పింతా శబ్దభవ మని సూత్రకర్త చెప్పుచున్నాడు. సూరి దేశ్యములలో నిర్బిందుక మగు పేట శబ్దమును జూపుటచే సబిందుక మగు పేఁట శబ్దము పింతా శబ్దభవ మని చెప్పవలసినయవసరము లే దని, యనఁగా దానికిఁ బ్రసక్తి లే దని వ్యా.సం.స. (163) ప్రభృతివ్యాఖ్యలు పేర్కొన్నవి. కాఁగా సుగమ. బిందుయుత మగు పేటశబ్దమును సూరి దేశ్యముగాఁ జెప్పె ననుట (11) సరి కాదు. వై.దీ.లో (80) పింతాశబ్దభవ మగు పేటలో ననుస్వారము లేకుంట

www.mohanpublications.com
యచ్చుపొరపా టనవచ్చును. శ.ర.లో పేఁటలో ఖండానుస్వారమును జూపెను. హారములోనివరుస యనురీతియర్థమున ఖండబిందురహితముగా శ.ర. చూపినది. కాని సూ.ని. నిర్బిందుక మగు పేటశబ్దము నాచ్ఛికముగాఁ జూపలేదు. ఇంక 'పేట యం చనఁగను విపణిప్రదేశాఖ్య యేకసూత్రాఖ్య యై యెసఁగుచుండు (అం.భా. 3–58) ననుఆంధ్రభాషార్ణవ మాధారముగా నీయర్థమునందును బేఁటశబ్దమును ఖండబిందుసహితముగానే పేర్కొన్నది. ఇట నిర్ణాయక మగు నాధారమునకై ప్రామాణికప్రయోగమును వెదుకఁదగును.

పింతా యనుదానినుండి పేఁట యేర్పడె ననుటను సర్వ. సమ్మతింపలేదు.(65)

## కఱకంఠుఁడు

**సమా. 27. కఱకంఠుఁడు బహువ్రీహి.**

ఈశబ్దము గరకంఠ శబ్దభవ మని యింతకుముందు ప్రౌఢవ్యాకర్త (సంజ్ఞా. 9) పేర్కొన్నాఁడు.

'అహోబలుఁడు దీనిని మిశ్రబహువ్రీహి యనెం గాని య ట్లగుట దుర్ఘటం' బని ప్రౌఢవ్యాకర్తసిద్ధాంతము. ఇట సూత్రకర్తయభిప్రాయ మేమి? అన్నది ముందుగాఁ బరిశీలింపవలసియున్నది.

కు. పం. ఇద్దానిని మిశ్రబహువ్రీహి యనినచో నాంధ్రవ్యాకరణసంస్కారము లేకుండుటచే ననింద్యగ్రామ్య మనవలసియుండును. అనింద్యగ్రామ్యములలో దీని నుదాహరించి తద్భవములలో శకటరేఫ ముండ దని చెప్పుటచే సూరి గూడ నహోబలపండితునే యనుసరించి సామాసికగ్రామ్యత నంగీకరించినట్లు ఊహింపనగు' (115) నన్నది. అనఁగా మిశ్రబహువ్రీహి యైన ననింద్యగ్రామ్య మగు ననఁగాఁ బ్రౌఢవ్యాకర్తవలె బహువ్రీహి యనవలె ననియుఁ దద్భవములలో నలఘురేఫ నంగీకరింపవలె ననియు కు.పం.అభిప్రాయపడినట్లు స్పష్టము. ఈ యభిప్రాయమునే సుబో. తిరుగవేసిచెప్పి కు.పం.మతమును ఖండించినది. 'అది తద్భవ మయినను అనాంధ్రవర్ణ మగురకారముతోఁ గూడియుండుటచే అనింద్య గ్రామ్య మగు నను ప్రౌఢ.యెంతయును యుక్తము. కఱకంఠుఁడు వై.గ్రా. వి.శివుఁడు. గరళకంఠుఁడు అని శ.ర.లో నియ్యది వైకృతమె యైనను గరకంఠశబ్దభవమె

www.mohanpublications.com
యైనను) గ్రామ్య మనియే పేర్కొనెను. వై.దీ.లో వత్సనాభ – వసనాభి, గరకంఠ – కఱకంఠ అని యీసమాసములు తద్భవములుగానే చూపినను వసనాభిని కూడ గ్రామ్య మనియే శ.ర.లో పేర్కొనెను. కాఁగా నియ్యది గరకంఠశబ్దభవ మని యెంచరాదు. వసనాభి – కఱకంఠుఁడు ఇత్యాదులు తద్భవము లైనను ననాంధ్రవర్ణఘటితము లవుటంజేసి గ్రామ్యము లనియే సూత్రకర్తమతమును గుర్తింపవలెను. కావున నీసుబో. అభిప్రాయ ముచితమె. బహువ్రీహి యను పక్షమున గ్రామ్యము కా దను కు.పం.అభిప్రాయము సరి కాదు. (తత్త్వ.289 సుగమ.177. సర్వ.238) ఘం.172. (వై.పా.451)

కానీ యాపిదప సుబో. 'అహోబలపండితుఁ డిది మిశ్రబహువ్రీహి యగు ననెను. మిశ్రబహువ్రీహి యైనయెడల ఇది అగ్రామ్యము కావలసివచ్చును. అనింద్యగ్రామ్యము కాకపోవలసివచ్చును. అధర్వణుఁడు మహాకవిప్రయోగ మగుట నిది గ్రాహ్య మనెను. ఇయ్యది యనింద్యగ్రామ్య మనుటయే యుచితము. అని ప్రౌఢవ్యాకర్తయాశయ (207) మనుట యుక్తము గాదు. అగ్రామ్య మయిన నట్లు గ్రాహ్య మని విశేషముగాఁ జెప్పవలసియవసరము లేదు. కాఁబట్టి యధర్వణుఁ డు మహాకవిప్రయుక్త మగుటచే గ్రాహ్య మనుటవలన నీదానిని (అనింద్య) గ్రామ్యము చేయక తప్ప దని సుబో. అభిప్రాయము. మిశ్రబహువ్రీహి యైనచో గ్రామ్యము గాకుండఁబోవును గావున నట్లు చెప్పరా దని సూత్రకర్తయాశయముగా నీవ్యాఖ్య వర్ణించినది. అది యెట్లు? బహువ్రీహిలో మిశ్రసమాసములు గలవా? 'స్త్రీసమఘటితంబ యొకానొకండు బహువ్రీహి చూపట్టెడు' (సమా.6) నను బాల. లక్షణము మిశ్రబహువ్రీహుల నంగీకరించుట లేదు. (తత్త్వ.288) ఆచ్ఛిక సంస్కృతసమము లున్నయీసమాసము మిశ్రము కాకుండు టెట్లు? మిశ్రబహువ్రీహి కాకయు (ఐన గ్రామ్యము గాదు. సూరియును నార్యవ్యవహారదృష్ట మగుటచేతనే గ్రాహ్య మనెను గదా.) నియ్యది సిద్ధింపవలయు నన్న సూరియుఁ బ్రౌఢవ్యాకర్త వలెఁ గరకంఠభవ మని తలఁచె ననవలయునా? ఐనఁ దద్భవములలో నలఘురేఫ ముండ దని యేల చెప్పెను. తద్భవములం దలఘురేఫ ముండుటనుబట్టియు గ్రామ్య మని సూరి తలంచెనా? ఇటు సూరిమత మేమో యీవ్యాఖ్య స్పష్టము చేయలేదు. కఱకంఠముఖాః హితాః – అనుటలో మిశ్రబహువ్రీహి యగుటచేతనే గ్రామ్య మయి, మహాకవిప్రయుక్త మవుటచే గ్రాహ్య మైన దని యధర్వణుఁడు

www.mohanpublications.com
తలంచినట్లు చెప్పరా దనుట కాధారము గలదా. కావున నధర్వణుఁడు గ్రాహ్య మనుటకును నీయది మిశ్రబహువ్రీహి కా దనుటకును నెట్టిసంబంధమును లేదు.

ఇట. సర్వ. 'రెండును తెలుఁగుపదములు గాని రెండును దత్సమములు గాని యయినప్పుడే బహువ్రీహి యేర్పడును. కావుననే వ్యాకర్త మిశ్రబహువ్రీహి యగుట దుర్ఘటము' అని తెల్పెను. (238) అన్నది. కానీ యీనిర్ణయము సముచితము కాదు. సూరిలక్షణమునుబట్టి రెండు తెలుఁగులకు సమాస మనుటకును వీలు లేదు. స్త్రీసమము లయినయాచ్ఛికములకే బహువ్రీహి యగును గాని స్త్రీ సమేతరముల కాచ్ఛికములకును గాదు. మచ్చెకంటి యనురీతి నొందు రెండు రూపములు విశేషములుగా సమర్థింపవలసినదే. ఇంక రెండుతత్సమములకు బహువ్రీహి యగుట యన్న దసలే లేదు. వ్యాఖ్యయు నట్టితత్సమములకు బహువ్రీహి నొకదాని నుదాహరించి యుండలేదు. పీతాంబరుఁ డిత్యాదులు సిద్ధములే గాని (తత్సమ) సాధ్యబహువ్రీహులు గావు గదా.

కఱకంఠుఁ డన్నది మిశ్రబహువ్రీహి యనియు ఠకారము సమాసాంత మనియుఁ జెప్పినయహోబలుఁడు సైత మిది గ్రామ్య మనియే తలఁచెను. 'ముక్కంటి నలువ ఇత్యాద్యా బహువ్రీహయః. కఱకంఠుఁడు ఇత్యత్ర మిశ్రబహువ్రీహిః కఱకంఠ ముఖా హితాః ఇ త్యుక్తమ్. ముఖశబ్దేన దినవెచ్చము ఇత్యాద్యా గృహ్యంత ఇ త్యుక్తమ్. దినవచ్చెము రాయబారము ఇత్యాద్యా ప్రాకృతసమత్వే నాపి రూపం సువచమ్ (కవిశి. 629) అనె నహోబలుఁడు. ముఖశబ్దముచే దినవెచ్చము ఇత్యాదులు గ్రాహ్యము లనుటచే నిట్టిమిశ్రపరూపములు (మొ.) గ్రామ్యము లనియు నయినను గ్రాహ్యము లనియుఁ జెప్పుటయే యహోబలునితాత్పర్యముగా గ్రహింపఁదగును. దినవచ్చె మనుచోఁ బ్రాకృతసమముగా సైతము సమన్వయింపఁ దగు ననఁగా కఱకంఠుడు అనుదాని నట్లు సమన్వయించుటకు వీలు లేదు గావున గ్రామ్య మనియే గదా యర్థము. 'గ్రామ్యం తత్తద్విధౌ సాధు కఱకంఠముఖా హితాః' అనునధర్వణవచనము నిట నుద్ధరించుటనుబట్టియే యియ్యది గ్రామ్య మైనను గ్రాహ్య మనునభిప్రాయము స్పష్ట మగుచున్నది. (తత్త్వ. 288) అయినను ఠకారము సమాసాంత మని బాలసరస్వతివలెఁ జెప్పుట విరుద్ధమే. అది యిట నప్రస్తుతము.

www.mohanpublications.com

కాఁగా మిశ్రబహువ్రీహి యైనచో నగ్రామ్యము గావలసివచ్చు ననుట యుక్తము గా దని స్పష్టము.

ఇది మిశ్రబహువ్రీహి యగుట కుదుర దనుచు రాజేశ్వరశర్మగారు కఱను గరశబ్దవికృతిగా సాధించుటకు వీ లున్నను దానికి విడివ్యవహారము గానరాదు. విడివ్యవహారమే లేనియీశబ్దము విడిగా నాంధ్రభాషలోనికి వికృతిగా వచ్చె నని యనుకొనుట యెట్లు? కనుక కఱకంఠశబ్దము గరకంఠశబ్దవికృతి యనియు నందు మహాప్రాణము నిలిచియుంట నది గ్రామ్య మనియు నెంచుట యుక్తముగా దోఁచు (కవిశి. 630) నని పేర్కొనిరి. కఱకంఠుఁడు గరకంఠశబ్దభవ మనుచో నిది కొంత యుక్తమె. కానీ కాలశబ్దభవముగాఁ దెలుఁగున కఱ అనుశబ్దము గలదు. కఱ కఱ్ఱు – కటి కట్టి కాలశబ్దభవముగా (వై.దీ.30) కానీ కఱ యనునది కఱై (తమి) కఱె (కన్న) అనువానింబట్టి దేశ్యముగాఁ దెలుఁగునఁ గలదు గావున దేశ్య మని చెప్పవచ్చును. దీనికిని నలు పనియే యర్థము. కావున కాలార్థక మయ్యు, నియ్యది కాలశబ్దభవమును గా దనవచ్చును. కావునఁ గఱకంఠుఁ డనుచో నల్ల నైన కంఠము గలవాఁ డనునర్థమును గ్రహించినచో – కఱ అను శబ్దము నలుపు అనునర్థములోఁ దెలుఁగునఁ బ్రత్యేకపదము గలదు.

కావున నియ్యది మిశ్రబహువ్రీహి యవుటలో నిబ్బంది లేదు. కఱ. కఱవడ్డ మోము. కఱయున్ మాగును లేక (శ.ర.) అని దీనికిఁ బ్రత్యేకప్రయోగ మున్నది. (విష మనునర్థము లేదు) కఱకంఠా, క్షమియింపు మనుచో గరళకంఠుఁ డని కాక కాలకంఠుఁ డని యర్థము చెప్పినను నిబ్బంది లేదు గదా. ఆశ్రితరక్షణమున కాలకంఠతను దాల్చినవాఁడవు గాన నాశ్రితుఁ డైననాతప్పు మన్నింతు వనుటలో గరళకంఠశబ్దమువలెఁ గఱకంఠ (కాలకంఠ) శబ్దమువలనను నాయర్థము సిద్ధించును. ఆశ్రితరక్షణమునకుఁ జిహ్న మైనకంఠమునందలికాలిమ ప్రత్యక్ష మై యుండుట వ్యక్త మవుటయు విశేషము.

కావున నీసమాసమునకు విషకంఠుఁ డనురీతిగానే యర్థము చెప్పక తప్ప దనునియమమును లేదు. కావున నిట నర్థాంతరమున మిశ్రసమాసము దుర్ఘటము కాదు. మిశ్రబహువ్రీహి యె ట్లయ్యె నందురా. అందుకే గదా గ్రామ్య మనుట. బహువ్రీహి యన్నపక్షమునను గ్రామ్యత వారింపఁబడినదా.

www.mohanpublications.com

కఱ తెలుఁగుశబ్దము. కంఠము సంస్కృతసమము. కావున నిది మిశ్ర బహువ్రీహి. (ఘం.బాల.24) అని చెప్పిన ఘం. అర్థభేదమును బ్రస్తావింపలేదు. విష మనునర్థమున కఱశబ్దము విడిగా లేదు. (వ్యాకర్తమతము ననుసరించినను కఱకంఠశబ్దమునందుఁ దప్పు మఱి యెచ్చటను లే దనవచ్చును) ఈయుద్దేశ్యముతోనే యీవ్యాఖ్య మిశ్రబహువ్రీహి యన్నయహోబలునిమతమును సమర్థించినది (ఘం.172, 285).

వ్యాకర్త భావించిన ట్లిది బహువ్రీహి యన్నను మిశ్రసమాసము గా దనుటెట్లు పొసఁగును. తత్త్వ. సూత్రమున బహువ్రీహి యనుట సిద్ధావస్థయం దని గ్రహింప వలయును. గరకంఠ అనుసిద్ధబహువ్రీహి వైకృత మయి, కఱకంఠుఁ డనురూపముఁ జెందె నని యాతనియాశయము. తద్భవములందుఁ గొన్ని వర్ణములు మాఱుటయుఁ గొన్ని మాఱకుండుటయుఁ గూడఁ గలదు. ఇందు గరశబ్దము మాఱి కంఠశబ్దాక్షరములు వికారముఁ జెందలే దని భావ (289) మన్నది. సూత్రమునందలిబహువ్రీహి యనుదానికి నీవ్యాఖ్య విశేషార్థమును జెప్పిన దన వలయును. మిశ్రబహువ్రీహి యనుటను ఖండించుటకు మాత్రమే యీసూత్రము ప్రసక్త మైనది. కావున సిద్ధసమాసము ననుసరించి తద్భవ మగుకఱకంఠశబ్దము సయితము సమాసమే యనవలయును గదా. మిశ్ర మగుట దుర్ఘటము. బహువ్రీహియే యగు ననఁగా కఱకంఠుఁ డనునిది బహువ్రీహియే యని వ్యాకర్త యభిప్రాయము స్పష్టము. సిద్ధసమాసము ననుసరించి యైనను గఱకంఠశబ్దము బహువ్రీహిసమాస మనవలయునే కాని (సర్వ.237) సిద్ధావస్థయందే బహువ్రీహి యనుట యెట్లు? తద్భవ మైనపుడు బహువ్రీహి కాదా?

ఇది మిశ్రబహువ్రీహి యనుట సరి కా దనియు సంస్కృతసమాసమే వైకృత మయ్యె ననియు సాధ్యసమాసము కానే కా దనియుఁ బ్రౌఢవ్యాకర్తయభిప్రాయ (289) మని తత్త్వ. పేర్కొన్నది. వైకృత మిదియు సమాసమే యని స్పష్టము చేయఁదగు నిచ్చట సాధ్యము గాదు. కావున మిశ్రబహువ్రీహి కా దని యీవ్యాఖ్య యభిప్రాయము. సాంస్కృతికాచ్ఛికమిశ్రభేదంబుచే – ననుసూత్రమునొద్ద సూరి 'సంస్కృతసమంబులసమాసంబు సాధ్యంబు నాఁబడు' నని పేర్కొనెను. అట్టియెడల సాధ్యసమాసములలో మిశ్రసమాసము లుండుట యెట్లు? సాధ్య మనునది సాంస్కృతికసమాసములందలియొకభేదము. సాంస్కృతికాచ్ఛికములకు భిన్న మైన

www.mohanpublications.com
సమాసము మిశ్రము. కావున సాధ్యసమాస మెప్పుడును మిశ్రసమాసము గానేరదు. మిశ్రసమాస మనుటచేతనే సాధ్యసమాసము గానేర దని స్పష్ట మవుచున్నది.

సాధ్యసమాస మనుదానిని దెలుఁగునఁ జేయఁబడినసమాస మనునర్థమున నీవ్యాఖ్య ప్రయోగించియుండవచ్చును. అపుడు పైయిబ్బంది లేదు. కాని సాధ్యసమాస మనుదాని నొకయర్థమున లాక్షణికులు పేర్కొనియుండఁగాఁ దద్భిన్నార్థమునఁ బ్రయోగించుట సమంజసమా?

ఏది యే మైనను గళకంఠుఁ డనునది సమాసమే కా దనుటకు వీలు లేదు. (సిద్ధసమాసము ననుసరించి యైనను) సూత్రకృన్మతమున నాతనివివరణము ననుసరించి కళకంఠుఁ డనునది బహువ్రీహిసమాసమే యని యంగీకరింపక తప్పదు. కావుననే సర్వ. గరకంఠః అనుబహువ్రీహి సమాసమునకుఁ దద్భవ రూపమె. కావున నిదియు బహువ్రీహియే యనియు నాయనయభిప్రాయ (237) మన్నది.

ఇ ట్లది సమాసమే యన్నపుడు మిశ్రము కా దనుట కుదురునా? తెలుఁగున సమాసము చేయకున్నను కళకంఠుఁ డనుచో నాచ్ఛికసంస్కృతసమములు గలవు. కావున మిశ్రసమాస మనక తప్పునా? మిశ్రసమాసము గా దన్న సాంస్కృతిక మని కాని యాచ్ఛిక మని కాని చెప్పనవునా?

దీనిని బహువ్రీహి యని వ్యాకర్త సాధించిన దేమి? నన్నయప్రయోగములం దద్భవముల నలఘురేఫము గల దనియా? ఇది యెట్లును గ్రామ్యము కాక తప్పదు. అట్టిచోఁ గళకంఠ అనుదానినుండి తద్భవ మై యనాంధ్రవర్ణముచే గ్రామ్య మన నేల?

మిశ్రబహువ్రీహి కుదురదు. కావున కళ యనుదానికి గంఠుఁ డను సంస్కృత సమముతో సమాస మవుటచేతనే గ్రామ్య మయిన దని యహోబలాదులవలెనే పేర్కొనఁదగును గదా.

ఇట్టిమిశ్రసమాసములను గొన్నింటి ము.ల.కౌ. సమా. 34. చూపినది. 'కళ యగుకంఠము గలవాఁ డనువిగ్రహముచొప్పున మిశ్రబహువ్రీహి యగుటచే నసాధు వనఁదగినకళకంఠుఁడు మొద లగుశబ్దములు నన్నయభట్టాదులే ప్రయోగించియుండుటచే సాధువు లవుచున్నవి. (వ్యా.సం.స. 182)

www.mohanpublications.com

కానీ యాపిదప వఝ్ఝలవా రిట్టియపశబ్దములను నన్నయ ప్రయోగింపఁ డనునమ్మకముతో కలఁ యైనకంటము గలవాఁ డనువిగ్రహముతో నాఛ్ఛిక బహువ్రీహియే చేసె ననియు, నయినను నుత్తరపదము క్లీబసమ మగుటచేతను సమాసమున కలకంటా అనురీతి నాఛ్ఛికమునకు దుజ్లోప మవుటచేతను గ్రామ్య మగుటచే నథర్వణుఁడు గ్రామ్య మనె ననియు (వ్యా.సం.స.183) కొందఱు వర్ణింతు రనిరి. కాని యట్లు వర్ణించినవా రెవరో వీరు స్పష్టము చేయలేదు.

ఈమాత్రము గ్రామ్యతయు నన్నయప్రయోగమున నేల యని యాపిదప వఝ్ఝలవారు కంటము శబ్దము లే దనియు కంటుశబ్దమే ప్రయుక్త మనియుఁ బైగ్రామ్యతాకారణము లగులోపములు లే వనియుఁ జెప్పి యథర్వణకారిక కపూర్వార్థము చెప్పిరి. అందలియసంగతు లిటఁ బ్రస్తావించుట విస్తృతిహేతువు గాన నుపేక్ష్యము.

వఝ్ఝలవారియీసమన్వయము సరి గా దని వడ్లమూడి గోపాలకృష్ణయ్య గారు విపులముగా విమర్శించిరి (ఆం.భా.భూ.పీఠిక. 84.105 పుటలు) దానిని బునరుక్తము చేయ నక్కఱ లేదు.

కానీ వీరు వఝ్ఝలవారియభిప్రాయమునే సంస్కరింప నెంచుచు ఈ కంటుఁడు – కలకంటు – కలకంటా అనురీతిరూపము లన్నింటిని సాధించుటకుఁగా నిట్లు ప్రక్రియ చూపిరి. కలకంట అనునది ప్రాతిపదికముగఁ జేసికొని బల్లిదాదులలోఁ జేర్చి కలకంటుఁడు అని చేసికొని, దీనిని వృద్ధాదులలోఁ జేర్చుకొని డుజునకు లోపముతో కలకంటు రూపము చేయవచ్చును. వీనికి దుజ్లోపరూపము మీఁద సంబోధనలో కలకంట, కలకంటా అనురూపములును, దుజ్లోపాభావపక్ష రూపముమీఁద కలకంటుఁడ, కలకంటుఁడా అనురూపములును సిద్ధింపఁ జేయవచ్చును. నిర్దుష్ట మగునిట్టిప్రక్రియావిధానము పైని శ్రీవఝ్ఝల (ఇట్లు వ్రాయరా దనియు వజ్ఝల అనియో వఝల అనియో వ్రాయఁదగు ననియు వఝలవారు పేర్కొనిరి) వారిబుద్ధి ప్రసరింపలే' (ఆం.భా.భూ.పీఠిక101) దనిరి. వడ్లమూడివా రిది నిర్దుష్ట మగుప్రక్రియ యనుకొనిరి. కానీ కాదు.

వఝ్ఝలవారిప్రక్రియ సరి గా దనువడ్లమూడివారియభిప్రాయముతో నేకీభవించి పిదపఁ బైవాక్యములందలియసామంజస్యములను బరికింతము. వీరు కలకంట ప్రాతిపదికగాఁ జేసికొ మ్మనిరి. ఇది ప్రాతిపదికము గావలె నన్నసమాస మెట్లు

www.mohanpublications.com
కఱ+కంటము అనువానికి బహుౖవ్రీహి చేయవలె. కంట అనుస్త్రీసమరూప మున్న దని వీరును జెప్పలేదు గదా. వఝలవారు కంటు అనుదానితో సమాసము చేయుట కఱకంటా అనురూపము సాధించు టొక్కదానికి మాత్రమె కాదు. కంటము అనుక్లీబసమముతో సమాసము చేయుటయు గ్రామ్యతయే. కావున క్లీబసమముతో సమాస మగుట, దుజ్లోప మగుట యనురెండుదోషములను వారించుటకై కంటు అనుదానిం గల్పించి సమాసము చేసిరి. వడ్లమూడివారు కంటము అనుదానితోనే సమాసము చేయుటవలనఁ గ్లీబసమముతో సమాసము చేయుట యనుగ్రామ్య లక్షణ మొక టుండనే యున్నది. ఇంక దుజ్లోపము వే ఱొకటి. సమాసము గ్రామ్యలక్షణ మొక టుండనే యున్నది. ఇంక దుజ్లోపము వేఱొకటి. సమాసము గ్రామ్య మైనపిదప మిగిలినసవరణమువలనఁ బ్రయోజన మేమి? కావున కంటముతో సమాసము చేయుటవలన వఝలవా రుద్దేశించినప్రయోజనము సిద్ధించుట లేదు.

పోనీ కఱకంటు అనురూపము సాధించుటలో దుజ్లోపమునందలిదోష మయిన వడ్లమూడివారిప్రక్రియలో వారింపఁబడినదా, యన్న నదియు లేదు.

అందుకై దీనిని ముందుగా బల్లిదాదులలోఁ జేర్చి సంస్కృతతుల్యత సాధించుకొ మ్మనిరి. కానీ బల్లిదాదు లన్నియు విశేషణములే యని యట సూరి చూపిన లక్ష్యములనుబట్టి గ్రహింపవలెను. (మహత్త్వామహత్త్వవివక్ష యందువలననే కదా) వఝలవారే బల్లిదాద్యాచ్ఛికవిశేషణముల కుత్వదుజాదులు, ముపర్ణకాదులు సిద్ధించుటకయి వానికి సంస్కృతతుల్యత్వ మతిదేశించుకొనె (వ్యా.సం.స.709) ననిరి. కాఁగా బల్లిదాదులు విశేషణములు. ఇట కఱకంటశబ్దము విశేష్యము. కావున బల్లిదాదులలోఁ జేర్చుటకు వీలు లేదు.

అయినను జేర్చుదము కాక. పిదప దీనిని వృద్ధాదులలోఁ జేర్చుటకు వీలు లేదు. “అనుశాసనకర్త దాసు, బందుగు అనుమతిరెండిటిని జేర్చెను. బందుగు అనునది తద్భవ మగుటంజేసి యీతత్సమగణములోఁ జేర్చుట సరి కాదు. అహోబలుఁడును సీతు అనుతద్భవముఁ జేర్చుట యుక్తము గాదు” (వ్యా.సం.స. 578) అని వఝలవారు స్పష్టము చేసిరి. అట్టియెడలఁ దత్సమములే యుండ వలసినవృద్ధాదులలో కఱకంటు అనునాచ్ఛికమును జేర్చుట యెట్లు కుదురును. ఇట్లు నియమించినవఝలవారే దీనిని బల్లిదాదులలోను వృద్ధాదులలోను జేర్చిన

www.mohanpublications.com
పైవఝులవారివాక్యముల ననుసరించియే యది పొరపా టని వఝులవారిని వీరు విమర్శింపరా? కావున వడ్లమూడివారు పేర్కొన్నప్రక్రియ యెంతమాత్రమును నిర్దుష్టము గాదు.

కాని దోషము లేనిప్రక్రియ లేకపోలేదు. కంటుశబ్ద మున్నదా లేదా యని వడ్లమూడివా రిట విమర్శింపలేదు. కంటుశబ్దము నంగీకరించిన 'కేచి త్తు వైకృతా శ్శబ్దాః పుంసి చాన్యత్ర సంగతాః' అనునథర్వణకారిక ముదుక – ముదుకఁడు, జాణ – జాణఁడు అనురూపములను సాధించుచున్నట్లు వఝులవారే పేర్కొనిరి. (వ్యా.సం.స. 704) కావున దాని ననుసరించి కటుకంటు, కఱకంటుఁడు అని రెండురూపము లేర్పడును.

శాస్త్రముచే నెట్లో ముడిపెట్టుట కాదు. ఇట్టియెడలఁ గవిప్రయోగము లేకుండ యథేష్టముగా విహరింప నేల?

కఱకంఠుఁ డనునదే నన్నయ ప్రయుక్తము. కాని కఱకంటుఁడు లేదా కఱకంటు అనునది గాదు. దాని కాధారముల నిట్లు గుర్తింపఁదగును.

'కఱకంఠ నామముం బోలి తగున్' (అం.భా.భూ. 134) అని కేతన దీనిని దెనుఁగుపై సంస్కృతమును జేర్చినందు కుదాహరించెను. కఱకంటు (డు) అనియే యున్నచోఁ దెలుఁగుపైఁ దెలుఁగే యవును గావున లక్ష్యము గాకుండఁబోవును. ఈపద్యమునకు నన్నయప్రయోగమే మూల మనుట యుక్తము.

'కఱకంఠముఖా హితాః' అనుకవిశిరోభూషణమందలి(వి.వి.)పాఠమును మార్పఁబూనుట నిరాధారము. బాలసరస్వత్యహోబలాదులు ఠకారమును బ్రత్యేకముగాఁ (సమాసాంతముగా) బ్రశంసించి, యివి మిశ్రసమాసము లనియుఁ బేర్కొనిరి. వఝులవారిం దెల్ల టకారములుగా దిద్దుట సరి గాదు (వై.పా. 452).

వఝులవారు సాధించిన కఱకంటుఁడు లేదా కఱకంటు అనురీతిరూపములకుఁ బ్రయోగప్రామాణ్య మెంతమాత్రమును లేదు. కఱకంఠుఁ డనుప్రయోగముల నెల్లయెడల దిద్దినఁ దప్పు.

అంతే కాక, కంఠశబ్దభవముగా కంటము లేదా కంటు వంటిరూపము లీభాషలోనే కానరావు. లే వని వఝులవారే పేర్కొనిరి.(వై.పా. 451) కంఠము – కంటము (2.పుట) అని ఆం.కౌ. పేర్కొన్నది. కానీ యిది శ.ర., సూ.ని చూపలేదు. కంటు. పగ విరోధము (శర.) అనునర్థమునఁ గలదు. కాని కంఠ మనునర్థమున

www.mohanpublications.com
లేదు. అట్టిపదమే లేదు గాన కఱ యైన కంటు గలవాఁ డనురీతిగా సమాసము చేయుటకు వీలు లేదు.

ఈమొద లగుకారణములచే వఝులవారియీసమన్వయ మంగీకారయోగ్యము గాదు.

కావున నంతకు ముందు చెప్పినట్లుగాఁ గఱ యైనకంఠము గలవాఁ డనురీతి మిశ్రసమాససమన్వయమె యహోబలాదులవ్యాఖ్యనుబట్టి గ్రాహ్యము.

ప్రౌఢవ్యాకర్త గరకంఠశబ్దభవ మని తలఁచి యిది బహువ్రీహి యనెను. కానీ వఝులవారు నన్నయ తద్భవములలో శకటరేఫమును బ్రయోగింపలేదు. కావున నీసమన్వయము సరి గా దని పేర్కొనిరి. (వ్యా.సం.స.183) వై.పా.లో నన్నయ తద్భవములలో శకటరేఫము ప్రయోగింపఁ దనుప్రధానసిద్ధాతముతోనే యిది తద్భవము గా దని చెప్పినట్లు (452,453) తోఁచుచున్నది. ఐనను 484 పుటలో కఱ – కఱై (తమిళము) – కఱె (కన్నడము) చూపిరి. కావునఁ దదనుసారముగా నీయది దేశ్యశబ్దముగాఁ బరిగ్రహింపఁదగియున్నది. కావున కాలశబ్దభవముగా గఱ – శబ్దము నంగీకరింపవలసినయవసరమును లేదు.

నన్నయ తద్భవములలో నలఘురేఫము నంగీకరింపలేదు గాబట్టి గరకంఠశబ్ద భవ మనుట సరి కా దనునభిప్రాయము మాత్రము సమంజస మనలేము. నన్నయప్రయోగములలోఁ దద్భవములందు శకటరేఫము గల దేమో నిశితముగాఁ బరిశీలించినపిదపఁ గాని కఱను నన్నయ తద్భవముగాఁ బ్రయోగించె నని యంగీకరింపరాదు.

ఇంతకును సూత్రకర్త మిశ్రబహువ్రీహి యగుట దుర్ఘట మనుటలోని యభిప్రాయ మేమి? ఇట్లు మిశ్ర మగుట దుర్ఘట మని భావించుటచేతనే యీయది గరకంఠశబ్దభవ మని యెంచె నేమో. కఱ యనుశబ్దము విష మనునర్థమున స్వతంత్రముగా లేదు గావున సమాస మగుట కవకాశము లే దని తలఁచెనా?

నలు పనునర్థమున కఱశబ్ద మొకటి యుండనే యున్నది. దేశ్య మనకున్నను వైకృతముగా దీనిని వ్యాకర్తయు శ.ర.లోఁ జూపియే యున్నాఁడు. దానికే సమాసము చేయనగును గదా. విషకంఠుఁ డని తప్ప నితర మగునర్థ మిటఁ గుదుర దను భయము లేదు.

www.mohanpublications.com

ఇంక నీకఱ యనునాచ్ఛికశబ్దమునకు కంఠుఁ డనుసంస్కృతసమముతో సమాస మవుట మాత్రమే దుర్ఘటము. కావున నదే దుర్ఘట మని చెప్పియుండవలె.

కానీ బహుప్రీహిపక్షమునందు సయిత మనాంధ్రవర్ణఘటితతత్త్వము ననుసరించి లక్షణవిరోధ మెట్లును దప్పదు గదా. అట్టియెడల నహోబలాదులు తలఁచినట్లు మిశ్రబహుప్రీహి యవుటలోనే లక్షణవిరోధము గలిగి, యది గ్రామ్య మయ్యె ననుటలో వచ్చినయిబ్బంది యేమి? దీనివలన ఘం. భావించినట్లుగాఁ గొన్ని యితరమిశ్రసమాసములవిషయమునను నిట్టిపద్ధతి యనుసరింపఁదగియుండు నని స్పష్ట మవును.

కంఠసరః – కంటసరి (వై.దీ. 24) అనురీతిగా నీసూత్రకర్తయే కంఠశబ్దము నందలిఠకారము తద్భవములో టకారముగా మాఱుటను బ్రదర్శించెను. అట్లే కఱకంఠుఁడులో ఠకారము టకారముగా మారుట తదనుగుణ మై యుండు నని యనుమానము.

కావున నిది తద్భవ మనుటవలనఁ గానీ బహుప్రీహిసమాసమే యనుటవలనఁ గానీ విషకంఠుఁ డనియె యర్థ మని తలఁచుటలోఁ గాని ప్రత్యేక మయిన ప్రయోజన మేమియు లేదు. కావున నీయది మిశ్రసమాస మనియు బహుప్రీహి య ట్లేర్పడుటకు వీలు లేదు, కావున గ్రామ్య మనియు నన్నయప్రయుక్త మగుటచే గ్రాహ్య మనుటయు లెస్స.

అం.భా.భూ. దినకరకొడుకు, అనిమిషమొదవు అనురీతిగా సంస్కృతముపైఁ దెనుఁ గుంచుట సరి కా దని (132) తెనుఁగుపై సంస్కృతము రా నగు నని వాఁడిమయూఖము లననది కఱకంఠుఁడు వంటి దని చెప్పుటనుబట్టి కఱ యనుతెలుఁగుశబ్దముపై కంఠుఁ డనుసంస్కృతపదము గూర్పఁబడిన దని చెప్పిన యభిప్రాయమే యుచితముగా నున్న దనియు నిది తెలుఁగునఁ జేయఁబడిన సమాసమే యనియు గుర్తింపఁదగును.

## ప్రాణగొడ్డము

**12. ప్రాణగొడ్డ మగ్రామ్యంబు నాఁదగు.**

ప్రాణగొడ్డము గ్రామ్య మయ్యును మహాకవిప్రయుక్త మగుటచే గ్రాహ్య మని

www.mohanpublications.com
బాల. పేర్కొన్నది. ప్రాణగొడ్డము గ్రామ్యము కా దనఁదగు నని ప్రౌఢ. అభిప్రాయపడెను. ఇయ్యది 'ప్రాణకుట్టక'శబ్దభవ మనియు, అంచపదము, అంచయాన లోనగువానివలె నిందు బ్రకృతియందలి ప్రాణపద మవికృత మై నిలుచుటచేతనే ప్రాణగొడ్డము అని యేర్పడిన దనియు భావించెను.

ఈయభిప్రాయము కు.పం.(15) సుబో.(181) సుగమ.(12) వ్యాఖ్య లంగీకరించినవి. తత్త్వ. తటస్థ మైనది (21) సర్వ. బాల.ను సమర్థించినది.

ప్రయాణము – పయనము, ప్రాయము – పాయము అనుచో రేఫ లోపించుట గలదు గావున ప్రాణశబ్దము తద్భవ మైనపుడు రేఫ లోపింపకుండుట యొక యవరోధముగా సర్వ. పేర్కొన్నది. (68)

ఘం. ద్రౌపది – ద్రోవది, ప్రతిజ్ఞ – ప్రతిన మున్నగుచోట్ల రేఫ లోపించుట లేదు గావున లోపింపవలె నని నియమము లే దని స్పష్టము చేసినది. (276)

గుణము – గొనము, అర్పణము – అప్పనము అనుచోట్ల ణకారము తద్భవము లందు నకార మగుచున్నది. కావున ప్రాణశబ్దములో ణకారము నకారము గాకుండు టె ట్లన్నది సర్వ. (68)

వీణికా – వీణియ అనుచో దీర్ఘముమీదిణకారము నకారము గాలేదు. గావున ణకారముగా మాఱ నక్కఱ లే దని ఘం. పేర్కొన్నది. పైఁగా విజ్ఞానము విన్నాణము ఇత్యాదులలో దీర్ఘముపై నకారమే ణకార మవుట గల దన్నది ఘం. (276)

అంతఃపురము – అంతిపురము అనుచో అంతి అనుదానికి వ్యస్తప్రయోగము లేదు, గావున గొడ్డము అనుదానికి సైతము వ్యస్తముగాఁ బ్రయోగము లేకుండుటలో విరోధము లే దని ఘం. చెప్పుట యుచితముగానే యున్నది. (వై.దీ. గొడ్డగము – కుట్టక శబ్దభవముగాఁ జూపినది. 117) అంతఃపురి – అంతిపురి. పురీశబ్దభవముగా ప్రోలు గలదు. (వై.దీ.) కానీ అంతిపురి యనుచో పురి శబ్దము ప్రోలుగా మాఱకపోవుటయు గమనింపవలెను. కావున ప్రాణశబ్దము తద్భవరూప మొక టున్నను నీసమాసమునఁ బ్రాణశబ్ద మవికృత మవుట విరుద్ధము గాకపోవచ్చును. పైఁగా ప్రాణ మనుదానికిఁ దద్భవముగా నొకరూప మసలు లేదు. పేనము, పానము అనురీతి నశిష్టజనవ్యవహారమున నున్నను నవ్వానిని బ్రమాణీకరింప వీలు లేదు గదా. దీనింబట్టి హంసయాన – అంచయాన, హంసపదము – అంచపదము అనుస్థలములలో బ్రకృతియం దుండి వైకృతమున

www.mohanpublications.com
నవికృత మైనది యుత్తరపద మనియు, ప్రాణకుట్టక – ప్రాణగొడ్డ అనుచోఁ బూర్వపద మవికృత మవుటచే నీయది అంచయాన, అంచపదము అనువాని వంటిది గా దనుటకును వీలు లేదు.

ఇట్టి సమాసములలోఁ గొన్నియెడలఁ బూర్వపదము నిర్వికారముగా నుండుటయుఁ గాననగుచున్నది. సురపున్నాగః – సురపొన్న (113) యోగపాదుకా – యోగవాగెలు (96) నాగస్వరః – నాగసరము (67) గోహింసకః – గోసంగి (47) గరుడస్తమ్భః – గరుడకంబము (41) కరదీపికా – కరదివియ (29) కరధృతిః – (కరతిత్తి) (29) అంగరక్షా – అంగరేకు (10) వై.దీ. మున్నగువానింబట్టి సిద్ధసమాసమునఁ దద్భవ మగుచోఁ బూర్వావయవము మార్పు చెందకుండుట గలదు. ముఖశాలా – మొగసాల మొగసాల, కంఠకర్తరీ – గండకత్తెర మొదలుగా ననాంధ్రవర్ణములు తద్భవములలో మాఱుచునే యున్నవి. కాఁగాఁ బ్రకృతియందు ప్రాణకుట్టకశబ్దమునందలి ప్రాణ అనుదానిలో ననాంధ్రవర్ణము లేవియు లేవు గావున నది మార్పుచెందకుండుట తప్పు గాదు. (అనాంధ్రవర్ణము లైన మాఱనే మాఱ వని తలఁపరా దని యిట నుత్తరపదమే స్పష్టీకరించుచున్నది.) కంబము ఇత్యాదులు ప్రత్యేకపదములుగాఁ దెలుఁగునఁ గలవు. కాని వాగె (పాదుక) సరము (స్వరము) అనురీతివి విడిగా లేవు గదా.

కాఁగాఁ బ్రాణకుట్టకశబ్దమునుండి ప్రాణగొడ్డ మనునది తద్భవముగా నేర్పడిన దనుటకు నెట్టియవరోధమును లే దనఁదగును. వై.దీ.లో నీవ్యాకర్తయే దీనిని ప్రాణకుట్టశబ్దభవముగాఁ బేర్కొన్నాఁడు (81) కుట్టకశబ్దభవము గొడ్డము అను శబ్దమువలెనే కుట్ట లేదా కుట్టక శబ్దములును దత్సమములు గానరావు.

వఝులవారు ప్రాణపుగొడ్డము అని యున్నచో నది యగ్రామ్య మవు ననిరి (వ్యా.సం.స.187) అనఁగా ప్రాణ మనుదానికి గొడ్డము అనుదానితో సమాసము చేయవలె. ప్రాణ అనుసంస్కృతశబ్దమునకే గొడ్డ మనునాచ్ఛికముతో సమాసము చేయుటవలన ప్రాణగొడ్డము గ్రామ్య మైన దని సూరియభిప్రాయముగా నీమార్గమున నెన్నవలెను. కానీ తెలుఁగున గొడ్డ మనుశబ్ద మొకటి ప్రత్యేకముగా గానుపింపనపుడు సమాసము చేయు టెట్లు? ప్రాణము+గొడ్డము అని యుండుటయే యసంభవ మయియుండఁగా ప్రాణపుగొడ్డము అనురూపము మాత్రము సాధువై సిద్ధించుట యెట్లు?

www.mohanpublications.com

ఇట్టియెడల 'బాలవ్యాకరణపక్షమున ప్రాణగొడ్డము వైరిపదము. ప్రాచీన ప్రామాణికకవిసమ్మతము, ప్రాచీనలాక్షణికసమ్మతము కాదు. (13) అను ఘం. వచనము సముచితము గా దనవలసియున్నది.

'వైరిపదమును దోషముగాఁ బేర్కొనినకేతనయే దీనిని దశకుమారచరిత్రమునఁ బ్రయోగించియున్నాఁడు. కావున నిది వైరిపద మనుట యత్యంతవిరుద్ధము' అనునది ఘం. రెండవయంశముగాఁ జెప్పుట యనవసరము. పూర్వాంశమున కిది వివరణము. ప్రాచీనలాక్షణికుఁడుగా సమ్మతింపకున్నఁ బ్రాచీనకవిగాఁ గేతన దానిని బ్రయోగించుట మొదటియంశముచేతనే సిద్ధ మవుచున్నది గదా. ఇంకఁ గేతన తాను బ్రయోగించియున్నాఁడు, గావున వైరిపద మనరా దనుటయు నంత యుచితముగాఁ గానరాదు. అట్టియెడల నీరీతిగ్రామ్యము లన్నియు సాధారణము గనే ప్రయోగార్హము లని నిశ్చయింపవలసియుండు. సాధుశకటములకు మైత్రి లే దన్నయప్పకవియు ననంతుఁడును గుదిర్చియే యున్నారు. పదాదిని యకారము లే దన్న యహోబలుఁడు 'యవత నేనియు వెన్నునియవ్వనాఢ్య' అని ప్రయోగించెను. కావున నాతఁడు ప్రయోగించినాఁడు గనుక వైరిపద మనుటయే విరుద్ధ మనుట యొప్పదు. పైఁగాఁ గేతన ప్రాణగొడ్డ మనుదాని నిటఁ బ్రత్యేకముగాఁ జూపలేదు. దినకరకొడుకునకు సరి యనిమిషమొదవునకు (132) అనునవే చూపెను. ప్రాణగొడ్డము దీనివంటిదే కాన నిట లక్ష్యముగాఁ జెప్పఁదగును. కాఁగాఁ బ్రాణగొడ్డ మనునది ప్రయోగించెను గావున నయ్యది విరుద్ధ మవుటచే వైరిపద మనరా దన్నచో నస లిట్టివిగాఁ జూపినది 'దినకరకొడుకు, అనిమిషమొదవు' అనునవి గనుక నీరీతిసమాసములను (వైరిపదము లనుట యత్యంతవిరుద్ధ మన్నది గావున) నీవ్యాఖ్య ననుసరించి యవి యెల్ల సాధుపదములే యని నిశ్చయింప వలసినయవసర మేర్పడుచున్నది. కేతన వీనిని వైరిపద మన్నట్లు గానరాదు. సూరియు వైరిపదము లని వ్యవహరింపలేదు. లక్షణవిరుద్ధ మగుట మాత్రమే సూరియభిప్రాయముగా గుర్తింపఁదగియున్నది.

ఘం. ఆపిదపఁ గేతన ప్రాణగొడ్డ మనునది ప్రయోగించుటచే నాతనిమతమున నీయది వైరిపదము కా దనియుఁ దద్భవమే యనియుఁ గావున నితరులు దానిని వైరిపద మనుట కేతనమతమునకు విరుద్ధ మనియుఁ బేర్కొన్నది. అతఁడు ప్రయోగించెను గావున నయ్యది వైరిపదము గా దని నిశ్చయింప వీలు లేదు.

www.mohanpublications.com
లాక్షణికులు కావ్యకర్త లైనపుడు తమలక్షణము ననుసరించియే కావ్యము వ్రాయుట యన్నది నియతముగాఁ గానరాదు. ఇంకఁ గేతనమతమునఁ దద్భవ మనుటయు నట్లే. అతఁడు ప్రయోగించుట యొక్కటే యాధారము గానేరదు.

కుట్టకభవ మన్న గొడ్డగము శబ్దము తెనుఁగునఁ బ్రత్యేకముగాఁ గలదు (శ.ర.) ప్రాణముయొక్క గొడ్డగము ప్రాణపుగొడ్డగము లేదా ప్రాణముగొడ్డగము కావలసియుండ 'ప్రాణగొడ్డము' అని యవుటచే నీయది లక్షణవిరుద్ధ మైనదా? కుట్టకశబ్దభవము గొడ్డగ మనియుఁ బ్రాణకుట్టశబ్దభవము ప్రాణగొడ్డ మనియు జెప్పిన (వై.దీ.)వ్యాకర్త యిటఁ బ్రాణకుట్టకశబ్దభవ మనుటకుఁ గారణ మేమి? తెనుఁగునందలిగొడ్డగము అనునది కుట్టకశబ్దముతో సన్నిహిత మైయుండుటను సూచించుటకా?

ప్రాణకుట్టశబ్దభవ మన్ననే యుచితముగా నుండెడి దేమో. కుట్టకశబ్దమును జూపుటవలన గొడ్డగము అనునదే యిట నుత్తరపద మైనను గలోపము గూడ గ్రామ్యలక్షణమే యని యూహింప నవకాశ మేర్పడుచున్నది.

మొత్తముపైఁ దెలుఁగునఁ దద్భవములు సిద్ధసమాసభవములు గూడఁ గాననవుటంజేసి (వై.దీ.) యీయది ప్రాణకుట్టశబ్దభవ మని చెప్పుట దోషము కాకపోవచ్చును. కానీ కేవల మీకారణముచేతనే తద్భవ మని నిర్ణయించుటకు వీలు లేదు. దినవెచ్చము అనురీతిని ప్రాణగొడ్డము అనుదానికల్పనము తెలుఁగున నసంభవ మనరాదు. కానీ గలోపము విశేషము గదా. ఇప్పటికిఁ దద్భవ మనునభిప్రాయమునే యంగీకరింతము. కవిప్రయోగములందలిమిశ్రసమాసములను, వైరిసమాసములను బరిశీలించినపిదప నిర్ణయము చేయనగు. (ఆం.వ్యా.వి. 347)

## కపిలము - కవిల

### 13. కపిలశబ్దభవము కవిలశబ్దం బొండు గానంబడెడి.

కపిలశబ్దమునకుఁ గేవలసంస్కృతమునకుఁ గన్నులు, గడ్డము, జడలు అను వికృతిశబ్దములతో సమాసము గాఁగా, కపిలకన్ను లిత్యాదు లేర్పడ్డవి. ఇట్టిసమాసము లక్షణవిరుద్ధ మగుటంజేసి యివి గ్రామ్యములు గాఁగా మహా

www.mohanpublications.com

కవిప్రయోగదృష్టములు గావున గ్రాహ్యము లైన వని సూరి నిర్ణయించెను.

కానీ ప్రౌఢ. కపిలశబ్దభవముగాఁ గవిలశబ్దము గల దనియు నద్దానినే నన్నయ ప్రయోగించె ననియుఁ జెప్పుచున్నది. కవిలశబ్దము వైకృత మగుటచే సమాసము సరిపడును. ఇంక నీయది గ్రామ్యము కాదు. సుబో. (20), తత్త్వ. (23), సర్వ. (69), (ఘం. 14) వ్యాఖ్య లన్నియు నిది యంగీకరించినవి.

అ ట్లంగీకరించుటకు నీవ్యాఖ్యలు చూపినప్రధాన మైనయాధారము ప్రాస నిర్బంధముగాఁ గానవచ్చును. ఘం. 'పవప్రాస పూర్వకవిసమ్మతము పూర్వలాక్షణిక సమ్మతము కా' (14) దన్నది. ఇట పవప్రాస పూర్వకవిసమ్మతమే కాని పూర్వ లాక్షణికసమ్మతము కా దని యర్థము చేసికొనరాదు. సముచ్చయార్థముతోఁ బూర్వకవిసమ్మతమును పూర్వలాక్షణికసమ్మతమును గా దని గ్రహింపవలెను. లేనిచోఁ బూర్వకవి యైననన్నయ యిట పవప్రాసనే ప్రయోగించె నని యావ్యాఖ్య కిష్టము గానియర్థము వచ్చును. ఈపవప్రాస పూర్వలాక్షణికసమ్మతము గా దన నాధునికు లెవ రంగీకరించిరో? స్పష్టము గాదు. కపిల అనుపాఠమును జూపినసూరి యంగీకరించె ననఁదగు నని వ్యాఖ్యయభిప్రాయము గావచ్చును.

పూర్వసమ్మతిని గూర్చి కు.పం. యి ట్లన్నది. 'సూరి ప్రాసవిషయమును గుర్తించియే పవప్రాసము నంగీకరించి దీని నుదాహరించి యుండు నని తోఁచు చున్నది. ఇచ్చట పవప్రాసాంగీకారమే కవిహృదయమును ప్రాచీనసమ్మతము నైనట్లు స్ఫురించుచున్నది. కవదొనలు – ఏ – ను పిదప మొద లగు భారతప్రయోగములు పవప్రాసమును స్థిరపఱచుచున్నవి. ప్రాచీనతాళపత్ర గ్రంథములయందును బ్రాచీనముద్రణమందును పైభారతాక్కరపద్యము పవప్రాసముతోడనే యగపడుచున్నది. (16) పైచోఁ దిక్కనప్రయోగమున 'ఏను విదప అని వాదేశ ముండుట యచ్చుపొరపాటు గావచ్చును. ఏ లన నిట గసడదవాదేశము చేసినపక్షమున నన్నిపాదములందును వకారమే కలదు గావున నీయది పవప్రాసకు లక్ష్యము గానేరదు. ఏను పిదప అని యిచ్చియుండ వలయును. కానీ యేను ద్రుతప్రకృతిక మగుటచే బరుషము సరళము గాకుండుటకు వీలు లేదు. (చూ.బా.సూ.) కావునఁ బవప్రాసమున కీయది యాధారము గానేర దనక తప్పదు. ఏన – పిదప అను సుబో. పాఠమును సరి గాదు (బా.సూ.) ఈవ్యాఖ్య పవప్రాస నంగీకరింపలేదు. కానీ యీభారతపద్యమునందు మాత్రము

www.mohanpublications.com
తాళపత్రప్రతులతోపాటు ప్రాచీనముద్రణములయందును పవప్రాసమే యున్న దను కు.పం. అభిప్రాయము గమనింపఁదగియున్నది.

పైఁగా కు.పం. 'మూఁడవపాదమునందు సైతము తపసి యనునదే ప్రాసఘటిత మైయున్న దని పేర్కొన్నది. 'తపసి యన్నువ నల్ల నైనదీర్ఘపుఁదనువును జూచి' యనుచో అన్నువ అనుదానికి కొందఱు స్త్రీ యనునర్థము చెప్పుదు రనియు, కర్మలనడుమ కర్తృపదప్రయోగము సరి కా దనియు, ఆతరువాతిపాదమున ఉవిద పేర్కొనఁబడియుండుటచే అన్నువ శబ్దమునకు స్త్రీ యనునర్థము చెప్పరా దనియు కు.పం. (16) చెప్పుట సముచితముగా నున్నది.

ఇదే కారణమునుబట్టి తపసి అనుప్రాసపాఠమును సరి గా దనవలసియున్నది. 'అవసరజ్ఞుం డయి వ్యాసుఁ డేతెంచె నంత నత్తపసి – కపిలగడ్డంబును గపిలజడలు కపిలకన్నులును' అనుచో నంతకు ముందే తపసి అని ప్రయుక్త మైయున్నది. కావున తపసియొక్క గడ్డము జడలు కన్నులు తనువు అనురీతిగా నన్వయము గుదురుచున్నది. మఱల నిం కొకసారి తపసి అనునది ప్రయోగించుట పునరుక్తమే యవును గదా. కావున వ్యాకర్త చూపిన తవిన (తగు – శ.ర.) అనుపాఠమే గ్రహింపఁదగును. తవిన – తగిన – అన్నువ – సన్న నైన – దీర్ఘపుఁదను వని యర్థము. తపసి యనుపాఠము తాళపత్రులం దున్న దనుటచే ముద్రితప్రతులందు లే దని స్పష్టము. లేదు గూడ.

కాఁగా నిట పవప్రాస మంగీకరింపవలయుచో కపిలగడ్డము అనురీతిగా నున్నకపిలశబ్దముచే మాత్రమే యని స్పష్టము.

వఝలవారు పవప్రాసమే కాక కపిలగడ్డ మనురీతిప్రయోగములును నింక నెచ్చటను లే వనిరి. (వ్యా.సం.స.190) కవిలగడ్డ మనుదాని నంగీకరింపవలె ననుట కిది కారణము గానేరదు. ఏల యన కవిలగడ్డ మనుదాని నంగీకరించినను నట్టిప్రయోగము లిం కెచ్చట నేని గలవా? ప్రాస – ప్రాసేతరస్థలములం దొక్క ప్రయోగము నేని వఝలవారు చూపియుండలేదు. మఱి యేయితరకావ్యములందు కపిలకన్నులు అనురీతివి లేవు గావున నయ్యది యంగీకరింపరా దను దాని ననుసరించిన కవిలగన్ను లనునదియును లేదు గావున నిదియును నంగీకరింపరా దనియే చెప్పవలసియుండును.

www.mohanpublications.com

కాగా కపిలకన్ను లన్నది కానీ లేదా కవిలకన్ను లన్నది గానీ యంగీకరించుటకు నీనన్నయప్రయోగ మొకటే యాధారము.

ఇంతకు నేది యంగీకరింపవలె? ప్రౌఢ. కపిలశబ్దభవముగాఁ గవిలశబ్దము గల దని చెప్పుచో నది యాచ్ఛికము కావున నిట సమాసము సాధారణముగనే సిద్ధించి, యియ్యది లక్షణానుగుణమె యవును. కావున నగ్రామ్య మగు నని యభిప్రాయము.

కానీ తెలుఁగున 'కవిల' అనుపద మొకటి గానిపింపదు. నిఘంటుకారులు కవిల అనుశబ్దమును జూపి యీనన్నయప్రయోగమునే లక్ష్యముగా నిచ్చిరి. (శ.ర., సూని.)

కావునఁ దెలుఁగునఁ గవిలశబ్దము గల దనుట కిది తప్ప నిం కొకటి ప్రమాణము లే దనుట స్పష్టము. వైకృతమో దేశ్యమో యితరమో అస లాపదము తెలుఁగున నున్నపుడు గదా, దానికిఁ గన్నులు మున్నగువానితో సమాసము చేయునది. కవిల అనుపదమే లేక పోఁగా సమర్థము లగుపదములకుఁ జేయ వలసినసమాస మిట నెట్లు? కన్నులు అనుమొద లగువానివలె కవిలపదము ప్రత్యేకముగా లేదు. అట్టియెడల కవిల పదమును వైకృతముగా నంగీకరించుటకుఁ బ్రమాణ మేది?

అసలు కవిల శబ్ద మెట నుత్పన్న మైనది? ప్రౌఢవ్యాకర్తకుఁ బూర్వ మెవ్వరును గవిలశబ్దమును బ్రస్తావించినట్లు గానరాదు. ప్రౌఢవ్యాకర్తయే దీనిని సృష్టించెను. ప్రౌఢ.కు ముందు రచింపఁబడిన శ.ర.లో దీనింగూర్చి యిట్లు వివరించెను. 'ఇక్కడ వకారప్రాసము గనుక కవిలగడ్డ మనియే చెప్పవలయును. అపుడు కవిల వైకృత మవుచున్నది. (162) అనగా పవప్రాసము నంగీకరింపకుండుటకయి కవిల శబ్ద మనవలెను. అ ట్లనవలయు నన్న నయ్యది వైకృత మవును. దీనింబట్టి కవిలశబ్దము లే దనియుఁ, గాని కపిలశబ్దమునే యుంచిన పవప్రాస మగును గావున గవిలశబ్ద మనక తప్పుట లే దనియు సూత్రకర్త యభిప్రాయ మన్నమాట. కవిలశబ్దమును గల్పించినసూత్రకర్తయే పవప్రాసమును వారించుట కిట్లు చేసితి నని చెప్పుచుండఁగా కవిలశబ్దమునే నన్నయ ప్రయోగించె నని నిశ్చయించుట యెట్లు? ప్రాసభేదము కలుగుచున్నది గదా యని లేనిశబ్దములను గల్పించుట

www.mohanpublications.com
యుచితమా? కావున పవప్రాస మేని యంగీకరింపఁదగును గాని లేనిశబ్దములను శబ్దశాస్త్రము గల్పించుట యుక్తము గాదు.

ఘం. 'వైరిపదము ప్రాచీనప్రామాణికకవులకుఁ బ్రాచీనలాక్షణికులకు సమ్మతము గాదు. కావున గపిలపాఠము నన్నయప్రయుక్తము గానేర' (14) దని చెప్పెను. పూర్వపదము సంస్కృతము నుత్తరపద మాచ్ఛికము నైన నయ్యది వైరిపద మగు నని యభిప్రాయము గావచ్చును. పూర్వలాక్షణికు లిట్టివే యుదాహరించిరి. (ఘం. 279) కాని కేవలసంస్కృతము తెలుఁగు కలుపుట యన్నసూరిలక్షణము మాత్ర మిట్లు నియమింపలేదు. సూరిమతమున వైరిపదములు లేవు. లక్షణవిరుద్ధ మయిన దెల్ల గ్రామ్యమె. అందుఁ బూర్వపదము సంస్కృత మై, యుత్తరపద మాచ్ఛిక మైనపుడే యది గ్రాహ్యము గా దనియు నట్టిదే ప్రాచీనులు ప్రయోగింపలే దనియు సూరి యభిప్రాయము గాదు. కావుననే యార్యవ్యవహారంబుల ననుసూత్రము నొద్ద కఱకంఠుఁడు అనునది సైత ముదాహరించెను. ఈకఱ కంఠుఁడు అనుమిశ్రబహువ్రీహిని నన్నయయే ప్రయోగించెను. (వాఁడి మయూఖములు, వేఁడిపయోధారలు, మూఁడస్త్రము లనురీతివి కఱకంఠుఁడు వంటి వన్న కేతన యిది మిశ్రసమాస మని తలఁచి గ్రాహ్య మనియెను. (అనఁ గా నీఘం. సూరియభిప్రాయమును బొరపా టనుచున్నదా? పూర్వపదము సంస్కృత మైనపుడే వైరిపద మగును గావునఁ బ్రయోగింపరాదు. కాని మిగిలినచోట్లు కఱకంఠుఁ డిత్యాదులు ప్రయోగార్హములే యని. ప్రాచీనసిద్ధాంతమున నీయవి గ్రామ్యములు గావా? కానిచో నథర్వణుడు 'కఱకంఠముఖా హితాః' అని యేల చెప్పెను. అనఁగా వి.వి. అభిప్రాయమునందును పూర్వపదము సంస్కృత మైనపుడే వైరిపద మయి యది ప్రయోగింపఁబడుఁ గాని తద్భిన్నము వైరిపదము గాదు. కావునఁ బ్రయోగింపవచ్చు నని చెప్పుట కుదురదు గదా.

అస లీయభిప్రాయము ప్రౌఢవ్యాకర్త కున్నదా యనియు ననుమానము. ప్రౌఢ. కపిలకన్ను లనురీతివాని నగ్రామ్యములు చేసెను. కాని జీవగఱ్ఱ యగ్రామ్య మనలేదు. ఇది గ్రామ్య మనియే (అనింద్యము) శ.ర. చూపుచున్నది. (ప్రాణ గొడ్డము. వై.వి.శ.ర.) ఔచిత్యము. జీవగఱ్ఱ (విజ. 1.20) శృంగారచేష్టకు జీవగఱ్ఱ (చంద్రా. 2.10) లంకావిభుజీవగఱ్ఱ (రామా. 7.140) శ్రేయోవధూటికి జీవగఱ్ఱ (విప్ర. 1.84) అనుప్రయోగములు గ్రాహ్యములే గద. (శ.ర.ప్రయోగము లీలేదు.

www.mohanpublications.com
విజయవిలాసాదులనుండి ప్రయోగము లీవ్యాకర్త లక్ష్యములుగా నిందుఁ జూపియేయున్నాడు.)

కావున వైరిపదము మాత్రమె పూర్వలాక్షణికులకు సమ్మతము గా దనుట కధర్వణవచనమే విరుద్ధ మగుచున్నది. ఏది యే మైనను లక్షణవిరుద్ధము లగునిట్టివి గ్రామ్యములే. ఇందు వైరిపదము- కాదు అనువివక్ష యనవసరము. కాఁగా కఱకంఠుఁ డనుదానిని నన్నయయే ప్రయోగించెను. కావున నాతఁడు కపిలకన్ను లనుదానిని బ్రయోగించియుండఁ డని యూహించుట ప్రబలకారణ మగునా? సమర్థనము సరిగా లేదు. కవిలశబ్దము లేదు. కావున గ్రామ్యతను వారింపయత్న మనవసరము. ఇంక నీయది కపిలశబ్దభవ మనుట సరి కా దని 'కవిలశబ్దంబు ప్రాకృతభవంబు' (కవిలః - కవిలో) ప్రా. కవిల అని (ముల.కౌ.సంజ్ఞా.24) యీవ్యాఖ్యాత సూత్రించుట యనవసరము. ప్రాకృతభవ మేల? సమమే యన్న సరిపోదా. కారో - కారము అన్నట్లు (అది క్లీబసమ మై మువర్ణక మందఁగా) కవిలో - కవిల (స్త్రీసమమై ప్రథమైకవచనలోప మందును) అని యవును గదా. సూ.ని. కవిల. సం. కవిలం. ప్రా. కవిల. క. కవిల. అని కన్నడమునను గవిల శబ్దమును జూపినది.

పైవివరణము ననుసరించి కవిలశబ్దము విడిగానే కాక యీనన్నయ ప్రయోగములందు (ఉన్న దన్నను) దప్ప నిం కొకచోట లేదు. కావునఁ బ్రాకృత భవముగా సృష్టించుటయు ననవసర మని స్పష్టము. ము.ల.కౌ. కూడ. దీనికిఁ బ్రయోగములు చూపలేదు.

ఇట్లు కపిల శబ్దమునే నన్నయ ప్రయోగించె నని నిర్ధారించుచో నేర్పడు నిం కొకయిబ్బంది పవప్రాసము.

దీనిం గూర్చి ఘం. 'ప్రాస స్సర్వత్ర ఏక ఏవ స్యాత్ (ఆం.చిం.) అనుచింతామణికి విరుద్ధ మగుటచే పవ ప్రాస నన్నయసమ్మతము కా దన్నది. ఈసూత్రము చింతామణి లోనిదిగా నీవ్యాఖ్య చూపుచున్నది. అహోబలాదులు ప్రామాణికముగా స్వీకరించిన బాలసరస్వతీయచింతామణిలో 'వళి రాద్య మనన్తరాక్షరం ప్రాసః' అని మాత్రమే కలదు. కానీ యీవ్యాఖ్య చూపినవాక్యము లేదు.

ఇట్టిపాఠమును జూపినయప్పకవియు 'ప్రాస స్సర్వేషు చైక ఏవ స్యాత్' అని అన్నిచోట్లఁ జూపెను (అప్ప. పుటలు 45-123-134) సర్వత్ర ఏక ఏవ స్యాత్

www.mohanpublications.com
అనునీవ్యాఖ్యపాఠ మెచ్చటిదో. అట్టిపాఠమును జూపినయప్పకవియే కా దన కిట్టిపాటియపకారము దక్షకుఁ డేకవిప్రసంబోధనఁజేసి' యనుచో నన్నయ ప్రయోగముననే స్వవర్గజప్రాసమును జూపెను. పాఠాంతరములసంగతి యిట నప్రస్తుతము. సూత్రము నట్లు చూపినయప్పకవి యే మని భావించె నన్నది ముఖ్యము. (ఇది యాసూత్రవ్యాఖ్యానమే.) కావున దీనింబట్టి యీసందర్భమున నన్నయప్రాసను గూర్చి నిర్ణయింప వలనుపడదు.

కానీ యింత మాత్రమున పవప్రాసము (ప్రాచీనులే కాక) లాక్షణికు లంగీకరించి రని తలంచుటకు నవకాశము లేదు. 'వపలును దడలున్ వడిఁ జెల్లుఁ బ్రాస మమరదు' (ఆనంద. 3. 50) అనురీతి పవప్రాసమును దిరస్కరించుటయే కానవచ్చును. పెం– పు వరీక్షింపమో – ఎవ్వండు వఠించు – ఇత్యాదిస్థలములలో పవప్రాసము ప్రయుక్త మేమో యని యనుమానించుటకు నాధారములును లేవు.

కానీ లాక్షణికు లితరు లీనన్నయపద్యమును స్థలాంతరములం దైన నుదాహరించుట గానరాదు. కాన గుర్తింపలే దేమో యనుటలో దోషము లే దనవచ్చును.

కాఁగా నీయది నన్నయప్రాసప్రయోగములోనివిశేషముగా గుర్తించుట తప్ప సమన్వయించుటకు మార్గాంతరము మృగ్యము.

తాళపత్రప్రతులందే కాక ప్రాచీనముద్రణములయందును కవిలగడ్డము అనురీతిపాఠమే కన్పించుచున్న దన్న కు.పం. అభిప్రాయము గమనింపఁదగినది. సూరియుఁ గవిలకన్ను లనురీతిగానే చూపుటయు నన్నయ ప్రయోగించిన యీ మూఁడింటినే (కన్నులు, జడలు, గడ్డము) చూపుటయు ననుసరించి యీపాఠమునే గుర్తించియున్నట్లు స్పష్టము. ప్రాసవిషయము శబ్దశాస్త్రసంబంధి గా దని యుపేక్షించియు నుండవచ్చును. అదియే యుత్తమము.

## గ్రామ్యము – ప్రయోగార్హత

**14. గ్రామ్యంబు తత్తజ్జాతివర్ణనంబునం బ్రయోగార్హం బగు.**

లక్షణవిరుద్ధ మైనభాష గ్రామ్య మనియు నయ్యది ప్రయోగంబున కనర్హం బనియు సూరి పేర్కొనెను. తత్తజ్జాతివర్ణనములం దిదియుఁ బ్రయోగార్హమే యని

www.mohanpublications.com

ప్రౌఢవ్యాకర్త యీయసాధారణలక్షణమును జెప్పెను.

'గ్రామ్యం త త్తద్విధౌ సాధు' అనువి.వి.వచనము దీనికి మూల మని సుబో. (20) ఘం.(15) సుగమ. (12) పేర్కొన్నవి. కు.పం. దానియనువాదమే యన్నది. (17) కానీ తత్త్వ.మాత్రము పైయధర్వణకారిక కటకంతాదులు గ్రాహ్యము లగుటను మాత్రమే పేర్కొనుచున్న దనియు పామరజనవ్యవహారభాషా ప్రయోగార్హతను జెప్పియుండలే దనియుఁ గావున నీసూత్రమునకుఁ దెలగనాదుల ప్రయోగములును నహోబలునివ్యాఖ్యయు మూలము లనియుఁ బేర్కొన్నది. (24) ఈకారికకు వఝులవారు చేసినయర్థమునుబట్టి (వ్యా.సం.స.181) తత్త్వ. ఇ ట్లూహించి యుండవచ్చును. వఝులవారు చెప్పినయర్థము సహజము గాదు. ఇంకను గ్లిష్టాన్వయముతోను గూడియున్న దని యది పరిశీలించినఁ దెల్లము గాఁగలదు. కావున నిటఁ బ్రస్తావించుట లేదు. కావున నాకారికకే యీసూత్ర మనువాద మనలేము. కానీ 'తత్తత్స్వభావవర్ణనే కార్యః. అత ఏ వోక్త మధర్వణేన, గ్రామ్యం తత్తద్విధౌ సాధు కటకంత ముఖా హితాః ఇతి' (కవిశి.257) అనునహోబల పతివ్యాఖ్య యాధార మగు ననుట యుక్తము. తత్తద్విధౌ యనుదానికి తత్తత్స్వభావ వర్ణన మనునహోబలునివివరణమునే తత్తజ్జాతివర్ణనంబున నని ప్రౌఢ. స్వీకరించె ననుటలో దోషము లేదు. పైఁగా నిట గ్రామ్య మనుదానికిఁ బామరాదిప్రయుక్త మని యర్థము చేయవలసినయవసరము లేదు. పామరప్రయుక్త మైనపదము లెల్ల గ్రామ్యములు గావు. మొక్కేము సామి – ఇతని సూసినా మేలు బాగెము నేసినాము అనుచో సామి, ఇతని, మేలు అనువానిని గ్రామ్యములుగాఁ బేర్కొన నక్కఱ లేదు గదా. కావున 'అనియమా ద్గ్రామ్యం హి' అనులక్షణము ననుసరించి లక్షణవిరోధము గలపదములు గ్రామ్యము లనియు నవియు నిటఁ బ్రయోగింపఁ దగు ననియు నర్థము చేయఁదగును.

ఇటఁ దత్తజ్జాతివర్ణనంబునన్ అనుదానికి గ్రామ్యజనులపలుకులయందే (ఘం.14) అని యర్థ మూహింపఁదగును. గ్రామ్యజనులవర్ణనలయం దెల్లెడఁ బ్రయోగార్హ మనుట తగదు. అట్టివారివర్ణన సందర్భమున (సుబో.21) అయ్యవి కవిపలుకులే యవును గాని యాగ్రామ్యజనులపలుకులు గావు. అట్టియెడల వర్ణించుచున్నకవి ననుసరించి యట గ్రామ్యప్రయోగ ముచితము గాదు. సూత్రకర్త చూపినలక్ష్యముల ననుసరించి యయాజాతులసంభాషణలవర్ణనమునందు

www.mohanpublications.com
గ్రామ్యము ప్రయోగార్హ మగు నని సూత్రకర్త తలఁచినట్లు చెప్పుట కవకాశము గలదు. కానీ యాయంశమును సూత్రమునందే స్పష్టము చేసినఁ జక్కఁగా నుండెడిది.

గ్రామ్యజనులసంభాషణ నైనను గవి తనమాటలతోఁ జెప్పునపుడు గ్రామ్యము ప్రయోగార్హ మగుట యుచితము గాదు. ఆపాత్రలు పలికినట్లు చెప్పునపుడే యుక్త మగు.

ఇట సూత్రకర్త చూపినలక్ష్యములపాఠములు ముద్రితప్రతులందు వేఱురీతిగా నున్నవి. మొక్కేము సామి యనుదానికి బదులుగా మ్రొక్కెదము సామి అని కలదు. వ్యాకర్త చూపినప్రతియం దిట భాష యెల్ల గ్రామ్య మై యున్నదో లేదో యిపుడు స్పష్టము గాదు. కాని యీసందర్భమునం దెల్లయెడల లక్షణబద్ధ మైన భాషయే నేఁడు కానవచ్చుచున్నది. బోయదొరబిడ్డలు 'తదుగ్రమహోవరాహ కోటులకును దల్లతాగృహకుడుంగములన్ (రామా. 2. 15) అనురీతిగా సిద్ధసమాసభూయిష్ఠము గాఁ బలికినవారు 'మ్రొక్కెదము సామి' యనుట విరుద్ధమును గాదు. గ్రామ్య ప్రయోగమున కి ట్లర్హత చెప్పినప్రౌఢవ్యాకర్త యిచ్చటనే ప్రయోగింపఁబడిన 'అవసర మక్కఱలు' (రామా. 2. 9.) అనునది మిశ్రద్వంద్వముగా లక్షణబద్ధ మేల చేసెనో?

ఏది యే మైనను బోయదొరబిడ్డలు 15–17 పద్యములలోఁ బెద్దపెద్ద సిద్ధ సమాసములను బ్రయోగించియే యుండఁగా నిట మాత్రము మొక్కేము అని ప్రయోగించి రనియు నయ్యది ప్రాత్రోచిత మగుభాష యనియుఁ జెప్ప నక్కఱయే లేదు.

యయాతిచరిత్రనుండి చూపిన 'ఇతని సూసినా మేలు బాగెము సేసినాము' అనునది సయితము ముద్రితప్రతులలో 'వేసమును మేలు బాగెము నేసియుంట నిపుడు గనుగొంటి మని పల్కునెఱుకుదొరలు' (యయా. 2–120) అనురీతిగా లక్షణబద్ధ మైనభాషతోనే గానవచ్చుచున్నది. ఇట సూత్రకర్త చూపినపాఠమునకు దీనితో సామ్యము చాలఁ దక్కువ. సూత్రకర్త దాని నేప్రతినుండి గ్రహించెనో. పైఁగా సూత్రకర్త చూపినపాఠము దరువాతిపాదముతో సరిగా నన్వయింపదు. 'ఇతని సూసినా మేలు నేసినాము. ఇపుడు గనుగొంటిమి' అనుచో తరువాత పాదమునర్థము తత్పూర్వపాదమునందే గతార్థ మయిపోవుచున్నది. సూత్రకర్త

www.mohanpublications.com
చూచినపుస్తకములో దానితరువాతిపాద మె ట్లున్నదో తెలియుటకు దానిని సూత్రకర్త చూపలేదు. రాజువేషములో తమవేషమును జూసియుండుటచే వేసమును జూసిన మేలుబాగెము నేసియుంట యెంతయుఁ జక్కగా నన్వయించుచున్నది కూడ.

కానీ యిటఁ గూడ నీపాత్రలసంభాషణములో నితరస్థలములందును గ్రామ్యము ప్రయుక్త మగుట కానరాదు.

'సింగపుఁగొదమ తెచ్చెదము నీకు' అనురీతిస్థలములలో 'తెచ్చెదము' ఇత్యాదులు గ్రామ్యములు గావు. ఇది యతిస్థానమునందు నున్నది. గ్రామ్య మయినచో తెస్తాము ఇత్యాదిగాఁ బ్రయుక్త మయియుండవలెఁ గాని యితర స్థలములందు లక్షణబద్ధ మైనభాషయే ప్రయుక్త మయియుండఁగా నిచ్చోట మాత్రము గ్రామ్యము ప్రయుక్త మయిన దను టెట్లు? తత్తజ్జాత్యుచితముగా గ్రామ్యము ప్రయుక్త మగుటయే యుక్త మనఁదగియున్నను గొండొకచో మాత్రము గ్రామ్యము ప్రయుక్త మయి యితరస్థలములందు లక్షణబద్ధ మగుభాష ప్రయుక్త మయిన దనుట సక్రమమా? అది కవిసామర్థ్యమునకు లోటు కాదా?

కాఁగా నీస్థలములయందు గ్రామ్యమే ప్రయుక్త మయినట్లు నిర్ణయించుటకుఁ దగినప్రబల మైనయాధారములుగా నీయవి నిలువలేవు. ప్రౌఢవ్యాకర్త యే వ్రాఁతప్రతులనుండి యిట్టివానిని స్వీకరించెనో.

ముద్రితప్రతులందలిపాఠ మితరము లగునచ్చోటిలక్షణబద్ధ మగుభాష ననుసరించి గ్రాహ్యమే యైయుండుట సక్రమ మయియున్నది. కావున ననుకరణమం దైనను గ్రామ్యము ప్రయుక్త మైన దని (ఘం. 16) చెప్పనవసరము లేదు.

గ్రామ్యప్రయోగార్హత నంగీకరించినవికృతివివేకాదుల ననుసరించి గ్రామ్యము కొన్నియెడల నేని ప్రయోగార్హ మని నిశ్చయించుటకుఁ దగినలక్ష్యప్రమాణ మేమో. దక్షిణాంధ్రయుగకావ్యములలోఁ బాత్రోచితముగా నిట్టిభాష ప్రయుక్త మయి గానవచ్చును. కాని యది యాధునికము.

## అనుకరణరహితసంస్కృతప్రయోగము

**15. ఒకానొకచో ననుకరణవిరహితంబుగ సంస్కృతవాక్యంబు గానంబడియెడి.**

అనుకరణము లేకయే సంస్కృతవాక్యము ప్రయోగింపఁబడుచున్న దని

www.mohanpublications.com
సూత్రమునర్థము. 'అంటితి నమశ్శివాయ పాపాత్మురాలి' అనునది లక్ష్యము.

ఇట వఝులవారు త్రిలింగలక్షణశేషకర్త 'వినానుకరణం కేచి దిత్యాద్యథర్వణకారి కార్థమును సూత్రించి బాలవ్యాకరణమును సవరించె' (వ్యా.సం.స. 425) ననిరి. కానీ బాలవ్యాకరణము సంస్కృతవాక్యము ననుకరణమందు మాత్రమే ప్రయోగింప వలె నని నియమింపలేదు. ఇంక సంస్కృతము ననుకరించునపు డగుసంధి కార్యములను మాత్రమే పేర్కొన్నది. సంధికార్యములను గూర్చి పేర్కొనుచుండుట చేతనే యట నాయావిధానములు సంధిపరిచ్ఛేదమునందుఁ జెప్పఁబడినవి. కాఁగా నీయది బాల.కు. సవరణ మని నిశ్చయించుట యెట్లు?

తత్త్వ. ఈగ్రంథము ఒక్కబాలవ్యాకరణమునకే శేషగ్రంథ మనరాదు. చింతామ ణ్యథర్వణకారికాబాలవ్యాకరణములలో ననుక్తము లగువిషయములను గూడఁ జెప్పుచుండు. కనుకనే బాలవ్యాకరణశేష మని కాక త్రిలింగలక్షణశేషము అనునామధేయము గూర్చె' (24) నన్నది. దీనింబట్టి యీలక్షణము చింతామ ణ్యాదులందుఁ జెప్పఁబడనియంశ మని యీవ్యాఖ్య భావించిన దన్నమాట.

వికృతివివేకము 'వినానుకరణం కేచిదాద్యశబ్దం ప్రయుజ్యతే' యని పేర్కొన్నది.

చింతామణి 'న పదా న్యవ్యయసుప్తిఙ్యాతుమునా' మ్మని సంస్కృతపద ప్రయోగమును నిషేధించినది. కాని 'అనుకృతే కస్తి వాక్యం తు' అని వాక్యమునకు మాత్ర మనుకరణమునఁ బ్రయోగ మున్నట్లు చెప్పినది. కావున దాని ననుసరించి యనుకరణము లేకుండ సంస్కృతవాక్యము ప్రయోగార్హము కా దనియు (పద మసలే ప్రయోగార్హము గా దనియు) స్పష్ట మవుచున్నది. కావునఁ జింతామణిని దృష్టియం దుఁచుకొనియే యీలక్షణము చేయఁబడిన దనవచ్చును.

వికృతివివేకము 'వినానుకరణ' మ్మని చెప్పినది గదా. ఈప్రౌఢ.లక్షణ మాయర్థమునే చెప్పుచుండఁగా నిది తచ్ఛేష మగు టెట్లు? కానిచో నిట్లు చెప్ప నేల? అనవచ్చును.

'వినానుకరణ' మ్మనునది 'ఆద్యశబ్దం ప్రయుజ్యతే' అని చెప్పుటచే వాక్యమున కట్టిప్రయోగార్హత స్పష్టము చేయఁబడలే దనవచ్చును. అహో. వ్యాఖ్య ననుసరించి యీకారిక వాక్యప్రయోగార్హతను జెప్పుచున్న దని యంగీకరింపవచ్చును. కాఁగా వి.వి.లక్షణమునం దున్నయీయర్థమును సూత్రకర్త స్పష్టము చేసె ననవచ్చు.

www.mohanpublications.com
అనఁగా నీయది వి.వి.లక్షణమునకే వివరణ మని గుర్తింపవచ్చును. కావున నిది యనువాదము కాదు. (కు.పం.17)

ఇంక లక్ష్యములు :- ఇది పాపపరిహారార్థము పాత్రనోట వెలువడిన పంచాక్షరీ మంత్రము. కాన నిట్టివిశేషస్థలములనే సంస్కృతవాక్య మనుకరణవిరహితముగ నుండు నని యుదాహరణస్వారస్యముచే గ్రహింపవలసియుండును. (ఘం.15)

ఏది యే మైన నిట సంస్కృతవాక్య మనుకరణవిరహితముగఁ బ్రయోగింపఁ బడినమాట వాస్తవమే గదా. ఈవ్యాఖ్యాత 'కొన్నియెడల దైవస్మరణాదులయందు' అని ము.ల.కౌ.లో సూత్రించెను. దైవస్మరణాదు లనుచో నాదిశబ్ద మస్పష్టము. కానీ 'ఆరగింపుడు లెండు మీ కమృత మస్తు. (భీమ.2.138) శుభ మస్తు నిశాచర చంద్ర. (సమీ.1.156) సకలశుభ మస్తు తే సారసాక్షి (శుక.3.334) చొక్కి నమ శ్శివాయ సేయంగలకార్య మెద్ది యొకో (కాళ.1.59) ఎంతకు నెత్తికొంట యో వనిత నమ శ్శివాయ తగువారలబిడ్డలు. (భోజ.4.151) ఇట్లే అని.4.96,97 నడుమ, 97,98 నడుమ ననుకరణము లేదు. వైజ.4.121-122 నడుమ ననుకరణము లేదు. ఇట్టి వింకను గలవు.

కావున లక్ష్యముల ననుసరించియు, 'ఒకానొకచో' నన్న ప్రౌఢవ్యాకర్తలక్షణ ముచితము కాకపోదు.

ఇట్టియెడల ననుకరణము లేకుండుటయే యుచిత మని కొన్ని వ్యాఖ్యలు పేర్కొన్నవి. వ్యా.సం.స.426, సర్వ.163.

ఇచట ననుకరణ ముండవలయు నన్న వాక్యస్వరూపమునే మార్చవలసి యుండును. 'యాగంబు లంట నమో విశ్వసృజే విన మింతకు' ననుచో 'నమో విశ్వసృజే యని విన మింతకు' ననురీతిగా ననుకరణ ముండుట యసంగతము గదా! అనుకరణ ముండియే తీఱవలయు నన్న 'నమశ్శివాయ, నమో విశ్వసృజే' యనువానిని వేఱుచేసి ప్రత్యేకవాక్యములుగా రచింపవలసియుండు ననుట నిర్వివాదము. అపు డుద్దిష్టార్థము సిద్ధించునా? కావున నిట ననుకరణ ముండదు.

అంటిరి నమశ్శివాయ పాపాత్మురాలి, యాగము లంట నమో విశ్వసృజే విన మింతకు - అనుచో నడుమ సంస్కృతవాక్య మున్నయీభాగ మంతయు పాత్ర పలుకులే యైయుండఁగా దానికి నడుమ ననుకరణ మెట్లు గుదురును?

www.mohanpublications.com

అనుకరణ మనఁగా యథాతథముగా ననుసరించి చెప్పుట. ఇది సంస్కృత వాక్యమే యన నేల? తెలుఁగువాక్యములు మాత్ర మనుకరింపఁబడవా? శుక్రుం డిది యేమి? యెందులకుఁ బోయెద వని యడిగిన – ఇట 'ఇది యేమి, ఎందులకుం బోయెదవు' అనునది యనుకరింపఁబడినది కదా. తెలుఁగువాక్యములే యనుకరింపఁబడలేదా. ధ్వనివాచకము లనుకరణసహితము లగుట (తెలుఁగు శబ్దములు) గలదు.

కాగా యథాతథముగా గ్రహించి చెప్పుట యనునది సంస్కృతవాక్యమునకే చెందినది కాదు. పదమునకును గావచ్చును. ఇతరభాషలు గావచ్చు. స్వభాష గావచ్చును. కావున ననుకరణమును గూర్చి పేర్కొనవలసినయవసరము లేదు. అందుకే సూరి పేర్కొనలే దేమో.

కాని చింతామణి మాత్ర మేల చెప్పె నన్నది ప్రశ్నయే. వ్యవహారము ననుసరించి పదాదియకారమును జింతామణి యంగీకరించినది. అట్లే జన వ్యవహారమునందు సంస్కృతాంధ్రములు గలకలుపుగా నుండఁగా నట్టిదానిని దిరస్కరించుటకై 'న పదాన్వ్యయసుప్తిఙ్వ్యాతుమునామ్' అని చెప్పియుండవచ్చును. అనంతుఁడు సయితము 'సత్వరము నృపస్య పదం గత్వా' యనురీతిరచనమును దోషముగాఁ బేర్కొనెను గదా. దీనినిబట్టి సంస్కృతాంధ్రశబ్దములు కలిపి వ్యవహరింపఁబడుటను వారించుట యీలక్షణమునుద్దేశము గావచ్చును. లేదా మణిప్రవాళశైలి నాంధ్రమున నిషేధించుటయుఁ దాత్పర్యము గావచ్చును. అట్టి యుద్దేశముతో 'న వదాన్వ్య' యేత్యాదిలక్షణము చెప్పఁగా సంస్కృత మసలే ప్రయోగార్హము కాదా తెలుఁగున నని యనుమానము రాఁగా, సందర్భము ననుసరించి 'అనుకృతే కస్తి వాక్యం తు' అని చెప్పియుండవచ్చు. అయినను 'అంటితి నమశ్శివాయ పాపాత్మురాలి' అని సంస్కృతాంధ్రములను గలిపి చెప్పినరచనము గానవచ్చుటచే నీప్రౌఢ.సూత్రము ప్రారంభ మయ్యు నుండవచ్చును. కావున దీనిమూలమున నితరము లనుకరింపఁబడ వనునర్థము నూహింపరాదు.

ఇట్లు స్పష్టతకై ప్రారంభింపఁబడినచింతామణివిధానమువలన నిన్ని యప వాదములు పుట్ట నేల యని సూరి భావించియుండవలె. ఏల యన 'తజ్జా సమా చ దేశ్యా గ్రామ్యా' యని నాలుగువిధము లీభాష. అందు గ్రామ్యము ప్రయోగార్హము (సాధారణముగా) కాదు. కావున తత్సమ తద్భవ దేశ్యము లని ముత్తెఱఁగు

www.mohanpublications.com
లైనది. ఇంక నాల్గవవిధ మగుపద మిందు లే దని స్పష్టము. అట్టియెడలఁ దెలుఁగున సంస్కృతశబ్దము లుండ వని చెప్పవలసినయక్కఱ యున్నదా? ఆధునికము లైనయీవ్యాకరణములలో నాంగ్లాదిపదము లుండ వని యేల చెప్పఁబడలేదు. తత్సమతద్భవదేశ్యములుగా విభజింపఁబడుటచేతనే వానికి భిన్న మైన సంస్కృతాదిపదములప్రసంగము వారింపఁబడిన ట్లయినది. కావున న పదాన్వ్యయసూత్రప్రసక్తి బాలవ్యాకరణమున (శ.ల.సం.ప్రభృతులఁ గానఁగ నగు) లేదు. అనుకరణముతో సంస్కృతవాక్యము ప్రయోగార్హ మగుటను సూరి చెప్పలేదు. యథాతథముగాఁ జెప్పుట యనుకరణస్వరూపము గావున సంస్కృతము నాంధ్రీకరించి చెప్పరాదు గదా. కాఁగాఁ దత్సమతద్భవదేశ్యేతరము లగుసంస్కృత పదవాక్యములప్రయోగము తెలుఁగున బాలవ్యాకరణసిద్ధము గాదు. అర్థవిశేషములం దయినఁ దెలుఁగువాక్యములో సంస్కృతపదవాక్యములప్రయోగము విశేష మగుటచేఁ జెప్పుట బాలవ్యాకరణమునకుఁ బూరణము గాఁజాలదు.

'అంటితి నమశ్శివాయ పాపాత్మురాలి' ననురీతిస్థలములలో ననుకరణాభావము నియత మనక తప్పదు. అయినను నాపాత్రపలుకులను యథాతథముగా గ్రహించుటచే సంస్కృతవాక్య మనుకృతభాగములోఁ జేరిపోయినది. అయిన నిట్టిచోట్ల ననుకరణాభావమును నియతముగాఁ జెప్పుట యుక్తమే యనఁదగును. ('పాపాత్మురాలి నంటితి నమ శ్శివాయ యని' అని యుండనగుఁ గదా.)

### 16. జయపదం బనుకరణ విరహితంబ తఱచుగ నగు.

జయ అనుతిజంతసంస్కృతపద మనుకరణము లేకయే తఱచుగాఁ దెలుఁగునఁ బ్రయుక్త మగుచున్న దని యర్థము. జయ పూతనాఘాత, జయ దైత్యమన మొ. లక్ష్యములు. తఱ చనుటచే నొక్కొక్కచో ననుకరణసహితమును గావచ్చు నని సూత్రకర్తయే వివరించెను. 'వాఁడు జయ యని పల్కె' ననురీతిగా నుండఁదగు నని యర్థము.

పైప్రయోగము గూడ సందర్భవిశేషమునం దయినదిగా గుర్తింపనగు. ఇట్టియెడ 'జయ యని పూతనాఘాత' అనురీతిగా ననుకరణము నుండుట యసంభవము.

ఇట ఘం. పైప్రయోగములందలి జయపదము జయజయధ్వనులలోని

www.mohanpublications.com
జయపదమే కాని జయింపుము అనునర్థము నిచ్చుసామాన్యక్రియాపదము గా దని యుదాహరణస్వారస్యమునుబట్టి గ్రహింపవలెను. లేనిచో ఓ రామా నీవు జయింపుము అనుచో ఓ రామా నీవు జయ వంటిరూపములు సాధువులు కావలసి వచ్చు (16) నన్నది. కాని 'జయజయధ్వనులు' అనుచోటిజయశబ్ద మెట్టిదో యీవ్యాఖ్య స్పష్టముచేసిన బాగుండెడిది.

వఝలవారు జయ అనునీసూత్రము పేర్కొనుచున్నపదమును దిజంతముగనే వివరించిరి. (వ్యా.సం.స.425) ఇంక జయ జయ ధ్వను లిచ్చిరి (వ్యా.సం.స.420) అనునన్వయప్రయోగమున జయశబ్ద మనుకరణసహితమే యని (426) స్పష్టము చేసిరి. అనఁగా జయజయధ్వనులు అనుచో గూడ జయింపుము. జయింపుము అనుధ్వనులు అనురీతిగనే యర్థము గ్రహింపవలసియున్నది. ఘం. దానితోఁ బోల్చుటవలన నిట విశేషార్థ మేమియు సిద్ధించుట లేదు.

నిజమునకు 'నీవు జయ' యనురీతిరూపములు లేవు. విశేషసందర్భములందే జయపదము నిరనుకృతికముగా నున్నది. కావున సందర్భవిశేషములందు అనునర్థమును సూత్రకర్త సూత్రముననే స్పష్టము చేయుట యుచిత మని మాత్ర మంగీకరింపఁదగును. ఘం. తాత్పర్యము నిది కావచ్చును.

సుబో. 'వికృతివివేకసూత్రము నిది సవరించుచున్నది' (22) అని పేర్కొన్నది. 'ఆద్యశబ్ద' మ్మనుదానికి సంస్కృతవాక్య మని యర్థము చేసి పదప్రయోగమును వికృతివివేక మంగీకరింపలే దని తలఁచి యీవ్యాఖ్య యిట్లు వ్రాసియుండవచ్చును.

అహోబలుఁడు 'జయ శీతంశుకులావతంస నిషధస్వామీ' యనునదియు నట నుదాహరించుట గమనింపఁదగును. ఆతఁ డిద్దానినే కారికకు లక్ష్యముగా నెంచె నిది యవ్యయము గాదు. కావున 'వినానుకరణ' మ్మనుకారికకే లక్ష్యము కావలె. అనఁగా 'ఆద్యశబ్ద' మ్మనుదానికి సంస్కృతపదవాక్యములు రెండును భావించె ననవలె.

'ఇత్యాదీని వాక్యాని' యని యహోబలుఁ డిదియు వాక్యమే యనుట విశేషము. జయ యనునది మధ్యమపురుషైకవచన మవుటచే యుష్మదర్థక మధ్యాహృత మై (కాకున్నను) నీవు జయింపుము అనునర్థము నీయది వాక్య (త్వం జయ) మని యహోబలునభిప్రాయము గావచ్చును.

పైకారికయందు ఆద్యశబ్ద మ్మనునది యస్పష్ట మవుటచేతనే ప్రౌఢ. దానికి

www.mohanpublications.com
వివరణప్రాయముగాc జెప్పియుండవచ్చు నీరెండుసూత్రములను.

జయ అనుపదమును గూర్చి చెప్పుట విశేషము గదా. అట నహో. 'సర్వత్ర నిలింపకామినులు' అని యవ్యయమును గూడc జూపెను. స్వస్తి సమస్త సంపత్సముపేత - తనయకు (కేయూ. 4. 191) ఇట్టివి 'అవ్యయ స్యేతర స్యాపి ప్రయోగః కుత్రచి ద్భవే' త్తనుదానిచే సాధ్యము లని ప్రౌఢ. విడిచియుండనవు. ఇట్టివానింబట్టియే యిది వికృతివివేకమునకును శేష మని చెప్పనొప్పుచున్నది. వీనిని సూత్రకర్త గుర్తింపలే దనుట (తత్త్వ. 25) విచార్యము.

సర్వ. ఈరెండుసూత్రముల ననుకరణమునకు సంబంధించిన వని కావచ్చును, సంధిపరిచ్ఛేదమునc జూపినది. సూరి యనుకరణమునందలిసంధికార్యములను బేర్కొనుటచే సంధిపరిచ్ఛేదమునc జెప్పెను. ఈసూత్రములం దెట్టిసంధికార్యము లును లేవు. తత్సమతద్భవాదులవలెc దెలుcగుభాషలో సంస్కృతపదవాక్యముల ప్రయోగమునుం గూర్చి చెప్పుచున్నది. అందుచేతనే చింతామణియు నీయంశములు సంజ్ఞాప్రకరణమునc బేర్కొన్నది. కావున సూత్రకర్త తదనుగుణముగా సంజ్ఞా పరిచ్ఛేదమునందుc జేర్చెను. ఇందు సంధికార్యము లేవియుc జెప్పcబడుట లే దనునభిప్రాయముతోనే సూత్రకర్త సంధిపరిచ్ఛేదమునందుc జేర్పలే దని గ్రహింపc దగును.

**ఇది సంజ్ఞాపరిచ్ఛేదము**

www.mohanpublications.com

# ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యానుశీలనము

# సంధిపరిచ్ఛేదము

పూర్వప్రసిద్ధలక్షణగ్రంథములకు ననుగుణముగనే సంజ్ఞాపరిచ్ఛేదమునకుఁ బిదప నిందును సంధిపరిచ్ఛేద మారంభింపఁబడినది.

సంధి యనుదానిని వికృతివివేకాదులు వివరించియుండుటచే నద్దానిం బునరుక్తముగాఁ జెప్పవలసినయవసరము త్రిలింగలక్షణశేషమునకు లేకపోయినది.

ఇందును సూత్రక్రమము దాదాపుగ బాలవ్యాకరణమునే యనుసరించినది. సంధికార్యము లేవియుఁ జెప్పకయే యెల్లశబ్దమును గూర్చి ప్రస్తావించుట, 'పూ' అనుశబ్ద ముండుటను బేర్కొనుట మొద లగునవి శబ్దపరిచ్ఛేదమునందుఁ జెప్పఁదగినవి. ఐనను బాలవ్యాకరణప్రసక్తివలననే వీని నిటఁ బ్రస్తావించె ననవచ్చును.

ప్రౌఢ. పేర్కొనుచున్నసంధికార్యవిశేషములను గమనింతము.

## ద్వితీయావిభక్త్యుకారసంధ్యభావము

**ద్విత్వరహితం బగుద్వితీయావిభక్తియుకారమున కచ్చు పరం బగుచో సంధి రాదు.** ముక్త. 3

ద్విత్వరహిత మవుచో ద్వితీయావిభక్తియుకారమున కీసూత్రము సంధిని నిషేధించుచున్నది. నిషేధము ప్రాప్తిపూర్వకమే కావలయును గావునను, నీ వ్యాకరణము ద్వితీయావిభక్తియుకారమునకు సంధిని జెప్పలేదు గావునను 'ప్రథమేతరవిభక్తి (బాల.సంధి.2) సూత్రముచే సంధి ప్రాప్తించుచుండఁగా నీ సూత్రము దానిని నిషేధించుచున్న దని యెన్నవలయును. కొందఱు వ్యాఖ్యాత లిట్లు స్పష్టముగాఁ జెప్పియున్నారు కూడ. (సుబో. 296, సుగమ. 266) కాఁగా, 'అనాదిషు విభక్తి షూతో వా' యనుచింతామణిలక్షణమునకు వివరణ మనవచ్చును.

www.mohanpublications.com

ఈసూత్రము సంధిపరిచ్ఛేదమునకు సంబంధించిన దని గ్రంథకర్త స్పష్టము చేసెను. కాఁగా సర్వ. ఈసూత్రమును 'జడ్డక్కరంబుతో (బాల.ప్రకీ.9) అను సూత్రమునకుఁ బిదపఁ జూపుట యుచితము గా దని తెలియవచ్చును. ప్రథమేతర విభక్తిసూత్రమునకుఁ దరువాత నీయఁదగినది. సూత్రకర్త సంధివిషయ మని స్పష్టము చేయుటనుబట్టి కూడ నిట్లు గ్రహింపఁదగును. జడ్డక్కరంబు – అను సూత్రమునకు సంబంధించినవిషయముగనే ప్రౌఢవ్యాకర్త భావించియున్నచో నీసూత్రమును జెప్పియుండెడివాఁడే కాదు. జడ్డక్కరంబుతో ననుసూత్రము లోపమునకు సంబంధించినది. కాఁగా నీయది సరస్వరైకాదేశసంబంధి యవుటయు గమనింపవలసినది. అయిన నిందు సంధిసందర్భము లేకపోలేదు. కావున నదియు సంధివిషయకమే యని భావించినప్పటికిని బ్రస్తుతసూత్రము ప్రథమేతరవిభక్తి సూత్రమునకుఁ బిదపఁ జూపుటయే యుక్తము.

ఇంక నీవిధాన మవసరము గాదు. ప్రథమేతరవిభక్తిసూత్రముచే సంధి వికల్పముగా నయి, న నెఱిఁగి, ని నెఱిఁగి యనురీతి నపరూపములు గావలసి యుండఁగా వానిని వారించుట యీవిధానమునకుఁ బ్రయోజనముగా సుబో. (296) సుగమ. (260) వ్యాఖ్యానములు పేర్కొన్నవి. కానీ యది సరి గా దని యితరవ్యాఖ్యలు స్పష్టముచేసినవి. జడక్కరంబుతో నను బాల.విధానము స్వరసంధి జరుగుచో ద్విత్వమునకు లోపమే లే దని చెప్పుచున్నది. కావున న నెఱిగి, యను రీతివాని నపరూపములుగా బాలవ్యాకరణమే స్పష్టము చేసినది. (వ్యా.సం.స.795, తత్త్వ. 415)

కానీ ఘం. ఇట్లు పేర్కొనుచునే ప్రౌఢవ్యాకరణవిధానమును సమర్థించినది. 'ననున్, నినున్ – ఇత్యాదిరూపములను బ్రసంగవశమునఁ బ్రౌఢవ్యాకర్త శబ్ద. 73 సూత్రమున సాధించెను. కావునఁ దాను సాధించిన ననున్, నినున్ మున్నగు వానిని గ్రహించి ననున్+ఎఱిగి, నినున్+ఎఱిగి – అని నిల్పి వైకల్పికసంధి చెప్పునవకాశ ముండు ననునుద్దేశ్యముతో నిట నిషేధము చెప్పఁబడె నని తెలియవలెను'. (259)

అస లక్కడ ననున్ వంటిరూపములను సాధించుటయే పునరుక్తము. ప్రసంగ వశ మని సమర్థించుటకును వీలు లేదు. బాలవ్యాకర్త వీనిని సాధించుట నుపేక్షించి నప్పటికిని అన్యతరలు క్చ యుక్తస్య – యనుసూత్రముచేఁ జింతామణి సాధించియే

www.mohanpublications.com
యున్నది. నీ,నా,తా,మనశబ్దములప్రక్రియ నీవ్యాకర్త యుపేక్షించుటకుఁ గారణ మేమి? చింతామణియందుఁ జెప్పుటయే యనక తీఱదు. ఊరుచోటు మేన్వాదులయున్లోపము నితఁడు సూత్రింపక చింతామణిచేతనే సాధించెను. అట్టి యెడలఁ జింతామణి సాధించిన ననున్వంటిరూపములను సాధించు టనవసరము. ప్రసంగవశమున నేను మున్నగురూపముల నేల సాధింపలేదు? అది య ట్లుండఁ గా 73 సూత్రముచేత నీతఁడును ద్విత్వమునకే లోపమును గదా చెప్పినాఁడు. ననున్ – ఎఱిగి అనుచోఁ బ్రథమేతరవిభక్తి యను బాల.సూత్రముచే సంధి ప్రాప్త మైన దని యూహింపక తప్పదు. అట్టియెడల ద్విత్వమునకు లోపము ప్రౌఢ వ్యాకరణముచేఁ బ్రాప్త మవుచున్నను జడ్డక్కరంబుతో ననుసూత్ర మాలోపమును వారింపఁ బ్రసక్తము గాదా? కావున ద్విత్వలోపము నీతఁడు ప్రత్యేకముగాఁ జెప్పుకొన్నను 'జడ్డక్కరంబుతో' ననుసూత్ర మీవ్యాకరణముచేఁ బ్రాప్త మయిన ద్విత్వమును వారింపలే దనుటకు వీలు లేదు. కావున నీవిధానము ప్రయోజన వంతము గా దని నిశ్చయించుటయే యుక్తము.

ప్రథమవ్యాఖ్యాన మగు కు.పం. దీని నిట్లు ప్రయోజనవంతముగానే యెన్నుచు "ద్వితీయావిభక్త్యుత్తునకు ద్విత్వములమీఁదిదానికే ఆసంధి ప్రాప్తి, గాని అంతటను గల్గ దని ఇచ్చట సవరణ. కావున రామున్+అడిగి = రా మడిగె, ననున్+ఎఱిగె= న నెఱిగె నిత్యాద్యనిష్టరూపములు తొలఁగింపఁబడిన" (167) వన్నది.

రామున్+అడిగె అనుదాని నిటఁ జూపుటలో ద్విత్వసహితములు గానపుడు ద్వితీయాంతపదము లన్నింట నుకారమున కీసూత్రము సంధిని నిషేధించుచున్న ట్లీవ్యాఖ్యయభిప్రాయము గుర్తింపవలె. దీనివలన ద్వితీయావిభక్తియందలి యుకారమే కాక ప్రత్యయేతరస్థలములం దున్నను ద్వితీయాంతములలోని యుకారమునకుఁ బ్రథమేతరవిభక్తిసూత్రము సంధి చెప్పునదిగా నీవ్యాఖ్యానము భావించిన దన్నమాట. పైవివరణము ననుసరించి ద్వితీయాంతము లగు పదములలోఁ జివరియుకారము ప్రత్యయగతము గాకున్నను ద్విత్వముపై నున్నచో వైకల్పికసంధి యగు ననునర్థము సిద్ధ మవుచున్నది. మల్లున్+అడిగె, అల్లున్+అడిగె ననురీతిస్థలములలోనియుకారమునకు సంధి రాక తప్పదు. 'అ ల్లడిగె' ననురీతి రూపములు సాధువులు గావు గదా!

కాఁగాఁ బ్రథమేతరవిభక్తిసూత్రమునందును దదనుగుణముగా నిచ్చటను

www.mohanpublications.com
ద్వితీయావిభక్తియుకారమున కనఁగా విభక్తిగత మైనయుకారమున కనియే యర్థము గ్రహింపవలెను. ద్వితీయాంతమే యైనను నాపదముతుదియుకారము ద్వితీయా విభక్తిగతము గానిచో నటఁ బ్రథమేతరవిభక్తిసూత్రముచే సంధి ప్రాప్తింపదు. అల్లున్+అడిగె = అనుచోట అల్లున్ అనునది ద్వితీయాంతమె యైనను, నందలి యుకారము ద్వితీయావిభక్తిగతము గాక ప్రకృతిగత మయినది. కాఁబట్టి ప్రథమేతర విభక్తిసూత్రముచే నాయుకారమునకు సంధి ప్రాప్తింపదు. కావున 'అ ల్లడిగె' అనురూప మసాధువు. అనఁగా 'ఉత్తున కచ్చు –' అనుసూత్రముచే రావలసిన సంధి యిఁకాదిసూత్రముచే నిషిద్ధము గాఁగా 'అల్లు నడిగె' ననియే యవును. అదే విధముగా 'రామున్+అడిగె' ననుప్రస్తుతస్థలముననుు ద్వితీయాంతమందలి యుకారము విభక్తిగతము గామిఁ బ్రథమేతరవిభక్తిసూత్రముచే సంధియే ప్రాప్తింపదు. అట్లే యీసూత్రముచేత నిషేధము లేదు. ఇంక నిఁకాదిసూత్రముచే సంధి నిషిద్ధ మై, రాము నడిగె నని యవును. కాఁగా కు.పం. 'రామున్+ అడిగె ననుదాని నిటఁ జూపుట యనర్థకము.

న నెఱిఁగె ననురీతిరూపములు వారించుటయు నవసరము గాదు. కావున నీవ్యాఖ్యానపద్ధతియు సుబో., సుగమ.లవలె సరి గా దని స్పష్ట మవుచున్నది.

పై కు.పం.వలెనే సర్వ. కూడ నిటఁ బొరవడినట్లు తోఁచుచున్నది. సర్వ. వనమును+ఆరసెను ఇత్యాదిస్థలములలో నువర్ణము ద్వితీయావిభక్తిప్రత్యయమే యనియు, ద్విత్వరహితమే యనియు, నట సంధి లేదు గాని ప్రౌఢవ్యాకర్త యుదాహరింపలే దని పేర్కొన్నది. (548) ఈవ్యాఖ్యాభిప్రాయము స్పష్టము గాదు. 'ను'వర్ణము ద్వితీయావిభక్తి. ఇది ద్విత్వరహితము. అనఁగా 'ను'వర్ణమే ద్విత్వ రహితమా – లేక ముగాగమమా? ముగాగమము ద్విత్వరహిత మనుచో అది ద్వితీయావిభక్తిప్రత్యయము గాదు. కావున నందలియుకారము విభక్తిస్థము గాదు. విభక్తిస్థ మైనయుకారము నువర్ణమందలిది. ద్విత్వరహితత్వము ముువర్ణమునందలిది. సంధి యెటఁ బ్రసక్తము? ఎట వారితము? విభక్తిప్రత్యయ మైననువర్ణకమే ద్విత్వరహిత మనుచో నందలియుకారమునకు సంధి నిషేధింపవలెనా? ధనమును+అరసెను. అనఁగా ద్విత్వరహితమను ద్వితీయావిభక్తియందలి యుకారము నన‌ఁగా 'ను'వర్ణమందలియుకారము. దానికి సంధి నిషేధమా? 'వనము నరసెను' అనురూపము గాదా కావలయు ననుట. నువర్ణమందలి

www.mohanpublications.com
యుకారమునకు సంధి జరిగినపుడే కదా కావలసినరూప మవునది. సంధి కావలసి యుండఁగా, నయినరూపమే సాధు వవుచుండఁగా, సంధిని నిషేధించినస్థలమున నుదాహరింపకుండుట యుక్తమే యవును.

ఈవ్యాఖ్యయే పైని 'ప్రథమేతరవిభక్తి – అని మొద లయినసూత్రముచేత వైకల్పికముగా సంధి యై, వన మరసెను. ధన మిచ్చెను అనియు కావచ్చు' (548) నన్నది. దీనింబట్టి యీవ్యాఖ్య సంధి నిషేధింపవలయు నని తలఁచినది 'ను' వర్ణమునందలియుకారమునకుఁ గాక ముగాగమమునందలియుకారమునకే యని గ్రహింపవలయును. ముగాగమమందలియుకారమునకు సంధి నిషేధింపఁ దలఁచుచు 'నువర్ణము ద్వితీయావిభక్తి ప్రత్యయమే' యని చెప్పుటలో నది ద్వితీయాంత మని నిరూపించుటయే యభిప్రాయము గాని ద్వితీయావిభక్తిలోని యుకార మయినపు డీసంధి రావలయు నని భావించుట లే దన్నమాట. అయినను వనమును+అరసెను అని కాక సూరిమార్గములో నిట వనమున్+అరసెను అనియే చూపవలెను.

ప్రథమేతరవిభక్తి సూత్రముచేత సంధి యై వన మరసెను అనురూప మగుచున్న దని తలఁచుటచే నీవ్యాఖ్యయు కు.పం.మార్గములో నున్న దని స్పష్టము. అనఁ గాఁ బ్రథమేతరవిభక్తిసూత్రము ప్రత్యయగత మైనయుకారమునకే సంధిని బేర్కొనుచున్న దని కు.పం.వలెనే యీసర్వ.వ్యాఖ్యయు గ్రహింపలేదు. కాఁగా వనమున్+అరసె ననుచోఁ బ్రకృతి కాగమ మైనమువర్ణమునందలియుకారము విభక్తిస్థము గాకపోవుటచే సంధి ప్రాప్తింపదు. కావున వన మరసెను అనురూప మట్లు కానేరదు. ప్రౌఢవ్యాకర్త యీవిషయ మెఱింగియుండుటచేతనే యిట్టివాని నిట నుదాహరింపలే దని యెంచినను నెంచవచ్చును. ధనము నిచ్చెను, వనము నరసె ననియే యిఁకాదిసూత్రానుసారముగా నవును.

ప్రథమేతరవిభక్తిసూత్రముచే ద్వితీయయందు సంధి ప్రాప్తించుచున్నది. 'నన్ను, నిన్ను, తన్ను, మమ్ము, మిమ్ము, తమ్ము' అనుఆఱుస్థలములందు మాత్రమే. ఇంక నెచ్చుట ద్వితీయాంతములలో (స్వరపరకత్వమున) నుకారము ప్రత్యయగత మైయుండదు. వనమును నరసె నిత్యాదిగా ద్రుతముపై నకార మగు క్వాచిత్క స్థలములు విశేషములు. ప్రస్తుతసూత్రముచేతఁ జెప్పబడునిషేధము నీయాఱింటికే యవును. అదియు నవసరము.

www.mohanpublications.com

ఇంక నీసూత్రమందలిదళములసార్థక్యమును గూర్చియు వ్యాఖ్యలు కొన్ని స్పృశించినది.

తత్త్వ. 'విభక్తియుకారమునకు సంధి రా దను'ట సరి గా దన్నది.

'ఈసూత్రము ద్వితీయావిభక్తిస్థోకారమునకు మాత్రమే సంధి రా దని చెప్పు చున్నది. కాని విభక్తిస్థమునకే కాక ప్రకృతిస్థోకారమునకు నిట్టిసంధినిషేధము వర్తించుచున్నది. విలున్+అందె = విలు నందె ననియే యుండును. వి లందె – అని యుండదు. (415)

ఈవ్యాఖ్యలోను కు.పం. వ్యాఖ్యలోనిదోషము చోటుచేసికొన్నది. విల్లున్+ అందె అనుచోట విభక్త్యుకారము కాకపోయినను ద్విత్వరహితమునకు సంధి లేకుండఁ బోయిన దనుటచే అల్లున్+అడిగె ననురీతిస్థలములలో విభక్త్యుకారము కాకపోయినను ద్విత్వసహిత మయియున్నది. కావున సంధి రా నక్కఱ లేదా?

ప్రకృతిస్థోకారమునకు నిట్టియెడల సంధి లేదు. కావున నీవ్యాఖ్యానము ననుసరించి విభక్తిశబ్దమును సూత్రమునుండి తొలఁగించుచో ద్విత్వరహిత మయిన చోట ద్వితీయాంతశబ్దమందలియుకారమునకు సంధి రా దని యర్థ మవును. అల్లున్ అనుచో ద్విత్వసహిత మయియున్నది. కావున సంధి రాకతప్పదు.

నిజమునకు విల్లున్+అందె ననుచోట నుకారము ప్రకృతిస్థ మగుటచేతఁ బ్రథమేతరవిభక్తిసూత్రముప్రకారము ప్రత్యయస్థోకారమునకుఁ జెప్పినసంధి యీ ప్రకృతిస్థోకారమునకుఁ బ్రాప్తింపనేరదు. కాఁగా సంధి నిషేధింపవలసినయవసరమే లేదు.

ఈద్విత్వరహితస్థలమే యేల? విల్లున్+అందె అనురీతి ద్విత్వసహితస్థలము నందు సయితము 'ప్రథమేతరవిభక్తిసూత్రముచేత సంధికిఁ బ్రాప్తియే లేదు. అట విల్లు నందె ననియే యవును. అయిన వి ల్లందె ననురూప మెట్లు? అనవచ్చును. విల్లున్ అనుచో జడంబు ద్వితీయకుఁ బ్రథమ యై, 'విల్లు' అని కాఁగా విల్లు+అందె= విల్లందె నని యారూపసిద్ధిని గమనింపవచ్చును.

కావున విభక్తియుకారమునకు ననుట యెంత మాత్రమును దుష్టము గా దని స్పష్టము.

www.mohanpublications.com

తత్త్వ. మఱియు ద్వితీయాంతమునకే కాక ప్రథమాదివిభక్త్యంతమునకు నిషేధము చూపట్టుచున్నది. కను+అదటె – (క న్నదటె) క నదటె నని యుండ (415) దన్నది.

అనఁగా సూత్రమున 'ద్వితీయా'దళమును సరి కా దని భావము, ప్రథమాది విభక్త్యంతమునకు ననుచో నాదిశబ్దముచే నేవిభక్తి గ్రహింపవలయునో యీవ్యాఖ్య లక్ష్యములందును స్పష్టపఱుపలేదు. ప్రథమ యొక్కఁడు పేర్కొన్నఁ జాలు నని తోఁచుచున్నది. కాని యట్లు చెప్పుటయు ననవసరమే కాక యనర్థకము నవుచున్నది.

ద్వితీయయందే కాక ప్రథమయందును నీనిషేధము గల దన నేమి? ఇట నిషేధింపఁబడినది సంధి. కావున సంధి రాకపోవుట యన్నది ప్రథమయందును గలదా? కను+అదరె ననుచో సంధి రా దని యర్థ మవును. సంధి రానిచో యడాగమ మయి, కనుయదరె నని కావలయును గదా. నిజమున కిట సంధి లేకపోవుట యన్నది లేనేలేదు. సంధి నిత్యమే. లేనిది ద్విత్వలోపము. అందుకే 'జడ్డక్కరంబుతో' ననుసూత్రమున సూరి సంధిని విధించుట గాని, నిషేధించుట గాని చేయక, లక్ష్యానుగుణముగా జడ్డలోపము లే దనెను. సూత్రోక్త మగు ద్వితీయకును నీప్రథమకును భేదము గలదు. ననున్ (అడిగె) అనుచో ద్విత్వము లోపించును. కానీ సంధి రాదు. ద్విత్వము లోపించుచో సంధి రానట్టిది ద్వితీయా స్థలము. ద్విత్వలోపము లేనిస్థలము ప్రథమ. కన్నదరె వంటిచోట్ల సంధినిషేధ ప్రసంగము లేదు. కావున వాని నిటకుఁ దేరాదు. ద్విత్వలోపాభావమును వేఱుగాఁ జెప్పుకొనవలయును.

నిజమునకు ద్వితీయాస్థలమును గూడ నిటనే చేర్చి సంధి యవుచో జడ్డ లోపింప దన్న మొత్త మొకే లక్షణముచే సంగ్రహింపఁబడును. అందుకే సూరి విస్తృతప్రయోజనముతో 'జడ్డక్కరంబుతో' నని సూత్రించెను.

అస లిట నుకారమున కనుట మాత్ర మేల? ఎని+ఉన్నవి = ఎ నున్నవి అనురీతిరూపము లుండునా? సంధ్యభావస్థలమున ఎన్ని యున్నవి – ఎని యున్నవి. అనురీతి రెండురూపములు నుండవచ్చును. అందుకే గదా సూరి 'పదాదిస్వరంబు గూడుచో' అని చెప్పుట.

కాఁగా సంధి రాదు – అనురీతి నున్న యీసంధినిషేధస్థలములో ద్వితీయావిభక్తి యుకారమునకు ననుదళ ముండుటయే యుచితము. తత్త్వ. భావించినదాని

www.mohanpublications.com
ననుసరించి 'ద్విత్వరహితం బగునుకారమునకు సంధి రా' దనురీతిగా సూత్ర మున్నయెడలఁ బెక్కనర్థములు గల్గును.

ఇట్లే కను+అదరె = కనుయదరె అని కావలయును. ఈవ్యాఖ్య కను+అదరె కన్నదరె. అంతే కాని కనదఱె నని కా దన్నది. సంధి రానపుడు యడాగమము రావలయును గాని ద్విత్వము వచ్చు టెట్లు? కన్ను+అదరె అని చూపియుండ నచ్చుపొరపాటువలన కను+అదరె అని యుండవచ్చు నని సమర్థించుకొన్నను, కనుయదరె అనురీతి రూపనివారణమునకు నిం దవకాశము కల్పింపలేదు.

ఇట్టియనర్థములకు మూలముగా సూత్రమును సవరించుకొనుటకంటె – ప్రౌఢవ్యాకర్త తాఁ జెప్పఁదలఁచికొన్నయర్థమున కనుగుణముగాఁ జెప్పినసూత్రము నందలియాయాదళము లాయర్థమున కనుగుణముగా నుచితముగా నున్న వని గ్రహింపవచ్చును. అం దేవియు వ్యర్థము లని తిరస్కరింపరాదు.

'ద్విత్వరహితం బగుద్వితీయావిభక్తియుకారంబునకు సంధి రా' దన్నను నిబ్బంది లేదు. అచ్చు పరం బగుచో ననుట స్పష్టతకు గుర్తింపవచ్చును.

కాని యాతఁడు చెప్పఁదలఁచికొన్నయర్థమే యవసరము గాదు. అంతకంటె విస్తృతప్రయోజనముతో ననేకలక్ష్యములకు సాధక మయియున్న 'జడ్డక్కరంబుతో' ననుసూరిసూత్ర ముచితముగా నున్న దనియు నీవిధానము వ్యర్థ మనియుఁ జెప్పుట దోషము గాదు.

## క్త్వార్థకేకారసంధి

**2. ఇప్రత్యయాంతావ్యయంబునకు సంధియుఁ జూపట్టెడు.**

'క్త్వార్థేతో న భవే త్సదా' యని వికృతివివేకమును, 'క్త్వార్థం బైనయిత్తునకు సంధి లేదు' అని బాలవ్యాకరణమును బేర్కొన్నవి. క్త్వార్థం బైనయిత్తునకు సంధ్యభావము ప్రసిద్ధము. కొన్నియెడల సంధి యవుటయుఁ గానవచ్చుచున్న దని యీసూత్రముతాత్పర్యము.

దీనికి వ్యాకర్త చూపినలక్ష్యములలో నొకక్రమము గలదు. వరుసగా తిక్కన పోతన సూరనలప్రయోగము లిచ్చుటలో నిం కొకక్రమము గలదు. ముందుగా భారతప్రయోగము ప్రామాణ్యాధిక్యమునకై యుద్దిష్ట మనఁదగును.

www.mohanpublications.com

అంది+ఇమ్ము, వెఱచి+ఇట్లు – అనుచో క్త్వార్థకేకారమునకు సవర్ణ మగు 'ఇ' కారమే పరము గాఁగా సంధి జరిగినది. ఎటిఁగి+ఎటింగి యనుచో తాలవ్యతా రూపసామ్యము గల్గిన (యికారభిన్నముగా) ఎత్వము పరము గాఁగా, సంధి యైనది. సూత్రాంధ్రవ్యాకరణమున 'క్వాపి సవర్ణే దృశ్యతే' యని సూరియుఁ పేర్కొనెఁ గదా! చెప్పంపఁడే యనుచో నసవర్ణస్వరపరకతలో సంధి యాధునిక ప్రయోగమునఁ జూపెను. సవర్ణాసవర్ణస్వరపరకతలో సంధి యవుట కూడ నిట నుదాహరణక్రమముచే సూచింపఁబడుచున్నది. సూరి యభిప్రాయమున కనుగుణముగాను, విశేషముగాను లక్ష్యము లున్నవి. సూరి 'ఏఁగి ఏఁగి యనుచో క్త్వార్థం బగుట సంధి లే' దని బాలవ్యాకరణమునఁ జెప్పఁగా ఎటిం గెటింగి – యనునామ్రేడితపరకక్త్వార్థకేకారసంధిని బ్రదర్శించెను. ఎటిం గెటింగి యనుచో నెత్వ ముండుట సూరి చూపిన యేఁగిని స్ఫురింపఁజేయు ననపించెడిని. ఇట్లు సూరియభిప్రాయమును బ్రౌఢవ్యాకర్త క్రమముగా విమర్శించెను.

కానీ యీతఁడు చూపిన లక్ష్యములు సరి యైనవి గా వని వ్యాఖ్యాతలు గుర్తించిరి.

కు.పం. మొదలుకొని (19, సర్వ.82, ఘం.18, 298 సుబో. 25) వ్యాఖ్యలు దాదాపుగా నన్నియును 'అం దిమ్ము' అనునది శబ్దపల్లవ మని పేర్కొన్నవి. (గు. ప్ర., బా.సా.పే.లు ముందే యాయంశమును స్పష్టము చేసినవి. కానీ తత్త్వ. సుగమ. వ్యాఖ్య లీయభిప్రాయమును దిరస్కరించినవి.

'శబ్దపల్లవ మయినంత మాత్రమున సంధివిధాన మనావశ్యకము కాఁజాలదు. కావున అంది+ఇచ్చు అనుచోట సంధి వచ్చు ననుటకు సరి యగునుదాహరణమే' (28) తత్త్వ. దీనిని ఘం. తిరస్కరించి, అంది+ఇచ్చు అనువిభాగము సరి గా దనియు, అందు+ఇచ్చు అనియే విభాగింపవలె ననియు (298) సముచితముగాఁ బేర్కొన్నది. నిలుచు+ఉండు = నిలుచుండు. కూరుచు+ఉండు= కూరుచుండు. అనురీతిగా అందు+ఇచ్చు=అందిచ్చు అని చూపుట విరుద్ధము గానేరదు.

కానీ ఘం. "అందు+ఇచ్చు అనుచో ఇగాగమము కలిగినపక్షమున అందు+ ఇ+ఇచ్చు = అంది+ఇచ్చు. యడాగమము కలిగి, అందియిచ్చు. ఈవిధముగా అందిచ్చు, అందియిచ్చు అనుద్వివిధరూపములు శబ్దపల్లవపక్షమున సిద్ధించును. ఇట క్త్వార్థకసంధిప్రసక్తి లే దని గ్రహింపవలె" (298) నన్నది.

www.mohanpublications.com

'అందిచ్చు' అనునది 'అందు+ఇచ్చు అనుదానినుండి యేర్పడఁగా 'అంది యిచ్చు' అనుశబ్దపల్లవము ధాతువున కిగాగమ మవుటచే నేర్పడిన దన్నమాట. అందిచ్చు, అందియిచ్చు అనునవి వేర్వేఱు విధములుగా సాధింపఁదలఁచినపుడు ఇగాగమము చేయు టేల? అంది అని ఇప్రత్యయాంతమే యనవచ్చునే. ఇప్రత్యయాంత మైనపుడు సంధి లేదు. కావున అందియిచ్చు అని యేర్పడు ననియు ధాతువుమీద ధాతువు చేరఁగా (అందు+ఇచ్చు) అందిచ్చు, అని యేర్పడిన దనియుఁ జెప్పనవుఁ గదా. ఈరెండింటి నొకదానినుండియే సాధింపఁబూనినపుడు గదా క్త్వార్థకేకారసంధిప్రసక్తి కలుగునది. శబ్దపల్లవములలోఁ బూర్వావయవము ధాతువే కావలయును గాని క్త్వాంతము గారా దనునభిప్రాయము బాలవ్యాకర్త కున్నదా? సూరి శబ్దపల్లవములలో 'కొనిపోవు' అనునది చూపెను. ఇందుఁ గొని క్త్వాంతమే. అట్లే అంది+ఇచ్చు అనురీతిగాఁ బూర్వావయవమును క్త్వాంతముగా నిల్పినను క్షతి యేమి? అందిచ్చు అనురూపమును వేఱువిధముగా సాధించుచున్నది గదా యీవ్యాఖ్య.

ఇంక నీవ్యాఖ్య అందు ధాతువునకు ఇగాగమము కలిగినపక్షమున – అనినది. ఈయిగాగమ మెక్కడిది? కలిగినపక్షమున ఇగాగమము వచ్చుటయు రాక పోవుటయు ననురెండవస్థలును సిద్ధించునట్లుగా ఇగాగమము వికల్పముగాఁ జెప్పినలక్షణ మే మేని గలదా? 'భూతంబునం దిగాగమం బగు' ననురీతి విట్టివి కావు. ఇటుఁ బ్రసక్తియు లేదు. లిడాదులును లేవు గదా.

అందు+ఇచ్చు అని చూపి, ఇవర్ణకమును జేయరాదు. లడాదులు శబ్దపల్లవ ములపై ననఁగా నిట ననుప్రయుక్తము లయినధాతువులపైనే యవును గాని పూర్వావయవముపై రానేరవు గదా. అందుచేత ధాత్వాదు లన్నప్పటియాది శబ్దముచేత అంది అనుక్త్వాంతావ్యయముపై నిచ్చుధాతువు ననుప్రయుక్తము చేసి యందిచ్చు శబ్దపల్లవ మనుటయే సరి యగుమార్గము.

అసలు శబ్దపల్లవములతో జరుగువర్ణవికారములను వ్యాకర్తలు స్పష్టము చేయలేదు. ఆఁకలి+కొను–ఆఁకొను అని యవుటను సాధించుటకుఁ దగినలక్షణ సామగ్రి వ్యాకరణమం దున్నదా? విజయంచేయు ప్రభృతు లెల్ల నిట్టివే కదా. కావున ఘం. చూపిన ఇగాగమము శబ్దపల్లవములో నయినకార్యవిశేషముగా స్వతంత్రముగాఁ జెప్పిన దనవచ్చును.

www.mohanpublications.com

సూ.ని. అందిచ్చు, అందియిచ్చు అనురెండును జూపినది. ఇవి శబ్దపల్లవము లనియే యభిప్రాయము. అమ్మహాయోగి అందియీా నెమ్మి బోన మాచరించి - (భార.అర.1.103) గోపిక లందియీాc బసిcడికోటఱ (ఉ.హరి.ఉ.2.81) సుమి త్సందోహము లందియిచ్చు (వరా. 4.91) సూ.ని. కాcగా అందియిచ్చు అనునది సయితము శబ్దపల్లవముగా నొకc దున్న దని యంగీకరింపక తప్పదు. అంది-ఇచ్చి అనురీతిగా నిట రెండును వేర్వేఱు పదము లనియు అందిచ్చు అనుచో శబ్దపల్లవ మనియుc జెప్పcబూనినచో నది కేవలము క్త్వార్థకేకారసంధ్యభావమును సమర్థించుటకే యనక తప్పదు.

అందిచ్చు, అందియిచ్చు అనునవి యెట్లు?

అంది+ఇచ్చు అనుదానినుండియే సంధి తదభావములచేత రెండు రూపములు నవు నని యెంచి ప్రౌఢవ్యాకర్త దీని నిట నుదాహరించియుండవచ్చును. క్త్వార్థకేకార సంధి యప్రసిద్ధ మైయుండcగా భారతమందుc బ్రయుక్త మవుటయే కాక 'అందిచ్చు' అనురూపము వ్యవహారప్రసిద్ధ మైయుండుటనుబట్టియు నయ్యది క్త్వార్థకేకార సంధి జరిగినరూపము కా దనcదగును.

అందు ధాతువునకు నిచ్చు ధాతు వనుప్రయుక్త మయి, యందిచ్చు అనునది యేర్పడిన దనియు, అంది యనుక్త్వార్థక రూపముపై నిచ్చు ధాతు వను ప్రయుక్తము గాcగా నందియిచ్చు అనునది యేర్పడిన దనియు సమర్థించికొనcదగును.

తత్త్వ. 'అందిచ్చు' అనుదానిలో విలక్షణార్థాభిధాయకత్వము లేమి నిది శబ్దపల్లవమే కా దని ముందు పేర్కొన్నను బిదప 'అందునట్లుగా నిమ్ము' అనురీతిగా అర్థవైలక్షణ్యమును జూపి శబ్దపల్లవ మయ్యెడునవకాశమును గూడc బేర్కొన్నది. (29) కాని సుగమ. 'ఇందు విలక్షణార్థాభిధాయకత్వము లేమి నిది శబ్దపల్లవము కాదు. కావున క్త్వార్థకేకారసంధి యైనరూప మనియే నిర్ణయించి' (16) ఇది యుచితము గాదు.

వ్యా.సం.స.ఇది శబ్దపల్లవ మని నిర్ణయించినది. "వాసిం గాలుని కందిచ్చె (ఉ.హరి.1.143) ఇట నిశంభునిలింగదేహము నందుకొని కాలుని కిచ్చె నని యర్థము చేయుట కెవ్వరు సాహసింపరు గదా. (వ్యా.సం.స.242. 243) అని యిందలివిలక్షణార్థాభిధాయకత్వమును నిరూపించి, అందిమ్ము అనుపైతిక్కన ప్రయోగమున క్త్వార్థకేకారసంధి లే దనియు, అందు+ఇచ్చు అనుదానినుండి

www.mohanpublications.com
యేర్పడినశబ్దపల్లవమే యనియుఁ జక్కఁగాఁ బేర్కొన్నది. కావున నీయది శబ్దపల్లవముగాఁ జెప్పుటయే సమంజసము.

ఆం.వ్యా.వి. చెప్పంపు శబ్దపల్లవ మనుట (338) సరి కాదు. అనుచు అనునది పోవు ధాతువు ప్రేరణరూపము. 'చెప్పుపోవు' అనురూపము గానరాదు. కాని అందియిచ్చు అనురీతిశబ్దపల్లవమును గూర్చి యీవ్యాఖ్య ప్రస్తావింపలేదు. విలక్షణముగాఁ గన్పించు అందియిచ్చు - అనుదానిని మార్గాంతరమున సాధించుకొనుటయే యుక్త మని తోఁచుచున్నది. ఇదియుఁ దిక్కనచేతఁ బ్రయుక్త మవుట విశేషమే. ఏది యే మైనను నీ 'యందిచ్చు' అనునది క్త్వార్థకేకార సంధి యైనరూప మనుట వివాదాస్పదము. ప్రౌఢవ్యాకరణాభిప్రాయము ననుసరించుచో నీయది తప్ప భారతమం దింకొకస్థలమున నిట్టి సంధి లే దనవలెను.

'ఇడగవచ్చును ల్యప్పుపై నిత్యసంధి' అనిచెప్పిన కవిసం. 'ఎఱిఁగిం చిపుడె' అనునది తిక్కనప్రయోగముగాఁ జూపినది. ఇట 'ఎఱిఁగించి తగన్' అనునదే యసలు పాఠ మని వ్యా.సం..స. (242) నిరూపించినది. ప్రౌఢవ్యాకర్త యిటఁ బ్రదర్శించిన 'అంది మ్మనుడు' అనులక్ష్యమును గవిసం. చూపియే యున్నది. ఆ రెంటిలో 'ఎఱిఁగిం చిపుడే' అనుదానిని బ్రౌఢవ్యాకర్త పేర్కొనకపోవుటను బట్టి యాతఁ 'డెఱిగించి తగన్' అనునదే అస లైనపాఠముగా గ్రహించె నని సూచించు ననవచ్చును.

'వెఱ చిట్లు' అనురెండవలక్ష్యము సయితము సరి గా దనియు ముద్రిత ప్రతులయం దిట నెల్ల 'వెఱ నిట్లు' అనుపాఠమే కలదు గావున నదియే గ్రాహ్య మనియు వ్యాఖ్యలు స్పష్టముచేసినవి.

కాని సుగమ.మాత్ర మిట్లు పేర్కొన్నది.

'వెఱ ని ట్లంబుధి యనుపాఠాంతరము గల దందురు. ఇందు 'అంబుధినాథ నందనులు పాఱుటకు వెఱ యనునది లక్షణము కాఁజాలదు. వెఱచి యనునదే సమంజసము. కాన నిదియు నిత్యసంధి కుదాహరణము కాఁదగును' (16). పాఠాంతరము కల దందు రనుటచే నీవ్యాఖ్య ముద్రితగ్రంథములు చూడలే దన వచ్చును.

పాఱుటకు వెఱ లక్షణము కా దనఁగా నేమో. 'వెఱన్' అనునది నుఙ్యంతముగా (భావలక్షాణార్థకము) భావింపఁబడిన దేమో.

www.mohanpublications.com

ఇంక నర్థస్వారస్యమునుబట్టి పాఠము నిర్ణయింపఁబడవలయు నన్నచో వెఱచి పాఱుటకంటె వెఱన్ పాఱుటయే సముచితము. వెఱ అనుదానిపై సహార్థమున తోడప్రత్యయము రాఁగా 'వెఱతోడన్' అని యవును. ఇట 'జడంబు తృతీయకు ద్వితీయ రాఁగా (బాల.కార..23) వెఱన్ అని యేర్పడును. వెఱతోడ నని యర్థము వెఱచి (భయపడి) పారిపోవుటకంటె వెఱతోఁ బాఱుట – అనఁగాఁ బాఱుచును భయపడుచుండుట యనునది యింకను నర్థవంతము గదా. కాఁగా వెఱచి యనుపాఠముకంటె 'వెఱన్' అనుపాఠమే హృదయంగమ మయియున్న దనవచ్చును.

పాఠస్వారస్య మ ట్లుంచి యెల్లెడల 'వెఱన్' అనియే కానవచ్చుటచే నిదియే స్వీకార్య మనుటలో విప్రతిపత్తి యుండరాదు.

తాళపత్రప్రతులలో నిట్టిపాఠభేదములు పెక్కురీతులుగాఁ గానవచ్చుట ప్రత్యక్ష మవుటచేఁ బ్రౌఢవ్యాకర్త చూచినప్రతియం దెద్దాననో యీపాఠము గల దని మాత్ర మంగీకరింపఁదగును.

మొత్తముపైఁ బ్రాచుర్యాదుల ననుసరించి వెఱన్ అనుపాఠమే యస లైన దని నిశ్చయింపఁదగును. కావునను వెఱ నిట్లు – అనునాపాఠము ననుసరించి యట క్వార్థకేకారసంధిప్రసక్తి లేకుండుటచేతను నిదియు నిట గ్రహింపరాకున్నది.

ఇంక మిగిలిన ఎఱిం గెఱింగి, చెప్పంపఁడే యనువానిం గూర్చి తత్త్వ. 'యవి కవిత్రయములోనివారివి కాకుండుటచే బాలవ్యాకర్తకు సమ్మతములు కాకపోవచ్చు' (29) నని యూహించినది. కవిత్రయమువారివి ప్రబలప్రమాణ మనుటలో వివాదము లేదు. కాని కవిత్రయేతరప్రయోగములు బాలవ్యాకర్తకు సమ్మతములు గా వనుటకు వీలు లేదు. బాలవ్యాకరణమందుఁ జూపినలక్ష్యములు పెక్కు పోతన భాగవతమునఁ గానవచ్చును. నాకుం దమ్ముఁడు మీకు నెచ్చెలి – ఇత్యాదులు ప్రసిద్ధములు. లాఁతిచో సహిత మోత్వము కనఁబడుచున్న దని యుదాహరించిన 'గతానుగతికో లోకో యటంచున్' అనునది పింగళి సూరన ప్రయోగము. మీరలు పెద్దలు ఇత్యాదు లాతనివే. ఏకాంతమునందు నున్నజవరాంద్రు, సూత్రపట్టి ఇత్యాదులు కవిత్రయేతరప్రయుక్తములే కదా.

సామాన్యముగా నచ్చు పర మవునపుడే కాక యామ్రేడితస్వరపరకత్వమున సైతము భారతాదులలో నీసంధ్యభావము నియతముగా నుండుటచేత నితర కావ్యములందు సైతము సంధి క్వాచిత్క మవుటచేతను సూరి బాలవ్యాకరణమున

www.mohanpublications.com
నీవిశేషమును సూత్రించియుండకపోవచ్చును.

'క్త్వార్థేతో న భవే త్సదా' అనువి.వి.లక్షణము ననుసరించి భాషాసాధారణ స్వరూపమును నిరూపించుచు నట్లు సూత్రించి యుండనవు. ప్రౌఢవ్యాకర్త యట్లు గాక వివిధకావ్యపరిశీలనమువలన దొరికినలక్ష్యవిశేషములకు లక్షణము చెప్పఁ బూనికొన్నవాఁ డగుటచేఁ దదనుగుణముగా 'చూపట్టెడి' నని సూత్రించెను. 'సంధియు' అనుచోట వార్థకశబ్దముచే క్త్వార్థకేకారమునకు సంధ్యభావమే సాధారణ మని స్పష్ట మవుచున్నది.

ఇది య ట్లుండఁగా కు.పం. 'క్త్వార్థేతో న భవే త్సదా – అనునాథర్వణమునకును సదా న భవతి – కదాచిత్ భవతి – ఎల్లప్పుడుం గల్గదు. ఎప్పు డేని గల్గు నని యర్థము చెప్పుకొనవలె (20) నని యపూర్వముగాఁ జెప్పెను. సర్వ. ఇది విపరీత వ్యాఖ్యానముగా గుర్తించుచునే యీప్రౌఢవ్యాకరణము లక్షణలక్ష్యము లట ప్రసక్త మయినట్లు పేర్కొనుట (82) యుచితము గాదు. ప్రౌఢవ్యాకర్త సయిత మాథర్వణమునకు విపరీతార్థము నూహించె ననుటకంటెఁ గవిసంజీవని, సూత్రాంధ్రవ్యాకరణములును గవిప్రయోగములును నాధారముగా నిట్లు ప్రౌఢ వ్యాకర్తయే సూత్రించి యుదాహరించె ననుట యుక్తము. అతఁడు ప్రదర్శించిన లక్ష్యములలోనిక్రమమును సూరి యభిప్రాయమును గ్రమముగా నెట్లు స్ఫురింపఁ జేయుచు విమర్శించుచున్నవో గమనించియున్నారము.

లక్ష్యములలోఁ జివరి దగు 'చెప్పంపడె' యనునదియు సరి యైనపాఠము గా దని సర్వ., ఘం.లు పేర్కొన్నవి. మిగిలిన కు.పం., సుబో., తత్త్వ., సుగమ. వ్యాఖ్యలు దీనిం గూర్చి ప్రస్తావింపమింజేసి యిట క్త్వార్థకేకారసంధి కల దనియే తద్వ్యాఖ్యలు తలంచినట్లు పేర్కొనఁదగును.

సర్వ. చెప్పింపఁడే (83) ముద్రితప్రతులందుఁ గానవచ్చుచున్న దనఁగా ఘం. చెప్పండె అనుముద్రితపాఠమె సరిగా నున్న (18) దన్నది. చెప్పండె యనునదే పాఠాంతరముగాఁ గానవచ్చుచున్నది. 'నీతోడఁ జెప్పింపఁడే' అనుదానికంటె 'నీతోడ జెప్పండె' యనునదే యుచితముగా సయిత ముండు నని తోఁచుచున్నది. చెప్పించు అనుప్రేరణక్రియ ప్రయుక్త మవుచోఁ గర్తృవాచి 'నీ'శబ్దమునకుఁ జేతవర్ణక మయి నీచేతఁ జెప్పింపఁడే యని కదా కావలయును. నీతోడ నను టెట్లు? ఇంకఁ గరణము చేసి సమన్వయింపవలె.

www.mohanpublications.com

కాని చెప్పంబడె ననుదానికంటెఁ జెప్పండె యనునది యర్థవంతముగాఁ దోఁచుచున్నది. ఇటఁ బ్రేరణక్రియారూప మనవసరము. నీచేతఁ జెప్పింపఁడె యనఁగా నీవు చెప్పునట్లు ప్రేరేచును అని గదా యర్థము. ప్రభావతికిఁ జెప్ప వలయుటకుఁ బ్రద్యుమ్నుఁడు ప్రేరింపవలయునా? శుచిముఖి తాను జెప్పదా? నీతోడఁ జెప్పండె – అనుటలో ఈరోజు నేను వత్తును – అనువిషయము నీకు జెప్పును గదా యని యర్థము. అపుడు శుచిముఖితో వత్తు నని చెప్పినచో నాసంగతిని శుచిముఖి ప్రభావతికిఁ జెప్పకుండదు. కాఁగాఁ జెప్పలేదు కాఁబట్టి శుచిముఖికిఁ జెప్పలే దన్నమాట. ఇందు శుచిముఖిపైఁ బ్రభావతి నమ్మకము శుచిముఖిపాత్రకు గౌరవమును లభ్యము కాఁగలదు. చెప్పింపఁడె యనుదానికంటెఁ జెప్పండె యనునదే యి ట్లుచిత మవుచున్నది

పాఠాంతరముగాఁ గానవచ్చునది సయితము 'చెప్పండె' అనునదే కదా. ఇట్లు పాఠాంతరము గలప్రయోగము ప్రబల మైనప్రమాణము కానేర దని మాత్రము చెప్పఁదగును. కానీ యిట నిది గ్రహింపఁబడరా దని నిశ్చయించుటకు వీలు లేదు.

వీనిలో 'ఎఱిం గెఱింగి' యనునది మాత్రము ప్రబల మైనప్రయోగము. వివిధవ్యాఖ్యలు పేర్కొన్నట్లుగా నిటఁ జూపినలక్ష్యము లన్నియుఁ బ్రబలములు గాకున్నను గవిత్రయేతరప్రయోగములు కొన్నింట క్త్వార్థకేకారసంధి కల దనుట మాత్రము ప్రత్యక్షమే. ఘం. కొన్నింటిని జూపినది. (280).

కొంగు పఱ చెందఱ కైనను (వైజ. 2. 100) తొడి గేసి యార్చిన (జై. 7. 26) వీలు మ్రోయిం చరిఁ జూచి (జై. 7. 152) అది యే నెఱిఁ గుండియు (శృం. 3. 49) ఈ దీఁది (కాళ. 2. 154) వలి చన్నుఁగవలపై పొలసాడు, పొల సాడి (భీమ. 4. 140) ఎఱిఁ గెఱిఁగియుండి (రాజ. 2. 23) ఇత్యాదిప్రయోగము లింకను గలవు.

కావున నీలక్షణము సముచితమే.

'క్త్వార్థం బైనయిత్తునకు సంధి లే' దనునిషేధమువలన నామ్రేడితపరకత్వమున సయితము సంధి యిట లేదు. కాఁగా 'సంధియుఁ జూపట్టెడి' ననునీసామాన్య విధానము ననుసరించి ఆమ్రేడితపరకతయందు సయితము కవిప్రయోగదృష్ట

www.mohanpublications.com
మయినస్థలములందే క్త్వార్థకేకారసంధి గ్రాహ్య మవుటయు, సంధ్యభావమే సాధారణ మవుటయు స్పష్ట మవుచున్నది.

'చెప్పంపఁడె' యనుప్రయోగప్రదర్శనమునుబట్టి యసవర్ణస్వరపరకత్వమున సయితము సంధి గలుగుటను బ్రౌఢవ్యాకర్త స్పష్టము చేయుచుండఁగా "భారతము నందు కాని ప్రామాణికు లయినయనంతరకవులయందు కాని యిట్టిసంధికి లక్ష్యములు లేకుండుటచే సూరి బాలవ్యాకరణమందు దానిని నిషేధించెను. అసవర్ణములు పర మైనపుడు సంధి యగుట యాతని కెంతమాత్రమును సమ్మతము కాదు. ప్రౌఢవ్యాకరణకారుఁడు నట నిర్వాహకము లగు లక్ష్యములను చూపలే (సర్వ. 83) దనుట యుక్తము గాదు. సూరి సూత్రాంధ్రమునుండి కొన్ని సూత్రములు తెనిఁగించి బాలవ్యాకరణము వ్రాసెను. కాని కవిత్రయప్రయోగములే సాధింపవలె నని కాని, కవులను బ్రామాణికులు, నప్రామాణికులు ననురీతిగా వివక్ష చూపఁ దలఁచుట గాని యాతనిగ్రంథమునుబట్టి నిశ్చయింపరాదు.

మొత్తముమీఁదఁ బ్రయోగానుగుణముగా నీక్త్వార్థకేకారసంధిని లక్షణబద్ధము చేయుట యుచితము, నవసరము నైయున్నది.

'క్త్వార్థం బైన యిత్తునకు సంధి లే' దనుసూరిసూత్రమునే దృష్టియం దుంచుకొని ప్రౌఢవ్యాకరణ మీలక్షణము చెప్పిన దనవచ్చును. 'క్త్వార్థేతో న భవే త్సదా' అని వి.వి. కూడఁ జెప్పినది. అయిన నీతఁడు 'క్త్వార్థం బైనయిత్తునకు సంధియు జూపట్టెడి' నని సూత్రింపకపోవుట గమనింపఁదగును. నుజీ, కజీ, అనువానిని ఆన్, అక అనురీతిగా గ్రహించినట్లే యిటఁ గూడ ఇప్రత్యయాంతావ్యయ మని వివరించెను. బాలవ్యాకరణము ననుసరించి చెప్పుట కీతఁ డిష్టపడఁ డేమో.

నిజమునకు ఇప్రత్యయాంతావ్యయంబునకు సంధి యనఁగా 'ఇప్రత్యయాంతావ్యయంబుయొక్క తుది ఇత్తునకు సంధి' యనియే యర్థము చేయవలెను. ఏమ్యాదుల యిత్తునకు అనురీతి సూరిలక్షణ మిట్టిదే కదా. 'ఇప్రత్యయాంతావ్యయంబునిత్తు' అని విస్తరించి చెప్ప నక్కఱ లేదు. 'క్త్వార్థం బైన యిత్తున' కనిన సంక్షిప్తముగను స్పష్టముగను నుండెడిది. అయినను లక్షణము స్వతంత్రముగాఁ జెప్పవలయు ననుదృష్టితోడనే సూత్రకర్త దీని నిట్లు చెప్పియుండనగును.

www.mohanpublications.com

## ద్రుతద్విత్వము

**3. కొన్నియెడలఁ బ్రామాణికప్రయోగంబుల ద్రుతంబున కచ్చు పరం బగుచోఁ ద్విత్వంబు చూపట్టెడి.**

ద్రుతమునకు నచ్చు పర మైనపుడు ద్విత్వ మవు నని దీని కర్థము. సర్వ.దీని నిఁకాదిసూత్రము(బాల.సంధి.9)నకుఁ బిదపఁ జూపుట యుక్తముగా నున్నది. సంధి 11 సూత్రమువఱకుఁ బరరూపసంధులు చెప్పఁబడఁగా నీయది ద్విత్వమును జెప్పునదే యైన నిటఁ జూపఁదగినదే. యడాగమవిధానమువలెనే స్వరపరక త్వమున సంధ్యభావముతోపాటు ద్రుతమున కగువిశేషకార్య మవుటచే నిఁకాది సూత్రమునకుఁ బిదపఁ జూపుటయే యుక్త మని గ్రహింపవచ్చును.

చింతామణి యీద్రుతద్విత్వమును జెప్పలేదు. బాల. స్పష్టముగాఁ జెప్పలేదు. పైఁగా లాక్షణికులు పెక్కురు ద్రుతద్విత్వమును దుస్సంధిగాఁ బ్రత్యేకముగా నిరసించిరి. (ఛందో.4) (అప్ప.5.44.45) (నరస.4.24.విసంధి) మొ. ఇ ట్లిద్దానిం గూర్చి విరుద్ధాభిప్రాయ మేర్పడియుండుటచేతనే కాఁబోలును. సూత్రకర్త సూత్రము నందే 'ప్రామాణికప్రయోగంబుల' ననుదళమును జేర్చియున్నాఁడు. నిజమునకు 'ద్రుతంబున కచ్చు పరం బగుచోఁ గొన్నియెడల ద్విత్వంబు చూపట్టెడి' అని సూత్రించినఁ జాలును. పూర్వలక్షణమున 'సంధియుఁ జూపట్టెడి' నని చెప్పి ప్రామాణికప్రయోగములయం దనువిషయము వివరణమునఁ జేర్చినట్లే యిచ్చుటఁ గూడఁ జేర్పవచ్చును.

ఏది యే మైనను బ్రామాణికప్రయోగములం దనుదళమును జేర్పకుండుటయే యుక్తము. అప్రామాణికము లయినప్రయోగములం దున్నవానికిఁ గూడ లక్షణము చేయఁబడినదా? కొన్నిసూత్రములందుఁ బ్రామాణికప్రయోగములం దనుదళము లేనిలక్షణములకుఁ బ్రామాణికప్రయోగములు లేవా? అట్టి వప్రామాణిక ప్రయోగములందే యున్నవా? అయినచో నేల సూత్రింప వలసె? మొదలుగాఁ బెక్కువివాదములు దీనివలన నుత్పన్నము లవును. ప్రయోగములందుఁ గాననవుట చేతనే, యవియుఁ బ్రామాణికము లై లక్షణ మేర్పఱుపవలసిన వవుటచేతనే కదా లక్షణము చెప్పునది? కావున నెట్లు చూచినను నిందుఁ బ్రామాణిక ప్రయోగములం దనుదళ మనవసర మనఁదగును. పూర్వలాక్షణికులు దుస్సంధి

www.mohanpublications.com
యని తిరస్కరించిరి. కావున నిట్లు ప్రత్యేకముగాఁ జెప్పవలయు నన నక్కఱ లేదు. ఇంతకు ముందు చెప్పిన క్త్వార్థకేకారసంధియు నిట్టిదే కదా. ఇంక వివరణమునందుఁ జెప్పినను గొంతయే యనుచితము కాఁగలదు. అనఁగా వివరణమం దైనను జెప్ప నక్కఱ లే దనియే యభిప్రాయము. లక్షణ మేర్పఱచుట చేతనే యట్టిప్రయోగములు ప్రామాణికము లనువిషయమును స్పష్టము.

కాఁగా సూత్రము 'ద్రుతంబున కచ్చు పరం బగుచోఁ గొన్నియెడల ద్విత్వంబు చూపట్టెడి' నని మాత్రము చెప్పిన సరిపోయెడిది.

దీనికి లక్షణకర్త చూపినప్రయోగములు పరామర్శింపఁదగియున్నవి.

'సర్వాంగుని న్ననుభూత, చోట్లుంబలె న్నురుశోభ' అనురెండుస్థలములయందును బాదాంతమందలిద్రుతమునకు ద్విత్వము గలదు. ఇట ద్రుతమునకు ద్విత్వము చేయనిచో 'సర్వాంగుని ననుభూత, చోట్లుంబలె నురుశోభా' యనురీతిగా ద్రుతము పైయచ్చుతోఁ గలిసియుండవలె. అపుడు పూర్వపాదాంతిమనువర్ణము గురువు కాదు. కావున నీయవి బల మైనలక్ష్యము లని వ్యాకర్తయభిప్రాయము గావచ్చు.

కాని యిటఁ బాదాంతము కావున సంధ్యభావముతో 'సర్వాంగునిన్ అనుభూత చోట్లుంబలెన్ ఉరుశోభా' అనురీతిగాఁ బ్రయుక్తము లైయున్న వనుచోఁ బైయిబ్బంది లేదు. అనఁగాఁ బూర్వాక్షరము గురువు నవును. ద్రుతము ద్విత్వమును లేదు.

కానీ యీకవులప్రయోగములలో నితరస్థలములందు ద్రుతద్విత్వము కాన నవుటంబట్టి యివి ద్రుతద్విత్వములుగా నుండుటయు విరుద్ధము గానేరదు.

కాని యిట్టియెడలఁ బూర్వపాదాంతమున ద్రుతము నట్లే విడచి పైపాదమును స్వరాదిగా నుంచుటయు గానవచ్చుచునే యున్నది. అనంతుఁడు

**క్షితి స్వరసంధి నకారం**
**బతిశయముగ నతఁడు నతఁడు ననుచో నతఁడు**
**న్నతఁడు నని యూఁది పలికిన**
**సతతము దుస్సంధి యంద్రు సత్కవులు హరీ.** (ఛం. చ. 20)

అని ద్రుతద్విత్వమును దుస్సంధి యనెను. కానీ

**తిరంబుగ నద్రియతి న్నుతింపన్**
**ఇరానుప్రాణేశు నుపేంద్రవజ్రన్.** (ద్వి. 34)

www.mohanpublications.com

**ఒక్కచేత సుదర్శనంబును నొక్కచేతను శంఖమున్**
**ఒక్కచేతఁ బయోరుహంబును నొక్కచేత గదం దగన్.** (ద్వి. 87)

అనురీతిగా 1 మఱియు 3 పాదాంతములద్రుతము పైయచ్చుతోఁ గలుపక విడిగా నుంచెను. ఇంక రెండు మూఁడుపాదములమధ్య నిట్టిస్థితి పెక్కుచోట్లఁ గలదు.

**జా నొప్ప గెల్చెన్ జమదగ్నిసూనున్**
**అనంతసత్త్వుం డితఁ డంచు మెచ్చున్.** (ద్వి. 35)
**అందుఁ బ్రస్తుతి యొనర్చి షడ్యతిన్**
**అంద మైన రనరవాహ్వయంబులు.** (ద్వి. 137) మొ.

ఇట్టి వీనిం గూర్చి తత్త్వ. సూనున్+అనంత అనుచోట ద్రుతద్విత్వసంధి కావించె నని తలంపవలెను. 'ఎన్నడు న్నేని' వంటిది. (136) రెండవస్థలమును గూర్చి ఇందు ద్వితీయతృతీయపాదములమధ్య సంస్కృతసంప్రదాయానుగుణముగా సంధి జరుగలే దని (137) దీనిని ద్రుతద్విత్వములుగానే సమన్వయింపఁబూనెను.

అసలు గ్రంథకర్త ద్రుతద్విత్వమును దుస్సంధి యని పేర్కొనుచుండఁగా నాతని యాగ్రంథమంద యట్టిదుస్సంధి యని చూపుట యుక్తమా?

'ఱంపమున వ్రచ్చుగతి వ్రచ్చె' అనుచో సాధుశకటరేఫములకు యతి వేసి నాఁడు. ఏకతరయతిలో వీనికిఁ బరస్పరము యతిమైత్రి లే దని చెప్పియు నిట యతిమైత్రిని గుదిర్చినట్లే ద్రుతద్విత్వమును దుస్సంధి యని పేర్కొనియును దానిని బ్రయోగించినాఁ డనుటలో నిబ్బంది లేదు. కాని పొరపా టనఁదగి యల్పస్థల ప్రయుక్తమయి కన్పించుదానికిని, ధారాళముగాఁ బ్రయోగింపఁబడినదీనికిని ముడివెట్టుట యెట్లు గుదురును?

ఐనను వీరు చూపినద్రుతద్విత్వము లన్నియుఁ బాదాంతములందే యున్నవి. పాదమధ్యమందు ద్రుతద్విత్వ మసలు గానరాకుండుటయుఁ బాదాంతమునందుఁ దఱచుగాఁ గానవచ్చుటయు ననుమానించుటకు నింకను నవకాశము గన్పించు చున్నది. దీనికి భిన్న మగుస్థలములు లేకపోలేదు.

**మనంబుతో విలసిన మాను నాపదల్**
**అనన్ జభంబులు సజగానుసంగతిన్.** (ద్వి. 6.)

www.mohanpublications.com

ఆపదల్+అనన్ అనుచో నెట్లు? అనఁగా నిందు ద్వితీయపాదాంతమున వాక్యాంత మగుటచే సంధ్యభావము దోషము గా దని తెలియనగును (144) అని తత్త్వదర్శిని పేర్కొన్నది.

పాదాంత మయినది గాని యిట వాక్యాంత మనుట గుదురకున్నది. ఇది మొత్త మొకటే వాక్య మవును. అనన్ అనుననుకరణముచేఁ బూర్వార్థ మంతయు ప్రధానవాక్యావయవ మైపోవుచున్నది. కిం త త్తనియె మున్నగువానివలె నిది యెల్ల నొకేవాక్య మవును. ఇట్టివే యనఁదగినలక్ష్యములు (ఛం. 3. 58., 3. 57) ఇందు గమనింపవచ్చును.

ఇట నిట్లు సమన్వయించిన తత్త్వదర్శిని 'తా నొప్ప గెల్చెన్ జమదగ్నిసూనున్– అనంతసత్త్వుం డితఁ డంచు మెచ్చన్' అనుచోఁ బాదాంత వాక్యాంతము గావున సంధి జరుగక యట్లే యున్న దని భావింపకుండఁగ ద్రుతద్విత్వముగాఁ జెప్పుటకుఁ గారణ మట్లు సమన్వయించుట కవకాశ ముండుటయే యనవలెను.

ఇట్టిసంధ్యభావము పాదాంతమం దుండనవు నన్న నట వాక్యాంతము గావలసినయవసరము లేదు. కావుననే పైస్థలముల నెల్ల ముద్రితప్రతులలో ద్రుతద్విత్వము చూపఁబడలేదు.

ఈవ్యాఖ్య ద్రుతద్విత్వమునకుఁ బ్రమాణముగా 'ఎన్నడు న్నేని' అను ప్రయోగమును జూపినది. ఇదియుఁ బాదాంతమందలిద్రుతమే యవుట గమనింపఁ దగును.

ఇంతయు ని ట్లుండఁగా ప్రౌఢ. లోనిమొదటిప్రయోగము ప్రబల మైనది కాదు. వావిళ్ల. ముద్రితప్రతులలో 'సర్వాంగు నభ్యనుభూత' అనుపాఠమే కాన వచ్చుచున్నది.

ఈప్రయోగవిషయమునఁ గొంతపరామర్శ జరిగినది. 'ఘనచక్రాయుధ అనుచోట యతిభంగ ముండె నని పాఠాంతము బులుసువారు చూపి' రన్నది తత్త్వ. (30) యతి తప్పిన దని బులుసువారికంటె ముందు కు. పం. పేర్కొన్నది. 'ప్రస్తుతసూత్రోదాహృతలక్ష్యములలో తొలిదాన యతి సరిపడలేదు'. (21)

సుబో. 'ఘన ... ద్రక్తాస్య' అని యుండుట సరి కాదు. గుప్తార్థప్రకాశికా కారులు నీయపపాఠమునే గ్రహించియున్నారు. కాని యిచట 'అనుచుఁ గృష్ణుఁ

www.mohanpublications.com
డు వోయినం బిదప బాణామర్త్యవైరీశునుద్ఘనచక్రాయుధనిష్ఠురక్షతగళద్రక్తార్ద్ర సర్వాంగునభ్యనుభూత' అని యుండవలెను. ఈపాఠము నంగీకరించినచో ద్రుతద్విత్వమున కావశ్యకత యుండదు. మఱియు గళద్రక్తాస్యసర్వాంగు ననుటకంటె గళద్రక్తార్ద్రసర్వాంగు ననుటయే యుచిత మనియు, ఆపాఠమె కవ్యభిప్రేత మనియు నభిజ్ఞులు గమనింపకపోరు. (26) ఇచట యతి తప్పిన దని ముందే యీవ్యాఖ్య పేర్కొన్నది. కానీ యతివిషయమున గళద్రక్తాస్య అనుపాఠ మున్నను లేదా రక్తార్ద్ర అనుపాఠ మున్న నిబ్బంది లేదు. ఉద్ఘన అనుచోట దకారమునకు యతి చెల్లినది గళచ్ఛబ్దములోనిదకారముతోఁ గాని యార్ద్రశబ్దములోనిదకారముతోఁ గాదు గదా. కావున యతిభంగమును వారించుటకయి రక్తార్ద్ర అనుపాఠమును గ్రహింపవలయు నని యీవ్యాఖ్యత యభిప్రాయ మనుకొనరాదు. ఇంక గళద్రక్తాస్య అనుదానికంటె గళద్రక్తార్ద్ర అనుపాఠమే యుచిత మనుట యాపాఠమందలిస్వారస్యమును సూచించుటకొఱకే కాని, యతిని గుదిరించుటకుఁ గా దని గ్రహింపవలెను. నిజమున కటఁ బ్రౌఢవ్యాకర్త రక్తాస్య పాఠము నేప్రతినుండి గ్రహించెనో కాని రక్తార్ద్ర పాఠమే ముద్రితప్రతులలో గానవగుచున్నది. ఇది యుచితముగా నుండు ననుట యుక్తమే. కు.పం.ప్రభృతులు రక్తాస్య అనుపాఠమునే ప్రౌఢవ్యాకర్తపాఠము ననుసరించి చూపినవి.

ఇంక యతిభంగము వారింపవలసినది వళిస్థలము. నేఁ డిట ముద్రిత ప్రతులలో 'బాణామర్త్యవైరీశ్వరున్ ఘనచక్రాయుధ' అనునది ప్రధానముగా స్వీకరింపఁబడి వైరీశునుద్ఘన అనునది పాఠాంతరముగాఁ జూపఁబడినది. పాఠాంతరముగాఁ జూపఁబడినయాపాఠమే యతిభంగరహిత మని సుబో.అభిప్రాయము.

దీనిం గూర్చి సుగమ. ఇట యతి తప్పిన దని కొందఱు భ్రమపడి రనియుఁ బద్యమధ్య మవుటచే నిట్లు చూపఁబడినను ఉద్ఘన అనియే యున్నది. కావున యతి తప్పలే దనియు (18) చెప్పినది. అది సరి కాదు. పద్యమధ్యమునుండి ప్రారంభించినను ఉత్ అనుదానిని దొలఁగించి ఘనచక్ర అనుదానినుండియే చూపు టేల? ఇట్టిపద్ధతి యితరస్థలములలోఁ గానరాదు. అసలు ఉదాహృతస్థలములో సర్వాంగుని న్ననుభూత యనునదే యిట నవసర మైన లక్ష్యభాగము. అయినను సిద్ధసమాసగత మయియుండుటచేతనే దానికిఁ బూర్వమునుండి యీఁబడిన దని

www.mohanpublications.com

గ్రహింపవచ్చును. ఇట్టిపాఠము, అనఁగా నుద్రహిత మై కేవలము 'ఘన'తోఁ బ్రారంభ మైనది ముద్రితప్రతులలోఁ బ్రధానముగా స్వీకరింపఁబడుటయు నిట గమనింపవలసియున్నది. కావున కు.పం. సుబో.లు సత్యములే యని స్పష్టము తత్త్వ. ప్రౌఢవ్యాకర్తపాఠమును సమర్థింపఁబూనుట సరి గాదు. (32)

ఉద్దవ అనునది పాఠాంతరముగా నున్నది. సరి యైన యతిభంగము లేనిపాఠము గావున గ్రాహ్య మను సుబో.అభిప్రాయ మెంతయుఁ జక్కఁగా నున్నది. ఇట్లు పాఠాంతరముగా నున్నదానిని సుబో. స్వీకరించి పేర్కొనఁగాఁ దత్త్వ. పాఠాంతరమును బులుసువారు చూపి రనుట సరి గాదు. ఆపాఠాంతరమును బులుసువారే సృష్టించి రనునర్థము నీవాక్యము స్ఫురింపఁజేయుచున్నది. (తత్త్వ. 32) అసలు తత్త్వ. యతితప్పినస్థలమును గుర్తించినట్లు గానరాదు. పాఠాంతరమునే వ్యాఖ్య గళద్రక్తాస్యసర్వాంగు నభ్యనుభూత ఇత్యాదిగాఁ జూపినది. అసలు యతికి సాధక మైనస్థలము ఉద్ఘన అనుపాదారంభస్థలము గాని రక్తార్ద్ర స్థలము గా దని యింతకు ముందే స్పష్టము. సుబో. తనయభిప్రాయము నింకను స్పష్టముగాఁ జెప్పియున్న తత్త్వ.లో నిట్టిపొరపాటు దొర్లియుండెడిది గా దనవచ్చును. పిదప తత్త్వ. ఇది గుర్తించిన ట్లున్నది. తద్ఘన అని చూపిన దీవ్యాఖ్య. ఇది యెక్కడిదో.

ద్రుతద్విత్వ మయినయీసందర్భములో 'సర్వాంగుని న్ననుభూతాప్రతి మప్రగల్భ పరివాదాంతర్హితోద్విక్రమున్' అనుచోట స్వరయతి చెల్లినది. 'చోట్లుంబలె న్నురుశోభా విభవాకరంబు లగుచున్ రోమాంకురస్థానముల్' అనుచో వ్యంజనయతి చెల్లినది.

కాఁగాఁ బైసోమనప్రయోగము పాఠాంతరమునుబట్టి యిటకుఁ బల మైన లక్ష్యము గాదు. సూరనప్రయోగము లక్ష్యముగాఁ జూపవచ్చును.

లాక్షణికు లెంతగా దీనిని దుస్సంధి యని తిరస్కరించుచున్నను గవిప్రయోగము లం దీద్రుతద్విత్వము చోటుచేసికొన్నది. కావునఁ బిదపఁ గొందఱు దీని నంగీకరించిరి. మొత్తముపై నీద్రుతద్విత్వమును బ్రమాణీకరించుట యుక్తమే.

ద్రుతద్విత్వము నంగీకరించుచునే యీలక్షణము మాత్ర మవసర మని కు.పం. ఇట్లు పేర్కొన్నది.

సంస్కృతమున 'ఙమో హ్రస్వా దచి ఙము ణ్ణిత్యమ్' అనుపాణినీయముంబట్టి ద్రుతమున కచ్చు పర మగునపుడు ద్విత్వము వచ్చి, స న్నచ్యుతః, పచ న్నయమ్ అని యైనట్లే తెనుఁగునందును ద్రుతమునకుఁ బిదప న చ్చుండె నేని ద్విత్వము

www.mohanpublications.com
చేయవచ్చును. కాన నీసూత్రము లేకున్నను దోషము లేదు. అనుక్త మన్యతో గ్రాహ్య మ్మనునాథర్వణకారికచే సంస్కృతమర్యాదను క్వాచిత్కముగ గ్రహింప వచ్చును. (కు.పం.20) ఈయభిప్రాయము విపరీతముగా నున్నది. అనుక్త మన్యతో గ్రాహ్య మనునది చెప్పఁబడనిదాని నితరవ్యాకరణములనుండి గ్రహింపఁదగు నని చెప్పుచున్నది. అట్టియెడల నీవ్యాకరణమునఁ జెప్పఁబడియుండఁగా నది యుక్త మగుటచే నితరవ్యాకరణమునుండి గ్రహించు టేల? చెప్పినదానిని జెప్పలే దని భావించుచు నితరవ్యాకరణములనుండి గ్రహించు టేల? అది యావ్యాకరణము చేతనే సిద్ధించినది. కావున నిచ్చటఁ జెప్ప నక్కఱ లే దని తిరస్కరించు టేల?

కు.పం. అభిప్రాయమును దిరస్కరించుచు సర్వ. ఇట్లు పేర్కొన్నది.

కవి అభిప్రాయము కవ్యభిప్రాయము అని యగుచున్నది. కావున కవి+అతఁడు అని యున్నపుడు కూడ యణాదేశము చేయవచ్చునా? కాబట్టి అనుక్త మన్యతో గ్రాహ్యమ్ అనునది యితరభాషావిషయము గాదు. తెలుఁగుభాషకు సంబంధించి యితరవ్యాకరణములలో నున్నదానిని గ్రహింపవచ్చు ననియే కాని అన్యభాషా విషయములను కూడ గ్రహింపవలయు నని కా (86) దన్నది.

స్పష్టతకయి కవి+అభిప్రాయము అని యీవ్యాఖ్య చూపియుండవచ్చును. ఇట నిజమున కట్లు తత్సమములుగాఁ జూపుచో కవ్యతఁడు అని కానట్లే కవ్యభిప్రాయ మనియుఁ గానేరదు. కవియభిప్రాయ మనియే లక్షణబద్ధ మగురూపము. సంస్కృతసంధిని జేయఁదలఁచినఁ దత్సమములను గాక సంస్కృతశబ్దములనే చూపుట యుక్తము.

అనుక్త మన్యతో గ్రాహ్య మనుదాని కీవ్యాఖ్య చేసినయర్థము పూర్వమున నెవరును జెప్పినట్లు గానరాదు.

అనుక్త మన్యతో గ్రాహ్య మ్మనునది యథర్వణుడు చెప్పినట్లు కు.పం. పేర్కొన్నది. కాని వికృతివివేకవాక్యము 'త దనుక్తస్య కార్యస్య వక్తా భవతి పాణినిః' అనునది (కవిశి.177). దీని ననుసరించి యైనను సర్వ.వివరణము కుదురదు. అస లితర వ్యాకరణములలోఁ దెలుఁగువ్యాకరణవిషయము లుండుట యెట్లు సంభవించును?

తదనుక్తస్య యనుకారిక కర్థ మది గాదు. (వ్యా.సం.స.9) ఇతరసంస్కృత వ్యాకరణములోఁ దెలుఁగుభాషాలక్షణము చెప్పఁబడుట యసంభవము గాన

www.mohanpublications.com
సంజ్ఞాదు లెవి యేని సంస్కృతాదివ్యాకరణములలో నాభాషకై చెప్పఁబడినలక్షణము దెలుఁగుభాషయందును సమన్వయించునెడల నట్టిలక్షణము తెలుఁగువ్యాకర్తలు చెప్ప కున్నపుడు సంస్కృతాదీతరవ్యాకరణములనుండి గ్రహించి తెలుఁగున సమన్వయించుకొనఁదగు నని యభిప్రాయము.

ఉదాహరణమునకు నుత్తమాదిసంజ్ఞలు తెలుఁగున నుపయుక్తములు. కాని వివరింపఁబడలేదు. సంస్కృతమునఁ జెప్పఁబడినలక్షణము తెలుఁగునందును సమన్వయించుట యవసరము. కావున దాని నట నుండి గ్రహింపఁదగును. టిత్త్వకిత్త్వాదిఫలము మున్నగున విట్టివి. టిత్త్వకిత్త్వఫలము సంస్కృతవ్యాకరణమునఁ జెప్పఁబడినను నివి యాభాషకై చెప్పఁబడినవి. కాని తెలుఁగుకొఱకుఁ గాదు గదా. కానీ యది తెలుఁగువ్యాకరణమున సమన్వయింపవలసియున్నది. కావున నట నుండి గ్రాహ్యము.

'అనుక్త మన్యశబ్దానుశాసనవత్ అనువాల్మీకి సూత్రమునకు య దిహ స్వరాది సంజ్ఞాత్వేన సంధిప్రభృతికార్యత్వే నానుక్తం త త్సర్వ మన్యశబ్దానుశాసనవత్ కౌమార జైనేంద్ర పాణినీయ ప్రభృతిషు యథోక్తం త త్త థై వేతి వేదితవ్యమ్' అను మొద లగు త్రివిక్రమాదులు చేసిన (ప్రాకృతవ్యాకరణవృత్తి. పుట. 2) వివరణము నిట స్మరింపఁదగును.

ప్రౌఢవ్యాకర్త యిట నొక విశేష మిట్లు నొడివెను. 'నన్నయభట్టారకుఁడు అన్నిష్ట సఖి నూఁదియున్నదాని అని ప్రయోగించి లుక్సంశ్లేషౌ నాచి ద్రుతస్య అని సంశ్లేషమును నిషేధించుట ప్రయోగవైరళ్యసూచనార్థం బని యెఱుంగునది'. అన్నిష్ట సఖి యన్నచో ద్రుతసంశ్లేషము అయినది. కాని 'లు క్సంశ్లేషౌ నాచి' యనులక్షణ మాసంశ్లేషమును నిషేధించినది. అనునీయభిప్రాయములో నొకయనుమానము గలదు. అన్+ఇష్టసఖి – అన్నిష్టసఖి యని యవుచో నది సంశ్లేషమా? 'లు క్సంశ్లేషౌ నాచి' యనుచో సంశ్లేష మన నర్థ మేమి?

ఇట సంశ్లేష మనఁగా ద్రుతము పూర్వస్వరమున కంగ మగుట యని వ్యా.సం.స. ననుసరించి ఘం. పేర్కొన్నది. (19. 296) వ్యా.సం.స. అభిప్రాయము సరిగాదు. చిం.,వి.వి.లమతమున ద్రుతస్వత్వసంశ్లేషములను నిరూపించుట విస్తృతాంశ మవుటచే నిటఁ బ్రస్తావింపఁబడుట లేదు. అచ్చోటను స్వత్వసంశ్లేషము లకు బాలవ్యాకరణాభిప్రాయమే యుండుట గ్రంథాంతరమున స్పష్ట మవును.

www.mohanpublications.com

అయిన నిట నచ్చురకత్వమున సంశ్లేష మనఁగా ద్విత్వ మని యర్థము చేయు టెట్లు? ప్రౌఢ. ఇట్లు భావించుట నిర్మూలము గాదు. అప్పకవి 'లు క్సంశ్లేషౌ నాచి ద్రుతస్య సర్వత్ర లు క్సమాసేషు' అనుదానిని వ్యాఖ్యానించుచు నిట్లు పేర్కొనెను.

**అచ్చు పర మైన నాంతపదాంతమునకు**
**సంయుతంబును లోపంబును జగతి లేవు**
**సంయుతం బయ్యె నేని దుస్సంధి యగును.** (అప్ప. 5.44)
**చూచె నింతి ననెడుచోట జూచె న్నింతి**
**ననిన సంధిదోష మయ్యెఁ గృతుల.** (45)

ఈలక్షణలక్ష్యపద్యముల ననుసరించి సంయుత మనఁగా నిట ద్రుతద్విత్వ మనియు, నది దుస్సంధి యనియు స్పష్టము.

ఈయప్పకవియభిప్రాయము ననుసరించియే యిట సంశ్లేషశబ్దమునకు ద్రుతద్విత్వ మని ప్రౌఢవ్యాకర్త యర్థము చేసియుండును. అప్పకవి యీసూత్ర మాధారముగా ద్రుతద్విత్వమును దుస్సంధి యని తిరస్కరించుటచేతను, దానినే ప్రౌఢవ్యాకర్త యిటఁ బ్రమాణీకరించుచున్నాఁ డనవచ్చును. కావున నిట్లుగా సమాధానము చెప్పవలసినవాఁ డాయెను.

అనఁగా నప్పకవీయానుగుణముగా ద్రుతద్విత్వము చింతామణిసమ్మతము గా దని తెలియుటచేతను, దాను జింతామణివిరుద్ధ మవునంశమును జెప్పుచున్న ట్లభిప్రాయపడకుండుటకై యీవిషయము నిటఁ బ్రౌఢవ్యాకర్త ప్రస్తావించెను. 'లు క్సంశ్లేషౌ నాచి' యని నిషేధించియు అన్విష్టసఖి యనుచో నన్నయ ద్రుతద్విత్వమును బ్రయోగించెను. ఈనిషేధమునుబట్టి ద్రుతద్విత్వము చేయరాదు. కాని ప్రయోగించుటనుబట్టి యంగీకరింపక మానరాదు. మొత్తముపై విరళముగాఁ బ్రయోగములం దుంట యన్నది ఫలించినది. నిషేధించియుఁ బ్రయోగించుటలో ద్రుతద్విత్వమును విరళముగాఁ బ్రయోగింపవచ్చు నని నన్నయయభిప్రాయముగా నెఱుగఁదగును. అనఁగాఁ బ్రౌఢ. తాను గొన్నియెడల ద్రుతద్విత్వము గల దని చెప్పినలక్షణము నన్నయసమ్మతమే యని నిరూపించుట జరిగినది. ఇతఁడు దాఁ జేసినవిధులకు యథావకాశముగాఁ జింతామణిసమ్మతిని సాధించుట యట నట గమనింపనవును.

www.mohanpublications.com

మొత్తముపై ద్రుతద్విత్వ మరుదుగ నైనను నన్నయసమ్మత మనుటకు అన్నిష్ట సఖి యనుద్రుతద్విత్వప్రయోగము నాధారముగా నీవ్యాకర్త చూపెను. కానీ యిది ద్రుతద్విత్వ మనుటను గొన్నివ్యాఖ్య లంగీకరింపలేదు. అన్+ఇష్టసఖి అనుచో నున్ననకారము శబ్దగతము కదా! శబ్దగతనకారము ప్రౌఢవ్యాకర్తృమతమున ద్రుతమే కాదు. దాని కైన ద్విత్వము ద్రుతద్విత్వము కాదు. అనునభిప్రాయమును కు.పం.(21) తత్త్వ. (81) వ్యాఖ్యలు వ్యక్తీకరించినవి.

సుబో. సుగమ. ఘం.లు దీనిద్రుతత్వాభావమును గూర్చి ప్రస్తావించియే యుండలేదు.

ఇది ద్రుతము గానిచో వ్యాకర్త దీని నిట నేల యుదాహరించును. ఇది ద్రుతము గాదు. విషయము తెలిసియే మఱల నిం కొకమారు దీనిని వే ఱొకచోట (సంధి.9) ఉదాహరించుచున్నాఁడు (సర్వ.87) అనుమున్నగురీతిగా వ్యాకర్తకే సంశయ మేర్పడినట్లు సర్వ. (123) పేర్కొన్నది.

అన్నిష్టసఖి యనుదానిని సూత్రకర్త రెండుసూత్రములకడ నిలిపినమాట నిజము. దానినిబట్టి యాతనియభిప్రాయ మే మైయుండునో విచారింపఁదగు. సంశయించె ననుట యేల?

ప్రౌఢవ్యాకర్తమతమున శబ్దగతనకారము ద్రుతము కాదు. అహోబలాదుల వ్యాఖ్యల ననుసరించి చిం.,వి.వి.లమతమున శబ్దగతనకారము ద్రుతమే. కాఁగా నిటఁ దనమతమునుబట్టి గాక నన్నయమతము ననుసరించి (అను)అన్ అనుచోట నకారమును ద్రుతముగా సమన్వయించె ననుట యుక్తము. అన్నిష్ట సఖి యనునిద్దానిని బ్రస్తుతసూత్రమునకు లక్ష్యముగా నీయని దందుచేతనే. ద్రుతమే యనుకొన్న లక్ష్యములలోనే చూపును గదా. నన్నయకంటెఁ బ్రామాణికుఁ డెవ్వఁడు. ఇద్దానిని గుండలీకరించి పేర్కొనుటయే యిది నన్నయమతానుగుణముగాఁ జేసినసమన్వయ మని స్పష్టము చేయుచున్నది. ద్రుతద్విత్వమునకుఁ దాఁ జెప్పిన దానికి నన్నయసమ్మతిని నిరూపించుటకే దీని నిటఁ బ్రస్తావించెను.

ఇంకఁ దనమతమునం దీనకారము (శబ్దగత మవుటచే) ద్రుతము గాదు. కావునఁ బ్రస్తుతసూత్రముచే ద్రుతమునకు విధింపఁబడినద్విత్వము అన్నిష్టస ఖీత్యాదులను సాధింపలేదు. కావునఁ దనమతమున కనుగుణముగా నిట్టి

www.mohanpublications.com
రూపములు సాధించుటకుఁ దఱచుగ (9) ననులక్షణమును బేర్కొని యట దీనిని లక్ష్యముగాఁ బ్రదర్శించెను.

మూఁడవసూత్రమునొద్ద కుండలీకరణమునఁ జేర్చి 9. సూత్రముకడ అన్నిష్టసఖి అన్నుర్వీశుఁ డనురీతిగా లక్ష్యభాగములోఁ జూపుటనుబట్టియే యది (3.సూత్ర స్థలము) పరమతకథనము గాఁగా, నిది (9సూత్రస్థలము) స్వమతావిష్కరణముగా గుర్తింపఁదగియున్నది.

కావున నిద్దానిని రెండెడలఁ జూపుటలో వ్యాకర్తయభిప్రాయము ప్రత్యేక ప్రయోజనముతోఁ గూడిన దని గ్రహింపవలెను.

ఈరూపసాధనవిషయమున నింకను నభిప్రాయభేదములు గాన్పించును. అను+ఇష్టసఖి అనువిభాగము సరి కా దనియు, అన్న+ఇష్టసఖి అని విభాగింప వలయు ననియు సర్వ. పేర్కొన్నది. అత్వసంధి యైన దని వ్యాఖ్య స్పష్టము చేసినది (87).

సర్వ. పిదప 'నిజమునకు ఇచ్చుట పూర్వశబ్దము 'అన్నను' అను నుజ్యంతరూప మని ముందే చెప్పుకొంటి' (123) మన్నది. 3. సూత్రమునొద్ద అన్న+ఇష్టసఖి అని చూపఁబడినదే కాని అన్నను అనునది మొదటిపద మని చెప్పఁబడలేదు. అది కొంత యేని యుక్త మయినది.

ఇంకఁ బ్రస్తుతవివరణము ననుసరించి అన్నను + ఇష్టసఖి, అన్న+ఇష్టసఖి అని యైన దన్నమాట. నుద్రుత మే మైనదో యీవ్యాఖ్య చెప్పలేదు. స్వరపరకత్వమున ద్రుతలోప మెట్లు? సమాస మనవలయునా? సమాస మవునపుడే 'సమాసంబున యందు ద్రుతంబునకు లోపం బగు' ననుదానిచేత ద్రుతము లోపింపఁగలదు.

కానీ అన్నను+ఇష్టసఖి అనువానికి సమాసము కుదురునా? నుజ్యంతములకు సమాసము గానరాదు. ఈనుజ్యంతము లసమాసకక్రియలు. దీనికిఁ బైదానితో నేకార్థీభావసామర్థ్యము కుదురు టెట్లు? ఇట్టిసామర్థ్యము లేమిచేతనే తుము న్నంతములు స్త్రీసమములే యైనను వీనికిఁ గర్మధారయాదిగా సమాసములు లేవు. ఇట్లు సమాస మవుట యసంభవము గాఁగా, ద్రుతలోపము నసంభవ మైనది. అన్నన్+ఇష్టసఖి యనుచో నిఁకాదిసూత్రముచే సంధి రా వీలు లేదు. కావున అన్న నిష్టసఖి యనియే కావలయును గాని, అ న్నిష్టసఖి యనునిష్టరూపము

www.mohanpublications.com
సిద్ధింపదు. లేదా నన్నయయే ద్రుతపూర్వాత్తునకు సంధి చేసె నని చెప్పవలసి యుండును.

అది య ట్లుండఁగా నస లన్నను అనునది నుజ్యంత మె ట్లయినది. ఇందు ధాతు వేది? అన్ను అనుధాతువు గల్గుచో తుమర్థభావలక్షణములందు నుజీ యై జీత్తు పరముగా నుత్వమున కత్వ మై 'అన్నను' అని యేర్పడఁగలదు. కానీ అన్ను అనుధాతువే భాషలో లేదే.

అనుధాతువుపై నుజీ చేసినచో నాన్ అనియో లేదా అనన్ అనియో కావలయును గాని యన్నను అనుద్విత్వనకారరూపము లేదు.

అన్నను అనురూపము లేకపోలేదు. 'చేదర్థంబునందు'(క్రియ. 41) అను సూత్రముచే ద్రుతాంత మగునవర్ణక మై, భూతమునం దిగాగమ మై (క్రియ. 17) అనినన్ అని యవును. 'పద్వాదుల' (క్రియ. 51)అనుసూత్రముచే ద్విత్వము రా, అన్నను అని యవును. కాఁగా 'అన్నను' అనురూపము చేదాద్యర్థమున సిద్ధ మవును. ఈయది నుజ్యంత మనుట పొరపాటు.

ఈనవర్ణకాంతమునకు సైతము సమాసము లేదు. సామర్థ్యము లేకుండుటయే యందులకుఁ గారణము.

కాఁగా సర్వ. అన్నను అనురూపమును జూపుట సరికాదు. అన్న+ఇష్టసఖి యని చూపిన దేని కొంత యుక్తము. 'ఉన్నకలజీ' (క్రియ. 46) అనుసూత్రముచే నవర్ణక మై, పద్వాదిసూత్రము(క్రియ. 51)చే నత్వద్విత్వములయి అన్న (ధాతుజ విశేషణము) అని యవును. ఇది ద్రుతప్రకృతికము గాదు. కావున 'అన్నను' అనురూప మీపక్షమున సిద్ధింపదు. కాఁగా అన్న+ఇష్టసఖి 'అన్న' అనునది నవర్ణ కాంత మగుధాతుజవిశేషణరూప మనురీతిగా సమన్వయించుటయే లక్షణానుగుణ మగుమార్గము.

అన్నిష్టసఖి యనుదీనఁ బూర్వావయవమును గూర్చి సర్వ. చేసినప్రసంగ మెల్ల సరి గా దని స్పష్టము.

నవర్ణకాంతధాతుజవిశేషణమే పూర్వపదముగా స్వీకరించి యత్వసంధిగా దీనిని సమన్వయింపఁదగునా యన్నదియుఁ బరిశీలనార్హము.

అన్న+ఇష్టసఖి అని విభాగించి చూపినయీవ్యాఖ్యయే దీనియర్థమును జెప్పుచో

www.mohanpublications.com
పెనుదీగ యనునటువంటియిష్టసఖి అని యనఁగా అన్నటువంటియిష్టసఖి యని యర్థము (87) అని పేర్కొన్నది. ఆపైని గూడ అన్న+అసుర అనియే విభాగము చేయవలయును. వృత్రుఁ డనునటువంటియసుర యని యర్థ (87) మనియే పేర్కొన్నది. అన్న అనువిశేషణమును అను అనురీతిగాఁ దద్ధర్మార్థకముగా నర్థము చేయుట గమనింపఁదగియున్నది. అనినటువంటి యసుర, అనినయిష్టసఖి యనురీతిగా నేల యర్థము చెప్పలేదో. క్తవదర్థమునం దైననవర్ణక మిటఁ దద్ధర్మార్థక మగుట విశేషము. ఈవ్యాఖ్య చూపినయర్థనిర్ణయవిధానమునుబట్టి అన్న+ఇష్టసఖి అనువిభాగముకంటె అను+ఇష్టసఖి అనురీతివిభాగమే యుక్త మని తెలియవచ్చును.

పైఁగా అను+ఇష్టసఖి అనురీతిగాఁ బ్రౌఢవ్యాకర్త చేసినవిభాగము సరి యైనదే యగునా? అని ప్రశ్నించుచు అన్న+అసుర అనియే విభాగము చేయవలయును. అని యీవ్యాఖ్య పేర్కొనుటలోఁ బూర్వపదము తద్ధర్మార్థకవిశేషణముగాఁ జూపుట సరి కా దని నిర్ణయించుచున్నది. రూపసిద్ధికయి లాఘవమునకుఁ గాని మఱి దేని కేని మార్గాంతరము ననుసరింతురు గాక. ప్రౌఢవ్యాకర్తవిభాగము సరి కా దను టెట్లు? సరి కా దని మఱల నారీతిగనే యర్థమును నిర్ణయించు టెట్లు?

అన్న+ఇష్టసఖి అనుచో సంధి యై, అన్నిష్టసఖి యైన దని యంగీకరింపవచ్చును. కాని దానికి ముందుగా సంధి కానపుడు అన్నయిష్టసఖి, అన్నయసుర యనురీతి రూపములు సయిత ముండవలెను. కావున నీవిభాగమే సరి యైన దని నిర్ణయించుట కాధారముగా స్థలాంతరమున నేని అన్నయిష్టసఖి యనురీతిప్రయోగమును జూపిన బావుండెడిది. కాని యట్టి దీవ్యాఖ్య ప్రదర్శింపలేదు.

కావున నర్థానుగుణముగ నిట అను+ఇష్టసఖి యనురీతిగాఁ బ్రౌఢవ్యాకర్త చూపినవిభాగమే యుచిత మని నిర్ణయించుటయే యుత్తమము.

కాఁగా నిందలిపూర్వపదము తద్ధర్మార్థకవిశేషణమే. అపు డిట నకారమునకు ద్విత్వ మైన దనవలె నని ప్రౌఢవ్యాకర్తృమతము.

పైయభిప్రాయమును విమర్శించుచు సర్వ. ఇన్నియుదాహరణములు భారతమున నన్నయభట్టారకునిరచనమునందే లభించుచుండఁగా ప్రయోగవైరళ్య మునకు తా వెక్కడ (87) అన్నది. ప్రయోగవైరళ్య మనఁగా నెన్నిప్రయోగముల వఱ కుండవచ్చును? ఇన్ని యనునొకసంఖ్యానియమ మున్నదా? వజ్రాలు అనురీతి రూపములు విరళము లని సూరి పేర్కొనెను. దాని నీవ్యాఖ్య సమర్థించుచు "వజ్రాలు

www.mohanpublications.com
మున్నగుప్రయోగములు భాషయందు తక్కువగా కల వని సూచించుటయే ఆయనయభిప్రాయము. ఈసూచనయందే యింకముందు చేయువారు కూడ తక్కువగా చేయవలయు నన్నహెచ్చరిక కూడ ఇమిడియున్న" (211) దన్నది. ఆయభిప్రాయమే యీయనకు ననఁగా నన్నయకు లేదా నన్నయయభిప్రాయముగాఁ జెప్పినప్రౌఢవ్యాకర్తకుఁ గల దని యేల భావింపరాదు? భాషలో వజ్రాలు అనురీతి రూపములకంటె అన్నిష్టసఖివంటిరూపా లధికముగాఁ బ్రయుక్తము లయిన వని చెప్పఁదగునా?

కావున వైరళ్య మనుటను విమర్శించుట సమంజసముగా లేదు.

అస లిట్టివైరళ్యసూచనమే యసంభవ మని తత్త్వ. భావించినది. అన్ అనుచోటి నకారము ద్రుతమే కాదు. కావున 'లుక్సంశ్లేషౌ నాచి' యనుదానికిని నీ ప్రయోగమునకును విరోధమే లేదు. కాఁబట్టియు వైయర్థ్యము లేనిదే జ్ఞాపకము సాంప్రదాయకము గాదు. కావునను బ్రయోగవైరళ్యసూచనమే సంభవింప దని (31) తత్త్వ. చెప్పుచున్నది. ఇది చింతామణికర్తృమతమున కనుగుణముగాఁ జెప్పిన దవుటచేతనే వైయర్థ్యము సంప్రాప్త మయిన దనియుఁ బ్రయోగవైరళ్య సూచనము సంభవ మైన దనియు గ్రహింపఁదగును. ఇంకఁ బ్రౌఢవ్యాకర్తృ మతమున నిట్టి వీసూత్రమునకుఁ గాక 'తఱచుగ' (9.సూ) అనుదానికి లక్ష్యములు. దీనిం గూర్చి సర్వ. ఇ ట్లన్నది.

అన్నిష్టసఖి, అన్నుర్వీశుడు అనువానిలోనిది అను అన్నతద్ధర్మార్థకవిశేషణ మని వ్యాకర్తయభిప్రాయము. అది యట్లే యైనప్పటికి దానిని బెన్వాదులలోఁ జేర్చుకొనఁ దలఁచుట యుక్తిసహము కాదు. ప్రౌఢవ్యాకరణమందలిమూఁడవసూత్రముచేతనే యిట్టిరూపములు సాధింపఁబూనియు మఱల వాని నిక్కడఁ జేర్చుకొనుట వీని విషయమున వ్యాకర్త కొకనిశ్చయ మేర్పడలే దన్నవిషయమును తెలియఁజేయు చున్న (123) దన్నది. దీనింబట్టి ధాతుజవిశేషణ మయినచో నీమూఁడవ సూత్రముచే ద్విత్వము చేయవలయు నని యీవ్యాఖ్య యభిప్రాయపడిన దనవలెను. ఈయంశమునే స్పష్టము చేయుచు 'కన్నాకు అనుచోట పూర్వపదము కను అని ప్రౌఢవ్యాకర్త సూచించెను. ఇది ధాతుజవిశేషణమే యైయున్నయెడల మూఁడవ సూత్రమున సూచించిన బాగుండెడిది. పెన్వాదులు నామములు' (122) అన్నది. అనఁగా ధాతుజవిశేషణముల నిందుఁ జేర్పరా దని స్పష్టము. అనఁగా ధాతుజ

www.mohanpublications.com
విశేషణము లయినచో ద్రుతద్విత్వమే యగునా? ఇట శబ్దగతనకారము ద్రుతము. లక్ష్యము కాఁజాలదు (87) అని పేర్కొనియు మఱల (నాసూత్రముకడ నుదాహార్యము కా దని తెలిసియే మఱల నిం కొకమారు వే ఱొకచోట నుదాహరించు చున్నాఁ డని (87) యింతకు ముం దీవ్యాఖ్య పేర్కొనియేయున్నది.) కను ధాతుజ విశేషణ మగుచో 3వసూత్రముకడ నుదాహరించిన బాగుండెడి దనుటయు, అనుఅనుతద్ధర్మార్థకరూపమునందలినువర్ణము ద్రుతము గాదు. కావున 9 సూత్రము కడ నుదాహరించె ననుటయు ననునీవ్యాఖ్యానపంక్తులు పరస్పరము విరుద్ధార్థకము లైయున్నవి. కాఁగాఁ బెన్నాదులలో నుదాహరించుటంబట్టి 'కను' ధాతుజ విశేషణము గా దని నిర్ణయింపరాదు. అది ధాతుజవిశేషణము కాకపోవచ్చును. కానీ కా దని నిర్ణయించుటకు 9సూత్రము కడఁ జూపుట కారణము గాదు. అన్నిష్టసఖీత్యాదులు చూపలేదా. కాఁగా 3సూత్రముకడ నుదాహరింపక పోవుటను బట్టి గాని, 9సూత్రమునొద్ద నుదాహరించుటను బట్టి గాని, (కను) ధాతుజ విశేషణము కా దని నిర్ణయించుటకు వీలు లేదు.

కాఁగా 'అను' ధాతుజవిశేషణమే యైనను నందలినకారము ద్రుతము గామి ద్రుతద్విత్వస్థలమున అన్నిష్టసఖీత్యాదుల నుదాహరింపరాదు. కావుననే ప్రౌఢవ్యాకర్త 9సూత్రముకడ నుదాహరించెను. అవి 9సూత్రమునకు లక్ష్యములే యగును.

కాఁగా తత్త్వ. పేర్కొన్నట్లుగా (31) మూఁడవసూత్రము ద్రుత మయిన నకారమునకు ద్విత్వము చెప్పునది. కాఁగాఁ దొమ్మిదవసూత్రము ద్రుతము కాని నకారమునకును ద్విత్వము చెప్పునదిగా గ్రహించుట లక్షణకర్తయభిప్రాయమున కనుగుణము.

అన్నిష్టసఖిని తత్త్వ. అన్+ఇష్టసఖి అని విభాగించినది. (ఘం.19) ఇది యుక్తముగాఁ గానరాదు. ప్రౌఢవ్యాకర్తయే 9సూత్రమునొద్ద అను+ఇష్టసఖి అని విభాగించిచూపెను. అన్ అని చూపినచో ద్విత్వము వచ్చిన అన్నిష్టసఖి యని యవును. సరే. ద్విత్వము నిత్యము గాదు గదా. ద్విత్వము రానపు డేమి కావలె. అన్+ఇష్టసఖి - అనిష్టసఖి యని యై విరుద్ధార్థము నిచ్చును గదా.

సూరి స్వరపరకత్వమున ద్రుతస్వరూపలోపము చేసిచూపియున్నాఁడు కావున సర్వమున్+అతని అనురీతిస్థలములలో న ట్లుండనవు. అను+ఇష్టసఖి అనుచో నువర్ణము సూరిప్రభృతులమతమున ద్రుతము కాదు గదా.

www.mohanpublications.com

ఇంక నన్నయమతానుగుణముగా నిట్లు చూపినట్లుగా నావ్యాఖ్యలు స్పష్టపఱుప లేదు. నన్నయమత మిట నె ట్లుండునో స్పష్టముగా నిర్ణయింపరాదు. అను+ఇష్టసఖి యనుచో స్వరలోపము చేసినచో మిగిలిననకారము ద్రుతమే కావున ద్విత్వ మవు నని వ్యా.సం.స.సిద్ధాంతమును గుర్తింపవచ్చును. అపు డట ద్రుతమునకు ద్విత్వము నిత్య మనవలెను. లేదా యనిష్టసఖివంటి యనిష్టరూపములు దుర్వారము లగును.

అను+ఇష్టసఖి యని యుండఁగా ఉదంతతద్ధర్మార్థవిశేషణమున కచ్చు పర మవుటచే నుగాగమము రాఁగా ననునిష్టసఖి యని యవును. 'పదాంతంబు లయి యసంయుక్తంబు లయిననులురులయుత్వంబునకు' ననుసూత్రముచే నువర్ణమునం దుత్వము లోపింపఁగా, అన్నిష్టసఖి వంటిరూపములు బాల.చేతనే సిద్ధింపఁగల వనవచ్చును. ఉదంతతను నిమిత్తముగాఁ జేసికొని నుగాగమము రాఁగా, నుగాగమము నిల్చి యుత్వము పోవుట యుక్తమా? యని యనుమానింప నక్కఱ లేదు. ఉదాహరణమునకు వాల్గంటి శబ్ద మిట్టిదే. వాలుఁగంటి. వాలుఁ గంటికి నింటియాతఁడు (శ.ర.) అనుచో వాలుశబ్దముపైఁ బరుషము పరము కాఁగా 'సమాసంబుల నుదంతంబు లగుస్త్రీసమంబులకు' ననుసూత్రముచే నుగాగమ మయి, పైరూప మయినది. ఇం దుత్వము లోపించి వాల్గంటి యైనది. వాల్గంటి – వాలుగంటియొక్క రూపాంతరము. ఆవాల్గంటిం జేకొంటిమి (భాగ. 1. స్కం) అని శ.ర. దీనిని వాలుఁగంటి రూపాంతరముగనే నిరూపించినది. ఉదంతతను బట్టియే యిట నుగాగమద్రుతకార్యము లయినవి. ఉత్వరూపస్వరలోపముచే పొలఁ తి – పొల్తి యనుచోటవలె ద్రుతస్థానిక మైనయనుస్వారము లోపించినను, దన్నిమిత్తక మగు సరళాదేశము నిల్చియున్నది. ఇట్లే కనుఁగవ–కన్గవ, చనుఁ గవ–చన్గవ మొద లగునవియు నని గ్రహింపఁదగును.

కావున అనునిష్టసఖి, అనునసుర ఇత్యాదులం దుత్వలోపముచేత అన్నిష్టసఖీత్యాదు లయిన వని యూహించుట కెట్టియవరోధమును లేదు. పదాంతంబు లయి యనుసూత్రమందలిబహుళశబ్దముచేత నిట్టిప్రయోగముల వైరళ్యమును గుర్తింపనవును. ఇట్టియెడఁ జింతామణియందు నీయది ద్రుత ద్విత్వముగా సంభావింపవలసినయవసరము లేదు. చిం.,వి.వి.ల మతమునను శబ్దగతనకారము ద్రుతము గా దని గ్రంథాంతరమున గుర్తింపఁగలము.

'లుక్సంశ్లేషౌ నాచి ద్రుతస్య' యనుసూత్రమునకు సయిత మీప్రౌఢవ్యాకర్త

www.mohanpublications.com
చేసినయర్థ మప్పకవీయానుసరణమువలనఁ గలిగిన దని గుర్తించియున్నారము. ద్రుతసంశ్లేష మన ద్రుతద్విత్వ మనుటలోఁ బ్రౌఢవ్యాకరణములో లోపము (అం.వ్యా.వి.334) అప్పకవీయమునుండి ప్రవేశించినది. అసలు సంశ్లేషమునకుఁ బ్రాప్తి లేమి నిషేధ మేల. అయ్యది పదాదియకారసంబంధివిషయము. అజ్వత్ కార్యమువలనఁ బదాదియకారపరకద్రుతమునకు 'లు గ్వా, అలుకి చ' యను సూత్రములచేఁ బ్రాప్త మవులోపసంశ్లేషములు రా వనియే యాసూత్రమునర్థము. అది ద్రుతద్విత్వమును గూర్చి ప్రస్తావించునది కాదు.

ఏది యే మైనను ద్రుతమునకు ద్విత్వము క్వాచిత్కముగ నేని ప్రయోగదృష్ట మవుటచే నీలక్షణము చెప్పఁదగియున్నది.

కానీ యీద్విత్వము బాల.సిద్ధము గాదా యని యొకయనుమానము. బాలవ్యాకర్త స్వరపరకత్వమున ద్రుతమునకు నెల్లయెడల స్వరలోపము చేసియే చూపెను. సర్వమున్+అతని అని యుండఁగా సంధి లేమి 'సర్వము నతని' నని బాల.చే సిద్ధించును.

'కొన్నియెడల ద్రుతంబుమీఁద నకారంబు కానంబడియెడి' నని సూత్రించిన సూరి అదియునుం గాక, దివంబునుం బోలె నని హల్పరకస్థలములనె యుదాహరించెను. కొన్నియెడల ననఁగాఁ బ్రయోగానుసారముగా నజవసాన పరకస్థలములు మాత్ర మేల గ్రహింపరాదు. అచ్పరకత్వమున ద్రుతస్వరలోపము జరుగుటను సూరి చూపియున్నాఁడు. కావున సర్వమున్+అతని అనుచో నకార రూపద్రుతముపై నకారము రాఁగా 'సర్వము న్నతని' నని యవును గదా. కావున స్వరపరకతయందలిద్రుతద్విత్వమును నితరస్థలములందువలె బాల.చేత సిద్ధింపకపోదు. కానీ యట సూరి యట్టిదాని నుదాహరింపలేదు. ప్రౌఢవ్యాకర్త స్పష్టముగా సూత్రించుట యందుకే కావచ్చును. ఇతఁ డొకవ్యాకరణమును గాక వ్యాఖ్యానమును వ్రాసియున్న నాతఁ డిందుఁ బెక్కంశములు బాలవ్యాకరణసిద్ధము లగుట గుర్తించెడివాఁ డనిపించును.

నకారద్విత్వము ప్రచురలక్ష్యభాగముగాఁ గలిగినయాతొమ్మిదవసూత్రమును బరిశీలింతము.

www.mohanpublications.com

# పెన్వాదిద్విత్వము

**9. తఱచుగఁ గర్మధారయసమాసంబునం బెన్వాదులకడహల్లున కచ్చు పరం బగునపుడు ద్విత్వంబు చూపట్టెడి.**

పెన్వాదులలోనితుదిహల్లున కచ్చు పర మయినపుడు కర్మధారయసమాసములోఁ దఱచుగా ద్విత్వము గానంబడియెడి నని దీనియర్థము.

పెను ఇత్యాదులలోఁ జివర న చ్చున్నది గదా. కడహల్లున కచ్చు పర మగుట యెట్లు? అనునభిప్రాయముతో కు.పం.వ్యాఖ్యయుఁ (25) దదనుగుణముగా సుబోధినియు (32) కవిభల్లటైః అనుమున్నగుచింతామణిసూత్రముచే నుత్వలోపము చేసినవి. ఇది సరి కా దని తత్త్వ. బాల.ప్రకీ.15సూత్రముచే లోపింపఁజేయుట యుచిత మన్నది. (40) ఘం. ఇట్లే చేసినది (25). ఇ ట్లుత్వలోపము చేయుట ప్రక్రియాగౌరవమే యైనను లోపింపఁజేయనిచో నయ్యది కడహల్లు గాదు. కావున ద్విత్వమే రా దనియుఁ గావున నుత్వలోపము చేయక తీఱ దనియు (40) తత్త్వ. పేర్కొన్నది. దీనిని సర్వ. (121) సముచితముగాఁ దిరస్కరించినది. 'పద్వాదుల నవర్ణంబున కత్వంబును గడహల్లునకు ద్విత్వంబును' అనుచో బాలవ్యాకరణమునను (క్రియ.51) నిట్టిస్థితి కలదు.

కానీ బాల.ప్రకీ.16 సూత్రముచేత మాత్ర ముత్వలోప మేల చేయవలె? ఘం. పద్వాదిసూత్రమునొద్ద పడ్డి+అ అని ద్విత్వము చేసి సంధి చేసినది. (302) కుఱ్ఱాదిసూత్రసందర్భమునను నీవ్యాఖ్య యిట్టిమార్గమే యనుసరించినది. (ఘం. బాల.30) అట్టియెడలఁ బ్రస్తుతసూత్రస్థలమునఁ గూడ నదే రీతిగా ద్విత్వము చేసి 'పెన్న్ను అరదము' సంధి యై, పెన్నరదము అనురీతిగా సమన్వయించుట సక్రమము గదా. లోపప్రసంగ మేల? ఈయుద్దేశముతోడనే సర్వ. యుత్వలోపము చేయక ద్విత్వము నుత్వసంధియుఁ జేసిచూపినది. ఇది యుక్తముగనే యున్నది. 'ఉత్వలోపంబును' అని యుత్వలోపమును గూడ సూత్రమునందే పేర్కొన్నచో నా మాత్రము శ్రమయు లేకుండెడిది.

సూరి సూత్రాంధ్రమున 'పెన్ను రచి' యని పేర్కొనెను. పూర్వసూత్రమునుండి 'పెద్దస్య' అనుషష్ఠ్యంత మనువృత్త మగును. పెద్ద అనుదాని కచ్చు పర మయినపుడు

www.mohanpublications.com
పెన్ను అనున దాదేశ మగును. దీనివలనఁ బెన్నరదము, పెన్నదరులు, పెన్నుద్ధి, పెన్నూఁత, పెన్నొడలు, పెన్నుర మనురీతిలక్ష్యము లెల్ల సిద్ధించును. ఇంకఁ బ్రౌఢవ్యాకర్త యిట విశేషముగాఁ జేసినవి కన్నాకు, పల్లఱపులు. అన్నిష్టసఖి రూప మింతకు ముందు గమనించితిమి.

కన్నాకు అనుచో కన్ను+ఆకు అనువిభాగమే యుక్త మని సర్వ. స్పష్టము చేసినది. నిజమునకు శ.ర.లో నీవ్యాకర్తయే కన్నాకు – కన్ను+ఆకు అని కన్ను అని ద్విత్వయుక్తముగనే చూపెను. దాని నద్విత్వముగా నిందుఁ జూపుటలోఁ బ్రయోజనము నేమియుఁ గానరాదు. ద్విత్వరహిత మగు'కను'శబ్దమునే యిట వ్యాకర్త గ్రహించియుండనవు. 'జడ్డక్కరంబుతో' ననుసూరిసూత్రముచే సిద్ధ మవుచున్నను 'నను నెఱిగి' యిత్యాదిస్థలములను బ్రత్యేకముగా బేర్కొన్నట్లే, కనాకు ఇత్యాదిరూపములను వారించుటను దృష్టియం దిడుకొని యిట్లు చెప్పె నని యూహించుట నిరాధారము కాదు. ఇది ధాతుజవిశేషణముగా భావింత మన్నను నట్లు సమన్వయించుటలోఁ బ్రయోజనము సిద్ధింపదు. కాఁగా నీయది బాల. సిద్ధమే యవుటచేఁ బ్రత్యేకముగాఁ జెప్ప నక్కఱ లేదు.

ఇంకఁ బల్లఱపు అనున దొక్కటి మిగిలినది. పలు+అఱపు (శ.ర.) అనియే వ్యాకర్త విభాగము చూపెను. సర్వ. ఇందుఁ బూర్వపదము పల్ల అనియు, పాల, పల్ల అనువానికి వ్యర్థము అని యర్థము అనియు బాలారుచు, పల్లార్చు అనియును గల వనియుఁ బేర్కొన్నది. (123) ఈపాల, పల్ల శబ్దములకు శ.ర. కాని సూ.ని. కాని యిట్టియర్థమును బేర్కొనలేదు. పాలార్చు అనుచో శ.ర. పాలు అనురీతిగాఁ బూర్వావయవమును జూపినది. కాఁగా నీయర్థమున పల్ల అనుపద మప్రసిద్ధము. కావున పల్లఱపులు అనుచో పల్ల పూర్వావయవ మనుట యుచితము గాదు. ఈ యర్థమున పాలఱపులు అనురూపము నేనిఘంటువును జూపలేదు. పల్లార్చు పాలార్చు అనురెండురూపములు గలవు గదా. పల్ల యనునదే పూర్వపద మవు నన్నను నిట సంధి రాని 'పల్లయఱపులు'వంటిరూప మున్నదా? అత్వసంధి సూత్రములోనిబహుళపదము నాశ్రయించి సంధి నిత్య మని సమర్థించుకొన వలయు. అందుకును పల్ల పాలశబ్దము లీయర్థమున నీభాషలో నున్న వనుటకు నాధారము లేదు. పాలార్చు అనుచో నయ్యది శబ్దపల్లవ మవుటచే విలక్షణార్థాభి ధాయకత్వము విశేషము గాదు. కావున దానింబట్టి పల్లశబ్దమునర్థము

www.mohanpublications.com
నిర్ణయించుటకు వీలు లేదు. కావున పల్ల+అఱపులు అనురీతివిభాగము నంగీకరించుట కవకాశము లే దనక తప్పదు.

'పల్లఱపు' అని యేకవచనాంతముగానే యన్నిపుస్తకములయందు నిది గానవచ్చును. కాని యిటనే కాక శ.ర.లోఁ గూడఁ జూపినట్టియాప్రయోగమున 'అని యీగతిఁ బల్లఱపులు' (హరిశ్చ.4.109) అని బహువచనాంతముగానే యున్నది. ఇం తేల. శ.ర. ఈరూపమును బహువచనాంతముగాఁ జూపుటయే కాక నిత్యబహువచనాంతముగాఁ గూడఁ (477) బేర్కొన్నది. మఱి యిట నేకవచనాంతముగాఁ జూపుట పొరపాటున జరిగిన దేమో. కావునఁ బెక్కు అఱపులు అనురీతియర్థముతో పలు+అఱపులు అని విభాగించుటలో నసంగతి యుండదు.

కానీ యిటఁ గూడ ద్విత్వరహిత మగు'పలు'శబ్దమును దంతార్థకమునే యుద్దేశించె నేమో యని యనుమానింపరా దనుట కాధారము లేదు. దంతార్థకమే యైనను గన్నాకు అనుసమాసమువలెనె యిదియు విలక్షణార్థము నిచ్చుటలో నిబ్బంది లేదు.

పల్లఱపులు అనునది నిత్యబహువచనాంత మని పేర్కొనుచు సూ.ని. పలు+అఱపులు అనియే విభాగించియు పల్లుశబ్దమునొద్ద దంతార్థక పల్లుశబ్ద జన్యములుగా పల్లఱపులు, పల్లువాలు, పల్లొత్తు, పల్వల్వ – అని చూపినది. కావునఁ బూర్వావయవమును బల్లుశబ్దముగాఁ జూపనవును. కను+ఆకు అనుచోటవలె పలుఅఱపు అని చూపుట జరిగిన దేమో. వ్యాకర్త యావిషయమును స్పష్టము చేయలేదు. పల్లఱపులు అనుచోఁ బెక్కుమాట లని మాత్రమే కాదు గదా యర్థము. ఆపలుకులు వ్యర్థములు. కావున పల్లుశబ్ద మిట విశేషార్థక మైయున్న దన్నమాట. పల్లెత్తి మాటాడఁడు ఇత్యాదిస్థలములలోఁ బల్లునుడికారము భిన్నముగా నుంట ప్రసిద్ధమే.

కావుననే సూరి (పెద్ద) పెన్నుశబ్దము నొక్కదానియందే యీద్విత్వరూప మైన పైలక్షణమును నిరూపించె నని తోఁచుచున్నది.

ఇంక నీసూత్రమందలిదళములసార్థక్యమును వ్యాఖ్యలు పరామర్శించినవి.

తఱచుగ అనుదానిప్రయోజనమును గ్రంథకర్తయే పేర్కొనుచు 'అన్నిష్టసఖి,

www.mohanpublications.com
అన్నుర్వీశుఁడు, పెన్నురము ఇత్యాదులు గ్రాహ్యము లనెను. దీనింగూర్చి కు.పం. అను అనునది ధాతుజన్యవిశేషణ మగుటచే నియ్యది పెన్వాద్యంతర్గతము కాదు. కావున నిచ్చటఁ గూడ ద్విత్వము సిద్ధించుటకై తఱచు శబ్దమును శరణముగఁ జెప్పుచున్నాఁ (25) డని పేర్కొనెను. సుబో. దీని ననుసరించినది (32). సుగమ (23) ఇట్లే చెప్పినది.

ఇది సరి గాదు. అను పెన్వాదులలోనిది కా దనుటకుఁ గారణ మేమి? అది నియతగణము కాదు గదా? ధాతుజవిశేషణము గాఁబట్టి చేర దనిరి. ధాతుజ విశేషణములు చేర్పరా దనుటకునెట్టి యాధారము నీవ్యాఖ్యలు చూపలేదు. బహుశః ఈవ్యాఖ్యలప్రభావముచేతనే కావచ్చును. సర్వ. సయితము ధాతుజవిశేషణములను బెన్వాదులలో నుదాహరింపఁదగ దనియుఁ, బెన్వాదులు నామము లనియు కావుననే యిచ్చోట కను ధాతుజవిశేషణము గాక నామమే యవు ననియుఁ బేర్కొన్నది. (122) ఈయభిప్రాయము సరి గాదు. ధాతుజవిశేషణములును బ్రయోగానుసారముగాఁ బెన్వాదులలోఁ జేర్పఁదగినవే.

సూత్రకర్త అన్నిష్టసఖి, అన్నుర్వీశుడు అనువానితోపాటు పెన్నురము ఇత్యాదులును తఱచుశబ్దముచేత గ్రాహ్యములుగాఁ జెప్పెను. అను ధాతుజ విశేషణములు గాఁబట్టి పెన్వాదులలోఁ జేరదు గానఁ దఱచుశబ్దముచే సాధించు చోఁ బెన్నురమున కే మైనది. ఈపెనుశబ్దము గూడఁ బెన్వాదులలో లే దందురా?

'కర్మధారయసమాసంబున' అని సూత్రము చెప్పుచున్నది. కర్మధారయ సమాసమున స్త్రీసమాదులే కాక ధాతుజవిశేషణములును బూర్వపదము లయి యుండవచ్చును. అపుడు పెన్వాదులలో ధాతుజవిశేషణములు చేరుట కభ్యంతం మేమి? ప్రయోగానుసారముగాఁ జేర్చుకొనఁదగును. 'అన్నివి' (అను-ఇవి) యిత్యాదు లిట్లే సిద్ధించు.

కావున కు.పం. ప్రభృతివ్యాఖ్యలయభిప్రాయము సరి గాదు. ఇంకఁ దఱచు అనుటవలనఁ బ్రయోజన మేమి? అనఁగా 'అచ్ఛికశబ్దములు పరం బగునపుడే కాక తత్సమశబ్దములు పరం బగునపుడును నీద్విత్వము వచ్చు నని తఱచుగ ననుపదమువలన లభించినయర్థమును వివరించెను. (40) అని తత్త్వ. చెప్పిన యభిప్రాయము సూత్రకర్తృవివరణానుగుణ మైయున్నది. ముందరిలక్ష్యముల నెల్ల నుత్తరపదము లాచ్ఛికములే.

www.mohanpublications.com

'వెన్నురము' అనుదానింబట్టి యుత్తరపదము తత్సమము గావచ్చు ననుటను బేర్కొన్నను సర్వ. అది తఱచుశబ్దప్రయోజనముగా వ్యాకర్త తలంచుటను బేర్కొన దయ్యెను. సూత్రకర్తయభిప్రాయమును తత్త్వ.వ్యాఖ్య యొక్కటి మాత్రమే గుర్తించినది. దీనిని సుగమ. యనుసరించినది. (21)

ఘం. దీనిప్రయోజనము నిట్లు పేర్కొన్నది.

'తఱచుగ ననుటచేఁ గర్మధారయమున సంస్కృతసమము పర మగునపుడును వ్యస్తమున సంస్కృతసమము పర మగునపుడును ద్విత్వము కనఁబడును అన్+ఇష్టసఖి – అన్నిష్టసఖి, అన్+ఉర్వీశుఁడు – అన్నుర్వీశుఁడు. ఇవి వ్యస్తములు పెన్+ఉరము – పెన్నురము. ఇది కర్మధారయము'. (24) కర్మధారయమునను వ్యస్తస్థలమునను సంస్కృతసమము పర మైనపుడు ద్విత్వము వచ్చు నని సారాంశము. తత్త్వ. ననుసరించి తత్సమము పర మగునపుడు కర్మధారయమున నీద్విత్వము సిద్ధించుట తఱచుశబ్దప్రయోజనముగా సిద్ధమే. ఇంక నీవ్యాఖ్య విశేషముగాఁ జెప్పినది వ్యస్తతలోను దత్సమములు పర మయినపు డీద్విత్వము వచ్చు ననునది.

అనఁగా వ్యస్తతలో నాచ్ఛికములు పర మవుచుండఁగా నీద్విత్వము సిద్ధింప దన్నమాట. మఱి యట్టియెడల సర్వ. యింతకు ముందు చూపిన (87) అన్నివి వాయనిధర్మముల్. అన్+ఇవి యనుచో నన్నయప్రయోగమునఁ బర మైన దాచ్ఛికశబ్దమే. మఱి యిట ద్విత్వము నీసూత్రము సాధింపఁజాల దని యీఘం. వలనఁ దెలియవలసియుండును. అన్నిష్టసఖి వ్యస్త మైనపుడు అన్నివి వ్యస్తము గాకపోవునా?

అసలు అన్నిష్టసఖి యన్నది వ్యస్త మె ట్లయినదో యర్థము గాదు. అను – అనుధాతుజవిశేషణమునకు ఇష్టసఖి, ఉర్వీశుఁడు అనువిశేష్యములతోఁ గర్మధారయ మవుటలో నిబ్బంది యే మున్నది. కర్మధారయము ధాతుజవిశేషణపూర్వపదము కావచ్చును గదా. ఇవి వ్యస్తములే యవుచో 'అను' అనున దొకపదమును 'ఇష్టసఖి' యొకపదమును నవునా? 'అను' అనునది ధాతుజవిశేషణము గావున విభక్తి వివక్షలోఁ దచ్ఛబ్ద మనుప్రయుక్త మవును. విభక్తివివక్షలో నయినతచ్ఛబ్ద మే మవును. కాఁగా అన్నిష్టసఖి, అన్నుర్వీశుఁ దన్నవి సమాసములే గాని వ్యస్తములు గావు. ఇది ద్రుతము కాదు. కావున (ఘం.310) సమాస మయినచో లోపింప

www.mohanpublications.com
వలయు ననుబాధయు లేదు. ఇట ఘం. 'అన్' అని చూపుట విశేషము.

కాఁగాఁ దఱచుశబ్దముచే వ్యస్తస్థితిలోఁ గూడ ద్విత్వము వచ్చు నని చెప్పుట సరి గాదు. పైఁగా సూత్రకర్త చూపినలక్ష్యములలో నట్టిస్థితి లేమి దానింబట్టి వ్యస్తతయందుఁ గల దని యర్థము చేయుటకు నసలే వీలు లేదు.

కావునఁ గర్మధారయసమాసమందే సంస్కృతసమాదిస్వరపరకత్వమున ద్విత్వ మవుటకుఁగాఁ దఱచుశబ్దము ప్రయుక్త మయిన దని సూత్రకర్త యభిప్రాయము తత్త్వ. చెప్పినట్లుగా గ్రహింపఁదగును.

సూత్రకర్తయుద్దేశము తెలిసినది గాన దీనియవసరమును గూర్చి యెన్నవలెను.

తఱచు పదమువలన నిట్టివి గ్రాహ్యము లనఁగా దఱచు పదము లేనిచో అన్నిష్టసఖీత్యాదులవంటివి యగ్రాహ్యము లవునా? ఈదళమును దొలఁగించిన 'కర్మధారయసమాసంబునం బెన్వాదులకడహల్లున కచ్చు పరం బగునపుడు ద్విత్వంబు గానంబడియెడి' నని యుండును. 'అను+ఇష్టసఖి' అని యుండఁగా నిది కర్మధారయసమాసము. అను పెన్వాదులలోనిది (అన్నివి). అచ్చు పర మైనది. సూత్రమున ద్విత్వము రావలయుటకుఁ జెప్పినలక్షణము లన్నియుఁ బ్రస్తుత స్థలమునఁ గలవు. మఱి ద్విత్వము రాకపోవుట యెట్టులు? 'కానంబడియెడి' నన్నాఁడు. కవిప్రయోగమునం దున్నది. కవిప్రయుక్తస్థలమునందును బ్రవర్తింపక పోవు టెట్లు?

తత్సమము పర మైనపు డగుటకుఁ దఱ చని పేర్కొనఁబడినది. కాని యాలక్షణమునొద్ద సూరి ఆబ్బుందము అనులక్ష్యమును జూపియున్నాఁడు. సూరి చెప్పిన ప్రాఁతాదిసూత్రసందర్భమునను నీప్రౌఢవ్యాకర్త తత్సమపరకత్వమున నాకార్యము లవు నని విశేష మన్నట్లు చెప్పియునాడు. లుప్తశేషములకు దత్సమములతో సమాసమును జెప్పినాఁడు. ఆదృష్టితోనే యిటఁ దత్సమములపైఁ బ్రత్యేకదృష్టిని వ్యక్తము చేయుచు దఱచుశబ్దమును బ్రయోగించె ననవలె. కానీ యది యనవసర మని స్పష్ట మవుటచే నీసూత్రమందలి తఱచుశబ్దము ప్రయోజనవంతము కా దని నిర్ణయింపవలెను.

'కర్మధారయసమాసంబున' ననుదళమువలనను బ్రయోజనము కానరాదు. దీనివలన నితరసమాసములందు లేదా వ్యస్తతయందు ద్విత్వమునకుఁ బ్రాప్తి

www.mohanpublications.com
లేకుండుట ప్రయోజనముగా సిద్ధింపవలసియున్నది. కర్మధారయేతర సమాసములలోఁ బెన్వాదులు గానరావు. పెనుపు శబ్దలుప్తశేష మగు 'పెను' అనురూపము వ్యస్తస్థితిలో నెచ్చటను లేదు. ఇతరము లైనను 'గానంబడియెడి' ననుదాని ననుసరించి ప్రయోగానుసారముగనే గదా పెన్వాదులలోఁ జేరునది? 'కర్మధారయసమాసంబున' అనుదళము లేనంతమాత్రమున నితరస్థలములం దేర్పడుప్రమాద మేమియును లేదు.

స్పష్టతకయి మాత్ర మీదళమిం దున్న దని చెప్పుకొనవచ్చును.

'పెన్వాదులకడహల్లునకు' అనుచోఁ బెన్వాదు లని చెప్పఁబడినది. ఆదిశబ్దముచే గను, పలు, అను మొద లగువానిని గ్రహింపఁదగు నని సూత్రకర్త లక్ష్యభాగమున స్పష్టము చేసెను.

ఇందుఁ 'బెను' అనునొక్కదానికే యుదాహృతులు పె క్కేఁబడినవి. అన్విష్ట సఖీత్యాదులు బాల.చేతనే సిద్ధించు నని యుపేక్షించినచోఁ బెనుశబ్దమునకు మాత్రమే యిక్కార్యము చెప్పఁజాలును. కాని స్పష్టముగా నుండుటకయి అను ప్రభృతుల నిందుఁ జేర్చుకొనుట యుక్త మనవచ్చును. పెన్వాదు లనఁజెల్లును. పెనునకే విధించినను నిబ్బంది లేదు.

కానీ 'చిఱ్ఱుద్దులు' అనువిశేషప్రయోగమును జూపినది ఘం. దానిం గూర్చి పైని బ్రస్తావించుకొందము.

కడహల్లు అనుటంగూర్చి వివాదము లేదు.

ఇట వ్యాఖ్యలు 'కడహల్లున కచ్చు పరం బగుచో' ననుటచేఁ బెన్వాదులలో స్వరలోపము చేయక తప్ప దని యెంచుట గమనించితిమి. సూత్రకర్తయే కను+ఆకు పలు+అఱపులు, పెనుశబ్దము, ఇత్యాదిగా స్వరసహితముగానే చూపియున్నాఁడు. కడహల్లున కనుటచే స్వరలోపము చేయవలె ననఁగా సూత్రము ప్రవర్తింపఁ జేయుటకు ముందే స్వరలోపముతో 'పెన్+అదరులు' అనురీతిగా నుంచవలెను. అపుడే కదా కడహల్లునకు అనుదళము సార్థక మవు నని వ్యాఖ్య (తత్వ.40) తలంపు. ఘం. సయితము ముందుగా బాల.ప్రకీ.16చే ఉత్వలోపము చేసి యాపిదపనే ప్రస్తుతసూత్రమును బ్రవర్తింపఁజేసెను. ఇది సూత్రకర్తయభిప్రాయ మున కనుగుణముగాఁ గానరాదు. పెన్+అదరులు అని యుండఁగా నీసూత్రము

www.mohanpublications.com
ప్రవర్తించు నని యెంచుచో కన్+ఆకు అనురీతిగానే చూపియుండవలె. అట్లే సూత్రమునఁ బెన్వాదు లని పెనుశబ్దమును నిర్దేశించుట మాత్ర మెట్లు? పెన్–శబ్దమును నిర్దేశించి పెనాదులు లేదా పెన్నాదులు అని చెప్పుట యుక్తముగా నుండెడిది గదా!

బాల.ప్రకీ. 16సూత్రముచేతఁ గాని మఱి దేనిచే నైన లోపము చేయుట యవసరమా? అని యనుమానము.

కడహల్లున కచ్చు పరం బగుచో ద్విత్వము అనుటలోఁ బ్రస్తుతవిధానము బలిమిచేతనే చివర స్వరము పోయి, మిగిలినచివరిహల్లునకు ద్విత్వ మవు నని సూత్రకర్త యెంచె నేమో. సంశ్లేషం బనఁగా మీఁదిహల్లుతోఁ గూడికొనుట యనఁ గా నట ద్రుతమునందలిస్వరము లోపించుచున్నట్లే యిచ్చట కడహల్లుపై నచ్చు ప్రస్తుతసూత్రముచే ద్విత్వము చేయుసందర్భమునఁ దనంతఁ దాను లోపించు నని భావించుటకు నవకాశము లేకపోలేదు. ఘం. 16 సూ.చే. లోపము చేసియును బిదప నది త్యాజ్య మనియు కడహల్లునకు ద్విత్వమును విధించినసామర్థ్యమున ద్విత్వ మగుటకు వీలుగా ఉత్వలోప మగు ననియు – సవరించికొన్నది. (2 – అనుబంధము) ఉత్వము లోపింపకున్నను ద్విత్వము వచ్చుట కిబ్బంది లేదు గాని లోపము చేయుట సూత్రకర్తమతము గావచ్చును.

'అచ్చు పరం బగుచో' ననుట ప్రయోజనవంతము. పెనుంగదుపులు. మొ.

ప్రయోగానుసారముగా గ్రహించుటకుఁగాను 'గానంబడియెడి' నని చెప్పఁ బడినది.

ఇట నొకభేద మున్నది. పెను కీద్విత్వము నిత్యమే యనవలయును. పెను+ అరదము – పెన్నరదము అనియే యవును గాని పెనరదము (పెనుటరదము) అని కానేరదు. కన్నాకు, పల్లఱపు లన్యథా సిద్ధములు గావున న ట్లుంతము.

అను అనుధాతుజవిశేషణమును గూడ నిందుఁ జేర్చినచో నట ద్విత్వము నిత్య మనుట పొసఁగదు. అన్నిష్టసఖి యనురూపముతోపాటు ద్విత్వము రాక యనునిష్టసఖి యనురూపము సైత ముండవచ్చును. ఇంకను ననునిష్టసఖి యనురీతిగా నుగాగ మవుటయే తఱచు. ద్విత్వ మగుట క్వాచిత్కము. ఇట్లు ద్విత్వము నితరము లైనధాతుజవిశేషణము లందుటయుఁ గానరాదు.

www.mohanpublications.com

సూత్రమందలితఱచుశబ్దముచే అనునకుఁ గ్వాచిత్క మనియుఁ బెన్వాదులకు నిత్య మనియు నర్థము చేయుటకు సూత్రకర్త తఱచుశబ్దప్రయోజనము నన్యధా పేర్కొనెను. గ్రంథకర్త పేర్కొన్నదానికి భిన్నముగాఁ బ్రయోజనమును గల్పింపఁ బూనుట యనవసరము గదా. అ ట్లని పెన్వాదులలో 'అను'ను జేర్చిన నట ద్విత్వము నిత్యము కాఁగా నిటఁ గ్వాచిత్కము. 'పెనదరులు' అనురూప ముండదు. కాని యనునిష్టసఖి యనురూపము తఱచుగా నుండు, నీభేదము నీప్రౌఢ.లక్షణము సాధింపఁజాలకున్నది.

'పెన్ను రచి' యనుసూత్రాంధ్రలక్షణముచేఁ బేర్కొనుట యుక్త మని తోఁచు. ఇందలిమూఁడు మఱియు తొమ్మిదిసూత్రములను దృష్టియం దుంచుకొని తత్త్వ. యిట్లు పేర్కొన్నది.

3వ 9వ సూత్రములను రెండింటిని దీసివేసి 'కొన్నియెడలఁ బదాంతలకార నకారంబుల కచ్చు పరం బగునపుడు ద్విత్వంబు గానంబడియెడి' నని సూత్రించిన నుభయవిధలక్ష్యములును సిద్ధించియుండును. (తత్త్వ. 40)

ఈయభిప్రాయము సరి గా దని ఘం. కొన్నిహేతువుల నిట్లు చూపినది.

1) మూఁడవసూత్రము వ్యస్తస్థలములకుఁ జెందినది. 9వసూత్రము సమాస స్థలములకుఁ జెందినది. ఈభేదము నొప్పరికింపవలె ననుట యనాలోచితము. (ఘం. 310) ఇం దనాలోచితాంశ మేమియు లేదు. వ్యస్తసమస్తస్థితులు రెండింట నొకేకార్యము కన్పించునపుడు సామాన్యముగా విధించుటలో దోష మేమి? వ్యస్తరూపములు లక్ష్యము లైనచోట సమస్తములు లక్ష్యములు గారా దని యే మేని నియమ మున్నదా?

'అనుకొను లోనగుధాతుజవిశేషణంబులయంత్యోకారమునకు హల్లు పరం బగునపుడు లోపంబు వైకల్పికంబు' అనుసూత్రమునొద్ద ఘంటాపథమే బాల.ప్రకీర్ణక. 16 సూత్రమున ధాతుజవిశేషణము లుదాహరింపఁబడలేదు. సమస్తరూపములును జూపఁబడలేదు. కాన నాసూత్రమున కిది వివరణప్రాయము. (28) అని పేర్కొన్నది. 'పదాంతంబు లయి' యనుసూత్రమున కిది వివరణప్రాయ మనఁగా నాసూత్రాభిప్రాయమునే స్పష్టము చేయుచున్న దనియే గదా యర్థము. ఈయది బాల.చేతనే సిద్ధించు నని యంగీకరించిన దీవ్యాఖ్య. ప్రౌఢ. (13 సూ.) కాఁగా

www.mohanpublications.com
నచటఁ బదాంతంబు లయిననులురులకుఁ జెప్పినయుత్వలోపము వ్యస్తస్థలము లందును సమస్తస్థలములందును బ్రవర్తించు నని యంగీకరించినది గదా. అదే విధముగా నకారద్వీత్వము నిచట వ్యస్తసమస్తస్థితులు రెండింట సాధించుటలో నాలోచింపకపోవు టేమి యున్నది?

సూరి యట ధాతుజవిశేషణములను సమస్తరూపములను జూపలే దన్నదే కాని చూపుట త ప్పగు నని కాని, చూపరా దని కాని, యీవ్యాఖ్య పేర్కొనలేదు. ఒకవేళ సూరి చూపియున్నచో అనుకొను (ప్రౌఢ. 13) ఇత్యాదివిధాన మనవసర మయ్యుండెడిదే కదా. కాఁగా నిటఁ గూడ నకారమునకు ద్విత్వ మని చెప్పి వ్యస్తసమస్తరూపములు రెండింటి నుదాహరించినచో నది సరిపడియే యుండెడి దని యీవ్యాఖ్యవలననే స్పష్ట మగుచున్నది. వివరణాపేక్షయు లేకుండెడిది. వ్యస్తసమస్తస్థితులు గలుపుట యనాలోచితమే యవుచో నీవ్యాఖ్యయందు నాదోషము చోటుచేసికొనును.

కాఁగా నీమొదటిహేతువు సరి యైనది కా దని స్పష్టము.

(2) 9వసూత్రమందలి పెన్వాదులలో నొక్కనకారద్విత్వమే లేదు. పల్లఱపు. ఇట్లే చిఱ్+ఉద్దులు–చిఱ్ఱుద్దులు లో నగునవి. పైకారణములచే నీరెండుసూత్రములు వేర్వేఱుగా నుండుటయే యుక్తము. (310) తత్త్వ. కొన్నియెడల నకారమున కచ్చు పర మగునపు డని చెప్పినట్లు ఘం. ఇటఁ జూపినది. కాని తత్త్వ. లకార నకారము లని పేర్కొనుట ద్వితీయముద్రణమున గమనింపఁదగును. దీనింబట్టి పదాంతలకారమునకును ద్విత్వ మంగీకరింపఁబడినది. కావునఁ బల్లఱపు లను రూపములు సిద్ధించును. కానీ పల్లఱపు లనునది మార్గాంతరసిద్ధ మగుటచేత లకారమునకుఁ జెప్పవలసినయవసరము లేదు.

చిఱ్ఱుద్దు లనునది యీవ్యాఖ్యలోనివిశేషము. ఇట్టి వింకఁ గానరావు. దీనియొక్క దానికయి యస్పష్టముగాఁ జెప్పవలసినయక్కఱ లేదు.

ఇందును విశేషము గలదు. 'చిఱు+ఉద్దులు' అని యుండఁగా 'కుఱుచిఱు సూత్రముచే ద్విరుక్తటకార మయి, 'చిట్టుద్దులు' అనురూపము కావలసియున్నది. ద్విరుక్తటకారము రాకపోవుటయు విశేషము. ఆచ్ఛికసమాసంబుల (ప్రౌఢ. సమా. 36.) ఇత్యాదిసూత్రముచే నిద్దానిని గుర్తించినచో నకారమునకు మాత్రమే ద్విత్వము చెప్పుటలో స్పష్టత యధికముగా నుండును గదా.

www.mohanpublications.com

3. ద్రుతద్విత్వమును నకారద్విత్వమును గలిపివేయవలె ననుట సముచితము గాదు.

ద్రుత మైనను ద్రుతేతర మైనను నకారమునకే యగుకార్యము గదా యిది. లాఘవము ననుసరించి యీరెండింటిని గలిపి చెప్పుటలో నిబ్బంది లేదు. అట్లు కలిపి చెప్పుటవలన నే మైన ననిష్టము ఘటిల్లుచున్నదా యన నేమియు లేదు.

ఉన్నశబ్దంబు పరం బగునపు డనఁగా (క్రియ. 56) ఉన్న అనుబంధమును ఉన్న ప్రత్యయమును గ్రహింపఁబడుచున్నవే కదా. నవర్ణంబు పరం బగునపు డనుచోఁ జేదాద్యర్థకనవర్ణకము క్త్వవదర్థక మైననవర్ణకమును గ్రహింపఁబడుట లేదా? కార్యసామ్యమునుబట్టి భిన్నము లైనను రెండింటిని గలిపిచెప్పుటలో నిబ్బంది లేదు. కావున నీకారణములనుబట్టి పైయభిప్రాయమును విమర్శించుటకు వీలు లేదు.

కాని యింతమాత్రమునఁ 'గొన్నియెడల నకారమునకు' నని చెప్పుటయే యుత్తమ మని నిర్ణయించుటయు సరి కా దని తోఁచుచున్నది. ఘం. చూపిన కారణములనే కలిపి వివరించుకొనుచు వేర్వేఱుగాఁ జెప్పుట యి ట్లుచితముగా గ్రహింపవచ్చును.

లక్షణమునకు లాఘవముతోపాటు సాధ్య మైనంతవఱకు సమగ్రతయు నవసరము. లేనిచో సాధుశబ్దనిరూపణ మంతయు నొకటి రెండు సూత్రములచేతనే సాధ్య మైపోవును గదా.

ద్రుతమునకు వ్యస్తస్థితిలో మాత్రమే ద్విత్వ మగుచున్నది. ద్రుతేతర మగు నకారమునకు సమాసమునందు మాత్రమే యవుచున్నది. (అన్నిష్టసఖీత్యాదులును సమాసములే. నకారము ద్రుతము కాదు.)

ద్రుతమునకుఁ బ్రయోగములయందు ద్విత్వము గానవచ్చుస్థలముల నెల్ల యెడల నయ్యది వైకల్పికమే. సర్వము న్నతని ననుదానితోపాటు సర్వము నతని ననియు నుండుట సాధువే కదా. ద్రుతేతర మగునకారమునకు ద్విత్వము వచ్చిన చాలచోట్ల నయ్యది నిత్యమే యయియున్నది. పెన్నరద మిత్యాదులు సఖీత్యాదులలో అనునిష్టసఖి యనురీతిరూపములు నుండవు. కాని యారూపముల నీప్రౌఢ. లక్షణము సాధించు టెట్లు? కానంబడియెడి ననుదాని ననుసరించి ప్రయో

www.mohanpublications.com
గానుసారముగా ధాతుజవిశేషణములకుఁ గ్వాచిత్క మనియు నితరములకు నిత్య మనియు వ్యాఖ్యానించుకొనవలసియున్నది. ఆవిషయ మింకను స్పష్టముగాఁ బేర్కొనిన బాగుండెడిది.

'పెన్ను రచి' యనుసూరివిధాన మెంతయు నుచితముగా నున్నది.

## ఆర్యాద్యర్థపరకసంధి

**1. శ్రేష్ఠతావాచకంబు లగునార్యాంబాద్యర్థకశబ్దంబులు పరం బగుచో నన్ని యచ్చులకు సంధి నిత్యము.**

ఈసూత్రమును గూర్చి కు.పం. 'అత్తునకు సంధి బహుళంబుగా నగు' నను బాల. సూత్రమున కిది పూరక మనియు దానిచేఁ గుదురనిరూపముల కీసూత్రము గతి కల్పించుచున్న దనియుఁ (19) బేర్కొన్నది. సర్వ. కూడ నత్తునకు నను బాల. లక్షణమున కిది పూరక మని(77)యే పేర్కొన్నది. అందుకే యీవ్యాఖ్య యీ సూత్రమును 'అత్తునకు' అనుసూత్రమునకుఁ బిదపఁ జూపినది.

అన్నియచ్చులకు సంధి నిత్య మని సూత్రము పేర్కొనుచుండఁగా నత్త్వసంధికిఁ బూరక మని యీవ్యాఖ్యలు నిర్ణయించుట యుచితముగా లేదు.

అత్వసంధిసూత్రమునొద్ద బాల. అప్రవృత్తి, విభాష. అన్యత్వము అనుమూఁడింటికే లక్ష్యములు గలవు గాని ప్రవృత్తికి లక్ష్యములు లేవు. రామయ్య, సీతమ్మ మున్నగువీని నిటఁ బ్రవృత్తికి లక్ష్యములుగాఁ దీసికొనవచ్చు. కావున దాని కిది పూరక మని (77) సర్వ. యభిప్రాయపడినది. ప్రవృత్తికి బాల. అక్కడ లక్ష్యము చూపలేదు. కాని యసలు చూపకపోలేదు. 'ఉన్నకలనవర్ణకంబులమీఁదితచ్ఛబ్ద వకారంబునకు లోపంబు విభాష నగు' నని సూత్రించి 'బాహుళకంబుచే నిట సంధి నిత్యంబు' అని సూరి స్పష్టముగాఁ బేర్కొనెను. ఈసూత్రమునందలి బహుళ పదము ననుసరించియే యుట నిత్యసంధి. కావున నది ప్రవృత్తిస్థలమే. ఈయంశమును సర్వ. గుర్తించి పేర్కొన్నది. (77) యడాగమము నత్వ సహితముగాఁ జేసి సంధి నిత్యముగా నీవ్యాఖ్య పేర్కొన్నది. (74) అది యీ సూత్రమందలిబహుళపదముచేఁ జేయవలె. అట్టియెడలఁ బ్రవృత్తికి రామయ్య యనురీతివే యుదాహరణము లనుట యెట్లు? ఆసూత్రమునొద్ద సూరి చూపిన

www.mohanpublications.com
యుదాహరణములను మాత్రమే దృష్టియం దుంచుకొని యీవ్యాఖ్య యిట్లు పేర్కొన్న దేమో యనుచో నచట నుదాహరణములలో విభాష. అప్రవృత్తులే కలవు. కాని యన్యకార్యము లేదు. కానీ యీవ్యాఖ్య వెలయాలు అనున దన్యత్వమునకు లక్ష్యముగా భావించినది. వెలయాల్వాదుల సంధి లేమి బాహుళకంబుచే నని సూరి స్పష్టముగాఁ జెప్పెను. ఇది (యప్రవృత్తిగా సూరి చెప్పుచుండఁగా) యన్యకార్య మె ట్లయినదో తెలియకున్నది. సంధి విధింపఁబడినది కాన రావలయును. స్త్రీవాచకతత్సమసంబోధనాంతము కాకున్నను సంధి లేదు. కావున నిట్టిదానినిఁ బ్రత్యేకముగాఁ జెప్పె. స్త్రీవాచకతత్సమసంబోధనాంతములకు మాత్రమే యప్రవృత్తి యనియు నితరములకు సంధి రానిచో నన్యకార్య మనియు నీవ్యాఖ్య భావించిన దేమో. కానీ యది పొరపాటు. సంధి లేకపోవుటవలన నైనయడాగమమును నన్యకార్య మెంతమాత్రమును గాదు.

కావున నీయది అత్త్వసంధిసూత్రములకుఁ బూరక మనుట సరి కాదు.

ఇంక సూరిసూత్రమందలిబహుళముచే అత్వమునకు (రామయ్య) నిత్యసంధి వచ్చు నన్నను నిత్వమునకు (లక్ష్మమ్మ) సంధి వచ్చుట కైనను బ్రౌఢవ్యాకర్తృ సూత్ర మవసరమే యని సుబో. సుగమ. తత్త్వ. వ్యాఖ్యలు పేర్కొన్నవి.

ఇత్వమునకే యేమి? వదినె+అమ్మ – వదినమ్మ మొద లగుచోట్ల నితర స్వరముల కైనసంధియును బ్రస్తుతసూత్రముచే మాత్రమే సిద్ధ మగును. అన్ని యచ్చుల కని గదా యీసూత్రము చెప్పుచున్నది.

శ్రేష్ఠతావాచకములు పర మగుచుండఁగా నన్నియచ్చులకును సంధి జరుగుటయు సామాన్య మైయున్నది. కావున అత్త్వసంధిసూత్రములోనిబహుళ పదముచే అయ్యాదులు పర మైనపు డత్వమునకు సంధి నిత్య (ప్రవృత్తి) మనుకొనుట సముచితము గాదు.

అది య ట్లుండఁగా రామయ్య యిత్యాదులలో నత్త్వసంధి బహుళపదముచేఁ జేయనగునా? యన్నది ప్రశ్నము. రామ+అయ్య, సీత+అమ్మ అనురీతిచోట్ల నున్నది సంస్కృతీయ మైనయకారము గదా. సూరి యట బహుళగ్రహణముచేత స్త్రీవాచక తత్సమసంబోధనాంతంబులకు సంధి లే దని, తత్సమాకారమునకే సంధి యప్రవృత్తిగాఁ బేర్కొనెను. పైఁగా సంస్కృతీయమునకు సంధి యగు నని

www.mohanpublications.com
యధర్వణాచార్యులు చెప్పిరి గాని దానికిఁ బూర్వకావ్యములలోఁ బ్రయోగము మృగ్య మనియు నాధునికకృతులందు మాత్ర మొకానొకచో నట్టిసంధి గల దనియుఁ బేర్కొని, యంతటి చర్చ చేసినసూరివాక్యముచే రామయ్య అనుసంస్కృతీ యాకారమునకు నిత్యసంధి చేయఁబూను టెట్లు గుదురును?

ఈబహుళపదముచేతనే రామయ్య మొద లగుచోట్ల సంధి యవు నని సూరి భావించినచో సంస్కృతీయాకారమునకు సంధి రా దని చెప్పుచు గం గనుకానె అనురీతి యాధునికకృతులఁ గలసంధిని బేర్కొన్నట్లే శ్రేష్ఠతావాచకపరకసంధిని గూడ సూచించియే యుండును.

కాని యయ్యాదులు పర మయినపు డకారమునకే కాక యన్నియచ్చులకును సంధి గలదు. కావున దానిని బ్రత్యేకముగాఁ జెప్పఁదగియుండఁగా నత్వమునకు మాత్రము నిత్యతను జెప్పుట యనవసరము. దీనివలన సుబ్బ+అయ్య యిత్యాదు లందు నాచ్ఛికాకారమునకును నత్తున కనుసూత్రముచే సంధి చేయవలసియుండును. అది సక్రమము కాదు.

అంద్వగగామంబులం దప్ప ననుసూత్రమునొద్ద సూరి అర్థ+ఇంచు అని యుదాహరించి సంస్కృతీయాకారసంధిని జూపెను. దీనింబట్టి యట్టివిశేషవిధాన స్థలములలో సంస్కృతీయాకారమున కైనను సంధి జరగవచ్చు నని స్పష్ట మగుచున్నది.

అపదాదిస్వరపరకతయందువలెనే యయ్యాదిశబ్దములపరకత్వమునను నన్ని యచ్చులకు సాంస్కృతికాచ్ఛికసాధారణముగా సంధి ప్రవర్తించుటనుబట్టి శ్రేష్ఠతార్థక పరకస్వరసంధిసైతము ప్రత్యేకముగా విధింపఁదగినదే యని యూహించుట యుక్త మగుచున్నది. అర్థ+ఇంచు–అర్థించు. అంగల+ఇంచు–అంగలించు. అనురీతిగా రామ+అయ్య యనురీతిసంధిసయిత మిట్టిప్రత్యేకవిధానముచే సాధింపఁదగు నని స్పష్టము.

'సంధి ర్నిత్యం ప్రత్యయాచ స్త థార్యాదిగతస్య చ' యనునాధర్వణములోఁ బూర్వార్థమును లక్ష్యానుగుణముగా విస్తరించినసూరి యుత్తరార్థమును స్పృశింపక విడిచిపుచ్చెను. కావున నిది ప్రౌఢవ్యాకర్త విశేషముగాఁ జెప్పినలక్షణ మనుట సిద్ధము.

www.mohanpublications.com

దీనినిబట్టి ప్రస్తుతప్రౌఢ.లక్షణమును సర్వ. 'అత్తునకు సంధి బహుళముగా నగు' ననుదానికిఁ బిదప నిచ్చుటకంటె నంద్వవగాగమంబులం దప్ప నను (బాల. సంధి. 11) సూత్రమునకుఁ దరువాతగాఁ జూపుటయే యుక్తము. 'సంధి ర్నిత్యం ప్రత్యయాచ స్త థార్యాదిగతస్య చ' యనునాధర్వణమునందలియుత్తరార్ధమున కీవిధి సన్నిహిత మయియుండుటనుబట్టియు నట్లు నిర్ణయింపఁదగును.

ఆర్యాంబాద్యర్థకశబ్దంబులు అన్నప్పటియాదిశబ్దము అన్న, అక్క, అప్పలను దెలిపెడు నని సూత్రకర్తయే పేర్కొనెను. అప్పలను దెలిపెడు ననువాక్యమునుబట్టి యాదిశబ్ద మీమూఁడింటిని మాత్రమే బోధించు నని సూత్రకర్త భావించినట్లు తెలియవలసియున్నది. తత్త్వ. అయ్య, అమ్మ, అన్న , అక్క, అప్ప అనునైదు శబ్దములు పర మగునపు డీసంధి యని (27) పేర్కొన్నది. (సర్వ. 78. ఘం. 17) సుబో. 15)

కానీ సుబో. అన్న, అక్క, అప్ప మున్నగువానిని గూడ గ్రహింపవచ్చు నని వివరణము (23) అని యీమూఁడే కాక యితరములును గ్రహింపవచ్చు నని సూత్రకర్తవివరణాభిప్రాయమును బేర్కొన్నది. కాని యిందు కాధారము సూత్రకర్త వివరణములోఁ గానరాదు. కు.పం. చూపినలక్ష్యము లిందుకు మూలము లనవచ్చును. కు.పం. అమ్మాయి ఈస్థలములందలి య, యి, యనునది వాత్సల్య ద్యోతకావ్యయ (19) మన్నది. ఇందలి య, యి అనున దచ్చుపొరపా టయి యుండనోపు. అమ్మాయ, అబ్బాయి అనుచో 'య' అని కావలయును. ఇట సంధి కవకాశమే లేమిఁ బ్రస్తావించుటయే యసందర్భ మవును. లక్ష్యములనుబట్టి యిచ్చుట ఆయి యని యుండఁదగును. 'అనునది' యని యేకవచనాంతముగాఁ బేర్కొనుటబట్టియు 'ఆయి' యనునొక్కశబ్దమే యుద్దిష్ట మనుట స్పష్టము. య-యి యని రెం డయినచో 'అనునవి' అని బహువచనాంతముగాఁ జెప్పవలెను. అయి అనునవ్యయము గలదు (శ.ర.) గాని య, యి యనునవి లేవు గూడ. కాఁబట్టి అమ్మ+ఆయి, అబ్బ+ఆయి అని యుండ సంధి యైన దని కు.పం. అభిప్రాయము. కాఁగా 'ఆయి' యనునది యార్యాంబాద్యర్థకములలోఁ జేర్పఁదగినది.

అప్ప, అయ్య, అన్న, అరసవ్వ అమ్మక్క, ఆయి యనుపదంబు లదుకుసంధులు (అప్ప. 3. 221) అనునప్పకవిలక్షణవాక్య మాధారముగా అరుసు, అవ్వ అనునవియు నిందుఁ జేర్పఁదగినవే. సాల్వకోనమరుసు (230) బాచమరుసు (231) అని

www.mohanpublications.com
యప్పకవి చూపెను. తె.వ్యా. అత్తను గూడ చూపినది. (సంధి.48)

ప్రయోగానుగుణముగా నిట్టివి గ్రహింపఁబడుటకు వీలుగా సూత్రకర్త వివరణ మందు నవకాశము కల్పించి యిత్యాదు లని పేర్కొన్న బాగుండెడిది.

కు.పం.ను విమర్శించుచు సుబో. అమ్మాయి, అబ్బాయి, తాటాకు అనుచో శ్రేష్ఠతావాచకములు కానందునను, సూరి యత్వసంధికి..... తాటాకులు, శ్రేష్ఠతా వాచకములు కాకపోవుటే కాక యట సంధి వైకల్పిక మనియుఁ బేర్కొన్నది. (24)

సుబో. అమ్మాయి, అరటాకు ఇత్యాదులు శ్రేష్ఠతావాచకములు గా దనుటలో నందుఁ బరముగా నున్న ఆయి, ఆకు అనునవి శ్రేష్ఠతావాచకములు గావు అనునదే యభిప్రాయ మయియుండవచ్చును.

ఇంతకు నిందలి'యాయి'శ్రేష్ఠతావాచకము గా దని విమర్శించుటకు ముందు ఇది శ్రేష్ఠతావాచక మని కు.పం. చెప్పనే లేదు. ఆయి యనునది వాత్సల్యద్యోత కావ్యయ మనియే పేర్కొన్నది. ఇంతమాత్రాన నీయవి సూరి యత్త్వసంధికే లక్ష్య మనుట యుక్తమా? అమ్మాయి యనుచోఁ బూర్వవయవ మగు 'అమ్మ' యనునది స్త్రీవాచకము. గంగాయిని బొడఁగన్న (అప్ప.3.236) సీతాయి సమస్తశోభనవిధాయి (అప్ప.3.237) అనుచో గంగ, సీత యనునవి సంస్కృతసమములు. వీనియం దకారమునకు సూరి సంధి నిషేధించినను, నాధునికము లని యత్త్వసంధి నాసూత్రముచేఁ జేయవచ్చును. కానీ యయ్యాదులు పర మగుచుండఁగా నిత్యసంధి యెట్లును జెప్పఁబడుచున్నది గావున నిట్టివానిని గూడ నిందుఁ గలిపికొనుటకు వీలుగా లక్షణము విస్తృతపఱచుట యుక్త మని భావింపఁదగును. కాని కొన్నింటిని వేఱుచేసి చూపవలసినయవసర మేమి? గం గనుకాసె, నెలఁ తిచ్చెను అనుచోట్ల గంగ యనుకాసె, నెలఁత యిచ్చె ననుసంధ్యభావరూపము లెట్లు సాధువులె కాని యిట గంగయాయి, అమ్మయాయి యనురీతిరూపము లుండు నని యంగీకరింప వచ్చునా? కాఁగా ఆయి పర మగుచోఁ దత్సమాత్తునకును స్త్రీవాచకాత్తునకును సంధి నిత్యమే యని విశేషముగాఁ జెప్పుకొనవలసియుండును.

కు.పం. కన్నాకు, పొన్నాకు, అరటాకు అనుచో నాకుశబ్దము శ్రేష్ఠతావాచక మని భావించె ననుట యుక్తమా? నిత్యసంధి కలుగుటను గుర్తించుటే యుద్దేశ్య మనఁదగును. శ్రేష్ఠతావాచకంబులు పరం బగునపుడే నిత్యసంధి చెప్పఁబడఁగా

www.mohanpublications.com
నట్టిశ్రేష్ఠతార్థము లేని 'ఆయి' పర మగునపుడు నట్లే ఆకు పర మగునపుడు సయితమును సంధి కల దని చెప్పుటయే కు. పం. అభిప్రాయముగా గ్రహించుట యుక్తము. ఇట్టివే కన్నాకు అనురీతిగా వీనిని బృథక్కరించి చెప్పుట గూడ గమనింపఁ జదుసునార్హము.

సుబో. సంజీవని ప్రభృతివ్యాఖ్యలు భావించినట్లుగా ఆకుశబ్దము పర మైనపుడు సంధి వైకల్పిక మనుట సమంజసము. కానీ సుబో. అరటియాకు, తాటియాకు అనునవి సైతము సూరిగారియత్వసంధిసూత్రమునకే యుదాహరణము లనుట యసమంజసము. అరటియాకు, తాటియాకు అనుచోఁ బూర్వస్వర మిత్వము గనుక 'ఏమ్యాదుల యిత్తునకు' అనునిత్యసంధిసూత్రమున కుదాహరణము లనుట సమంజసము.

ఆకు పర మగునపుడు సంధి వైకల్పిక మగుటను కు.పం. గుర్తింపలే దనవచ్చును. 'భవన్తి కేచిచ్ఛబ్దా స్తు' అనుకారికయొద్ద అహోబలుఁడు పొన్నాకు అనుచో సంధి నిత్య మనెను. సూరి గూడ సూత్రాంధ్రమున 'ఆకౌ' యని యాకు పర మైనపుడు సంధి నిత్య మని చెప్పుటయు జరిగెను. తె.వ్యా. సంధి. 40 కూడ ని ట్లనెను. తత్ప్రభావముచేతనే కు.పం. ఇట్లు చెప్పియుండనవు. సుబో. సంధి వైకల్పిక మవుటచే నట్లు పేర్కొనరా దని పేర్కొను టెంతయు యుక్తము.

కాని కు.పం. చూపిన కన్నాకు అనుదానిం గూర్చి సుబో. ప్రస్తావింపనే లేదు. ఇది యిటఁ జూపుట యసమంజసము. కన్ను+ఆకు – కన్నాకు అనుచో నుత్వసంధి కలదు. అది బాల.సిద్ధమే. 'జడ్డక్కరంబుతో' నను(ప్రకీ.8)సూత్రముచే జడ్డలోపమును బాల. వారించినది. బాల.చే సిద్ధ మవుచున్నదీని కిటఁ బ్రసక్తియు లేకుండఁగా బాల.చేఁ గుదురనిరూపములకు గతి గల్గించుచున్న దన్నయీ సూత్రమునొద్ద చూపుట యసంగతమే. ప్రౌఢవ్యాకరణమే ద్రుతద్విత్వస్థలమున మార్గాంతరమున దీనిని సాధింప యత్నించుట గమనించితిమి.

సూత్రకర్త సంధి నిత్య మనుటను బెక్కువ్యాఖ్యలు విమర్శించినవి. సర్వ. నిత్యము అనుచో నెట్టిపరిస్థితులయం దైనను సంధి యై తీఱవలయు ననియు, అమ్మాజి యమ్మ అనుప్రయోగమునుబట్టి కొన్నియెడల సంధ్యభావము కలదు గావున సంధి నిత్య మని కాక సంధి యగు ననుట సమంజస మనియుఁ బేర్కొన్నది. (77,78) దీనివలన

www.mohanpublications.com

1. అగు నన్నచో నాకార్యము జరుగనిరూపములు క్వాచిత్కముగా నుండవచ్చు ననియు. 2. నిత్య మన నెట్టిపరిస్థితులం దైన నాకార్యము జరిగియే తీఱవలయును గావునఁ దద్భిన్నరూపము లుండరా దనియుఁ బేర్కొనిన ట్లయినది. ఈనిర్ణయమునకుఁ బ్రమాణము గలదా?

'అంద్వవగామంబులం దప్పు' ననుసూత్రమున సంధి 'యగు' ననియే చెప్పఁబడినది. కాని యంద్వవగితరాపదాదిస్వరపరకతలో సంధ్యభావ మసలు కానరాదు. కాని సూత్రమున నిత్య మని చెప్పలేదు.

'కలన్వాదులనువర్ణంబు కు జగు, బహువచనము పరం బగునపుడు నిత్యముగా నగు' నని చెప్పఁబడినది. కాని ముసలిమానులు, గవనుల్, అనురీతిప్రయోగము లొండు రెం డున్నవి. నిత్య మని చెప్పెఁ గదా. తద్విరుద్ధ మైనయాప్రయోగము లెట్లు? అసాధువులా? ఐన 'అమ్మాజియమ్మ' అనునదియు నసాధువే యనుట దోషమా?

నిత్య మని చెప్పినంతమాత్రానఁ దద్భిన్నప్రయోగములు భాషయందే లే వని యెట్లు నిర్ణయింతురు? ఎక్కడ నే భిన్నప్రయోగము లున్నమాత్రమున విధాన మందలిలక్ష్యసంగ్రహణశక్తి సన్నగిల్లునా? కావున నీప్రయోగమునకునయి సర్వ. చూపినసవరణము సరి కాదు.

అగు, నిత్యము అనువాని కేదో భేద మున్న ట్లీవ్యాఖ్య పేర్కొనుచున్నది. కానీ నిత్య మనుదానికి 'కృతాకృతప్రసంగి నిత్య' మని యర్థము చూపినస్థలమున బాలవ్యాకరణమునందలి యాసూత్రము 'ఇ ఉ ఋల కించుక్కు పరం బగునపు డయుగవుగరుక్కు లగు' ననునది. అట 'అగు' ననియే యం దున్నది. అనఁగా 'అగు' ననుదానికే సూరి నిత్య మని యర్థము చెప్పి, నిత్యశబ్దార్థమును వివరించెను. ఇట్లు బహువచనమున కారగాగము 'నగు' (తత్స. 36) ననియే విధించెను. తరువాత సూత్రమున నీసూత్రముచే నగు'ఆరగాగమంబు నిత్యం' (తత్స. 37) బని వివరించెను.

కావున అగు, నిత్య మనువాని కీవ్యాఖ్య చూపినభేదము సూరి గ్రహించినట్లు గానరాదు. కాఁగాఁ బైని బేర్కొన్నయీవాక్యాభిప్రాయములు రెండును సరి కా వని సిద్ధాంతీకరింపవచ్చును.

తత్స. అమ్మాజియమ్మ యనుప్రయోగమును జూపి యిట సంధి లే దని

www.mohanpublications.com

బులుసువారు వ్రాసి రని (27) పేర్కొన్నది. సుబో.కు ముందే కు.పం. 'అమ్మాజి యమ్మ' ఇత్యాదులలో సంధి గాన' (19) మన్నది.

ఆకారేతరస్థలములం దీసంధి కనిత్యతయు నరుదుగఁ గన్పట్టెడి (వ్యా.సం.స. 226) నని సంజీవనీవ్యాఖ్య చెప్పఁగా ఘం. 'అన్నియచ్చులకు సంధి నిత్య మనుట ప్రయోగవిరుద్ధము. ఇత్వమునకుఁ గొన్నియెడల సంధి వైకల్పిక' (17) మన్నది. ఈవ్యాఖ్యాత ముక్తలక్షణకౌముదిలో శ్రేష్ఠతావాచకంబు లగునార్యాద్యర్థకంబులు పరంబు లగుచో నాచ్ఛికం బగునిత్తునకుఁ గొండొకచో సంధి గానంబడదు' (సంధి. 17) అని సూత్రించి చిట్టియన్న (భోజ. 1.53) పోలియయ్య (క్రీడా. 145) అమ్మాజియమ్మ (పాం. 1.66) అనుప్రయోగములు చూపెను.

ఇట్టి సంధిలేమి అకారేతరముల కని సంజీవనియు, నిత్తున కని ఘం. పేర్కొనుటయు నుచితములు గావు. అమ్మాజియమ్మ అని ప్రయోగించిన రామకృష్ణ కవియే కందాళయప్పగారు (పాం. 1.77) అని యత్తునకు సంధి చేయక ప్రయోగించెను. కందాళప్పగారిన్ (78) అని యావెనుకనే సంధి చేయుటయుఁ గన్పించును.

ఇట్టివి గూడ సంగ్రహించుట యవసరమే యనుట నిర్వివాదము. కావున సంధి నిత్యము అనక సంధి తఱచుగ నగు ననవచ్చును. లేదా యిట్టివానిని కెంధూళి యిత్యాదులవలె విశేషప్రయోగములుగా గుర్తించుటయు నొకమార్గమే.

'త థార్యాదిగతస్య' అనియే వి. వి. పేర్కొనుచున్నను 'ఆర్యాంబాద్యర్థకములు' అని 'యంబ'ను గూడ ప్రౌఢవ్యాకర్త విశేషముగాఁ జేర్చెను. దీనిం జేర్చుటవలన నష్టము లేదు. కాని లాభమును లేదు. 'ఆది'శబ్ద మెట్లును బ్రయుక్త మవుచున్నది గదా. 'అమ్మ' యనునదియు నాదిశబ్దముతో బోధింపఁబడుటలో నెట్టి యవరోధమును లేదు.

'ఆర్యాద్యర్థకశబ్దంబు' లన్నఁజాలు. ఇందు 'శబ్దంబు' లనుటయు స్పష్టతకొఱకే. తద్ధర్మక్రియ యార్యాద్యర్థపరకం బయి (క్రియా. 4) అని యీవ్యాకర్తయే స్థలాంతరము లందుఁ జెప్పినట్లు 'ఆర్యాద్యర్థకంబు' లన్నఁజాలును. ము.ల.కౌ. ఇట్లే పేర్కొనుట గమనింపవచ్చును. అంబార్థముగ 'తల్లి' అనుశబ్దమును గలదు. కాని సంధి యగు ననుటవలన హలాదిపరకస్థితి వారిత మవును. (పిన్నమ్మ, పిన్నతల్లి

www.mohanpublications.com
ఇత్యాదులు) అని గ్రహింపఁదగును. కావున 'నచ్చు పర మగునపు' డని చెప్పుకున్నను నిబ్బంది లేదు.

'శ్రేష్ఠతావాచకంబు' లని యార్యాద్యర్థకములకు విశేషణము గూర్పఁబడినది. ఇది యుచితమా?

తె.వ్యా. 'సంజ్ఞావాచకంబుల కయ్య – ఇత్యాదులు చేర్చినపు' డన్నది. కాని శ్రేష్ఠతార్థకము లనలేదు. వికృతివివేకమును 'నార్యాదిగతస్య' యన్నదే కాని యవి శ్రేష్ఠతావాచకము లనలేదు.

నిజమునకు సీతమ్మ – సీతయ్య, సుబ్బమ్మ – సుబ్బయ్య అనురీతిగా నివి స్త్రీత్వము, పుంస్త్వమును బోధించునవే యయియున్నది. సీతయ్య యనునర్థమున సీతమ్మ అని యుండదు గదా? 'ఆయి' యనునది శేష్ఠతావాచకము గాకుండుటను కు.పం. ప్రభృతివ్యాఖ్యలు గుర్తించినవి. తిమ్మాయియందు (వైజ. 1.23) అనురీతిగాఁ గొన్నియెడల శ్రేష్ఠార్థమును సమన్వితము గావచ్చును. కాని దానిం బేర్కొనుటలో సూత్రకర్తయభిప్రాయ మే మైయుండు నన్నది పరిశీలనార్హము.

కేవలము 'ఆర్యాద్యర్థకంబులు పరంబు లగుచో నన్నియచ్చులకు సంధి నిత్య' మనుచో నిబ్బంది గలదు. 'వాఁడు వచ్చె నమ్మా' యనుచో 'వచ్చెమ్మా' అనియు 'వచ్చితి నయ్య' యనుచో 'వచ్చి తయ్య' యనియు సంధి కావలసియుండును.

దీనింబట్టి చూడ నిక్కార్యము సమాసంబునయందే యవుచున్న దని గుర్తింప నవును. సమాసమునందు మీ+అమ్మ, మీయమ్మ. మమ్మ అనురీతిగా సంధి గాదు. కావున 'శ్రేష్ఠతావాచకంబు లగు' అనుదళమును బైరీతిస్థలములలో సంధి వారించుటకుఁ జేర్చినదిగా గుర్తింపఁదగు ననిపించుచున్నది.

కాని యెల్లెడల నివి శ్రేష్ఠతావాచకములు గా వనుటయు గమనింపఁదగును. అయ్య యనునది శ్రేష్ఠుఁ డైనపురుషుఁ డనునర్థము నిచ్చును. కాని కేవలము శ్రేష్ఠార్థము నిచ్చునది కాదు. అ ట్లయిన 'సీతమ్మ' యనునర్థమునను 'సీతయ్య' యన్నను నర్థభంగ ముండరాదు.

అగుచో నివ్వానిరూపసిద్ధి యె ట్లన్నది ప్రశ్నము? రామ+అయ్య యనుచో సంధి యవునో కాదో తెలియుటకు ముందు రామ+అయ్య యని యుండు టెట్లో తెలియవలయును.

www.mohanpublications.com

రామ అనుప్రాతిపదికపైనే అయ్య చేరిన దనుటకు వీలు లేదు. దాని కాధారము లేదు. రాముఁడు అనుదానిపై శ్రేష్ఠతయో మ ఱిం కేదియో యర్థమున నిది యుండవలెను. రాముఁడు+అయ్య, రామ+అయ్య యగుట యెట్లు?

సమాసపరిచ్ఛేదమున నీవ్యాకర్త బిరుదోత్తరపదకర్మధారయములను నిరూపించెను. కానీ యట నిట్టి దొక్కటియు నుదాహరింపలేదు. దీనికి మూల మనఁదగిన వి.వి.లో 'రామరాజు' ఇత్యాదిరూపములను సాధించుసందర్భముననే 'ఆర్యాంబాదికశబ్దా స్స్యుః శ్రేష్ఠతావాచకా యతః, తత స్తదంతశబ్దేభ్యో నైవ శ్రేష్ఠత్వ గోచరాః' అని చెప్పఁబడినది. 'శ్రేష్ఠతావాచకంబు లగు నార్యాంబాద్యర్థకము' లనుప్రస్తుతసూత్రప్రారంభ మీకారికపూర్వార్థమునే తలఁపింపఁజేయును. ప్రకరణమునుబట్టి శ్రేష్ఠతావాచకము లయినయార్యాద్యర్థకములు పర మయి నపుడును రాయాదిపరకకార్యము లవు నన్నమాట. అనఁగా నార్యాద్యర్థకములు రాయాదులలోఁ జేర్పఁదగినవే. ఇత్యాదికార్యములు దీనికి లేవు. కాఁగా వాని నీసూత్రకర్త బిరుదవాచకము లని పేర్కొనుచున్నాఁడు గావునఁ దదనుగుణముగా సంధిసూత్రమున బిరుదవాచకము లగునార్యాద్యర్థకము లనుట మే లేమో. రాముఁడు+అయ్య–రామ+అయ్య అని యేర్పడుటకు మాత్రము సమా. 2 సూత్రము నాశ్రయింపక తప్పదు గదా. శ్రేష్ఠతావాచకంబు లనునది యాబిరుదవాచక మను నర్థమునను బ్రయుక్త మైయుండనవు. కాఁగా నాసమా. 2. సూత్రముచే సమాస మందినస్థలములలోనే ప్రస్తుతసూత్రము ననుసరించి సంధి యవు నని గమనింపవలయును.

రామయ్య, అమ్మాయి ప్రభృతు లన్నింట శ్రేష్ఠతాద్యర్థము కుదుర్చుకొనుట యవసరము.

కాఁగా 'శ్రేష్ఠతావాచకంబు లగు' ననుదళ మవసరమే. 'శ్రేష్ఠతాదివాచకంబు లగు' అనుచో నింకను నుచితముగా నుండెడిది. ఈయది సమాసములందే యగుట విశేషము.

కాఁగా 'శ్రేష్ఠతాదివాచకంబు లగు నార్యాద్యర్థకంబులు పరం బగుచో నచ్చునకు సంధి తఱచుగ నగు' ననుమున్నగురీతిగాఁ జెప్పుట యుక్త మనిపించును.

'వెలయాల్వాదులం దక్క సంజ్ఞలయం దకారమునకు సంధి నిత్య' మని

www.mohanpublications.com
పేర్కొని లఘువ్యాకరణము రామయ్య ప్రభృతు లుదాహరించినది. పొన్నాకు, చింతాకు అనులక్ష్యము లటఁ జూపఁబడినను, ఆకు పర మగుచో సంధి నిత్య మనుట ప్రయోగానుగుణము గా దని ప్రౌఢవ్యాకర్త మానెను. అన్ని యచ్చులకు సంధి నిత్య మని చెప్పఁబూనినాఁడు కావున లఘువ్యాకరణసూత్రము (తె.వ్యా.కూడ) మనుజసంజ్ఞలయం దచ్చునకు సంధి తఱచుగ నగు నని చెప్పి స్వీకరింపఁదగు నేమో యనిపించెడిని.

అన్నియచ్చులకు ననుట స్పష్టతకే. అచ్చున కామ్రేడితంబు (బాల.సంధి. 10) మొద లగుసూత్రములందువలె 'నచ్చున' కని సామాన్యముగా నిర్దేశించినను నన్నియచ్చుల కవును.

కాఁగా నీసూత్రము సంధి నిత్య మనుటకంటెఁ దఱచుగ నగు ననుటయు, నార్యాంబాద్యర్థకము లనుటకంటె నార్యాద్యర్థకము లనుటయు, నన్నియచ్చుల కనుటకంటె నచ్చున కనుటయు లాఘవములును లక్ష్యానుగుణములు ననుట నిర్వివాదము. శ్రేష్ఠతావాచకంబు లనువిశేషణము సమర్థించుకొనవలసిన దై యున్నది.

ఈసూత్రములక్ష్యములు లక్షణానుగుణములు. వీనిని గూర్చి వివరించుచు సర్వ. రామ+అయ్య అని యున్నపుడు తొలుతటిది తత్సమము కావున సంధి యగుటకు వీలు లేదు. కాని యిది సంజ్ఞావాచక మగుటచే ప్రస్తుతసూత్రమును బట్టి నిత్యముగా సంధి యై, రామయ్య అని యగు (77) నన్నది. ఇది సంజ్ఞావాచక మగుటచేత సంధి యగు ననుట కాధార మేమి? సంజ్ఞావాచక మయిననే సంధి యవు నని ప్రస్తుతసూత్రము చెప్పుట లేదు. సంజ్ఞావాచకప్రసక్తి యిట రావలసిన యవసరము గానీ, సూత్రమునుబట్టి యట్టియవకాశము గానీ లేవు. శ్రేష్ఠతావాచక మగునార్యాద్యర్థక మయినయయ్యశబ్దము పర మయినది గావున నీసూత్రముచేత సంధి యవు నని చెప్పుటయే లక్షణమున కనుగుణము.

సీత – అనునది స్త్రీవాచకము. కావున సంధి జరుగరా' (77) దని యీవ్యాఖ్యయే పేర్కొన్నది. ఇది స్త్రీవాచక మగుటతోపాటు తత్సమము నైనది. తత్సమాకారమునకు సయితము సంధి రా వీలు లేదు గదా.

నిజమున కీసూత్రముకడ సంధి ప్రాప్తించుట గానీ లేదా నిషిద్ధ మవుట గాని ప్రస్తావింపవలసినయవసరము లే దని తోఁచుచున్నది. ఆమ్రేడితాదిసంధివలెనే

www.mohanpublications.com

యార్యాద్యర్థకసంధియు విశేషముగాఁ జెప్పఁబడినది. కావున రామ+అయ్య అని యుండఁగాఁ బ్రస్తుతసూత్రముచే సంధి యై, రామయ్య యని యగు నని చెప్పుటలోఁ దప్పు లేదు.

తత్సమాకారము గావున సంధి లే దనియు, స్త్రీవాచకము గాన సంధి లే దనియుఁ జెప్పఁబూనుచో సుబ్బ+అయ్య అనుచో నట్టియిబ్బంది లేమి బాల. చేతనే సంధి యవు నని యీవ్యాఖ్య యూహించినట్లు తెలియవలసివచ్చును. కానీ యది సూరియభిప్రాయమున కనుగుణము గాదు.

## చిట్టడవి

### 4. చిట్టడవిఁ జిట్టి.

'కుఱు చిఱు కడు నడు నిడు శబ్దంబులఱడల కచ్చు పరం బగునపుడు ద్విరుక్తటకారం బగు' అను(సంధి. 12)సూత్రముచే బాల. స్వరపరకత్వమున చిఱు శబ్దముఱకారమునకు ద్విరుక్తటకారము నాదేశించి, 'చిట్టెలుక' అనురూపమును సాధించినది. అట్టివానిలో పూర్వశబ్దము 'చిఱు' కా దనియుఁ 'జిట్టి' యనియు దానికిఁ బ్రౌఢవ్యాకరణము సవరణము.

బాలవ్యాకరణము చూపిన 'చిట్టెలుక' అనుదానినే గ్రహించి 'చిట్టెలుకఁ జిట్టి' యని సూత్రింపవచ్చును. సూరిలక్షణమును దిరస్కరించుటలోఁ గొంత మార్దవమును జూపుటకయి సూరి యుదాహరించిన 'చిట్టెలుక' యనుదానిని విడిచి, తదితర మగు 'చిట్టడవి' యనుదానిని బ్రౌఢవ్యాకర్త యిట గ్రహించియుండు.

చిట్టడవి అనుచోఁ బూర్వపదము చిఱునా? చిట్టియా? యని యిట వివాదము.

చిట్టి+ఎలుక – చిట్టెలుక అని యైన దనుప్రౌఢవ్యాకర్తయభిప్రాయమే యుక్త మని కు.పం.(21)కుఁ దోఁచినది. దానికిఁ గారణ మే మన 'హల్పరకస్థలము లలోఁ జిట్టి శబ్దము నచ్పరకత్వమునఁ జిఱుశబ్దమును గల దని వేఱుగాఁ జెప్పుట ప్రక్రియాగౌరవము. కాన రెండుచోట్ల చిట్టిశబ్దమే యంగీకార్య' (21) మని కు.పం. పేర్కొన్నది. దీనిని విమర్శించిన ఆం.వ్యా.వి.అభిప్రాయ మెంతయు యుక్తము. చిఱుశబ్దమును జూపినసూరి చిట్టిశబ్దము నంగీకరింపక తప్ప దన్నదే కాని 'చిట్టి' శబ్దమును జూపినప్రౌఢవ్యాకర్త చిఱుశబ్దము నంగీకరింప తప్ప దని యీవ్యాఖ్య

www.mohanpublications.com
గుర్తింపదయ్యె. చిఱునవ్వు, చిఱుకోపము, చిఱుచాప యనుచో శ.ర. హల్పరకత్వమున చిఱుశబ్దమును జూపియేయున్నది. (ఆం.వ్యా.వి. 326) కావున హల్పరకత్వమున నియతముగాఁ జిట్టిశబ్దమే యుండవలె నని నియమించుట యుక్తము గాదు. శ.ర. చిఱుశబ్దము నంగీకరించినట్లే సూరి చిట్టిశబ్దము నంగీకరించి, యక్కటాదిసూత్రమునఁ బ్రదర్శించియే యుండె నని సర్వ. (93) స్పష్టము చేసినది.

కాఁగా హల్పరకత్వమునఁ జిఱు, చిట్టి శబ్దములు రెండును గల వని తెలియ వచ్చును. కు.పం.నే యనుసరించి తత్త్వ. హల్పరకత్వమున ద్విరుక్తటకారము రాదు గావున బా.వ్యా.లోను చిట్టిశబ్దమే యంగీకార్య మని ఆవ్యాఖ్య అభిప్రాయ (33) మన్నది. ఒకవేళ సూరి హల్లు పర మగుపుడును ద్విరుక్తటకారము చెప్పిన, చిట్టుతాళ మని యగునే కాని, చిట్టితాళము గా దని గమనింపవలె. హల్పరకత్వమున నిట చిట్టిశబ్దమే యని యంగీకరింపకతప్పదు.

ఇంక నచ్పరకత్వమున చిఱుతశబ్దము పూర్వపద మైనచో నేమి కావలె చిఱుటెలుక (ఆం.వ్యా.వి. 328) లేక చిఱెలుక? దీనిని బ్రౌఢవ్యాకరణ మెట్లును నిర్ణయింపకున్నది. చిఱుటెలుక యనురీతిరూపములవారణమే సూరిసూత్ర ప్రయోజన మని ఆం.వ్యా.వి. స్పష్టము చేసినది.

హల్పరకత్వమునందువలె నచ్ఛరకత్వమున నీశబ్దము ప్రత్యేకముగా నిల్చి యుండదు. చిఱుకోపము, చిటితాళము అని ఈశబ్దములు ప్రత్యేకముగా నుండు. కానీ యచ్ఛరకత్వమున చిఱుటెలుక, చిట్టియెలుక అని ద్వైరూప్యము లేదు. చిట్టెలుక అనురీతి నొకేరూప మున్నది. దానిని సాధించుట కే దే నొకశబ్దమును చిఱు లేదా చిట్టి అనుదానిని నాశ్రయింపఁజాలును.

అయినఁ జిఱునుండి సాధించుట యుక్తమా లేక చిట్టినుండియా? అనఁగాఁ బ్రౌఢవ్యాకర్తవలెఁ జిట్టిశబ్దమునే గ్రహించిన చిఱెలుక, చిఱుటెలుక అనురీతి రూపములు వారింపఁబడవు గదా. కావుననే సూరి చిఱుశబ్దమును గ్రహించి యుండనవు. కావున నాపద్ధతి ప్రయోజనవంతమే.

సూరిలక్షణమునే సమర్థించుచు సర్వ. ఇట్లు పేర్కొన్నది. చిఱుశబ్దమునకు మాఱుగాఁ జిట్టిశబ్దమునే యంగీకరించినను కుఱు నడు ప్రభృతులతోడి రూపములతో

www.mohanpublications.com
కేని సూరిసూత్ర మవసరమే. కావున 'ఒకే విధ మైనప్రక్రియ ననుసరించుచున్న కొన్నిశబ్దములనుండి ఒక్కదానిని పృథక్కరించి వేఱొకప్రణాళిక యనుసరించుట ప్రయోజనవంతము కాదు. (93) ఘం. కూడ నిది యొకకారణముగాఁ జూపినది. కానీ యిది సరి యైనకారణము గాదు.

చిట్టి+ఎలుక అనునదే సరి యైన విభాగ మగుచో దానిని గుఱుప్రభృతులలోఁ జేర్చుట పొరపాటే. కుఱ్ఱాదులలో ద్విరుక్తటకారవిధి యవసరము గావున వానికిఁ జెప్పరా దని ప్రౌఢవ్యాకర్తయుఁ జెప్పలేదు గదా. చిఱుశబ్దమునకు ద్విరుక్తటకారవిధి యనవసరము. కావున కుఱ్ఱాదులలో సమాన మగుప్రక్రియ దీనికిఁ గల దనుట కుదురదు. కాఁగా కుఱులో ద్విరుక్త టకార మయినది కావునఁ జిఱులోఁ గావలె ననుట సరి కాదు.

చిట్టి యనునదే పూర్వపద మయినఁ జిట్టడవి, చిట్టెలుక అని యవు టె ట్లన్నది పరిశీలింపవలెను.

ఇవి సంజ్ఞావాచకములు గాన సంధి నిత్య మని వ్యాకర్త పేర్కొనెను. దీని నాధారముగాఁ జేసికొని కాఁబోలును కు.పం. 'చిన్నయసూరి తాను సంజ్ఞా వాచకములకు నిత్యసంధి చెప్పియుండనందునఁ జిట్టియెలుక యిత్యాదిరూపములు సిద్ధించు ననియే చిట్టిశబ్దమును బూర్వపదముగా గ్రహింపలే దేమో' (21) యని యనుమానించెను. ఇది సరి కాదు. చిట్టియెలుక యగు నేమో యని భయపడుచో నిత్యసంధి చెప్పుకొనుట యుక్తము కాని చిఱుశబ్దమును బూర్వపదము చేసి ద్విరుక్తటకారము చెప్పుట యసహజము కాదా? అనిష్ట మైనరూపమును వారించు కొనుట యుక్తము గాని యనుచిత మగువిభాగము చూపు టెట్లు? కావున ఈకు.పం. అభిప్రాయము సమంజసము కాదు.

కు. పం. పేర్కొన్నదాని ననుసరించినచో సూరి సంజ్ఞావాచకములకు నిత్య సంధి చెప్పలేదు. కావునఁ జిట్టిశబ్దమును బూర్వపదముగా నంగీకరింపలేదు. అ ట్లంగీకరించినఁ బ్రౌఢవ్యాకర్త సంజ్ఞావాచకములకు సంధి నిత్య మని చెప్పెనా? లేదు గదా. సంజ్ఞావాచకములకు సంధి నిత్య మని బాలవ్యాకర్త గానీ యీతఁడు (ప్రౌఢవ్యాకర్త) గానీ చెప్పియుండలే దని (34) తత్త్వ. స్పష్టము చేసినది.

'సంధి నిత్యము' అని ప్రౌఢవ్యాకర్త నిత్యసంధిని గల్పించె (19) నని సుగమ. ప్రౌఢవ్యాకరణవివరణవాక్యముచేతనే నిత్యసంధి కల్పింపఁబడిన దని భావించినది.

www.mohanpublications.com
కాని యది యనుచితము. సంజ్ఞావాచకములుగా సంధి నిత్య మనునీవాక్యములో కానన్ అనుపద మిది విధాయకము గా దని స్పష్టము చేయుచున్నది. సంధి యగుటకు నివి సంజ్ఞావాచకము లనుట హేతు వనియే యిటఁ దాత్పర్యము. కాని యీవాక్యము సంధిని విధింపదు.

ఇట సంధి నిత్యముగా నవుటకు నొకవిధానము లేమి సుబో. సర్వ. ఘం. వ్యాఖ్యలు ప్రస్తావింపలేదు.

సర్వ. రామయ్య యనుచోటనే యది సంజ్ఞావాచకము గావున సంధి నిత్య మని చెప్పెను. కాని యట్టివిధాన మీవ్యాకరణమునం దెచ్చటను గానరాదు.

ప్రౌఢ.కు ముందే రచింపఁబడియున్న లఘువ్యాకరణములో 'వెలయాల్వాదులం దక్క సంజ్ఞలయం దకారమునకు సంధి నిత్యము' (ల.వ్యా.సం.3) అని చెప్పఁ బడినది. ఇందు సంజ్ఞావాచకములలో సంధి చెప్పఁబడినమాట వాస్తవమే కాని యకారమునకు మాత్రమే చెప్పఁబడినది. చిట్టి+అడవి యనుచో నికారమునకు గదా సంధి రావలసినది. ఐనను లఘువ్యాకరణోక్తముచే నిద్దానిని సాధింపఁ బూనుట వ్యాకర్త యుద్దేశించియుండునా?

ఇట్లు సంజ్ఞావాచకము లైనను సంధి నిత్యముగా నవుట యసంభ మవుచుండఁ గా నిం కొకయిబ్బంది యేర్పడినది. కు.పం., సు.బో., తత్త్వ. సుగమ. వ్యాఖ్య లివి సంజ్ఞావాచకములుగానే భావించి సంధిని జేసినవి. కానీ సర్వ. (93) ఘం. వ్యాఖ్యలు (20) చిట్టడవి లోనగునవి సంజ్ఞావాచకములు కా వన్నవి. సర్వ. ఇవి సంజ్ఞలు కాకుంటను జక్కఁగా నిరూపించెను. (93)

కాఁగా నిచ్చోట సంధినిత్యత కేవల మసంభవము. కాఁగాఁ జిట్టియడవి యనురూప మవారిత మగుచున్నది. చిట్టి యనునదే పూర్వపద మైన నారూపము వారింపమి లక్షణకర్తదోష మగును.

కానీ చిట్టి పూర్వపదమా, చిఱు పూర్వపదమా యనుప్రశ్న మట్ల యున్నది. లాక్షణికులదృష్టి ననుసరించిన రెండును సమానములే. ఒకదాన గౌరవము నొకదాన లాఘవమును లేవు.

హల్ప్రకతలోఁ జిట్టి, చిఱు అనునవి రెండును బూర్వపదములుగా నిల్చు చున్నవి. అచ్చ్రకతలో చిట్టియడవి, చిఱుటడవి యనురీతిరూపములు లేవు.

www.mohanpublications.com
ఉన్న 'చిట్టడవి' యనురూపమును బాలవ్యాకర్తృమార్గము ననుసరించి చిఱు+అడవి – చిట్టడవి చేయనవు. ఒకవేళఁ జిట్టి యనునదే పూర్వపదముగా నిలుచుచో నీప్రౌఢవ్యాకరణ పక్షమునను 'జిట్టియడవి' యనుసంధ్యభావరూపము తప్పదు. 'చిట్టియడవి' యనురీతిగా సాధించుచోఁ జిఱు పూర్వపద మైనపుడు 'చిఱుటడవి' యని యుండవలసి వచ్చు నని గదా యాక్షేపము. ప్రౌఢ.మార్గము ననుసరించు నపుడు బాల. చూపినపూర్వపదముతో నపరూపము కావలసివచ్చినవి గదా యని యాలోచించునపుడు బాలవ్యాకర్తృమార్గము ననుసరించినపుడు ప్రౌఢవ్యాకర్త చూపినట్లు పూర్వపదము నిల్చుచో నే మగు నని యాలోచించుట యవసరమే.కావున రెండవపక్షమున నపరూపాపత్తి రెండువ్యాకరణములపద్ధతిలోను సమానముగానే యున్నది.

చిఱు+అడవి యనుచో ద్విరుక్తటకారమువిధాన మవసరము. కాఁగా చిట్టి+ అడవి అనువిభాగములో నిత్యసంధివిధాన మవసర మైనది. కావునఁ బ్రక్రియలో నేపక్షము ననుసరించినను లాఘవగౌరవములలో భేదము సమానమే.

అట్టియపుడు చిఱునే యంగీకరింపవలె నని కాని చిట్టి నంగీకరింపరా దని గాని నిర్ణయించుటకు వీ లుండదు.

బాల. నాశ్రయించుపక్షమున చిట్టియడవి యనురూపమును వారించుట కది యార్యవ్యవహారమున లేదు. కాఁబట్టి మానుద మన్నచో నటఁ జిట్టి పూర్వ పదముగా నచ్ఛరకత్వమున నసలు నిలువ దని చెప్పుకొనవలె.

అదే విధముగాఁ బ్రౌఢవ్యాకర్తృమార్గము నాశ్రయించుచో నచ్ఛరకత్వమునఁ 'జిఱు' నిలుచుట లే దనవచ్చును గదా. చిఱ్ఱుద్దు లనునది రెండువ్యాకరణముల పక్షమునను విశేషమే కాక తప్పదు.

ఇట్టియెడల శబ్దశాస్త్రానుగుణ మగులాఘవమార్గము ననుసరించుచో నుభయ పక్షములును దుల్యబలముతోనే యున్న వనక తప్పదు.

బాల.విధానము భాషాశాస్త్రసంప్రదాయము ననుసరించి యున్న దని సుబో. (28) సర్వ.(93) ఘం.(20) వ్యాఖ్యలు స్పష్టము చేసినవి. బాల.మార్గములో నిది యొకవిశేషము. ప్రక్రియామార్గములో రెండు నొకేతీరులో నున్నను భాషాశాస్త్ర పద్ధతి కనుగుణ మవుట ననుసరించి యిట సూరిపద్ధతి గ్రాహ్య మయియున్న దని నిర్ణయింపవచ్చును. భాషాశాస్త్రానుగుణముగనే చెప్పవలసియవసరము

www.mohanpublications.com
శాబ్దికులకు లేదు. కానీ యిట నద్దాని కవకాశము గలదు. కావునఁ దదనుగుణముగా గ్రహింపఁదగు ననియే తాత్పర్యము. కావునఁ జిఱు పూర్వపదముగా గ్రహించుట తగును.

ఇటఁ బ్రౌఢవ్యాకర్త 'హల్లు పరం బగుచో ద్విత్వంబునకు లోపంబు వైకల్పికంబు చిట్టిచాప, చిటిచాప' యని చూపెను.

ఇది యనవసర మనుచు ఘం. చిట్టిశబ్దమున ద్విత్వలోపము కలుగు నని చెప్పవలసిననిర్బంధము లే దనియు, నిది యక్కటాదులలోనిది గావున ని ట్లగు ననియుఁ జెప్పినది.(20) హల్లు పర మైనపుడే ద్విత్వము వికల్పముగా లోపించు ననియు, నచ్చు పర మగునపుడు ద్విత్వము లోపము రా దనియు వ్యవస్థకే యిట్లు చెప్పఁబడిన దని (34) తత్త్వ. వివరించినది. చిట్టడవి యిత్యాదులలో ద్విత్వమునకు లోప మయినచోఁ జిట్టడవి యనురీతిరూపములు గావలసివచ్చును. కావున దానిని వారించునభిప్రాయముతోఁ గూడ నిట్లు చెప్పియుండనవు.

ఒకవేళ నీయుద్దేశ్యముతోడనే హల్లు పరం బగునపుడు లోపము వైకల్పిక మని సూత్రకర్త వివరించినను నయ్యది స్పష్టతకే. ఈయంశము బాల.చేతనే సిద్ధించును.

చిట్టిశబ్దమును సూరి యక్కటాదులలోఁ జేర్చి జడ్డలోపమును సాధించెను. 'జడ్డక్కరంబుతో' ననుసూత్రముచే సంధి యవునపుడు జడ్డలోపము లేదు. కావున నక్కటాదిసూత్రముచేత ద్విత్వలోప మవునది హల్పరకత్వముననే (స్వరసంధి లేనపుడు) అని బాల.చేతనే స్పష్ట మవుచున్నది. ఇట సంధి నిత్య మని వివరించుటను బట్టి సంధ్యభావము లేదు. కావున (సంధి జరుగుట యనునభిప్రాయమే కాని వివరణమునుబట్టి సంధి యవు నని కాదు.) స్వరపరకత్వమున లోపము వచ్చుట కవకాశ మేమియు లే దని యెఱుంగవచ్చును.

మొత్తముమీఁద చిట్టితాళము, చిటితాళ మనురూపములే కాక, చిట్టి, చిటి యనురీతిగా హల్పరకత్వాభావముునను వైకల్పికరూపము బాల. సిద్ధ మగుచున్నది. స్వరేతరపరకత్వమున లోపము వైకల్పిక మని సారాంశము.

ఈసూత్రము త్యాజ్య మను సుబో. సర్వ., ఘం.వ్యాఖ్యలయభిప్రాయము సముచితముగానే యున్నది.

www.mohanpublications.com

## గసడదవాదేశము

**5. కొన్నియెడలఁ దెనుఁగులమీఁదిసాంస్కృతికకతపలకు గదవలు కానంబడియెడి.**

బాల. 'తెనుఁగులమీఁదిసాంస్కృతికపరుషములకు గసడదవలు రా' వని భాషాసాధారణలక్షణమును బేర్కొన్నది. ప్రయోగములం దసాధారణముగాఁ గన్పించువిశేషలక్షణమును ప్రౌఢ. ఇట్లు పేర్కొన్నది.

ఈలక్షణమును వ్యాఖ్య లన్నియు నామోదించినవి.

సూత్రమునందలి 'కొన్నియెడల' ననుదళమునకుఁ బ్రాసంబులం దని సూత్రకర్తయే యర్థము వివరించెను. దీనిం గూర్చి ప్రాసంబులందే యని యర్థము చేయుట యుక్తము గా దని సర్వ. (97) ఘం. (21) నభిప్రాయపడినవి. తత్త్వ. ప్రాసస్థలములందుఁ గానవచ్చుటచే నీయాదేశము ప్రామాణిక మని చెప్పుటయందే తాత్పర్య మనియు ప్రాసస్థలములందే గ్రాహ్యము గాని యితరస్థలములందు గ్రాహ్యము గా దని తలఁపరా దనియుఁ (35) బేర్కొన్నది. తత్త్వ. ననుసరించి సుగమ. యట్లే పేర్కొన్నది. (20) కొన్నియెడల నని సూత్రించి, 'కొన్నియెడల ననఁగాఁ బ్రాసంబులం దని యర్థము' చేయుచుండఁగా బ్రాసేతరస్థలములందుఁ గానంబడియెడి ననునర్థ మెట్లు లభించును. 'నాచ్ఛికా దప్రాసే సాంస్కృతికానా' మ్మని సూరి 'యప్రాసే' యనుటయు నిట గమనింపఁదగును. 'అప్రాసే' యను దళమును ప్రౌఢవ్యాకర్త చూచినసూచనయు లే దని రమణీయము పేర్కొనుట సరి కా దని యీవివరణమువలన స్పష్ట మగుచున్నది. కానీ ప్రాసంబులం దనుదళమును సూత్రమునందే చేర్పక కొన్నియెడల నని చెప్పుట యేలో? నిజమునకుఁ గొన్నియెడల ననుదళమునకుఁ బ్రాసంబులం దనునర్థము వ్యాకర్త వివరించుటవలన మాత్రమే తెలియును. 'ప్రాసంబున మకారంబు' (సంధి. 22) అనుసూత్రమునందువలె నిట నీయంశమును సూత్రమునందుఁ జేర్పకుండుటలోఁ దత్త్వ. పేర్కొన్నయభిప్రాయము సూత్రకర్తకుఁ గల దని భావించుటకు వివరణము దోహదపడుట లేదు.

సూరియుఁ దదనుగుణముగాఁ బ్రౌఢవ్యాకర్తయుఁ బ్రాసలయందే యని యి

www.mohanpublications.com
ట్లేల చెప్పిరి. ప్రాసస్థలములం దున్నది యితరస్థలముల నియతముగా నుండ దని వీరు తలంచి రనుట యుక్తమా? అనఁగాఁ బ్రాసస్థలములవంటిబలవత్తర ప్రయోగములే గ్రాహ్య మని తలంచియున్నా రేమో. ఇట్టిగత్యంతరము లేని స్థలములయందే తెలుఁగులపైని సాంస్కృతికపరుషములగసడదవాదేశము గ్రాహ్య మని యుద్దేశించియుందు రని తలఁచుట యుక్తము గావచ్చును.

అభిప్రాయభేదమును బ్రకటించినను 'వీర ల్గోపించిన, ఇట్లు దపంబు' అనుచోట ప్రాస నంగీకరించియును దత్త్వ. వేవణములు అనుమూఁడవయుదాహృతియందు పవ ప్రాసము నంగీకరించినచో దానిని ద్రోసివేయవచ్చు (36) నన్నది. త్రోసివేయఁ దలఁచుట యుక్తము గానేరదు. పెంపు వరీక్షింపమో మున్నగుచో వ్యస్తస్థలముల యందు నీయాదేశము గలదు.

సాంస్కృతికపరుషములలోఁ గూడ నీపకారమువిషయమునఁ బ్రత్యేకదృష్టి ప్రారంభమునుండి గానవచ్చును. వి.వి. 'కేచి దాద్యస్య వో వ స్యా న్న చ ప్రాసే యతౌ తు వా, కేచి ద్ద్వయో ర్వికల్పత్వం యతౌ సర్వత్ర కేచన' యని చెప్పఁగా దానిం గూర్చి యహోబలపతి 'ఇతి కేషాంచిత్ ప్రాచామ్ మత ముద్దీపిత' మ్మని పేర్కొనె. అట్టిదానింగూర్చి పవప్రాసముగాఁ బేర్కొని త్రోసివేయఁజూచుట యుక్తము గా దనక తప్పదు.

ఈలక్ష్యము నిటఁ బ్రస్తావింపఁదగిననదిగా ఘం. భావించినది. బా.సంధి. 14 సూత్రము వ్యస్తస్థలములకుఁ జెందినది గావున దానికి సవరణముగ నుద్దిష్ట మయినయీసూత్రములో వేవణములు అనుసమస్తరూపము నుదాహరించుట సమంజసము కా (ఘం.21) దన్నది. ద్వంద్వేతరసమాసములలో గసడదవ లగుట విశేషము గాన నిది సమాసాశ్రయవిధి యని యావ్యాఖ్య యభిప్రాయపడినది. కాని ద్వంద్వేతరసమాసంబులందుఁ బదంబుమీఁదిపరుషములకు గసడదవలు రా (సంధి.51. ము.ల.కౌ.) వను నీవ్యాఖ్యాత వ్రాసినసూత్రము బాలవ్యాకరణాను వాదమే. అయ్యది గ్రంథాంతరమునఁ బరామర్శింపఁబడు. ఇట్టిసమాసాశ్రయ విధులు బాల.ప్రౌఢవ్యాకరణములు పేర్కొనుట గానరాదు. ఇదియే యన నేల. 'ప్రాకృతంబునకు వర్ణంబులు నలువది' యనుచోటిది గసడదవాదేశమే. నలుగడలు ఒండుగడ, తెల్లదమ్మి, వెలిదమ్మి యిత్యాదులలోఁ గర్మధారయసమాసమునను

www.mohanpublications.com
గసడదవాదేశము గానవచ్చుచున్నది. (ఇయ్యది బాల.సంధి.13 సూత్రమందలి బహుళపదముచే సాధించుకొనుట కవకాశము లేకపోలేదు.)

ఈకర్మధారయసమాసములోనిగసడదవాదేశము 'పరుషా వా స్వరూపేణ ప్రథమాన్తోపరి స్థితాః కాకౌ సంబోధనే చాపి హ్యవ్యయే కర్మధారయే' మున్నగు వి.వి.లక్షణముచే నహోబలుఁడు సాధించియున్నాడు. అట్టిగసడదవాదేశవిశేషము లెల్ల సంగ్రహింపఁబడునట్లుగా సూరి ప్రయోగించినబహుళపదముచేతనే సాధించుకొనుట దోషము కాదు.

అయిన వేవణము లనునది యిట నుదాహార్యమా, కాదా? ద్వంద్వ బహుప్రీహులలో మిశ్రములు లే వనవచ్చును. ఒకటి రెం డున్నను గసడదవాదేశ ప్రసక్తి లేదు. వ్యధికరణసమాసములం దీయాదేశము లేదు. కర్మధారయంబులం గొన్నింట గలదు. ఇది బహుళపదసాధ్యమే. ఐనను 'దెనుఁగులమీఁది' (బాల. సంధి.14) యనుసూత్రముచే నీగసడదవాదేశము నిషిద్ధ మైనందువలన (ఆమ్రేడితపరకత్వమున క్యార్థేకేకారసంధివలె) వేవణము లనుచో గసడద వాదేశమును నిషిద్ధ మవు నని తలంప నవకాశము గలదు. కావున సూత్రకర్త దీనిని జూపియుండును. కానీ బహుళపద మిట్టియవరోధముల కతీతము గనుక బాల.చేతనే గుర్తింపవచ్చును. తత్ప్రయోగవిశేషములను సూచించుట మాత్ర మిటఁ బ్రయోజనముగా సిద్ధించుచున్నది. ఎంత గుమతు లనుతిక్కన ప్రయోగమును సంజీవిన్యాదివ్యాఖ్యలు చూపినవి. ఇట్లు 'తపంబు' అనుచో 'తబంబు' అనునాచ్ఛికముతో (గు.ప్ర.45) సమర్థించినది. కానీ యీపాఠ మేప్రతులలో నున్నదో తెలియదు.

నిజమునకుఁ దెనుఁగులపై సాంస్కృతికపరుషముల కగునీగసడదవాదేశమును బహుళపదసాధ్య మవుట కవరోధము లే దనవచ్చును. నిషేధప్రారంభమునుబట్టి స్పష్ట మైనయవగాహనకయి సూత్రకర్త యిట్లు సూత్రించుట సమంజస మని నిర్ణయింపఁదగును.

ఇట కు.పం. బాల.విధానమును గూర్చి విపులముగాఁ బ్రస్తావించినది.

బా.సంధి.13 సూత్రమునందలి బహుళపదముచేతనే తెనుఁగులమీఁది సాంస్కృతికపరుషములగసడదవాదేశభావము సాధింపనగును. చింతామణి

www.mohanpublications.com
బహుళ మనమింజేసి 'న వికృతి శబ్దాత్' అని సూత్రింపఁగా సూరి సమాలోచనాదృష్టి నుపయోగింపక దానిని తెనిఁగించెను. వీర ల్గోపించిన యిత్యాదులలో గసడదవాదేశము ప్రాసస్థలములందే యుండుటచే తెనుఁగులమీఁది యనులక్షణము సార్వత్రికము కాదు' అని కు.పం. అభిప్రాయము. (23)

తెనుఁగులపయి సాంస్కృతికపరుషములగసడదవాదేశాభావము భాషా సాధారణలక్షణ మగుటచేఁ బ్రచురప్రయోగసిద్ధ మగునాలక్షణమును బహుళ పదమునకు ముడిపెట్టుటకంటె స్పష్టముగాఁ జెప్పుటయే యుచిత మను నభిప్రాయముతోనే యీసూత్రమున సూరి చెప్పె నని గ్రహింపఁదగును.

ఇం తేల. సూత్రాంధ్రమునందును 'ప్రథమా త్పరుషాణాం బహులం గసడదవాః అని బహుల మని చెప్పియును 'నాచ్ఛికా దప్రాసే సాంస్కృతికానా' మ్మని సూత్రించుటలోఁ బైయభిప్రాయమే సూరికిఁ గల దని యూహింప నవకాశము గల్గుచున్నది.

ఇంక 'వీర ల్గోపించిన' యిత్యాదిప్రాసగతప్రయోగములనుబట్టి సూరి లక్షణమును నిందింపఁబూనుటయు యుక్తము గాదు. ఈలక్ష్యములు చూపుచున్న ప్రౌఢవ్యాకర్తృసూత్రమునకు మూలము 'నాచ్ఛికా దప్రాసే సాంస్కృతికానా' మ్మను సూరివిధానమే యని గుర్తింపవలయును. ఇట్టిప్రాసప్రయోగములను జూడకయే సూరి 'యప్రాసే' యని ప్రయోగించె ననఁదగునా?

సూరి భాషాసాధారణస్వరూపమును నిరూపించె నని ప్రౌఢవ్యాకర్తయే సూచించెను.

'అప్రాసే' అని సూరి సామాన్యముగాఁ జెప్పఁగా 'కతపలకు గదవలు' అని స్పష్టము చేయుట యీలక్షణమునందలివిశేషముగా గుర్తింపఁదగును. కావుననే యీలక్షణము సాధారణ మైనను గేవల మనువాద మని భావింప వీలు లేదు. లక్షణమునందలిస్వతంత్రతను గుర్తింపవచ్చును.

ఈలక్షణము గ్రాహ్య మనుట నిర్వివాదము.

**6. కొన్నియెడల ద్వంద్వంబునం బదంబుమీఁదిచతపలకు సదవలు గానంబడవు.**

www.mohanpublications.com

ఈలక్షణముచే ద్వంద్వమునందలియాదేశాభావమును ప్రౌఢ. నిరూపించుచున్నది. ఈవిధానమును వ్యాఖ్య లన్నియు దాదాపుగా నామోదించినవి. బాల. చేతనే యిట్టిది సాధ్య మను సర్వ. 'సూరివిధానము దాదాపు నిత్యవిధిగనే పరిగణింపవలయు ననియు నిత్య మనుచో ఎట్టి పరిస్థితులందును మారుపాటు రాదు. అగు నన్నపుడు మ రొకయభ్యంతరము కనిపింపనంతవఱకే ప్రవృత్తి గల దని యర్థము. కావున ద్వంద్వసమాసమునందలిగసడదవాదేశవిషయమున సూరియే కొంత సడలింపు సూచించుచున్నాఁ డనవలయు' (99) నన్నది. సూరి విధానమున సడలిం పేమియో యర్థము గాకున్నది. అగు, నిత్యము అనువాని కీవ్యాఖ్య చూపిన యర్థభేదము సూరియే గ్రహింప లే దని యింతకు మున్ను గమనించితిమి.

ఇట నీవివరణము ననుసరించినను సడలింపు కుదురదు. ద్వంద్వమందలి గసడదవాదేశమును గూర్చి పిదప సూరివ్యాకరణమునం దెట్టియభ్యంతరమును లేదు. కాన నిది నిత్య మనవచ్చును. ఇంక నట్టియభ్యంతర మితరవ్యాకరణములందున్నను 'అగును' అనునది యట్టియభ్యంతరమున కవకాశ మిచ్చు ననవలయునా? మ ఱొకవ్యాకరణమం దైనను లేక సూరి వ్యాకరణమం దైనను మ ఱొకయభ్యంతరము (అపవాదశాస్త్రము) లేనంతవఱకే యగు ననుశబ్దముచేఁ జెప్పినవిధి చెల్లునా? నిత్య మని చెప్పినచో నాయభ్యంతరస్థలములోఁ గూడ నీనిత్యవిధి ప్రవర్తించునా? ఇంక నాయపవాదశాస్త్ర మేల? అపవాదశాస్త్రముకంటె నిత్యశాస్త్రమే బలీయ మని పేర్కొనుట సంప్రదాయానుగుణమే కాదు. కావున 'అగు' ననుదానిలో విశేషార్థకల్పన మొప్పదు.

ఇంక నిట నీవ్యాఖ్య చేసినవివరణములో నభ్యంతర మనఁగాఁ దద్విరుద్ధ ప్రయోగ మని యర్థ మగు నందమా? విరుద్ధప్రయోగ ముండునంతవఱకు విధి చెల్లుట యేమి? విరుద్ధప్రయోగము సాధింపలేకపోయిన దనుటయే యుక్తము కాని నిత్య మని చెప్పినచోటఁ గూడ గవనులు అనురీతి విరుద్ధప్రయోగములు లేవా?

ఇం తేల. సూరియే యాంధ్రశబ్దానుశాసనమున 'ద్వంద్వంబున నిత్యంబు' అని నిత్యముగాఁ జెప్పి పిదప 'అంతట సవలు బహుల' మని కొంద ఱార్యులు అని ప్రత్యేకించి పేర్కొనియే యున్నాఁడు. దకారమువిషయ మీప్రౌఢ. అధికముగాఁ జెప్పిన దన్నమాట.

www.mohanpublications.com

కాఁగా 'అగు' ననుదానిచేతనే యభావమున కవకాశము కల్పించె ననుట యుక్తియుక్తముగా లేదు.

సుగమ. ద్వంద్వమునందు గసడదవాదేశము వైకల్పిక మనుట తగు నేమో (20) యని యనుమానించినది. ఇది మిక్కిలి యయుక్తము. సాధారణముగా వికల్పము చేసిన కాలుసేతులు, కాలుచేతు లనురీతిగా నెల్లెడల ద్వైరూప్య ముండవలసివచ్చును. లక్షణము లక్ష్యానుగుణ మైయుండవలెను గదా. ద్వంద్వమున గసడదవ లవుటయే భాషాసాధారణలక్షణ మైయుండఁగా సూరి యట్లు (చింతామణి ననుసరించి?)సూత్రించెను. ఆదేశాభావమును గొన్నియెడల బ్రయోగములందు గానవచ్చుటచే నాయసాధారణలక్షణమును బ్రౌఢవ్యాకర్త సంగ్రహించెను.

ప్రౌఢ. చూపినయీలక్ష్యములు 'ప్రాసస్థలములు కానందున బ్రబల ప్రయోగములు కా వని వ.సీ.శాస్త్రిగా రనిరి. అనఁగా ద్వంద్వమునందును గసడదవాదేశము బహుళ మనుటయే యుచిత మని భావ' (36) మని తత్త్వ. పేర్కొన్నది. ఇది యయుక్తము. ప్రాసగతములు కానందునఁ బ్రబలప్రమాణములు గా వన్నచో వఝలవారియభిప్రాయ మేమి? గసడదవాదేశము లే దనియే కదా. అట్టియెడల వఝలవారివాక్యమువలన గసడదవాదేశము ద్వంద్వమున నిత్య మనియే కాని బహుళ మనుట యెట్లు గుదురును? ఆదేశరాహిత్యము తత్కృవ్యభిప్రేత మని నిశ్చితము కానేర దనియే కాక 'పరుషాణాం గసడదవా స్స్యు' రిత్యాది చింతామణిసూత్రమును విరోధించు. ప్రాచీనమహాకవిప్రయోగము ప్రాసాదిస్థల నిబద్ధ మెచ్చటను కన్నట్టులే' (వ్యా.సం.స.278) దని పేర్కొనుటనుబట్టి ప్రాచీన మహాకవిప్రయోగములందు నీయాదేశము నిత్యమే యని వఝలవారి యభిప్రాయము స్పష్టము.

రాకపోకలు అనుచో గసడవాదేశము లేదు గావున బహుళ మనవలయు నని వఝలవారియభిప్రాయముతో నిమిత్తము లేకుండఁగనే యీవ్యాఖ్య నిరూపింపఁ దలఁచినచో నిదియు సమంజసము గాదు.

కాలుసేతులు ఇత్యాదులలోఁ బ్రవృత్తి మాత్రమే కలదు. రాకపోక లిత్యాదులలో నప్రవృత్తి మాత్రమే గలదు. విభాషాస్థలము లేవి? రాకపోక లనుచో రాకవోక లనురీతిప్రయోగములను జూపలేదు. పైఁగా ద్వంద్వమున నాదేశ మవుట

www.mohanpublications.com
సాధారణము గాఁగా నాదేశము లేకుంట యసాధారణము. సూరి విభాషాస్థితిని బహుళపదస్థలములలోఁ బ్రధానముగాఁ జూపుట యెల్లెడల గమనింపవచ్చును. కాఁగా ద్వంద్వమున నాదేశము బహుళ మనుట యెంతమాత్రము లక్ష్యానుగుణ మైయుండమింజేసి యుచితము గా దని నిర్ణయింపఁదగును.

కు.పం. బాల.సూత్రమును తఱుచుగా అని సవరించి యీలక్ష్యములను సంగ్రహింపవచ్చు నని యూహించినది(23). ఇది కొంతవఱకు యుక్తము గావచ్చు.

అంతట సవలు బహుళ మని సూరి భావించెను. ప్రౌఢ. దకారము నిట నధికముగాఁ జూపెను. గసడదవాదేశ మెల్లఁ గొన్నియెడలఁ గానరాకుంట లేదు. కావున 'సవ'లు మాత్రమే లేకుంట నూహించినవాఁ డగుటచేతనే కాక ఆదేశ మగుట దాదాపుగా సార్వత్రికముగాఁ గన్పించుటనుబట్టియు సూరి యగు నని చెప్పియుండవచ్చు.

ఇట్టిక్వాచిత్కరూపములను విశేషములుగా నసాధారణములుగా గుర్తించుటయే సూరియభిప్రాయమునై యున్నది.

అత్తునకు సంధిబహుళముగా నగు ననుసూత్రమునందలి బహుళపదముచే స్త్రీవాచకతత్సమసంబోధనాంతంబులకు సంధి లే దని నిషేధించెను. ఇది సాధారణము. కానీ యటనే 'యాధునికకృతులం దొకానొకచోట స్త్రీవాచక తత్సమంబులకు సంధి గానంబడియెడి' నని నెలఁ తిచ్చెను, గం గనుకాసె యనువానిని జూపెను. స్త్రీవాచకతత్సమముల కొకానొకచో సంధి యవు టెఱింగియు నిషేధము మానలేదు. అవి యాధునికకృతులందలి వనునభిప్రాయముతో నుపేక్షించె ననరాదు. సూరి పెక్కెడల నీయాధునికకృతులనుండి లక్ష్యములను బ్రదర్శించియేయున్నాఁడు. ఈగసడదవాదేశాభావము నట్లే యొకానొకచోటఁ గన్పించున దవుటచే దీనికిని బ్రాధాన్యము నిచ్చినలక్షణము ప్రయోగచరిత్రకుఁ బ్రతిబింబముగా నుండఁజాల దని యుపేక్షించుటచేతనే సూరి 'యగును' అని యీద్వంద్వమందలి గసడదవాదేశమును నిత్యముగా విధించె నని గ్రహింపఁ దగును.

ఇట్టివిశేషప్రయోగములను గ్రహించుటయు సూరిసమ్మతమే. రాకపోకలు అనురీతిని ప్రాసాదిస్థలగతములు లే వను వఝులవారియభిప్రాయమును

www.mohanpublications.com
విమర్శించుచు ఘం. అర్వాచీనమహాకవు లీగసడదవాదేశవిషయమున నియతత్వము నుపేక్షించి (వ్యా.సం.స.278) రని వారే పేర్కొనుటను బేర్కొన్నది. (ఘం.312) కానీ యట వఝలవా రట్టిప్రయోగముల నంతకు మునుపే 78-3 విషయమున విశదపఱచియున్నట్లే పేర్కొనిరి. కానీ యాచోట (265,266) ద్వంద్వమునందలి గసడదవాదేశాభావమున కర్వాచీనమహాకవిప్రయోగ మొక్కటియుఁ జూపలేదు. కావునఁ బైవాక్యము సాధారణముగా గసడదవాదేశమును గూర్చి చెప్పఁబడిన దని స్పష్టము. అయినను బ్రయోగదృష్ట మవుటచే నంగీకార్య మను ఘం. అభిప్రాయము సమంజసమే.

అప్పాచెల్లెంద్రు అనుతిక్కనప్రయోగము సరి యైనపాఠము కానేర దని ఘం. పేర్కొన్నది. అప్పాసెల్లెంద్రు సాధుపాఠ మని యభిప్రాయము. (22) అందుకే వఝలవారు ప్రాసాదిస్థలగతము గా దని యుపేక్షించియుందురు. ప్రాసగత మైనచో అప్పాసెల్లెంద్రు సాధుపాఠ మని యూహించుట కవకాశమే యుండదు. ఇట్లు సూరిలక్షణానుగుణముగాఁ గవిప్రయోగములలో సాధుపాఠముల నెన్నుచును దెనుఁగులపైని సాంస్కృతికపరుషములగసడదవలవిషయమునఁ బ్రాసేతర స్థలములం దిట్టిది గల దని యూహించుట విశేషమే. అప్పఁజెలియలు అని తాళపత్రమాతృకలయందలిపాఠ మని సంజీవినీవ్యాఖ్య యభిప్రాయ ముచితము గావచ్చును. (ఘం.22)

ఈసూత్రమునఁ బ్రౌఢవ్యాకర్త చతపలకు సదవలు గానంబడకపోవుటను మాత్రమే పేర్కొనెను. అనఁగా మిగిలిన కటలకు గడాదేశము నియతముగానే యున్న దని సూత్రాభిప్రాయ మగుచున్నది. కానీ యటఁ గూడ నాదేశాభావము లేకపోలేదు.

'ద్వంద్వంబునం బూర్వపదాంత్యవయవంబునకు లోపం బొండె నగు' నని సూత్రించి 'విన్నకన్నది' అను దాని నీవ్యాకర్తయే యుదాహరించెను. పుట్టుగ్రుంకు గట్లు, తొవదమ్మివిందు - అనునితరలక్ష్యములం దిట నీయాదేశము గానవచ్చుచునే యున్నది. విన్నకన్నది యనుచో మాత్రము 'విన్నగన్నది' యనురీతిగా నాదేశము లేదు. విన్నకన్నవారు, కుంచెకాళంబులు అని యహోబలుఁ డుదాహరించెను.

కావున చతపలను మాత్రమే పేర్కొనుట సమగ్రముగా లేదు. ఆటపాటల మ్రొక్కుల (భీమ.5.41) పిన్నపెద్దల్ (నృ,1.60) రాకపోక లొనరించుచున్

www.mohanpublications.com
(శుక. 7.523) రాకపోకలు గావింపు మటంచు (వసు.) రాతిరిపగళ్లు (కళా. 4.135) ఆటపాట లాదిగా (ఆము. 2.7) చేకాళ్లశైత్య మొదవ (వైజ. 3.57) మొ.

## ద్రుతమునకు మకారము

**22. ప్రాసంబున మకారంబు పరం బగుచో ద్రుతంబునకు మకారాదేశం బగు.**

ప్రాసలయం దున్నద్రుతమునకు మకారము పర మైనపుడు మకారాదేశమును విధించుచున్న దీసూత్రము.

లతాంతములకున్+మొనసి – లతాంతములకు మ్మొనసి.

చేసెన్+మహానది – చేసె మ్మహానది.

ఈరెండుప్రయోగములలోఁ బ్రాస కుదుర్చుటకై యీయాదేశము చెప్పఁబడిన దనియు దీనికిఁ బ్రయోజనాంతరము లే దనియు ననునాసికప్రాసచే నీప్రయోజన మును సిద్ధించుటచే నీసూత్ర మనావశ్యక మనియు కు.పం. పేర్కొన్నది. (31)

ప్రాస కుదుర్చుటకు మాత్రమే యీయాదేశము చెప్పినట్లు ప్రాసంబున అనుదళంబు సూచించుచున్న దనవచ్చును.

సూరి నీతిచంద్రికలో ముక్కాలుమ్మువ్వీసము అని ప్రయోగించుటను రమ. సర్వ. పేర్కొన్నవి. అచటఁ బ్రాసనిర్బంధము లేదు గదా! కావునఁ బ్రాసంబున ననుట యుక్తము కాకపోవచ్చును. కానీ విధానము మాత్ర మవసరమే. ప్రాసమున గూడ నప్పు డెట్లును సిద్ధించును గదా.

శ.ల.సం.లో సూరి 'ద్రుతంబునకు మకారంబు రాఁ బరసవర్ణంబు విభాష నగు, (5-64) నమలు రాఁ బరసవర్ణం బగు' (ఆం.శ.శా. సంధి.107) అని సామాన్యముగనే చెప్పెను. దీనివలనఁ బ్రాసేతరస్థలములందును ద్రుతమునకు మకార మయి, మూఁడుమ్ముప్పాతిక, ముక్కాలుమ్మువ్వీసము – అనురీతిరూపములు సయితము సంగ్రహింపఁబడుట యనువిశేషమును రమ. నిరూపించినది. కావున సూరివలెఁ బ్రాసంబుననే యని నియమింపక సామాన్యముగనే విధించుట సమంజసము.

www.mohanpublications.com

'ప్రాసంబున' అనుటచే నిం కొకయిబ్బందియుఁ గలదు. ఘం. 'మకారాదేశం బగు' అని నిత్యమున విధించుటయు' సరి కాదు. 'న్మ' ప్రాసలలో మకారాదేశము రానేరదు. (35) అని విమర్శించియుఁ బిదపఁ బ్రాసంబున ననఁగా ద్విత్వమకార ప్రాస యని యర్థము చేసి సమన్వయించి పైయిబ్బంది లే దన్నది. అది సరి కాదు. 'ప్రాసంబున మకారం' బనుదానికి ద్విత్వమకారప్రాస యనురీతిగా నర్థము చేయుట నిరాధారము. 'న్మ'కారప్రాసయందును మకారము ప్రాసయందుఁ గలదు. కావున ద్రుతమునకు మకారాదేశము రావలసినదే. కావున అగు ననియే విధింపఁ దలఁచినపుడు ద్విత్వమకారప్రాసమునం దనునర్థమును స్పష్టము చేయవలెను.

కావునఁ 'బ్రాసంబున' ననుదళమును దొలఁగించుటయు 'ఆదేశంబు విభాష నగు' అని చెప్పుటయు నుచితము. ఇట్లు సూరి పేర్కొన్నాఁడు.

అట్లు చెప్పుటవలన ద్విత్వమకారప్రాస యవుచో ద్రుతమునకు మకారము చేసికొనియు న్మప్రాసలలో జేసికొనకయు రూపములను సాధించికొనవచ్చును.

కాఁగా సూత్రమును 'మకారంబు పరం బగుచో ద్రుతంబునకు మకారంబు విభాష నగు' ననురీతిగాఁ జెప్పుకొనుట యుక్తము.

కానీ ఘం. సూరిసూత్రము సైతము సరి కా దని యిట్లు పేర్కొన్నది. ద్రుతమునకు మకారము పర మగునపుడు మకార మగు ననుట ప్రయోగ విరుద్ధము. పూర్వలాక్షణికమతవిరుద్ధము నైయున్నది. (298)

ముక్కాలుమ్మువ్వీస మని సూరియుఁ బ్రయోగించుట గమనింపఁదగును. పూర్వలాక్షణికమతానుగుణముగా నిటఁ బూర్ణబిందువే యవు ననుచు దాని కాధారములు కొన్ని చూపిన దీవ్యాఖ్య.

1. 'బిందుం ప్రవదంతి తం క్వచిత్ కేచి' త్తనుసూత్రము ద్రుతమునకు సరళ స్థిరములు పరము లగునపుడు పూర్ణబిందువునే విధించినది. బాలసరస్వతియు మెచ్చెం మాధవుఁ డని బిందువు చూపెను.

పైచింతామణిసూత్రము బిందువును విధించె ననుట స్పష్టము. బాలసరస్వతియే కాక యహోబలాదులును బిందువే చేసిరి. మెచ్చెం మాధవు డనుస్థలమున మెచ్చె మ్మాధవుఁ డనునది పాఠాంతరముగా సారస్వతపరిషత్ప్రతి చూపినది. (17)

అసలు పై చింతామణిసూత్రముచే మకారము పర మైనపుడు బిందు వగున

www.mohanpublications.com

నుట వ్యాఖ్యానములనుండియే గ్రహింపవలసియున్నది.

'వర్ణయుక్సరళము లని గాక సరళస్థిరము లని చెప్పుటచే మకారము పర మగునపుడు ద్రుతమునకుఁ బూర్ణబిందు వగు నని సూచించును. ఏ లన వర్ణయు క్సరళములు పర మగుచో ద్రుతమునకు బూర్ణబిందువు వచ్చుప్రయోగము నన్నయ భారతమున లే' (299) దని ఘం. పేర్కొన్నది. చింతామణి నన్నయకర్తృక మను సిద్ధాంతమున కనుగుణముగా నీయభిప్రాయ మున్నట్లు స్పష్టము. అట్లు గానిచో నీసూత్రము వర్గయుక్సరళపరకతలో బిందువు చెప్పుచున్న దనుట కభ్యంతరము లేనట్లే నన్నయప్రయోగప్రస్తావనమువలన నూహింపవలసియున్నది.

ఈసూత్రవివరణమందే యప్పకవి కడుఁ దృతీయచతుర్థవర్గములఁ గలుగు సరళములు సమలిపులు పరము లైనతఱిని (అప్ప. 5.151) అని డదలతోపాటు ఠఢ (ఢ) ధ – అనువర్గయుక్కులు పర మైనపుడును బిందు వగుటను జెప్పెను. ఆపిదప ముందర గజబమకారము లొందిన (157) అనుపద్యమున గజబలను గలిపి మొత్తముమీఁద సరళములు ఠ – ఢ (ఢ) ధ అనువర్గయుక్కులు, మకారము పర మైనపుడు బిందు వగు ననెను. సూరి తదితరము లగువర్ణయుక్కులను గూడఁ గలిపెను.

నన్నయప్రయోగములం దున్నదే చింతామణియందుఁ జెప్పఁబడిన దనుటయు సాధారణము గాదు. కావున బిందువు చెప్పుటనుబట్టి బిందువే యుండవలె ననియు మకార ముండరా దనియు నిర్ణయింప వీలు లేదు. చింతామణి సాధించిన ఘటించుచున్నాఁ డనురీతిరూపములు నన్నయభారతమున లేవు గదా. అ ట్లని యాలక్షణము తిరస్కరింపవలసినదే యగునా?

సరళస్థిరముల కనుటచే మకారము పర మైనపుడు రావచ్చు ననుట బాల. అనుగుణము గామి విశేషముగాఁ జెప్పుట. లేనిచో వర్గయుక్కులును నకారాదులును బర మైనపుడు బిందువు రాక మానుట యెట్లు? క్వచిచ్ఛబ్దముచేతనే. కాఁగా మకారము గ్రహింపఁబడుటయు నితరములు వర్గయుగ్మాదులు గ్రహింపఁ బడుకుండుటయు నన్నయప్రయోగములనుబట్టియ. నన్నయ కర్తృకమగుటవలనఁ జింతామణియందుఁ గ్వచిచ్ఛబ్దముచే సమన్వయింపవలె నని తాత్పర్యము. చింతామణి నన్నయకర్తృకము గా దని గుర్తించుచో నీయభిప్రాయము నిలువఁ గలదా? ఇది ప్రబల మైనయాధారము మాత్రమే గాదు.

www.mohanpublications.com

3. 'కేచి ద్వదం త్యభేదత్వ మనుస్వారమకారయోః' అనునాధర్వణము ద్విత్వ మకారమునకును బిందుపూర్వకమకారమునకును బ్రాసమున నభేదత్వము సాధించుచున్నది. (ఘం. 299)

అనఁగాఁ గారికలోఁ జెప్పకున్నను – 1 మకారము పరముగా నున్నప్పటి పూర్ణబిందుమకారములే యభిన్నములు. (అభిన్నత్వం చ మకారే పరే ఏవ.అని కవిశి.) 2. ఇదియును బ్రాసమునందే. చింతామణిసూత్రానుసారు లగు (మాట యథార్థము కాదు) నన్నయప్రయోగములలోఁ బ్రాసమైత్రిని సరిపెట్టుట కిది చెప్పఁబడినది. ఈమూఁడును నపూర్వము లగునభిప్రాయములే. ఈకారిక కింతటివిశేషార్థము నింతకు ముం దేరును జెప్పలేదు. అపు డప్పు డిట్లు అధర్వణుడు ప్రాసవిషయమును బ్రసంగించుట కలదు. కాని యింత గూఢముగాఁ జెప్పినతావులు మాత్రము లేవు.

చిం.సూత్రముచే మకారపరకతయందు బిందువు వచ్చు ననుటకు నాధారము వ్యాఖ్యానములనుండి గ్రహింపవచ్చును. కాని యికారిక కీయర్థము చెప్పుట కేవ్యాఖ్యానమును దోడుపడదు.

ప్రాసమైత్రిని జెప్పుటయే లక్ష్యముగాఁ గల్గుచో బిందుపూర్వకమకారమునకు ద్విత్వమకారముతోఁ బ్రాస యవు నని చెప్పక యభేద మేల చెప్పెనో. ఈప్రాస మైత్రిని గుదుర్చుటకే యీకారిక చెప్పె ననుట నిరాధారము. లక్ష్యప్రామాణ్యమునకై యట నహోబలుఁడు ప్రాసగతప్రయోగము నిచ్చియుండనవు. ప్రాసయందే యని చెప్పలేదు.

4. చిం.వ్యాఖ్యలో నహోబలుఁడు లతాంతములకు మొనసి – అని యిచ్చినట్లు చూపి రన్న దీవ్యాఖ్య. అనఁగా నహోబలుఁ డభేదత్వమునుబట్టి బిందువునకు మకారము వ్రాయ నక్కర లేదనియే భావించినట్లు ఈవ్యాఖ్య యభిప్రాయము. కానీ యాగ్రంథములం దిట 'లతాంతములకు మ్మొనసి' యని మకారమే చూపఁ బడినది. ఈవ్యాఖ్య యేప్రతినుండి బిందుపాఠమును గ్రహించెనో.

అహోబలునివ్యాఖ్యనే దాదాపుగా ననుసరించి చెప్పిన కవిజనమండనము మకారపాఠమునే చూపి 'కొంద ఱనుస్వారమకారములకు భేదము లే దనిరి. పదాంతద్రుతము మకారము పరం బగునపుడు మత్వంబు నొందు నని కొంద ఱందురు. అది యాచార్యునకును నిష్టము' అని చెప్పి (30) పైప్రయోగమును

www.mohanpublications.com

జూపెను. దీనినిబట్టియు క.వి.శి.లో నేఁడు గన్పించు 'లతాంతముకు మ్మొనసి' యనుపాఠమే తత్కర్త యుద్దేశించినట్లు నిర్ణయింపవచ్చును.

అభేదత్వ మ్మనునది 'ళడయో రభేదః వంటిది గా దని ఘం.నిర్ణయము. అటువంటి దయిన, 'కు మ్మొనసి – కుం మొనసి' యని ద్వైరూప్యము సిద్ధించును. 'కు మ్మొనసి' యనురూప మంగీకరించుచో 'కుం మొనసి' అనురూప మంగీకరింప నక్కఱ లేదు. (ఘం.299) నిజమే కాని చిం. కర్త చెప్పెను గదా యని దానిపై గౌరవముతో రెండవరూపమును నిల్పె నేమో. ఇట్టిప్రాసస్థలములు మాత్రమే యుద్దేశించినపుడు వ్యర్థ మగును. కాని ప్రాసేతరస్థలములలో కుం మొనసి అనురీతిరూప ముండు నన్న నిబ్బంది యేమి? అని తలంచె నేమో?

ఇట్టియెడల నభేదత్వమును గాక మకారాదేశమునే విధింపవలయు నను (ఘం.299)ట యుక్తమే. కాని ప్రాసమైత్రి చెప్పుచున్నది. అనునారీతియర్థకల్పనము కంటె నీయభేదత్వముచేఁ జేసిననిర్ణయము కొంత యుచితమే.

'అధర్వణకారిక చింతామణికిఁ బూరణము. చింతామణిలో నున్నది 'బిందుం ప్రవదంతి' యని కాని 'ద్విత్వం ప్రవదంతి' యని కాదు. కాక 'కు మ్మొనసి' యనియు నుండున ట్లధర్వణకారిక కర్థము చేయుట సందర్భశూన్యము. (299) ఇది యుక్తము గాదు.

ఈకారిక చింతామణికిఁ బూరణమే యనవలయుచో నీవ్యాఖ్య చేసినయర్థము ప్రకారము కాదు. పూర్వలక్షణ మవ్యాప్త మయి యసమగ్ర మగుచో, దానిని సమగ్రము చేసినచోఁ బూరణముగా గ్రహింపవచ్చును.

చింతామణి సరళస్థిరములు పర మయినపుడు పూర్ణబిందువు చెప్పినది. కావున మకారము పర మయినపుడును బూర్ణబిందు వవును. కావున 'కుం మొనసి' అవు. దానిపై వి.వి. ఏమి చెప్పినది? ప్రాస చెల్లునో చెల్లదో తరువాతిసంగతి శబ్దశాస్త్రమునకు సంబంధించినస్థలమునఁ జింతామణ్యుక్తము కానివిశేషము చెప్పుచున్నదా? ప్రాస చెల్లుట యనునది భిన్నశాస్త్రవిషయ మైనను విశేషమే కదా యనవచ్చును. బిందువును జింతామణి సాధింపఁగా దానికి మకారముతోఁ బ్రాస చెప్పి యాలక్షణమును బూరింపవలయు నన్నఁ బ్రాసమైత్రి చెల్లునని చెప్పవలయునే కాని యభేదత్వమువలనఁ బ్రయోజన మేమి? శాస్త్రాంతరవిషయ మగుట స్పష్టము చేయమిం జేసి యిట ననుస్వారమకారము లభిన్నము లని తెలియవలసియుండును.

www.mohanpublications.com

ఇంకను జింతామణి కు+మొనసి అని సాధింపఁగా నీయభేదత్వమునుబట్టి యనుస్వారమునకు మకారము చేసికొన నవు నని చెప్పినచో నయ్యది పూరణము కాఁగలదు. (పాళ్లు అనుచో 'లడయో రేకరూపతా' యని డకారమునకే లకారము చేయుదుము. కాని లకారమునకు డకారము చేసి 'పాడ్డు' అనురూప మవు ననము. అట్లే యిటఁ గూడ ననుస్వారమునకు మకారమే వ్రాయవలయును గాని మకారము నకు ననుస్వారము వ్రాయరా దని యెంచవలెను.)

అసలు పూరణముగా నుద్దిష్ట మయిన దని నిర్ణయించుట కారికార్థమును బట్టి చేయుట యుక్తము గాని, ముందు నిర్ణయించి, యిది పూరణము గావున దీనియర్థ మి ట్లుండవలె ననుట సక్రమము గాదు.

చింతామణిలో నున్నది 'బిందుం ప్రవదంతి' యనియే కాని 'ద్విత్వం ప్రవదంతి' యని కా దని చెప్పిన దీవ్యాఖ్య (ద్విత్వం ప్రవదంతి యని యున్నచో నిది పూరణ మనుట కిబ్బంది గల్గు నన్నమాట) ఇది యింకను విరుద్ధము. ద్విత్వం ప్రవదన్తి యని చెప్పినచో నే మవును. 'కు మ్మొనసి' యని యవునా? బిందుం ప్రవదన్తి యనుసూత్రముచేఁ జింతామణి బిందువు చెప్పినది ద్రుతమునకుఁ గదా. ద్విత్వం ప్రవదన్తి యని చెప్పిన యాద్విత్వము ద్రుతమునకే కదా యగునది. వచ్చెన్న్ గోవులు, లతాంతములకున్న్ మొనసి యని కావలయును. ద్విత్వము కావలసినది ద్రుతమునకే కాని పరముగా నున్నమకారమునకుఁ గాదు కదా. కావున నయ్యది యసంగతము. ద్విత్వము చెప్పినచో 'కు మ్మొనసి' యనియు నుందు నని యధర్వణ కారిక కర్థము చేయుట సందర్భయుక్తము గాదు. వ్యాఖ్య తనయభిప్రాయము వివరింపవలసియున్నది. ద్విత్వము రావలసినది ద్రుతమునకుఁ గావున, వచ్చెన్న్ మురహరి యనురీతిగా నయినచో మకారము చేయుట కస లట బిందు వేది. అనుస్వారమకారములకుఁ గదా యభేద మనుట. ప్రత్యేకపదములయెడ వర్తించు నభేదము సంధిస్థలములలో వర్తింపనేరదు. (299) అభేదత్వము గల దనుచుండ నవసర మగుచోట్ల నుపయోగింపఁదగుఁ గావున నిది యొకయిబ్బంది.

పైఁగా నిటనే యీవ్యాఖ్య (10) ద్రుతమునకు మకార మగు నన్న పరహల్లుగా మారిన ట్లగును. (సూరి యట్లుగనే చెప్పెను) ఇది ద్రుతధర్మము కాదు. లోప సంశ్లేష స్వత్వ బిందువులు కలుగుటయే ద్రుతధర్మము. కాన ద్విత్వవిధానము ద్రుతస్వభావమునకు విరుద్ధము. (300)

www.mohanpublications.com

స్వత్వము ప్రకృతిభావ మవుటచేఁ గ్రొత్తగాఁ గల్గునది కాదు. రూపభేదములు మాత్రము దృష్టి యందుంచుకొని యిట్లు వివరించుట జరిగిన దనవచ్చును. ఇంక ద్విత్వము ద్రుతము స్వభావమునకే విరుద్ధ మైనపు డీవ్యాఖ్య సంధి-3 సూత్రము నేల తిరస్కరింపలేదు. అట విధింపఁబడినది ద్రుతమునకు స్వభావ విరుద్ధ మగుద్విత్వమే కదా! ఇంకఁ బై నిక్కడనే ద్రుతద్విత్వమును నన్నయ ప్రయోగించుటను బేర్కొన్నది. అదియును దుష్ట మనవలయునా?

అగుఁ గాక. ద్రుతమునకు మకార మవు నని సూత్రము చెప్పుచుండఁగా ద్రుతమునకు ద్విత్వము స్వభావవిరుద్ధ మనుటయు సమన్వయింపఁబడదు. ద్రుతమున కయినమకారము మీఁదిమకారముతోఁ గూడినను నయ్యది ద్విత్వ మవు ననుట కుదురదు. 'కు మ్మొనసి' యనుచో 'మొనసి'శబ్దమందలిమకారమే రెండవది యవును గాని ద్రుతమున కయినమకారము ద్విత్వము కానేరదు.

మెచ్చె న్నలినాక్షుఁ డనుచో నకారపరకత్వమున ద్రుతము స్వభావమున కనుగుణ మైన సంశ్లేష మగుచో నది యే మవును. సంశ్లేషమే యైనను నకారములు రెండు గలవు కదా. ద్విత్వమా?

'ద్రుతమున కచ్చు పర మగునపుడు మకారాదేశ మగు ననుట లక్ష్యలక్షణ విరుద్ధము. ద్రుతస్వభావవిరుద్ధము నగుటచే నగ్రాహ్య మన్నది సిద్ధాంతము (ఘం. 301). దీనిచే నీవ్యాఖ్య 'ఎదుతలద్రుతంబున కచ్చు పరం బగునపుడు మకారం బగు' ('దాని కచ్చు రా మకారం బగు'. ఆం.శ.శా. 108) ననుసూరిలక్షణము నగ్రాహ్య మని చెప్పఁదలచిన దనవలెను. కానీ యాసూత్రముకడ మాత్ర మది స్వభావవిరుద్ధ మని పేర్కొనలేదు. (బా.ఘం. 285) (చూ.బా.సూ)

'శబ్దానా మంత్యభాగే యో ऽనుస్వారః ప్రదృశ్యతే త స్యాచి పరతో మ స్స్యా' త్తను వి.వి.లక్షణమును దిరస్కరించుట కుద్దేశింపఁబడిన దేమో యనుట కవకాశము లేదు. ఆకారికయందు మకార మనుస్వారమునకుఁ జెప్పఁబడినదే కాని ద్రుతమునకుఁ గాదు.

కాఁగా 'బిందుం ప్రవదన్తి' యనుసూత్రము కానీ, కేచి ద్వదన్తి యనుకారిక కానీ ప్రస్తుతాంశమును నిర్ధారింపఁజాలవు. ఈకారిక యాధర్వణ మను నభిప్రాయమే పరిశీలించి నిర్ణయింపవలసియున్నది.

www.mohanpublications.com

5. ముద్దరాజు రామన 'తమ్మిమయి మ్మగుకొమ్మ దాల్చెం మురారి (1.34) అని బిందువు చెప్పె నని యీవ్యాఖ్య పేర్కొన్నది. తాల్చె మ్మురారి (వావిళ్ల. 1930) అని ముద్రితప్రతిలోఁ గానవచ్చుపాఠమున యతిభంగము కలదు. తాల్చె మ్మురారి యని యున్న దన్న సమప్రాస మగును. కానీ 'కచటతపవర్గముల్ కూడి కదియఁ బలుకఁ బిరుద నున్ననకారంబు బిందు వగు' (32) ననుటంబట్టి బిందుపాఠమే యుక్త మనవలసియున్నది. కచటతపవర్గముల్ అనుటచే నకారము పర మైనపుడును బిందువు రావలసియుండు నది యట నుదాహరింపఁబడలేదు. అహోబలాదులు 'బిందుం ప్రవదన్తి' యనుసూత్రముచే మకారపరకతయందు బిందు వగు నని వ్యాఖ్యానించుట కిది యాధార మయియుండును.

6. అప్పకవి 'అమ్మ కుండలము లిచ్చెం మహీసుతుఁ జంపె' (అప్ప. 5.159) నని పేర్కొనెను. (వ్యా.సం.స. 288)

అనునాసికప్రాసమును జెప్పినవాఁడు తదనుగుణముగ నిట్లు చెప్పుట యవసర మైయున్నది. కానీ యప్పకవి యనునాసికప్రాసమునొద్ద పైనన్నయప్రయోగముల నేల చూపలేదో స్పష్టము గాకున్నది. (141)

అప్పకవి చెప్పెను గాని యటను నిం కొకలోప మున్నది. ద్విత్వ మకారము నకును బూర్ణబిందుపూర్వక మగుమకారమునకును బ్రాస చెప్పెను. కావున 'కుం మొనసి' యనియే యుండవలె నన్న దీవ్యాఖ్య. కానీ యప్పకవి యట మిన్నేఱు పాదమున ధాతం నాభిని' అని నకారమునకు నిట్టిప్రాసచెప్పి యుదాహరించెను. గజబమకారముల(5.157)పరకతయందే ద్రుతమునకు బిందువు చెప్పి గజబ మకారంబులడాపల (158) మాత్రమే బిందువు చూపినయప్పకవి లక్షణము ననుసరించి మకారపరకతయందే కాక నకారపరకతయందు నిట్టిస్థితి నూహింప వలసియున్నది. నకారము పర మైనపుడు సయితము ద్రుతమునకుఁ బూర్ణబిందు వగు నని యీవ్యాఖ్యయుఁ బేర్కొనలేదు. వఝులవారు నకారము నిట (వ్యా.సం.స. 293) నప్పకవి చేర్చుటను దిరస్కరించిరి. అప్పకవికి ముందు రామన చెప్పెను. అతడు 'కచటతపవర్గము' లనెను. అపుడు తవర్గపంచమ మగునకారము పర మైనపుడును బిందువు రావచ్చును. అప్పకవి బిందువును జెప్పలేదు. కానీ ప్రాస చెప్పెను. మన కొకటి యంగీకార్యమే. కాని యాయప్పకవి యీరీతికవి ప్రయోగమునే యటఁ జూపలేదు. నన్నయప్రయోగము నాతఁడు పరిశీలింపలే

www.mohanpublications.com
దనుటకంటె నాతఁడు చూచినప్రతిలో నిట్టిపాఠము లేకపోవలయు నని యూహింపఁదగు నేమో.

ఇంతకు నిట విచిత్ర మే మన నప్పకవీయమునం దీగజబమలముందఱి ద్రుతమునకు బిందు వగుటను నిరూపించినపద్యములకుఁ బిదప 'అనునాసిక ప్రాసలక్షణలక్ష్యములే మఱల నించుక మార్పులతోఁ బంచమాశ్వాసమున 159,160,161 పద్యములుగాఁ గన్పించుచున్నవి.

**తమకుఁ దాము ద్విత్వంబు లై తనరునవియుఁ,**
**బూర్ణబిందులు డాపలఁ బొరయు నవియుఁ**
**గలసి యనునాసికప్రాసము లనుపేర,**
**నమ లమరుఁ గావ్యముల యందుఁ దమకు దాము.** (అప్ప. 3. 340) అని చెప్పఁబడినయనునాసిక ప్రాసలక్షణ మిటఁ బంచమాశ్వాసమున

**తమకుఁ దాము ద్విత్వంబు లై యమరునవియు**
**బిందువులు డాపలను వెలుగొందునవియు**
**నొక్కరూపంబు పూర్వప్రయోగసరణి**
**నమలు ప్రాసంబులకు నిల్చుఁ దమకుఁ దాము.** (అప్ప. 5. 159) అను నాకారమునఁ బ్రత్యక్ష మవుచున్నది. ఇంచుక మార్పు. కాని యర్థమున భేద మధికము. 'ఒక్కరూ పయి' యనుటలో బిందువు నకారముగను (నకారపరకత్వమున), మకారముగను (మకారపరకత్వమున) మాఱిపోయి యేకరూపతను – భేదము లేమిని – అభేదత్వమును బొందు నని యిటఁ జూపినవే (3. 341. 342) లక్ష్యములు, ధాత న్నాభిని, భక్తి మ్మురహసంహరు' నను రీతిగాఁ గాననవును. పైని జూపిన ఇచ్చెం మహీసుతు (158) అనుదానికి ఇచ్చె మ్మహీ సుతు ననుపాఠాంతరము చూపఁబడినది. కానీ ధాత న్నాభిని, భక్తి మ్మురసంహరు ననువానికి మాత్రము పాఠాంతరము లిటఁ జూపబడలేదు. (వావిళ్ల. 1966. పుట. 327)

తృతీయాశ్వాసమందుఁ దాఁ జెప్పినలక్ష్యములను మార్పుచేసి చూపుటలో నప్పకవి తనయభిప్రాయమును మార్చుకొనె నేమో. అయిన నీస్థలమునఁ గూడ బైనన్నయప్రయోగములు చూపలేదు.

www.mohanpublications.com

ఈవిరోధమునుబట్టి యప్పకవీయానుసారముగా నేనిర్ణయమును జేయుటకు వీలు లే దని మాత్ర మిప్పటికి గుర్తింపవలసియున్నది.

అప్పకవి నకారమును జేర్చ నక్కఱ లే దనుటకుఁ గారణముగా వఝలవారు ధాత న్నాభిని, సాన్నిధ్యము, సన్నుతి అనియు నుండఁదగును గదా ( వ్యా.సం.స. 293) యనిరి. తమ్ములను భక్తి మ్మొర – అని చూపిన నిదియుఁ జెప్ప నక్కఱ లేదు గదా యని యప్పకవి యెంచి తనయభిప్రాయము మార్చుకొనె నేమో. అప్పకవి యిట్టిప్రాసను బ్రయోగించినట్లు గానరాదు.

ఇంకఁ బంచమాశ్వాసమున ద్విత్వయుక్తమును బిందుపూర్వకమును ఒక్కరూపయి – యని చెప్పినభావమే యహోబలునిచేతిలోఁ బడి 'కేచి ద్వదం త్యభేదత్వ మనుస్వారమకారయోః' అని యభేదత్వముగా మాఱిన దని నిర్ణయింపఁదగు నేమో.

8. రంగకవియుఁ బైప్రయోగములందు బిందువునే చూపెను. (ఘం. 300) కానీ యిట బిందుపాఠము గాక 'కు మ్మొనసి' యనురీతిగా మకార మయిన పాఠమే కానవచ్చుచున్నది. (వావిళ్ల. 1992 పుటలు79–80) బిందువే కల దను పక్షమున సమన్వయ మెట్లు?

'రహిని బ్రాసాక్షరాదివర్ణంబు గిలుక నమరియుండిన నది బిందు వగుచు బిందువర్ణములఁ జేరి ప్రాస మై వన్నె కెక్కు'. (ఆనంద. 3. 39) దీనితాత్పర్యము మూఁడుచరణములప్రాసాక్షరములకు మొదటియక్షరములకు సున్న యుండి ఒకయక్షరానకు వలపలగిలక వుంటే అదిన్నీ సున్న గలయక్షర మై ప్రాసము చెల్లును' అని పేర్కొన్నది. దాదాపుగా నీలక్షణము ఛందోదర్పణాభిప్రాయానుసారియే యనవచ్చును. (ఛం. 1. 51)

ద్రుతము పూర్ణబిందు వై, సహజపూర్ణబిందువు ముందు గలయదే యక్షరముతోఁ బ్రాస చెల్లవలయును.

అమ్మనీంద్రునివాసశక్తి – చే సెంమహానదులు అని చూపినచో నిట ద్రుతమునకుఁ బూర్ణబిందు వయిన దన్నను మిగిలినప్రాసస్థలములలో బిందు పూర్వకత యెక్కడిది. అందుకై యీవ్యాఖ్య "కంమ్మనిలతాంతములకు కుం మ్మొనసి వంటి లేఖనసంప్రదాయమును బురస్కరించుకొని లక్షణము చెప్పిన ట్లున్నాఁడు.

www.mohanpublications.com
ఏ మయినను కుం మొనసి అనుపాఠమె తదభిప్రేత మనుటలో విప్రతిపత్తి లే' (300) దన్నది. అట్టిసంప్రదాయమునుబట్టి లక్షణము చెప్పియుండు ననుటంబట్టి యట లక్ష్యములందు కంమ్మని అనురీతివ్రాఁత లే దని స్పష్ట మవుచున్నది. అస లిట మకారములు మాత్రమే యుంట గమనించితిమి గదా.

ఇందులోఁ గూడ గొంత విరోధము. లేఖనసంప్రదాయమునుబట్టి 'కం మ్మని కుం మ్మొనసి' అని ముందుగా రెండుచోట్లను సున్నపై మకారద్విత్వమును జూపిన దీవ్యాఖ్య. కమ్మని అనుచో ద్విత్వమకారము సహజమే. కాని కుం మ్మొనసి యనుచో ద్రుతమునకు బిందు వైనఁ గావచ్చును. కాని మీఁదిమకారమునకు ద్విత్వ మెట్లు వచ్చును? ఇంక 'కున్+మొనసి' అని యుండఁగా ద్రుతమునకు మకార మయి 'కు మ్మొనసి' అని కాఁగా లేఖనసంప్రదాయము ననుసరించి ముందు బిందువు వ్రాయవలె. ద్రుతమునకు మకార మగుట యన్న దంగీకరించినపు డట నీలక్ష్య లక్షణములందు రెండింట లేని 'కం మ్మని' అనురీతి లేఖనసంప్రదాయమును బ్రస్తావించుటయే వ్యర్థము కదా.

ఇట 'కుం మ్మొనసి' అని ద్విత్వపాఠమునే చూపి విధేయ మయినను కుం మొనసి (ఇట మకారము ద్విరుక్తము కాదు) అనుపాఠమే తదభిప్రేత మనుట విరుద్ధము కాదా.

కాఁగా మొదటఁ జూపినచోట నచ్చుపొరపా టనియు 'కుం మొనసి' యనియే వ్యాఖ్యాభిప్రాయ మనియు నూహింతమా? అయినను నిర్దుష్టము కాదు. సహజ బిందువు (పైవర్ణము)నకును ద్రుతమున కయినబిందువు(పైవర్ణము)నకును బ్రాస చెల్లు నని గదా యిట లక్షణము. బిందువులు సరిపోయినవి. కాని 'కం మ్మని కుం మొనసి' అనుచో ద్విరుక్త మైనమకారమునకు ద్విరుక్తము కానిమకారముతోఁ బ్రాస యెట్లు? ఇట నావిషయమే చెప్పఁబడలేదే? ద్విత్వాద్విత్వములకుఁ బ్రాస చెప్పుట గానరాదు.

ఇట్లే రామనపద్యమునందు తమ్మి, యిమ్మగుకొమ్మ దాల్చెం మురారి – యనుచో నంతకు ముం దిట్టి ప్రాసము (అప్పకవి చెప్పినయనునాసికప్రాసము) చెప్పినట్లు గానరాదు. రామనయు నటఁ బేర్కొనలేదు.

కమ్మని అనుచో కం మని యనురీతిగా నుండుట లేఖనసంప్రదాయముగాఁ

www.mohanpublications.com
జూపినచో కం మని– కుం మొనసి యనుచోఁ బ్రాసము కుదుర్పఁదగును. భారతమున వ్రాఁతప్రతులం గొన్నింట 'కుం మొనసి' యని యుంట యీరీతిలేఖన సంప్రదాయము ననుసరించినదే యని యూహింపవచ్చు. కావున దాని నితరముల వలెనే కమ్మని, కంమ్మని అని వ్రాయుట లక్షణబద్ధము గాదు. ప్రమాణీకరింప నక్కఱ లేదు గూడ. (లోకంబు లెల్ల నుండు నెంమితోడ (ఛందో. 1.32)

కానీ లక్ష్యములందు 'కంమ్మని' అని కానీ 'కంమని' అనురీతిగాఁ గాని గ్రంథమునందుఁ గానరాదు.

గ్రంథములం దున్నపాఠము ననుసరించినచో 'కు మ్మొనసి' యనుచో సయితము బిందువు లేదు.

'కమ్మనిలతాంతములకు మ్మొనసి' యనురీతిగా మకార మున్నచో మాత్ర మిట లక్ష్య మెట్లు సమన్వయింపఁబడు నన్నది ప్రశ్నయే.

కన్ దోయి – 'చల్లగా నిటఁ గందోయి', బంధ మగు కృష్ణుఁ డుదయించినన్ ధరిత్రి' యనుచో నం దొకచో ద్రుత మట్లే యున్నది. ఈద్రుతపూర్వవర్ణమునకు బిందుపూర్వవర్ణముతోఁ బ్రాసచెల్లింపఁబడినది. (ఆనంద. 3.40,41.) వేళం బలరాముడు చేముసలంబున (42) అనుచో బిందువు గాఁగా సాధారణముగ లక్షణానుగుణముగఁ జెల్లినది. ద్రుతమునకు బిందు వై ప్రాస మగు నని లక్షణము. బిందువు గాకయుఁ బ్రాస చూపఁబడినది. ఛందోదర్పణమందే చూపుట విశేషము. ఐనచో నివి యచ్చుపొరపాటు లనియు నం ధరిత్రి, కందోయి యని యుండవలయు నని దిద్దుటా? లేక బిందువు రాకయు ద్రుతముతోఁ బ్రాస యంగీకరించుటా. 'కుం మొనసి' అనుచో బిందువు చూపుటా? లేక ద్విత్వమే చూపుటా? బిందువు వ్రాసిన నీరీతిప్రాస మీగ్రంథకర్త చెప్పలేదు. మకారమునా విధింపలేదు.

ఇ ట్టీలక్షణము నిర్ణాయకముగా లేదు.

ఈయనునాసికప్రాసవిశేషము నప్పకవి పేర్కొనెను. అతనికి ముందు గానీ పిదపఁ గాని లాక్షణికు లీలక్షణమును బేర్కొనినట్లు గానరాదు. అప్పకవీయము నందు సయితము స్థలాంతరమునఁ దనయభిప్రాయమును మార్చికొనినట్లు గాన వచ్చుచున్నది. కనీసము నన్నయప్రయోగము నుదాహరించిన బలముగా నుండెడిది.

www.mohanpublications.com

కాఁగా నహోబలుఁడు చూపిన వి.వి.లక్షణము ననుసరించియు నిట మకారపాఠమే యుచిత మని భావింపఁదగు.

మకారపరకతలో ద్రుతమునకు బిందువు వచ్చు నని పూర్వలాక్షణికులు చెప్పిరి. ద్రుతమునకు బిందువు చేయుటయు నాబిందువునకు మకారము చేయుటయు ననవసరగౌరవ మగు ననుట యథార్థము.

కావుననే సూరియుఁ బ్రౌఢవ్యాకర్తయును ద్రుతమునకే సరాసరి మకారమును విధించిరి. భాషయం దున్నయాయాశబ్దములస్వరూపమును సాధ్య మైనంతలాఘవ మగుమార్గములో లక్షణము చేయుట లాక్షణికులకర్తవ్యము. అంతే కాని యది యాశబ్దమునం దావర్ణమునకు స్వభావసిద్ధమా? కాదా యనురీతిగాఁ జారిత్రక మైనచర్చలోఁ బ్రవేశింపవలసినయవసరము లేదు.

కావున స్వభావసిద్ధము కాకపోవచ్చును. కాని ప్రయోగానుగుణముగా ద్రుతస్థానమున మకారము గానవచ్చుటచే ద్రుతమునకు మకారము విధించుటలో నెట్టియసామంజస్యమును లేదు. ద్రుతమునకు మకారము విధింపఁబడినదీనిని మకారమునకు ద్విత్వముగా ఘం. సమన్వయించుట (34) సరి గాదు.

నన్నుఁ గన్న మీఁద మ్మఱియు భయమ్ము గలదా (పాం. 5. 141) అమ్మఖవాజి – మేము మోవ మ్మని వెట్టి (జై. 7. 145) మున్నగురీతిగా నీలక్షణమితర ప్రయోగములందును గాననవుచున్నది. ఈయొక్కచో మాత్రము స్థిరపరకబిందువు గల దని చెప్పుటకంటె నకారమునకు మకారము విధించుట ప్రయోగానుగుణ మైయుండును.

కావున నీవిధాన మవసరమే.

సూరిసూత్రానుసారముగాఁ గూడఁ 'బ్రాసంబున' అనుదళము లేకుండుట యుచితము.

తత్త్వ. ఈయాదేశము వికల్పముగాఁ జెప్పుట యుచిత మన్నది. (53) కానీ యీలక్షణము ప్రయోగప్రదర్శనార్థము మాత్రమే, కాని యట్టిప్రయోగములు చేయ ననుమతించునది కాదు గావున 'కానంబడియెడి' నని చెప్పఁదగు నని (340) ఆం.వ్యా.వి. పేర్కొన్నది. కాని యిట్టియెడల సూరిప్రయోగమును విరుద్ధ మవును. సూరి విభాష యనియే పేర్కొనె. అ ట్లనుట దోషము గాదు.

www.mohanpublications.com

కావున సూత్రము త్యాజ్య మనుట యుక్తము గాదు. కాని సూరి సూత్రాను సారముగ 'ద్రుతంబునకు మకారంబు పరం బగుచో మకారంబు విభాష నగు' నని యించుక మార్పులతోఁ జెప్పుకొనుట యుక్తము.

## నిగాగమమునకు బిందువు

**సమా. 13. గుణవాచకంబులు కొన్నింటినిగాగమంబునకుఁ బరుషంబు పరంబు లగునపుడు బిందు వగు.**

గుణవాచకము లగునల్లాదులలోని కొన్నింటికిఁ గర్మధారయసమాసమం దైన నిగాగమమునకుఁ బరుషములు పర మైనపుడు బిందు వగు నని సూత్రము నర్థము. కమ్మని+తేనె యనుచో నట్లు బిందువు రాఁగా కమ్మఁదేనె, కమ్మందేనె యని యవు నని సూత్రకర్త చూపియున్నాఁడు.

ఈలక్షణమందలియసమగ్రతను గూర్చి వ్యాఖ్యలు కొన్ని వివరించినవి. కమ్మ+ని+తేనె యని యుండఁగా నిక్కున కీసూత్రము బిందువు చెప్పినది. కావున బిందువు రాఁగా, కమ్మ +ం(ఁ)+తేనె అని యగును. మీఁదిపరుషమునకు సరళ మె ట్లయినది? అది యీసూత్రము చెప్పుట లేదు.

ఇట సుబో. 'బిందువు నిగాగమస్థానమున వచ్చిన దగుటచేఁ బరముగా నున్నపరుషములకు సరళాదేశము మున్నగుకార్యములు జరుగుట గ్రహించునది' (192) యన్నది. బిందువు నిగాగమస్థానమున వచ్చుటకును బైపరుషము సరళ మగుటకు నెట్టిసంబంధము గలదో యీవ్యాఖ్య స్పష్టము చేయలేదు. పైఁగా సరళాదేశము మున్నగుకార్యము లన్నది. ఆమున్నగునవి యేమి? సంశ్లేషమా? కమ్మ ద్దేనె యనియు నవునా? అట్టియెడల నిగాగమమునకు బిందువు చెప్పుట కంటె ద్రుతత్వమును జెప్పుకొనుట శ్రేయము గదా?

మొత్తముమీఁద సరళాదేశమును సాధించిన సుబో.మార్గము యుక్తముగా లే దనియే నిర్ణయింపవలసియున్నది. ఈసుబో. యభిప్రాయమును విమర్శించుచు తత్త్వ. ఈనిగాగమము ద్రుతము గాకుండుటచేతనే బిందువు విధించుకొనవలసి వచ్చినది గావున సరళాదేశము నట్లు సాధించుట సరి కా దని చెప్పుట యుక్తముగా నున్నది. (సర్వ. 192)

www.mohanpublications.com

కు.పం. ఈనిగాగమము ద్రుతము గా దని స్పష్టము చేసి, 'కాఁగా మీఁది పరుషములకు గసడదవాదేశము రావచ్చు' (108) నని గసడదవాదేశముగా సమర్థించినది. తెల్లదమ్మి, వెలిదామర, ఒండుగడ, నలుగడలు ఇత్యాదిగా గర్మధారయసమాసమున గసడదవాదేశము కన్పించుచునే యున్నది. కమ్మనిదేనె అని గసడదవాదేశము చేసి యాపిదప బిందువు చేసిన కమ్మందేనె అనురీతి రూప మగు ననుమాట నిజమే. ఇట గసడదవాదేశము నిత్యమా? కమ్మంతేనె యనురూపము లేదు గదా. నిత్యమే యన్నచో గమ్మనితేనె అనురూప మసాధువా? కమ్మనిదేనె యనురీతిగా నిగాగమముపైని గసడదవాదేశమును బ్రమాణీకరించు ప్రయోగ మున్నదా? బిందు వుండుచో సరళము నియతముగా నుండుటయు నిగాగమము నిలుచుచో న ట్లుండకుండుటయునుబట్టి యిట గసడదవాదేశ మయిన దని నిర్ణయింప రా దనియే చెప్పవలెను.

ఘం. నిగాగమమునకు ద్రుతత్వము లేదు గావున ప్రౌఢ.సమాస.36 చే సరళాదేశ మగు ననుప్రక్రియ గ్రాహ్య మన్నది. (158) ఆచ్ఛికసమాసములందు అనునాసూత్ర మెట్టివికారముల నైనను సాధింపఁగలదు. అట్టియెడల సరళాదేశమె యన నేల? నిగాగమమునకు బిందువు సయితము సమాస.36 సూత్రముచేఁ జేయఁదగును. అపు డీసూత్రము వ్యర్థము. బిందువు చెప్పెను గావున నీసూత్రము చేతఁ జేయుటయు, సరళాదేశము చెప్పలేదు గావున 36సూత్రము నాశ్రయించుటయు జరిగిన దనుట స్పష్టము. అట్టియెడల సరళాదేశము చెప్పకపోవుట లోప మనక తీఱదు. సమాస. 36 సూత్రముచేతనే సరళాదేశము చేయవలయు నని సూత్రకర్తయును దలఁచియున్నయెడల నీబిందువును గూడఁ జెప్పెడివాఁడు కా దనవచ్చును.

కాఁగా తత్త్వ. సర్వ. లు పేర్కొన్నట్లు నిగాగమమునకు బిందువుతోపాటు మీఁదిపరుషమునకు సరళమును జెప్పుకొనుట యొకమార్గము.

సరళాదేశమును జెప్పకుండుటయే గాక యిం దింకొకలోపము గలదు. కొన్నింటినిగాగమంబునకు బిందు వగు నని సూత్రించినాఁడు. ఇట కమ్మందేనె అనున దొక్కటే చూపెను. నిగాగమమునకు బిందువు వచ్చుకొన్నింటిలో నిది యొకటి. ఇట్టియెడల బిందు వగు ననుటవలన బిందువు నిత్యముగా రావలసియుండును. అనఁగా కమ్మఁదేనె యనియో, కమ్మందేనె యనియో మాత్రమే

www.mohanpublications.com
రూప ముండవలయుఁ గాని కమ్మనితేనె యనురీతిరూప ముండుటకు నవకాశము లేదు. ఇట లక్ష్యములందును సూత్రకర్త బిందువు రాని కమ్మనితేనె యనురూపమును జూపియు నుండలేదు.

నిగాగమమునకు బిందువు వచ్చుగుణవాచకములు కొన్నింటిలో కమ్మశబ్దము నిటఁ జూపుటచే దీనికి ఉత్తరపద మే దైనను నిగాగమమునకు బిందువు రావలసి యుండును. కమ్మనికూర – కమ్మఁగూర, కమ్మంగూర యని కావలెను. 'అగు' ననియే యీతఁడు భావించినట్లున్నది. కమ్మ – కమ్మగూర మొ. (శ.ర.) దీని కప్పకవిలక్షణ మాధార మనఁదగును. 'జగతి చప్పనికూరకు జప్పఁగూర చనను చక్కనిచాయకు జక్కఁజాయ (అప్ప. 5. 168) ఈయప్పకవిలక్షణము సరి గా దని వఝలవా రందురు. (వ్యా.సం.స. 1223) (చూ.బా.సూ.)

కానీ కమ్మనితెమ్మెరలు (నీలా. 1. 4) కమ్మనిపసిఁడిటంకముల (విక్ర. 6. 44) (విజ. 1. 70) (సూ.ని.) అని కమ్మశబ్దము పైని గూడ నిగాగమమునకు బిందు వెల్లెడలఁ గానరాదు.

తెల్లంగలువ, నల్లంగలువ మున్నగురీతిని సయితము ప్రబంధములందుఁ జూపట్టలేదు. అని వఝలవారు (వ్యా.సం.స. 1224) పేర్కొనిరి.

కావునఁ గొన్నింటినిగాగమంబునకు బిందు వగు ననుట సరి కాదు. కొన్నింటి కైనను నిగాగమమునకు బిందువు నియతము గాదు. కొన్ని యని చెప్పెను గాని కమ్మందేనె యనుప్రయోగ మొక్కటి యిచ్చెను. ఇట్టి వింకను గల వేమో పరిశీలింపవలె ననఁగా నిట్టివి మిక్కిలి క్వాచిత్కము లనుట స్పష్టము. 'కొండొకచో' నని చెప్పుట సమంజసము.

ఇట్టియెడల నిగాగమమునకు బిందువు విధించుటయు సమగ్రము కాదు. కావున 'నుగాగమంబు చూపట్టెడి' నని నుగాగమమును బ్రత్యేకముగా విధించు కొనుటయే యుక్తము.

కానీ యిట్టి యొకటి రెండు ప్రయోగములకుఁ బ్రత్యేకవిధానము ననవసరము. 'గుణవచనంబు లగు....నిగాగమంబు బహుళంబుగా నగు' నను బాల. (సమా. 12) లక్షణమునందలి బహుళశబ్దముచే నన్యకార్యముగాఁ గొండొకచో నుగాగమము గల దని చెప్పుకొనుచో నీరూపము సిద్ధింపఁగలదు. 'కమ్మన్దేనె' యనురీతి సంశ్లేష మనిష్ట మగుచో నాదేశసరళసూత్రమందలివిభాషపదముచే నివారించుకొనవచ్చును.

www.mohanpublications.com
బహుళపదముచే సంగ్రహింపఁబడవలసిన దగుటచేతను బాల.లో స్పష్టముగా జెప్పబడియుండమిచేతను స్పష్టతకై యీసూత్ర ముపకరించు నని చెప్పుకొంద మన్నను నీలక్షణము సమగ్రముగాఁ జెప్పఁబడలేదు గదా. కావున కమ్మందేనె యనురీతిరూపములను బరిచయము చేయుటయే యీలక్షణమునకుఁ బ్రయోజన మగుచున్నది.

## నవర్ణకము - బిందువు

**సమా.14. గుణవాచకంబు క్రియావిశేషణం బగుచో నొక్కెడ నవర్ణకంబునకు బిందువు గానంబడియెడి.**

నల్లాదిగుణవాచకములు క్రియావిశేషణము లగుచో వానిపైని నవర్ణకమునకు బిందు వగు నని యీసూత్రము చెప్పుచున్నది.

చక్కన+గ - చక్కంగ నని యవును.

సర్వ. 'పూర్వసూత్రమునందు చెప్పికొన్నట్లే యిచ్చట గూడ బిందువు మీది పరుషము సరళ మగు నని చెప్పుకొనుట యవసర (193) మన్నది. తత్త్వ.యు నిట్ల తలఁచినది (208). ఈవిమర్శ సమంజసము గాదు. చక్కన యనుదానిపై బాల. క్రియ. 115సూత్రముచే 'కాను' రాఁగా, చక్కన+కాను అని యుండఁగాఁ 'బ్రథమమీఁదిపరుషంబుల' కనుసూత్రమునందలిబహుళపదముచే 'గ' కారము నిత్యముగా వచ్చును. కావున చక్కనగా - చక్కనగ అని యగును. (ఘం.159) కావున గసడదవాదేశమువలన నిట సరళము నిత్యముగా వచ్చుచుండుటంజేసి యిచ్చోట మాత్రము సరళాదేశమును బ్రత్యేకముగా విధింపవలసినయవసరము లే దని గ్రహింపవలెను.

అవుఁ గాక, యీవ్యాఖ్య తలఁచినట్లు నవర్ణకమునకు బిందువుతోపాటు పైపరుషమునకు సరళాదేశమును విధించు నందము. అట్టియెడల 'సూత్రమునందు 'ఒక్కెడ' అనుటచేత బిందువు రానిరూపము కూడ నుండవచ్చును. అపుడు చక్కనగ చిక్కనగ మున్నగువిధముగా నుండవచ్చు' (193) నని యీవ్యాఖ్య పేర్కొన్నది. మఱి యొక్కెడ ననుటచేత బిందువు రానపుడు పరుషమునకు సరళమును రాదు గదా. అట్టియెడల చక్కనక చిక్కనక అని పరుషమే యుండవలసియుండఁగాఁ

www.mohanpublications.com
జక్కనగ – అనురీతిని సరళ ముండుట యెట్లు? అట్టియెడలఁ 'బైపరుషమునకు సరళ మగు ననియు నగుచో నొక్కెడ నవర్ణకమునకు బిందు వగు' ననియుఁ జెప్పవలసియుండును. అయినను సరళము చెప్ప నేల. అయ్యది బాల. సాధించి పెట్టినది గదా. గుణవాచకములపైనే కాక యితరము లగుక్రియావిశేషణములపైని గూడ నీసరళము నియతముగాఁ గలదు గదా.

కావున నిట సరళాదేశమును జెప్పవలసినయవసరము లేదు.

ఇట సర్వ. 'నుజ్యంతం బగునగుధాతువు క్రియావిశేషణంబుల కనుప్రయుక్తం బగు' నను (బాల.క్రియ.115) సూత్రమునుబట్టి కాన్ – కన్ అనునవి అనుప్రయుక్తము కావలయును. అప్పుడు చక్కన+కన్ అని యుండు (193) అని చెప్పినది. అది పొరపాటు. 115.సూత్రముచేఁ గాను అనునదే యనుప్రయుక్త మగును. కానీ 'కన్' చేరదు. 115 చే అనుప్రయుక్త మయిన 'కాను' అనునదే 'దానికి హ్రస్వంబు విభాష నగు' నను 116 సూత్రముచే హ్రస్వమును బొందఁ గ చక్కన+కను అని యగును. కావున కాన్, కన్ వేర్వేఱుగా ననుప్రయుక్తము లవు నని తలంపరాదు.

ఏ మెఱుంగమే యార్తి కడుపు చల్లంగఁ బలికి (ఆము.6.114). ఇట్టిప్రయోగము లరుదు గావున నీకార్య మొక్కెడఁ గానవచ్చు ననుట యుక్తముగా నున్నది. తెల్లంగ అనురీతి రూపములు లే వని వఝులవారును బేర్కొనిరి. 'ఒక్కెడ' నను నది యట్టిస్థితిని సమర్థింపఁజాలుచున్నది.

కానీ యీసూత్రరచనమును సమర్థవంతముగాఁ గానరాదు. 'గుణవాచకంబు క్రియావిశేషణం బగుచో' ననఁగా గుణవాచకము క్రియావిశేషణ మైనపు డెల్ల నవర్ణమునకు బిందువు వచ్చునా? 'కాన్' పర మైనపుడే యుదాహరించెను. ఈ నుజ్యంతం బగునగుధాతువున కీతఁడు లోపమును జెప్పియుండెను. ఒకవేళ దాని ననుసరించి 'కాను' లోపించినపుడు సయితము నవర్ణకమునకు బిందువు వచ్చునా? అట్టిస్థితి లే దనఁదగును. చక్క ముడిచికొని (సూ.ని.) అనుచో నవర్ణకమునకు బిందువు చేసి స్థిరపరకతలో బిందువు లోపించిన దనవలయునా? ఇంతప్రక్రియ యేల?

'నుజ్యంతం బగునగుధాతువు పరం బగునపుడు త్వార్థకనవర్ణకంబునకు' అని చెప్పవచ్చును.

www.mohanpublications.com

అట్లు గాక చక్కంజెట్టు – చక్కంజేయు అనురీతివానిని గూడ సంగ్రహించుట నుద్దేశించెనా? వఝులవా రిట చక్కంబడునె చక్కంబెట్టువాఁడనె (వ్యా.సం.స. 224) అనువానిఁ గూడ నుదాహరించిరి. కానీ చక్కంబడు, చక్కంబెట్టు అనుచో చక్క అనునది క్రియావిశేషణ మగుట యెట్లు? చక్కనగాఁ బడు, చక్కనగాఁ బెట్టు అనురీతిరూపము లున్నవా? ఈయవి శబ్దపల్లవములు. శబ్దపల్లవములలోని వర్ణవికారముల నెల్ల నీవ్యాకరణములు పేర్కొనలేదు. కాని యిట ద్రుత మాగమ మగుట గుర్తింపఁదగియున్నది. 'కేచి చ్ఛబ్దవిశేషా స్స్యుః క్రియాయోగే ద్రుతాన్వితాః అని వి.వి. పేర్కొన్నలక్షణమున కివి లక్ష్యము లనఁదగినవి.

నవర్ణకమునకుఁ బూర్ణబిందువు చెప్పినవాని కిట్టివి లక్ష్యము లనరాదు. 'కొప్పు చక్కన్ జేయుచు' అనుచో బిందువు లేదు. స్వరలోప మైనది. మీఁది పరుషమునకు సరళ మైనది. అయ్యది యీసూత్రమునకు లక్ష్య మగుట యెట్లు? చక్కంబెట్టు, చక్కంబడు అనువానివలె చక్కంజేయు అనునది యీసూత్రమునకు లక్ష్య మైన దనవలె. చక్కంజేయు లక్ష్యమే. కాని చక్కన్ జేయు అనునది లక్ష్యము గా దనుట సక్రమమా? చక్కంబెట్టు ఇత్యాదు లిట లక్ష్యము లగుచో మీఁది పరుషమునకు సరళాదేశ మగుట యెట్లు? కావున 'కాను' పరకతయందే యిట బిందు వని చెప్పుటయే సూత్రకర్తయభిప్రాయ మనవలసియుండును.

కానీ 'కాను' పరకతయందు మాత్రము నవర్ణకమునకు బిందువు చెప్పవలెనా?

'ఒక్కెడఁ గానంబడియెడి' ననుటచే నిక్కార్యము నిత్యము గా దని స్పష్ట మవుచున్నది. కాఁగా నవర్ణకమునకు బిందువు రానిచో రూపము చక్కనగా, చక్కనగ ననురీతి నుండవలయును. చక్కనగా (సీతారా. 3.55) నని యాధునిక ప్రయోగము మాత్రము సూ.ని. చూపినది.

'కానంబడియెడి' ననుటచే నీయది క్వాచిత్క మని చెప్పవలయును గదా. అట్టియెడల చక్కనగా ననురీతిరూపములు ప్రచురముగా నుండవలయునే. అట్టివి లేకపోవు టేమి? 'ఒక్కెడ' ననుటచే గుణవాచకము లన్నింటినవర్ణకంబునకును బిందువు లే దనవలె. అట్టియెడల నల్లనగా, తెల్లనగా ననురీతివే ప్రచురము లయియుండవలయును. అవియు నప్రసిద్ధము లైన వేమి? నల్లగా, తెల్లగా ఇత్యాదులలో నవర్ణకంబునకు ఖండబిందువునే యెల్లెడలఁ జూపియుండవలసినది.

www.mohanpublications.com
అట్టియెడల నల్లంగ, తెల్లంగ ననురీతిని బూర్ణబిందువు నప్రసిద్ధ మగుట విశేషము.

అనగా నల్ల యనునదే యిట విశేషణము. దానిపై 'కాను' అనుప్రయుక్త మయిన దన్నమాట. అందువలన నల్లనగ, నల్లంగ ననురీతిరూపము లప్రసిద్ధము లగుటయు సుసమన్విత మగును. అదే విధముగా చక్క – సుందరము, చక్కన – సుందరము అని చక్క అనునదే క్రియావిశేషణము గాఁగాఁ గాను అనుప్రయుక్త మయి చక్కగా అనురీతిని సిద్ధించును. చక్కంగ అనురీతిరూపములో బిందు వె ట్లన్నది యిటఁ బ్రశ్న మగుచున్నది.

సూ.ని ఇయ్యది క్రియావిశేషణ మగుచో ద్రుతాంత మైయుండు నని సూచించినది. 'చక్కగాఁ జూడక, అప్పు చక్కంగఁ దీర్చిన' అనువానిని గూడఁ జూపినది. చక్క నెదుట నిలువ మొ. ఇది యుక్తముగాఁ దోఁచుచున్నది.

కావున నవర్ణకమునకు బిందువు విధించుటకంటె ద్రుత మాగమ మగుట పేర్కొన్న బాగుండెడిది. 'క్రియావిశేషణము లగుచక్కాదులకుఁ గొండొకచో నుగాగమం బగు' ననఁదగును. చక్కంగ – చల్లంగ అనురీతిగా నిం కే మేని గల వేమో వెదకి వానిని జక్కాదులలోఁ జేర్చుకొనవచ్చును. చల్లగా గాలి వీచె ననుచో సూరి ఖండానుస్వారమును జూపలేదు. నుగాగమమును నియతముగాఁ జెప్పుట యుక్తము గాదు గదా.

## ఎల్ల – అవ్యయమా?

**7. సర్వపర్యాయం బైనయెల్లశబ్దమునకు సప్తమియు నసమాసంబున విశేష్యంబునకు ముందు ప్రయోగంబునుం జూపట్టెడు.**

ఇం దెట్టిసంధికార్యమును జెప్పబడమింజేసి యీయంశము సంధిపరిచ్ఛేదము నందుఁ జెప్పవలసియవసరము లేదు. శబ్దపరిచ్ఛేదమునఁ జెప్పవచ్చును. కానీ బాల.లో సంధిపరిచ్ఛేదంబునఁ బ్రస్తావింపబడినయంశమునకు విమర్శన మవుటచేఁ గాఁబోలును సూత్రకర్త సంధిపరిచ్ఛేదమునఁ జేర్చినాఁడు.

ఈసూత్రమున సూరియభిప్రాయములు రెండు విమర్శింపఁబడినవి. 1. సూరి 'సర్వపర్యాయం బైనయెల్లశబ్దంబు ద్రుతాంత మైనయవ్యయ' మని చెప్పఁగా దానికి సప్తమ్యంతప్రయోగము గల దని ప్రస్తుతసూత్రమందలిపూర్వార్ధము పేర్కొనుచున్నది.

www.mohanpublications.com
అనఁగా నిది యవ్యయము గా దని యీవ్యాకర్తయభిప్రాయము గావచ్చును. (ఘం. 23)

2. 'అసమాసంబున విశేష్యమునకు ముందు దీనికి ప్రయోగము లే' దని సూరి పేర్కొనఁగా నట్టిప్రయోగము చూపట్టెడు నని యిందలియుత్తరార్ధము పేర్కొను చున్నది.

సూరి ద్రుతాంత మవుటను బేర్కొనెను. ఈతఁడు ద్రుతాంతము కా దని పేర్కొనక పోఁగా నసమాసమున విశేష్యమునకు ముందు ప్రయోగము చూపుచో 'ఎల్లన్ శిష్యుల' నని ద్రుతాంతముగా నిచ్చెను. ఇట ద్రుతము లేనిచో నీయది సమాస మనుటకు వీలు గలదు. అ ట్లని యిది ద్రుతాంత మని నిరూపించునా? ఎల్లశబ్దముపైఁ జార్థకనుశబ్దము చేరిన (యువర్ణపూర్వకత్వము విభాష గావున యువర్ణము లేక) ఎల్లన్ అని యవును. అపు డది యసమాసమునందలి ప్రయోగ మనుట కెట్టియిబ్బందియు లేదు. కాఁగా 'ఎల్లన్ శిష్యుల' ననుప్రయోగము నిచ్చుటంబట్టి యిది ద్రుతాంత మనుసూరియభిప్రాయముతోఁ బ్రౌఢవ్యాకర్త యేకీభవించె నని తలంచుట కుదురదు. కానీ ద్రుతాంత మనుసూరి యభిప్రాయమును విమర్శింపమింజేసి ద్రుతాంత మనియే యీతఁడు తలఁచె ననవచ్చును. ఇది పైని స్పష్ట మవు.

దీనిం గూర్చి కు.పం. 'ఒకానొకప్పు డవ్యయము కాకయు నుండు నని క్రొత్తగఁ దెల్పుచున్నాఁ' (24) డన్నది. ఒకానొకప్పు డవ్యయ మగుట యన్నది యసంగతము. ఒకేశబ్దము కొంతసే పవ్యయమును, మఱి కొంతసే పవ్యయేతరము నవుట యేమి?

అస లింతకును బ్రస్తుతసూత్రమున వ్యాకర్త ద్రుతాంతము కా దని యెట్లు పేర్కొనలేదో యవ్యయము గా దనియు నట్లే చెప్పలేదు. అట్టియెడ దీనింబట్టి నిర్ణయించు టెట్లు? తత్త్వ. స్థలాంతరమున 'సూరి అవ్యయ మని తలంచె ననియు ప్రౌఢవ్యాకర్త శబ్ద. 86 సూత్రమున సర్వనామముగా నుదాహరించుటచేత సర్వ నామ మని భావించియుండు ననియుఁ (165) బేర్కొన్నది. కాని యీవ్యాకర్తయే శ.ర.లో నెల్లశబ్దమును ద్రుతాంత మైనయవ్యయముగానే స్వీకరించెను. ఎల్ల – ద్ర. సమస్తము. అంతే కాక యట 'ఇది యీయర్థమునందు ద్రుతాంత మైన అవ్యయముగా నుండియు ఎప్పుడును శబ్దమువలె ఎల్లయందున్ అని విభక్త్యంతము

www.mohanpublications.com
గాను ఎల్లcబోcటిబాలుcడు ఇత్యాదివిధమున సమస్తపదముగాను బ్రయోగింపబడుచున్నది. మఱియు - ఎల్ల వినగన్, ఎల్లన్ శిష్యులను ఇత్యాది ప్రయోగంబులును గానంబడియెడి' నని చెప్పెను. అందలియభిప్రాయమునే యీ సూత్రమునc జెప్పె నని స్పష్టమే కదా.

కాcగా మూల మనcదగినశ.ర.పంక్తుల ననుసరించి ఎల్ల అనునది ద్రుతాంత మైన యవ్యయమే యయ్యు, సప్తమీవిభక్త్యంతముగాc గూడc బ్రయుక్త మవుచున్న దన్నమాట. సప్తమ్యంతప్రయోగమునుబట్టి యిది యవ్యయము గా దనియే గ్రంథకర్తయభిప్రాయ మగుచో 'నసమాసంబున విశేష్యంబునకు ముందు ప్రయోగంబు చూపట్టెడి' ననుమార్గములోనే సూరివాక్యమున నెల్లశబ్దం బవ్యయము కా దనియే సూత్రించి సప్తమ్యంతప్రయోగము లక్ష్యముగా వివరించెడువాcడు. కనీస మిట వివరణమం దైనను సప్తమ్యంతప్రయోగమును జూపిన పిదపc గూడ సపమ్యంతతనుబట్టి యిది యవ్యయము కా దని పేర్కొనలేదు. ఎల్లన్ అనునది యవ్యయమే యగుచో సప్తమీవిభక్తిలో రూప ముండుట యెట్లు? అదియే యసాధారణలక్షణము.

ఇట సర్వ. 'ఎల్లన్+అనుదానిపై అందు ప్రత్యయము చేరినను ఇతరవిభక్తులు చేరుట కవకాశము లేదు. కావున నది యవ్యయమే. సంస్కృతమున చిరమ్, చిరేణ, చిరాత్ అనుమూcడురూపములతో నున్నరూపము నవ్యయముగానే పరిగణించుట పరిపాటి (110) యని యభిప్రాయపడినది. మూcడే యేమి చిరస్య - చిరాయ యనురీతిగాను గలవు. కానీ యవి చిరశబ్దముపై వివిధ విభక్తులు చేరుటచే నేర్పడినరూపములు కావు. చిరమ్. చి+రమున్ - బహుకాలార్థే. చిరస్య - చిర మస్యతి అప ణ్యత్. చిరాత్- చిర మతతి అత క్విప్. చిరేణ-చిర మయతే అణ్. చిరేణ - చిర+ఏ కృ (శబ్దస్తో.) అనురీతిగా నాయావిభక్త్యంత ములుగాc గన్పించినను నయ్యవి యాయావిభక్త్యంతములు గావు. వానిస్వరూప మన్యథా సిద్ధము. కావున వానితోc బోల్చి అందు అనుసప్తమి చేరినను, ఎల్లయందు అనునది యవ్యయమే యగు నని నిర్ణయించుట సమంజసము గానేరదు. ఇట్లు విభక్తులు కొన్ని యేని చేరువాని నవ్యయము లనరా దని (సంజీవనీవ్యాఖ్య. (823) స్పష్టము చేసినది.

ఇంక దీనియవ్యయత్వమునకు బాధక మగునంశము ఎల్లయందు

www.mohanpublications.com
ననురూపము. అది యె ట్లేర్పడుచున్నదో చూడవలె.

ఎల్లన్+అందు అని యుండఁగా 'అచాం సన్ధౌ' అను వి.వి.వాక్యముచే ద్రుతము లోపించి, యడాగమము రాఁగా, ఎల్లయందు అని యగును. అని కు. పం. (24) పేర్కొన్నది. ఇది సంగతము గాదు. అచట 'సంధౌ' యనుదానికిఁ బరస్వరైకాదేశరూప మైనసంధి యవునపుడే ద్రుతము లోపించు నని యర్థము. నన్నున్+అడిగె ననుచో నట్టిసంధి యవునపుడు ద్రుతము లోపించి, 'న న్నడిగె" నని యవును. సంధి వైకల్పిక మవుటచే సంధి లేనపుడు ద్రుతము లోపింపదు. మీఁదియచ్చుతోఁ గలిసి 'నన్ను నడిగె' నని యవును. ఆకారిక యిటఁ బ్రవర్తింప వలయు నన్న 'ఎల్లందు' అనురీతిగాఁ బరస్వరైకాదేశ మవుసందర్భముననే. అట్టిసంధి యిట రాదు. ఇఁకాదులలోఁ జేరమింజేసి 'చూడన్+అయితి' ననుచోటవలె నిటఁ గూడ సంధి లేదు. సంధియే లేదు కావున 'అచాం సంధౌ' యనుకారికచే ద్రుతము లోపింపదు. (సంధి యవుచున్నను బాల.లో నాకారిక యుపయోగింప రా దని గ్రంథాంతరమున స్పష్ట మవు. కావున ఎల్లన్+అందు – ఎల్లనందు అని కావలసియుండునే కాని 'ఎల్లయందు' నని యవుట కుదురదు. సంధి లేనపుడు సయితము ద్రుతము లోపించు నని యాకారికకు విపరీతార్థము చేసినచో నన్ను యడిగె, హరికి యిచ్చె, ఇఁక యేమి, చూడ యయితి, ననురీతిగా ద్రుతప్రకృతికము లన్నింటిపై నిట్లు యడాగమముతోఁడియపరూపము లేర్పడవలసివచ్చును. కాఁ గా నెల్లయందు ననురూపము నీవ్యాఖ్య సాధించినమార్గము సరి కాదు.

కు.పం. పైకారికను గాక తదుత్తరార్థ మగు 'క్వచిత్ప్రత్యయయోగే అపి త థాత్వ మభిధీయతే' అనునది చూపినను గొంత యుక్తముగా నుండెడిది. క్వచిత్ప్రత్యయయోగే అపి అనుదానికి వ్యా.సం.స. విలక్షణవ్యాఖ్య చేసినను నహోబలుఁడు మిక్కిలియున్ అనునదే యుదాహరించెను. కావునఁ దదనుగుణము గా నిట నందుప్రత్యయయోగమున ద్రుతలోపము చేయనగు. ఇట సంధి యవు నపుడే యనునియమము లేదు గావున నిబ్బంది లేదు.

అయినను నిందు వి.వి. కారికచే నీకార్యము చేయఁబూనుటయే యుక్తము గా దనవచ్చును.

ఇంత శ్రమయు నే లని సుబో. 'ఇయ్యది ద్రుతాంతము కా దనియు ప్రౌఢ. వ్యాకర్తమత మని చెప్పవలసియున్న' (31) దన్నది. ఎల్ల+అందు – ఎల్లయందు

www.mohanpublications.com
అని యవుటలో నవరోధ మేమియు లేదు. కానీ యిది ద్రుతాంతము కా దనియుఁ బ్రౌఢవ్యాకర్తమతముగా నెట్లు గుర్తించుట? అందు కాధార మేమి? ద్రుతాంత మనునభిప్రాయమును గూడఁ దిరస్కరించుటయే సూత్రకర్తతాత్పర్య మయినచో నాయంశమును సూత్రమందుఁ గాకున్నను వివరణమం దైనను బేర్కొనకుందునా? ఈసూత్ర మారంభ మైనదే యందుకుఁ గదా. పైఁగాఁ బ్రౌఢ.కు ముందు వ్రాసి (పిదప ముద్రింపించి)న శ.ర.లో సుబో. పేర్కొన్నయభిప్రాయము సూత్రకర్తకు లే దని గుర్తింపఁదగును.

ఎల్లయందును రూప మె ట్లగునో సూత్రకర్తయు సూచింపలేదు. ఇంకఁ గొన్ని వ్యాఖ్య లిందలి'యందు'శబ్దము విభక్తియే కా దని పేర్కొన్నవి.

అందు అనుసప్తమీప్రత్యయమే కాక స్వతంత్ర మగుపదమును గలదు. కావున ఎల్లయందు అనుచో అందు అనుపదమే యున్న (38) దని తత్త్వ. పేర్కొన్నది. ఎల్లన్ అనుదానికి అందు అనుపదముతో సమాసము కాఁగా, ద్రుతము లోపించి యడాగమముతో ఎల్లయందు – అని యైన దని స్పష్టము చేసినది సర్వ. (110) సుగమ. తత్త్వ.అభిప్రాయము ననుసరించినది. (21)

దీనివలన ఎల్లయందు అనురూప మవుటయు 'ఎల్లన్' అనునది అవ్యయ మవుటయు ననురెండంశములు సిద్ధించుచున్నవి.

కానీ ఘం.,తత్త్వ. చూపిన 'సాశ్ర యానాశ్ర యాపి స్యా త్త త్రార్థగతసప్తమీ' అనుకారిక ప్రకృతి నాశ్రయించినది ప్రత్యయ మనియు, స్వతంత్రముగాఁ బ్రయోగింపఁబడునది ప్రత్యేకశబ్ద మనియుఁ జెప్పుచున్నది. కావున నెల్లయందు ననుచో అందు శబ్దము ఎల్ల అనుప్రకృతిమీఁద నిల్చుటచే నిది ప్రకృతి నాశ్రయించి యున్న దనుట స్పష్టము. కాన ఎల్లయందు అనుచోటి'యందు'శబ్దము విభక్తియే కాని ప్రత్యేకపదము కాదు. ప్రత్యేకపద మన్నపక్షమున 'ఎల్లన్+అందు – ఎల్లనందు' అని కావలసియుండును. 'ఎల్లయందు' కాదు. (291)

పైయధర్వణకారిక 'అందు' అనుస్వతంత్రపదము కల దని నిరూపించుటలోనే తాత్పర్యము కలది. అనాశ్రయ మై, స్వతంత్ర మైనపద మున్నపుడు సామర్థ్యాను గుణముగా దానితో సమాసము చేయరాదా? సమాసము చేయుచో విభక్తి లోపించును. కావునఁ బ్రకృతిపై నిల్చినట్లు గానరావచ్చును. కాని సమాసము చేయుట కవకాశము లేకపోలేదు కదా.

www.mohanpublications.com

అందుకే కాఁబోలు నీవ్యాఖ్య పిదప, ఎల్లన్ అందు = ఎల్లనందు అనియే కావలెఁ గాని ఎల్లయందు కా దని పేర్కొన్నది. 'ఎల్లనందు' అని కావలసివచ్చు నన్నయిబ్బందియే లేనిచో నిచట అందు ప్రత్యేకపద మగుట కెట్టియవరోధమును లే దన్నమాట. ఇది సమాసముగా ద్రుతలోపముతో నీరూపమును సర్వ. సాధించుట గమనించితిమి. కావున నట సప్తమ్యంత మని చెప్పవలసినయవసరము లేదు.

తత్త్వ. పేర్కొన్నట్లుగా నిట ఎల్లచేత, ఎల్లకొఱకు, ఎల్లకు ననురీతిగా నితర విభక్తులతోడిరూపములు లే వనుట స్పష్టము. అట ఎల్లదానిచేత, లేదా ఎల్లవారికి ననురీతిగానే యుండును. కావున ఎల్లయందు అనునది విశేషస్థల మనుట నిర్వివాదము. ఇట్టియెడల ఇట్టి+దాని+అందు = ఇట్టియందు. ఇట్లె అట్టియందు (అర. 1.372) ఇట్టియందు (ఉద్యో. 1.287) (వ్యా.సం.స. 802) అనురీతిగా ఎల్లవానియందు, ఎల్లయందు ననురీతిగాఁ దచ్ఛబ్దలోపముచే నీరూప మేర్పడిన దని యూహించుటయు యుక్త మగుమార్గము కాకపోదు. 'ఇట్టియందు'వలెనె ఎల్లయందు. ఇ ట్లని, ఇట్టిచేత ఇత్యాదులవలె ఎల్లచేత ఇత్యాదిగా నుండవు. కాఁ గాఁ దచ్ఛబ్దములోపముచే నీరూపమును సమర్థించుటకు నవకాశ మున్నది. కావున నీయది సప్తమ్యంతమే యనవలసినయవసరము లేదు. అపు డెల్లశబ్దము నవ్యయత్వమునకు భంగము లేదు.

సప్తమి కల దనుటచే నీయది యవ్యయము కా దని వ్యాకర్తయభిప్రాయ మనియు వ్యాకర్త దీనిని సర్వనామముగాఁ బేర్కొనె ననియు నీయాశయము సమంజసమే యనియు ఘం. పేర్కొన్నది. (23) ఎల్లశబ్దము మహదమహదర్థక సర్వనామము. (291) 'సర్వపర్యాయం బయిన' యనుదానిని ముందు చేర్చి యీవాక్య మొకసూత్రముగా ము.ల.కౌ.లో ఈవ్యాఖ్యాత పేర్కొనె.

ఇట ముందు ప్రౌఢవ్యాకర్త సర్వనామ మనిచెప్పినస్థలమును బరికింతము. 'సర్వనామంబులకు మహదర్థంబునం దఱచుగ లులలకు రుర లగు'( (శబ్ద. 86) నని సూత్రించి, ఎల్లరు, ఎల్లరన్ అని యుదాహరించెను. దీనింబట్టి యిది సర్వనామముగా భావించె ననుట స్పష్టమే.

బాలవ్యాకర్త 'ఎల్ల' అనుదాని నవ్యయముగాఁ జెప్పి సర్వనామములలోఁ జూపలేదు. సర్వ. 'బాలవ్యాకర్త ఎల్లరు అనురూపమును జూపలేదు. కాన ప్రౌఢవ్యాకర్త

www.mohanpublications.com
యదియే ముందు చూపె' (367) నన్నది. ఇట ఎల్లశబ్ద మవ్యయ మని చెప్పి యుండియు శబ్దపరిచ్ఛేదమున (86) దీనియవ్యయత్వమును గూర్చి సర్వ. స్మరింపనే లేదు. కావున నిందలివిరోధమును గుర్తింప నవకాశము లేకపోయినది. తత్త్వ. 'ఎల్ల రని యుదాహరించుటచేఁ బ్రౌఢవ్యాకర్త సర్వనామ మని భావించియుండు నని చెప్పుచు, 'సంధి' లో ఎల్ల శబ్దమునకు సప్తమి కనఁబడుచున్న దనుటచే నవ్యయము కా దని తలంచె ననుకొనరా' (165) దన్నది.

ఇది సర్వనామ మని వ్యాకర్త భావించినట్లు (శబ్ద. 86) స్పష్ట మవుచునే యున్నది. సంధిలో సప్తమిని జూపుటచే నవ్యయము కా దని తలంచె ననుకొనరా దన నవ్యయ మనియే యటఁ దలంచె ననుకొనవలె. కానీ నిజమున కట తత్త్వ. 'ఎల్ల శబ్దమునకు సప్తమీవిభక్తి ప్రత్యయము కానవచ్చుటచే నిది యవ్యయము కాఁ జాల దను నభిప్రాయముతో నెల్లశబ్దమునకు సప్తమీవిభక్తి చూపట్టుచున్న దని ప్రౌఢవ్యాకర్త చెప్పె' (37) నన్నది. దానింబట్టి యట నవ్యయము గా దని చెప్పిన ట్లయినది. ఇట నవ్యయమే యని తలఁపవలె. ఈవాక్యములు పరస్పర మిట్లు విరుద్ధార్థకము లవుచున్నవి. కానీ యటనే చివర కవ్యయము కా దనక, ఎల్లయందు అని చూపుటచే నది విభక్తిప్రతిరూపకావ్యయముగా నెంచె ననుటలో నటనే పరస్పరవిరోధ మేర్పడినది. విభక్తిప్రతిరూపకావ్యయ మనుట విచార్యము.

అయినను సంధిపరిచ్ఛేదసందర్భమున నవ్యయముగను నిట సర్వనామముగను వ్యాకర్త భావించె ననియే తత్త్వ. అభిప్రాయము గుర్తింపవలసియున్నది.

ఎల్ల+వారు అనురీతిగాఁ గూడ నీరూప మేర్పడఁగల దని తత్త్వ. భావించినది. పైని 'ఎల్లరు మున్నగునవి తచ్ఛబ్దాంతములే యని తలంచి సమస్తవ్యస్తతచ్ఛబ్ద రూపద్వయమునకు నియ్యవి యుదాహరణము లని తలంచుట బాగుగ నుండు' (165) నన్నది. ఎల్లరు, వారు అనురెంటి నుదాహరించె నిటఁ బ్రౌఢవ్యాకర్త (శబ్ద. 86). ఎల్లరు సమస్త మనియు వారు వ్యస్త మనియుఁ దాత్పర్యము. అనఁగా ఎల్లరు అనునది ఎల్ల+వారు అనుదానినుండియే యేర్పడిన దన్నమాట. అట్టియెడల రెండుపర్యాయములును దచ్ఛబ్దముపైనే ఉలలకు రుర లవుట చూపఁ బడినది. అట్లు చూపుట కేవలము వ్యర్థ మనక తీఱదు. దీనిని బ్రౌఢ. సర్వనామ మని భావించియుండు నని ముందు పేర్కొన్నదే గదా యీవ్యాఖ్య. అట్టియెడల సర్వనామ మైన ఎల్లపై ఉలలు రుర లవుచుండఁగా (ఇట్లు వ్యాకర్తయభిప్రాయము

www.mohanpublications.com

నీవ్యాఖ్య యిటఁ బేర్కొనియేయున్నది. 165) మఱల వారుశబ్ద మేల? కాఁగా సమస్తవ్యస్తతచ్ఛబ్దము లుదాహరించె నని తలంచుట సూత్రవివరణముల కనుగుణముగా లే దని నిర్ణయింపకతప్పదు. పైఁగా వ్యస్తతయందు వారిని, వారిచేత ఇత్యాదిగ నుండ ఎల్లరు అనురీతిసమాసస్థలములలో ఎల్లరను, ఎల్లరచేత అనియే యుండుఁ గాని ఎల్లరిని, ఎల్లరిచేత ననురీతి నుండదు.

శ.ర. 'ఎల్లరు' దే.స.బ. అని ప్రత్యేకముగా నిది సర్వనామముగాఁ బేర్కొన్నది. కానీ ఎల్ల+వారు అనురీతిగా విభాగించిచూపుటయే కాక దీని కేకవచనము ఎల్లవాఁడు అని పేర్కొన్నది. ఇది ఎల్లన్ అనుదానికిఁ దచ్ఛబ్దముతో సమాసము చేయుటవలననే యేర్పడఁగలదు. శ.ర.లో నట్టివిభాగము చూపియుఁ బ్రౌఢ. ఎల్ల+లు = ఎల్లరు అనురీతిగాఁ జూపుటలో (శబ్ద. 86) వ్యాకర్తయే భిన్న మైన దృష్టిని గల్గియుండుట స్పష్టము. అనగా శ.ర.అభిప్రాయమును సూత్రకర్త యీవ్యాకరణములో మార్చుకొనె ననియు, ఎల్ల+వారు = ఎల్లరు అని యగు నను నభిప్రాయమును విడిచిపుచ్చె ననియుఁ జెప్పవలె. ముందు వ్రాయఁబడినను న చ్ఛయినది పిదపఁ గావునఁ బ్రౌఢవ్యాకరణమందలియభిప్రాయమునే శ.ర.లో నీగ్రంథకర్త మార్చుకొనియుండు నని యూహించుట కవకాశము లేకపోలేదు.

ప్రౌఢవ్యాకరణమందలియభిప్రాయ మిది సర్వనామము నవు ననునది, యుక్తమా? అనఁ గా దనియే నిశ్చయింపఁదగును.

ఎల్ల అనునది కేవలము సర్వనామ మనియే తలంచుచో ఎల్లశబ్దమునకు సప్తమి యుండు నని చెప్ప నేల? ఎల్లరను, ఎల్లరచేత నిత్యాదిగా నితరవిభక్తులును గలవు గదా.

సప్తమియం దైనను ఎల్లయందు ననురూప మెట్లు? మహదర్థక మైనచో ఎల్లరయందు నని కదా కావలయును. పైఁగా నిటఁ బ్రౌఢవ్యాకర్త చూపిన లక్ష్యములలో మొదటిది మహదర్థకము. 'ఎల్లయందు నధికసాత్త్వికుఁడు' అనఁ గా నెల్లరయం దని యర్థము. అట్టియెడల నెల్లరయందు ననియే యుండవలయును గాని ఎల్లయందు నని యుండు టెట్లు? లడాగమమును (దానికి రేఫమును) ఏల రాలేదు?

సప్తమియుం గల దనుటయే యది సర్వనామము కా దని స్పష్టము చేయుచున్నది. అంతే కాదు. లక్ష్యములు సయితం మీయెల్లశబ్ద మవ్యయ మని స్పష్టము

www.mohanpublications.com
చేయుచున్న వని గుర్తింపవలసియున్నది. ఎల్లయందు ననుచో మొదటిలక్ష్యమున మహదర్థకము. రెండవలక్ష్యమున నమహదర్థకము. మహదమహదర్థకములు రెండింట రూపము సమానము. మొదటిలక్ష్యమున నది బహుత్వార్థకము. ఎల్లరయందు నధికసాత్త్వికుఁ డని గదా యర్థము. రెండవలక్ష్యమున నయ్యది యేకవచనాంతమే. 'ఎల్లయందును అనఁగా ఎల్లదానియందును అని యర్థ మెట్లు? అనఁగా ఎల్లయందును దా వసియించుట – ఎల్లయదియును దనయందు నసియించుట అనుచో 'ఎల్లయది' అనుతరువాతి యర్థమునుబట్టి ఎల్లయందు అనఁగా 'ఎల్లదానియందు' అనురీతిగా నేకవచనాంతముగనే సమన్వయింపవలె. కాఁగా ఏకవచనమునందు, బహువచనమునందును రూపము సమానము. ఈలక్షణ మవ్యయమునంద యనుట స్పష్టము. ఇది యవ్యయమే యనుటను స్పష్టము చేయుటకే ప్రౌఢవ్యాకర్త మిక్కిలి సమంజసముగా నీరెండు ప్రయోగముల నిట నిచ్చె నని గ్రహింపఁదగును. మహదమహదర్థములయందు నేకబహు వచనములయందును 'ఎల్లయందు' అని సమానముగా నున్నది. లక్ష్యప్రదర్శనమున నింతటిమెలఁకువను వ్యాకర్త ప్రదర్శించియుండఁగా నిది యవ్యయము గా దని చెప్పుట యుక్తము కాదు.

దీనినిబట్టి 'ఎల్లన్' శిష్యుల ననుతరువాతిప్రయోగమునందును 'ఎల్లన్' అనునది ద్రుతాంత మైనయవ్యయమే యని గ్రహింపవలెను. 'ఎల్ల' అనుసర్వనామముపైఁ జార్థకనుశబ్దము చేరిన దనుటయు సరి కాదు. యువర్ణపూర్వకము గాకయె యిటఁ బ్రయుక్త మైన దన్నను 'ఎల్లయున్' అనురీతి ప్రయోగము గలదా? అట్లు గాక శిష్యులన్ అనువిశేష్యము ద్వితీయాంతము. 'ఎల్ల' ననువిశేషణమును ద్వితీయాంత మవుటచే 'ఎల్లన్' అని యైన దని సమన్వయించుటకును వీలు లేదు. 'శిష్యులు' అనునది మహత్తు గావున దానిని విశేషణ మగు ఎల్లశబ్దము సయిత మిట మహత్తే యగును. ద్వితీయాంత మగునీశబ్దము మహదర్థమున 'ఎల్లరన్' అనురూపము నందవలెను గాని 'ఎల్లన్' అని యుండు టెట్లు? కాఁగా 'ఎల్లన్ శిష్యుల' ననునీరూపము సయిత మీయెల్ల – ద్రుతాంతమే యనియు నవ్యయమే యనియు స్పష్టము చేయుచున్నది. ఇట్లు ప్రౌఢవ్యాకర్త యిటఁ జూపిన లక్ష్యములలో ఎల్లశబ్దము ద్రుతాంత మైనయవ్యయ మగుటనే చక్కగా నిరూపించెను.

www.mohanpublications.com

ఇంక నిందలివిశేషము అసమాసమున విశేష్యమునకు ముందు ప్రయోగమును గల దని లక్షణానుగుణముగాఁ జూపుటయే.

కాఁగా నిట నెల్లశబ్దము ద్రుతాంత మైనయవ్యయ మనియే గ్రంథకర్త శ.ర. అనుసారముగనే నిరూపించె నని గ్రహింపవచ్చును.

శబ్ద. 83 సూత్రసందర్భమునుబట్టి ఎల్ల+లు = ఎల్లరు అని యైన దని చెప్పక తీఱదు. కావున నిట నిది సర్వనామ మనక తప్పదు. కాఁగా నీతనిమతమున 'ఎల్లన్' అనునవ్యయమే కాక 'ఎల్ల' అనుసర్వనామము సయిత మొకటి ప్రత్యేకముగా నున్న దని యంగీకరింపవలె. సర్వనామముగా నంగీకరింపవలెనా యని యాలోచింతము.

ఘం. 'సర్వపర్యాయం బైనయెల్లశబ్దము మహదమహదర్థకసర్వనామ (291) మని నిర్ణయించెను. కానీ రూపభేదమును జూపలేదు. ఎల్లరు ఇత్యాదులు మహదర్థమునం దయినచో, నమహదర్థమునం దే మవును? లులలు రావా? వచ్చి లోపించునా? ఏది విధానము?

మహదర్థమునం దెల్లరు అని రూప మవును. ఇట ఎల్ల అనునది ప్రాతి పదికము గదా. మహదర్థబోధనమం దెపుడును 'ఎల్ల' అని ప్రయోగింపరాదు. ప్రాతిపదికము నెట్లు ప్రయోగింతురు? ప్రౌఢ.యే యిటఁ జూపిన యెల్లన్ శిష్యుల నను ప్రయోగము నెట్లు గుదుర్తురు?

తత్త్వ. అవ్యయ మనుటను, ఘం. తిరస్కరించినది. కానీ తత్త్వ. 'వీరు లెల్లన్' వనిత లెల్లన్, ఫలము లెల్లన్' అనురూపములను బ్రదర్శించియుండఁగా వీనిం గూర్చి ఘం. ఏమియుఁ బేర్కొననే లేదు. సర్వనామపక్షమునఁ బైరూపము లెట్లు? అవి యసాధువులా?

మహదర్థమునందు వీరు లెల్లరన్ అని యుండ నక్కఱ లేదా? ము.ల.కౌ.లో (ఆచ్ఛి. 35) నీవిషయమే సూత్రించి ఎల్లవి, భార్గవుం డెల్ల వినగ, పోష్యుల నెల్లన్ మున్నగుప్రయోగముల నీవ్యాఖ్యతయే చూపెను. దీనింబట్టి యాయయివిభక్తులు చేరకుండఁగనే 'ఎల్ల' అనునది మహదమహదర్థకముల నిచ్చు నని యీవ్యాఖ్యాత యభిప్రాయపడె ననవలయును. లక్ష్యములనుబట్టి తత్సూత్రము ఎల్లరకు మహదమహదర్థములందు సమానరూపములో నుండు నని చెప్పుదము. మఱి

www.mohanpublications.com
విభక్తివచనములసంగతి యేమి? మహామహదర్థములయందును నన్నివిభక్తి వచనములయందును మార్పును జెందక యొకే విధ మయినయాకారముతో నిల్చు నన్నమాట. వా రటఁ జూపినలక్ష్యము లీయంశమునే సూచించుచున్నవి. అవ్యయలక్షణ మిదే కదా. మహదమహర్థములందును నన్నివిభక్తి వచనము లందును సమానాకారముతో నిల్చుటనుబట్టియే కదా సూరి దీని నవ్యయ మని పేర్కొనినది.

'లింగవిభక్తివచనభేదములనుబట్టి మార్పు నందక యేకప్రకారముగ నుండునది యవ్యయ మనబడును. ఎల్లపురుషులు, ఎల్లకాంతలు, ఎల్లగ్రంథములు అనురీతిని ఎల్లశబ్దము మార్పు నందకయుండును. కనుక నవ్యయ మని సూరియభిప్రాయము (ఘం.బాల.53.) సూరియభిప్రాయముతో విభేదించి సాధించినవిశేష మేమియో స్పష్టము గాదు. పైని ఎల్లపురుషులు ఇత్యాదిగా సమస్తరూపములకంటె వ్యస్త రూపము లిచ్చిన నింకను బలవత్తరముగ నుండెడిది.

పైరీతిసమాసములలో నైన ఎల్లన్+పురుషులు అని చూపవలసినదే కదా. ఎల్లరు+ పురుషులు, ఎల్లరు+కాంతలు అని చూపిన నటఁ గర్మధారయసమాసమే కుదురదు.

అవ్యయము లక్షణము లన్నియు నుండ నవ్యయము గా దనుటవలన సాధించినప్రయోజన మేమియు లేదు.

సర్వనామ మిది ద్రుతాంతమా? కళయా? ద్రుతాంత మగు నందురా. ఎల్లన్+అందు అనుచో నవ్యయపక్షమున 'ఎల్లనందు' అని కావలసివచ్చును గదా యని యేనష్టము నూహించిరో యదియే నష్టము సర్వనామపక్షముననను వాటిల్లును. అంతే కాక ఎల్లన్+లు = ఎల్లరు అనురీతిగా నవుటలోను నసహజతయే గల దనక తీఱదు. మహదర్థమునం దన్నివిభక్తివచనములందును ఎల్లన్ అనురూప ముండుటతోపాటు ఎల్లరు ఇత్యాదులును రూపాంతరములుగా నంగీకరింపవలెను.

ద్రుతప్రకృతికము గా దనియుఁ గళయే యనియుఁ జెప్పుదమా? అచ్చోట మాకు నెల్లన్, పోష్యుల నెల్లన్ ఇత్యాదిగాఁ జివర ద్రుతము నియతముగా గాన నవుచునే యున్నది. అది యెక్కడిది? చార్థకనుశబ్దమా? అయిన నిట నెల్లయెడల నుశబ్దము చేరుట నియతమే యవుటకుఁ గారణ మేమి? ఎల్ల అనునది యదంతము గాదా! నుశబ్దము యువర్ణపూర్వకముగా విభాషను రావలయును. ఎల్లయున్

www.mohanpublications.com

అనురీతి ప్రయోగ మొక్కటియును జూపఁబడలేదు. విభాషకు వ్యవస్థ చేసికొని యువర్ణ మిట లేనే లే దని నియమింపవలయునా? అట్టి దెచ్చట నేని కలదా?

అస లిచ్చట ద్రుత మెట్లు ప్రాప్త మయిన దనువిషయమును ము.ల.కౌ. కాని. ఘం. కాని స్పృశించియే యుండలేదు.

ఎల్లన్ శిష్యుల ననుచో సమాసము కాదు. కావున ద్రుతము లోపింపదని పేర్కొనిన దని కాని ఘం. ఆద్రుత మెక్కడిదో స్పష్టపఱుపలేదు.

కాఁగా నీయది యవ్యయముగా నంగీకరించుట యవసరము. సంజీవనీ వ్యాఖ్య యిది యవ్యయము గా దనుచు నవ్యయత్వమువలనఁ గలుగు ప్రయోజనములు సాధించుటకయి లక్షణాంతరము సూచించినది. అది యెల్ల నసమంజస మగుట బా.సూ. స్పష్టము చేసినది.

ఇంక నీయది సర్వనామముగా నంగీకరింపకున్నచో ఎల్లరు ఇత్యాదిరూపము లెట్లు? అనుప్రశ్న గల్గవచ్చును. ఎల్లన్+వారు=ఎల్లవారు, ఎల్లన్+అది=ఎల్లది, ఎల్లయది. ఎల్లన్+అవి=ఎల్లవి, ఎల్లయవి. తీర్థము లెల్లవియును (సూ.ని.) అను రీతిగా నీరూపములు సాధ్యములు. సర్వనామోత్తరపద మగుటచే ఎల్లరు అనునది సర్వనామముగా శ.ర. పేర్కొనుట శాస్త్రసంప్రదాయానుగుణమయియే యున్నది.

బా.సా.పే. 'ఎల్ల' అనునది కళగాఁ బేర్కొనుట యుచితము గా దని పైవివరణము ననుసరించి స్పష్ట మవుచున్నది. ఇది ద్రుతాంత మైనచోఁ గర్మధారయ సమాసము గుదుర (బా.సా.పే.82) దనునభిప్రాయముతో బా.సా.పే. అట్లు భావించినది. ఎల్లన్ అనునది స్త్రీసమ మగుట కెట్టియభ్యంతరమును లేదు. వలెప్రభృతులవలె నయ్యది ద్రుతాంత మయ్యును స్త్రీసమమే. స్త్రీసమ మగునపుడు కర్మధారయమునఁ బూర్వపదముగా నిల్చుట కెట్టియవరోధమును లేదు. కావున ద్రుతాంత మైనచోఁ గర్మధారయము కుదుర దేమో యనుభయముతో దీనిని గళ యని భావింపవలసినయవసర మెంత మాత్రమును లేదు.

కాఁగా ఎల్లరు ఇత్యాదులు మార్గాంతరమున సాధించుకొనుటయు (బా.సూ.) ఎల్లన్ అనునది యవ్యయ మనియే గుర్తించుటయు యుక్తము. ఎల్లయందు ననుచోఁ దచ్ఛబ్దములోపముతో 'అట్టియందు' ఇత్యాదులలో వలె నంగీకరించుటయే యుక్త మగుమార్గము. ఇయ్యది విశేష మగుప్రయోగము గదా.

www.mohanpublications.com

మొత్తముమీఁద సర్వపర్యాయ మైనయెల్లశబ్దంబు ద్రుతాంతం బయిన యవ్యయం బనునది సముచిత మగుసిద్ధాంత మని సారాంశము.

ఇంక సూత్రమందలిరెండవయంశము. దీని కసమాసమున విశేష్యమునకు ముందు ప్రయోగము గల దనునది.

'ఎల్లన్ శిష్యులన్ అను శ్రీనాథప్రయోగ మిందులకయి చూపఁబడినది. ఇయ్యది విశేషప్రయోగముగా గుర్తింపఁదగు ననునభిప్రాయము గలదు. ఇట్టిప్రయోగ మిం కొకటి భాషయందుఁ గలదా? కావున 'ప్రమాదో ధీమతా మపి' యని యుజ్జగింపవలయుటే కాని స్వీకరింపవలయు ననుట యుచితము కా దని (110) సర్వ. పేర్కొన్నది. స్వీకరింపవలయు ననుటయే యుచితము గా దనుట యుక్తము గా దనక తప్పదు.

ఇది కర్ణాటసంప్రదాయానుగుణ మనునభిప్రాయమును ఘం. విమర్శించుట యుచితముగా నున్నది. (292)

ఇంక నీప్రయోగమందలివిశేషమును గుర్తింతము. 'పె ల్లాఁకొన్నకతాన నే నొకఁడనే భిక్షానకున్ వత్తునో యెల్లన్ శిష్యులఁ గొంచు వత్తునో అని గదా యిటఁ బ్రయోగము. ఇటఁ బార్వతి భిక్ష గొనర మ్మని పిలిచినది. ఇందు వ్యాసుని కాహ్వానము చేకూరినది. కానీ యేడుదినములనుండి శిష్యులును దనతోపా టన్నము లేకున్నారు గావున వ్యాసుఁడు దనతోపాటు శిష్యులను గూడ భిక్షకుఁ దేవలయును. అ ట్లడుగుచో నేను ఒక్కఁడనే వత్తునా, లేక యందఱను దెత్తునా యనుటలో నిట ఎల్లన్ అనునది విశేష్యముగాఁ బ్రయుక్త మయిన దనవలెను. ఒక్కఁడనా లేక యెల్లరు రావచ్చునా? యనుచో 'శిష్యులన్' అనునది విశేషణ మవును. ఎల్లన్ దెత్తునా యనుటలో ఎల్ల రనగా నెవరు. కాశీనగరమునం దున్నవా రెల్లరా? కాదు. శిష్యు లెల్లరు. అనఁగా నెల్ల రనఁగా నూరిలోనివా రందఱు కా రనియు శిష్యులే యెల్లరు ననియు నభిప్రాయము. కావున ఎల్ల అనుదానియందలి విశేషమును దెల్పుచు శిష్యులన్ అనునది భేదకముగా జను లందఱనుండి శిష్యులను వేఱుచేయుచున్నది. కావున భేదక మగుట యుక్తము.

ఎల్లన్ అనునది విశేష్య మవుటచే విశేషణమునకు ముందు ప్రయోగించుటలో నవరోధము లేదు. ప్రధాన మైనవిశేష్యము. పశ్చాద్వాచ్యము. కావున నర్థము చేయునపుడు శిష్యుల నందఱను అని చెప్పవలెను. విశేషణమే ముందు

www.mohanpublications.com
ప్రయోగింపవలయు ననుటకు వీలు లేదు గదా. భవజ్జనకుఁ బరీక్షితున్ అతిదాంతున్ అనురీతిగా విశేషణమును విశేష్యమునకుఁ బిదపఁ బ్రయోగించుట యెట్లును గలదు. 'ఆడు మెల్ల వినఁగ' నిత్యాదులలో ఎల్ల విశేష్య మగుటయుఁ గలదు.

కావున నిట ఎల్లన్ అనునది విశేష్యముగాను, శిష్యులన్ అనునది విశేషణము గాను బ్రయుక్త మయిన దని గ్రహింపఁగా నసమాసంబున విశేష్యంబునకు ముందు ప్రయోగమునకు నీయది లక్ష్యము కాఁజాలదు. 'నాఁతి యందఱవియుఁ బ్రాణములు కావె. నాయదియె ప్రాణ మని వత్తునా భుజింప. (భీమ. 2. 121) అనుటలో 'ఎల్లన్' = అందఱు అని చెప్పుటయందే యుద్దేశ్యము ప్రధానముగా నుండుట స్పష్ట మవుచున్నది. కావునఁ బైరీతి సమన్వయమే యుక్తము.

విశ్వకర్మఁ డిత్యాదులవలె నియ్యదియు విశేషప్రయోగముగా గుర్తించుట యేని యుక్త మయియుండఁగా నిది స్వీకార్యమే కా దనుట యుచితము గాదు. అట్లు సమర్థించుటకంటెఁ గూడ ఎల్లన్ అనునది విశేష్య మనురీతిగా సమన్వయించుటయే యుక్తము, సందర్భోచితము.

ఇట్టిప్రయోగవిశేషమును గుర్తింపఁజేయుటయే యిటఁ బ్రయోజనము గాఁగలదు. కావునఁ బ్రౌఢవ్యాకర్తయాశయము కొంత నెరవేరినట్లే. లక్షణము మాత్రము సార్థకము గాఁజాలదు.

## తామరపాకు

**9. తామర కాకు పరం బగునపుడు పుగాగమం బగు.**

తామర+ఆకు అని యుండఁగా నీసూత్రముచే 'పు'గాగమము వచ్చి తామరపాకు అని యగును.

ఇట పుగాగమ మగు ననఁగా నుకార ముచ్చారణార్థము. కావున పకారమే యాగమ మవు నని (తత్త్వ. 39) (సుబో. 31 మొ.) వ్యాఖ్యలు భావించినవి. సర్వ. ఒకవిశేష మిట్లు పేర్కొన్నది. 'తామరపు+ఆకు' అన్నపు డిదియు టుగాగమము కలుగుతావుగా పైకి కనిపించును. పుంపులయందలిపువర్ణము ముప్రత్యయమునకు ఆదేశము. అట్లు ఆదేశ మైనపువర్ణమునకే అచ్చు పర మగునపుడు టుగాగమ

www.mohanpublications.com
మగును. ఇచ్చటిది ఆగమపువర్ణము. కావున దీనికి టువర్ణము కలుగదు. (సర్వ. 120) ఇచట విధింపఁబడినది పుక్కు. కావున 'పు'వర్ణమును గూర్చి ప్రస్తావించినది. 'పు'వర్ణము సయితము ముువర్ణమునకే యాదేశ మవుట స్పష్టమే.

టుగాగమ మాదేశ మయినపువర్ణమునకే యగు ననియు నాగమపువర్ణము నకుఁ గా దనియుఁ జెప్పుట కాధార మేమియును లేదు. అసలు టుగాగమము పుంపుల కగు నని చెప్పనేలేదు. 'కర్మధారయంబులం దుత్తున' కని చెప్పిన టుక్కు ఉదంతముల కెల్ల నవును గనుకనే పుంపులపై నయినది. అనఁగా పుంపు లుదంతము లవుటచేతనే వానిపై టు క్కయిన దనుట స్పష్టము. అట్టియెడల నాగమముగా వచ్చిన దైన నిట పుక్కునం దుత్వము నిలిపియుంచిరి కావున టుగాగమము రావలసినదే. టుక్కు వైభాషికముగాఁ గూడ నిటఁ గన్పింప కుండుటయే కాక యీవ్యాఖ్య యాగమాదేశభేదమును గూర్చి ప్రసంగించుటచేఁ బేర్వాదులలోఁ జేర్పరాదు. కర్మధారయంబులం దుత్తున కనుసూత్రమున 'సరసపు టలుక' యని సూరి యుదాహరించుట ననుసరించి పుంపులపై టుగాగమము నిత్య మనియుఁ జెప్పవలెను. తామరపు+ఆకు అనుప్రస్తుతస్థలమున నాసూత్రము ప్రసక్తి తెచ్చినచో పుగాగ మయినపుడు టుక్కు నిత్యముగాఁ గావలసినదే. అట్టియెడల నప్రయుక్త మగు తామరపుటాకు సాధింపఁబడుటయు సాధింపఁదలఁచిన తామరపాకు అసాధ్య మవుటయు జరుగును. పుంపులపై నిత్య మగుచో పుగాగమముపై నిత్య మను టెట్లు? అనవచ్చును. పుంపులు కాకున్నను కర్మధారయంబులం దనుసూత్రముప్రసక్తి తెచ్చినపుడు కఱకుటమ్ము అనుచోటవలె టుక్కు నిత్య మనక తీఱదు. పేర్వాదిసూత్రప్రసంగము చేసినను వైభాషిక టుక్ ప్రసంగము తప్పదు.

కాఁగా నాటుగాగమవిధానస్థలమున నాగమపువర్ణమునకు రా దనురీతి నియమమున కెంత మాత్రమును నవకాశము లేమి నిట పువర్ణము నాగమము చేసి టుగాగమమును వారించిన సర్వ.పక్ష మసంగతముగా నున్నది. ఈ యభిప్రాయముతోనే యీచోట తత్త్వ. (39) టుగాగమప్రసంగము చేయకుండ తామరపు+ఆకు అనుచో నుత్సంధి చేయవలసివచ్చుట ప్రక్రియాగౌరవ మని తిరస్కరించినది.

www.mohanpublications.com

ఇట్టియనవసరసమన్వయావసర మాగమము నుత్వసహితముగాఁ జేయుట వలననే యేర్పడిన దనుట స్పష్టము.

పుగాగమమునందలిస్వర ముచ్చారణార్థ మని గుర్తింపఁదగును. 'ప' కారము (ప్) మాత్రమే యాగమ మగును. తామరపాకు సిద్ధించును. ఆగమము స్వరసహితముగానే చేసితీఱవలయు నననియమము లేదు. 'ఇయుట్టు' అను నాగమమును జెప్పిన సూరి 'గుణ+ఇయ్+ఇంచు' అనురీతిగా స్వర ముచ్చారణార్థముగాఁ దొలఁగించి, ఇయ్ అనునదే చూపెను. ముగాగమ పుగాగమాదిసందర్భములలో వనములు, ధేనువులు, చేయుదును ఇత్యాదిగా స్వరసహితముగాఁ జేసెను. కాఁగా లక్ష్యానుగుణముగనే యాగమమం దెచ్చటియ చ్చుచ్చారణార్థమో, యెచ్చటిది కాదో, నిశ్చయించుకొనుట సూరిసమ్మత మగు మార్గము. కావున నిట లేనిపోని టుగాగమప్రసంగమునకు నవకాశము లేకుండ లక్ష్యానుగుణముగా నాగమమునందలియత్త్వ ముచ్చారణార్థ మని గ్రహించుట సముచితము.

కావున సర్వ. 'పు'వర్ణము నాగమము చేయుట సరి కాదు. ఈసూత్రారం భావసరమును గూర్చి తత్త్వ. "బాలవ్యాకర్త చిగురుటాకు ము న్నగురూపములను సాధించెనే కాని తామరపాకు అనురూపమును సాధింపలేదు. కాని యట్టివి కవులప్రయోగములందుఁ గూడఁ గానవచ్చుటచే నీసూత్రము రచించె ( తత్త్వ. 39) నన్నది.

తామరపాకు అనునది కవులప్రయోగములందుఁ గల దనుమాట యథార్థమే. నీప్రజ తామరపాకు నీటిభంగి దలఁకెన్(ద్రోణ.4.309) ప్రజ తామరపాకు నీటిపగిది దలంకెన్ (కాశీ.179) మెట్టదామరపాకులమీఁద జాఱి (యయా.4.9) మున్నగురీతిగానే గ్రంథములం దిది గానవచ్చుచున్నది. కానీ తత్త్వ. టుగాగమము సంగతి తెచ్చు టేల? దీని ననుసరించి సుగమ. అత్తునకు (బా.సంధి.3) అను సూత్రముచేఁ దామరా కగును. సంధి.29.చే చిగురుటా కగు నన్నది. తామరపాకు అనుచోటవలె నిట నాకు పర మయిన దనునుద్దేశ్యముతో చిగురుటా కనునది ప్రస్తావించియుండవలె. కాని ఆసూత్రము ఆకు పర మగునపుడు టుగాగమ మగు నని చెప్పునది కాదు. కనీసము తామరశబ్ద ముదంతమును గాదు. అదంత

www.mohanpublications.com
మైన నిట టుగాగమ మెచ్చటను లేదు. తామరటాకు అనురీతిరూపమును లేదు గదా. కావున నిట టుగాగమమప్రసక్తి ససందర్భముగా లేదు.

మొత్తముమీఁద బాల.చే నత్త్వసంధి యైన తామరాకు అనియు, కానిచో తామరయాకు అనియు మాత్రమే కావలసియుండగా 'తామరపాకు' అనువిశేష రూపమును సాధించుట కీసూత్రము ప్రారంభింపఁబడిన దనియే యీవ్యాఖ్యల సారాంశము.

'తామరాకు – తామరయాకు' అనురీతిరూపములును నంగీకారయోగ్యములే. కానీ ప్రస్తుతసూత్రమున నీవ్యాకర్త 'పుగాగమం బగు' ననుటచే పుగాగమము తప్పక రావలయు ననునర్థముచేఁ బైరూపము లేర్పడుట కవకాశము చాలకున్నది. అందుకై కు.పం. 'ఆగమశాస్త్ర మనిత్య' మనుపరిభాషచే నాగమము లేని తామరాకు అనురూపమును గూడ సాధింపఁదగు నని భావించినది. (24)

ఘం. 'ఈసూత్రమును న్యూనవచోవాక్య మననగును. ఇట సముచ్చయార్థ మధ్యాహార్యము. (వాక్య.13) అనఁగా 'పుగాగమంబు నగు' నని గ్రహింపఁదగు నన్నమాట. (24) ఈవివరణము చమత్కారయుక్త మనవచ్చు. కానీ సూత్రమునం దధ్యాహారము చేయు టెట్లు. ఇం దన్వయానుపపత్తి యేమియు లేదు. (ఘం. 244) కనీసము లక్ష్యములయం దైనను తామరపాకు అనుదానితోపాటు తామరయాకు లేదా తామరాకు అనురీతిప్రయోగమును గూడఁ జూపినను లేదా యట్టిది గల దని వివరించినను ఘం. పేర్కొన్నట్లుగా నధ్యాహారము చేసికొనుట యుచిత మనియు గ్రంథకర్తయభిప్రాయ మదియే యనియుఁ దలంచుటకు వీ లుండెడిది.

అసలు తామరాకు అనురూప మీసూత్రకర్తకు సమ్మతమా యన్నది యనుమానము. శ.ర.లో తామర+ఆకు=తామరపాకు అనియే చూపెను. తామరాకు అనురూపాంతరమును గాని ప్రయోగమును గాని చూపలేదు. పద్మపత్ర మనియే యర్థము చూపెఁ గాని తామరా కని యర్థముగా నైన నీయలేదు. సూ.ని. తామరపా కనుదానికి తామరా కని యర్థము చూపినది. కానీ ప్రయోగము నీయలేదు. తామరశబ్దజన్యములలో తామరపాకు చూపినది కాని తామరాకు చూపలేదు. ఇట్టియెడల తామరాకు, తామరయా కనునవి ప్రౌఢ.సమ్మతము లని యూహించుటకే యవకాశము చాల కుండఁగా నధ్యాహారము చేయు టెట్లు?

www.mohanpublications.com

షష్ఠీసమాసమునం దత్తున కాకుశబ్దము పరం బగునపుడు సంధి విభాష నగు (ము.ల.కౌ.సంధి.7) నని సూత్రించినయీవ్యాఖ్యాత యట తామరయా కనుదానిని సుదక్షిణాపరిణయమునుండి యుదాహరించెను. ఈయొక్క ప్రయోగమునుబట్టి నిర్ణయించు టెట్లు ? తామరాకు, తామరయా కనురీతివానికిఁ బ్రామాణికము లైనప్రయోగములు లభింపలే దన్నమాట. కాగా పుగాగ మాభావము కానీ, తామరా కనురీతిగా సంధి యైనరూపములు గానీ కవిప్రయోగ దృష్టము కాలే దనునభిప్రాయముతోఁ బ్రౌఢ. పుగాగమము నిత్య మనుదృష్టితోనే విధించియుండవచ్చును.

ప్రజ తామరయాకుభంగి అని తిక్కన ప్రయోగించినట్లు (వ్యా.సం.స.224) సంజీవనీవ్యాఖ్య పేర్కొనుచున్నది. ఇటఁ దామరపా కనియే నేఁడు కన్పించును. సూ.ని. ఈపాఠమునే చూపినది. ఘం. నిట్ల పేర్కొనె. (24) ఇంతకును సంధి యైన తామరా కనురూపమును సంజీవనియుఁ బ్రయోగముతో నిరూపింపలేదు.

కాఁగాఁ దామరాకు, తామరయా కనువానికిఁ బ్రబల మైనప్రయోగములు లభించినపుడే 'పుగాగమం బగు' ననునీవిధానమునందలినిత్యతను బ్రత్యాఖ్యానింపఁ దగును. కానీ యంతవఱకు నీవిధానము యుక్తమే.

సర్వ. పుగాగమంబు వికల్పం బని చెప్పఁదగు ననియు లేనిచో తామరాకు అనుప్రసిద్ధప్రయోగమున కవకాశము లేకుండ పోవు ననియుఁ (119) బేర్కొన్నది. అట్టిప్రసిద్ధప్రయోగము నావ్యాఖ్యయుఁ జూపియుండలేదు. 'వికల్పంబుగ నగు' నని చెప్పుట కూడ నట్టిప్రసిద్ధప్రయోగములు లభించినపుడే సమర్థనీయము గాఁ గలదు. తత్త్వ. తామరా కనురూపమును సుప్రసిద్ధము గావున పుగాగమంబు నగు అని చెప్పఁదగు నన్నది .సర్వ. చూపినదానికంటె నీసవరణములో లాఘవము కలదు. అయిన నివి యెల్ల సుప్రసిద్ధము లన్నప్రయోగములు దొరకినపుడే కుదురును.

కావున 'పుగాగమం బగు' నని చెప్పుట యుక్తమే.

ఈపుగాగమసూత్రమును సర్వ. బాలవ్యాకరణమందలికర్మధారయమందలి పుంపులవిధానమునకుఁ బిదపఁ జూపినది. మువర్ణకమున కాదేశముగా వచ్చిన పుంపులకంటె నీపుగాగమము భిన్న మవుట నావ్యాఖ్య గుర్తించియే యున్నది.

www.mohanpublications.com
కావున నీసూత్రమును బాల. లోనిటుగాగమరుగాగమవిధానములకుఁ బిదపఁ జూపుట సమంజస మని తోఁచుచున్నది.

## ముగాగమము

**19. ధ్వన్యనుకరణశబ్దముల కనుధాతువు పరం బగుచోఁ గొన్నియెడల ముగాగమం బగు.**

కనకన మను మొ. లక్ష్యములు.

ఇట ముగాగమ మనఁగా మువర్ణము ఆగమముగా వచ్చు నని (కు.పం. 30) సర్వ. (157) సుగమ. (30) వ్యాఖ్యలు పేర్కొన్నవి. అనఁగా మువర్ణము చేరి కకనకనము+అని కాఁగా నుత్వసంధి యై, కనకన మను అని యగు నని తాత్పర్యము. తత్త్వ. ఇది ప్రక్రియాగౌరవము కావున ముగాగమ మనఁగా మకార మనియే యర్థ మని (51) పేర్కొని 'ము'లో నుకార ముచ్చారణార్థ మని స్పష్టము చేసినది. (ఘం. 323)

వానికి అనుధాతురూపములు చేరుచుండును అని సుగమ. (30) సామాన్యము గాఁ బేర్కొన్నది. అనుకరింపనిసందర్భములం దది చేరదు. 'అనుధాతువు పరం బగుచో' అనుటచే 'అను' అనునది పరముగా నున్నయపుడే ముగాగమ మగును. అనుధాతువు లేనిచో నీయాగమము రాదు. వడవడ జమదగ్నిసూతి వడఁకె ననుచో ననుధాతుపరకత్వము లేమి ముగాగమము రాకుండుటను సూత్రకర్త యటనే స్థలాంతరమున స్పష్టము చేసెను. తళతళనితరణిమెఱుఁగులు, తళతళలాడెన్ మలమల మాడెన్, పురపురఁ బొక్కె ననురీతిస్థలములందు ముగాగమము లేకుంట యిందువలననే. గల్లుగల్లున మ్రోయ (హరి. ద్వి. 1.320)

'అనుధాతువు పరం బగుచో' అని సూత్రకర్త చెప్పుట యుచితముగాఁ గానరాదు. ఇటఁ బరముగా నుండునవి యనుధాతుజన్యము లైనవిశేషణరూపము (క్రియారూపములును) కదా. అనుధాతువును బరముగా నుంచి, ముగాగమము చేసి, యాపిదప దానిని ధాతుజవిశేషణముగనో క్రియాపదముగానో సాధించుట యుక్తము కాదు.

www.mohanpublications.com

'అనుధాతువు పరం బగుచో' ననఁగా ననుకరణమునం దని తాత్పర్యము. 'ధ్వన్యనుకరణశబ్దంబుల కనుకరణంబునం' దని చెప్పుట యుక్త మనిపించుచున్నది. 'కనకన' అనుశబ్దము 'కనకన మనునిప్పుదునుక' లనుచోఁ గాంతికి ననుకరణ మైయున్నది. కనకన యనునీయనుకరణశబ్దము ననుకరించినచో కనకన+అను నిప్పుదునుకు లనురీతిగా నవును. కావున 'అనుకరణంబునందు' అని చెప్పుటలో (కనకనేత్యాదులు కాంతి కనుకరణము లై తద్వాచకములు గాఁగా, వాని ననుకరించునపు డనురీతిగా) యుక్త మనిపించుచున్నది. ఇది ధ్వన్యనుకరణ మనుట కవకాశము తక్కువ గావున లక్షణమును విస్తృతపఱచి ధ్వన్యాద్యనుకరణంబున ననురీతిగాఁ జెప్పినచో బాగుండెడి దని తోఁచుచున్నది.

'కొన్నియెడల' ననుటచే ముగాగమము రాకపోవుటయుఁ గల దనుట స్పష్టము. (కు.పం.31) సర్వ. (157) ఇట తళతళని, కలకలని అని చూపినలక్ష్యములలో తళతళ+అని అనురీతిగా విభాగము నూహింపఁదగును.

వార్ధిలో దేవి గుమ్ము గు మ్మనఁగ (హర.6.74) వలువపింజలు ఫెళ ఫెళ యనంగ (పారి.1.19) మొనసి పెడి ల్లనుమ్రోఁత (కు.సం.5.81) ఉసు రుసు రనుచుం బొరలును (నీలా.2.84) పెళ పెళ యనఁగ (అను.4.66) ఉహుహూ యని వడఁకె (భాగ.10పూ. 800) కిఱ్ఱు కి ఱ్ఱని (హరి.1.772) ఘల్లు ఘ ల్లని (పం.1.198) తళుతళు క్కని (శ.ర.) మొద లగుచో నీముగాగమాభావము తఱచుగనే కాన వచ్చుచున్నది.

కొన్నియెడల నని సూత్రించి సూత్రకర్త పైరీతిప్రయోగముల కవకాశము కల్పింపఁగ బా.ఉ. దీని కవకాశము లేకుండ సూత్రించుట యుక్తముగా లేదు (బా.సూ.)

'ధ్వన్యనుకరణశబ్దములు ద్విరుక్తములయగు' నని పైని జెప్పఁబోవు చుండుటం బట్టియుఁ, బ్రస్తుతసూత్రమునందును నిట్టిద్విరుక్తములే చూపియుండుటంబట్టియు ముగాగమము ద్విరుక్తములకే యగు నని సూత్రకర్త భావించె నేమో యనవచ్చును. బా.ఉ. ఇట్లు సూత్రించినది. కానీ యిది లక్ష్యానుగుణము గాదు. ద్విరుక్తములకే కాక త్రిరుక్తములకును ముగాగమము కానవచ్చును. మినుమినుకుమినుకు మనియెన్, గనగనగన మనుచు. (పాం.5.189)

ఇట్లె యద్విరుక్తములకును గలదు. పల్లవాధరగుండె జల్లు మనియె

www.mohanpublications.com
(మను. 3. 91) ఏచక్కి దళుక్కు మన్న (విజ. 3. 6) మంజీరం బించుక ఘల్లు మన్న (మను. 4. 76) తటాలు మనన్( హర. 2. 48) రివ్వురు మనంగ (హర. 6. 60) మనసు చుఱ్ఱు మనంగన్ (వి.పు. 7. 7) మొ. కావున ద్విరుక్తములకు మాత్రమే ముగాగమ మవు నననభిప్రాయము యుక్తము కాదు. (బా.సూ)

'అద్విరుక్తములకు' నని ప్రస్తుతసూత్రమున లేదు. 'ద్విరుక్తంబుల యగు' ననుసూత్రము దీనికిఁ దరువాతఁ జెప్పఁబడినది. ఇ ట్లని ముగాగమము రాఁ దగునట్టి ధ్వన్యనుకరణశబ్దములు ద్విరుక్తములే కావలయు నని సూత్రకర్త యభిప్రాయపడుటకు వీలు లేకుండ 'ద్విరుక్తంబుల' యనుతరువాతిసూత్రమందలి యవధారణార్థము విరోధించుచున్నది.

శ.ర.లో జ ల్లను – జల్లు మను అని చూపుట కాననవును.

ఈముగాగమ విధాన మవసరమే. కాని సూత్రమునర్థము తరువాతిసూత్రము (సంధి. 20) ననుసరించిన సంకుచిత మవుచున్నది.

## నుగా(మా)గమలోపము

**10. కొన్నిచోట్ల షష్ఠీసమాసంబునం దుకారంబున కచ్చు పర మగునపుడు నుగాగమంబునకు లోపంబు నగు.**

'షష్ఠీసమాసమునం దుకారబుకారముల కచ్చు పర మగునపుడు నుగాగమం బగు' నని బాల. చెప్పిననుగాగమమునకుఁ గొన్నియెడల లోపము నీసూత్రము పేర్కొనుచున్నది.

"నుగాగమంబునకు లోపంబు నగు' అనుటచే ముందుగా నీసమాసమున నుగాగమమును జేసికొని దానికి లోపంబు చేయవలసియున్నది. కానీ 'షష్ఠీ సమాసములో నుగాగమము రాకుండుట గల దని (సుబో. 33) (సుగమ. 24) పేర్కొన్నవి. లోపము వచ్చు నని సూత్రింపఁగా నుగాగమమే రా దని వ్యాఖ్యానించుట లక్షణానుగుణము కాదు.

తత్త్వ (41) ఘం. (26) సర్వ. (126) వ్యాఖ్యలు నుగాగమమునకు లోపము చెప్పుటకంటె నుగాగమము లే దని కానీ, కానంబడ దని కానీ చెప్పుట యుక్త మన్నవి. ఇది యుక్తము.

www.mohanpublications.com

శిరసుయొక్క అందము అనురీతిస్థలములలో ముందు నుగాగమము చేసి దానికి లోపము చేయఁబూనుట కేవలము ప్రక్రియాగౌరవమే కాని ప్రయోజనము లేదు. 'నుగాగమంబు కానంబడ' దని చెప్పినచో నుగాగమము రాకుండఁగ శిరసంద మనురీతి నేర్పడుట యుక్తమే యవుచున్నది. కానబంబడ దనుదాని ననుసరించి యిట్టిస్థలములందును శిరసునంద మనురీతిగా నుగాగమఘటిత రూపము లుండుట విరుద్ధమును గానేరదు.

సూత్రకర్త యి ట్లేల చెప్పెనో? ఇది బాల. సవరణముగాఁ జెప్పిన దనుట యీలోపవిధానమునుబట్టి యుచితము గా దేమో యనిపించుచున్నది.

సూరియభిప్రాయమును సవరించుటయే యుద్దేశ మయినచో నుగాగమంబు కానంబడ దనియే చెప్పియుండును.

చింతామణి 'షష్ఠ్యా ఉతో ऽచి ను మ్సే' యని షష్ఠీసమాసమునం దీనుమా గమమును నిత్యముగనే చెప్పినది. 'ను మ్సే చ' యనునది సరి యైనపాఠము కాదు. బాలసరస్వతీయాదులందు చ శబ్దము లేదు. చింతామణి నుమాగమమును నిత్యముగా విధించుటచేతనే యహోబలుఁడు 'మోమందము ఇత్యాదిప్రయోగ స్త్వసాధు రేవ' (కవిశి.) యని పేర్కొనెను. కాఁగాఁ జింతామణియే నిత్యముగా విధించుటచేత నానుమాగమము లే దని చెప్పుట నిష్టపడియుండకపోవచ్చును. చింతామణి నిత్య మన్నది కావునఁ దదనుగుణముగా నుమాగమమును జేసి యాపిదప లోపింపఁజేయుటలోఁ జింతామణిపై గౌరవమును వ్యాకర్త స్పష్టము చేసె ననిపించుచున్నది. వ్యాకరణమునం దతఁడు పెక్కుచోట్లఁ జింతామణి దాను జెప్పినలక్షణమునకుఁ బ్రమాణముగాఁ జూపుటయే కాననగు. సూటిగాఁ జింతామణిని విమర్శించినతావులు గానరావు. విమర్శించుట కిష్టము లేమియుఁ జింతామణిపై గౌరవమును నందుకుఁ గారణము లని యూహింపఁదగును. దీనినిబట్టి చింతామణి కనుకూలముగ సూత్రమునందు నుమాగమ మని సూత్రకర్త ప్రయోగించియుండు నని తోఁచుచున్నది.

ఊరన్ అనుచో 'ఔపవిభక్తికంబుల' అను బాల. (అచ్చి. 38) సూత్రముచేతనే యత్వము వచ్చు నని (రామిని) యూహింపవచ్చు. కానీ యట 'ఔపవిభక్తి కనామ్నా' మనుచింతామణిసూత్రముచే నత్వము రా దనురీతి ప్రసంగించెను. అట నున్లోపము నీతఁడు విధింపక చింతామణిచేతనే సాధించెను. దీనిని గొంత యాధారముగాఁ

www.mohanpublications.com
జేసికొనియు (సూరి యున్లోపము విధించినవాఁడు కాదు. కావునఁ బూర్తిగా నాధార మనరాకున్న దని యభిప్రాయము) నిట సూత్రకర్త చింతామణి ననుసరించియే యిట్లు సూత్రించె నని యూహించుట యుక్త మనవచ్చును.

కాని శబ్దశాస్త్రానుగుణముగాఁ బ్రక్రియాలాఘవమున కవకాశ ముండఁగా గౌరవమును గల్పించుట సరి కా దనక తీఱదు.

కావున నాయయివ్యాఖ్యలు భావించినట్లు లోపము గాక రాకపోవుటను బేర్కొనుటయే యుక్తము.

'అగు' ననుదళముచే నుగాగమమును విధించినసూరి యిట్టిప్రయోగములకు నవకాశము వదలె నని (127) సర్వ. భావించినది. అగు, నిత్యము అనువాని కీవ్యాఖ్య చూపినభేదము సూరి గ్రహింపలే దనుట స్పష్టము. కు.పం. 'ఆగమశాస్త్ర మనిత్యమ్' అనుపరిభాష ననుసరించి బాల.చేతనే యాగమాభావరూపములు సిద్ధించునవకాశము కలదు. కావున నీసూత్ర మనవసర మని యభిప్రాయపడినది. చిగురాకు ఇత్యాదులలో టుగాగమాభావము నహోబలుఁ డీపరిభాష ననుసరించియే సాధించెను. ఆం.వ్యా.వి.(239) దీని నామోదించినది. కానీ యీనుగాగ మాభావమును మాత్ర మట్లు సమర్థింపక యసాధు వని చెప్పెను. నుగాగ మాభావము ఋకారముపై నసలు లేకుండుటయు, నుదంతములపయి మాత్రమే కన్పించుటయును స్పష్టము చేయుచు నీప్రౌఢ.లక్షణము ప్రయోజనవంత మయి యున్న దనుట యుక్తము.

ఈలక్షణమునకు సూత్రకర్త చూపినలక్ష్యములలో మొదటిది బల మైనది కాదు. గోకుల మనుదానిని సప్తమ్యర్థమున వచ్చినప్రథమగాఁ గానఁదగు నని (26) కు.పం. పేర్కొన్నది. దీనికి నవకాశము లేకపోలేదు. (ప్రౌఢ.కార.20) గోకులమునందు ఇల్లిలు – గోకులము+ఇల్లిలు – గోకులమిల్లిలు అని యవును.

ఇల్లిలు దప్పకుండ గోకులమును గ్రుమ్మరు ననురీతిగా ద్వితీయ యుండఁగా దానికిఁ బ్రథమ యై యీరూప మవు నని సర్వ. (126) చెప్పినది. తత్త్వ. ఇట్టి యభిప్రాయమునే కొంతవఱకుఁ గలిగియున్నది. (41) దీనికంటె గోకులమునందు ఇల్లిలు అను కు.పం.చూపినయన్వయములో సౌలభ్య మధిక మనిపించుచున్నది.

మిగిలిన రెండు – బచ్చింట, శిరసందము అనుప్రయోగము లాధునికము

www.mohanpublications.com
లనుటలోఁ దత్వ. (41) వీనిని గుర్తింప నక్కఱ లే దనియు వీనికై యిట్లు లక్షణము చెప్ప నక్కఱ లే దనియుఁ దలంచినట్లు గానవచ్చుచున్నది. దీపమట్లు (కర్ణ. 3. 49) అనురీతిగాఁ దిక్కనాదులే యీయాగమము నుపేక్షించుట కల దని సంజీవిన్యాది వ్యాఖ్యలు స్పష్టము చేసినవి. (వ్యా.సం.స. 370) (ఘం. 312) (ఆం.వ్యా.వి. 239) ఇట్టివి ప్రాచీనములే గ్రహింపఁదగు నని గు.ప్ర.(69) ప్రాచీనప్రయోగము లాధారముగా నాధునికులు ప్రయోగించుచో నేల గ్రాహ్యములు గావు. గు.ప్ర. అట నుదాహరించిన గట్టురాజల్లుఁడు (రామా) వెన్నునిఅన్నన్న (విజ) గ్రాహ్యములు గావా? లేక యవియుఁ బ్రాచీనము లగునా?

ఇట కు.పం. చింతామణిసూత్రముం గూర్చి 'షష్ఠ్యా ఉతో ऽచి ను మ్వే' యను సూత్రమునందలియుకారము ఋకారోపలక్షకము. ఋకారమున రెండురేఫములు నొకయుకారమును గలవు గదా (25) యన్నది. చింతామణిసూత్రమందలి యుత్వము ఋకారమున కుపలక్షక మనుట యవసరమా? 'తా వుభౌ రమేశసమౌ' అనుసూత్రముచే డాప్‌రానిపక్షమందలివిధాత్రాదులు ఈశశబ్దముతోఁ దుల్య మైన కార్యము లందు నని పేర్కొనియుండుటనుబట్టియే ఈశుయొక్క+ఆజ్ఞ =ఈశునాజ్ఞ యని నుమాగమ మయినట్లుగనే విధాతృయొక్క+ఆనతి=విధాతృనానతి అనురీతిగా నుమాగమము వచ్చును. 'తా వుభౌ రమేశసమౌ' యనులక్షణ మిందుల కాధారము. కావున నుత్వము ఋకారమున కుపలక్షక మని భావింప నక్కఱలేదు.

మొత్తముపైని నుగాగమాభావమును నిరూపించినయీలక్షణము ప్రయోజన వంతమే. కాని యథాస్థితముగాఁ బ్రక్రియాగౌరవమును గల్గించుటచే నించుక మార్పుతో చెప్పుట యుక్త మనఁదగు.

ఇందలియచ్చు పరం బగునపు డనుదళము స్పష్టతకే యనవలయును. 'లోపంబు నగు' ననుటచేత (లేదా 'నుగాగమంబు కానంబడ' దని చెప్పినప్పటికిని) ముందు నుగాగమప్రాప్తి యుండవలెను గదా. షష్ఠీసమాసమునం దుకారమున కచ్చు పర మగునపుడే నుగాగమము విధింపఁబడినది. కావున నిషేధించినను నచ్చు పర మగునపుడే యవుట చెప్పకయు స్పష్ట మవును. కావున నచ్చు పరం బగునపు డనుదళము లేనందువలన నిబ్బంది లేదు. హల్పరకత్వమున లోపము వారింపఁ బడిన దనుప్రయోజనము సిద్ధించుటకు హల్పరకత్వమున నిట నుగాగమమే

www.mohanpublications.com
లేదు గదా. కావున నచ్చు పరం బగునపు డనుదళము స్పష్టతకయి మాత్రమే యుంచిన దని తలంపవలయును.

ఉదంతములకుఁ దద్ధర్మార్థకవిశేషణములకు నుగాగమము గలదు. కావున నటఁ బ్రవర్తింపకుంటకయి 'షష్ఠీసమాసంబున' ననుదళ మవసరము. 'వెడ లగ్ని దీప్తులు' వంటిప్రయోగములు సాధించుట యీవ్యాకర్త కభిమతము గాదు. అట్టి వానిపైఁ బ్రామాణికత్వబుద్ధియును లేకపోవచ్చును.

షష్ఠీసమాసమున ఋకారమునకును నుగాగమము గలదు. కావున సవితృ అట్లు అనురీతిరూపములు గల వనునభిప్రాయము కల్గకుండుటకయి 'ఉకారంబు నకు' ననుదళము నవసరమే.

ఇయ్యది క్వాచిత్కముగనే ప్రయోగములందు దృష్ట మవుటంజేసి సార్వత్రిక మనునభిప్రాయము కల్గకుండుటకయి 'కొన్నిచోట్ల' ననుదళ మవసరమే.

'లోపంబు నగు' అనుటకంటెఁ 'గానంబడ' దనుట యుక్తము. కాఁగా సూత్రము 'కొన్నిచోట్ల షష్ఠీసమాసమునం దుకారంబునకు నుగాగమంబు గానంబడ' దన్న బాధ లే దనవచ్చు.

## పూ

### 11. పూ పూవు

సూరి ప్రాఁతాదిసూత్రసందర్భము ననుసరించి యిటఁ బ్రౌఢవ్యాకర్త 'పూపూవు' అనుసూత్రము రచించెను. నిజమున కీసూత్ర మెట్టిసంధికార్యమును గూర్చి కాని చెప్పునది కాదు. అయినను నిటఁ జెప్పుటలో బాల. అభిప్రాయసవరణములోఁ దత్క్రమము ననుసరించుటయే కారణ మనవచ్చును. ఇంతకు ముం దెల్ల శబ్ద విషయము నిట్టిద. ఇట్టిసూత్రక్రమ మియ్యది బాల.తో సంబంధము గల్గుటను స్పష్టము చేయును.

ఈసూత్రారంభమును గూర్చి కు.పం. ప్రాఁతాదిసూత్రముచే పూ – అనునది పూవుశబ్దముయొక్క లుప్తశేషమే యనియు సమాసపూర్వావయవముగనే యయ్యది యుండఁదగు ననియు వ్యస్తముగాఁ గాని సమాసోత్తరావయవముగాఁ గాని యట్టిరూప ముండ దనియు స్థూలదృష్టికి భ్రాంతి వొడమవచ్చు నని యాశంకించి

www.mohanpublications.com

తదపనయనార్థము ప్రౌఢవ్యాకర్త యీసూత్రము వ్రాసినాఁ డని తెలియవలయు (26)నన్నది. ఈమాటలనుబట్టి 'పూ' అనునది వ్యస్తముగా సమాసోత్త రావయవముగా నుండవచ్చు నని బాలవ్యాకర్తయుఁ దలంచె నని చెప్పుట వ్యాఖ్యాభిప్రాయము కాకపోవచ్చును. కాని యదియే యభిప్రాయ మగుచో సూరి పూ శబ్దము నంగీకరించె ననుట కాగ్రంథమున నెట్టియాధారమును లే దని మాత్ర మంగీకరింపకతప్పదు.

సుబో. ప్రాంతాదిసూత్రముచే సమాసపూర్వావయవ మవునపుడే 'వు' లోపించు నని చెప్పినట్లు కాఁగా, నట్లు కాకున్నను పూవులోని 'వు' లోపింపవచ్చు ననియు 'శిరసుపూ' అనుచో ఉత్తరపదముతో సమాసము పొందకున్నను వు లోపించె నని చూపఁబడిన దనియు (34) పేర్కొన్నది. దీనింబట్టి యిచటఁ గూడ పూవులోని 'వు' లోపించిన దనియే సూత్రకర్త భావించినట్లుగాఁ జెప్పిన ట్లయినది.

'అసమాసంబునం బూశబ్దము పూవుశబ్దముయొక్క పర్యాయముగా గానం బడియెడి' నని సూత్రముయొక్క యర్థమును సూత్రకర్తయే పేర్కొన్నాఁడు. పూవు శబ్దమువలెఁ దత్పర్యాయముగఁ బూశబ్ద మిం కొకటి గల దని సూత్రకర్త యభిప్రాయము. కాఁగా సమాసపూర్వావయ మైనపుడే కాక, ఇతరసందర్భముల లోను 'వు'లోపము వచ్చు నని సుబో. పేర్కొన్నది. 'కావున' పూవుశబ్దము లోనియేకాక్షరవిశేష మగు 'పూ' అనునది పూవుశబ్దమునకుఁ బర్యాయముగా నుండు నని సూత్రముయొక్క అర్థము (34) అని సుబో. వ్రాయుట సరి గాదు. ఇట నేకాక్షరశేష మవుప్రసంగమే లేదు. పూశబ్దము పూవుశబ్దము నని యివి ప్రత్యేకశబ్దములుగనే వ్యాకర్త భావించుట వివరణమువలనను స్పష్టము. 'శిరసుపూ' యనుచో నుత్తరపదముతో సమాసము గాకున్నను' అనుటయు సరి కాదు. ఇట ఉత్తరపద మనునది తరువాత నున్నపద మనునర్థమున నీవ్యాఖ్య ప్రయోగించినది కాని యుత్తరపద మనునది సమాసచరమావయవ మనునర్థమున శాస్త్రమున రూఢము. సమాసమే లే దనుటచే నుత్తరపద మనుట సరి గాదు. సమాస మైననే యుత్తరపదము. ఉత్తరపదముతో సమాస మనుట విచార్యము.

'శిరసుపూ గగనగంగ' యనునీలక్ష్యమునఁ బైపదముతోఁ బూశబ్దమునకు సమాసము జరుగలే దని సుబో. పేర్కొనఁగాఁ దత్త్వ. శిరసుపూ వగుగగనగంగ శిరసుపూగగనగంగ యయ్యెను. ఇందును పూశబ్దము సమాసపూర్వావయవమే

www.mohanpublications.com
యనియు పూవు శబ్దలుప్తశేషమే యనియుఁ బేర్కొన్నది (43) సర్వ. సుబో.వలె నీయది సమాసము గా దని చెప్పినది. (132)

శిరసపూ వగు గగనగంగ – శిరసుపూ గగనంగ యనురీతిగా నీయది సమాసముగానే కవి ప్రయోగించెనా? అన్న పద్యమందలియితరపాదములనుబట్టి యీయది సమాసము నందలే దనియే చెప్పవలసియున్నది.

కంఠాగ్రకరిరాజు డుంఠివిఘ్నేశుండు వడఁకుగుబ్బలికూఁతుకొడుకుఁగుఱ్ఱ
యాకాశమండలం బనునల్లకలువకు నకరు వాద్యుండు లోలార్కమూర్తి
గోపాలరామలగుబ్బచన్నుల మెచ్చు గీర్వాణవంద్యుండు కేశవుండు
కరట్టిప్రీడాశూన్యకటి గోపురద్వారపరిరక్షకుఁడు కాలభైరవుండు.
కాలకంఠునిశిరసుపూ గగనగంగ (కాశీ. 1.2)

ఇందు వరుసగాఁ బేర్కొనఁబడినవిశేషణవిశేష్యాంశక్రమమునుబట్టి శిరసు పూ అనుదానికిఁ బైదానితో సమాసము చేయఁ గుదురదు. కంఠాగ్రకరిరాజు (వడఁకుగుబ్బలికూఁతుకొడుకుఁగుఱ్ఱ) "ఆద్యుండు గీర్వాణవంద్యుండు గోపురద్వారపరిరక్షకుండు అనురీతిగా నిప్పద్యమున నితఃపూర్వమువఱకును విశేషణములు విడిగా ననఁగా విశేష్యముతో సమాసము చేయక ప్రయోగింపఁ బడినవి. ప్రస్తుతస్థలమునను నట్టి 'కాలకంఠునిశిరసుపూ' అనువిశేషణమును గగనగంగ యనువిశేష్యముతో సమాసమును బొందక వ్యస్తముగా నుండుటయే పూర్వక్రమానుగుణము. సమాసము చేయుట కవకాశము గలదు గదా యని సమసింపఁజేసినచో నితఃపూర్వమువఱకు పద్యమునం దనుసరింపఁబడినక్రమము ఇట భంగ మయిపోవు. కావున 'కాలకంఠునిశిరసుపూ' అనుదానిని వ్యస్తముగా నుంచవలె. ప్రయోగాంతరములే కాదు. (ఘం. 312) 'శిరసు పూ' అనుప్రయోగమే తత్త్వ.అభిప్రాయము సరి గా దని నిరూపించుచున్నది. అయినను శిరసు పూ అన్నది సమాసమే కా దనుట (సుగమ. 24) పొరపాటు.

కాఁగా తత్త్వ. ఇటఁ జూపిన 'తలపూ వాడక' అనుచో తలపూ అనుదానివంటి దీ 'శిరసుపూ' అనునది సయితము అని స్పష్ట మవుచున్నది. మొత్తముపై పూ శబ్ద మొకటి గల దని తత్త్వబోధినియు నంగీకరించిన ట్లయినది. ఇట సుగమ. అందు పూవురెమ్మ అనుసమాసమున లుప్తశేష మగు 'పూ'నకు రెమ్మ చేర్చి పూరెమ్మ అయిన దని తెల్పె (24) ననుట యసంగతము. లుప్తశేష మయినపిదప రెమ్మ

www.mohanpublications.com
చేరలేదు. రెమ్మ చేరినపిదపనే సమాస మవుటయు లోపము వచ్చుటయు, లుప్తశేష మవుటయు జరిగినది.

ఈసూత్రమును జెప్పుటలో సూత్రకర్తయభిప్రాయ మేమి యన్నది పరిశీలింపఁ దగును. పూవుశబ్దముయొక్క పర్యాయముగాఁ బూశబ్ద మసమాసమునఁ గల దని సూత్రార్థమును సూత్రకర్త స్పష్టము చేసెను.

'శిరసుపూ' అనునది సమాసమే యవుటచే అసమాసంబున ననఁగా సమాసేతర స్థలములం దని కాక సమాసపూర్వభాగము కానిచోట్లను' అని యర్థము చెప్పికొన వలయు నని తత్త్వ. (43) పేర్కొన్నది.

కానీ య ట్లర్థము చేయవలసినయవసరము గానరాదు. సూత్రక్రమమునుబట్టి యిది బాల.లోని ప్రాఁతాదిసూత్రమునకు సంబంధించినదిగాఁ జెప్పఁబడిన దనుట స్పష్టము. సూరి యటఁ బూవు+రెమ్మ=పూరెమ్మ అని చూపెను. కావునఁ బూవు శబ్దముతొలియచ్చుమీఁదివర్ణములు లోపించి 'పూ' అనురీతిగా నుండుట సమాసము నందే యని స్పష్టము. ఆయభిప్రాయమును సవరించుచు సమాసేతర స్థలములందును 'పూ'శబ్దము పూవు అనుదానికిఁ బర్యాయముగా గల దనెను. అనఁగా సమాసమం దుండుట యన్నది పూవుశబ్దలుప్తశేషముగా సూరిచే సాధింపఁ బడినది. అసమాసమునఁ బూవులోనివువర్ణము లోపించుటకు వీలు లేదు గదా. అట్టియపు డసమాసమునఁ బూవు అనునది పూ అనునాకారముతో నుండుటకు వీలు లేదు. కానీ యున్న దని యీసూత్రమునర్థము. శ.ర.లో పూశబ్దమును బ్రత్యేకశబ్దముగానే చెప్పెను. అయిన నాతఁ డచ్చుట నుదాహరించినదియు నీప్రయోగమే.

కాఁగా పూ అనునది ప్రత్యేకించి యొకశబ్ద మున్నది. సమాసమునఁ బూర్వావయవముగా నున్నపుడే సూరిసూత్రము ననుసరించి పూవుశబ్ద లుప్తశేషముగాఁ బూ ఏర్పడును. శిరసుపూ అనుచో నుత్తరపదముగా నున్నది. ఇటఁ బూవులో వు లోపించిన దన వీలు లేదు. కావున నిది ప్రత్యేక మగు పూ శబ్దమే యని పేర్కొనుటయే తాత్పర్యము. విడిగా పూ శబ్దప్రయోగము శ.ర.కర్త చూపలేదు. కావున 'శిరసుపూ' అని యుదాహరించుటనుబట్టి సమాసపూర్వావ యవము గాకయుఁ గల దని చెప్పుట గా దుద్దేశ్యము. పూశబ్దము ప్రత్యేకముగా గల దనియే.

www.mohanpublications.com

అంతే కాదు. 'శిరసుపూ' అనుచో నయ్యది పూవు శబ్దము లుప్తశేష మనరాదు గదా. కనుక పూశబ్దము వేఱుగాఁ గల దని శ.ర.కర్త యంగీకరించెను. అయ్యది సమాసపూర్వావయముగా మాత్ర మేల యుండరాదు. శిరసుపూ అనుచో నున్న పూశబ్దము 'పూరెమ్మ' అనుచోఁ బ్రయుక్త మయిన దని గ్రహింప నవును గదా. శ.ర.లో పూ–పువ్వు (దీనికి వృత్తియందు ఉకారమునకు వలె నుమాగమాది కార్యము నెఱుంగవలెను. ఉదా. పూఁగొమ్మ, పూటడిదము. అని స్పష్టము చేసెను.

అనఁగా నిట నసమాసమునఁ బూశబ్దము గల దని చెప్పుటలో పూరెమ్మ అనురీతిగా సూరి చూపినసమాసములందు సయితము ప్రయుక్త మయినది. పూశబ్దమే యనియుఁ బూవుశబ్దమున వులోపముచే నేర్పడిన దని సూరి చెప్పుట సరి గా దనియుఁ జెప్పుటయే యుద్దేశము. అనఁగా సమాసపూర్వావయవముగా సయితము పూ అనుప్రత్యేకశబ్దము గల దనియే వ్యాకర్తతాత్పర్యము నెన్నవలయును. ఘం. శ.ర. అనుసారముగా నిట్లు గుర్తించుట యుక్తముగా నున్నది. (27) (వ్యా.సం.స.376)

కాఁగా పూరెమ్మ, పూఁగొమ్మ ఇత్యాదులకయి పూవుశబ్దమును బ్రాఁతాదులలోఁ జేర్ప నక్కఱ లే దని ప్రౌఢవ్యాకర్తయభిప్రాయము.

'పూ' అనుశబ్దము నంగీకరించియును సర్వ. 'పూవు'ను బ్రాఁతాదులలోఁ జేర్పక తప్ప దని పేర్కొన్నది. పూ+తోట అనుచో నియ్యది యూ(దీర్ఘము) కారాంత మయినది. కావున నుదంతములకుఁ జెప్పిన నుగాగమము (బా.సంధి.25) రా దనియు (పూవుశబ్ద) లుప్తశేషము గాదు. కావున 'లుప్తశేషంబునకు' ననుసూత్రముచే నుగాగమమును రా దనియుఁ గావున 'పూతోట' అనియే కావలయును గాని పూఁదోట యనురూపము సిద్ధింప దనియు నందువలనఁ బూవుశబ్దమును బ్రాఁతాదులలోఁ జేర్పవలసియే యున్న దనియు నభిప్రాయపడినది. ఇది యుక్తమే. సర్వ. పేర్కొన్నట్లు పూఁదోట యిత్యాదులలోనినుగాగమమువిషయమును గూర్చి యిటఁ బ్రౌఢవ్యాకర్త యేమియుఁ బేర్కొనలేదు. కాని శ.ర.లో మాత్రము దీని కుకారమునకువలె నుమాగమాదు లగు నని చెప్పి పూఁగొమ్మ, పూటడిదము అని యుదాహరించెను. పూఁగొమ్మ యనుదానివలెనే పూతోట కాఁగలదు. కాని యిట నేమియుఁ జెప్పలేదు. పూఁదేనె, పూఁబాళ, పూఁబోఁడి యనుచో శ.ర. పూ అనువిభాగమే చూపినది.

www.mohanpublications.com

కానీ ఘం. పూ+తోట అనుచో దీర్ఘమునకు బా.సంధి.25 చే నుగాగమము రాదు. కావున 'ఇటఁ బోఁడి పరం బగుచో నెల్లెడల ను మ్మగు (సమా.19) అనువాక్యమందలి పోఁడిశబ్దము తదితరముల కుపలక్షణ మననగును. కాన నుమాగమము కలుగు (27) నని పేర్కొన్నది. శ.ర. పంక్తుల నుదాహరించి 'రేయి ఊయి మొద లగుచోట్ల నీలోపము చెప్పు టెట్లో, అట్లె పూశబ్దమునకు నుగాగమము చెప్పు టె ట్లావశ్యక మని (281) పేర్కొనియు నిట పోఁడి యితరముల కుపలక్షక మనుట యుక్తముగా లేదు. ఆసూత్రముకడ 'ఇట పోఁడి పరం బగుచో' ననుచుండఁగా నట వదలి యితరస్థలములలోఁ జేయుట యుక్తమా? పోఁడి యితరముల కుపలక్షక మైనచో పూశబ్దముమీఁద మాత్రమే య ట్లవునా, లేక పూవుఁగొమ్మ యిత్యాదులలోఁ గూడ నాయుపలక్షకత్వమువలననే యవునా. అట పోఁడి పర మవుటయు ను మ్మవునదియుఁ బూశబ్దమునకు మాత్రమే కదా. తీవఁబోఁడి, తీయఁబోఁడి, విరిఁబోఁడి, ననఁబోఁడి యిత్యాదులు గలవు. వానికి గూడ నవునా? తీవఁగొన, విరిఁబొలుపు, ననఁబోఁడిమి యిత్యాదిగా నవునా?

ఇవి పూఁబోఁడి యిత్యాదులవలె నుపమానపూర్వపదకర్మధారయములు కావు కావున నుగాగమప్రసక్తి లే దనరాదు. పూవుఁదోట యెట్టిది? కావున నిట ననఁ గా నుపమానపూర్వపదకర్మధారయములందే యని చెప్పవీలు లే దన్నమాట.

పూశబ్దము నొక్కదానిపక్షముననే పోఁడి యితరముల కుపలక్షకమా? ఇతర స్థలములం దనునది గల దని తలఁచినవాఁడు 'ఇట' అని యేల చెప్పెను? కావున బోఁడి యితరములకు నుపలక్షణ మని (అలరు ఇత్యాదులలో పూశబ్దము నకు మాత్రమే యాయితరములు పర మయినపుడు ను మ్మగు ననియు) అర్థము చేయుట సముచితము గా దని నిర్ణయింపక తప్పదు. అట్టియభిప్రాయము సూత్రకర్తకు కల దనుట కేమి యాధారము?

శ.ర.నుబట్టి చూచినను నిట్లు నిర్ణయింపరాదు. ఉకారములకు నుమాగమాదు లవు ననఁగా పూఁగొమ్మ యనుచో నగునుము 'ను మ్యోతః' అనుచింతామణి సూత్రానుసారముగా నుకారాంతములపై (ఉదంతముల పై నని తత్కర్త యభిప్రాయము. లేనిచో పూ – ఉకారాంతమే కదా 'వలె' అను టేల?) నగు నట్టిదియే యనఁదగు పోఁడిశబ్దపరకత్వమున నగు నుమ్మే యైనచో పోఁడిశబ్ద

www.mohanpublications.com
పరకత్వమునందువలె నుమాగమ మగు ననెడివాఁడే. పైఁగా నట నాతఁడు టుగాగమమును గూడఁ జూపెను.

'పోఁడిశబ్దము పరం బగుచో ను మ్మగు' అని చెప్పిన ట్లిచట నుమాగమ మవుటం గూర్చి పేర్కొనఁడాయెను.

'ను మ్చోతః' అనుసూత్రమునందలిచకారముచేఁ జేయఁదగు నని యెంచె నేమో. 'చకారా దుకారాంతవ్యతిరిక్తా దపి' (కవిశి.317) యని యహోబలుఁడు వివరించెను. కాని యిట్టియెడల నైనను ప్రౌఢవ్యాకర్త స్పష్టముగాఁ జెప్పియే యుండవలసినది. అహోబలునివ్యాఖ్యానముచే నిట నుమ్ము రాదు గదా. అహోబలుని వ్యాఖ్యానగతవిషయములను గూడ సూత్రవివరణములతో నితఁడు చెప్పుట గాననవును.

పూ అనునది ఊకారాంత మవుట నుకారాంతములకువలె నని చెప్పినాడు. 'ను మ్చోతః' అనుదానిచే సాధారణముగా నగు నని తలంచె ననుటకు వీలులేదు.

సమా. 13 సూత్రమున కమ్మందేనె యనుచో నిగాగమమునకు బిందువు చెప్పి సరళాదేశము చెప్పలేదు. అట్లె యిచటఁ బరుషపరకత్వమున నుమాగ మవుటను జెప్ప మఱచె నని తలంచుటయే యుక్తము. ఘం. సమర్థన ముచితము గా దని సారాంశము.

నుమాగమము చెప్ప మఱచుట యొకలోప మని యంగీకరింతము. పూరెమ్మ పూఁగొమ్మ యిత్యాదులలోఁ బూర్వశబ్దము 'పూ' అనునదా లేక పూవు అనునదా? అనునది విచారింపవలెను.

శ.ర. 'పూ' అనియే చూపును.

దీనికి ముం దసలు పూశబ్దము స్వభావ మెట్టిదో గమనింపవలె. శ.ర. కర్త ఉకారాంతకార్యములు పూశబ్దమునకు నగు నని పూఁగొమ్మ యనుదానితోపాటు 'పూటడిదము' అని యుదాహరించెను. కానీ యిట్టిప్రయోగములు భాషలోఁ గానరావు. అందుకే సంజీవనీవ్యాఖ్య స్వరపరకపూశబ్దమునకుఁ బ్రయోగము శ్రీనాథాద్యర్వాచీనులకావ్యములందుఁ గన్పట్టలేదు. భారతాదిప్రాచీనకావ్యములలో 'పూ' అనుదీర్ఘాంతశబ్దమే కానరా దని (వ్యా.సం.స.352) స్పష్టము చేసినది.

స్వరపరకపూశబ్ద మసలు భాషలో లేనే లేకపోఁగా పూటడిద మనురూపము

www.mohanpublications.com
ప్రసక్తి యస లెట్లు సంభవ మగును. టుగాగమము లేని 'పూయడిదము' ఇత్యాదు లూహకే రా వీలు లేదు. అట్టియెడల పూవుటమ్ముపోలె (విరా. 1.245) పువ్వు టమ్ములపాదులున్ (విరా. 2.28) అనురీతిగా నిటఁ బూవుశబ్దమే కాన నవుచున్నది.

వీనింబట్టి పూవుశబ్దముపక్షమునను బ్రాఁతాదిసూత్రమునందలిబహుళ శబ్దముచే స్వరపరకత్వమున నక్కార్యమున కప్రవృత్తి యని నిశ్చయింపఁ దగును. పూయడిదము లేదా పూటడిద మనురీతిరూపములను వారించుకొనఁ దగును.

కాఁగా నిట నుత్తునకుఁ జెప్పినటుగాగమ మూకారముపై పూశబ్దముపై నయినది. గావున నుదంతములకుఁ జెప్పిననుమాగమమును పూ అను నూకారము పై నగు నని చెప్పుటకు వీలు లేదు. (ఇంక టుగాగమ మయినను పడుకటిల్లు దుక్కిటెడ్లు, మిద్దెటిల్లు ఇత్యాదిగా నితరస్థలములం దట నట విన నవు నేమో కాని యీనుగాగమ మిట్టిసమాసస్థలములలో నుదంతేతరములపైఁ గానరాదు.)

కాఁగా శ.ర. ఉదాహరించిన పూఁగొమ్మ, పూటడిదము అనురెండింటిలో రెండవది పరాస్తము కాఁగా మొదటిదానికి నాధారము పోయినది. వ్యా.సం.స. (343) మొదలుగా వ్యాఖ్యానములును దీర్ఘములపై నీనుగాగమము నంగీకరింప లేదు.

ఇంక పూశబ్దముతో పూరెమ్మ ఇత్యాదు లెట్లు సాధింపవలె. పూరెమ్మ షష్ఠీ తత్పురుషము గదా. పూయొక్క రెమ్మ అని విగ్రహము చెప్పవలెను. అట్లే పూయొక్క కొమ్మ అని చెప్పవలె. 'పూయొక్క' అని చెప్పుట కట్టిరూపములు కలవా? యొక్క కాన్పింప దని యుపేక్షించినను నితరవిభక్తంతములును గానరావే. పూను (పూవును) పూచేత, పూనకు, పూనందు ననురీతిరూపములు గలవా? తొలుపూ దుఱిమి (మను. 3.84.) ఒక్కపూ గోసి (విక్రమా. 8.66) (ఘం. 281) అనుచో ద్వితీయాంతముగా గాననవుచున్నది. అట్టియెడల పూయొక్క రెమ్మ అనురీతిగా విగ్రహము చెప్పుట సహజ మని భావించుటకు నవకాశము లేదు. అలరు పొక్కిట పొన్నపూవలన వెడలి (నీలా. 225)లో వలన ప్రత్యయము గాననవుచున్నది. ఇది వలను శబ్దసప్తమ్యంతరూపముగా సమన్వయించుటకంటె వలన ప్రత్యయ మనుటయే యుక్తము. కాని యిట్టియితరప్రయోగములు గాని, యితరవిభక్తులతోడి

www.mohanpublications.com
రూపములు గాని, పూశబ్దమునకుఁ గానరావు. కావున నది వలనుశబ్దరూప మనక తప్పదా?

ఇంకఁ బూశబ్దము వ్యస్తముగాఁ గానవచ్చుటయు నప్రసిద్ధమే. తొలుపూ, చిన్నిపూ, ఒక్కపూ, శిరసుపూ, అనురీతిగా నీయది సమాసగత మయియే కాననవుచున్నది. శ.ర.కర్త పూ అనుశబ్దమును జూపియు 'శిరసు పూ' అనియే యుదాహరించుటయు ప్రౌఢ.లోఁ గూడ నదియే యిచ్చుటయు నీశబ్దము వ్యస్తముగాఁ గానరాలే దనువిషయమును సూచించుచున్నది. 'సింధువారమునఁ బూ శిథిలపడఁగ' ననుదానిని సూ.ని. చూపినది. ఇందుఁ బూశబ్దము వ్యస్తముగా నున్న దనవలయును.

ఇట్టియెడలఁ బూశబ్ద మొకటి ప్రత్యేకముగా నంగీకరించుటకంటెఁ బ్రాఁతాదిసూత్రమందలిబహుళపదముచే సమాసోత్తరపద మయియున్నపుడును పూశబ్దము తొలియచ్చుమీఁదివర్ణములు లోపించుట గల దని యూహించుట యుక్త మని తోఁచుచున్నది.

చేయి, చే. ఒక్కచే నీఁదుచున్నంత (దశ.2.110) (సూ.ని) వేయి, వే. వేయు వా – వ్రాకుచ్చు. వాతోడ – అనురీతిగా పూశబ్దము పూవుశబ్దమునుండియే యేర్పడిన దని యూహింపవచ్చును. కాఁగా 'పూ' అనుదానిని బ్రత్యేక మగు శబ్దముగా సమన్వయింపవలసినయవసరము లేదు. కానీ 'మేయు నేయు అను రీతిగా పూయు అనురీతిరూపములును గానరావు. కావున దీనికంటెఁ బైరీతి సమన్వయించుటయే సరి యనవచ్చును. సింధువారమునఁ బూ – అనునది విశేషముగను (బహుళపదముచే) నెంచనవును. అనఁగాఁ బ్రాఁతాదిసూత్రమందలి బహుళపదముచే సమాసపూర్వావయవము కాకయుఁ బూవు శబ్దమున కక్కార్యము గానవచ్చుచున్న దని యర్థము చెప్పుకొన్నచోఁ బైరీతిప్రయోగము లెల్ల సంగ్రహింపఁ బడఁగలవు. అట్లే యచ్పరకత్వమున నీకార్యమున కప్రవృత్తి నంగీకరింపవలయును.

సూ.ని. పూలు శబ్దము పూ అనుదానినుండి యేర్పడినట్లు పేర్కొన్నది. కానీ యీరూపము పూవు అనుదానినుండియును లభించును. అవు ప్రభృతులలోఁ జేర్చినచో 'బహువచనంబు పరం బగునపు డంతిమాక్షరలోపము' సిద్ధించి ఆవులు–ఆలు, చుట్టములు – చుట్టలు అనురీతిగానే పూవులు – పూలు, పూవులయందు–పూలయందు అనురీతిగా ద్వైరూప్యము సిద్ధించును. ఇట్టిది బహువచనమునందే

www.mohanpublications.com
ప్రసిద్ధ మవుటయు నేకవచనమున పూచేత, పూనకు (నగాగమ మిట నిత్య మనవలెను) పూనందు అనురీతిరూపములు లేకుండుటయును, పూలు ఇత్యాది రూపములు ఆవు ప్రభృతిత్వమువలననే సాధింపఁదగిన వని స్పష్టము చేయు చున్నవి. అటఁ గూడ ఆచేత (ఆవుచేత) చుట్టచేత (చుట్టముచేత) అనురీతి రూపములు లేవు. అందుకే 'బహువచనంబు పరం బగునపు' డనువిధాన మిటఁ గూడ సముచితముగా సరిపడుచున్నది.

ఇట్లు పూవు శబ్దమును బ్రాఁతాదులలోఁ జేర్చుకొనుటవలనఁ పూఁగొమ్మ యిత్యాదులును సిద్ధము లవుచున్నవి. అనఁగాఁ బూ అనునది ప్రత్యేకముగా నొకశబ్దముగా నంగీకరించుటవలన నేర్పడిన 'పూ+కొమ్మ' అనురీతిస్థలములలోఁ బూశబ్దమునకు మాత్ర మూకారాంతమునకు నుగాగమ మవు నని ప్రత్యేకముగాఁ జెప్పుకొనవలసినగౌరవము తగ్గినది.

మొత్తముమీఁద పూవు శబ్దజన్యము కాని 'పూ' అనుప్రత్యేకశబ్ద మొకటి యంగీకరింప నక్కఱ లే దని స్పష్ట మవుచున్నది.

శిరసు పూ గగనంగ అనుదానిని మార్గాంతరమున సమన్వయించినను తత్త్వ. ప్రస్తుతసూత్రమునకు 'తలపూ వాడక' అనునది సరి యైనయుదాహరణ మని పేర్కొనుటచే, పూశబ్ద మంగీకార్యమే యనియు నీసూత్రము సార్థకమే యనియుఁ జెప్పిన ట్లయినది. సరి యైనయుదాహరణమును బిదపఁ జూపుచునే 'శిరసు పూ గగనంగ (తనయభిప్రాయము ననుసరించి) సరి యైనలక్ష్యము గాదు గావున అపు డీసూత్ర మనావశ్యక మని (43) తత్త్వ. పేర్కొనుట విలక్షణము.

అందుకే కాఁబోలును. 'తలపూ వాడక' అనుసరి యైనయుదాహరణమును జూపి యీవ్యాఖ్య సూత్రమును సార్థకపఱచినను, ముం దనావశ్యక మనుటనుబట్టి ఘం. దీనిని నిరసించినది. (313)

ఇట్టిప్రయోగములను గూర్చి పరిచయము చేయువఱ కీసూత్రము ప్రయోజన వంత మనఁదగును. కాని యసలు సూత్రము మాత్రము చెప్పవలసినది గాదు.

www.mohanpublications.com

## నుమాగమాదులు

**12. సమాసమందుఁ దత్సమంబు పరం బగునపుడును నుమాగమాదులు కానంబడియెడి.**

ప్రాంతాదిసూత్రసందర్భమున సూరి అన్నియు నాచ్ఛికములే యుదాహరించుటచే తత్సమపరకత్వమున నాకార్యములు జరుగ వేమో యనుభ్రాంతిని వారించుట కీసూత్ర మారంభింపఁబడిన దని వ్యాఖ్యలు (కు.పం.27. సుబో.35, తత్త్వ.44. ఘం.28) పేర్కొన్నవి. సుగమ. సమాసమున (తత్సమము పర మగునపుడు) లుప్తశేషమునకు నుగాగమాదులు కల్గ వని సూరి తలంచె నని, ప్రౌఢవ్యాకర్త ఆలోపమును సవరించుటకై ఈసూత్రము రచించె (25) నన్నది. సూరి తలఁచెనో లేదో నిర్ణయించుటకు వీలు లేదు. అట్టియెడల నది సూరిదోష మనుట యుక్తము కాదు. సూరి తత్సమాచ్ఛికవివక్ష చేయలేదు. కావునఁ దత్సమము పర మగునపు డగు నని యాతఁడు ప్రత్యేకముగాఁ జెప్ప నక్కఱ లేదు. కానీ బాల.ను జదువువా రచ్చటియాచ్ఛికోదాహృతులను జూచి యిట్లు భ్రమింతు రేమో యని సూరియభిప్రాయము స్పష్ట మగునట్లు వివరించుటకు పూనుకొన్నచో నది లెస్సయె.

సర్వ. ఈసూత్రము ప్రాంతాదిసూత్రమునకు సంబంధించిన దని తెలుపు పదమే సూత్రమందు లే దనియు లక్ష్యములనుబట్టియే యట్టి దని తెలియ వలయు ననియు న ట్లగుట సూత్రమందలిలోపమే యనియుఁ బేర్కొను టుచితముగానే యున్నది. 'పూపూవు' అనుపూర్వసూత్రమునెడలను వ్యాకర్త యభిప్రాయము వివరణమునుబట్టియే స్పష్ట మగును.

కాఁగా నిట నుదాహృతులనుబట్టియు ఇది చెఱువునుదకమువంటిచోట్ల నున్న నుగాగమమును గూర్చి పేర్కొనునది కా దని తెలియవలసియున్నది. అయినను నీవిధాన మవసరము లే దని వ్యాఖ్యలు పేర్కొన్నవి. (తత్త్వ.41) సర్వ. 'ప్రాంతాది సూత్రముకడ నుత్తరపద మాచ్ఛికమే కావలయు నని సూరి యొచ్చటను జెప్పలే దనియు' పైఁగా కెంధూళి యనుచోఁ దత్సమపరకమును జూపె ననియు నది గమనింపకపోవుటే యీసూత్రరచనకు మూల మేమో యనియుఁ (137) బేర్కొన్నది. తత్త్వ. తదనుసారముగా సుగమ. (25) కెంధూళి యనుదానిచేఁ బైనిర్ణయము చేసినవి.

www.mohanpublications.com

కెంధూళి యనుదానింబట్టి తత్సమపరకత్వమునను నుగామ మగు నని యీ వ్యాఖ్యలభావము. తత్సమములు, నాచ్ఛికము లనువివక్షయే బయలుదేరరాదు. అది రేఁగినపుడు కెంధూళి యనున దెంతమాత్రమును నిర్ణాయకము కాదు.

ఏ లన కెంధూళి, కెంజడ లనియుఁ బ్రయోగంబులు కానంబడియెడి ననుసూరివివరణములో నయ్యవి విలక్షణము లనియు సామాన్యలక్షణసిద్ధములు గా వనియుఁ దాత్పర్యము. లక్షణదూర మవు టెంతవఱకు? పరుషపరకతలోఁ జెప్పిననుగాగమ మిట వర్గయుక్సరళపరకతలో నవుటయందే యగునా? అంతే యేల, కెంధూళు లనుచోఁ దత్సమము పర మైనది. కావున లోపమే రా వీలు లే దనియును సూరి యుద్దేశించె నన్నచోఁ గా దనుట కాధారము గలదా?

బహుశః ఈయభిప్రాయముతోనే కాఁబోలును. ఘం. 'కెంధూళి యని సూరి యుదాహరించియున్నను నట మాత్రమే తత్సమపరకతలో నాగమ మవు ననియు నితరత్ర కలుగ దనియు సందేహింప నవకాశము కల దని (28) పేర్కొన్నది. కానీ యిదియుఁ బూర్తిగా సమంజసము గాదు. ఇట ధూళి యనుచో వర్గయుక్సరళ పరకత్వమున నుగాగమ మవుటయు విలక్షణమే కదా. అందుకే యాతఁ డుదాహరించె ననియుఁ దత్సమ మైనచో నిక్కార్యములు లే వనునభిప్రాయ మాతనికి లే దనియుఁ బేర్కొనుటకు నవకాశము గలదు. కావున విశేషప్రయోగముగాఁ జూపినయీయది ప్రస్తుతాంశమును నిర్ధారించుటకు నాధారము గాఁజాల దని మాత్రమే గ్రహింపవలసియున్నది.

'బాలవ్యాకర్త కెంధూళి ఇత్యాదిప్రయోగంబులునుం గల వని నుడివి యట్టి వానిని నిరసింపలే దని' తత్త్వ.(44) పేర్కొన్నది. ఇత్యాదిప్రయోగంబులుం గల వని సూరి నుడువలేదు. కెంధూళి కెంజడ లనియు నని యారెంటినే పేర్కొనెను. అందును గెంజడ లనుచో నుత్తరపద మాచ్ఛికమే. ఇంక నది నిరసింపలేదు. కావున నిట్టివి సూరి కిష్టమే యనుటయు సరి కాదు. అట్టివి యథేష్టముగా సాధించునుద్దేశ్యమే యున్నపుడు నుగగమమును బరుషసరకత్వమున మాత్రమే యేల చెప్పెను. హల్లు పర మగునపు డని సామాన్యముగాఁ జెప్పక పోయె నేమి? గం గనుకాసె, నెలఁ తిచ్చె ననుప్రయోగములు చూపువాఁడు స్త్రీవాచక తత్సమంబులకు సంధి లే దని యేల చెప్పెను. కాఁగా నిట్టివి యుక్తలక్షణముచే సిద్ధములు గావు, కావున విశేషప్రయోగములుగా నవి మాత్రమే గ్రహింపవలెను.

www.mohanpublications.com
ఘం. పేర్కొన్నట్లు 'కెంధూళి యొక్కటి గ్రాహ్య మవును'. కాని యిట వర్గయుక్ పరకత్వమున నుగాగమ మవుటచేతనా లేక తత్సమము పర మగుటచేతనా? ఇట్టినిర్ణయింప రానిస్థల మీయంశమున నిరూపక మెట్లు గాఁగలదు.

కావునఁ దత్సమాచ్ఛికవివక్షయే సూరికి లే దని చెప్పవలెను. ఇది పైని స్పష్ట మవును.

సూరి యిట సరళస్థిరములకు వరుసగా కెంజడలు, కెంధూళి యనువరుసలో నుదాహరింపలేదు. కెంధూళి, కెంజడ లని యేల యుదాహరించెనో. దీనిచేత వర్గయుక్సరళంబులు పరంబు లగునపు డనుసూత్రము స్ఫురింపఁజేయ నెంచె నేమో. (అట సరళములు వర్గయుక్కు లనుక్రమములోనే యుదాహరించెను.) వర్గయుక్సరళపరక మయినపుడే గదా బిందువు. సంశ్లేషము, స్వత్వము (ఖండ బిందువును)లు లేవు. వర్ణయుక్సరళసూత్రముచేతనే యిటఁ బూర్ణబిందు వయినది. 'అట్లు ప్రయోగములందు వర్గయుక్సరళపరకత్వమునఁ గూడ కెంధూళి, కెంజడ యని కన్పించుచున్న దని తెలుపుటకుఁ గావచ్చును. కాఁగాఁ దత్సమపరకతలో నీకార్యములు కా వనునిషేధము లేదు గావున నీప్రౌఢ.సూత్ర మవసరమా? స్పష్టతయే ప్రయోజనము. సూత్రము లేకున్నను నిబ్బంది లేదు.

ఈసూత్ర మనవసర మనుట కీకడఁ జూపినలక్ష్యములను మార్గాంతరమున తత్త్వ. సమర్థించినది.

"కన్ – అనుపదమువలె మున్ అనుపదము కలదు గావున మున్ కోపము ముంగోపము అని యగును." (తత్త్వ.44) దీనిని విమర్శించుచు సర్వ. మున్ లోనినకారము ద్రుతము కాదు గావున నిట సరళాదేశాదులు రా వనియు గసడదవ లయినచో 'మున్గోపము' అనుదానితోపాటు 'మున్కోపము' అనియు గావలసివచ్చు ననియు (138) పేర్కొన్నది. తత్త్వ. కన్ అనుదానివలె అనుటలో నభిప్రాయము స్పష్టము చేయలేదు. కానీ 'రమణీయ'ప్రభృతిగ్రంథములందువలె 'కన్'లో శబ్దగతనకారము ద్రుతమే యని భావించియున్నపక్షమున మాత్రము దానితోఁ బోల్చుటనుబట్టి మున్‌లోనినకారమును కన్‌లోవలె ద్రుత మయి, ద్రుతకార్యము లందును గావున ముంగోప మని యేర్పడు నని యావ్యాఖ్య తలంచిన ట్లవును. కాఁగాఁ జెప్పఁదలఁచినమార్గము నిర్దుష్టమే యవును. సర్వ. కందోయి నన్యథా సాధించె. తత్పరామర్శన మిట నప్రస్తుతము.

www.mohanpublications.com

కానీ 'మున్' లోనినకారము ద్రుత మని తలంచుట మాత్ర మసమంజసము. సూరి 'అఁట ఇఁక చుఁడు' సూత్రమునొద్ద ముంగొంగు, క్రొంబసిఁడి, కన్దోయి అని యుదాహరించెను. కన్ అనుదానిలోవలెనె మున్ అనుదానిలోను శబ్దగత నకారము ద్రుతమే యని సూరి భావించినపక్షమున క్రొంబసిఁడి, ముంగొంగు కన్దోయి యనురీతిగా నిచ్చియుండవలె. కాఁగా క్రొంబసిఁడి యనుతరువాతి లక్ష్యమున కనుగుణముగా ముంగొంగు అనునదియుఁ బ్రాఁతాదిసూత్ర సందర్భమునందలిదియే యనియు నిట శబ్దగతనకారము ద్రుతము కా దనియుఁ జెప్పవలసియుండును.

అస లింతయు నేల? 'వింజామరము' అనునది ప్రాఁతాదిసూత్రముచేతనే సిద్ధించు నన్న దీవ్యాఖ్య (44). వింజామరము సిద్ధించినపుడు ముందు+కోపము ముంగోప మనునది మాత్రము ప్రాఁతాదిసూత్రముచేత నేల సిద్ధింపదు? కావున దాని నన్యథా సమర్థింపఁజూచుట యనవసరము, ననుచితము నయియున్నది. మున్ చని – ముం జని. మును కదలి – ముం గదలి, యనురీతిగా నపరూపముల కవకాశము కల్పించుటయే తప్ప, మున్శబ్దములోని నకారము ద్రుత మనుటకు బ్రయోజన మొక్కెడ నేని గలదా?

వెల్ల+చామర మనుచోఁ బ్రాఁతాదిసూత్రమందలిబహుళపదముచే నిత్యము చేయఁదగు నను తత్త్వ.అభిప్రాయము సమంజసముగా నున్నది.

మొత్తముపై నిటఁ జూపినలక్ష్యములు ప్రాఁతాదిసూత్రములకే చెందిన వనుట సారాంశము. కావునఁ దత్త్వ. ఈసూత్రము ననావశ్యకతను స్పష్టము చేయఁ దలఁచుచోఁ బ్రాఁతాదిసూత్రము తత్సమపరకత్వమున వర్తించుటను స్థాపింపవలసి యుండును. 'కెంధూళి' అనుదానిచే నిరూపించినది. కాని కెంధూళిని నిరసింప నంతమాత్రమున సూరికిఁ దత్సమపరకత్వమునను నిక్కార్యము లిష్టమే యనునభిప్రాయ మీవ్యాఖ్యకు బలముగా నున్నట్లు లేదు. అందుకే యీవ్యాఖ్య యంతకు ముందుసూత్రమునందలిబహుళపదముచే నైనను దత్సమపదఘటిత స్థలములం దీకార్యము జేయవచ్చును. ఉత్తరపద మెట్టి దయినను లోపస్థాన మగుపూర్వపదము మాత్రము నాచ్ఛిక మయియుండినఁ జాల (తత్త్వ. 43) దని పేర్కొన్నది. ప్రాఁతాదిగణమునం దాచ్ఛికశబ్దములే యుండనవు. కాని పూర్వ

www.mohanpublications.com
పద మాచ్ఛికమే కావలయు ననునర్థమున కాప్రాంతాదిసూత్రమం దేది యాధారమో యీవ్యాఖ్య స్పష్టము చేయలేదు.

ఇంకఁ దత్సమపరకతలో నీకార్యము లవుటను నిరూపించుటకు నా సూత్ర మందలిబహుళపదము నాశ్రయించుట యీవ్యాఖ్య కనవసరము. ఏ లన నీవ్యాఖ్య యింతకు ముందు "కుండశబ్ద మట్లె సంస్కృతసమమయ్యు ముపర్ణకలోపము నొంది, కుండ అనునాకారము నొందెను గదా! బహుళగ్రహణముచే దర్భ, పనస కుండ మున్నగువానియందు ములోపము నిత్య మని భావింపఁదగును. ఇటఁ గుండశబ్దము తత్సమ మనియే యభిప్రాయ" (తత్త్వ. 21.) మని కుండశబ్దము తత్సమ మని నిశ్చయించినది.

ఇంక నిట సూరి బహుళగ్రహణముచేత 'క్రొత్తకుండ లిత్యాదులందు లోపంబు లే' దని చెప్పెను. అనఁగా క్రొత్త+కుండ లనుచోఁ బ్రాంతాదిసూత్రముచేఁ దొలియచ్చు మీఁదివర్ణములకు లోపము రావలసియున్నను బహుళగ్రహణమువలన లోపింప దనియే కదా యర్థము. అనఁగాఁ 'గుండ' యనుతత్సమము పర మైనపుడును లోపము రావలసినదే. అనఁగాఁ బ్రాంతాదిసూత్రము తత్సమపరకతయందును లోపమును జెప్పునదే. కావున ముంగోపము, వింజామర మనునవి ప్రాంతాది సూత్రములచేతనే యవును. అట్లు సమన్వయించుటకు నవకాశము గల్గియున్నను నీవ్యాఖ్య యుపేక్షించినది. సర్వ. కూడ కుండ తత్సమమే యని పేర్కొనియును (64) నిటఁ బైరీతిని సాధించుకొనునవకాశము నుపయోగించుకొనలేదు. కుండ శబ్దము తత్సమ మని సూత్రకర్త మాత్రము భావింపలేదు. కాన నాతఁ డిట్లు సూత్రించును. దానింబట్టి తిరస్కరించుటకు వీలు లేదు.

ఇంక నీవిధానము సార్థకమా?

సర్వ. సూత్రమందలి నుగా(మా)గమాదులు అనుచోటియాదిశబ్దముచే టుగాగ మాదులు గ్రహింపవలయు నని తలఁచుచో నట్టి దుదాహరించిన బాగుండెడి దని పేర్కొనుచు–

సమాసంబుల నుదంతంబు లగు (బా.సంధి.25) అనుసూత్రముకడ సూరి యుత్తరపదముగా దత్సమములు చూపలేదు. కావున నిది యారంభించె నను కొనవచ్చును. వేలుపు+తపసి=వేలుపుందపసి యగును. కర్మధారయంబులం

www.mohanpublications.com

దుత్తునకు అనుచోఁ గూడఁ దత్సమ ముత్తరపదముగాఁ జూపలేదు. మబ్బు టంబరము అగును. ఉదంత మగు (బా.సం.33) ఇటఁ గూడ నట్లే చూపలేదు. చేయునర్జునుఁడు అనియుఁ గావచ్చును అనురీతిగాఁ జూపెను. (136)

కాఁగాఁ బ్రాఁతాదిసూత్రసందర్భమునవలె సూరి సంధి–25, 28–33 సూత్రములలోను నాచ్ఛికములే చూపెను. కాని యటఁ దత్సమపరకత్వమునను నీకార్యము లవుచున్నవి.

సంధి–25 సూత్రమునకు సర్వ. తత్సమపదపరకతలో నాకార్య మగుటకు వేలుపుందపసి యనునది చూపినది. కానీ యిది సరి కాదు. తపసి యనునదియు నాచ్ఛికమే. తపస్విశబ్దభవ మైనయాచ్ఛికశబ్దముగా నీవ్యాకర్తయే శ.ర.లోఁ జెప్పెను. ఇట్లే సూ.ని. కావున నిది సరి యైనయుదాహరణము కానేరదు. కవిప్రయోగములు ప్రసిద్ధములే. బెట్టిదపుందోమరము (కర్ణ.3.204) కొంచెపుంగవులరవళి (పాం.1.110) నిబ్బరపుంగబరీభరము (కాళ.3.13) అనుగుంగ్రీడల (వసు.3.32) కటకున్దపస్విజనుఁ డేఁచిన (నృసింహ. 2.124) వేలుపుందరువులు (పారి.4.35) పుప్పుంబరిమళముఁబోలె (ఉ.హ.3.125) వేల్పుంజకోరేక్షణల్ (భీమ.5.109) మొద లగుప్రయోగములు పెక్కు లున్నవి.

"తరువాతిసూత్రవిషయమున సూరియే పేరు+ఉరము అని తత్సమశబ్దము నుత్తరపదముగా చూపించియున్నాఁడు. కావున పేరుటురము, పేరురము అనురెండు రూపములు కలుగును. (సర్వ.136) ఇటఁ గావున ననఁగాఁ దత్సమశబ్ద ముత్తర పదముగా సూరి చూపుటవలన (రెండురూపము లైనవి) అనుననిష్టార్థము నూహింపరాదు. తరువాతిసూత్రవిషయము కావున రెండు రూపము లవు ననియె వ్యాఖ్యతాత్పర్యము. కాఁగా 'విభాష నగు' నని చెప్పుట నూహింపవలసియున్నది. తరువాతిసూత్రమున నుదాహరించుటచే నట మాత్రమే తత్సమపరకత్వమున నవు నని యభిప్రాయపడ రాదు. 28 సూత్రముచే నిత్య మవుటచేతనే గదా యట విభాష యనుట. అనఁగా పేరు+ఉరము అనుచో 28 సూత్రముచే టుగాగమము నిత్యముగా రావలసియుండఁగా 29సూత్రము విభాష యనుచున్నది. కాఁగా 28 సూత్రము తత్సమపరకతలో టుగాగమము చెప్పుచున్న దనుట స్పష్టమె. "సరసపుటలుక" అనుసూరిఉదాహృతిలోఁ బూర్వావయవము తత్సమమే. దీనికి సర్వ. మబ్బుటంబర మనులక్ష్యము చూపినది.

www.mohanpublications.com

బలుపుటవయవంబులు (కర్ణ. 1. 282) కయ్యంపుటౌచిత్యంబున (కర్ణ. 2. 151) కఱకుటసుర (భాగ. 3. 282) వేల్పుటబల (ఆము. 6. 126) వేల్పుటుత్పలగంధియుం దాను (శృం. శా. 3. 224) కఱకుటంఘ్రుల నిఱికికొని (మను. 4. 58) మొ. ప్రయోగములు గలవు.

బాల. సంధి. 33 సూత్రమునకు లక్ష్యము లయినతత్సమపరకనుగాగమ ప్రయోగములు నిట్లు ప్రసిద్ధములే. మాకుఁ జేయునతిథిపూజలు (అర. 6. 164) చేయునుపాయము (నిర్వ. 2. 26) ముడివడునాననముల (నిర్వ. 6. 10) ఒనర్చునర్చ (పాం. 4. 107) వచ్చునుపాయము (అది. 1. 149) మొద లగునవి.

పైసూత్రములయెడ నన్నియు నాచ్ఛికములనే యుదాహరించియున్నను దత్సమపరకతలో నాయాకార్యములు ప్రయోగదృష్టము లవుచున్నవి. ఆచ్ఛికములే యుదాహరించెను గావునఁ దత్సమములు పర మైనచో నక్కార్యములు రా వని నిర్ణయించుచోఁ బైరీతిప్రసిద్ధప్రయోగము లెల్ల బాల. సాధ్యములు గావు. అట్లు చేయు టేల? లక్షణమునం దాచ్ఛికములకే యని చెప్పకుండఁగాఁ బ్రయోగములం దాచ్ఛికేతర(సంస్కృతసమ)పరకత్వమునఁ గాననవుచుండఁగా నట్లు గా దని యర్థము చేయుట సమంజసమా?

కాఁగా నాచ్ఛికములే యుదాహరించినయితరస్థలములందును దత్సమములును లక్ష్యము లవుచున్నవి. తదనుగుణముగా నీప్రాఁతాదిసూత్రసందర్భమునను దత్సమపరకములు లక్ష్యములే యవు నని గ్రహించుట యుక్తము.

చూడం జూడ వి. వి. లక్షణమును దృష్టియం దుంచుకొని ప్రౌఢ. ఇట్లు చెప్పె ననిపించుచున్నది.

ఇట్టివాని కెల్లఁ జింతామణియందలి 'ను మ్చ్రాతః' అనుసూత్రమునకు వివరణ మనఁదగిన 'సరళే పరుషే చైవ సమాసే ను ముతో భవేత్' అనుమొద లగుకారిక యాధార మనఁదగును. అటఁ గారికలో 'వికారా చ్చాపి కేచన అమిశ్రే స్త్రీసమాత్ కేచిత్ ప్రయోగ శ్శరణం కవేః' అని చెప్పఁబడినది. వికారా త్తనుదానికి పుంప్వాదేశ వికారా (కవిశి. 318) త్తని మాత్రమే యహోబలుఁ డర్థము చేసెను. ప్రాఁజదువులు, క్రొంజివురు. చెందొవ, పొందామర (క్రొన్నన, నెత్తావి) ప్రభృతులు స్థలాంతరమునఁ జూపినను నట నుమాగమాదులను గూర్చి ప్రస్తావింపలేదు. అటనే 'శబ్దానా

www.mohanpublications.com
మాదిబాగేషు' అనునాథర్వణమునకు లక్ష్యము లనఁదగు నని చెప్పిన 'రాతరుణులు, రాకుమారులు' అనుమిశ్రసమాసములలో నుమాగమాదులు లేవు.

'అమిశ్రే' యని వికృతివివేక మాచ్ఛికసమాసములందే నుమాగమము చెప్పినది. ఆకారికయే చెంగలువ యిత్యాదిరూపములసిద్ధి కాధారము. కావున దాని ననుసరించి సూరియు నాచ్ఛికసమాసములందే యవు నని భావించునెడల 'ఆచ్ఛిక సమాసంబులం బ్రాఁతాదుల' మున్నగురీతిగా సూత్రించెడివాఁడే కదా. బాల వ్యాకరణమందే కాక సూత్రాంధ్రాదులలోను 'ప్రాతాదే రజ్ఞస్య బహుళం లోపః, ప్రాఁతాదే రుత్తరపదే బహులం నుక్ పరుషేషు, ప్రాఁతాదే ర్లుప్తాంగస్య పరుషేషు, కుతశ్చి ద్ధలో ద్వే' మున్నగురీతిగా నొకటికి రెండుసార్లు చెప్పినస్థలములందు సయిత మెక్కువగా నుత్తరపద మాచ్ఛికమే కావలయు నని పేర్కొనలేదు.

ఆచ్ఛికములకే యాయాకార్యము లవుసందర్భములో నాచ్ఛికేతరపరిచ్ఛేదము లందు 'ద్విరుక్తం బగుహల్లు పరం బగునవు డాచ్ఛికం బగుదీర్ఘంబునకు' (సమా. 13) ఆచ్ఛికంబులం దయియవులకు (క్రియా. 103) మున్నగురీతిగా నాచ్ఛికము, వికృతి మున్నగుపదములను బ్రయోగించుట గానవచ్చెడిని.

కావున నీనుగామాదు లాచ్ఛికపరకతయందే యవు నని యనుమానించుట కవకాశమే లేదు.

ఆచ్ఛికములే యుదాహరించినస్థలములందును దత్సమపరకతలో నాయా కార్యములు ప్రయోగదృష్టము లవుటయు, సరసపుటలుక, పేరుటురము మున్నగు రీతిలక్ష్యప్రదర్శనము ననుసరించియు సూరి సామాన్యముగా లక్షణము చెప్పిన యీరీతిసందర్భములలోఁ దత్సమాచ్ఛికభేదము నుద్దేశింపలే దనుట స్పష్టము.

కావున నట్టిభేదమును గల్పించుచు నీసూత్రము చెప్పఁబడినచో నయ్యది వ్యర్థమే యనక తీఱదు.

వి.వి. 'అమిశ్రే' యని పేర్కొనుటనుబట్టి మిశ్రసమాసములందును గావచ్చు నను నుద్దేశ్యముతోఁ దదభిప్రాయసవరణమునకై యీవ్యాకర్త యిట్లు చెప్పె నేమో యని యనుమానింపఁదగియున్నది. సూత్రమున నుమాగమాదు లనుట యిందుకుఁ గొంత యాధారము కాఁగలదు.

కు.పం. చూపినసూత్రమున నిందు 'నుమాగమాదులు కానంబడియెడి' ననియే

www.mohanpublications.com

యున్నది. ఘం. నుమాగమపాఠమునే చూపినది. ఇతరవ్యాఖ్యలు నుగాగమపాఠము చూపినవి. అస లీపాఠ మెక్కడిది.

సుబో. 'ఇచట ముద్రితప్రతుల నన్నిటియందును నుమాగమాదులు అనియే కలదు. కాని సంధిపరిచ్ఛేదమున నెచ్చటను నుమాగమము విధింపఁబడనందున నుగాగమాదులు అని యుండుటయే యుచిత (35) మని పేర్కొన్నది. అనఁగా ముద్రితప్రతులకు భిన్నముగా నుగామమపాఠమును సుబోధిని ప్రారంభించిన దన్నమాట. తత్త్వ. సర్వ. సుగమ. వ్యాఖ్య లీపాఠమును స్వీకరించిన దిందుండియే యనుట స్పష్టము.

ముద్రితప్రతులం దెల్ల నున్న నుమాగమపాఠమే యుక్తము. సంధిపరిచ్ఛేదమున నెచ్చటను నుమాగమము విధింపఁబడలే దని సుబో. పేర్కొనుట బాల.ను దృష్టియం దుంచుకొనుటచేతనే యనవచ్చును. బాల.లోఁ జెప్పఁబడలేదు. కాని చింతామణి వికృతివివేకము లాగమమును నుమ్ముగానే పేర్కొన్నవి. సూత్రకర్త వానినుండియే యిది గ్రహించె ననవచ్చును. శ.ర.లో ప్రా,మీ లయెడ ను క్కనియు లే,చె,కె, ము న్నగుచోట్ల ను మ్మనియుఁ బేర్కొనెను. 'ఇట పోఁడి పరం బగుచో నెల్లెడల ను మ్మగు' నని సమాసపరిచ్ఛేదమున ను మ్మనియే చెప్పెను. (అందుకే సుబో. సంధి పరిచ్ఛేదమున నన్న దేమో) సంధి.10సూత్రమున నుగాగమ మనియే కు.పం. గ్రంథమునను గాననవును. ను మ్మనుటయే సూత్రకర్తయభిప్రాయమో లేక నుక్కు నుమ్ము అనువాని నభిన్నములుగాఁ బ్రయోగించెనో. కాని నుమాగమ మను పాఠమును దిద్దుట మాత్రము సరి కాదు. ఘం. మిత్తుగానే చూపుట యుచితముగా నున్నది. మిత్వముచే నుద్దిష్టమునకుఁ జివర నువర్ణ మాగమ మగు నని వివరించినది. మిత్త్వమునకును కిత్త్వమునకును భేదము గలదు. కాని సంస్కృతమునందువలె నాభేదము దెలుఁగునఁ బ్రయోజనవంతము గాదు. బహుశః అందుకే సూరి యెచ్చటను నాగమమును మిత్తుగాఁ బేర్కొనలేదు.

కావున వికృతివివేకము నుమాగమము 'అమిత్రే' యని పేర్కొనుటను గూర్చి ప్రౌఢ. ఇట్లు సూత్రించె ననఁదగును. 'అమిత్రే స్త్రీసమాత్ కేచిత్, ప్రయోగ శ్శరణం కవేః' అనుటలో కేచిత్, ప్రయోగ, శ్శరణం అనువానింబట్టి దానికి వివరణముగా నైన నిది చెప్పియుండనవు.

www.mohanpublications.com

బాల. అభిప్రాయమును గూర్చియే యిట్లు చెప్పిన నయ్యది వ్యర్థ మని చెప్పక తప్పదు.

అస లీసూత్రనిర్మాణమే యుచితముగా లేదు.

తత్సమంబు పరం బగునపుడు నుగాగమాదు లగు నని దీని కర్థము. ముంగోపము, వింజామరము అనునవి లక్ష్యములు. అనఁగా ము+కోపము వి+చామరము అని యుండ నిట నుమాగమ మయినది. అసలు ము+కోపము అని యవు టెట్లు.

ముందు+కోపము అని యుండఁగాఁ బ్రాఁతాదిసూత్రముచే (శబ్దానా మాది భాగేషు?) దొలియచ్చుమీఁదివర్ణములు లోపించుటచేత నవును. నుమాగమాదు లనఁగా లుప్తశేషంబునకు (వికారా చ్చాపి కేచన?) అనుసూత్రముచేఁ గావలయును. అనఁగా నిట లుప్తశేషము గానిచో నుమాగమము రాదు. లుప్తశేష మయినచో నుమాగమము వచ్చుట కభ్యంతర మే మే మున్నదా?

అహోబలుఁ డిటఁ జూపిన రాతరుణులు, రాకుమారు లనుచో నుమాగమము రాలేదు. కావున లుప్తశేషముల కెల్ల నుమాగమము రా దని యహోబల వాక్యములను దృష్టియం దుంచుకొని చెప్పినచో, 'కొన్నియెడలఁ గానంబడియెడి' నని చెప్పవలెను. 'తత్సమంబు పరం బగునపుడును' అనుచోటిచార్థకనుశబ్ద మాచ్ఛికములకు నెట్లును గల దని పేర్కొనునదే. కాని తత్సమములకు లేక పోవుటయుఁ గల దని చెప్పునది కాదు. కావున నద్దానిం గూర్చి చెప్పినను నీరచనము సరి గాదు.

బాలవ్యాకరణమున లోపము వచ్చుట మొదటియంశము. 'సమాసంబునం బ్రాఁతాదుల' అనుమొద లగుసూత్రముచేఁ దొలియచ్చుమీఁదివర్ణములు లోపించు ననియు, కాని నుమాగమాదులే వచ్చుట లేదు గావునఁ జెప్పవలసివచ్చిన దనియు సమర్థించుటకును వీలు లేదు. ప్రాఁతాదిసూత్రముచేఁ దొలియచ్చుమీఁదివర్ణములు లోపించినపిదప లుప్తశేషమునకు నుమాగమ మవుటలో విశేష మేమి?

సుబో. ఆదిశబ్దముచే ఆద్యక్షరము మిగులుట మొద లగువానిని గ్రహింపవలె (35) నని పేర్కొన్నది. ఇది సరి కాదు. నుమాగమము మొద లగునవి యనఁగా నుమాగమము మొదటిది. ఆదిశబ్దముచే ఆద్యక్షరశేష మవుటను గ్రహించుట కది నుమాగమమునకుఁ దరువాతి దగునా?

www.mohanpublications.com

అట్టియెడల నాద్యక్షరశేష మవుట మొద లగునవి యగు నని చెప్పవలెఁ గాని మధ్యలో నగునుమాగమముతో మొదలుపెట్టి చెప్పుట యెట్లు గుదురును?

ఇట నాదిశబ్ద మేమి చెప్పును? నెమ్మన మనుచో ద్విత్వమును గావలె. అట్టియెడ నుగాగమద్విత్వంబు లని చెప్పుటయే యుక్తము. నుమాగమ మైనపిదప సరళాదేశాదు లగుటలో నిబ్బంది లేదు. నుమాగమద్విత్వంబు లని చెప్పినచో నియ్యది ప్రాఁతాదికార్యసంబంధి యనువిషయమును సూత్రముచేతఁ దెలియుటకు నవకాశ మేర్పడియుండెడిది.

కానీ యిది వి.వి. లక్షణమునకు సంబంధించి చెప్పఁబడిన దని గుర్తించుచోఁ గొంత సార్థక మవును.

వి.వి. 'శబ్దానా మాదిభాగేషు నూతనత్వాదిబోధకాః, ఏకద్వివర్ణకా శ్శబ్దాః అర్థభేదో ఽపి చ క్వచి' త్తని పేర్కొన్నది. ఇట నుత్తరపద మాచ్ఛికమే కావలయు నను నియమము లేదు. కావునఁ దత్సమములు పర మయినపుడు సయితము ఏకవర్ణశేషమో లేక ద్వివర్ణశేషమో కావచ్చును. ముందు+కోపము, ము+కోపము అని యవుట కీకారికయం దవరోధము లేదు గదా.

కాని, ము+కోప మని యుండఁగా నుమాగమము మాత్రము రాదు. 'అమిశ్రే స్త్రీసమాత్ కేచిత్ ప్రయోగ శ్శరణం కవేః' అనుటచే నయ్యది యమిశ్ర సమాసముల యందే కావున నుమాగమము రాదు. కాఁగా నేకవర్ణశేష మగుట సిద్ధించును గాని నుమాగమము సిద్ధింపదు. కావున 'నుమాగమాదులు కానంబడియెడి' నని నుమాగమము మొద లగునవి యవు నని చెప్పుట యుచితము కాఁగలదు. 'అమిశ్రే' యనుదానిచేత నాచ్ఛికసమాసములం దెట్లును నుమాగమము సిద్ధ మగును. కావునఁ దత్సమంబు పరం బగునపుడును అనురీతిగా సముచ్చయార్థక నుశబ్దమును బ్రయోగించుటలో దొసఁగు లేదు. పైఁగా నహోబలపతి పేర్కొన్నట్లు పుంప్వాదేశవికారముపైని మాత్రమే కాక యేకద్వివర్ణశేష మగుటయును నీరీతి పుంప్వాదేశవికారముపైని మాత్రమే కాక యేకద్వివర్ణశేష మగుట యనునీరీతి వికారము గల్గినపుడు సయితము నుమాగమ మవుటను సూచించిన ట్లవును.

అయిన నిట నాదిశబ్దముచే నేమి గ్రహింపవలయును. ద్విత్వ మనవచ్చును. 'అద్విత్వం చ భవే ద్ద్విత్వం' అనుకారికయే యట దీని కాధారము. అది వచ్చుటలో

www.mohanpublications.com

నిబ్బందియు లేదు. కాని 'సుగాగమము కానంబడియెడి' నన్నచో నితరమున కప్రసక్తి కలుగును. కావునఁ దన్నివారణార్థము సుమాగమాదు లనుట ప్రయోజన వంతమే యగును. అయిన నాదిశబ్దముచే ద్విత్వమునే గ్రహింపవలె ననుట యె ట్లనవచ్చును.

ఇట సూత్రకర్త సమా. 7 సూత్రము చూడు మని సూచించెను. అట క్రొంబులకలు, ముంగోపము, వింజామర మనురీతిని సుమాగమముతోపాటు క్రొన్నారాచములు, నెమ్మన మనురీతి ద్విత్వకార్యమును బ్రదర్శించెను. కావున నీవివరణానుగుణముగా నాదిశబ్దముచే ద్విత్వము గ్రహించుటకు సూత్రకర్త యవకాశము కల్పించె నని స్పష్టము.

కానీ పయిరీతి సమన్వయముతో నీసూత్రము సార్థక్యము గుర్తించుటకు సమాససూత్రము విరోధించుచున్న దేమో.

దానిం బరిశీలింతము.

**సమా. 7. క్రొత్తాదులు లుప్తశేషంబులు దేశ్యంబులతోడంబలెఁ దత్సమంబుల తోడం గొన్నియెడలఁ గర్మధారయం బగు.**

ప్రాఁతాదిసూత్రమునొద్ద సూరి యన్నియు నాచ్ఛికములనే యుదా హరించుటచే నటఁ దత్సమములు గూడ నుండఁదగు ననియు వానికి దత్సమములతో సమాసము గల దనియుఁ దెల్పుటకై యీసూత్ర మారంభింపఁ బడిన దని కొన్నివ్యాఖ్యలు పేర్కొన్నవి. (కు.పం. 105) (సుగమ. 159)

బాల.లో సూరి ప్రాఁతాదు లనుగణము నేర్పఱచి క్రొత్తశబ్దము నందే చేర్చెను. అవాంతరవిభాగముగాఁ గ్రొత్తాదు లనియు బాల. పేర్కొనలేదు. సుగాగమ ద్విత్వములు విధించుటలో 'క్రొత్తశబ్దమునకు' అని క్రొత్తకు నొక్కదానికే చెప్పెను.

క్రొత్తాదులలో నిటఁ బ్రౌఢ. నెఱ, సగము అనువానిం జూపినది. కాని సూరి నెఱ+వగ=నెవ్వగ ఇత్యాదిరూపములను సాధించుటకు 'అన్యంబులకు సహిత' మిత్యాదిలక్షణము పేర్కొనెను. కాఁగా నెఱ యనునది యన్యము. ప్రాఁతాదుల లోనిది కాదు. క్రొత్తశబ్దము కూడ ప్రాఁతాదులలోనిదే కదా. కావునఁ గ్రొత్తాదులలో ననఁగా నిటఁ బ్రాఁతాదులలో నెఱశబ్దము చేర్చుట సూరియభిప్రాయము కాదు.

'నూతనత్వాదిబోధకాః' అనువి.వి.లక్షణము క్రొత్తాదులను బేర్కొన్నది.

www.mohanpublications.com

అట్లె 'ఏకద్వివర్ణకాః' అని రెండక్షరములు శేషించుటయు వి.వి. పేర్కొన్నది. సూరి తొలియచ్చుమీఁదివర్ణముల కెల్ల లోప మవు ననెను కదా. ప్రౌఢ. ఇటఁ జూపిన సగరాజ్యము అనుదానిలో రెండక్షరములు శేషించుట గలదు. ఇది వి.వి. సిద్ధము. కావున నీరెండంశములును నీలక్షణము వి.వి.సంబంధి యని యను మానింపఁజేయవచ్చును. కానీ యట్లు చెప్పుట కిందే విరోధములు గాననవు చున్నవి.

క్రొత్తాదు లనుగణ మేర్పఱచిన వి.వి.కారిక దేశ్యములతోనే సమాసము లగు నని చెప్పలేదు. అసలు సమాసముప్రసక్తియే కారికయందు స్పష్టము గాదు. కానీ ప్రస్తుతలక్షణమును దేశ్యములతోడంబలె ననుచున్నది. దీనింబట్టి దేశ్యములతో నెట్లు సమాస మగుచున్నదో యట్లె తత్సమములతో నవు నని యర్థ మవు. కాఁగా దేశ్యములతో సమాసము పూర్వసిద్ధ మయినట్లును దత్సమములతోఁ గానట్లును నర్థ మగుచున్నది. ఇంక నాకారిక సమాసమందలికార్యమునే చెప్పుచున్న దన్నవిషయము వ్యాఖ్యలనుండియే తెలియఁదగును. తద్వ్యాఖ్యలో నహోబలుఁ డు 'రాతరుణులు రాకుమారులు ఇందనుక ఇత్యాదీనా మ ప్యేతత్సూత్ర ఏ వోదాహరణతా జ్ఞేయాః' (కవిశి.503) అని పేర్కొనె. ఇందు రాతరుణులు, రాకుమారు లనుచో నుత్తరపదములు తత్సమములే కాదా. పైఁగా 'అమిశ్రే స్త్రీసమా త్కేచిత్' అనుచో మిశ్రసమాసములందు నుగాగమము రా దని (కేచిత్పక్షము) చెప్పియున్నను మిశ్రసమాస మసలే లే దని యర్థము కాదు. ఇంక మిశ్రసమాసములు గల వనియు వానియందు నుమాగమము రా దనియుఁ జెప్పవలె. అట్టియపుడు మిశ్రసమాస మంగీకృత మైనట్లె కదా. కావునఁ దత్సమములతో సమాస మవుట యన్నది విశేషించి చెప్ప నక్కఱ లేదు. ఉత్తరపదము తత్సమ మవుటవలన మిశ్రసమాస మగును గదా.

'సగరాజ్యము' అనుదానిని ప్రాఁతాదిసూత్రమునందలిబహుశబ్దముచేత సాధించుకొనుటకు బాల.లో నవకాశము గలదు.

అ ట్లని యీసూత్రము బాల.కే. సవరణ మని భావించుచో నిందుఁ బ్రతి పదమునందును దోషము గన్పించును. అందుఁ గొన్నింటి నాయయివ్యాఖ్యలు స్పష్టము చేసినవి.

**1. క్రొత్తాదులు:** 'క్రొత్తాదులు' అనునది సూరిసమ్మతము కాదు. కాఁగా

www.mohanpublications.com
నెఱసగము మొద లగువానిని జేర్చి క్రొత్తాదు లని ప్రౌఢ. స్వతంత్రముగా నొకగణము నేర్పఱచుకొనె నని చెప్పవలెను. ఇట్లు క్రొత్తాదు లనుట కొంత భ్రాంతికారక మనవచ్చును.

ప్రాఁతాదులకు సమాసమునఁ దొలియచ్చుమీఁదివర్ణములు లోపించుట, మున్నగు కార్యములు సాధారణములు. అన్యముల కట్లు గాదు. ఆయయికార్యము లొకానొకశబ్దమున కొకానొకశబ్దము పర మగునపుడు మాత్రమే కాన్పించుట విశేష మవుటం జేసియు, లోపనుగాగమాదు లన్యములకు సాధారణములు గామింజేసియు, సూరి వానిని బ్రాఁతాదులలోఁ జేర్పలేదు. ప్రౌఢ. అట్లు గాక క్రొత్తాదులలోఁ జేర్చుటవలన నాప్రయోజనము భగ్న మవుచున్నది. పైఁగాఁ బ్రాఁతాదులలోనే క్రొత్తశబ్దము విలక్షణము. దానికిఁ బరుషపరకత్వముననే కొన్నియెడల నుగాగమమును (క్రొంజెమట), కొన్నియెడల నాపరుషమునకు ద్విత్వమును (క్రొక్కారు), బరుషేతరవర్ణపరకత్వమున నుగాగమప్రాప్తి లేమింజేసి ద్విత్వమును లుప్తశేషముపై నవును. అట్టియెడ నెఱ+జోదు=నెజ్జోదు అని కావలదా? పాక్షికముగా నైనను సగరాజ్య మనుచో గూడ ద్విత్వము లేదే. క్రొత్తశబ్దమునకు లుప్తశేషమునకుఁ బై నీరీతివికారము సాధారణము. క్రొత్తశబ్ద వైలక్షణ్యమును గుర్తించి సూరి లక్ష్యానుగుణముగా లక్షణము చేసియుండఁగా క్రొత్తాదు లనురీతిగాఁ జెప్పినయీవ్యాకర్తృవిధానమువలన నాక్రొత్తశబ్దము ప్రత్యేకత భగ్న మవుటయే కాక నెఱప్రభృతు లగునితరశబ్దములయెడలను నపరూపముల నిష్పత్తి కవకాశము గల్గుచున్నది. కావున నీవ్యాకర్త స్వతంత్రముగాఁ జెప్పినను క్రొత్తశబ్దము నాదియందుఁ జేర్చి యిట్లు చెప్పుట సరి కాదు.

**2. లుప్తశేషములు :** దీనిం గూర్చి తత్త్వ. లుప్తశేషములకు అనఁగా క్రొ అనురీతివాని కిటఁ దత్సమములతో సమాసము చెప్పఁబడినది. సమాసము వివక్షితము కానిదే యిట లోప మెట్లు? ఈలోపము సమాసమునందు వచ్చు నని గదా ప్రాఁతాదిసూత్రము చెప్పుచున్నది. కాఁగా సమాసము గానిదే లోపము రాదు. కావున లుప్తశేష మేర్పడుటయు యసంభవ మని (260) స్పష్టము చేసినది. కాఁగా లుప్తశేషములకు సమాసము చెప్పుట వ్యర్థము.

పైఁగా లుప్తశేషము తత్సమములతో సమసించు ననుటచే లుప్తశేషము కానిచోఁ గ్రొత్త మొద లగువానికి సమాసము కాదా? క్రొత్తనారాచము లిత్యాదులు

www.mohanpublications.com
సమాసములు గా వన్నమాట. లోపము బహుళముగాఁ జెప్పినసూరి ప్రాఁత యిల్లు మున్నగునవి సమాసములుగానే చూపియున్నాఁడు. మఱి ప్రౌఢ. క్రొత్త నారాచము లిత్యాదులు సమాసములు గా వనుట యేల? పెందొడలు వలెనె పెనుదొడ లనునదియు సమాస మగుటచేతనే గదా నుగాగమ మయినది. కాన లుప్తశేషములకే సమాసము లనుట సరి గాదు.

పైఁగా 'దేశ్యంబులతోడంబలె' అని లక్షణము. అనఁగా దేశ్యములతో సమాసము పూర్వసిద్ధ మన్నమాట. కాని యింతకుముందు లాక్షణికు లెవ్వరును లుప్తశేషములకే దేశ్యములతోడనే సమాస మగు నని చెప్పియుండలేదు.

దీనిని సమర్థించుచు ఘం. లుప్తశేషంబు లనుటచే సంస్కృతసమములు పరము లగునపుడును వర్ణలోపాదు లగు నని గ్రహింపవలె (153) నన్నది. అది యట్లే యయినను సమాసము సిద్ధింపనిదే వర్ణలోప మగుట యెట్లు? సమాస మయి వర్ణలోపాదులు సిద్ధింపఁగా మఱల సమాసవిధాన మేల? ఇట నీవ్యాఖ్య వర్ణలోపాదు లనుటలో నాదిశబ్దముచే నేమి గ్రహింపవలె. నుగాగమాదులే యైన వర్ణలోపమును నుగాగమద్విత్వములు సంభవించినపిదపనే యీసూత్రము సమాసము విధించుచున్న దనవలెను. ఈవ్యాఖ్య రూపప్రక్రియను నిరూపించుచు నీసూత్రము ప్రవర్తింపఁజేయుటకు బాల.సమా.25చే సమాసవిభక్తిలోపము చేసినది (153). అట్టియెడల నింక నీసమాసవిధానము వ్యర్థము గాలేదా. ఇందు వివరణ మే మున్నది?సమాసవిధానమువలనఁ బ్రయోజనము నీవ్యాఖ్య స్పష్టము చేయలేదు.

**3. దేశ్యంబులతోడంబలె :** బలె అనుటవలన దేశ్యములతోడిసమాసము పూర్వసిద్ధ మయిన దని స్పష్టము. బాల.లోఁ బ్రాఁతాదిసూత్రములసందర్భము నుదాహరించినవి. దేశ్యములా? కెంపు+తామర = కెందామర యనుచోఁ దామర దేశ్యము గాదు. తద్భవముగా శ.ర. కూడ సూరివలెనే నిరూపించెను. మీఁదు+ కడ = మీఁగడ యనుచోటఁ గడ శబ్దము గలదు. కడ కాష్ఠాశబ్దభవముగా (వై.దీ.26) నీసూత్రకర్తయే పేర్కొనెను. ఇట్లే క్రొంజాయ మొద లగుచోట్లఁ దద్భవములు గలవు. కెంపు+కొమ్మ మున్నగుదేశ్యములతోపాటు తామర మున్నగు తద్భవములతోడిసమాసములను గూడ సూరి యట నుదాహరించియుండఁగా 'దేశ్యంబులతోడంబలె' ననుట విరుద్ధమే కదా.

'దేశ్యము' అనుదాని నీసూత్రకర్త 'ఆచ్ఛికము' అనుదానికిఁ బర్యాయముగా

www.mohanpublications.com
వాడుచుండును. కొన్నితత్సమదేశ్యశబ్దములకుఁ గడపల మొ. (శబ్ద. 42) అదియే విరుద్ధము. (దేశ్యములకు సూరియుఁ దత్సమముల కీతఁడును సమాసము చెప్పఁగా దేశ్యేతరము లైనయాచ్ఛికశబ్దములతోడిసమాసము విరుద్ధ మైపోఁగలదు) కాఁగా నాచ్ఛికంబులతోడంబలె ననుట కొంత యుక్తము. అపు డిటఁ దత్సమ మన సంస్కృతసమ మనియే యర్థము చేయవలె. ప్రాకృతసమమును దత్సమమే కదా. సంస్కృతసమములతో ననుట యవసరము.

**4. తత్సమంబులతోడ :** తత్సమములతోఁ గర్మధారయ మవుట వ్యర్థ మనుచో (నిం కేమియుఁ గానరాదు.) నది యనావశ్యకము. కర్మధారయంబు త్రికస్త్రీసమ మున్నగు బాల. లక్షణముచేతనే యిది సిద్ధించును. సరసపుపలుకు (సరసపుఁ బలు కనుట లక్షణానుగుణము) (ఇట్లే పేరుటరము) ఇత్యాదులు ప్రసిద్ధములు. ప్రాఁతాదిసూత్రము సమాసము విధించునది కాదు. కావున నట నాచ్ఛికమే యుదాహరింపఁబడినను దత్సమములతో సమాసము లే దని యాసూత్రముచే నర్థము చేయరా దన్నది" తత్త్వ. "ఈయభిప్రాయ ముచితమే. సరసపుటలుక, పేరుటురము, చెఱువునుదక మిత్యాదులను సూరి పేర్కొనియే యున్నాఁడు. ప్రాఁతాదిసూత్రము సమాసమం దగుకార్యములను బేర్కొనునదే కాని సమాసమును విధించునది కామింజేసి యట నున్న వెల్ల నాచ్ఛికములే గదా యని తత్సమములతో సమాసము చెప్పవలసినయవసరము లేదు.

పైఁగాఁ దత్సమముతోఁ గర్మధారయము ప్రత్యేకముగా విధించుటవలనఁ గర్మధారయముగా లుప్తశేషములు మాత్రమే తత్సమములతో సమసించు ననియు నితరములు సమసింప వనియు ననర్థము గల్గుచున్నది. దానివలనఁ గర్మధారయమున నుత్తరపదముగాఁ దత్సమము లుప్తశేషేతరములపై నుండ దనవలె. పేరుటురము, చెఱువునుదక మిత్యాదులగతి యేమి? ఇట్టియర్థము చెప్పుట సూత్రకర్త కభిమతము గాకున్నను సూత్రముచే మాత్ర మేర్పడుచునే యున్నది. లుప్తశేషములు కానివానికిఁ దత్సమములతో సమాసము సిద్ధించుచో నిందలివిశేష మేమి? విధానము వ్యర్థమే యవును.

**5. కొన్నియెడల :** లుప్తశేషము లగుక్రొత్తాదులు తత్సమములతోఁ గొన్నియెడల గర్మధారయం బగు ననుచోఁ గొన్నియెడల ననుపదము వ్యర్థము.

www.mohanpublications.com

లుప్తశేషము లయిన క్రొ ప్రభృతులును దత్సమములతోఁ గొన్నియెడల మాత్రమే సమాస మవు ననఁగా లుప్తశేషములును బెక్కెడల సమాసము నందవు. అనఁగా క్రొనారాచము (లేదా క్రొన్నారాచము) అనురీతివి గూడ సమాసములు గాకుండునా? లుప్తశేషముల కిట్టిసమాసము గానిచో నసలు రూప మె ట్లుండును?

ఈ 'కొన్నియెడల' ననుదానిని సూత్రమందలియేపదముతో నన్వయించినను నపరూపములు సాధింపఁబడకతప్పదు. దేశ్యములతోడంబలె ననుటచే దేశ్యములతో గూడ నీసమాసము క్వాచిత్కమే. ప్రాయిల్లు ఇత్యాదులును సమాసములు గాక పోయెడునిబ్బంది యేర్పడినది.

క్రొత్తాదు లైనను ప్రాఁతాదు లైనను లుప్తశేష మయిన వనఁగా నంతకు ముందే యట సమాస మేర్పడియున్న దన్నమాటయే. కావున లుప్తశేషమునకు సమాసమును విధింపఁబూనినచో నిత్యముగానే విధింపవలయునే కాని, కొన్ని యెడల ననుట యసంగతము. అసలు లుప్తశేషములకు సమాసవిధానమే యసంగత మనుట యింతకు ముందే స్పష్టము.

ఇంకఁ దత్త్వ. ఇట విధింపవలసినదానిని గూర్చి పరామర్శించుచు లోపము రాకుండుటచేఁ దొలియచ్చుమీఁదివర్ణములకు లోపము విధింపవలయు నన్నది. (259) ఇట్టిసంధికార్యము పేర్కొనఁదలచిన సంధిపరిచ్ఛేదమునందే చెప్పెడివాఁడు. సమాసపరిచ్ఛేదమునందుఁ జెప్పుటచే నిట లక్ష్యము సమాసవిధానమే యగుట స్పష్టము. సంధిలో నుమాగమాదు లనియే పేర్కొనియె.

తత్త్వ. చేసినసూచనము కొంత మేలె. కానీ తొలియచ్చుమీఁదివర్ణముల లోపవిధానము సైత మనవసరమే. అది బాల.సిద్ధమే యని యావ్యాఖ్యయే స్పష్టము చేసినది. కావున నట నుమాగమవిధానమును నిట సమాసవిధానమును రెండును వ్యర్థము లనుటయే లెస్స.

చివరలోఁ దత్త్వ. "ఈసూత్రమున లోపము గాని సమాసము గాని నూతనముగా విధింపఁబడలే దనియుఁ దత్సమములు పరములుగా నున్నను లోపాదికార్యములు రావచ్చు నననంశమును దృఢపరచుటకే యీసూత్రము రచిత మయ్యె నని గ్రహింపవలయు (260) నన్నది. ఈవ్యాఖ్య యూహించినయర్థ మీసూత్రమందు లేదు. అట్టియభిప్రాయమే యున్నయెడల సూత్రకర్త స్పష్టముగా

www.mohanpublications.com
నట్లే చెప్పియుండును. పైఁగా నయ్యది సంధికార్య మగుటచే సంధిపరిచ్ఛేదమునందే చెప్పవలసినది. సమాసవిధానమే సూత్రలక్ష్య మని యన్నివిధముల స్పష్టము.

'కర్మధారయం బగు' ననునది యిందలివిధానము. ఇది విధాన మవుటచే సూత్రమం దన్నిపదముతోఁ గూర్చి యన్వయింపవలసినది. పైయిబ్బందు లన్నియు నీవిధానమునుబట్టి యేర్పడినవే.

బాల.ను దృష్టియం దుంచుకొని వ్రాసినచో నిది వ్యర్థమే. పైకారణము ననుసరించి యీసూత్రము బాల.కు. వివరణప్రాయ మను(ఘం.154) అభిప్రాయము సరి కాదు.

బాల. నుద్దేశించి రచింపఁబడిదని సంధి.12. సమా.7 సూత్రములను రెండింటిని వ్యర్థము చేయుటకంటె వికృతివివేకమునకు సంబంధించినవివరణాదిగా గుర్తించి యిందుఁ గొంత యేని సార్థక్యము నూహించుట యుక్తము. సంధి.12 అట్లు సార్థక మవుట నింతకుముందు చూచియున్నారము.

ఇంక నిది 'శబ్దానా మాదిభాగేషు ఏకద్వివర్ణకా శ్శబ్దాః నూతనత్వాదిబోధకాః అనునన్వయముతోఁ గారిక 'క్రొత్త – క్రొ, సగము – సగ' అనురీతిగా నేకద్వివర్ణ ముగా నిల్చి క్రొత్తాద్యర్థముల నిచ్చుట గల దని చెప్పుచున్నది. ఏకద్వివర్ణములుగా నుండి యనుటచే మిగిలినవర్ణములు లోపించి యని యర్థ మవును. దీనిని సూత్రకర్త యిట లుప్తశేష మనుపదముచే గ్రహించె నని తలఁపఁదగును. ఇది సమాసమునందే యని వి.వి. చెప్పలేదు. వ్యాఖ్యానమునుబట్టి యూహింపవలెను. కాఁగా క్రొత్త యనుమొద లగువానికి క్రొ మొద లగురీతిగా రూపాంతరములు గల వని యర్థము. క్రొత్తాదులు సమాసము నందుట విశేషము గాదు. కావున లుప్తశేషము లగు క్రొ మొద లగునవి సయితము సమాసము నందుచున్న వని చెప్పుట సూత్రకర్తయభిప్రాయము గావలెను.

'దేశ్యంబులతోడంబలె' ననుటకు దేశ్యములతో సమాసము గల దని వి.వి. చెప్పలేదు. కాని సూరి యిట నక్కారికార్థమే యనఁగా బ్రాఁతాదిసూత్రసందర్భమున నాచ్ఛికములనే యుదాహరించుటచేఁ దన్మూలక మగు వి.వి. ఇట్టియర్థమునే చెప్పుచున్న దని యభిప్రాయపడకుండుటకుఁగా నీయంశము విహిత మయిన దని యూహింపఁదగును.

అనఁగా వి.వి.కు సూరిలక్ష్యము ననుసరించి (కవిజనమం. ఇట్లె వివరించిన

www.mohanpublications.com
దీకారికను) ఆచ్ఛికశబ్దములతో మాత్రమే సమసించు నని యభిప్రాయపడ కుండుటకయి చెప్పె నన్నమాట. ఇట్టియెడ లుప్తశేష మవుట సాధారణముగాఁ జెప్పిన దవుటచే వి.వి. ననుసరించి లుప్తశేషమునకు మీఁదిపదముతో సమాసము చెప్పుట సమంజసమే యవును.

కాని క్రొ – మొద లగునవి వ్యస్తముగాఁ బ్రయోగింపఁబడుట లేదు. శ.ర.లో నీసూత్రకర్తయే యిట్టి 'ప్రా' మొద లగునవి వృత్తియందు మీఁదివర్ణములు లోపింపఁ గా మిగిలినరూపములుగాఁ బేర్కొనెను. సూరియు సమాసమందే లోప మవు నని చెప్పి వ్యస్తముగా నిట్టియేకాక్షరరూపములను వారించెను.

కానీ వి.వి.మాత్రము క్రొత్త – క్రొ యనునవి పర్యాయపదములుగా సాధించెనే కాని, సమాసమం దవు నని స్పష్టము చేయలేదు. కావున క్రొ అనులుప్తశేషమునకు మీఁదిపదముతో సమాసము చెప్పె ననుటలో దోషము లేకపోవచ్చును.

ఆచ్ఛికోత్తరపద మయి యిట్టికార్యములతోడిప్రయోగములు ప్రచురముగా నున్నవి. తత్సమోత్తరపదకము లైనయిట్టిప్రయోగము లసాధారణముగా ననఁ గా నరుదుగా మాత్రమే ప్రయుక్త మయిన వని మాత్రము గుర్తింపవచ్చును. ప్రౌఢ. ఇటఁ బ్రయోగములు చూపినమార్గమునుబట్టియు నిట్లు గుర్తింపవచ్చును. 'కొన్నియెడల' అని సూత్రించుటలో నిట్టివి క్వాచిత్కము లని సూచించుట సూత్రకర్త యభిప్రాయము గావచ్చు. 'దేశ్యములతోడంబలె' ననుటలో దేశ్యములతోఁ గూడ గొన్నియెడల నని చెప్పకుండవలయును. దేశ్యంబులతోడంబలె ననుదళము చేర్పకుండుటయే యీపక్షమునందును నుచిత మనవచ్చును. తత్సమంబులతోడం గొన్నియెడల ననుటచేతనే యాచ్ఛికములతో నవుట ప్రసిద్ధమే యని యర్థ మవును.

లుప్తశేషములకుఁ దత్సమములతో సమాసము క్వాచిత్క మనుటవలన నయ్యవి సాధారణములతో సమసింప వనియు, క్రొంబులక లనురీతిప్రయోగములు కొన్నియెడల మాత్రమే కల వనియు సూత్రకర్తయభిప్రాయమును గుర్తింపవచ్చును.

ఇట్లు బాల.అనుసరణపక్షమునను సమర్థించుకొననవు. కాని లుప్తశేషము లన్నది ప్రధానవిరోధ మవు. వి.వి.సంబంధిగా సమన్వయించినపు డాబాధ లేదు.

కాని యిం దొకదోషము సమానేతరస్థలములందును' క్రొ' అనురీతిరూపము లుండవలయుట. సూరి యాదోషమును వారించెను. అది యిట నుపేక్షిత మైనది.

www.mohanpublications.com

సంధి -12 సూత్రమున నుమాగమ మనుటయు నయ్యది ప్రాచీనవ్యాకరణ సంబంధి యనువిషయమును నిరూపించుచున్న దని యూహింపవచ్చును.

ఇంక నాసూత్రమున (సంధి. 12) నుమాగమాదు లనుటలో నటను నిటను గ్రొత్తాదులే చూపఁబడినను బెట్టిదపుందోమరము, కఱకున్‌దపస్విజనుఁ డను రీతిస్థలములందలినుమాగమును సంగ్రహించుకొనవచ్చును. 'అమిశ్రే స్త్రీసమాత్' అనునది యిచటనే చెప్పఁబడినది గదా. అట్లే యాదిశబ్దముచే టుగాగమము గ్రహించి కయ్యంపుటౌచిత్యంబు మున్నగునవి సంగ్రహించుకొనవచ్చును. లులనల సూత్రమున కయ్యానకు ఇత్యాదు లుదాహరింపఁబడ కున్నను నిట్టివి లక్ష్యములుగా సంగ్రహించుచున్నట్లే, యిట నుదాహరింపఁబడకున్నను నీరీతివి గూడ గ్రహించుట సూత్రకర్త కభిమతమే యనుట దుష్టము కాదు.

కాఁగా నీలక్షణములు వి.వి.లక్షణమును (సూరియుదాహృతులతోఁ గవి జనమండనమునం దివియే లక్ష్యములును గార్యములును జెప్పఁబడినవి. 97) దృష్టియం దుంచుకొని చేయఁబడినసవరణవివరణాత్మక మయినదిగా గుర్తింపఁ దగు ననియు నపు డీలక్షణములప్రస్తావనలోఁ గొంత యౌచిత్యము సిద్ధించు ననియుఁ బ్రస్తుతము నిశ్చయింపఁదగు నని సారాంశము.

ఇచ్చోటియుదాహృతులనుగూర్చి వ్యాఖ్యలు భిన్నాభిప్రాయమును వ్యక్తము చేసినవి.

నెమ్మనస్సు అనురీతిప్రయోగములు లేకపోవుటంబట్టి ఇచ్చోటిమనము అనునది తద్భవమే కాని తత్సమము కా దనియుఁ గావున నిది యిట లక్ష్యము గానేర దనియు వేదంవారు పేర్కొనుట కు.పం. (105) ప్రస్తావించినది. ఆయభిప్రాయము నీవ్యాఖ్య యామోదించిన దనవచ్చును.

కానీ మనము అనునది యాచ్ఛికముగాఁ బేర్కొన్నవా రెవ్వరును గానరారు మనఃప్రభృతుల (బాల. తత్స. 83) అనుసూత్రమునొద్ద సూరి సలోపంబయ్యె నేని మనము, శిరము, సదము అని యిది తత్సమముగానే సాధించెను. అచ్చ తెనుఁగుఁగావ్యములందుఁ బ్రయుక్త మవుట గాని, నిఘంటువులం దిది యచ్చతెనుఁగుగాఁ జెప్పుట గానీ కానరాదు. కావున నెచ్చటను లేని మనము శబ్దమునాచ్ఛికత్వము నంగీకరించుట యేల?

www.mohanpublications.com

నెమ్మనస్సు అనురీతి రూపములు లేవు గనుక మనము తద్భవ మనుటయు సరి కాదు. రూపాంతరము పర మైనపుడు నాకార్యములు జరుగవలె నని నియమ మే మున్నది.

సూరి నెఱ శబ్దము నన్యములలోఁ జేర్చెను. కాఁగా వాని కేశబ్దము పర మైనను నాకార్య మగు ననుటకు వీలు లేదు. కొండొకశబ్దమున కొకానొకశబ్ద మనుటచే నాశబ్దమున కాశబ్దము పర మయిన నాకార్య మవును. అందుకే యొక్కశబ్దమునకే పెక్కుదాహృతు లిచ్చుట జరిగినది. కావున మనము పర మైనపు డీకార్యము గన్పించుచున్నది. కావున మనసు పర మైనపుడును గావలె నని యూహించుటకు వీలు లేదు.

నెమ్మనములన్ రణకౌతుక మావహిల్ల (శల్య. 1.73) నెమ్మనము దెలివొందె (శల్య. 2.228) నెమ్మనంబుకలఁకయు (అను. 1.245) అనురీతిగాఁ దిక్కనయు నిట్టిప్రయోగములు చేసెను.

వింజామర మనుచో వెల్ల+చామరము అనువిభాగము సరి గా దని సర్వ. పేర్కొన్నది. 'వెల్ల+చామరము = వెంజామరము' అని యగును. దీని యెత్వమున కిత్వము విధింపవలె. వీచుచామరము = వింజామర మగు ననుట లెస్స. అపుడును దీర్ఘమునకు హ్రస్వము విధించుకొనుట యవసరమే" (177). వీచు అని విడఁ దీసినను దీర్ఘమునకు హ్రస్వము విధించుకొనవలసినయవసరమును గుర్తించుచునే వీచు+చామర మనుట యుక్తియుక్త మనుట యెట్లు?

ఈవ్యాకర్త శ.ర.లో అఱవమున వెణ్శామర మందురు అని పేర్కొనెను. వెల్ల (పలక్షశబ్దభవము) చామరము అనురీతిగా విభాగించుటయే యుక్త మని సూత్రకర్త భావించుట యుచితముగానే యున్నది. వింజామరము వీవ ఇత్యాదులలో వీచు చామరము వీవఁగా ననురీతియర్థముకంటె వెల్లచామరము వీచుట యన్నది యతిశయాదిద్యోతక మైయుండును గదా. ఇంకఁ బ్రాఁతాదులలో వీచు శబ్దమును జేర్చినచో నం దిది యొక్కటి ధాతుజవిశేషణ మగును. అట్లు కల్పింపవలసిన యవసరమును గానరాదు.

క్రీఁగాలు ఇత్యాదులందువలె నిట నున్నవికారమును బహుళశబ్దసాధ్యమే. కావున (వీచుపక్షముసను దీర్ఘమునకు హ్రస్వ మయి) నెత్వమున కిత్వము చేయవలసివచ్చుటలో విరోధమును శంకింప నవసరమును లేదు.

www.mohanpublications.com

సగరాజ్యము అనుచోఁ దత్త్వ. అభిప్రాయమును సర్వ. విమర్శించినది. సగము అనుదానిలో ముువర్ణముతోపాటు గవర్ణము సైతము ప్రాంతాదిసూత్రముచే లోపింపవలెను. కాన సగరాజ్యము కాదు. అందచందము లనుచోటవలె ములోపమును బ్రత్యేకముగాఁ జెప్పుకొనవలె నని సర్వస్వాభిప్రాయము. సగ మనుదానిని గ్రొత్తాదులలో ప్రౌఢ. చేర్చుట సరి కా దని తాత్పర్యము.

సగ మనునది ప్రాంతాదులలోనిది కాదు. దీని నన్యముగాఁ బేర్కొని సగము+కోరు = సంగోరు అని సూరి చూపెను. ఇంక, సగము+పాలు = సగఁ బాలు (ఉ.రా.7.199) సాబాలు (శ.ర.784) ఇట్టివానికయి ప్రాంతాది సూత్రమందలిబహుళపదము నాశ్రయింపవలసియున్నది.

తమసగపాలు కోలుపడి (ఉద్యో1) (శ.ర.) అనుచో నుగాగమాభావము కాననగుచున్నది. దీని కాచ్ఛికసమాసంబులందు (సమా.36) అనుసూత్రమే శరణము.

సగరాజ్య మనుచో ఘం. ఇతరములకువలె బాల.సంధి.36 చేతనే లోప మవు నని భావించె ననవచ్చును. (154)

కానీ యీరూపము 'ఏకద్వివర్ణకా శ్శబ్దాః' అను వి.వి. లక్షణము ననుసరించి యున్న దని తోఁచుచున్నది

ఇటుఁ బ్రౌఢవ్యాకర్త 'పెన్నగము' అని యుదాహరించెను. ఘం. పెను+నగ అని యుండఁగా బా.ప్రకీ.16 చేత నత్వము లోపించి, పెన్నగములు (154) అని యవు నన్నది.

ఇట సూత్రకర్త మిగిలినవానితోపాటు దీనిని లుప్తశేషములకుఁ దత్సమములతో సమాస మై (నుగాగమమును) బైని ద్విత్వము నవుటకు నుదాహరించుచున్నాఁ డు. పెను+నగ అనుచో నుత్వలోప మయినయెడల పెన్+నగ = పెన్నగ అనురీతిగా నవుచో మఱి యిట్టియెడల నిది దేనికి నుదాహృతిగా నీయఁబడినట్లు? కావున నీయది సూత్రకర్తయభిప్రాయమున కనుగుణము కాదు.

సూత్రకర్తయభిప్రాయము ననుసరించి పెను(+నగ) అనుచో పెనుపు శబ్దములుప్తశేష మయి పె (+నగ) అని కాఁగా సమాస మై, సంధి.12 సూత్రము ననుసరించి నుమాగమాదు లనుచోటియాదిశబ్దముచే మీఁదిహల్లునకు ద్విత్వ

www.mohanpublications.com
మయి, పెన్నగము అని యైన దనియే, క్రొన్నారాచములు మున్నగు లక్ష్యములను బట్టి యూహింపవలసియున్నది.

శ.ర.లో "పెను - వృత్తియందు పెనుపుశబ్దమునకు మీఁదివర్ణములు లోపింపఁగా మిగిలినరూపము. దీనికి స్థిరవర్ణములు పర మగునపు దుత్వలోపంబు బహుళంబుగా నగు. పెన్నాటకము, పెన్నింట" అనెను. ఈవివరణము ననుసరించినచో పెను+నగము అనుచో నుత్వలోపముచేతనే పెన్నగము అని యవు నని యెంచె ననవలయును. కానీ యంతకు ముందు పె - వృత్తియందు పెనుపుశబ్దమునకు మీఁదివర్ణములు లోపింపఁగా మిగిలినరూపము. దీనికి పరుషసరళములు పరము లగునపుడు నుమాగమం బగును. పెంజీఁకటి. అని చెప్పుటఁ బెనుపుశబ్దము క్రొత్తాదులలోఁ జేరినదే యనియుఁ దొలియచ్చు మీఁదివర్ణములు లోపింపఁగాఁ బరుషసరళేములు పర మైనపుడు నుమాగమము (ఇదియు సరళే పరుషే చైవ-నుమ్-భవేత్. అనువి.వి.లక్షణమునే తలఁపింపఁ జేయుచున్నది. సూరి ను మ్మనకపోవుటయుఁ బరుషములు పర మగునపుడు మాత్రమే చెప్పుటయు గమనింపవలెను) వచ్చు ననియు స్పష్టము. దీనింబట్టి స్థిరపరకతయం దిటఁ దొలియచ్చుమీఁదివర్ణములు లోపింప వేమో? పెనుమ్రాను, పెనుమసనము మొద లగుచోట్ల నిట్టిలోపము లేనిమాట వాస్తవమే. అయిన పెను(పు)చీఁకటి, పెంజీఁకటి పెను(పు)+జడ = పెంజడ యనుచో నీకార్యములు కాననవుచునేయున్నవి.

పెన్నాటకము, పెన్నెగ అనుచోవలె పెను+నగము = పెన్నగము అని యుత్వలోపముచే సాధించుటలో లాఘవ మున్నది.

కాని (ప్రాంత) క్రొత్తాదులలోఁ జేర్పఁబడినపుడు పరుషసరళపరకతలోనే లోపము వచ్చు ననుట యుక్తమా? పరుషసరళపరకస్థితియం దెట్లును దప్పదు. కావున పెను(పు)నగము=పె+నగము=పెన్నగము అని యైన దనురీతిగా నీవ్యాకరణము నందుఁ బ్రక్రియను భావించె ననుట యుక్తము.

(పెను-పెనుపుశబ్దలుప్తశేష మని యింతకు ముందు (సంధి.9) పేర్కొనెను. ఈసూత్రముకడ నట్లు చెప్పకపోవుటనుబట్టియు నిది యేకాక్షరశేష మయిన దని భావించుటకు వీలు కల్గుచున్నది. అటఁ జెప్పెను గదా, యిటఁ జెప్ప నేల

www.mohanpublications.com
యనవచ్చును. అట్లు గానిచోఁ 'బెన్నురము' అనుతత్సమముతోడిసమాస మిటనే చూపెను. అట నీదానిసమాసమునకయి యీసూత్రమును సూచింపలేదు.

కాఁగా నిటఁ జూపినలక్ష్యములు సమాస మవుటకే కాక, సంధి. 12సూత్రమున విధించిననుమాగమాదు లగుకార్యము లయినందులకును లక్ష్యము లని సూత్రకర్త యభిప్రాయమును గమనింపవచ్చును. (సగరాజ్యము అనుచోఁ బూరెమ్మ యనుచోటవలె ద్విత్వము రాలేదు.)

## నెఱ - నెఱి

### 14. నెన్నడాదులన్ నెఱి దగు.

నెన్నడ యిత్యాదులలోఁ బూర్వపదము 'నెఱి' యని యీసూత్రము పేర్కొను చున్నది. దీనికిఁ బ్రసక్తి యేమి? సూరి నెన్నడుము ఇత్యాదులలో 'నెఱ+నడుము' అనురీతిగాఁ బూర్వపదము 'నెఱ' యని పేర్కొనెను. పూర్ణార్థక మైన'నెఱ'శబ్దముకంటె రమ్యార్థక మయిన'నెఱి'శబ్దము పూర్వపద మనుటయే యుక్త మని సూత్రకర్త వివరించెను. ఈయభిప్రాయమే యుక్త మని గు.ప్ర.(77) పేర్కొన్నది. కు.పం.(27) సుబో.(37), బా.సా.పే.(102), తత్త్వ (46) సుగమ. (26) వ్యాఖ్య లామోదించినవి.

సర్వ. కొన్నియెడల నెఱిశబ్దమును గొన్నియెడల నెఱశబ్దమును బూర్వపదముగా నుండు ననియు నదియె యుచిత మనియు (140) పేర్కొన్నది. సూత్రకర్త యభిప్రాయ మిదియే. ఇట సూత్రకర్త చూపిన నెన్నడ, నెన్నడుము అనుస్థలములు రెండింట రమ్యార్థము యుక్తము. 'నిం డైననడక' యనుదానికంటె మనోహర మైననడక యనునదే యుక్తము కదా. నెన్నడాదులలో నెఱి దగు ననఁగా నిట్టివాని యన్నింటఁ బూర్వపదము నెఱి యైయుండవలయు నని సూత్రకర్త భావింపలే దనవచ్చును. నెమ్మది, నెవ్వగ యిత్యాదులలో నెఱశబ్దమే పూర్వపదముగా నుండఁ దగు నని సూత్రకర్తయుద్దేశ్యము.

శ.ర.లో నె-నెఱ, నెఱి శబ్దములకు వృత్తియందు అంత్యవర్ణము లోపింపఁ గా మిగిలినరూపము. నెఱశబ్దమునకు నెచ్చెలి, నెత్తమ్మి, నెత్తఱి, నెత్తామర, నెత్తావి, నెమ్మది, నెవ్వగ, నెవ్వడి. నెఱి శబ్దమునకు నెన్నడ, నెన్నడుము, నెన్నుదురు,

www.mohanpublications.com
నెన్నొసలు, నెమ్మేను, నెమ్మొగము, నెమ్మోము' అని పేర్కొనెను. ఇంకc గొన్నియెడల నెఱ కాక నెఱియే పూర్వపద మనుటకు శ.ర.కర్త నెన్నడ, నెన్నడుము ఇత్యాది స్థలములయందు నెఱిశబ్దపూర్వక మై యర్థము పొసcగియుండునట్లు నెఱశబ్ద పూర్వక మై పొసcగియుండదు. (శ.ర.) అని కారణమును బేర్కొనెను. అర్థము పొసcగినచో నెఱయే పూర్వపద మని సూత్రకర్తమతము.

ఘం. సంజీవనీవ్యాఖ్య (వ్యా.సం.స.383) నెఱిశబ్ద మెచ్చటను బూర్వపదముగా నుండరా దని నిర్ణయించినది. కారణము లివి. నెఱ శబ్ద ముత్తమగుణసూచక మని కేతన సూచించియుండెను. నెత్తఱి ము న్నగువానిలో నెఱి శబ్దము సరిపడదు. నెఱయే చెప్పవలెను. (శ.ర. ఇట్లే చెప్పుట స్పష్టము) కావున నెల్లరూపములను నెఱతో సాధించుట యుక్తము.

'ఉత్తమగుణసూచక మగు నెత్తమ్మియు నెమ్మొగంబు' (ఆం.భా.భూ.185) (ఘం.281) అని యిది యుత్తమగుణసూచకముగాc జెప్పcబడినది. సూ.ని. కూడ 'నెఱపాఱుకొలంబున (పాండు.3.1)' అనుచోc బ్రశస్తార్థమును జెప్పినది. 'నెన్నడుము' అనుచోట బ్రశస్త మైననడు మనునర్థముకంటె మనోహర మైననడు మనునర్థము మనోహరము కాదా? 'నెఱపాఱుకొలంబు' అనుచోc బ్రశస్త మైన బ్రాహ్మణవంశ మనువిధముగా, నెన్నడ యనుచో గొప్పనడక యని యర్థము చేయుటకంటె సూత్రకర్త చేసినసమన్వయమే సమంజసము. ఇచటc బ్రశస్తము, ఉత్తమ మనుదానికంటె మనోహరము, రమ్య మనురీతియర్థమే సమంజసముగా నుండును. కావున నాయభిప్రాయమును దిరస్కరింపవలసినయవసరము లేదు.

ఇంక నెత్తఱి యిత్యాదులలో నెఱశబ్దమే పూర్వపదముగాc జెప్పవలెను. కావున నిటc గూడ నట్లె చెప్పవలయు ననుట యుక్తము గాదు. నెమ్మన మని యయినది. కావున నెమ్మనస్సు ఏల కా దని యెంచినట్లే యుండును. అర్థానుగుణముగా నేశబ్దమును గ్రహించిన నుచితముగా నుండునో యదియే గ్రహింతము. 'అన్యంబు' లనుచో నెఱయే కావలె నని కాని, నెఱి కాcగూడ దని గాని నియమ మున్నదా? ప్రాcతాదులలో నెఱి లేదు కదా. తదన్యము నన్యంబులలోc జెప్పుట కిబ్బంది లేదు. ఇ ట్లని ప్రాcతాదులలో లేని వెల్ల నిట నన్యములలో జేర్పవలె నని యభిప్రాయము గాదు. తత్కార్యములు గానంబడునవి ప్రాcతాదులలో లేనపు డన్యముగా నేల గ్రహింపరాదు. కావున నట నెఱ కలదు గాcబట్టి యెల్లెడల

www.mohanpublications.com
నెఱయే యుండవలయు ననుట సముచిత మైననిర్ణయము కాదు.

సంజీవనీవ్యాఖ్య మ తెచ్చుటను నెఱిశబ్దమున కిట్టి స్థితి లే దని (383) పేర్కొన్నది. మ తెచ్చుటను నన నేమో? నెన్నడ, నెన్నడుము అనురెండే యిట జూపినను శ.ర.లో ఇంకను బెక్కులు సూత్రకర్తయే చూపెను. సంజీవనీవ్యాఖ్య. శ.ర.ను సూచించియేయున్నది. సూరి సూచించిననెఱశబ్దము నంగీకరించుటలో నసంగతి లే దనుటకంటెఁ బ్రౌఢవ్యాకర్త చేసినసూచనలోనిసంగతిని గుర్తించుట యుక్తము కదా!

ఘం. నెఱశబ్దమునకే సూత్రకర్త చెప్పినయర్థవిశేషము పొసఁగింపఁజూచినది. అట్టియర్థ మప్రసిద్ధ మవుటయుఁ బ్రసిద్ధమే.

శ.ర.కర్త నెఱశబ్దము 'నెఱపు' అనుదానిలుప్తశేషముగా భావించెను. (శ.ర.) నెఱపు అనుదానికి పూర్తి, అధికము మొద లగునర్థములనే చూపెను. ఆయర్థము లిటఁ బొసఁగకపోవుటచే నిట్లు పేర్కొనియుండవచ్చు. నెఱశబ్దమున కర్థ విశేషమును జూపుట బాగుగనే యున్నది. కాని ప్రసిద్ధముగా నిద్దాని (నెఱ) నంగీకరించుటకంటెఁ బ్రసిద్ధ మైయున్న (రమ్యార్థము) నెఱిశబ్దము నంగీకరించుట యుక్తమే.

కావున నీలక్షణ మర్థవంతమే యని యంగీకరింపఁదగియున్నది.

## రెన్నాళ్లు

**15. కొన్నియెడల నవర్ణంబు పరం బగునపుడు పూర్వపదాంత్యదకారంబు నకారం బగు.**

ఈసూత్రము కొన్నియెడల దకారమునకు నకారము విధించి రెన్నాళ్లు మున్నగు రూపములను సాధించుచున్నది.

ఈసూత్రనిర్మాణమున లోపములు గల వని వ్యాఖ్యలు స్పష్టము చేసినవి. "పూర్వపదాంత్యదకారమునకు అనుటవలన రెం+(న్+ఉ) నాళ్లు అని కావలయును. ప్రౌఢవ్యాకర్త పూర్ణబిందుపూర్వక మైనదువర్ణమున కంతటికి 'న' విధింపఁదలఁ చియు విధింపలేకపోయె నని (141) సర్వ. పేర్కొన్నది.

www.mohanpublications.com

ఘం. 'డకార మనునది స్వరముతోఁ గూడినడకారమున కుపలక్షణ' (30) మని స్వరసహితడకారమే గ్రహింపవలయు నన్నది. సూత్రకర్త యుద్దేశ మది కావచ్చును.

'డవర్ణంబునకు' అని చెప్పినను స్వరసహితముగా గ్రహించుటకు వీలు లే దనియు వర్ణశబ్దము సస్వరమునకు గ్రాహ్యము కా దనియు తత్త్వ. (47) పేర్కొన్నది. డవర్ణంబు అని చెప్పినను డకారము మాత్రమే గ్రహింపవలయు ననుటలోఁ గొంత విరోధము దోఁచుచున్నది.

'నువర్ణంబు ద్వితీయ' (తత్స. 2) 'టితివర్ణంబులు పరంబు లగునపుడు' (ఆచ్ఛి. 36) మున్నగుననేకస్థలములతో బాల.లో వర్ణశబ్దము స్వరరహితమునే యుద్దేశించిన దనుటకు వీలు లేదు. కాఁగా నిట్టిచోట్ల వర్ణశబ్దము పూర్వోక్త మగుస్వరసహిత మగుదానిని మొత్త మక్షరమునే బోధించును. నవర్ణంబున కనఁ గా నకారాకారములనవర్ణము మొత్తమును గ్రహింపఁబడును. ఇ ట్లనేక స్థలములందుఁ గాననవుచుండఁగా నీయవి యెల్ల నగతికములే యని తలంచుట (తత్త్వ. 47) సమంజసము కాదు.

అట్టియెడల నిట 'డవర్ణంబు' అనుచో డకారాకారములస్వరూపమును (స్వర సహితముగనే) బోధించునే కాని కేవలడకారవ్యంజనమును గాదు. అయినను నిట 'డవర్ణంబు' అనుటవలనఁ బ్రయోజనము లేదు. రెండు, మూఁడు, వేఁడి, అని యిట నుదాహృతము లగులక్ష్యములందు డుడివర్ణములే కలవు గాని డవర్ణము లేదు.

దీనినిబట్టి సూత్రమునందు డవర్ణంబు (పర మగునపుడు) అనుట యుచితము గా దని స్పష్ట మగుచున్నది. నవర్ణం బనఁగా నత్వసహిత మైననకారమే గ్రహింపఁ బడును. రెండు+నాళ్లు. వేఁడి+నీళ్లు అనుచోఁ బర మైనది నవర్ణము కాదు గదా! ఇంక 'నవర్ణం' బనుచో 'అ'కార ముచ్చారణార్థ మని భావించి నకార మనియే యర్థము చేయవలసియుండును. అట్టియెడల 'నకారంబు పరం బగునపు' డని చెప్పిన స్పష్ట మైయుండును.

'డకార' మనురీతిగా కారప్రత్యయముతోఁ గూడియున్నపు డన్నియచ్చులతోఁ (మికారము అనుచోవలె 'డ'వర్ణము గ్రహించినను) గూడినడకారము గ్రహించుటకు వీలు లేదు.

www.mohanpublications.com

లక్ష్యములనుబట్టి యిట సమన్వయించుట కొకమార్గము లేదు. దకార మనఁగాఁ బొల్లుదకారమే. 'నవర్ణంబు పరం బగునపుడు దకారమున' కనుటచే దకారమునకుఁ బరముగా నకార ముండునట్లు చేయవలెను. అనఁగా స్వరలోపము చేయవలె నన్నమాట. 'నవర్ణంబు పర మగునపుడు దకారమున' కనుసూత్రముచేతనే దకారము పైని స్వరమునకు లోపము చేసినచో, రెండు+నాళ్లు = రెండ్+నాళ్లు రెంన్+నాళ్లు = రెన్నాళ్లు అనురీతిగా నవును.

ఘం. 'సంధి. 9 సూత్రముకడ హల్లునకు ద్విత్వము విధించినసామర్థ్యమున ద్విత్వ మగుటకు వీలుగా ఉత్వలోపము కలిగి పెన్నదరులు అవుటను బేర్కొన్నది. (1) సూత్రము చేర్పులు–కూర్పులు) అటఁ బేర్కొన్నకారణ ముచితము గాదు. అని స్పష్టము. కాఁగా సంధి. 9సూత్రమునెడవలెనే యిచటఁ గూడ (చూ. సూ. 9) స్వరలోప మీసూత్రముచే సాధించుకొనుట యుచితముగాఁ దోఁచుచున్నది.

ఈసూత్రముచేతనే యిట స్వరలోప మగు నని భావించుటంబట్టి కొన్నియెడల ననుటచే నీలక్షణము ప్రవర్తింపఁజేయనిసందర్భమున స్వరలోపమును జరుగ వలసినయవసరము లేదు. కావున రెండునాళ్లు అనురీతిరూపములు ధారాళముగా నుండుటలో నవరోధము లేదు.

ఇట్టిసమన్వయముచేత రెం+డు+నాళ్లు రెండ్+నాళ్లు రెంన్+నాళ్లు అని కాఁగా (నకారరూప మైన) స్థిరపరకతచే బిందువు లోపించి, రెన్నాళ్లు అని యవును. నానాఁడిత్యాదులలోవలె లోపించు నని సూత్రకర్త తలఁచుట (కు. పం. 28) సంప్రదాయానుగుణమే.

ఇటఁ గు. పం. ఆనువాసిక్య మావంతయు లేనికేవలదకారము నకార మగుట స్వాభావికము గాదు. కాన నిట బిందుపూర్వకదకారమునకే నకారము విధించుచు నిట్లు వీ లున్నస్థలములం దైన విపరిణామస్వభావమును బోధించుట యావశ్యక (28 పుట) మని పేర్కొన్నది. చరిత్రానుగుణముగాఁ జెప్పవలసినయావశ్యకము శబ్దశాస్త్రమునకు లేదు. కాన నందుకై బిందుపూర్వకదకారమునకుఁ జెప్పవలయు ననలేము. కానీ యిట సూత్రకర్త చూపినలక్ష్యములం దెల్ల బిందుపూర్వము గాని దకారమున కీకార్య మగుట కానరాదు. కావున దకారమునకు మాత్రమే నకారమును జెప్పి స్థిరపరకబిందువు లేదు. కావున నిట బిందువు లోపించు నని చెప్పుట యనుగౌరవమును దప్పును. కావున కు. పం. అభిప్రాయ ముచితముగానే యున్నది.

www.mohanpublications.com

'బిందుపూర్వకడవర్ణంబునకు' నని చెప్పఁదగు నని కొందఱయాశయ ముగ్గడించిన తత్త్వ. వర్ణ మనుటను నిరసించెనే కాని బిందుపూర్వక మనుటంగూర్చి పేర్కొనలేదు. అది యుచితమే యని యావ్యాఖ్య భావించిన ట్లెన్ననగును.

ఇంక రెండు+నాళ్లు అనుచో రెండవయక్షరము బిందుపూర్వకడువర్ణ మనియు దానిమొత్తమునకు నకార మగు ననియుఁ బేర్కొన్నతత్త్వ.అభిప్రాయము సరి కాదు. ఇట్టిపద్ధతి తెలుఁగులక్షణగ్రంథములం దెచ్చటను గానరాదు. అస లీసూత్రమున డకారమునకు నకారము విధింపఁబడినదే కాని రెండవయక్షరమున కగు నని చెప్పఁబడలేదు. (సుగమ.27) "డకార మంతమున లేదు. ఉపధగా నున్నది. కావునఁ జివర నున్నయచ్చుతోఁ గూడినఉకారమును గ్రహింపవలెను. అనగాఁ జివరియక్షర మనురీతిగా నీవ్యాఖ్య దీసినయర్థము కృతకము.

ఇది యి ట్లుండఁగా నకారము పర మైనపుడు నకారము విధించుటవలన నియ్యది ద్విత్వ మైనది. ద్విరుక్త మయినహల్లు పర మయినయీస్థలములలో నాచ్ఛిక మగుదీర్ఘమునకు హ్రస్వము రాక తప్పదు. కానీ వేన్నీళ్లు, మూన్నాళ్లు అనునిట్టిస్థలములలోఁ బూర్వదీర్ఘమునకు హ్రస్వము రాలేదు. దీనిం గూర్చి కు.పం. ద్విరుక్తం బగుహల్లు పరం బగునపుడు అను బాల.13వ సూత్రము ప్రాయోవాద మని యెంచవలసియున్న (28) దన్నది. దీని ననుసరించి సుబో. ఆసూత్రప్రవృత్తి ప్రయోగముల ననుసరించి బహుళ మైయుండు నన్నది (38) బహుళపద మనుట మిక్కిలి యసంగత మనుట స్పష్టమే. కు.పం. అభిప్రాయము బాగున్న దనుచునే బాల.విధి నిత్యవిధి కనుక హ్రస్వము లేకపోవుటను ప్రౌ.వ్యా. సూత్రించిన బాగుండెడి దని పేర్కొన్నది. ఆం.వ్యా.వి. (330) ఆసూత్రమున సూరి అగు నని నిత్యముగానే చెప్పెను. కానీ ప్రాయిక మని గాని, బహుళ మని కాని, పేర్కొనలేదు. హ్రస్వమును వారించుట యవసరమే. (సర్వ.142)

పేటికావ్యాఖ్య రెన్నాళ్లు, మూన్నాళ్లు మున్నగువాని నన్యంబులలోఁ జేర్చి 'యన్యంబులకు సహిత' మనుసూత్రముచే నీరూపములు సాధింపఁదగు నను తాత్పర్య మీసూత్రకర్త కున్నట్లు (102) పేర్కొన్నది.

సంజీవనీవ్యాఖ్య (వ్యా.సం.స.384) పైయభిప్రాయము నామోదించినది. సర్వ (143) అనుసరించినది. కానీ పేటిక కాని, సంజీవని కాని, యిచ్చట హ్రస్వాభావ మును గూర్చి ప్రసంగింపలేదు.

www.mohanpublications.com

'రెన్నాళ్లు' అనుదాని నన్యంబుల కనుసూత్రముచే సాధించికొనుటలో నెట్టి యవరోధమును లేదు. మూన్నాళ్లు మొ. అనున వెట్లు? ఏన్నాళ్లు, వేన్నీళ్లు అనువానిని సర్వ. చూపినది.

సర్వ. ప్రాఁతాదిసూత్రమందలి బహుళపదముచేతనే యీదీర్ఘమునకు హ్రస్వాభావము సాధించుకొననవు నని యూహించినది. ఇది కొంత యుచితమె. ద్విరుక్తం బగుహల్లు పరం బగునపుడు – (బాల.సమా. 13) అనుచో నొకేహల్లు ద్విరుక్త మవుసందర్భముననే ముందఱియాచ్ఛికదీర్ఘము హ్రస్వ మగు ననియు నిటఁ బర మైననకారము ద్విరుక్తము గాక డకారమునకు నకారము విధించుటవలన నకారద్విత్వము కాన నైనను నది నకారద్విరుక్తి గాదు. కావున హ్రస్వము రా నక్కఱ లే దనియు నొకరీతిసమన్వయము కలదు. అందలియౌచిత్య మింకను బరిశీలింపవలసియున్నది.

ఇట్లు వీని నన్యములలోఁ జేర్చుటవలన సూత్రకర్త యుదాహరించినవే కాక డకారమునకు నకార మయిన వన్ని మాత్రమే కాక, చల్ల+నీళ్లు=చన్నీళ్లు, వెల్ల+నెల =వెన్నెల (సర్వ. 142) అనురీతివానిని గూడ గ్రహింప నవకాశము గలదు. ఇంతే కాక ఇన్ని+నాళ్లు=ఇన్నాళ్లు ఇత్యాదులు నిట్లె కా+గలవు. ఇట ఇని – ఇన్– ఇన్నాళ్లు (ఎన్ దలల్) అనురీతిని జేయునవకాశము లేకపోలేదు. కానీ యట్టి స్వరలోపము ప్రసిద్ధము కాకపోవుటంజేసి యన్యంబులలోఁ జేర్చుటయే యుక్త మనవచ్చును.

ఇట్టికార్య మేకపదమునందు రా దని సూత్రకర్త తలఁచె నేమో. లేనిచో క్రియా. 2సూత్రముచే సాధించిన 'ఉందునే – ఉన్నే' యనునది యిట లక్ష్య మవును. ఉందునది – ఉన్నది, ఉందునేని – ఉన్నేని మొద లగునవి కూడ దీనిచే సాధింపఁ దవు. ఇవి యన్యంబులలోఁ జేర్చుటకు నవకాశము లేమి నిట్టివాని కిది సంగ్రాహకము కాఁగలదు. కానీ ఉందునది=ఉన్నది అనువాని నీవ్యాకర్త యుపేక్షించుటయు, ఉన్నే యనుదానిని సూత్రాంతరమున సాధించుటయునుబట్టి యీసూత్ర మాతనిలక్ష్యమును మాత్ర మనుసరించి చూచిన వ్యర్థ మగుట నిశ్చయము.

తత్త్వ. 'డకారము ణకారం బగు' అని సూత్రించి మూణ్ణాల్లు, రెణ్ణెల్లు అని సాధించుట యుచిత మని పేర్కొన్నది. (47) వ్యావహారికభాషాప్రభావమువలన

www.mohanpublications.com
ని ట్లూహింపఁబడియుండును. దీనిని అం.వ్యా.వి. (339) ఆమోదించుట యట్టిదే. (వ్యా.సం.స.384)

శ.ర.లో నీగ్రంథకర్త నాఁడు ప్రామాణికప్రయోగములలో నిర్బిందువుగాఁ గనఁబడుచున్న దని చెప్పి, రెన్నాళ్లు, మూన్నాళ్లు చూపెను. ఆయభిప్రాయమును ఘం. నిరసించినది. (323)

ఇట నిర్బిందురూపము గల దనుటకు శ,ర. ప్రమాణము లివి చూపెను. మీటుగతిరథికుల నొకనాటికి (భార.ఉద్రో.4.ఆ) నాఁటికి నెట్టి దైన – గాటపు తోటకు (కళా.6.420) మఱియు రెన్నాళ్లు – మూన్నాళ్లు. ఇవి నాడు నిర్బిందుక మని నిరూపించుచున్న వని యర్థము. నాడు బిందుసహిత మైనచో మూఁడు మూఁటికి అనుచోట్లవలె నౌపవిభక్తికమునకు ('టి'కి ముందు బిందు వుండవలెను. అట్టియెడల మీటు – నాఁటికి అనుచో సఖండాఖండములకుఁ బ్రాస కూర్చిన ట్లవును. కావున నిది బిందువు లేని దని తాత్పర్యము.

కానీ యీతిక్కనప్రయోగమునందే నాల్గవపాదమున వేఁటాడెద ననుచో టకారము బిందుపూర్వక మైనది. (శ.ర.) ఆపద్యమునం దటనే ఖండబిందు సహితముగా దీనిని శ.ర. చూపినది. తిక్కన సఖండాఖండప్రాసము ప్రయోగించె నని వఝలవారు నిరూపించిరి. (వ్యా.సం.స.)

ఇట్లె రెండవప్రయోగమును నాధారము గాదు. నాఁటికి – గాటపు అను స్థలములలో బిందువు లే దన్నను తోఁటకు ననుచో బిందువు (371) చూపఁబడి యున్నది. దీనివలన నాఁటికి ననుచో బిందువు లే దనుటవలనఁ బ్రయోజనము లేదు.

అది య ట్లుండఁగా 'సార్ధబిందు లై తేలినట్టిపటల కరయఁ బ్రాసంబు నిర్బిందు వైనఁ జెల్లు' నను మున్నగురీతిగా 'ట'కారమునకు (ఇతరములకును) సఖండాఖండ ప్రాసము లాక్షణికాంగీకృత మయియేయున్నది. (ఛం.1.అర్ధబిందుప్రాసము) కావున నీరెండును 'నాఁడు' నిర్బిందుక మనుటకు నాధారములు గానేరవు.

ఇంక రెన్నాళ్లు, మూన్నా ళ్లనునవి. ఇట నలఘులకార మయినది. కావున నీయది నిర్బిందుక మని శ.ర. అభిప్రాయము గావలెను. ఏ లన నాఁడులు నాండ్లు అగును. ఏండ్లు, కాం ద్లిత్యాదులం దనురీతి సూరివివరణము (ఆచ్చి.14)

www.mohanpublications.com

ననుసరించి బిందువుపైని డకారమునకు నలఘులకారాదేశము లేదు. నాళ్లు అనురీతిగా నిట ళాదేశ మైనది గావున నిది బిందురహితమే యని భావము.

కానీ సూరియే సూత్రాంధ్రమున నాఁడు – నాళ్లు అనువానిని విశేషములుగాఁ జూపెను. (లేఁడిని శ.ర., సూ.ని. నిర్బిందువుగాఁ జూపినవి. సూరి యందు లేండ్లు అనియుఁ జూపెను).

గూళ్లం బడుపులు గల (యయా. 2. 22) గూండ్లు చేరఁదెచ్చె (21) పలుదెఱగు ముళ్లమాటల (పారి. 1. 85) ముండ్లు అనురీతిగా బిందువుపై నీకార్యము క్వాచిత్కముగఁ గాననవుచునే యున్నది.

కాఁగా నీరూపములును నాఁడు నిర్బిందువుగా నిరూపింపలేవు. నన్నయయు "వీఁడు పుట్టినపదియాఱవనాఁడు' అని ప్రయోగించుటచే నియ్యది సబిందుకమే యని ఘం. పేర్కొన్నది. నిజమునకు శ.ర. దీనిని సబిందుకముగనే చూపెను. నిర్బిందుకముగాఁ గూడఁ గాననవుచున్న దని చెప్పుటయే (అదియు నుచితము గాదు) శ.ర. ఉద్దేశ్యము. ఆతఁడే యంగీకరించిన బిందుసహితరూపమునకు ఘం. ఇం కొకప్రయోగమును గూడఁ జూపిన దన్నమాట.

నన్నయ రెన్నాండ్లు అని ప్రయోగించె నని వఝలవారి ననుసరించి ఘం. పేర్కొన్నది. అయినఁ గావచ్చును. నేఁడు రెన్నా ళ్లనియే కాననవు.

మొత్తము మీఁద నీసూత్రము లేకున్నను నిబ్బంది లే దనియు నుండుటవలనఁ బ్రయోజనము గల దనఁదగియున్నను (ఉండునది–ఉన్నది. ఉండునేని–ఉన్నేని. ఉండునే–ఉన్నే యని 'ఉండు' డకారమునకు నకార మగుట స్పష్టముగాఁ జెప్పఁ దగును.) వ్యాకర్త య ట్లుపయోగింపలేదు గావున నిది వ్యర్థ మనియు సారాంశము.

## చన్నే – ఉన్నే

**క్రియా–2. ఒకానొకచోఁ దద్ధర్మార్థకంబు లగు నుండు చను చేరు కొనులు ప్రశ్నార్థకైకారపరకంబు లగునపుడు వానికడయచ్చులకు లోపంబు విభాష నగు, అగుచో నుండుడకారంబునకు నకారం బగు.**

చేరు–కొను అనుదాని కనుప్రయక్త మగు కొనుధాతు వని సూత్రకర్తయే యర్థము

www.mohanpublications.com
వివరించెను. తద్ధర్మార్థకప్రథమపురుషైకవచనాంతము లగు ఉండున్, చనున్ దొరకొనున్ అనురీతివానిపైఁ బ్రశ్నార్థమునం దేకారము పరము గాఁగా, ఉండునే, చనునే, దొరకొనునే యనువిధముగా నగును. చివరియచ్చు లోపింపఁగా చన్నే, దొరకొన్నే అని యవు. ఉండులోనిడకారమునకు నకారము రాఁగా స్థిరపరకతచే బిందువు లోపించి, ఉన్నే అని యవును. స్వరలోపము విభాష గావున రానిచో చనునే, దొరకొనునే యనియు నుండును. 'అగుచో' అనుటచే ఉండులో స్వరలోప మయినపుడే డకారము నకార మగును. కావున వైభాషిక మగుస్వరలోపము లేని సమయమున డకారము నకారము కాదు గావున 'ఉండునే' అనియే యుండును.

సర్వ. ఉండును + ఏ, చనును + ఏ అనురీతిగా ద్రుతమును స్వరసహితముగాఁ జూపినది. స్వరపరకత్వమున ద్రుతస్వరలోప మగును. గావున ఉండున్+ఏ అనురీతి ద్రుతమును వ్యంజనముగాఁ జూపుట యుక్తము. (ఘం. 206)

ఇంక నీసూత్రరచనమునందలిలోపములను గూర్చి వ్యాఖ్యలు ప్రస్తావించినవి. 'ఈలోపము తద్ధర్మార్థకప్రథమపురుషైకవచనాంతము లగునపుడే వచ్చును. ఇట ఉండున్ అనురూపమును గ్రహింపక ఉండు అనుదానిని గ్రహించుట సరి కాదు. అని తత్త్వ. (339) పేర్కొన్నది. సర్వ. ఈయభిప్రాయముతోనే 'నువర్ణకాంతము లై తద్ధర్మార్థకము లగు మున్నగువిధముగా సూత్రరచన సాగిన సమంజసముగా నుండెడి (339) దని పేర్కొన్నది. ఈసవరింతయును సరి కాదు. నువర్ణకాంతములు అనుచోఁ బ్రథమపురుషైకవచనాంతములే కావలయు ననునర్థము సిద్ధింపనేరదు. చనుదును, ఉందును ఇత్యాదిగా నుత్తమపురుషైకవచన మగు'ను'వర్ణకము చేరినది. అది మాత్ర మేల గ్రహింపరాదు.

ప్రథమపురుషైకవచనమం దయినను ఉండెడును, చనియెడును ఇత్యాదులలో నెడుగామముపై నున్నది నువర్ణకమే కదా. నువర్ణకాంతము లయినతద్ధర్మార్థకము లన్నచో నివి యెల్ల గ్రహింపఁబడి వీనియం దెల్ల స్వరలోపము రావలసియుండును. ఉండ్నే – చనఁడ్నే యనురీతియపరూపములు కాక తప్పదు. సర్వ. సూత్రమందలి 'యొకానొకచో' అనుదళము నిరర్థక మని తలంచినది. కావునఁ బైరీతియప రూపములు వారించుటకు నావ్యాఖ్యపక్షమున నవకాశము లేకుండఁబోయినది.

స్వరపరకత్వమున ద్రుతస్వరలోపము గావలసియుండఁగా నువర్ణకాంతము లని నిర్దేశించుచో నాస్వర మట్లు లోపింప దనవలె. 'నువర్ణకాంతము లగు

www.mohanpublications.com
తద్ధర్మార్థకములకడయచ్చు' అనుచో (ఉండును ఇత్యాదులలో) నువర్ణకమునందలి యుత్వమే యగును. దానివలన చనున్నే, ఉనున్నే యనురీతిరూపములు గావలసి వచ్చును.

దీనికంటె 'ఉండున్' అని నిర్దేశింపఁదగు నన్న తత్త్వ.అభిప్రాయమే కొంత మెఱుఁగుగా నున్నది. ఉండున్ అనునది యొక్కటే యేమి. చనున్, చేరుకొనున్ అనురీతిగా నితరములను జూపవలదా. అ ట్లయినఁ జేరుకొనున్ అనుచో 'కొనున్' అనుమొత్తము చేరదు గదా. అనుప్రయుక్త మగునది కొనుధాతువే. లడాదులు దానిపైనే యవును. కావున ఉండున్ అని నిర్దేశించుటవలె నితరము (కొను) నట్లు నిర్దేశించుటకు వీలు లేమి నది కుదురునది గాదు.

అసలు సూత్రకర్తయభిప్రాయ మేమో పరిశీలింతము. చేరుకొను అనుదానికి అనుప్రయుక్త మగు'కొను'ధాతు వని సూత్రకర్త యర్థము చేసెను. అనఁగా కొను ధాతువే యిట నిర్దేశింపఁబడినది. తత్సామ్యమున ఉండు, చను అనునవి సయితము ధాతువులే నిర్దేశింపఁబడిన వనుట స్పష్టము. ధాతువు తద్ధర్మార్థక మవుటలో విరోధమును లేదు. తద్ధర్మాదిక్రియావృత్తి యగుధాతువునకు లాద్వర్ణక మగు నని సూరి పేర్కొనెను. కాలవచనాదులు ధాత్వర్థములె యనియు నిట్టియర్థములకుఁ బ్రత్యయములు ద్యోతకము లనియు (వ్యా.సం.స. 1346) సంజీవనీవ్యాఖ్య స్పష్టము చేసినది. (వ్యా.సం.స. 1322) కానఁ దద్ధర్మార్థకము లగు ఉండు, చను, చేరు'కొను' ధాతువులు అని వ్యవహరించుట సంప్రదాయవిరుద్ధము గాదు.

అయినచో నీకార్యము ప్రథమపురుషైకవచనమునందే గదా జరుగునది. పై యర్థము ననుసరించి మూఁడుపురుషలయందును రెండువచనములందును క్రియాపదముల నన్నింటిని గ్రహింపవలెను గదా యని యనుమానము గల్గును.

'వానికడయచ్చులకు' ననఁగాఁ బూర్వోక్తము లగు 'ఉండు చను చేరుకొను అనువానియందలికడయచ్చునకు' నని యర్థము. ప్రశ్నార్థకైకారపరకములు గాఁ గా వానికడయచ్చునకు లోపము రావలె ననఁగా నట్టిది ప్రథమపురుషైకవచన మందు మాత్రమే సంభవ మగును. మిగిలినవచనములలో దుగాగమాదులతో వ్యవధానమువలన, 'ఉండుదున్+ఏ' అనురీతిస్థలములందు ఉండులోని చివరి యుకారమునకుఁ బ్రశ్నార్థకైకారపరకత్వము లేదు. కావున నట స్వరలోపము రా దని సూత్రకర్త యెంచె నేమో. ప్రథమపురుషైకవచనరూపములందు నెడు

www.mohanpublications.com
గెడిగాగమము లవుపక్షమునఁ బైరీతిగా స్వరలోపప్రసక్తి లే దనవలెను.

కానీ దుగాగమాదులు ధాతువున కవుటచే యదాగమన్యాయమున నవి ధాత్వయవములే యగును. 'వానికడయచ్చున' కనఁగా దుగాగమాదులలోను గడయచ్చునకు లోపప్రసక్తి తెచ్చుట కవకాశము లేకపోలేదు. 'వాని'యొక్క యనుచో ఉండు, చను, చేరుకొను అనువానియందే కడయచ్చుల కనియు నవియే ప్రశ్నార్థకైకా పరకములు గావలయు ననియు సూత్రకర్త తలఁచి యిట్లు సూత్రించియుండును. కావున న ట్లర్థము చేసికొనుట యొకమార్గము.

లేదా సూత్రమునందలి 'యొకానొకచో' అనుదళమునకు 'ఎడుగెడిగామములు లేని ప్రథమపురుషైకవచనాంతక్రియాపదములతో' ననురీతిగా నర్థము చేయుట యిం కొకమార్గము.

వానికడయచ్చుల కనవలసినయవసరము గానరాదు. ఉండు, చను, (చేరు)కొను అనువీనియందుఁ జివర నున్నయ చ్చొకటే కదా! అట్టియెడ వానితుదియుత్వంబునకు అని స్పష్టముగానే చెప్పవచ్చును. ఇట్టియెడలఁ 'బ్రశ్నార్థకైకారపరకంబు లగుచోఁ దద్ధర్మార్థకము లగు నుండు,చేరు కొనుల తుదియుత్వంబున కొకానొకచో లోపంబు విభాష నగు' నని చెప్పవచ్చును గదా యనిపించును.

ధాతువులపైఁ బ్రశ్నార్థకైకారము (ఇతరము లైనను) చేరదు. కావున ఎడుగెడిగా గమములు లేని ప్రథమపురుషైకవచనక్రియాపదమే గ్రహించుటకు నవకాశము గల్గును.

సర్వ. సూత్రమందలి 'ఒకానొకచో' ననుదళము సార్థకము గాదు గావున దొలగింపఁదగు నన్నది.

చనునే యిత్యాదిస్వరలోపము లేనిరూపములు విభాషాపదముచే సిద్ధించు చుండుటంజేసి 'ఒకానొకచో ననుదళము వ్యర్థ మని యీవ్యాఖ్య యభిప్రాయముగా గుర్తింపవచ్చును. కానీ సూరియు నిట్లె 'ులనలు పరంబు లగునపు డొకానొకచో విభాష నగు' నని చెప్పెను. 'ఒకానొకచో' ననుదానిచేఁ బ్రయోగవైరళ్యమును స్పష్టము చేసెను. సర్వ. (211) దానిని బ్రయోజనవంతముగనే గుర్తించినది. అట్లే యిట సమన్వయింపనగును.

విభాష యనుటచే 'చన్నే – చనునే' యనురీతిరూపద్వయమును, 'ఒకానొకచో'

www.mohanpublications.com
ననుటచే జన్నేవంటి ప్రయోగములవైరళ్యమును గుర్తింపఁదగును. అట్టియెడల లక్ష్యానుగుణముగా 'ఒకానొకచో' ననునది సార్థక మగును.

స్వరలోప మగుచో ఉండుడకారము నకార మగు ననియు నీసూత్రము చెప్పుచున్నది. నాదేశము రాఁగా 'ఉం+న్న్+ఏ' అని యై, స్థిరపరకతంజేసి బిందువు పోయి, 'ఉన్నే' అని యవు నన్నమాట.

ఇటఁ గు.పం. బిందుపూర్వకడకారమునకు నకారము చెప్పుట యుక్త మని భావించినది. (135)

కానీ యుండుధాతువు నిటఁ జేర్చుట యనవసరము. 'సంధి. 15 సూత్రమున నకారపరకతలోఁ బూర్వపదాంత్యడకారమునకు నకారమును జెప్పెను. పూర్వ పదాంత్య మనుట నయ్యది సమాసస్థలములం దని సూత్రకర్త తలఁచియుండును. ఉండునే=ఉన్నే యనుచోఁ గూడ నవుకార్య మట్టిదే. డకారము నకార మగుట ఉండునది=ఉన్నది, ఉండునేని=ఉన్నేని యనురీతిగా దీని కితరస్థలములందును గలదు. కావున ఉండును వేఱుచేసి ఉన్నది (ఉండునది) మున్నగునవియు సాధింపఁ బడునట్లుగాఁ బ్రత్యేకము చేసికొనుట యుక్త మనఁదగును.

చనునే=చన్నే, దొరకొనునే=దొరకొన్నె యనురీతిగా నవుటయు విశేషముగాఁ గానరాదు. ఇట 'చన్ వరములు, భానుసమాన విన్' అనురీతిగా స్వరలోపము మాత్రమే యున్నది. అయినను 'వినునే=విన్నే, కనునే=కన్నే' యనురీతిగా నితర స్థలములం దీకార్యము గానరాదు. కొనుధాతువునకే యనుప్రయుక్తము గానవు డీకార్యము గానరాదు. కావున నీరెండింటియందు మాత్రము గానవచ్చువిశేష మవుటచే నిద్దానిం బేర్కొనుట యుక్తమే యనవచ్చును.

ఉండు ధాతువునకు మాత్ర మితరస్థలములం దిట్టికార్య మగపడుచుండుటం బట్టి యవియు నిర్వహింపఁబడునట్లుగా దానిని బృథక్కరించి చెప్పుట యుక్తము.

చనునే, దొరకొనునె యనుచోఁ గూడ ఎడుగెడిగాగమములు లేని ప్రథమ పురుషైకవచనస్థలమునందే యిట్టికార్య మగపడుచుండుటంజేసి 'ఒకానొకచో' శబ్దమున కిది యర్థముగా వివరించిన బాగుండెడిది. వైరళ్యవిషయప్రతిపాదనము లేకున్నను నిబ్బంది లే దేమో, కాని ప్రథమపుషైకవచనస్థలములయందే యనురీతిగా నర్థమును స్పష్టము చేయుట యవసర మనక తీఱదు.

www.mohanpublications.com

# స్వరలోపము

**13. అను కొను లోనగుధాతుజవిశేషణములయంత్యోకారమునకు హల్లు పరం బగునపుడు లోపంబు వైకల్పికంబు.**

అన్వాదులయం దుత్వలోపము నీసూత్రము హల్పరకత్వమునఁ జెప్పుచున్నది. అన్పురంబు, జడిగొన్‌కోర్కులు మొద లగునవి లక్ష్యములు.

ఈవిధానమునుగూర్చి కు.పం. సమాసమధ్యగతము లవుటంజేసి యన్వాదులకుఁ బదాంతత లేమి బా.ప్రకీ. 16 పదంతంబు లయి-యనుసూత్రముచే నుత్వలోపము రామి నీవిధాన మారంభింపఁబడిన దని (27)పేర్కొన్నది.

దీనిని దిరస్కరించుచు సర్వ. సమాసమునందలిపూర్వపదము అంతము కాకయే యుత్తరపదము ప్రారంభము కాదు. కాక సమాస మంతయు ఏకపదమే యగుట వలన పూర్వపదమునకు పదత్వము లే దనుటకు అది సమాసము సిద్ధించిన తరువాతివిషయము. పేదాదిశబ్దంబులు మున్నగువిధముగా వ్యాకర్తలే వాడు చుండగా దానికిఁ బదత్వము లే దని కాని, పదాంతత్వము లే దని కాని యనుట యెట్లు? (139) అన్నది. 'అను' పూర్వపద మగుటయు నుత్వము పదాంతిమ మగుటయు సమంజసములే. కాని పూర్వపద మంతము కానిదే యుత్తరపదము ప్రారంభము కా దనుచు నయ్యది సమాసము సిద్ధింపకపూర్వ మున్నస్థితి యనుట సరి కాదు. ఉత్తరపద మనురీతివ్యవహారము సయితము సమాసము సిద్ధించిన పిదపనే కదా. సమాసము సిద్ధింపనిస్థితియందు దానిని బరపద మనుట యుక్తము.

ఇంక సమాసము సిద్ధించినను బూర్వావయవమునకుఁ బదవ్యవహార మిష్టమే కానీ దానికి 'పేదాదిశబ్దములు' అనునది దృష్టాంతముగాఁ జూపుట బల మైన యాధారము గానేరదు. 'శబ్దము' అనఁగా బద మని మాత్రమే యర్థము కాదు. గదా! 'ఉన్నశబ్దంబు పరం బగునపు' డనుచో నయ్యది వర్ణకము ననుబంధమును. అనఁగా నపదములనే బోధించుచున్నది. కావునఁ బేదాదిశబ్దము లనునది పద మనువ్యవహారము గల దనుటకుఁ బ్రమాణము కాఁజాలదు.

ఇంకఁ గర్మధారయంబు త్రిక స్త్రీసమ ముగంతధాతుజవిశేషణ పూర్వపదం బయి యుండు' ననురీతి విట దృష్టాంతములు గాఁగలవు. మడిసెడుదడము

www.mohanpublications.com
లనుకర్మధారయములో మడిసెడు అనుధాతుజవిశేషణము పూర్వపదము. అట్లె 'అనుపురంబు' అనుసమాసమున 'అను' అనుధాతుజవిశేషణము పూర్వపద మగుటయు నుకారము పదాంతిమస్వర మగుటయు సంభవ మగుచున్నది. కావున నిట్టిది దృష్టాంతముగా సర్వ. ఈయఁదగు.

ఇం తేల. కు.పం. పొరవడ్డది కాని దీనికిఁ దర్వాత నీపరిచ్ఛేదమునం దిటనే కొన్నియెడల నవర్ణంబు పరం బగునపుడు పూర్వపదాంత్యడకారము నకారం బగు ననుచో (సంధి. 15) వ్యాకర్త పూర్వపదాంత్యడకారం బని చెప్పెను. అట్లె అనుపురంబు అనుచో నుకారము పూర్వపదాంతిమ మవుట యనుదానిని నిరూపింప నిదియు నాధార మయియున్నది.

కు.పం. అన్వాదులు పదము లవుట యిబ్బందిగా భావించుటచే నీసూత్ర మారంభింపఁబడిన దన్నది. అది పద మవుటయు నుకారము పదాంతిమ మవుట నీసూత్రకర్త యభిప్రాయము ననుసరించియు సిద్ధ మవుటచేతఁ గూడ బాల.ప్రకీ. 16 సూత్రముచేత నిట నుత్వలోప మగుట కెట్టియభ్యంతరమును లేకుండుట సిద్ధించినది. దానివలన మఱల నుత్వలోపమును జెప్పినయీవిధానము వ్యర్థ మగుటయు స్పష్ట మవుచున్నది.

ఇది పూర్వపద మయినఁ గావచ్చును గాని సమాస మైనచో బాల.చే లోపము రా దని కొన్ని వ్యాఖ్యలు పేర్కొన్నవి.

కానీ 'ను' చివరగాఁ గలకొన్నిశబ్దములకు సమాసమునందును ఉత్వలోపము కానవచ్చుటచే (36) నీసూత్ర మారంభింపబడిన దని సుబో. పేర్కొన్నది. ఇట్లే సుగమ.(26) చెప్పినది.

ఈయభిప్రాయమును ఖండించుచుఁ దత్త్వ. 'సమాసమం దున్న నుకారముల కీవిధి వర్తింప దని బాలవ్యాకర్త చెప్పియుండలేదు' (45) కావున నద్దానిచేతనే సిద్ధించుచుండఁగా నీసూత్ర మనావశ్యక మని స్పష్టము చేసెను.

కానీ యీతత్త్వ.ను ఖండించుచు ఘం. సూరి ప్రస్తుతస్థలమున 'అన్నురంబు అని పరిష్కరించి రనియు, కన్జెదరె – కన్నెదరె అనునది సందేహ మని రనియు దానిని దృష్టిలోఁ బెట్టుకొనియే వివరణప్రాయముగా నీసూత్రము రచింపఁబడిన దనియు (311) పేర్కొన్నది. కానీ యిందుఁ దత్త్వ. పేర్కొన్నయసలభిప్రాయమును

www.mohanpublications.com
గూర్చి ప్రస్తావనయే లేదు. సమాసములందు రా దన లేదు. కావున వచ్చు నని తత్త్వ. చెప్పుచున్నది. ఆయభిప్రాయము సరి కా దని నిర్ణయింపఁదలఁచుచో సూరిసూత్రము వ్యస్తస్థలములందు మాత్రమే వర్తించు నని సాధారణముగా నిరూపింపవలసియుండును.

సూత్రకర్త యుద్దేశించిన వేఱుప్రయోజన మేమి? 'అన్నురంబు' అని సూరి పరిష్కరించుట సరి గా దనుటయా? అనఁగా సరళాదేశము రా దని నిరూపించుట కన్నమాట? 'కొన్ కోర్కెలు, చన్త్రోవ' అనున వేల? ఉత్వలోప మయినందులకు జూపెనా, లేక సరళాదేశము లేనందుకా?

ఎల్లెడల సరళాదేశము రానందులకే యైనచో సరళాదేశము లేకపోవుట విధింపవలయును కాని సూరిసూత్రసిద్ధ మగునుత్వలోపము చెప్ప నేల? ఉత్వ లోపము సూరిసూత్రముచేతనే వచ్చు ననియు సరళాదేశముతో సూరి పరిష్కరించుట యుచితము గా దని నిరూపించుటయు నన్నదే సూత్రకర్త చెప్పఁదలచినచో నీ సూత్ర మి ట్లుండెడిది కాదు. ఇ ట్లుండరాదు కూడ. సూత్రాంధ్రమందలిసవరింత నుద్దేశించినను బైరీతిగనే సరళాదేశము లే దని సందేహనివృత్తి చేయుచు సూత్రింపవలెను గాని సిద్ధించునుత్వలోము చెప్ప నేల?

ఇంక నీఘం. 'ప్రకీర్ణ. 16సూత్రమున ధాతుజవిశేషణము లుదాహరింపఁ బడలేదు. సమస్తరూపములును జూపఁబడలేదు. కాన నాసూత్రమున కిది వివరణప్రాయ' (28) మన్నది. వివరణప్రాయ మన నేమి. బాల.చే సిద్ధించుచున్నను నట స్పష్టము గాకుండఁగా నిట స్పష్టము చేయఁబడిన దన్నమాట. బాల.చే సిద్ధింపనియంశమే యయినచో నిది పూరణము గావలెను గదా. సూరి ధా.వి. ఉదాహరింపలేదు. కావున ధా.వి.లకు నుత్వలోపము చెప్పుట బాగుగనే యున్నది. కానీ యట సూరి సమాసము లేవియు నుదాహరింపలేదే. కాఁగా సమాసములం దెచ్చటను నుత్వలోపము లేకపోఁగా, ధా.వి.లకు మాత్రమే యీసూత్ర ముత్వ లోపము చెప్పుచున్నది. కావున నితరస్థలములలో నీయుత్వలోపము రా దని సారాంశముగాఁ దేలినది.

'పెన్మద్ద, పెన్మసనము, పెన్సెగ' అనుచో పెనులోనియుత్వమును లోపించినది. గదా. దాని కేమి గతి. ధాతుజవిశేషణము కాదు కావున నీసూత్రముచే రాదు.

www.mohanpublications.com
సమాస మయినది గావున నాబాల.సూత్రముచే రాదు. ఇవి యెల్ల లక్షణ విరుద్ధములు కావలసినదే కదా.

ప్రౌఢ. సంధి 9 సూత్రమున (మొ.) నీఘం. (సమా. 7 సూ.) పెన్నరదము – పెన్నగము ఇత్యాదిస్థలములలో బా.ప్ర.కీ 16 సూత్రముచేతనే పెనుశబ్దమునం దుత్వలోపము చేసినది. ఇట సమాసములే యని ఆలక్ష్యములును దన్మూలకము లగుప్రౌఢ.లక్షణములును స్పష్టము చేయుచున్నవి గదా! పెన్నరదము అనుచో (సమాసమందు) నయినలోపము 'అన్నురంబు' అనుచో నేల గాదు. ఇవి ధాతుజ విశేషణములు గనుకనా. అను+ఇష్టసఖి (25) అనుచో నీఘం. ప్రకీ. 16 సూత్రము చేతనే ధా.వి.లకుఁ గూడ నుత్వలోపము చేయుట జరిగినది. (పిదప న ట్లుత్వ లోపము చేయ నక్కఱ లే దనిరి. కాని చేయరా దని చెప్పలేదు. చేర్పులు కూర్పులు 11) పైఁగా పెన్నగము అనుచో నిట్టిమార్పు చేయలేదు. స్వరపరకతలో నయినలోపము హల్పరకతలో నగుట కేమి? ఇందు నురుల కుత్వలోపము హల్పరకత్వమునఁ బ్రాయికముగా నగు నని సూరి సూచించియు నుండెనే కదా.

పయిఁగా పలుగాకి–పల్గాకి, వాలుగంటి–వాల్గంటి, నలుగడ–నల్గడ. పయి వృత్తియందు హల్లు పర మగుచో నుత్వలోపము వికల్పముగా నగు. విల్తునియలు (శ.ర) క్రోల్పులి ఇత్యాదిగా సమాసమునందు లువర్ణమునందలియుత్వమును లోపించుచున్నది.

ధా.వి. లకుఁ బ్రత్యేకముగా నుత్వలోపము చెప్పుటవలన నితరసమాసస్థలము లం దుత్వలోపము వారిత మగుటచేఁ బైరీతివి లక్షణవిరుద్ధము లగుచున్నవి.

కాఁగా బాల.ప్రకీ. 16 సూత్రము సమాసములందును నుత్వలోపము చెప్పుచున్న దని యంగీకరింపక తప్పదు.

ఈప్రౌఢ.సూత్రము బాల.కు వివరణ మనుట సరి కాదు. ఘం. వివరణ మైనచో సూరి సమాసము లుదాహరింపలేదు. కావున సమాసములం దవునది చెప్పుట కొంత నయము. ధా.వి.లకుఁ జెప్పుటవలన నితరములకు వారించి బాల.సూత్రాభిప్రాయమును సయితము సంకుచితము చేయుచుండగా నింక వివరించిన దేమి. వివరణముగాఁ జెప్పిన దిది యనర్థకము.

ప్రౌఢ. చూపినలక్షణములనుబట్టి యిట సమాసములప్రసక్తిని వ్యాఖ్యలు తెచ్చినవి.

www.mohanpublications.com
కానీ సమాసములందే యగు నని సూత్రమునం దెక్కడను జెప్పఁబడలేదు. అనువాఁడు = అన్వాఁడు అనురీతిగా వ్యస్తస్థలములయం దుత్వమునకు లోపము చేయుట కీసూత్రము విరోధించునా? అన్వురంబు ఇత్యాదుల నిట సమాసములుగా గుర్తించిన ఘం. అన్నిష్టసఖి, అన్నుర్వీశుఁడు అనువానిని వ్యస్తములుగా నెట్లు దలంచినదో. (అన్+ఇష్టసఖి=అన్నిష్టసఖి, అన్+ఉర్వీశుడు=అన్నుర్వీశుఁడు) ఇవి వ్యస్తములు. (24) ఎట్లో స్పష్టము గాదు.

కాఁగా బాల.నుబట్టియే పైరూపములతోపాటు పల్వరుస, పల్మాఱు, (తార్కొను, మార్పాటు) అనురీతిగా నితరము లగుసమాసములందును రూపములు సిద్ధించు (139) నని పేర్కొన్న సర్వ. అభిప్రాయ ముచితము.

ఇట్లు తత్త్వ. సర్వ.లు ప్రస్తుతసూత్రము వ్యర్థ మని (అనర్థకమును) నిర్ణయించుట యుచితముగా నున్నది.

## ని, ల - స్వరలోపము

**17. షష్ఠీసమాసమందలినిలలమీఁదియచ్చులకు హల్లు పరం బగుచో గొన్నియెడల లోపంబు గానంబడియెడి.**

'ఇంద్రునివలెన్' అనుచో నివర్ణమునందును, 'బింబములరుచుల్' అనుచో లవర్ణమునందు నున్నమీఁదిస్వరములు లోపింపఁగా 'ఇంద్రున్వలెన్, బింబముల్ రుచుల్' అనురీతిగా నవును.

ఇటఁ గు.పం. 'ఇట్టిస్థలములలో స్వరలోపము చేసినచో వివక్షితషష్ఠ్యేక బహువచనార్థప్రతీతికి భంగ మవుటయే గాక ద్వితీయైకవచన, ప్రథమా బహువచ నార్థస్ఫూర్తి కల్గు ననియు, నందుకే సూరి లట్టునకుఁ గాదు అని లడాగమలోపము నిషేధించె ననియు తామరసనేత్రలిండ్లు, మున్నగుస్థలములసంధిని సమ్మతింపలే దనియు (29 పుట) పేర్కొన్నది. ఈయభిప్రాయ ముచితము గాదు. ఇంద్రునివలె - ఇంద్రున్వలె అని యైనంతమాత్రమునఁ బ్రాకరణికార్థమునకు భంగ ముండదు.

నిగాగమాభావపక్షమునందలిరూపముతో ఇంద్రువలె అని యైనపు డర్థప్రతీతి లేదా?

www.mohanpublications.com

అట్లే యైన నొకవిభక్తికి మఱి యొకవిభక్తి యగుస్థలములం దెల్ల నిట్టి యనౌచిత్యము నూహింపవచ్చును. పూవులు దెచ్చె ననఁగా పూవులే కర్త లై, తెచ్చుట యనువ్యాపారము చేసిన ట్లర్థము గావలసియుండు. ఇట్లె సుఖ ముండె మొద లగునవి.

కావున స్వరలోపముచే వివక్షితార్థప్రతీతి కెట్టియిబ్బందియు లే దని స్పష్టము కు.పం. రాకాచంద్రుని రాకొట్టు (రాకాచంద్రునియొక్క రా కొట్టు – కాచంద్రుని చేయు) అనునిం కొకప్రయోగము చూపినది. అట్టియెడఁ బైని జేసినయర్థప్రతీత్యభావప్రసంగము లక్షణమును గూర్చి కాక, కవిప్రయోగములను గూర్చి యేమో. అయినను నవసరమే. ఈవ్యాఖ్య చూపినయర్థవిశేషము నంగీకరించియును సుబో. (40) అది సరి యైనలక్ష్యము గా దనుట యుక్తముగా లేదు. రెండవయర్థమునఁ గాఁగలదు.

తామరనేత్రలిండ్ల ననుచో సంధిని సూరి సమ్మతింపలే దని చెప్పుట కాధార మేమియో స్పష్టము కాదు. ఇట్లే యయినచో రాజులొద్ద మున్నగునన్నయ ప్రయోగములే యసాధ్యము లవును.

సర్వ. 'తామరసనేత్రల +ఇండ్లన్ అన్నపుడు లడాగమముమీఁదియత్వమునకు లోపము వచ్చి, 'తామరసనేత్రలిండ్లన్' అని యగును. బాలవ్యాకరణమున సాధ్యము కాని కొన్నిరూపముల కీసూత్రము సాధక' (147) మన్నది. కాఁగాఁ దామరసనేత్ర లిండ్లన్ అనునది బాల. సాధింపలే దనియు నీసూత్రమే సాధించుచున్న దనియు నీవ్యాఖ్యయభిప్రాయ మగుచున్నది. బాల.విషయము తరువాతఁ గాని యీరూపము నీసూత్రము సాధించు ననుట సరి కాదు.

సూత్రమున 'హల్లు పరం బగుచోఁ' గొన్నియెడల – లోపము చెప్పఁబడినది. నేత్రల+ఇండ్లు అనుచోఁ బరముగా నున్నది యచ్చే కాని, హల్లు గాదు గదా! అచ్చును హల్లును నేది పర మగునపుడును నవు నని చెప్పుటయే యభిప్రాయ మైన సూత్రకర్త లోపమును సామాన్యముగానే విధించియుండును. కాని యచ్చులను బరిహరించి 'హల్లు పరం బగుచో' అనురీతిగా నేల చెప్పును. అచ్పరకోదాహృతియు సూత్రకర్త చూపలేదు గదా.

సూత్రమునం దున్న 'కొన్నియెడల' ననుపదముచే నవు నని చెప్పుటకును వీలు లేదు. ఈసర్వ.యే 'కొన్నియెడల ననుటచే ప్రయోగవైరళ్యమును గమనించుట

www.mohanpublications.com
యవసర' (147) మని స్పష్టము చేసినది. అనఁగా హల్లు పర మగునపుడు సయిత మిట్టిలోపము క్వాచిత్క మని యభిప్రాయము. అదే సూత్రగతాభిప్రాయ మును. కావునఁ 'గొన్నియెడల' ననుదియు నచ్చరకతలో లోపమును సాధింపఁ జాలదు.

దీనిం గూర్చి ఘం. 'హల్లు పర మగునపుడే కాక యచ్చు పర మగునపుడును నిగాగమస్వరము లోపింపవచ్చును. (32) అని పేర్కొన్నది. కానీ దీని కిట నుదాహృతులు చూపలేదు. ము.ల.కౌ.లో మరుం బ్రసవాస్త్రహతి, దక్షు న్నను రూపకృత్యములు, కమ్మందేనె, చక్కఁజాయ, యనునవి పేర్కొన్నది. (ము.ల.కౌ. సంజ్ఞా. 17) ఇందు స్వరపరకస్థితి కుదాహరణము 'దక్షు న్ననురూపకృత్యములు' అనున దొక్కటే. దక్షుని+అనురూప అని యుండఁగా నిట్లు స్వరలోప మై, నకారము ద్రుతము కాఁగా ద్విత్వ మైన దని యచ్చటి యభిప్రాయము. నిగాగమనకారము ద్రుత మనునభిప్రాయము ప్రౌఢవ్యాకర్తకు లేదు. అందుకే ము.ల.కౌ. చక్కఁ జాయ, కమ్మందేనె – యని దీనికే యుదాహరింపఁగా వీనిని ప్రౌఢ.మార్గాంతరమున సాధించినది.

కావున ద్విత్వము ననుసరించి స్వరపరకతలో 'దక్షు న్ననురూప...' అనుచో స్వరలోప మైన దని నిర్ణయింప నక్కఱ లేదు.

దక్షుయొక్క+అనురూప అనుచో షష్ఠీసమాసమున నుగాగమ మై, దక్షు+న్+ అనురూప అని యవును. ఇపుడు 'కొన్నియెడల ద్రుతంబుమీఁద నకారంబు' అను బాల. (సంధి) సూత్రముచే మఱి యొకనకారమును జేసిన లేదా ప్రౌఢ. సంధి. 3 సూ.చే ద్విత్వము) బైరూపము సిద్ధింపఁగలదు. (దీనంధ్రులు, వానన్న ఇత్యాదులు సంధి యైనట్టివి.

పైని ఘం. నిగాగమందు మాత్రమే స్వరలోపము పేర్కొన్నది. లట్టునందు లే ద న్నమాట. 'తామరసనేత్ర లిండ్ల' అనునది యె ట్లవును.

వీనియం దచ్చరకత్వమున స్వరలోపము గల దని చెప్పవలెనా? అనగా నెంతమాత్రమును నక్కఱ లేదు.

'అచ్చరకత్వమునం దిత్వమునకు నత్వమునకు స్వరము లోపము చెప్పు టేల? సంధి యవు ననవచ్చును గదా?

www.mohanpublications.com

దీని+అంఘ్రులు అనుచో 'ఏమ్యాదులయిత్తున' కనుసూత్రముచే సంధి చేయుట కే దే నభ్యంతర మున్నదా?

అట్లే తామరసనేత్రల +ఇండ్లు అనుచో అత్తునకు (బాల.సంధి.3) అను సూత్రముచే సంధి చేసిన నీరూపము బాల.సాధ్యము గాదా? లడాగమమందలి యకారము సంస్కృతీయము కాదు గదా. దూత+ఇతడు అని యిచ్చుట గమనింపఁ దగు. (పుట్టినిల్లు ఇత్యాదులంబట్టి యీకార్యము సమాసములందు లే దనరాదు.)

కాఁగా నచ్చరకత్వమున సంధివలననే యిష్టరూపములు సిద్ధము లవుచుండఁ గా నట స్వరలోపవిధాన మనవసరము. అందుకే సూత్రకర్త సముచితముగా హల్లు పరం బగునపుడును అని సముచ్చయాద్యర్థకమును గూడఁ జేర్పక 'పరం బగుచో' అని విస్పష్టముగా హల్లు పర మయినపుడే యని చెప్పియున్నాఁడు.

ఈసూత్రము సముచిత మై యవసర మయియున్నది.

ఇంక నిందలిలక్ష్యములను గూర్చి వ్యాఖ్యలు ప్రస్తావించినవి.

ఇంద్రు న్వలెన్ అనుచో ఇంద్రుం బలెన్ – అనుపాఠాంతరము గానవచ్చుచున్న దనియు నందు ఇంద్రున్ – అనునదిద్వితీయాంత మనియు సర్వ. (147) పేర్కొన్నది. కావున నిట నివర్ణమునందు స్వరలోప మగుట యనుప్రస్తుతలక్షణమునవకాశము లేదు. కావున నిది సరి యైనలక్ష్యము కా దని తాత్పర్యము.

ఇట ద్వితీయ వచ్చుటకు మార్గము లేదు. సమాస 39 సూత్రముచే ద్రుతము వచ్చుచో 'ఇంద్రుండుం బలెన్' అని యుండవలెను. కావు నింద్రున్వలెన్ అనుపాఠమే యుచిత మని తత్త్వ.(49) నిరూపించినది. సమా.38సూత్రము నామతచ్ఛబ్దార్థము లకుఁ బ్రథమయే పేర్కొన్నది. కావున నిట నామమునకు ద్వితీయ యవుట యా సూత్రముచే సాధ్యము కాదు. ఇంక నిట 'ఇంద్రున్ బలెన్' అనురీతిగానే పాఠము గానవచ్చుటం జేసి యిటఁ గొన్నియెడల ద్వితీయ గల దని విశేషముగా గుర్తింపఁ దగును. (వ్రయ్యం జేయుజిష్ణున్ బలెన్ (ఉ.రా.2.75) అనియుఁ బ్రయుక్తము)

బింబములరుచుల్ – అనునది సరి యైన లక్ష్యము కా దని ఘం. మిక్కిలి యుచితముగాఁ జెప్పినది. బింబములు రుచులను తూలెను. అని తత్త్వ. (49) ప్రథమాంతముగా సమన్వయించి తూలి అంతర్భావితప్రేరణ మన్నది. ఘం. హరిత్కరీంద్రముల్ తెప్పరి కూలి తూలె, రజనీచరభాస్కరబింబముల్ రుచుల్

www.mohanpublications.com
దప్పె ననురీతిగాఁ గవ్యభిప్రాయమున కనుగుణముగా నన్వయమును బేర్కొన్నది. ఇది యుక్తము. కాఁగా నిది యిట నుదాహరింపఁదగినది కాదు.

అబ్జాసనాంకములపెంపు అనుదానికి అండముల్‌పెంపు అనుపాఠాంతర ముండుటను సుబో.39 పేర్కొన్నది. ఎ ట్లయిన నిది యిట నుదాహార్యమె.

పల్కు ల్వంటి (పాం.1.29) జక్కవల్వలె (య.3.83) వలరాచసిరుల్వలె (య.4. 24) గంగాంభోర్ఘురంబు ల్వలెన్ (వసు 4-21) సరసుల్ సరసు ల్వలె నొప్పు నప్పురిన్ (కవిక.1.24) మొద లగురీతిగా లవర్ణమునం దిది కానవచ్చుచున్నది.

నివర్ణమునం దిత్వలోప మింకను గ్వాచిత్క మనవచ్చును. రాకాచంద్రున్ రాకట్టు అను కు.పం.చూపినప్రయోగమునందు రెండవయర్థమున నిక్కార్యము నివర్ణమునందుఁ గలదు.

ఘం. 'మరుంబ్రసవాస్త్ర – అను కు.పం. (5.133) పాఠమును జూపినది ఇది వ్రాతప్రతియందలి దని వ్యాఖ్యయే పేర్కొనుటబట్టి (ఘం.323) ముద్రిత ప్రతులం దీపాఠము లే దని స్పష్టము చేసిన ట్లయినది. వ్రాతప్రతులందలిపాఠము లెల్లఁ బ్రమాణములుగా స్వీకరింపరాని వనుట యెట్లును ప్రసిద్ధమే.

ఇంక నిట ముద్రితప్రతులలో 'మరుప్రసవాస్త్రహతిన్' అనునది కన్పించు చున్నది. మరుయొక్క ప్రసవాస్త్రహతి=మరుప్రసవాస్త్రహతి యనురీతిగా నీసమాసమందును దోషము లేదు. మరుం బ్రసవ=మరుప్రసవ అనుదానికిని భేదము నిగాగమాభావమే కదా. అది ఉదంత మవుటంబట్టి లక్షణానుగుణమే.

ముద్రితప్రతులందు మేరుప్రసవాస్త్ర అనుప్రయోగమున రువర్ణము గురువు ఐనది.

బాలసరస్వతి 'తెలుఁగువ్యాకరణము' అనుచో 'గు'ను గురువు చేయుటం గూర్చి విచారించుచు 'తెలుఁగోః వ్యాకరణమ్ తెలుఁగువ్యాకరణమ్ అని సిద్ధింపఁ జేసి' తెలుఁగువ్యాకరణంబు సిద్ధసమాస మన్నచో నందలి'గు' లఘువు కావలయు ననుప్రసక్తియే లేదు. కనుక 'తెలుఁగున్వ్యాకరణం' బనుపాఠాంతరమును నవసరము కా (25) దని ఆం.వ్యా.వి. పేర్కొన్నది. దీనింబట్టి తెలుఁగుయొక్క వ్యాకరణము=తెలుఁగువ్యాకరణ మనురీతిగాఁ దెలుఁగుసమాసముగా భావించి నపుడు 'గు' లఘువే కావలసియుండు నని చెప్పుట స్పష్టము. వానిద్రోహము

www.mohanpublications.com
వేల్పులప్రోలు మొద లగురీతిగాఁ దెలుఁగుసమాసములం దుత్తరపదాది సంయుక్తము పూర్వాక్షరమును గురువు చేయుట కానరాదు. కావునఁ దదనుగుణముగా 'మరుప్రసవాస్త్రహతి' యనుచో నీసాధ్యసమాసమునందును రువర్ణము గురు వవుటకు నవకాశము లే దని గుర్తింపవలసివచ్చుచున్నది.

ఇంత మాత్రాన 'మరుంబ్రసవాస్త్ర' సాధుపాఠ మనుటయు ననవసరము. నిగాగమనకారమునకు బాల.కాని ప్రౌఢ. కాని ద్రుతత్వమును బేర్కొన్నవి కాదు. అందుకే యీవ్యాఖ్య ము.ల.కౌ.లో ద్రుతత్వమును గూడ విధించుకొన్నది.

మరునియొక్క ప్రసవ – మరునిప్రసవ – మరున్ప్రసవ అనురీతిగా నిత్య లోపముతోడిరూపమును గ్రహించుటయు నిర్బాధమే.

మొత్తముమీఁద నివర్ణస్వరలోపమునకు మాత్రము లక్ష్యము లింకను గ్వాచిత్క మని మాత్ర మంగీకరింపఁదగును.

## లురువర్ణకములు – ఉత్వలోపము

**16. హలవసానంబులు పరంబు లగునపుడు లురువర్ణకంబులయుత్వంబునకు లోపంబు వైకల్పికంబుగ నగు.**

లు,రు ప్రత్యయములం దుత్వమునకు హల్లు లేదా యవసానము పర మైనపుడు వికల్పముగా లోపము చెప్పుచున్న దీసూత్రము. తత్పాలుర్ భయం బందఁగన్, భూసురోత్తముల్ అనురీతిరూపములు సాధించుట దీనిలక్ష్య మని స్పష్టము.

కానీ యీయంశము బాల.చేతనే సిద్ధించుటచేత నీలక్షణము వ్యర్థ మని కొన్ని వ్యాఖ్యలు స్పష్టము చేసినవి. (కు.పం.41, సర్వ.205)

బాల.లో సూరి 'పదాంతంబు లయి' (ప్రకీ.16) అనుసూత్రముచే నుత్వ లోపమును జెప్పినను 'నురుల కుత్వలోపంబు ప్రాయికంబుగ హల్పరకంబులకుఁ జూపట్టెడు' అనుటచే అవసానము పర మగునపుడును ఉత్వలోపము కానవచ్చు చున్నందున నీసూత్రము చెప్పబడిన దని సుబో. (62) పేర్కొన్నది. దీని ననుసరించి సుగమ. కూడ అవసానమందు లోపము చెప్పుటకే యీసూత్రము రచింపబడిన' (45) దన్నది.

ఈవ్యాఖ్యలు చేసినసమర్థనము సరి గాదు. అవసానమందుఁ గలయుత్వ

www.mohanpublications.com
లోపమును సాధించుట కీసూత్రము చెప్పఁదలఁచినచో 'అవసానంబు పరం బగునపుడును' అని చెప్పిన సరిపోయెడిదానికి హల్పరకస్థితిని గూడఁ బేర్కొనవలసిన యవసర మే మున్నది?

'పదాంతంబు లయి' యనుసూత్రము 'నురులు' అని మూఁడింటి కుత్వలోపము స్పష్టముగాఁ జెప్పినది. అట నేది పరముగా నుండవలయునో చెప్పఁబడలేదు. కానీ యచ్పరకత్వమున నుత్తునకును సంధి యవుట సాధారణ మవుటచే నుత్వ లోపము నచ్పరకతయందుఁ జెప్పనవసరము లేదు. కాఁగా నింక హలవసానములు పర మగునపుడే యవు నని స్పష్టము. హలవసానపరకోత్వలోపమునే సూరి యట నుదాహరించి పైయంశమును సూచించెను. నురులు అనునీమూఁడింటిలో నురులకే కదా హల్పరకంబుల కని చెప్పినది. అనఁగా లువర్ణమునం దుత్వలోపము హల్పరకతయందే కాక యవసానము పర మయినపుడును నవు నని స్పష్టము చేయఁబడినది.

కాఁగా నిట సూత్రమునందు 'లు'వర్ణమును జేర్చుట కేవల మనవసరము. సూరి యట రాములు=రాముల్, వనములు=వనముల్ అని యవసానపరకతలో లువర్ణోత్వలోపమును జూపెను.

లువర్ణమునం దుత్వలోప మవసానపరకతలో మాత్రమే యవు నని సూరి చెప్పలేదు గదా. కావున హల్పరత్వమునం దవు నని ప్రత్యేకముగాఁ జెప్పనే యక్కఱ లేదు.

ఇంక రువర్ణమునకు నైనను నవసానపరకత్వమునందుఁ జెప్పవలసిన యవసరము లేదు. నురులకు (ఉత్వలోపము) హల్పరకత్వమునఁ గానవచ్చుట ప్రాయిక మని గదా సూరి చెప్పినది. ప్రాయిక మనుటవలన హల్భిన్నపరకత్వమున ననఁగా నవసానపరకత్వమునం దరుదుగా నగు ననునర్థము సిద్ధించుచునే యున్నది. అవసానపరకతలో నసలు లేక హల్పరకతయందు మాత్రమే యవు నని చెప్పఁదలఁచినచో 'ఇందు నురుల కుత్వలోపంబు హల్పరకంబులక చూపట్టెడు' నని చెప్పియుండెడివాఁడే కదా.

కావున రువర్ణమునకును నవసానపరకత్వమున నరుదుగా నుత్వలోపము బాల. సాధించుచునే యుండుటచే నాయంశమును జెప్పవలసినయవసరమును లేదు. పైఁగా నిట నీతఁడు రువర్ణోత్వలోపమునకు సూరి చూపిన 'వత్తుర్వారు

www.mohanpublications.com

వంటి దగు 'భూపాలు ర్భయం బందఁగన్' అనుహల్పరకస్థితికే ప్రయోగము చూపెను. అవసానమం దట్టిదానికిఁ బ్రయోగములు గల వనుమాట వాస్తవమే. కానీ యితఁడు చెప్పఁదలఁచినప్రధానలక్షణభాగ మదియే యవుచో నద్దానికిఁ బ్రయోగప్రమాణము చూపెడివాఁడు. భూపాలుర్ అనుస్వీయోదాహరణముతో సరిపుచ్చు టేల? ప్రసిద్ధ మనియా?

ఇటఁ బేటికావ్యాఖ్య సూరిసూత్రవివరణములనుబట్టి లువర్ణోత్వమునకు హలవసానములు పర మగునపుడు బహుళముగాను, రువర్ణోత్వమున కవసాన పరకత్వమున నరుదుగాను లోపము కలుగు నని గుర్తింపఁదగును. కాని లువర్ణోత్వ లోపము హల్పరకత్వమున నుదాహరింపమిచేతను, రువర్ణోత్వలోప మవసానమునఁ జూపమియునుబట్టి ప్రౌఢవ్యాకర్త యిట్లు సూత్రించె ననియుఁ బేర్కొనినది. (517) ఈయభిప్రాయము యుక్తియుక్తముగానే యున్నది. లక్షణముచే సిద్ధించుచు లక్ష్యములందుఁ బ్రదర్శింపమినిబట్టి ప్రౌఢవ్యాకర్త లక్షణ మేర్పఱచుట కొన్నియెడలఁ గాననవును గదా. (బ్రహ్మలోకంబుననుండి మొ.)

కాఁగా సూరిసూత్రముచేతనే యీరూపము లవుట కవకాశ మున్నను నాతఁ డుదాహరింపమింజేసి యిట్లు కారా దేమో యని భ్రాంతివడకుండుటకయి సూత్రకర్త యిట్లు చెప్పె నని యూహించుట యుక్తమే. అ ట్లిది సూరిలక్షణమునకు వివరణ ప్రాయము కాఁగలదు.

అట నుదాహరింపఁబడినవి మాత్రమే లక్ష్యము లని భావించి సూత్రము నర్థము నచ్చటి యుదాహృతులనుబట్టి పరిమితము చేసికొనుటకంటె లక్ష్యానుగుణముగా యథార్థముగాఁ గలయర్థమును గ్రహించుటయే యుక్తము. కావున నీసూత్రము చెప్పనందువలన నష్టము లేదు.

తత్త్వ. అవసానపరకతలోఁ గూడ రువర్ణమునందు సయిత ముత్వలోపము చెప్ప నక్కఱ లే దనియు నీరీతిప్రయోగములు విరళము లనియుఁ బైరీతిగనే భావించినది. (78)

ఈయభిప్రాయములో భూపాలుర్ అనురీతిప్రయోగములు విరళములు గాన సూత్ర మనావశ్యక మనుమాటను మాత్రమే గ్రహించి ప్రయోగానభిజ్ఞతగాఁ దత్త్వబోధిని ఘం. తిరస్కరించుట యుక్తము గాదు. భూపాలుర్ అని చూపిన

www.mohanpublications.com
దానికిఁ బ్రయోగము నీయమి ప్రయోగానభిజ్ఞతాలోపము సూత్రకర్తయందును గల దనవలసివచ్చును.

పైఁగా తత్త్వ. సూత్ర మనావశ్యక మనుటకుఁ బ్రయోగములు విరళము లగుట కారణము కా దని, యంతకుముందఱితత్త్వ.పంక్తుల ననుసరించి యీవిరళ ప్రయోగములు బాల.చేత సిద్ధించుటయే యని తెలియవచ్చును. ఇట్టిలక్ష్యములు తఱచుగాఁ గల వని ప్రౌఢ. నిరూపించిన నామాత్ర మేని భేదము గల దనవచ్చును. అదియు లే దనుటకే యిట తత్త్వ. విరళప్రస్తావన చేసిన దని గ్రహించుట యుక్తము.

ఇ ట్లిది యరు దగుట బాల.సిద్ధ మని ఘం. వ్యాఖ్యయుఁ బేర్కొన్నది. ప్రౌఢ. కూడ నట్లే భావించె నని తలఁపనిచో నిది వివరణము కాక సవరింత కాఁ గలదు. ఘం. ఇది వివరణప్రాయ మనియే గదా పేర్కొన్నది. రువర్ణకోత్వమునకు నవసానమున లోపమునకు ఘం.ప్రయోగములు చూపుట ప్రశంసార్హము. (313)

బాల. 'నులురుల యుత్వమునకు' నని సామాన్యముగాఁ జెప్పుటవలనఁ బ్రత్యయములు ప్రత్యయేతరములును గ్రహింపఁబడుచున్నవి. వత్తుర్వారు, రాముల్, కార్కొనియె ననురీతిగా సూరియే యుదాహరించెను.

ప్రౌఢవ్యాకర్త యిట 'లురువర్ణకంబుల' అనుటచేత ప్రత్యయములందు మాత్ర మీకార్యము చెప్పెను. ఇట్లు చెప్పుటలోనిదోషమును బేటికావ్యాఖ్య సూచించినది. ప్రథమాబహువచనము లగు లురువర్ణకములందు మాత్రమె యుత్వలోపము ప్రౌఢవ్యాకర్తచే నంగీకృత మగుటచే నితరములలో సాధింపమి లోప మనియే తాత్పర్యము కదా! కానీ పేటిక సూత్రమందలి 'లురు'వర్ణకంబుల అనుదానిచే ప్రథమాబహువచనంబును, రేఫాదేశము నైనదానిరువర్ణాకృతియు గ్రాహ్యము లనుట తెల్ల' (518) మని పేర్కొనుట యుచితము గాదు. వర్ణకము అనుసామాన్య నిర్దేశమువలనఁ బ్రథమావిభక్తి మాత్రమే గ్రహింపవలె ననుట కుదురదు. 'భూపాలుర్' అని యుదాహరించుటంబట్టి పేటిక య ట్లూహించిన దేమో. కానీ సంధింతుర్, సహింతుర్ మొదలుగాఁ గ్రియాపదములందలిరువర్ణకమునం దుత్వలోపము చేయుటకు నీసూత్రమున నవరోధము లేదు. అవియు వర్ణకములే కదా! కావున బ్రథమాబహువచనమె గ్రాహ్య మనుట సరి కాదు.

www.mohanpublications.com

అయినను బ్రత్యయేతరములం దుత్వలోపము సాధింపలేమి యొకలోపమే సర్వ. 'పైపద్యమునం దున్న 'విస్వీధి, నల్లడc, బాల్పడి, అనుచోటియుత్వ లోపమునకు బాలవ్యాకరణమే శరణ మగుట నిరూపించినది. (295)

బాల. లక్షణము విస్తృతప్రయోజనము గలది. ప్రౌఢ.లక్షణ మట్టిది కాదు. పైcగా వర్ణకములందు లోపము విధించుటవలనc బ్రత్యయేతరములం దీలోపము వర్తింప దని నిషేధము సిద్ధ మగును. దానివలన బాల.సాధించులక్ష్యములు గూడc గొన్ని యసాధువులే యవును. అట్టియెడల బాల.సూత్రార్థమునే సంకుచిత పఱచుచున్న యీలక్షణము దానికి వివరణప్రాయ మగుటయు (ఘం.46) యుక్తము గాదు.

ఇంక 'బాహులు అనురూపములను సాధించుటవలెనే దీనిని గూడ సిద్ధార్థానువాద మనుటయే (ఘం.55) లెస్స యనవచ్చును.

వైకల్పిక మనుసామాన్యనిర్దేశము గూడ నవసానరువర్ణోత్వలోపమునెడల లక్ష్యానుగుణము గాదు.

హల్పరకత్వమున లురువర్ణములకుc బ్రత్యయములకును బ్రత్యయేతర ములకును నుత్వలోప మవుట ప్రసిద్ధము. కానీ యవసానపరకత్వమునc బ్రత్యయ భిన్నము లగు'లురు'లకు నుత్వలోపము గానవచ్చుట లేదు. దానికై ప్రయోగము లింకను నిశితముగాc బరిశీలింపవలసియున్నది. అవసానంబునందుc బ్రత్యయేతరము లగు'లురు'ల కుత్వలోపము లేమి సిద్ధాంతీకరింపcబడుచో సూత్రమున హల్పద మనవసరమే యైనను వర్ణకశబ్దము సముచితముగాc బ్రయోజనాంతరము స్పష్టము చేయుచున్న దనవచ్చు. అదియు సూరిసూత్రమందలి బహుళపదసాధ్యమే యని చెప్పుచో స్పష్టత మాత్రమే మఱలc బ్రయోజన మవును.

మొత్తముమీcద నీవిధానము సిద్ధార్థానువాదమె యనవచ్చు.

www.mohanpublications.com

# మిలోపము

**16. హలవసానంబులు పరంబు లగునపు డేమిశబ్దముయొక్క మికారమునకు లోపంబు వైకల్పికంబు.**

ఈసూత్రమును కు.పం. 'ఏమిశబ్దముయొక్క యికారమునకు లోపంబు వైకల్పికంబు' అని చూపినది. ఇంక ఉదాహృతులలో లోపించినది మివర్ణ మంతయునే కాని తద్గత మయినట్టి యికారమాత్రము కాదు. కావున 'మి' లోపించు నని సూత్రించుట శ్రేయ (29) మన్నది. దీనింబట్టి యికారలోపవిధానము పాఠము ప్రాచీన మగుట సిద్ధించినది. కాని యది యెల్ల నచ్చుపొరపా టనియు 'మికారము' అనియే యుండవలయు ననియు సుబో. (38) ఘం. (323) వ్యాఖ్యలు పేర్కొన్నవి.

శ.ర.లో ఈవ్యాకర్తయే 'ఏమి– హల్లు పర మగునపుడును కడపటను మివర్ణ(క)మునకు వికల్పముగా లోపము. నీకే బ్రాఁతియే, శవముక్రియ నుండెదిదే యని యీయుదాహృతులే చూపి మివర్ణమునకే లోపము చెప్పెను. కావున నీ స్థలమునఁ గూడ మివర్ణలోపమే సూత్రకర్త యుద్దేశించె ననుట స్పష్టము. కావున 'ఇకారమున' కనుపాఠ మచ్చుపొరపా టని చెప్పుట యుక్తము.

శ.ర.లో మివర్ణక మనుచో 'క'వర్ణము అచ్చుపొరపాటు గావచ్చును. ఏమి శబ్దములోని మివర్ణము శబ్దగతమే కాని ప్రత్యయము కాదు. వర్ణకము ప్రత్యయముగాఁ దెలుఁగునఁ జెప్పఁబడినది. కావున కప్రత్యయమున కితరార్థ మేమియు నిటఁ జెప్ప వీలు లేదు.

కు. పం. 'ఇకారము అనుపాఠముతోనే రూపములు సమన్వయింపఁజూచెను' ఇకారమాత్రమునకే లోప మని సమ్మతించుపక్షమున నీకేమ్ బ్రాఁతియే యని సిద్ధింప నమలకుం గలయానునాసిక్యసాధర్మ్యముంబట్టి సిద్ధసరళములకు ముందు ద్రుతమునకుం జెప్పబడియుండులోపమునే యిచటినుకారమునకు ప్రసక్తింజేసి– (29 పుట) పైరూపము సాధింపవలె నన్నది. ఇది సరి కాదు. నకార మనునాసికమె యైనను దానికి లోపము విధింపబడిన దానునాసిక్యమునుబట్టి కాదు. ద్రుత మైననకారమేలోపించును. కాని ద్రుతేతర మైననకార మనునాసిక మైనను లోపింపదు. 'ఇంద్రున్వలెన్' అనుచో నీవ్యాఖ్యయు సూత్రానుగుణముగా నివర్ణస్వర

www.mohanpublications.com
లోపము చేసినది గదా! ఆనకారము లోపించునా? ద్రుతత్వము లేనపుడు నకారమే లోపింపదు. కాన నానునాసిక్యమునుబట్టి నకారమువలె మకారము లోపించు నని చెప్పుట యుక్తియుక్తము గాదు.

కావున సూత్రమున 'మి'కార మని యుండవలయు ననియు 'ఇ'కార మనుట ముద్రణస్ఖాలిత్యమే యనియు శ.ర. ననుసరించి నిర్ణయింపఁదగును. శ.ర.లోఁ జెప్పినట్టె యిచ్చట చెప్పితీఱవలె నననియమము లే దనియు సూత్రకర్త యట్టి మార్పులు కొన్ని యిందుఁ జేసియే యున్నాఁ డనియు భావించినపక్షమున ఇకార లోపపాఠమునే యంగీకరించి అది దోషగ్రస్త మని నిర్ణయింపవలసియుండును.

ఇంక లక్ష్యములలో కు.పం. రెండవదానిని 'ఉండెడిది' అని చూపినది. అట్టిచో నది ప్రస్తుతసూత్రమునకు లక్ష్యము గా దన్న సుబో.అభిప్రాయము (39) యుక్తము. శ.ర.లో నీసూత్రకర్త 'ఉండె దిదే' అనుపాఠమునే చూపెను. ఉండెదు+ఇ దేమి=ఉండె ది దేమి. మిలోపముచే 'ఉండెదిదే' అనురీతిగా నీయది లక్ష్య మవును. ఉండెడి+అది=ఉండెడిది. 'నీవు ఉండెడిదే' అనురీతిగా కు.పం. చూపినపాఠము సరిగా నన్వయింపదు కూడ. ఎడిగాగమముపై దుగాగమము రాదు. కావున నిద్దానిని దద్ధర్మాద్యర్థకక్రియారూపముగా సాధించుటకును వీలు లేదు.

ఘం. ఈరెండులక్ష్యములను మార్గాంతరమున సమన్వయింపఁజూచినది. నీకున్+ఏ=నీకే. నీవంటిరాచబిడ్డకే, వెన్నలుం బాలును బ్రాఁతియే. అని యన్వయించుచో నీయది సరి యగులక్ష్యము గా దని మొదటిదానిం గూర్చి పేర్కొన్నది. అట్టిదానికి నవకాశము లేకపోలేదు. నందు నంతటిగొల్లనాయకునింట నున్న నీకు పాలువెన్నెలు బ్రాఁతియే యని సమన్వయింపవచ్చును. నీకు బ్రాఁతి యా, ఏమి? అనురీతిగా సూత్రకర్త యన్వయించెను. అందు దోష మేమియు లేదు. కావున మార్గాంతరము నాశ్రయింపవలసినయవసరమును గానరాదు. ఉండెడిదే యనుచో 'ఉండె దని' అనుపాఠమును గ్రహించినచో రెండవలక్ష్యమును బనికిరాకుండఁబోవు నని ఘం. (31) స్పష్టము చేసినది. అప్రసిద్ధపాఠాంగీకా రావసర మెందుకు?

ఏమిరా – ఏరా (పాండు.3.33) (ఘం.323) ప్రయోగ ముచితముగా నున్నది. వ్యా.సం.స.(385) ఏఁచు టే(మి) బల మని, ఎత్తు టే(మి) వాఁడిమి

www.mohanpublications.com
(కు.సం. 10.526) అనుప్రయోగము చూపినది.

ఇట సర్వ. 'సూత్రకర్త చెప్పకున్నను ఇట్లు మివర్ణమునకు లోపము వచ్చు ప్రయోగములు మిక్కిలి యరుదుగా నున్న (146) వనుట యుక్తము. ఏమి కాకున్నది. ఏ కానున్నది యనురీతిగా నెల్లయెడల ఏమిలో మివర్ణము లోపించుటతో ద్వైరూప్య ముండుట యనునది భాషకు విరుద్ధము. కేవలము 'వైకల్పికం' బని మాత్రము చెప్పుటచే నట్టిద్వైరూప మెల్లయెడలఁ దప్పనిసరి యనునభిప్రాయ మేర్పడు. కావున 'లోపంబు కానంబడియెడి' ననురీతిగాఁ జెప్పుకొనుట యుక్తము.

సూత్రమున 'మికార' మనురీతిగా స్వరసహిత మైనమకారముపై కార ప్రత్యయము చేర్చి ప్రయోగించుటలో దోషము లే దని తత్త్వ. (48) సవిస్తరముగా నిరూపించెను. దీనికై ఘం. ము.ల.కౌ.లో (సంజ్ఞా. 5) నొకసూత్రము వ్రాయుట వ్యర్థము. కాని, కారప్రత్యయమును విధించినయాప్రౌఢవ్యాకర్తలక్షణము దీనికే సాధక మవుట యనుమానము.

మొత్తము పై నీలక్షణము చెప్పఁదగినదే కాని యీకార్యమునందలిక్వాచిత్కతను సూచించుదళము సూత్రమునందు లేకుంట యనర్థకము.

సంజీవనీవ్యాఖ్య 'సూరి సమాససంధికార్యములు కొన్ని చెప్పి విడువఁగా మిగిలిన, తనకుఁ దోఁచినసమాససంధికార్యములను బ్రౌఢవ్యాకర్త సూత్రించె నని పేర్కొనుచు నీసూత్రమును జూపుట (వ్యా.సం.స.384) యుక్తము గాదు. 'హలవసానంబు' లని యవసానపరకత్వమునందును నయ్యెడు నీమిలోపము సమాససంధికార్య మె ట్లగును? 'ఏమి బ్రాఁతి' ఏబ్రాఁతి యనురీతిగా హల్పరకతలోఁ జూపినలక్ష్యస్థలము మాత్రము సమాసమా? కావున నీవిధానము సమాససంధికార్య మనఁదగియుండలేదు. ఏమికి సమాస మగుట యెట నేఁ గల దేమో వెదుకవలె.

## మధ్యమములోపము

**18. మధ్యమపురుషమువర్ణకంబున కచ్చు పరం బగునపుడును గొన్నియెడల లోపంబు చూపట్టెడి.**

హలవసానములు పర మగునపుడు (స్వార్థమందలి) మధ్యమమువర్ణకము

www.mohanpublications.com
లోపించు నని పేర్కొన్న సూరి 'విను మనియె' ఇత్యాదులో నచ్చు పర మైనది గావున లోపము లే దని స్పష్టముగాఁ బేర్కొనెను. (బాల.సంధి.47) వి.వి. కూడ 'న ప్రాణే తు కదాచన' యని యచ్చరకతలో మువర్ణకము నిత్యముగా నుండు నని పేర్కొనెను. ఆయభిప్రాయమును సవరించుటకయి ప్రౌఢవ్యాకర్త యీలక్షణము చేసెను.

'ఆ డిదె నీదుపందెము, చె ప్పనినన్' అనులక్ష్యము లిచ్చోటివానింబట్టి వ్యతిరేకార్థము గానపుడు మధ్యమమువర్ణమునకు లోపము చెప్పుటయే యీ సూత్రమందలితాత్పర్య మైనట్లు గానవచ్చును. బాల. 'వ్యతిరేకమధ్యమమువర్ణంబున కెల్లయెడల లోపంబు విభాష నగు' నని చెప్పి నమ్మ కిట, నమ్మకు మిట నని యుదాహరించినది (సంధి.48). కాఁగా వ్యతిరేకక్రియాపదమందలిమధ్యమపురుష మువర్ణమునకు లోపము బాల.చేతనే సిద్ధించును. తద్భిన్న మగుమువర్ణమునకే యచ్చరకతలో లోపము లేదు. (ఉన్నచో నింకను సంక్షేపముగా, 'మధ్యమ మువర్ణంబునకు లోపంబు విభాష నగు' ననురీతిగా నొక్కసూత్రమే చాలి యుండెడిది.)

ప్రస్తుతసూత్రమున మధ్యమమువర్ణకంబున కని సామాన్యముగా నిర్దేశించుట వలన వ్యతిరేకక్రియలగ్రహణమునకు నవకాశము లేకపోలేదు.

వి.వి. 'న ప్రాణే తు కదాచన' యని మధ్యమమువర్ణ మచ్చరకత్వమున నిత్యముగా నగు ననుటచే వ్యతిరేకక్రియలయందు సయితము అచ్చరకస్థితిలో మువర్ణకము నిత్యముగా నుడవలసినదే. ఇదియే కాక 'వ్యతిరేకే ప్రార్థనార్థే కు స్స్యా న్మువు పర స్తు సః' అనుకారికనుబట్టి గూడ నహోబలుఁడు 'జా గొనరింప కోజనకజాహృదయేశ, మదిం దలంప కమ్మ' ఇత్యాదికం కవీనాం వచన మనాకర మే త్యవధేయ' (కవిశి.) మ్మని చెప్పెను. కావున దానిం దృష్టియం దుంచుకొనియే యిటఁ బ్రౌఢ. స్వార్థవ్యతిరేకార్థకక్రియాసాధారణముగా 'మధ్యమమువర్ణకంబునకు' నని సూత్రించె నని తోఁచుచున్నది. అయిన వ్యతిరేకార్థకక్రియలలో ములోపము పూర్వప్రసిద్ధ మయియుండుటంబట్టి కవిప్రయోగము నిచ్చియుండలే దేమో యనిపించుచున్నది.

బాల.కే. యిది సవరణముగా భావించినచో వ్యతిరేకక్రియామధ్యమ'ము' లోపము బాల.పేర్కొనుచున్నది కావునఁ దద్భిన్న మగుస్వార్థమం దున్నక్రియ

www.mohanpublications.com
లని మధ్యమమువర్ణమునకే యిట గ్రహణ మని సూత్రకర్త తలంచిన ట్లూహింప వలసియుండును. పైయభిప్రాయము దీనికంటె నుచితము గావచ్చును. బాల. కిది వివరణ మను తత్త్వ. (50) అభిప్రాయము సరి కాదు. సూరి యిట్టివానిని నిషేధించెను.

కానీ మధ్యమమువర్ణకమున కచ్చు పర మైనపుడు లోప మయినందు కీప్రయోగములు బల మైనయాధారములు గా వని వ్యాఖ్య లభిప్రాయపడినవి. కు.పం. 'పైప్రయోగము లచ్చు పొరపాటు లనియు ఆడితె – భవచ్ఛిత్తేప్సితం బే దొకో' యని దిద్దుకొనుటయే శ్రేయ మని తోఁచెడి (30) నని పేర్కొన్నది. 'దిద్దుకొనుట' యనుపద్ధతి యుక్తము గాదు. కవిప్రయోగములు దిద్దివేసి భాషాస్వరూపమును మార్చుటకు యత్నించుట యెంతయు నసమంజసము.

ఇవి దిద్దఁబడకున్నను సరి యైనపాఠములు గా వని సుబో. నిరూపించి గు.ప్ర., కు.పం.లను దిరస్కరించుట యుచితముగా నున్నది. (41)

'ఆడిదె నీదుపందె' మనుపాఠము త ప్పనియు, 'ఆడితె' యనియే యుండ వలయు ననియు నదియే ప్రస్తుత మనియు సుబో. (91)

ఇం దేపాఠము యుక్తము? అనఁగా

'ఆడితె నీదుపందె మని హస్తనఖప్రసరచ్ఛవిచ్ఛటామ్రేడితపాండురద్యుతి కరం బమరంగఁ బాచికల్ వేడుకతోడఁ బుచ్చుకొని – కదల్చివైచుచున్ (కళా.6.119) అనుపద్యసందర్భమునుబట్టి 'ఆడితె' యనుపాఠ ముచిత మని సర్వ. పేర్కొన్నది. (ఘం.32) ఈపద్యమును సుబో. తత్త్వ. ఘం. సుగమ. వ్యాఖ్యలు 9వ ఆశ్వాసము లోనిదిగాఁ జూపినవి. కు.పం., సర్వ.లు చూపినట్లు 6వఅశ్వాసమందలిది. కళా.లో 9వఆశ్వాసము లేదు)

ఇట 'ఆడుము+ఇదె = ఆడిదె' యనునుద్దేశమే యున్నచో పందె మాడు మని చెప్పునది పాచికలం దీయవలయును. కాని ఆవెంట నాతనిచేతిలోనిపాచికలందు కొని తానె వైచినది. పాచికలు తాను లాగికొని నీవు పందె మాడు మని చెప్పుట యుచితము కాదు గదా! ఇంక నీవు పందె మాడితివా? యని యాడినట్లు సమాధానపడి, పాచికలు పుచ్చుకొనుటయే యుక్తము. కావున (ఆడుము ఇదె) ఆడిదె యనుపాఠముకంటె ఆడితె అనుపాఠమె యర్థవంతము నుచితమును.

www.mohanpublications.com

కాని కొందఱు 'ఆడిదె' యనుపాఠమె యుచిత మని యిట్లు చెప్పుదురు.

1. నీవు ఆడుము అని చెప్పి ఆతనిచేతిలోనిపాచికలు లాగికొని తానే వైచుట యామెవైదగ్ధ్య సూచక మంట.

2. అంతే కాక యంతకు ముందు 'వారలకత య టుండ నిచ్చి నీపందె మాడుకొ మ్మేల యాలసింప – నీయాట యోడ వచ్చినది – (116) అని చెప్పుటచే అతని నాడు మని చెప్పుటయే యుచితము.

వైదగ్ధ్యసూచక మనుదానికి సమాధానము లేదు. నిజమునకు ఆడితె – యనుపాఠమును జూపినను నామె ముద్దరా లని చెప్పరాదు. ఆడితివా? అని యడిగినది యతఁ డాడెనో లేదో తెలిసికొనకయె పాచికలు లాఁగికొనుట యేమి? ఆవిమానములోనికి వచ్చిపడ్డసతులను జూచుదీక్షలో నున్నయాతనిచేతిపాచిక లందుకొనుటలో వైదగ్ధ్యము లేకపోలేదు. స్త్రీమోహముతో నాడుట మఱచితి వనియు, నాడినది, యాడనిది కూడఁ దెలియనిస్థితిలో నుంటి వనియు, ధ్వనింపఁ జేయుటలోనే వైదగ్ధ్యము గలదు. ఇంకను ఆడుము అని చెప్పి పాచికలు పుచ్చుకొనుట దుర్విదగ్ధత యగు నేమో కాని, యాడిన నాడకున్నను (ఆడితి) ఆడితివి గదా యని చెప్పి (యన్యాసక్తుఁడు గనుక తల యూపించి) లాగికొనుటయే వైదగ్ధ్యము. తాను బుచ్చుకొనుట కూడఁ దెలియనిస్థితిలో నుండఁగా వేడుకతోఁ బుచ్చుకొనుట వైదగ్ధ్యము.

ఇంకఁ బైని జెప్పిన రెండవకారణమును సరి యైనది గాదు. అంతకు ముందు ఆడుము అని చెప్పినది. కావున మఱల ఆడుము అని చెప్ప నేల? ఆడు మని చెప్పుట యైపోయినది. కావున 'ఆడితివా' అని యడుగుట సక్రమము. పైఁగా నీరెండుపద్యములకు నడుమ పద్యములో నామె విమానమునఁ బడ్డయానలుగురు సతులతో మాటలాడుచున్నది. కావున నామాటలాడుసమయమునఁ బందె మై యుండనవు నేమో? నిజమునకుఁ గాకపోవచ్చును. ఆడు మని చెప్పినపిదప గొంత వ్యవధానము గల్గినది. కావునఁ బిదప నిట నాడితె యని ప్రశ్నించుటయే యుచితము.

కాఁగా ఆడిదె అనుపాఠముకంటె ఆడితె అనుపాఠమె యుచిత మని నిర్ణయించుటలో దోషము లేదు.

www.mohanpublications.com
మొత్తముమీఁద నీప్రయోగము సరి యైనలక్ష్యముగా లేదు.

ఇంక రెండవప్రయోగమున 'చె ప్పనినన్' సాధువు కా దని సుబో. స్పష్టము చేసినది. చెప్పు నినున్ సంతతసత్యపాలనునిగా బుణ్యుండుగాఁ జూచితిన్ – అనునది సరి యైనపాఠము. (41) చె ప్పనినన్ అనుచో పుణ్యశబ్దమునందుఁ బువర్ణముతో (పవర్ణమునకు) యతిమైత్రి కుదురదు గదా. కావునఁ 'జెప్పు నినున్' అను(పువర్ణ)పాఠమే యుక్తము.

ఇట్లు పేర్కొనుటవలన 'చిత్తేప్సితం బే దొకో' యనురీతిగా దిద్దఁజూచిన కు.పం. అభిప్రాయ మింకను నసంగత మని స్పష్ట మవుచున్నది. సూత్రకర్త చూపినదానింబట్టి 'చెప్పనినన్ సంతతసత్యపాలునిగ బుణ్యాత్ముండుగాఁ జూచితిన్' అనుపాఠమును జూచియుండు నని ఘం. ఊహించినది. (313) ఇది ముద్రితప్రతులలోఁ గానరాదు. పాదము మొత్తము సూత్రకర్త చూపలేదు. ఈపాఠమున కాధారము ఘం. చూపలేదు.

కాఁగా సూత్రకర్త చూపినరెండులక్ష్యములును సరి యైనవి కాకున్నవి. అందువలన ప్రయోగరహిత మవుటచే నీసూత్రము అనావశ్యక (154) మని సర్వ. పేర్కొన్నది.

ఘం. ఇట్టియభిప్రాయమును ఖండించినది (313). కావుకా వనువారి (వసు. 1.56) కావు కా వనుట (పాండు. 1.145) వ్యా.సం.స.లో (415) వఝులవా రీప్రయోగములు చూపిరి.

వఝులవారు 'చూ యెవ్వత' అనుతిక్కనప్రయోగము నిటఁ జూపుట యుక్తము గాదు. (చూ.బా.సూ)

శ.ర. సయితము 'చూ – అన్య. చూడుము – చూడుఁడు. నీ వాతనికి నల్గినపుడు చూ తెగియెన్ మీయిరువురు మఱచెదరు సూ.' దీనిని చుమ్ము రూపనిష్పన్నముగాఁ దెల్పమింబట్టియు నిది ప్రత్యేక మగునవ్యయ మనియే భావించి నట్లు స్పష్ట మగుచున్నది.

చుమ్ములో ములోపముచే జూ – అని యైన దని యూహించుచో చుమ్ము అనురీతిగా నీయది యేకత్వవిశిష్టార్థమునే యీయవలయును. దీనికి చుండు అనుబహుత్వార్థవిశిష్ట మగునర్థము సయితము కలదు. అందుకే శ.ర. నీవు సూ– అనుదానితోపాటు, 'మీయిరువురు సూ' అనునది సైత ముదాహరించెను.

www.mohanpublications.com
చుండు అనురీతియర్థము నిచ్చుచు చూ అనుశబ్ద మేర్పడుటకు డుజ్లోప మెట్లు? ఇట ములోపమే విహితము. ఆమ్రేడితపరకత్వాభావమున డుజ్లోప మంగీకరింపఁ బడలేదు గదా.

కావున 'ఊదన్తతా క్వచి' త్తనునాథర్వణమును పై.శ.ర.పంక్తులను అనుసరించి 'చూ' అనునది ప్రత్యేకశబ్ద మనియుఁ గావునఁ బైతిక్కనప్రయోగమున ములోపము గల దనుట యుక్తము గా దనియు స్పష్టము.

'కావు కా వను' అనురీతిస్థలముల నాధునికప్రయోగములలో నర్థాంతర వివక్షయు నుండుట గమనింపఁదగును. అయినను వీనియందే సూత్రలక్షణము వర్తించు ననుట దోషము కా దనవచ్చును.

మమ్ము రక్షిం పనుచున్ (భాస్కర. ఉపో. 27) అనురీతిగా నట నటఁ గాననవు.

కావున మిక్కిలి క్వాచిత్కముగ నైనను లక్ష్యములు కలిమిచేత ప్రాచీన ప్రయోగములందు గానరాకున్నను నీలక్షణముతో కొన్నింటికి గతి కల్పించుట యుక్తము. ఇట్టివి మిక్కిలి విరళము లని మాత్రము గుర్తింపఁదగును. కాఁగా నీ సూత్ర మనావశ్యక మను (సుగమ. 29) నభిప్రాయము సమంజసము కాదు.

## కృతహ్రస్వదీర్ఘము

**23. ఆమ్రేడితంబు పరం బగునపుడు కృతహ్రస్వంబునకు దీర్ఘం బగు.**

లెమ్ము+లెమ్ము అని యుండఁగా 'ఆమ్రేడితంబు పరం బగునపుడు మధ్యమముడుజులకు లోపంబు విభాష నగు' ననుసూత్రముచే ముపర్ణకము లోపింపగా, లె+లెమ్ము అని యుండ నామ్రేడిత మిటఁ గృతహ్రస్వమునకుఁ బర మైనది. కావున నాహ్రస్వమునకు దీర్ఘ మై, లేలెమ్ము అని యవును.

ఈవిధానము వ్యర్థ మని కు.పం. భావించినది.

సన్నియోగాశిష్టానాం సహ ప్రవృత్తిః – అనుసంస్కృతవ్యాకరణపరిభాషచే ముపర్ణకముతోపాటు (ద్విత్వము) దానితో వచ్చినహ్రస్వమును నివృత్త మగును. కావున నీహ్రస్వము మఱల విధింప నక్కఱ లే దని కు.పం. (32) అభిప్రాయము.

www.mohanpublications.com

దీనిని సుబో. తిరస్కరించుచు 'పైయభిప్రాయము ననుసరించిన 'మ్ము మూలముగ వచ్చిన చువులలోపము కూడ' సన్నియోగశిష్టానాం సహ వా ప్రవృత్తిః సహ వా నివృత్తిః అనున్యాయమున తదవస్థయే యగును. కాగా లేచులెమ్ము పోవుపొమ్ము అనురూపములే యగు' (45) నన్నది.

ఇట 'మ్ము' మూలముగా వచ్చిన – అనుచో మాముడి యచ్చుపొరపాటు గావచ్చును. లేచు+ము అని యుండఁగా 'లేచునకు ముఙు పరం బగునపుడు చులోపం బగు'ను. కావున 'చు' లోపింపఁగా నాపిదప 'ము' పరకత్వమున దీర్ఘమునకు హ్రస్వ మవును. కావున 'మ్ము' మూలముగా చువులు లోపించిన వనునభిప్రాయము సరి కాదు. 'ము' అని చూపుట యుక్తము.

ఈసుబో. అభిప్రాయము యుక్తమే యని తత్త్వ. (55) పేర్కొన్నది.

కానీ తత్త్వ. మార్గాంతరమున నీసూత్ర మనవసర మన్నది. 'త్వరితాద్యర్థము లందుఁ బ్రక్రియావస్థయందే ధాతువునకు ద్విత్వము రాఁగా, లే+ము+లే+ము అని యుండఁగాఁ బూర్వరూపమునందు ము లోపించి – లేలెమ్ము అని యవును. కావున నీసూత్ర మనవసర మనవచ్చును. (55)

దీనిని విమర్శించుచు ఘం. 'శబ్ద.113 సూ.చే ద్విరుక్తి. లెమ్ము+లెమ్ము అనియే యవును గాని లేము లేము అని కాదు. కావునఁ బైయభిప్రాయము సరి గా దన్నది (311) లేము లేము అనురీతిగా ద్విరుక్తము గా దనుట యథార్థమే. కాని దీనికి శబ్ద.113 సూత్ర మెంతవఱకు నాధారము గాఁగలదు. ఆసూత్రము నొద్దను లేలెమ్ము, పోపొమ్ము అని యుదాహరించుట తప్ప సూత్రకర్త గాని యీవ్యాఖ్య గాని యేమియుఁ బేర్కొనలేదు.

ఏయర్థమునం దైనను శబ్దము ద్విరుక్త మవుట యన్నది యర్థవంత మగునపుడే సహజము. అపదములు ద్విరుక్తము లవుట యసహజము (కనకన మొ?) కదా. ప్రక్రియావస్థలో మధ్యలోనే ద్విరుక్తము చేయుటవలన నర్థావగతి యుండునా. లేము అనునది లెమ్ము అనురీతిగా నర్థ మీయఁజాలనపుడు అందుఁ ద్వరితాద్యర్థవిశేషములు వివక్షించుటయే యసంగతము కాదా?

ఇంక ఉండు + ఉండు, కొట్టు + కొట్టు అనురీతిగా ధాతువులనే ద్విరుక్తములను జేసి యాపైని ముడుఙులను జేసిన లోపమును జెప్ప నవసరము లేదు గదా యనిపించుటయు సహజమే.

www.mohanpublications.com
కావున లేము (ద్విరుక్త) మవు ననుట యుక్తము గాదు.

'ప్రక్రియావస్థయందే ధాతువునకు ద్విరుక్తి రాఁగా, లేము లేము అని యవు ననుటయు సరి గాదు. ఇట ద్విరుక్త మైనది లేము అనునది. ఇందు ధాతు వేది. లే+ము మొత్తము ధాతువే యవునా? లే యనునదే ధాతు వన్నచో 'ము' కూడ ద్విరుక్త మయినదే. ఇట 'లే' అనునది ధాతు వనుటకు వీ లున్నదా? (330) ఆం. వ్యా.వి. దీనిని నిరసించినది. కావునఁ దత్త్వ. చెప్పినమార్గమును సంగతముగా లేకపోవుటంజేసి యద్దానింబట్టియు నీసూత్ర మనావశ్యక మనుట కుదురదు.

అవసానాదులయందును ములోపముచే నిట్లు కృతహ్రస్వమునకు దీర్ఘ మగుట కలదు. కావున నీవిధానము సమగ్రము గా దనుచు సర్వ. కు.పం. అభిప్రాయమునే యనుసరించి సన్నియోగశిష్టపవిభాషను బేర్కొన్నది. దీనిపై సుబో. చేసిన యాక్షేపమున కీవ్యాఖ్య సమాధాన మీయలేదు. అవసానాదులలోఁ జెప్పకపోవుట సూత్రమునం దొకదోషము గావచ్చును. కానీ యామ్రేడితపరకత్వమునఁ జెప్పిన యీవిధాన మింతవఱ కేని యవసరమా? కాదా! సన్నియోగశిష్టపరిభాష ననుసరించి యీవిధానము వ్యర్థ మని యెంచుచో నవసానాదులందును జెప్ప వలసినయవసరము లేదు. కు.పం.అభిప్రాయము ననుగమించిన సర్వ. అది దుష్టముగాఁ గాని నిర్దుష్టముగాఁ గాని పేర్కొనక యితరస్థలములను గూర్చి ప్రస్తావించినది.

సన్నియోగశిష్టపరిభాషచే 'ముఙు పరముగా నున్నపుడు మాత్రమే హ్రస్వ మగు ననియు ముఙు లోపించునపుడు హ్రస్వము కలుగుప్రసక్తియే లే దనియు సర్వ.156) పేర్కొన్నది. అనఁగాఁ దత్త్వ. వలె లేచు+ము=లే+ము అని యుండఁ గనే ము లోపించిన దని భావించెనా? అయిన నదియుఁ బొరపాటే. కాని ప్రక్రియలో లెమ్ము+లెమ్ము అనియే యీవ్యాఖ్య చూపినది.

ముఙు పర మగునపుడే హ్రస్వము వచ్చు ననియుఁ బరముగా లేనిచో హ్రస్వమునకుఁ బ్రసక్తియే లే దనియుఁ జెప్పుటకు సన్నియోగశిష్టపరిభాష యాధారము గాదు. 'ముఙు పరం బగునపుడు దీర్ఘమునకు హ్రస్వమును ముపర్ణక మునకు మాముడియు నగు' ననుసూత్రమునందలి ముఙు పరం బగునపు డను దళమే యీయర్థమును సాధించును.

వీరు చూపిన పరిభాషాస్వరూపమునుబట్టి దానివలన సిద్ధించునర్థ మిది

www.mohanpublications.com
కాదు. ముఙు పర మగునపు డనుసూత్రమున మువర్ణకమునకు మాముడియు దీర్ఘమునకు హ్రస్వమును విహితములు. ముఙ్లోపవిధానముచే నిట మువర్ణకమును దానితోపాటు మాముడియును లోపించినది. ఒకే సూత్రమున విధింపఁబడిన యీకార్యములలో నొకటి (మాముడి) పోయినది. కావున రెండవదియుఁ బోవు ననవలె. అంతే కాని ముపరకత లేదు. కావున హ్రస్వముప్రసక్తి లే దనుట సరి కాదు.

అం.వ్యా.వి. పైవ్యాఖ్యలకు భిన్న మగుమార్గములో నీసూత్ర మనవసర మని భావించినది.

'లెమ్ము+లెమ్ము' అని యుండఁగా మొదటి 'లెమ్ము'లోని మధ్యమ'ము' లోపించును. వెంటనే ఆ'ము'ను నిమిత్తముగాఁ జేసికొని వచ్చినద్విత్వమును, దానికిఁ బూర్వ మున్నహ్రస్వమును బోవును. 'నిమిత్త స్యాపాయే నైమిత్తిక స్యా ప్యపాయః' అని న్యాయము. ఇపుడు 'మును' నిమిత్తముగాఁ జేసికొని వచ్చిన చులోపము తత్సూత్రస్థబహుళపదముచేత' (అం.వ్యా.వి. 331) వారించుకొన్న నెల్లయెడల నీదీర్ఘము సిద్ధించుచున్నది. రమ్ము - రండు ము న్నగురూపములు ముడుజులమూలమున సంభవించును గాన నట్టిముడుజులకు లోపము వచ్చు నపుడు వచ్చినయాకారవికారములు పోయి, మఱల 'రా' మున్నగునిజరూపములు నిల్చుట న్యాయసిద్ధము. (వ్యా.సం.స. 417) అనువర్ఝులవారి మాటలలోనితాత్పర్య మిది కావచ్చు.

(ఇందు ద్విత్వము 'ము' ను నిమిత్తముగాఁ జేసికొని వచ్చిన దనఁదగునా? 'ము' నిమిత్తముగా వచ్చినది హ్రస్వమే. ద్విత్వము (మాముడి) మువర్ణమునకే యయినది.)

నిమిత్త స్యాపాయే - అనుదానిచే ములోపముచే హ్రస్వమును బోవు ననుటకు నవకాశము లేదు. సంస్కృతమందే యీపరిభాష ప్రత్యాఖ్యాత మైనది. తెలుఁగు నం దిది చెల్లుట లేదు.

ఇయకు నామాంతంబున కెత్వము వచ్చుసందర్భమున ముత్తెము అనురూపము సూరి యుదాహరించెను. సూరి అమహన్నపుంసకముల 'కదంతములకుఁ' గదా, మువర్ణకము చెప్పెను. అట్టియెడల ముత్తియ ప్రాతిపదికపై మువర్ణకము రాఁ గా, ముత్తియ+ము అని యవును. ఇపుడు నామాంతమందలి యియకు నెత్వము

www.mohanpublications.com
రాఁగా, ముత్తె+ము = ముత్తెము అని యగును. ఇందు అదంతతను నిమిత్తముగాఁ జేసికొని వచ్చినమువర్ణకము ఇయ కెత్వ మయి, యదంతత పోయినపిదపఁ దొలఁగిపోయినదా? అట్లే ఏతాము, కయ్యానకు మొ.

వాలుఁగంటి మున్నగువానిలో నుదంతతను నిమిత్తముగాఁ జేసికొని నుగాగమమును దానిని నిమిత్తముగా సరళాదేశము నైనవి. ఉత్వమునకు లోప మయి వాల్గంటి అనురీతిగా నవుచో, ఆదేశసరళము నిలిచియే యున్నది.

కావున 'నిమిత్త స్యాపాయే' యనుదాని ననుసరించి సాధించుటయు యుక్త మగుమార్గము కానేరదు.

దీనికంటె సన్నియోగశిష్టన్యాయమే కొంతవఱకు సమన్వయించుటకు వీలుగా నున్నది.

పరిభాషేందుశేఖరమున నీపరిభాష వే ఱొకవిధముగ నున్నది. 'సహ వా ప్రవృత్తి స్సహ వా నివృత్తిః' అనునది గలది ఏకయోగనిర్దిష్టానాం సహ వా ప్రవృత్తిః సహ వా నివృత్తిః, అనునది (పరిభా. 16) పరస్పరాన్వితార్థకపదానాం స హై వానువృత్తినివృ త్తీ త్యర్థః (పుట. 96) అని పదానువృత్తివిషయక మైన దది. క్వచి దేకదేశా అ ప్యనువర్తతే – అనురీతి నట ననువృత్తివిషయము చెప్పఁబడుట గానవచ్చును.

సన్నియోగశిష్టపరిభాష యి ట్లున్నది. 'సన్నియోగశిష్టానా మన్యతరాపాయే ఉభయో రప్యపాయః (పరిభా. 86) 'బిల్వదికాదిభ్య శ్ఛస్య లుక్' అనుసూత్రమందలి ఛస్య యనునది జ్ఞాపకము.

ఇంద్రశబ్దముపై ఇంద్రవరుణ – మాతులాచార్యాణా మానుక్' అనుసూత్రము ఙీష్, ఆనుక్ రెండును విధించుచున్నది. 'పంచ ఇంద్రాణ్యః దేవతా అస్య మంత్రస్య అనుచొప్పున సాస్య దేవతా' అని అణ్ చేయఁబోగా, 'తద్ధితార్థోత్తరపదసమాహారే చ' యని సమాస మై, ద్విగో రనపత్యే యని అణ్ లోపింపఁగా, 'లుక్ తద్ధితలుకి' (తద్ధితలుకి సతి స్త్రీపత్యయస్య లుక్ స్యాత్) అని స్త్రీప్రత్య మగు ఙీష్ లోపించును.. దానితో సన్నియోగశిష్ట మైన 'ఆనుక్' ను లోపించి 'పంచేంద్రః' అని యగును.

అట్లే ఇచ్చటఁ గూడ లెమ్ము+లెమ్ము అనుచో మధ్యమమువర్ణకమునకు లోపము రాఁగా ముపర్ణముతోపాటు మాముడియును లోపించును. కాఁగా హ్రస్వము,

www.mohanpublications.com
మాముడి యనుసన్నియోగశిష్టము లైనరెండుకార్యములలో నొకటి లోపించుటను బట్టి రెండవ దైనహ్రస్వమును బోవును. కావునఁ బూర్వమున దీర్ఘ మట్లే యుండి 'లేలెమ్ము' అని యగును.

ఇట్లే లెమ్ము – రమ్ము అనుచో హలవసానపరకత్వమున మువర్ణకము లోపింపఁగా మాముడితోపాటు ద్విత్వము కూడ లోపించును. పో–పో విప్రాధమ (మను–6–49) ఆన తీ కార్తికేయ (కాశీ.7.111) రా రా కుమార యంచు (కకు.2.62) రా సౌమిత్రి (రామా.7–97) తాళుకో ప్రొద్దు క్రుంకినదాఁక (యయా. 5–4) మొద లగురీతిగా దీర్ఘముతోడిప్రయోగములు సిద్ధించును. కావున సన్నియోగ శిష్టపరిభాషచే ఆమ్రేడితపరకతయందే కాక ములోపము వచ్చినసందర్భము లన్నింటి యందును కృతహ్రస్వమునకు దీర్ఘము సిద్ధించును.

ఇట దీర్ఘముతోపాటు లేచు – లెమ్ము, పోవు – పొమ్ము అనురీతిగా లోపించిన చు–వు మున్నగునవి కూడ వచ్చిచేరవలె నని భావింప నక్కఱ లేదు. లేచు+ము (బాల.క్రియ.101) పోవు+ము (బాల.క్రియ.98) అనుచో 'చువు'లలోపము ప్రత్యేకముగా వేఱుశాస్త్రములచే విధింపఁబడినవి. 'ముఋ పరం బగునపు' డను సూత్రమున హ్రస్వము, మాముడి రెండును గలిపి చెప్పఁబడినవి. కావున మాముడి హ్రస్వములే సన్నియోగశిష్టములు కాని, చువులలోపము కాదు. కావున నాపరిభాషచే 'లేచులెమ్ము' అనురీతిగాఁ గావలసినయవసరము లేదు.

ఇంక 'ము' మూలముగా వచ్చుట యనుకారణముచే ననఁగా నిమిత్తనైమిత్తిక భావముతో దీర్ఘము చేయవలసినయవసరము లేదు.

ఈసమన్వయముప్రకారము సూత్రము వ్యర్థము. కు.పం. సమంజసమే.

కానీ బహువచనమునం దీసంగతి సాధ్య మగుట లేదు. లే+డుజ్ అనుచో డుజ్‌పరకతలో దీర్ఘమునకు హ్రస్వము మాత్రమే విధింపఁబడినది. కావున డుజ్ లోపముచే హ్రస్వము పోవుట సాధ్యము కాదు. 'లెందు' అనుచో దీర్ఘమునకు హ్రస్వము వచ్చుటవలననే పైని ఖండబిందు వుండక నిత్యముగాఁ బూర్ణబిందువే యుండును. డుజ్‌లోపముచే నీబిందువును లోపించును. కానీ బిందువును హ్రస్వమును సన్నియోగశిష్టములు కావు. కావున బిందులోపమువలన హ్రస్వము కూడఁ బోవు నని చెప్పుట కెట్టియాధారమును లేదు. కావున బహువచనస్థలము

www.mohanpublications.com
లందు దీర్ఘమునకుఁ బ్రత్యేకవిధాన మవసరమే యగుచున్నది.

కాఁగా నీసూత్రమునకు లేలెమ్ము - పోపొమ్ము అనువానికంటె, లేలెండు పోపొండు అనునవి బల మైనయుదాహరణములు. సూత్రకర్త యవియు నుదాహరించిన బాగుండెడిది. ఇటనే కాక శబ్ద 113 సూత్రముకడ కూడ లేలెమ్ము, పొపొమ్ము అని యేకవచనములనే సూత్రకర్త యుదాహరించెను. ప్రస్తుతసూత్రము నొద్ద లేలెండు, పోపొండు అనుబహువచనరూపములు కూడ సూత్రకర్త యుదాహరించినట్లు వఝలవారు చూపిరి. (వ్యా.సం.స.417) కాని కనఁబడవు. ఐనను, బహువచనమునం దీ కార్యము ప్రయోగప్రసిద్ధమే.

సీతన్ దెండు లేలెం డనన్ (రామా.7.21) రారండు రండు (రాజ.2.151) పోపొండు పట్టితెం డన (కాళ.1.45) మీర పోపొండు (భీమ.4.10) కోకొం డని (భాస్కర.కిష్కిం.655) మొద లగునవి.

బహువచనస్థమలములం దెట్లును దీర్ఘవిధాన మసవరమే. కావున 'పర్జన్యవ ల్లక్షణప్రవృత్తిః' అనున్యాయము ననుసరించి యేకవచనస్థలములందును నీదీర్ఘవిధానము ప్రవర్తించి, 'లేలెమ్ము, పోపొమ్ము' అనునవి కూడ నీసూత్రమునకు లక్ష్యములే యగును.

ఈసూత్రనిర్మాణమునంలిలోపములను గూర్చి కొన్నివ్యాఖ్య లిట్లు ప్రస్తావించినవి. లెమ్ము లెమ్ము, పొమ్ము పొమ్ము, అనుచోట కూడ ఆమ్రేడితము పర మైనది. కావున దీర్ఘ మై 'లేమ్ము లెమ్ము' అని కావలసివచ్చు నని రమణీయము అనుమానింపఁ గా (పుట.35) దానికి ఘం. ఇట్లు సమాధానము చెప్పినది.

'ఆమ్రేడితము పరం బగునపుడు మధ్యమముడుజులకు లోపము విభాష నగు. అనుసూత్రమునందలివిభాషచే యిట్టిచోట్ల మువర్ణకలోపము నిత్య మని వ్యవస్థ కల్పించి యనిష్టరూపములను వారించుకొనవచ్చును'. (312.) ఈవ్యాఖ్య ప్రస్తుతసూత్రమునొద్దను శబ్ద.113 సూత్రమునొద్దను లెమ్ము లెమ్ము అనుదాని వంటిరూపములు చూపలేదు. ఇట విభాషచే లోపము నిత్య మని నియమింపఁ జూచుటచే ములోపము లేని, లెమ్ము లెమ్ము అనురీతిరూపము లసాధువు లని భావించినట్లు స్పష్ట మగుచున్నది. కానీ లెమ్ము లెమ్ము అనురూపములు కవి ప్రయోగములం దుండుటచే నవి యసాధువు లనరాదు. పోయెన్ విష్ణుడు లెమ్ము లె మ్మనుడు. (ఉ.హరి.6.228)

www.mohanpublications.com

ఇట్టిచోట్ల మువర్ణకలోపము నిత్య మనుటలో నీవ్యాఖ్యయభిప్రాయమును కృతహ్రస్వముపైని మువర్ణమున కనురీతిగా గ్రహింపఁదగును. కానీ మువర్ణక లోపమే నిత్య మని నియమించుకొన్నచో డుజ్‌లోపము మాత్రము విభాషయే యని యర్థ మగును. రారండు అనుచో రండు+రండు అని యుండఁగాఁ గృతహ్రస్వమునకు దీర్ఘ మై, రాఁడురండు అని కావలయు నని రమణీయాక్షేపము నిలిచియే యున్నది. ముడుజులు లోపింపనిచో నీసూత్రముచే దీర్ఘము రా దని ఘం. భావింపలేదు. కావున రాఁడు రండు అని కాక తప్పదు. పైరీతిని భావించియే యున్నచో లెమ్ము లెమ్ము అనుచో ములోపము నిత్య మని చెప్పియుండెడిదే కాదు. లెమ్ము లెమ్ము అనుచో ములోపము రాకున్నను కృతహ్రస్వమునకు దీర్ఘము రావలయు నని భావించుటచేతనే యట్టియనిష్టరూపములను వారించుట కీవ్యాఖ్య యనుచితమార్గము నాశ్రయింపవలసివచ్చినది.

సర్వ. "ముడుజులు లోపించినపుడే కృతహ్రస్వమునకు ఆమ్రేడితము పర మగుట సంభవించును. లోపము లేనిచో ముడుజులే పరముగా నుండును. కావున ముజునకు లోపము లేనపుడు కృతహ్రస్వమునకు దీర్ఘము రా దనియు లెమ్ము లెమ్ము, పొమ్ము పొమ్ము అనియే యుండు ననియు (156) నిరూపించుట సముచితముగా ఉన్నది.

ఇ ట్లీదీర్ఘవిధాన మవసర మని భావింపఁగా నామ్రేడితపరకతయందే కాక లోపించినయెల్లయెడలను దీర్ఘము విధింపవలసియుండును. కావున సూత్రకర్త 'ఆమ్రేడితము పర మగునపుడు' అని నియమించుట యుచితము కాదు. అందుకే సూరి 'మధ్యమముడుజులు రా హ్రస్వం బగు. తల్లోపంబునం గలుగదు (4.55.57) అని శబ్దలక్షణసంగ్రహమున సామాన్యముగాఁ జెప్పి లే, పో అనురీతిని కూడ సాధించెను. (రమ. 25) కావున సర్వ. 'మధ్యమముడుజ్‌లకు లోపం బయ్యె నేని కృతహ్రస్వంబునకు దీర్ఘం బగు' నని చెప్పదగు ననుట కొంత యుచితము. 'ముజ్లోపంబునం గృతహస్వంబునకు దీర్ఘం బగు' ననుట యింకను మేలు.

www.mohanpublications.com

## ఇమ్మునకు - ఈ

**క్రియ. 11. ప్రార్థనాదులం దన్ప్రత్యయాంతక్రియలమీఁదియిమ్మున కీకారంబు విభాష నగు.**

ప్రార్థనాదులందు నుజ్యంతక్రియలమీఁద నున్న 'ఇమ్ము' అనుదానికి 'ఈ' అనునది యాదేశము విభాషగా వచ్చును. ఉండన్+ఇమ్ము = ఉండన్+ఈ = ఉండనీ. మొద లగునవి.

ప్రార్థనార్థమున నిచ్చుధాత్వనుప్రయోగము గూడఁ గల దని యీప్రసంగము చేతనే జ్ఞాపిత మవుచున్న (347) దన్నది తత్త్వ. సూత్రము ప్రార్థనాదులం దను చుండఁ బ్రార్థనార్థమును మాత్రమే వ్యాఖ్య సంగ్రహించుట యుచితము గాదు.

ఈయూహ యుచిత మనఁదగియున్నది. నుజ్యంత మగుక్రియ ప్రార్థనార్థక మగుటకు వీలు లేదు. ప్రౌఢవ్యాకర్తయును నిట ధాతువుపై అన్ ప్రత్యయ మగు నని చెప్పలేదు. కావునఁ బ్రార్థనాద్యర్థము లన్ప్రత్యయాంతక్రియకుఁ గల దనుట కాధారము లేదు. కావున మీఁద నున్న ఇమ్ము అనుదానివలననే ప్రార్థనాద్యర్థములు గల్గుచున్న వనవలెను. కానీ ప్రార్థనాద్యర్థములందు నిచ్చుధాతువునను ప్రయోగమును గూడ నీవ్యాకర్తయును బేర్కొనలేదు. కావున జ్ఞాపితము చేయవలె ననక తప్పదు.

ఇచ్చుధాతువు చేరు నని చెప్పుటయే ప్రధానప్రయోజన మనియు దానినే భంగ్యంతరముగాఁ జెప్పుట కుపక్రమించె ననియు (360) సర్వ. పేర్కొన్నది. ఇది సరి కాదు. ఇమ్మున కీకారము విధించుటయే యిందుఁ బ్రధానముగా గన్పించుచున్నది. ఇచ్చు అనుప్రయోగము గాదు. అసలు భంగ్యంతరముగాఁ జెప్ప నేల? ప్రధాన మైనయంశము గాదా! సూత్రకర్త యిటఁ బ్రార్థనాదులం దనెను గాని యీలక్ష్యములోఁ బ్రార్థనార్థ మెచ్చటను గానరాకున్నది. 'ఉప్పిండి యుపవాస ముండనీ' మొద లగుచోట్ల ననాదరణమో, యామోదమో ఇత్యాదిగనే యర్థవిశేషములు గానవచ్చున్నవి. కావునఁ బ్రార్థనాదులం దనుచో నట్టి ప్రార్థనమును జూపిన బాగుండెడిది కదా. ఇట్టియెడలఁ బ్రార్థనాదులం దనకుండ

www.mohanpublications.com
నర్థవిశేషములం దన్న నుచితముగా నుండెడిది. ఉండనిచ్చెను రానిచ్చెను. ఉండనిమ్ము అనురీతిగా నీయది యర్థవిశేషములందుఁ గానవచ్చుట ప్రసిద్ధమే. కానీ యిమ్ము అనురీతిగా లూణ్మధ్యమవురులకు రావలసినముదుజు లితరార్థము లందు రానేరవు. కావున ఇమ్ము అనుచో మధ్యమమువర్ణకము ననుసరించి ప్రార్థనార్థమే కావలె నని భావించెనా? అట్టియెడల నాప్రార్థనాదులం దనుచోటి యాదిశబ్దముచేత నేది గ్రహింపవలెను? ఆశీశ్శాపవిధులా? ఇతరము లగు నాయర్థములందు మాత్రము మధ్యమార్థమున మువర్ణక మె ట్లవును. ఇట ఇమ్ము అనుచో నిచ్చుధాతువు మధ్యమపురుషార్థము ప్రధానముగాఁ గానరాదు. మధ్యమ పురుషార్థ మున్నది. కాని యిచ్చుధాతువునర్థము లేదు. కాఁగా వీనిని బ్రత్యేకముగా సాధించుకొనుట యుక్తము.

సూత్రమునం దప్రత్యయాంత మనుట సరి గా దని వ్యాఖ్యలు కొన్ని స్పష్టము చేసి (ఘం. 211) అది యుక్తము. నుజ్యంత మనదగును. (ఇందుఁ జింతామణి ప్రభావ మొకతీరుగా నుండియుండవచ్చును.)

'ఇమ్మున కీ యగు' ననుచో 'అలో క్నత్యస్య' యనుపరిభాషచే ఇమ్ములోఁ జివరియుకారమునకే 'ఈ' రావలసియున్నను నిర్దేశసామర్థ్యమున ఇమ్మునకు ఈ సర్వాదేశముగా వచ్చు నని (331) ఘం. పేర్కొన్నది. ఈసమర్థన మంగీకార యోగ్యముగాఁ గానరాదు. నిర్దేశము చెప్పకుండ విధాన మెట్లు? ఇమ్మునకు నని చెప్పకుండ 'ఈ' యగుట యెట్లు? 'ఇచ్చునకు సర్వంబున కీ యగు' ననుచో 'ఇచ్చు' నిర్దేశమున కీసామర్థ్యము లేదా? కావున నిట్లు చెప్పరాదు. సర్వాదేశ మవుటను స్పష్టము చేయుట యవసర మనక తీఱదు.

కు.పం. ఇట మధ్యమమువర్ణకమునకు లోపము చేసినపిమ్మట నిమిత్తాపాయ పరిభాష నాశ్రయించినచో నీలక్ష్యము లన్నియు సరిపడు నని (140) పేర్కొన్నది. అనఁగా నీవిధానము వ్యర్థ మని తాత్పర్యము. నిమిత్తాపాయపరిభాషచే నీరూపము లగు ననుట సరి కాదు. ఇచ్చు+ము అనుచో 'ము' ను నిమిత్తముగాఁ జేసికొనియే 'ఈ' వచ్చినది. కావున 'ము' వర్ణకము లోపించినపిమ్మట నీయాదేశము పోయి ఇచ్చు మొత్తము మిగులవలసియున్నది. ఈవ్యాఖ్య 'ఆమ్రేడితంబు సంధి. 23 సూత్రము నొద్ద సన్నియోగశిష్టపరిభాషను జూపి యట్టిదే యనఁదగినయిట నిమిత్తాపాయ పరిభాష చూపుట సరిగా లేదు. (చూ.సంధి. 23)

www.mohanpublications.com

అయినను నీవిధాన మావశ్యకము కానేరదు. 'ఇమ్ము' అనుచో ముమవర్ణకము లోపింపఁగా మిగిలిన 'ఇ' అనుకృతహ్రస్వమునకు దీర్ఘ మై, 'ఈ' అని యవును. కావున (సంధి. 23) సూత్రమునందు ఆమ్రేడితంబు పరం బగునపు డనుదళము పరిహరింపఁదగును. ఈయభిప్రాయమును సర్వ. (157) వ్యాఖ్య యింతకు ముందు గుర్తించియు నిటఁ బ్రస్తావింపలేదు.

రార దాసుల రక్షింప రామచంద్ర (కవిశి. 745) ఇత్యాదులలో హల్పర కత్వమున ఇమ్మున కిక్కడఁ జెప్పినయీకార్యమువంటి దట లేదు గదా!

కావున నీవిధానము వ్యర్థ మని నిర్ణయింపవచ్చును.

ఇట సర్వ. 'ప్రస్తుతసూత్రము బహువచనరూపమును గురించి ప్రస్తావించుట లే (361) దన్నది. అది యుక్తమో కాదో పేర్కొనలేదు. కానీ బహువచనస్థలములం దీకార్యము కానరాదు. అందువలననే బహుశః ఆసూత్రకర్త 'ఇమ్ము'నకే యీయాదేశము చెప్పియుండును. బహువచనమునందు లేకపోవుటనుబట్టి కూడ నిట ములోపముచేఁ గృతహ్రస్వమునకు దీర్ఘ మవుటయే జరిగినట్లు గుర్తింప వచ్చును. హలవసానపరకత్వమున మధ్యములోపమే విహిత మైనది గాని దుజ్లోపము లేదు గదా. ఇట 'ఇందు' అనుదానికి గూడ 'ఈ' యనునాదేశము కన్పించినచో నపు డామ్రేడితేతరపరకత్వమున దుజ్లోపముచే నిబ్బంది గల్గు. కావున నిట ములోపముచేఁ గృతహ్రస్వమునకు దీర్ఘ మైన దని భావించుటయే యుక్త మని నిర్ణయింపఁదగును.

సుగమ. 'ఉండు+అన్+ఇమ్ము=ఉండు+అన్+ఈ=ఉండనీ. నవ్వు+అన్+ఇమ్ము = నవ్వు+అన్+ఈ = నవ్వనీ (216) యనురీతిగాఁ బ్రక్రియ చూపినది. ఉండు+అన్ అనురీతివిభాగ మసమంజసము. ఉండు+ను అనుచో ధాతువునుత్వమునకే యత్వ మగును. చింతామణియందు సైతము 'వ్యతిరేకాదౌ భావిని చాత్ స్యా' త్తనుసూత్రము ధాతువునుత్వమునకే యత్వము చెప్పినది. బాలవ్యాకరణమున దీనిని జిత్త్వము సాధించినది. సూత్రకర్త అన్ ప్రత్యయాంత మనుటవలన నీవ్యాఖ్యయం దిట్టిపొరపా టేర్పడియుండవచ్చును. కానీ 'ఉండన్' అనురీతిరూపములే యిట సూత్రకర్తృ మతమునను నూహించుట కొంత యేని సమంజసము.

ఇంక లక్ష్యములో 'ఓర్మిమై నుప్పిండి యుపవాస ముండ నీ' యనుపాఠమును సూత్రకర్త చూపెను. కానీ ఉప్పిండి నుపవాస ముండనీ యనుపాఠమే ముద్రితప్రతుల

www.mohanpublications.com
యందుఁ గాననవుచున్నది (స.సా.సం) దాని ననుసరించి ఉప్పిండితో నుపవాస ముండనీ యనుచో జడంబుతృతీయకు ద్వితీయ రాఁగా ఉప్పిండిన్+ ఉపవాసము ఉప్పిండి నుపవాస మనునన్వయము సుఖముగా నుండును.

ఉప్పిండి యుపవాస ముండనీ – యనుపాఠమున నన్వయము క్లిష్టము. బహుశః ఈకారణముచేతనే కాంఁబోలు సూత్రకర్త దీనిని ఉప్పిండి – ఉప్పిండిగ – ననురీతిగా నర్థమును గూడఁ బేర్కొనెను. కాని దీనితో మాత్ర మన్వయ మెట్లో స్పష్టము కాదు. మొత్తముమీఁద సూత్రకర్త చూచినపాఠ మదియే యని మాత్ర మర్థవివరణారంభమునుబట్టియు గుర్తింపవచ్చును. ఉప్పిండి నుపవాస మను పాఠము సముచితముగా గ్రహింపఁదగును.

## రాపొందు

**క్రియ. 11. ఒకానొకచో రండుపొండులకు రాపొం దనియు రూపంబు గానంబడియెడి.**

రండు+పొండు అనుచో దానికి రాపొందు అనురూప మొకానొకచోఁ గల దని యర్థము. ఆమ్రేడితపరకత్వాభావముచే డుజ్లోపమును గృతహ్రస్వమునకు దీర్ఘమును నై యీరూప మి ట్లేర్పడిన దని యూహించుటకు వీలు లేదు గావున నిట్లు ప్రత్యేకించి సూత్రింపఁబడిన దని గ్రహింపఁదగును.

ఇట సుబో. 'ఇచట తొలిక్రియ ఏకవచనమునం దుండుట విచిత్ర' (246) మనియు నందుకే యీసూత్రము చెప్పఁబడిన దనియుఁ బేర్కొన్నది. అది సరి కాదు. సూత్రకర్తయే 'రండు పొండు' అనురీతిగా మలిక్రియతోపాటు తొలిక్రియను గూడ బహువచనాంతముగా నిర్దేశించియుండఁగా నది యేకవచనాంత మగుటను సూచించుటకయి సూత్రించె ననుట యెట్లు?

ఒకవేళ నయ్యది యేకవచనాంతమె యన్నను నీసూత్రకర్తమతము ననుసరించి రాపొందు అని కాదు. హల్పరకతలో మధ్యమ'ము'లోపము చేసినను గృత హ్రస్వమునకు దీర్ఘ మగుట యెట్లు? సంధి. 23 సూత్రమున నామ్రేడితంబు పరం బగునపు డని కదా యీవ్యాకరణము చెప్పినది. అట్లు దీర్ఘముచేతనే యిట్లు

www.mohanpublications.com
సూత్రింపఁబడిన దనుచోఁ దొలిక్రియ యేకవచనాంతమే యన నేల? దీర్ఘమే కాక దుఙ్లోపమును గూడ నిపతించుటకే యీవిధాన మారంభింపఁబడిన దన వచ్చును.

ఇట సూత్రమున 'రండుపొండులకు' ననురీతిగా బహువచనాంతనిర్దేశము గానవచ్చుచున్నది. ఇది సముచితమా యన్న దనుమానము. బహువచనాంత నిర్దేశముచే రండు అనుదానికిని పొండు అనుదానికిని వేర్వేఱుగా విధాన మగు 'రాపొండు' అనునది యవు నేమో యనుసందేహము గలుగును. రండు = రాపొండు, పొండు = రాపొండు. అని యుండుట యసంగతము గదా. కావున 'రండు పొండునకు' నని యేకవచనాంతముగా నిర్దేశించిన రాపొండు అనున దామొత్తమున కగు నని స్పష్ట మగును. రండుపొండు అనునవి రెండుపదములే యైనను రెంటికిఁ గలిపి కదా రాపొండు అనునది విధింపఁబడుచున్నది.

'రూపంబులు గానంబడియెడి' ననుచో సుగమ.లో రూపంబు'లు' అనుచోటి బహువచనము ముద్రణముపొరపాటు.

'రండు పొండున కొకానొకచో రాపొం డనియు రూపంబు' అనందగు.

**ఇది సంధిపరిచ్ఛేదము**

www.mohanpublications.com

# ప్రౌఢవ్యాకరణవ్యాఖ్యానుశీలనము

## శబ్దపరిచ్ఛేదము

ప్రథమాదివిభక్త్యంతపదములను సాధించుటలోఁ జింతామణి యజంత పరిచ్ఛేదము, హలంతపరిచ్ఛేద మనురీతిగా విభాగింపఁబడుట బాలసరస్వతీ యాదులలో స్పష్టము. ఆచ్ఛికములపైఁ బ్రత్యేకదృష్టిని వ్యక్తము చేయఁదలఁచిన బాలవ్యాకరణము వీనినిరూపణమునకయి తత్సమపరిచ్ఛేదము, ఆచ్ఛికపరిచ్ఛేదము నని రెండు పరిచ్ఛేదములను బేర్కొన్నది. ఇట్లు పూర్వవ్యాకరణములందు సాధారణ విషయములు ప్రత్యేకముగా నిరూపింపఁబడియే యుండుటచేత నజంతహలంత వివక్ష గాని, తత్సమాచ్ఛికవివక్ష గాని లేక ప్రథమాదివిభక్త్యంతశబ్దములవిశేషముల నెల్ల నొక్కచోటనే నిరూపింపఁదలఁచినప్రౌఢవ్యాకరణమునందు వానిస్థానమున శబ్దపరిచ్ఛేద మారంభింపబడినది. ఇట్టిదానిని నిరూపించుప్రకరణమునకు శబ్దపరిచ్ఛేద మనునామకరణము ప్రశ్నోత్తరాంధ్రవ్యాకరణమునను గానవచ్చు చున్నది. ఇది బాలవ్యాకరణముకంటె పూర్వమునది. ప్రశ్నోత్తరాంధ్రవ్యాకరణము 1834లో మొదటిసారి ముద్రిత మైన దఁట. (ఆం.వ్యావి. 209) శబ్దము అనుదానికి ధ్వని, వ్యాకరణశిక్షిత మైనమాట యని శ.ర. అర్థములు చూపినది. కాఁగా శబ్ద మనునది పదమును గూడ బోధింపఁగలదు. కానీ యింతకంటెను విస్పష్టముగా నామపదపరిచ్ఛేద మనుట యుక్త మగు నేమో. క్రియాపరిచ్ఛేదము క్రియా విభక్త్యంతములను నిరూపించును. కాఁగాఁ బ్రథమాదివిభక్త్యంతశబ్దములనే యాప్రకరణము నిరూపించుచున్నది. సుబంతములకు నామపదము లనురీతి వ్యవహారము నీవ్యాకర్తయుఁ జేసియున్నాఁడు. అయినను శబ్దపరిచ్ఛేద మనుటలో దోషము లేదు.

www.mohanpublications.com

## నామప్రకరణము

ఈతఁ డీపరిచ్ఛేదమును నామప్రకరణము, సర్వనామప్రకరణము నని రెండు తీరులుగా విభాగించుట విశేషము. దీనివలన శబ్దము లిట (పదములు) నామములు, సర్వనామము లనురీతిగా విభాగింపఁబడినట్లు గ్రహింపవలెను. తత్సమపరిచ్ఛేదమున అజంతప్రకరణము, హలంతప్రకరణమును బాల వ్యాకరణమునఁ గలవు. అజంతములు, హలంతములు నట భిన్నము లయినట్లుగా నిట నామసర్వనామములు భిన్నము లనునభిప్రాయ మేర్పడుట కవకాశము గల్గుచున్నది.

వాక్యపరిచ్ఛేదమునం దీతఁడు పదము లవి నామంబులు క్రియ లవ్యయంబు లని త్రివిధంబు లని సూత్రించెను. అందు సర్వనామములు ప్రత్యేకముగాఁ బరిగణింపలేదు. అయ్యవి క్రియావ్యయములలోఁ జేరవు. కావున నామములలోనే చేరును. నామము లనఁగా వస్తువాచకము లని యట వివరించెను. అన్ని ప్రభృతులును వస్తువాచకములే యవుటంజేసి నామములే యవును.

కకారమునకు హల్లు అనుసామాన్యసంజ్ఞతోపాటు పరుష మనువిశేషసంజ్ఞయు నున్నట్లే అన్ని ప్రభృతులకు నామసంజ్ఞతోపాటు 'అన్నిప్రభృతులు సర్వనామంబు' లని విశేషముగా విధింపఁబడినసర్వనామసంజ్ఞయుఁ జెల్లును. కావున సర్వనామములు నామములు గాకపోవు. అట్టియెడల నామపరిచ్ఛేద మనియే పే రుంచి నామప్రకరణ మని యిట శీర్షిక యుంచకుండ విధానములు ప్రారంభించిన వ్యాకర్తప్రణాళిక కనుగుణ మైయుండెడి దని తోఁచును. (ఇం దీతఁడు ప్రత్యేకముగా నవ్యయములప్రక్రియ నుపదేశించియు నుండలేదు.) ఇందుఁ గొన్ని యవ్యయములు గల వని సుబో. 46. ప్రక్రియ యుపదిష్టము గాలే దని భావము.

సూరి యాచ్ఛికపరిచ్ఛేదమున సర్వనామప్రకరణము ప్రారంభించినను నంతకు ముందు నామప్రకరణ మని పేర్కొనమి – ఆచ్ఛికశబ్దములలో సర్వనామములను గూర్చినప్రకరణ మనురీతిగా నట నది యిబ్బంది లేకుండఁ గుదిరినది. పైఁగా సూరినామపదము లని వ్యవహరించినవాఁడును గాదు.

www.mohanpublications.com

కాఁగా నిట నారంభమున నామప్రకరణ మనుశీర్షిక యుంచకున్న బాగుండెడిది. దీనివలన నామసర్వనామములు విభిన్నము లనునభిప్రాయము గలుగకుండెడిది.

నామప్రకరణ మన నేమి? అనుచో వాక్యపరిచ్ఛేదము ననుసరించి వస్తువాచకము లగుశబ్దములకు సంబంధించినప్రకరణ మనురీతిగా నర్థము చేయుట సూత్రకృదభిప్రాయ మనఁదగును. (సర్వ. 299)

'ప్రాతిపదికం హి నామ'. 'నామం బనఁగాఁ బ్రాతిపదిక' మనురీతిగాఁ దెలుఁగున నామ మనుదానికిఁ బ్రాతిపదిక మనునర్థము లక్షణగ్రంథములలో బ్రసిద్ధము. దాని ననుసరించి నామప్రకరణ మనఁగాఁ బ్రాతిపదికప్రకరణ మని యర్థము చేసికొనునవకాశ మున్నది. అట్టియెడలఁ బ్రాతిపదికలు పదము లగుటం గూర్చి యందలివిశేషములం గూర్చి చెప్పుప్రకరణముగా నిద్దానిని గుర్తింపవచ్చును. అనఁగా నిందుఁ బ్రాతిపదికములు ప్రథమాదివిభక్త్యంతము లగువిధానమును గూర్చి చెప్పఁబడుచున్న దని గ్రహింపవచ్చును.

## శబ్దద్వైవిధ్యము

**1. శబ్దములు విశేష్యములు విశేషణము లని ద్వివిధంబులు.**

ప్రథమాదివిభక్త్యంతము లగుపదము లెల్ల విశేష్యములు విశేషణములు నని రెండు విధము లైయుండును.

ఇచ్చట శబ్దము అనుమాట నామము అనునర్థమునఁ బ్రయోగింపఁబడి యుండును. నామముపైఁ బ్రథమాదివిభక్తులు చేరఁగాఁ బద మేర్పడును. అట్టి పదములను గూర్చి చెప్పుటయే ప్రయోజనముగా ఈప్రకరణము ప్రారంభ మగుచున్న' (299) దన్నది సర్వ. నామప్రకరణ మని శీర్షిక యుంచి శబ్దములు ద్వివిధము లనుటచే నామము లైనశబ్దములు ద్వివిధము లనియే యర్థము చేయుట యవసరము. సర్వనామములును నామములు గావుననే యవియు విశేష్యములును, విశేషణములు నవుట కవకాశము గల్గుచున్నది. అనఁగాఁ బ్రథమాదివిభక్త్యంతముల కెల్ల నీవిభాగ మవసర మనఁదగును.

www.mohanpublications.com
నామప్రకరణ మనుశీర్షికచే సర్వనామప్రకరణ మేతద్భిన్న మనునర్థ మేర్పడఁగా నీవిశేష్యవిశేషణవిభాగము సర్వనామములకుఁ జెల్లకుండఁబోవును. కావునను నిట నామప్రకరణ మనుశీర్షిక యుంచుట సరి గా దనియే నిశ్చయింపఁదగును. అట్లు గాక నామప్రకరణ మని శీర్షిక యుంచియు నామంబులు ద్వివిధము లనక శబ్దము లని పేర్కొనుటచే నామసర్వనామములు రెండును గ్రహింపఁబడు నన్న నిబ్బంది లేదు. కాని దీనికి ముం దీశీర్షిక యేల? తరువాతనె కేవల నామములకు సంబంధించినవిధులు ప్రారంభించునపుడే యిది చేర్పవచ్చును గదా. అది య ట్లుండ నామసర్వనామములు భిన్నము లనునభిప్రాయమునకు దావు గల్పించుటయే సరి కాదు. ఇది యి ట్లుండఁగా నీసూత్రకర్త శబ్దరత్నాకరమున విశేష్యము వస్తువాచకశబ్దము, విశేషణము గుణవాచకశబ్దము అని యర్థము చేసెను. ఈవ్యాకరణమున నామము లనఁగా వస్తువాచకశబ్దము లనెను. కావున నయ్యవి విశేష్యములే యగును. విశేషణములు గుణవాచకము లని భిన్నముగా నిరూపించుటచే నివి నామములలో భేదము గా దేమో. లేక వాక్యపరిచ్ఛేదము నందుఁ జెప్పిననామ మనుదానినే సూత్రకర్త యిట గ్రహింపఁదలఁపలే దేమో యున్నగురీతి ననుమానముల కవకాశ మేర్పడుచున్నది. శ.ర.కు భిన్నముగాఁ జెప్పెనో లేక విశేష్యమునందలిజాత్యాదులను బోధించుచున్నను నీయదియు వస్తువాచకమే యని తలంచి నామముగా నెంచెనో స్పష్టము గాదు. పదములను నామములుగాఁ బేర్కొనుటయు దానికిఁ జేసిననిర్వచనమును గొంత వివాదములకుఁ గారణము లవుచున్నవి.

ఇట సూత్రకర్త విశేష్యవిశేషణములను నిరూపించువివరణమున 'అయ్య అన్న అమ్మ అక్క మొద లగునవి విశేష్యములు. తక్కినవి విశేషణములు' అని చెప్పెను. ఈవివరణ మేవి విశేష్యములో యేవి విశేషణములో స్పష్టముగా నిర్ణయింపఁజాలకున్నది. తక్కినవి విశేషణములుగాఁ దెలియుటకు మున్ను విశేష్యము లేయవియో నిర్ణయింపఁబడవలెను. 'మొద లైనవి విశేష్యము' లనుచో నామొద లైన వేవో నిర్ణయింపఁబడక యితరములు విశేషణము లని తెలియుట కవకాశము చాలదు. చింతామణిలోఁ గళాద్రుతప్రకృతికవిభాగ మిట్లు కానవచ్చు.

విశేషణవిశేష్యములస్వరూపము తెలియుటకు దీనితర్వాతిసూత్రమే యుపయోగించును.

www.mohanpublications.com

తత్త్వ. భావించినట్లు శబ్దములవిభాగము మాత్రము చేయునీసూత్రము నిరర్థకమే. (56) తరువాతిసూత్రము విశేష్యవిశేషణములలక్షణమును నిరూపించుటచే నటనే శబ్దములు విశేష్యవిశేషణము లని రెండువిధము లగుట స్పష్టము గాఁగలదు. ఇంకను స్పష్టము చేయవలె నన్న నటనే యిట్లు శబ్దము లెల్ల ద్వివిధంబు లని వివరించికొనవచ్చును. తత్సమాదులనిర్వచనములచేతనే బాలవ్యాకరణమునఁ దెలుఁగుభాషలోనియాయయిపదములభేదములు గుర్తింపఁ బడుట లేదా?

కావున నీసూత్రము చెప్పకున్నను నిబ్బంది లేదు.

పైఁగా నీవివరణమువలనఁ గొంతయనర్థమును గలదు. అయ్య అమ్మ మున్నగునవి విశేష్యములు, తక్కినవి విశేషణములు ననుటచే నయ్యాదులు విశేష్యములు గానేర వని నిర్ణయింపవలసియున్నది. అయ్య విశేష్యము, విశేషణము పూజ్యుడు. అద్దిరా అయ్యకు మన్మథాభ్యుదయము (శ.ర.) అనురీతిగా నయ్యాదులు విశేషణము లగుటయుఁ గలదు. తల్లి ద్రౌపదితోడన్ అనుచో దల్లి విశేషణమే. సూత్రకర్తయే కొన్నిశబ్దములు విశేష్యవిశేషణము లుభయము లగుట నట నట నిరూపింపఁబోవుచున్నాఁడు. కావున నివి విశేష్యములు, మిగిలినవి విశేషణము లనురీతిగా విస్పష్టముగా వింగడించుటకు వీలును లేదు.

కాఁగా నీసూత్రమువలనఁ గాని, వివరణమువలనఁ గాని విశేషప్రయోజన మేదియు లే దని నిర్ణయింపవచ్చును.

ఆచ్ఛికములవిషయమున సూక్ష్మవివేచనమునకుఁ బూనుకొనుటచేత ప్రౌఢ వ్యాకర్త యిట్టివిభాగము చేయుచున్నాఁ డను సర్వ. అభిప్రాయము సరిగాదు. ప్రౌఢవ్యాకర్త యాచ్ఛికముల నధికముగా నిరూపించెన నవచ్చు. కాని యందువలన విశేష్యవిశేషణములను వివరించె ననుట యెట్లు? పదములు విశేష్యములును విశేషణములు నగునది యాచ్ఛికభాషయందు మాత్రమే కాదు గదా. అక్క అయ్య అన్న అనురీతి నిచ్చుట నన్నియు నాచ్ఛికములే చూపుటచేత సర్వ. అట్లు తలఁచిన దేమో. కాని సంస్కృతసమములు సైతము విశేష్యవిశేషణములు గాకుండఁ బోవు.

సూరి యిట్లు వ్యవహరించినను, నిర్వచింపకపోవుటకుఁ గారణ మాసంజ్ఞల యర్థము సంస్కృతానుసారముగనే గ్రహింపఁదగు నని యెంచుట కావచ్చును.

www.mohanpublications.com
ఉపధాదులు కొన్నింటిని వివరించినను ఉపోత్తమము ము న్నగువానిని వివరించకుండుట గమనింపఁదగును.

ఇకఁ బ్రౌఢవ్యాకర్త చేసిననిర్వచనము లె ట్లున్నవో గమనింతము.

## విశేష్యము - విశేషణము

**2. విశేష్యము నా విశేషణముచేఁ దెలుపఁబడువిశేషము కలది. విశేషణము నా జాత్యాదివిశేషములను దెలుపునది.**

విశేషణముచేఁ దెలుపఁబడువిశేషము గలది విశేష్యము. వచ్చినవాఁడు ఫల్గునుఁ డనుదానియందు వచ్చినవాఁ డగుట యనువిశేషము గలదు. వచ్చినవాఁ డనువిశేషణముచేఁ దెలుపఁబడు విశేషము గలది గావున నిది విశేష్య మైనది.

ఇపు డసలు విశేషణ మన నేమి యను ప్రశ్న యేర్పడఁగా దానికి సమాధానముగా సూత్రమున నుత్తరార్థ మారంభ మైనది. విశేషణము జాత్యాది విశేషములు దెలుపునది యని జాత్యాదివిశేషము లాటింటిని దరువాతిసూత్రమున స్పష్టము చేయుచున్నాఁడు. కాఁగా జాతి, గుణము, క్రియ, ద్రవ్యము, సంఖ్య, సంజ్ఞ అనురీతి వగునాఱువిశేషములలో నే దేని విశేషమును దెలుపునది విశేషణ మనఁబడు నని యర్థము.

వచ్చినవాఁ డనుచో నయ్యది వచ్చుట యనుక్రియ ననఁగా వ్యాపారమును దెలుపునది. కావున (విశేష్యములోని) క్రియ యనువిశేషమును దెలుపున దగుటచే నయ్యది విశేషణ మగుచున్నది.

ఇటఁ దత్త్వ. ఈసూత్రమున విశేష్యమును వివరించుటలో విశేషణము అను శబ్దము చేరియున్నది. కావున ముందుగా విశేషణమును వివరించి పిమ్మట విశేష్యమును వివరించుట యుక్తము (57) అన్నది. ముందు విశేష్యమును వివరించి పిదప విశేషణమును వివరించుట యయుక్తము గాదు. కాని విశేషణమును ముందుగా వివరించుటలో స్పష్టత కవకాశ మెక్కు డనుమాట మాత్రము వాస్తవము. (పదసముదాయము వాక్య మని చెప్పి పిదప పదమును సూత్రించెను గదా.)

www.mohanpublications.com

కానీ యీలక్షణ మెంతవఱకు సమగ్ర మన్నది సయిత మనుమానాస్పద మయియున్నది.

విశేష్య మగా విశేషణముచేఁ దెలుపఁబడు విశేషము గలది యనఁగా విశేషణము నటఁ బ్రయుక్త మయి, దానిచేఁ దెలుపఁబడినవిశేషము గలిగి యుండవలె నని చెప్పవలసివచ్చును. విశేషణము ప్రయుక్తము కాకుండ విశేషణముచే విశేషము దెలుపఁబడుటయుఁ దన్మూలమున విశేష్య మగుటయుఁ గుదురు టెట్లు?

బ్రాహ్మణుఁడు సం. విశేష్యము అని శ.ర. ఇది విశేష్యముగాఁ బేర్కొన్నది. ఇందలివిశేషమును దెలుపువిశేష మిటఁ బ్రయుక్త మయినదా? విశేషణము ప్రయుక్తము గాకయే విశేషణముచేఁ దెలుపఁబడువిశేషము కలది యగుట యెట్లు గుదురును? అనఁగా విశేష్యము విశేషణముచేఁ దెలుపఁబడువిశేషము కలది. విశేషణము జాత్యాదివిశేషములను దెలుపునది. విశేషణముచేఁ దెలుపఁ బడువిశేషము గలది యనఁగా జాత్యాదివిశేషములు గలది యని యర్థము. ఇటఁ దత్త్వ. "జాత్యాదివిశేషములను బోధించినంతమాత్రమున విశేషణము లనరాదు. ఆవిశేషములు గల్గియున్నట్లు ఆశబ్దము బోధింపవలయును. బ్రాహ్మణుడు అనుశబ్దము బ్రాహ్మణత్వజాతి కలవాడు అనునర్థమును బోధించుచున్నది గదా. కేవలము బ్రాహ్మణ్య మనఁబడదు. కావున జాత్యాది విశేషములతోఁ గూడియున్నది అనునర్థముల నిచ్చుశబ్దము విశేషణ మనఁబడు" (57) నని చెప్పుట యుక్తముగా నున్నది.

ధనవంతుఁ డైనబ్రాహ్మణుఁ డనుచో బ్రాహ్మణునియందు ధనము గలిగి యుండుట యనువిశేషము గలదు. కావున నయ్యది విశేష్య మయినది యని గుర్తింపనగును. జాత్యాదివిశేషము లెం దుండునో యది విశేష్య మనియు నందలి యావిశేషమును దెలుపునది విశేషణ మనియుఁ జెప్పుట యుక్తముగాఁ దోఁచుచున్నది. అనఁగా విశేష్యమునందలిజాత్యాదివిశేషములను దెల్పునది.

చింతామణి వికృతివివేకములు విశేష్యవిశేషణములను భేద్యభేదకము లని వ్యవహరించుటయుఁ గలదు. భేదకమ్ విశేషణమ్, భేద్యమ్ విశేష్యమ్ కాశిక. వృ. (తె.వ్యా.వి. 675) కానీ విశేషణమ్ విశిష్యతే అనే నేతి వి+శిష్+ల్యుట్ విశేష్యధర్మః స తు గుణాదిః. యథా నీలోతల్ప మిత్యాది. విశేష్యతే సంబుధ్యతే

www.mohanpublications.com
అనేన. ఛత్రేణ ఛాత్ర మద్రాక్షీత్ ఇతి భేదయతి అన్యపదార్థం పృథ క్కరో తీతి భేదకమ్. నామ్నా శివః, గోత్రేణ గార్గ్యః, విశేషణం దృష్ట మేవ భేదయతి భేదకం తు అదృష్ట మేవ భేదయతి ఇతి విశేషణభేదకయో ర్భేదః ఇతి ముగ్ధబోధటీకాయాం దుర్గాదాసః (శబ్దక.)

కానీ యీభేదము తెలుఁగుననే కాక సంస్కృతమునను నుపేక్షిత మైనట్లు కాశికావృత్తి వివరణమువలనఁ దెలియ నగు.

విశేష్యః విశిష్యతే గుణాదికా నితి విశిష్+ణ్యత్. ధర్మ్యపదార్థః. స చ ద్రవ్యాదిః విశిష్యతే యః ఘటపటాదిః. (శబ్దక)

## షడ్విధవిశేషణములు

**3. విశేషణము జాత్యాదిభేదంబుచే షడ్విధంబు.**

**జాతిప్రయుక్తవిశేషణము - బ్రాహ్మణుఁడు**
**క్రియాప్రయుక్తవిశేషణము - పోవువాఁడు**
**గుణప్రయుక్తవిశేషణము - నల్లనివాఁడు**
**ద్రవ్యప్రయుక్తవిశేషణము - ధనవంతుఁడు**
**సంఖ్యాప్రయుక్తవిశేషణము - ఒక్కఁడు**
**సంజ్ఞాప్రయుక్తవిశేషణము - దేవదత్తుఁడు.**

వీనిని తత్త్వ.ప్రభృతివ్యాఖ్యలు విపులముగా వివరించినవి. (తత్త్వ.58,59 మొ.)

ఇట సర్వ. 'జాత్యాదిభేదంబుచే నని సూత్రమం దుండుటచేఁ బైని జెప్పిన షడ్విధవిశేషణములలోనికిఁ జేరకుండ క్రియాజన్యవిశేషణములు క్రియా విశేషణములు ము న్నగునవి వేఱుగా నుండిపోవలసివచ్చుచున్నది' (310) అన్నది. షడ్విధం బనుటచే నిం కొకదాని కిందుఁ జేరునవకాశము లేకపోయినది.

కానీ ధాతుజవిశేషణములు క్రియావిశేషణములు నిందుఁ జేరలే దనుట సరి కాదు. క్రియాప్రయుక్తవిశేషణమునకు సూత్రకర్త పోవువాఁ డని యుదాహరించెను. అది ధాతుజవిశేషణమే కదా! క్రియాప్రయుక్తవిశేషణములు ధాతుజవిశేషణములే యని గుర్తింపవచ్చును. పోవువాఁడు మున్నగునవి ధాతుజ

www.mohanpublications.com
విశేషణము లగుటచే క్రియను (వ్యాపారమును) అనుసరించి ప్రయుక్తము లైనవి. అనఁగా వ్యాపారవిశేషమును దెలుపునవి యగును. కాఁగా ధాతుజవిశేషణములు క్రియాప్రయుక్తవిశేషణములుగాఁ బరిగణింపఁబడియేయుండుటచే నవి వేఱుగా నుండిపోవు. (తె.వ్యా.వి.688) క్రియావిశేషణములు మాత్రము ధాతుజములు గావు.

క్రియావిశేషణములును బ్రత్యేకవర్గముగా నుండునవి కావు. చక్కగా నడచెను. అనుచోఁ జక్క అనునది క్రియకు విశేషణము, క్రియావిశేషణము. కాని యిది గుణప్రయుక్తవిశేషణ మగుచున్నది. క్రియాపదమునందలిగుణమును దెలుపుచు నియ్యది గుణప్రయుక్తవిశేషణ మగుచున్నది. పురోహితుండుగాఁ జేసి, జాతి తెలియనివాఁడుగాఁ దెలిసి (క్రియ) ధనవంతుఁడుగా (ద్రవ్యము), రాముఁడుగా నెఱిఁగి (సంజ్ఞ) ఇట్లు క్రియావిశేషణములు పైజాత్యాదులలో నేదో యొకదానిలోఁ జేరుట గమనింపఁదగును. పురోహితుండుగాఁ జేకొను ఇత్యాదులలో విశేష్యానుగుణవిభక్తి యవుటనుబట్టి ప్రౌఢవ్యాకర్త విశేషవిధానము చేసెను. చక్కనివాఁడు రాముఁ డనుచో సుబంతమునకును, చక్కగా నున్నది యనుచోఁ దిజంతమునకును విశేషణ మగుటయే భేదము.

క్రియాజన్యవిశేషణములు, క్రియావిశేషణములు ము న్నగునవి అన్నది సర్వ. అమున్నగునవి యేవో స్పష్టము చేయలేదు. తత్త్వ. శబ్దములను శాస్త్రకారులు జాతిగుణక్రియాసంజ్ఞ లనునుపాధులనుబట్టి చతుర్విధములుగా విభజించిరి. సంఖ్య గూడ గుణ మగుటచే గుణప్రయుక్తములలో నేకాదిశబ్దములు చేరిపోవు ననియు ద్రవ్యప్రయుక్తవిశేషణము జాతివాచకములలోఁ జేరిపోవు ననియు (60) పేర్కొన్నది. ఇది యుచితముగా నున్నది.

తెలుఁగునను జాతిగుణక్రియాసంజ్ఞలనుబట్టి సముదాయమునుండి యేక దేశమునకు బృథక్కరణ మనునిర్ధారణమున లోపల ప్రత్యయము పేర్కొనఁబడినది. సంఖ్యాద్రవ్యములు పైనాలుగింటిలోఁ జేరక విభిన్నము లయినచో జనులలోపల ధనవంతుడు ఘనుఁడు, మాలోపల నొక్కని నెంచుము అనురీతి స్థలములందలి పృథక్కరణము దేని నాధారముగాఁ జేసికొని యేర్పడినట్లు చెప్పవలెను.

కావునఁ దత్త్వ. యభిప్రాయము సముచితముగా నున్నది. జాతిగుణక్రియా సంజ్ఞాప్రయుక్తము లని విశేషణములను నాలుగువిధములుగా మాత్రమే చెప్పినఁ

www.mohanpublications.com
జాలు నని నిశ్చయింపఁదగును. జాతిశబ్దో గుణక్రియాశబ్దసమభివ్యాహారే విశేష్య సమర్పక ఏవ. న తు విశేషణసమర్పకం, స్వభావాత్. యథా నీలోత్పలం పాచక బ్రాహ్మణ ఇతి (బాలమ.526) మొదలుగాఁ జెప్పినదీనినిబట్టి జాతివాచకము విశేషణమే యగు నని నియమించుటకు వీలు లేదు.

అయిన వీనిని విశేషణములే యగు నని నిర్ణయింపఁదగునా? నల్లని బ్రాహ్మణుఁడు అనుచో బ్రాహ్మణుఁ డనునది విశేష్య మైనది. బ్రాహ్మణుఁడు, విశేష్యము (శర.) పోవువాఁ డగు దేవదత్తుఁ డనుచో దేవదత్తుఁ డన్నది విశేష్య మైనది. క్రియాప్రయుక్తవిశేషణము విశేష్య మగుట సాధారణముగాఁ గానరాదు. గుణవాచకములు కొన్ని విశేష్యవిశేషణములు రెండును నవుట నీవ్యాకర్తయే పైని జెప్పును. అట్టియెడల నీయవి విశేషణములే యని చెప్పుట యెట్లు సరిపడును. విశేష్యములు ప్రయుక్తము లయినపుడే వానితో నన్వయించుచు నీయవి విశేషణములుగా గుర్తింపఁబడును. ఇటఁ దత్త్వ. విశేష్యత్వమును విశేషణత్వమును వివక్షాధీనములుగానే తలంచిన సంస్కృతలాక్షణికులు ఇట్లు విభజింపలే దని పేర్కొన్నది. (59) విశేషణవిశేష్యభావో వివక్షానిబంధనః. (కాశికా. తె.వ్యా.వి.674) ఐనను సాధ్య మయినంతమేర నిరూపించుటకు యత్నించుటకై ప్రౌఢవ్యాకర్త యిట్లు పెక్కువిషయములను బ్రతిపాదించినట్లు గ్రహింపఁదగును.

ఇటఁ దత్త్వ. "ప్రౌఢవ్యాకర్త చేసినవిశేష్యవిశేషణవిభాగము సరిపడుటయు కష్టము. ఈతఁడు విశేష్యములుగాఁ జూపినశబ్దములను నొక్కొక్కచో విశేషణములుగాఁ బ్రయోగింపఁబడును. మాయమ్మ యగుయశోద, మాయన్న యగుదేవదత్తుఁడు ఇత్యాదులందు అమ్మ అన్న అనునవి విశేష్యములుగఁ గాక విశేషణములుగనే వాడఁబడినవి. విశేషణముగాఁ జెప్పఁబడిన దేవదత్తుఁడు విశేష్యముగా వాడఁబడినది. వీరిమతమున యశోద యనునదియు విశేషణమే యైనను ఇచ్చట విశేష్యమే యయ్యెను. దేవదత్తుఁడు, యశోద మున్నగు విశేషణములు ఇందలి 8వసూత్రముచే విశేష్యము లయినం గావచ్చును. 'విశేషణంబులు కొన్నియెడల విశేష్యలక్షకంబు లగు' నను(12)సూత్రముచే విశేష్య లక్షణము లయినం గావచ్చును. కానీ విశేష్యములు విశేషము లగుటకు ప్రౌఢవ్యాకరణము అవకాశము నీయదు." (59) అని వివరించినది.

www.mohanpublications.com

ప్రౌఢవ్యాకర్త యుదాహరింపలేదు. కాని అయ్య అమ్మ మున్నగునవి సయితము జాతిప్రయుక్తవిశేషణములలోఁ జేర్పఁదగియేయున్నవి. ఇంత యేల? జాతిగుణ క్రియాసంజ్ఞల నాశ్రయించి విభాగించుచో నేశబ్దము మాత్ర మందుఁ జేరక భిన్నముగా నుండును. ఇట్లు భాషలోనిసుబంతపదము లెల్ల విశేషణములే యని నిర్ణయించుటకు నవకాశము గల్గుచున్నది. అపుడు విశేషణములు విశేష్యము లగుటకు నీవ్యాఖ్య యాధారము గనిపెట్టినది గావున నయ్యవి విశేష్యము లగుట విశేషముగా సిద్ధింపఁగలదు.

కానీ తత్త్వ. విశేషణములను విశేష్యములుగాఁ జేయుటలో 'విశేషణంబులు కొన్నియెడల విశేష్యలక్షకంబు లగు' ననుసూత్రమును బ్రస్తావించుట యుచితము గా దనిపించెడి. ఆసూత్రముకడ నీతత్త్వ. 'విశేష్యలక్షకము లనఁగా విశేషణములే లక్షణావృత్తిచే విశేష్యములను గూడ బోధించు' నని చెప్పినది. (72) మఱి విశేషణము విశేష్య మగు టెట్లు? విశేషణములే విశేష్యము లగు నని యట చెప్పుట కుదురదు. బెట్టిదము లనునది బెట్టిదము లైనపలుకు లను విశేష్యార్థమును సూచించుచున్న దనవలెను. బెట్టిదము (అప్రియములు దెప్పరములు మొ.) అనురీతివి విశేష్యములే యవుట లేదు గదా! ఒక్కధనవంతుఁడు గలఁ డనుచో నయ్యది విశేష్యలక్షకము గావచ్చును. (తత్త్వ. 60) కానీ యిట నీవ్యాఖ్య వివరణ స్థలములందు మాయన్న యగుదేవదత్తుఁ డనుచో విశేషణవిశేష్యములు రెండును బ్రయుక్తము లయియేయున్నవి. అట్టియెడల లక్షణావృత్తిబీజమే లేమి విశేష్య లక్షణ మగుట యేమి? విశేష్యము ప్రయుక్త మయియుండఁగా విశేషణము విశేష్య లక్షక మగుట యనవసరము ననుచితము నైయున్నది. కావున విశేష్య లక్షకము లగుటం జెప్పినసూత్రముయొక్క ప్రసక్తి యిట ననవసర మని నిర్ణయింపఁ దగును. ఎనిమిదవసూత్రముచే విశేషణములు విశేష్యము లవుటకు నవకాశము గలమాట యథార్థమే యనవచ్చును.

## విశేష్యము లగువిశేషణములు

**8. ఒక్కచో విశేషణంబులును విశేష్యంబు లగు.**

కొన్నియెడల విశేషణములే విశేష్యములుగాఁ బ్రయుక్త మవుటయుఁ గల దని యర్థము.

www.mohanpublications.com

'నారదుం డి ట్లనియె' అనునది లక్ష్యము. ఇందు విశేష్య మైనవిశేషణ మేది యన్నది వివాదగ్రస్త మైనది.

సుబో. 'నారదుం డి ట్లనియె ననునెడ ఇట్లు అనువిశేషణము విశేష్యముగా నుపయోగింపఁబడి నారదుఁడు అనువిశేష్యము విశేషణ మైనది. కాఁగా విశేషణ మైన నారదుఁడు పూర్వప్రయుక్త మై ఇట్లు పశ్చాత్ప్రయుక్త మైనది' (53) అని పేర్కొన్నది. కానీ దానిని దత్త్వ. విమర్శించుచు ఇట్లు అనుదానిలోనియేవిశేషము నారదుఁ డనునది తెలుపుచున్నదో స్పష్టము గా దని మొదలుగా సుబో. అభిప్రాయమును తిరస్కరించుట యుచితముగా నున్నది. (67)

కు.పం. (37) తత్త్వ. (67) ఘం. (40) వ్యాఖ్యలు నారదుఁ డను (సంజ్ఞా ప్రయుక్త) విశేషణమే విశేష్య మయిన దని సమన్వయించినవి. నారదుఁ డనునదే విశేష్య మైనవిశేషణ మను కు.పం.అభిప్రాయమును విమర్శించుచు సుబో. "ఇచటి నారదుండు పూర్వప్రయుక్తము. పశ్చాత్ప్రయుక్తము కాదు. ఇదియే విశేష్య మైనచో ఒక్కొక్కచో విశేష్యవిశేషణంబులు వ్యత్యస్తంబులు నగు నను 9వసూత్రమునకు ఇది యుదాహరణము కావలెను. కానీ యిట్లు ఉదాహరింపఁబడలేదు". (53) అన్నది.

'ప్రధానంబు పశ్చాద్వాచ్యం బగు' ననుసూత్రమునర్థమును సుబో. విశేషణ విశేష్యశబ్దములు పూర్వపరములందుఁ బ్రయోగింపఁబడవలె నని భావించుటచేత నిట్టియనర్థ మేర్పడిన దని గ్రహింపవచ్చును. కానీ యాసూత్రమునర్థ మది కాదు. (చూ. 7.సూ) కావున నీయాక్షేపమునుబట్టి నారదుఁడు విశేష్యము కా దని చెప్పుటకు వీలు లేదు. సర్వ. కూడ శబ్ద. 7సూత్రమునకు సుబో.వలెనే యర్థము చేసికొన్నది. అట్టియెడల నాపక్షమున సుబో. చేసినయాక్షేపమునకుఁ దనమతమునను సమాధానము చెప్పకుండఁగనే సర్వ. నారదుఁడు విశేషణ మనుట విచార్యము.

ఇంక సర్వ. 'నారదుఁడు అనునది సంజ్ఞాప్రయుక్తవిశేషణము. పైలక్ష్యము లందు విశేష్యము వేఱుగా లేదు. కావున విశేషణమే విశేష్యముయొక్క స్థానమును బొందిన దని తాత్పర్య' (302) మన్నది. విశేష్యము లేవియుఁ బ్రయుక్తము గాలేదు గావున విశేషణము తత్స్థానమునఁ బ్రయుక్త మైన దనుట సరి కాదు. ఇట్టిచోఁ బదియవసూత్రము విశేష్యలక్షకము లన నేల? విశేష్యములు

www.mohanpublications.com
ప్రయుక్తములు గాలేదు గావున విశేషణములే విశేష్యము లై యాప్రయోజన మీసూత్రముచేతనే సంగ్రహింపవచ్చును గదా!

ఏది యె ట్లున్నను సూత్రకర్తమాత్రము నారదుం డనుసంజ్ఞాప్రయుక్తవిశేషణమే యిట విశేష్యముగాఁ బ్రయుక్త మైన దని తెల్పుట యుద్దేశించె ననుట యుక్త మని తోఁచుచున్నది.

విశేష్యము ప్రధాన మనఁగాఁ గ్రియాన్వయము కల్గియుండునది. విశేషణ మప్రధాన మగుటచే దానికిఁ గ్రియతో నన్వయము సంభవింపదు. 'నారదుఁ డనియె' ననుచో నారదుఁ డనునది 'అనియె' అనుక్రియాపదములోని కన్వయము గలిగియుండుటచే నయ్యది ప్రధానము. అనఁగా విశేష్య మయినది. దేవదత్తుఁ డనుదానివలెనే నారదుఁ డనునది సయితము సంజ్ఞాప్రయుక్తవిశేషణము. కానీ యిట విశేష్య మైనది గనుక విశేషణము విశేష్య మగు ననుటకు లక్ష్యము నారదుఁ డనునదే యని గ్రహింపఁదగును. దేవదత్తుఁ డి ట్లనియె ననుచోఁ గూడ సమన్వయ మిట్లే కదా!

మఱి 'యిట్లు' అనున దే మగును? ఇట్లు. దే. అవ్య. ఈప్రకారము ఇఁక మీఁదఁ జెప్పఁబోవుప్రకారము. ధర్మజునకు రోమశుం డి ట్లనియె (శ.ర.), చైత్రునితోడ మైత్రుం డి ట్లనియె ననుచోటవలె నిట నిట్లు అనునది ముఖ్యకర్మముగాఁ గ్రియాపదములోని కన్వయించుట గమనింపఁదగును. అనుటలోనిప్రకారమును జెప్పున దగుటచే నయ్యది క్రియకు విశేషణముగాఁ గ్రియతో నన్వయము గలిగి యుండుట విరుద్ధము గాదు.

సుగమ. దీనికి విరుద్ధముగా "ఇందు నారదుఁడు అనువిశేష్యము సంజ్ఞా ప్రయుక్తవిశేషణముగా మాఱినది. ఇట్లు అనువిశేషణము విశేష్యముగా నుపయోగింపఁబడినది. ఇందు నారదుఁడు విశేషణ మై పూర్వప్రయుక్త మైనది. ఇట్లు అనువిశేష్యము పశ్చాత్ప్రయుక్తము నైనది. ఒకానొకచో విశేషణము విశేష్య మగుట కిది యుదాహరణము" (38) అని పేర్కొనుట సంగతము గాదు. విశేషణము విశేష్య మగుట కుదాహరణముగా నిం దేది గ్రహింపవలె? ఇట్లు అనునదా? అ ట్లయిన కీడు ప్రభృతులలోనో, నల్లాదులలోనో చేర్చికొనవచ్చునే. దానికై యిటఁ బ్రత్యేకముగా సూత్రింప నేల? నారదుండు విశేష్యమే. విశేషణ మైన దనుట సూత్రవిరుద్ధము. సూత్రము విశేషణము విశేష్య మగు నని చెప్పు

www.mohanpublications.com

చున్నది. కాని విశేష్యము విశేషణ మగు ననుట లేదు. దేవదత్తుఁ డనుదాని ననుసరించి నారదుఁ డనునదియు సంజ్ఞాప్రయుక్తవిశేషణముగనే సూత్రకృన్మతము గుర్తింపవలెను. ముం దది విశేష్య మని చెప్పినఁ గదా, విశేషణము నగు నని చెప్పుట. ఇట్లు సుగమ. సమన్వయ మసంగతము.

సర్వ. తలఁచినట్లుగా సంజ్ఞావాచకములు సాధారణముగ విశేష్యములే యవుట ప్రసిద్ధము. శౌనకుం డనుముని యిత్యాదిస్థలములలో విశేషణమును గావచ్చు.

కాఁగాఁ బ్రస్తుతసూత్రము ననుసరించి విశేషణము విశేష్యము లగుట కల దని స్పష్టము. ఇట్టివి సంజ్ఞాప్రయుక్తవిశేషణములే కాక జాతిప్రయుక్తాది విశేషణములును విశేష్యము లగుట గల దని యంగీకరింపవలెను. బ్రాహ్మణుం డి ట్లనియె. మొ.

ఇ ట్లింతకు మున్ను విశేషణములుగాఁ జెప్పబడినవి చాల వఱకు విశేష్యములు నగుచున్నవి. క్రియాప్రయుక్తవిశేషణము లొండు మాత్రమే సాధారణముగా విశేషణములు మాత్రమే యగుట ప్రసిద్ధము. ఏది యే మైనను విశేషణ విశేష్యములను విస్పష్ట మైనభేదముతో వేఱు చేయుట యీలక్షణములవలన సాధ్యము గాలే దని మాత్రము గ్రహింపవచ్చును.

కావునఁ దత్త్వ. ఈ8వసూత్రముచే విశేషణములు విశేష్యము లగుట కవకాశము గలదనుట (59) యుక్తముగనే యున్నది. కానీ విశేష్యములు విశేషణము లగుటకుఁ బ్రౌఢవ్యాకరణము అవకాశము నీయ (59) దనుట మాత్రము సరి కాదు. ఏలయన శబ్ద9సూత్రమునొద్ద నీతత్త్వ. “మాఱుదల్లి అమ్మ అక్కవలె విశేష్యము. గంధవతి అనునది సంజ్ఞాప్రయుక్తవిశేషణము. ఈరెండును నిచట వ్యత్యస్తము లయ్యె నని తెలియఁదగు” (68) నని పేర్కొన్నది. అనఁగా శబ్ద 9 సూత్రముచే విశేషణవిశేష్యములు వ్యత్యస్తము లగుట సాధింపఁబడిన దన్నమాటయే కదా! 8సూత్రమున విశేషణము మాత్రము విశేష్యముగా బ్రయోగింపఁబడుటను విధించి యీసూత్రమున విశేష్యము గూడ విశేషణముగా బ్రయుక్త మగుటచే నొక్కస్థలముననే విశేష్యము విశేషణముగాను, విశేషణము విశేష్యముగాను బ్రయోగింపఁబడు నని చెప్ప మాఱుదల్లి త్రిభువనభామారత్నము అనుచోటవలె మాయన్న యగుదేవదత్తుఁడు అనుచోటఁ గూడ విశేషణవిశేష్యములు వ్యత్యస్తము లయ్యె నని సమన్వయించుచో నట విశేష్యము విశేషణ మగుట యీ

www.mohanpublications.com
9సూత్రముచేత సాధింపఁబడుచునే యున్నది గదా! విశేష్యము విశేషణ మగుటకు బ్రౌఢ.అవకాశ మీయలే దనుట పొసఁగదు. తత్త్వ.పంక్తుల ననుసరించియే యట్టియవకాశము ప్రౌఢవ్యాకరణమునం దుండుట స్పష్ట మగుచున్నది.

విశేషణవిశేష్యములు రెండును బ్రయుక్తము లగునపుడే యిట్టివ్యత్యాసము గల దని 9సూత్రము చెప్పుచున్నది. తత్త్వ. విశేషణవిశేష్యములు రెండింటిని జూపియే విశేష్యము విశేషణ మగుట కవకాశము లే దనుట సరి గాదు. ఇంక విశేష్యము నొక్కదానినే చూపి యది విశేషణ మగుట నుదాహరించినచో రెండును బ్రయుక్తము గాలేదు, గావున 9సూత్రముచే విశేష్యము విశేషణ మగుటకు నవకాశము లేదు. కావున నట్టిది ప్రౌఢ.చే సిద్ధింపఁబడుట లే దని చెప్పుట యొప్పును.

అనఁగా నొక్కటిగాఁ బ్రయోగింపఁబడినపుడు విశేషణము విశేష్య మగుట కలదు. కావున 8సూత్రము విశేషణము విశేష్య మగు నని చెప్పుట యొప్పినది. ఇంక విశేష్యము విశేషణ మగుట విశేషణవిశేష్యములు రెండును బ్రయుక్తము లయినపుడే సంభవించుచున్నది. కావున వ్యత్యస్తము లగు నని చెప్పుటయు నొప్పుచున్నది. విశేష్యము విశేషణ మగు నని సాధారణముగాఁ జెప్పుకంటె బ్రౌఢ.లక్షణము సముచిత మైయున్నది గదా. కాఁగా ప్రౌఢ. చేసినవిశేష్యవిశేషణ విభాగము సరిపడుటయుఁ గష్ట మని (59) తత్త్వ. పేర్కొనుట విచార్యము.

అసలు వ్యత్యాసమును జెప్పినలక్షణమును గూర్చి పరామర్శించినఁ గాని తత్త్వ. లోనియౌచిత్యము స్పష్టము గాదు.

## విశేష్యవిశేషణములవ్యత్యాసము

**9. ఒకొక్కచో విశేష్యవిశేషణంబులు వ్యత్యస్తంబులు నగు.**

ఈసూత్రమున కర్థము వ్యాఖ్యలలో రెండు విధములుగఁ గన్పట్టుచున్నవి.

నీమాఱుదల్లి త్రిభువనభామారత్నంబు గంధవతిపై అనులక్ష్యమును గ్రహించి కు.పం. త్రిభువనభామారత్నం బైన నీమాఱుదల్లి యని యన్వయక్రమ (37) మని పేర్కొన్నదే గాని సూత్రార్థమును వివరింపలేదు. దీని ననుసరించియే కాఁ బోలును సుబో. విశేషణంబు తొలుతను, విశేష్యము తర్వాతను బ్రయోగింపఁ

www.mohanpublications.com
బడవలె నని నియమ మున్నను ఆనియమము నతిక్రమించి విశేష్యము మొదటను విశేషణము దానిపిదపను బ్రయోగింపఁబడుట కొన్నిచోట్లఁ గానవచ్చుచున్న దని సూత్రార్థ' (53–54) మన్నది. సుగమ. (38) సర్వ.(302) వ్యాఖ్యలును సూత్రార్థము నిట్లే పేర్కొన్నవి. 'మాఱుదల్లి' యనువిశేష్యము ముందు, 'భామారత్నంబు, గంధవతి' యనువిశేషణములు పిదపను బ్రయోగించుటచే వ్యత్యాస మయ్యె నని సూత్రార్థము ననుసరించి సమన్వయించినది. కానీ యాపిదప గంధవతి యనుసంజ్ఞను విశేషణముగా నెంచుట, విశేషణము ముందుగా విశేష్యము వెనుకగాఁ బ్రయుక్తము లగు ననుట యీరెండును సరి యైన నిర్ణయములు గా వని (303) లక్షణము తడఁబాటు లేనిమార్గమున సమన్వయించుచు విధానముల వైయర్థ్యమును నిర్ణయించినది.

కాగా నన్ని తడఁబాట్లు వ్యాకర్త పడె ననుటకంటె సూత్రమునర్థ మది కా దని గ్రహించుట యుక్తము.

తత్త్వ. పైవిధ మైనసమన్వయములను దిరస్కరించుచు (68) ఒక్కస్థలముననే విశేష్యము విశేషణముగాను, విశేషణము విశేష్యముగాను, బ్రయోగింపఁబడు నని యర్థము చేసినది. (68) ఇది లక్ష్యానుగుణమ యనఁదగును. ఈయర్థమే చెప్పవలె ననుటకుఁ దత్త్వ. యొకయాధార మిట్లు చూపినది. 'పూర్వపశ్చాత్ప్రయోగ వైపరీత్యమే యిచ్చుటఁ జెప్పఁదలంచె నేని (సుబో. సర్వ. వ్యాఖ్య లిట్లు స్పష్టముగాఁ జెప్పినవి) విశేష్యవిశేషణము లనుపదమునకు బదులుగా ప్రధానాప్రధానము లనునది యుపయుక్త మయియుండును. అపుడు ప్రధాన మప్రధానమును నగు ననునర్థము వచ్చి యప్రధానము ప్రధాన మయినందున పశ్చాద్వాచ్యమును ప్రధాన మప్రధాన మయినందున పూర్వవాచ్యమును అగును' (68) అన్నది.

ఇది సరి కాదు. ప్రధానాప్రధానము లనక విశేష్యవిశేషణము లన్న నీయర్థ మేల రాదు? 'విశేష్యంబు ప్రధానం బితరం బప్రధానం' బనుటచేత విశేష్య విశేషణము లనఁగాఁ బ్రధానాప్రధానములే యగుచున్నవి గదా! ప్రధా నాప్రధానము లని చెప్పుటకంటెఁ బ్రకరణానుగుణముగా నాయర్థమందును విశేష్య విశేషణము లని చెప్పుటే సహజము. ఇంకఁ బశ్చాద్వాచ్య మనుదానియర్థ మన్వయ విషయ మని గుర్తించుట ముఖ్యము. కాని యట్లె గుర్తింపనపుడు విశేష్యవిశేషణము లన్నను బ్రధానాప్రధానము లన్నను నొకటే. "అన్వయవిషయ మనియు

www.mohanpublications.com
(పశ్చాద్వాచ్య మన్నది) నేను వ్రాసినయభిప్రాయము. ఇచట ననుసంధింపఁదగు నని తత్త్వ. పేర్కొన్నది. కానీ తత్త్వ.కు ముందు కు.పం.వ్యాఖ్యయుఁ బశ్చాద్వాచ్య మన్నదానికి సూత్రకర్తవివరణము ననుసరించి యన్వయవిషయమునందే యని యర్థము చెప్పుట గమనింపఁదగును.

ఈసూత్రమునకుఁ దత్త్వ. చెప్పినయర్థమే సముచిత మనుట పశ్చాద్వాచ్య మనునది యన్వయమునందుఁ గానిశబ్దములయందుఁ గా దనుటవలననే స్పష్ట మవుచున్నది.

అన్వయముక్రమముననే పశ్చాద్వాచ్య మగుటను గుర్తించిన కు.పం.వ్యాఖ్య త్రిభువనభామారత్నం బైననీనూఱుదల్లి అని యన్వయించుటలోనియభిప్రాయ మేమై యుండవలె. మాఱుదల్లి యన్నది విశేష్య మనియే తలఁచిన ట్లావివరణము తెలుపుచున్నది. అయ్యది విశేష్యముగానే ప్రయుక్త మయినపుడు వాక్యమునం దావిశేష్యము మొదటనే ప్రయుక్త మైనను నన్వయక్రమమునఁ బశ్చాద్వాచ్య మయి భామారత్న మైనమాఱుదల్లి యని చెప్పుట పశ్చాద్వాచ్యం బగు ననుదానికే లక్ష్య మవును. మఱి యిట నేల చూపెను? అనఁగా కు.పం.వ్యాఖ్యయు నిట పొరపడిన దనవలెను. గంధవతి యన్నది విశేష్య మని గుర్తించినయెడల కు.పం.లో నీపొరపాటు ఏర్పడెడిది కాదు.

మొత్తముపై నీసూత్రమువివరణము తత్త్వ. చెప్పినతీరుగనే గ్రహింపవలెను.

దీనికిఁ బూర్వసూత్రము (శబ్ద.8) విశేషణము విశేష్య మగుటను బేర్కొను చున్నది. దీనికిఁ దరువాతిసూత్రము (శబ్ద.10) కొన్ని శబ్దములు విశేష్యవిశేషణము లుభయము లగుటను జెప్పుచున్నది. కావునఁ బూర్వోత్తరసందర్భములనుబట్టి మధ్యలో నున్నయీ9సూత్రము విశేషణవిశేష్యశబ్దములు వ్యత్యస్తము లగు ననఁ గా విశేషణములు విశేష్యములును, విశేష్యములు విశేషణములు నగు నని చెప్పుట సక్రమము. 1. విశేషణములు విశేష్యము లగుట, 2. విశేషణములు విశేష్యములును, విశేష్యములు విశేషణములు నొక్కచోఁ బ్రయోగింపఁబడునపు డగుట, 3. ఒకేశబ్దము విశేష్యమును విశేషణమును రెండు నగుట యనుక్రమ మిటఁ గానవచ్చును. కావున విధానక్రమము ననుసరించి చూచినచో విశేష్య విశేషణములు వ్యత్యస్తము లనఁగా ముందువెనుకలప్రయోగము తార్మా రగు నని చెప్పుట సక్రమముగా నుండదు.

www.mohanpublications.com

పశ్చాద్వాచ్యం బగు ననుదానికిని దీనికిని సుబో.ప్రభృతివ్యాఖ్యలు భావించిన యర్థమే సూత్రకర్త యుద్దేశించినయెడలఁ బశ్చాద్వాచ్య మగు నన్నవిధానము(7)నకు నీయది యపవాద మగును. కావున దీని నెనిమిదవసూత్రముగానే చెప్పియుండెడి వాఁ డని యూహించినను దప్పు కాదు.

కాఁగా నింతకుముందు విశేష్యవిశేషణములుగాఁ బేర్కొనఁబడినశబ్దములు వాక్యమునఁ బ్రయుక్తము లైయున్నపుడు విశేషణములు విశేష్యములుగను విశేష్యములు విశేషణములుగను దారుమా అగుట కొన్నియెడలఁ గల దని సూత్రము నర్థ మగుచున్నది.

కు.పం., సుబో., సుగమ.వ్యాఖ్యలు గంధవతి యనుదానిం బ్రస్తావింపక మాఱుదల్లియే విశేష్య మనుకొనుటవలనఁ గూడఁ గొంత పొరపా టేర్పడినది.

తత్త్వ. చెప్పినట్లుగా 'మాఱుదల్లి – అమ్మ, అక్క వలె విశేష్యము. గంధవతి యనునది సంజ్ఞాప్రయుక్తవిశేషణము. ఈరెండును నిచట వ్యత్యస్తము లయ్యె నని తెలియఁదగును. మాఱుదల్లి యగుగంధవతిపై ననువిశేషణవిశేష్యభావముతో నన్వయము ప్రౌఢవ్యాకర్త కభిప్రేత మని గుర్తించు టెంతయు సమంజసము.

ఇట సర్వ. 'విశేషణములు వ్యత్యస్తము లగు నని యనుటచేతనే విశేషణములు విశేష్యము లగుట యన్నది కూడ సిద్ధించుచున్నది. కావున ప్రస్తుతసూత్రము ప్రవర్తించునెడల పూర్వసూత్రమునకు ప్రయోజన మెంతమాత్రమును లేదు. కావున అది నిరర్థక (303) మన్నది. ఈసూత్రమున కేవ్యాఖ్య యీరీతి వ్యత్యాసము నర్థము చేయలేదు. కానీ యి ట్లర్థముచేసి పూర్వసూత్రము వ్యర్థ మగుటను మాత్రము ప్రతిపాదించుట విశేషము. విశేషణములు విశేష్యములు వ్యత్యస్తము లగు నన్నదానికి తత్త్వ.వలెనే యర్థము చేసినపుడు విశేషణము విశేష్య మగుట సిద్ధించుచునే యున్నది. కావునఁ బూర్వసూత్రము వ్యర్థమే కదా యనవచ్చును. కానీ యది సరి గాదు (చూ. 8.సూ) కాఁగా నీసూత్రమునకుఁ దత్త్వ. చెప్పిన యర్థము సముచితమే యవుటచే నింతకు ముందు 8సూత్రమునొద్ద వివరణము సముచిత మగుచున్నది. అనఁగా విశేష్యము విశేషణ మగుట కవకాశము ప్రౌఢ. ఈయలే దనుతత్త్వ.అభిప్రాయము (59) సరి గా దని సిద్ధాంత మగుచున్నది. ఇంకఁ బ్రయోగానుగుణము. ఒక్కటిగాఁ బ్రయోగింపఁబడునపుడు విశేష్యము విశేషణము గానేర దనియు దానివిశేషణమును బ్రయుక్త మయినపుడే విశేష్యము

www.mohanpublications.com
విశేషణ మగు ననియుఁ బ్రౌఢవ్యాకరణము చేసినలక్షణ మెంతయు సముచితము నైయున్న దనియు దీనివలన గుర్తింపఁదగును.

## ఉభయములు

**10. తెనుఁగునం గొన్నిశబ్దములు విశేష్యవిశేషణంబు లుభయంబులు నగు.**

'ఉభయంబులు' నగు అని కు.పం. చూపినది. తత్త్వ. అదే గ్రహించినది. సుబో., ఘం. సుగమ. వ్యాఖ్యలు 'ఉభయంబును నగు' నని చూపినవి. సర్వ. 'ఉభయంబు నగు' నని గ్రహించినది. పూర్వోత్తరసూత్రములసందర్భము ననుసరించియు 'నుభయంబులు నగు' నను కు.పం.పాఠము గ్రాహ్యమే.

తెనుఁగున ననఁగా వ్యాఖ్య లచ్చతెనుఁగున నని యర్థము చేసినవి. తెనుఁగులో కీడు ప్రభృతులును, నల్ల మొద లగునవియు విశేష్యవిశేషణములు రెండును నవు నని సూత్రకర్త వివరణమువలన స్పష్ట మగుచున్నది. కీడు విశేష్యవిశేషణములు రెండునగుటకు కు.పం., నల్ల శబ్దమునకు సుబో. శ.ర.నుండి లక్ష్యము లిచ్చినవి. గ్రంథకర్త చూపకుండుటచే శ.ర.నుండి చూపినట్లు స్పష్టము చేసినవి. (తత్త్వ. 69–70).

సూత్రకర్త కీడు ప్రభృతులును, నల్లాదులు నని యేల విభాగించి రెండు గుణములుగాఁ బేర్కొనెనో స్పష్ట మగుట లేదు.

ప్రయోగప్రాచుర్యము ననుసరించి కీడుప్రభృతులు సహజముగా విశేష్యము లయియుండ, విశేషణములు నవుచున్న వనియు, నట్లే నల్లాదులు విశేషణము లవుటయే ప్రసిద్ధము గాఁగా విశేష్యము లవుటయుఁ గల దని సూచించుట సూత్రకర్త తాత్పర్య మనుకొనవలెను. లేనిచో నీరెంటిని వేఱుచేసి చెప్ప నవసర మేమి?

విశేషణములు విశేష్యము లవుట, విశేష్యములు విశేషణము లవుట యనుదానికంటె నొకేశబ్దము విశేష్యమును విశేషణమును నవుట యన్నది యీ షద్భిన్న మనియే గుర్తింపవచ్చును.

అట్టియెడ కీడు ప్రభృతులు నల్లాదు లని విభాగింపక కీడు ప్రభృతులు విశేష్య విశేషణంబు లుభయంబులు నగు నని సూత్రించిననే చాలును.

www.mohanpublications.com

ఇటఁ గూడఁ గీడుప్రభృతివిశేష్యములు విశేషణములు నగుట నల్లాది విశేషణములు విశేష్యములు నగుట యన్నదే సూత్రకర్త కీడుప్రభృతి, నల్లాది విభాగముచే నుద్దేశించియున్నయెడల 8, 9 సూత్రములు వ్యర్థము లనియు నాలక్ష్యములు నిటనే యుదాహరించినను దోషము లే దనియుఁ జెప్పఁదగును. తెనుఁ గన నాంధ్రమే (చూ.సంజ్ఞా. 1). ఇవు డైనను సంజ్ఞావాచకములు మున్నగునవి విశేష్యవిశేషణోభయము లగుట ప్రసిద్ధమే యవుటచే 8,9సూత్రములు తొలఁ గింపవలసియున్న దేమో.

కీడు ప్రభృతులప్రత్యేకత యేమో విచారింపవలెను.

## విశేష్యలక్షకవిశేషణములు

**12. విశేషణంబులు కొన్నియెడల విశేష్యలక్షకంబు లగు.**

8వ సూత్రమున విశేషణ మభిధావృత్తిచే విశేష్య మగు నని చెప్పఁబడెను. ఇచ్చట లక్షణావృత్తిచే విశేష్యబోధక మగు నని యర్థము చేయవలసియుండుటచే బౌనురుక్త్యదోషము లే దని కు.పం. (38) పేర్కొన్నది. లక్షణావృత్తిచే బోధింపఁ బడునర్థమును లక్ష్యార్థ మందురు. లక్షక మనఁగా లక్ష్యార్థమును దెలిపెడుశబ్దము. (శ.ర.) (ఘం. 42) 'అప్రియంబులు గావించి' అనఁగా అప్రియము లైనకార్యములు చేసి, దెప్పరములు పల్కఁగా దగునె – దెప్పరము లైనమాటలను అనురీతిగా నిచ్చటివిశేషణములు విశేష్యార్థమును గూడ లక్షణచే బోధించుచున్నవి. కావున నీయవి విశేష్యలక్షకవిశేషణము లనఁబడుచున్నవి.

ఇచట విశేష్యము లధ్యాహార్యము లని తలంచుచో నీవిధానముతో నిమిత్త ముండెడిది కాదు. అయినను బ్రత్యేకముగా నిట్లు నిరూపించుట విశేషము.

## వ్యవధానము

**11. విశేషణంబులు కొన్ని వ్యవహితంబులు నగు.**

వ్యవహితము లనఁగా నితరము లగుపదములతో వ్యవధానము గలవి. కాఁగా విశేష్యముతో విశేషణమున కితరపదములతో వ్యవధాన ముండుటయుఁ గొన్నియెడలఁ గల దని యర్థము.

www.mohanpublications.com
'మే లెల్లెడఁ గాన వరుని' ననుచో మేలు అనునది వరుఁ డనుదానికి విశేషణము. మే లైనవరుని నని ప్రయుక్తము గాలేదు. 'ఎల్లెడఁ గాన' నను పదములతో విశేష్యముతో నీవిశేషణమునకు వ్యవధానము గలదు. కావున నీయది సూత్రమునకు లక్ష్య మైన దని తాత్పర్యము.

కానీ సుబో. 'మేలిల్లెడువరునిఁ గాన' ననునది సరి యైనపాఠ మనియు నప్పాఠమున నిట్టివ్యవహితత్వము లే దనియుఁ (55) బేర్కొన్నది. ఇంక మే లెల్లెడ ననునది కవ్యుద్దిష్టము కా దని తెలియుచున్నది. ఏల యనఁ గవి యాలోకంబున వెదకితిని మే లైనవరునిఁ గాన నని చెప్పును గాని మే లగువరుని నెల్లెడఁ గాన నని చెప్పఁడు. అట్లు చెప్పఁదలఁచినచో నెయ్యెడఁ గాన ననియే చెప్పు (56) నను సుబో. పల్కులును సముచితములుగా నున్నవి.

దీనిం గూర్చి సుబో.లో మేలిల్లెడు ననుపాఠము గల దనియు మేలిల్లెడు ననునది ధాతుజవిశేషణ మనియుఁ జెప్పఁబడెను. ఇప్పుడు విశేషణ మగు మేలిల్లెడు ననుదానికిని విశేష్య మగువరుని ననుదానికిని మధ్య కానన్ అనుపద మడ్డముగా నున్నది కావున నుదాహరణ మగుటకు విరోధము లే దని తత్వ. (70–71) పేర్కొన్నది. సుబో. చూపినపాఠము నీతత్వ. సరిగా గమనించినట్లు లేదు. సుబో. మేలిల్లెడువరునిఁ గాన ననుపాఠమును జూపినది. ఇందు వరుని ననునది యవ్యవహితముగనే యున్నది. కావునఁ దత్వ.విమర్శ సరి గాదు.

అది య ట్లుండ 'మేలిల్లెడు గాన వరుని' నని యుండుట లక్షణవిరుద్ధము. ప్రస్తుతసూత్రమునకు లక్ష్యము గావలె నన్న 'మేలిల్లెడువానిఁ గాన వరుని' అనియే యుండవలె. తచ్ఛబ్దానుప్రయోగము లేకుండ ధాతుజవిశేషణము విడిగాఁ బ్రయోగింపఁబడుటకు వీలు లేదు గదా. ఇంక మేలిల్లెడువరుని ననునది సమాస మనవలెను. సమాస మయినపుడు వ్యవధాన మెట్లు గుదురును. దాని నీసూత్ర మెట్లు సాధించును? కావున నప్పుడు నది లక్షణవిరుద్ధము గాక తప్పదు.

కాగా మేలిల్లెడువరునిఁ గాన ననునదే సరి యైనపాఠ మగుటంజేసి యిది బ్రబల మైనలక్ష్యము గాకుండఁబోయినది. అంతమాత్రమున నీసూత్రము త్యాజ్య (ఘం.4) (సుబో.55) మని భావించుటకు వీలు లేదు.

తత్వ. విశేష్యవిశేషణములు వ్యవహితములుగా నుండుట యరు దగు విషయము కాఁజాలదు. దమయంతిం గనియె నలుం డుదితబాష్పకణకలితముఖిన్

www.mohanpublications.com
(అర. 2. 204) పద్మదళాయతనేత్ర యపుడు దమయంతిఁ గరంబు ముదంబు నొంది (భార. 2. 219)(71) అని స్పష్టము చేసినది. ఈవ్యాకరణమునందే ప్రౌఢవ్యాకర్త స్థలాంతరమున 'భవజ్జనకుఁ బరీక్షితున్ భుజగజాల్మఁ దసహ్య విషోగ్రధూమకేతనహతిఁ జేసి చేసె నతిదాంతుఁ గృతాంతనికేతనాతిథిన్' అనునది చూపెను. ఇందు అతిదాంతు ననువిశేషణము వ్యవహిత మైయున్నది గదా.

కాగా సూత్రకర్త చూపినలక్ష్యము ప్రబల మైనది గా కున్నను (ఆతఁడు చూచినపాఠ మది యైయుండును గావున గేవలము తిరస్కరింపఁదగ దని మాత్రమే భావము) ఇతరము లగులక్ష్యములు గలవు గావున విధానము గ్రాహ్యమే.

తత్త్వ. బాగుగా విమర్శించినచో నీసూత్ర మనావశ్యకము. బాలవ్యాకరణమున (కార. 37) గ్రమనిరపేక్షముగాఁ బదములప్రయోగ మంగీకరింపఁబడెను. ఆ సూత్రమున ముందువెనుకలలో నిరపేక్షత మాత్రమే చెప్పఁబడెను. కాని వ్యవధానా వ్యవధానములను గుఱించి చెప్పఁబడలే దని తలంచినను విశేషణవిశేష్యముల కవ్యవధానము బాలవ్యాకరణమునఁ గాని ప్రౌఢవ్యాకరణమునఁ గాని స్థలాంతరమునఁ గాని (అనఁగా నితరవ్యాకరణములందా?) చెప్పఁబడలేదు గావున నిచ్చట వ్యవధానమును విధింపవలసినపని లే (71) దన్నది. సూరి యొక్కచో భవత్యర్థము, నుశబ్దముతో వ్యవహిత మయియుండుటను బేర్కొనియున్నాఁడు.

అయిన నీయది స్పష్టతకు జెప్పెనా?

కానీ తెలుఁగువ్యాకరణకర్త ఆ(దేశ్య)విశేషణములు వాటివిశేష్యములకు అవ్యవహితపూర్వములుగానే యుండును. (తె.వ్యా. 209. సూ) దేశ్యవిశేషణముల వలె అవ్యవహితపూర్వముగానే ప్రయోగింపవలయు ననునియమము వీటికి (తత్సమవిశేషణములకు) లే (తె.వ్యా. 219) దని పేర్కొనెను. దానిని విమర్శించు నుద్దేశ్యముతోనే ప్రౌఢవ్యాకర్త యీసూత్రము నారంభించె నేమో. మేలు – వరుని అని దేశ్యవిశేషణము వ్యవహిత మైనందులకు లక్ష్యమును జూపుటలో నా యభిప్రాయము తోఁచును. దేశ్యవిశేషణములకే యని ప్రత్యేకముగాఁ జెప్పలేదు గాని దేశ్యమునే యుదాహరించెను.

కానీ యాప్రయోగము బల మైనది కాకపోవుటంజేసి ప్రధానోద్దేశ్యము ఫలింపలే దనియే చెప్పవలెను.

www.mohanpublications.com

విశేషణంబులు కొన్ని వ్యవహితంబు లగు ననుటచే విశేషణములు పె క్కవ్యహితములుగానే ప్రయోగింపఁబడు ననియు సూత్రకర్త యభిప్రాయము గమనింపఁదగును.

ఈవిధానమువలన విశేషణములు సాధారణముగా విశేష్యమున కవ్యవహితముగఁ బ్రయోగింపఁబడుచుండు ననునర్థమును సూచించుటయు నొక ప్రయోజన మగునట్లుగా గుర్తింపవచ్చును. (తె.వ్యా. 209)

## విశేష్యప్రాధాన్యము

**6. విశేష్యంబు ప్రధానం బితరం బప్రధానంబు.**

ఇతర మనఁగా విశేషణ మని యిట సందర్భమునుబట్టి స్పష్ట మగుచున్నది. విశేష్యము ప్రధాన మనియు విశేషణ మప్రధాన మనియు సూత్రమునర్థము.

ప్రధానాప్రధానము లనుటలోనియభిప్రాయ మేమి? అనఁగా సుబో. విశేష్యము ముఖ్య మైనది, విశేషణ మముఖ్యము. ఏల యన విశేషణము లేకున్నను విశేష్యము ప్రయోగార్హము. కేవలము విశేషణము ప్రయోగింప ననర్హ (52) మన్నది. సుగమ. దీని ననుసరించినది (37). ప్రయోగార్హ మనుమార్గమే యిట సరిగా లేదు. విశేషణము ప్రయోగార్హ మె ట్లగును. ప్రయోగార్హత గల్గించునది పదత్వము పదత్వ మున్నను విశేషణము ప్రయోగానర్హ మనుటకుఁ బ్రమాణ మేమి? విశేష్య లక్షకవిశేషణప్రయోగములకలిమిని 12 సూత్రము ప్రతిపాదించియున్నది గూడ.

తత్త్వ. ప్రధానాప్రధానము లనుశబ్దములతో నీవ్యాకరణమున విధులు గానరావు, గావున నిట్లు చెప్ప నక్కఱ లే దన్నది. ప్రధానంబు పశ్చాద్వాచ్య మనుచో విశేష్యంబు పశ్చాద్వాచ్య మని యీసూత్రమును దొలఁగింపవచ్చు నన్నది. ప్రధానాప్రధానము లనునవి సంజ్ఞ లనియు నీవ్యాఖ్య యభిప్రాయపడినట్లు తోఁ చుచున్నది. (65) అది సరి గాదు. సర్వస్వవ్యాఖ్యయి సుబోధినివలెనే విశేష్యము ముఖ్యము, విశేషణ మముఖ్య మని తలంచిన దనవచ్చు (301)

ఘం. అన్వయక్రమమున విశేష్యము ప్రధాన మనియు విశేషణ మప్రధాన మనియు భావ మని పేర్కొని పశ్చాద్వాచ్య మని చెప్పినతరువాత సూత్రమును జూపినది. (40)

www.mohanpublications.com

దీని ననుసరించి ప్రాధాన్య మనఁగాఁ గ్రియలోని కన్వయము గలిగియుండుట యని చెప్పఁదగు. క్రియలోనికి విశేష్యమే గదా యన్వయించుచున్నది. విశేషణ మునకుఁ బ్రత్యక్షముగాఁ గ్రియతోడియన్వయ ముండదు గదా. సుగుణాభిరాముని రాముని బ్రణుతింతు ననుచోఁ గర్మగా రాముని అనునదే క్రియాన్వయము గలిగియున్నది. సుగుణాభిరాముని అనువిశేషణము విశేష్యముతోడనే యన్వయించు చున్నది. విశేష్యమునుబట్టియె దీనికి ద్వితీయయు నైనది.

'విశేషణ ముపసర్జనమ్ ఇత్యాది పూర్వాచార్యైః పరిభాషితమ్. కాలే చోపసర్జనే తుల్యమ్' సూత్రమునకు భట్టోజీవృత్తి. ఉపసర్జనము – అప్రధానము (శ.ర.) కాఁగా నావిషయమునే సూత్రకర్త యిటఁ బ్రతిపాదించె ననఁదగును.

సర్వ. (302) తత్త్వ. నీసూత్ర మనవసర మన్నవి. ఇయ్యది వాక్యపరిచ్ఛేదము నందుఁ జెప్పిన బాగుండెడి దేమో. విశేషణవిశేష్యములను గూర్చి ప్రత్యేకముగా వివరించుచుండుటచే నీసందర్భముననే సూత్రకర్త పేర్కొనియుండవచ్చును.

సంస్కృతానుగుణముగా విశేషణ మప్రధానముగాఁ దెలియ నవకాశ మున్నది. ఇటఁ జెప్పుటకు స్పష్టత ప్రయోజన మనవలెను.

కానీ యీతఁ డింతకు మున్ను శబ్దములను విశేష్యములు విశేషణములు నని రెండు తీరులుగా విభాగించెను గదా. అట్టియెడల విశేష్యంబు ప్రధానంబు అని చెప్పినఁ జాలును. విశేష్యము ప్రధాన మనుటచేతనే తద్భిన్నము, ప్రకరణలబ్ధము నైనవిశేషణ మప్రధాన మనునంశము తెలియుచునే యుండును. స్త్రీతిర్యగ్జడ భిన్నములు మహత్తు లన స్త్రీతిర్యగ్జడము లమహత్తు లని యర్థము సిద్ధించినట్లె విశేష్యము ప్రధాన మన్న, విశేషణ మప్రధాన మన్నయంశము చెప్పకయే తెలియును.

అట్టియెడల నితరం బప్రధానం బనుట యింకను స్పష్టత కనవలయునే తప్ప విశేషప్రయోజన మేమియుఁ గానరాదు.

ఇంక నట్లే విశేషణ మనఁగా జాత్యాదివిశేషములను దెలుపునది. కాఁగా నట్టివిశేషము గలది విశేష్య మగును. అనఁగా విశేష్యమునందలిజాత్యాది విశేషములను దెలుపునది విశేషణ మని గ్రహింపవచ్చును. విశేషణలక్షణమును బట్టియే యది యప్రధాన మగుట తెలియఁదగు నన్నను విరోధము లేదు.

కాఁగా నీసూత్రము స్పష్టతకే యని చెప్పుకొనఁదగును.

www.mohanpublications.com

# విశేష్యము - పశ్చాద్వాచ్యత

**7. ప్రధానంబు పశ్చాద్వాచ్యం బగు.**

పూర్వసూత్రము విశేష్యము ప్రధాన మని చెప్పుచున్నది. కాఁగా నిటఁ బ్రధాన మగువిశేష్యము పశ్చాద్వాచ్య మగు నని యర్థ మగుచున్నది.

దీనియర్థమును సూత్రకర్తయే వివరించెను. 'అన్వయక్రమమునందు విశేషణములను ముందు చెప్పి కడపట విశేష్యమును జెప్పవలె ననుట'.

ఈసూత్రవివరణములు రెంటినిగూర్చి సుబో. అర్థము వివరించుపట్టున విశేషణములను దొలుత చెప్పి యాపిదపనే విశేష్యమును జెప్పవలసియున్నది. కాన విశేష్య మెప్పుడును వెనుకనే యుండఁదగినది (52) విశేషణవిశేష్యములు క్రమసాపేక్షము లని తెలుపుట కీసూత్రము కూర్చబడిన (53) దన్నది.

కానీ యింతకు ముందే కు.పం. విశేష్యము ప్రధానము గాన దానిని వెనుక జెప్పవలె ననియు అప్రధానములు గాన విశేషణముల ముందు చెప్పవలె ననియు నర్థము. ఎప్పు డనఁగా అన్వయక్రమమునం దనుచున్నాఁడు. అర్థము వివరించుపట్టున ననుట. లేనప్పు డట్టిక్రమ మవివక్షితము కాదు. ఏకవాక్యంబునం దొకానొక్కండు తక్క బాల.37 (కు.పం.36) అని స్పష్టము చేసినది. అర్థము వివరించుపట్టుననే విశేష్యము వెనుక నుండవలయును గాని శబ్దములను బ్రయోగించుపట్టునఁ గా దనియు బాల.కార.37 సూత్రముచే విశేషణవిశేష్యము లగుశబ్దములప్రయోగమునందుఁ గ్రమము నిరపేక్షిత మనియు కు.పం. అభిప్రాయము గుర్తింపనవును. ఈ కు.పం.అభిప్రాయమును సుబో. సరిగా గమనింపలే దనిపించెడిని. గుర్తించినచోఁ దద్విరుద్ధముగాఁ దాను బేర్కొను చుండుటంబట్టి కు.పం.లోనియసామంజస్య మేమో తెలిపెడి దని యూహింప వచ్చును. కాఁగా కు.పం.అభిప్రాయము తనవంటిదే యని సుబో. తలంచి యుండవలె. కానీ యది సరి గాదు.

ఇంక సుబో. అను మున్నగునవి యనుప్రయుక్తములు గానపుడు విశేషణము వెనుకఁ గూడఁ బ్రయోగింపఁబడుచుండును. అప్రమేయుఁడు హరి లేక హరి అప్రమేయుడు (52). (విశేషణము తరువాతగాఁ బ్రయోగింపఁబడినపు డది

www.mohanpublications.com
విధేయాంశముగాఁ దోఁచుట కవకాశ మిట్టిపట్టులం గలదు. వాక్యమునందు సందర్భము ననుసరించి గ్రహింపఁదగు నన్న హరి అప్రమేయుఁ డనుచో మాత్రము హరి యుద్దేశ్యమును, అప్రమేయుడు విధేయము ననఁదగి యది విధేయవిశేషణ మనుటకు నవకాశము గల్గును. విధేయము మీఁదఁ దెలియఁదగిన దనుటచే విధేయవిశేషణము సామాన్యముగాఁ దరువాతనే ప్రయుక్త మవుట గానవచ్చును. ఉద్దేశ్యవచనం పూర్వం, విధేయవచనం తతః పరమ్. (తె.వ్యా.వి. 675) విధేయ విశేషణము తెల్పెద వినుఁడు పయి రాముండు సుగుణాభిరాముఁ డనుచు విశేష్యము ముందుగాఁ జెప్పి యల విశేషణము పైని నిట్టుల నమరింపఁగా విధేయవిశేషణం బనఁగ వఱలు' ననునాంధ్రకౌముది (27) వాక్యము లిట స్మరింపఁదగినవి.

ఏది యే మైనను సుబో. విశేష్యము ముందుగా విశేషణము వెనుకగాఁ బ్రయోగించుట కల దనుట కిది లక్ష్యముగాఁ జూపుచున్నది. ఇయ్యది సూత్రమున కావ్యాఖ్య చెప్పినయర్థమునకు విరుద్ధము. లక్షణము సరి గా దని యభిప్రాయమా? అని స్పష్టము చేయలేదు. చూడం జూడఁ బ్రయోగించునప్పు డట్టిక్రమ మవివక్షితము గా దను కు.పం.వ్యాఖ్య కిది వివరణ మేమో.

శబ్దప్రయోగవిషయముగాఁ జెప్పుటకంటె కు.పం.వలె నన్వయక్రమముననే పశ్చాద్వాచ్య మగుటను సమన్వయించుట యవసరము. తత్త్వ. కు.పం.నే యనుసరించినది (66).

అన్వయక్రమమున ననుసూత్రకర్త వివరణము ననుసరించి వాక్యగతము లైన పదములపరస్పరసంబంధమును గుర్తించునపుడు (వాక్య. 4) విశేష్యమునే చివర నుంచుట యత్యంత మవసరము గదా. హరి యప్రమేయుఁ డన్నస్థలమునందు సయితము అప్రమేయుఁ డనునది హరి యనువిశేష్యమునందలిగుణరూప మైన విశేషమును దెలుపునది. అట్టియీవిశేషణము విశేష్యములోనికే కదా యన్వయింప వలసినది. అట్టియెడల విశేషణము లెల్ల ముందుగానే యుండి విశేష్యమును విశేషణము లన్నింటిచివర నుంచగా విశేషణము లెల్ల విశేష్యముతో నన్వయించును. భవజ్జనకుఁ బరీక్షితున్ భుజగజాల్ముఁ డసహ్యావిషోగ్రధూమకేతనహతిఁ జేసి చేసె నతిదాంతుఁ గృతాంతనికేతనాతిథిన్ అనుచో అతిదాంతున్ అనువిశేషణ మెచ్చటనో ప్రయుక్త మైనది. అయినను నావాక్యము నన్వయించునపుడు (భవజ్జనకున్) అతిదాంతున్ పరీక్షితున్ అనురీతిగా విశేష్యమునకు ముందు చేర్చియే గదా

www.mohanpublications.com
చెప్పవలెను. కావున నన్వయక్రమమునందే విశేష్యము విశేషణము లన్నింటికిఁ దరువాత నుండఁదగు ననుట యుచితము. కాని విశేషణవిశేష్యముల ప్రయోగము లోనే విశేష్యపదము తరువాత ప్రయుక్తము గావలె ననియు విశేషణము లెప్పుడును విశేష్యమునకు ముందే ప్రయుక్తములు గావలె ననియుఁ జెప్పుట యొప్పదు.

ప్రయోగవిషయముననే యిట్లు సూత్రకర్త నియమింపఁదలచినచోఁ బశ్చాత్ప్ర యుక్తం బగు ననియో పశ్చాత్ప్రయోజ్యం బనియో చెప్పి యుండు నని యూహించుటయు దొసఁగు కాదు.

అమహన్నపుంసకముల కదంతములకు ననుసూత్రమున విశేషణము పశ్చాత్ ప్రయుక్త మైనను విశేష్యమే యన్వయమునఁ దరువాత నుంచుటను ఘం. (40) నిరూపించినది. బాలవ్యాకరణమందే యేమి యీవ్యాకరణమునందును విశేషణంబులు కొన్ని వ్యవహితంబు లగు (11) ననుచోఁ గొన్ని యన్నది విశేషణమె గదా పశ్చాత్ప్రయుక్త మైనది. క్రొత్తాదులు లుప్తశేషంబులు (సమా. 7) మున్నగు స్థలములందు నిట్టిప్రయోగము గానవచ్చును.

ఇట్టి యభిప్రాయమును సర్వ. తిరస్కరించుచు నిట్లు పేర్కొన్నది. ఎట్లు అన్వయము చెప్పుకొనవలయు నన్నది వ్యాకరణవిషయము కాదు. ఈతరువాతి సూత్రము కూడ శబ్దవిన్యాసక్రమమునే సూచించుచున్నది. (301)

అన్వయక్రమమున ననుసూత్రకర్తవివరణముచే నన్వయమునందే యిట్టి క్రమ మని నిర్ణయింపక తప్పదు. అన్వయమును గూర్చి చెప్పుట వ్యాకరణవిషయము గాదు. కావున నిటఁ జెప్పరా దన్న నట్లు చెప్పుట దోషము గావచ్చును. కానీ విశేష్యవిశేషణవిషయములు నిరూపించుట కిటఁ బ్రయత్నించుటచే సందర్భము ననుసరించి యీపరిచ్ఛేదమునందే వ్యాకర్త చెప్పె నని గ్రహింపవచ్చును. క్రియాపరిచ్ఛేదమున అయి, కాన్, అకాన్ అనువానియర్థము లీవ్యాకర్త చూపించుట యిట్టిదే కదా. కావున నీవిషయము శబ్దశాస్త్రసంబంధి కా దనుకారణము ననుసరించి సూత్రార్థమును మార్ప నక్కఱ లేదు.

ఇంకఁ దరువాతి(9)సూత్రము శబ్దవిన్యాసక్రమమునే చెప్పుచున్నది. కావున నిదియు నట్లే యనుటయు సరి కాదు. అట్లు శబ్దవిన్యాసక్రమముగా నన్వయము చెప్పుటచేతనే గదా యట నీవ్యాఖ్యచొప్పున 9సూత్రము వ్యర్థ మయినది. ఈయర్థము

www.mohanpublications.com
ప్రకార మా9సూత్రము వ్యర్థ మగుచుండఁగా దాని ననుసరించి యీసూత్రమునకు శబ్దవిన్యాసమందలిక్రమమే యని యర్థము చేయు టెట్లు పొసఁగును?

కావున సర్వ.విమర్శనము సరి కా దని స్పష్టము. కాఁగా సుగమ. ఈ సుబో. సర్వ.వ్యాఖ్యలప్రభావముతో శబ్దప్రయోగమందలిక్రమమునే యీసూత్రము నుద్దేశించుచున్న దనుట (37) సరి కాదు.

సుబో. సుగమ.లు సూత్రకర్తవివరణమునుబట్టియె సూత్రార్థము శబ్ద ప్రయోగమందలిక్రమమును నియమించుచున్న దని పేర్కొన్నవి. అన్వయమునందు విశేషణము ముందును, విశేష్యము తరువాతను జెప్పుదుము. కావున వాక్యము నందును విశేషణము ముందును, విశేష్యము పిదపను బ్రయోగింపవలె నని యభిప్రాయము. అది సక్రమము గాదు. అన్వయము ననుసరించి యేశబ్దముల నావరుసలోఁ బ్రయోగింపవలె ననుచో విశేషణవిశేష్యములు మాత్రమే యేమి, యితరములు మాత్ర మ ట్లేల కాదు? అట్టియెడ నేకవాక్యంబునం దొకానొకండు దక్క (బాల.కార.37) ననుసూత్ర మెందుకు?. రాముఁడు సంపెను రావణుని ననుచో వాక్యము నన్వయించునపుడు రాముఁడు రావణుని జంపె ననియే గదా యన్వయము. 'చంపెను రావణుని' నని శబ్దములను దద్భిన్నక్రమములోఁ బ్రయోగించినపుడు నర్థము చక్కఁగాఁదెలియుచుండఁగా, రాము సుగుణాభిరాము ననుచో మాత్ర మేల సుగమము కాదు? (సుగమ.37) కావున నన్వయక్రమము ననుసరించి విశేషణవిశేష్యశబ్దములు నియతక్రమమునఁ బ్రయుక్తములు గావలె నని నియమింపరాదు.

కాఁగా వాక్యమునందు విశేషణవిశేష్యము లెచ్చుట నెట్లు ప్రయుక్త మయినను నన్వయమునందు మాత్రము విశేషణములు ముందుగను, విశేష్యములు పిదపను నుంచవలె నని సూత్రమునర్థము. అన్వయక్రమమునందే విశేష్యము పశ్చాద్వాచ్య మగు ననుటవలన శబ్దప్రయోగమునందు విశేషణవిశేష్యము లొకే క్రమములో నుండ నక్కఱ లే దనియు, విశేషణవిశేష్యములును గ్రమనిరపేక్షముగాఁ బ్రయోగింపఁ జను ననియుఁ దెలియుచున్నది. కాఁగా నిది బాల.కార.37 సూత్రమునకు సవరింపు ఎంతమాత్రమును (సుగమ.37 మొ.) గాదు.

కానీ యన్వయక్రమమునం దైనను విశేష్యము పశ్చాద్వాచ్య మని ప్రత్యేకించి చెప్ప నక్కఱ లేదు. విశేష్యమునందలిగుణవిశేషణములను దెలుపున దగుటచే

www.mohanpublications.com
'ప్రధానం బితరం బప్రధానం' బనునది సైత మీయర్థమును దెల్పుచున్నది. ఆ సూత్రమును లేకున్నను నిట్టియన్వయము గల్గుట విశేషణవిశేష్యశబ్దధర్మమునై యున్నది.

కాఁగాఁ బ్రస్తుతవిధానము స్పష్టతకొఱకు మాత్రమే యనియు, నిందువలనఁ బ్రత్యేకప్రయోజనము లే దనియుఁ జెప్పవచ్చును.

## ఓ - వ్యవధానము

**13. ఓశబ్దం బొక్కచో సంబోధ్యవాచకంబునకు ముం దితరశబ్దవ్యవహితం బయి కానంబడియెడి.**

సూత్రమునర్థము సూత్రకర్తయే వివరించెను. 'ఒక్కచో ననఁగా సంబోధ్య వాచకము క్రియాజన్యవిశేషణపూర్వకం బగు నపు డనియు ఇతరశబ్దం బనఁగా ఆక్రియాజన్యవిశేషణమునకు సంబంధించినపద మనియు నర్థము'.

ఓ వినువీధి నున్న ఖచరోత్తములార! ఇట ఓ శబ్దమునకు ఉన్న అనుధాతుజవిశేషణసంబంధి యగు 'వినువీధిన్' అనునితరశబ్దముతో వ్యవధానము గల్గిన దని సూత్రకర్త తాత్పర్యము.

సూత్రారంభమును గూర్చి కు.పం. 'ఇది సంబోధ్యవాచకమునకు ముందే ప్రయోగింపఁబడును. అనుచో ముందును అవ్యవహిత మై ప్రయోగింపఁబడు ననునర్థము నేర్పడుటచే నిట్టివ్యవహితత్వము చెప్పవలసివచ్చిన దని పేర్కొన్నది. (39) తత్త్వ. ముందే యన వ్యవహితమో యవ్యవహితమో యస్పష్ట మవుటచే నిట్లు చెప్పఁబడిన దన్నది (73). కాఁగా నిది సూరిలక్షణమునకు వివరణ మనఁ దగును.

సూత్రవివరణములో సుబో. సంబోధ్యవాచకము క్రియాజన్యవిశేషణసంబంధ పూర్వపదక మైయుండునపుడు సంబోధ్యవాచకం బాక్రియాజన్యవిశేషణపద వ్యవహిత మైయుండు (57) నని పేర్కొని, వినువీధి నున్న అన్నది మొత్తము వ్యవధాయకముగాఁ జెప్పినది. ధాతుజవిశేషణమును వ్యవధాయక మనుట సరి గాదు. సంబోధ్యవాచకమునకుఁ బూర్వభాగమునఁ గ్రియాజన్యవిశేషణ మున్నచో విశేషణవిశేష్యములు రెండును గలిపి సమాస మగుటచే నామొత్తమే సంబోధ్యవాచక

www.mohanpublications.com
మగును. కావున ఉన్న మున్నగుధాతుజవిశేషణములను వ్యవధాయకములుగాఁ దలఁపరా దని (74) తత్త్వ. సుబో. వ్యాఖ్యను దిరస్కరించుట యుచితమే.

ఈయంశమును సూత్రకర్తయే స్పష్టము చేసెను. ఒక్కచో సంబోధ్యవాచక మనఁగాఁ గ్రియాజన్యవిశేషణపూర్వ మయినసంబోధ్యవాచక మని యర్థము చేసె. అనఁగాఁ గ్రియాజన్యవిశేషణము సంబోధ్య మగు నని చెప్పిన ట్లయినది కదా. తత్త్వ. పేర్కొన్నట్లుగా ధాతుజవిశేషణమునకె సమాస మైనది. కావున ధాతుజ విశేషణపూర్వపదం బగునీయది మొత్తము సమాస మేకపదము, గావున నిది యెల్ల సంబోధ్యవాచకమే.

ఇతరశబ్దవ్యవహిత మగు నని సూత్రించి, యితరశబ్ద మనఁగాఁ గ్రియాజన్య విశేషణమునకు సంబంధించినపద మని సూత్రకర్త స్పష్టము చేసెను. అనఁగా వ్యవధానము గల్గునది క్రియాజన్యవిశేషణమునకు సంబంధించినపదముతోనే. కాని క్రియాజన్యవిశేషణముతోఁ గా దని సూత్రకర్తయభిప్రాయము సుస్పష్టమే. అట్టియెడలఁ గ్రియాజన్యవిశేషణములును వ్యవధాయకము లనుట సూత్రకర్తృ మతవిరుద్ధము. సూత్రకర్తయు నిట్లే భావించినచో నితరశబ్దం బనఁగా నాక్రియా జన్యవిశేషణమును, దత్సంబంధిపదములు ననియే యర్థము చెప్పువాఁడు. నిజమున కట్లు చెప్పరాదు. కనుకనే చెప్పలేదు.

ఓ వచ్చినవీరుఁడ యనుచో ధాతుజవిశేషణసంబంధిపద మొకటి లేదు. కావున నిట్టివి సూత్రమునకు లక్ష్యములు గావు. కాని సుబో.వివరణము ననుసరించి యిట వచ్చిన యనునది వ్యవధాయకమే యని చెప్పవలసియుండును. కానీ సూత్రకర్త యితరశబ్దముచే ధాతుజవిశేషణములను బేర్కొనమి వచ్చిన యను నితరశబ్దముతో వ్యవహిత మైన దనుట సూత్రకృన్మతవిరుద్ధ మగును. ఇది సమాస మని సుబో. తలంపలేదు. సమాస మైనపుడు వ్యవధాయకము గాదు. వ్యస్తమే యన్నచోఁ దచ్ఛబ్దానుప్రయోగము లేకపోవు టెట్లు?

కావున ధాతుజవిశేషణములును వ్యవధాయకములే యని తలఁపరాదు. సుగమ. సుబో.నే యనుసరించి 'వినువీధి నున్న' అనువిశేషణము చేరి, వ్యవధాన మేర్పడిన (42) దనుటయు సరి గా దని స్పష్టము. 'వినువీధి నున్న' అనునది మొత్తము విశేషణ మనుటయు నొప్పదు. 'ఉన్న' అనునది మాత్రమే విశేషణము.

www.mohanpublications.com

సర్వ. ఓ అనుశబ్దమునకు పిమ్మట వినువీధి నున్న ఖచరోత్తములార అను సమాస మంతయు సంబోధ్యవాచక మగుచున్నది. ఓ పుణ్యంపుటిల్లాల, లలితేంద్ర నీలశకలోపమకైశిక, ఓ హాటకగర్భురాణి మొదలగున విట్టి వని (172) పేర్కొన్నది. వినువీధి నున్నఖచరోత్తము లనుట సంగతము గాదు. వినువీధిన్ అనుచో ద్వితీయ సప్తమి కైనది. అధికరణార్థకము. తోయజనేత్రున్ అనుచోటి ద్వితీయ కర్మార్థమునం దయియుండుటచేత నీయవి విభక్త్యంతము లగుప్రత్యేకపదములే. ఈయవి సమాసము లన్న నలుక్సమాసము లనవలెనా? అ ట్లయిన ఓ కృష్ణునికొఱకు వచ్చినభక్తులారా మున్నగురీతి నీసందర్భమునం దలుక్సమాసము లన్నివిభక్తుల యందు నుండు ననవలె.

వినువీధిన్ ఉన్న, తోయజనేత్రున్ గాంచిన, అనుచో ద్వితీయ తత్తదర్థములతో ధాతుజవిశేషణములలోని కన్వయించుచున్నది. ఇట్టియన్వయము గలదు గదా యని సమాసము లనుట యెట్లు (సర్వ. 173) తత్తదర్థములం దాయావిభక్తు లిట్టి యన్వయముననే కదా యవుచున్నది.

సూత్రాభిప్రాయవివరణముగానే యిట్లు పేర్కొనుటయు, సూత్రము వ్యర్థ మని పేర్కొనకుండుటనుబట్టియు సూత్రకర్తకును దనయభిప్రాయమే కల దని సర్వ. తలఁచినట్లు తోఁచుచున్నది. ఇతరశబ్దములతో వ్యవధానము గల దనియు నయ్యవి ధాతుజవిశేషణములకు సంబంధించిన వైయుండు ననియుఁ బేర్కొనె ననఁగా ధాతుజవిశేషణములకు సంబంధించినశబ్దములు సమాసావయవములు గా వనియు వ్యవధానమును గల్గించుప్రత్యేకపదములే యనియు సూత్రకర్త యభిప్రాయము స్పష్టము. ఇవి సమాసము లన్న నీసూత్రమే వ్యర్థము. 'వినువీధి నున్నఖచరోత్తములు' అనుమొత్తము సమాస మయిన నది మొత్తమును సంబోధ్య వాచకమే యవును. అట్టియెడల ఓ శబ్దము సంబోధ్యవాచకమునకు ముం దవ్యవహితముగనే ప్రయుక్త మైన దన్నమాట. అట్టియెడ నితరశబ్దవ్యవహితం బయియుండు నని చెప్పి యిట్లు వివరింప నేల? ఉదాహరింప నేల? వ్యవహితత్వము విధింపఁబడుట నీవ్యాఖ్యయు (సర్వ. 172) నంగీకరించినది. కానీ లక్ష్యములందు మాత్రము వ్యవహితత్వము లేకుండఁ జేసినది. అ ట్లయ్యు సూత్రము నిరర్థక మనలేదు.

ఓ పుణ్యంపుటిల్లాల, ఓ హాటకగర్భురాణి మున్నగునవి సమాసములే. కాని

www.mohanpublications.com
వినువీధి నున్న ఖచరోత్తములార అనుదానికిని వానికిని బోలిక లేదు. హాటక గర్భురాణి అనుచో నయ్యది యెల్ల సమాసమే యవుటచే నట వ్యవహితత్వము లేదు. అట్టిచోట్ల నుండు నని సూత్రకర్తయుఁ జెప్పలేదు. సూరి యుదాహరించిన ఓరీ దుష్టనిశాటులార అనునది యిట్టిదే గదా! వినువీధి నున్న అనుప్రస్తుత లక్ష్యస్థలమునను – ఉన్నఖచరోత్తములార అన్నది సమాసమే. అందుకే ప్రౌఢ. క్రియాజన్యవిశేషణపూర్వక మగునపు డనువివరణములోఁ గ్రియాజన్యవిశేషణము సంబోధ్యవాచకావయవముగనే పేర్కొనెను. కాని వ్యవధాయకముగాఁ జెప్పలేదు.

ఇట సర్వ. కేవలధాతుజవిశేషణములతో సమాస మైనపుడే కాక ఏకార్థీభావ సామర్థ్య మున్నయన్నిచోట్లను నిట్లు పూర్వమందు రావచ్చును. ఇట్టివే ఓ కైటభదైత్య మర్దనుని గాదిలికోడల (73) యనుచో సూత్ర మవ్యాప్త మగుటచే లక్షణమును విస్తరింపఁజేయవలె నని తలఁచినట్లు తోఁచుచున్నది. అది కేవల మసంగతము. ఓ కైటభదైత్యమర్దనునికోడల మున్నగునవి సమాసములే యగుటచే నట వ్యవహితత్వమే లేదు. కావున నట నిట్టిలక్షణము చెప్పనే యక్కఱ లేదు. ఈ పద్ధతినిబట్టి చూడ సర్వ. సమాసములందుఁ బూర్వావయవము లెల్ల వ్యవధాయకములే యగు నని తలంచిన ట్లున్నది. ఆవ్యాఖ్య కట్టియభిప్రాయమే యన్న నయ్యది కేవల మసంగత మనక తీఱదు.

ఇట్లు పరిశీలింపఁగా నీసూత్రము వ్యర్థమే యనఁదగు నేమో యనిపించును. సూరి సంబోధ్యవాక్యమునకు ముందే ఓశబ్ద ముండు ననెను. 'ఓ చతురాస్య వంశకలశోదధిపూర్ణశశాంక' యనుచో సంబోధ్యుఁడు ప్రవరుఁడు. తద్వాచకము చతురాస్యేత్యాదిసమాసము.

ఇట ఓ దుష్టనిశాటులార, ఓ హాటకగర్భురాణి యనుచో నవి సమాసములు. కావున సంబోధ్యవాచక మిట నేకపద మయినది. ఒకవేళ సమాసము చేయకున్న పదము లనేకము లగును. అయినను విశేషణవిశేష్యభావము ననుసరించియు నన్నిపదములును గలిసి సంబోధ్యుని వాచ్యము చేయును. ఓ హాటకగర్భుయొక్క రాణి యని ప్రయోగించినచో హాటకగర్భుయొక్క రాణి అని పదము లనేకము లున్నవి. సరస్వతి యనుసంబోధ్యవస్తువును వాచ్యము చేయున దీరెండు శబ్దములును. కావున నీరెంటికి ముందే ఓ శబ్ద ముండు ననుట యుక్తమే కదా. అట్లే దుష్టత్వ మనువిశేషము గల ఆలు సంబోధ్య మగుటచే దుష్టరాల సంబోధ్య

www.mohanpublications.com
వాచక మైనది. అది సమాసము. ఇక సమాసము గాని యీస్థలముననుతోయజనేత్రుఁ గాంచుట యనువిశేషము గల 'వధూమణి' సంబోధ్యము. కాఁగాఁ దద్వాచక మగుశబ్దము తోయజనేత్రుఁ గాంచినవధూమణి యన్నది మొత్తమును. దానికి ముందే ఓ శబ్ద మున్నది. ఇట ననేకపదములు గలిసి సంబోధ్యవస్తువును దెలుపుట విశేషము. కాఁగా నీస్థలములందును ఓ శబ్దము సంబోధ్యవాచకమునకే ముం దుండుట స్పష్టము.

ముందే యనుసూరిపల్కులలోనియవధారణార్థకము సంబోధ్యవాచకమునకుఁ దరువాతఁ బ్రయుక్తము గా దని యర్థము నిచ్చుచు క్షీణశక్తి యగుచున్నది. (స పూర్వత్ర స్థితః స్యాత్. వి.వి.)

అయినను ఓ రామునిచేతఁ గొల్వఁబడినఋషులారా, ఓ కృష్ణునికొఱకు నిఁబడిన కన్యలారా, ఓ రామునియందు భక్తి గలజనులారా యిత్యాదిస్థలములందు ధాతుజవిశేషణములు ప్రయుక్తము లగునపుడే యిట్టియనేకపదస్థితి సంబోధ్యవాచకమునకు సంభవించుచున్నది. కావున నీవిధానము స్పష్టతకు నుపయోగించును.

ఏల యన నీవిధానమును నిం కొకతీరుగా గ్రహింప నవకాశము గలదు. బాల.కార.37 సూత్రము ననుసరించి ధాతుజవిశేషణము లేశబ్దముతో యోగము కలిగియుండునో యవియును, నీధాతుజవిశేషణములును వాక్యప్రయోగమునఁ గ్రమసాపేక్షములై యుండుట గుర్తింపవచ్చును. రాముఁడు రక్షించినభృత్యుఁడు, రాముడు పట్టినప్రతిన ఇత్యాదులలో – రక్షించినభృత్యుఁడు రాముఁడు, పట్టినప్రతిన రాముఁ డనురీతి వ్యవహార ముండదు గదా. అందుచేతనే తోయజనేత్రున్ గాంచిన అనుచో గాంచిన అనుధాతుజవిశేషణముతో నన్వయము గలిగిన తోయజనేత్రున్ అనునది ముందే ప్రయుక్త మగుచున్నది.

ఇట్టిక్రమసాపేక్షత సమాసములయందును ధాతుజవిశేషణములకే యుండుట గమనింపఁదగినయంశము. దానిని వ్యాకర్త సమా.18 సూత్రమున స్పష్టము చేసెను. కాఁగా నిట్టిస్థితి ధాతుజవిశేషణములకు వ్యస్తతయందును సమాసములందును మున్నుగాఁ బెక్కెడల నవుటచే సమా.18తో నీశబ్ద.13 సూత్రాభిప్రాయమును గలిపి యింకను నితరస్థలములందు సైతము ధాతుజవిశేషణములును వానితో నన్వయించుశబ్దములును గ్రమసాపేక్షము లయి ప్రయోగింపఁబడుటను

www.mohanpublications.com
మార్గాంతరమున సూత్రీకరించుట సముచితముగా నుండు నని తోఁచుచున్నది.

'ఒక్కచో నితరశబ్ద' యనుసూత్రగతపదములయర్థము సూత్రకర్తయే వివరించుట బట్టి స్పష్ట మవుచున్నది. అనఁగా నాశబ్దముల కింతటియర్థ ముండుట సహజము గాదు. సూత్రముననే స్పష్టముగాఁ జెప్పుట యొప్పును.

## రోశబ్దము

**14. రోశబ్దం బొండు సంబోధనంబున స్త్రీవాచకంబునకుఁ బరంబుగ నగు. అయ్యది హ్రస్వాంతంబును నయ్యెడి.**

సంబోధ్యవాచకము స్త్రీవాచక మగుచో నద్దానికిఁ బరముగా రోశబ్దము వచ్చుట గల దనియు, నది (రో) హ్రస్వాంత మయి 'రొ' యనురీతి నవుటయుఁ గల దనియు నర్థము. కమలదళాక్షిరో, రమణిరొ.

'పరంబుగ' ననుటచే 'రో రమణి' యనురీతి నుండదు. హ్రస్వాంతంబును అనుచోటిసముచ్చయముచే దీర్ఘాంతత నిలుపఁబడినది. రమణిరో. రో ఇతి స్త్రీవాచకో భవే త్పర త్రైవ' యనువి.వి.లక్షణ మిందుకు మూల మగు ననఁదగు. ఘం. 'ప్రయోగ స్తు' అనుదానిం గూడఁ జూపుట (270) స్పష్టతకుఁ గావచ్చును. 'ప్రయోగ స్తు స్యా ద్ద్వయో రపి చాద్యవత్' అని ప్రయోగ స్తు అనుదానికిఁ దరువాతిభాగముతో నన్వయము. 'పర త్రైవ భవే' త్తనుదానికిఁ బ్రయోగ మగు ననియే గదా యర్థము 'ప్రయోగ స్తు భవేత్' అని 'ప్రయోగః' అనుదాని నిటకుఁ గూడ దే నక్కఱ లేదు.

సుబో. ఇయ్యది యేకవచనమునందే కానఁబడుచున్న (59) దన్నది. ఇతర వ్యాఖ్యలు నిది యంగీకరించినవి. కమలదళాక్షులురో, లేదా కమలదళాక్షులారరో యనురీతిరూపములు లేవు. కావున నేకత్వస్థలముననే యవు నని చెప్పుట యవసర మయియున్నది. సంబోధనంబున ననక సంబుద్ధియం దని చెప్పినను సరిపోయెడి ననవచ్చును. 'ఏకవచనం సంబుద్ధిః' అనుప్రసిద్ధపాణినీయోక్తి ననుసరించి సంబుద్ధియం దవు ననఁగా సంబోధనమం దేకవచనములోనే యవు నని యర్థ మగును గదా. పరంబున ననుటచే నేకవచనమునకుఁ బరముగనే యవును. కావున నిబ్బందియు లేదు. శ.ర.లో నీసూత్రకర్త 'రో– సంబుద్ధియందు

www.mohanpublications.com
స్త్రీవాచకంబుల కనుప్రయుక్తం బగునది. వ్యాకరణవేత్తలు ఇది సంబుద్ధియందు స్త్రీవాచకశబ్దములకే యనుప్రయుక్త మగు నని వ్రాసియుండఁగా' నని పేర్కొనెను. ఇ ట్లనుటలో 'వికృతా వత్ర వా లోప స్సంబుద్ధ్యోయిపదే తు యేః' అని సంబుద్ధి యని వి.వి పేర్కొనుటనే శ.ర. ఉద్దేశించె ననవచ్చును. కాఁగా రో యనునది సంబుద్ధియందే యగు నని వి.వి. చెప్పినట్లు గ్రహించుచో నయ్యది యేకవచన మందే చెప్పిన ట్లవును. అట్టియెడలఁ బ్రౌఢ. కూడ సంబుద్ధియం దని చెప్పఁ దగియున్నది. కానీ యీతఁడు సంబుద్ధి – సంబోధనము (శ.ర.) అని యివి పర్యాయపదములుగాఁ దలఁచుటచేత నిది గలచోటును సంబోధనమున నని యిట సూత్రించెను. సంబుద్ధి సంబోధనము పర్యాయములుగా నెంచుట సరి కాదు గదా. సంబుద్ధి సంబోధనప్రథమావిభక్త్యేకవచనము సూ.ని. చింతామణి ప్రభృతులు సంబుద్ధిపదము నేకవచనార్థముననే ప్రయోగించుట గమనింపవచ్చును. డుజతౌ తు న ప్లుత స్స్యా త్సంబుద్ధౌ. సంబుద్ధిడుజునకు నూకారంబు ప్లుతంబు (బాల. తత్స. )మొ.

ప్రౌఢ. తరువాతిసూత్రమున నేకవచనమున నని ప్రయోగించియు నిట నిట్లు చెప్పియుండమింజేసి రో ఏకవచనస్థలమునందే యవుటను గుర్తింపలే దని నిర్ణయింపఁదగును. కాని యది పొరపాటు. ఏది యే మైనను సంబుద్ధియం దని చెప్పిన నిష్టార్థము సిద్ధించెడి దని మాత్రము గుర్తింపనగు.

ఇట సర్వ. కమలదళాక్షి అని రో విరహితరూపములసిద్ధికయి వికల్పంబుగ నగు నని చెప్పవలయు (199) నన్నది.

'ఓ యామంత్రణంబునం దగు' నన్నసూరి (వికల్ప మని చెప్పకయే) ఓ శబ్దము తొలంగియు సంబోధ్యవాచకము ప్రయోగింపఁబడు నని వివరించినట్లుగా నైనను బ్రౌఢవ్యాకర్త రోశబ్దాభావమునుగూర్చి వివరణమునం దైనఁ దెల్పిన బాగుండెడి దనవచ్చును. లేదా అగు ననక చూపట్టెడి నన్నను దప్పు లేదు.

సుబో. రో, రొలు చివరఁ జేరినశబ్దములకు ముందు ఆమంత్రణమున రావలసిన ఓశబ్దము సాధారణముగా రా దని చెప్పనగు (58) నని యిం కొక విశేషమును బేర్కొన్నది. ఓ తల్లిరో యనురీతిరూపములు లేవు గావున నీవివరణ ముచితమే.

www.mohanpublications.com

సూత్రస్థ మగు నొండుశబ్దమున కీయర్థము చెప్పఁదగునా? రోశబ్దం బగు నన్నఁ జాలును గదా. రోశబ్ద మొకటి యగు నని చెప్ప నేల? కాఁగా నొండుశబ్దముచే నది యొక్కటియే యుండు ననుటవలన నపుడు ఓశబ్దము రా దనునర్థము సిద్ధింపఁగలదు. కాని సూత్రము నిట్లే యుంచి యర్థము చెప్పిన స్త్రీవాచకములకు రోశబ్ద మొండె వచ్చు నని యర్థ మై, ఓ వధూమణి యనురీతిరూపములు విరుద్ధము లగు నని చెప్పవలసినప్రమాద మేర్పడును.

తరువాతిసూత్రమునను నిట్లే 'కానశబ్దం బొండును, అల యనునవ్యయం బొండును' నని యొండు శబ్దమును బ్రయోగించుట కానవచ్చును. 'ఇగా యనునొక్కశబ్దంబును' మొ. (22) కావున నొండు శబ్దముచే విశేషార్థము నూహించుట కవకాశము లేదు.

కాఁగా ఓ శబ్దంబు గానపుడు రోశబ్ద మగుటను స్పష్టముగాఁ జెప్పుటయే యుచితముగా నుండు ననక తప్పదు. ఓ శబ్దంబు లేనిచో నేకవచనాంతంబు లగు స్త్రీవాచకంబులకుఁ బరముగా 'రొ రోలు చూపట్టెడి' నని సూత్రించిన బాగుండెడి దనవచ్చు. లేదా రోశబ్దమునే చెప్పి దానికి హ్రస్వంబు నగు నని చెప్పుట యుచితము. హ్రస్వాంత మగు నన్నను, హ్రస్వ మగు నన్నను ఫలిత మొకటే యైనను రోశబ్దము హ్రస్వాంత మగు ననుటకంటె హ్రస్వ మగు ననుట సూటిగ నుండును.

వివరణమునందు సూత్రకర్త అన్నరో, ఏనుంగురో యనువానికిఁ బ్రామాణిక ప్రయోగములు లభింపలే దనెను. అచ్చరా. అరణ్య. 25–90 పద్యములం దీలక్ష్యము లను కు.పం.(39) చూపినది.

ఈప్రయోగములను సూత్రకర్త నిరసించె నని కు.పం.వ్యాఖ్యయు, నాధునిక గ్రంథములందే యుండుటచే నగ్రాహ్యము లని సుబో. (59) పేర్కొన్నవి. ఈ కవిప్రయోగములనే యితరములను గ్రహించి యివి గ్రహింపక పోవుట సరి కా దను సుబో. అభిప్రాయమును తత్త్వ. (75) నిరసించుట యుక్తమే. సాధుపదము లసలు లేకపోవుట యేకావ్యమం దేని యసంభవము. అట్టియెడఁ గొన్ని గ్రహించితిమి గాన మిగిలిన వేల ప్రమాణీకరింపరా దనుట యెట్లు? కఱకంఠుఁ డనుదానిచే మిశ్రబహువ్రీహిసమాసము లక్షణబద్ధము చేయఁబడినదా.

www.mohanpublications.com

వీనికిఁ బ్రామాణికప్రయోగములు లభింపలే దనుటచే నివియే ప్రమాణముగా స్వీకరించి లక్షణమును విస్తృతపఱచుట కీవ్యాకర్త సమ్మతింపఁ డాయె నని గ్రహింపవచ్చును.

కానీ గం గనుకాసె, నెలఁ తిచ్చెను అనునవి యాధునికము లన్నసూరి మతమున నట్టి వసాధువు లని సుబో. పేర్కొనలేదు. సూరి పైరూపములు చూపియు స్త్రీవాచకతత్సమాత్త్వంబునకును సంధి నిషేధించియేయున్నాఁడు. కెంధూళి, కెంజడ లనువానిం జూపెను. కావున నిట్టివి విశేషప్రయోగములుగా గుర్తించుటయే యుక్త మని సూత్రకర్తయభిప్రాయముగా గుర్తించుట యుక్తము. శ.ర.లో ఒకానొక యాధునికకవి అన్నరో, ఏనుంగురో అని ప్రయోగించెను. అది చింత్య మనెను. నిరాకరింపలేదు. ఇటఁ గూడ నివి యసాధువు లనలేదు. విశేషణములుగా గుర్తింపఁదగు ననియే ప్రౌఢ. దలఁచియుండు.

కానీ ప్రాచుర్యమునుబట్టి స్త్రీవాచకములకే చెప్పిన వి.వి. 'అన్య త్రాపి క్వచి ద్రో స్యా ద్రూఢదేశ్యప్రయోగతః' అన్నది అమ్మచెల్లరో అనునది యట గ్రాహ్య మని యహోబలుఁ డనెను. అన్నరో అనురీతివానికి నాలక్షణము గతి కల్పింపఁ గలదు. ప్రౌఢ. దాని నుపేక్షించినది.

ఘం. వ్యాఖ్యాత ము.ల. కౌ. ఆచ్చి. 7 సూత్రమున బసవరో, వీరభద్రయ్యరో అనుబసవపురాణప్రయోగములను జూపెను. వీరికి ముందే వఝులవారు వీనితోపాటు అయ్యరో, దేవరో యనునవియు బసవపురాణమునుండి చూపిరి. శివకవులప్రయోగములను బాల.ప్రౌఢ.లు ప్రమాణీకరించినయాధారములు గానరావు. అయినను కంబమయ్యరో (యయా.2.3) మున్నగురీతిగా నిట్టి ప్రయోగములు గలమాట వాస్తవమే గద. (వ్యా.సం.స.459) కావున నితరములకును గలుగుటను బ్రౌఢ. వివరించిన బాగుండెడిది. (ఘం.44) ఇస్సిరో యితం డేమి తలంచె. (నిరం.3.35)

ప్రత్యేకముగా సూత్రింపకున్నను వివరణమునం దంగీకరించుట యుక్తము.

www.mohanpublications.com

## కాన - అల

**15. దేశ్యంబులం గొన్నియెడల స్త్రీవాచకస్త్రీసమంబు లగుసంబోధ్యవాచక శబ్దంబులమీఁద నేకవచనంబునఁ గానశబ్దం బొందును. అల యనునవ్యయం బొందును గానంబడియెడి. అల దీర్ఘాంతమును నగును.**

సంబోధ్యవాచకము లయినస్త్రీవాచకములును స్త్రీసమములు నైనదేశ్యశబ్దముల మీఁద నేకవచనములో కాన శబ్దము, అల యనునవ్యయమును వచ్చుట గలదు. అల దీర్ఘాంతమును నగును.

కాన (యు) దే. అవ్య. తెనుఁగున సంబోధనంబున అనుప్రయుక్త మగు శబ్దము. అని శ.ర.లో దీని నీతఁ డవ్యయముగానే చెప్పెను. ప్రస్తుతసూత్రమున గానశబ్దమును, అల అవ్యయమును అని చెప్పుటలో నేమి ప్రయోజనము నుద్దేశించెనో స్పష్టము గాదు. కాన. అవ్య. (సూ.ని.)

సామికాన, అన్నలా యనుప్రయోగములనుబట్టి కాన, అలలు రెండును స్త్రీ సమములపై నగుచున్నవి. 'తల్లికాన, అక్కల' అనుచో స్త్రీవాచకములపైఁ గూడ నుభయము నగుచున్నవి. స్త్రీవాచకములపై నివి రెండు కా వేమో యనుననుమానము గల్గుట కవకాశము గల్గును.

కావునఁ 'గాన, యల యనునవ్యయంబులు కానంబడియెడి' నని చెప్పుటలో లాఘవము గల్గుటే కాక సందేహమునకు నవకాశ ముండదు.

తల్లికాన, సామికాన, అమ్మలక్క లని, అన్నలా యనురీతిప్రయోగములను బట్టి స్త్రీవాచక స్త్రీసమము లనునది ద్వంద్వముగా గ్రహించుట యుక్తమే. అనఁ గా స్త్రీవాచకము లైనస్త్రీసమము లని యర్థము చేయరాదు.

తత్త్వ. స్త్రీవాచకము లగుదేశ్యశబ్దము లన్నియు స్త్రీసమముల యగును. కావున స్త్రీవాచకంబు లనుపదములను దీసివేసినను బాధలే దనుట (76) యుచితముగా నున్నది. సామికాన, అన్నలా మున్నగుచోట్ల స్త్రీవాచకములు గాని స్త్రీసమములపై నివి గలవు. కావున స్త్రీసమశబ్ద ముంచి స్త్రీవాచకములను దొలఁ గింపనగు ననుట యుక్తమే.

www.mohanpublications.com

ఘం. స్త్రీసమములను వేఱుగాఁ బేర్కొనుట స్త్రీవాచకములు కానిస్త్రీసమముల కీకార్య మరుదుగా నగు నని వ్యాకర్తయభిప్రాయ (45) మని సమర్థించినది. కాని 'కానంబడియెడి' ననుటచే నివి యగుట క్వాచిత్కమే యనియు నదియుఁ బ్రయోగానుసారముగనే గ్రహింపవలె ననియు సూత్రాభిప్రాయ మగుచున్నది.

సూత్రమునందు దేశ్యము లనుటయు సరిగా లేదు. కు.పం. 'క్వచి దామన్త్రణే కానో వైకృతా త్పరతో మతః – అని కారిక. సూత్రంబున సమేతరం బని చెప్పి యుండిన మేలు. సామి వైకృత మగునే కాని దేశ్యము కా (40) దను టుచితముగా నున్నది. వికృతి యన సంస్కృతసమేతర మని సూరి యొకచోఁ (తత్స. 46) బేర్కొనె. అట్టియపుడు వైకృత మన్నను సంస్కృతసమేతర మెల్ల వి.వి. ననుసరించి గ్రహించునవకాశ మున్నది. ప్రౌఢవ్యాకర్త దేశ్య మనుదానిని గూడ నచ్చతెనుఁ గనునర్థముననే ప్రయోగించియుండు. కాని దేశ్యపదము ప్రాకృతసమ తద్భవములను దెలుపుట పొసఁగునా? కోటపేఁటలు సూరి దేశ్యము లనుటను విమర్శించుటకుఁ గాదా యీతఁడు కోటపేఁటలు వైకృతము లని సూత్రించెను. శ.ర.లో వైకృతదేశ్యములను భిన్నములుగా సంకేతించియు నుండెను గదా. కావున నిట దేశ్యశబ్దము వైకృతములను (అనఁగాఁ బ్రాకృతసమతద్భవములను) బోధింపఁ జాలదు.

స్త్రీసమక్లీబసమసంజ్ఞలను బ్రౌఢ. సంస్కృతసమాచ్ఛికసాధారణముగ భావించెను. (సమా. 33) కానీ సూరి వాని నాచ్ఛికములవిషయముననే ప్రయోగించెను. చింతామణియందును స్త్రీసమక్లీబసమశబ్దము లాచ్ఛికశబ్దముల విషయముననే ప్రయుక్త మవుటను గమనింపవచ్చును. దాని ననుసరింపఁగా స్త్రీసమంబులపై నన్నమాత్రముననే యిది యాచ్ఛికశబ్దములపైనే యగు నని స్పష్ట మగును. కావున 'సంస్కృతసమేతరములం' దని సూత్రమునఁ బ్రత్యేకముగాఁ జెప్పనవసరమును లేదు. కావున 'దేశ్యంబులన్' అనుదళము తొలఁగించినఁ జాలును.

ఓరి నీచుకాన (ప్రబోధ. 3. 316), ఓసి గయాళికాన (శుక. 2. 379) ఓ వెట్టికాన (కువల. 2. 38) (సూ.ని.) అనురీతిప్రయోగములంబట్టి ఓశబ్ద మగునపుడు సైతము 'కాన' వచ్చుట గల దని స్పష్ట మగుచున్నది. రో – శబ్దము ఓ శబ్దము రానపుడే యగును. కాన శబ్ద మోశబ్ద మైనపుడును, గానపుడును నగుచున్నది. అట్టియెడల

www.mohanpublications.com
నీభేదము గుర్తింపమిచేతనే ప్రౌఢ. రో–శబ్దం బొండు అని యచ్చుటను, కానశబ్దం బొండు అని యిచ్చుటను సామాన్యముగనే చెప్పె నని గుర్తింపఁదగును. శ.ర.లో ఓశబ్దము వచ్చినపుడు కాన యగుట నీతఁ డుదాహరింపలేదు. కాఁగాఁ బూర్వసూత్రమున 'ఓ శబ్దము లేనిచో' అనుదళమును జేర్చిన (యిట నట్లు చేర్పుకున్నను) ఈ భేదము సాధ్య మయియుండెడి దనవచ్చును.

ఆచ్ఛికములపైనే యగు నని భావించుటచేత 'పాపజాతికాన' యనునది విచార్య మని ప్రౌఢ.పేర్కొనెను. దీనిం గూర్చి సుబో. 'ఒకకవి ప్రయోగించిన వానిలో నొకటి ప్రామాణిక మై యిం కొకటి తద్వ్యతిరిక్త మగుట 'వింత' (60) అనుట యుచితముగా లేదు. కొన్ని సాధువు లైన మాత్రమున నాకవి ప్రయోగించిన వెల్ల సాధువులే యనవలె ననుట కుదురదు. ఒకటి దుష్ట మైనయెడల నాకవి కావ్య మెల్ల దుష్టమే యని నిర్ణయింపఁదగునా? కఱకంఠుఁ డనుదానింబట్టి నన్నయ భారత మెల్ల ననింద్యగ్రామ్య మన్న నె ట్లుండును?

దీనికయి సుబో. 'దేశ్యంబుల' అనుపదమును విడిచినచో నీప్రయోగము లన్నియు సాధ్యము లగు (61) నన్నది. పారిజాతికానా కన్నులు దెఱవనివాని (సారంగ.3.216) అనునయ్యది చిత్రాంగిని బోధించుచున్నది. కావున నిట్టియెడల స్త్రీవాచక మనుదళము సార్థక మగును. ఇది స్త్రీసమము గాదు గదా. కానీ 'అల' యొక్కటి దీర్ఘాంత మగుటను సూత్రకర్త చూపెను. పాపజాతికానా కన్నులు దెఱవని అనుచో ముద్రితప్రతులందు 'కాన' దీర్ఘాంతమె యైయున్నది. కాని కొన్ని ప్రతులం దీ 'కాన' లే దట. (వావిళ్ల.186 పుట) ఉన్నపక్షము నాశ్రయించినపుడే 'దేశ్యంబుల' ననుదళ మనవసర మగును. అపుడు దీర్ఘాంతతను గూడ విధింపవలె.

అది య ట్లుండఁగా సూ.ని. ఓరి నీచుకాన (ప్రబోధ.3.38) అని చూపినది. ఇందు నీచు అనునది సంస్కృతసమమే. పైఁగా నీయది స్త్రీవాచకము గానీ స్త్రీసమము గానీ కాదు. ఇది గూడ సాధింపవలె నన్న నేమి చేయవలె.

ఇంకను సూత్రకర్త 'యేకవచనంబున' అని పేర్కొనెను. సూ.ని. మద్వ్యభి చారులారకాన, దురాచారులారకాన (వరాహ.5.52) అనుచో బహువచనము నారగాగమాంతము పైని కాన ప్రయోగమును జూపినది. ఇదియు సాధింపఁ దగునే కదా.

www.mohanpublications.com

అట్టియెడ సూత్ర మెల్ల మార్పవలసియుండును.

కాఁగాఁ బ్రాచుర్యము ననుసరించి స్త్రీసమములపైనే సూత్రించినను గొండొకచో దీని కతిచారము గల దని వివరించుట యుక్తముగా నుండు నని తోఁచుచున్నది.

ఈసూత్రము కాన, అల అనురెంటిని బేర్కొనుచున్నది. కాన పూర్వప్రసిద్ధము నైయున్నది. అల వివాదాస్పద మైయున్నది.

సూత్రకర్త చూపినలక్ష్యములలో 'అక్కల కన్యకాత్వము' అనుచోట 'అక్కట కన్యకాత్వ మిటు లాఱడివోవ' ననుపాఠ మున్నందునను అక్కట అని యున్నను నర్థస్ఫూర్తికి గాని ఛందస్సునకు గాని భంగము కలుగనందునను కవిప్రయుక్త మిద్ది యని నిశ్చయింప నవకాశము లే (61) దన్నది సుబో. ఛందోభంగము లే దనురీతికారణముచే నిది యంగీకార్య మనుటకు వీలు లేదు. కానీ అక్కట యనుపాఠ మర్థస్ఫూర్తిలో మిక్కిలి యుచితముగ నుండుటచే గ్రాహ్య మనఁదగు. ల–ట వర్ణములు నేఁటిపద్ధతిలో లేఖనమున మిక్కిలి సామ్యమును గలిగియున్నవి గూడ. ఏ దే మైనను బాఠాంతర ముండుటంబట్టి యిది బల మైనయాధారము గా దని మాత్రము చెప్పక తప్పదు.

అమ్మలక్క లని యనుద్వితీయోదాహృతిలో అమ్మ+అల, అక్క+అల అనుచో స్త్రీవాచకము గాన సంధి రా దని కు.పం. (40) పేర్కొన్నది. కానీ బాలవ్యాకర్త 'ఆధునికకృతులందుఁ గల వని చెప్పెను గావున నాసంధి యంతగా విరుద్ధము గాకపోవచ్చు. అమ్మల+అక్కల అనుచో సంబోధనమందలియకారమునకు సంధి కా వీలు లే దని సుబో. పేర్కొన్నది (61). సర్వ. (277) ఈయభిప్రాయమును విమర్శించుచుఁ దత్త్వ. అమ్మల, అక్కల, అన్నల – అనునవి సంబోధనాంతములకు సంధి నిషేధింపఁబడెను గాని సంబోధనార్థకములకుఁ గా (77) దన్నది. ఈ భేదము స్పష్టము గాకున్నది. అక్క అనుదానిపై అల యనునది సంబోధమునందే యైనది. కావునఁ దదంతము సంబోధనాంతము కా నభ్యంతర మేమి? అట్లు గా దని సంధి ప్రాప్తించు నందము. అమ్మ లక్క లని యనుటతోపాటు అమ్మల యక్కల యని యనుసంధ్యభావరూపాంతరము నుండునా? బహుళగ్రహణముచే సంధి నిత్య మనవలెను. ఈపద్ధతి సరి గాదు. ఇంకను సుబోధినియే యంతకు ముందు భావించినట్లు ఉదాహరణసామర్థ్యముచే సంధి నిత్య మనుట కొంత నయము. కానీ యిదియు సరి యైనలక్ష్యము గాదు.

www.mohanpublications.com

'అమ్మలు+అక్కలు–అని' అను సర్వ. చేసినవిభాగ ముచితమె. (277) (చూ.బా.సూ.) వావిళ్ల. వ్యాఖ్యయం దిట్లే విభక్తము. (అము.122)

ఇంక వీనిలో 'అన్నలా యని' యనునది యొక్కటి యించుక యాధార మనఁ దగియున్నది. శ.ర., సూ.ని. అల యవ్యయముగాఁ బేర్కొన్నవి. ఇవి తప్ప నిం కొకలక్ష్యము చూపలేదు. అన్నలా యన్నది సయితము మార్గాంతరమున సాధింపఁ దగినది (చూ.బా.సూ.) సర్వ. (279)

సంబోధనంబునం బదంబుతుదియకారేకారములకు దీర్ఘ మగుట కవకాశ మెట్లును గలదు. కావున అల దీర్ఘాంతత ప్రత్యేకముగా విధింప నక్కఱ లేదు.

కాఁగా 'అల' కుఁ బ్రబలము లైనప్రయోగాంతరములు దొరకినం గాని విధానము సార్థకముగా గుర్తింప నవకాశము చాల దని గుర్తింపనగును.

## ఇగా

**22. తెనుఁగునం గొన్ని తత్సమదేశ్యశబ్దములకంటెం బరంబుగ నేకవచనంబున నీచత్వద్యోతకం బయి యిగా యనునొక్కశబ్దంబును దానిపై డువర్ణకాదులునుం జూపట్టెడి. సంబోధనంబున డువర్ణకంబు చూపట్టదు. తుదిదీర్ఘమునకు హ్రస్వము వైకల్పికము.**

ఆంధ్రభాషలోఁ గొన్ని తత్సమదేశ్యశబ్దములకుఁ బై నేకత్వమున 'ఇగా' అను శబ్ద మగును. తత్సమదేశ్యము లనుటచే బాల. ననుసరించి తద్భవములు గ్రహింపఁ బడ వని నిర్ణయింపవలె. కాని ప్రౌఢ. 'దేశ్య' మనుదాని నాచ్ఛిక (సంస్కృత సమేతర) మనునర్థమునఁ బ్రయోగించుచుండుట గానవచ్చును. (శబ్ద.15) దీనివలనఁ బ్రాకృతసమము, తత్సమశబ్దముచేతను, దేశ్య(ఆచ్ఛిక)శబ్దముచేతను గ్రహింపఁబడి పునరుక్త మవుచున్నది. ఏ మైనఁ దద్భవములయందును 'ఇగా' కావచ్చు. డువర్ణకాదులు ఇగాపై వచ్చును. బాలిగాఁడు, చిట్టిగాఁడు. డువర్ణకాదు లనుటచేత బాలిగానిచేతన్ ఇత్యాదులలో నిగాగమాదులు గ్రాహ్యము లన్నమాట. బాలిగా అనునది యనుదంత మగుడుమంతము గావున నిగాగమము నిత్యముగనే వచ్చును. (బాల.తత్స.2. చూ.బా.సూ.) కావున బాలిగాచేతన్ – అనురీతిరూపము లుండవు.

www.mohanpublications.com

సంబోధనములో దీనికి డు ఌండదు. బాలిగా. హ్రస్వము వికల్పముగా నగును. బాలిగ.

సూత్రమునందలి కొన్నిదోషములను వ్యాఖ్యలు గుర్తించినవి. తత్త్వ. ఏక వచనము, ద్వివచనము అనుపదము లాయాప్రత్యయములనే బోధించు ననియు ఇగా ఏకవచనప్రత్యయము గాదు గావున ఏకవచనము అనునది యేకత్వసంఖ్యను బోధించునపు డనునర్థముననే సూత్రమునఁ బ్రయుక్త మయ్యె ననియుఁ బేర్కొన్నది (85) (ఘం. 52) (సర్వ. 275) వి.వి. 'బహుతా త్వత్ర నేష్యతే' యన్నది. ఆయర్థ మీసూత్రమున వేఱుగా సంగ్రహింపఁబడలేదు.

కావున 'నేకత్వంబున' నని చెప్పుటయే యుక్తము. ఇగా శబ్ద మనుటం గూర్చి సర్వ. 'శబ్ద మని యనగా పదము అని యర్థము కానిమాట వాస్తవమే' అపదము అనుఅర్థము కూడ దానికి లేదు. కావున బాల+ఇగా – అను స్థలమునందు సంధి కావలసినయవసరము లేదు. పైగా తత్సమములకు సంధి నిషిద్ధము కావున ఇట్టియెడల సంధి జరుగవలయు ననిన మీది ఇగా అనుదానిని ప్రత్యయముగా గాని ఆగమముగా గాని విధించిన బాగుండెడిది (275) అన్నది.

ఇగా అనునది సుబంతము గాని తిఙంతము కాని కాకపోవుటచే నపదము. అపద మని ప్రత్యేకముగాఁ జెప్పనవసరము లేదు. అర్థ+ఇంచు – అర్థించు. అని యైనట్లు బాల+ఇగా – బాలిగా అని యగుటలో నిబ్బందియే లేదు. అట సంధి అపదాదిస్వరంబు పరం బగునపు డనియె కాని ప్రత్యయాగమాదిస్వరము పర మగునపు డనలేదు గదా. కాఁగా నిట 'నత్తునకు సంధి' అనుసూత్రమును బ్రస్తావింపవలసినయవసరము లేదు. బాల అనుప్రాతిపదికము తత్సమ మనుటకు వీలు లేదు. తత్సమ మగునకారమునకే సంధి లే దన సంస్కృతాకారమునకు లేదు గదా యని యావ్యాఖ్యయభిప్రాయమును సమన్వయించుకొనవలెను.

అయినను సూత్రకర్త ఇగా ఆగమ మనఁదగు ననుట యుక్తమే. (తత్త్వ. 86) సర్వ. 'నీచత్వమునకే కాక మైత్రీవాత్సల్యాదులయందు ఇగా అని కలుగవచ్చును. కావున నీచత్వము అనుదానిని తక్కినవానికి ఉపలక్షకముగా గ్రహింపవలయు (275) నన్నది. గోపాలిగ ర మ్మటంచు కొడుకుం బిలిచెన్ (కవిశి.) ఇత్యాదులలో వాత్సల్యాద్యర్థములే గలవు. కావున స్పష్టముగా 'నీచత్వాదిద్యోతకం బయి' యనుట యుక్త మని చెప్పవచ్చును.

www.mohanpublications.com

తత్త్వ. 'డువర్ణకంబు చూపట్టదు అనుచోట లోపించు నని యర్థము చెప్పవలయును గాని రాదు అని చెప్పరాదు. ప్రత్యయము రానిచోఁ బదము కాకపోవుటచేఁ బ్రయోగార్హము కాకపోవును. చూపట్టకపోవుట యనగా గాన రాకుండుట, అనగా లోపించుటయే యగును. అదర్శనం లోపః అని వైయాకరణుల వాక్య (86) మన్నది. దీనివలన సుగమ. 'సంబోధనమున డుప్రత్యయము చేరదు (51) అనుట యసంగత మని స్పష్టము. రామ, రామా యనుచో సూరి చూపిన ప్రక్రియ పదత్వహాని లేకుండుటకే కదా.

'చూపట్ట' దనుదానికి 'అదర్శనం లోపః' అనుదాని ననుసరించి లోపించుట యని యర్థము చేయ నవకాశము లేకపోలేదు. కానీ యంతకు ముందు డువర్ణకాదులు చూపట్టెడి ననుచో విభక్తిప్రత్యయములు చేరు (తత్త్వ. 85) ననియే యర్థ మయినపు డిట 'చూపట్ట' దనుటలో డువర్ణకము చేర దనియే చెప్పవలసివచ్చు ననుట సక్రమము. కావున 'చూపట్ట' దనుటకంటె 'లోపించు' ననుట స్పష్టముగను సముచితముగను నుండును. ఇంకను డువర్ణకాదులు చూపట్టెడి, డువర్ణకంబు చూపట్టదు' అనుస్థలములలో 'డుజాదులు చూపట్టెడి. డుజ్వర్ణకంబు చూపట్ట' దని చెప్పుట కొంత యుక్తము. బిందువుతో వచ్చుటయు బిందువుతో లోపించుటయు జిత్త్వముచే సాధింపఁబడియుండెడిది గదా.

ఇంకను దత్త్వ. 'దీర్ఘంబునకు హ్రస్వం బగు' ననుటం గూర్చి యి ట్లన్నది. 'దీర్ఘము హ్రస్వ మన్నశబ్దములు దీర్ఘాక్షరము హ్రస్వాక్షరము అనునర్థము గలవి. ఇవి ధర్మివాచకములు గాని ధర్మవాచకములు గావు. కావున దీర్ఘంబు హ్రస్వం బగు నని కాని, దీర్ఘత్వమునకు హ్రస్వత్వము వచ్చు నని కాని, దీర్ఘమునకు బదులు అనగా దీర్ఘా క్షరస్థానమున హ్రస్వము వచ్చు నని కాని యుండవలయును. ఇచట బదులుగా అనుదాని నధ్యాహారము చేసికొని దీర్ఘమునకు బదులుగా హ్రస్వము వచ్చు నని యర్థము చేయవలసియున్నది. దీర్ఘాణాం హ్రస్వః – ఇత్యాదులందు దీర్ఘాక్షరములస్థానమున హ్రస్వము వచ్చు నని యర్థము (86) అని చర్చించినది. దీర్ఘాణాం హ్రస్వః అనుచోటవలె 'దీర్ఘంబునకు హ్రస్వంబు' అనునీసూత్రస్థలమునను దీర్ఘా క్షరముస్థానమున హ్రస్వాక్షరము వచ్చు నని యర్థము చేయఁదగును. స్థానమున నని యర్థ మిచ్చుటకు 'దీర్ఘాణా' మ్మనుచోటవలె 'దీర్ఘంబు నకు' నని యిచ్చుటను షష్ఠి కలదు గదా. 'నామంబులతుదిదీర్ఘంబునకు హ్రస్వం

www.mohanpublications.com
బగు' నని సూరియుఁ జెప్పెను. కాఁగా బదులుగా అనున దధ్యాహారము చేయ నక్కఱ లే దనియు 'దీర్ఘంబునకు' అనుచోటిషష్ఠిచేతనే తత్స్థానమున ననునర్థము సిద్ధ మవుచున్న దనియు గ్రహింపనవును. దీర్ఘత్వమునకు హ్రస్వత్వము చెప్పుటకంటె దీర్ఘమునకు హ్రస్వ మగు నని చెప్పుట యుచితము గదా.

ఘం. 'సూత్రమున తత్సమశబ్దమునకుఁ బరముగా ఇగా అగు ననుట సరి కాదు. బాల, గోపాల అనునవి సంస్కృతశబ్దములు గాని తత్సమశబ్దములు గావు (52) అన్నది. ఇది యుక్తము. 'సంస్కృతనామంబు' సంబుద్ధిడుఙు ఇత్యాదిగనే సూరియు వ్యవహరించియున్నాఁడు గదా.

వ్యాఖ్యలు పేర్కొన్నయివియే కాక యింకను సూత్రరచనలో కొన్ని లొసుగులు గానవచ్చుచున్నవి.

'డువర్ణకాదులు కానంబడియెడి' ననుటచే నిక్కార్యము మహత్త్వమునందే యగుచున్న దనుట స్పష్టము. కాని సూత్రమునం దాదళము లేదు. అట్లు చెప్పకుండుటవలన మహదమహదర్థములు రెండింట నీరూపములు గావలసి వచ్చును.

'తెనుఁగున' నునుదళమున కీసూత్రమున నెట్టిప్రయోజనము గానరాదు. సంస్కృతసమాచ్ఛికములు రెండును గ్రహింపఁబడునపుడు వానిని బ్రత్యేకముగా నిర్దేశింపవలసినయవసరమును లేదు. కాఁగా మహత్పుంలింగంబు లగు నామంబులకుం గొన్నింటి కేకత్వమున నీచత్వాద్యర్థంబులం దిగా యంతాగమం బగు' నని సూత్రించిన యుక్తముగా నుండు నేమో.

మహత్పులింగంబుల కని పేర్కొనుచో డుఙాదులు సామాన్యముగనే సిద్ధించును. కావున దానిపై 'డువర్ణకాదులు చూపట్టెడి' నని ప్రత్యేకముగాఁ జెప్పవలసిన యవసరము లేదు.

ఇగా యనునది నామమున కాగమముగాఁ జెప్పినఁ బ్రాతిపదికావయవమే యవును గదా. కావునఁ బ్రథమాదివిభక్తు లగుటలో విశేష మేమియు లేదు. ఇగా యనుదీర్ఘాంతనిర్దేశముచే నామంబులతుదిదీర్ఘంబునకు హ్రస్వం బగు ననుదానిచే హ్రస్వము వచ్చు ననియు శంకింప నక్కఱ లేదు. అత్వము లేదు గాన నుత్వప్రసక్తియు లేదు. 'కోపగాఁడు' కలదు గదా.

www.mohanpublications.com

బాలిగాఁడు, బాలుఁడు అనుద్వైరూప్య మున్నది. చిట్టిగాఁడు అనుచో జిట్టిఁ డనురూపము లేదు. నీచత్వాద్యర్థవివక్షయందుఁ బుంలింగతుల్య మగు ననఁ దగును.

చిట్టిగానిని అనుచోటవలెనే బాలిగానిని అనుచోఁ గూడ అనుదంతం బగు (బాల.తత్స) అనుదానిచేత నిగాగమము నిత్యమే (బా.సూ.)

సంబోధనంబున డుఙు చూపట్ట దనుటవలన డుఙు లేకపోవుట నిత్య మని యర్థము. నామన్త్రణే డుఙ్ అను వి.వి.లక్షణముచే చిట్టిగాఁడా యనురీతి డుఙు లోపింపనిరూపములే సాధువు లని నిర్ణయింపవలసియున్నది. సూత్రకర్తయు నిట్టి వుదాహరింపలేదు. కానీ యివి యసాధువులా? ఇది కృతోత్కము గాదు గావున డుఙ్లోపవిధాన మవసరమే. కానీ వికల్ప మనుట యుచిత మేమో. ఏల యన వి.వి. నామన్త్రణే డుఙ్ అన్నట్లుగనే హ్రస్వః స్యా త్తనియుఁ జెప్పెను. అనఁ గా హ్రస్వమును నిత్యమే యనవలెను గదా. అయినను నీవ్యాకర్త హ్రస్వంబు వైకల్పికం బనియే చెప్పెను. దీనికిఁ బ్రయోగప్రమాణమా, యేదియుఁ జూపలేదు. వెదుకవలసియేయున్నది.

కాఁగా 'సంబుద్ధిడుఙునకు లోపంబును లోపం బగుచోఁ దుదిదీర్ఘంబునకు హ్రస్వంబును వైకల్పికంబు'గాఁ జెప్పుట యుచితముగా నుండు నని తోఁచుచున్నది. అగుచో ననుటచే డుఙ్లోప మవునపుడు మాత్రమే హ్రస్వ మగును. కావున బాలిగఁ డా యనురీతిరూపము లుండనేరవు.

ఇట సర్వ. కొన్నియెడల నీచత్వాదిద్యోతక మై గా యని మాత్రమె వచ్చుటయు గలదు. కృష్ణగాఁడు బాబుగాఁడు – మతుబర్థమునందలి కాప్రత్యయమునకు ముందును కొన్నియెడల ఇగాగమము కలదు. పాలు+కా+డు పాలిగాఁడు (275) అన్నది.

గా యన్నది పూర్తిగా వ్యవహారమునందు మాత్రమే యుండుటయు, నందును నప్రసిద్ధ మవుటంబట్టియు లక్షణబద్ధము చేసియుండకపోవచ్చును. ఇగా యనుదానికి సయితము కవిప్రయోగములు చూపలేదు. ప్రయోగములు గానరాలేదా? అహోబలుఁడు చూపిన గోపాలిగాఁడు అనుప్రయోగమే యిటఁ బ్రమాణ మగులక్ష్య మని తోఁచును. గోపాలిగాఁడు అనునది సూత్రకర్త చూపెను.

www.mohanpublications.com
వఝులవారు నట నీప్రయోగమే చూపిరి. అది యహోబలకృతము. వి.వి. లక్షణమున కుదాహరణముగా నేర్పడినది. కాని కావ్యప్రయుక్తము కాదు. అయినను వి.వి. పేర్కొన్న దన్నుయుద్దేశ్యముతో నిగా యనుదానిని ప్రౌఢ. చెప్పినదా'? ఆలోచింపవలెను. ప్రయోగము లెక్కడ నే దొరకునేమో వెదుకవలెను.

పాలిగాఁ డనుదానిని శ.ర., సూ.ని. చూపలేదు. పాలివాఁడు (భాగస్థుఁడు) – అని యున్నది. అది యన్యథా సిద్ధము.

## ఇయ – ఇత్వలోపము

**49. ముత్తియశబ్దేతరంబులయందును దఱచుగ నిత్వలోపంబు గానంబడియెడి.**

ముత్తియశబ్దమునందే కాక యితరశబ్దములందును దఱచుగా నిత్వము లోపించుచున్న దని సూత్రమునర్థము.

బాల.అచ్చి.23 సూత్రమున సూరి 'ముత్తియశబ్దమునందు మాత్రమే యిత్వలోపము గల దని యితరములందు మృగ్య మనుటచేఁ బ్రౌఢ. అట్టివి కనఁబడుచున్న వని స్పష్టము చేసెను. అనఁగా సూరి వివరణమున కిది సవరింపు అన్నమాట. కాఁగా సర్వ. 'ప్రౌఢవ్యాకర్త అన్యత్వమునకు లక్ష్యములను చూపి బహుళవిధి కనుకూలముగా బాలవ్యాకరణమును పూరించె నని యనవచ్చును. (298) అనుట యసమంజసము. సూరి యట నట్లు వివరింప కున్నచో నీప్రౌఢ.సూత్రము (అస లి ట్లుండెడిది కాదు కాని) వివరణమే యైయుండెడిది.

నెయ్యంపుఁగన్యకలను అనుచో నిత్వము లోపించినది. ఇది సంస్కృతసమ మగు 'కన్య' కా దనియు వైకృత మనియుఁ దెలియుటకై సూత్రకర్త శ.ర. చూడు మనుచున్నాఁడు. (కన్య – ఉభ – కొంద ఱిది తత్సమముగనే సమన్వయింపఁ జూతురు. కాని క్రొత్త యనుప్రకృతిభిన్నార్థమునుబట్టి యిది వైకృత మని శ.ర. అభిప్రాయము. తత్త్వ. దీనిని విమర్శించుచు 'వికృతియందే యర్థభేదము రావలయు నసునియమము లేదు. తత్సమములకును దెనుఁగులో లాక్షణికార్థము వచ్చుట గలదు. అనుమానము మున్నగుతత్సమశబ్దములు సంస్కృతమునఁ బ్రమాణ విశేషవాచకము లయ్యును దెనుఁగున సందేహాద్యర్థకములుగా వాడబడుట ప్రచురముగా నున్నది. అందుచే నప్రౌఢ మనునర్థము వచ్చుటకు దత్సమ మన్నను

www.mohanpublications.com
బాధ లేదు (123) అన్నది. శ.ర. సందేహ మనునర్థమును జూపి దీని నీయర్థమునఁ గొందఱు దేశ్య మని చెప్పియున్నా రన్నది. కాని తాను మాత్రము సంస్కృత సమముగానే చూపినది. కావున నీతత్త్వ. అభిప్రాయము యుక్తమే యననగు.

ఈశబ్దమును గూర్చి సర్వ. 'కన్య – – తత్సమము. దానికిని కలను అను ఆచ్ఛికశబ్దమునకును మిశ్రసమాసము కలిగినది. అది సాధువే (297) అన్నది. దీనినిబట్టియే కాఁబోలును తత్త్వ. 'స్త్రీసమములకును గర్మధారయమునఁ బూర్వ పదముగాఁ బ్రవేశము శాస్త్రీయమే యని యట్లు తలంచియుందు రనియు, నట్టిసమాసములు లే వనియు, సూరి యుదాహరింపలే దనియు, న ట్లయిన ఉత్తమకూతు రిత్యాదులు సాధువులు కావలె ననియుఁ, గావున నీయది వైకృత మనుటయే యెప్పు ననియుఁ (123) బేర్కొన్నది.

బాల.నుబట్టి యీసమాసము కుదురుపడు ననియే యీవ్యాఖ్య తలంచి నట్లున్నది. కన్య అనునది స్త్రీసమ మగు నని తలంచుటకు సంస్కృతసమ మగు కన్య స్త్రీలింగమే కాని స్త్రీసమము కాదు. సంస్కృతసమములను స్త్రీసమములుగా వ్యవహరింపరా దని సర్వ. ఒకచో (270) తలఁచినది. అ ట్లయ్యు నిట నిది తత్సమ మనియు స్త్రీసమ మనియుఁ దలంచుట విరుద్ధము. స్త్రీసమము గా దనియే సర్వ. తలంచె నన్న నిది త్రికముగంతధాతుజవిశేషణములలో నేదియుఁ గాదు. కావున సమాసమే కుదురదు. కావున నిట్టి'ఉత్తమకూఁతురు'వంటి సమాసములు బాలవ్యాకరణసిద్ధములు గావు. అందుకే బాలవ్యాకర్త యట్టివాని నుదాహరింపలేదు. సమాస మనుటకే వీలు లేదు. కావున మిశ్రసమాస మనురీతిని జెప్పుటయుఁ బొరపాటే. ప్రౌఢవ్యాకర్త సంస్కృతసమములను గూడ స్త్రీసమములుగా భావించినవాఁడు గావున సమాసము గుదురు ననియే తలంచె నేమో. లేక నిఘంటువులో సమాసముప్రసంగము చేయ నేల యని మానెనో. లేకున్న సమాసము కుదురకపోవుటయు నిది వైకృత మనుట కొకకారణముగాఁ జూపెడివాఁ డే యనిపించు.

ఇట సమాసము గుదురవలయు నన్న కన్యశబ్దము స్త్రీసమము గావలె. అనఁగా నాచ్ఛికము గావలె. అందుకై కన్నియశబ్దమునం దిత్వము లోపించిన దనవలె.

కానీ సమాస మగుటనుబట్టి వైకృత మని నిర్ణయింపవలెనా? వైకృత మనుట

www.mohanpublications.com
కిది తప్పు నిం కొక్కయాధారము గానరాదు. ఆం.భా. 'కన్యాభిధానంబు కన్నె కన్నియ కన్య యనుమూఁడుపేళ్లచే నమరియుండు' (2 కాం. 106) నన్నది. కాని యిది యెంతవఱకుఁ బ్రమాణమో నిర్ణయింపరాదు. సూ.ని. దీని కిది తప్పు మఱి యొకయాధారము చూపలేదు. ఇతరము లగునచ్చతెనుఁగునిఘంటువులలోఁ గానరాదు. అచ్చతెనుఁగుకావ్యములందును నీయది ప్రయుక్త మైనట్లు గానరాదు. అర్థభేదమునుబట్టి వైకృత మనవలయు నన్న శ.ర. క్రొత్త యనునాయర్థవిశేషము సాధారణముగాఁ బేర్కొనెనే కాని ప్రయోగము చూపలే దీసూరనమాట తప్పు. సూ.ని. ఇటఁ గ్రొత్త యనునర్థమును గాక ప్రథమము, మొదటిది, యనునర్థ మిచ్చినది. అహోబలుఁడు కన్నియ – కన్నె – కన్య యని యిత్వలోప మయిన దనెను. 'రాఘవపక్షే తు కన్యకలనన అప్రౌఢయుద్ధ ఇత్యర్థః. కన్య శబ్ద స్యాత్ర లాక్షణికత్వమ్' అనఁగా నాచ్ఛిక మగుకన్యశబ్దమును లక్షణచేతనే యప్రౌఢ మనునర్థ మిచ్చు నన్నమాట. వైకృత మన్నను నిట్టియవసరము లే దని శ.ర. లేనిచో లక్షణ ననుసరించి సంస్కృతసమకన్యశబ్దమే ప్రయుక్త మయ్యె ననవచ్చును గదా. ఈసూరనప్రయోగ మొం డాధారము చేసికొని కన్యశబ్ద మాచ్ఛిక మని నిర్ణయింపవలసినయవసరము గానరాదు.

నిజమున కిది సంస్కృతసమ మన్న సమాసము కుదురనేర దన్న దొక్కటే యిబ్బంది. అంతె గదా. అస లిది సమాసమే కా దందము. నష్ట మేమి? బల్లిదుఁ డు రావణుఁడు, పెక్కులు మాటలు అన్నట్లుగా కన్యకలనన్ బాల.కార.29 చే బహుళ మగుటచే భవత్యర్థ మనుప్రయుక్తము గాకపోవచ్చును గదా. ఆద్యుఁడు హిరణ్యగర్భునందు అన్నట్లుగా కన్యకలనన్ – అని ప్రయోగించుట విరుద్ధము గానేరదు. దీనిని గర్మధారయముగాఁ దలఁప నవసరము లే దనియే సూరియుఁ దలంచె నేమో. లేకున్న నహోబలుఁడు కన్యశబ్దము నిటఁ జూపియుండఁగా ముత్తియశబ్దమునందు మాత్రమే యిత్వ లోప మని యేల చెప్పును. కానీ సూరి తద్భవములందు లఘురేఫము లే దన్నట్లే యివియు గ్రహింపలే దేమో. మృగ్య మనెనే. సూరియభిప్రాయము స్పష్టము గాదు.

కావునఁ బ్రబలప్రమాణము దొరకునంతవఱకుఁ గన్యశబ్దమును సంస్కృత సమ మనియే పేర్కొనుట యుచిత మని నిర్ణయింపఁదగును.

దివ్వియ – దివ్య. దివ్వెఅపు బువ్వు అనునది ప్రమాణమే. తత్స. దివ్వియ

www.mohanpublications.com
నార్ప్రుబు వ్వని యున్నను బాధ లేదు. యతిప్రాసాదిస్థలము గా (124) దన్నది. యతిప్రాసాదిగతము గా దని దిద్దఁజూచుట యుచితము గానేరదు. (తెలుఁగు ఛందమున యతిప్రాసలవైశిష్ట్య మెంతయు మేలు చేసినది. లేకున్నఁ గావ్యము లింక నెంతటి మార్పులకు లోనయ్యేడివో.) యతిప్రాసాదిగతములను బ్రబలము లనఁదగును. కానీ యీశబ్దము విలక్షణముగా నుండుట యథార్థము.

'పళ్యం బిడినారు పంకజదళాక్షు' లనుచో నిది యతినిబట్టి ప్రబలప్రమాణ మైయున్నది.

కళ్యాల పదిలంబు గాని – దీనిని కళ్లియముల పదిలంబు గాని అని దిద్దవచ్చు నన్నది తత్త్వ. ఇట గణభంగమును ఘం. స్పష్టము చేసె. (314) తత్త్వ. కళ్లేల పదిలంబు గాని – అని సంస్కరించుకొనఁదగును. (కళ్లేల దెగిసృక్వముల). వీద్యము.

మొత్తముమీఁద నిత్వలోపము ముత్తియేతరములందుఁ గల దనుటను దప్పక యంగీకరింపవలసియున్నది.

కానీ సూత్రరచనమున నీతఁడు కొంత తొందరపడినట్లు తోఁచుచున్నది. సూరి మృగ్యము – ముత్తియశబ్దంబునందు మాత్ర మనుటచే నీసూత్రకర్త 'తఱచుగాఁ గానంబడియెడి' నన్న ట్లున్నది. కాని తఱచుగా ననునది యిట నన్వర్థము కాదు.

పళ్లెము – పళ్లియమువంటిరూపములే ప్రసిద్ధములు, తఱుచుగ నుండు నని పళ్యమువంటిరూపము లరు దనక తప్పదు. ఇత్వలోపము తఱచుగా గానంబడియెడి నన్న లోపము లేనిరూపము లరుదుగా మాత్రమే యుండవలయును. కానీ యది లక్ష్యానుగుణము కా దనక తప్పకున్నది. తఱచుగా ననరాదు.

'ముత్తియేతరశబ్దంబులందును నిత్వలోపంబు చూపట్టెడి' నని యితరస్థలము లందువలెఁ జెప్పిన బాగుండెడిది.

## చేయి లోనగునవి – హ్రస్వద్విత్వాలు

**105. ఔపవిభక్తి కాంతంబు లగు చేయి నేయి లో నగుశబ్దంబులయాద్యచ్చునకు హ్రస్వంబును మీఁదిహల్లునకు ద్విత్వంబును బ్రథమైకవచనంబునందు వైకల్పికంబుగ నగు.**

www.mohanpublications.com

ఔపవిభక్తికము లయిన చేయి మొద లగుశబ్దముల మొదటిదీర్ఘమునకు హ్రస్వమును, మీఁదిహల్లునకు ద్విత్వమును బ్రథమావిభక్తి యేకవచనమందు మాత్రము వికల్పముగా వచ్చును.

చేయి – హ్రస్వము వచ్చిన – చెయి. ద్విత్వము వచ్చిన, మొదటిదీర్ఘమునకు హ్రస్వ మై – చెయ్యి. వికల్పము గావున రెండును రానిచోఁ జేయి యనియు నుండును.

ఈవిధానమును గూర్చి కు.పం. సూత్రమున 'హ్రస్వద్విత్వములు సన్నియోగ శిష్టములుగ విధించుటచే రెండు కార్యములకును యుగపత్ప్రవృత్తి స్ఫురించును. కావున చేయి శబ్దముయొక్క సాధుత్వము సందిగ్ధముగ నుండు' (79) నన్నది. చేయి అని యుండుట యచ్చుపొరపాటు గావచ్చును. ఏ లన యుగపత్ప్రవృత్తి వలన చెయ్యి అని యగును. లేనిచో రెండును రాక చేయి యనురూప ముండుటలో (దీర్ఘముతోడిది) నెట్టియభ్యంతరమును లేదు. ఇంక నిట విధింపఁబడిన హ్రస్వ ద్విత్వములు రెంట హ్రస్వము మాత్రమే ప్రవర్తించి, దీర్ఘము ప్రవర్తింపని చెయి, యనురూపమే సాధ్యము గానేరదు. కాఁగా చెయి యని హ్రస్వముతో నుండవలె. అచ్చుపొరపాటు గాకున్న నయ్యది వ్యాఖ్యపొరపాటే యవును.

కాఁగాఁ 'జెయి, చెయ్యి, చేయి యనురూపత్రైవిధ్యమునకై వైకల్పిక మనుదానిని హ్రస్వముతోను, ద్విత్వముతోను, బ్రత్యేకముగా నన్వయింపఁజేసి ద్విత్వపక్షమున ద్విరుక్తం బగుహల్లు పరం బగునపుడు బాల. సమా. 13చే హ్రస్వము వచ్చుచున్నది' (79) ఈసమన్వయమే యెంతయు నుచితము, సూత్రకృదభిప్రేతము నైయున్నది.

సుబో. 'ఆసూత్రము (బాల.సమా. 13) సమస్తపదవిషయక మగుటచే నిట్టిచోట్ల దానికిఁ బ్రవృత్తి యుండ దని తెలిసికొనవలెను. మఱియు నియ్యెడ ద్విత్వవిధాన మావశ్యక మైయున్న (131) దన్నది. ద్విరుక్తం బగు హల్లు అను బాల. సూత్రముచే హ్రస్వము వచ్చు ననుటచే నీసూత్రము వ్యర్థ మని కు.పం.వ్యాఖ్య భావించిన దనుభ్రాంతిలో సుబో. ద్విత్వమున కైన నీసూత్ర మవసరమే యన్నది. కాని కు.పం. హ్రస్వమునకుఁ గూడ నీసూత్ర మవసరమే యని భావించినది. హ్రస్వము వికల్పముగా వచ్చు ననియు, హ్రస్వము వచ్చినను (చెయి) రాకున్నను ద్విత్వము వైకల్పిక మనియుఁ బేర్కొన్నది. చేయి యనుచో ద్విత్వ మయినపుడు బాల.సూత్రము నాశ్రయింపక హ్రస్వము రాదు. బాల.సమా. 13 సూత్రము సమాసములందే

www.mohanpublications.com
కాని యిట్టిస్థితిలోఁ బ్రవర్తింప దనుసుబో.అభిప్రాయము పొరపాటు. ఊయే లాదులలో ద్విత్వసందర్భమున సమా.13 సూత్రముచేతనే హ్రస్వ మగును. కావున నయ్యది సమస్తవిషయకమే యనరా దని తత్త్వ. (182) స్పష్టము చేయుట యుక్తము.

బాల.లక్షణము సమస్తవిషయక మని యెంచినచో సుబో. మూఁడు రూపములు సాధించినతీరు సరి కాదు. చేయి – హ్రస్వము ద్విత్వములతో– చెయ్యి. ద్విత్వము వికల్ప మగుటచే – చెయి. అని మూఁడురూపము లగు (131) నన్నది సుబో. ద్విత్వము వికల్ప మనునీవ్యాఖ్యపక్షమున హ్రస్వము నిత్యమా వికల్పమా? హ్రస్వము నిత్య మైనయెడలఁ జేయి యనురూప మె ట్లగును. హ్రస్వము గూడ వికల్ప మయినచో హ్రస్వము రానిపక్షమున ద్విత్వము రాదా? రా దనుట కాధారము లేదు. అపుడు చేయ్యి అనురూపము కూడ నుండునా? హ్రస్వమును వైకల్పిక మనక, ద్విత్వము వైకల్పిక మనుటచే సుబో. హ్రస్వము వైకల్పిక మని తలంచినట్లు గానరాదు. సుబో. సమన్వయము సమంజసము కాదు. కాఁగా హ్రస్వము వచ్చినను, రాకున్నను ద్విత్వము వచ్చు నను కు.పం.అభిప్రాయము కొంతవఱకు యుక్తము.

కు.పం. అభిప్రాయమును దత్త్వ. కూడ సరిగా నర్థము చేసికొన్నట్లు గానరాదు. కుమారదేవపండితీయమున ద్విరుక్తం బగు – అనుసూత్రముచేతనే హ్రస్వము వచ్చు నని వ్రాయుట సరియే. కాని ఆహ్రస్వము నిత్య మగుటచే చెయ్యి, చేయి అని మాత్ర మగును. చెయి అగుటకు ఇందలిహ్రస్వవిధాన మావశ్యకమె. (తత్త్వ.182) అనుట సరిగా లేదు. కు.పం. హ్రస్వము నిట విధించుట వ్యర్థ మని తలంచినట్లు తత్త్వ. అభిప్రాయపడిన దన్నమాట. అది సరి కాదు. హ్ర్వాము వైకల్పికముగా నయి చేయి–చెయి యని కాఁగా హ్రస్వభావాభావపక్షములందు ద్విత్వము వైకల్పిక మనియుఁ జెప్పుచుండఁగా హ్రస్వవిధానము వ్యర్థ మని కు.పం. తలఁచినట్లు చెప్పుటకు వీలు లేదు గదా.

చేయి, చెయ్యి, చెయి యనురూపములను సాధించుటలో సుబో.లోఁ గల దోషము తత్త్వ. లోను జోటుచేసికొన్నది.

చేయి – హ్రస్వము రాఁగా, చెయి. ఇట్టిహ్రస్వరూపమునందు ద్విత్వము వచ్చినచో చెయ్యి అగును. హ్రస్వద్విత్వములు రెండును రానిచో చేయి అనియే యుండును. (181, సర్వ.397, సుగమ.110) అనఁగా హ్రస్వ మైనపుడే ద్విత్వము

www.mohanpublications.com
వచ్చు నన్నమాట. అట్లు నియమించుటకు సూత్రమం దెట్టియాధారమును లేదు. కు.పం. వివరణమునను హ్రస్వము వచ్చినను రాకున్నను ద్విత్వము వికల్పముగా నగు ననునభిప్రాయము సమంజసముగా లేదు. హ్రస్వము రానపుడే ద్విత్వ మీసూత్రముచే రావలసియుండును.

'చేయి లో నగుశబ్దములయాద్యచ్చునకు హ్రస్వంబును, మీఁదిహల్లునకు ద్విత్వంబు వైకల్పికం' బనఁగా హ్రస్వంబు వైకల్పికంబుగా నగు, ద్విత్వంబు వైకల్పికంబుగా నగు నని యన్వయము. ఈరెండు కార్యములును చేయి లో నగుశబ్దములకుఁ గదా విధించినది. హ్రస్వ మెట్లు చేయిశబ్దమునందే యగునో, ద్విత్వము నట్లే చేయిశబ్దమునందే యగును.

కావున హ్రస్వ మైనపుడు ద్విత్వము చేయుటకు వీలు లేదు. వైకల్పిక మైనహ్రస్వము రానిస్థితిలో చేయి యనియుండఁగా నపుడు మీఁదిహల్లునకు ద్విత్వము వచ్చి, చేయ్యి అని యగును. ఇపుడు 'ద్విరుక్తం బగుహల్లు పరం బగునపుడు' అనుసూత్రముచే (ఊయ్యేల–ఉయ్యేల మొ. అయినట్లుగా) హ్రస్వము వచ్చి, చెయ్యి యని యగును.

'ప్రథమైకవచనంబునం' దనుటచే చేతిని, చేతిలో ము న్నగుస్థలములం దీకార్యము లే దని యట్టిలక్ష్యములు చూపియు సూత్రకర్త స్పష్టము చేసెను.

ఈయభిప్రాయములు చూపియు సూత్రకర్త స్పష్టము చేసెను.

ఈయభిప్రాయమును ఘం. గుర్తించినది. అందువలననే 'చేయి ఇటఁ దొలియచ్చునకు హ్రస్వము కలిగినచో 'చెయి' అగును. పక్షమున చేయి. ఆద్యచ్చు మీఁదిహల్లునకు ద్విత్వము కలిగినచో చేయి, చెయ్యి' (106) అని ప్రక్రియను జూపినది.

ఇటఁ గూడ సూత్రనిర్మాణమునందు లోపములు గల వని వ్యాఖ్యలు గుర్తించినవి. 'ఔపవిభక్తికాంతంబు లయిన' అనుట పొరపాటు. 'ఔపవిభక్తికములు చేరఁదగుశబ్దములను గూడ ఔపవిభక్తికము లనియే యనవలెను. ఔపవిభక్తి కాంతము లనుట సరి కాదు. (106) అని ఘం. పేర్కొన్నది. సర్వ. (398)

ఔపవిభక్తికము లని చెప్పుట యుక్త మని యీవ్యాఖ్యలయభిప్రాయము. చేయి నేయి లోనగుశబ్దము లౌపవిభక్తికములే కావచ్చును. అయినను

www.mohanpublications.com
నౌపవిభక్తికము లని చెప్పవలసినయవసరము లేదు. అట్లు చెప్పుటవలనఁ బ్రత్యేక ప్రయోజనము లేదు గదా. చేయి నేయి లోనగు అని యొకగణమును బేర్కొనుచున్నపు డవి యౌపవిభక్తికము లనుట యందలివిశేషమును వర్ణించుటయే కాని దానివలన శాస్త్రమున కెట్టిప్రయోజనము లేనపు డీవిశేషణము నేల? ఔపవిభక్తికములు కాని చేయి నేయి లోనగుశబ్దములు గలవా? ఔపవిభక్తికము లనుదళమును దొలఁగి, 'చేయినేయి లోనగు' అని చెప్పినచో వీని కీకార్య మగుటలో నిబ్బంది యే మేని గలదా. కాఁగా నౌపవిభక్తికము లనియు సూత్రమునందుఁ జెప్పవలసిన యవసరము లేదు.

'చేయి నేయి లోనగుశబ్దంబు' లనుచో నేయిని సూత్రమునందే చేర్చుట యనవసరము. ఎట్లు నిట్టికార్యము గలశబ్దముల నొకగణముగా నేర్పఱచుచునే యున్నాఁడు. కావున గణాది యగుపదము నొక్కదానిని బేర్కొన్నఁ జాలును. రెండు పదము లెత్తి వ్రాసికొనుట యనవసరము గదా. 'చేయిలోనగుశబ్దంబు' లని పేర్కొనఁదగును. లోనగుశబ్దములలో మిగిలినివానితోపాటు నేయి శబ్దము నుండును. సూరి పేర్కొన్న గోయిప్రభృతులలో దాయి, వాయి, దోయి యనువానిలో నిక్కార్యము లేదు. గోయిప్రభృతు లన్నచో సూరి పేర్కొన్న గోయిప్రభృతులే యనునర్థము కలుగుట కవకాశము గలదు. కావున నట్టియనర్థము (భ్రాంతి) కలుగకుండ, 'చేయి లోనగుశబ్దంబు' లని వీనిని భిన్నముగాఁ జెప్పుట యుచితమే. గోయిని జేయిప్రభృతులలోఁ జేర్చుట కానవచ్చును. గొయ్యి (శ.ర.) – లోఁ తగుగొయి (సూ.ని.)

'శబ్దంబులయాద్యచ్చు' లనుచో నయ్యది షష్ఠీసమాసము. అట్టిచో సమాసగత మైన చేయి నేయి లోనగుశబ్దంబుల యనుదళము మీఁదిహల్లునకును దరువాతి పదముతోఁ గూడ నన్వయించుచున్న దన్నమాట (సమా. 34). 'పరులధనంబునకు విద్యాపరిణతికి' ననుచో నిట్టియన్వయమే చెప్పఁబడినది. ఇటఁ గూడ నిట్టి యన్వయము గ్రహింపఁదగును. 'శబ్దంబులమీఁదిహల్లు' అనఁగా, శబ్దంబుల యందలిమీఁదిహ ల్లని యర్థము చేసికొనవలె.

అంతే గాక యిట నుదాహృతులనుబట్టియు గోయి మొద లగునితరములను బట్టియు నిట మీఁదిహల్లు యకారమే యైయుండుట గానవచ్చుచున్నది. ఇతరము

www.mohanpublications.com
లగుహల్లులు గానరావు. కావున మీఁదిహల్లున కనుటకంటె యకారంబున కన్న నింకను స్పష్టముగా నుండెడి దని తోఁచుచున్నది.

యకారంబున కనుచో నిం కొకలాఘవమును గలదు. చేతులు, చేతిని మొద లగుతీరుగాఁ బ్రథమైకవచనేతరస్థలములం దౌపవిభక్తిక మగుతివర్ణమునకుఁ జెందినతకార ముండునే కాని యకార ముండదు. ఇవి యుదంతములు గామి సప్తమ్యేకవచనమున నవర్ణకము రాదు. కావున యకారము ప్రథమైకవచనస్థలము నందే యుండును. యకారమునకు ద్విత్వ మగు నన్నచోఁ 'బ్రథమైకవచనంబు నందు' అని చెప్పవలసినయవసరమును లేకపోయెడి దని గ్రహింపవచ్చును. అపుడు 'చేయి లోనగుపదంబు' లన్నచోఁ బ్రాతిపదికావస్థలోనే యక్కార్యము జరుగవలసినస్థితి యుండ దనియు గ్రహింపవచ్చును.

(కు.పం.ప్రభృతివ్యాఖ్య లాధారముగా నిట నిం కొకయూహ చేయవచ్చును. చేయి యనుచో ద్విత్వమును జెప్పి బాల.చే దీర్ఘమునకు హ్రస్వము చేయవలసిన యవసరము లేకుండ హ్రస్వ మగునపుడే ద్విత్వము వికల్పముగా వచ్చు నని యర్థ మగునట్లు సూత్రించుకొనఁదగును. చెయి, నెయి, నుయి – మొద లగు రూపములనుబట్టి ద్విత్వము లేనపుడును హ్రస్వము గలదు. కావున నాహ్రస్వము ద్విత్వాద్విత్వసందర్భసామాన్యముగనే చెప్పవచ్చును గదా. కాఁగా సూత్రమును మార్పులు చేసి, చేయిప్రభృతిపదంబులదీర్ఘంబునకు హ్రస్వంబు నగు నగుచో మీఁదియకారంబునకు ద్విత్వంబు వైకల్పికంబుగా నగు' నని సూత్రించిన సముచితముగా నుండు నేమో. కాని యట్టిస్థితి యవసరము గాదు. సూరిసూత్రము నాశ్రయించి ప్రక్రియ నడుపుట ప్రౌఢ.లో నితరస్థలములందును గలదు.

వైకల్పిక మనుపదము సరి గా దని సర్వ. తలఁచినది. 'ఇచ్చట రెండు కార్యములు నొకేమాటు జరిగి యొకరూపము ఒకేమాటు జరుగకుండ నుండుట వలన ఒకరూపము వచ్చినయెడల వైకల్పికము అని యనుట సరిపడును. సూత్రము నందలివిధి యేదియు జరుగకుండుటవలన ఒకరూపము, ఒకవిధి మాత్రమే జరుగుటవలన ఒకరూపము, రెండువిధులును జరుగుటవలన మరొకరూపము, (అనఁగా నీవ్యాఖ్యయు చెయ్యి అనుచో నీప్రౌఢ.లక్షణముచేతనే హ్రస్వద్విత్వములు రెండు నైన వని తలంచిన దన్నమాట. ఇది పొరపా టని యింతకు ముందు స్పష్టము) మొత్తము మూఁడురూపములు. కావున దీనిని విభాష యనుట

www.mohanpublications.com
యవసరము. అప్పుడు మాత్రమే అప్రవృత్తికి, పర్యాయప్రవృత్తికి అవకాశము కలుగును. (సర్వ. 398) విభాష యన్నచోట్ల నీయర్థ ముండునా? ఉలనలు పరంబు లగునపు డొకానొకచో (బాల. తత్స. 43) విభాష యని చెప్పెను. దీర్ఘ మొకసారి, లోపదీర్ఘము లొకసారి, రెండు రాకుంట యొకసారి గల వందురా? కల వని విభాషాపదము చెప్పు నందురా? దీనివలన వజ్రలు (వజ్రములు), వజ్రాములు (వజ్రాలు) అనునవి విశేషముగా నగు నన్నమాట. ఇది లక్ష్యవిరుద్ధము.

కాఁగా విభాషచే నిట్టియర్థ మవసర మైనప్పుడు మాత్రము కలిగి, యనవసర మైనపుడు మాను ననవలె నేమో.

అప్రవృత్తి, పర్యాయప్రవృత్తి యున్న విభాషాపదము మాత్రమే ప్రయోగింపవలె నని నియమమా? అయిన శబ్ద. 50 సూత్రమున 'డకారమును, డకారంబు నుత్వంబునకు లోపంబును వికల్పముగాను' అనుచో మూఁడురూపములు గాలేదా? అట విభాషాపదము లేకయే యాత్రైవిధ్య మెట్లు సిద్ధించినది. కావున నీవ్యాఖ్య యట నెట్లు వికల్పపదము సముచితముగనే తలంచినదో యట్లె యిటఁ దలంపనవు.

కావున వైకల్పిక మనుటలో దోషము లే దనియే గ్రహింపఁదగును.

తత్త్వ. ద్విత్వము మాత్రము విధించిన – చెయ్యి, రానిచో – చేయి, ఓ యారాదులలో చేయి యనుపదమును జేర్చుకొని హ్రస్వమును జేసిన – చెయి అనునదియు సిద్ధించును. లేదా చెయ్యి అనుపదము నక్కటాదులలో జేర్చుకొనినను చెయి అనురూపము సిద్ధించును. ఓయారాదులలో జేర్చుటయు యుచితము కావున నీసూత్రము విడువవచ్చును. (181) అన్నది. చెయి యెట్లో సాధించినది సరే, అంతకు ముందు ద్విత్వము విధించుట యవసరము నుచితమే యనియుఁ దలఁచినది గదా! ఇట సూత్రమునే విడువవచ్చు ననుట వింత. సూత్రమును విడిచిన నీవ్యాఖ్యకుఁ గావలసినద్విత్వ మెట్లు వచ్చును. బాల.చే హ్రస్వము చేసికొనుట ద్విత్వము వచ్చిన పిదపఁ గదా. ఈసూత్రము ద్విత్వమును హ్రస్వమును విధించు చున్నది. కావున హ్రస్వవిధానమును విడువవచ్చు నను టుచితము. కాని సూత్రమునే విడువవచ్చు ననుట సరి కాదు.

ఈవ్యాఖ్య తలంపలేదు, గాని యూయేలాదులలోఁ జేర్చికొన్న ద్విత్వము గూడ వచ్చును. కావున ద్విత్వవిధానమును వ్యర్థ మై, మొత్తముపై నీసూత్రము విడువవచ్చు ననవచ్చును.

www.mohanpublications.com

ఇట్టిసమన్వయమందలియిబ్బందిని ఘం. స్పష్టము చేసినది. 'చెయి – చెయ్యి వంటి రూపములను బాలవ్యాకరణముచే సాధించినను (ప్రకీ.6-8-12) బ్రథమైకవచనేతరస్థలములయం దనిష్టరూపములు ప్రాప్తించవలసివచ్చును. (చెయి+లు – చెయిలు. చెయ్యి + లు – చెయ్యులు – వంటి వేర్పడ వలసివచ్చు ననుట) కావున నీసూత్రము పరిగ్రాహ్య మననగును. (ఘం.106) అనుట యుచితమే. కావున నీవిధానము పరిగ్రహింపఁదగియే యున్నది. (స్పష్టముగా నిరూపింపఁదగినసమాసలక్షణములు వీనియందుఁ గాననవుటచే ని ట్లొకచోఁ జెప్పుటయే యుక్త మనఁదగును)

కానీ యిట్టిరూపములను బ్రస్తావించిన స.సా.సం. నే, వే మున్నగురీతి రూపములును గూడఁ బేర్కొన్నది. (చూ. ఇతరాధారాలు) చేయి – చే యనురీతిగా వీనియం దంత్యాక్షరలోపమును బ్రథమైకవచనస్థలముననే కల దన్నమాట. అంత్యాక్షరలోపమును గూడఁ జెప్పిన బా గుండెడిది. హ్రస్వద్విత్వములు లేని రేయి, తోడ మున్నగుపదములందును నంత్యాక్షరలోపము గలదు. గోయి – గో, నూయి – నూ అనురూపాలు లేవు. కావున హ్రస్వద్విత్వకార్యము లగుచోట్ల నెల్ల యివర్ణలోపము లేకుండుటనుబట్టియు నిట్టి 'యి' మొద లగునంత్యాక్షరముల లోపము చేయిప్రభృతులలో లేనివానియందును గాన్పించుటంబట్టియు నీయంశమును బ్రస్తుతసూత్రముతోఁ గలిపిచెప్పుట కవకాశము లేదు. కావున నాయంశము నిట సూత్రకర్త ప్రస్తావించియుండకపోవచ్చును. ప్రత్యేకముగ సూత్రించిన బాగుండెడిది.

## విధము

**24. విధాశబ్దంబు సంస్కృతంబునం బుంలింగంబు నగు.**

'విధో విధానే హస్త్యన్నే ప్రకారే వేతసే ऽపి చ' యనునజయనిఘంటువు ననుసరించి 'విధః' అనుపుంలింగశబ్దమును సంస్కృతమునందుఁ గలదు. విధా శబ్దము సంస్కృతమున నెట్లును బ్రసిద్ధమె. కావున దానికిఁ బ్రమాణము విశేషముగాఁ జెప్ప నక్కఱ లే దని సూత్రకర్తయభిప్రాయము గుర్తింపవచ్చును. అజయుడు తననిఘంటువునందు విధో విధానే మున్నగువిధముగా వ్రాసెను.

www.mohanpublications.com
విధః అనునది విధానము అనునర్థమున గల దన్నది ప్రస్తుతాంశము. (సర్వ. 244) శ.ర.లో నీసూత్రకర్త ప్రకారార్థమును బ్రస్తావించెను. అదియుఁ బ్రస్తుతాంశమే.

సంస్కృతమున 'విధ' శబ్ద మేలింగముతో నున్నదో చెప్పుట కిటఁ బ్రసక్తి యేమి? అనఁగా సూత్రవివరణము సమాధానము. 'దీనికిఁ దత్సమంబునఁ బుంలింగరూపంబుతోనే ప్రయోగము గాని స్త్రీలింగరూపముతో లేదు'.

విధాశబ్దము స్త్రీలింగము. అయ్యది తత్సమ మవుచో స్త్రీలింగకార్య మగు ప్రథమైకవచనలోపాదికముచే విధ, విధచేత ఇత్యాదిరూపములు గావలెను. తెలుఁగున నట్టిరూపములు లేవు. కావున స్త్రీలింగశబ్దము తత్సమముగాఁ బ్రయోగింపఁబడుట లే దని వివరించెను.

తెలుఁగున 'విధము' అని ముువర్ణకాదులతోడనే రూపము గలదు. అది పుంలింగశబ్దమునుండి యేర్పడినది. విధ పుంలింగ మయినను నమహ త్తగుటచే వృక్షశబ్దమునకువలె ముువర్ణకాద్యమహత్కార్యము లగును. కావునఁ దెనుఁగునందలి విధము పుంలింగశబ్దమునుండి మాత్రమే యేర్పడున దగుటచే పుంలింగశబ్దమే తత్సమ మయి ప్రయుక్త మగుచున్న దని స్పష్టము చేసెను. ఇట దీనికిఁ బ్రస్తావనము గల్గుటకుఁ గారణము బాల.వ్యాఖ్యలం దెల్లఁ బ్రసిద్ధము. సూరి విధాశబ్దమునె స్వీకరించి దానిని గంధరాదులలోఁ జేర్చి క్లీబతుల్యతను జెప్పెను. క్లీబతుల్యతను జెప్ప నక్కఱ లే దనియుఁ బుంలింగ'విధ'శబ్దమునుండియే యీరూప మేర్పడు చున్న దని ప్రౌఢవ్యాకర్త సూరిమతమును సవరించుచున్నాఁడు.

దీనిం గూర్చి ఘం. 'అప్రసిద్ధ మగువిధశబ్దమునుండి విధము అనురూపమును సాధింపవచ్చు ననుపక్షమునందును సుప్రసిద్ధ మగువిధాశబ్దమునుండి విధ అను ననిష్టరూప మేర్పడకుండుటకు విధాశబ్దమును కంధరాదులలో జేర్పక తీరదు. కావున విధాశబ్దమునుండి విధ మనురూపము సాధించుటయే యుక్త (285) మన్నది. విధశబ్దమునుండి విధ మేర్పడిన దనుప్రౌఢవ్యాకర్తమతమును స్వీకరించి నపు డాతనియభిప్రాయ మెల్ల గ్రహింపవలె. సగము గ్రహించి, సగము విడిచి పుచ్చరాదు గదా. విధాశబ్దమునుండి విధ యని యేర్పడవలసినయవసరము గల దని ప్రౌఢవ్యాకర్తయు గుర్తించెను. అందుకే వివరణమున స్త్రీలింగరూపము తత్సమముగాఁ బ్రయుక్తము గా దని నిర్ణయించెను. అనఁగా విధాశబ్దమును భవచ్ఛత్రాదులలోఁ జేర్చి తెలుఁగునఁ బ్రయోగింపఁబడ దని గ్రహింపవలెను.

www.mohanpublications.com

అపుడు 'విధ' యనుననిష్టరూపప్రసక్తియే యుండదు. కాన దానిని కంధరాదులలో జేర్చుట మొద లగు ఘం.నిర్ణయము ప్రౌఢవ్యాకర్తృమతవిరుద్ధము.

సర్వ. విధా శబ్దమునుండి సూరి సాధించుటయు విధశబ్దమునుండి ప్రౌఢ వ్యాకర్త సాధించుటయుఁ బేర్కొని, ఇచ్చట దేనిని గాని నిషేధింపవలసినయవసరము లేదు (245) అన్నది. కానీ యాపిదపనే 'పుంలింగశబ్ద మప్రసిద్ధము. అప్రసిద్ధము నుండి తత్సమతద్భవము లేర్పడు ననుట వాస్తవమునకు దూరము. పైగా ప్రక్రియా లాఘవము కూడ లేదు. అప్రసిద్ధమును గ్రహించుటకై ప్రసిద్ధమును నిరసించుట జరుగుచున్నది. అది సమంజసము కాదు' (245) అన్నది. అనఁగాఁ బ్రసిద్ధ మైనస్త్రీలింగశబ్దమును గ్రహించి యప్రసిద్ధ మైనపుంలింగశబ్దమును నిరసించుట సమంజసము గాదు గావున నీవ్యాఖ్య క్లీబతుల్యత్వవిధాన ముచిత మను చున్న దన్నమాట. అనఁగాఁ బుంలింగస్త్రీలింగశబ్దము లనురెండింటిలో నొకటి నిషేధించినట్లె యైనది గదా. ఆయవసరము లే దనుట యెట్లు? అప్రసిద్ధము గావున విధశబ్దమునుండి యేర్పడిన దని నిషేధింప నక్కఱ లే దనియా? లేక రెండింటినుండియు విధము అనియే యేర్పడును. కావున నిషేధింప నక్కఱ లేదా? అస్పష్టము.

అప్రసిద్ధములనుండి తత్సమతద్భవము లేర్పడ వనుట యుక్తమే. కాని ప్రౌఢవ్యాకర్తృమతమునఁ బ్రక్రియాలాఘవము లే దనుట పొరపాటు. పుంలింగ శబ్దమునుండి సాధించుచో నమహత్త్వమునుబట్టి ముపర్ణకము చేయవచ్చును. కానీ స్త్రీలింగశబ్దమును స్వీకరించుచో హ్రస్వము చేసికొనుట, క్లీబతుల్యత్వము నతిదేశించుకొనుట యవసరము. ప్రౌఢవ్యాకర్తమతములో వీనియవసరము లేమి సూరిప్రక్రియకంటె లాఘవమే కలదు. ప్రక్రియాలాఘవ మున్నచో నప్రసిద్ధము నుండి యైనఁ దత్సమతద్భవములను సాధించుకొనవచ్చు నని సర్వ. భావించి యున్నచోఁ బ్రౌఢవ్యాకర్తమతమే శ్రేష్ఠ మయి, గ్రాహ్య మగుచున్నది.

ఘం. 'కంధరా మున్నగుస్త్రీలింగములనుండి కంధరము లోనగునవి సాధింపక తీఱదు. కావున విధా, దంష్ట్రా అనుసుప్రసిద్ధస్త్రీలింగములను కంధరాదులలో జేర్చుటయె సముచితము (54) అన్నది. కంధరాదులకుఁ గ్లీబతుల్యత్వము చెప్పక తప్పదు. కావున వీనికి నట్లె క్లీబతుల్యత్వము చెప్పవలె ననుట సరి యైనకారణము గానేరదు. కానీ కొన్ని స్త్రీలింగశబ్దములు తెలుఁగునఁ గ్లీబతుల్యములుగాఁ

www.mohanpublications.com
బ్రయోగించుట కంధరాదులనుబట్టి గుర్తింపవచ్చును. కావున విధా – అను స్త్రీలింగశబ్దమునుండి విధ మనుదానిని సాధించుటలో నపూర్వత లే దని మాత్ర మెన్ననగును. నిజమున కవసర మైనచో నొక్కశబ్దమున కైనను బ్రత్యేకవిధానము చేయుట దోషమును గాదు.

కాఁగాఁ దత్సమతద్భవములు ప్రసిద్ధము లై వ్యవహారమునం దున్నవాని నుండియే యేర్పడు ననుట యనునది, సూరిమార్గము సముచిత మనుటకుఁ బ్రధానహేతువుగా గ్రహింపఁదగును. నేఁటితెలుఁగునం దాంగ్లపదములు సయితము (వ్యవహారమునందు నుండి) ప్రసిద్ధి ననుసరించియే చేరుట స్పష్టము. అప్రసిద్ధము లైన, వ్యవహారమునందు లేక, నిఘంటువులలో నిలిచియుండునాంగ్ల శబ్దములు సాధారణజనవ్యవహారములోఁ బ్రవేశించుట లేదు గదా. కావున నప్రసిద్ధ మగు'విధ'శబ్దమునుండి విధ మనుతత్సమశబ్ద మేర్పడు ననుట యుచితము కాదు. ఇట్టిశబ్దచరిత్రతో వ్యాకరణమునకు సంబంధము లేనిమాట నిజ మయ్యును, నవకాశ మున్నపుడు లక్షణమును దృష్టియం దిడుకొనఁదగును గదా.

సంస్కృతముననే యప్రసిద్ధ మయినపుంలింగశబ్దము మాత్రమే తెలుఁగునఁ దత్సమముగాఁ జేరె ననుట యుక్తముగాఁ గానరాదు.

అంతే కాక దీనివలన 'విధా' యనుసుప్రసిద్ధస్త్రీలింగశబ్దము తత్సమముగాఁ బ్రయోగింపఁబడ దనియు నియమింపవలసివచ్చిన దీవ్యాకర్తకు. సుప్రసిద్ధమే రాలే దనియు నప్రసిద్ధమే వచ్చి తఱచుగఁ బ్రయుక్త మగుచున్న దనియుఁ జెప్పుటకంటెఁ బ్రక్రియయం దొకింత గౌరవ మున్నను విధాశబ్దమునకుఁ గ్లీబతుల్యతాతిదేశముతో విధ మనుదానిని సాధించుకొనుటయే యుక్త మని నిర్ణయింపఁదగు. ఇట్టివ్యాఖ్యలయభిప్రాయ ముచితమే. (ఘం. 54. సర్వ. 244 మొ.) విధాశబ్దము అని స్త్రీలింగమును నిర్దేశించి 'పుంలింగము నగు' (ననుటలో నే స్త్రీలింగశబ్దప్రసిద్ధి వ్యక్త మగును.) విరోధము గోచరించుచున్న (244) దని సర్వ. పేర్కొన్నది.

కావునఁ బ్రస్తుతప్రౌఢవ్యాకర్తృవిధాన మామోదయోగ్యముగా లేదు.

వ్యాకర్త దంష్ట్రా (దంష్ట్ర) శబ్దమును బుంలింగ మయి కానవచ్చుచున్న దనెను. కాని ప్రమాణము చూపలేదు. విధశబ్దము పుంలింగము నైయుంట శ.ర.లో

www.mohanpublications.com
స్పష్టము చేసె. కానీ దంష్ట్ర యని పుంలింగశబ్ద మున్నట్లు శ.ర.లోఁ జేర్చఁబడలేదు. సూ.ని. కూడ చెప్పలేదు. తత్సమచంద్రికలో చూపఁబడియున్న దఁట.(ఘం.255)

కాఁగా నిట సూత్రకర్త శ.ర.కు తరువాతనే యిది పుంలింగముగా నుంట గుర్తించె ననఁదగును. ఆయంశమే యిది పుంలింగ మగుట మఱియు నప్రసిద్ధ మని స్పష్టము చేయుచున్నది.

ఇటఁ గూడ వ్యాకర్తకు నిశ్చితాభిప్రాయ మున్నచో సూత్రమున విధాశబ్దముతో పాటు దంష్ట్రాశబ్దమును గూడఁ జేర్చి యేదో యొక్కనిఘంటువు ప్రమాణము చూపకపోవునా?

దంష్ట్రా యనుస్త్రీలింగశబ్దమునుండి దంష్ట్ర యనునదియును పుంలింగ శబ్దమునుండి దంష్ట్రము అనునదియు సిద్ధించును. కావున దీనిం గూడఁ గంధరాదులోఁ జేర్ప నవసరము లే దని సూత్రకర్తయభిప్రాయ మన్నమాట. (తత్త్వ.285) దీనిం గూడ సూత్రమందే చేర్చిన స్త్రీలింగవిధశబ్దము తత్సమ మగుట లేదు. కాని దంష్ట్రాశబ్దము స్త్రీలింగమును బుంలింగమును రెండును దత్సమము లగు నని చెప్పుటలో నసహజత కల్గు నని మానెనో లేక సరి యైనప్రమాణము దొరకకయే మానెనో.

దీనిం గూర్చి సర్వ. 'ఒకరూపము నొకప్రాతిపదికనుండియు మఱొకరూపము మరొకప్రాతిపదికనుండియు సాధింపవలసివచ్చుటచేత సీతారామాచార్యులవారి విధానము గ్రహణయోగ్యము కా (245) దన్నది. కాని రెండు రూపము లుండుచో రెండింటి నొకే ప్రాతిపదికనుండియే సాధింపవలె ననునియమము గలదా? ఋత్విజ్ అనుసంస్కృతశబ్ద మొకటే మూల మైనను, ఋత్విక్కు – అనుచోఁ బ్రథ మైకవచనాంతతుల్యరూపమును, ఋత్విజుఁడు అనుచో ద్వితీయైకవచనాంత తుల్యరూపమును బ్రాతిపదికలు భిన్నములుగా సూరి చూపెను.

ఇ ట్లొకశబ్దము భిన్నలింగములం దున్నపుడు రెండుప్రాతిపదికలనుండి తెలుఁ గున నున్న రెండు రూపములును సాధించుట విరుద్ధము గానేరదు. దారములు అనునది దారాః అనుపుంలింగశబ్దమునుండియు, దార అనునది దారా అను స్త్రీలింగశబ్దమునుండియు సిద్ధింపఁజేయుట గలదే కదా. (కవిశి.490) కావున ప్రాతిపదికలు భిన్నము లవుట యనుకారణముచేఁ బ్రౌఢవ్యాకర్తృమతము తిరస్కరించుటకు వీలు లేదు.

www.mohanpublications.com

ఇటఁ గు.పం.వ్యాఖ్య 'విధాదంష్ట్రాశబ్దములం బుంలింగములుగను గొనునెడల క్లీబతుల్యత్వంబు గల్గినప్పుడు స్త్రీలింగములకు విహితం బగుప్రథమైకవచన లోపమునకు ప్రాప్తి లేకపోవును. అ ట్లగుట ఆంధ్రమహాకవిప్రయోగములకు విరుద్ధ మగుం గాన బాలవ్యాకర్త అజయాదినిఘంటువుల నీవిషయమున నుపేక్షించె నని యెంచ నగు' (45) నన్నది.

స్త్రీలింగములకు విహిత మగుప్రథమైకవచనలోపము ప్రాప్తింపకుండుటకే సూరి క్లీబతుల్యత్వము విధించెను. ఆక్లీబతుల్యత్వము లేకయే దానిని సాధించుటకుఁ బుంలింగములును గల వని ప్రౌఢవ్యాకర్త యనెను. ఇంకఁ బ్రథమైకవచనలోపము లేనివి ప్రయోగవిరుద్ధ మనుట యొప్పదు. బహుళగ్రహణముచే విధాశబ్దమునకుఁ గ్లీబతుల్యత్వము నిత్య మన్నసూరిమతమునను విధశబ్దముపైఁ బ్రథమైకవచన లోపము లేదు. 'విధ' యనురీతి ప్రయోగములును లేవు. దంష్ట్రాశబ్దమునకు దంష్ట్ర యనురూపము గలదు. దానిని బ్రౌఢవ్యాకర్త నిషేధింపలేదు. విధాశబ్దమునకే స్త్రీలింగరూపము తత్సమమున లే దనెను. కాని దంష్ట్రాశబ్దమునకు లే దనలేదు గదా. కావునఁ బుంలింగశబ్దమునుండి దంష్ట్రము అని యేర్పడుటతోపాటు స్త్రీలింగశబ్దమునుండి దంష్ట్ర యని యేర్పడుట సూత్రకర్తకు సమ్మతమే యగుచున్నది.

కావున నీ కు.పం. విమర్శనము సరి గాదు.

కాఁగాఁ బుంలింగశబ్ద మప్రసిద్ధ మవుటచే దానినుండి తత్సమ మేర్పడె ననుటకంటెఁ గంధరాదులలోఁ జేర్చి క్లీబతుల్యత సాధించుకొనుట యుచితము. కావున నీసూత్రవివరణములకంటె సూరియభిప్రాయము సముచిత మై, గ్రాహ్య మై యున్నది.

## అర్ఘువు

**25. అర్ఘాదులకడయచ్చున కుత్వంబును మీఁద వువర్ణకంబును వైకల్పికంబుగా నగు.**

అర్ఘ మొద లగుప్రాతిపదికలయందలిచివరియచ్చున కుత్వమును వువర్ణకమును వైకల్పికముగా వచ్చు నని యర్థము.

అర్ఘ (అర్ఘు) అర్ఘువు, ధర్మ (ధర్ము) ధర్మువు మొద లగున విట్లే. ఉత్వ, వు వర్ణకము లగుట వైకల్పికము గావున రానిపక్షమునందు రెండును రావు. కావున

www.mohanpublications.com
అర్ఘ, ధర్మ యిత్యాదిగనే యుండఁగా నదంతామహత్త్వము ననుసరించి ముఒవర్ణక మయి 'అర్ఘము, ధర్మము' ఇత్యాదిరూపములు నుండును.

ఇటఁ గు.పం. పులింగ మగుమహద్వాచకమునకును (తత్స. 21) హలంతము నకు (తత్స. 68) మాత్రమే సూరి యుత్వము చెప్పుటచే నట్టివి కాని యర్ఘాదులకు నిట్లు చెప్పవలసివచ్చిన దన్నది. (46) హలంతములవిషయమునఁ జెప్పబడిన దుగాగమమే కాని ఉత్వాదేశము గా దని సుబో. (72) స్పష్టము చేయుట యుక్తముగ నున్నది.

ఇంకను గు.పం. 'వర్గశబ్దమునకు మాత్రము ఉత్వము గల్గియు వువర్ణకము వైకల్పిక మని 'వర్గు' అని యుదాహరించినాఁడు. కడమవానికి ఉత్వము గల్గునెడ వువర్ణకము నిత్య మని గ్రాహ్య' (46) మన్నది. అనఁగా లక్షణమున నుత్వము వైకల్పికము, వువర్ణకము వైకల్పిక మని యీవ్యాఖ్య యర్థము చేసి లక్ష్యములనుబట్టి వర్గశబ్దేతరములయెడ నుత్వము వచ్చినపు డెల్ల వువర్ణక మగు నని భావించిన దన్నమాట. అది సరి కాదు. ముగాగమలోప, తత్పూర్వస్వరదీర్ఘములవలె నీయుత్వవువర్ణకములును నేకయోగశిష్టము లగుటచే వచ్చిన, రెండును వచ్చును. వికల్పము గాన రానిపక్షమున రెండును రావు. అంతే కాని యుత్వము వికల్ప మనియు నది వచ్చుచో వువర్ణకము నిత్య మనియుఁ జెప్పుట యుచితము గాదు. ఉత్వము వచ్చినపుడు వువర్ణకము నిత్య మన్న నుత్వము రానపుడు వువర్ణకము నిత్యము గాదు. అనఁగా నపుడును రావచ్చు నన్నమాట. అట్టి 'ధర్మవు' అనురీతి రూపము లుండునా? కాఁగా నివి రెండును గలిసియే యవును గావున నుత్వము వచ్చినపుడు వువర్ణకము రాక తప్పదు.

'వర్గు' అనుచో నుత్వము గల్గినది గాని వువర్ణకము రాలే దనుట సరి గాదు. 'వర్గువు' అనురీతిగానట ఉత్వముతోపాటు వువర్ణకము నైనది. అందుకే సూత్రకర్త 'వర్గువునందలివువర్ణకం బొండె లోపించు' నని లోపమును జెప్పియున్నాఁడు. వికల్ప మగుటచే రా దని భావించినయెడల లోపము చెప్ప నేల? దీనింబట్టియే యుత్వవువర్ణకములు వచ్చిన రెండును వచ్చు ననియు, రాకున్న రెండును రా వనియు స్పష్ట మగుచున్నది. వైకల్పిక మనుటవలన వువర్ణక మిట రాలే దని సూత్రకర్తయే తలంచినట్లు కు.పం. పేర్కొనుట పొరపాటు.

www.mohanpublications.com

అర్ఘాదు లన్నసూత్రకర్త దీనినాకృతిగణముగాఁ బేర్కొనలేదు. కావున వ్యాకర్త చూపిన అర్ఘ, ధర్మ, వర్గ అను 3శబ్దములే యర్ఘాదు లనునభిప్రాయముతోఁ గాఁ బోలును ఘం.వ్యాఖ్యాత ము.ల.కౌ.లో 'అర్ఘాదులకుం బోలె గూటశబ్దంబు కడయచ్చున కుత్వంబును మీఁదవువర్ణకంబును వైకల్పికంబుగా నగు' – (భక్త కూటువులు బసవ.289) అని సూత్రించెను. (తత్స.39) కూటువు శబ్దమును శ.ర., సూ.ని. చూపలేదు. కూటువ (గుంపు) చూపినవి. ఆదేశ్యపదముతో నిది వైరిసమాసము గావచ్చును. (శివకవులభాష గదా)

అది య ట్లుండ అర్ఘాదులకు వలెఁ గూటశబ్దమున కన నేమి? ఇటఁ బ్రౌఢవ్యాకర్త యుదాహరించిన 3శబ్దములకే కాక కూటశబ్దమున కొక్కదాని కీకార్యము గల దన్నమాట. అర్ఘాదులకుం బోలె నను ము.ల.కౌ. లక్షణ మీప్రౌఢవ్యాకర్తృలక్షణము నుద్దేశించియే ప్రారబ్ధ మనుట స్పష్టము. వి.వి. భవే ద్ధర్మాదిశబ్దానా మ్మని ధర్మాదులను బేర్కొన్నది. కాఁగా అర్ఘ, ధర్మ, వర్గ శబ్దముల తోపాటు కూటశబ్దమునకు నీకార్యము గల దన నీనాలుగు తప్ప నిం కొకదాని కీకార్యము లే దనవలె.

కానీ సర్వ. 'ప్రౌఢవ్యాకర్త ఇత్యాదు లనలేదు. కాని కర్మశబ్దమునకు కర్మము అనురూపముతోపాటుగ కర్మువు అనురూపము కూడ ప్రథమైకవచనమునందు గలదు. వర్మము అనునది వర్మువు అని కూడ నగును. ఇట్టి వింకను నుండవచ్చు' (220) నన్నది. కావున నితరము లంగీకరింపక తప్పదు. కానీ సర్వ. వర్మము అనునది వర్మువు అగు ననఁగా, వర్మ – వర్మువు అని యగు నని తాత్పర్యము. వర్మము అనునది ప్రథమైకవచనము గదా.

ఇంతకును గర్ము విత్యాదులు సూత్రకర్తకు సమ్మతములు గా వనుటకు వీలు లేదు. దీనికి మూల మైన వి.వి. కారికావివరణసందర్భమునం దహోబలుఁడు కారికయందు ధర్మాది యనుచోట 'ఆదిశబ్దేన కర్మాదిశబ్దా గృహ్యన్తే. ధర్మువు, కర్మువు, వర్మువు ఇతి. (కవిశి.) అనెను. దానిని బ్రౌఢవ్యాకర్త చూచియుండకపోఁ డు గదా. ఇంక శ.ర.లో కర్మము (రూ. కర్మువు) వర్మము (రూ. వర్మువు) అని వీనిం జూపియేయున్నాఁడు. కావున నవియు గ్రహింపఁబడుట సూత్రకర్తృసమ్మత మనుటయే యుక్తము. ఇత్యాదు లనలేదు గదా యనవచ్చును. కానీ యీమూఁ డే యర్ఘాదు లని భావించె ననుట కివే యర్ఘాదు లనియుఁ జెప్పలేదు గదా.

www.mohanpublications.com
బాలవ్యాకరణమందును నిత్యాదు లిత్యాదిగా ననకున్నను నచ్చట గ్రహింపఁబడని శబ్దముల కాకార్యము లవుట గలదు. (బాల. కృత్ 18-21 మొ. బా.సూ) అట్లే యిచటఁ గూడ నర్థ్యాదు లన నివియే యని నియమింపకుండుటనుబట్టి యథా ప్రయోగముగా నితరములను గ్రహింపఁదగు ననియే సూత్రకర్తయాశయముగా గ్రహింపఁదగును. 'కూటువు' అనుదానిని జేర్చుటకు మాత్ర మవకాశము చాల కున్నది.

తత్త్వ. సూత్రమున నర్థ్యాదిప్రాతిపదికలకే వికల్పముగా నుకార మంతాదేశముగా విధించిన సరసముగా నుండు (90) నన్నది. అర్థ్యాదులు ప్రాతిపదికలే కదా వానికడయచ్చున కుత్వ మగు ననఁగాఁ బ్రాతిపదికలకు విధించినట్లే యైనది. మ ఱింక స్వారస్యవిశేష మేమి? నామంబుతుదియత్తున కుత్వం బగు నన్నట్లుగాఁ గడయచ్చునకు విధించుటచేఁ బ్రాతిపదికమునకే విధించిన ట్లయినది గదా. ఇంకను నీవ్యాఖ్య పేర్కొన్నట్లుగా నుకార మనక యుత్వ మనుటయే సరసముగా నున్న దనియుఁ జెప్పఁదగును.

కానీ యందుఁ గడయ చ్చుత్వమే గాని వేఱు గాదు. అట్టియెడలఁ గడ యచ్చున కని సామాన్యముగాఁ జెప్పుటకంటెఁ గడయత్తున కనియో తుదియత్తున కనియో స్పష్టముగాఁ జెప్పవచ్చును.

తుదియత్తున కనుటయు స్పష్టతకే యనఁదగును. అర్థ్యాదుల కుత్వంబును అని చెప్పినను (అలో కన్త్యస్య లక్షణమున కనుగుణముగా) జివరియల్లునకే యత్వ మగును. అనఁగాఁ గడయచ్చునకు (అత్తునకు) నవును. కావునఁ గడయచ్చునకు నన్నది తొలఁగించినను ఇబ్బంది లేదు. 'పుంలింగం బయి మహద్వాచకం బైన నామంబుతుదియత్వంబున' కని సూరిలక్షణమునను నిట్లే స్పష్టతకుఁ జెప్పఁబడిన దని తలంపరాదు. హరి, విధాతృ ఇత్యాదిగాఁ బుంలింగమహద్వాచక శబ్దములలో నత్వేతరమున కుత్వము వారించుటకయి తుదియత్వంబున కనుట యటఁ బ్రయోజనవంతమే యగుచున్నది.

ఇంకఁ దత్త్వ. 'ప్రాతిపదికలకే విధించుట సరస' మనుటలో కడయచ్చున కన నక్కఱ లే దనియు నర్థ్యాదుల కుత్వం బని చెప్పఁదగు ననియు నభిప్రాయమే యైన నది కొంతవఱకు యుక్తమే. ఏల యన నటఁ దత్త్వ. అంతాదేశముగా ఉకారమును జెప్పుట సరస మన్నది. అంతాదేశ మని ప్రత్యేకముగఁ జెప్ప నక్కఱ

www.mohanpublications.com
లేదు. ఉకార మనుటకంటె నుత్వ మనుటయు యుక్తము. కావున కొంతవఱకే సరస మనఁదగినది.

తత్త్వ. 'ఉదాహరణపద్యమున ధర్మువులు, అర్ఘువులు అని రెండును గలవు. వీనిలో వువర్ణకము లేదు. వుగాగమము గలదు. అందుచే సూత్రమున వర్ణకము మాత్రమే కాక యాగమమును గూడ విధింపఁబడినట్లు తలంపవలయును. సూత్రమునందు వర్ణక అనుచోట వర్ణ అని యుండిన రెండు విధము లగు'వు'లకు గ్రహణము లభించును. (89) అనుట కొంత యుచితము. వుగాగమ మని బాల. చెప్పినది. చింతామణియం దైనను 'సర్వ త్రోదోతో ర్వు ర్భవతి మువత్, స్యా దమహతాం విభక్తౌ సో శ్చ ము' అనుచో విధింపఁబడినవి వు, ము వర్ణములే కావున వువర్ణ మనుట యొప్పును.

పైఁగాఁ బ్రథమైకవచన మగువువర్ణకమునే సూత్రకర్త యుద్దేశించినయెడల నుత్వము సయితము ప్రథమైకవచనసందర్భమునందు మాత్రమే యవును. కావున ధర్మువులు ఇత్యాదులలో వువర్ణమును, ముం దుత్వము సయితము సిద్ధింపదు. కానీ తత్త్వ. పేర్కొన్నట్లు వువర్ణకశబ్దముచేతనే యాగమము గూడ విధింపఁబడె నని తలంచుట కవకాశ మేది? ఘం. 'ఈసూత్రమున విధించినవువర్ణకము వుగాగమమున కుపలక్షణ (54) మన్నది. ఇది యుక్తమే. కాని సూత్రకర్త యాయంశమును స్పష్టము చేసిన బాగుండెడిది. ఉదాహరణములనుబట్టి యూహింపఁజేయుటకంటె స్పష్టముగాఁ జెప్పుట యుచితము.

కానీ యసలు వువర్ణకవిధాన మవసరమా యని యనుమానము. 'అర్ఘాదుల కుత్వంబు నగు' నని మాత్రమే చెప్పినఁ జాలును. అర్ఘాదుల కుత్వ మనుటచే నంతాదేశముగ నుత్వ మగును. కావున నపుడు నిది ప్రాతిపదికమ యగును. ఉదంత మగుటచేతఁ బ్రథమైకవచనమున వువర్ణకమును, నితరవిభక్తిపరకతలో వువర్ణాగమమును బూర్వవ్యాకరణములవలన సాధారణముగనే సిద్ధించును గదా. 'ఉత్వంబు నగు' ననుచోటిచార్థకనుశబ్దముచే నుత్వము రాకుండుటయుఁ గలదు. కావున అర్ఘము ఇత్యాదులు నిర్బాధములే యవును. పూర్వవ్యాకరణముల నాశ్రయింప నేల యని యిటఁ జెప్పెనా? అదియు ననవసరమే. విధ – పుంలింగము కల దన్నమాత్రమున నే మైనది. ఇందలిలక్షణము లెల్లఁ బూర్వ వ్యాకరణములప్రసక్తి లేనివి కావు. ఇది త్రిలింగలక్షణశేషమే గదా!

www.mohanpublications.com

కానీ యిట భేద మసలు లేకపోలేదు. వువర్ణకేతరవిభక్తి మగునపుడు వుగాగమము సూరి బహుళ మనెను. కర్మువులు-కర్ములు, ధర్మువులు-ధర్ములు అనురీతిగా వుగాగమాభావ మటఁ గానరాదు. కావున వుగాగమము నిత్య మగుటచే దానిని సంగ్రహించుట కిట్లు చెప్పెను. ఆయభిప్రాయము సూత్రకర్త స్పష్టము చేయలేదు.

కానీ యీతఁడు గణాదిని జేర్చినఅర్ఘశబ్దమునకు వుగాగమాభావము గలదు. అర్ఘు లోలిఁ బెరిగె (సభా. 1-272) అనుచో వుగాగమము లేదు. ఏకయోగశిష్టము లవుటం జేసి రానిపక్షమున రెండును రావు. కావున అర్ఘులు అనురీతిరూప మగుట యెట్లు? ఇట వఝులవారు 'ప్రౌఢవ్యాకర్త దీనిని జూచికొన్న ట్లగపడదు. చూచియే యున్నచో 'వర్గువునందలివువర్ణకం బొండె లోపించు' అని నిరాధారముగా సూత్రించినవాఁడు (ప్రౌఢవ్యాకర్త దీనిని వివరణముగాఁ జెప్పెను) 'అర్ఘువునందలి వువర్ణకం బొండె లోపించు' నని సూత్రించియుండఁడా. ఈసభాపర్వపద్యమునందు 'అర్ఘు లోలిఁ బెరిగి' అని ప్రాఁతముద్రణములందుఁ గలదు (వ్యా.సం.స. 597) అనిరి. కానీ వర్గువునకువలె అర్ఘువునందును వువర్ణకలోపము చెప్పఁదగు ననుట యసంగతము. వువర్ణకలోప మగుచోఁ బ్రథమైకవచనస్థలముననే యవును. వర్గుతోపాటు అర్ఘు చేర్పవలె నన్నఁ బ్రథమైకవచనమునందు 'అర్ఘు' అనురూప ముండవలె. అర్ఘులు అనుచో వుగాగమాభావమే కాని, వువర్ణకాభావము గాదు. వర్గు - అని నిర్ణయించుట నిరాధార మని వఝులవా రనిరి. కానీ ఘం. ఇది దేవవర్గు. దీనికి (ఆం.నా. 42) ఈతిర్యగ్వర్గు జగము లెన్నగ (సాం.ని. 845) (324) అని ప్రయోగములు చూపినది. సూరియు దీని నంగీకరించె. (చూ. ఇతరాధారములు)

కావున వర్గువులో వువర్ణకలోపము చెప్పుట యుక్తమే. అర్ఘు లోలి అను ప్రయోగమే చూచినను వువర్ణకలోప మగు నని చెప్పరాదు. పైఁగా దీనికి 'అర్ఘు వోలి' అనుపాఠము గల్గుటను వఝులవారు స్పష్టము చేసిరి. కాఁగా 'అర్ఘు వోలి' అనుపాఠమునే స్వీకరించినచో అర్ఘు లోలి యసాధు వనవలసియుండును. ఏకయోగ శిష్టము లగునీయుత్వవువర్ణములలో నుత్వము మాత్రమే వచ్చి, వువర్ణము రాకుండుటకు వీ లేది? ఇంక నుత్వమును మాత్రమే విధించినపక్షమున వుగాగమము బాల. సిద్ధ మగును గావున అర్ఘులు అనుచో వికల్ప మనియు, ధర్మువులు మొద

www.mohanpublications.com
లగుచో నిత్య మనియు నచ్చోట బహుళశబ్దముచే గ్రహింప నవకాశము గలదు.

అర్థు వోలి అనుపాఠమునే ప్రమాణీకరించి వుగాగమము నిత్యమే యనియు దానిని సాధించుటకే యిది యారబ్ధ మనియుఁ దలఁచుటకు నావిషయమును స్పష్టముగాఁ జెప్పలేదు. ప్రధానాంశము బాల. సాధింపఁగలదు. కావున 'నర్థాదుల కుత్వంబు నగు' నని మాత్రమే చెప్పినఁ జాలు నని తోఁచుచున్నది.

వర్గువు అనుచో వులోపము వివరింపఁబడినదే కాని సూత్రముచే సాధింపఁ బడలేదు. అదియు సూరి బహుళశబ్దముచే సంగ్రహింపవచ్చును. తరువాతి (శబ్ద. 26) సూత్రమున దీనిని సంగ్రహించికొనవచ్చును.

(ఇఁక నున్నంతలో వువర్ణకము వుగాగమమున కుపలక్షణ మనుమార్గ మొక్కటే యాశ్రయణీయ మనఁదగియున్నది.)

సర్వ. 'నాగువు'ను గూర్చి ప్రస్తావించినది. దీనివిషయము బా.సూ.లోఁ బ్రసక్తము.

## రాహు - బాహు

**26. రాహు బాహు శబ్దంబుల కంతట వువర్ణకలోపంబు వైకల్పికంబు.**

రాహు శబ్దమునకును బాహుశబ్దమునకును బైని వువర్ణకము వికల్పముగా లోపించు నని సూత్రమునర్థము. రాహువు - రాహు. బాహువు - బాహు. ఇట సర్వ. 'రాహు అన్నది ఉదంతనామము. కావున ఉకారాంతగోశబ్దంబుల కను సూత్రముచే వువర్ణక మైనది. (221) కు.పం.(47), సుబో.(73)ల ననుసరించి చెప్పినది. ఈవ్యాఖ్యలయభిప్రాయము సరి గాదు. ఇయ్యది మహత్తు నవుటచే ఉకారాంతం బగుమహత్తునకు (తత్స. 50) అనుసూత్రముచే వువర్ణకము చేయవలసియున్నది. (ఘం. 55)

సూత్రమునం దంతట ననుశబ్దమునకుఁ బ్రయోజన మేమియో సూత్రకర్త చెప్పలేదు. కానీ రాహువులు - రాహులు, బాహువులు - బాహులు, అని యుదాహరించుటచే 'అంతట ననఁగా నన్నివిభక్తికవచనములయందును (సర్వ. 221) నిక్కార్య మగు నని చెప్పుటయే యుద్దేశించె ననవలెను. కాఁగాఁ దత్స (91) సర్వ. (221) వుగాగమమునకును లోప మవు నని చెప్పఁదలఁచినపుడు వర్ణకలోప మనుట సరి కా దనియు వర్ణలోప మను టుచిత మనియుఁ బేర్కొనుట

www.mohanpublications.com
యుక్తమే. ప్రత్యయ మైనదియుఁ గానిదియు నైనవువర్ణము లోపించుటయే సూత్రకర్త యుద్దేశించినట్లు లక్ష్యములు స్పష్టము చేయుచున్నవి గదా.

ఇది యి ట్లుండ సుగమ. 'రాహువులు – రాహులు, బాహువులు – బాహులు అనుచో బహువచనమునందును వుప్రత్యయము లోపించినరూపము లని గ్రహించున (54) దని యాగమవర్ణమును గూడఁ బ్రత్యయ మనుట యసంగతము.

ఘం. 'రాహు+లు బా. తత్సమ. 50సూత్రమునందలివువర్ణకము వుగాగమమున కుపలక్షణ మగుటచే రాహు+వు+లు అని నిల్చును. ఈ 26 సూత్రమున 'అంతటన్' అనుటచే వువర్ణకలోపము వుగాగమలోపమున కుపలక్షణ మగును. కావున వుగామము లోపించిన రాహులు అగు (55) నన్నది.

బాల.లో వువర్ణకము వుగాగమమున కుపలక్షణ మని చెప్పవలసిన యవసరము లేదు. ఆసూత్రము వువర్ణకమునే విధించెను. కావున వుగాగమము రా దేమో యని యెంచరాదు.

'వువర్ణకేతరవిభక్తి పరం బగుచో' ననుదానిచే నిట వుగాగమ మగుట కెట్టి యవరోధమును లేదు. వువర్ణకేతరవిభక్తి పరం బగునపు డనఁగాఁ బ్రథమైక వచనమున వువర్ణక మగుశబ్దములకుఁ దదితరవిభక్తిపరకత్వమున నని స్పష్టము. కావున నుదంతము లగుమహత్తులకును బ్రథమైకవచనమున వువర్ణకము వచ్చు సందర్భము గలప్రాతిపదికకు నితరవిభక్తిపరకతలో వుగాగమ మవును. కావున బాల.లో నిట నుపలక్షణ మని చెప్ప నక్కఱ లేదు.

ఇంక నీప్రౌఢవ్యాకరణమందును వువర్ణకము వుగాగమమున కుపలక్షణ మన్న దీవ్యాఖ్య. ఇట లక్ష్యసామర్థ్యమునుబట్టి య ట్లర్థము చేయక తప్పదు. అంతట ననుటవలన నుపలక్షణ మనుట మాత్రము సరి గాదు. ఇంతకు ముందు సూత్రమున అంతట లేకున్నను వర్ణకము వర్ణమున కుపలక్షణము గాలేదా. కానీ అంతట ననుశబ్ద మీపక్షమున వ్యర్థము. పూర్వసూత్రమునను వువర్ణకము వుగాగమమున కుపలక్షణ మన్నది గదా యీవ్యాఖ్య. ఆసూత్రమునం దంతట ననుపదము లేకున్నను వువర్ణాగమము సిద్ధించినట్లే యిచ్చట మాత్ర మంతట ననుపదము లేకున్నను వువర్ణకము వుగాగమమున కుపలక్షణము గాదా. వువర్ణకమునకుఁ జెప్పినలోపము వుగాగమమునకు నవునే కదా. ఇంక నంతట ననుపద మేల. కాఁగా వువర్ణకలోప మనుటచేఁ బ్రథమైకవచనలోపమే కావలసి

www.mohanpublications.com
యుండఁగా నంతట ననుపదము ననుసరించి వుగాగమము సయితము లోపించు నన్నచో నది సార్థకము గాఁగలదు.

కానీ యాగమవువర్ణమునకు లోపము విధింపవలసినయవసర మున్నదా? ఘం. 'బాహువులు బాహులు అనురూపములను సాధించుట సిద్ధార్థానువాదమె (55) యన్నది. అనఁగా రాహుశబ్దమునకు వుగాగమలోపము విధింపవలసియే యున్న దని ఘం. అభిప్రాయ మేమో. బాహు అనుచో నుదంతముపై బహుళ మైనవుగాగమము (ఘం.55) రాహు అనుచోఁ గాదా. శంభులు ఇత్యాదులు డుమంతపక్షమున నవును. కావున వుగాగమాభావముచే సాధింప నక్కఱ లే దని వఝలవారు (వ్యా.సం.స.507) భావించిరి. కాని రాహుఁడు అనురూపమును శ.ర. కాని సూ.ని. కాని చూపలేదు. ప్రయోగము చూపలేదు గాని వఝలవారు 'రాముఁడు' అనునదియుఁ జూపిరి. (వ్యా.సం.స.558) దీనికిఁ బ్రయోగములు వెదుకవలసియున్నది. ఏ మైనను వుగాగమాభావపక్షము బాహుశబ్దమునకువలె రాహుశబ్దమున కుండుట యసంభవ మనుటకు మాత్ర మాధారము గానరాదు.

బాహు+లు అని యున్నపుడు ఒకవిభక్తిప్రత్యయము పర మగుచుండఁగాఁ బూర్వ మున్నవిభక్తిప్రత్యయము సహజముగనే లోపించిపోవును. వువర్ణకేతర విభక్తి పర మగుచో నని మొద లయిన (బాల.తత్స.49) సూత్రమునుబట్టి వుగాగమము కలిగినయెడల 'బాహువులు' అని యగు (222) నన్నది. ఇది కేవలము సంప్రదాయవిరుద్ధము. దీనివలన బాహువు అనుప్రథమైకవచ నాంతముపైనే బహువచనలువర్ణము చేరఁగా నిం కొకవిభక్తి యైనది. గావున మొదటివిభక్తి లోపింపఁగా పిదప నాగమముగాఁ జెప్పఁబడిన దన్నమాట. విభక్తిపై విభక్తి యగుట యేమో యర్థము గాదు. ప్రాతిపదికపైఁ జేరవలసినయీవిభక్తులు ప్రథమైకవచనాంతపదముపైఁ జేరుట యశాస్త్రీయము గదా. ఈవ్యాఖ్య యిచ్చుటనే గాక రాహువు అనుదానికి లువర్ణకము పరము కాఁగా 'వు' లోపించి రాహులు అని యగును. అని యీపద్ధతి (221) లోనే యంతకు ముందును జెప్పినది. ఈ మార్గము కేవల మసంగతము. రాహుశబ్దముపై 'లు' చేరఁగా వుగాగమము వచ్చిన 'రాహువులు' అనియు బాహుళకముచే రాకున్న 'రాహులు' అని యగు ననురీతిగాఁ బ్రక్రియను నడపవలసియున్నది.

కావున వుగాగమమునకు లోపము చెప్పుట వ్యర్థము.

www.mohanpublications.com

కాఁగా వువర్ణకలోప మనులక్షణము బాగుగనే యున్నది. 'అంతట' నను పద మెట్లును వ్యర్థము గావున దొలఁగింపఁదగు. ఇంక లక్ష్యములందు రాహులు అనురీతిని సూత్ర ముదాహరింపవలసినయవసరము లే దని మాత్రమే నిర్ణయింపఁ దగును. లేక స్పష్టత కనఁదగు.

సర్వ. 'రాహుబాహుశబ్దముల కంతట వువర్ణకంబు వికల్పంబుగా లోపించు' నని చెప్పఁదగు నన్నది.

ఇందు బాహుశబ్దము వువర్ణకలోపముతో 'బాహ' అని యుండుటకు సూత్రకర్త 'బాహప్పళించి' అనున దొక్కటి లక్ష్యము చూపెను.

దీనిం గూర్చి వర్ఘులవా రిట బాహుశబ్దము లే దనియు బాహ+అప్పళించి అని యుండ సంస్కృతీయాకారమునకు సంధి యైన దనియుఁ బేర్కొనిరి. బాహు అనుశబ్దమును శ.ర., సూ.ని. పేర్కొన్నవి. కాని దీనికిఁ బ్రయోగములు చూపలేదు. బాహు+అప్పళించి అనువిభాగము సరి గా దనియు నట్టిసంధి భారతమున లే దనియు ఘం.(271) పేర్కొన్నది. సర్వ. ఇట్లే తలఁచినది. (221)

'బాహు' అనునది కల దనుట కీప్రయోగ మొక్కటే యాధారము గాని యింకొకటి గానరాదు. సూ.ని. అసిలతాధృద్బాహు వేష్ఠింప (ఆము. 5.50) అను ప్రయోగ మొకటి చూపినది. అప్రయోగమును గూర్చి తద్వ్యాఖ్యాత చేసిన వివరణముచే నిట వువర్ణకరహితబాహుశబ్దమే ప్రయుక్త మయ్యె నని సూ.ని. తలఁచియుండు. కానీ యది సరి కాదు. (చూ.బా.సూ) ఇట బాహున్ – వేష్ఠింప (బాహువును జుట్టికొనఁగా) – అని బాహుశబ్దము ద్వితీయాంతమైనది. కావున వుగాగమాభావముతోడిదే యీరూపము. ప్రథమాంతము కాదు. కావున వువర్ణకము లేనిబాహుశబ్దమున కిది యాధారము గాదు.

కాఁగా 'బాహప్పళించి' యనున దొక్కటే మిగిలినది. బాహు అనుపదము ప్రత్యేకముగా నెచ్చటను లేదు. తిక్కనయుఁ బ్రయోగింపలేదు. కానీ తిక్కన బాహప్పళించి అని ప్రయోగించెను. దీనిని సమన్వయించు టెట్లు ? బాహప్పళించు అనునది శబ్దపల్లవముగా గ్రహింపఁదగును. (చూ.బా.సూ)

కావున బాహుశబ్దమునకు వువర్ణకలోపము చెప్ప నక్కఱ లేదు. 'రాహు' అనుదానికిఁ జెప్పుట యుక్తమే. పూర్వసూత్రమునందుఁ జెప్పిన వర్గు అనుదానిం

www.mohanpublications.com
జేర్చి యిట రాహువర్గుశబ్దములకు రెంటికి వుపర్ణకలోపము చెప్పకొనఁదగు నని తోఁచుచున్నది. వుగాగమలోపము సయితము ముద్దేశించుటచే వర్గు అనుదాని నిట సూత్రకర్త చేర్పలే దేమో. వర్గులు అనురీతి వుగాగమరహితరూపము లింతకు లభ్యము గాలేదు.

సూరిసూత్రమందలిబహుళపదముచే 'రాహు' సాధింపఁదగియున్నను నిట స్పష్టముగాఁ జెప్పట యుచితముగనె యున్నది.

## విశ్వకర్ముఁడు

**27. విశ్వకర్ముం డనియు రూపంబు.**

విశ్వకర్మన్ శబ్దమునకు విశ్వకర్ముఁడు అనురీతిగాఁ గూడ రూపము గల దని యర్థము.

బాల. 'విశ్వకర్మాదులకు స్త్రీత్వం బగు' నని స్త్రీత్వమును నిత్యముగాఁ జెప్పి స్త్రీలింగత్వాతిదేశంబుచేత నుత్వడుజులు లే వని చెప్పినది. కావున విశ్వకర్ముఁడు అని యుండుటకు వీలు లేకపోఁగా నట్టిది కల దని చెప్పట కీసూత్ర మారంభింపఁ బడినది.

'విశ్వకర్మునికూఁతు' అను నెఱ్ఱనప్రయోగములోనియుత్వమును నిగాగమము నీశబ్దము డుమంత మని స్పష్టము చేయుచున్నది. విశ్వకర్మా – అనునది డుజ్వర్ణకము చేరుట కర్హ మైనశబ్దము. కానిచో నయ్యది డుమంతము గాదు. డుమంతము గాకున్న బాల.తత్స.21చే ఉత్వమును 23చే నిగాగమమును రాదు. కాఁగా నుత్వము ననుసరించి విశ్వకర్మా యనునది డుమంత మనియు ననఁగా విశ్వకర్ముఁ డనురీతిరూప ముండు ననియు గ్రహింపఁదగియున్నది. కావున నీసూత్ర మిట్లు చెప్పఁబడినది.

'విశ్వకర్ముని కూఁతు అనుచో ద్వితీయైకవచనరూప మగుప్రయోగ ముండుటచే ...డుమంతంబునకు అని యుండుటచే (54) అన్నది సుగమ. విశ్వకర్మునియొక్క కూఁతురు, విశ్వకర్మునికూఁతురు. (దానిన్ – విశ్వకర్మకూఁతున్) అనునర్థమున నిటఁ బ్రయుక్తము. కాఁగా షష్ఠీసమాసమున యొక్క లోపింపఁగా మిగిలిననిగాగమ మిది. అంతే కాని ద్వితీయైకవచననివర్ణము గాదు. ద్వితీయైకవచనరూప మనుట

www.mohanpublications.com
సరి గాదు. ఇంకc బైcగా సుగమ. 'దుమంతంబునకు' ననుసూత్ర మేల చూపినదో. ద్వితీయయందు నిగాగ మవుటకా, విశ్వకర్ముని అనుచో ద్వితీయైకవచనపరక నిగాగమా? లేక ద్వితీయైకవచనవర్ణమా? నిగాగమ మగుచో విభక్తిద్రుత మే మైనది? పరుషపరకత్వమున లోపించినదా?

నిగాగమమే కాక యుత్వమును, దీనిదుమంతతను నిరూపించుచున్న దనc దగును.

ఘం. 'ఈప్రౌఢవ్యాకరణాశయము సమంజసమె. విశ్వకర్మ శబ్దమునకు స్త్రీత్వము వైకల్పిక మననగును' (56) అన్నది వైకల్పిక మనుట సరి గాదు. అయ్యది సూత్రకర్త యాశయమును గాకపోవచ్చును. లక్షణము లక్ష్యానుగుణ మయియుండవలెను గదా! విశ్వకర్ముc డనుదానికి లక్ష్య మిది యొక్కటియే గాననవుచున్నది. సుప్రసిద్ధ మగు విశ్వకర్మ అనుదానిని నత్యంతము క్వాచిత్క మగువిశ్వకర్ముc డనుదానిని సమానములుగాc జెప్ప నేల? విశ్వకర్ముc డనియు రూపం బనుటలో నిట్టిరూపము కూడc గల దన్న నట్టిది క్వాచిత్క మని స్పష్ట మగుచున్నది గదా.

సర్వ. దీనితోపాటుగ కృష్ణవర్త్మ అనుదానిం గూడc జూపcదగు ననియు కృష్ణవర్త్ముcడు, కృష్ణవర్త్మము అనియు నుండవచ్చు ననియుc బేర్కొన్నది (255) కానీ యీనిర్ణయమున కాధార మేమో చెప్పినది కాదు. ప్రయోగముల నిచ్చియుండవలసినది. ప్రౌఢవ్యాకర్త శ.ర.లో విశ్వకర్మకు విశ్వకర్ముc డను రూపాంతర ముండుటను బేర్కొనెను. కాని కృష్ణవర్త్మకు (శ.ర.) చూపలేదు. సూ.ని. కూడ (365) కృష్ణవర్త్మ యొక్కటే చూపినది. కానీ 'ఆకృష్ణవర్త్ముc దుజ్జ్వలభీకరశరజిహ్వా లదర (శల్య. 1.362) అనుతిక్కనప్రయోగము గానవచ్చుచున్నది. వాయుభోజన కృష్ణవర్త్ము లైరి. (కకు. 1.17) ఇవి ప్రామాణికములు గా వన నక్కఱ లేదు. కావున సంగ్రహింపcదగును. 'కృష్ణవర్త్మము' కల దేమో. వెదుకవలెను.

విశ్వకర్మాదులలో బూషశబ్దమును సూరి చేర్పలేదు. శ.ర. పూషుcడు అనునదే చూపినది. కాని సూ.ని. పూష మకరస్థుc డైన (590) అను శ్రీనాథప్రయోగము నిచ్చినది. దీనింబట్టి పూషశబ్దమునకు స్త్రీత్వము గలదు. పూషునిపండ్లు దుల్ల (భాగ. 4.120) పూషుండు (భాగ. 9.155) అనురూపము లెట్లును గలవు. ఇది మనుజసంజ్ఞ కాదు. బాల. తత్స. 77సూత్రమందలిబహుళశబ్దముచే సంగ్రహింపc దగును.

www.mohanpublications.com

## మల్లురు

**23. ద్విత్వయుక్తలాంతంబుమీఁది లులకును రుర లాదేశంబు లగు.**

ద్విత్వముతోఁ గూడిన 'ల' (లకారముతోఁ గూడిన- ల)అంతమందుఁ గల శబ్దమునకుఁ బై నున్న 'లు, ల' అనువానికిని గ్రమముగా రు, ర యనునవి యాదేశము లగు నని యర్థము.

అరరే - మల్లురకున్ - అనుచో రేఫము ప్రాసఘటితముగాఁ బ్రయుక్త మయి ప్రబలప్రమాణ మయియుండుటచే నీలక్షణ మారంభింపఁబడినది. బాల.చే సిద్ధింపదు గావున నిట్లు చెప్పఁబడిన దని వ్యాఖ్యలు పేర్కొన్నవి. ఇందుఁ జింతామణి స్ఫూర్తి గలదు.

'లాంతా త్తు రురౌ తయోః క్రమేణ స్తః అనుదానివలెనే యిట (ద్విత్వయుక్త) లాంత మనియుఁ జెప్పఁబడియుండును. కానీ యట నమ్మస్సులకు రురలు విధింపఁ బడ నిట లులలకు రురలు చెప్పుట కొంత భేదము. ఇంక బాల. అదంతం బయి యనుసూత్రమున 'దీర్ఘపూర్వలోపధ' మనుటవలన నిట ద్విత్వయుక్తలాంతముపైఁ బ్రాప్తింపదు. కావునఁ జిం., బాల.లను రెంటిని దృష్టియం దుంచుకొని యీవిధానము ప్రారబ్ధ మనఁదగును.

'రాయంచకాళ్ల దౌలకయ మున్న' యన్నచో రలప్రాసము సిద్ధ మగుచున్న దని యహోబలుఁడు (కవిశి.201). ప్రాసము చెల్ల దనునప్పకవియభిప్రాయమును దిరస్కరించెను. కాఁగాఁ బ్రాసభంగ మగుటను గూర్చియు నిశ్చయింపరాదు. కాని సుబో. మల్లురకున్ అనుచోట మల్లులకున్ అని దిద్దినచోఁ బ్రాసభంగ మగు (71) నన్నది. అసలు దిద్దవలె ననుకొనుటయే యుచితము గాదు.

కాఁగా మల్లురు అనునది సాధించుట యుక్తమే. కానీ సూత్రము నిర్దుష్టముగాఁ గానరాదు.

'ద్విత్వయుక్తలాంతంబు' అని యున్నను ద్విత్వయుక్తలకారముతో గూడి, అకారము అంతమున గలశబ్దము అని (87) వివరించినది. లాంత మనుటచేతనే యకారమంతమం దుండుట స్పష్ట మగుచున్నది. ల+అంతము - లాంత మని యగును గదా. ఇట నకార ముచ్చారణార్థ మనఁదగునా? ఇట్టిస్థలముననే

www.mohanpublications.com
చింతామణియం దహోబలుఁడు 'అలాన్తా ల్లాంతా దితి చోక్తేః లోపధ స్యా ప్యకార స్యైవ గ్రహణ' (365) మ్మనుట స్మరింపఁదగును. తదనుసారముగనే యిట గ్రహింపఁదగును. కావున సరిచేయవలసిన దిట్లు గాదు.

'లకార మనఁగా అకారముతోఁ గూడినదానినే గ్రహించినచో ద్విత్వయుక్త లకార మనఁగా 'లల' యనురీతి నుండఁదగియుండును. కావున నట్లును జెప్పరాదు (87) అన్నది తత్త్వ. లకార మనియే సూత్రకర్త చెప్పిన అకారముతోఁ గూడిన లకార మని చెప్పుట కాధార ముండెడిది కా దేమో. కానీ (ల+అంత) సూత్రకర్త లాంత మని ప్రయోగించెను.

ఇంక నట్లు గ్రహించిన 'లల' అని కావలసివచ్చును గదా? అన్న నది యిబ్బందియే. కాన 'లల' యనుచో ద్విత్వయుక్తలాంతత యెట్లు? 'లల' అనుదానియందు ద్విత్వము రెండవలవర్ణమం దుండును. దానితోఁ గూడిన 'ల' యన నేది? మొదటిలవర్ణము. అది యంతమం దుండు టెట్లు? మల్ల అనుచోఁ గూడ రెండవలకారమే ద్విత్వము. కావున నటఁ గూడఁ గుదుర దని తోఁచును. కానీ 'మల్ల' అనులేఖనము ననుసరించిన నిది సరిపడఁగలదు. కృత్స్నము, భర్గుడు ఇత్యాదిగా సంయుక్తాక్షరములందు మొదటిహల్లుపైనే యచ్చు చేరఁగా మొదటి హల్లునకును నచ్చునకును మధ్యనుండు హల్లులు (కృత్ – స్న్ – అ, భర్గ్ – అ) అచ్చుతోఁ గూడినమొదటిహల్లుక్రిందఁ జేరుచున్నవి. సంస్కృతమున నిట్లు లేదు. ( కృత్స్న ) అని యచ్చు సంయుక్తాక్షరమునందలిచివరిహల్లుపై నుంచి వ్రాయఁ బడును. తెనుఁగులేఖనసంప్రదాయము విలక్షణముగా నున్నది. కాగా 'మల్ల' అనుచో మొదటిలకార మచ్చుతోఁ గూడఁగా రెండవలకారము క్రిందఁ జేరినది. కావున నిట ద్విత్వయుక్తత సరిపడవచ్చును. (మల్ల – యన్నది ద్విత్వయుక్తలాంత మని యెట్లో సమర్థించుకొనవచ్చును. కానీ శబ్దశాస్త్రమున లేఖనసంప్రదాయమును బట్టి నిర్ణయించుటయే యుచితముగాఁ గానరాదు. 'ద్విత్వయుక్తనువర్ణము ఇత్యాదిగా నీసూత్రకర్త వ్యవహరించుట కాననగును. (శబ్ద. 73) కానీ యీపద్ధతి యుచితము గాదు. శబ్దస్వరూపమును వర్ణించుచో లేఖనసంప్రదాయము ననుసరించుట యుచితము గాదు. కావున సలలోః అని చింతామణియు సలలువర్ణం బని బాలవ్యాకరణమును వ్యవహరించినట్లుగా సలలాంతంబు అనురీతిగాఁ జెప్పుటయే శబ్దస్వరూపవర్ణనమున కనుగుణ మైయుండు నని

www.mohanpublications.com
నిశ్చయింపఁదగును. ఇట సూత్రదళము నట్లె యుంచి సరిపుచ్చుకొనుట కవకాశ మచితమార్గమున లేదు.

ఇట తత్త్వ. ఈసూత్రమున ఌఌలకును ఱుఱ లాదేశంబు లగు ననుటకు బదులు విభక్తిలకారంబునకు రేఫం బగు నని యన్నచో నాసూత్రములోని (బాల.లోని) యంశము లిందుఁ జేరు ననువిషయము సుగమముగా స్ఫురించును. (88) అన్నది. బాల.ను స్ఫురింపఁజేయవలె నని సూత్రకర్త తలఁచెనో లేదో 'ఌఌలకు ఱుఱ లగు' ననుటలోఁ జింతామణిని స్ఫురింపఁజేయ యత్నించె నేమో యత్నించె నన నేల యనఁగాఁ జింతామణి యమృస్సులకే ఱుఱలు చెప్పినది గాని ఌఌలకుఁ జెప్పలేదు.

ఏది యే మైన ఌఌ – అనువానికిఁ జెప్పక లకారమునకు రేఫ చెప్పుట లాఘవము. ఆదేశము లగుఱుఱలలోనియుత్వాత్వము లంతకు ముందఱిఌఌల యందును గలవు గదా. వానిని మఱల నాదేశింప నేల? నిజమునకు మాఱుపాటు లకారము రేఫ మగుటలోనే. కావున లకారమునకు రేఫము చెప్పుట యుక్తము. సూరి తనయితరలక్షణగ్రంథములలో ఌఌలకు ఱుఱ లనియు బాల.లో నట్లు చెప్పకుండుటకుఁ గారణ మిదియే కావచ్చును.

'ఌఌలకు అనుషష్ఠ్యంతనిర్దేశముచేతనే విధింపఁబడినఱుఱలు ఌఌలస్థానమున నవుట సిద్ధించుచుండఁగా సూత్రకర్త మఱల నాదేశంబు లనుదళమును సూత్రము నందుఁ జేర్చుట ప్రయోజనవంతము గా దనియే నిశ్చయింపఁదగును.

తత్త్వ. సూత్రమును సవరించుచు 'ద్విత్వయుక్తలకారపూర్వకాదంతం బయిన తత్సమమహత్తుమీఁదివిభక్తిలకారమునకు రేఫం బగు నని సూత్రించుట శ్రేయ' (88) మన్నది.

కానీ సూరిసూత్రమును స్ఫురింపఁజేయుచుఁ జెప్పఁదలచినయీసూత్రములో 'తత్సమమహత్తుమీఁది' యని తత్సమశబ్దమును బ్రయోగించుటచే నాదళము లేనిసూరిసూత్రముచే బేలలు, మాలలు ఇత్యాదులలోఁ గూడ రేఫాదేశము గల్గు నన్నయపార్థ మేర్పడును. ఇంతకు ముందే తత్త్వ. ఈసూత్రము కూడ బాలవ్యాకరణ సూత్రమునకు దిద్దుబాటే కావున నీవిధానము కూడ మహత్తులమీఁదివానికే యనియుఁ దత్సమములకే యనియును దెలియవలయును. కా దేని కల్లలు, కా దేని మగపిల్లలు మున్నగుచోట్లను 'ఱు' రావలసివచ్చు (87) నన్నది. అట్టియెడల

www.mohanpublications.com

మఱల తనసవరణసూత్రమునందుఁ దత్సమశబ్దము చేర్చు టేల? (చూ.బా.సూ)

తత్త్వ. సమన్వయము బాగుగనే యున్నది. కానీ సర్వ. 'భిల్ల పుల్ల గల్ల మున్నగునామములమీఁదివిభక్తిలకారమునకు రేఫము కలుగుటయు సంభవించు చున్నది. అట్టిప్రయోగములు దృష్టపూర్వములు గావు. కావున సూత్రవిధి అతివ్యాప్తి దోషముపా లయిన దనక తప్ప (205) దన్నది. భిల్లురు అనురీతిరూపములు లేమి సంస్కృతనామములపైఁ గూడ నీకార్య మెల్లయెడల లే దనుట స్పష్టము.

పైఁగాఁ దత్సమమహ త్తనుటచే మల్ల యనునది తత్సమ మనవలసియుండును. ఇది సంస్కృతనామమే యవును, గాని తత్సమ మగుట కుదురదు. (ఘం.52) 'కృతోక్తం బగుసంస్కృతనామం' బనుచో సూరి యట్లే గదా ప్రయోగించియున్నాఁడు. (పైఁగా బల్లిదాదు లగుసంస్కృతతుల్యముల కట గ్రహణము లే దని స్పష్టము చేసెను. గూడ) 'మల్లురు' తత్సమ మవును గాని 'మల్ల' తత్సమము గానేరదు.

తత్త్వ. సూత్రము నెట్లును బాల.కు. సన్నిహితముగా రచింపఁదలఁచుకొన్నది. కావున 'ద్విత్వయుక్తలకారపూర్వకాదంతం' బనుటయు ననవసరమే. అదంతం బయి ద్విత్వయుక్తలోపధం బయిన' యని యుంచఁదగును. (అదంతం బయిన యనుదళము లేకున్నను నిబ్బంది యుండకపోవచ్చు. శబ్ద.20)

కానీ ద్విత్వయుక్తలోపధం బన్నను ద్విత్వయుక్తలకారపూర్వకాదంత మన్నను నది శబ్దస్వరూపవర్ణమున కనుగుణము గా దని పయివివరణమువలన స్పష్టము. కావున నీసవరింపులు సరి గావు.

తత్త్వ. మార్పుచేసినసూత్రములోను 'రేఫం బగు' ననుటచే నీయాదేశము నిత్య మనియే భావించిన ట్లున్నది. కానీ మల్లశబ్దముపైఁ గూడ నీవిధి వికల్ప మగుటను సర్వ.(204) ఘం.(530) (308) స్పష్టము చేసినవి.

'మల్లు లనుశబ్దమునకున్ మల్లులు మల్లు రని కృతుల మానుగఁ బలుకం జెల్లును గవియనుమతి నహివల్లభకేయూర, దురితవారవిదూరా. (స.సా.సం. విభక్తి.139) అని రెండు రూపములు నంగీకరించుచు, 'జెట్టిమల్లుల విఱుతున్' అనుతిక్కనప్రాసఘటితప్రయోగమును (140) మొట్టమొదటనే చూపినది స.సా.సం. కావున మల్లు లనురూపమే సామాన్య మయియుండఁగా రేఫాదేశము విశేషము.

ఘం. వ్యాఖ్యాత ము.ల.కౌ.లో 'అదంతం బయి ద్విత్వయుక్తలోపధం బయిన

www.mohanpublications.com
మహత్తుమీఁదివిభక్తిలకారంబునకును రేఫంబు వైకల్పికంబుగా నగు' (తత్స. 19) నని సవరించెను. వైకల్పికముగా నని సామాన్యము చేసి చెప్పుటకంటె రేఫ మగుట విశేషముగను, ప్రయోగము ననుసరించి క్వాచిత్కముగను గుర్తింపఁ జేయుట యుచితము. భారతప్రయోగమునుబట్టి రేఫాదేశము లేకుండుట సాధారణ మనఁదగునే కదా. ఇట్టిద్విత్వయుక్తలోపధములకు నీకార్య మితరశబ్దములయం దున్న దనుటకు ము.ల.కౌ. మల్లశబ్దము తప్ప నిం కొకటి చూపను లేదు. కావున నిట్టియెడ మల్లశబ్దముపయినే యిట్టికార్య ముండుటను గూడ స్పష్టము చేయఁదగును. (ము.ల.కౌ.సూత్రములోని 'ను'శబ్దమును నవసరము గాదు స.సా.సం.కర్తయు మల్లశబ్దమునకే చెప్పెను.)

సర్వ. పూపూవు అన్నట్లుగనే మల్లులు, మల్లురు అనుట యుక్త మని భావించినది. (205) కానీ యిట నొకభేదము గలదు. పూవు శబ్దమునకు రూపాంతరముగా 'పూ' యనునది గల దనుటలో నిట వ్యాకరణముచే సాధించినకార్య మేదియు లేదు. (నిజమునకు వులోపము చెప్పఁదగును) కావున నట్లు చెప్పియుండనవు. 'మల్లురు' అనుచో రేఫాదేశము వ్యాకరణముచే సాధింపఁబడునది. కావున నీవ్యాఖ్య విశేషణ మగువిశ్వకర్ముఁ డనురూపమును గూర్చి విశ్వకర్ముఁ డనియు రూపం బన్నట్లుగా 'మల్లు రనియు రూపం' బని చెప్పఁదగు ననుట కొంత నయము.

## చూపఱు

**95. కొండొకయెడల ఱుఱవర్ణకంబులు పరం బగునపుడును నత్వం బగు.**

సర్వనామప్రకరణమందలి దిది. అట 94 సూత్రము బిందుపూర్వకడకారము పర మగునపుడే యిత్వోత్వముల కత్వము సాధించుచుండఁగా ఱుఱలు పర మగునపుడును గల దని యీసూత్రము చెప్పుచున్నది. చూపు+ఱు = చూపఱు. చూపు+ఱన్ = చూపఱన్. చూచు + వారు, చూపు + వారు = చూపఱు అని యైనట్లు సుబో.(125) పేర్కొనె. చూచువారు చూపువా రె ట్లయినదో సుబో. వివరింపలేదు. చూపువారు అని ప్రేరణార్థమునందుఁ గాఁగలదు. కానీ యపుడు చూచువారు అనునర్థము పోయి, చూచునట్లు చేయువా రనునర్థము గల్గును.

చూపు+వారు= చూచుట కలవా రని యర్థము. (173) అని తత్త్వ. చెప్పినది.

www.mohanpublications.com
శ.ర.లో నీవ్యాకర్తయే చూపఱు (చూపు+వారు) అని చూపెను. (చూ.బా.సూ) దీని నంతాదులలోఁ జేర్చుకొని (శబ్ద.88) సూ.చే రురలకు ఱుఱలు చేసికొనవలె నన్నది. (172) తత్త్వ. సూత్రకర్త యభిప్రాయము నదియే కావచ్చును. (పగఱు= పగ+వారు (శ.ర.ఇదియు నంతాదులలోఁ జేర్పవలె నన్నమాట) ఇదే వఝులవారి యభిప్రాయమును.(వ్యా.సం.స.849) దీనిని మార్గాంతరమున సాధించుట యుక్తము. (చూ.బా.సూ.)

## ఎడ్లు - దేవళ్లు

**50. ఎద్దు దేవరశబ్దములకు లులలు పరంబు లగునపుడు దకారంబునకు డకారంబును, డకారంబునుత్వంబునకు లోపంబును వికల్పముగాను, రేఫమునకు ళకారమును,ళకారంబునత్వంబునకు లోపంబును నిత్యముగాను గ్రమంబుగ నగు.**

ఎద్దు శబ్దమునకు లులలు పర మైనపుడు దకారమునకు డకారము వికల్పముగా నగును. ఎద్దులు – ఎడ్డులు. ఉకారముపై నుత్వమునకు లోపము వికల్పముగా వచ్చును. ఎడ్డులు – ఎడ్లు.

వికల్ప మనుదాని నిట్లె డకారము, నుత్వలోపము ననురెండింటితోను వేర్వేఱుగా వ్యాఖ్య లన్నియు నన్వయించుట యుచితముగా నున్నది. (తత్త్వ.125) లేనిచో ఉకారము, నుత్వలోపము ననురెండుకార్యములు వచ్చినచో రెండును వచ్చుటయు, రాకున్నచో రెండును రాకుండుటయు నేర్పడి, ఎద్దులు, ఎడ్లు అగునే కాని యెడ్డులు అనుమూఁడవరూపమున కవకాశము లేకుండఁబోవును.

ఎద్దు శబ్దమున కొక్కదానికే యిక్కార్యము చెప్పుటంజేసి దకారంబులకు డకారంబు లగు నన్న ననవచ్చును. (కృత్) కానీ యుత్వలోపమును జెప్పవలసిన యవసరముమాత్రము లేదు. దకారములకు డకారమును మాత్రము చెప్పియున్న ఎద్దులు, ఎడ్డులు అని రూపము లవును. ఎడ్డులు అనుచోట గ్రుడ్డులు అనుచోట వలెనే బాల.ఆచ్ఛి.12 సూ.చేతనే యుత్వలోపము విభాషగా సిద్ధించి, ఎడ్డులు ఎడ్లు అనురూపము లేర్పడియుండెడివి. (బాహుళకమువలన నిట విభాష) ఉత్వ లోపమును విధించుట స్పష్టతకుఁ గావచ్చును. అయినను నవసరము గాదు.

లులలు పర మగునపుడు దేవరశబ్దమునందలిరేఫకు ళకారమును, ళకారముపై

www.mohanpublications.com
నత్వమునకు లోపము నిత్యముగాను నగును. దేవరలు = దేవళలు = దేవళ్లు. ఇట్లు దేవళ్లను, దేవళ్లచేత మొ. నిత్య మనుటచే దేవళలు, దేవరలను అనురీతి రూపము లుండ వని స్పష్ట మగుచున్నది. (శ.ర.) (సూ.ని.)

ఇట రూపాంతరము లేమి ళకారంబునత్వంబునకే లోపము చెప్ప నక్కఱ లేదు. 'రేఫంబునకు ళకారంబును, తుదియత్వంబునకు లోపంబును' అని చెప్పినఁ జాలును.

పూర్వమునం దెద్దు లనుస్థలములో డకారము రానపు డుత్వలోప మిష్టము గాదు. కావున డకారంబునుత్వంబునకు నని చెప్పుట యవసరమే. ఇట నట్టి యవసరము లేదు.

లులలు నిమిత్తము లగుట సమాన మగుటచే నీరెండంశములను సూత్రకర్త కలిపి చెప్పియుండవచ్చును. వేఱు సూత్రములుగాఁ జెప్పినఁ గొంత సౌలభ్య ముండెడిది. లులలు పరం బగునపు డనున దనువృత్తము చేసికొన్నచో దానిని రెండుసూత్రములందును బ్రయోగింపనవసరము నుండదు.

ఇట సర్వ. 'వరిశబ్దమునకు లులలు పర మగుచో రకారంబునకు డకారంబును దానిస్వరంబునకు లోపంబును నిత్యంబుగ నగు' నని పైవానికివలెనే దీనికిని బ్రక్రియ చూపియుండిన బాగుండెడి (298) దన్నది. చెప్పుట యుచితమే కాని పైవానికివలెఁ జెప్పుటలో వానికిని దీనికిని బోలికమాత్రము లులలు పర మగునపు డగుట యొక్కటే. సూత్రము రేఫమునకు ళకారము చెప్పినది. ఇట రేఫమునకు డకార మగుచున్నది. డకారమును దకారమునకు సూత్రము చెప్పుచున్నది. అదియు వికల్పము. ఇట డకారము రేఫమున కగుచున్నది. ఇట నీయది నిత్యము. కాఁగా వడ్లు – అనుదానిని బ్రత్యేకసూత్రముతో సాధింపక తప్పదు. అట్టియెడల ఆరుగ – ఆళ్లు, పెసర – పెసలు ఇత్యాదులప్రక్రియయుఁ బ్రసక్తము కాఁగలదు. అందుకే 'వడ్లు' అనుదానిం గూర్చి మాత్రము చెప్పకుండుటయు యుక్తమే యనియు ననవచ్చును. ఆరంభించిన నన్నింటిని బ్రస్తావించుట యుక్తము.

www.mohanpublications.com

## బహువచనాంతతుల్యనామము - బహువచనము

**48. దేశ్యంబునం గొన్నియెడల మహన్మహత్త్వార్థకబహువచనాంతనామంబులపై మఱల బహువచనప్రత్యయంబులు చూపట్టెడు. అచ్చో వారు వీరు మీరు శబ్దంబులయంత్యోకారంబున కకారం బగు.**

అర్థము స్పష్టము. వేడుకకాండ్రురు అనుచో వేడుకకాండ్రు అనునది మహదర్థక మైనబహువచనాంత (తుల్య) ప్రాతిపదికము. దానిపై నీసూత్రముచేఁ బ్రథమ యందు బహువచనము 'లు' రాఁగా, వేడుకకాండ్రు+లు అని యవును. ఇట్లె మహత్త్వార్థకస్థలమునను కోడండ్రు+లు అని యవును. ఇట బహువచనలకారమునకు రేఫ మె ట్లని ప్రశ్నము.

సర్వ. వేడుకకాండ్రు, కోడండ్రు అనునామములపై బహువచనప్రత్యయ మగు రువర్ణకము కలుగుటచే (290) వేడుకకాండ్రురు ఇత్యాదిగా నయ్యె నని వివరించినది. ఇది సమంజసము కాదు. రు అనునది బహువచనప్రత్యయముగాఁ జింతామణి గాని, చిన్నయసూరి గాని చెప్పలేదు. లువర్ణమే బహువచనముగాను ద్వితీయావిభక్తులలో 'ల' అనునాగమమును సూరి చెప్పెను. చింతామణి లాంతములపై రురలు చెప్పినది. కాని యవి యంతకు ముందు ప్రత్యయములుగా నిర్దేశింపలేదు. పైఁగా దారాదిసందర్భమున లులలకే రురలు చెప్పినది. ప్రౌఢవ్యాకర్తయు నాయైచోట్ల లులలకు రురలు చెప్పెనే కాని 'రు' బహువచన ప్రత్యయ మనుకొని ర-అనునది ద్వితీయాదులలో నాగమ మని కాని, చెప్పలేదు. పైఁగా సర్వ. రువర్ణకము కలుగఁగా కోండండ్రు, కోడండ్రురను వెలయాండ్రురు, వెలయాౘ్రండురను మున్నగురూపములు వచ్చు ననుట (290) యింకను నసంగత మయియున్నది. రువర్ణకము ప్రథమయందే కాక ద్వితీయాదులందు నవునా? ప్రథమాబహువచన మగురుప్రత్యయముపయి నువర్ణకాదిద్వితీయాదివిభక్తు లగు ననుట సంప్రదాయవిరుద్ధము గాదా. కావున రువర్ణకము వచ్చె ననుట యసంగతము.

కాఁగాఁ బ్రస్తుతసూత్రమున 'లుల'లకు రేఫము వచ్చునవకాశము సూచింపఁ బడలే దనక తప్పదు.

www.mohanpublications.com

ఘం. 'నిర్దిష్టరూపముల ననుసరించి బహువచనలకారమునకు రేఫము కలిగి వేడుకకాంఁడ్రురు (70) ఇత్యాదిగా నవు నన్నది. ఇది లక్షణము చేయుటలో లోప మని చెప్పక తప్పదు. లక్ష్యనిర్దేశమువలన నాకార్య మవు నని సమర్థించుకొన వలసినయవసరమును గల్పింప నేల? ఇట్టిచోట్ల బహువచనలకారమునకు రేఫ మగుట యొక్కరూపములందే యైన నట్లు చేయనవు. కాని నియతముగాఁ బెక్కెడలఁ గన్పించునంశమును సూత్రించుట యుచితము.

తత్త్వ. 'మఱల ననుసూత్రస్థపదబలమువలన 'రు' అని కాఁగా కోడంఁడ్రురు వెలయాంఁడ్రురు అని యగును (121) అన్నది. అయ్యది పొరపాటు. ఆ యభిప్రాయము ననుసరించినఁ బెక్కనర్థములు వాటిల్లఁగలవు.

కోడంఁడ్రురయం దనుచో కోడంఁడ్రు అనునామముపై బహువచనము చేయవలె. మఱల ననుటచే కోడంఁడ్రు అనుచోట నున్నట్టిది మాత్రమే వచ్చు నన్న కోడంఁడ్రురు అనియే యగును కోడంఁడ్రురయం దని యెట్లు? అట్లు గాక, కోడంఁడ్రురయం దను సప్తమీబహువచనాంతతుల్యమే నామ మగు నన్న 'కోడంఁడ్రయందురయం' దని కావలెనే కాని కోడంఁడ్రురయం దని యగు టెట్లు? మఱల ననుటచే నదే వచ్చు నన్న కోడం ద్రనుచోటిది ప్రథమాబహువచనము గావున దానిపై మఱల నట్టిదే చేరఁగా దీనికి ద్వితీయాదివిభక్తులయందు రూపము లుండనేర వని నిర్ణయింప వలసివచ్చును. అది సూత్రకర్త చూపినలక్ష్యములకే విరుద్ధము.

పోనీ ప్రథమయందే యిట్టిరూపము లుండు నన్నను ఒకరు అనుదానిపై మరల 'రు' అనునదే రావలెను గదా, యపుడు ఒకరురు అనియే కావలెను. 'ఒకరులు' ఎ ట్లగును. ఇట్లే 'చూపఱుఱు' కావలదా?

దీనిం గూర్చి తత్త్వ. 'శబ్ద 86 సూత్రమునఁ దఱచుగ ననుటచే నిచట (ఒకరులు) లు అనునది రు కాలే దని తలంపవలయు (121) నన్నది. మఱల ననుసూత్రస్థపదబల మిట నే మైనదో యీవ్యాఖ్య వివరించిన బాగుండెడిది 'తఱచుగ' అనుదానిచే బాధింపఁబడినదా? ఒకరు అనుచో నంతకు ముం దాసూత్రముచేతనే రేఫ మైనది. ఈసమన్వయమును సముచితముగా లేదు.

ప్రస్తుతలక్ష్యములలో సర్వ. పేర్కొన్నట్లు 'ఒకరులు' అనునది సరి యైనది కాదు (291). కానీ యది ఒకరుఁడు అనుదానిబహువచనాంతరూపమే. సూరి మార్గము నీతఁడు మార్చుకొనుటచేత (శబ్ద. 81) ఒకరువులు ఇత్యాదిరూపము

www.mohanpublications.com
లీతఁడు సాధింపలేకపోయెను. సాధించియున్న 'ఒకరులు' ఇట లక్ష్యమే గా దని గుర్తించెడివాఁడు.

ఇంక నీసూత్రారంభమును గూర్చి కు.పం. 'ఒకానొకచో నామంబు సంశ్లిష్ట బహువచనాంతతుల్యం బయి' బాల.ఆచ్ఛి. 18 సంశ్లిష్టబహువచనాంతములకే కాక యసంశ్లిష్టబహువచనాంతములును మఱల బహువచనము నెనయు నను విశేషముం దెల్పఁ బ్రకృతసూత్రారంభ మని తెలియవలయు' (56) నన్నది. దీనినే కొంత సవరించి సుబోధిని 'సంశ్లిష్టములు కానిశబ్దములకును, మహ న్మహత్యర్థకములకును, (సంశ్లిష్టములకు నని వ్యాఖ్యయభిప్రాయము గావచ్చును) గూడ (89) చెప్పుట కీసూత్రము ప్రారంభింపఁబడినట్లు తలఁచినది.

తత్త్వ. 'ప్రయోగదృష్టంబులు గ్రహించునది అనుటచే కోడండ్రురు ఇత్యాదులును సాధ్యములే. కావున అమహదర్థములకే యని తలంప నక్కఱ లే దని సుబో. అభిప్రాయమును విమర్శించి కు.పం.అభిప్రాయమునే యామోదించినది. (120)

కోడండ్రును ఇత్యాదులు సూరిలక్షణముచేతనే సాధ్యము లన్నను నతఁ డట మహన్మహత్యర్థకములను జూపలేదు. కావున స్పష్టము చేయుట కిది ప్రారంభింపఁ బడినది. 'మహన్మహత్యర్థక' అనుసూత్రగతపదము సూరి యమహత్తులకే యక్కార్యము చెప్పుటను స్ఫురింపఁజేయును.

కాని కోడండ్రురు అనురీతివి బాల.సిద్ధములే యైనచో నట మాత్రము రేఫాదేశ మె ట్లన్నది ప్రశ్నయే. ఈసూత్రములోని 'మఱల' పదబలముచే సాధించినది సూరిసూత్రమున నట్టిబలవంత మైనపదము లేదు.

అట నొకరీతి సమన్వయింప వచ్చును. కోడలు అనుప్రాతిపదికయే కోడండ్రు అనురీతిగా మాఱి ప్రాతిపదికమగుచున్నది. కోడలు అనునదే యిట్టిరూపము నందిన దగుటచే నీయది యాల్వాదులలోని దని గ్రహింపవచ్చును. అట్టియెడల నాల్వాదిసూత్రముచేతనే రేఫ మవును. ఇట్లే వేడుకకాండ్రు రిత్యాదులు నని గ్రహింపఁ దగును.

చూపఱు మున్నగువానిప్రక్రియ సూరి నిరూపింపలేదు. కావున నట నిబ్బంది లేదు. చెప్పిన నెట్లు చెప్పెడివాఁడో యనవచ్చును. ప్రౌఢ.లో మాత్ర మట్టిగ్రహణమున కవకాశము చాల కున్నది.

www.mohanpublications.com

ప్రస్తుతసూత్రము రచనమును సమర్థముగాఁ గానరాదు. 'మహన్మహత్త్యర్థకము' అని రెండింటిని స్పష్టతకయి సూత్రకర్త ప్రత్యేకముగాఁ బేర్కొనియుండవచ్చును. కాని సమా. 28, శబ్ద. 17 సూత్రస్థలములం దేకశేషముగా మహచ్ఛబ్దమును బ్రయోగించెను. ఇటఁ గూడ నట్లే చెప్పవచ్చును స్పష్టతకై ప్రత్యేకముగా జెప్పుట వలన స్త్రీవాచకములును గ్రహింపఁబడవలసివచ్చుచోఁ బ్రస్తుతసూత్రమునుబట్టి మహతి యనుపదమును బ్రత్యేకముగా బ్రయోగించె ననియు నట్లు ప్రయోగింపమిచేతఁ బైసూత్రములందు మహత్త్యర్థమును గ్రహింప వీలు లే దనియుఁ జెప్పినచో సమాధాన మేమి? ప్రస్తుత స్థలమునను మహత్త్యర్థకరూపములు లక్ష్యములు గాగలవు. కావున లక్ష్యసామర్థ్యముచేతనే యాసూత్రములకడ నేకశేషముగా గ్రహింపఁదగు నన్న నిటఁ గూడ నట్లే యేల గ్రహింపరా దని యనుమానము గల్గుట సహజమే.

సర్వ. దేశ్యశబ్దములు కొన్నిచోట్ల మహదర్థమునందును నమహదర్థమునందును గూడ బహువచనముపై బహువచనము నొందుట కనిపించుచున్న దనుట (290) యశాస్త్రీయము. ప్రథమాదివిభక్తులు ప్రాతిపదికలపైఁ జేరవలసియుండఁగా బహువచనముపై బహువచన మని పదముపై విభక్తి చేర్చుట సంగతము కాదు. సూత్రకర్త బహువచనాంతనామము లనుట దీనికంటెఁ గొంత నయముగా నున్నది. నామము లనుట నీవ్యాఖ్య పట్టించుకొన్నట్లు గానరాదు. తత్త్వ.యు నిట్లే పొరవడినట్లు తోఁచుచున్నది. (120)

'సూత్రమున బహువచనాంతనామములపై ననుట పొరపాటు. బహువచనాంతము నామము కానేరదు. బహువచనాంతతుల్యనామంబులపై ననుట శాస్త్రీయము (71) ఘం. అన్నది. ఇది కొంతవఱకు యుక్తమే. కాని సూత్రమున బహువచనాంతతుల్యనామ మన్న మాత్రమే చాల దని తోఁచుచున్నది. 'బహువచనాంతతుల్యనామంబులపై నని సామాన్యముగాఁ జెప్పినచో బహువచనాంతతుల్యనామంబు లుండుట ప్రసిద్ధ మనునర్థము గల్గును. 'బహువచనాంతతుల్యనామంబులపైఁ గొన్నియెడల బహువచనప్రత్యయములు వచ్చు' నన్న మఱి కొన్నియెడల నేకబహువచనములు రెండును వచ్చు ననురీతియర్థమునకు నవకాశ మేర్పడఁ గలదు.

ఏ దే మైనను బహువచనాంతముతోఁ దుల్య మైన నామరూపము అని

www.mohanpublications.com
బహువచనాంతతుల్యత పూర్వసిద్ధము చేయుటకంటె 'నామంబు బహువచనాంత తుల్యం బయి' అని బహువచనాంతతుల్యత్వము నిటనే విధించు టుచితము.

సూరి 'సంశ్లిష్ట బహువచనాంతతుల్యం బయి' యని చెప్పుట యిట స్మరింపఁ దగియున్నది. (ఆచ్ఛి. 17)

పైఁగా నిటఁ గేవలము బహువచనాంతతుల్య మనుటయు సరి కాదు. బహువచనాంత మన నేబహువచనము? ప్రథమయే కావలె నని నియ మేమి? ద్వితీయాదు లేల కావు?

'లువర్ణంబు బహువచనంబు' అనులక్షణము ననుసరించి లువర్ణమునకు బహువచన మని సంజ్ఞ. కాఁగా బహువచనాంత మనఁగా లువర్ణాంతము. అనఁగాఁ బ్రథమాబహువచనాంత మని యర్థము చేయుట కవకాశము గలదా? 'ఆల్వాదులబహువచనలకారంబునకు రేఫంబును' అనుచో (ఆంధ్రు) ఆలు-లను అనుచో ద్వితీయాదిబహువచనములందలిలకారమునకును రేఫము వచ్చి, ఆంధ్రను, ఆంధ్రచేత ఇత్యాదిగా నగును.

సూరి సంశ్లిష్టబహువచనాంత మనుటచే నట ద్వితీయాద్యంతములు గ్రహింపఁ బడనేరవు. కాడవండ్లను, కొడవండ్లచేత ఇత్యాదులు సంశ్లిష్టబహువచనము లన్నను (లవర్ణము విభక్త్యవయము గాన) సంశ్లిష్టబహువచన-అంతత కుదరదు గదా. 'కొడవండ్లు' అనురీతిగాఁ బ్రథమయందే యయ్యది సంభవము. కావునఁ బ్రథమయందే యని ప్రత్యేకించి చెప్పనవసరము లేదు. కాని యిటఁ బ్రౌఢవ్యాకర్త వారలు, చూపరులు అనురీతి నసంశ్లిష్టబహువచనాంతములు గూడ గ్రహించు చున్నాఁడు. అట్టియెడలఁ గేవలము బహువచనాంతతుల్యము లన్న ద్వితీయాది బహువచనాంతములును గ్రహింపవలసియే వచ్చును. కావున విస్పష్టముగా 'ప్రథమాబహువచనాంతతుల్యం బయి' యని చెప్పవలసియుండును.

'మఱల అనుదళ మనర్థక మైయున్నది. బహువచనాంత (తుల్యానామము లనుటచే వేడుకకాంద్రు ఇత్యాదు లె ట్లయినను నామములే యనక తప్పదు గదా. అట్టియెడలఁ బ్రాతిపదికావయవ మైయున్న లువర్ణము లేదా బహువచన తుల్య) రూపము బహుత్వార్థబోధకము గానేరదు. మఱల ననుటచే బహువచ నాంతముపై నిం కొకబహువచన మనునర్థము కలుగుచున్నది. అది సంప్రదాయ మునకే విరుద్ధము. కావున 'మఱల' ననుపద˘మిం దనర్థక మనక తప్పదు.

www.mohanpublications.com

ఆతరువాత 'బహువచనప్రత్యయములు చూపట్టెడు' ననుచున్నాఁడు సూత్రకర్త బహువచనప్రత్యయము లన నక్కఱ లేదు. 'బహువచనంబు చూపట్టెడు' నన్నను జాలును. ప్రత్యయము లనుటలో విరోధము లేకపోవచ్చును. కానీ బహువచన మనుదానిచేతనే యాయర్థము సిద్ధించుచుండ నింకను బ్రత్యయము లన నేల?

తత్త్వ. 'బహువచనప్రత్యయములు అనగా నొక్క లువర్ణకమే కాక లడాగమ సంబంధి యగులకారమును గూడ గ్రహింపవలయును. (ఈలకారము చింతామణి యందు బహువచనప్రత్యయ మని చెప్పఁబడెను) ఈలవర్ణమును బాలవ్యాకర్తయు విభక్తికి వచ్చినయాగమ మగుటచే బహువచన మనియే తలంచె (121) నన్నది. ఇది మిక్కిలి యసంగతముగా నున్నది. బహువచనప్రత్యయములు అనుదాని నేల గ్రహింపవలె నను టేమి? 'తక్కినవి యుభయంబు' లనుటచే నువర్ణాదులు (నవర్ణకము తప్ప) బహువచనములు నగును. అవియే బహువచనములు. అంతే కాని బహుత్వమున వాని కాగమముగా వచ్చినలవర్ణము బహువచనప్రత్యయ మగు టేమి? బహుత్వమున ప్రత్యయమున కాదేశ మగుటచే నయ్యదియు బహువచన మగుఁ గాక. కాని యస లైననువర్ణాదు లగుబహువచనము లుండఁ గా దీనిని గ్రహించ నేల? మిమ్ము, మాచే, తమకు, ఇత్యాదులలో 'ల' లేకున్నను నువర్ణములు బహువచనములు గావా? వేడుకకాంద్రు అనునామముపై 'కు' అనుబహువచనము రాఁగా దానికి లడాగమ మగును. 'కు' అనునది బహువచన మగుటచేతనే లడాగమ మైన దనియు గుర్తింపఁదగియున్నది. కాఁగా 'ను' మొద లగునవి యేకవచనములు నగును. కావున నవి రా వనియు బహువచనము లైనవే యగు ననియు నభిప్రాయము. 'ల' ప్రసక్తి యేల?

అది య ట్లుండఁగాఁ జింతామణి 'ల' అనుదానిని బహువచనప్రత్యయ మనె ననుటయు నెల్లయెడ సరిపడదు. 'కూర్చిలనునయో భవే ద్వితీయా తు' అనుచో ద్వితీయయందు మాత్రమే లవర్ణమును బహువచనముగాఁ (లు జసో ల శసః) జెప్పెను. తృతీయాదులందు 'ల' ప్రత్యయ మనలేదు. చింతామణి ననుసరించి లప్రత్యయమే గ్రహింపవలె నన్న వేడుకకాంద్రురతోడ మున్నగుతృతీయాదు లసాధువు లనవలసివచ్చును. పైఁగాఁ దృతీయాదులలోఁ జింతామణి జెప్పుటంజేసి తృతీయాదులందలిలవర్ణము ప్రాతిపదికావయవమే యగును, గాని ప్రత్యయమే కాదు. అట్టియెడలఁ జింతామణిపక్షము నాశ్రయించినచో వేడుకకాంద్రురతోడ

www.mohanpublications.com
నిత్యాదులలోఁ దోడాదులే బహువచనము లగును గాని లవర్ణము గాదు. సూరి ద్వితీయాదివిభక్తుల కాగమము చేసెను గాని, చింతామణి చేయలేదు గదా.

కావున నీతత్త్వ.వివరణ ముచితము గాదు. కాఁగా 'బహువచనంబు చూపట్టెడు' నన్నం జాలును. చూపట్టెడు ననుటకంటె 'నగు' ననుటయే యుక్త మనిపించెడిని. బహువచనాంతనామ మన్నపుడు దానిపైఁ (బహువచన) బ్రత్యయము చేయక తప్పదు గదా.

తత్త్వ. దేశ్యంబునన్ అనునది జాత్యేకవచనము కావున దేశ్యపదములయం దని యర్థము లభించు నని పేర్కొన్నది. (120) జాత్యేకవచన మనవలసిన యవసరము గానరాదు. తెలుఁగునన్ ఆంధ్రంబునన్ అనురీతినే దేశ్యంబునన్ అనఁగా దేశ్యభాషయం దనురీతిగా నేకత్వార్థము సరిపడుచునేయున్నది గదా.

కాఁగా 'నొకానొకచో నాచ్ఛికనామంబు ప్రథమాబహువచనాంతతుల్యం బయి బహువచనంబు నెనయు' నని సూత్రించినఁ జాలు నని తోఁచెడి. మహదాది వివక్ష లేమి మహదమహదర్థకములు గ్రహింపఁబడుటలో నిబ్బంది లేదు.

'ఆబహువచనలకారంబునకుం గొన్నియెడల రేఫం బగు' నని స్పష్టము చేసిన బాగుండును. కొన్నియెడల ననుటవలన వారలు, చూపఱులు ఇత్యాదులలో రేఫము లేకుండుటయు సాధింపఁబడును.

ఆపిదప సూత్రకర్త 'అగుచో వారు వీరు మీరు శబ్దంబులయంత్యోకారంబున కకారం బగు' ననెను. వారలు, వీరలు, మీరలు అని యవును. కానీ వారు, వీరు, మీరు అనునీమూఁడింట నుకార మంతమునందే యున్నది. కాని స్థలాంతరమున లేదు. కావున నంత్యోకారంబున కనుట స్పష్టతకే యగును.

'అగుచో వారు వీరు మీరు శబ్దంబుల కత్వం బగు' నన్నఁ జాలును. అత్వ 'మలో ఽంత్యస్య' యని చివరియల్లునకే యనఁగా నంత్యోకారమునకే యవును గావున నుద్దిష్టార్థము సులువుగా సిద్ధించును.

www.mohanpublications.com

## కు పరకనగాగమాభావము

**19. కువర్ణకంబు పరం బగునపుడు కవిత్రయంబువారిప్రయోగంబులం దక్క దక్కినమహాకవిప్రయోగంబులందునుం గొన్నియెడల నగాగమంబు చూపట్టదు.**

కవిత్రయేతరమహాకవిప్రయోగములందు సయితము కువర్ణకము పర మైనపుడు నగాగమము గానవచ్చుట లే దని యర్థము. ఉత్సవము కేఁగెడు, నిషధేంద్రు బచ్చుకున్ మొద లగున వుదాహరణములు.

ఈసూత్రమునందుఁ 'గవిత్రయంబువారిప్రయోగంబులం దక్క' ననుపదము లనవసరము లైయున్నవి. లక్షణమునెడలఁ గవిత్రయమున కధికప్రాధాన్యము నిచ్చినను కవిత్రయభాష, తదితరభాష యనురీతిగా భాషను రెండుగా విభాగించుట బాలవ్యాకరణమందే గాక యెందును గానరాదు.

'కవిత్రయంబువారిప్రయోగంబులం దక్క' ననుదళములు లేనిసూత్రస్థలములం దెల్లఁ గవిత్రయమువారిప్రయోగము లున్నవా? (కార. 17 మొ.)

ఇంకఁ గవిత్రయమువారిప్రయోగములు లేకపోవుటను వివరణమునందు స్పష్టము చేయవచ్చును. సమా. 18 సూత్రమునొద్ద నట్టివి కవిత్రయమువారి గ్రంథములయందు దొరకినవి కా వని యీవ్యాకర్తయే చెప్పెను గదా. ఈవివరణము ననుసరించి చూడఁగాఁ బ్రస్తుతసూత్రస్థలమునందు సయితము కవిత్రయంబు వారిప్రయోగము లనఁగా భారతేతరము లగుతిక్కనాదులకావ్యములందును నిట్టి స్థితి లే దనియే వ్యాకర్త యభిప్రాయ మగునా?

ఎఱ్ఱన 'జనార్దనుఁడవు, జని వఖిలముకున్' (హరి. ఉ. 8. 61) అని యొకచోఁ బ్రయోగించెను.

ఘం. 'ఇటఁ గవిత్రయేతరప్రయోగము లనఁగా భారతప్రయోగము లని తాత్పర్యము. ఏ లనఁ గవిత్రయమువారు కలిసి వ్రాసినగ్రంథము భారతము మాత్రమే. కావునఁ 'బద్మజు కైనఁ బాడియె' (నృసింహ. 2. 28) అనుప్రయోగ ముండుట విరుద్ధము గా (324) దని పేర్కొన్నది. కాఁగా నీయెఱ్ఱనప్రయోగముల ననుసరించియును 'కవిత్రయంబువారి'మున్నగుదళము సరి కా దని చెప్పఁదగును.

'(తక్కిన) మహాకవిప్రయోగంబులందునున్' అనుచోటిసముచ్చయార్థకముచేత

www.mohanpublications.com
మహాకవిప్రయోగములందు సయితము గల దన్న సామాన్యకవులప్రయోగములం దెట్లును గల దని యభిప్రాయము స్పష్టము. మహాకవులే ప్రయోగించుటచే నీవిధానము చేయుట యవసరమే యనియు వ్యాకర్తయభిప్రాయము కావచ్చును.

కాని మహాకవులు సామాన్యకవులు ననువివక్ష యేల? మహాకవిప్రయుక్త మవుట ననుసరించి యట్టివి యితర(సామాన్య) కవులు ప్రయోగించినచో గ్రహింప రాదా? మహాకవులగ్రంథములం దున్నవి మాత్రమే (యనింద్యగ్రామ్యములవలె) గ్రహింపవలెనా?(మహాకవిప్రయోగములం దున్నవే గ్రాహ్య మనుచో మహాకవు లన నెవ్వరో, యెవరు సామాన్యకవులో నిర్ణయింపవలసియుండును) కాఁగా నీపలుకులును సూత్రమునం దనవసరమే. అనఁగా (తక్కిన) మహాకవి ప్రయోగంబులందును ననుదళమును జేర్చుటయు నవసరము గాదు.

అట్టియెడల సూత్రమును 'కువర్ణకంబు పరం బగునపుడు నగాగమంబు కొన్నియెడలఁ జూపట్టదు' అని మాత్రము చెప్పినఁ జాలును.

ఇటఁ బ్రౌఢవ్యాకర్త వివరణమునం దిం కొకయంశమును జెప్పెను. 'ఇట్టిప్రయోగంబులంబట్టి యాగమశాస్త్ర మనిత్య మగుటవలనఁ దక్కినచోట్ల నకారాగమము రాకుండినను దోషంబు లే దనియు...'

ఇట 'నగాగమంబు – అనుసూత్రమున బాల.ప్రభావమును 'నకారాగమ మనుచో 'నః కౌ' యను చింతామణిస్ఫూర్తియుఁ గల వనఁదగును. కాఁగా నాగమశాస్త్ర మనిత్య మను పరిభాషచేతనే పైరీతియాగమము లేనిరూపములు సిద్ధించుటచే నీవిధాన మేల? అహోబలాదు లిట్టి నగాగమరహితరూపముల నసాధువులుగాఁ బేర్కొనియున్నారు. కావున వారివచనములను దిరస్కరించుటకే యిట్లు స్పష్టతకై సిద్ధార్థమును వ్యాకర్త వివరించియుండును.

కాఁగా నీయంశము చింతామణ్యాదివ్యాకరణములచే సిద్ధ మనియు స్పష్టతకే యిట్లు వివరించె ననియు గ్రహింపఁదగు నని సూత్రకర్తయే చెప్పిన ట్లయినది.

సుబో. 'పయిరీతిప్రయోగములకొఱకై యీసూత్ర ముద్దేశింపఁబడలేదు. ఏతత్సూత్రవిధానసామర్థ్యమున అశ్లీలార్థము తోచకుండుటకయి పువర్ణాంత పదములకు షష్ఠిలోని 'కు' పర మగునపుడు మాత్రము (మాత్ర మిక్కడ నుండుట కంటె పువర్ణాంతపదముల కనుచో నుండిన యుద్దిష్టార్థమును స్పష్టము చేయఁ గలదు) తప్పక నగాగమము చేయవలె ననియు లేనిచో నశ్లీలార్థము తోఁచు

www.mohanpublications.com
ననియు గ్రహింపవలసియున్నది (67) అని చెప్పినది. 'కొన్నియెడల చూపట్టదు' అనుటచే పెక్కెడల నగాగమము నిత్య మనియే యర్థము. దీనివలన పువర్ణముపై నీయాగమము నిత్యముగనే యవు ననఁదగును. కానీ యది ప్రస్తుతసూత్రముచేతనే సిద్ధించు నని సూత్రకర్త తలంచెనా?

విధానసామర్థ్యముచే నన్నది సుబో. విధానసామర్థ్యము నాశ్రయించుట కిందు బాధ గానరాదు. అట్లు గాక యాగమశాస్త్ర మనిత్య మ్మనుపరిభాషచేఁ గొన్నియెడల నగాగమము చూపట్టకుండుట సిద్ధ మయియేయుండఁగా మఱలఁ జూపట్ట దనుట వ్యర్థ మగు ననవచ్చును. అట్టియెడల వ్యర్థ మైనయీవిధాన మర్థాంతరమును జ్ఞాపనము చేయవలయును. ఆయర్థాంతరమువలన నీవిధానము చరితార్థము గావలయును. అనఁగా నగాగమము నిత్యమే యనునర్థము జ్ఞాపకసిద్ధము గావలె. అపుడే కొన్నియెడలఁ జూపట్ట దనునీవిధానము చరితార్థ మగును. కానీ యాగమశాస్త్ర మనిత్య మ్మనుపరిభాషచే నెల్లయెడల ననిత్యమే యగునా? కొన్ని యెడల లేకుండుట సిద్ధించును గావునఁ 'గొన్నియెడల నిత్య మనుటకయి యీ సూత్రము నారంభింపవలసినయవసరమే లేదు.

కానీ సూత్రకర్త తనయీసూత్రముచేతనే కొన్నియెడల నిత్య మగు నని భావించి నట్లు గానరాదు. ఆగమశాస్త్ర మనిత్య మగుటవలనఁ దక్కినచోట్ల నకారాగమము రాకుండినను దోషంబు లే దనియు – కుత్సార్థదోషవిస్ఫురణంబు గలుగక పువర్ణాంత శబ్దములమీఁద నకారాగమము వచ్చుట కేతత్సూత్రారంభప్రవృత్తి యైయుండును గాన నచ్చో మాత్ర మయ్యది యత్యావశ్యక మనియు దోఁచుచున్నయది' యని సూత్రకర్త వివరించెను.

తనసూత్రమే యందుకుఁ బ్రారంభింపఁబడినచో 'ఉండును' అను తద్ధర్మార్థకమును గాక 'ఉన్నది' యనుభూతార్థకవిశేషణరూపమునే ప్రయోగించి యుండెడివాఁడు గదా. తనసూత్రార్థమును గూర్చి 'అయియుండును' అని చెప్పుట యేల? అచ్చుట నాగమమము నిత్య మనుటకే యిది ప్రారంభింపఁబడిన దని నిశ్చయముగాఁ జెప్పవలెను.

కాఁగా 'నః కౌ' యనులక్షణముచేఁ జింతామణి నవర్ణాగమ మగు నని చెప్పుటలోఁ గొన్నియెడల మాత్రము నిత్య మనునభిప్రాయ మైయుండు నని చింతామణిసూత్రాభిప్రాయవర్ణనముగానే వివరింపఁదలఁచినట్లు సూత్రకర్త

www.mohanpublications.com

యభిప్రాయ మనుట నిశ్చయము. తనసూత్రమునభిప్రాయమే యది యైన 'తోఁచుచున్నయది' యన నేల? అత్యావశ్యక మని నిశ్చయముగనే చెప్పఁదగును.

సర్వ. 'ప్రౌఢవ్యాకర్త' కుత్సార్థస్ఫురణము లేకుండుటకై పువర్ణాంతశబ్దములమీఁద నగాగమము నిత్యముగా చేయువలయు నని, అందుకే సూరి కూడ సూత్రము వ్రాసె నని యనుచున్నాఁ (186) డని పేర్కొన్నది. దీనింబట్టి తూపునకు ఇత్యాదులో నగాగమము నిత్యముగా నగుట ప్రస్తుతప్రౌఢ. విధానముచేఁ గా దని చెప్పిన ట్లయినది. కానీ యీవ్యాఖ్య సూరి కూడ సూత్రము వ్రాసె ననుట యస్పష్టముగా నున్నది. ఈయభిప్రాయము లేనిచో సూరి నగాగమసూత్రము నసలు వ్రాసి యుండఁ డని (వివరించు నేమో) ప్రౌఢవ్యాకర్త భావించిన ట్లీవ్యాఖ్య యపార్థ మిచ్చుచున్నది. కానీ ప్రౌఢవ్యాకర్త బాల. లక్షణము నుద్దేశించె ననుటకంటె (ఘం. 49) 'నః కౌ' అనుచింతామణి లక్షణము నుద్దేశించియే యిట్లు వివరించె ననుట యుచితము. సూరిసూత్రము నట్టిదే యైనను సూరివ్యాకరణము నీవ్యాకర్త యెచటను బ్రస్తావింపఁడు.

'నకారం బసాధారణంబు ద్రుతం' బనుసూత్రమునొద్ద 'నకారంబు ద్రుతం' బనుసూరిసూత్రమును గాక, 'ద్రుతాఖ్యో నః' అనుచింతామణిసూత్రమును బ్రస్తావించి వివరించుటను స్మరింపఁదగును.

పువర్ణాంతములపై నీయాగమము లే దనియే సూత్రకర్త నిశ్చయ మైనట్లు వ్యాఖ్యలు భావించినవి. (తత్త్వ. 82, సర్వ. 86)

స. సా. సం నకారాభావమును బేర్కొనుచు 'నీతూపు కోర్వక' యను కవిక. ప్రయోగమును జూపెను (విభక్తి. 31) ఇట స. సా. సం. చూపిన 'కౌరవేంద్రు కొక్కొక్క' యనునన్నయప్రయోగము సరి యగుపాఠము కా దని వఝులవారు పేర్కొనిరి. (వ్యా. సం. స. 505) 'కౌరవేంద్రుఁ డొక్కొక్క' యనునది యసలైనపాఠము. స. సా. సం. చూపినపాఠమును ప్రౌఢ. కర్త చూడలేదో, చూచియు నిట్లు పేర్కొనెనో. కాని 'తోఁచుచున్నయది' యనుటచే సూత్రకర్త నిశ్చితాభిప్రాయమునకుఁ జేరికొన్నట్లు గానరాదు. ఒకవేళ 'తూపుకు' ననురీతిప్రయోగమును జూచినను 'అత్యావశ్యక మని తోఁచుచున్నయది' యనుటలోఁ గొంద ఱట్టిప్రయోగములు చేసిరి, కాని యది యంగీకరింపరా దని యభిప్రాయపడె ననుటలో విరోధము లేదు. అత్యావశ్యక మనుటచే నవసరము గుర్తింపఁబడినదే గాని యట నగాగమము

www.mohanpublications.com
నిత్యమే యను నిర్ణయము లేదు. అయినను 'పసుపు కిచ్చిరి (శృ.నై. 7-12) అనుదాని ము.ల.కౌ. (తత్స. 14) సొంపుకు (శ్రీరంగ. 1.252) అనుదానిని బాలకవిశరణ్యాదులును (119 పుట. వ్యాసంస. 506) చూపినవి.

కానీ సర్వ. 'ప్రౌఢవ్యాకర్త కుండలీకరణములనడుమ వ్రాసినవిషయము వ్యాకరణోచితము గాని, ప్రయోజనవంతము గాని కా (188) దనుట సంగతము కాదు. 'ఆగమశాస్త్ర మనిత్య మనుపరిభాష సంస్కృతసిద్ధ మగుటయే గాక తెలుఁగునను సమన్వయింపఁబడుచుండఁగా నయ్యది (తెలుఁగున నైనను) వ్యాకరణోచితము కాదను టెట్లు?

ఆగమశాస్త్ర మనిత్య మనుపరిభాషచేతనే చింతామణియందు నట్లే బాలవ్యాకరణమందును నగాగమము లేనిపైరూపములు సిద్ధము లవుచుండఁగాఁ బ్రయోజనవంతము గా దనుట యొప్పదు. కుత్సార్థదోషేత్యాదివాక్యము మాత్రము ప్రయోజనవంతము గా దనవచ్చును. 'కొంతసేపు కూర్చుండుము, రేపు కుదురునా' మున్నగు వానియందు లేనియశ్లీలతాస్ఫూర్తి యిట మాత్ర మేల తెచ్చిపెట్టుకొనవలెను. కావున పువర్ణాంతములపై నాగమ మవసర మను నభిప్రాయము విచార్యము.

ఇట్టినగాగమాభావ ముదంతములయెడనే గుర్తింపఁదగు ననియు ఋకారాంతములపయి నగాగమము నిత్య మనియు వ్యాఖ్యలు పేర్కొనుట యుక్తమే. (ఘుం. 49) అహోబలుఁడు ఋకారముపైని బ్రాయిక మనెను. ఒకవేళ దానినిబట్టియే సూత్రకర్త యిట నుదంతముల కని చెప్పలే దేమో. అనఁగా ఋకారాంతములపయి నిట్టిచో నగాగమము లేనిప్రయోగము వెదుకవలసియున్నది.

ఆగమశాస్త్ర మనిత్య మనుపరిభాషనే యాశ్రయించి 'షష్ఠీసమాసమందుఁ జెప్పబడిననుగా(మా)గమము సయిత మనిత్యమే యని గ్రహించుచో శిరసందము మున్నగునవి నుమాగమము రానిరూపములుగా గ్రహింపఁబడుచుండఁగాఁ బ్రౌఢ. నుగాగమమునకు లోపము చెప్పుటయు నిట్లే స్పష్టత కనవలె నట ఋకారాంతములపై నాగమము నిత్యమె యనుటయు నీస్పష్టతతోఁ బ్రయోజనముగా సిద్ధించును.

www.mohanpublications.com

# కంటె పరకనగాగమము

**20. కంటెవర్ణకంబు పరం బగునపుడును గొన్నియెడల నగాగమంబు చూపట్టెడి.**

'నః కౌ' యని చింతామణియు 'కువర్ణకంబు పరం బగునపు' డని బాల. కువిభక్తి పర మగునపుడే యుకారఋకారములకు నవర్ణాగమమును విధించినవి. కంటె వర్ణకము పర మగునపుడు సైత మీయాగమము గనంబడుచున్న దని ప్రస్తుతసూత్రము చెప్పుచున్నది.

చిం.,వి.వి.లును బాల. కుపరకనవర్ణాగమము నుకారఋకారములకే చెప్పినవి. కావున నిటఁ గొన్నియెడల ననుదళముచే నయ్యవియే గ్రహింపఁ దగును. 'కంటెవర్ణకంబు పరం బగునపుడును' అనుచోటి'ను'శబ్దముచేఁ బూర్వోక్త మగునుకారఋకారములకే యనుట సూచింపఁబడిన దనఁదగు. (కు.పం.43)

తత్క్రతుశతంబునకంటె, అనఘచరిత్రమునకంటె. ఇట సుబో. 'కొన్నియెడల నని యనుటచే తత్సుతశతకంబుకంటె మున్నగువానిలో నగాగమము లేకుండుటను గ్రహింపఁదగు (67) నన్నది. ఈయభిప్రాయమే మిగిలినవ్యాఖ్యలును గొన్ని పేర్కొన్నవి. (తత్త్వ.83 సర్వ.189 సుగమ. 49)

కొన్నియెడల ననుటచేఁ బ్రయోగవైరళ్యము దలఁపించినట్లు కు.పం. పేర్కొన్నది. అనఁగా కంటెపరకతలో నగాగమాభావమే ప్రాయిక మనియుఁ గొన్నియెడల మాత్రము నగాగమము కన్పించుచున్న దనియు నర్థము స్పష్టము. ఇట నెల్లయెడల నగాగమము లేదు. కావున నగాగమము గలకొన్నిస్థలములను గొన్నియెడల ననుదళము సాధించును.

సుగమ. ఇంకను విపరీతముగా 'కావునఁ గొన్నిచోటుల కంటెవర్ణకమునకు నగాగమము రా దని తెలియున (49) దని పేర్కొన్నది. నగాగమము కంటె వర్ణకమునకు వచ్చిన, శతంబుకంటెన – అని యగును గాని శతంబునకంటె నని గాదు. కావున కంటెవర్ణకంబునకు నగాగమ మనరాదు. కంటె పర మగునపుడు నగాగమ మనుట యుక్తము. అపుడు నామమునకే యాగమ మగును.

అదియుఁ గొన్నియెడల రా దనరాదు. నగాగమము రాకుండుటయే ప్రచురము

www.mohanpublications.com
పూర్వవ్యాకర్తలు విధించను లేదు. కావునఁ బ్రయోగానుసారముగా గ్రహించుటయే యిట విధానమునఁ దాత్పర్యము.

కువర్ణకము పర మగునపు డుకారఋకారములకు నగాగమ మవుచో శబ్దము మహదమహద్వాచకములలో నేది యైన నిబ్బంది లేదు. రామునకు, వనమునకు నిత్యాది. ప్రౌఢవ్యాకర్తయు మహదమహద్వివక్ష సేయక సామాన్యముగనే చెప్పెను. కాని యిచ్చిన రెండుదాహృతులును నమహత్తులే యయినను దరువాత (21) సూత్రమునందువలె నిట నమహత్తు లని చెప్పియుండమింజేసి మహత్తులకును నీయాగమము ప్రాప్తించునే యున్నది.

జనకునకంటె జననికి (కళా. 8.247) ఇట్లు నగాగమము మహత్తులకు నవు నని గ్రహించునప్పుడే సూత్రము సార్థకము కాఁగలదు. లేనిచోఁ దరువాతిసూత్రము నందే యందుతో కంటెను బేర్కొన్నఁ జాలును. ఆసూత్రమున నుదంతముల కని చెప్పఁబడినను నీసూత్రమున నట్లు లేమి ఋకారాంతములకు సైతము నవును గావున నాభేదమును బురస్కరించికొనియే సూత్రము రెంటిని వేఱుగాఁ జెప్పె నని సమర్థింప వీలు లేదు. ఋకారాంతములుగాఁ దెలుగున నిల్చువిధాత్రాదు లెల్ల మహత్తులే. కావున ఋకారమునకును నగాగమ మగు నన్నను మహత్తుల కవు నని యంగీకరించిన ట్లగును గదా.

విధాతృనకంటె ననురీతిరూపములు గలవేమో వెదుకవలసియున్నది. ఋకారమునకు నగాగమము లేకపోవుట కొన్నియెడల ననుదళముచే సంగ్రహింప వచ్చును. కానీ యట్టియెడల యుత్తున కని స్పష్టముగా నేల చెప్పరా దను ననుమానమున కవకాశము గల్గును గదా!

అట్టియెడల జనకునకంటె ననురీతి మహద్రూపములందలినగాగమమును బట్టి యిది వేఱుగాఁ జెప్పె ననవలె. సూత్రకర్త మహద్రూపమును గూడ నొకటి యిట నుదాహరించిన బా గుండెడిది. జనకునకంటె నిత్యాదులలోను జనకునికంటె ననురీతిగా నిగాగమము ప్రయుక్త మన్నను విరోధము లేదు గాని ప్రయుక్త మైన దానిని మార్చు టొప్పదు గదా. అమహత్తులకే, యుదంతములకే యవు నన్నచో నీకంటెను దరువాతిసూత్రమునఁ గలిపి చెప్పినఁ జాలును. కావున నీసూత్రము వ్యర్థ మైపోవును.

www.mohanpublications.com

# అందుపరక నగాగమము

**21. ఉదంతము లగునమహత్తుల కందువర్ణకము పరం బగునపుడును నగాగమంబు కొన్నియెడల గానంబడియెడి.**

ఉదంతము లైనయమహద్వాచకములకు అందు విభక్తి పర మగునపుడు సైతము 'న' అనునాగమము కొన్నియెడలఁ గానఁబడుచున్న దని సూత్రార్థము. అనిమిషనాయకత్వమ్మునయందు, పటమ్మునయందు ఇత్యాదులు లక్ష్యములు.

ఇట కు.పం.'ఆగమమువువర్ణంబుల కందువర్ణకము పరం బగునపుడు నుగాగమం బగు నని బాల.తత్స. 30 మఱి యిట విశేషమే మనఁగా నుగాగమ మనక నగాగమ మనుటయు ఆగమవర్ణముతో అందువర్ణకము సంధి కలియక యడాగమము వచ్చె నని చూపుటయు (44) అన్నది.

ఈయభిప్రాయములు సముచితములు గావు. దీనింబట్టి ప్రస్తుతసూత్రము బాల.తత్స.30 సూత్రమునకు సవరింపుగా రచింపఁబడిన దనవలెను. సర్వ. 'ఒడలు, బ్రతుకు మున్నగునాచ్ఛికశబ్దములకు మీఁద అందు వచ్చినప్పుడు కూడ నగాగమము కలిగి ఒడలునయందు, బ్రతుకునయందు నని రూపములు గలుగవచ్చు (193) నన్నది. ఇందు ఒడలునయందు ననురూపము లసాధ్యములు. ఒడలుశబ్ద మౌపవిభక్తిక మగుటచే అందు (ఏకవచన)పరకతయం దిత్వ మై, ఒడలియందు అనియే యగును. ఇపు డుదంతము గామి నగాగమము రా వీలు లేదు గదా. అట్టి ప్రయోగములును గానరావు. బ్రతుకునయందు ననురీతిగా నేర్పడవచ్చును. ఇట నాగమమువువర్ణములు లేవు. అయినను నగాగ మవుచున్నది గదా. కాఁ గా నీప్రౌఢ.లక్షణము 'ఆగమమువు –' అను సూత్రమునకే కాక ఉకారబుకారంబుల (29) సూత్రమునకును సవరిం పనవలయును.

పైఁగా కు.పం. సూరి చెప్పిననుగాగమమునే యీతఁడు నగాగమ మని చెప్పె నని తలఁచిన దేమో. అ ట్లయిన నది పొరపాటు. 'నుగాగమ మనక నగాగ మనుట యను కు.పం.పంక్తిలో నభిప్రాయ మిది కావచ్చును. నుగాగమ మని చెప్ప నేల? అది సూరియే సాధించెను గదా. సాధింపనిది నవర్ణము. కావున దానినే చెప్పవలయును. కాఁగా నిచట సూరిసూత్రము ననుసరించి నుగాగమ మెట్లును గల దనియు నగాగమ మవుట విశేష మనియుఁ బ్రౌఢవ్యాకర్త

www.mohanpublications.com
యభిప్రాయమును గుర్తింపనగును. కాఁగా నీయది బాల.లక్షణమునకు బూరణ మగునే కాని సవరింపుగా భావింప నక్కఱ లేదు.

ఇంకఁ గు.పం. పేర్కొన్నట్లు సంధి కలియక యడాగమము వచ్చె నని చూపుట యిందు విశేషము గాదు. ఆగమము నత్వసహితముగా విధించినసామర్థ్యము చేతనే సంధి కలియక యడాగమము వచ్చు ననఁదగును. అట్లు గాన నుగాగమ మనక నగాగమ మనుటచే పటమ్మున + అందు ననుచో సంధి జరిగి, పటమ్మునందు ననియు, సంధి జరుగకున్న పటమ్మునయందు ననియు రెండు రూపములును, నగాగమపక్షముననే సాధించి సూరిలక్షణము నీతఁడు సవరించె నని తలఁపరాదు.

ఏల యన బాల.లక్షణముచే నుగాగమము మహదమహచ్ఛబ్దముల కెల్ల నవును. అనఁగా నట సామాన్యముగాఁ జెప్పుటవలన నెల్లెడల నుగాగమము ప్రాప్తించును. కానీ ప్రస్తుతసూత్రమున నుదంతము లగునమహత్తులకు ననుటచే మహత్తులకు నగాగమము రాదు గదా. నగాగమముచేతనే ద్వైరూప్యము సిద్ధించు నన్నపక్షమున రాము+అందు, విధాతృ+అందు అనుచో నగాగమము లేమి రామునం దిత్యాదిరూపము లెట్లు? అందుకే కు.పం. బాల.తత్స.30 సూత్రమును మాత్రమే యిటఁ బ్రస్తావించిన దనఁదగును. ఆపక్షమునను సూరిమతమున మిత్రమునందు (మిత్రమందు) శంభువునందు (శంభువందు) ననురూపములు సిద్ధించును. దానికి సవరింపుగా నీసూత్రము ప్రారంభించిన మహత్తు లవుటచే నగాగమము రా వీలు లేమి, మిత్రమునం దిత్యాదిరూపము లెట్లు? ఇంక నయ్యవి తత్స. 29 సూత్రమునకే లక్ష్యము లన్న మిత్రమందు నిత్యాదిరూపము లసాధువు లని నిర్ణయింపవలెనా? కావున నుగాగమమునే ప్రౌఢవ్యాకర్త నగాగమ మని సవరించె నన్నపక్షమున మహత్తులయెడ భేదము వాటిల్లును.

సర్వ. బాల.కే సవరింపును బ్రతిపాదించినది. 'బాలవ్యాకరణమునందు చెప్పిన నుగాగమమును నగాగమముగా సవరించినయెడల ఒకే స్థానమున రెండు విధము లైనఆగమములను చెప్పికొనునవసరము తప్పును. ఉకారబుకారంబుల కందు వర్ణకంబు పరం బగునపుడు నగాగమంబు విభాష నగు – అని సవరించిన ట్లయిన (అనఁగా బాల.తత్స. 29 సూత్రమును సవరించిన నింక 30 సూత్రము పూర్తిగాఁ దొలఁగింపవచ్చును. ప్రస్తుతప్రౌఢలక్షణమును ననవసరమే యగు

www.mohanpublications.com
నన్నమాట.) రాము+న+అందు ము న్నగువిధముగా నై, నిత్యసంధియు వనమునందు, వనమునయందు మున్నగుచోట్ల వైకల్పికసంధియు బియ్యమునందు ము న్నగుతెలుఁగు(ఆచ్ఛిక?)శబ్దములపై నిత్యసంధియు నగును. (అనఁగా బియ్యమునయం దనుట తప్పు. ఈవివరణమువలనఁ బ్రస్తుతప్రౌఢ.లక్షణముచే నగాగమ మాచ్ఛికములపై రా దేమో యని యనుమానింప నవకాశము గలుగు చున్నది. బ్రతుకునయందు నని యగు నని యీవ్యాఖ్యయే చూపినది. నగాగమము సార్వత్రికము గా దనియే యభిప్రాయ మైనఁ దెలుఁగు, ఆచ్ఛికశబ్దము లను వివక్షయే సరి కాదు) వనమందు మున్నగుచోట్ల నగాగమప్రాప్తి లేకుండఁబోవును. 'అంద్వవగాగమంబులం దప్పు' ననుసూత్రముచేత నందు పర మగునప్పుడు సంధి పెక్కువిధములుగా నుండుట యంగీకరించినదే. కావున అన్నివిధము లగు రూపములును సులభముగా సిద్ధింప (193) వన్నది. ఇది యంత సులభముగాఁ గానరాదు. ఏల యన 'అంద్వవగాగమంబులు పరంబు లగునపుడు సంధిని సర్వ. పేర్కొన్నట్లుగాఁ బెక్కువిధములుగా నుండు నని సూరి చెప్పలేదు. యథా ప్రయోగముగా గ్రాహ్య మనియుఁ జెప్పలేదు.' యథాసంభవముగా గ్రహింపు మన్నాఁడు. ఇట యథాసంభవ మన నేమో సర్వ. సముచితముగా గుర్తింపలేదు. అపదములు పర మైనప్పటికిని నింతకు ముందు పదము పర మయినపు డకారాద్యచ్చులకు సంధి యెట్లు సంభవించుచున్నదో యట్లే అంద్వవలు పర మైనపుడును నగు ననియే యర్థము. రాములందు, రాములయందు నని యుదాహరించుచో నత్వమునకు సంధిని వికల్పముగాఁ జూపినట్లయినది. అట్టి యెడల రామున+అందు = రామునందు, 'రామునయందు' ననియుఁ గాక తప్పదు. ఇంక నత్త్వసంధిసూత్రములోనిబహుళపదముచేత నిత్యసంధి యగు ననవలెను. ఈనిత్యసంధి యెక్కడ? మహత్తులనగాగమమునకు నియతము. అమహత్తులకు నయితము కొన్నియెడల నగాగమ మనుటచేతఁ బ్రాయికముగా సంధి నిత్యమే యని సర్వ.పక్షమున నెన్నవలె.

పైఁగా నగాగమము 'విభాష' ననుటచే 'రామందు' ననురూపము గావలెను. అపుడు విభాషను మహత్పుంలింగములకు నాగమము నిత్యమె యనియు (సంధి నిత్యమే) వ్యవస్థ చేసికొనవలెను. అ ట్లయిన నుకారాంతములకు విభాష యనుట కొంత సరిపడవచ్చును. కాని ఋకారమునకును విభాష యన నేల? 'విధాతృ

www.mohanpublications.com
అందు అనురూపము గలదా? ఈ సర్వ.పక్షమున రూపము లేర్పడుటలో మిక్కిలి యసహజత్వమును, లక్షణమును నసమగ్ర మగుటయు గుర్తింపవచ్చును.

కాఁగా సర్వ. బాల.కుఁ జేసినసవరింపు సంగతము గాదు.

దీనికంటె (సర్వ. ననుసరించి సంధి నిత్య మనవలసినస్థలములలో) నుగాగమ మని చెప్పుట యెంతయు సమంజసము. కొన్నియెడల మాత్రమె యమహ ద్వాచకములకు (అమహత్తులకుఁ గూడ స్త్రీవాచకముల కసలు లేదు) కన్పట్టు నగాగమము విశేషముగాఁ బేర్కొనఁదగియుండఁగా నుకారబుకారములపయి సాధారణముగాఁ గన్పించునకారమును గూడ నగాగమమునుండియే సాధింపఁ బూనుట సముచితము కాదు.

కాఁగా నీనగాగమమును సూరి చెప్పిననుగాగమమును సవరించుటకుఁ జెప్పిన దను కు.పం.అభిప్రాయమును సరి కా దని స్పష్టము. అందు పట్టి కూర్చి విభక్తిషు – అని వి.వి. నుమాగమమునే విధించుట యిట గమనింపఁదగును. (ప్రౌఢవ్యాకర్త చిం., వి.వి.లను బ్రమాణములుగా స్వీకరించినవాఁడు గదా.

కాఁగా నగాగమవిధానమునుబట్టియే యడాగమ మగుట విశేషము గా దనఁదగును. రాములందు, రాములయందు నని సూరియు నుదాహరించుట స్మరింపఁదగును.

ఆతరువాత కు.పం. 'సంధి.24సూత్రమందలి 'సమాసమునయందు' ప్రయోగమునె వీనికి జ్ఞాపకముగ గూర్చిరి. ఇట్లు చేయుటవలనిలాభ మే మనఁ గా జ్ఞాపకసిద్ధం న సర్వత్ర అని యున్నది గాన నిట్టిప్రయోగములు క్వాచిత్కము లని గ్రహింపబడియుండు' (44) నన్నది.

ఇట్టిలాభము కొన్నియెడల ననుదళముచేఁ బ్రౌఢ.లోను సాధింపఁబడియే యున్నది. కాని 'సమాసమునయం' దనుప్రయోగమే నగాగమమునకు జ్ఞాపక మని సూరి తలంచె ననుట సమంజసము గాదు. అట్టిప్రయోగముచే నది యతని కిష్ట మగు నని గుర్తింపవచ్చును. కాని విధింపఁబడిన దను టెట్లు? ప్రౌఢ. చేసిన విధానములకుఁ బెక్కులక్ష్యములు సూరిభాషలో నున్నవి. ఉన్నవి గదా యని యాయయి ప్రౌఢ.లక్షణములు వ్యర్థ మనఁదగునా? నిర్దేశవిధానములందు దీర్ఘము, (ఇది వి.వి. చెప్పినది) చేసి యనుప్రయోగము మున్నగునవి సూరిలక్షణమునఁ

www.mohanpublications.com
గలవు. కానీ యట్టివానిం జెప్పినప్రౌఢ.లక్షణములు వ్యర్థము లని కు.పం. పేర్కొనలేదు గదా!

ఇది యి ట్లుండఁగా సుబో. బాల.సం.24 సూత్రమున 'సమాసంబునందు' అని మాత్రమే కలదు గావున దాని ననుసరించి యెట్టికల్పనమును జేయుట యుచితము గాకున్నది (69). (కాని సమాసంబునయందు అనుపాఠమే పెక్కు ప్రతులం గాననవుచున్నది) అనఁగా 'సమాసంబునయందు' ననియే ప్రయోగించిన నిట్టికల్పన ముచితమే యగు నని సుబో. తలఁచిన దనవచ్చును. కానీ యది సరి కా దని పైవివరణమువలన స్పష్టము.

సర్వ. యీనగాగమమును బాల.చేతనే సాధింప యత్నించుచు ని ట్లన్నది. ఆగమమువువర్ణంబులకు – అన్నసూత్రములో చెప్పినట్లు నుగాగమము కాక తదన్య మైననగాగమము వచ్చినయెడల నది యన్వత్వ మనిపించుకొనును. కావున విభాష యన్నపుడు వికల్పముతోపాటు అన్యత్వమును గూడ బాలవ్యాకర్త భావించె నని యంగీకరించినచో నవర్ణమునకు అవకాశము అచ్చుటనే కలిగె నని యన వచ్చును. అయినను అన్య మగు ఆయాగమ మేదియో చెప్పుటయు వివరించుటయు అవసరములు కాకపోవు. అందువలన ప్రస్తుతసూత్రము బాలవ్యాకరణమునం దున్నదానికి వివరణాత్మక మైనపూరణ మని యంగీకరింపవచ్చును. (193)

అన్యత్వము నంగీకరించినను నీవిధానము తప్పు దనుట స్పష్టము. ఇంక నట నన్యత్వము నంగీకరించు టేల? ఈయంశము బాలవ్యాకరణమం దున్నదే యనుటకా? అసలు విభాషాపదముచే నన్యత్వమును సంగ్రహింపఁబడు నని సూరి భావించె ననుట కాధార మేది? అట్లు భావించుట యుక్తమా? విభాషా పదమునకు వ్యవస్థ చేసినసందర్భములందును నన్యకార్యము నియమింపఁబడుట సంస్కృతసంప్రదాయముగాఁ గానరాదు. కావున విభాషాపదముచే నన్యత్వము గ్రహింపఁబడు నని భావించుట కవకాశమే లేదు. అట్లు భావింతమే కాక యీవ్యాఖ్యయే యింతకు మున్ను చూపిన 'బ్రతుకునయందు' ననునది యట సిద్ధించుట యెట్లు? అం దాగమమువువర్ణములే లేవు గదా. అనఁగా నగాగమ మవుటయు, నాగమములు లేనివానిపై నవుటయును, నన్యత్వముచేతనే సంగ్రహింపఁబడవలెనా? పైఁగా నాగమమువు లనుటచే నయ్యవి యమహత్తులే కావలె ననునియమ మట లేదు గావున మిత్రమందు, విష్ణువందు,

www.mohanpublications.com
ననురూపములును సాధ్యములే. మఱి యీనగామ మమహత్తులకే యవు నని ప్రౌఢవ్యాకర్త చెప్పుచున్నాఁడు. ఇ ట్లిద్దానిప్రత్యేకలక్షణము లన్నింటిని సమర్థించి కొనుచు నాసూత్రమునకే ముడిపెట్టుటకంటెఁ బ్రత్యేకముగాఁ జెప్పుటయే యుక్తము. అసలు లక్ష్యములను స్పష్టముగా లక్షణబద్ధము చేయుటకే గదా బాల. (తత్స. 30)సూత్రము ప్రారంభ మైనది. లేనిచో 29 సూత్రమునందే బహుళపదము నుంచినఁ జాలదా? అట్టిసూరిప్రక్రియలో నగాగమము నన్య కార్యముగాఁ జెప్పుట యుక్తము గాదు. సంప్రదాయవిరుద్ధము కూడ.

కావున నిది బాల. కుఁ బూరక మనుట మాత్ర మొప్పును.

వికృతివివేకాదులందలినవర్ణాగమవిధానమునకును బ్రౌఢ. నగాగమవిధాన మునకు సంబంధము లే దనుటయే లెస్స.

కువర్ణకము పర మగునపుడే నగాగమము చింతామణ్యాదులు పేర్కొన్నవి. ప్రౌఢవ్యాకర్తయు కంటె పర మగునపుడే యింతకు ముందు సూత్రమునఁ జెప్పెను కు, కంటెలు పర మయినపుడు మాత్రమే కాక, అందు పర మైనపుడు కూడ నగాగమము కల దని చెప్పుటయే ప్రౌఢవ్యాకర్తతాత్పర్య మను టుచితము. చార్థ మైన'ను'శబ్దమును 'అందువర్ణకంబు పరం బగునపుడు'ను' అని ప్రయోగించుటయుఁ బైయర్థమునే ప్రతిపాదించుచున్నది. అందు పర మైనపుడు నుగాగమమే కాక నగాగమము సైత మగు నని (ఆగమమువువర్ణముల కనుసూత్రము ననుసరించిన దన్నచో) సూత్రకర్త భావించినచో 'అందువర్ణకంబు పరం బగునపుడు నగాగమంబును కానంబడియెడి' నని 'నగాగమంబు' అనుదానిపైనే నుశబ్దము ప్రయోగించి యుండెడివాఁడు. కావున నానుగాగమవిధానములను దృష్టియం దుంచుకొని యీనగాగమవిధానము జరిగిన దనుట కవకాశము లేదు. కాఁగాఁ జింతామ ణ్యాదులందలినవర్ణాగమవిధానమున కీయది పూరకముగా గుర్తించు టొప్పు నని తోఁచుచున్నది.

కంటె పర మయినపుడు మహదమహత్తులు రెంటికిని, ఋకారమునకు (నవకాశము గలదు) నగుచుండఁగా అందు పర మయినపు డుదంతామహత్తులకు మాత్రమే నగాగమ మవుచున్నది. కావున నీరెండు సూత్రములు (20,21) ప్రత్యేకముగాఁ జెప్పఁబడినట్లు గ్రహింపఁదగును.

www.mohanpublications.com

కానీ తత్త్వ. 'కంటె వర్ణకంబు పరం బగునపుడు వచ్చెడినగాగమము కూడ నమహచ్ఛబ్దములకే వచ్చుచున్నది. అదియు నుదాహరణములనుబట్టి యుదంతములకే వచ్చుచున్నట్లు తెలియబడుచున్న' (84) దన్నది. అది యట్లె యైన 20, 21 సూత్రములను గలిపియే చెప్పు టుచితము. అట సూత్రకర్త మహత్తులకు నగాగమ మైనందులకు లక్ష్యము చూపలేదు. కానీ వేఱుగాఁ జెప్పుటనుబట్టి మహత్తుల కగు నని సూత్రకర్త భావించె ననియే చెప్పఁదగును. 'జనకునకంటె' నని యుంట గమనింపఁదగును.

ఇంక నీవిధానమున 'ఉదంతంబునకు' ననుదళ మవసరముగాఁ గాన రాకున్నది.

'అందువర్ణకంబు పరం బగునపుడును' అనుచోటి'ను'శబ్దముచేతనే యీయర్థము సిద్ధించుచున్నది.

కంటె వర్ణకంబు పరం బగునపుడును అనుచోటఁ గూడ నిట్లే కువర్ణకపరక నగాగమమును స్ఫురింపఁజేయుచు నుకార ఋకారములయెడనే కంటె పరకతలో గూడ నగాగమము ప్రవర్తించు నని తెలియవచ్చుచున్నది. గిరినకంటె, గిన్నెనకంటె ననురీతిరూపము లస లుండవు గదా. అట్లే యిటఁ గూడ నుశబ్దముచేతనే యుదంతముల కనునర్థము తెలియుచున్నది. అట్టియెడల (కంటె) కువర్ణకపరకతలో నుకారఋకారముల కయినట్లుగా నిటఁ గూడ అందు పర మగునపుడు నని సామాన్యముగాఁ జెప్పిన, ఋకారమునకుఁ గూడ నీయాగమము రావలసియుండు నని యనుమానింప నక్కఱ లేదు. తెలుఁగున ఋకారాంతము లయి నిల్చు శబ్దము లాఱును మహత్తులే యయియుండుటచే సూత్రమందలియమహచ్ఛబ్దము ననుసరించి వానికే యాగమము లేకుండుట స్పష్ట మగుచునే యున్నది గదా.

కావున 'నుదంతములకు' ననుదళము సూత్రమున లేకున్నను నిబ్బంది లేదు.

## ఉన్లోపము

### 106. ఊరుచోటుమేన్వాదు లున్లుగ్విషయంబులు.

ఊరుప్రభృతు లున్లోపమునకు విషయము లని యర్థము. ఆదిశబ్దముచే నిట్టి వింకను గల వనునభిప్రాయము వ్యక్త మగుచున్నది. కాఁగా ఆదిశబ్దముచేతనే

www.mohanpublications.com
చోటు, మేను అనునవి గ్రహింపఁబడుట కెట్టియవరోధమును లేదు. (ఊరు ప్రభృతులు అనియో) ఊర్వాదు లని చెప్పఁజాలును. చోటుమేన్వాదు లాదిపద గ్రాహ్యము ల(గును)ని వివరించుకొనవచ్చును. సూత్రమునఁ బ్రయోజనహీన మగుగౌరవ మేల?

ఉన్లోపమునకు విషయ మనునీలక్షణము స్వతంత్రముగా నేకార్యమును విధించుట లే దని గ్రహింపవచ్చును. నిమిత్తాదు లిందుఁ బ్రస్తావింపఁబడమి నీసూత్ర మిట్లు చెప్పినచో దీని కర్థము లే దని చెప్పవలసివచ్చును. అందుకే సూత్రకర్త యిట్లు వివరణము చేసెను.

**ఊరు లోనగువానికిఁ దృతీయయం దత్వము సంప్రాప్తింపదు గాన 'ఔపవిభక్తిక నామ్నా మత్వం స్యా త్సప్తమితృతీయార్థే' అనుసూత్రమున కవి విషయములు గాక 'కేషాంచిదుదంతానాం నేతి విభక్తా వునో లుక్ స్యాత్' అనుసూత్రమునకు విషయంబు లగుచున్న వని యెఱుంగవలయును.**

కాఁగా ఉన్లోపము నీసూత్రము విధించుట లేదు. చింతామణిచే నవు నని యర్థము. అందుకే లుక్పదము ప్రయుక్తము. ఇది చింతామణియభిప్రాయవివరణ మన్నమాట. కాఁగాఁ బూర్వవ్యాకరణోక్తము లగునంశముల నీతఁడు మఱలఁ జెప్పఁదలఁపలే దనియు నయ్యవి యావ్యాకరణములచేతనే సాధింపఁదగు ననియుఁ దలంచి త్రిలింగలక్షణశేష మనుపేరు తన గ్రంథమున కుంచె ననవచ్చును.

ఈవివరణముచే నీతఁడు బాల.అభిప్రాయమును సవరించుచున్నాఁ డనుట స్పష్టము. చింతామణి 'ఔపవిభక్తినామ్నా' మ్మని తృతీయాసప్తములం దత్వమును, 'కేషాంచి దున్తానా' మ్మని సప్తమిలో నున్లోపమును జెప్పినది. సూరి యౌపవిభక్తిక సూత్రమునే యనువదించి (బహుళ మని చేర్చి) ఊరన్ అని యుదాహరించెను. కాఁగా ఊరన్ అనుచో నత్త్వ మైన దని సూరి నిర్ణయించిన ట్లయినది. అది సరి కా దనియు నట నత్వము రాక ఉన్లోపమే యవు ననియుఁ బ్రౌఢ. సూరిమతమును సవరించుచున్నాఁడు.

ఈసవరిం పేల? అనఁగా ఊరు మొద లగువానికిఁ దృతీయయం దత్వము సంప్రాప్తింపదు గాన – అనుచున్నాఁ డీవ్యాకర్త. తృతీయయం దత్వము సంప్రాప్తింప దన నేమి? సప్తమియందు సంప్రాప్తించు ననియా? అయిన సప్తమియం దత్వము

www.mohanpublications.com
చేతనే యిష్టరూప మగుచుండ నున్లోప మన నేల? సూత్రకర్తయుద్దేశ మేమి? వ్యాఖ్యలయభిప్రాయసార మిది.

అత్వము తృతీయాసప్తములు రెంట నవు నని ఔపవిభక్తికనామ్నా మ్మను సూత్రము చెప్పుచున్నది. కావున నట్టియత్వమునకుఁ దృతీయాసప్తమ్యర్థములు రెండు నుండును. ఊరన్ – అనుచోఁ దృతీయార్థము లేదు. ఉన్లోప మనుచో నయ్యది సప్తమీనవర్ణకస్థలమునందే యవును గావున సప్తమ్యర్థము మాత్రమే యుండును. కావున నత్వము రా దనియు సప్తమ్యర్థము మాత్రమే గల్గుటకు వీలుగా నున్లోపము వచ్చిన దని చెప్పుట సమంజస మని ప్రౌఢవ్యాకర్తయుద్దేశము. (తత్త్వ. 183, ఘం. 107 మొ.)

కానీ యస లీయభిప్రాయమే సరి కాదు. తృతీయాసప్తములు రెండింటికి నత్వము గలుగును. కావున నత్వ మెట నున్నను దృతీయాసప్తమ్యర్థములు రెండును గలిగియుండవలె ననుట కుదురదు. తృతీయా కాదేశ మైనయత్వము తృతీయార్థమును మాత్రమే యిచ్చును. అట్లే సప్తమి కాదేశ మైనయత్వము సప్తమ్యర్థమును మాత్రమే యిచ్చును. గోరను గీఱెను అనుచో నత్వము గలదు కాని దానికి సప్తమ్యర్థము కల దనఁగలమా? గోరన్ ఎఱుపు గలదు అనుచోటి యత్వము తృతీయార్థక మవునా? కావున నత్వము దేని కాదేశ మగుచున్నదో యాయర్థమునే యిచ్చును. కాని యెల్లయెడలఁ దృతీయాసప్తమ్యర్థములు రెండు నీయదు. ఇట్టియెడ 'గోరను మున్నగుచోట్లఁ దృతీయార్థము మాత్రమే ప్రసిద్ధము (402) అని సర్వ. పేర్కొనుట విశేషము. (తత్త్వ. 183)

జడంబు తృతీయాసప్తములు రెంటికిని ద్వితీయ యగుచున్నది. కాని యాద్వితీయ తృతీయాసప్తమ్యర్థములు రెండు నిచ్చుట యొకచో నెట్లు కుదురును? అట్లే యిదియు. సూత్రకర్త యున్లోప మనుటలోఁ బైయభిప్రాయమే యున్నయెడల నయ్యది పొరపా టనక తీఱదు.

సూత్రకర్తయభిప్రాయము నిం కొకతీరుగా నిట్లు గుర్తింపవచ్చును. ఔపవిభక్తిక నామ్నా మనుసూత్రము తృతీయార్థమునను, సప్తమ్యర్థమునను నత్వము చెప్పుచున్నది. (ఇటఁ దృతీయాసప్తముల నాదేశింపకున్నను దృతీయార్థమునందు వచ్చినయత్వము తృతీయార్థకము, సప్తమ్యర్థమునం దయినయత్వము సప్తమ్యర్థకము నవుట స్పష్టమే) కాఁగా నాసూత్రముచేత నత్వము చేయవలయు నన్న రెండర్థము

www.mohanpublications.com
లందును నత్వ మున్నపుడే చేయవలె. అనఁగా నేశబ్దముపై నైనను దృతీయార్థమునం దాసూత్రముచే నత్వము చేయవలయు నన్న నాశబ్దమునకు సప్తమ్యర్థమునందును నత్వము గావలెను. అనఁగా నేశబ్దమున కైనను దృతీయాసప్తములలో నొక యర్థమున నత్వము లేనపుడు రెండవ యర్ధమునను నాసూత్రముచే నత్వము చేయరా దని యభిప్రాయము. అనగాఁ దృతీయార్థమునందు ఊరు ప్రభృతుల కత్వము లేదు. కావున సప్తమ్యర్థమునను నత్వము చేయరా దనియు సూత్రకర్త తాత్పర్య మన్నమాట. కావునఁ దృతీయయం దత్వము సంప్రాప్తింపదు గాన సప్తమియందు నత్వము చేయరా దని యభిప్రాయము. అట్టియెడల నున్లోపము చేయవలె.

నవర్ణకము సప్తమీవిభక్తి యవుటచే నద్దానియునికిలోఁ జెప్పినయున్లోపము వలన నిట సప్తమ్యర్థము మాత్రమే యుండును. తృతీయలో నున్లోపప్రసక్తి లేమిఁ దృతీయయం దున్లోపము రాదు. కాన సప్తమియందును రానేర దని యత్వ సందర్భమునవలె నియమించుకొన నక్కఱ లేదు. అందుకై ఊరను అనురీతి రూపములు సప్తమ్యర్థమున మాత్రమే యున్నపు డున్లోపమే చేయవలె ననియుఁ దృతీయార్థమునందును నత్వ మగుస్థలములయందు మాత్రమే సప్తమ్యర్థమున నత్వము చేయఁదగు ననియు, నందుకుఁ గారణము తృతీయాసప్తమ్యర్థములందు సమానముగా నత్వము విధించుటే యనియుఁ బ్రౌఢవ్యాకర్తయభిప్రాయము నూహింపఁదగును.

కానీ యిదియు సరి కాదు. సప్తమ్యర్థమున మాత్రమె యిట్టిరూపము లుండు స్థలమున నున్లోపమె చేయనవు ననుటకు వీలు లే దని యీయభిప్రాయము నహోబలుఁడే ఖండించెను. అతఁ డున్లోపవిధాయకశాస్త్ర మొక్కటే చాలు ననియు నత్వవిధానము వ్యర్థ మనియుఁ బూర్వపక్షము చేసికొని, యున్లోపమునఁ దృతీయార్థ మెట్లు? కావున సప్తమ్యర్థమున మాత్రమే యట్టిరూపము లుండుచోట్లకయి నున్లోపము చెప్పఁబడిన దనియుఁ దృతీయాసప్తమ్యర్థములు రెంట నట్టిరూపము లుండుచోట్లకై యత్వవిధానము సార్థకమే యనరాదా యనుననుమానము రాఁగా నిట్లు సమాధానము చెప్పెను.

'న చ తృతీయాయామ్, నవర్ణాకాభావా త్తత్ర సూత్రం సార్థక మితి వాచ్యమ్ అన్యస్యాః క్వచి ద్భవే చ్చా న్నేతి విధానాత్ తృతీయాస్థానే అపి నవర్ణకప్రాప్తే ర్నిర్వ

www.mohanpublications.com
వాదత్వాత్. అన్యథా తునిమె శితఖడ్గమున శిరంబు ఇత్యాదిప్రయోగ స్యాసంగత త్వాపత్తే రితి చే త్సత్యమ్. (అహో.486) (తత్త్వ.184. సర్వ.401)

కాఁగాఁ దృతీయయందును నవర్ణకము గల దనుట స్పష్టము. 'ఉదంత జడంబుతృతీయకు నవర్ణకం బగు' నని బాలవ్యాకర్త స్పష్టముగాఁ జెప్పెను. కాఁ గాఁ దృతీయయందు నవర్ణకము రాఁగాఁ, దృతీయయందు నున్లోపప్రసంగ మేర్పడుచున్నది. ఊరుప్రభృతులకుఁ దృతీయలో నున్లోప మగునా? పైయహోబలుని పంక్తులు నుండఁగాఁ బ్రౌఢవ్యాకర్త తృతీయయం దత్వము సంప్రాప్తింపదు గాన అని వివరించుట యుచితముగాఁ గానరాదు. పైఁగాఁ దృతీయయం దత్త్వము రాదు. కావున సప్తమియందును నత్త్వము రా దని నియమించుట ననుసరించి తృతీయయం దున్లోపము రాదు. కావున సప్తమియందు నున్లోపము రానేర దనియుఁ గావున నీయది కేషాంచిత్సూత్రమునకును లక్ష్యము గానేర దనియును స్పష్ట మవుచున్నది.

బాల.ను సవరింపఁబోయిన యీలక్షణముననే యాదోష మేర్పడినది. బాల. తృతీయాసప్తముల కత్వము విధించుటచేఁ దృతీయకు నత్వము రాలే దనుచో నత్వము తృతీయార్థకముగా నక్కఱ లేదు. కానీ యీయున్లోపవిషయమున సప్తమీ నవర్ణక మని స్పష్టము చేసియుండమిఁ దృతీయానవర్ణకము పర మైనను నున్లోపము ప్రాప్తించుటచే నిది తృతీయార్థకము గావలసినయవసరము తప్పదు. కాఁగా నీవ్యాకర్త సవరణమువలనఁ బ్రయోజనము లేదు.

ఇటఁ దత్త్వ. తృతీయయందును నవర్ణక మగుట ప్రౌఢవ్యాకర్త గుర్తించుటను స్పష్టము చేసి యి ట్లనెను. 'తృతీయార్థము రా దనుటకు నున్లుగ్విషయంబు లనినం జాలదు. మఱియు నవర్ణకపరకత్వముననే కాని ఉన్‌లోపము రాదు. పెక్కుచోటులను ము న్నగుబహువచనాంతప్రయోగము లసాధువు లని ప్రౌఢవ్యాకర్త యాశయము గానోపును. లేదా సప్తమ్యర్థకద్వితీయ యనవలసియుండును'. (184) చోటులన్ అనుచో నత్వ మయిన దన నక్కఱ లేదు. అది సప్తమికి వచ్చినద్వితీయయే. ఇట సర్వ. 'పైఁగా ఉదంతమున కత్వము ప్రాప్తించుట కీసూత్రమును, అనుదంతము లయిన వానికి బాలవ్యాకరణసూత్రమును చెప్పుకొనవలసివచ్చుచున్నది. కావున లాభము లేకపోఁగా కష్టము పెరుగుచున్న (401) దని యిం కొకయిబ్బందిని బేర్కొన్నది. కానీ యుదంతముల కీసూత్రముచే నత్వము ప్రాప్తించుచున్న దనుట

www.mohanpublications.com
పొరపాటు. ఈసూత్ర మత్వమును విధించుట లేదు. ఉన్లోపము గూడ నీ సూత్రమునఁ జెప్పఁబడలేదు. చింతామణిచేతనే సాధింపవలె. ఉదంతముల కున్లోపము చేసిను ననుదంతములసప్తమి కత్వమే చేయవలసివచ్చును గదా యని వ్యాఖ్య యభిప్రాయ మనవచ్చును.

అనుదంతములకే గా దుదంతములకును ఇవర్ణేతర మగునౌపవిభక్తిక మగు శబ్దములపై నత్వమే చేయవలసియున్నది.

ఇంటన్, మింటన్ ఇత్యాదులలోఁ దృతీయార్థము గానరాదు. ఇటఁ గూడ నున్లోపమే యవు నన్న ఇల్లు+న, మిన్ను+న, అనుచో ఇల్లన్, మిన్నన్ అనియే కావలయును. కాని ఇంటన్, మింటన్ అని కాదు గదా. నవర్ణకము పర మయినపు డౌపవిభక్తికము రాదు. ఇల్లు+న ఇంటిన ఇత్యాదిగ నుండవు గదా. కావున నిట నున్లోపముచే మింటన్ ఇత్యాది రూపము లేర్పడుట యసంభవము. కాఁగా నుదంతములకు సయిత మెల్లయెడల నున్లోపమే యని నిర్ణయింప వలనుపడదు.

దీనింబట్టియుఁ బ్రస్తుతప్రౌఢ.వివరణము ప్రయోజనవంతము గా దని స్పష్టము. అనఁగా సప్తమ్యర్థమున మాత్రమే యిట్టిరూపము లున్నచోట్ల సయిత మత్వముగానే సమన్వయింపవలసినతావులు గలవు. (మింటన్, ఇంటన్ మొ.) అట్టియెడల నున్లోప మనుట కుదురదు. సప్తమ్యర్థమున మాత్రమ యిట్టిరూపములు గలకొన్నిచోట్ల నత్వమే యవు నని యంగీకరింపక తప్పనపుడు ఊరుప్రభృతులలో మాత్ర మున్లోపము చేయ నేల? పై నత్వమే యనవచ్చును.

ఇట్లు వివరించుటలో సూరి ఔపవిభక్తికనామ్నా మనుసూత్రమును మాత్రమే పేర్కొనుట సరి కా దనియు, కేషాంచిత్సూత్రార్థమును గూడఁ జెప్పవలయు ననియు ప్రౌఢ. అభిప్రాయపడె నని నిర్ణయింపఁదగును.

కానీ యదియు సరి కాదు. అహోబలపతి చేసినపైచర్చ ననుసరించియే సూరి 'ఔపవిభక్తినామ్నా' మనుసూత్ర మొక్కటే స్వీకరించియుండును.

అహోబలపతి కేషాంచి త్సూత్రముచేతనే గోరన్ ఊరన్ – అనురీతిరూపములు తృతీయాసప్తమ్యర్థములందు సిద్ధించుటచే ఔపవిభక్తినామ్నా మనుసూత్ర మేల యని ప్రశ్నించుకొని చివరి కిట్లు సిద్ధాంతము చేసెను. 'కొడవలి, చేయి, వాయి, ఇత్యాదిశబ్దేభ్య స్తృతీయాసప్తమ్యో ప్రాప్తౌ, కొడవంట, గొడ్డంట ఇత్యాదిరూపసిద్ధ్యర్థ

www.mohanpublications.com
మిదం సూత్ర మావశ్యక మి త్యవధేహి'. (486) (ఘం.285) అనెను. ఇట ఉన్లోప మనురీతిసమన్వయము కుదురదు.

కానీ యీయహోబలునభిప్రాయమునే తిరుగవేసి చెప్పినచో (ఘం.285) ననఁగా ఔపవిభక్తికనామ్నా మనుసూత్రముచేతనే గోరన్, ఊరన్, కొడవంట, గొడ్డంట నిత్యాదిరూపములు సిద్ధించుచుండఁగా నింక కేషాంచిత్సూత్ర మేల? అని చర్చించినచో సమాధానము లే దనుట నిశ్చయము. కావుననే సూరి ఔపవిభక్తి నామ్నా మనుసూత్రార్థము నించుక మార్పుతో స్వీకరించె నని గ్రహింపఁదగును. కేషాంచిత్సూత్రములోనికివలెనే (కవిశి.483) ఔపవిభక్తికనామ్నా మను సూత్రములోనికి సయితము 'ఔపవిభక్తికలీనా మిల్లుగ్ బహుళ' మనుసూత్రము నుండి క్రమముగా బహుళపదము ననువర్తింపఁజేసికొన్న నయ్యది యించు మించుగా బాల. సూత్రార్థమునే యీయఁగలదు.

కాఁగాఁ గేషాంచిత్సూత్రార్థమువలనఁ బ్రత్యేకముగా సిద్ధించుప్రయోజన మేమియు లేదు. కావున నాయర్థమును బాలవ్యాకర్త చెప్పవలసినయవసరము లేదు. కావునఁ జెప్పకుండుట యుచితమే.

ఇంక నిటఁ బ్రౌఢ. చెప్పినయంశము ఊరు మొద లగువానికిఁ దృతీయార్థమున నత్వము లే దన్నది. ఈవిషయమున సూరియభిప్రాయమును భిన్నము గాదు.

కు.పం. 'సూరిసూత్రమందలి (అవి?) బహుళంబుగా ననుటవలననే ఊర నిత్యాదులకుం దృతీయార్థకత లేమి యాదిగా గలనానాప్రకారములకును గ్రహణము గల దని యెంచనగు' (80) నని పేర్కొనుటలోఁ బైయభిప్రాయమే గలదు. కానీ సుబో. 'ఊర నున్నాఁడు అని యుదాహరించినచో చిన్నయసూరి దీనికి దృతీయార్థము లే దని వ్రాయకుండుటను చోటుమేనులప్రశంస యెత్తకుండుటనుబట్టి యచటిబహుళపదమునకు మనయిచ్చవచ్చినయర్థమును గ్రహింపక చిన్నయసూరి గ్రహించినట్లు వికల్పార్థమునే గ్రహించుట శ్రేయ (133) మని కు.పం.ను విమర్శించుట సరి కాదు. బహుళపదమును నిరర్థకముగా సూత్రకారుఁడు వికల్ప మనునర్థమునఁ బ్రయోగించియుండఁ (183) డను తత్త్వ. అభిప్రాయ ముచితము. మూలమునందు స్పష్టముగా లేని (అహోబలపతియుఁ బూర్వసూత్రములోనికి బహుళపదము తెచ్చెను. కాని యౌపవిభక్తికనామ్నా మనుదానిలోనికిఁ దేలేదు)

www.mohanpublications.com
బహుళపదమును సూరి ప్రత్యేకముగాఁ జేర్చుటనుబట్టియు విశేషప్రయోజనము నుద్దేశించె ననఁదగును.

బహుళగ్రహణముచే ఊరు చోటు మేన్వాదులందుఁ దృతీయార్థము లే దని వ్యాఖ్యానించుకొననగు (286) ననురీతిగా ఘం. 'ఊరన్ మొద లయినచోట తృతీయార్థమును గాక సప్తమ్యర్థమును చెప్పుకొనవలసిననిర్బంధము (?) కూడ కలుగుచున్నది. అనురీతిగా వ్యాఖ్య లన్నియును దాదాపుగా బహుళపదముచేతనే ఊరన్ మున్నగువానిలోఁ 'దృతీయార్థము లే దనుట యుచితముగాఁ గానరాదు.

బహుళపదముచేత ఊరిచేత అనురీతిస్థలములందుఁ దృతీయ కత్వము రాదు. అప్రవృత్తి. కావున ఊరిచేతన్ అనునర్థమున ఊరన్ అని కానేరదు. ఊరి+అందును అనుచో సప్తమికి మాత్రమే యత్వ మవును. కావున సప్తమ్యర్థమును మాత్రమే యది యిచ్చుచున్న దని చెప్పఁదగును. కాఁగా బహుళపదముచేఁ దృతీయ కత్వము రా దని చెప్పఁదగునే కాని ఊరన్ ఇత్యాదులలో నత్వము తృతీయార్థకము గాఁ జేర దనరాదు. సప్తమి కవుటచే నది యెట్లును సప్తమ్యర్థకమే యగును.

ఈయంశమును సూరి స్పష్టము చేయనిమాట వాస్తవమే యయ్యును, బహుళ పదప్రయోజనముగా నెన్నుట యుక్తమే.

స్థలాంతరమున నిట్టియభిప్రాయము సూరి సూచించె నని తోఁచుచున్నది. బాల.సమా.16 సూత్రవివరణమున చోటు శబ్దం బౌపవిభక్తికంబు గావున దాని యంతిమాక్షరంబు సప్తమ్యాదేశ మయినయకారంబుతోడం బాక్షికంబుగ లోపించు నని యర్థ మని చెప్పినాఁడు. ఇట సప్తమియందు నగునత్వమును మాత్రమే పేర్కొను టేల? తృతీయయం దగుట నేల పేర్కొనలేదు. సూత్రమందు టాక్షర మన్నాఁడే కాని సప్తమ్యర్థ మన లేదు. కాఁగా దీనింబట్టి చోటుశబ్దము తృతీయకు నత్వాదేశము లే దనియే సూరియభిప్రాయముగా గ్రహింపవచ్చును. ఇట్టిదీనింబట్టి యాసూత్రమునందలిబహుళపదము ననుసరించియే యిట సప్తమికి మాత్రమే యత్వ మాదేశ మగుచున్న దని గ్రహింపనవును. అనఁగా నట్టివి గల వని గ్రహింపవచ్చును. అవి చోటు మొద లగునవి, అవే ఊరు మొద లగునవి.

కాఁగాఁ బ్రస్తుతలక్షణము ప్రయోజనరహిత మనియు నియ్యది చెప్ప నక్కఱ లే దనియు నిర్ణయించుట యుచితమే.

www.mohanpublications.com

# నిత్యైకవచనాంతములు

నిత్యము నేకవచనాంతము లైయుండునవి నిత్యైకవచనాంతములు. వీనికి బహువచనములు చేరవు. బహుత్వార్థమును బోధింపవలసివచ్చినను శబ్ద మట నేకవచనాంత మయియేయుండును. అట్టివానిం గొన్నింటి నీవ్యాకర్త యిట్లు ప్రతిపాదించుచున్నాఁడు.

**28. దేశ్యమునం దక్కడాదులు నిత్యైకవచనాంతములు.**

అక్కడ, ఇక్కడ, అచ్చట ము న్నగునవి నిత్యము నేకవచనాంతములే యయి యుండును.

అక్కడ, అచ్చట మున్నగునవి కడ, చోటు అనుశబ్దములతోఁ ద్రికమునకు సమాస మయినరూపములు. ఇవి వ్యస్తము లయినపుడు కడలు, చోట్లు అనురీతిగా బహువచనాంతములును గావచ్చును. నల్గడలు, పెక్కుచోట్లు అనురీతిగా సమాసమునందును నియ్యవి బహువచనాంతములు నగుచున్నవి. కాని అక్కడ ఇత్యాదిగాఁ ద్రికముపై నున్నపుడు బహువచనాంతములు గా వనునభిప్రాయముతో సూత్రకర్త యిట్లు నిర్దేశించియుండవచ్చును. అక్కడలు ఇత్యాదిగాఁ బ్రయుక్త మగుట లేదు. కావున నిది యుచితమే.

'అచ్చటు, ఇచ్చటు, ఎచ్చటు అనురీతిగా చోటుశబ్దోత్తరపదకములను ఘం. ఉదంతములుగానే సూత్రకర్తవివరణమునఁ జూపెను. కానీ కు.పం. మొదలుకొని మిగిలినవ్యాఖ్య లన్నియు 'అచ్చట' ననురీతిగా నదంతములుగాఁ జూపినవి. అదంతము లైయుండుట యుచితము గాదు. ఆచోటు, అచ్చోటు అచ్చొటు, అచ్చటు అని కాఁగా సప్తమ్యేకవచనమున కత్వ మై అచ్చట ఇత్యాదు లగుచున్నవి. సప్తమ్యేకవచనాంతపదమును జూపి యది నిత్యైకవచనాంత మనుట యుక్తము గాదు గదా. ప్రథమాదివిభక్తులు చూపమి నందు బహువచనాంతము నగునా యని యనుమానము. అచ్చట అనుదానిం జూపినచో అచ్చటకు, అచ్చటన్ అనురీతిగా విభక్తులం దెల్ల నేకవచనాంతములే యవుట సిద్ధించును. కావున అచ్చటు ఇత్యాదిగా నుదంతములుగాఁ జూపుటయే సమంజసము. సూత్రకర్తయే

www.mohanpublications.com
శ.ర.లోఁ గూడ అచ్చటు, అచ్చొటు, దే.వి.ఏ. అనురీతిగా నేకవచనాంతములుగాఁ దెల్పునపు డుదంతములే యిచ్చెను. అచ్చొటు, ఇచ్చొటు, ఎచ్చొటు అనువానిని గూడ నిట గ్రహింపఁదగు నని శ.ర. ననుసరించి గ్రహింపవచ్చును. (వ్యా.సం.స. 836)

ఆపిదప ప్రౌఢ. 'ఇరులు, కేలు' అనునవి కూడ నిత్యైకవచనాంతములే యని చెప్పెను. ల్వంతము లగునిరులు కేల్వాదులకు ప్రదర్శితప్రయోగముల నవర్ణ కాద్యేకవచనైకార్థంబులు గల్గియుంట (?) చే నవ్వాని బహువచనాంతములుగ భ్రమయరా దని సూత్రకృద్ధృదయము' అని కు.పం. (47) పేర్కొన్నది. సూత్రకర్త యభిప్రాయ మదియే యగును. కానీ యీయభిప్రాయ ముచితముగా లేదు.

'అహోబలపతిప్రభృతులు కేలు ఏకవచనాంత మనిరి. కాని, కే ల్లింతికిన్ (ఆము.5.22) మూఁడుకేళ్లు. (హరి.8.107) కేళ్లను మస్తంబులు (ఉప.6.98) అనుప్రయోగములను జూపి కేలుశబ్దము బహువచనాంతము గూడ నవుటను ఘం. (301) నిరూపించినది. ఇది సమంజసము. 'పెఱకేలు లఱఁకువ' నని బహువచనాంతరూపము నుదాహరించియు నిత్యైకవచనాంత మనుట వింతగనే యున్నది. (ఘం.301)

సుబో. 'పెఱకేలు లఱఁకువఁ బ్రిదిలి బిగియ' అనునెడ కేలు బహువచన మందు రేని దానిపై లు అనుబహువచనప్రత్యయము చేరుట పొసఁగ (75) దన్నది. సూత్రకర్తయభిప్రాయము నిదియే కావచ్చును. లువర్ణాంత మవుటంబట్టి బహువచనాంత మనుకొనరా దనియు నీయది బహువచనాంత మైన ఒకకేలన్ అనుచో నత్వము వచ్చుటయు, కేళులు అనుచో మఱల బహువచనము చేరుటయు నొప్పవు. కావున కేలు ఏకవచనాంతమే యనుట కివి రెండు (ఒకకేలన్ – కేలులు) ప్రమాణము లైనవి. కానీ దీనివలనఁ గేలు అనునది యేకవచనాంత మగుట నిరూపింపఁబడుచున్నను, దానిపై బహువచనము గలిమి నిత్యైకవచనాంతము మాత్రము గానేర దని స్పష్ట మగుచున్నది. సుబో. ఈవిరోధమును బేర్కొనలేదు. ఇతరవ్యాఖ్యలు స్పష్టము చేసినవి. కావునఁ గేలు నిత్యైకవచనాంత మనుసూత్రకర్త యభిప్రాయము సరి కాదు. శ.ర.లోఁ గూడ నీతఁ డిట్లే వై.వి.ఏ.అని యేకవచనాంత మని చెప్పెను. సూ.ని. ఏకవచనాంతముగాఁ జెప్పకుండ బహువచనాంత

www.mohanpublications.com
రూపములు గూడ నుదాహరించుట సముచితముగ నున్నది. ఇది నిత్యబహు వచనాంతమును గాదు. (ఘం.302)

తత్త్వ. ఒకకేలన్ – అనురూప మె ట్లగునో చర్చించినది. ఇది యౌపవిభక్తికము గాదు. కావున తృతీయ కత్వము రా దనియు, ఉదంత మగుటచేఁ దృతీయకు ద్వితీయ రా దనియు, ఇది బహువచనాంత మన్న ద్వితీయ యగును. కావున దీనిపై నున్నద్వితీయ యిది యేకవచనాంత మనుటకు బాధక మనియు, ఒక శబ్దము విశేషణ మగుటచే నేకవచనాంత మనక తప్పదు గావున విభక్తి నెట్లో క్లిష్టమార్గమున సమన్వయించుకొనవలె ననియుఁ జెప్పినది. కాని యాక్లిష్టమార్గము సైత మేదో స్పష్టము చేయలేదు. ఆపైని 'కేలున' ననుప్రయోగమును సైతము చూపి యౌపవిభక్తిక మనఁదగు ననునూహను సూచించినది. (94) కేలన్ అనుచో ద్వితీయ గల దనుట పొరపాటు. ఇది బహువచనాంతమె యై తృతీయకు ద్వితీయ వచ్చిన దన్నను 'కేలన్' అని యేర్పడును. కేలు – ను అనియే కాదా కావలె. ద్వితీయావిభక్తిపరకత్వమునఁ బ్రాతిపదికకత్వ మగుట యెట్లు? ఔపవిభక్తిక మని ఈవ్యాఖ్య సిద్ధాంతము మాత్రము చేయలేదు. 'కేలున అనుచో కేషాంచి దుదంతానా మ్మనుసూత్రముచే నత్వ మగు నన్నసందర్భమున నీవ్యాఖ్య యౌపవిభక్తికత్వమును గూర్చి ప్రస్తావింపకయే యత్వము చేసినది. ఔపవిభక్తికము గాకున్నను నాసూత్రముచే అత్వము (ఉన్లోపము) వచ్చు ననునభిప్రాయము వ్యాఖ్య కున్నయెడల నయ్యది యసంగతము. కేషాంచిదుదంతానా మ్మనులక్షణము సయిత మౌప విభక్తికములయెడనే ప్రవర్తించును. (వ్యా.సం.స.926) ఔపవిభక్తిక మని యంగీకరించుచో నత్వమే చేయఁదగును గాన నున్లోపప్రసంగము నిచ్చట నవసరమే. కేలిచేత, కేలియందు అని తృతీయాసప్తమ్యర్థములు రెండును బొసఁగును. కావునఁ బ్రౌఢ.మతము ననుసరించియు నిట్లు చెప్పవలసినయవసరము లేదు.

మొత్తముమీఁద కేలుశబ్ద మేకవచనాంత మైనను లేదా బహువచనాంతమె యైనను ద్వితీయయందుఁ గేలన్ అనురూపము సిద్ధింపనేరదు. కేలును (అనియో కేలిని అనియో) కావలెను. కాఁగా 'గేలన్' అనురూపమునుబట్టియే యది యౌప విభక్తిక మని నిర్ణయింపకతప్పదు. సూ.ని. కేలు ఔ, అనౌ. అని యౌపవిభక్తికము గాను, నవౌపవిభక్తికముగాను బేర్కొన్నది. ఒకే శబ్ద మౌపవిభక్తికము ననౌప విభక్తికము నగుట విశేషము. ఇది యనౌపవిభక్తిక మనుటకుఁ గారణ మేమో.

www.mohanpublications.com
కేలున నులి వెట్లు ననున్ (శుక. 2.469) (ఇదియే తత్త్వ. చూపినది. కేలు అనౌపవిభక్తికము నగు నని యావ్యాఖ్య తలంచుట కీ సూ.ని. ఆధార మేమో. సూ.ని. ఇంతకు ముందు కేలన్ అని చూపుటంబట్టి యది యౌపవిభక్తిక మగుటకును బిదప 'కేలున' నని చూపి యిది యనౌపవిభక్తిక మగుటకును నాధారముగా నూహించియుండవచ్చును. కాని కేలున ననుదానింబట్టి యనౌపవిభక్తిక మని యూహించుటకు వీలు లేదు. ఔపవిభక్తికములకు 'న' అనుసప్తమ్యేకవచనపరకత్వమున మాత్రము ఔపవిభక్తికవర్ణములు చేరుట లేదు. ప్రోలిన, మింటిన, అటితిన అనురీతిరూపము లుండవు. ప్రోలున, మిన్నున, అట్లున ననురీతి వసాధువు లనియు నిశ్చయింపఁదగదు. (బా.సూ.)

నవర్ణకపరకతలో నౌపవిభక్తికములు రాకుండుటను గుర్తింపఁదగునే కాని దానింబట్టి యవి యెల్ల ననౌపవిభక్తికములు నగు నని నిర్ణయింపరాదు. కావున కే లౌపవిభక్తికమే. అందువలననే కేలన్ అనురీతిరూపము లేర్పడుచున్న వని గుర్తింపనవును.

'ఇరులు' అనునది సయితము నిత్యైకవచనాంత మనుసూత్రకర్తయభిప్రాయ ముచితము గాదా?

'ఇరులు' అనుప్రయోగముచే నిత్యైకవచనాంత మయ్యునుఁ గాలక్రమమున బహువచనాంతముగా మాఱిన దనుటను ఘం. అంగీకరించినది. (301) ఇది యేకవచనాంత మనుటకు 'ఇరులున అను ప్రయోగమొక్కటే యాధారము. శ.ర.లో నీసూత్రకర్త ఇరులు నిత్యైకవచనాంత మని కాని, నిత్యబహువచనాంత మని కాని, పేర్కొనలేదు. కాని 'ఇరులున అని ప్రయోగములు' అనుటచే నిత్యబహు వచనాంతము కా దని చెప్పుట యప్పటియాతనియభిప్రాయ మనఁదగును. కానీ యిట నాప్రయోగము ననుసరించి యిది నిత్యైకవచనాంత మని నిర్ణయించుట మాత్ర ముచితముగా లేదు. 'ఇరులు' అనునది ప్రాతిపదికము గాఁగా నవర్ణక మయిన దన్నమాట. ఇరులులు – ఇరుళ్లు అనురీతిరూపములు లేవు. కావున నిది బహువచనాంత మగుట లే దనియు, నింక నిత్యైకవచనాంతమే యనియు నిచట నిర్ణయించుకొనియుండవచ్చును.

సూ.ని. ఇరులు ఏకవచనాంత మని చెప్పుచునే, ఇరులకు, ఇరుల కిర వగు, ఇరులమోవి, ఇరులగొంగ ఇత్యాదులనుబట్టి నిత్యబహువచనాంతముగా గూడ

www.mohanpublications.com
గన్పట్టుచున్న దన్నది. నిత్యబహువచనాంత మగుటయుఁ గాకుండుటయు నొకే శబ్దమునందుఁ జూపుట యుచితమా? (వ్యా.సం.స. 835) వర్ధులవారు ఇరులు మోవి, ఇరులు కిర వగు, ఇరులుకు అనురీతిగా దిద్దివేయఁదలంచుట (వ్యా.సం.స. 835) యుక్తము గాదు.

'ఇరులన' అనునొకప్రయోగము ననుసరించి యివి యెల్ల దిద్దుటకంటె నిరులు నిత్యబహువచనాంతమె యని చెప్పి, 'ఇరులున' అనునది విశేషప్రయోగముగా గుర్తింతమా?

కానీ యిం దొకభేదము గలదు. ఇరులు నిత్యబహువచన మన్నచో నందలి లువర్ణము బహువచన మనవలె. అపుడు 'ఇరు' అనునదే ప్రాతిపదిక మనవలెను. నిత్యబహువచనాంతము లనఁబడుచున్న గుజ్జెనగూళ్లు, కందులు, మిడుఁగుఱులు ఇత్యాదులలోఁ బ్రాతిపదికభాగ మర్థవంత మై సముచితముగనే యున్నది. కానీ 'ఇరు' అనునది యట్టిదిగాఁ గానరాదు. పాలు అనుచో నిట్లే. పాలకు, ఇత్యాదిగా నితరవిభక్తులలో లు స్థానమున ల కనవచ్చునట్లే ఇరులగొంగ యిత్యాదిగా నిట లు స్థానమున ల కలదు. అది లడాగమమువంటి దనుకొన్న 'లు' బహువచన మనవలె. పాలు బహువచనాంతము.

'ఇరులు బహువచనాంతతుల్యంబు తఱచుగ నగు' ననఁదగునా? లేక నిత్యైకవచనాంత మనియే, విభక్తి పరం బగునపు డత్వము చెప్పుట యుచితమా యన్నది యింకను నిశితముగాఁ బరిశీలించి నిర్ణయింపఁదగియున్నది. అయ్యిరుల యందు (వైజ. 2. 34)

### 29. సస్యవాచకశబ్దములును.

'శబ్దములును' అనుచోటి'ను'శబ్దముచే అక్కడాదులవలెనే నిత్యైకవచనాంతములే యవు నని యర్థము.

సస్యము, పైరు శ.ర. పైరును బోధించు కంది ప్రభృతిశబ్దము లేక వచనాంతములె యై యుండును. పెసరపంట, కందిపైరు మొ. ఇట బహుత్వార్థమే యున్నను కందులపైరు అనురీతిగా నీసస్యవాచకశబ్దము బహువచనముతోఁ బ్రయుక్తము కాదు.

తత్త్వ. 'సస్యము లనఁగా చేలు అని యిచ్చుట దెలియఁదగును. ఇట్టివి

www.mohanpublications.com
సంస్కృతమున నోషధు లని చెప్పఁబడును. సస్యశబ్దమునకు పంట అనఁగా ధాన్యాదు లనియు నర్థము కలదు. వృక్షాదీనాం ఫలం సస్యమ్ అని యమరుఁడు చెప్పెను. కానీ చేను అనునర్థము కూడ వ్యవహారమున నున్నది (95) అన్నది. చేను శబ్దము క్షేత్రమును బోధించుచుండఁగా నది సస్య మనుట యెట్లు? కందిచేను, వరిచేను ఇత్యాదులలో కంది (పైరు గల) చేను, అనురీతిగా చేనియందలిపైరునుబట్టి ప్రయుక్త మైనదిగా గుర్తింపవచ్చును. కందిపైరు గలచేనిని గందిచే నందురు గాని పైరులేనిదాని నట్లు వ్యవహరింపరు. కేవలము చే నని బోధించుటకుఁ 'గంది' ఇత్యాది సస్యవాచకశబ్దములు ప్రయుక్తములు గావు. ఇంతకు సూత్రకర్తయే శ.ర.లో సస్యశబ్దమునకు పై రని యర్థము చేసెను. కావున నట్లు గ్రహించుటయే యుక్తము.

ఇట వ్యాఖ్య లన్నియును నిత్యైకవచనాంతము లనుదళ మీసూత్రములలోని కనువృత్త మగు నన్నవి. కానీ నుశబ్దముచేతనే యవి నిత్యైకవచనాంతము లగుట స్పష్ట మవుటచే ననువృత్తము చేయవలసినయవసరము లే దని తోఁచుచున్నది.

### 30. కతిపయసంభారవాచకశబ్దములును.

సంభార మనఁ బదార్థసంచయము. (శ.ర.) సామగ్రి (సూ.ని.) నిత్యవ్యవహారమున గృహోపకరణములుగా నుండెడిసామాను లని భావము. (తత్త్వ.)

నుశబ్దముచే నివియు నిత్యైకవచనాంతము లని యర్థ మగుచున్నది. ఆముదము, ఇంగువ. మొ.

ఉప్పు అనునది నిత్యైకవచనాంత మని సూత్రకర్త చూపెను. ఉప్పులు దెత్తురే (ఉ.హ. 1.55) ను ఘం. చూపినది. కప్పుమీఱిన కందిపప్పులకుప్పలు (అహల్య. 1.29) తఱచుగ ననఁదగును.

### 31. లోహవాచకశబ్దములును.

లోహములను బోధించుశబ్దములును నిత్యైకవచనాంతము లగుచున్నవి.

ఇత్తడి, బంగారము మొద లగునవి.

### 32. సమానార్థకము లయిన యీా డెన సరి సాటి లోనగుదేశ్యవిశేషణ శబ్దములును.

www.mohanpublications.com

సమాన మనునర్థము నిచ్చు ఈడు, ఎన, సరి, సాటి మున్నగుదేశ్యము లైన విశేషణశబ్దములును నిత్యైకవచనాంతములే యని సూత్రమునర్థము.

స్వరములు, నురములు, శిరములు, – ఒక్కయీడై. ఇచట స్వరములు మున్నగునవి బహువచనాంతము లైనవి. వానికి విశేషణ మగు 'ఈడు' అనుశబ్దము విశేష్యము ననుసరించి బహువచనమం దుండవలసియుండఁగా నిత్యైకవచ నాంతము కాన, నేకవచనమునం దున్నది.

సతులు భార్గవి కెనయే, అవి సరి గావు. తక్కినవారు సాటియె ఇత్యాదిగా విశేష్యములు బహువచనాంతము లైయున్నను విశేషణము లైన ఎన, సరి, సాటి శబ్దము లేకవచనాంతములే యైయున్నవి.

వీనినిత్యైకవచనాంతతను నిరూపించుటకు విశేష్యములు బహువచనాంతము లైనవానిని జూపుట మిక్కిలి యర్థవంతము.

ఘం. 'ఈడు లో నగునవి స్త్రీసమము లగుటచే బాల.కారక.20చే వీని బహువచనమున కేకవచనము బహుళముగా నగును. కాన నీప్రౌఢవ్యాకరణ సూత్రము బాల.కారక.20 సూత్రమునకు వివరణప్రాయ మననగు (59) నన్నది. అది సరి గాదు. ప్రస్తుతసూత్రమున బహువచనమున కేకవచనము (నిత్యముగా) విధించుట లేదు. అసలు వీనికి బహువచనాంతతయే లే దనుచున్నాఁడు. ఇవి నిత్యైకవచనాంతము లగుటచేత బహువచనమున కేకవచన మవుటకుఁ బ్రసక్తి యేమి? ఇంక నీలక్షణము సరి గా దని చెప్పవలె నన్న నీశబ్దములబహువచనాంత ప్రయోగమును జూపవలెను.

తత్త్వ. 'స్వరములు – ఒక్కయీడై అనుచో ఈడు సమానార్థము గా దనియు ఒక్కతీరు గలవై యని ధర్మవాచకమే గాని ధర్మివాచకము గా దని చెప్పినది. (98) అది యుక్తమే.

భూతములకు దుఃఖములు వాపికొనుటకు నేవిధములు గంగ కీడు గావు (అను.2.106) (సూ.ని)

సూత్రమునందు విశేషణశబ్దము స్పష్టతకే. సమానార్థకము లగునపుడు నిత్యైకవచనాంతము లగు ననుచున్నాఁడు. సమానార్థకము లైనపు డీయవి విశేషణములే యగును. ఈడు సరి కొండొకచో విశేష్యము లవును. అపుడు

www.mohanpublications.com
వానికి సమానార్థము లేదు. కావున సమానార్థకము లగు నని యుంచినచో విశేషణశబ్దమును బ్రయోగింపకున్నను నిబ్బంది లేదు. (వయస్సు, యౌవనము అనునర్థములం దీడుశబ్దము విశేష్యము. దీనికిని ఈళ్లు అనురూపము మృగ్యము.)

సరి అనునది విశేషణ మైనపు డేకవచనాంత మవు నని శ.ర. పేర్కొన్నది. సమయయుక్తము, సమాప్తము, ఋజువు క్రి.విణ. పూర్ణముగా' అనుటచే సమము అనునర్థమందే గాక యుక్తము మున్నగు నితరార్థములందును నియ్యది యేక వచనాంతమే. కాఁగా నిది సమానార్థకము గానపుడును విశేషణ మగునపు డేకవచనాంతమే యవు నన్నమాట.

'ఈడు. విణ. సమానము' అని సమానార్థము మాత్రమె శ.ర. చూపినది. నీపేర్మికి నీడె దురపిల్లుట – యనుచోఁ దగినది, అనుగుణము, అనురీతిగా వే ఱొకయర్థమును సూ.ని. చూపినది. ఈయర్థమునందును నిది బహువచనాంత ముగాఁ గానరాదు.

ఎన, సాటి యనునవి కేవలము సమానార్థకములుగనే కన్పించుచున్నవి. దీనినిబట్టి చూడఁగా నివి సమానార్థకములు గాకున్నను విశేషణ మగునపు డేకవచనాంతములే యవుచున్న వనఁదగును. కావున సమానార్థకము లగు విశేషణములు ఏకవచనాంతము లన్న నితరార్థములందలివిశేషణములు బహువచనాంతములును గావచ్చు నని యర్థ మగును. కావున సమానార్థకము లనుపదమే తొలఁగించుట యుక్త మని తోఁచుచున్నది.

'ఈడెనసరిసాటి లో నగుదేశ్యవిశేషణంబులును' అని మాత్రము చెప్పినఁ జాలును. విశేష్య మయిన సరి శబ్దమునకు సరులు అని బహువచనాంతరూప ముండును (శ.ర.) కావున విశేషణము లనుట యవసరము గదా.

విశేషణ మయినపుడు సరిశబ్దము నిత్యైకవచనాంత మయియుండఁగా సరులు లేనిదృక్షంజనశాబకములు (శ.ర.లోఁ గూడ దీని నీవ్యాకర్త గుర్తించెను) అను బహువచనాంతప్రయోగము గలదు. శబ్దాలంకారతత్పరతతోఁ బ్రౌఢముగాఁ బ్రయోగింపఁబడిన దని సూత్రకర్త వివరించుటచే నిది లక్షణవిరుద్ధమే యైనను గ్రాహ్యమే యని తలఁచె ననఁదగును. (సర్వ.309) ఘం. తఱచుగ నని చెప్పి సరులు ప్రయోగమును సాధింపఁదగు నన్నది (59) కాఁగా దీనిని దిరస్కరించుట

www.mohanpublications.com
కంటె నొక్కచో బహువచనాంత మయియుఁ గల దని వివరించి గ్రహించిన బాగుండెడిది. (సూరి నిత్యైకవచనాంత మన్నచో నీప్రయోగమునుబట్టి బహువచనము గల దని ప్రౌఢ. చెప్పియుండెడి దేమో. ఎల్లన్ శిష్యుల నను నీకవిప్రయోగము ననుసరించియే కదా 'అసమాసంబున విశేష్యంబునకు ముందు ప్రయోగంబు కానంబడియెడి' నని సూత్రించెను. దీనివలె నది ప్రౌఢప్రయోగ మనకుంట గమనింపఁదగును)

దేశ్యవిశేషణశబ్దము లనుటలో సమసమానాది తత్సమవిశేషణములు నిత్యైక వచనాంతములు గా వని చెప్పుట సూత్రకర్తతాత్పర్యము గావచ్చును. కానీ యీ యేకవచనాంతశబ్దనిరూపణప్రకరణమునం దింతవఱ కన్నియు దేశ్యములనే చూపించుచు వచ్చెను. అట్టియెడల నిట విశేషముగా దేశ్యశబ్ద మవసరముగాఁ గానరాదు. 'దేశ్యంబునం దక్కడాదు' లనునది మొదలుకొని యన్నియు దేశ్యములే (ఆచ్ఛికములే) చూపెను గదా! అట్టియెడ 'ఈడెన సరిసాటి లోనగువిశేషణంబులును' అని మాత్రమే సూత్రించినను జాలు నన్నమాట.

### 33. గుణరసవాచకము లయిన దేశ్యవిశేషణశబ్దములును.

నిత్యైకవచనాంతము లని యర్థము.

ఈకాళ్లు తెలుపు, ఈపండ్లు తీపు అనురీతి లక్ష్యముల ననుసరించి రంగులను దెలుపు తెలుపు మొద లగునవి, గుణవాచకము లనియు తీపు మొ. రసములను జెప్పునవి రసవాచకము లనియు నయ్యవి యేకవచనాంతము లనియు సూత్రకర్త తాత్పర్యము.

కానీ తత్త్వ. రూపరసగంధస్పర్శాదులు గుణము లనియే శాస్త్రజ్ఞుల యాశయము. అనియు, రసవాచకములను వేఱుగాఁ బేర్కొన నక్కఱ లే దనియు (వ్యా.సం.స.839), పొడవు మొద లగునవి సయిత మిట గ్రహింపఁబడు ననియు (99) పేర్కొన్నది. ఈకాళ్లు పొడవు అనుచో నేకవచనము గలదు. అ ట్లని దీనిని సూత్రముచే సంగ్రహించునుద్దేశము సూత్రకర్తకు లే దనవచ్చు. నిత్యైకవచనాంత మన్న బహువచనమే యుండరాదు. కాని పొడవులం దెల్ల పొడ వైన (శ.ర.) అని బహువచనరూపము చూపియున్నాఁడు. ఇవి యెల్లఁ 'బొడవులు'గాఁ జేసి (సూ.ని.) (పొడవు అనునన్మధ్యరూపము శ.ర. చూపలేదు.)

www.mohanpublications.com

రసవాచకము లనుటను సమర్థించుచు ఘం. నల్లాదులు గుణవాచకములుగాఁ బ్రసిద్ధము లగుటచేత స్పష్టతకై యిట రసవాచకములు వేఱుగాఁ బేర్కొనఁబడిన వన్నది (59). అది సరి గాదు. సూరి నల్లాదిగుణవాచకములలోనే తియ్య, కమ్మ, పుల్ల, ఇత్యాదులను జేర్చి చూపుట గమనింపఁదగును. కావున రస వాచకములును గుణవాచకము లగు నల్లాదులలోనే చేరును. మఱలఁ బ్రత్యేకించి చెప్పిన స్పష్టత కల్గదు, కాని సందేహము గల్గును. రసవాచకములు సూరి గుణ వాచకములో నేల చేర్చె నని. అయినను ఘం. చివరకు వఝులవారి యభిప్రాయమునే పేర్కొని (324) రసశబ్దము వ్యర్థ మనుట యుక్తముగా నున్నది. దీనినే సర్వ. వివరించినది. (310)

కావున సూత్రమున రసశబ్దము వ్యర్థము. దేశ్యవిశేషణశబ్దము లనుచో దేశ్యశబ్దమును నవసరము లే దని పూర్వసూత్రమునొద్ద స్పష్టము. కావున గుణవాచకము లగువిశేషణములును అని మాత్రము సూత్రము చెప్పినఁ జాలును.

ఇటఁ గూడ ఘం. 'తెలుపు, నలుపు, తీపు, పులుపు అనునవి స్త్రీసమము లగుటచే బాల. కార. 20 చే వీని కేకవచనము బహుళముగా నవును. కాన నీ సూత్ర మద్దానికి వివరణ మన్నది. (59) ఇట్టిపద్ధతి సరి కా దని యింతకు మున్ను సూత్రమున స్పష్టము.

నలుపు లెల్లఁ దెలుపులుగఁ జేసి (మను. 3. 27) అనుప్రయోగముంబట్టి తెలుపు మొద లగునవి నిత్యైకవచనాంతము లనుట సరి గా దని వఝులవారు పేర్కొనిరి. (వ్యా.సం.స.839) తత్వ. 99, ఘం.59, 308. కానీ వఝులవారి స్థలాంతరవివరణముచే నీయది ప్రత్యుదాహరణము గాకుండఁబోయినది. 'ఇవి ధర్మవాచకము లైనపుడు విశేష్యములును, ధర్మివాచకము లైనపుడు విశేషణములు నవును'. (వ్యాసం.స.1271) 'నలుపు లెల్లఁ దెలుపులుగాఁ జేసి నీడలు తెలుపు సేయఁగా వశము గామి' అనుచో నలుపులు, తెలుపులు అనుమొదటిరెండును భావార్థకములె యనుటలో విప్రతిపత్తియే లేదు. ఇంక నీడలను తెలుపు నేయఁ గా ననుచో నీడలను దెల్లనివిగా జేయుట కనునర్థమునుబట్టి యచటి తెలుపుశబ్దము ధర్మివాచక మనఁగా విశేషణ మని కోశకారులయాశయము గాని యచట సైతము నీడలను దెలు పగునట్లుగా నని యర్థము చేయవచ్చును గదా. శబ్దప్రణాళికనుబట్టి

www.mohanpublications.com
చూచినను నల్లది–నల్లనిది అనునవి విశేషణము లనియు నల్లన, నలుపు, నల్లఁదనము అనునవి విశేష్యము లనియుఁ దోఁచుచున్నది. (వ్యా.సం.స.1275) అనిరి. అనఁగాఁ బైపద్యమునందు నలుపులు తెలుపు లనునవి విశేష్యములే కాని విశేషణములు గా వన్నమాట. సూత్రకర్త నిత్యైకవచానంతము లన్నది విశేషణములను గదా. కావున నలుపులు తెలుపులు అనునవి ప్రస్తుతలక్షణమునకు బాధకము లని యొకచో వఝలవారు చెప్పినను (839) వే ఱొకచో చేసిన వివరణముచే బాధకములు గా వని నిర్ణయించిన ట్లయినది.

ఘం. చిఱునవ్వు తెలుపులసొంపులు (నృసింహ.1.72) తెలుపులకును (నృ.1.69), మోవితీపులాఁడి, (వసు.3.58) (308) అనుప్రయోగములలో నయ్యవి ధర్మవాచకము లై, విశేష్యములే యయినవి. కావున విశేషణములు గామి విశేషణ బహువచనాంతత కుదాహృతులు గానేరవు. కావున విశేషణములు నిత్యైక వచనాంతము లనుట యొప్పునే కదా. కానీ విశేషణ మనక తప్పనిప్రయోగ మసలు లే దన వీలు లే కున్నది. వ్యాఖ్యలు చూపలేదు. సకలదిశలు తెలుపులుగ దోఁచె. (ఆము.2.46) అనుచో నీయది విశేషణముగనె కన్పించుచున్నది.

ఇట సర్వ. తెల్లన ఇత్యాదులు నిత్యైకవచనాంతములె యైనను తెల్లని, పుల్లని మున్నగువిధముగా నున్నపుడు అదియవిశబ్దములతో సమసించి, తెల్లనిది, పుల్లనిది మున్నగువిధముగా నేకవచనమునందును, తెల్లనివి, పుల్లనివి, మున్నగువిధముగా బహువచనమునందు నుండును. తెల్లని ము న్నగునవి నిత్యైకవచనాంతముల లోనివి కా వని దీనినిబట్టి గ్రహింపవలయు (310) నన్నది. ఇది సంగతము గాదు. తెల్లనివి పుల్లనివి యనురీతిని సమాసములయందు అది యవి యనున వుత్తరపదము లైనతచ్ఛబ్దరూపములు గాని విభక్తులు గావు. తెల్ల పుల్ల అనునవే యట విశేషణములు. సమాసము గావున బాల.సమా.12 చే నిగాగమ మైనది. కావున సర్వ. తెల్లని, పుల్లని అని చూపుటయే పొరపాటు. సమాసమునఁ జెప్పిన నిగాగమమును ముందే చేసి తెల్లని, పుల్లని అనురీతిగాఁ జూపుట యెట్లు? తెల్లని, పుల్లని అనునవి అదియవులతో సమసించె ననుట తప్పు. తెల్లని, పుల్లని అనురీతివి వ్యస్తపదములే కాదు. తెల్ల, పుల్ల యనునవే యదియవులతో సమసించిన పిదప నిగాగమ మైనది. సింగపున్, తళుకున్ అనునవి ద్రుతప్రకృతికము లనియు నివి కొదమ, గజ్జెలు అనువానితో సమసించిన వనియుఁ జెప్పుట యెట్లు గుదురదో,

www.mohanpublications.com
యట్లె తెల్లని, పుల్లని, అనునవే అదియవులతో సమసించె ననుట కుదురదు.

కాఁగా తెల్లని, పుల్లని అని వ్యస్తముగా నుండుటకే వీలు లేదు. కావున నివి యేకవచనాంతములా, బహువచనాంతములా యనుప్రశ్నయే లేదు. (ఒకవేళ తెల్లని అనియే యున్నచో నది గుణవాచక మై, విశేషణ మవుచుండఁగా నిట గ్రహింపరా దని వ్యాఖ్య నియమించుట కాధార మేమియు లేదు.

నల్లన ఇత్యాదులు నిత్యైకవచనాంతము లని సర్వ. పేర్కొన్నది. ఇయ్యవి ధర్మవాచకము లగుటచే విశేష్యములే యగు నని వఝులవారు నిర్ణయించుట గమనించితిమి. అట్టియెడల నీవిశేష్యముల నిత్యైకవచనాంతత యీసూత్రముచే సాధ్యము గాదు. నల్లన, నల్లఁదనము ఇత్యాదులు బహువచనాంతములు గావుట యీలక్షణముచే వారింపఁబడదు. కానీ ఆకులు తెల్లన అనురీతి నేకవచనాంతము లవుచున్నవి. ధర్మవాచక మవుటచే విశేషణము గామి ఆకులు అనుదాని ననుసరించి యిది బహువచనాంతము కావలె ననరాదు. కానీ తెల్లనలు ఇత్యాదిరూపము లుండునా?

పూర్వసూత్రమునందు 'సమానార్థక'దళమును దొలఁగించిన నిట్టి విశేషణములుఁ బూర్వసూత్రముచేతనే సంగ్రహించుకొనునవకాశము గలదు.

## బహువచనాంతతుల్యములు

### 34. కొన్నియవ్యయములు బహువచనాంతతుల్యంబు లగు.

అవ్యయములు కొన్ని బహువచనాంతములవంటి వగు నని యర్థము. అనఁగా బహువచన మనఁదగిన లువర్ణము చివర నుండి బహువచనాంతములుగాఁ గన్పించినను నయ్యవి బహుత్వార్థకములు గావు. అని యర్థము. అట్టు–అట్లు ఇట్టు–ఇట్లు, నిచ్చ–నిచ్చలు మొద లగునవి. అట్టు అన నర్థ మేమో అట్లు అన్నను నదియే. అనగాఁ జివర లువర్ణము గలదు గాని యది బహుత్వార్థము నిచ్చునది కా దని తాత్పర్యము. కాఁగా బహువచనాంతతుల్యతావిధానముచేత లువర్ణ మయి, అట్టులు అని యవు నని గ్రహింపఁదగును. బహువచనపరకత్వమునవలెనే యుత్వలోప మయి, ఒకటకారము లోపించి (ముత్యము), అట్లు అని యగును. అట్టు – అట్టులు – అట్లు.

www.mohanpublications.com
'బహువచనాంతతుల్యంబులును' అనుచోటినుశబ్దముచే అట్టు, నిచ్చ అనునవి యుండుటకు నవకాశము నిల్పఁబడినది.

ఘం. వీనిని విభక్తిప్రతిరూపకావ్యయము లన్నది. (60)

# నిత్యబహువచనాంతములు

**35. అందఱ్వాదులు నిత్యబహువచనాంతములు.**

అందఱు అనుతెలుఁగుపదము సంస్కృతములోని కనుకరింపఁబడి, యాది శబ్దముతో సమాసము నంది, అందఱ్వాది (అంద్వవగాగమ) యని యైనది. అందఱ్వాదులు తత్సమము. సంస్కృతీయ మగుయణాదేశము ననుసరించి భిన్న హల్సంయోగము ప్రాప్తించినది. కావున శకటరేఫ మట్లే యుండుట సమంజసము. తెలుఁగున నైనచో భిన్నహల్సంయోగమున శకటరేఫము సాధురేఫ మగును. లుప్తాచ్క మగుచో నని ప్రౌఢవ్యాకర్తయుఁ బేర్కొనె. గీఱ్వాదులు మొద లగురీతిని సూరియు నిట్లు ప్రయోగించెను.

ఈసూత్రమునుండి నిత్యబహువచనాంతములు చెప్పఁ బ్రారంభించుచున్నాఁడు సూత్రకర్త. కాఁగా వీనికి నేవకచనాంతరూప ముండ దని స్పష్టము. ఇవి యేకత్వార్థమును బోధించుటయు లేదు.

ఈవిధాన మనవసర మని వ్యాఖ్యలు కొన్ని స్పష్టము చేసినవి. 'బాల.లో అన్ని మొద లగుశబ్దము లాఱును ద్విప్రభృతిసంఖ్యావాచకంబులును మహదర్థంబులు బహువచనాంతంబు లగు' (అచ్చి. 24) నని చెప్పఁబడియెను. కనుక నియ్యది నూతనవిషయము కాదు. ఈసూత్ర మనావశ్యకమే యనఁదగును. స్పష్టార్థ మై - యనువదించె నని మాత్రము తెలియఁదగు (100) నని తత్త్వ. పేర్కొన్నది. సూరి చెప్పిన ద్విప్రభృతిసంఖ్యావాచకము లిందు స్పష్టము చేయఁబడలే దని సర్వ. పేర్కొన్నది. (312) కాఁగా స్పష్టార్థమే చెప్పినను నీలక్షణము సమగ్రముగా లే దనవలెను. ఆదిశబ్దముచే గ్రహింప నవకాశము లేకపోలేదు. ఏవి గ్రహింపవలె నన్న బాల. ననుసరించి నిర్ణయింపఁదగియుండుటచే నీవిధాన మనవసరమే కదా. నిత్యబహువచనాంతములను జెప్పుసందర్భము ననుసరించి యిట్లు చెప్పె ననుటయు (తత్త్వ. 100) సరిగా నట్లే యైన నియ్యవి యమహదర్థమున నిత్య

www.mohanpublications.com
మేకవచనాంతములే యవును గదా.

అన్ని యనునది ప్రాతిపదికముగా అందఱు అనురీతిరూపము లేర్పడు నని సూరిమతము. కాఁగా మహదర్థమున బహువచనాంతము లగు నని సూరి వివరించుట యవసరమే.. కానీ ప్రౌఢ. అంత+వారు=అందఱు. అనురీతి ప్రక్రియను జూపెను. 'వారు' బహువచనాంతమే కదా. మఱల బహువచన నాంతత చెప్పవలసినయవసర మేమి? అంత+వాఁడు అని యున్నచో అందఁడు అనురీతి గా దనుటకా? ఈతఁడు చూపినప్రక్రియ ననుసరించి యట్టి యవకాశమును లేదే. అందఱు అనుదానిప్రక్రియ వ్యాకరణోక్త మయియుండుటచే నయ్యది యేకవచనాంతము గా దని చెప్పవలసినయనసరము లేదు.

వీనియందలివైలక్షణ్యమును గూడ నిట గుర్తింపవలసియున్నది. ఇంతకు ముందు చెప్పినవి నిత్యైకవచనాంతములు. అనఁగా నయ్యవి యేకత్వార్థమునందును బహుత్వార్థమునందును నేకవచనాంతము లయియే యుండును. అందఱు అనునది యట్లె నిత్యబహువచనాంత మను టెట్లు? ఇది యెప్పుడును బహుత్వార్థమందే యుండును గాని యేకత్వార్థమునం దుండదు. బహుత్వార్థమునందే యుండుటచే బహువచనాంత మగుచున్నది. దీనిపై నేకవచనమును వివక్షించుట కవకాశ మున్నదా? ఈలక్షణము చెప్పకుండుటయే యుచితము.

కు.పం. 'ప్రథమైకవచనప్రత్యయయోగముతోఁడిరూపములు వీనికి లే వని సూత్రార్థ' (50) మనుట సరికాదు. ద్వితీయాద్యేకవచనములందును నీయవి ప్రయోగింపఁబడవు. అందఱను ఇత్యాదులలోని 'ను'వర్ణము బహుత్వార్థక ప్రత్యయమే కదా. సూరిమతమున శకటరేఫము రాకముందఱ లడాగమము గలదు. ప్రౌఢ.మతమున నైనను అంతవార(ల)ను అనురీతిగానే విభాగింపఁగా సాధురేఫమునకు శకటరేఫ మగును. కావునఁ బ్రథమయందే యేకవచనము లే దనునభిప్రాయము సరి కాదు.

మొత్తముమీఁద నీసూత్రము చెప్ప నక్కఱ లేదు.

**36. అదరులు లోనగుశబ్దములును.**

నిత్యబహువచనాంతము లని యర్థము. అదరులు, అఱువుళ్లు మొ. నిత్యబహువచనాంతము లనుటచే వీని కేకవచనాంతత లేదు. కానీ 'ఇవి వృత్తియం

www.mohanpublications.com
దేకవచనాంతంబుల యగు' నని సమాసమునం దేకవచనాంతతను సూత్రకర్త వివరించెను. అదరుటగ్గి. అదరులయగ్గి యనురీతి నుండ దన్నమాట.

దీనిం గూర్చి తత్త్వ. 'ఏకవచనాంతంబుల' అనునవధారణార్థకమువలన వృత్తిలో బహువచనాంతము గానేర దని నిశ్చయింపవలయుటచే అదరులయగ్గి అనురీతి రూపములు సాధువులు గా వనుట విమర్శనీయ (113) మన్నది. సాధువులె యని వ్యాఖ్యసిద్ధాంతము. (సర్వ. 313) అవధారణార్థకమును జేర్పక 'ఏకవచ నాంతంబులు' నగు నన్న బాగుండు ననుటకు సమాసమునం దీయవి బహు వచనాంతము లైయుండుటకుఁ దగినప్రమాణము మాత్ర మింతవఱకు లభ్యము గాలేదు.

వీనిని సమర్థించుటకుఁగాను ఘం. వృత్తియం దేకవచనాంతముల యగు నను వాక్యమునకు టుగాగమపక్షమున నివి యేకవచనాంతము లగు నని యుదాహరణస్వారస్యముచే గ్రహింపవలెను. ఏ లన అదరులయగ్గి, మిడుగుఱుల గుంపువంటిరూపములు లడాగమపక్షమున నేర్పడవచ్చు (60) నన్నది. ఇది సరి గాదు. మిడుగుఱులపుర్వులు (సూ.ని.) మిడుగుఱుమిన్న వై.

మిడుగుఱుఁబుర్వుఁ గని యని నృసింహపురాణప్రయోగము (సర్వ. 313) శ.ర. (కకు. 2. 104) అనురీతివానింబట్టి టుగాగమము లేనిసందర్భములందును సమాసమునఁ బూర్వావయవ మైయున్నయీశబ్ద మేకవచనాంత మైయున్నది గదా. అదరులయగ్గి యనురీతిప్రయోగములు చూపి దాని కనుగుణముగాఁ బైరీతిగా నియమించినను నియ్యది సమర్థనీయము గాదు. అదరులయగ్గి యనురీతి ప్రయోగము లభ్య మైనపుడు వివరణవాక్యమునందలియవధారణార్థక ముచితము గా దనియు నుశబ్దము ప్రయోగింపఁదగు ననియుఁ జెప్పవలె.

కానీ మిడుగుఱుశబ్దము నిత్యబహువచనాంతమా? విస్ఫులింగ మనునర్థమున మిడుగుఱు ఏకవచనాంత మై ప్రయుక్త మైనది. 'మిడుగు అని తలఁచు బాలుఁ డు' (313) అని సర్వ. పేర్కొన్నది. ఇంక సూ.ని. మిడుగు ఱం తైన మిడుగు ఱని తలఁచి (శ.ర.) మిడుగుల్ అనుచో మిడుగు శబ్ద మున్న దది బహువచనాంతమే. (సూ.ని., శ.ర.) విస్ఫులింగ మనుననర్థముననే కాక మిడుగుఱుపురు గనునర్థమున సైత మిది బహువచనాంతముగా శ.ర.లో వ్యాకర్త పేర్కొనలేదు. సూ.ని. కూడ బహువచనాంతమే యనలేదు.

www.mohanpublications.com

కాగా ప్రౌఢ.లో మిడుగుఱు నిత్యబహువచనాంత మనుట విశేషము. మిడుగురు పురు గనునర్థమున నిత్యబహువచనాంత మని స్పష్టము చేసిన బావుండెడిది. ఈయర్థమం దైన నీయది బహువచనాంతమే యైయుండవలె నని నిర్ణయించుటకుఁ బ్రయోగ మె ట్లుండవలెనో యర్థము గాదు. బహువచనాంత మయియుండవలె నన్న మిడుగుఱుపురుగులు అనునర్థమున నిట్టిది. శ.ర. చూపియే యున్నది. ఏకవచనాంతము గాదు గావున నట్టిప్రయోగము లేదు. అట్టిప్రయోగము లభింపకుండుటవలన నేకవచనాంతము గా దనులక్షణము సరిపడుచునే యున్నది. లభింపనిప్రయోగమువలన వ్యాకర్త నిర్ణయ ముచిత మని స్పష్ట మగుచుండఁగా నిర్ణయింపరా దని సర్వ. తలఁచుట సరి గాదు.

ఇట్లే సర్వ. బహుత్వము గలిగి సమాసమున పూర్వశబ్దముగా నుండరా దనుటకును దగినప్రయోగము కానరా (313) దన్నది. అనఁగా బహుత్వము గలిగి సమాసమునఁ బూర్వపదముగా నుండవచ్చు ననుటకుఁ బ్రయోగము లభించినదా. ఐనఁ జూపవలసినది. బహుత్వము గల్గి సమాసమునఁ బూర్వ శబ్దముగా నుండరా దనుటకుఁ బ్రయోగ మెట్లు లభించును. ఒకవేళ సమాసమునఁ బూర్వావయవము లడాగమముతో నున్న నది యట్లుండఁదగు నని నిరూపించునే కాని కూడ దని నిరూపించు టెట్లు? అయినను రూప మి ట్లుండరా దని చెప్పుటకు బ్రయోగము లభింపలే దనుమార్గమే సక్రమము గాదు.

ఏకవచనాంతమే యై సమాసమునఁ బూర్వశబ్దముగా నుండవలె నని నిర్ణయించుటకుఁ దగినప్రయోగము లభింపలే దని వ్యాఖ్యయభిప్రాయమా? వ్యాఖ్య చూపిన మిడుగుఱుఁబుర్వు అట్టిదే గాదా. పుర్వు అనుదానికి విశేషణ మైన మిడుగుఱుశబ్దము నిత్యబహువచనాంత మగుటచే మిడుగుఱులు పుర్వు అని విభాగింపఁగా సమాసమున 'లు' విభక్తి లోపించిన, మిడుగుఱుఁబుర్వు అని యైన దన్నచో నయ్యది సమాసమునఁ బూర్వావయవ మేకవచనాంతమే యనుటకు లక్ష్యము గాకపోవచ్చును. అట్టియభిప్రాయమే వ్యాఖ్య కున్న దానిని స్పష్టముగాఁ జెప్పియుండవలసినది.

అదరుటగ్గి యనుచో సుగమ. 'అదరులు+అగ్గి, ఇందు లు లోపించి టుగాగమ మై అదరుటగ్గి యగు (59) నన్నది. ఈప్రక్రియ సరి గాదు. అదరులు+అగ్గి అనుచో సమాసవిభక్తి కెట్లును లోప మయి, అదరుటగ్గి యనురూపము సిద్ధించునే

www.mohanpublications.com
కదా. దానికయి 'వృత్తి నేకవచనాంతమ యగు' నని వ్యాకర్త చెప్పుట కేవలము వ్యర్థము.

సూని. కూడ 'వృత్తియందు లువర్ణము లోపించును. అదరుటగ్గి' అన్నది. అదరులు+అగ్గి అని దీనిని సమానాధికరణసమాసముగా సూ.ని. భావించి యుండవలయును. మిఱుగురులయగ్గి యనురీతిగా షష్ఠ్యంతమైయే యుండవలె. అదరు లైనయగ్గి యనురీతివిగ్రహ మర్థవంతము కాదు. కావున 'లు' లోపించు నను ప్రక్రియ సరి కాదు. బహువచనాంత మైయున్న అదరులయొక్క అగ్గి అదరులయగ్గి కావలె. వృత్తిలో నేకవచనాంతములే యగు నన్నాఁడు. కావున అదరుయొక్క అగ్గి – అదరుటగ్గి అని యవుచున్న దని సూత్రకర్తయభిప్రాయము గుర్తింపఁదగును. అదరుటగ్గులకోటులు (హరి.ఉ.8.290.సూని)

'నిత్యబహువచనాంత మైన అదరులు అనుశబ్దముయొక్క అర్థమును వ్యాకర్త సూచించిన బాగుండెడిది. కానియెడల కంప మనునర్థమున సైతము నిత్య బహువచనాంతము కావలసివచ్చును. అది ప్రయోగవిరుద్ధము. (313) అన్న సర్వ.మాట లుచితములు. కంప మనునర్థమున నేకవచనమును సూత్రకర్తయే శ.ర.లోఁ జూపెను.

అఱువుళ్లు నిత్యబహువచనాంతము. అఱుగుడు వేణుదండంబు. వృత్తియందు ఏకవచనాంత మైనది శ.ర.(శిథిలము) సూ.ని. అఱువుళ్లు బహువచనాంత మన్నది. కాని పై శ.ర.ప్రయోగమునే చూపుచు అఱుగుడు అనుదానిని బహువచనాంత మని చెప్పలేదు. ఇది యేకవచనాంతమును గావచ్చు నని యభిప్రాయ మేమో. అఱుగుడు శబ్దములో గకారమునకు వకారము రా నేర్పడిన అఱువుళ్లు నిత్యబహువచనాంతము. కాఁగా అఱుగుడు శబ్ద మట్లు కాకుండుట సక్రమముగా లేదు. కావున శ. ర. భావించినట్లు అఱుగుడు శబ్దమును నిత్యబహువచనాంతమే యనియు, 'అఱుగుడు వేణుదండంబును' వృత్తియం దేకవచనాంత మైయున్న దను టెంతయు సముచితము.

ఎండుగులు – ఎండువులు శ.ర. సూ.ని. నిత్యబహువచనాంతమే యన్నవి. కాని సూ.ని. 'ఎండువులు అనుశబ్దము కాక తక్కినవానిని నిత్యబహువచనాంతము లని యనుటకును తగినంత ప్రామాణ్యము కానిపింపదు. అనుట సరి కా దని

www.mohanpublications.com
పైవివరణమువలన స్పష్టము. అర్థవిశేషము సూత్రకర్త సూచించిన బాగుండెడి దని సూత్ర మంగీకరింపఁదగును.

### 37. తఱచుగ ధాన్యవాచకశబ్దములును.

ధాన్యమును బోధించుశబ్దములు సయితము తఱచుగా బహువచనాంతములే యైయుండు నని యర్థము.

వడ్లు, కందులు మొద లగునవి సస్యవాచకము లైనపుడు వరి, కంది, ఇత్యాదిగా నేకవచనాంతము లగుచుండఁగా ధాన్యమును బోధించునపుడు వడ్లు, కందులు అనురీతిగా బహువచనాంతము లగుచున్నవి.

తఱచుగా ననుటవలన బియ్యము, జీలకఱ్ఱ, అనునవి ధాన్యవాచకము లైనను బహువచనాంతములు గాకుండుటను సూత్రకర్తయే స్పష్టము చేసెను. ఘం. బియ్యము, జీలకఱ్ఱ ధాన్యవాచకము లనుట సరి కాదు. ఇవి (30) సూత్రమునకు లక్ష్యము లనుట లెస్స (61) యన్నది.

30. సూత్రము ననుసరించియే యవి నిత్యైకవచనాంతము లని సూత్రకర్తయు దలంచియుండవచ్చు. సంభారవాచకములే గదా. కాని (సర్వ.314) ధాన్య వాచకములు నైన వని సూత్రకర్తయే స్పష్టము చేసెను. బియ్యము ధాన్యవికారమే యని ధాన్యముగాఁ దలంచియుండు. (పొట్టూడ దంచినధాన్యము. శ.ర.) జీలకఱ్ఱ యనుదాని కిట్టివివరణమును లేదు.

సూ.ని. కలసి వణిక్పురోధలతోడఁ బుణ్యాహవముల బియ్యములకునై మొత్తులాడి (అము.6.69) అనుబహువచనాంతప్రయోగమును జూపినది. దీనింబట్టియే గావచ్చును. జాత్యేకవచనాంత మను (అం.భా.) అభిప్రాయము నాదరింపక, బియ్యమును నిత్యైకవచనాంతముగాఁ బేర్కొనలేదు.

తత్త్వ. 'తఱచుగా ననుపదమునకు ధాన్యవాచకశబ్దములలోఁ జాలశబ్దముల కీవిధి వర్తించు ననియుఁ, గొన్నిశబ్దములకు మాత్రము వర్తింప దనియు భావము. అంతియ కాని యొక్కశబ్దమునకుఁ దఱచుగా బహువచనము వచ్చుచు, నక్క డక్కడ ననఁగా విరళముగా నేకవచనమును వచ్చు నని యర్థము చేయరాదు' (102) అన్నది. సూత్రకర్త అభిప్రాయ మిదియే యని గ్రహింపఁదగును. కానీ

www.mohanpublications.com
యట్టియెడలఁ దలఁచుగా ననుటకంటెఁ బెక్కు శబ్దమును బ్రయోగించి 'పెక్కు ధాన్యవాచకశబ్దములును. అని సూత్రించియుండఁదగును. ఉద్దిష్టార్థము స్పష్ట మయ్యెడిది. (బియ్యము) బియ్యములు అనురీతి వింక లేవు గదా.

### 38. క్రీడావిశేషవాచకశబ్దములును.

నిత్యబహువచనాంతములే యవు నని యర్థము. అచ్చనగాయలు, కనుమూసి గంతలు మొద లగునవి. కాఁగా వీని కేకవచనముతోఁ బ్రయోగము లే దని సూత్రమునభిప్రాయము.

క్రీడావాచకము లన్న నాటశబ్దమునకుఁ గూడ నిట గ్రహణము గల్గు ననియు నందుచేత సామాన్యక్రీడను గ్రహింపకుండుటకై క్రీడావిశేషవాచకము లని చెప్పఁ బడిన దనియు తత్త్వ. ఊహించినది. (103) 'కుందెనగిఱి, చిట్లపొట్లకాయ, చిడుగుడు, చిల్లకట్టె, చాకిములు, మున్నగునవి యేకవచనాంతము లయిన క్రీడావాచకములకు లక్ష్యములు. (సర్వ. 315 శ.ర.) (ఘం. 307)

నిత్యబహువచనాంతము లగుశబ్దములను నేకవచనాంతములుగా నొకకవి ప్రయోగించెను గాని యది విచార్య మన్నాఁడు సూత్రకర్త. ఆయొకకవి యెవరు? (శ.ర.) ననుసరించి ఘం. బిల్లగోడు, తన్నుబిల్ల, చిట్లపొట్లకాయ, కుందెనగిరి యనుధూర్జటిప్రయోగములే యేకవచనాంతము లనెను. కావున ధూర్జటి నుద్దేశించియే సూత్రకర్త యి ట్లనె నని తలంచుట యుక్తమే.

ఇవి యంగీకరింపఁదగు నని ఘం. స్పష్టము చేసినది. (307) కానీ యిట ఘం. 'బొమ్మపెండ్లిండ్లు అనురూపము పొరపాటు. పెండిలిశబ్దబహువచనము పెండిలి – పెండిండ్లు అనొపవిభక్తికత్వే కప్యత్ర ప్రవృత్తిః (కవిశి.) అన్నది. పెండ్లిండ్లు అసాధు వనుట యుక్తము గాదు. శ.ర. దీని నంగీకరించి ప్రయోగము చూపినది. సూ.ని. ఆముక్తమాల్యదనుండి చూపియుఁ బ్రామాణికప్రయోగములు లభింప లేదన్నది. అది య ట్లుండ నహోబలుఁడు సాధించిన పెండిండ్లు అనుదానికి బ్రయోగము లేదు. శ.ర.ప్రభృతులు చూపినప్రయోగములు యతిప్రాసాది ఘటితములు కావు కావున? పెండ్లిండ్లు అనువానిని పెండిండ్లు అని దిద్దుకొన్నచో నీవ్యాఖ్య చూపినరూపము కావ్యములందుఁ గల దనియుఁ బెండిండ్లు సాధువే యనియుఁ జెప్పఁదగియుండును. ము.ల.కౌ. (ఆచ్ఛి. 25) లో నీవ్యాఖ్యాత చూపిన

www.mohanpublications.com
పెండ్లిండ్లు శివకవులప్రయోగ మగుటవలన నెంతవఱకుఁ బ్రమాణమో నిర్ణయింప రాదు. ఉన్నప్రయోగములు గా దని, లేనిశబ్దములు గల్పింప నేలకో యర్థము గాదు.

నేఁడు వ్యవహారమునం దున్న పెళ్లిళ్లు అనునది పెండ్లిండ్లు అనుదానిని స్ఫురింపఁ జేయును. అహోబలుఁడు చూపిన పెండ్లిండ్లు అనుదానికిఁ బ్రయోగప్రమాణము లభించినచోఁ బ్రక్రియ యిట్లు నిరూపించుకొనవచ్చును. పెండిలి–పెండ్లి, పెండ్లి+లు అనుచో బహువచనమునకు ముందు పూర్ణబిందుపూర్వకడకారము వచ్చునని చెప్పుకొన్నచో పెండ్లిండ్లు. వ్యవహారమును పెండ్లి–పెళ్లి, పెండ్లిండ్లు–పెళ్లిళ్లు.

పెండిండ్లు మాత్ర మెట్లు సాధ్యము? బహుళగ్రహణముచే నన్యకార్యముగా ననౌపవిభక్తిక మయినను పెండిలిశబ్దముపై నవు ననవలెను. అట్టియెడల నాబహుళపదముచేతనే పెండ్లి అనుదానిపైఁ గూడఁ బూర్ణబిందుపూర్వకడకార మన్యకార్యముగా నాగమ మైన దనవచ్చును. పెండిలిండ్లు అని కానరాదు గావున స్వరలోపానంతరమె (పెండిలి – పెండ్లి) బహువచనలకారమునకు ముందు పూర్ణబిందుపూర్వకడకార మన్యకార్యముగా నైన దని దీనిని సాధించినచో నియ్యది సాధువే కాఁగలదు.

ఏ మైనఁ గ్రీడావిశేషవాచకములును గొన్నియెడల నేకవచనాంతము లై కన్పించుటనుబట్టి యవి సాధువులుగానే గుర్తించుట యుక్తము.

కుందెనగిఱి మొద లగునవి క్రీడాసామాన్యవాచకము లని సర్వస్వాభిప్రాయ ముచితమే యనఁదగును. ఇట బహువచనాంతరూపములు గానరావు గదా. సూత్రకర్త లక్ష్యములు చూపి యిందుఁ గొన్నింటి నేకవచనాంతములలోఁ బఠించి యున్నాఁ డనుటచే లక్ష్యములుగాఁ జూపనివీనినిబట్టి వ్యాకర్తయభిప్రాయము నిర్ణయించుట సమంజసము గాదు. కాని బిల్లగోళ్లు అని యిటఁ జూపుటయు బిల్లగోడు అని శ.ర.లో ధూర్జటిప్రయోగము నిచ్చుటయుంబట్టి ధూర్జటినే సూత్రకర్త యిట నుద్దేశించి యుండె నన నవకాశము గలదు. వఝలవారు సూరన యని తలఁచి కనుమూసిగంత యనుదానిం బ్రస్తావించిరి. (వ్యా.సం.స.839)

www.mohanpublications.com

# పూజ్యార్థము బహువచనము

**43. పూజ్యతయం దొక్కచో నామతదేతద్యుష్మదస్మచ్ఛబ్దంబులయేకవచనంబు నకు బహువచనం బగు. అగుచో సంబోధ్యవాచకంబు బహువచనాంతంబు గాదు.**

పూజ్యతయందు నామములకును, ఆ, ఈ, నీ, నా, శబ్దములకును నేకవచనములకు బదులు బహువచన మగును.

మద్గురువుల నడిగిన, వారలు, వీ రెవ్వరయ్య, మీరలు వీరలవిద్యాసారము, మాచిత్తంబున, అనునవి క్రమముగా లక్ష్యము లగుట వ్యాఖ్యలు సమన్వయించినవి.

ఒక్కచో ననుటచేఁ బూజ్యార్థమునం దేకవచన మట్లే యుండుటయుఁ గలదు. 'ఆచార్యుఁడు ద్రోణునకున్' అని సూత్రకర్త స్పష్టము చేసెను.

ఇట్లు పూజ్యతయందు యుష్మదర్థము బహువచనాంత మైనను సంబోధ్య వాచకము మాత్రము బహువచనాంతము గాదు. 'మీకుం బ్రియశిష్యుఁ డట యమిథ్యావచనా' అనుచో మీకు అని యుష్మదర్థము బహువచనాంత మయ్యును, సంబోధ్యవాచక మగు 'నమిథ్యావచన'శబ్ద మేకవచనాంత మైయున్నది. అమిథ్యావచనులారా యని (బహువచనాంతము) కాలే దని భావము. ఇట సర్వ. ఎవ్వరయ్య అనుచోట అయ్య సంబోధ్యవాచకముగా గ్రహింపవచ్చును. వీరు, మహారాజులు అనునవి బహువచనము లైయున్నను సంబోధ్యవాచకముగా అయ్య మాత్రము ఏకవచనాంతముగనే యున్నది. (కొందఱు దీనిని ఎదాదుల లోనిదిగాఁ బరిగణింతురు. అపుడు సంబోధ్యవాచక మని చెప్ప నవసరము లేదు. (320) అన్నది. ఇట అయ్య యనున దొకవేళ సంబోధ్యవాచకమే యన్నను నయ్యది బహువచనాంతము గానక్కఱ లేదు. 'వీరు, మహారాజులు' బహు వచనాంతము లవుటవలన అయ్య బహువచనాంతము కావలె ననుట పొరపాటు. 'వీరు మహారాజులు' అనునవి ద్రుపదుని బోధించునవి. 'అయ్య' అనునది ద్రుపదుని బోధించుచున్నదా? రామా భక్తులను బ్రోవుము. అనుచో భక్తులను బహు వచనాంతము గావున రాములారా యని యుండవలెనా? తత్త్వ. పేర్కొన్నట్లు (108) యుష్మదర్థము పూజ్యతయందు బహువచనాంత మైనస్థలములయందే సంబోధ్యవాచకమునకుఁ జెప్పిన యీలక్షణము ననుసంధింపవలె. (అయ్య అనునది శబ్ద. 115 చే ననుప్రయుక్త మైన దని గ్రహింపవచ్చును.

www.mohanpublications.com

ఏకవచనమునకు బహువచన మని సామాన్యముగాఁ జెప్పుటచే నన్నివిభక్తుల యందును నిక్కార్య మగును. మాచిత్తంబున, మీకు మొ.

ఇట సుబో. 'వారలు అనునది అతఁడు అనుతచ్ఛబ్దమునేకవచనముయొక్క బహువచనరూపము. 'ప్రథమాంతంబు లగు' నను ప్రౌఢ.కార.33 సూ.చే వారు అనునది వారలుగా మాఱినది' (83) అన్నది. ఇది సరి కాదు. వారు – వారలు అనునవి వాఁడు అనుదాని ననుసరించి (తచ్ఛబ్దముయొక్క) బహువచనాంత రూపములు. అతఁడు అనునది పూజ్యార్థకమే, యేకవచనాంతమే. దీనికి బహువచనాంతరూపము లేదు. (బాల.ఆచ్ఛి.24)

వారు అనునది బాల.కార.33 సూ. చే వారలు అగు నని తలంచుటయు సరి గా దని తత్త్వ. (111) పేర్కొన్నది. ఆబాల.సూత్రము నుమువురుల నాగమము చేసినది. అం దేదియు వారలు అనుచో లేదు గదా. పైఁగా యుష్మదస్మద్విశేషణ ములకే యట నాయాగమములు విధింపఁబడినవి 'వారలు' అనునది యట్టి దేదియును గాదు. బాల.34 సూత్రము 'మీరలు పెద్దలు' అనుచోట (లక్ష్యము కాని) 'మీరలు' అనుదానింబట్టి యీవ్యాఖ్య యిట్లు భ్రాంతిపడియుండును.

సూత్రమున 'నేకవచనంబునకు' నన నవసరము లేదు. ఏకవచనంబునకు ననుషష్ఠిచే దానిస్థానమున బహువచనము చేయవలసియున్నది. అనఁగా ముం దేకవచన(ప్రత్యయ)ము చేసి, దానిస్థానములో బహువచనాదేశము చేయ వలెనా? 'గురువు' అని చేసి పిదప 'గురువులు' చేయువలె. వానికి – వారికి అనురీతిస్థలములం దిట్టికల్పన మింకను గ్లిష్టము.

సర్వ. ఏకవచనమునకు మాఱుగా బహువచనము గలుగు నని (319) చెప్పుట సూత్రానుగుణముగా లేదు. షష్ఠిచేఁ దత్స్థానమునఁ గదా చేయవలసినది. కాఁగా నేకవచనముస్థానమున బహువచనము చేయుట యనవసర మైనప్రక్రియా గౌరవ మనక తప్పదు.

ఏకవచన మనుదాని నేకత్వార్థ మనునర్థమునఁ బ్రౌఢవ్యాకర్త శబ్ద.39 మున్నగుచోట్ల ప్రయోగించుట గానవచ్చును. కానీ యిట 'నేకవచనంబునకు' ననుషష్ఠివలన నిబ్బంది యేర్పడినది. కావున 'నేకత్వంబున' ననుట యుక్తము. అవునది బహువచనమే యైనను నయ్యది యేకత్వమునం దవుటచే నేకత్వార్థ బోధక మవుట సముచితముగనే సిద్ధించుచున్నది.

www.mohanpublications.com

వ్యాకర్త శబ్దపరిచ్ఛేదమును నామప్రకరణము, సర్వనామప్రకరణము నని విభాగించుకొనుటచేఁ గాఁబోలును, నామతదేతద్యుష్మదస్మచ్ఛబ్దంబు లని పేర్కొనెను. సర్వనామములలోఁ దదేతద్యుష్మదస్మచ్ఛబ్దములకు మాత్రమే యవు నని నియమించుటకా? అన్న నది యనవసరము. అన్ని ప్రభృతు లాఋను, ద్విప్రభృతి సంఖ్యావాచకములును మహదర్థమున బహువచనాంతములే యవును. ఏకవచనమునకు బహువచనము విధించుస్థలమున వానిప్రసక్తి యుండదు. పూజ్యార్థము లేకున్నను నయ్యవి బహుత్వార్థమున బహువచనాంతములు నియతముగ నవును గదా. కిమ్, ఏకార్థకశబ్దముల కొకవేళఁ బూజ్యతార్థమును వివక్షింప నవకాశ మున్న దన్నను నట నేకవచనమే ప్రయుక్తము కావలెఁ గాని బహువచనము రా దన నక్కఱ లేదు. వీనికి బహువచన మవుటం గూర్చి (పూజ్యతయం దని కాకున్నను) శబ్ద.47 విశేషముగాఁ జెప్పఁబోవుచున్నది. ఇంక మిగిలినసర్వనామములు ఆ, ఈ, నీ, నా, తా, మన అనునవి. ఇందు మన అనునది నిత్యబహువచనాంతమే. మిగిలినవానిలో ఆ,ఈ,నీ,నా అనువాని నీసూత్రకర్త యిట గ్రహించియే యుండె. కాఁగాఁ దప్పించిన దాత్మార్థకము నొక్కదానినే. దాని కొక్కదానిని బరిహరింపవలె నన్న సూత్ర మింత వ్రాయ నక్కఱ లేదు. 48 సూత్రమున నామంబుల కని చెప్పె. ఈసూత్రకర్త పెక్కండ్రు, వారలు, వీరలు, మీరలు, అనునవి గూడ గ్రహించుట గమనింపఁదగును. కావునఁ దదనుగుణముగ నిట 'నామంబుల' కని మాత్రమే చెప్పినఁ జాలును గదా.

అయినను 'పూజ్యతయం దేకత్వంబున బహువచనంబు నగు, సంబోధ్య వాచకమునకుఁ గాదు' అని మాత్రము సూత్రించినఁ జాలు నని తోఁచెడి. 'ను' శబ్దముచే బహువచనము రాకుండుట సిద్ధించునే కావున నట నేకవచనాంత మయ్యుఁ బూజ్యార్థమునకు బాధ లేదు.

(రండు స్వాములు, స్వాములవారు, తాము దయసేయుఁడు అని సంబోధ్య వాచకము బహువచనాంతముగా నుండుట విరుద్ధము గా దని తోఁచుచున్నది. ప్రయోగములు పరిశీలింపవలసియున్నది.)

www.mohanpublications.com

## పూజ్యతాతిశయము - ఆత్మార్థకప్రయోగము

**శబ్ద. 45. పూజ్యతాతిశయంబున యుష్మదర్థబహువచనంబునకు మాఱుగా నాత్మార్థబహువచనంబు ప్రయుక్తం బగు.**

యుష్మదర్థమునకుఁ బూజ్యతయందు 43సూత్రముచే నేకత్వముననే బహువచన మగును. పూజ్యతాతిశయమును వివక్షించినచో నాయుష్మదర్థకబహువచనాంత రూపమునకు బదులుగా నాత్మార్థబహువచనాంతము ప్రయోగింపఁబడు నని యర్థము.

స్వామీ తాము దయచేయవలయును. ఇట 'నీవు దయచేయవలయు' నని చెప్పుచోఁ బూజ్యతయందు యుష్మదర్థమునకు బహువచనము రాఁగా, 'మీరు దయచేయవలయు' నని యుండును. ప్రస్తుతసూత్రముచే యుష్మదర్థమునకు మాఱుగా నాత్మార్థక(బహువచనాంత)ము రాఁగా, 'తాము దయచేయవలయు' నని యైనది.

ఇట ఘం. 'పూజ్యతాతిశయమున మీరు, మీరలు అనువానికి బదులుగా తాము, తారు, తమరు అనునవి వాడఁబడు నని తాత్పర్య (66) మన్నది. ఈ వివరణమునుబట్టి ప్రథమయందు మాత్రమే యిక్కార్యము జరుగు నని ఘం. తలఁచిన ట్లున్నది. (సుగమ. 65) కానీ బహువచనము అనుసామాన్యనిర్దేశముచే బ్రథమయందే గాక, యన్నివిభక్తులయందును యుష్మదర్థబహువచనమునకు మాఱుగా నాత్మార్థబహువచనము ప్రయుక్త మగు నని గ్రహింపవలెను. 'స్వామీ! తమసేవ మా కభీప్సితము' అనుట దోషము గాదు గదా. ఎల్లవిభక్తులందు నిక్కార్య మగును. (తత్త్వ. 113)

కానీ యీసూత్రరచనమును సమర్థముగాఁ గానరాదు. 'ప్రయుక్తం బగు' ననుటచే నీవిధానము నిత్యమే యనవలయును. అట్టియెడల 'స్వామీ! మీరు దయచేయుఁ' డనురీతిని బ్రయోగించినచో నటఁ బూజ్యతయే కాని 'పూజ్యతాతి శయము లే దన్నమాట. (తత్త్వ. 113) ఇట్టిభేదము ప్రయోజనవంతమా?

'యుష్మదర్థబహువచనంబునకు' నని సామాన్యముగాఁ జెప్పుటవలన బహుత్వమం దున్నయుష్మదర్థమునకును నాత్మార్థము వచ్చు ననునభిప్రాయము గల్గుచున్నది. పూజ్యతయం దనుటవలన నాయర్థమం దేకత్వమున బహువచనము

www.mohanpublications.com
కాఁగా, దానికే బహువచనాంత మగునాత్మార్థక మగు నని సూత్రకర్త తలంచినట్లు చెప్పఁదగును. లక్ష్య మీయంశమునే సూచించుచున్నది. బహుత్వమునం దున్న బహువచనాంతమునకు బహువచనాంత మగునాత్మార్థకము ప్రయోగింపఁబడుటకు లక్ష్య మీయలేదు గదా?

అట్టియెడల 'యుష్మదర్థబహువచనంబున' కనుట నిర్దుష్ట మవుట సందేహాస్పదము. పైఁగా నీప్రక్రియలో ననవసర మైనగౌరవము నేర్పడినది.

యుష్మదర్థమున కేకత్వమున 43 సూత్రముచే బహువచనము చేసికొని యాపిదపఁ బ్రస్తుతసూత్రముచే నాత్మార్థమును జేయవలె. అట్టియెడ నేకవచ నాంతమునకే యిక్కార్యమును విధించుటలో లాఘవము గలదు. వికల్ప మనియో, చూపట్టెడి ననియో చెప్పవచ్చును.

ఇటఁ దత్త్వ. 'నీ శబ్దమునకు బదులు తా శబ్దబహువచనరూపములు వచ్చు' ననుట (13) యుచితముగా లేదు. నీ శబ్దబహువచనరూపమునకు బదు లని వ్యాఖ్య యభిప్రాయము గుర్తింపవలసియుండు.

యుష్మదర్థబహువచనమునకు మాఱుగా నాత్మార్థబహువచనం బనఁగా బహువచనాంత మగుయుష్మదర్థకమునకు బహువచనాంత మగునాత్మార్థకము ప్రయోగింపఁబడు నని యర్థము. అనఁగా మీరు అనుదానికి తారు (ఇత్యాదులును) మిమ్ము ఇత్యాదులకుఁ దమ్ము ఇత్యాదులు నాదేశము చేయవలయునా? బహు వచనము రెండింట సమానమే. ఇంక విధానములో విశేషము యుష్మదర్థమునకు బదులుగా నాత్మార్థక మగుటయే. కావున నంతవఱకే విధించినఁ జాలును. 43సూత్రమునకుఁ బిదప 'నట్టిచోఁ బూజ్యతాతిశయంబున యుష్మదర్థకంబున కాత్మార్థకంబు నగు (నీ కు తా యగు)' అని మాత్రము చెప్పినఁ జాలెడిది. అట్టిచో ననఁగాఁ బూజ్యతయందు బహువచనము రాఁగా నని స్పష్టము. కావున నుద్దిష్టరూపము సిద్ధించును. 'నీవు దయచేయవలె' ననురీతిగా నేకవచనాంత మయినపు డిక్కార్య మీపక్షమునకు లేదు గావున 'దాను దయచేయవలె' నని యుండవలసివచ్చు నేమో యనుభయమును లేదు. నుశబ్దముచే 'మీరు దయ చేయవలెను' అనుచోఁ గూడఁ బూజ్యతాతిశయమును సందర్భోచితముగా గ్రహింప వచ్చు.

www.mohanpublications.com
ఈవిధానమునవసరము నిట్లు గుర్తింపవచ్చును.

'ఆత్మార్థం బొకానొకచో నామాస్మదర్థాభిధాయియు నగు' (శబ్ద.78) అని యీవ్యాకర్త పేర్కొనెను. కానీ యుష్మదర్థాభిధాయియు నవు నని సూ.ని. పేర్కొన్నది. కేవలస్త్రీయే పార్వతి, నన్యథామతిగ దాఁ జింతింప (7-883) కుమారసంభవ ప్రయోగ మిది. ఏకవచనమునఁ దాశబ్దము ప్రయోగము యుష్మదర్థక మగుటకు సూ.ని. ఇం కొకప్రయోగమును జూపలేదు. ఈయొక్క ప్రయోగమును విశేషస్థలముగా గుర్తింపఁదగును. కావున సామాన్యముగా 'నామాస్మదర్థాభిధాయి' యని మాత్రమే చెప్పుట (శబ్ద.78) యుక్తమే. కాఁగాఁ బూజ్యతాతిశయమునందే బహువచనస్థలముననే యాత్మార్థకము యుష్మదర్థక మవుచున్నది. కావున నీ ప్రత్యేకలక్షణము నిట్లు వేఱుగా నిరూపించుట యుచితమే.

ఇంకఁ బూజ్యతయందే 'మీ రెల్లరు విచ్చేయుఁ' డనుటకు బదులుగాఁ 'దా మెల్లరు విచ్చేయుం' డనుట సైతము దుష్ట మన నక్కఱ లేదు.

ఏకత్వమున (నేకవచనమునకు బదులుగా) విచ్చేయుఁ డనుటకు బదులుగా నైనను, బహుత్వార్థమునందు సహజముగానే యైనను, బహువచనాంత మగు యుష్మదర్థమునకు బహువచనాంత మగునాత్మార్థక మగుటచేతనే సూత్రకర్త యుష్మదర్థబహువచనమున కని సామాన్యముగా జెప్పెనా యనియు ననుమానింప వలసియున్నది. కానీ యట్టిలక్ష్యమును మాత్రము చూపలేదు. సూత్రముచే నవకాశము గలదు. కావున బహుత్వార్థమునం దున్నను యుష్మదర్థబహు వచనమునకు నాత్మార్థబహువచన మగు నని చెప్పుకొనవచ్చును. అట్టియెడల 'బహువచనంబు పరం బగుచోఁ బూజ్యతాతిశయంబున యుష్మదర్థకంబునకు నాత్మార్థకంబు నగు' అని చెప్పుట యొప్పును.

## సంబంధము - బహువచనము

**46. సంబంధంబున యుష్మదస్మచ్ఛబ్దములకుం గొన్నియెడల బహుత్వ మగు.**

సంబంధార్థమున నీనాశబ్దములకుఁ గొన్నియెడల బహుత్వ మగు నని యర్థము. మాయత్త పృథ్వీసమాన పృథాదేవి. నాకు సంబంధించిన అత్త అనుచో సంబంధమున 'నా' శబ్దము బహువచనాంతము గాఁగా, మా(యొక్క) అత్త - మాయత్త యని యైనది. ఇట్లే మీయిల్లు (నీయిల్లు)

www.mohanpublications.com

ఇటఁ దత్త్వ. యొక్క తెలుఁగునఁ బ్రయోగింపఁబడక లోపించుచుండును. కావున సూత్రమునఁ జెప్పకున్నను నిక్కార్యము సమాసమందే యగు నని ఫలితము తేల్చినది. (114) యొక్క లోపించుమాత్రమున నవి యెల్ల సమాసములే యనరాదు. 'ఎవ్వని యేని' యిత్యాదులు వ్యస్తములు గలవు గదా. ఇట నైనను లక్ష్యము లెల్ల సమాసములే యవుట యనుమానము. సంబంధార్థమునందు 'కు' విభక్తియు రావచ్చును. కావున నాకుం దమ్ముఁడు, మీకు నెచ్చెలి యనుచో కువిభక్తిస్థలమున సైత మీబహువచనము రా నవకాశ మున్నది.

ఇట సర్వ. 'మాయిల్లు అని యన్నట్లుగనే ఉభయార్థక మైనయస్మచ్ఛబ్దమును వాడి మనయిల్లు అనురీతిగా వ్యవహరించుట కూడ గలదు. పూజ్యతయందు అస్మదర్థకైకవచనమునకు బహువచనము కలిగినప్పుడు నేను అనుదానితోపాటు మనము అనియు నుపయోగించుట కలదు. నాకు బంధువు, మాకు బంధువు, మనకు బంధువు మున్నగువిధముగా కువర్ణకముతోడిరూపము లుండు' (323) నన్నది. అస్మచ్ఛబ్ద మెప్పుడును ఉభయార్థకము కానేరదు. యష్మదస్మర్థోభయవాచి యగుమనశబ్దము ప్రత్యేక మయినది. 'నీనాతామన' యని సూరి సర్వనామములలో నాశబ్దముతోపాటు మనశబ్దమును గూడఁ బ్రత్యేకముగాఁ బరిగణించెను. 'భూయ ఉభయార్థవాచీ యః కశ్చి ద్భవతి' యని చింతామణియుఁ బ్రత్యేకముగాఁ బేర్కొన్నది. ఉభయార్థక మనుచునే యస్మచ్ఛబ్ద మనుట పొరపాటు. అస్మద్యుష్మదర్థము లుభయములను గలిపియే బోధించుటచే మనశబ్ద ముభయార్థక మైనది. మేము అనునది యస్మద్బహువచనాంతము గాఁగా, మన ముభయార్థకము. నిత్యబహు వచనాంతము. నాకు అనుదాని బహువచనరూపమే మనకు ('మాకు'తోపాటు) ననునది యనుట సంగతము కాదు. నా(మా)బంధు వనఁగా నాకు సంబంధించిన వాఁ డని యర్థము. మనకు బంధు వనఁగా, నీకును నాకును సంబంధించినవాఁ డని యర్థభేదము గలదు. కావున నస్మదర్థమునకే బహువచనము మన(కు) అనురీతి రూప మగు ననుట సరి కాదు.

యుష్మదస్మదర్థములకు రెంటికే సూత్రకర్త యిక్కార్యము చెప్పుటంజేసి యితరములకు రా దన్నమాట. అనఁగా నాత్మార్థకమునకును సంబంధమున బహువచన మని చెప్పవలెను.

తమయన్నసెజ్జకు దవ్వుల నిలిచి యమలమానసుఁడు నై యటు గొల్చియుండి

www.mohanpublications.com
(రంగ. రా.అయో. 132 పు) ఇచట తమ యనుబహుత్వ మసంగతము, నిర్మూలము. ప్రాసగతము గాన నన్యథాకరింపరా (వ్యా.సం.స. 885) దని వఝులవారు నొడివిరి. ఇది నిర్మూల మనుట వారివాక్యములకె విరుద్ధము. అంతకు ముందే వఝులవారు ప్రస్తుతప్రౌఢవ్యాకరణలక్షణమున 'యుష్మదస్మచ్ఛబ్దములకే యనుట సరి కా దని 'తమమామకుఁ దద్వృత్తాంతము నంతను దెలియఁ జెప్పి' (అర. 3. 246) యనునన్నయప్రాసఘటితప్రయోగమే చూపిరి. (వ్యా.సం.స. 840) తమమామ వంటిదే కదా, తమయన్న యనునది సైతము. ఏ మైనను సంబంధమున నాత్మార్థకమునకును బహువచనము గల దని యంగీకరింపవలసియున్న దనుట యథార్థము. ప్రస్తుతసూత్రము దానిని గ్రహింపకుండుట లోపమే.

సూత్రమునఁ గొన్నియెడల ననుటచే నాభార్య మొద లగుచోటులం దేకవచనమే కల దని సుగమ. (66) పేర్కొను టుచితమే. కాని మాయావిడ ఇత్యాదిస్థలమున నీయర్థమందే బహువచనము గలదు.

ఘం. 'నాతమ్ముండు ఘనుండు (హరి.పూ. 1) నాయిల్ల యిల్లుగా (ఉద్యో) నాతండ్రీ (325) అని సంబంధమున బహువచనము రాకుండుటను బేర్కొన్నది. కొన్నియెడల ననుటచేతనే యీయేకవచనప్రయోగమును సాధువు చేయఁబడిన దన్న దీవ్యాఖ్య (66). కొన్నియెడల ననుశబ్ద మీరెండు ప్రయోగములు సాధించు ననవలెను. 'బహుత్వంబు నగు' నన్న బాగుండెడి దేమో.

ఇది శబ్దశాస్త్రమునఁ జెప్పరానిది (రమ.) కాదు. కానీ సూత్రమున 'బహుత్వం బగు' ననుట సరిగా లేదు. ఏకత్వార్థముననే బహుత్వ మగుట యేమి? బహువచన మును జెప్పిన శబ్దము బహువచనాంత మయ్యు నేకత్వార్థము నీయఁగలదు. రమణీయము పేర్కొన్నయభిప్రాయము సూత్రకర్తకు లే దనఁదగు. అవసరమును లేకపోవచ్చు.

## కిమేకార్థకములు - బహువచనము

**47. కిమేకార్థకశబ్దంబులు క్రమంబుగ నజ్ఞాతవస్తూద్దేశ్యప్రశ్నమునందును నిర్దిష్టస్త్రీపురుషాన్యతరప్రశ్నమునందును నిర్దిష్టస్త్రీపురుషాన్యతరగ్రహణమునందును అనిర్దిష్టస్త్రీపురుషాన్యతరవ్యాహారమునందును దఱచుగ బహువచనాంతం బగు.**

www.mohanpublications.com

యత్కిమర్థకము ఏ శబ్దము. ఎవఁడు, ఎవతె యిత్యాదులు. ఏకార్థక మొక శబ్దము. ఒకఁడు, ఒకతె యిత్యాదులు.

1. అజ్ఞాతవస్తూద్దేశ్యప్రశ్నమునందును, 2. నిర్దిష్టస్త్రీపురుషాన్యతరప్రశ్నము నందును యత్కిమర్థక మేకత్వముననే తఱచుగ బహువచనాంత మగును.

ఎవ రక్కడ (ఎవరు బహువచనము) ననఁగా ఎవఁ డక్కడ అనియే (ఎవఁడు ఏకవచనము) యర్థము. అజ్ఞాతవస్తువును గూర్చినప్రశ్నలో నిట బహువచనము. అజ్ఞాతవిషయముననే బహువచనమును జెప్పినను 'నీ వెవ్వ రేమి పనికి' ననుచో (జ్ఞాతవస్తు) పశ్నమునందును బహువచన మగుట విశేష మని సూత్రకర్త పేర్కొనెను. నీవు అనుటచే నెదుట నున్నవస్తువు జ్ఞాత మని యభిప్రాయము. (ఘం. 69) కాని మానిసి యెదుట నున్నను ఎవ్వతెయో తెలియమి అజ్ఞాతలక్షణ మిందుఁ గల దనవచ్చును. కావున బహువచనము సామాన్యముగనే (ఈసూత్రముచే) యవును మహతి యైనను సర్వనామము గాన మహద్రూపము. ఎవ్వరు అనియే యుండును. కావున నీయది విశేషముగాఁ దోఁచుట లేదు.

నీ పే రెవ్వరు, తలిదండ్రులపే రెవ్వరు. అనునవి విశేషములే. అజ్ఞాత మగుటచే వ్యక్తిమాత్రమే గ్రహింప నక్కఱ లేదు గదా. నామ మజ్ఞాత మగుటచే దానిం గూర్చి ప్రశ్నించునపుడు బహువచనము రావచ్చును. కానీ 'ఎవ్వరు' అనురీతిగా మహత్త్వమునం దుండుట విశేషము. ఇట బహువచనము రానపుడు నీ పే రేది యనురీతిగా నమహత్త్వమునందే యుండును. 'నీపే రెవ్వఁడు' అనురీతి నుండుట గానరాదు. ఉన్న నయ్యదియు మహత్కార్యము ననుసరించి విశేష మనవలసి యుండు. ఏ దే మైన 'నీపే రెయ్యవి' యనురీతిగా బహువచన మగుసందర్భమున నమహద్రూపము మాత్రము లే దనవచ్చును.

ఇట విశేషప్రయోగములనుగాఁ జూపినవానిలో 'మీ కిట జాతకర్మసంస్కారము లెవ్వ రుక్తవిధిఁ జల్పి రొగిన్ ధనురాదిశాస్త్రవిద్యారతు లైతి రెవ్వరికతంబున' ననునవి విశేషము లను సుబో.అభిప్రాయము(88)ను దత్త్వ. ఖండించి (ఇవి సూత్రముచే సామాన్యముగానే సిద్ధించును) తలిదండ్రుల పే రెవ్వరు అనునది ప్రస్తుతలక్షణమునకు లక్ష్య మనుట (118) సముచితము.

తరువాతివిశేషప్రయోగస్థలమున 'నామము మేఘవర్ణుఁడన్' అని మాత్రమే పూర్వముద్రణములం దుండఁగా నయ్యది ప్రస్తుతసూత్రలక్ష్యము కాదు. కావున

www.mohanpublications.com
ప్రయోగము ననుసరించి 'నే నెవ్వరు' అనునది కూడ నుండవలె నని తత్త్వ. సముచితముగాఁ బేర్కొన్నది. (118) ఆతరువాత ఘం. మాత్రము లక్ష్యభాగమున 'నీ వెవ్వరు' అనునదియుఁ జేర్చినది. (325)

(నామము మేఘవర్ణుఁడన్ అనుదానికంటె పేరున మేఘవర్ణుఁడన్ అనుపాఠమె సముచిత మయియున్నది)

తఱచుగ ననుటచే 'నీవు మునిసత్తమ యెవ్వఁడ' వనుచో బహువచనము రాలేదు.

2. నిర్దేశింపఁబడినస్త్రీపురుషులలో నెవరో యొకరిని గూర్చి ప్రశ్నించునపుడును యత్కిమర్థకము తఱచుగా బహువచనాంత మగును.

స్త్రీపురుష లిద్దఱలో నెవ్వరు మిక్కిలికరుణ గలవారు. ఇచట ఎవ్వఁ డని గాని యెవ్వతి యని గాని ప్రయోగింప వీలు లేదు. కావున బహువచనము నిత్యమే యని నిర్ణయింపవచ్చును. అయినను దఱచుశబ్దమునకుఁ బ్రయోజనము లేక పోలేదు. కేవలము స్త్రీలు గాని, కేవలము పురుషులు గాని చెప్పఁబడునపు డన్యతరగ్రహణమున నేకవచన ముండవచ్చును. శ్రీభూనీళలలో నెవ్వరు కరుణ గలవారు. లేదా ఎవ్వతె కరుణ గలది.

రామకృష్ణులలో నెవరు బలవంతులు? ఎవఁడు బలవంతుఁడు? ఇట తఱచు శబ్దము ననుసరించియే గదా యేకవచనమును గుర్తింపవలసినది. స్త్రీపురుష లిరువురును నిర్దేశింపఁబడినస్థలములందే యీవిధి నిత్యము. అజ్ఞాతవస్తూద్దేశ్య ప్రశ్నమునందును నిట్టిస్థితి గమనింపవచ్చును. (తత్త్వ. 117)

నిర్దిష్టపురుషాన్యతరగ్రహణమనందును, అనిర్దిష్టస్త్రీపురుషోద్దేశ్యవ్యాహారము నందును ఏకార్థకమునకును నిట్టిస్థితియే గలదు.

నిర్దిష్టస్త్రీపురుషాన్యతరప్రశ్నమునం దనుటవలన మహతీతరామహత్స్థలములం దేకవచనమే కాని బహువచన ముండదు.

'వింధ్య మేరువులలో నేది యె త్తయినది' అనియే యుండును గాని 'యేవి యె త్తయినవి' అని యుండదు.

ఈ 'ఎవ్వరు' అనునది కొన్నియెడల 'అది' పూర్వక మగుటను సూత్రకర్త వివరించెను. 'అది యెవ్వరే పిలిచెదరు'.

www.mohanpublications.com

ఇట సర్వ. 'ఎవ్వ రది ఎవ్వరే యది' అనురీతిగా నదిశబ్దము పిదప బ్రయోగింపఁబడవచ్చు ననుట (328) యుక్తమే.

ఇట నది శబ్దము నిరర్థకము. అది యెవ్వరు అనుచో ఎవ్వరు మహద్రూపము నందఁగా 'అది' అనునది యమహద్రూపమునందినది గదా. 'పదాద్యంతగతం బాశబ్దం బమహదర్థకంబు సమస్తంబు వ్యస్తంబు నయి, కొన్నియెడల నర్థశూన్యం బగు' (63 శబ్ద) ననుసూత్రమున కిది లక్ష్యము కాఁగలదు. 'సత్రృతు వది' యన్నట్లె - అది యెవ్వరు, ఎవ్వ రది. సూత్రకర్త వీని నాసూత్రముకడ నుదాహరించుట యుక్తము.

3. ఒకశబ్దమునకు నిర్దిష్టస్త్రీపురుషాన్యతరగ్రహణమునం దేకత్వమునను దఱచుగ బహువచన మగును.

ఈస్త్రీపురుష లిద్దఱలో దీని నొకరి కిమ్ము. స్త్రీకో, పురుషునికో యెవరో యొకరికే యిట గ్రహణము. ఒకతెకు లేదా ఒకనికి అనురీతిగా నుండుటకు వీలు లేదు. కావున స్త్రీపురుష లిద్దఱును నిర్దేశింపఁబడినపుడు బహువచనము నిత్యమే. కేవలము స్త్రీలు గాని, కేవలము పురుషులు గాని నిర్దేశింపఁబడునపు దేకవచనమును గావచ్చును. ఈస్త్రీలలో (నొక్కరికి) ఒక్కతెకు ఇమ్ము. ఈపురుషులలో (నొక్కరికి) ఒక్కనికి ఇమ్ము.

4. అనిర్దిష్ట స్త్రీపురుషోద్దేశ్యవ్యాహారమునందును ఒకశబ్దమునకు బహువచనము తఱచుగా నవును. వ్యాహారము - వచనము, పలుకఁబడినది. (శ.ర.) ఒకరు పోయినత్రోవ నొకరు పోరు, వా రొక్కరే వచ్చిరి.

ఇటఁ గూడ నైస్థితియే గమనింపవచ్చు.

ఈస్త్రీపురుష లొకరు పోయినత్రోవ నొకరు పోరు. అనుచో బహువచన మగుట నిత్యమే. 'ఈస్త్రీలు ఒకరు పోయినత్రోవ నొకరు పోరు' అని బహువచనముతో పాటు 'ఒకతె పోయిన త్రోవ నొకతె పోదు' అని యేకవచనమును నగును. అట్లు 'ఈపురుషులో నొకఁడు పోయినత్రోవ నొకఁడు పోఁడు' అనియు నేకవచన ముండ నవును.

పరిశీలింపఁగా నీలక్షణమును ఇంకను స్పష్టముగాఁ జెప్పునవకాశము గలదు.

మహదర్థము లేదా మహత్యర్థ మని స్పష్టముగా నిర్ణయింప వీలు లేక

www.mohanpublications.com

మహన్మహత్యర్థములలో నే దైనను గ్రహింపఁబడవలసినపరిస్థితిలో ఏ, ఒక శబ్దములకు నిత్యముగా బహువచనమే యగు నని తెలియుచున్నది. ఈవిషయ మును సూత్రమునందుఁ జెప్పకున్నను తఱచు శబ్దప్రయోజనముగా స్పష్టముగా వివరించియుండవచ్చును.

## గా రు

**39. తఱచుగా స్త్రీసమంబు లగుదేశ్యశబ్దములకుఁ గడపలఁ గొన్నింటి కేకవచనంబులకుఁ బూజ్యతయందు గారుశబ్దం బగు.**

కొన్ని స్త్రీసమము లగుదేశ్యశబ్దములకుఁ బై నేకబహువచనములందుఁ బూజ్యతార్థమున గారు అనుశబ్దము వచ్చు నని సూత్రమునర్థము. తల్లిగారు. రాజుగారు, రాణిగారు.

తఱచుశబ్దముచే సాధించుకొనఁ దగువానిని సూత్రకర్తయే వివరించెను.

రాజు వైకృతం బనుపక్షము నాశ్రయించి రాజుగారు అనుదానిని సూత్రకర్త లక్ష్యము చేసె నన్నమాట. అది తత్సమమే యని నిశ్చయించినయెడల (నాయుఁడుగారు) దేవిగారు అనుదానివలెనే రాజుగా రనునదియుఁ దఱచు శబ్దము శరణముగాఁ గల దని చెప్పియుండెడివాఁడు.

రాజు వైకృత మని కొందఱమతమును సూత్రించినప్రౌఢ. ఇటఁ దనమతముగనే రాజును వైకృతముగాఁ జూపుట గమనింపఁదగును. ఇంకను వైకృతముగాఁ జెప్పినదాని నిట దేశ్యముగఁ జూపుట విశేషము.

మామగా రనుచో మామ కూడ వైకృతమె. మామకశబ్దభవ మని (శ.ర.) చెప్పెను. కాఁగా వైకృతములు కావున దేశ్యశబ్దంబులకు (శబ్దములకు) అని సూత్రించుట సరి కాదు ఆచ్ఛికశబ్దంబులకు ననుట యుక్తము. (ఘం.62) (సర్వ.316) అని వ్యాఖ్య లింకను గొన్ని పేర్కొన్నవి.

వ్యాకర్త తనయీవ్యాకరణమున 'ఆచ్ఛికము' అనునర్థమునందు దేశ్య మనియే ప్రయోగించుట గానవచ్చును. (శబ్ద.15,22 మొ.) చింతామణి ఆచ్ఛిక మనుసంజ్ఞను బేర్కొనకుండుట దీనికిఁ గారణ మేమో. కానీ యింతమాత్రమున నీతఁ డాచ్ఛిక శబ్దమును ప్రయోగింపకుండను లేదు. 'ఆచ్ఛికసమాసము' (సమా.36)

www.mohanpublications.com

ఆచ్ఛికసమాసంబులం దఱచుగ (సమా. 36) అని ప్రయోగించియేయున్నాఁడు. కావున నీతఁడు దేశ్యము ఆచ్ఛికమును సమానార్థకములుగనే భావించె నని గ్రహింపవలయును.

అయ్య అమ్మ మున్నగునవి వైకృతములుగాఁ గాక దేశ్యము లనియే వైకృత దీపికాకర్త తలంచె ననుటకంటె వైకృతమును గూడ దేశ్యము లనియే భావించె ననుట గొంతవఱకు యుక్త మయియుండును. నాయుఁడుగారు, దేవిగారు అనువాని నుదాహరించుటలో స్త్రీసమము గానియాచ్ఛికమును, సంస్కృతపమమును జూపుటనుబట్టియు నీవ్యాకర్త సంస్కృతసమేత మైనభాష యెల్ల దేశ్య మనియే తలఁచె ననవలెను.

కావున నీతఁడు దేశ్య మని ప్రయోగించినచోట్ల నాచ్ఛిక మనియె యర్థము చేసికొనవలెను.

సూత్రకర్తయభిప్రాయ మదియే యైనను నయ్యది సమంజసము గా దనక తప్పదు. వైకృతములవిషయమున దేశ్యశబ్దమును వాడుట చింతామణియందును గానరాదు. త్రిలింగదేశవ్యవహారసిద్ధ మనునర్థమున దేశ్యశబ్దము సంజ్ఞగా నేర్పఱుపఁ బడియుండఁగా దానిని విభిన్నార్థమునందుఁ బ్రయోగించుట తగునా.

కోటపేఁటలు బాల. దేశ్యము లనుట సరి కా దని, యవి వైకృతము లని సూత్రించుచు, వైకృతములను దేశ్యము లనరా దని సూరిమతమును దిరస్కరించిన ప్రౌఢవ్యాకర్త వైకృత మని తాను జెప్పిన రాజుశబ్దము నిట దేశ్యముగాఁ జూపుట తప్పు గాదా. దేశ్యమును వైకృతమును నభిన్నము లైనచో 'కోటపేఁటలు వైకృతము' లనులక్షణ మేల?

కాఁగా నాచ్ఛికశబ్దములకు నని చెప్పఁదగు ననువ్యాఖ్యలయభిప్రాయము యుక్తమే. దేశ్యముల కనుటకంటె నాచ్ఛికముల కనుట యుక్తమే. కానీ యాచ్ఛిక శబ్దంబులకు నని చెప్పవలసినయవసరమును లేదు. స్త్రీసమంబు లనుదానిచేతనే యాచ్ఛికము లనునర్థము సిద్ధించుచున్నది. (సర్వ. 270) సూరిసూత్రములో స్త్రీ సమశబ్దము ప్రయుక్త మయినస్థలమునం దెందును దానితో విశేషణముగాఁ గాని విశేష్యముగాఁ గాని యన్వయించునట్లుగా నాచ్ఛికశబ్దము ప్రయుక్తము కాలేదు. స్త్రీసమవ్యవహార మాచ్ఛికములకే. కావున స్త్రీసమశబ్దముచేతనే యిక్కార్యము

www.mohanpublications.com
లాచ్ఛికముల కని తెలియుచుండుటవలన మఱల నాచ్ఛికశబ్దముల కని చెప్పవలసిన యవసరము లేదు.

కావున సూత్రమునందు 'దేశ్యశబ్దములకు' ననుదళము తొలఁగింపఁదగినది.

కానీ ప్రౌఢ. అవసరము, క్లీబసమము (సమా. 33) అని చెప్పి స్త్రీసమాదులను సంస్కృతసమములయెడను బ్రయోగించెను. కావునఁ దదనుగుణముగా సంస్కృత సమముల నిటఁ బరిహరించుటకై దేశ్యశబ్దంబుల కనెను. కానీ బాలవ్యాకర ణానుసారముగా నట్టియవసరములేదు. చింతామణిలోను స్త్రీసమశబ్దము సంస్కృత సమములను సంగ్రహించుట కానరాదు. కావున 'స్త్రీసమంబులకుం గడపల' నని మాత్రమే చెప్పినఁ జాలును.

స్త్రీసమము లన్నను సూత్రకర్త యుద్దిష్టార్థమున కనుగుణముగా నాయుఁడు అనుడుజంతమునకును, దేవి అనుతత్సమమునకు నీకార్యము రా వీలు లేదు. కావున తఱచు శబ్దము వీనికి శరణ మనుసూత్రకర్తవివరణమును సరిపడును. కు.పం. దేవి గారు అనుచో స్త్రీవాచక మగుటను బ్రస్తావించుట సరి కా దనియు దత్సమ మగుటను జెప్పవలె ననియు సుబో. పేర్కొనుట (81) యుచితము. అమ్మగారు తల్లిగారు, రాణిగా రని యింతకు ముందు చూపినవానిలోఁ గొన్ని స్త్రీవాచకములే. కావున స్త్రీవాచకములపై గా రగుటకుఁ దఱచుశబ్దము నాశ్రయింప వలె ననునభిప్రాయము సరి కాదు. 'నన్నయభట్టుగారు యజనం బొనరించినచోటు' ఇత్యాదిగా సంస్కృతసమములపైని గూడ 'గారు' కలదు. అయినను బ్రాచుర్యము ననుసరించి స్త్రీసమంబుల కని సూత్రింపఁబడియుండును.

తఱుచుగ ననుటచేఁ గొండొకచోఁ బంలింగతుల్యములు గల్గుటను సూరి (ఆచ్ఛి. 2) సాధించినట్లుగా నిటఁ గూడ తఱచుశబ్దముచేఁ గొన్నియెడల నస్త్రీసమ ములపై నగుట గల దని యర్థము చేయఁదగును. కానీ సూత్రకర్త 'నాయుఁ డుగారు, దేవిగారు వీనికిఁ దఱచుశబ్దము శరణం' బని వివరించుటలో నీరెండు మాత్రమే తఱచుశబ్దము సాధించు నేమో యని యనుమానము గల్గవచ్చును. కావున నస్త్రీసమములకుఁ గల దని స్పష్టముగాఁ జెప్పిన బాగుండెడిది. లేదా నాయుఁడుగారు, దేవిగా రనునవి యస్త్రీసమముల కుపలక్షకము లనుకొనవలెను. లక్ష్మీదేవిగా రిత్యాదిగను నుండవచ్చును గదా.

www.mohanpublications.com

సూత్రమునం దేకవచనంబునన్ అనుటయు సరి గా దని వ్యాఖ్యలు స్పష్టము చేసినవి. (తత్త్వ. 104)

సర్వ. 'ఏకవచనము అనునది డుమువున అనుప్రత్యయములకు బోధకము ప్రౌఢ. దానిని గమనింపక యేకత్వము అనునర్థమున ఈశబ్దమును వాడుట కన్పించును. సూత్రమునం దిట్లు వాడుట సమర్థనీయము కా' (316) దన్నది. వివరణమునందుఁ బ్రయోగించినను సమర్థనీయము కాదు. సర్వ. స్పష్టతకయి డుమువున అనుప్రత్యయముల నేకవచన మనునది బోధించు నన్న దేమో. కాని యేకవచన మనఁగా నేకత్వసంఖ్యను బోధించుప్రత్యయ మనియే యర్థము. (బాల. తత్త్వ. 11) డుమువున లేకవచనంబు లని చెప్పెను గదా యని యవి యేకవచనము లనుట సరి కాదు. ఇంతకు ముందు ప్రథమాదివిభక్తులు నిర్దేశించెను గావున వానిలో నయ్యవి యేకవచనము లని చెప్పెను గాని భాషలో నెల్ల నవి మాత్రమే యేకవచనములు గాదు. నేను, తాను అనుచో నువర్ణమును, కూఁతురు అనుచో రువర్ణమును, నేకత్వసంఖ్యను బోధించునవే యగుటంజేసి యేకవచనములే యగును. ఇట్లే యింకను నేకత్వమున విధించిన వెల్ల నేకవచనములే యగును. డుమువునలే ఏకవచనము లన్న పై ను, రు, ఇత్యాదు లేవచనము లగును?

ఏకవచనంబున ననుదళ మిట సరి కాదు. 'మానార్థంబున కేకత్వంబున' ననురీతిగా నేకత్వంబున నని ప్రయోగించుటయే యుక్తము.

'స్త్రీసమంబు లగుదేశ్యశబ్దములకుఁ గడపల గారు చేరు' ననఁగా శబ్ద మను దానిచే నేది గ్రహింపవలయు నన్నది ప్రశ్న యైనది. అనఁగా గారు దేనిపైఁ జేరును?

ఘం. 'ఏకవచనంబునన్ ఏకవచనమునందు అనఁగా స్త్రీసమము లగు దేశ్యశబ్దము లేకవచనాంతము లైయున్నపుడు వానిచివరఁ బూజ్యతయందు గారు శబ్ద మగు' (62) నన్నది. 'ఏకవచనంబునన్' అనుదళ మీసూత్రమున నిర్దుష్ట మనియే యీవ్యాఖ్య తలఁచిన ట్లీవివరణమువలన గ్రహింపవలెను. కానీ యీ వివరణము సరి కాదు. ఏకవచనాంతములపైఁ జేరు ననఁగా నేకవచనము ప్రథమయందే కాదు గదా. ద్వితీయాదివిభక్తులలో నేకవచనాంతముపయిని గూడ గారుశబ్దము చేరు ననవలసియున్నది. కాఁగాఁ దత్త్వ. అయ్యాదులు విభక్తి ప్రత్యయాంతము లయినపిమ్మట గారు శబ్దము చేరె నన్నచో ద్వితీయాదివిభక్తులును

www.mohanpublications.com
జేరి గారుశబ్దమునకుఁ బూర్వము 'అయ్యచే గారిచే' ము న్నగుననిష్టరూపములు గావలసివచ్చు (104) ననుట యుచితమే.

అంతే కాదు. ఏకవచనాంతముపైఁ జేరు ననఁగా గారు శబ్ద మేకవచనాంతమే కావలె నను నియమ మున్నదా. దానిపైని బహువచనము, అయ్యగారులు ఇత్యాదు లేర్పడుటకు నవకాశము గలదు గదా.

పైఁగాఁ బ్రథమైకవచనాంతముపైనే చేరు నని వ్యాఖ్యానించినను (ఇట్టిదాని కవకాశము లే దని గుర్తింపనగు) గారు శబ్దాంత మే మగును. ప్రథమైకవచనాంత మగును. కాని ప్రాతిపదికము గాదు గదా. అట్టియెడల దానిపై విభక్తివివక్షకే యవకాశము లేకపోఁగా ద్వితీయాదులందు రు,రి యగు ననుటయు, అయ్యగారికి ననురీతి నుదాహరించుటయు నెట్లు గుదురును?

అదియు న ట్లుండఁగా 'ఏకవచనంబునన్' అనుదాని కేకవచనంబుపై ననురీతిగా నర్థము చెప్పుటయుఁ గుదురునా? దేశ్యశబ్దములకుఁ గడపల నేకవచనంబున గారుశబ్దమే యేకవచన మవు నని చెప్పవలసియుండును. శ.ర. దీని నపదముగాఁ బేర్కొనుటయు గమనింపవచ్చును.

కాఁగా ఘం. వివరణము సముచితము గాదు.

సూ.ని. 'గారు. వి.ఔ. ఇది తఱచుగా స్త్రీసమంబు లగునేకవచనాంత శబ్దములకుఁ గొన్నింటికిఁ జివరఁ జేర్పఁబడి పూజ్యతను దెలుపు' నన్నది. చూడఁ గా నిది ప్రస్తుతసూత్రమునకు వ్యాఖ్యానమువలెనే కానవచ్చుచున్నది. 'నాయుఁ డుగారు నన్నయభట్టుగారు సోమయాజులుగారు' అని చూపుచునే స్త్రీసమంబు లనుట, దేశ్యములపై నేకవచనముపై నవు ననుట యీసూత్రమునర్థమే. అనఁ గా 'నేకవచనంబునన్' అనుదానికి ఏకవచనాంతములపయి అని యర్థము చేసిన ట్లయినది. సూ.ని. కూడఁ బ్రథమైకవచనాంతముపై నవు నని చెప్పలేదు. ఇంక సూ.ని. ఇది విశేష్య మనియు నౌపవిభక్తిక మనియుఁ జెప్పుట వింత. ద్వితీయాద్యేకవచనపరకతలో నిత్య ముండుటచే నిది యౌపవిభక్తిక మని సూ.ని. తలఁచియుండవచ్చు. (వ్యా.సం.స.844) దీనికిఁ బ్రత్యేకముగాఁ బ్రయోగింపఁ బడుట యెచ్చటను లేదు. సూ.ని. చూపలేదు కూడ.

వర్ఘులవా రీ'గారు'శబ్దము మహద్బహువచనాంతరూప మనుట సంగతముగా

www.mohanpublications.com
లేదు. (వ్యా.సం.స.844) వారు శబ్దముతో దీని కెట్టిసంబంధమును లేదు. (చూ.బా.సూ)

కాఁగా శ.ర. భావించినట్లుగా దీని నపద మని చెప్పుటయే వ్యాకరణశాస్త్రమున కనురూప మైనమార్గము.

తత్త్వ. ప్రాతిపదికముమీఁదనె గారు చేరు నని చెప్పవలయు నన్నది. (104) ఏకవచనంబున గా రగు ననువిధానము ననుసరించి ప్రాతిపదికపైనె చేరు ననుట సూత్రానుగుణము. కాని లక్ష్యానుగుణము గాదు. 'నాయుఁడుగారు' అనుచోఁ బ్రథమైకవచనాంతముపైనే గా రున్నది. ప్రాతిపదికపైఁ జేరు నన్న నిది గుదురదు. అందుకె తత్త్వ. 'లేదా ప్రథమైకవచనాంతతుల్యరూపమునకు గారు చేరు నని యైనను చెప్పవచ్చు' (104) నన్నది. దీనిపై నీవ్యాఖ్యకు స్పష్ట మైనయభిప్రాయము లేదు. 'నాయుఁడుగారు అనుచోట మాత్రము డు అనుదానిని బహుళార్థక తఱచు శబ్దబలమువలననే సిద్ధింపఁజేయవలయు (105) నన్నది. సూత్రానుగుణముగాఁ జెప్పవలయు నని యభిప్రాయము గావచ్చును.

కాని ప్రథమైకవచనాంతతుల్యరూపముపైఁ జేరు ననుటయే యుక్తము. సూరి (పూజ్యత్వంబున గారు బహుత్వంబునం దగు) ప్రకృతి ప్రథమైకవచనాంతతుల్యం బగు (అం.శ.శా.తత్స.154) అని పేర్కొనెను.

ప్రథమైకవచనాంతతుల్య మగు ననుటయు సర్వలక్ష్యసంగ్రాహకము గాదు. సోమయాజులు గారు (సూ.ని.) శ్రీరాములుగారు అనుచో బహువచనాంతతుల్య మగుటయుఁ గలదు. కానీ వీనింబట్టి ప్రథమాంతతుల్యం బని చెప్పుటకును వీలు లేదు. అమ్మలుగారు అయ్యలుగారు అనురీతి నుండవు గదా.

కావున నివియు సంగ్రహింపఁబడుటకు వీలుగా సూత్రమునందు తఱచు పద ముండుట యవసరమే. అట్టియపుడే లక్షణము నిట్లు గాక 'నామంబులకుం గొన్నింటికిఁ బూజ్యతయం దేకత్వంబున గారు చూపట్టెడి. అగుచో నామంబు ప్రథమైకవచనాంతతుల్యంబు తఱచుగ నగు' నని చెప్పఁదగు నని తోఁచుచున్నది.

'తఱచు'శబ్దముచే బహువచనాంతతుల్యతతో సోమయాజులుగారు అనురీతి నరుదుగ సాధించుకొనవచ్చును. గారు శబ్దము చేరునపుడే నామము ప్రథమైకవచ నాంతతుల్య మగును. కావున నిట్లు చెప్పుట (నామంబులకు రెండుసా ర్లుచ్చరించుట)

www.mohanpublications.com
యొప్పును. నామం బగుటజేసి గారు ప్రాతిపదికావయవమ యగును. తదంతము ప్రాతిపదికమే యవును. కావున దానిపైఁ బ్రథమాదివిభక్తు లవుటలో నిబ్బందియు నుండదు.

'ఏకవచనంబున' ననునది సముచితముగా సమన్వయింపఁబడమింజేసి సూత్ర మెట్లును యథాతథముగా నంగీకారయోగ్యము గాదు.

### 40. ద్వితీయాదులందు రు.రి.యగు.

ద్వితీయాదివిభక్తులయందు గారు శబ్దమునందలిరువర్ణము రివర్ణం బగు నని సూత్రార్థమును సూత్రకర్తయే వివరించెను. అనఁగా రువర్ణముస్థానమున రివర్ణ మాదేశముగా వచ్చు నని తాత్పర్యము. కాఁగా 'గారునందలి రకారాశ్రిత మగునుత్వంబున కిత్వంబు వచ్చు' (కు.పం.52) నని చెప్పుట సూత్రకృ దభిప్రాయమునకు ననఁగా సూత్రవివరణములకు విరుద్ధ మని స్పష్టము. ద్వితీయాదులం దనుసప్తమిచే ద్వితీయాదివిభక్తిపరత్వమున నని యర్థము సిద్ధించుచున్నది.

నిజమునకు కు.పం. అభిప్రాయ ముచితముగా నున్నది. అట్లే విధించుట యుక్తము. 'రు' అనుదానికి 'రి' ఆదేశము చేయు టేల? ఆదేశ మగురివర్ణమునం దున్నరేఫము రువర్ణమునం దున్నదే కదా. ఉలలకు రురలు చెప్పినట్లే యీతఁడు రు–రి యగు ననెను. కాని మారు పుత్వ మిత్వ మవుటయే. కావున దానినే విధింపఁజాలును. ద్వితీయాదులందు 'దానియుత్వంబున కిత్వం బగు' నని సూత్రించుటయే సముచితము. అయ్యగారిన్, అయ్యగారిచేతన్ మున్నగురీతి నవును. ప్రథమయందు గారుశబ్దాంతము స్త్రీసమ మగుటచేఁ బ్రథమైకవచన లోప మవును.

ఇట సూత్రకర్త యన్నియు నేకవచనాంతములే చూపెను. ఇవి బహువచ నాంతము లైన అయ్యగారిలను, అయ్యగారిలచేతన్ మొ. కావలెను. రు–రి యగు నని చెప్పుటలో సూత్రమందుఁ గాని వివరణమునందుఁ గాని యేకవచనములందే యనలేదు. బహువచనాంతరూపము నసలే యుదాహరింపక పోవుటంబట్టి గూడ దీనికి బహువచనాంతము లే దని సూత్రకర్తయభిప్రాయమును గుర్తింపనవు.

కాఁగా 'నేకత్వంబునం దనకయే యేకవచనాంతములు మాత్రమే చూపుటచే,

www.mohanpublications.com
గారుశబ్దాంతమునకు బహువచనాంతరూపము లే దని పూర్వసూత్రమునొద్దనే స్పష్ట మయిన దనవలెను. అనఁగాఁ బూర్వసూత్రమున 'నేకవచనంబునన్' అను దానికి 'ఏకత్వంబున' ననియే సూత్రకర్త యర్థము నుద్దేశించె నని గ్రహింపవలెను. దీనివలన గారు శబ్ద మేకత్వార్థముననే యవును గావున దీనిపై బహువచనవివక్ష కుదురదు. కావున ద్వితీయాదులందుఁ బ్రస్తుతసూత్రవివరణములందు ద్వితీ యాద్యేకవచనములం దనియే యర్థ మగును. బహువచన మిట నసలు లేదు గదా. ఏకవచన మనుదాని నేకత్వార్థమునఁ బ్రయోగించుట యీగ్రంథమున స్థలాంతరమునను గలదు. (శబ్ద. 52)

కాఁగా 'ఏకవచనంబునన్' అనుదాని కేకవచనాంతముపై నని యర్థము చేయుట సరి కా దని దీనివలన స్పష్ట మగుచున్నది.

ద్వితీయాబహువచనంబు మీఁదన్ అని (41) సూత్రమునఁ బ్రయోగించెను. అట్టియభిప్రాయ మిటఁ గూడ సూత్రకర్త కున్నయెడలఁ బ్రథమైకచవనంబు మీఁ ద ననియే చెప్పియుండెడివాఁ డనవచ్చును.

అట్టియెడల 'నేకవచనంబున' ననుపూర్వసూత్రస్థలమునఁ బ్రాతిపదికలమీఁ దనె యేకత్వార్థమున నవు నని సూత్రకర్త యభిప్రాయము. నాయుఁడుగా రనుచో డుఱుపై నవుటయుఁ దఱచుశబ్దముచేతనే యని భావించె నేమో. (తత్త్వ. 104)

ఘం. భావించిన ట్లేకవచనాంతములమీఁద ననియే సూత్రకర్త తలఁచి యున్నచో గారుశబ్దాంతముపై బహువచనము లే దని మఱలఁ జెప్పవలసి యుండును. చెప్పక, అయ్యగారిలను అనురీతిరూపముల నుదాహరింపకయు సాధించె ననవలసియుండును. వగలాఁడు, వగలాఁడి యనుచో బహువచనాంత నామములపై నైనను బ్రాతిపదిక లగు వగలా, వగలాఁడి యనువానిపై నేకబహువచనములు రెండు నవుటలో నభ్యంతరము లేదు గదా. కావున నీసూత్ర వివరణములనుబట్టియు నిట ఘం. చేసినవివరణము సరి గా దని చెప్పఁదగు.

కు.పం. 'పూర్వ సూత్రమునుండి గారుశబ్దము అనునది యిట ననువర్తించు' (51) నన్నది. అ ట్లనువర్తింపఁజేసిన గారుశబ్ద మనుప్రథమాంత మిట సరిగా సమన్వయింపదు. వ్యాకర్త గారుశబ్దమునందలిరువర్ణ మని వివరించెను. కావున ననువృత్త మైనగారుశబ్దమును సప్తమ్యంతముగాఁ బరిణమింపఁజేసి యన్వయింప వలె ననవలె. లేదా గారుశబ్దముయొక్క రు-రి యగుటకై షష్ఠ్యంతముగా నైన

www.mohanpublications.com
విభక్తివిపరిణామమును జేయవలసియుండును. అ ట్లనువర్తింపఁజేయకున్నను బ్రకరణము ననుసరించి గారుశబ్దమునందే రువర్ణము రివర్ణ మగు ననునర్థము సిద్ధించు నని సూత్రకర్త భావించియుండును.

తత్త్వ. 'ఈగారుశబ్దము సర్వనామము కాదు. ఇందలి 'రు' బహువచన ప్రత్యయమును గాదు. ఇచ్చటిరువర్ణము శబ్దగతము. కావున నీపరిచ్ఛేదమునందలి 90 సూత్రముచే, రువర్ణము 'రి' అగుటకు వీలు కానందున నీసూత్రముచే విధించు కొనె' (105) నన్నది. గా రనుశబ్దము సర్వనామ మైనను, రువర్ణము ప్రత్యయమె యైనను గూడ 90 సూత్రముచే రు–రి కాదు. ఏ లన నాసూత్రము ద్వితీయాదులం దసంయుక్తరవర్ణకంబునత్వంబున కిత్వం బగు" నని రవర్ణములోనియత్వమున కిత్వము చెప్పుచున్నది. ఇట రువర్ణము గదా యున్నది. 90 సూత్రము ప్రసక్తియే యిట ననవసరము.

## వారు

**41. డుమతంబు లగుతత్సమాదిశబ్దంబులకుం గొన్నింటికి ద్వితీయా బహువచనంబుమీఁదం బూజ్యతయందు గారునకు మాఱుగ వా రగు.**

డుమంతము లైనసంస్కృతసమాచ్ఛికశబ్దములయొక్క ద్వితీయాబహు వచనముపైని బూజ్యతయందు 'గారు' శబ్దమునకు బదులుగా 'వారు' అనునది వచ్చు నని సూత్రమునర్థము.

శ్రీరామ. డుమంతంబు. శ్రీరాములన్ – ద్వితీయాబహువచనాంత తత్సమ రూపము. దానిపైఁ బూజ్యతయందు 'వారు' చేరఁగా 'శ్రీరాములన్ వారు' (స్థిర పరకతచే) ద్రుతము లోపించి శ్రీరాములవారు.

'రాయలవారు' అనుచోఁ దత్సమేతర మగుడుమంతముపై వారు శబ్ద మయినది (తత్త్వ.)

సూత్రరచనయందుఁ బెక్కు లోపములు గలవు. వానిని వ్యాఖ్యలు వివరించి యున్నవి. 'డుమంతంబు లగు' అని సూత్రించియు స్వాములవారు అనియుఁ జూపెను. ఇది డుమంతము కాదు. దీనిపయి 'వారు' వచ్చుటకు సూత్రమునం దవకాశము లేదు. డుమంత మన మహత్తు మాత్రమే కాదు గదా. 'స్వామి

www.mohanpublications.com
అనునది తత్సమమే కాని డుమంతము గాదు' (సర్వ. 317) దీనికయి విభాష యని గాని బహుళ మని గాని చెప్పవలె నన్నది. విభాషచే నన్యకార్యము గ్రహించుట కవకావము లేదు. ఉన్న దని సర్వ. వ్యాఖ్యానించుటచే ని ట్లన్నది. బహుళ మన నొప్పును. ఘం. డుమంతేతరములకు నరుదుగా నగు నని సరిపెట్టుకొనవలసి యున్న దన్నది. (63) తత్త్వ. ఇట్టివానిని సంగ్రహించుటకయి డుమంతాది అని ఆదిశబ్దము చేర్పఁదగు నన్నది. సూత్రమునందే యరు దయినవానికి నవకాశము కల్పింపఁదగు నని యభిప్రాయము. స్వామిన్ అనునది నకారాంతపుంలింగశబ్దము స్వామీ, స్వామి యని యికారాంత మగుటచే సులోప మైనది. కావున దీనికి స్త్రీతుల్యత్వము గూడ నవసరము లేదు.

కానీ డుమంతశబ్దముచే సూత్రకర్త మహత్తులనే యుద్దేశించె నేమో యనిపించు చున్నది. పూర్వసూత్రస్థలములందువలె నిట మహతీవాచకములను లక్ష్యములుగాఁ జూపకుండుట గమనింపఁదగును. సీతలవారు, లక్ష్ములవారు అనురీతిరూపములు లేవు గదా.

'మహదర్థకము లై బహువచనాంతము లయినతత్సమతద్భవదేశ్యము లన్నింటి మీఁదను 'వారు' చేరుచున్నట్లు కనిపించుచున్నది. (సర్వ. 318) కావున డుమంతము లనకుండ 'మహత్తు లగు' అని చెప్పుట యుచిత మని తోఁచుచున్నది. కానీ సర్వ. బహువచనాంతము లని సామాన్యముగాఁ జెప్పుట యుక్తము గాదు. శ్రీరాములువారు అనురీతిగాఁ బ్రథమాబహువచనముమీఁదఁ గాని, తృతీయాది బహువచనాంతములమీఁదఁ గాని 'వారు' లేదు గదా.

'తత్సమాదిశబ్దంబులకు' అనునదియు సమర్థముగా లేదు. తత్సమాదిశబ్దము లనుటచే నన్నిశబ్దములకును నీకార్యము రావచ్చును. కొన్నింటి కని చెప్పుట వలననే యనిష్టరూపములు వారింపఁబడును. కాన 'తత్సమాది' అనుపద మందు నిరర్థక (106) మని తత్త్వ. పేర్కొన్నది. (సర్వ. 317) ఇది యుచితమే.

ఘం. 'డుమంతంబు లగుతత్సమాదిశబ్దంబులకున్ అనుట సరి కాదు. తత్సమాదిశబ్దములు పదము లగును గాని ప్రాతిపదికములు గావు. కాన నివి డుమంతము లనిపించుకొన' (63) వన్నది. ఇది కొంతవఱకు యుక్తమే. కాని కొంత విరోధ మున్నది.

సూరి 'అచ్ఛికశబ్దంబు లెల్లఁ దఱుచుగ స్త్రీసమంబులు' అనుచోఁ దఱుచుగ

www.mohanpublications.com
ననుటచేఁ గొండొకచోఁ బుంలింగతుల్యములు గల వనెను. రాయ యనునాచ్ఛిక ప్రాతిపదికమునకు డుమంత మనువ్యవహారము సరిపడును. ఆచ్ఛికప్రాతిపదికల నాచ్ఛికశబ్దము లనఁదగును. కాఁగా డుమంతము లైనయాచ్ఛికశబ్దము లనుచో డుమంతము లైనయాచ్ఛికప్రాతిపదిక లనఁదగు. ఆచ్ఛికశబ్దము లనుచోఁ బదములే కావలె నననియమము లేదు. తత్సమములలో సంస్కృతసమములయెడ మాత్రము ప్రాతిపదికలకు సంస్కృతసమము లనురీతివ్యవహారము లేదు. 'కృతోక్తం బగు సంస్కృతనామం' బనురీతిసూరివ్యవహారము ననుసరించి ప్రాతిపదికలు సంస్కృతములే యనఁదగును.

కానీ తత్సమంబులం గోటిపిప్పలిశబ్దంబుల కీకార్యము చూపట్టెడు (ఆచ్ఛి. 12) ననుచోఁ బ్రాతిపదికను దత్స మనెనా యని సందేహము. కోటి+లు అని యుండునపుడు బహువచనము పర మగుచుండఁగా ముందటియిత్వమున కుత్వ మైనది. కావునఁ దత్సమ మనఁదగు నేమో. కానీ యుత్త్వలోప మగునది ప్రాతిపదికయందే కదా. ఉత్వ మాంధ్రవికార మవుటచే సంస్కృతనామ మనలేదా.

ఇట్లే కర్మధారయంబులం దత్సమంబుల కాలుశబ్దము (సంధి. 31) గుణవంత అనునది ప్రాతిపదికమే తత్సమ మనెను. బల్లిదాదులకు సంస్కృతతుల్యత నతిదేశించి యాప్రాతిపదికలకు మహత్త్వంబున నుత్వదుజులును. నమహత్త్వమున ముపర్ణక మగుటను వివరించినపిదప సూరి 'స్త్రీత్వమునం దాలుశబ్దముతోడ సమాస మగు' ననెను. ఈజ్ఞాపకమువలననే సంస్కృతతుల్యముల కగునీసమాసము సంస్కృతములకు ననఁగా సంస్కృతనామములకును గుణవంత – ఆలు అనురీతిగా ఆలుతో సమాస మవు నన్న గుణవంత ప్రాతిపదికయే కదా తత్సమ మనియెనే.

ఇట సూరి యభిప్రాయ మేమో నిశితముగాఁ బరిశీలింపవలెను.

అయినను నిటఁ 'దత్సమాది'శబ్దము వ్యర్థము గానఁ జెప్ప నక్కఱ లేదు. ఇటఁ దత్సమపదములే యుదాహరించుటచే వానికిఁ (సంస్కృతనామముల కీకార్యము) బ్రచురముగా నగు నని తలంచె నేమో యనుటకును వీలు లేదు. తరువాతిసూత్రమున నాచ్ఛికములే యుదాహరించెను. అట నేకత్వమునం దున్నను బహువచనాంతముమీఁద నీసూత్రముచేత నెట్లును గల్గు నననభిప్రాయము గల్గునవకాశము కలదు. కానీ అయ్యలవారు అమ్మలవా రనురీతిరూపములు

www.mohanpublications.com
లేవు. ఏ మైనను దత్త్వ. పేర్కొన్నట్లు కొన్నియెడల ననుదళ మిష్టార్థము సాధింపఁ గలదు.

'ద్వితీయాబహువచనంబుమీఁద' ననుట కూడ నుచితము గాదు. తత్త్వ. "శ్రీరాములవారు అనుచోట శ్రీరాముల అనుభాగమునకు ద్వితీయావిభక్త్యర్థమును లేదు. కావున నియ్యది ద్వితీయాబహువచనప్రత్యయ మని యనరాదు. ద్వితీయా బహువచనాంతతుల్య రూప మని చెప్పవలయు" (107) నన్నది. సర్వ. 318. ఘం. 63.

కానీ తత్త్వ. సూత్రకారాశయమును వర్ణించుచు 'శ్రీరామ+చేత అని యుండఁగాఁ బ్రకృతి ద్వితీయాబహువచనాంతరూపతుల్యతను జెంది రాముల – చేత అనియు, వారు చేరఁగా శ్రీరాములవారు+చేత విభక్తికార్యములు వచ్చి, శ్రీరాముల వారిచేత ననురీతిగాఁ బ్రక్రియను జూపుట యుక్తముగా లేదు. ద్వితీయా బహువచనాంతతుల్యతనే సూత్రకర్త చెప్పియున్నచోఁ బ్రాతిపదికపై విభక్తి చేసి యాపిదప ద్వితీయాబహువచనాంతతుల్యత చేయ నేల? ముందుగానే ప్రాతిపదికను ద్వితీయాంతతుల్యము చేసికొని 'వారు' చేసి, దానిపైని బ్రథమాదివిభక్తులు వివక్షింపవచ్చును. (కొడవండ్లులు మున్నగువానిప్రక్రియ నిట స్మరింపఁదగును. విభక్తిపరకత్వముననే యిక్కార్యము లగు నని సూత్రకర్త తలఁచె ననుట కెట్టి యాధారమును లేదు) వారు+చేత = వారిచేత నని యవుట యసంభవము. గారునకువలె నిట నిత్యము విహితము కాలేదు.

శ్రీరాములన్+వారు అనుచో విభాషను వ్యవస్థ చేసి ద్రుతలోపము సాధింపవలె నన్నది తత్త్వ. (106) ఘం. 63.

సర్వ. దీనిని సమాసముగా గ్రహించి ద్రుతలోపము చేయవలె నన్నది స్థిరపరకత్వముచే ద్రుతమునకు లోపము చేయునవకాశము లేకపోలేదు. (ఇది నామ మగుటచే ద్రుతప్రకృతికము కాదు. జ్ఞానముంబట్టి యనుదాని నిట స్మరింపఁదగును.) కానీ లోపాభావపక్షమున శ్రీరాములన్వారు శ్రీరాములనువారు అనియుఁ గావలసియుండును. వానిని వారింపవలెను గదా. దానికయి యివి సమాసము లని చెప్పుట సమంజసము గాదు. శ్రీరాములన్ అనుద్వితీయాంతమునకు వారు అనుదానితో సమాసము చేయుటకు సామర్థ్య మేది? ద్రుతలోపమును గూర్చి సూత్రకర్త ప్రస్తావింపనే లేదు.

www.mohanpublications.com

సూత్రమున 'గారునకు మాఱుగ' అనుటయు ననవసరమే. సర్వ. 'శ్రీరాములు మొద లయిన వానికి గారు అనునది విధింపఁబడలేదు. మరి దానికి బదులుగా వారు వచ్చుట యనునది అర్థరహిత మగుచున్న' (318) దన్నది. శ్రీరాములు అనుదానిపై గారు విధించియున్నను నిట గారునకు మాఱుగా నని చెప్ప నక్కఱ లేదు. శ్రీరాములు అనునది ప్రథమాంతము. ఇట వారు ద్వితీయాబహువచ నాంతముపైఁ గదా విధింపఁబడుచున్నది. కావున శ్రీరాములన్ అనురీతి ద్వితీయాబహువచనాంతములపై గారు చెప్పఁబడలేదు. కావున గారునకు మా అనుట యనవసర మనవలెను. (తత్త్వ. 106 )

ద్వితీయాంతములపైనే గారు విధింపఁబడినను 'గారునకు మాఱుగ' నన నేల? సరాసరిగా వారు అనుదానినే విధించినను బ్రాప్తించుచున్న గారును బాధించి వారు అగుటలో బాధ లేదు. ప్రాప్తించుట లేదు గాన ననవసరమే, కాని ప్రాప్తించు చున్నప్పటికిని గారునకు మాఱుగ ననుట యనవసరమే.

ఘం. గారునకు మాఱుగ ననుటచే గారు శబ్దము రువర్ణమున కగు రివర్ణము 40 చే వారు శబ్దరువర్ణమునకు నగు (63) నని ప్రయోజనమును గల్పించినది.

ఇట్టియభిప్రాయమును దిరస్కరించుచుఁ దత్త్వ. "వారు శబ్దమునకు 40 సూత్రకార్యము రావలసియున్నచో వారును విధించినపిమ్మటనే యాసూత్రమును జెప్పుట యుచితముగ నుండును. లేదా వివరణమున గౌరవభయము లేదు గావున (ఈసూత్రకర్తకు సూత్రమందే యున్నట్లు తోఁచదు) గారుశబ్దమునందలి రువర్ణము రివర్ణ మగు ననుటకు బదులు గారు, వారు శబ్దములందలిరువర్ణము రివర్ణ మగు ననియే వివరించియుండు' (107) ననుట మిక్కిలియుచితముగా నున్నది. తత్త్వ. తరువాతి దైన ఘం. ఈతత్త్వ. అభిప్రాయమునకు సమధానము చెప్పకయే తత్త్వ. ఖండించినయంశమును బ్రతిపాదించుట యుక్తముగా లేదు.

కానీ తత్త్వ. వారుశబ్దము సర్వనామము గావున 90 సూ.చేతనే యీ రూపములు సిద్ధించు ననుట (107) యుక్తము కాదు. ఆసూత్ర మసంయుక్త రవర్ణంబునత్వంబున కిత్వంబు చెప్పినది. ఇట నున్నది రువర్ణము గదా. కావున శ్రీరాముల+వారు+చేత (90సూ.చే) శ్రీరాములవారిచేత నని యగు ననుట యసమంజసము.

www.mohanpublications.com

ఈ 'వారు' సర్వనామ మనియే సూత్రకర్త భావించెనో లేదో స్పష్టము గాదు. పూర్వము చెప్పిన గారు అపద మనెను (శ.ర.) గాని వారు అపద మనలేదు. దీనింబట్టి సర్వనామ మనియె తలఁచె నేమో. వి.వి. తచ్ఛబ్ద మనియే చెప్పినది (తచ్ఛబ్దస్య బహుత్వం స్యాత్).

ఇది తచ్ఛబ్ద మని భావించుటచేతనే వారిని, వారిచేత నిత్యాదుల ననుసరించియే శ్రీరాములవారిని నిత్యాదులు సిద్ధము లవును గావున నిట రివర్ణమును ప్రత్యేకముగాఁ జెప్ప నక్కఱ లే దని తలఁచి గారుశబ్దమందు (మాత్రమే) రువర్ణము రివర్ణ మగు నని యింతకుముందే చెప్పె నేమో.

మొత్తముమీఁద గారునకు మాఱుగ ననుట నిరర్థకమే. కానీ యిది తచ్ఛబ్దమే యని భావించినయెడల వారు శబ్దవిధానము సైతము సముచితము గాదు.

శ్రీరాములవారు అనుదానిపై ద్వితీయాదివిభక్తులు వివక్షించినను శ్రీరాముల వారిని నిత్యాదిరూపము లగుటకు నవకాశము లేదు.

దేవరవారలు (విజయ. 1.140) అనుచో నేకవచనాంతతుల్యరూపము పయిని వారలు అనియుఁ గానవచ్చుచున్నది. వి.వి.లక్షణమును గూడ ననుసరించి తచ్ఛబ్దమునే విధింపఁదగు నని తోఁచుచున్నది. తఱ చనుటచేత వర్ణవిరహితముగా దేవరవారు అని యగుటయుఁ దచ్ఛబ్దమును లేక శ్రీరాములు ఇత్యాదిగా నుండుటయు సాధ్య మగును. బహువచనఫరకస్థలము గావున నతఁడు అనువానిప్రసక్తి లేదు. వానికి బహువచనము లేదు గదా.

ఆం.భా. 'అప్రథమాంతరూపములపై ఏకత్వబోధక మగుచుఁ బూజ్యార్థమున గారు వారు శబ్దములు బహుళముగా వచ్చును. వారు పర మగుచో బహువచన లువర్ణకముయొక్క ఉకారమునకు అకారము వచ్చును' (శబ్ద.43) అన్నది. ఇది కొంత యుక్తము. కానీ వారు ఏకత్వమునందే యవుటను జెప్పుట గమనింపఁ దగును. శ్రీరాములవారు అనుదానిచే బోధింపఁబడునదియు నేకత్వార్థయుక్త మగు వ్యక్తియే. కావున నీసూత్రమునం దేకత్వమున నని చెప్పకుండుటయు నొకలోప మనక తీఱదు.

కు.పం. 'ఇట నుదాహృతుము లెల్ల నాభాసషష్ఠీతత్పురుషసమాసము లన్నది. దీనిని వివరింపలేదు. సర్వ. దీని ననుసరించియే సమాసములుగా గ్రహింపఁ

www.mohanpublications.com
దగు నన్న దేమో. సూత్ర మనవసర మని తాత్పర్య మేమో. ఇవి సమాసములుగాఁ జెప్పుటకంటె మార్గాంతరమున సాధించుటయే యుక్త మనిపించుచున్నది.

శబ్ద. 43 సూత్రము పూజ్యతయందు బహువచనమును జెప్పుచున్నది. కాఁగా నామములకుఁ గొన్నింటి కట్లు బహువచనము రాఁగా, 'పూజ్యార్థక బహువచనంబు పరం బగుచో మహత్తులకుం గొన్నింటికిఁ దచ్ఛబ్దంబు తఱచుగ ననుప్రయుక్తం బగు' నని చెప్పఁదగు నని తోఁచుచున్నది. బహువచనంబు పరం బగునపు డనుటచే నామమున కుత్వ మంతకు ముందే సిద్ధ మవుం గాన బాధ లేదు. అనుప్రయోగ మనుటవలనఁ దచ్ఛబ్ద మిటఁ దదర్థకము గాదు. పూజ్యార్థకబహువచన మనుటచే నేతదంత మేకత్వార్థమునందే యుండుటయు సరిపడును. (వారుశబ్దము ననుప్రయుక్తము చేసిన దేవరవారలు అనురూపము కాదు.) స్వాములవారలు అనురీతిగ నుండుటకును దీనివలన నవకాశము గల్గుచున్నది.

### 42. అర్థవిశేషంబునం దేకత్వంబునను గొన్నిశబ్దములమీఁద వారు చూపట్టెడు.

పూజ్యార్థముకంటె భిన్న మగు విశేషార్థమునందు నేకవచనాంతములపయి సయితము వారు శబ్దము గనఁబడుచున్న దని సూత్రమునర్థము.

అయ్యవారు. ఇటఁ బూజ్యుఁ డైనతండ్రి యనురీతియర్థము లేదు. పైఁగా వారుశబ్దముచేరికతో నయ్యశబ్దమునర్థము గూడ మాఱి, యుపాధ్యాయుఁ డనురీతిగా విశేషార్థక మవుచున్న దీపదము మొత్తము గలిసి.

దేవరవారు 'దేవర యనగా ప్రభువు అని యర్థము. ప్రభువువారు అని కాని తమరు అని కాని అర్థ మైనపుడు దేవరవారు అని కావచ్చును. ఇచ్చట పూజ్యతయే విషయము' అన్నది సర్వ. (319) ప్రభువువా రనుచోఁ బూజ్యతయే. తమరు అనునది (పూజ్యార్థమునం దున్నను) దేవరశబ్దమునకు భిన్న మగువిశేషార్థ మగుచున్నది. కావున నాయర్థమున నయ్యది ప్రస్తుతసూత్రమునకు లక్ష్య మవును.

ప్రభువువా రనుచోఁ బూజ్యార్థమునఁ గూడ నేకవచనాంతముపయి వారు కన్పట్టుచున్న దన్నమాట. అర్థవిశేషమునం దనుటచే నిటఁ బూజ్యార్థము గ్రహింప వీలు లేదు. అది పూర్వసూత్రోక్త మగుటచేఁ దద్భిన్న మైనయర్థవిశేషమే యిట గ్రాహ్యము. అయ్యవారు, అమ్మవారు అనుచో అయ్యాదు లిట స్వార్థమునం

www.mohanpublications.com
దుండకుంట పూర్వలక్ష్యములలో గమనింపవచ్చును. అందుకే దేవరవారు అనుదానికి సూత్రకర్త పూజ్యు లగుమీరు అనియే యర్థము చూపెను, గాని ప్రభువువా రని యీలేదు. కాఁగా సర్వ. పూజ్యతయందే కాక విశిష్ట మగునర్థము మ రే దైన నున్నపుడు గూడ (318) ననురీతిగా సూత్రార్థమును వివరించుట సూత్రకర్త కభిమతము గా దని గ్రహింపఁదగును. అయ్యవారు, అమ్మవా రనుచో అయ్యగారు, అమ్మగా రనురీతియర్థము లేకపోలేదు. అయ్యవారు – పూజ్యపురుషుఁ డు. 'అనిమేపరియయ్యవారికి'.(సూ.ని.)(నారదుఁడు). కాఁగా నిట్లు పూజ్యార్థమునం దేకవచనాంతము పైని వారు శబ్దము నిల్చుట వేఱుగా సాధించుకొనవలసినదే.

అది య ట్లుండఁగా దేవరవారు అనుచో పూజ్యు లగుమీరు అని యర్థ విశేషముగా సూత్రకర్త చూపుటయు సమంజసముగాఁ గానరాకున్నది. (ఘం. 325) అనఁగా నిట వారు చేరుటవలన దేవరశబ్దము యుష్మదర్థక మైన దని యభిప్రాయ మనవలెను. కానీ వారు చేరకయే దేవర యుష్మదర్థక మై కన్పించుచున్నది. దేవర పంపఁగాఁ జని దేవర యాన తిచ్చితిర (సూ.ని.) అనుచో వారుశబ్దము లేకయే దేవర యనునది పూజ్యు లగుమీరు అనురీతి నర్థ మిచ్చుచున్నది. ఇట సూ.ని. పూజ్యతాతిశయమున వారు, దేవరవారు, దేవరవారలు అన్నది. ప్రభువువారు ప్రభువులు అనురీతిగా నివియు యుష్మదర్థకము లై కానవచ్చును. కాఁగా దేవరవా రనునది యిట నుదాహరింపఁదగినది గాదు.

అమ్మాదులును సహజముగానే పూజ్యతాద్యర్థములం దున్న వని ఘం. (325) పేర్కొన్నది. అమ్మ పూజ్యతను దెలుపును (శ.ర.,సూ.ని.) అయ్య – పూజ్యపురుషుడు (శ.ర., సూ.ని.) ఇంక నీయవి వాత్సల్యాద్యర్థములం దున్నను వ్యాకర్త పేర్కొన్నట్లు దేవతాస్త్రీ, ఉపాధ్యాయుఁడు మున్నగురీతియర్థములు అమ్మ, అయ్య శబ్దములకుఁ గానరావు.

కాఁగా నర్థవిశేషములందు వారుశబ్ద మగు ననుట యెంతయు నవసరమే.

కాని అయ్యగారు, అమ్మగారు అనుచోఁ గూడ నీయర్థములు గానవచ్చుచున్నవి. అయ్యగారు– ఆచార్యుఁడు. పూజ్యుఁ డగుబ్రాహ్మణుఁడు (శ.ర.,సూ.ని.) అమ్మగారు అనుదానిని శ.ర. చూపలేదు. సూ.ని. స్త్రీదేవత, పూజ్యురా లగుస్త్రీ యనునర్థము లిచ్చినది. ఇంకను అమ్మగారు అనుదాని స్త్రీదేవత అని యర్థము చూపియును 'దేవతాపర్యాయము అమ్మవా రనియు, జననీపర్యాయము అమ్మగా రనియు వాడుక

www.mohanpublications.com
అని చెప్పి 'గ్రామదేవత యగునమ్మగారిగుడికి' (శుక. 3. 358) అనుప్రయోగమును జూపినది. కావున గారు శబ్దస్థితి యర్థవిశేషమున నంగీకార్యమె యనవచ్చును.

అయ్య అమ్మ శబ్దములకు నర్థవిశేషములందు గారు, వారు అనునవి రెండును గల వని గ్రహింపఁదగును. ఇట నాయాయర్థవిశేషము లయ్య, అమ్మ అనుశబ్దముల కేనిఘంటువులు చూపలేదు. గారు, వారు అనునవే యర్థవిశేషములందు వీనిపై నవు నని చెప్పుట యుచిత మని యొప్పికొనవచ్చును. దేవరవారు లక్ష్యము గాదు. ఇతరములు గాననవునంతవఱకు అయ్య అమ్మ శబ్దములకు రెండింటికే గారు, వారు అనునవి రెండును జెప్పఁదగు ననవచ్చును.

ప్రస్తుతసూత్రమునం దేకత్వంబున అనుదానిం గూర్చి తత్త్వ. యి ట్లన్నది. ఏకవచనాంతమునకే వారు చేరు నని వ్యాకర్త యాశయముగా గన్పట్టుచున్నది. కాని ప్రాతిపదికమునకే ఏకత్వమును బోధించు నని, యంతమున వారు వచ్చు నని, తలపవలయును. కానిచో ఏకత్వమున నని సాహన్యముగా జెప్పుటచే ద్వితీయాద్యేకవచనాంతములమీదను వారు చూపట్టవలసివచ్చును. (108)

ఈసూత్రముచే వారు ఏకత్వబోధక మయినపుడే యగు ననఁగాఁ బూర్వ సూత్రముచే నగు 'వారు' బహుత్వమునం దగు నని తత్త్వ. తలఁచిన దేమో. శ్రీరాములవారులచేత అని యుండ 90. సూత్రముచే ఇత్వము వచ్చు నన్న నదే యభిప్రాయ మేమో. కాని అయ్యవారియొక్క యనుచో నయిత మిత్వ మెట్లు? శ్రీరాములవా రనునది బహువచనాంతము గావచ్చుఁ గాని దానిచే బోధింపఁ బడునది శ్రీరాముఁ డొక్కఁడే. కావున నయ్యది యేకత్వార్థమునందే యయిన దని చెప్పక తప్పదు. అట్టియెడలఁ బూర్వసూత్రస్థలమునను వారు ఏకత్వముననే యవును. అ ట్లని యేకత్వబహుత్వములు రెండును గల వని చెప్పుటకును వీలు లేదు. శ్రీరాములవారలు అని యున్నను నయ్యది యేకత్వబోధకమే కాని బహుత్వార్థము నీయదు గదా.

వఝులవారు 'మహాత్ముఁ డైనస్వాములవారు, మహాత్ము లైనస్వాములవారు, అమ్మవారు, రాచవారు, పూసపాటివారు, అర్వేటివారు, నంద్యాలవారు, రావువారు, దేవరవారు, అత్తవారు, విద్యావిహారు లార్వేలవారు' (వ్యా.సం.స. 843) అని చూపుటంబట్టి యిది బహుత్వమున నగు నని తలంపరాదు. మహాత్ముఁ డైన స్వాములవా రనుచో నయ్యది యేకత్వబోధక మగుట స్పష్టమే. మహాత్ములు అను

www.mohanpublications.com
విశేషణము బహువచనాంత మైయున్నను స్వాములవా రనునది బహుత్వబోధకము కాదు. మహాత్ము లనుచో నున్నబహువచనము సైతము శబ్ద. 43చే నైనదే. కాఁగా నదియు నేకత్వబోధకమే. పెక్కురు స్వాము లని యర్థము కాదు. అమ్మవారు, దేవరవారు, అత్తవా రనునవి యేకత్వమునందే యుండుట స్పష్టము. రాచవారు, పూసపాటివారు, నంద్యాలవారు మున్నగువానిలో నయ్యది బహుత్వబోధక మని చెప్ప నవకాశము కలదు. కానీ యవి ప్రస్తుతసూత్రమునకు లక్ష్యములు గా వని గ్రహింపవలెను. రాచవారు మున్నగువీనిలో రాచ మున్నగుశబ్దములకు సర్వశబ్దంబులు సంబంధమునందు (బాల.సమా. 8) ననుసూత్రముచేఁ దచ్ఛబ్దముతో సమాస మైనది. రాజునకు సంబంధించినవారు, పూసపాటికి సంబంధించిన (పూసపాటియొక్క) వా రనురీతిగా నర్థము. (ఇట నున్నతచ్ఛబ్దము పూజ్యార్థకమును గాదు) కావున నీయవి సమాసములే యవుటచేఁ బ్రస్తుత సూత్రమునకు లక్ష్యములే కావు. ఇట నేకత్వమును వివక్షించిన నేకవచనాంత సమాసమే యుండును. రాచవాఁడు (శ.ర.) రాచ – దీనికి సమాసపూర్వావయము గనే ప్రయోగములు గన్పట్టుచున్నవి. (సూ.ని.) అహోబలు ననుసరించి వర్ధులవారు వీనిని గూడ నిటఁ (వి.వి.కారికయొద్ద) జూపుట యుచితముగా లేదు. అయ్యవాఁడు, అమ్మది యని యుండదు గదా. చూడఁగా నీసూత్రమునొద్దనే ఏకత్వార్థమునందవు నని చెప్పుట యెట్లు గుదురును? కావున నీసూత్రమునందలి'యేకత్వంబున' ననుదానికి నేకత్వార్థమం దున్నపు డని యర్థము చేయరాదు.

అట్టియెడల నేకత్వంబున ననఁగా నేకవచనాంతముపై నని యర్థము చేయవలెను. (39) సూత్రమున నేకవచన మగు ననఁగా నేకత్వార్థముననే యవుచున్నది. ఇట నేకత్వం బనఁగా నేకవచనముమీఁద నవుచున్నది. ఏకవచనము నేకత్వము ననువానిని సూత్రకర్త పరస్పరభిన్నార్థములందు వాడె నన్నమాట.

ఏకవచనాంతముపై నన్న ద్వితీయాద్యేకమచనాంతములపైఁ గూడ రావలసి యుండు నన్నది తత్త్వ. అనఁగాఁ బ్రాతిపదికములపై నగు నని గ్రహింపనిచో నివి ప్రథమైకవచనాంతములపై నయ్యె నని యర్థ మగును. కానీ యిట సూత్రకర్త యభిప్రాయ మదిగాఁ దోఁచదు.

పూర్వసూత్రము ద్వితీయాబహువచనంబుమీఁద వారు చెప్పినది. ఇట సూత్రకర్త విభక్తిని బ్రస్తావింపక 'యేకత్వంబునను' ననియెను. ఏకత్వంబునను

www.mohanpublications.com

ననుచోట సముచ్చయార్థము గల దనవచ్చును. కాఁగా నీసూత్రమునకుఁ బూర్వ సూత్రముతో సంబంధము కలిమి స్పష్టము. ద్వితీయాబహువచనాంతములపైని రావలసిన వారుశబ్దము ఏకవచనాంతములమీఁదఁ గూడ నగుచున్న దనఁగా ద్వితీయైకవచనాంతములమీఁదఁ గూడ నగుచున్న దని యర్థము చేయుట యొప్పునే కదా. సముచ్చయార్థము ద్వితీయావిభక్తిని సంగ్రహించుచున్నది. అయ్యన్+వారు = అయ్యవారు, అమ్మన్+వారు=అమ్మవారు. శ్రీరాములన్+వారు అనుచో ద్రుతము లోపించినట్లే (?) యిటఁ గూడ ద్వితీయాద్రుతము లోపించిన దని సూత్రకర్తమతము నెన్నఁదగును.

ఇట డుమంతములు గాన్పింపమి ద్వితీయైకవచనాంతముపైఁ జేరు ననుట వలన నెట్టియిబ్బందియును లేకపోయినది.

కాఁగా ద్వితీయైకవచనాంతముపైనే యవు నని సూత్రకర్త యభిప్రాయపడె ననుట యుక్తము.

సూత్రకర్తయభిప్రాయ మిదియే యైనను నేకత్వంబున ననుదళము సముచితము కాదు. ఏకవచనాంతతుల్య మని చెప్పుట యొప్పును. ఏకత్వ మర్థము. ఏకవచనము ప్రత్యయము. ఇవి సమానములుగాఁ జెప్పఁబడినవి.

'అయ్యనువారు ద్రుతలోప' మనురీతి నవసరముగా ద్రుతలోపప్రసంగము తెచ్చిపెట్టుకొనుటకంటెఁ బ్రథమైకవచనాంతతుల్యము లనుట కొంత నయము. ప్రాతిపదికలకే యనుట యెంతము నుచితము. అయ్యంగారు అనుచో గారుశబ్దమునకు ముందు బిందువును సూ.ని. చూపినది. ప్రయోగము చూపలేదు.

సవరింపఁబడినపూర్వసూత్రస్థలము ననుసరించి లవర్ణపూర్వక మై తచ్ఛబ్ద మగుట తఱ చనుటచే అయ్యవారు, దేవరవారు, ప్రభువువారు అనురీతి వటనే సిద్ధము లగు.

అయ్యవారు, అమ్మవారు అనుచో విశేషార్థములం దున్నవానిని వేఱుగా సూత్రించుకొనఁదగును. (అర్థవిశేషములం దయ్య,యమ్మలకుఁ దచ్ఛబ్దాను ప్రయోగంబును మీఁద బహువచనంబు నగు' ననురీతిని జెప్పఁదగును.)

www.mohanpublications.com

# అర్థవిశేషములు - ద్విరుక్తి

## 111. ఆదరార్థంబున ద్విరుక్తి యగు.

ఈసూత్రము మొదలుకొని కొన్ని యర్థవిశేషములందు ద్విరుక్తి యవుటను సూత్రకర్త పేర్కొనుచున్నాఁడు. అనఁగా నేయెడ నాదరాద్యర్థములు వివక్షితము లవునో యాయెడఁ బదము రెండుసా ర్లుచ్చరింపఁబడును. సుబో. శ.ర. ననుసరించి సూత్రమునందలియాదరశబ్దమునకు మర్యాద యని యర్థము చేసినది. (135) తత్త్వ. ప్రీతి యనియు (187) సర్వ. వాత్సల్యము, గౌరవము, ఆసక్తి మున్నగునవి యనియును (384) బేర్కొన్నవి. శ.ర.(సూ.ని.) అనుసరించి ప్రీతివాత్సల్యాదులు విశేషము లనవలెను.

కృష్ణ కృష్ణ, హరి హరీ మొద లగునవి లక్ష్యములు. ఆదరార్థమునం దని కాక యర్థవిశేషములం దని చెప్పఁదగు నని ఘం. పేర్కొన్నది. (110) అయ్యది యుక్తము. ఇది మొదలుకొని యిటఁ జెప్పినసూత్రములును సమగ్రములు గా వనక తప్పదు. అట్టియెడ నర్థవిశేషంబులందు ద్విరుక్తి యవుటను సామాన్యముగనే చెప్పుట యుక్తము. ద్విరుక్తి యవునట్టియర్థవిశేషము లిట్టి వని సమగ్రముగా నిర్ణయింపఁబూనుట కష్టసాధ్య మగుటయే కాక శబ్దశాస్త్రమునకు నవసర మైనదియుఁ గా దని తోఁచుచున్నది.

కృష్ణ కృష్ణా యంచు నాకీరవాణి యిత్యాదిగా సందర్భము ననుసరించి యాయది ద్విరుక్త మవునపుడు సంబోధనార్థకరూపమె ద్విరుక్త మవుట గమనింపఁ దగును. ఇయ్యవి ప్రాతిపదికము లనరాదు గదా. ద్విరుక్తము లగు ననియెనే కాని యేది ద్విరుక్త మవునో చెప్పలేదు. కృష్ణుఁడు కృష్ణుఁడు అనురీతిగాఁ గాక సంబోధనాంతములు ద్విరుక్తము లవుట విశేషము. అద్దానిం గూర్చి సూత్రము ప్రస్తావించుట లేదు. వీనియందలిదీర్ఘమును సంబోధనమున నయిన దని తలంప వచ్చును. ఎట్టెట్లూ ఇత్యాదులందలిదీర్ఘ మర్థవిశేషములం దయినదిగా గమనింప నగును.

'అగు' ననుటవలన ద్విరుక్తము గానిచో నాయర్థవిశేష ముండ దని సూత్రాభిప్రాయము నెన్నవలసియున్నది. అద్విరుక్తము లయ్యును నర్థవిశేష ముండుట

www.mohanpublications.com

యవిరుద్ధమే. హా శ్రీహరీ యంచున్ (మను.) మున్నగురీతిగా నద్విరుక్తము లుండ నవును.

### 112. అత్యంతార్థంబునందు నగు.

తద్గుణౌఘముల్ విని విని – అనఁగా నధికముగా విని యని యర్థము.

ఇట సర్వ. 'చిన్నయసూరి కడాదిసూత్రమునొద్ద భృశార్థంబునం దగుద్విరుక్తి విషయ మని చెప్పుటచే నిది క్రొత్తది గా దని (285) పేర్కొనుట యుచితము గాదు. సూరి భృశార్థమునం దగు ద్విరుక్తిలో నక్కార్య మగు నని చెప్పెనే కాని భృశార్థమునందు ద్విరుక్తి యగు నని చెప్పలేదు. భృశార్థమున ద్విరుక్తియే లేకున్న నావిధానమము సరిపడదు గదా, యన్న నాసూత్రముచే భృశార్థమున ద్విరుక్తిని జ్ఞాపితము చేసికొనవలసియుండును. కాని భృశార్థముకంటె భిన్నము లగు నర్థములం దయినద్విరుక్తిస్థలములలో నక్కార్యము రా దని సూరియభిప్రాయము గుర్తింపనగు.

'ద్విరుక్తి యేయర్థమున వచ్చుచున్నదో సూరి యొక్కచోటనే చెప్పినను తాను చెప్పిన అన్నిచోట్లకు అది సంగత మైయున్నది (385) అనియు సర్వ. అన్నది. ఇంటింటన్ – ఉరూరన్ అనుచోట్ల సయితము భృశార్థమే యగు నని యీవ్యాఖ్య తలంపు గావచ్చును.

అనేకము లైనయర్థవిశేషములందలిద్విరుక్తి నేకారణముచే నైనను సూరి పేర్కొనలేదు. అవసరమును గాన రాదనవచ్చు.

కృష్ణ కృష్ణ అనుచో సయితము కృష్ణ అనునది యాదరార్థకము గాఁగాఁ బ్రస్తుతసూత్రముచే నత్యంత (ఆదరము) మనునర్థమున ద్విరుక్త మైన దనుచున్నది. (సర్వ.) ఇది యుక్తమే యని తోఁచుచున్నది. అదర మున్నచోట నెల్ల ద్విరుక్తములే యవుట లేదు. ద్విరుక్తము లగుస్థలములలో నాయర్థ మత్యంత మనునర్థముతో నుండు నని చెప్పుట యుచితము.

### 113. కొన్నియెడలం ద్వరితానాదరార్థంబులు రెంటను నగు.

లేలెమ్ము అనుచోఁ ద్వరితార్థమున ద్విరుక్తి. త్వరగాఁ బొ మ్మని యర్థము. (ఘం.111)

www.mohanpublications.com

త్వరితార్థమున వేఱుగను ననాదరార్థమున వేఱుగను ద్విరుక్తి యవు ననియే సూత్రకర్తయభిప్రాయ మనుచో రెంటను ననుట వ్యర్థమే. కాని తత్త్వ. పేర్కొన్నట్లు త్వరితార్థము, ననాదరార్థము నన్నవి రెండును నున్నపుడు ద్విరుక్తి యవు ననియే సూత్రకర్త తలఁచె నేమో. లేలెమ్ము అనుటలో త్వరయే కాని యనాదరమును గల దన్నమాట. ఇ ట్లయినఁ గేవలము త్వరితార్థమునను, గేవల మనాదరార్థమునను ద్విరుక్తి రాదా? 'రారమ్మ' అనుచోఁ ద్వరితాదరార్థములు రెండును గల వనవలయును. రెంటను అనుపదము లేకుంట యుక్తమే. (తత్త్వ. 187)

**114. కొన్ని శబ్దము లర్థవిశేషంబున ద్విరుక్తంబు లయి యదంతంబులు నగు.**

ఒందు+ఒందు = ఒండొందు = ఒండొండ (శ.ర.) తరము+తరము=తరతరమ క్రమముగా నని యర్థవిశేషమును సూత్రకర్తయే పేర్కొనెను. తరము+తరము అనుచో నామ్రేడితపరకత్వమున విభక్తిలోప మయినది. (బాల.సంధి. 41)

ఈరెండు దప్ప నిట్టివి లే వని సర్వ. (386)

కానీ శ.ర.లో నీసూత్రకర్త తరతరము అనుదాని కదంతము కానిదానికే క్రమముగా నని యర్థము చెప్పె. 'కద్రూగర్భాండంబులు తరతరం బవిసిన (333) అనునన్నయప్రయోగమునే (ఆది. 1) చూపెను. మఱి యిట నదంతం బయి యర్థవిశేషమునం దుండు ననుట విరుద్ధము గాదా. తరతరంబ+అవిసిన నని యదంతము గాఁగా నత్వసంధి యైన దని తనయభిప్రాయము నిట మార్చుకొనెనా? ఘం. సూత్రమందలినుశబ్దముచే అదంతము కాకుండవచ్చు నన్నది (111) సూ.ని. తరతరంబ యవిసిన అని యీప్రయోగమును జూపినది. (2.4) పరంపరగా అనియు నర్థవిశేషము. (శ.ర.) (సూ.ని. తరతరము - అనుదాని కీయర్థమునఁ బ్రయోగము చూపలేదు)

ఇ ట్లర్థవిశేషములందు ద్విరుక్తి నీనాలుగుసూత్రములలోనే సూత్రకర్త చెప్పెను. ఇతరము లగునర్థవిశేషములందును ద్విరుక్తి కల దని సూచించియు నుండలేదు. అట్టియెడల ఆదరము, అత్యంతము, త్వరితము, అనాదరము, అనునవి తప్ప నిం కేయర్థవిశేషములందును నదంతములు గాక ద్విరుక్తి రాదా? ద్విరుక్తి యగునర్థ విశేషములను నీప్రకరణము సమగ్రముగా నిరూపించుచున్న దని సూత్రకర్తయుఁ దలఁచియుండకపోవచ్చును. రావణుఁడు గీవణుఁడు అనుచో నిందయందు ద్విరుక్తి

www.mohanpublications.com
యైనది. శివశివా - శోకము, విచారము, మొద లైనయర్థములు. ఈరీతిగా ననేకము లైనయర్థవిశేషములందు ద్విరుక్తి ప్రసిద్ధ మైయున్నది. అందుకే లాక్షణికులు ద్విరుక్తిని విధింపకుండుట గమనింపవచ్చును.

అయినను ద్విరుక్తిస్థలములను సూచించుటకుఁగా నర్థవిశేషంబులందు ద్విరుక్తి తఱుచుగ నగు నని సూచించి విడువఁదగును. ఇంక నందలివర్ణవికారములు సయితము పెక్కుతీరులుగా నుండుటయు నిరూపింపఁదలఁచిన నింతకంటె విస్తృత మగుప్రణాళిక యింక నొకటి యేర్పఱచుకొనవలసియుండును.

## ధ్వన్యనుకరణబ్దాలు - ద్విరుక్తి

**సంధి.20. ధ్వన్యనుకరణశబ్దంబులు ద్విరుక్తంబుల యగు.**

ధ్వని ననుకరించునవి యైనశబ్దములు ద్విరుక్తములే యగు నని యర్థము గడగడ, వడవడ మొ.

సర్వ. గడ, వడ ము న్నగుశబ్దము లొక్క టొక్కటి యిట ధ్వన్యనుకరణములు గావు. కాఁగా ధ్వన్యనుకరణశబ్దములు ద్విరుక్తము లవుట లేదు. ద్విరుక్త మైన పిమ్మటనే యామొత్తము ధ్వన్యనుకరణశబ్ద మగుచున్నది కావున నీసూత్రము సరిగా లే దన్నది. (158) సూత్రార్థమును దదనుగుణముగా నూహింపవచ్చును.

తళతళ, కనకన మున్నగువానిలో తళ - కన మున్నగునేకాంశము ధ్వనిబోధక మగుట లేదు. అనఁగా ద్విరుక్త మైనపుడే ధ్వనిబోధక మవును. కాఁగా తళ - గడ ఇత్యాదులు ద్విరుక్తము లయియే ధ్వన్యనుకరణశబ్దము లగుచున్న వని సూత్రము నర్థము నెన్నఁదగును.

అయిన గడ ద్విరుక్త మై ధ్వనిబోధక మగు నన్న 'గడ' యనునదే ధ్వన్యను కరణశబ్ద మనవలదా యని యనుమానము.

ధ్వన్యనుకరణశబ్దంబులు గడగడ మొద లగునవి ద్విరుక్తంబుల (ఒకేశబ్దము) రెండుసా ర్లుచ్చరింపఁబడినవె అగును. అని యర్థము చేయనగు. గడగడ అను దానిలో గడ యనునొక్కశబ్దమే ద్విరుక్త మయిన దనుట స్పష్టము. కావున నీయది ధ్వన్యనుకరణశబ్దములకు ద్విరుక్తిని విధించునదిగాఁ గాక ధ్వన్యను కరణశబ్దముల

www.mohanpublications.com
యందలిద్విరుక్తిని వర్ణించునదిగా గ్రహించినచో సర్వ. చూపినదోష మీసూత్రమున నుండదు.

'కాంతిశబ్దాదిశబ్దా స్తు ద్విరుక్తాః' అని వి.వి. కాంతిశబ్దాదులు ద్విరుక్తము లై యుండు నని చెప్పుట స్మరింపఁదగును. ఇట్లు ద్విరుక్తము లవు ననియే వఝులవారును బేర్కొనిరి (వ్యా.సం.స.386) అనఁగా నటఁ గూడ గడాదిశబ్దములు ద్విరుక్తము లయియే ధ్వనిబోధకము లగు నని యర్థము.

కాఁగా ధ్వన్యనుకరణశబ్దము లగు గడగడాదులు ద్విరుక్తము లైయే యుండును. గాని గడ మొద లగురీతి నేకోక్తు లై యుండ వని యర్థము గ్రహింపఁదగు (తత్త్వ.51, సుగమ.30, సబో.42)

'ద్విరుక్తంబుల' యనునప్పటియవధారణార్థకముచే ద్విరుక్తములు గాకుండుటకు వీలు లే దని స్పష్ట మగుచున్నది. తత్త్వ. రివ్వు మని, తటాలున న్నెగసె మున్నగు వానింబట్టి ద్విరుక్తములు గానిధ్వన్యనుకరణశబ్దములును గలవు. కావున 'ద్విరుక్తంబులు నగు' అని సముచ్చయార్థకమును జేర్పఁదగు నని (51) పేర్కొన్నది.

కానీ యీమార్పును సముచితము గాదు. నుశబ్దమువలన నిట నుదాహరింపఁ బడిన గడగడ ఇత్యాదులును నద్విరుక్తము లై గడ ఇత్యాదిగా నుండఁగా ధ్వన్యనుకరణములే యగు ననవలసియుండును. ఘం. 'ధ్వన్యనుకరణశబ్దము లన్నియు ద్విరుక్తములే కావలసినపని లేదు. కావున నుదాహరణస్వారస్యమునుబట్టి గడగడ లోనగునని మాత్రము ద్విరుక్తములే యగు నని గ్రహింపవలె' (34) నన్నది. కావున 'ధ్వన్యనుకరణశబ్దంబులు కొన్ని ద్విరుక్తంబుల యగు' నని చెప్పఁ దగును. కొన్ని శబ్దముచే గడగడేత్యాదులు గ్రహింపఁబడి తటాలునన్ ఇత్యాదులను బరిహరింపనవును. అపుడు వానికి ద్విరుక్తి కావలసినయిబ్బంది యుండదు.

రివ్వు మను-రివురివ్వు మను, ఉసురు మను-ఉసు రుసురు మను, మినుకు మను-మినుమినుకు మను ఇత్యాదులు ద్విరుక్తము లవుటయుఁ గాకుండుటయుఁ గలదు. కాని యట్టివాని నిట గ్రహింపవలసినయవసరము లేదు. ఇవి గడగడేత్యాదులవంటివి గాదు. గడగడ ఇత్యాదులు ద్విరుక్తము లైనపుడే ధ్వనిబోధకము లగుచుండఁగా రివ్వు మను, మినుకు మను ఇత్యాదులు ద్విరుక్తములు గాకయు ధ్వనిబోధకము లవుచు ధ్వన్యనుకరణశబ్దములే యవుచున్నవి గదా.

www.mohanpublications.com

అట్టి రివ్వు, మినుకు మున్నగుననుకరణశబ్దము లత్యంతాద్యర్థవిశేషములందు ద్విరుక్తము లవుటవలన రివ్వురివ్వు మున్నగున వేర్పడినట్లు గ్రహింపఁదగును. కాఁగా ద్విర్తుము లైయున్నపుడు మాత్రమే యేవి ధ్వన్యనుకరణశబ్దము లవునో యవియే యిచ్చోటి 'కొన్ని' యనుదళముచే గ్రహింపఁబడును.

దీని నింకను స్పష్టముగా నిరూపింపవచ్చు నేమో యనిపించెడిని. అనుకరింపఁ బడుధ్వని ఒక్కసారి మాత్రమే యగుచో శబ్దము ఒక్కపర్యాయమే ఉచ్చరింపఁబడి ధ్వన్యనుకరణ మగును. తటాలునన్, పెఠిల్లున, దభేల్ మని మొ. ఇట్టిచోట్ల ద్విరుక్తము అసలు గాదు. తటాలున నెగసె ననుచో తటాలు తటాలున నెగసె నని ద్విరుక్తము గాదు కదా.

అట్లు గాక ధ్వని యొక్కసారి యయి యాగిపోకుండఁ గొనసాగినచో శబ్దము ద్విరుక్త మయియే ధ్వన్యనుకరణ మగును. గడగడ, తళతళ మొ. ఇచట అనుకరింపఁ బడుధ్వని ఒక్కసారి మాత్రమే యయి, యాగిపోవునది కాకుండుట గమనింప వచ్చును. ఈధ్వని కొంతసమయము కొనసాగునదగుటచే నొక్కసారి ఉచ్చరించినశబ్దము ఈధ్వనిని బోధింపఁజాలదు. కావున ద్విరుక్తి యగుచున్నది. చప్పుడు రెండు సా ర్లయినను, పెక్కు పర్యాయము లయినను శబ్దము ద్విరుక్తమే యగును.

ఈధ్వన్యనుకరణశబ్దములలో గుభుల్ గుభు గుభు లని యనురీతిగా ననాంధ్రవర్ణ ఘటితములును గానవచ్చుచున్నవి. (చూ.సంజ్ఞా.1) వానిని గూర్చి సూత్రకర్త ప్రస్తావించుట లేదు.

త్రిరుక్తము లవుటయుఁ గొన్నియెడలఁ గానవచ్చుచున్నది. తళతళతళ యనంగ బెళబెళబెళ యనంగ (అని.4.46) (మిను మినుకు మినుకు మనియెదు) గనగనగన మనుచు (పా.5.189) ఇట్టివానిని బ్రత్యేకముగా వివరించుకొనుటయో సూత్రించుటయో యుక్త మైయుండును.

## క్రియావ్యవహితత్వము

**సంధి. 21. ఇయ్యవి క్రియావ్యవహితంబులు నగు.**

ధ్వన్యనుకరణశబ్దము క్రియాపదముతో నితరపదములవలన నెడము కలిగియుఁ బ్రయుక్త మవుట కలదు.

www.mohanpublications.com

వడవడ జమదగ్నిసూతి వడఁకెన్. వడవడ యనుధ్వన్యనుకరణశబ్దమునకు, వడఁకె ననుక్రియాపదముతో నడుమ నున్న 'జమదగ్నిసూతి' యనుపదముతో వ్యవధానము గలిగినది.

సుబో. 'ధ్వన్యనుకరణశబ్దములు క్రియతోనే సమన్వయించుచుండును. అనుధాతువు ప్రయోగించునపుడు దానితోఁ గూడియుండుటచే అను అనుదాని తర్వాతనే క్రియాపద ముండును. (42) అని పేర్కొన్నను ననుధాతువు లేనిచో ధ్వన్యనుకరణశబ్దమునకు వెంటనే క్రియతోనె యన్వయింపవలయు నను నియమము లేదు. తళతళకాంతులు గల్గె ననుచో తళతళ యనుధ్వన్యనుకరణ శబ్దము కాంతు లనువిశేష్యముతోనే యన్వయించును గాని క్రియాపదముతోఁ బ్రత్యక్షముగా నన్వయింపదు. అనుధాతువు ప్రయోగింపనిచో వెంటనే క్రియాపద ముండవలయు ననుటకు వీలు లేదు. అనుధాతు వున్నను దానిపైఁ గ్రియాపదమే యుండ నక్కఱయు లేదు. తళతళ మని మెఱపులు మెఱయున్.

అంతర్దళములతళతళలకు జిగి దళముకొల్పి (భార. ఉద్యో. 2. 2) యనుచో తళతళ యనునది విశేష్యముగాఁ బ్రయుక్త మైనది. (శ.ర.)

తత్త్వ. (52) సర్వ. వ్యాఖ్యలు (158) నించుమించుగా సుబో.నే యనుసరించినవి. కానీ యివి ధన్యనుకరణశబ్దములు, క్రియావిశేషణములు గావలె ననుటకు నాధార మేమో తెలియదు.

ధ్వన్యనుకరణశబ్దములు కొన్నింటికిఁ గర్మధారయమునందు నిగాగమ మై తళతళనితరణిమెఱఁగులు, గనగననినిప్పు లనురీతిస్థలములలో నీయవి సుబంతములకును విశేషణము లయియే యున్నవి. గట్టి యౌపిఱుఁదులు గట్టిగా నవ్వె నిత్యాదిగాఁ గ్రియకు విశేషణ మైనక్రియావిశేషణమే కాక, 'నామపద'మునకు విశేషణము నవును. విశేషణము వేఱుగను, గ్రియావిశేషణము వేఱుగను శ.ర. చూపినది. 'తళతళ' క్రియావిశేషణ మనలేదు.

తత్త్వ. 'వీనిపైని సామాన్యముగా అనుధాతువు విశేష్యముగా బ్రయోగింపఁ బడు ననుటను(52)బట్టి యటఁ గూడ నివి క్రియావిశేషణములే యని భావించిన ట్లనుమానింపవలసియున్నది. దాసో (అ)హ మ్మన ఇత్యాదులలో దాసో ऽహమ్ (అను) మొద లగునవి క్రియావిశేషణములే యనవలెను. వాక్యములు వాక్యములే యనుకరించిన నవ్వాక్యము లెల్లఁ గ్రియావిశేషణములు కావు గదా?

www.mohanpublications.com

ఇవి క్రియావిశేషణము లగుచో తళతళగా అనురీతిగా నుఱ్యంత మగునగు ధాతు వనుప్రయుక్తము గాకుండుటయు విశేషమే. వడవడగా వడఁకెన్ అని యుండదు గదా.

కావున నీయవి క్రియావిశేషణము లని నిర్ణయింపరాదు. (తళతళలకు దాని నిగనిగలకు నిత్యాదిగా నీయవి విశేష్యములు నగును.)

అనుకరణమునం దుండు 'అను'ధాతురూపమును వ్యవధాయకమే యను సర్వ. అభిప్రాయ మింకను వింతగ నున్నది.

గాలి వీచెను జల్లగా. చల్లగా గాలి వీచెను అని సూరి క్రియావిశేషణమునకుఁ గ్రియాపదముతో వ్యవధానముతోఁ బ్రయోగమును జూపెను. అట్టియెడల 'ఏకవాక్యంబునం దొకానొక్కండు దక్క ననునాసూరిలక్షణముచేతనే వాక్యమందలి పదములు క్రమనిరపేక్షముగాఁ బ్రయోగించుకొనుటకు వీలు గల్గినదే గదా. కర్తృపదముతో వ్యవధాన మని (158) యిట విశేషముగా సమన్వయింప నేల. ఇది యాసూత్రమునకే లక్ష్యము గావునఁ బ్రస్తుతసూత్రము వ్యర్థ మనవచ్చును. (సూరి యుదాహరించినదానివంటి దగుటయే యిట నభిప్రాయము గాని యట్లే క్రమనిరపేక్షముగాఁ బ్రయోగింపఁదగు నని కాదు.)

తత్త్వ. ఈసూత్రము 'ఏకవాక్యంబునందు' అనుసూత్రమునకు వివరణప్రాయ మన్నది. (53) (ఘం.34) వివరణ మనుటయు ననవసరమే. ఆసూత్రముచేతనే సిద్ధించును. కావున నిది వ్యర్థమే యని చెప్పవచ్చును. హూహూ యని యగ్ని నూఁదెన్ మొద లగునవియు నాసూత్రమునకె లక్ష్యములు.

ధన్వన్యనుకరణశబ్దములు క్రియావిశేషణములే యని నిర్ణయింపరాదు. అయినను వాక్యమునందుఁ బదములను గ్రమముగాఁ బ్రయోగించితీఱవలె నను నియమము లేదు. క్రమనిరపేక్షముగనే ప్రయోగించుకొనవచ్చును. ఇది యట్టిదిగా గుర్తించిన నీసూత్ర మనవసరమే యవును.

కానీ 'ధ్వన్యనుకరణశబ్దములు క్రియావ్యవహితంబులు నగు' ననునీలక్షణము వలన సూత్రకర్తయే యివి క్రియ కవ్యవహితముగాఁ బ్రయోగింపఁబడుటయే సామాన్య మని తలఁచె నేమో యనిపించును. అట్టియభిప్రాయము సయితము సరి గాదు గావున నాయభిప్రాయమును గల్గించుట యనునసర్థము గూడ దీనివలన నేర్పడిన దనవలసియుండును. క్రమనిరపేక్ష మైనను సాధారణముగాఁ గ్రియ

www.mohanpublications.com
కవ్యవహితముగా (పూర్వమున) ప్రయోగింపఁబడు ననుసూచనమును సూత్రకర్త చేయఁదలచె నేమో. అట్లె యయిన నది కొంత యుక్తమే. అట్టియెడల నీవిధానమునకుఁ బ్రయోజనము స్పష్టత యనవలెను.

## ను శబ్దము

**116. నామసర్వనామంబులకును, గళ లగునవ్యయంబులకును గడపల సముచ్చయార్థవిశేషపాదపూరణంబులయందు నుశబ్దంబు తఱచుగ నగు. కళ లగుననుదంతశబ్దములమీఁద నయ్యది యువర్ణపూర్వకంబుగ విభాష నగు. మఱియు నది శేషషష్ఠియందు యొక్క లోపించునపుడు లాగమాంతబహువచనంబు మీఁదను సముచ్చయమునం జూపట్టెడి.**

ఉదంతములు కానికళాపదములపై వికల్పముగా యువర్ణము ముందు గలిగి నుశబ్దము వచ్చును. ఉదంతములపై యువర్ణపూర్వక మెప్పుడును గాదు. అన్నయుం దమ్ముండును అనుచో నామపదములపై సముచ్చయార్థమున నుశబ్ద మైనది. యువర్ణపూర్వక మగుట విభాష గావున నీ వేమిని వేగిరపడక, తప మిట్టిదిం గలదే మున్నగుచోట్ల యువర్ణపూర్వకము గాకుండఁగనే నుశబ్ద మయినది. ఇట సుగమ. 'ఇట్లు ఉదంతములు గాని కళ లగుపదములకు యును చేరుట లేదా వికల్పముగా 'ను' చేరుట గల దని గ్రహించునది (122) యనుట సరి గాదు. నువర్ణ మగుట విభాష కాదు. అది యువర్ణపూర్వక మగుట విభాష. ఉదంతములపైఁ గూడ నుశబ్దము తఱుచుగనే యగును. సూత్రకర్తయే విభాష ననుటచే నుశబ్దము కొన్నియెడల యువర్ణపూర్వముగానే వచ్చు ననియుఁ గొన్ని యెడల యువర్ణపూర్వక మయ్యును గాకయు వచ్చు ననియు నర్థము పరిగ్రహింప వలె నని వివరించెను. 'అనుటయును' మొద లగుచోట్ల యువర్ణపూర్వకత్వము నిత్య మగుటను విభాషకు నియమించుకొనఁదగు నని సూత్రకృత్తాత్పర్య మనవచ్చును. (ఘం. 177)

'వాఁడును వీఁడు' ననుచో సర్వనామములపైని, 'జెప్పకయు' ననుచోఁ గళ యైనయవ్యయముపైని వచ్చినది.

ఈ'ను'శబ్ద మర్థవిశేషమునందు నవును. 'అనుటయుఁ బిన్ననవ్వు నగి' యనుచో

www.mohanpublications.com
నానంతర్య మనునర్థవిశేషమునను, జమదగ్నిసూనుఁడును బోలఁ దనుచో అంతటివాఁడు సైత మని యతిశయార్థవిశేషమును బోధించుచు 'ను'శబ్ద మైనది.

'రేయి పగలు నిద్రయు లేక' యిత్యాదులలో నుశబ్దమునకు సముచ్చయాద్యర్థ విశేషము లేవియు లేవు. ఇట్లు నిరర్థకముగాఁ బాదపూరణమునకై కూడ నుశబ్ద మగును.

ఇటఁ దత్త్వ. యర్థవిశేషములం దగుచోట్ల నుశబ్దము లేనిదే యాయర్థవిశేషము సిద్ధింపదు గావున నట నుశబ్దము నిత్య మనియుఁ బాదపూరణస్థలమున నయ్యది లేకున్నను నర్థమునకు భంగ ముండదు. కావున నట వికల్ప మనియుఁ దఱచు శబ్దమున కర్థము చేసినది. (195) (ఘం. 177) సూత్రకర్తయే తఱచుగ ననుటచే రానిస్థలములు పాదపూరణమునందలి వనెను. దీనివలన సముచ్చయార్థ విశేషములందు నుశబ్దము నిత్యముగనే వచ్చు నని సూత్రకర్తయభిప్రాయము నెన్నవలె. కానీ సముచ్చయార్థ మున్నను నుశబ్దము ప్రయోగింపక పోవుట గలదు. అతిమానుష మత్యద్భుత మతిదుష్కర మయినకేశవార్జునకృతి ననుదానిని వఝులవారు చూపిరి. (వ్యా.సం.స. 314) నుశబ్దము నిరర్థకముగాఁ జేరుట పాదపూరణమున విశేషముగాఁ జెప్పుకొనుట యుక్తము. కాని పాదపూరణమున నుశబ్దమును సామాన్యముగా నంగీకరించి, తఱచుశబ్దముచే లేనిచోట్లు సమర్థించుకొనవలయు ననునభిప్రాయ ముచితముగాఁ గానరాదు.

సముచ్చయార్థవిశేషములందుఁ 'దఱచుగ నగు' నని సూత్రించిన సముచ్చయా ద్యర్థవిశేషములం దరుదుగా నుశబ్దము లేకుండుటయు నుశబ్దము లే కున్నను నాయర్థవిశేష ముండుటయు గుర్తింపఁజేయుట యుక్తముగా నుండును.

ఇంకఁ బాదపూరణమునం దన్నచో నుశబ్దము కనఁబడుటయే విశేషము. కావునఁ 'బాదపూరణంబునను జూపట్టెడి' నని ప్రత్యేకముగాఁ జెప్పుకొనుటయే యుక్తముగా నుండును.

ఇట సూత్రకర్త చూపినలక్ష్యములు కొన్ని సరి యైనవి కా దని ఘం. పేర్కొన్నది. పాదపూరణార్థమునకుఁ జూపినవానిలోఁ గొన్నింట నర్థవిశేషము గల దనుట తత్త్వ. 195 (ఘం. 118) యుక్తముగనే యున్నది. 'మున్ను ముచ్చిచ్చును విరాళి గొన్నచోటు' అనుచో ముచ్చిచ్చునంతటివాఁడును (విరాళి గొన్నహిమనగము)

www.mohanpublications.com
ననురీతిగా నీనుశబ్ద మతిశయార్థమును బోధించుచున్న దనవచ్చు. జమదగ్ని సూనుఁడును బోలఁ దనురీతిగనే యిట నర్థవిశేషము గుర్తింపవచ్చును. అందఱున్ వివశు లై, మిక్కిలిన్ మహిమను అనులక్ష్యస్థలములం దతిశయార్థము విశేషమే యనఁదగియున్నది. అందఱు వివశు లై యనుదానికంటె అందఱున్ వివశులై యనుదానిలో నర్థమున దార్ఢ్యము ద్యోతక మవుచున్నది గదా.

ఇట ఘం. 'చేటునకె యగుచూలుచేఁ గలుగుమే లెంత యనుముద్రితపాఠమె సరి యైనది. ఎంత ప్రశ్నార్థకము. కాన నిది యీసూత్రమునకు సరి యగులక్ష్యము కా (118) దన్నది. ప్రశ్నార్థము సమన్విత మగుటను సుబో. నిరూపించినది (144). కావునఁ దదనుగుణముగా నీయది యిట లక్ష్యము కా దనవచ్చును. కానీ సూత్రకర్త భావించినయర్థము సైతము సముచితము గాకపోదు. ఏటవాలైనయది యీయరఁటి చూలింత, చేటునకె యగుఁ జూలుచేఁ గలుగు మే లెంత యనుచో అరఁటి చూలింత యగుటచే నేటవా లైనది కనుక చూలుచేఁ గలుగుమేలు ఎంత యది చేటునకె యగు నని యర్థము చేయుటయు సముచితము కాకపోదు గదా. అట్టిచే టేమియో మొదటిపాదమున నిరూపించుటచే మే లెంత? యనుప్రశ్నముకంటెను చూలుచేఁ గలుగుమేలు చేటునకె యగు నని యేటవా లైనయరఁటిచూలింతవలన నిర్ణయించుట యుక్తమె. అనఁగా చేటునకె యగున్ అనునది విధేయాంశ మనుట యుక్తమే. కానీ ముద్రితప్రతులందు చూలుచే నని పరుషాదిగా నుండుటచే 'అగుచూలు' అనునది సమాస మనవలసియుండు. కావున నీయది ప్రబల మైనయాధారము గాదు. (వ్యాకర్త చూచినప్రతి యేదో)

ఇంక నీసూత్రనిర్మాణము సైతము సమర్థముగాఁ గానరాదు. నుశబ్దము చేరుపదములను నామములు, సర్వనామములు, కళ లగునవ్యయములు నని మూఁడింటిని బేర్కొనెను. వాక్యపరిచ్ఛేదమునం దీతఁడు పదములను నామములు క్రియ లవ్యయము లని ముప్విధములుగ విభాగించెను. ఇట్టియెడల సర్వనామ ములు నామపదములే యగును గదా. (పైలక్షణము ననుసరించినను సర్వనామము లవ్యయములు గానీ క్రియాపదములు గాని కావు గదా.) అట్టియెడల నామసర్వనామంబు లని వేఱుగాఁ జెప్పవలసినయవసర మేమి? శబ్దపరిచ్ఛేదమును నామప్రకరణము సర్వనామప్రకరణము నని రెండుప్రకరణములుగా విభాగించెను. అట్టివిభాగమే యుచితముగా లే దని గమనించితిమి. నామసర్వనామములు

www.mohanpublications.com
రెండింటిపైఁ జెప్పుచున్నా మనునభిప్రాయముతోనే యీసూత్రకర్త దీనిని సర్వనాను ప్రకరణాంతమునఁ జూపియుండె నేమో. కానీ నామపదముచేతనే సర్వనామములు గ్రహింపఁబడనిచో వాక్యపరిచ్ఛేదమునఁ బదములలో నామము లవ్యయములు క్రియలను మాత్రమే పేర్కొనుట కుదురదు. సర్వనామశబ్దములు సయితము ప్రథమాదివిభక్త్యంతము లవుచుండుటచే నీయవియు నామపదములే యనఁ దగియున్నవి. శబ్ద. 115 స్థలమున నామపదశబ్దముచే సర్వనామములు గ్రహింప రాదా? శబ్ద. 48 సూత్రమున నామము లని చెప్పి, సర్వనామముల నుదాహరించెను. ఇటఁ బ్రాతిపదికయే గ్రహింపఁబడినను సర్వనామములు గ్రహింపఁబడినట్లె కదా.

కాఁగా నిట సూత్రమున సర్వనామశబ్దమును బ్రత్యేకముగాఁ జేర్చుట యనవసరము.

పిదప 'కళ లగునవ్యయములు' అనుటలోఁ బ్రయోజన మేమి? ద్రుతాంతము లైన వలెన్, పోలెన్ మున్నగునవ్యయములపై నిషేధించుటకా?

ద్రుతాంతము లగునవ్యయములపైనే రా దనఁగా నామసర్వనామములు ద్రుతాంతము లైనను వానికిఁ గడపల నుశబ్దము కావచ్చును. అందుకే సూత్రకర్త నన్నును, నిన్నును, తనచేతను, మనచేతను అని యుదాహరించెను. అదే విధముగా నీవలెను, నావలెను, మున్నగురీతిగా వలెను, పోలెను, అన్నను, మున్నగుచోట్ల మాత్రము ప్రకరణోచితముగా 'ను' శబ్దాంతములే యనుటలో నిబ్బంది యేమి? దండింపనుం గావ న్నేర్చి (శాంతి. 1. 181) అనుదానిని వఝలవారు (వ్యా.సం.స. 311) చూపిరి.

కావునఁ 'గళ లగు' అనువిశేషణమువలనఁ బ్రయోజనము లేదు. నామము లవ్యయములు క్రియ లనుపదములు మూఁడింటిలో నామములు (సర్వ నామములు) అవ్యయములు ననురెండింటినే సూత్రకర్త యిటఁ బేర్కొనెను. అనఁ గాఁ గ్రియాపదములపైని నుశబ్దము చేరుటకు వీలు లే దన్నమాట. క్రియాపదము నామసర్వనామములలోఁ గాని కళ లగునవ్యయములలోఁ గాని చేరదు గావున నీసూత్రము ననుసరించి క్రియాపదములపైని నుశబ్దము చేర దనియె సూత్రము నభిప్రాయ మగుచున్నది. కానీ వఝలవారు క్రియాపదములపైని గూడఁ గల దని స్పష్టము చేయుచు వినదును గానడున్ (ఉద్యో. 2. 14) చూడరు న్వినరు

www.mohanpublications.com
(ద్రోణ. 3. 162) ఎవ్వరుం జెయరున్ (ఉద్యో. 2. 3) చాలరుం జుమీ (ఉద్యో. 3. 338) చేయఁడుం జుమీ (ఉద్యో. 4. 242) మున్నగు (వ్యా.సం.స. 314) ప్రయోగములను జూపిరి. కాఁగాఁ గ్రియాపదములపైని గూడ నుశబ్దము గల దని యంగీకరింపక తప్పదు.

అనఁగా భాషలోనిసర్వవిధము లైనపదములమీఁద నీనుశబ్దము చేరుచున్నది. అట్టియెడల నామములు సర్వనామము లవ్యయములు అని చెప్పుట సమగ్రము గా దనక తప్పదు.

ఇది యువర్ణపూర్వక మగుట కళ లగు ననుదంతశబ్దములమీఁద నని చెప్పెను. అనుదంతము లన్నపుడు 'కళ లగు' అనుట యనవసరము. అది తొలఁగించిన ద్రుతప్రకృతికములపైఁ గూడ యువర్ణపూర్వకము గావలెను గదా యనవచ్చు నాయిబ్బంది లేదు. ద్రుతము నీతఁ డుత్వవిశిష్టముగాఁ బేర్కొనుటచే ద్రుతప్రకృతికము లుదంతములే యవును. అట్టియెడల ననుదంతము లను దళముచేతనే యుదంతము లగుద్రుతప్రకృతిము లెట్లును వారింపఁబడును. కావునఁ గళలకే యని ప్రత్యేకముగాఁ జెప్ప నక్కఱ లేదు.

ద్రుత ముదంతమే యైనను నికారాంతాదులపై నిదంతము గూడ నగును. అట్టియెడల యువర్ణపూర్వకముగా నగు నని యభిప్రాయమా? అయిన వానినియును, రామునికినియును, పైనియును ననురీతిప్రయోగము లుండునా? (క్రియాపదములపైఁ బ్రౌఢ. చెప్పలేదు కాని యంటిని నిందఱకు నిత్యాదు లిట్టి వందురు. అట్టియెడల ననుదంతము లగుక్రియాపదములమీఁదఁ గూడ యువర్ణపూర్వకత్వ ముండదు గదా.)

ఆపిదప సూత్రమున 'శేషషష్ఠియందు యొక్క లోపించునపుడు లాగమాంత బహువచనంబు మీఁదను సముచ్చయంబునం జూపట్టెడి' నన్నాఁడు. ఈవిధాన మనర్థకము.

యొక్క లోపించునపుడే యనఁగా యొక్క లోపింపనపుడు నుశబ్దము చేర దన్నమాట. సర్వనామములకు నని చెప్పి తమ్ముఁడును, నిన్నును, తనచేతను, ననురీతిగా నుదాహరించుటచేఁ బ్రథమాదివిభక్త్యంతము లన్నింటిపై నుశబ్దము చేరుట నింతకు ముందరిసూత్రభాగము సాధించుచున్న దని స్థూలముగాఁ జెప్పవచ్చును. అట్టియెడ 'యొక్క'విభక్తిపైని గూడ నవును. అట్లు కావలసియుండఁ

www.mohanpublications.com
గా యొక్క లోపించునపుడు వచ్చు నని విశేషవిధానము చేసె నన్నమాట. కావ్యముల యందు యొక్క విభక్తి ప్రయుక్త మయి కానరాదు. ప్రస్తుతసూత్రకర్తయే తనయీ గ్రంథమున సూత్రవివరణములలో నట నట యొక్కను బ్రయోగించెను. కార. 16 సూత్రమున 'సమ్మెటకోలల, అంకుశముల, చేరుకోలల వ్రేటుల' అనుదాని కర్థము వ్రాయుచు 'సమ్మెటకోలలయొక్కయు, అంకుశములయొక్కయు చేఱుకోలల యొక్కయు వ్రేటులచేత' నని చెప్పెను. ఈయర్థము చేయునప్పుడు యొక్క ప్రత్యయము లోపింపకుండఁగనే దానిపైని తానే నుశబ్దమును బ్రయోగించి యున్నాఁడే. ప్రస్తుతసూత్రము ననుసరించి యీసూత్రకర్తవివరణమే కుదురుపడలేదు. తాను బ్రయోగించినరూపములకే యీతనలక్షణము విరుద్ధము గదా.

ఈతఁడు ప్రయోగించినను గావ్యములం దిట్టి ప్రయోగములు లేవు గావున లక్షణము సార్థకమే యనవలసినయవసరమును లేదు. కావ్యములలో యొక్క ప్రయోగ మేని కానరాకున్నది. దానినిబట్టి యొక్క ప్రత్యయమే లే దందమా? 'మహాక్రతువులయు' అనురూప మగుట కీవిధానమే యనవసరము. మహాక్రతువుల యొక్కయు ననురీతిగా నింతకు ముందటిసూత్రభాగము ననుసరించి కాఁగా 'యొక్కకు లోపంబు బహుళంబు' కావున యొక్క లోపింపఁగా మహాక్రతువులయు ననురీతివి సాధ్యము లవుచున్నవి.

లాగమాంతబహువచనముపై మాత్ర ముండుటనుబట్టి యిట్లు చెప్పె ననవచ్చును. అనఁగా నీసూత్రభాగమును జెప్పనిచో నేకవచనాంతస్థలములందును లడాగమము లేనిబహువచనాంతస్థలములందును నుశబ్దప్రయోగము నంగీకరింప వలసివచ్చును. కావున దానిని వారించుటకై చెప్పె నన్నమాట. అది సూత్రమం దేల చెప్పవలె? తఱచుశబ్దప్రయోజనముగా వివరణమునందుఁ జెప్పవచ్చును.

లాగమాంతబహువచనమును మీ(యొక్క) మా(యొక్క) యిత్యాదులు బహువచనాంతములె యైనను వానిపై నుశబ్ద ముండ దని ప్రయోజనమును సూత్రకర్తయే వివరించెను. మీమాబంధువు లనుచో మీయొక్కయు, మాయొక్క యు బంధువు లనియే యర్థము చెప్పుదుము. కాని మీయు, మాయు, బంధువు లనురీతి వ్యవహారము లేదు. కావున లాగమాంతబహువచన మనుట కొంతవఱకు యుక్తమే.

లాగమాంతబహువచన మనుపదము సరిగా లేదు. ఈమాట కర్థ మేమి?

www.mohanpublications.com
'ల' యనునాగమ మంతమందుఁ గలిగినబహువచన మని కదా. ఇంతవఱకు 'ల' యనునాగమము బహువచనమున కంతమునం దగునా? వ్యాఖ్య లన్నియు నీప్రౌఢవ్యాకరణవిధు లెల్ల బాలవ్యాకరణసంబంధము ననుసరించి సమన్వయించి యిట నేమియు వివరింపలేదు. కానీ సూరి ద్వితీయాదివిభక్తులకు లడాగమము చెప్పుటచే ద్వితీయాదిబహువచనమున కాద్యవయవముగనే 'ల' యనునాగమ మవును. కాని యంతమందుఁ గాదు. కావున 'ల' యనునాగమ మంతమందుఁ గలిగిన బహువచనమనుట యె ట్లొప్పును.

చింతామణి ననుసరించియు నీయది సరిగా సమన్వయింపదు. అందు 'మహతో నిలౌ –' అని ప్రాతిపదికమునకే లాగమము విధింపబడినది.

కాఁగా యొక్క అనుబహువచనములోపించుటచే 'మహాక్రతువుల' ఇత్యాదులు లాగమాంతశబ్దము లనఁదగును. బహువచనం బనుటను దొలఁగించి లాగమాంతంబు మీఁద నన్నఁ జాలు నని తోఁచుచున్నది. ప్రత్యయలక్షణన్యాయము ననుసరించి 'యొక్క'విభక్తి లోపించినను నివి బహువచనాంతములే. అట్టి బహువచనాంతములందలి 'యొక్క' లోపించుటచేత లాగమమే యంతమం దున్నది. కావున వీనిని లాగమాంతబహువచనంబులు అని సూత్రకర్త వ్యవహరించె నేమో. శేషషష్ఠియందు యొక్క లోపించునపుడు లాగమాంతంబుమీఁదను అన్నఁ జాలునే గదా. లాగమంబు బహువచనస్థలమునందే యవును గావున 'బహువచనాంత' అనవలసినయవసరము లేదు.

'లాగమాంతబహువచనంబు మీఁద' ననుటచే నేకవచనముస్థలమున యొక్క లోపించినను దానిపై నుశబ్దము గా దనియే సూత్రకర్తయభిప్రాయము. వఝలవారు దీనింగూర్చి పేర్కొనలేదు. కానీ వారే స్థలాంతరమున యొక్క లోపసందర్భమున దుర్మర్షణునియును దుర్ముఖునియు నిండ్లు (శాంతి. 1–396) అనుతిక్కన ప్రయోగమును జూపిరి (వ్యా.సం.స. 1032) ఇం దేకవచనస్థలమునను యొక్క లోపింపఁగా (నిగాగముపై) నుశబ్దము గలదు. దీని నసాధువు చేయ నేల? కాఁగా బహువచనస్థలమం దవు ననుటయు ననవసరమే. కావున మఱియు నది శేషషష్ఠియందు మొద లగుసూత్రభాగ మనవసరము. మీయు మాయు అను రీతివి లేవు. అట్టియెడల మీయొక్కయు ఇత్యాదులలో బహుళకముచే (కార. 16) యొక్కలోపమే లే దనుట యొప్పును. మీయొక్కయు ననుప్రయోగములును

www.mohanpublications.com
లేవు గదా. (అసలు 'యొక్క' యెచ్చోటను లేదు) సూత్రమందలి 'తఱచు'శబ్దముచే నుశబ్దమే రాలే దని యేని చెప్పఁదగును గదా (ఇట్టివిధానమును లేదు).

కావున మహాక్రతువులయొక్కయు, దుర్ముఖునియొక్కయు. యొక్కలోపముచేఁ గవిప్రయుక్తరూపము లవు ననుట లెస్స.

అసలు నుశబ్దమును విధించుట యవసరమా యని యనుమానము. శబ్దరత్నాకరమునం దీతఁ డీనుశబ్దమును అవ్యయముగాఁ జూపెను. సంజ్ఞ.7 సూత్రమునొద్ద అన్నయును తమ్ముఁడును అనుచో నీనుశబ్దము నవ్యయాత్మక మైనద్రుతముగా నుదాహరించెను. ఇ ట్లిది యవ్యయ మైనప్రత్యేకపదమే యగుటచేత దీని నిట్లు సముచ్చయాద్యర్థములందు విధింపవలసినయవసర మున్నదా యని యనుమానము గల్గుచున్నది. తత్త్వ. ఇది ప్రత్యేకము గావున నాయాయర్థములు దీనికి సహజముగనే యుండుటచే నీవిధాన మనవసర మన్నది.(198) నుశబ్దమున కవధారణము మొద లగునితరార్థవిశేషములను శ.ర. చూపుచున్నది. కానీ 'ను' అనునవ్యయమునకు చార్థము ప్రసిద్ధము గావున చశబ్దపర్యాయముగా 'కూడ' ననునర్థము గల్గిన దనియు, నీయది యర్థవిశేషములందును బదముల కనుప్రయుక్త మగు ననియుఁ జెప్పుట యుచిత మని తోఁచుచున్నది. సముచ్చయార్థమునం దైన నీయది వే ఱొకపదముపై నుండియే ప్రయోగింపఁబడుచున్నది గాని స్వతంత్రముగాఁ బ్రయుక్త మవుట లేదు. ఇంక నిది యనుదంతములపై విభాషగా యువర్ణపూర్వక మగుట విశేషము. కావున నాయంశమును మాత్రము చెప్పవలసి యున్నది.

ఇది గూడ ననవసరమే యనుచుఁ దత్త్వ. 'తమిళమున ఉమ్ అనురీతిగా నీయర్థముతోడిపద మజాది యవుటచే నిదియు 'ఉను' శబ్దమే యనియు రాముఁ డు+ఉను=రాముఁడును అని యుదంతములకు సంధి జరుగుటవలన నుదంతములపై 'ను' అనునదే శబ్ద మని, యనుచితవిభాగమువలన గ్రహింపఁ బడుచున్న దనియు నకారాంతాదులపై సంధి లేమివలన పైని యడాగమముతోడ నున్న సీతయును అనురీతిస్థలములందలి 'యు' అనునది యువర్ణపూర్వకముగా ననుచితవిభాగమువలననే చెప్పఁబడిన దనియుఁ బేర్కొన్నది. (198) అయినను నాపిదప ఎంతను, ఏమిన్, అనువానింబట్టి 'ను' అనునది శబ్దముగా గ్రహింపఁ బడినను 'అయ్యున్ అనునది కుదురదు. ఇది 'అయి' అనుక్త్వార్థకమునకు సముచ్చ

www.mohanpublications.com
యార్థకపదము చేరినస్థలము. ఇచట నేఁటికిని 'ఉను' అనునదే వినవచ్చుచున్నది. అయి+ఉను. సంధిలో యకారద్విత్వము (అన్నిష్టసఖివలె) అయ్య్+ఉను అయ్యును. ఇచట అయి+యును అని యున్నచో అయియును అనియే కావలసి యున్నది. 'అయ్యున్' అని కాఁజాలదు. ఇట్టిచిక్కు లిం దుభయపక్షమునం దుండుటచే 'ను' అని గ్రహించుట సంభవించె (198) నన్నది. అయి+ఉను అనుచో యకారమునకు ద్విత్వము వచ్చె నని చెప్పుట సరి కాదు. అన్నిష్టసఖి యనుచో ద్విత్వ మగుటకుఁ బ్రమాణము గలదు. ఇట నేది? అన్నిష్టసఖిని సాధించిన సూత్రము 'అయ్యును' సాధింపదు. అది (సంధి. 9 కర్మధారయసమాసవిషయకము అయ్యును సమాసము కాదు. ఈతత్త్వ. అట నకారము లకారములకు మాత్రమే ద్విత్వము చెప్పినఁ జాలు నని నిర్ణయించినది గూడ. (చూ.సంధి. 9) అయి+ఉను= అయ్యును అగుట కాధారము లేదు. అయి+యును అని విభాగించినచోటవలెనే యిటఁ గూడ 'అయియును' అనియే కావలెను.

అయి+యును అన్నచో అయియును అనియే యగును గాని అయ్యును కా దనుటయు సరి కాదు. ఇత్వమునకు లోపము చేసిన అయ్యును అని యగునే కదా. ఇత్వలోప మగుట విరుద్ధము కాదు. ఇట్టియిత్వలోపము స్థలాంతరములం దున్నది. 'చింతామయం బ య్యి ట్లున్నది' (అని. 4. 167) నివాతం బ య్యున్నది (వైజ. 3. 3) అయి+ఇట్లు, అయి+ఉన్నది అనుచో యడాగమ మైనపిదప నిత్త్వలోప మైన దని సమన్వయింపవలె. కావున నట్లే యిటఁ గూడ సమన్వయింపఁదగును. అయి+ఉను-యడాగమము. స్వరలోపము అనుటకంటె యువర్ణపూర్వకత లాఘవమే. కాఁగా యువర్ణకపూర్వక మనుపక్షమున అయ్యును అనురూపము గా దని అది 'ఉను' అంగీకరింపఁదగు ననుట కొకయాధార మనియుఁ జెప్ప వీలు లేదు.

ఈతత్త్వ. చూపినదానింబట్టి 1. 'రాముఁడును' అనుచో సంధి చేయ నక్కఱ లేదు. 2. ఎంతన్ ఇత్యాదులును సిద్ధించు. ఇంతే కాక అయ్యును అనురూప మగుటలోఁ గూడ నిబ్బంది లేదు. కావున నుశబ్ద మనియు యువర్ణపూర్వక మగు ననియుఁ జెప్పుటలోనే ప్రయోజనము లధిక మగుటవలన నీప్రౌఢవ్యాకర్త మార్గ ముచితమే యనఁదగును.

కాఁగాఁ దత్త్వ.లో ఎంతన్ అనురీతిరూపములు కాకుండుట యొక్కటి, ఉను

www.mohanpublications.com
శబ్దమును దిరస్కరించుట కాధార మనవలె. సర్వ. ఆలోపమును గూడఁ దీర్చి 'కొన్నిప్రౌఢప్రయోగములందు ఉత్వమునకు లోపము వచ్చి కొమ్మన్ మున్నగు విధముగా విన్పించుచున్న' (391) దన్నది. ప్రౌఢప్రయోగము లనఁగా లక్షణ విరుద్ధము లనియు నట్టిప్రయోగములు చేయరా దనియు నీవ్యాఖ్య స్థలాంతరమున (309) స్పష్టము చేసినది. కొమ్మన్ అనునాధునికప్రయోగమును గాక ఎంత ననఘుండు, ఇట్టిదిం గలదె, నీ వేమిని అనుకవిత్రయప్రయోగములను బ్రౌఢ వ్యాకర్త యటఁ జూపినవాని నిచ్చి యవి ప్రౌఢప్రయోగము లన్న బాగుండెడిది. ఇట ఉత్వమును లోపింపఁజేయుట కాధారము లేదు. ప్రౌఢ. (వి.వి.?) 'ఉను' శబ్దముగాఁ జెప్పలేదు గదా.

కొమ్మ+ఉను, ఎంత+ఉను అనుచో నకారాంతములపై ఉను శబ్దపరకత్వమున సంధి యసలే లేకుంట విశేషము. సంధి యైన 'కొమ్మును, ఎంతును' అనురీతిగాఁ గావలెను. ఏమి+ఉను, మఱి+ఉను, ఏది+ఉను, ము న్నగుచోట్ల ఏమ్యాదులలోని యికారము. సంధి వైకల్పికముగా రాక తప్పదు. అపు డేమును, మఱును, ఏదును ఇత్యాదులు గూడఁ గాక తప్పదు. అనఁగా 'ఉను' శబ్దము పర మైనపు డుత్తునకుఁ దప్ప మఱి యేయచ్చునకును సంధి లే దని యిం కొకవిశేషలక్షణము చెప్పికొన వలసియున్న దన్నమాట. రేయును, వేయును మొద లగునవి యేపక్షమునం దైనను మార్గాంతము నాశ్రయింపక యేర్పడవు. రేయి+ఉను, రేయును అని సంధి యైన దన్నచో ఏమి+ఉను=ఏమును అనురీతి నేల సంధి కాలేదు.

కావునఁ దెలుఁగులాక్షణికులు శబ్దశాస్త్రానుగుణముగా 'ను' అనునదే శబ్దముగా గ్రహించుట యెంతయు సముచితముగా నున్న దని యంగీకరింపవలెను.

కాని నుశబ్దపక్షమునను నిబ్బంది లేకపోలేదు.

ప్రౌఢవ్యాకర్త యవ్యయములకు మాత్రమె కళలపై నగు నని చెప్పి, నామసర్వనామములకు ద్రుతప్రకృతికములపైఁ గూడ నుశబ్దము పేర్కొని, నన్నును, మనచేతను ననురీతి నుదాహరించెను.

ఇందు నుశబ్దము నెట్లు గుర్తింపవలె. తనచేతను ఇత్యాదులలోని 'ను' వర్ణము 'ను' శబ్దము కాదు గదా. 'తృతీయాదులకు నుగాగమం బగు' ననుసూత్రముచే నైనయాగమనువర్ణము. నన్నును అనుచో నాగమనువర్ణము ద్రుత మను (సంజ్ఞా. 7)

www.mohanpublications.com
నభిప్రాయము ననుసరించి యీతఁడు చింతామణిమార్గావలంబి యై చెప్పె ననవలెను. చింతామణియందును ద్రుతము నువర్ణమే యని భావించినవాఁడు గావునను సంజ్ఞా. 7 సూత్రమునొద్ద నన్నును, నాచేతను ఇత్యాదులలోని నువర్ణ మాగమాత్మక మగుద్రుతముగా నుదాహరించినవాఁ డగుటచేతను ప్రస్తుత స్థలమునం దుదాహరించిన 'ను'వర్ణము సైత మాగమమే యని నిశ్చయముగాఁ జెప్పవలసియున్నది. మఱి యివి నుశబ్ద మగుట కె ట్లుదాహృతు లవును. (అయిన సంజ్ఞా. 7 సూత్రమున నవ్యయద్రుతమున కివి లక్ష్యములుగాఁ జూపవలసి యుండును) అట్టియెడల నన్నును అనుద్రుతప్రకృతికముపై నుశబ్దము చేరి నన్నునును అని కావలె. ఇట్లే నిన్నునును, తనచేతనును అని రెండు రెండు నువర్ణములు చూపవలెఁ గదా. ఒకటే చూపిన, రెండవది యస లైనసముచ్చయార్థక మే మైనది.

ఇట ఘం. మాత్రము అవసానంబునం దనుబాలవ్యాకరణసూత్రముచే నువర్ణము లోపించు నని వ్యాఖ్యానించినది. (116) కాని యేనువర్ణము లోపించినదో యీవ్యాఖ్య స్పష్టము చేయలేదు. నుశబ్దము చేసినపిమ్మట బాల.సంధి. 20 సూత్రము నీవ్యాఖ్య ప్రవర్తింపఁజేయుటచే నవసానమందలినుశబ్దమే లోపించిన దనవలెను. నుశబ్దము వచ్చి లోపించుటచే నిటఁ జార్థ మేర్పడినది. ఇట్లు లోపించిపోవుదానికి నుశబ్దము చేయు టేల? సముచ్చయార్థవిశేషములకా? తఱచుగా నగు ననుటచేఁ బాదపూరణమునందే యుండ దని భావించినవాఁ డగుటచేఁ బ్రౌఢవ్యాకర్త మతమున సముచ్చయాద్యర్థవిశేషములందు నిత్య మనవలె. అట్టియెడల నుశబ్దము లేక యర్థవిశేషము సిద్ధింపదు గానఁ జేసి లోపింపఁజేయవలె ననవచ్చును. కానీ నుశబ్దమును జేర్పకయే సముచ్చయార్థవిశేష ముండుట గమనించితిమి గదా. నన్నును ఇత్యాదిగా నుదాహరించుటచే నుశబ్దము నిత్యముగనే లోపించునా? నన్నునును అని నిల్చియున్న దొక్కటియు నుదాహరింపలేదు. నిత్యముగా లోపించు నపుడు ద్రుతప్రకృతికములపై నాలోపము నీతఁడే స్పష్టము చేయవచ్చునే. ముందుగా నాగమనువర్ణమునకు లోపము చేసి, యాపిదప నుశబ్దము చేయుద మన్నను తనచేత, మనచేత నిత్యాదు లదంతము లగుటచే ననుదంతములు గావున యువర్ణపూర్వకము లై 'తనచేతయును' ఇత్యాదిగాఁ గావలెను. కళ లగు ననుదంతశబ్దము లనుటచే నీయవి ద్రుతము లోపించుటచే ననుదంతము లైనను

www.mohanpublications.com
గళలు కావు గావున యువర్ణపూర్వకము గా దనవలె. అపుడు 'కళ లగు' అనుదళము సూత్రమునందు సార్థక మగును. కానీ యీప్రక్రియయం దైనను నాగమద్రుత లోప మేలకో, యెట్లో నిరూపింపఁబడుట లేదు. పైఁగా నట్టియెడల నిది యవసాన ద్రుత మగుట యెట్లు? నుశబ్దమునకే లోపము చేయుద మన్నను బాల.సంధి. 20 సూత్రములోనిబహుళపదము నాశ్రయింపవలసినదే. దానికంటె నీతఁడే స్పష్టముగాఁ జెప్పఁదగునే.

ప్రయోగముంబట్టి నిర్ణయింత మన్న ద్రుతప్రకృతికముపైని దాని నీతఁ డుదాహరింపలేదు.

వైకల్పికముగాను నిత్యముగాను (తద్ధి. 3) (శబ్ద. 50) మున్నగుసూత్రస్థలముల సముచ్చయార్థము గల దని చెప్పుటయే యుక్తము. నుశబ్దపక్షమున నీయవి సాధింపఁబడుట లేదు. కావున 'ఉను' విధింపఁదగు నని చెప్పుటకును వీలు లేదు. 'ఉను' చేసిన, తనచేతను ఉను = తనచేతనును అనియే యగును. అనఁగా నుశబ్దపక్షమందలిరూపమే 'ఉను' శబ్దపక్షమునను నగును. కావున 'ఉను' అన్నందువలనను నెట్టిప్రయోజనము లేదు.

ద్రుతప్రకృతికములపై నుశబ్ద మసలు చేర దనుట యొకమార్గము. 'నుశబ్దంబు పరం బగుచో ద్రుతంబునకు లోపం బగు' ననుట యేని యుక్తము.

కావున 'సముచ్చయాద్యర్థకం బగునుశబ్దం బనుదంతం బగుపదముపై మువర్ణపూర్వకంబు విభాష నగు' ననియు 'నిది పరం బగుచో ద్రుతంబునకు లోపంబు తఱుచుగ నగు' ననియుఁ జెప్పుకొనుట యుక్తము. ఏనిప్రభృతులవలె నిదియు నే దే నొకపదముపైఁ జేరియే ప్రయుక్త మవుట గమనింపవచ్చును. కావున దానిని విధింప నక్కఱ లే దనియే తోఁచుచున్నది. పాదపూరణమునకై పదములు కొన్ని ప్రయుక్తము లవుట యెట్లును గలదు. ఇది యీసందర్భమున నట్టివానిలోనిదే యనఁదగు. ఈలక్షణముస్వరూపము పరిశీలింపఁదగును.

www.mohanpublications.com

# సర్వనామప్రకరణము

సర్వనామము లనుసంజ్ఞను చిం., వి.వి. లుపయోగింపలేదు. తె.వ్యా. సర్వనామములను బేర్కొన్నది. (187 సూ.) బాల.లో సూరి సర్వనామపదములను జూపెనే కాని ప్రక్రియ నిరూపింపలేదు. సూత్రాంధ్రాదులలోఁ బ్రక్రియ చాల వఱకు నిరూపించెను. చింతామణియు నీ,నా,తా,మన శబ్దములప్రక్రియ మాత్రము చెప్పినది. వి.వి. మిగిలినవానిప్రక్రియ యుపదేశించినను నందలిప్రణాళిక కొంత విలక్షణము. సర్వనామప్రక్రియను నిరూపించుటకయి ప్రౌఢ. ఒకప్రకరణ మేర్పఱచెను.

## అంతాదులు

**51. ఈ ఏ ఒక శబ్దములకంటెం బరం బయినయంతశబ్దమునకారమునకు లోపం బగు. అగుచో నీయేలదీర్ఘమునకు హ్రస్వమును ఒకకు వర్ణవ్యత్యయ సంహితలు నగు.**

ఈ+అంత, ఏ+అంత అని యుండఁగా అకారము లోపించి (ఈ–ంత, ఏ–ంత), యీయేలకు హ్రస్వ మై, ఇంత, ఎంత యని యవును. ఒక+అంత యనుచో 'ఒక'లో నక్షరములు తారుమా రయి, 'క+ఒ+అంత' అని కాఁగా, సంధి జరిగి, కొంత అని యవును.

ఇటఁ దత్త్వ. 'ఇంత ఎంత అనుశబ్దము లెట్లు ఈ,ఏశబ్దములనుండి యుత్పన్నము లయ్యెనో అంతశబ్దము గూడ నట్లే ఆశబ్దమునుండి యుత్పన్న మయ్యె ననుట యుచితము. అంత, ఇంత, ఎంత, కొంత శబ్దము లొక్కరీతి వైయుండఁగా వానిలో నొక్కటి యగు అంత శబ్దమును మిగిలినశబ్దముల కాధారముగాఁ దీసికొని అంతశబ్దము మాత్ర మవ్యుత్పన్న మనుట యుచితముగా లే (127) దనుట యెంతయు సముచితము. (వ్యా.సం.స.852)

ఇంకఁ దత్త్వ. 'ఆ ఈ ఏ లకుఁ బరిమాణార్థమున బిందుపూర్వకతవర్ణమును ఆ ఈ ఏ లకు హ్రస్వమును విధించుట యుచిత (127) మనుట సరిగా లేదు.

www.mohanpublications.com
అది, ఇది, ఎది, యనుప్రథమాంతములపైఁ జెప్పుట యుక్తము. ప్రాతిపదికలపైఁ బరిమాణార్థకప్రత్యయమును జెప్పు టెట్లు.

పరిమాణార్థమున తజ్ ప్రత్యయమును జెప్పనగును. 'ది' అనునది ప్రౌఢ. 58చేఁ బ్రథమైకవచనప్రత్యయము. కావునఁ దద్ధిత(తజ్‌ప్రత్యయ)పరకత్వమున ది ప్రత్యయము (తద్ధి. 2) లోపించును. కావున దానిని విశేషముగాఁ జెప్ప నక్కఱ లేదు. రామునితన మనుచో నిగాగమము లోపింపలేదు. ఎంత అనుచో మాత్రము హ్రస్వము నిత్య మనవలె. ఏది యనునదియుఁ గలదు గదా.

సర్వ. పూర్ణబిందుపూర్వకతకారమును బరిమాణార్థమునం దాగమముగా విధింపఁదగు ననుట సరి గాదు. (336) అపుడు ప్రత్యయ మేది?

ఒక శబ్దమునకు అంతను విధించి ఒకంత అని చేసి వర్ణవ్యత్యయమువలన కొంత అని వికల్పముగా నైన దనవచ్చును. ఒక+ఇంత – ఒకింత సర్వ. (336) అను టుచితమే. 'దానవిధికి నొక్కంతలుగా' (అను. 2.411) సూ.ని.

(మూరంత – ఇత్యాదులలో అంతయే పరిమాణార్థక మగుట విశేషము)

శ.ర. ఇట్టిమొద లగుచోట్ల నిట్లే విభాగించినది. కొంత యనుదానిని కొంచెము+అంత అని విభజించుట విశేషము (శ.ర.) ఒక అల్పార్థకము నైనది (శ.ర.) కావున నిట ఒక+అంత అని విభాగించియుండును. ఒకకొంత అనుచో నింకను నల్పతను దెలియఁజెప్పు నన్నమాట. అంత యనునది యపద మనియుఁ బరిమాణమును దెలిపెడి ననియు (శ.ర.) భావించుటచే అంత–ఈకొలఁది యనురీతిప్రక్రియ నిట వ్యాకర్త యాశ్రయించెను. కానీ అంత యనునది పదముగను బ్రసిద్ధ మగుట గుర్తింపవలెను. పరిమాణార్థమున 'నీయోగవిభవవ మింత యంత యని పొగడ నే నెంతదాన (శ.ర.) అనుచో ఇంత వలెనే అంతయుఁ బ్రయుక్తము.

అంత, ఇంత, ఎంత, కొంత – అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్ని – అందఱు, ఇందఱు, ఎందఱు, కొందఱు అనునవి సన్నిహితములు. ఒకే ప్రాతిపదికనుండి భిన్నార్థములలో నేర్పడిన వని ప్రౌఢ. సమన్వయింపఁబూనె ననఁదగు.

కానీ సూరి ఇంత మున్నగువానిని సర్వనామములలోఁ బరిగణింపలేదు. కావున నాతనిమతమున నీయవి సర్వనామములుగాఁ జెప్ప వీలు లేదు. ప్రౌఢవ్యాకర్త శ.ర.లో వీనిని సర్వనామములుగాఁ జెప్పుటే కాక ప్రస్తుత సర్వనామ

www.mohanpublications.com
ప్రకరణమున (నారంభమునందే) వీనిం బ్రస్తావించెను. అంత యనుదానికి సమస్త మనునర్థమును గలదు (శ.ర.) అది + తజ్ అనుప్రక్రియ నాశ్రయించిన అంత అనుదానికి సమస్త మనునర్థము సిద్ధించు టెట్లో. అది పరిమాణముగాఁ గలది ఆకొలఁది యని మాత్రమె యర్థము నీయవలె. కావున అంత ప్రత్యేకశబ్ద మనక తప్పు దని ప్రౌఢ. తలంచియుండవచ్చును. ఈ+అంత=ఇంత = ఈకొలఁది. దీనికి ఈసమస్తము అనునర్థము లేదు. ఇట్లె 'ఎంత'కును. ఇంత, ఎంతలవలె నంతను సాధించి దానికి నర్థవిశేషము సూచింపవచ్చును. కానీ శ.ర. అన్ని – ఆసమస్తము, అంత సంఖ్యకలవి. ఇన్ని – ఈసమస్తము, ఇంత సంఖ్య కలవి యని యర్థములు చేసెను. ఇట్లు చూడఁగా అన్ని–అందఱు, ఇన్ని–ఇందఱు, ఎన్ని–ఎందఱు, కొన్ని–కొందఱు అన్నవి యర్థమున సాన్నిహిత్యము గలవి. ఇంత, ఎంత, ఇత్యాదు లిట్టివి కాదు. వానికి విశేషార్థములును గలవు. అందుకే యాశబ్దములు భిన్నము లని సూరి సర్వనామములందుఁ జూపియుండక పోవచ్చును.

ఇందఱు మానవులు, మహద్రూపము. ఇన్ని గుఱ్ఱములు, ఇన్నియేఁడులు అమహద్రూపము. కానీ యింతయన్నము, కొంతరాజ్య మనురీతిస్థలములం దిట మహదమహదర్థములద్వైరూప్యము గానరాదు. ఇయ్యవి పరిమాణార్థమునం దుండుట కారణము కావచ్చును.

అన్ని – అందఱు ఆపరిమాణము గలవి యనురీతియర్థము లేదు గదా! సూరి ఆ,ఈ,ఏ శబ్దములనుండి యేర్పడిన వనఁదగు అంతాదులు ప్రత్యేకముగా నిర్దేశింప వలసినయవసరము లే దని తలఁచె నేమో. అన్ని యనునది వేఱుగను 'ఆ' అనునది వేఱుగను సర్వనామములుగాఁ బరిగణించియున్నాఁడు.

కావున సూరి చూపిన 'అన్ని' యనుసర్వనామమునకు దీనితో సంబంధము లేదు. అన్ని – అందఱు అనురీతివానిం గూడ అంత శబ్దము నుండి సాధించు ప్రౌఢ.ప్రక్రియ సరి గాదు.

తాను జెప్పినయికారలోపము 'శబ్దాత్తచ్ఛబ్దాత యనులక్ష్యముచేఁ జింతామణికి సమ్మత మనువ్యాకర్తసమర్థనము విశేష మనక తప్పదు'. (ఘం.74) దీనింబట్టి ఇటఁ బరపదముగాఁ జూపిన అంత యనునది అదియవులవలెఁ దచ్ఛబ్ద నిష్పన్న

www.mohanpublications.com
మని ప్రౌఢవ్యాకర్త తలంచె నని యూహించినచో ఇంతాదుల నిట్లు సాధించుట సరి కా దని చెప్పవలసియుండును.

ఈ+అంత అనువిభాగమునుబట్టి యివి సమాసము లని చెప్పవలసియున్నది.

## అన్ని - మొ॥

**52. అమహదర్థంబున భిన్నవస్తుసముదాయం బర్థ మగుచో నేకవచనంబున నంతాదులతకారంబునకు ద్విరుక్తనివర్ణం బగు.**

భిన్నముగా (వేర్వేఱుగా) నున్నవస్తువులసముదాయమును బోధించునపుడు అంత, ఇంత, ఎంత, కొంత – అనువానితకారమునకు ద్విరుక్త మగునివర్ణము వచ్చు నని యర్థము. కు.పం. 59. తత్త్వ. 128. కాఁగా భిన్నత లేని పిండి, నూనె, మున్నగుస్థలములం దంత యిత్యాదులే ప్రయుక్త మవును. అన్నినూనెలు ఇత్యాదులలో మఱల భిన్నత్వము గలదు.

కు.పం. 'ఏకవచనంబున ననుపాఠమును సూత్రమునఁ జూపఁగా సుబో. బహువచనంబున ననుపాఠము చూపి 'ఏకవచన మని ఈవఱకు ముద్రింపఁ బడిన పాఠము పొరపా' (34) టన్నది. దీనినే స్వీకరించి సుగమ. వేర్వేఱు వస్తువులసమూహ మర్థ మగునపుడు బహువచనమునందలి 'అంత' మొద లగు వానికి 'న్ని' ఆదేశ మగు నని సూత్రార్థ (74) మన్నది. అంత శబ్దము బహువచనమం దున్న దని వ్యాకర్త చెప్పలేదు. 'వేర్వేఱువస్తువులసమూహార్థ మనుటయు సరి కాదు. ఈవ్యాఖ్య చూపిన 'అన్ని బియ్యము' అనునది వేర్వేఱువస్తువులసమూహ మె ట్లయినదో యీవ్యాఖ్య వివరింపలేదు.

అన్నిప్రభృతు లాఱును నమహదర్థమున నేకవచనాంతము లని సూరి చెప్పుటయు నందువలననే యౌపవిభక్తికములు వీని కగుచున్న వనియు మొదలుగా తత్త్వ. ఏకవచనపాఠమును సమర్థించుట (128) సమంజసముగా నున్నది. అన్ని అంతశబ్దమునకు అమహదర్థకబహువచనాంతాదేశము (శ.ర.) అనునీవ్యాకర్త పలుకులంబట్టి యంతాదులలోని 'ంత' కు 'న్ని' యనునది యమహదర్థకబహువచన మాదేశ మైన దని చెప్పవలెను. ఇన్ని, ఎన్ని, కొన్ని (శ.ర.) అనుచోటఁ గూడ వ్యాకర్త యిట్లే బహువచనాదేశముగాఁ జెప్పెను. సుబో. ఏకవచన మనుపాఠము

www.mohanpublications.com
పొరపా టనుటకు నీశ.ర.పంక్తులు హేతు వేమో. కానీ వ్యాఖ్య శ.ర. నుద్ధరించి యున్న బాగుండెడిది. శ.ర.లోనియభిప్రాయము ప్రౌఢ.లో నీతఁడు మార్చుకొనె ననవలయు. లేనిచో నన్నిటిని నిత్యాదిగా నౌపవిభక్తికము లగుట సంభవింపదు. బహువచనస్థలముల నౌపవిభక్తికములు రావు. ద్వితీయాద్యేకవచనపరకతయందే యవును. కావున నాతఁడు తనయభిప్రాయమును ప్రౌఢ.లో మార్చుకొనె ననుట యుక్తము. ఈవఱ కున్నముద్రణములలో నేకవచన మని యున్నట్లు సుబోధినియే పేర్కొన్నది గదా.

లక్షణనిర్మాణమునఁ గొన్నిలోపములు గలవు.

ద్విరుక్త 'నివర్ణ' మన 'నిని' అని యగును. కావున ఇవర్ణాంతద్విరుక్తనకారము అనవలయు నని తత్త్వ. (129), (ఘం.74) పేర్కొన్నది. ఇవర్ణాంతద్విరుక్త నకార మనుట అదంతం బగుద్విరుక్తటకారమువలె యుక్తమె.

అంతాదులతకారంబున కనుటం గూర్చి (తత్త్వ.129) ఘం. తకార మన తవర్ణ మని యర్థము చేయుట యుక్తమే. (74) అ ట్లింకను నిట బిందులోపమును నియత మైయున్నది. కావున బిందుపూర్వకతవర్ణమునకు విధించుట లాఘవము.

తత్త్వ. 'ఆఈఏ కొ శబ్దములనే ప్రకృతులుగా గ్రహించి 'న్ని'వర్ణమును విధించుట యుచితము. అభిన్నవస్తుసముదాయ మర్థ మగుచో 'ంత' అనునదియు భిన్నవస్తుసముదాయ మర్థ మగునపుడు 'న్ని' అనియుఁ జేరుట యుచితము. రెండును నమహదర్థకములే. రెండును నేకవచనాంతములె (129) యన్నది. కొ-అనుప్రాతిపదికయే క్రొత్త. పైఁగాఁ బూర్వసూత్రమున ఒక+అంత యనునది కొంత యని యైనది. కొంత శబ్దమును గూర్చి యీవ్యాఖ్య యట నేమియుఁ బేర్కొనలేదు. దీనింబట్టి కొంత యనుచోఁ గూడ 'కొ' యనునదే ప్రాతిపదిక మనవలె నని యీవ్యాఖ్యయభిప్రాయ మనవలెను. కాని యాసూత్రమున ఒకకు వర్ణవ్యత్యయసంహితలు చెప్పక సూత్రమునకుఁ బిదప 'న్ని'వర్ణపరకతలో నక్కార్యమును బ్రత్యేకముగా విధించుకొనుట యుక్తము కొంతవఱకు.

సూత్రమున 'ఏకవచనమున' ననుట యుక్తముగాఁ దోఁపకున్నది. ఏకవచనమున ననుసప్తమిచే నేకవచనంబు పరం బగునపు డని యర్థము చేయవలెను. 'అన్ని' యనునది ప్రాతిపదికమె యవును. కావుననె అన్నిటిని

www.mohanpublications.com
అన్నింటిచేత నిత్యాదిగా నితరవిభక్తులయం దన్నింటియందును ప్రాతిపదిక 'అన్ని' యనురీతిగా నిలుచుచున్నది.

కానీ యేకవచనంబు పరం బగునపుడు 'న్ని' యగు ననcగా బహువచనము పర మగునపు డే మగు నను ప్రశ్న కలుగును. అన్ని ప్రభృతు లమహదర్థమున నేకవచనాంతము లైయుండు నని బాల. చెప్పినమాట నాశ్రయించి బహువచనము పర మగుట లేనే లే దని సమాధానపడవచ్చును. అందఱ్వాదులు నిత్యబహు వచనాంతము లన్న ప్రౌఢ. అన్నిప్రభృతులు నిత్యైకవచనాంతము లని చెప్పలేదు. కనీస మిట వివరణమం దైన నీయవి యేకవచనాంతములే యగు నని సూచించిన బాగుండెడిది.

ఏకవచనంబు అనcగా నేకత్వబోధకప్రత్యయము. కావున నేకత్వబోధక ప్రత్యయము పర మగుచుండcగా నని చెప్పవలెను. ఇది యేకత్వమును బోధించునా? ఇవి యెప్పుడును బహుత్వబోధకములే కదా. అంతాదులు బహు త్వార్థమునం దవు నని చెప్పియుండను లేదు. ఏకవచనము బహుత్వార్థక మవుట స్పష్టము చేయవలె. 'భిన్నవస్తుసముదాయం బర్థం బగుచో' ననుటవలన బహుత్వార్థముననే యేకవచనము వచ్చు ననియు నది పర మగుచుండcగా నిక్కార్య మగు ననియు గ్రహింపవలెను.

భిన్నవస్తుసముదాయ మనుటలో దోషమును కు.పం. ఇట్లు పేర్కొన్నది. అంత పప్పు అనుచోట అవయవభేదము ఉద్భూత మగుచున్నది. అన్ని పప్పు అని వ్యవహారములో లేమి సూత్రమునకు అవ్యాప్తి. అన్ని పాలు మున్నగుచోట్ల నద్దానికి అతివ్యాప్తి. (59)

అంతపప్పు అనుచో అవయవభేద ముద్భూత మనుట యొప్పుకున్నది. అంతయన్నము, అంతపిండి యనువానివంటిదే యిది. కానీ అన్ని పాలు అనుచో భిన్నవస్తుసముదాయము కాకున్నను నిక్కార్య మగుట విశేషము. అన్ని నీళ్లు.

సిద్ధాంతము చేయరాకున్నది గాని యిట నొకయంశ మిట్లు గుర్తింపవచ్చు. అంత అనునది యేకత్వార్థమునను అన్ని యనునది బహుత్వార్థమునను నేకవచనాంతములె యై ప్రయుక్త మవుచున్న వని తోcచును.

ఇంతకూర అనుచో ఇంత యేకత్వమును బోధించుచున్నది. ఇన్ని కూరలు

www.mohanpublications.com
అనుచో బహుత్వార్థమునం దున్నది. 'అన్నిపాలు' అనుచో పాలు అనునది బహువచనాంతము. కావునఁ దదనుగుణముగా 'అన్ని' యని బహుత్వార్థమునఁ బ్రయుక్త మైన దన్నమాట. అమహద్విశేష్య మేకవచనాంత మైయున్నపుడు అంతాదులు ప్రయుక్తము లవుచున్నవి. అమహద్విశేష్యము బహువచనాంత మైయున్నపుడు అన్నిప్రభృతులు ప్రయుక్తము లవుచున్నవి. నీరంతటిని, నీళ్లన్నిటిని. అమహద్విశేష్య మేకవచనాంత మయ్యు బహుత్వార్థక మైనపు దన్నిప్రభృతులు ప్రయుక్తము లగుచున్నవి. అన్నిబియ్యము. ఇట అంత బియ్య మనము. బియ్యము బాగున్నవి. అనురీతి వ్యవహారము ననుసరించి యిది యేకవచనాంత మయ్యును బహుత్వార్థకము.)

ఈవిధానమును గూర్చి సర్వ. 'ప్రౌఢవ్యాకర్త ప్రక్రియను నిరూపించుట తప్ప క్రొత్తగా చేర్చినయంశ మేమియు లే' (337) దన్నది. అనఁగా నీవిషయము బాల.సిద్ధమే యని తాత్పర్యము. కానీ యిటఁ బ్రౌఢ. బాల.తోఁ బూర్తిగా విభేదించినది. బాల. 'అన్నిప్రభృతులు సర్వనామంబు' లని చెప్పి అన్ని, ఆ, ఇన్ని, ఈ, ఇత్యాదిగాఁ బేర్కొనెను. దానింబట్టి ఆ ఈ ఏ మొద లగువానివలెనే అన్ని, ఇన్ని, కొన్ని అనునవి సయితము ప్రత్యేకము లయినప్రాతిపదిక లని సూరి యభిప్రాయము. ప్రౌఢ. 'అంత' అనుదానినుండి 'అన్ని' సాధించెను. సూరి యంతాదులను సర్వనామములలోనె చూపలేదు. సూరిమతమున అన్ని ప్రాతిపదిక మగుటచే అన్ని+సు = అన్ని. అన్ని+లు = అందఱు. అని యవు నని ప్రక్రియ. అందుకే ప్రక్రియను నిరూపించినయితరవ్యాకరణములలో సూరి – అన్ని లోనగు వాని లులలకు లు క్కగు(ఈయభిప్రాయమును బాల.లో సూరి మార్చుకొనె) మహత్త్వంబున వానినివర్ణంబునకు దవర్ణంబును ఱులలు నగు' (ఆం.శ.శా.) అని చెప్పెను. ప్రౌఢ.మతమున 'అన్ని' అస్పష్ట మన్నను ఇన్ని, ఎన్ని, కొన్ని, యనునవి ఈ, ఏ, ఒక యనుప్రాతిపదికలకు సంబంధించినవే యనియు, నివి అంతతో సమాసము నందుటవలన నేర్పడినరూపము లనియుఁ జెప్పవలెను. సమాసము నీతఁడు స్పష్టము చేయఁడాయె. కాఁగా ఈ, ఏ, ఒక యనువాని నుండి సాధించుటవలనఁ బ్రౌఢ.మతమున ఇన్ని, ఎన్ని, కొన్ని యనునవి ప్రత్యేకముగా సర్వనామశబ్దములుగా గ్రహింపఁబడవు. ఆ, ఈ, ఏ, ఒక యనునవి ప్రత్యేకముగాఁ బరిగణింపఁబడియుండఁగా వానినుండి సాధింపఁబడు అన్ని

www.mohanpublications.com

ప్రభృతులను బ్రత్యేకముగాఁ జెప్పుట కవసర మేమి? ఇట్టిప్రక్రియచే నీతఁడు 'అన్నిప్రభృతులు సర్వనామంబు' లనుట కూడ సరి గా దనియుఁ జెప్పిన ట్లుగుచున్నది. అని స్పష్టము చేయలేదు.

అన్ని ప్రభృతులను గూడ – ఆ,ఈ, ఏ, ఒక యనువానినుండి సాధించుచున్న ప్రౌఢ.మార్గ ముచిత మగునా యని పరిశీలింపవలె.

అన్ని ప్రభృతులకు ఆ,ఈ,ఏ, ఒక లే మూల మన్న, పరిమాణార్థములో అంత, అన్ని ఇత్యాదులు సాధింపవచ్చును. కాని అంత, అన్ని అనువానికి సర్వార్థకత్వము విశేషము. అంత, అన్ని యనువానికి 'ఆ' ప్రాతిపదిక మగుచో, అందఱు అనుదానికిని 'ఆ' అనునదే ప్రాతిపదిక మగుట యుచితము. కానీ ఆఈ ఏ – ఒక తదాద్యర్థములకు అందఱు మున్నగువానియర్థములు భిన్నములు. అందుకే ప్రౌఢ. అందఱుప్రభృతులను ఆశబ్దమునుండి కాక అంతాదులనుండి సాధించుకొనవలసివచ్చెను. అంత, అన్ని అనువానిని సాధించుటలోఁ గొంతమేర సంస్కృతానుసరణ మున్నను, అందఱు ప్రభృతిరూపములసాధనమువిషయమున నట్టిపద్ధతి సమంజసముగాఁ గుదురలేదు. కుదురదు కూడ. అందుకే సూరి శబ్ద శాస్త్రోచితముగా నిట నన్నిప్రభృతులను గల్పించెను. కావున నన్నిప్రభృతులను సూరిపద్ధతిలో నంగీకరించి, అంతాదుల నిట్లె ఆ–ఈ–ఏ – ఒక లనుండి సాధించి కొనుట యుచిత మని తోఁచుచున్నది.

## అందఱు – మొ॥

**88. అంతాదులకు వారు పరం బగుచో వాకు లోపంబును రురలకు ఱుఱ లాదేశంబులు నగు.**

అంత, ఇంత, ఎంత, కొంత యనువానికి 'వారు' పరము కాఁగా వారుశబ్దములోని 'వా' లోపించి, అంత+రు అని కాఁగా రు(ర)కు ఱు (ఱ) ఆదేశముగా వచ్చి, 'అంత+ఱు' అని యగును.

**89. వాలోపంబుతఱి వానితకారంబు దకారం బగు.**

వా అనునక్షరము లోపింపఁగా దానికిఁ బూర్వమునందు అంతశబ్దములోని

www.mohanpublications.com
తకారమునకు దకారము వచ్చును. అందఱు, ఇట్లే ఇంతవారు – ఇందఱు, ఎంతవారు – ఎందఱను అని యగును.

'వాలోపంబుతఱి' అనఁగా వాలోపము వచ్చినపక్షమున నని యర్థము. ఇట్లనుటచే వాలోపము రానిపక్షము నుండు నని చెప్పవచ్చును. వాలోపమును జెప్పినపూర్వసూత్ర మాలోపము వికల్ప మనలేదు.

ఐనను నిట నిట్లు చెప్పుటవలన వాలోపము లేకపోవుటయుఁ గల దనియుఁ దెలియవచ్చును. ఆపక్షమున రురలకు ఱఅలు కా వనియు నీసూత్రము చెప్పనవలెను. అపుడు 'అంతవారు' అని యుండును. కానీ అంతవారు అనుదానికి అందఱు అనునర్థము లేదు. కావున వాలోపము లేకుండుట యనునది సాధింపరాదు. వాలోపము నిత్యముగనే చెప్పవలయు. కావున పూర్వసూత్రముచే వాలోపమును నిత్యముగా విధించుట యుక్తమే. ఇంకఁ బ్రస్తుతసూత్రముననే 'వాలోపంబుతఱి' అనుదళ మనర్థక మగుచున్నది. కావున 'వానితకారంబు దకారంబగు' నని మాత్రము సూత్రింపవచ్చును. అయినను దీనికిఁ బ్రత్యేకసూత్రమే యనవసరము. 'వాలోపంబును, తకారంబునకు దకారంబును, రురలకు ఱఅలు నగు' నని పూర్వ సూత్రమునందే కలిపి చెప్పవచ్చును.

అసలు పూర్వసూత్రమున 'వారు పరం బగుచో' ననుట విశేషము. పరం బగుచో ననుటచేఁ బరము గాకుండుటయుఁ గల దని యర్థమగును. అట్లు వారు పరంబు గానిచో మహదర్థమున రూప మెట్లుండును? అంత అనియే యుండునా? అ ట్లుండుట కవకాశము సూత్రముచేఁ గల్గుచున్నది. కానీ యట్టిరూపములు మాత్రము లేవు. కావున వారు తప్పక పరముగాఁ జేరు ననియుఁ జెప్పవలె.

'వారు పరం బగుచో' నని చెప్పఁబడినదే కాని యేయర్థమునం దనునది చెప్పఁబడలేదు. ఇంక వారు అనునది మహదర్థమునం దగురూపము కావున 'వారు పరం బగుచో' ననుటచే మహదర్థమునందే యని గ్రహింపవలయు నని సూత్రకర్తయభిప్రాయము గావలెను. అమహదర్థఆనిమున వారు అని కాని అందఱు అని కాని యుండదు గదా. అయిన సూత్రమున స్పష్టముగాఁ జెప్పుట యుక్తమే.

కానీ రురలకు ఱఅ లాదేశము లగు నని చెప్పుచో 'వారు' శబ్దమును నిర్దేశించుట గూడ సముచితముగా లేదు. దీనివలన ద్వితీయాదివిభక్తులలోను

www.mohanpublications.com
అంత+వారు అనురీతిగనే యుండవలసివచ్చుటచే రవర్ణమునకు అవర్ణ మగుట సంభవింపదు.

తత్త్వ. 'అంతాదులకు ఆశబ్ద మనుప్రయుక్త మయి అంత = ఆ అనురీతిగాఁ బ్రాతిపదికను జేర్చుట (167) అన్నది. సూత్రకర్త వారు పరం బగుచో అనుచుండఁగా 'ఆ'శబ్దమును బరముగాఁ జేయుట యెట్లు? ఇట ఘం. వారు అనునది ద్వితీయాదివిభక్తులలోఁ బరము గాదు. కావున సూత్రమునఁ దచ్ఛబ్ద మనుట లెస్స (97) యన్నది. కాని, తచ్ఛబ్ద మనుప్రయుక్త మన్నచో అందఁడు (అంతవాఁడు) అందనిన్ (అంతవానిన్) అనురీతిగా నేకవచనాంతరూపములు నేర్పడవలసినపరిస్థితి యేర్పడును. 'అందఱ్వాదులు నిత్యబహువచనాంతంబు' లనుదాని నిట ననుసంధించికొనవలసియుండును. అంతవాఁడు ఇత్యాదులు ఇతరార్థమునం దున్నవి. అక్కడ నీసూత్రము ప్రవర్తింపదనుకొనవలెను. సూత్రకర్త యభిప్రాయ మేమి?

పై ఘం. అభిప్రాయము సూత్రకర్తకుఁ గల దని నిశ్చయింపరాదు. వ్యాఖ్యయు నాయంశము స్పష్టము చేయలేదు.

'రురలకు ఱఱ లాదేశంబు నగు' ననుచో విధేయాంశ మేకవచనాంతము. ఱఱలయాదేశ (ఱఱలు-ఆదేశము అని కాకుండ ఱఱల-ఆదేశము) మని యిది సమాసము గావచ్చును. లేదా విధేయవిశేషణము బహువచనమున కేకవచన మైన దనవలెను.

'బహువచనాంతతచ్ఛబ్దం బనుప్రయుక్తం బగు' నంద మన్న అంతవారిని అనురీతిగా ద్వితీయాదులందు రివర్ణముండునే కాని రవర్ణ ముండదు.

అంతాదులపై ద్వితీయాదులలో వారు అనునది చేరినను వారిని ఇత్యాదులే చేరినను 'అంతవారిని, అంతవారిచేత' నిత్యాదిగా రివర్ణ ముండునే కాని, రవర్ణ ముండదు. కావున నీసూత్రమున 'రవర్ణమునకు అవర్ణము' విధించుట సమంజసము కాదు.

'వారు పరం బగుచో' నని సామాన్యముగాఁ జెప్పుటచేఁ దచ్ఛబ్దార్థమున కిటఁ బ్రాధాన్యము గల దేమో యనిపించవచ్చును. సర్వ. "అంత యనుశబ్దముపై వారు అనునది యేయర్థమునందు చేరెనో స్పష్టీకరించియుండవలసినది. అట్లు కానందువలన అంతవారు, అంతటివారు, ఇంతవారు, ఇంతటివారు,

www.mohanpublications.com
మున్నగురూపములను వారించుట జరుగుచున్నది (369) యనుట గమనింపఁ దగును.

'వారు పరం బగుచో' ననుటవలన వారు పరంబగుటను విధించినలక్షణ మేదియును లేదు గావున అట్టివారు (సమా.9) ఇత్యాదులవలెనే అంతవా రను రీతి నివియు సమాసములే యని భావింపవలసివచ్చును.

అందఱు అనురీతిరూపములను సాధించుటకు వ్యాకర్త యింతటిప్రణాళిక యేల యెన్నుకొనెనో యర్థము గాదు. అసలు వారు ననుప్రయుక్తముగా నైనను విధింప నక్కఱ లేకయే యీరూపములను సాధించికొననగునే. అంత అనుదాని నుండి యీతఁ డన్ని యనురూపము నమహదర్థమున (నర్థవిశేషమున నైనను) సాధించెను. అట్లె అంత అనుదానిపైనే మహదర్థమున రూపము సాధింపవచ్చుఁ కద. (ఇన్ని అనుదానినుండియే సూరి ఇందఱు అనురూపము సాధించెను.) అంతాదులకు మహదర్థమున లులలకు ఱుఱలను లేదా బహువచనలకారమునకు నలఘు రేఫమును, తకారమునకు దకారము నగు నని మాత్రమె చెప్పఁజాలును. అమహదర్థమున అంతలు, అంతకు ఇత్యాదులు గాఁగా మహదర్థమున – అంతలు అనుచో తకారమునకు దకార మై, లకారమున కలఘురేఫము కాఁగా అందఱు అనురీతిరూపము లవునే కదా. అమహదర్థమున అంతలను, అంతలచేత ఇత్యాది రూపము లేవు. ఆవిషయము నీవ్యాకర్త ప్రస్తావింపను లేదు. అంత+వారు అనురీతిగా నీరూపములను సాధించునిమ్మార్గమే యుచితము గా దని యర్థభేదము ననుసరించి వఝలవారు తిరస్కరించిరి. (వ్యా.సం.స.851) ఇట సూరిప్రణాళిక ననుసరించి 'అన్ని' యనునది ప్రాతిపదికముగా స్వీకరించుట యుక్తము. అంతకు, అన్నికిని నర్థమందు భేదము గల్గుటను వఝలవారు (వ్యా.సం.స.851) స్పష్టము చేసిరి.

సూరిమార్గము ననుసరించి 'అమహదర్థమున అన్నిప్రభృతుల సననివర్ణమునకు బిందుపూర్వకతకారము విధించుకొనఁదగును. దీనిపై బహువచనముప్రసక్తి లేదు.

మహదర్థమున'యన్నిప్రభృతులసననివర్ణంబునకు బిందుపూర్వకదకారంబును బహువచనలకారమున కలఘురేఫమును' చెప్పఁదగును. మహదర్థమున నీయన్నిప్రభృతుల కేకవచనముప్రసక్తి లేదు.

అందఱిని ఇత్యాదులును గ్వాచిత్కముగా గలవు. కావున వానిని బ్రమాణీకరించి

www.mohanpublications.com
'అవర్ణంబు నత్వంబున కిత్వం బొక్కచోఁ జూపట్టెడి' ననుటయు యుక్తముగా నుండును.

అందొాఱు అనురూపము గల్గుటను సూరి పేర్కొనెను. శ.ర.లో నీతఁడును దీనిం జూపి 'అందొాఱు గీడ్వడఁ దొడఁగి రుద్ధతులు రాజసుతుల్' (ఆది. 5) అనునన్నయప్రయోగమును జూపెను. కానీ దాని నిట సాధింపలేదు. దానిని గూడఁ జెప్పిన సమగ్రత చేకూరెడిది.

## త్రికము - మహదమహద్రూపములు

**57. ఆ ఈ శబ్దములకును ఏ శబ్దమునకును మహదర్థంబున నన్నివిభక్తుల యందును వకారంబు నిత్యంబుగాను వైకల్పికముగాను అమహదర్థంబునం బ్రథమేతరవిభక్తులయందు వచనద్వయంబునం గ్రమంబునం దకారవకారంబులు నిత్యముగాను బూర్వాగమంబు లగు.**

ఆఈ అనువానికి మహదర్థమున విభక్తి పర మగునపుడు పూర్వమున వకారము నిత్యముగా నాగమ మగును. వ్+ఆ=వా - వాఁడు. వ్+ఈ=వీ - వీఁడు. ఏ శబ్దమున కది వైకల్పికము. వకార మాగమ మైన, వేఁడు. కానిపక్షమున, ఏఁడు. తెనుఁగుడుమంతము లివి యనుదంతములు గావున ద్వితీయాదులందు నిగాగమము నిత్యము. వానిని, వీనియందు మొ. అన్నివిభక్తులయం దనుటవలన ద్వితీయాదులందును వకారము పూర్వాగమ మైనది. ఇట్లే ఏశబ్దమునకు - వేనిని, ఏనిని మొ.

అమహదర్థమునందు ఆఈఏలు మూఁడింటికి ప్రథమేతరవిభక్తులయం దేక వచనమున దకారము పూర్వాగమ మగును. బహువచనమున వకారము పూర్వాగమ మగును. దానిని, వీనిచేత. మొ.

కు.పం. ఇట సూత్రమున 'తకారవకారములు' అనుపరుషముతోడిపాఠము చూపెను. అది లక్ష్యవిరుద్ధ మగుటంజేసి యచ్చుపొరపా టనఁదగును. (సు. 97. తత్త్వ. 132)

వేఁడు ఇత్యాదులను వకారాదు లగునేశబ్దరూపములను జిన్నయకంటె ప్రౌఢ. విశేషముగాఁ జూపుట ప్రయోగానుగుణ మైయున్నది. (సర్వ. 339)

www.mohanpublications.com

సూత్రమును స్పష్టతకయి విభజించి చెప్పిన బాగుండెడిది. మహదర్థంబు నం దాయిాలకు విభక్తి పరం బగునపుడు వుడాగమం బగు. ఏశబ్దంబునకు వైకల్పికంబు.

దుడ్వుడాగమంబు లేకత్వబహుత్వంబులం బ్రథమేతరవిభక్తులయందు మహదర్థంబునం ద్రికంబున కగు' నని విభజింపఁదగు.

దకారవకారములు పూర్వాగమము లగుట యనుసామ్యమునుబట్టియే సూత్రకర్త యమహదర్థకరూపముల నిటఁ బ్రస్తావించె ననవచ్చును.

## లులలకు - రురలు

**86. సర్వనామంబులకు మహదర్థంబునం దఱుచుగ లులలకు రుర లగు.**

మహదర్థమునం దున్నసర్వనామములకుఁ బై నున్న లులలకు రురలు తఱుచుగా నాదేశము లగు నని యర్థము.

ఆశబ్దముపైఁ బ్రథమాబహువచనమున లువర్ణకము వచ్చి, ఆ+లు శబ్ద.53చే వా+లు. ప్రస్తుతసూత్రముచే వారు. ఇట్లే వీరు, వేరు. ఇత్యాదులు.

లులలకు మాఱుగా రురలు వచ్చు నను సుగమ.వివరణము (98) సరి కాదు. ఇంక లులస్థానమున రుర లాదేశములుగా వచ్చు నని చెప్పవలెను. అట్లే సుగమ. 'ఎల్ల+లన్'... అనుదానికి ర – ఆదేశముగా వచ్చును. ద్రుత మట్లే యుండును గాని ద్రుతమునకు (బదులుగా) ద్రుత మాదేశము గాదు. 'బహువచన ప్రత్యయము లగు లుల అనువానికి రురలు క్రమముగా గల్గు నన్నది. ఇందు 'ల' బహువచనమున కాగమ మవుటచే విభక్తి యనఁదగును. కాని 'ల' అనునదే బహువచనప్రత్యయ మనుటకు వీలు లేదు. ఎల్లరను ఇత్యాదులలో నువర్ణకాదులే బహువచనములు.

ఇట సూత్రకర్త ఎల్లరు అనుదాని నుదాహరించుట వివాదాస్పద మైనది. సూరి 'ఎల్ల' అనుదానిని సర్వనామములలోఁ జేర్పలేదు. (చూ.సంధి.24)

సూత్రమునందుఁ దఱ చనుటకుఁ బ్రయోజనమును సూత్రకర్తయే వివరించెను. 'తఱచుగ ననుటచే తాము, మేము, తమ్మున్, మమ్మున్, మిమ్ము నిత్యాదిరూపంబు లగు నని యెఱుంగునది'. ఇది సముచితము గాదు.

www.mohanpublications.com

దీనిం గూర్చి సర్వ. 'ప్రౌఢ. శబ్ద.73 సూత్ర మీబహువచనరూపములను సాధించెను. కావున ఇప్పుడు వానిని తిరిగి చెప్పవలసినయవసరము లేదు. ఇత్యాదిరూపంబులు నగు నని సముచ్చయార్థకము వాడుట వైకల్పికార్థస్ఫూర్తిని గల్గించుచున్నది (367) యన్నది. రురలు రాకుండుటయుఁ గల దనుట సూచించుటకై యిట నుశబ్దము వివరణమున సూత్రకర్త ప్రయోగించెను. అంతే కాని వికల్ప మనుటకుఁ గాదు. అది య ట్లుండగా 73సూత్ర మీరూపములను సాధించుటయే లేదు. ఆయారూపములందలిద్విత్వాదులకు లోపము విధించినదే కాని లులలకు ముపర్ణాదులను విధింపలేదు. అస లాసూత్రమునొద్ద మేము అనురీతి ప్రథమాంతములప్రసక్తియే లేదు.

ఘం. 'తాము, తమ్మున్ ఇత్యాదులప్రక్రియలో లుల లగుటయే ప్రసక్తము కాదు. కనుక వానికి రురలు కా వని చెప్పవలసినపని లేదు. బహువచనమున లులలు కాక మమ్ము - అనునవియు నగు నని సూచించుటయే వ్యాకర్తయుద్దేశ మనఁదగు (96) నన్నది. ఆయుద్దేశమే సూత్రకర్తకు నున్న నయ్యది పొరపాటే. లులలు కాక ముమ్ము లగు ననుట కిట సూత్రమున లులలు గాదు గదా విధించుచున్నది. రురలు తఱచుగా నగు నని సూత్రించినచో లులలు గాక ముమ్ము లయ్యె నని చెప్పుట కొంత యేని గుదురువడును. లులలకు వచ్చుట తఱ చనఁగా రురలు రాకున్న లుల లట్లె యుండవలెను. కాని లులలే రాక ముమ్ము లగు నను నర్థ మెట్లు వచ్చును.

ఇట సూత్రకర్తయభిప్రాయము భిన్నముగా నున్నట్లు తోఁచుచున్నది. తాము, మేము, తమ్మున్, మమ్మున్, మిమ్మున్ అని చూపుటలో ప్రథమాస్థలమున యుష్మదర్థకమును జూపకుండుట గమనింపఁదగును. అట రూపము మీరు అనురీతిగా నుండును. తఱచుశబ్దముతో సంబంధము లే దన్నమాట. అనఁగా లు(లల)కు రు(రల) అగు నన్నదానికి లక్ష్య మనవలె. అ ట్లన్న మీ+లు అని యుండ లువర్ణమునకు రువర్ణ మైన దని యీతనియభిప్రాయ మగునా? అది యట్లే యైన మీ+లు, మేము అనురీతిగా లులలకు రురలు కాక, ముమ్ము లాదేశము లైన వనియు నీముమ్ములు లులలస్థానముననే చేయవలయు ననియు సూత్రకర్త తలంచె నేమో. అట్టియెడలఁ దఱచుగ ననుటచే లులలకు రురలు గాక ముమ్ము లగుటతో తాము ఇత్యాదిరూపంబు లగుటయుఁ గల దను సూత్రకర్త

www.mohanpublications.com
వివరణము కొంతవఱకు సమన్వయించును. కానీ తనయభిప్రాయ మేదో యీతఁడు స్పష్టము చేయలేదు. తాను ప్రభృతులప్రక్రియ నుపదేశించినవాఁడును గాదు. కాఁగాఁ జింతామణి ననుసరించి గ్రహించినచో సంస్కృతప్రత్యయముల స్థానముననే కావలయును గాని లులలకుఁ గా వీలు లేదు. లులలకుఁ జేయఁ దలచుట చింతామణికి భిన్న మగుప్రక్రియ. అయిన నీతఁ డేల చెప్పలేదు. భేదము గలదు గదా. అవుఁ గాక. మేము, మమ్ము ననుచో లులలకు ముమ్ము లైన వన్నఁ దృతీయాదివిభక్తులలో 'ల' యే మైనది? మాచేత ననియే యుండును. గాని 'ల' కన్పింపదు గదా. లోపించె ననవలెనా? ఇట సూత్రకర్తయభిప్రాయ మస్పష్టము.

వీనికి లులలు చేయుటయే యనవసరము. తాను, అది, యిత్యాదిస్థలములలో నేతెలుఁగుప్రత్యయము చేసి నువర్ణకాదులు సాధింతురు?

కు.పం. తఱ చనుదానికి బహుళ మని యర్థము చేసి, ఎల్ల రిత్యాదులలో నిత్య మనియు తాము ఇత్యాదులలో లే దనియు పెక్కునకు మహదర్థమునఁ బెక్కు రనియు, అమహదర్థమునఁ బెక్కు లనియు రూపము లనియు (73) పేర్కొన్నది. తాము ఇత్యాదులలో నప్రవృత్తి యన్నమాట. అప్రవృత్తి యైన లులలు నిలువవలెఁ గాని మువర్ణాదు లగు టెట్లు? మువర్ణాదులు ప్రత్యేకముగా విధించుకొనవలె. విధించుచో రురలు రా వని చెప్ప నవసర మేమి? విశేష విధాన మగుటంజేసి ముమ్ములే యవును. ఇంక కు.పం. పెక్కులు, పెక్కురు అని చూపినది. అనఁగా నిట వికల్ప మని యర్థము కాఁబోలును. వికల్పతను బ్రదర్శింపఁదలఁచినపుడు రురలు రావలసినచోటున వచ్చుటయు, రాకుండుటయుఁ జూపుట యుక్తము. మహదర్థముననే రురలు విధింపఁబడినవి. ఆయర్థమునఁ బెక్కురు అనురూపమునే యీవ్యాఖ్య చూపినది. మహదర్థమునఁ 'బెక్కులు' లేదు. అమహదర్థమునం దున్నది. సూత్రమున మహదర్థంబున లులలకు రుర లగు ననుటచే నమహదర్థమున లులలకు రురలు ప్రాప్తింపకపోవుచుండఁగా అచట లుల లట్లె యుండవలె. దానిని దఱ చనుశబ్దము సాధింప నేల? పెక్కులు అనుచో రు(రలు) కాకుండుట మహదర్థంబున అనుదళముచే సిద్ధ మవుచున్నది. కావునఁ దఱచు పదముచే సాధింపరాదు.

www.mohanpublications.com
కు.పం. తఱచునకు బహుళ మని యర్థము చేయుట యిట్టిప్రయోజనముల కనవసరము.

ఇట సర్వ. తఱచుగ ననుట వ్యర్థ మనునభిప్రాయముతోనే కాఁబోలును. 'తఱచుగ అని కాక సర్వనామంబులకుఁ గొన్నింటికి' నని చెప్పిన మఱింత సమంజసముగా నుండెడి' (367) దన్నది. కానీ సర్వనామములకుఁ బెక్కింటి కీకార్యము జరుగుచున్నది. పెక్కు, పలు, ఆ, ఈ, ఏ, లకును ఒకమొద లగు సంఖ్యావాచకముల కన్నింటికి నీకార్యము గల దని గ్రహింపవచ్చును. రాని వెల్ల 'నీనాతామన' అనునవి నాలుగే. అందఱు ఇత్యాదులప్రక్రియలోఁ బ్రౌఢవ్యాకర్త భిన్నమార్గము నవలంబించుటచే నట లులలే లేవు. కావున వానికి రురలప్రసక్తియే లేదు. నీనాతామనశబ్దములప్రక్రియ చెప్పలేదు. కాన నయ్యది యనుమానము. కానీ అది అవి ఇత్యాదులవలె నేను మేము ఇత్యాదులప్రక్రియ గూడ సూత్రకర్త యుపదేశించినచో నటఁ గూడ లులలప్రసక్తి లేమి రురలప్రసక్తియు నుండదు. వానిప్రక్రియను సూత్రకర్త చెప్పకున్నప్పటికి నట లులలే లేవు గావున రురల ప్రసక్తియే లే దనియే చెప్పవచ్చును ఘం. ఇట్లు చెప్పుట (96) యుక్తమే.

కాఁగా సర్వనామములు దాదాపుగా నన్నింటికి నీకార్యము జరుగుచునే యున్నది. కావున 'కొన్నింటికి' అనుసర్వ. చూపినమార్పు సముచితముగా లేదు.

పైఁగా నీరురలు వచ్చుచోట్ల నెల్ల నీయది నియతమే. ఎచ్చటను వైకల్పికస్థితి లేనే లేదు. లులలు రానిచోట్ల సైతము లుల లట్లె యుండక విశేషరూపము నందుటచే నివ్విశేషకార్యమువలన రురలకు బాధ తప్పదు. కాఁగాఁ దఱచుగా ననుపదమును వ్యర్థముగనే నిర్ణయింపఁదగును. ముఖ్య మైన, సూత్రకర్త చెప్పిన ప్రయోజనమే సమంజసముగా లేదు.

కాని బహువచనలకారమునకు రేఫము రానిస్థలము లసలు లేకపోలేదు. వారలు, వీరలు, మీరలు అనురీతిబహువచనాంతతుల్యము లైననామములపైని లులలకు రురలు లేవు. ఒకరువులు ఒకరువులు ఇత్యాది రురువుగంతములపైని లులలకు రురలు లేవు. ఒరులు, ఒండులు, ఒడ్డులు అనుస్థలమునందును లేవు. ఇవి తఱచుశబ్దముచే రురలు రానిస్థలములుగా సమన్వయింపఁదగియున్నవి. కావునఁ దఱచుగ ననుపదము సూత్రమున సార్థకమే యనఁదగును. సూత్రకర్త వీనిం బ్రస్తావింపకుంట బాగుగా లేదు.

www.mohanpublications.com

కానీ యిట నొకభేదము గమనింపవలసియున్నది. లులలకు రురలు వచ్చు సందర్భమున నిత్యముగనే వచ్చుచున్నవి. రానికొన్నిచోట్ల నసలే వచ్చుట లేదు. ఈభేదమును స్పష్టముగా నిరూపించుట యుక్త మని తోఁచుచున్నది. ఒకేచోట వైకల్పికస్థితి లేదు గదా.

కాఁగా 'పెక్కు, పలు, త్రిక, సంఖ్యావాచకంబులపయి బహువచనలకారంబు నకు రేఫం బగు" నని సూత్రింపఁదగు.

ఒకరులు ఇత్యాదిగా ఒకశబ్దము రూపవిశేషములు నిరూపించుసందర్భమున నచ్చుటనే లులలకు రురలు లేకుంట చెప్పఁదగు. వారలు ఇత్యాదులందు నిట్లే? లేదా వీని నొకగణము చేసి వీనిపై నిం కొకసూత్రమున రురలు లేమి స్పష్టము చేయఁదగును. అపుడు లక్ష్యమున స్పష్టత యేర్పడఁగలదు.

## ఇత్వము

**90. ద్వితీయాదులం దసంయుక్తరవర్ణకంబునత్వంబున కిత్వంబు తఱచుగ నగు.**

ద్వితీయాదివిభక్తులలో సంయుక్తము గాకున్నరవర్ణమునందలియత్వంబునకు తఱచుగా నిత్వ మగు నని యర్థము. పూర్వసూత్రముచే 'ల'వర్ణమునకు రవర్ణ మై వా+రను, వా+ర+చేతను ఇత్యాదిగా గాఁగా, నిట రవర్ణము వే ఱొకహల్లుతో సంయుక్త మైనది గాదు గావున నీసూత్రముచే నందలియత్వమునకు నిత్వ మై వారిని, వారిచేతన్ ఇత్యాదిగా రూపము లేర్పడును.

శబ్ద.93 సూత్రము ననుసరించి త్రికము మున్నగువానికి బిందుపూర్వక దకారము వికల్పముగా నగును. కొన్నింటికి నిత్యము గావున నట్టియెడల బిందు పూర్వకదకారమునకు నీరేఫమును సంయుక్తము లైయుండును. వాంఁడ్రన్ అనురీతి స్థలములలో సంయుక్త మగుటంజేసి యట రవర్ణమునత్వమున కిత్వము రాకుండుట కై 'యసంయుక్త' మనువిశేషణ ముచితముగాఁ గూర్పఁబడినది.

అసంయుక్తరవర్ణమునకు సైత మిత్వ మగుట తఱ చని చెప్పఁబడినది. దీనివలన 'నిరువురన్' ఇత్యాదులం దిత్వము లే దని సూత్రకర్త స్పష్టము చేసెను. దీనివలన ముగ్గురికి ఇత్యాదిరూపము లసాధువు లని నిర్ణయించిన ట్లయినది. సూరి సంఖ్యా

www.mohanpublications.com
వాచకములకు ద్వితీయాదులందలిరూపములు చూపలేదు. ఐనను ప్రౌఢ. చేసిన నిర్ణయము ననుసరించి 'ఒకరిని' అని ఒకశబ్దముపై నీయిత్వము గలదు. ద్విప్రభృతి సంఖ్యావాచకములం దీయిత్వము లేదు. ఇంక మిగిలినసర్వనామములలో అన్ని ప్రభృతులయెడను నీ,నా,తా,మన శబ్దములకు నీకార్యము ప్రసక్తియే లేదు. అట్టియెడఁ ద్రికమునకు నేకార్థమునకును మాత్రమే యీయిత్వ మగు నని ప్రౌఢ. మతము నెన్నవలెను. తత్త్వ. చాలచో ట్లన్నది. (168) అట్టియెడఁ ద్రికైకార్థకంబుల మీఁదియసంయుక్తరవర్ణంబున కని విస్పష్టముగనే సూత్రింపవచ్చును గదా.

'రవర్ణకం బనుటచే 88 సూత్రవిహితఱులకును ఇత్వప్రాప్తి లేదు. అందఱిన్ ఇత్యాదు లసాధువు (74) లన్నది కు.పం. ఱువర్ణమును జూపుట యనవసరము. రవర్ణమునకుఁ గదా యిది యిత్వము చెప్పును. 'రు'వర్ణమున కిత్త్వప్రాప్తియేలేదు.

సర్వ. 'రవర్ణ మనుటవలన లఘురేఫమే యుద్దిష్ట మయ్యెను. కావున నలఘు రేఫముయొక్క యత్వమున కిత్వము కలుగవలసినయవసరము లేదు. కలుగరాదు. అందఱన్, చూపఱన్, పగఱన్ మున్నగువాని నుదాహరణములుగా గ్రహింప వచ్చు' (370) నన్నది.

రవర్ణ మన్నను ఱవర్ణము గ్రహించుటలో నిబ్బంది లేదు. బాల.అచ్చి.12 సూత్రము సాధురేఫమును బఠించినను ఏఱు–ఏర్లు, నూఱు–నూర్లు ఇత్యాదులలో నలఘువునందు నక్కార్య మయినట్లే యిటఁ గూడ రవర్ణముచే ఱవర్ణము గ్రహించుట విరుద్ధము గాదు. కానీ సూత్రకర్త యిట న ట్లుద్దేశింపలే దనియే చెప్పవచ్చును. ఏ లన అందఱను ఇత్యాదులును సాధించుచు 'అంతవారు' అని విభాగించియు రురలకు ఱుఱ లగు నన్నాఁడు. అందఱకు ననియే యుదాహరించినాఁడు. వారు శబ్దమునందుఁ జూపుటచేతను ద్వితీయాదులం దట నిత్యమే యగుటచేతను అంత+వారిని అనుచో రివర్ణమే యుండును గాని రవర్ణ ముండదు. అట్టియెడల రురివర్ణంబులకు ఱుఱి వర్ణము లగు ననియే చెప్పియేయుండెడివాఁ డనుట యుక్తమే. తఱచు శబ్దముచే వికల్ప మంద మన్నను నట్టిరూప మీవ్యాకర్త యెచ్చట నుదాహరింపలేదు.

కానీ వఝులవా రిత్వ మగుటను నిరూపించిరి. 'అందఱి కని దానవబాధ దీర్చి కృతకృత్యుండై (బా.క.124. వ్యా.సం.స. 848) అందఱు మున్నగుస్థలములు నాల్గింటియందే 'ఇత్వము' కన్పట్టుచున్నది. అందఱిచో – అందఱిచేతన్ – ఇందఱిన్'

www.mohanpublications.com
(వ్యా.సం.స.854) దీని నుపేక్షింప నక్కఱ లేదు. వఝులవా రిట్లు ఇరువురిని ఇత్యాదిగా నిత్యము లే దని స్పష్టము చేసిరి. లోకవ్యవహారమునందుఁ గలదు.

అందఱిని ఇత్యాదిగా నిత్యము ప్రయోగములందుఁ గ్వాచిత్క మని గుర్తింప దగును. అట్టిరూపములు ప్రౌఢ.కు సమ్మతములు గావు. కావునఁ బైరీతిని విస్పష్టముగనే సూత్రింపవచ్చును.

సర్వ. 'ప్రౌఢవ్యాకర్త ఇచ్చుటిరవర్ణమును రవర్ణక మనుట సరి కాదు. సూరి 'ల'కారమును ద్వితీయాదులకు ఆగమముగా విధించెను. దానిస్థానమున వచ్చున దగుటచే రవర్ణము కూడ ఆగమమే కావలయు (370) నన్నది. సూరి దీని నాగమముగనే విధించినను నిది విభక్తుల కాగమ మవుటచే నాగమ మైనపిదప యదాగమన్యాయము ననుసరించి విభక్తిలవర్ణమే యవును. కావున వర్ణక మనుట సమర్థనీయము కాకపోదు. కానీ యనవసర మని మాత్రము చెప్పవచ్చును. సర్వ. ఇ ట్లిటఁ జెప్పియు శబ్ద.93 సూత్రమును సవరించుచు సూత్రమునందలి రువర్ణకశబ్దము నట్లె యుంచుట గమనింపవచ్చును. (375) రవర్ణక మనుట యనవసరము గావున నిట రవర్ణ మని పేర్కొనిన బాగుండు నని చెప్పవచ్చును.

సుబో. సూత్రమునందు రవర్ణకం బనుటకంటె రేఫం బనుట యుక్త మని యొక్క మార్పును చెప్పెను (122) (రేఫంబున కత్వంబున కనుటకంటె రవర్ణంబున కిత్వం బగు నన్నను నొప్పును) ఇట్టియెడలఁ బర్యాయమ కావున నె ట్లున్నను నిబ్బంది లేదు)

## త్రికము - పూజ్యార్థకరూపములు

**56. ఆ ఈ ఏ శబ్దములకుఁ బూజ్యతయందు మహదేకవచనంబున దవర్ణాగమంబును, దానిదీర్ఘంబునకు వికల్పముగా హ్రస్వంబును, మహత్యేక వచనంబున వానికంటెం బరం బయిన అక, అప, అమ మొద లగుశబ్దముల తొలియకారమునకు లోపంబును, తుదియకారంబున కెకారాదేశంబు నగును.**

ఏకవచనంబున ననుసప్తమిచే నేకవచనము పర మగుచుండఁగా నని యర్థ మగును. మహదర్థమునం దేకవచనము పర మగుచుండఁగా ఆయీయేలకు – 'త'వర్ణ మాగమ మై, దీర్ఘమునకు వికల్పముగా హ్రస్వ మగును. ఆ+డుజ్ –

www.mohanpublications.com
అతఁడు. హ్రస్వము రానిపక్షమున–ఆతఁడు. ఇయ్యని మగాదులలోఁ జేరుటచే నత్వమున కుత్వము రాలేదు. తవర్ణాగమవిధానమునుబట్టి యుత్వము రా దన నవకాశము లేకపోలేదు. కాని మగాదులలోఁ జేర్చినఁ బ్రణాళిక యింకను సముచితముగా నుండును.

పూజ్యార్థకము లివి యేకవచనాంతములే యగు నను బాల.వివరణము (ఆచ్ఛి. 24) ననుసరించి వీనిపై బహువచన ముండదు.

మహత్యేకవనమునందుఁ ద్రికమునకుఁ బరముగా నున్న అక, అప, అమ యనువానిలోనితొలియకారము లోపించి, ఆ+అక = ఆక యనురీతి గాఁగాఁ జివరియత్వమున కెత్వ మై ఆకె యిత్యాదు లవును.

సూత్రకర్తవివరణమునందు ఆ+అక+ఎ అనురీతిగనె యెల్లెడఁ జూపెను. దీనిం గూర్చి సుబో. వివరణమునఁ గూడినగుఱుతు (+) ఎకారము ఆగమ మగునపుడే సరిపడును. ఆదేశమునకు సరిపడదు. ఇచట ఏకారము ఆదేశము కాని ఆగమము కాదు. 'ఎ' కు ముం దున్నఆగుర్తు ప్రామాదిక (100) మన్నది. కానీ యీగుర్తును దొలఁగించి ఆ అక ఎ అనిచూపిన మాత్రాన 'ఎ' ఆదేశ మైన ట్లెట్లు చెప్పఁగలము. (ఆ అక=ఆక=ఆకె అనిచూపవలేను.) సూత్రకర్తయే సూత్రమునకు విరుద్ధముగాఁ జెప్పె ననక తప్పదు.

పరం బయిన అక, అప యనుశబ్దంబుల యనుచున్నదే కాని యీసూత్రము పర మగుటను విధించుట లేదు. కాఁగా 'పరం బయిన' అన్నసామర్థ్యముననే త్రికమునకు మహత్యర్థమున అక, అప, అమ యనునవి పరముగాఁ జేరు నని గ్రహింపఁదగును. ఏకవచనము పర మగుచుండఁగాఁ బ్రాతిపదిక కవి పరముగా నుండవలె నన్న నివి యనుప్రయుక్తము లైన వని యెంచఁదగును.

శ.ర. ఆకె. ద్వ. స. ప. ఆకె. ఈకె. ఏకె, ఎవతి, ఒకతె ఇత్యాదులలో ఎకారము ఆదేశముగా వచ్చె నని యెఱుంగున దన్నది. ద్వ – అనఁగా దేశ్యమును, వైకృతమును మిశ్ర మైనపదము (సంజ్ఞావివరణపట్టిక). ఆ – దేశ్యము. అప. వైకృతము. ఇ ట్లవి రెండును గలిసి యిది యేర్పడినది. ఆపె, ఆమె, శ.ర. అని మిగిలినవాని నిట్లె దేశ్యవైకృతమిశ్రములుగాఁ బేర్కొనెను. (దీనింబట్టి అపాదులు పదములై యివి సమాసము లైనవలెనా యని యనుమానము. ఆఈఏలు అక,

www.mohanpublications.com
అప, అమ యనుస్త్రీవాచకములతో సమసించి మహత్యర్థకము లవుట చరిత్రాను గుణము కావచ్చును. కానీ యీయది శాస్త్రానుగుణము మాత్రము కానేరదు. అనుప్రయుక్తము లగు నని యేని కనీసము చెప్పవలె) ఇట సూత్రకర్త కట్టి యభిప్రాయమే కల దనవచ్చును)

తత్త్వ. 'ఆ ఈ ఏ శబ్దములు మహతీవాచకము లగునపుడు ఏకవచనమున అక, అప, అమ యనుశబ్దములు నిత్యముగా వానిపైఁ జేరి ఆయమ, ఈయమ ఏయమ మున్నగురీతి నగుట తెనుఁగుభాషయందు సహజ (135) మన్నది. అనఁగా నాకార్యమును విధింప నక్కఱ లే దని యభిప్రాయమా? అది సరి కాదు. ఆ ఈ ఏలకు విభక్తిపరకతలో అకాదులు పర మగుట భాషకు సహజ మేమో కాని, శాస్త్రమునకు కాదు. పైఁగా మహతీవాచక మగునపు డకాదులు చేరుట సహజ మని నిత్య మైయున్నయెడల అది, ఇది, ఎది యిత్యాదులును మహతీవాచకములుగా భాషయం దుండుట యసహజ మని చెప్పవలసి యుండు. (ఆయన, ఈయన – ఇత్యాదిగా మహదర్థమునం దుండుట యిట స్మరింపఁ దగును.) సూత్రకర్తయే పూజ్యతయం దనెను. పూజ్యతార్థము వివక్షింపకున్న (వివరింపఁబడినను) అకాదులతో నీరూపములు లే వనియే సూత్రకర్తమతమును గ్రహింపవలెను. చిన్నది – చిన్నదాన యిత్యాదులును గలవు. అకాదులు సహజముగా నిత్యముగాఁ జేరినవానియెడనే సూత్రకర్త యిక్కార్యమును విధించె నని తత్త్వ. సమన్వయించినది. (135) అట్టియెడల నిక్కార్యము నిత్యముగనే విధింపఁబడినది. కావున ఆకె యనురీతిరూపములే యవును గాని 'ఆయక –' ఇత్యాదిరూపము లుండ వని దీనివలన నిర్ణయింపవలసివచ్చును. అట్లు సహజ మైనరూపములనే వ్యాకర్త వారించెనా?

ఏకవచనమునఁ బ్రకృతి కనుప్రయుక్తముగాఁ దలంచి యిక్కార్యమును బ్రవర్తింపఁజేసినచోఁ ద్రికమునకు మహత్యర్థమునఁ బూజలో ఆకె ఇత్యాదు లవు ననియు ఆయక ఇత్యాదులు సమాసము లనియు సమర్థించుకొనుట కవకాశ ముండును. లేనిచో 'అ' కారలోపము నెత్వ మనుకార్యములు వికల్ప మని యేని చెప్పవలసియుండును. (సర్వ. 343)

కాఁగాఁ దత్త్వ.వివరణ ముచితముగా లే దనక తప్పదు. అందుచేఁ బైని

www.mohanpublications.com
బేర్కొన్నట్లు ప్రాతిపదికముల కనుప్రయుక్తము లగు ననియే సూత్రకర్తృమతముగా గుర్తింపఁదగును.

అట్లే యంగీకరించినను నీప్రక్రియ శాస్త్రోచితముగా లే దనక తప్పదు. 'అక' అనుదాని ననుప్రయుక్తము చేసినపు డది య ట్లున్నచోఁ బ్రయోజనవంతము కాఁగలదు. కాని అక – లో 'అ' లోపించుచున్నది. క – 'కె' యగుచున్నది. 'కె' అనుదానిని సాధించుటకు 'అక' అనుదానిని గ్రహించుటవలనఁ బ్రక్రియాభారమె కానీ ప్రయోజనము లేదు.

కాఁగా సూరి ఆం.శ.శా.లోఁ బేర్కొన్నట్లు 'స్త్రీత్వంబును (మ) మెపెకె లగు' ననురీతిగా విధించుకొనుటయే శాస్త్రోచిత మగుమార్గ మని నిర్ణయింపఁదగును. (సర్వ.343)

ఆఈఏశబ్దములకు నని వీనిని బ్రత్యేకముగా నిర్దేశించుటవలన నిటఁ బ్రయోజనము లేదు. కావునఁ ద్రికంబున కనవచ్చును.

సూత్రమున మహదేకవచన–మహత్యేకవచనమున నని చెప్పఁబడినది. వచనము మహదర్థక మని గాని, యమహదర్థక మని గాని చెప్పుటకంటెఁ బ్రాతిపదికమును గూర్చి యట్లు చెప్పఁదగును. కావున 'మహదర్థంబునఁ బూజ్యతయం దేకవచనమున, మహత్యర్థంబున నేకవచనంబున' ననురీతిగా జెప్పిన బాగుండెడిది.

'ఏకవచనంబున' ననుటచే బహువచనంబు పరం బగునపు డీకార్యములు రావు. మఱి యపుడు రూపము లె ట్లుండును? అట్టియెడల శబ్ద.53 సిద్ధము లగురూపములే యవు నని గ్రహింపఁదగును.

| | | |
|---|---|---|
| అతఁడు | ఇతఁడు | ఎతఁడు |
| వాఁడు, వారు | వీఁడు, వీరు | వేఁడు,ఏఁడు– వేరు, ఏరు |
| ఆమె మొ. | ఈమె మొ. | ఏమె మొ. |

వాఁడు ఇత్యాదులు సైతము పూజ్యార్థకము లగుట వఝులవారు నిరూపించిరి. వీఁడె ద్రోణుఁడు, వేఁడు రాముఁడు (వ్యా.సం.స.859) కాఁగా అతఁడు ఇత్యాదులు కేవలము పూజ్యార్థకములు గాఁగా వాఁడు ఇత్యాదులు పూజ్యార్థమునందు సైతము గల వని చెప్పఁదగును.

www.mohanpublications.com

సూత్రము నీతఁడు స్పష్టతకై విభాగించి చెప్పిన బాగుండెడిది.

'మహత్త్వంబు నం ద్రికంబునకుం బూజ్యతయం దేకవచనంబున దగాగమం బగు నగుచో దీర్ఘంబునకు హ్రస్వంబు వైకల్పికంబు'.

'మహతియం దట్టిచో కెపెమె లగు' నని సూత్రింపఁదగును. ఇటఁ ద్రికమునకు వకారము పూర్వాగమ మగుట లేదు. దానిం గూర్చి సూత్రకర్త ప్రస్తావింపలేదు. వుట్టునకు మాఱుగా దగాగమం బనఁదగు నేమో. 'వుడాదికంబు తత్సమానాధికరణంబులం గలుగదు' (శ.ల.సం. 3.175) అనుసూరిలక్షణము మిక్కిలి ప్రయోజనవంత మై యాయంశము స్పష్టము చేయుచున్నది.

## ఏవాఁడు - ఆయది

**54. కొన్నియెడల మహదర్థంబున నేశబ్దంబునకు వాఁడువారును అమహదర్థంబునం ద్రికంబున కదియవులును స్వార్థంబున నేకబహువచనంబులం గ్రమంబుగ ననుప్రయుక్తంబు లగు.**

ఏశబ్దమునకు మహదర్థమున నేకవచనమున వాఁడు, బహువచనమున వారు స్వార్థమున ననుప్రయుక్తము లగును. ఏవాఁడు, ఏవారు.

అమహదర్థమునందుఁ ద్రికమునకు నేకవచనమున– అది, బహువచనమున– అవి, స్వార్థమున ననుప్రయుక్తము లగును. అయది, ఈయది, ఏయది మొ.

'ఏకబహువచనంబులన్' అనుటచే నీయనుప్రయోగ మన్నివిభక్తులయందు నవు నని తెలియవచ్చును. ఏవానిని, ఆదానిచేత నిత్యాదులు. (బాల.ఆచ్ఛి.27) అట్టియెడలఁ బ్రథమాంతరూపముల ననుప్రయుక్తము చేయు టేల? ద్వితీయాది విభక్తులలో ఏవారు+ను అనుచో ఏవారిని అని యగు టెట్లు? రవర్ణమునకుఁ గదా 90 సూత్ర మిత్వమును జెప్పినది. ఆయది+చేత=ఆదానిచేత నని యె ట్లగును?

ఇటఁ దత్త్వ. 'వాఁడు వారు అనునవి యనుప్రయుక్తము లగు ననుటచే మిగిలినవిభక్త్యర్థములను వివక్షించునపుడు తత్తద్విభక్త్యంతము లగుతచ్ఛబ్దరూపము లనుప్రయుక్తము లగు ననియుఁ దెలియఁదగు' (133) నన్నది. ఈయర్థ మవసరమే,

www.mohanpublications.com
యైనను వాఁడు, వారు అనునవి చెప్పుటవలనఁ దత్తద్విభక్త్యంతములు చేరు నని యర్థము చేయుటకు సూత్ర మవకాశ మీయదు.

ఈసూత్రకర్తయే పూర్వసూత్రమునొద్ద 'అనుప్రయుక్తంబు లగునపుడు వీనికి రూపంబు లిట్ల యగు. చూ. మీఁదు' అనెను. దానిచే ననుప్రయుక్త మగునది 'ఆ'శబ్దమే కాని వాఁడు, వారు ఇత్యాదిగా విభక్త్యంతము గా దేమో యని యనుమానింపవలసియున్నది. ఆశబ్ద మనుప్రయుక్తము గాఁగా, వకారము పూర్వాగమ మగుట పూర్వసూత్రసిద్ధ మగును. అట మీఁదుసూత్రము చూడు మనెను గాని మీఁదుసూత్రమున వాఁడు, వారు, అది, యవులే యనుప్రయోగము చేయుచున్నాఁడు. కాఁగాఁ బూర్వసూత్రవివరణము ననుసరించి యీసూత్ర స్థలమందలి వాఁడు, వారు ఇత్యాదులు తచ్ఛబ్దమునకుఁ బర్యాయముగాఁ బ్రయుక్తము లైన వనఁదగును.

అట్టియెడల మహదర్థమున వాఁడు, వారు, అమహదర్థమున అది, అవి, వచ్చు నని చెప్ప నక్కఱయే లేదు. ఆయాయర్థములందుఁ దచ్ఛబ్దమున కట్టి రూపములే యవును గావునఁ దచ్ఛబ్ద మనుప్రయుక్త మగుటయే విశేషము.

ఇటఁ దత్త్వ. 'వాఁడు, వారు, అది, అవి, అనునవి యనుప్రయుక్తము లగు ననుటకు బదులు మహద్వాచకతచ్ఛబ్దమును నమహద్వాచకతచ్ఛబ్దంబును ననుప్రయుక్తం బగు నని యుండఁదగును. మహదర్థంబున నీశబ్దంబునకును నమహదర్థంబునఁ ద్రికంబునకును దచ్ఛబ్దం బనుప్రయుక్తం బగు నని సూత్రించినఁ జాలు (133) నని రెండు మార్పులు ప్రతిపాదించినది. ఇందు మొదటిమా ర్పనవసరము. రెండవది కొంత నయము. కానీ సూత్రమున సూత్రకర్త కొన్నియెడల ననుదళమును బ్రయోజనవంతముగనే యుంచెను. లేనిచోఁ దత్త్వ. ప్రతిపాదించిన సూత్రము ననుసరించి యేశబ్దమునకు మహదర్థమున ఎవ్వాడు అనురీతిరూపమే కాని వేఁడు, ఏఁడు అనురీతిరూపము లుండ వీలు లేదు. అట్లే అది, అవి యనువానికి నవకాశ ముండవలెను గదా. కావున నీయనుప్రయోగము సార్వత్రికము కాకుండఁ జూడవలెను.

కాఁబట్టి కొన్నియెడల ననుదళ మవసర మయియున్నది. మహదర్థంబున నేశబ్దంబునకు నమహదర్థంబునం ద్రికంబునకును విభక్తి పరం బగునపుడు కొన్నియెడలఁ దచ్ఛబ్దం బనుప్రయుక్తం బగు' నని సూత్రింపఁదగు ననుట

www.mohanpublications.com
యుచితము. తచ్ఛబ్దమునే యనుప్రయోగము చేయుటవలన ఏవారలు, ఏవాండ్రు, ఇత్యాదులకును నవకాశము గల్గును.

'అనుప్రయోగము వచ్చినను నర్థమున నేమియు మార్పు లే దని తెల్పుటకై స్వార్థంబునన్ అని సూత్రమునం జెప్పఁబడెను (133) అన్నది తత్త్వ. ఇది యొక ప్రయోజనమె యైనపుడు తాను సవరించినసూత్రమునం దీదళ మేల తొలఁగించెనో వ్యాఖ్య స్పష్టము చేయలేదు.

అయినను 'స్వార్థంబునన్' అనుపద మవసరము గాదు. అనుప్రయుక్త మయిన దనుటచేతనే విశేషార్థమునం దుండ దని స్పష్టము. అర్థవిశేషమును నిర్దేశింపకయే యనుప్రయోగమును జెప్పినతావు లెల్ల నిట్టివే. ధాతుజవిశేషణములకు విభక్తి వివక్షించునపుడు సూరి చెప్పినతచ్ఛబ్దానుప్రయోగ మిట్టిదే కదా. కావున 'స్వార్థంబున' ననుదళము లేకుండుటవలన నెట్టినష్టమును లేదు.

సూరియు నవ్వాఁడు, ఇవ్వాఁడు అనురీతివానిం జూపలేదు. అట్టివి సమాసములనం దగు. ఎవ్వఁడు, ఎవఁడు అనురీతివాని ననుసరించి మహదర్థమున ఏ శబ్దమునకు మాత్రమే తచ్ఛబ్దానుప్రయోగమును బ్రౌఢవ్యాకర్తయుఁ జెప్పుట సూరిసమ్మతము.

## ఎవ్వఁడు

**55. ఇట నే హ్రస్వం బగు. అగుచో వాదీర్ఘంబునకు హ్రస్వంబును ద్విత్వంబునకు లోపంబును విభాష నగు.**

ఇట ననఁగా ననుప్రయుక్త మగుతచ్ఛబ్దము పర మగుచుండఁగా నని యర్థము. అపు దేశబ్దమునకు హ్రస్వము వచ్చి, వాక్షరమునందలిదీర్ఘమునకు హ్రస్వము విభాషగా నగును. ద్విత్వంబునకు విభాషగా లోపమును వచ్చును.

ఏవాఁ డనురీతిస్థలమున బాల. సమా. 14చే త్రికమునీఁదిహల్లునకు ద్విత్వమై 'ద్విరుక్తం బగుహల్లు పరం బగునపు' డను బాల.సమా. 13 సూ.చే ముందటి దీర్ఘమునకు హ్రస్వము రాఁగా, ఎవ్వాఁడు అని యగును. ఈసూత్రముచే వాక్షరమున హ్రస్వము రాఁగా, ఎవ్వఁడు. విభాష గావున రాకున్న, ఎవ్వాఁడు అనియు నుండును.

www.mohanpublications.com
ద్విత్వమునకు లోపమును విభాష గావున ద్విత్వము లోపించిన 'ఎవఁడు' అనియు లోపింప కున్న 'ఎవ్వఁడు' అనియు నవును.

ఎవఁడు, ఎవరు అనురూపములసిద్ధికై ప్రకృతసూత్ర మని (60) కు.పం. పేర్కొన్నది. (సుబో. 99) బాల.సమా. 14,13 సూత్రములచేతనే ఎవ్వఁడు, ఎవ్వరు అనురూపము లగు నన్న సుబో. అభిప్రాయము (99) సరి కాదు. వాని ననుసరించి ద్విరుక్త మగుహల్లు పరముగా నున్న(యాచ్ఛిక)దీర్ఘమునకే కదా హ్రస్వము. వాక్షరమున హ్రస్వ మెట్లు? కావున ఎవ్వఁడు, ఎవ్వ రనురీతిరూపములకును నీసూత్రము ప్రసక్త మైయున్నది.

కానీ యీదీర్ఘమునకు హ్రస్వమును, ద్విత్వమునకు లోపమును, బాల.చే సాధించుకొనుట కవకాశము లేకపోలేదు. ఆరాటాదులలోఁ జేర్చుకొన్న బాల.ప్రకీ. 11 సూ.చేఁ బ్రథమేతర మగువాదీర్ఘమునకు హ్రస్వము వచ్చి, ఎవ్వఁడు (ఎవ్వాఁడు) అనురీతివి సిద్ధించును. ఎవ్వఁడు అనురీతివాని నక్కటాదులలోఁ జేర్చుకొన్న వైభాషిక మగుజడ్డలోపముతో ఎవఁడు అనురీతివి గూడ సిద్ధించును. హ్రస్వ ముండి ద్విత్వము లోపించుటను గూర్చినవిరోధ మేమియును లేదు. సూరియే అక్కటాదులలో 'అచ్చొటు' ఇత్యాదులను జూపెను గదా. (బా.ప్రకీ. 8)

అయినను నీసర్వనామశబ్దములప్రక్రియను బ్రత్యేకముగా నిరూపింపఁదలఁచినాఁడు గావున (సూరి యాప్రకీర్ణసూత్రములయొద్ద నీరూపములను జూపలేదనునభిప్రాయముతో నేని) ప్రౌఢ. ఇట్లు వీనిప్రక్రియను బేర్కొనె నని యూహింపఁదగును.

కానీ యీసూత్రనిర్మాణమును సముచితముగాఁ గానరాదు. తత్త్వ. 'ఇట నే హ్రస్వం బగు నని ప్రత్యేకవాక్యముగ నున్నది. ఇట్లు భిన్నవాక్యమున నున్నందున విభాషాపద మీహ్రస్వవిధాయకవాక్యమున కన్వయింపదు. అ ట్లయినచో ఏవాఁడు మున్నగురూపములు సిద్ధింప' (134) వనుట యుక్తమే. ఇంకను 'ఎవాఁడు' అనురీతియపరూపములను సైత మీసూత్రము సాధించుచున్న దనవలసియున్నది.

ఈవ్యాకర్త ద్విత్వమునకు లోపము చెప్పెను. కాని ద్విత్వమును విధింపలేదు. ఇంతకు మున్ను సూత్రమువద్ద ఎవ్వాఁ డని యుదాహరించియు నుండెను. అమహదర్థస్థలమునను అయ్యదీత్యాదులలో ద్విత్వహ్రస్వములు విహితములు గావు.

www.mohanpublications.com
కాఁగా బాల.సమా. 14–13 సూత్రములచేతనే యయ్యది, ఎవ్వాఁడు ఇత్యాదులందు ద్విత్వము లవుచున్న వనవలెను. అట్టియెడల విభాషగ నేని ఏశబ్దమునకు హ్రస్వమును విధింపవలసినయవసరము లేదు. అయ్యదీత్యాదులందువలెనే హ్రస్వమును, ద్విత్వముతోపాటు బాల.చేతనే సిద్ధించును. (తత్త్వ. 134)

పిదపఁ దత్త్వ. యి ట్లన్నది. 'వాదీర్ఘమునకు హ్రస్వంబును, ద్విత్వంబునకు లోపంబును విభాష నగు ననుటచే ద్విత్వహ్రస్వములు సన్నియోగశిష్టము లయి వచ్చుట గాని రాకపోవుట గాని రెండును నొక్కసారియే జరుగును. రెండును బ్రాప్తించినచో ఎవఁడు అనియు రానిచో నెవ్వాఁ డనియు రూపములను జెందును ఎవ్వఁ డనురూపము సిద్ధింపదు. (134) ఇది యుక్తమే.

ఇట్లు సన్నియోగశిష్టము లని కాక శబ్ద.50 మున్నగుసూత్రములందు వైకల్పికపదమువలె నిటఁ గూడ విభాషాపదమును రెండింటి కన్వయింపవచ్చును. అనఁగా ఏకు హ్రస్వ మగుచో వాదీర్ఘమునకు హ్రస్వము విభాష నగును. ఎవ్వాఁడు, ఎవ్వఁడు. ఏకు హ్రస్వ మగుచో ద్విత్వమునకు లోపమును విభాష నగును. ఎవఁడు అనియు నీపక్షమున సిద్ధించును గాని 'ఏ'కు హ్రస్వము వచ్చి, 'వా'కు హ్రస్వము రాని, ఎవ్వాఁడు అనుస్థలములందు సయిత మీప్రత్యేకాన్వయపక్షమున ద్విత్వలోప మై, 'ఎవాఁడు' అనురీతిరూపములు నేర్పడవలసియున్నది. అట్టి ప్రయోగము లుండవు. కాఁగా నీయన్వయపక్షమున నసాధురూపము సాధు వనవలసివచ్చుచున్నది (సర్వ. 341) దానిని వారింపవలయు నన్న వాదీర్ఘమునకును హ్రస్వము వచ్చినపుడు మాత్రమే ద్విత్వమునకు లోప మగు నని చెప్పవలసియున్నది.

కావునఁ బ్రస్తుతసూత్రరచనము సముచితముగా లే దనక తప్పదు. ఇది యచ్చుపొరపాటువలన నేర్పడిన దనుట (తత్త్వ. 124) నమ్మ శక్యముగా లేదు. కు.పం. మొదలుకొని వ్యాఖ్య లెల్ల నీపాఠమునే చూపినవి. మొదటిముద్రణమును జూచిన సుబో. సయిత మిది యచ్చుపొరపాటుగాఁ బేర్కొనలేదు.

కాఁగాఁ దత్త్వ. 'ఇట నే హ్రస్వం బగుచో వాదీర్ఘంబునకు హ్రస్వంబు నగు అగుచో ద్విత్వంబునకు లోపంబు విభాష నగు' ననురీతి నూహించుట యుక్తమే. సూత్రకర్త సూత్రము నిట్లె చెప్పియుండవలసినది.

www.mohanpublications.com

## అది - అవి అమహద్రూపాలు

**58. త్రికంబున కమహదర్థంబునం బ్రథమైనవచనబహువచనంబులం గ్రమంబుగ దివి వర్ణకంబు లగు.**

ఆఈఏ యనువానికి నమహదర్థమునందుఁ బ్రథమైకవచనమున 'ది' వర్ణకమును బ్రథమాబహువచనమున 'వి' వర్ణకము నగు నని యర్థము.

ఇటఁ దత్త్వ. 'ఆఈఏశబ్దములకుఁ బ్రథమైకత్వమున మహద్వాచకము కానందున డుజును, అకారాంతము (అదంతము) కానందున మువర్ణకమును, ఉకారాంతము కానందున వువర్ణకమును గూడఁ బ్రాప్తింపకయుండఁగా 'ది' అనుదానిని, బహుత్వమున 'లు' అనునది ప్రాప్తించుచుండఁగా దాని కపవాదముగా 'వి' అనుదాని నీసూత్రము విధించె నని తెలియఁదగు' (136) నన్నది.

ఆచ్ఛికశబ్దము లెల్లం దఱుచుగ స్త్రీసమక్లీబసమ(పుంలింగతుల్య)ములు. కాఁగా, సూరి ఆచ్ఛి. 2సూత్రమునొద్ద చేసినవివరణము ననుసరించి యాచ్ఛికములకు వువర్ణకప్రాప్తికే యవకాశము లేదు. కావున నుకారాంతము లైనను నాచ్ఛికశబ్ద ములకు వువర్ణకము రాదు. సూత్రాంధ్రమున 'క్వాప్యాచ్ఛికస్య వుః' అని చెప్పెఁ గాని యుదాహరింపలేదు. బాలవ్యాకరణమున నాచ్ఛికములకు 'వు'ప్రాప్తి కవకాశమే యీయలేదు. ఇంక డుజు రావలె నన్న మహ త్తగుటమాత్రమే చాలదు. పుంలింగతుల్యమును గావలె. వ్యాఖ్య పేర్కొన్నట్లు మహత్తు గాదు గాన డుజు రా దనుట యుక్తమె. అమహత్తు గావున ముఙర్ణకముప్రసక్తి తేవచ్చును ఆఈఏలకు మువర్ణకమును రా దన్న దీవ్యాఖ్య. ఎందుల కన నకారాంతము గాదు గాబట్టి. అట్లు చూచినను ఈఏలకు రాకున్నను ఆశబ్దమునకు మువర్ణకము ప్రాప్తింపదా? అకారాంత మన్నది వ్యాఖ్య. కాని, సూరి యదంతము లనియే చెప్పెను. అకారాంత (ఆ) మన్నను, ఇది యదంతము కాదు. కావున మువర్ణకము ప్రాప్తింపదు. ప్రాప్తించుచుండఁగా 'లు'కు అపవాదముగా 'వి' చెప్పఁబడి, ప్రాప్తింపక పోవుచుండఁ గా 'ది' చెప్పె. స్పష్టతకై యీవ్యాఖ్య యిట్లు వివరించియుండవచ్చును. వ్యాఖ్యానము స్పష్టీకరించుటకే కదా.

దివి వర్ణకము లనుటచే నిట నివియే ఏకవచనబహువచము లని స్పష్ట మగుచున్నది. 'ఏకబహువచనంబులన్' అనుసప్తమ్యర్థకద్వితీయాప్రయోగముకంటె

www.mohanpublications.com
'నేకబహువచనంబులకు' నని చెప్పిన బాగుండెడి దని తోఁచుచున్నది. 'ప్రథమయం దేకత్వబహుత్వములందు దివివర్ణకము లగు' నని సూత్రకర్తతాత్పర్యము గావచ్చును. క్రమంబుగ ననుదళము సూత్రమున స్పష్టతకయి చేర్పఁబడినది. అది లేకున్నను యథాక్రమాన్వయముతో నేకవచనమునకు దిప్రత్యయమును, బహువచనమునకు విప్రత్యయమును నగుటలో నిబ్బంది లేదు.

'అమహదర్థంబునం ద్రికంబునకు దివివర్ణకంబు లగు' నన్నఁజాలును. ఇట సూత్రములలో ఏది, ఏవి యనువానితోపాటు ఎది, ఎవి యనునవియుఁ జూపఁ దగు నని సర్వ. (344) తలంపగా, సుగమ. మూలగ్రంథమునఁ జేర్చియే చూపినది (80). అది యుక్తము గావచ్చును. కాని గ్రంథకర్త చెప్పనివానిని వానిగ్రంథములో నితరులు దూర్చు టెట్లు?

**57. ఆఈ శబ్దములును ఏ శబ్దమును నమహదర్థంబునం బ్రథమావిభక్తి పరం బగునపుడు నిత్యముగాను వైకల్పికముగాను గ్రమంబున హ్రస్వంబు లగు.**

ప్రథమావిభక్తి యని సామాన్యముగాఁ జెప్పుటచే నేకబహువచనములలో నేది పర మైనను నీకార్య మగును. అపు డాయీలకు నిత్యముగా హ్రస్వ మగును. అది, ఇది. ఏశబ్దమునకు వైకల్పికముగా వచ్చును. ఏది, ఎది.

ఈహ్రస్వమును వ్యాకర్త ముందే సూత్రించి, దివివర్ణకములను దరువాత విధించెను. అయినను రెండుసూత్రములయందును నమహదర్థమునఁ, బ్రథమ యనునవి సమానముగా నున్నవి. స్పష్టతకై యట్లు చెప్పియుండును. కాని యవసరము గాదు. ఈసూత్రమును ముందు చెప్పినవాఁడు తరువాతిసూత్రమున 'అచ్చో నేకవచనబహువచనంబులకు దివివర్ణకంబు లగు' నన్నఁ జాలును. అచ్చో ననుదానికిఁ 'ద్రికమున కమహదర్థమునఁ బ్రథమావిభక్తియం' దని యర్థ మవును.

దివివర్ణకములనే ముందు విధించి హ్రస్వమును బిదపఁ జెప్పిన బాగుండెడి దేమో. తప్పనిసరి గాదు. ప్రస్తుతసూత్రమునందును గ్రమంబున ననుదళము ప్రయోజనవంతము గాదు. శబ్ద. 50 తద్ధి. 3 మొ. సూత్రములందుఁ గ్రమంబున ననుదళము లేకున్నను నిబ్బంది లేకపోవుట నిట స్మరింపఁదగును.

'దివివర్ణకంబులు పరంబు లగునపు డాయీలకు నిత్యంబుగా నేకు వైకల్పికంబుగా హ్రస్వం బగు' నని సూత్రించినఁ జాలెడిది.

www.mohanpublications.com

**59. హ్రస్వవ్యస్తత్రికంబుమీఁదిదివులకు ద్విత్వంబు నగు.**

హ్రస్వమును బొందినత్రికము విడిగా నున్నపుడు దానిపైని దివులకు ద్విత్వము వచ్చుటయుఁ గల దని యర్థము. అద్ది, ఎద్ది. 'ద్విత్వంబు నగు' ననుచోటి నుశబ్దముచే ద్విత్వము రానిరూపములును లక్షణసిద్ధము లగుచున్నవి. కావున అది, ఎది యనియు నుండును.

ఈసూత్రమునిర్మాణమును సమర్థముగా లేదు.

ఇందు హ్రస్వశబ్ద మేల? త్రికమునకు హ్రస్వము రానిచో ద్విత్వము వారించుట కింతకు ముందు సూత్ర మాయిాలకు హ్రస్వము నిత్యముగనే విధించినది. ఏ శబ్దమునకు మాత్రము వికల్పము. కావున ఏది, ఏవి యనుచో మాత్రము ద్విత్వము వారించుట సూత్రగతహ్రస్వపదమునకుఁ బ్రయోజన మనవలె.

ఏది యనుచో ద్విత్వము వచ్చు నన్న నేదేని నర్థము గలదా. ఏది యనుచో ద్విత్వము వచ్చు నన్నను ద్విరుక్తం బగు (బాల.సమా. 13) అనుసూత్రముచే ఏకు హ్రస్వ మయి మఱల నెద్ది యనియే యగును. కాని యేద్ది అని యపరూపము కావలసివచ్చు ననుభయము లేదు. ఎది – ఎద్ది యని యవుటచే మఱల నే+ది ఎద్ది అని సాధించు టే లని యుపేక్షించె నేమో. కానీ ఏది యనుచోఁ గూడ ద్విత్వము వచ్చు నన్న నెట్టియనర్థమును సంభవింపదు. కావున సూత్రమునందలి హ్రస్వశబ్దమును దొలఁగించినను నిబ్బంది లేదు. కావుననే సర్వ. 'వ్యస్తత్రికంబు మీఁది యని మొదలిడినఁ జాలు' నన్నది.(345) వ్యస్త మనుపదమువలని ప్రయోజనమును సూత్రకర్తయే వివరించెను. "ఇ ట్లనుటచే అయ్యదీత్యాదులందు ద్విత్వము గలుగ దని యూహింపవలయును.'

ఇట వ్యస్త మనుదానికి వ్యాఖ్యలు కొన్ని సమస్తము గానిది, యనఁగా సమాసగతము కానిది యనురీతిగనే యర్థము చేసినవి. (కు.పం. 62) సుబో.(101) (తత్త్వ. 137) సర్వ.(345) ఘం. స్పష్టముగఁ జెప్పలేదు.

అయ్యది ఇత్యాదులు సమాసము లైనరూపములుగాఁ జెప్పుట సంగతము కాదు. ఇట ఆశబ్దమునకు 'అది' యనునది లేదా తచ్ఛబ్ద (అ) మనుప్రయుక్త మైనది. ప్రాతిపదికమున కనుప్రయుక్తముగాఁ జెప్పుటచే 'ఆయది" సమాస మయినరూప మనుట సంగతము కాదు. 'ఆ' అనుదానికి తచ్ఛబ్దముతోఁ గర్మధారయ

www.mohanpublications.com
మైనదిగా అయ్యది యనురూపమును సమన్వయించుచోఁ దచ్ఛబ్దానుప్రయోగము విధించుట వ్యర్థము కాదా? ఆశబ్దమున కిది (స్వార్థమున) అనుప్రయుక్తముగాఁ జెప్పుటవలన ననుప్రయుక్తతచ్ఛబ్దాంతము ప్రాతిపదికమే యనవలసియున్నది. అది యన నేమర్థమో, ఆయది యన్నను నదియే కదా యర్థము. అనుప్రయుక్త మగునది తచ్ఛబ్దార్థక మగుచున్నదా? ఈయది, ఏయది యనుచోఁ దదర్థ మున్నదా? కావున అయ్య దీత్యాదులు సమాసము లనరాదు. ఇయ్యవి సమాసము లని సూత్రకర్తయుఁ బేర్కొనలేదు. కావున వ్యస్తశబ్దమునకు సమాసమునందు లేనిదే యని యర్థము చేయరాదు. అ ట్లర్థము చేసిన, సమాసము కాకుండుటంజేసి యయ్య దీత్యాదులలో ద్విత్వము (దివులందు) రాక తప్పదు.

అయిన సూత్రమందలివ్యస్తపదమునర్థ మేమి? అనఁగా వేఱుచేయఁబడి యున్నది. విడిగా నున్నది, భిన్నముగా నున్న దనురీతిగా (శ.ర.) మాత్రమే గ్రహింపవలె. వ్యస్త – వ్యాకలే – వ్యాప్తే – విభక్తే చ – సమస్తపదభిన్నే చ. (శబ్దస్తో.) అనుట ననుసరించి విభక్తము, పృథక్కృతము (శబ్దస్తో.) అనురీతిగాఁ బ్రత్యేకముగాఁ బ్రయుక్త మయిన దని యర్థము చేయఁదగును. దాని ననుసరించి యయ్యది ఇత్యాదులందలి'యది'శబ్ద మనుప్రయుక్తముగా వే ఱొకదాని కవయవముగాఁ బ్రయుక్త మయినదే కాని, ప్రత్యేకముగాఁ బ్రయుక్తము గాదు గాన నట దివులందు ద్విత్వము లే దని యభిప్రాయము. దీనివలననే 'ఇంటిది' మున్నగుసమాసములందును 'వచ్చినది, రానివి' మొద లగుసమాసములు కానిస్థలములయందును దచ్ఛబ్దము ప్రత్యేకప్రయుక్తము గాదు కావున ద్విత్వము లే దనవచ్చును. వచ్చినది, వచ్చినవి యిత్యాదులు సమాసములు గావు గదా. (చూ.ఇందు.తద్ధి.2) వచ్చినది అనుచో విభక్తివివక్షలో ధాతుజవిశేషణములకుఁ దచ్ఛబ్ద మనుప్రయుక్త మయినట్లే యిటఁ గూడఁ దచ్ఛబ్ద మనుప్రయుక్త మయినదే. కావున వానివలెనే యయ్యదీత్యాదులు సమాసములు గా వని గ్రహింపవలెను. ఇటఁ దత్త్వ.మాత్రము 'వ్యస్త – సమాసమును అనుప్రయోగమును గాని చెందక వ్యస్తములుగా నున్నట్టి' (137) అని యర్థము చేయుట యుక్తము.

కావున నిట వ్యస్తశబ్దము భిన్నార్థమునఁ బ్రయోజనవంత మైయున్న దనుట స్పష్టము. సూరియు అయ్యద్ది, వచ్చినద్ది, ఇంటిద్ది యనురీతివాని నెచ్చటను జూప లేదు. ఇట్టివి భాషలో నెచ్చటను నుండవు.

www.mohanpublications.com

'దివులకు ద్విత్వ మగు' ననుట సరి గా దన్నది తత్త్వ. 'దివులకు ద్విత్వ మనఁగా దివులలోనిదకారవకారములకు ద్విత్వ మని యర్థము చేయవలయును. అదిది అవివి అపరూపము లన్నమాట'. ఇది యుక్తమే. కావున 'దివులదవలకు ద్విత్వంబు నగు' ననుట యొప్పును. కాని ద్వితీయాదివిభక్తులం దెచ్చటను ద్రికమునకుఁ బైని దవలు కానరావు. కావున 'వ్యస్తత్రికంబుమీఁదిదవలకు ద్విత్వంబు నగు' నని సూత్రించినను నిర్దుష్టమే.

అస లీద్విత్వము విధింపవలయునా? ఎవ్వాఁడు, అయ్యది యనురీతిస్థలము లందలిద్విత్వమును నీవ్యాకర్త పేర్కొనలేదు. కావున బాల.సమా.13 సూత్రము చేతనే ద్విత్వ మవు నని గ్రహింపక తప్పదు. అట్టిద్విత్వము అది, అవి యనుచో మాత్రము రాదా?

ఎవ్వాఁడు అనుచో ననుప్రయుక్త మగుశబ్దమునందలిహల్లునకు ద్విత్వ మవుటచే త్రికంబుమీఁది (బాల.సమా.13) యనుసూత్రము సమాసములందే ద్విత్వము వచ్చుటను జెప్పునది కా దని యంగీకరింపవలెను. అట్టియెడల ఆ+ది, ఈ+ది యనుచోఁ గూడ నాసూత్రముచే ద్విత్వము గాదా? అనఁగా నిట ఆఈఏలకు హ్రస్వవిధానమువలన అది, ఇది, ఎది, (ఏది) యని యగుటవలనను, అయ్యదీత్యాదుల ద్విత్వము లేకుండుటయును ననుసరించి యీద్విత్వమును బ్రత్యేకముగా సూత్రించుట యుక్తమే యనియు నవసరమే యనియుఁ జెప్పఁదగును.

### 60. ద్వితీయైకవచనబహువచనంబులు రెంటను నివర్ణకం బగు.

'త్రికంబున కమహదర్థంబున' ననుదళముల నీసూత్రములోని కనువర్తింపఁ జేసికొనఁదగును. కాఁగా నమహదర్థమునఁ ద్రికమునకు ద్వితీయలో నేకబహువచనములు రెండింటియందును నివర్ణకము వచ్చును. ఆ+ని, ఈ+ని, శబ్ద. 53చే నేకత్వబహుత్వములలో దవలు పూర్వాగమములు కాఁగా, దాని, వీని, ఇత్యాదిగా నవును.

కానీ సూత్రకర్త దానిని, దీనిని ఇత్యాదిగా నివర్ణకము పైని మ ఱొకద్రుతమును జూపెను. ఆద్రుత మెక్కడిది? బాల.ప్రౌఢవ్యాకరణములనుబట్టి ద్వితీయపై నుగాగమము రాదు. తృతీయాదులకు నుగాగమం బగు నని బాల.తత్స.8 సూత్రము చెప్పినది. ద్వితీయకు నవు నని ప్రౌఢవ్యాకర్తయుఁ జెప్పలేదు. (తత్స.131) అనఁ

www.mohanpublications.com

గాc దత్త్వ. 'ఇది కళాపదము గాదు గావున ద్రుత మవు' నని (131) యొక మార్గమును బేర్కొన్నది. అది సరి గాదు. 'ద్రుతాంతము లైనపదములు ...' అనుసూరిసూత్రము ద్రుతప్రకృతికములను బేర్కొనునదే కాని ద్రుతప్రకృతికముల ద్రుతమును విధించునది కాదు. 'దాని' కళ కా దన్న 'ని' ప్రత్యయమే ద్రుత మగు ననవలె. అంతే కాని 'ను' అవుట యెట్లు? అ ట్లయినc ద్వితీయాదులలో నుగాగమ విధాన మేల? 'సూత్రకర్త యిట దానిన్ అనురీతిగా నిర్దేశించెను. కావున నుగాగమము చేయవలె' నన్నది. (80. ఇయ్యదియు సహజముగాc గానరాదు.)

ఇటc బ్రౌఢవ్యాకర్త చింతామణిమార్గము ననుసరించె నని తోcచుచున్నది. చింతామణియందు ద్రుతప్రకృతికములద్రుతము ప్రత్యేకముగా విధింపcబడుట సాధారణముగ లేదు. అందువలననే యట ద్రుతప్రకృతికములను బేర్కొన్న 'అన్యే ద్రుతప్రకృతయః' అనుద్రుతప్రకృతికములను బేర్కొన్నసూత్రముచేతనే ద్రుతప్రకృతికములద్రుతము సాధించుకొనcబడుచున్నది. రామునిన్ అనురీతిగా ద్వితీయాంతస్థలములను 'నన్యే ద్రుతప్రకృతయ' యని ద్రుత మాగమము చేయవలసినదే. ఏ లన సూరి నువర్ణకముతోపాటు నిగాగమమును జెప్పెను. కానీ చింతామణి ద్వితీయయందు న్యాగమమును జెప్పినది కాదు. 'ని రమో మహతా' మ్మని నివర్ణకమును మాత్రమే విధించెను. సూరిప్రక్రియలో ద్వితీయకు నుగాగమప్రసక్తి లేదు. కాని చింతామణియందుc దప్పదు. 'ని రమో మహతాం లు కృ స్యా' త్తని లోపము చెప్పుటయు నీయంశమును స్పష్టము చేయును. చింతామణిమార్గము ననుసరించినచో నిట ద్వితీయానివర్ణకముపై ద్రుత మాగమము కాcగలదు. ఇట్టిచింతామణ్యనుసరణము సంజ్ఞా. 4 సూత్రమునొద్ద గానవచ్చును. సూత్రకర్త యట నాగమాత్మక మైననువర్ణమునకు నన్నును అనునదియుc జూపెను. బాల. ననుసరించి యట నువర్ణ మాగమము గాదు. ద్వితీయావిభక్తిప్రత్యయమే యనవలసియుండు. అది యాగమ మనుటచే నీతc డటc జింతామణిమార్గావలంబి యయ్యె ననుట స్పష్టము. ఈవిధానమును దదనుసారమే. కావున బాల.కు. భిన్నముగాc జింతామణిమార్గములో నిట నివర్ణకముపై ద్రుత మాగమ మగు ననియే సూత్రకర్త తలంచె ననవలె.

చింతామణిమార్గమును మార్చుటలోc గ్రమబద్ధ మైన బాల.ప్రణాళికను విడిచి పుచ్చుట యుక్తము గాదు. (చూ.బా.సూ.) ద్వితీయకు నుగాగమ మగు నని

www.mohanpublications.com

తలంచుట సరి కాదు. కావున నివర్ణక మనక నిగాగమ మనఁదగు.

ఇట బహుత్వమున రావలసినలడాగమమునుగూర్చి సూత్రకర్త ప్రస్తావింపలేదని సర్వ. (345) పేర్కొన్నది.

కానీ యిటనే కాక తరువాతిసూత్రమునందును సూత్రకర్త లడాగమప్రసక్తి చేయకుండెను. నిశ్చయముగా నేమియుఁ జెప్పరాదు, కానీ చింతామణియందు 'మహతో నిలౌ టాదౌ' యని తృతీయాదివిభక్తిపరకతయందే లవర్ణాగమము చెప్పుటచేత ద్వితీయయం దాలవర్ణప్రసక్తి లేమి నిట ద్వితీయాప్రసంగమున లవర్ణమును గూర్చి ప్రస్తావింపకుంటకుఁ జింతామణి కారణ మని సమాధానము చెప్పుట కవకాశము మాత్రము కలదు.

ఈపక్షమునను సూరిప్రణాళిక సముచిత మైయుండుటంజేసి చింతామణి నుద్ధరింప నక్కఱ లేదు. కొంత చింతామణిప్రణాళికయుఁ గొంత బాలవ్యాకరణ పద్ధతియు ననుసరించుటవలనను సందేహములకుఁ దా వధిక మగుచున్నది.

కాఁగా నీసూత్రమును జెప్పకుండుటయే యుక్తము. ఇంక నీయంశము తరువాతిసూత్రమునఁ గలిపి చెప్పఁదగును.

ఈసూత్రమందలి 'రెంటను' ననుదళ మనవసరము. ఏకవచన బహువచనంబులన్ అనుటయు సముచితముగాఁ గానరాదు. అవసరమును గాదు. 'ద్వితీయకు' అన్నఁ జాలును.

**61. అయ్యది తృతీయాదివిభక్తులు పరంబు లగుచో నాగమంబుగా నగు.**

తృతీయాదివిభక్తులు పర మైనపు డమహదర్థమునఁ ద్రికమునకు 'ని' అనునది యాగమముగా వచ్చు నని యర్థము. దానిచేతన్, వానిచేతన్.

'తృతీయాదులందు' అనుటచే నేకబహువచనములు రెంటను నని యర్థము స్పష్టము. ఇదే పద్ధతినిబట్టి పూర్వసూత్రమున ద్వితీయకు నన్న సరిపోవును. కావున నేకబహువచనంబులు రెంట ననుట యనవసర మని యీవిధానమును బట్టియే నిశ్చయింపఁదగును.

ఇటఁ దత్వ. ఇందు 'ని' ఆగమము ప్రకృతికే యని చెప్పవలయును. ప్రత్యయమున కాగమ మన్నచో సమాసమున లోపింపవలసివచ్చును. దాని

www.mohanpublications.com
గుణములు (138) అన్నది. కానీ ప్రత్యయముల కాగమ మనుటకు వీలు లేదు. తృతీయాదివిభక్తులు పరంబు లగుచో ననుసూత్రమునుబట్టి తృతీయాదివిభక్తులు దేనికిఁ బరముగా నున్నవో దానికే యనఁగాఁ దృతీయాదివిభక్తులు పర మగుచుండఁగాఁ బూర్వమునం దున్నదానికి నాగమము చేయవలెను. (తృతీయాది) విభక్తులు ప్రకృతికే పరముగా నుండుటచే విధింపఁబడిన యాగమము ప్రకృతి కగు నని సూత్రమే చెప్పుచున్నది. మనము క్రొత్తగాఁ జెప్పుకొనవలసిన దేమియు గాదు. ఇంకను బ్రత్యయముల కాగమ మనుటకే సూత్రమునుబట్టి వీలు లేదు.

సూత్రమునం దయ్యది యనుట సరిగా లేదు. 'అయ్యది' యనుశబ్దము పూర్వసూత్రము విధించుచున్ననివర్ణకమును సంగ్రహించుచున్నది. కావునఁ దృతీయాదివిభక్తులు పరముగా నున్నపుడును నివర్ణకమే యాగమముగా వచ్చు నని చెప్పిన ట్లవుచున్నది. ప్రత్యయము నాగమముగాఁ జెప్పుట సరి కాదు గదా.

సూరి మువర్ణకమును వేఱుగను, ముగాగమును వేఱుగను ననఁగా వేఱు వర్ణములనుగా విధించెను. కావునఁ 'దృతీయాదులు పరం బగునపుడు నిగాగమం బగు' నన్నఁ జాలెడిది.

పూర్వసూత్రార్థమును గూడ నిందే కలిపి 'ఏకత్వబహుత్వంబుల ద్వితీయాది విభక్తులు పరంబు లగుచో నమహత్త్రికంబునకు నిగాగమం బగు' నని సర్వ. (347) ఒక సవరణము ప్రతిపాదించినది. త్రిక మమహదర్థము నన్నవి ప్రకరణ సిద్ధములు గావున 'ద్వితీయాదివిభక్తులు పరంబు లగుచో నిగాగమం బగు' నన్నఁ జాలును. ద్వితీయాదివిభక్తు లనుసామాన్యనిర్దేశముచేతనే యేకత్వ బహుత్వములు రెండింటియందును వచ్చును. కావున నేకత్వబహుత్వంబుల ననవలసిన యక్కఱయు లేదు.

సర్వ. సూత్ర మిట్లు చెప్పినచో "ఇప్పు డున్నలోపములు లేకపోయెడివి' (347) యన్నది. కాని తా నంతకు ముందు ప్రౌఢవ్యాకర్త యందుఁ జూపినలోపమే యిటఁ గూడఁ గలదు. 'ఏ యనునది ప్రౌఢవ్యాకర్తనుబట్టి ప్రత్యయమే కనుక దీనికి ముందు 'ల' ఆగమము గావచ్చును. దానిని వారించుప్రయత్నము కూడ వ్యాకర్త చేయలేదు (346) అన్న దీసర్వ. ద్వితీయాదు లివియును విభక్తులే గదా. మఱి యిట మాత్రము బహుత్వమున లాగమ మేల రాదు?

తత్త్వ. "బహువచనమున లడాగమమున కిది యపవాద' (138) మన్నది.

www.mohanpublications.com

ఈదృష్టితోనే సర్వ. లడాగమముం గూర్చి ప్రస్తావింపలే దనుకొంద మన్న ద్వితీయయందుఁ గలప్రసక్తి యితరములందు లేకపోవు టెట్లు? ద్వితీయాదు లనుచో ద్వితీయయం దేని ప్రసక్తమే కదా.

నిగాగమము లడాగమమున కపవాద మనుటయు సరి కాదు. నిగాగమము ప్రకృతి కవుచుండఁగా లడాగమము విభక్తి కవునది. నిగాగమ మైనను లడాగమ మవుటలో బాధ లేదు. కానీ చింతామణి 'ని' అనుదానితోపాటు 'ల' అనునాగమమును గూడఁ బ్రకృతికి విధించినది. 'మహతో నిలౌ విభక్తౌ టాదౌ' యనుచోట సప్తమిచే నిలలు ప్రకృతికే యవుచున్నవి. ప్రౌఢవ్యాకర్త యా యుద్దేశముతో లాగమమున కిది యపవాద మని తలఁచె నేమో. అందుకే విభక్తిలకారమునకు రేఫ మిత్యాదిగాఁ జెప్పక లులలకు రుర లిత్యాదిగాఁ జెప్పె నేమో యని యనుమానము.

అయినను నీలవర్ణాగమాభావము సర్వనామములలో మిగిలినవానికిని గలదు. మహదర్థమున సర్వనామములకు దాదాపుగా నన్నింటికి లాగమము గలదు. నీనాతాశబ్దములకు మాత్రము కానరాదు. 'అమహదర్థమున అన్ని ప్రభృతు లాఖును ద్విప్రభృతిసంఖ్యావాచకములును నేకవచనాంతములు'. (బాల. ఆచ్ఛి. 24) ఒక శబ్దమునకును నమహదర్థమున బహువచనము లే దని సూరి యటనే స్పష్టము చేసెను. కావున వానికి లడాగమప్రసక్తి లేదు. కాఁగా మిగిలినవి ఆ, ఈ, ఏ, నీ,నా,తా యనునవి. ఆఈఏల కమహదర్థమునను నీనాతాశబ్దముల కన్నియర్థము లందును లాగమము లేదు. మనశబ్దమునెడల మనచేత, మనలచేత ననుచో వికల్పముగాఁ గల దనియు, మనలను అనుచో నిత్య మనియు సూరి సూచనము. కాఁగా ఆఈఏలతోపాటు నీనాతాశబ్దములకు లవర్ణాగమము లేదు. కావున నదియుఁ (మనకు విభాష యవుటయు) బ్రత్యేకముగా సూత్రించుకొనఁదగును.

**62. అది యిది యెది యనువానికిఁ దృతీయాసప్తమ్యేకవచనంబులయందు దాన దీన దేన ననియు, వానిబహువచనంబులయందు వాన వీన వేన ననియు రూపము లగు.**

దానన్ – దానిచేత, దానియందు. వానన్ – వానిచేత, వానియందు. ఈ రూపములు బాలవ్యాకరణమున సూచింపఁబడలేదు. (తత్త్వ. 140) కానీ సూరి

www.mohanpublications.com
సూత్రాంధ్రమున 'దాన దీన దేన ఇతి రూపాణాం. కిం మానం ప్రణేతవ్య' మ్మని ప్రశ్నించికొని 'దాన దీన దేన నని తృతీయాసప్తములం జూపట్టెడు' నని ఆం.శ.శా.లో నిర్ణయించెను. బహువచనాంతము లిట విశేషము. 'అత్తు టాఙ్యో శ్చ? యని వి.వి. పేర్కొన్నది.

ఇటఁ దత్త్వ. 'త్రికమునకు సప్తమ్యేకవచనబహువచనములస్థానమున 'న' అను సప్తమీప్రత్యయమును, నయ్యది పర మగునపుడు 61 సూ.చేత వచ్చెడి 'ని' అనునాగమమును రాకుండుటను నిక్కడ విధించె నని తెలియనగు' (140) ననుట సరి కాదు. 'న'వర్ణక ముకారాంతములపైఁ గదా వచ్చునది. (బాల.కార.18) త్రిక ముకారాంతము గామిం జేసి నవర్ణక మెట్లును రానేరదు. కావున దానిని వారింపవలసినయవసరము లేదు. ఇంక సప్తమియం దందు మాత్రమె యగును. అది పర మగుచో నివర్ణాగమ మెట్లును వచ్చును. కావున నీతత్త్వ. సమర్థనము సమంజసము కాదు.

తృతీయాసప్తముల కత్వము నిపతించె ననుట శ్రేయము. 'రూపంబు లగు' అనుటచే నీరూపములు నిత్యముగనే యగు నని యర్థ మగుచున్నది. కావున ఘం. దానిచేత, దానియందు ననియు నుండవచ్చును. కావునఁ 'గొన్నియెడల' అనుట యుక్త' (82) మని పేర్కొనుట యుచితమే. 'అనియు' అనుచోట్ల సూత్రమున నున్న 'ను'శబ్దము వీని సాధింపఁజాలదు.

కు.పం. 'నామంబుల కేతాదృగ్రూపంబులు బాల.కారక.సూ.22 చే సిద్ధించును. ఉక్తసర్వనామముల కీరూపసిద్ధికై ప్రకృతసూత్ర (64) మనుట యుచితముగా లేదు.

అట బాల. కార. 22 చే విధింపఁబడిది తృతీయాసప్తములకు ద్వితీయ. ఇట ద్వితీయ కాలేదు. ద్వితీయ యైన దన్న 'దానిన్' ఇత్యాదిగనే యవును గాని 'దాన' నిత్యాదిగాఁ గాదు. కావున నీవిధానము భిన్న మని గుర్తింపవలసియున్నది.

ఇంక బాల.కార. 22 సూత్రము నామములకే చెప్పుటచే సర్వనామముల కిట్లు ప్రౌఢ. చెప్పుచున్న దనుట సరి కాదు. కాని బాల.సూత్రముచే సర్వ నామములకుఁ దృతీయాసప్తములకు ద్వితీయ రా దనుట విశేషమే. అయ్యది జడమునకుఁ జెప్పుటచే మహద్రూపములప్రసక్తి యట లేదు. అమహదర్థమున

www.mohanpublications.com
అన్నిప్రభృతు లాఱును, ఒకటిప్రభృతిసంఖ్యావాచకములు నేకవచనాంతము లీయవి యౌపవిభక్తిములు. కావునఁ దృతీయాసప్తములం దత్వమే కాని, ద్వితీయకుఁ బ్రసక్తి లేదు. వీనికి బహువచనము లేదు. కావున నక్కార్యము ప్రసక్తి లేదు. ఇంక మిగిలినవి ఆఈఏ (నీనాతామన) అనునవి. వీనితృతీయాసప్తములకు ద్వితీయ వచ్చుట లేదు. ఇవి యౌపవిభక్తికములును గావు. కావున నాసూత్రమందలి బహుళపదముచే నౌపవిభక్తికము గాకయు నత్త్వ మయిన దని సమర్థించుకొనవలె. మఱి సర్వనామముల తృతీయాసప్తముల కసలే ద్వితీయ లేదా, యన 'రెండుతొమ్మిదుల నిది యొక్కటి.' 'రెండు తొమ్మిదులయందు' అని ద్వితీయ నూహింప నవకాశ మున్నది. కావున నాలక్షణము నామములకే యని నియమింప నవకాశము చాల దనవచ్చును.

ఇంక నీ ఆఈఏలు ఔపవిభక్తికములు గామి నత్త్వమును రా వీలు లేదు. బహుళపదము నాశ్రయించి (బాల. ఆచ్ఛి. 38) యనౌపవిభక్తికములలో నేకబహు వచనస్థలములు రెంట నత్వము సాధించుటకంటెఁ బ్రత్యేకముగా విధించుట యుక్తమే యనఁదగును.

కానీ అది యిది యెది యనువానికి ననుదళ మీసూత్రమున ననవసరము. త్రికము అమహదర్థము ననునవి ప్రకరణసిద్ధ మగుటచేతనే కదా యింతకు ముందు సూత్రములందుఁ బ్రస్తావింపలేదు. మఱి యిట నేల? పైఁగా నవి ప్రాతిపదికలను నిర్దేశింపక 'అది యిది యెది' యని ప్రథమాంతములుగాఁ జెప్పుట యుచితముగా లే దనక తప్పదు. అమహదర్థమునం దని సూచించుట కైనను 'ఆఈఏల కమహదర్థంబున' ననియే చెప్పఁదగును.

ప్రక్రియ నుపదేశింపక సిద్ధపదములు నిర్దేశించుటలో వ్యాకర్త సాధించిన దేమి? బాలవ్యాకరణమున నివి చూపఁబడలేదు. కావునఁ జూపుటయే. కానీ యీరూపములకు లక్షణము చేయ నవకాశము గల దని 'అ త్తు టాఙ్యో శ్చ'. యను వి.వి.లక్షణము స్పష్టము చేయుచున్నది. బహువచనమునందు నిట్టివి చెప్పఁదలచుట విశేష మైనను నిట్లు రూపములను నిపతింప నక్కఱ లేదు.

పూర్వసూత్రము ననుసరించి దానిచేత, వానిచేత నిత్యాదు లవుచున్నవి గదా. కావున 'వానితృతీయాసప్తముల కత్వం బాదేశంబు బహుళంబుగా నగు' నని సూత్రించిన నేకబహువచనములు రెంట నీరూపములు సాధింపఁబడును. ఆదేశం

www.mohanpublications.com
బని ప్రత్యేకముగా సూరి యటఁ (ఆచ్ఛి. 36) బేర్కొనుట 'అ' ఏకా ల్లయినను చేత, తోడ, అందు, న అనురీతిప్రత్యయములకు మొత్తమునకు నాదేశ మగుటకే యనవచ్చును. ఇట నట్లే.

దాని+చేతన్ ఇత్యాదులును దీనివలన సాధువులే యవుచున్నవి.

'దేన వేన, ననురూపములు గానరాలే దని సూత్రకర్త వివరించెను. బహుళ పదముచే నది సాధించుకొనవచ్చును. (ప్రయోగములు దొరకిన క్వాచిత్కత యేని బహుళముచే గుర్తింపఁదగును) అట్టిప్రయోగములు లేకయు, ఎది (ఏది?) అనుదానిం గ్రహించి దేన, వేన ననురూపములు సూత్రకర్త సాధించుట విశేషము. తరువాత నెక్కడ నే లభించు ననియో. వి.వి.ప్రభావమో.

ఇట సర్వ. దానన్ మున్నగునవి చేతవర్ణకముతోడిరూపమునకె కలుగుచున్నవి. తోడవర్ణకముతోడిదానికిఁ గలుగుట లేదు (348) అన్నది.

## ఏ – ఒక – మహతీరూపాలు

**64. తవర్ణకంబు స్త్ర్యర్థకం బగు.**

'త' అనుప్రత్యయము స్త్రీ యనునర్థము గలది యని యర్థము. ఇటఁ బ్రత్యయము నర్థమే చెప్పఁబడినది. కాని వేనిపై నవునో యిందు స్పష్టము కాదు. కాఁగా 'తవర్ణకంబు స్త్ర్యర్థంబున' నని తరువాతిసూత్రమునందే కలిపి చెప్పవచ్చును.

సర్వనామములపైనే కదా తవర్ణకము స్త్ర్యర్థమునం దవునది. తప్రత్యయ మెచ్చుట నైనను స్త్ర్యర్థకమే యని సూత్రకర్తయభిప్రాయమును గాదు.

ప్రత్యయమునకు స్త్ర్యర్థము చెప్పుట యుక్తమా యని యనుమానము. మహదమహత్త్వములు ప్రత్యయముచే ద్యోతితము లైనను నయ్యవి ప్రాతిపది కార్థములుగానె తెలుఁగున గుర్తింపఁదగియున్న వనుట స్పష్టమే. కావునఁ బ్రత్యయమును స్త్ర్యర్థకముగాఁ జెప్పకుండ మహతి వాచ్యం బగునపుడు సర్వ నామముల కాయైవానికి తప్రత్యయము వచ్చు నని చెప్పుట యుచిత మని తోఁచుచున్నది.

www.mohanpublications.com

**65. అయ్యది యేకత్వంబున సమాసగతషష్ఠ్యంతయత్కిమర్థకాన్యైకార్థక శబ్దంబులపయి నగు.**

ఈ పైఁజెప్పినతప్రత్యయము సర్వనామముల కెల్లయెడల 'సర్వనామక్రియాపదంబులబహువచనంబులు మహత్తునకుం బోలె మహతి కగు'ను (బాల. ఆచ్ఛి. 26) గావున మహతి వాచ్యం బగునపుడు చెప్పఁబడునీయది బహుత్వార్థమున రానేరదు. 'ఏకత్వంబున' ననుట స్పష్టత కనవలె. ఏకత్వమునఁ గూడ సర్వనామముల కన్నింటికిని రాదు. (ఏ, ఒక లపై నవును. యత్కిమర్థక మన నేశబ్దము. అన్య ఏకార్థక మన నొకశబ్దము. (తత్త్వ. 143)

సమాసమునం దున్నషష్ఠ్యంతము లగు ఏ, ఒక అనువానిపై నేకత్వమున తప్రత్యయ మగు నని సూత్రమునర్థము.

ఎవ్వరియొక్క+త, ఒక్కరియొక్క+త. సమాసగత మనుటచేత సమాసమందలి 'యొక్క'విభక్తి లోపించి ఎవ్వరిత, ఒక్కరిత యని యవును.

'సమాసగత' శబ్ద మేల? యొక్కలోపమున కయియుండవచ్చును.

ఎవ్వరియొక్క అడుది. అనురీతివిగ్రహముతో సమాసము చేసి, 'ఆఁడుది అనుపదమునకు బదులుగా 'త' వర్ణకము వచ్చు నని తత్త్వ. పేర్కొనె (144) ఇట్టి పద్ధతి యెచ్చటను గానరాదు. ప్రత్యయము పదమునకు బదులుగా నవుట విశేషమే. రామునియొక్క భావ మనుచో భావార్థమునఁ దనప్రత్యయ మగును. అయ్యది భావ మనుపదమునకు బదులుగా వచ్చుచున్నదా? భావార్థమున షష్ఠ్యంతముపైనే 'తన' యగుచున్నది. అట్లే యిటఁ గూడ స్త్ర్యర్థమున షష్ఠ్యంతముపై 'త' ప్రత్యయము చేయుటయే యుచిత మగుమార్గము. సర్వ. యిది తద్ధితము గానే గ్రాహ్య మని యెంచినది (350) కానీ యీవ్యాఖ్య ఎవ్వరియొక్క అని యుండఁగా సమాసగత మైనపుడు యొక్క లోపించి 'ఎవ్వరి' అని యవు. దానిపై తప్రత్యయ మగు నన్నది. ఇది సరి కాదు. ముందు సమాసము చేసి విభక్తి లోపింపఁజేయుటకు సమాసము దేనితో నైనది? ఎవ్వరియొక్క+త ఎవ్వరిత చేయఁదగును.

ఘం. 'సూత్రమున 'సమాసగత' అనుట తద్ధితవృత్తి కుపలక్షణ మన్నది (83) తప్రత్యయము తద్ధిత మని యీవ్యాఖ్య స్పష్టముగాఁ బేర్కొనలేదు. ఇయ్యవి సమాసములే యని తలంచుచో బాల.సమా. 25.చే విభక్తిలోపము చేయ నేల?

www.mohanpublications.com
(ఘుం. 83) తద్ధి. 1. సూత్రముచే నీవ్యాకరణము ననుసరించియే చేయనవుఁ గదా. ఈ'త'ప్రత్యయము తద్ధితము గా దన్నపక్షమున నిచ్చుటి సమాసశబ్దము తద్ధితస్థలమున నింక నెచ్చటను వర్తింపదు. ఇది తద్ధితమె యగు నన్నపక్షమున సూత్రమునఁ బ్రధానముగా నుచ్చరింపఁబడిన 'సమాసగత'దళమునకు సార్థక్య మెక్కడ? ఘుం. స్పష్టము చేయలేదు.

అస లీతప్రత్యయము తద్ధితమే యని వ్యాకర్త భావించినచోఁ దద్ధిత పరిచ్ఛేదమునఁ జెప్పక యిటఁ జెప్పుటయు సమర్థింపరాకుండును. పదునొకం డిత్యాదులు సమాసమును విధింపకున్నను సర్వనామము లవ్వానిని సమాస పరిచ్ఛేదమునఁ బేర్కొన్నట్లుగా నీతప్రత్యయము తద్ధితమే యని యెంచినచో దీనిని దద్ధితపరిచ్ఛేదముననే చెప్పియుండెడివాఁ డనుట యుక్తమే.

పైఁగాఁ దద్ధిత మని భావించినచో 'సమాసగత' శబ్ద మేల? తద్ధిత మవుటచేత తత్ప్రత్యయపరకత్వమున విభక్తిలోపము సిద్ధించుచునే యున్నది. (తద్ధి. 1) అట్టియెడల యొక్క విభక్తిలోపమునకయి సమాసగతశబ్దమును బ్రయోగింపవలసిన యవసరము లేదు.

వ్యస్తతలోనే యొక్క లోపించుచుండఁగా బహుళ మనుట (కార. 10) ఇట నిత్య మనుకొనవచ్చు. యొక్కలోపమునకై సమాస మనవలసినయవసరమును లేదు. ఎవరియొక్క యాఁడుది యనునర్థమునుబట్టి సమాస మనవలెనా? షష్ఠ్యంతముపై నవు నన్న ద్ర్యర్థక మైనతవర్ణముచే నాయర్థము సిద్ధింపదా. అది య ట్లుండఁగా ఎవ్వరితి యనుదాని కెవ్వరియొక్క యాఁడుది యనునర్థమే యసహజముగా నున్నది. శ.ర.లో నీతఁడే ఎవరిత – ఎవరి+త – ఏస్త్రీ యని యర్థము చూపెను. (సర్వ. 350) ఎవఁడు, వేఁడు అనువానికి నేపురుషుఁ డని యర్థ మగునట్లె ఏశబ్దమునకు మహత్యర్థమునకు తత్ప్రత్యయము విధించినఁ జాలునే కదా. ఎవ్వరియొక్క యనునది బహువచనాంత మైయుండుటయు నిట గమనింపఁ దగును. ఏస్త్రీ, ఒకస్త్రీ యనురీతియర్థముల ననుసరించియు నీయవి సమాసము లని చెప్పుట యొప్పదు. ఒకరితి యనుదానికి ఒక్కయాఁడుది యనియు సూత్రకర్త యిట నర్థము చెప్పును. ఒకరియొక్క ఆఁడుది యనుదానికి నొక్కయాఁడుది యనునర్థ మెట్లు సంభవము?

మొత్తముమీఁద నీయది సమాసగత మనుట యుచితముగా లే దనక తప్పదు.

www.mohanpublications.com

షష్ఠ్యంతము లని సామాన్యముగాఁ జెప్పును. అయ్యది యేకవచనాంత మగునో బహువచనాంతమే కావలెనో స్పష్టము చేయలేదు. విధానమునుబట్టి యేకవచ నాంతము నవుటకు వీలు గలదు. ఏకవచనాంతపక్షమున మహదమహదర్థములు రెంట వేర్వేఱురూపము లుండును. ఎవ్వనియొక్క, దేనియొక్క, ఒక్కనియొక్క, ఒకటియొక్క – వీనిపైఁ గూడ తప్రత్యయ మవునా? కాఁగా సూత్రము ననుసరించి ఎవ్వనిత, ఒక్కటిత ఇత్యాదిరూపములును మహత్యర్థమునఁ గావలసివచ్చుచున్న వనక తప్పదు. తత్త్వ. ఇట్టిరూపములను వారించుటకై బహువచనాంత మని భావింపవలయు నన్నది. (144) నిజమే కాని బహువచనాంతమే గ్రహింపవలె ననుటకు సూత్రమున నాధారము లేదు.

ఘం. ఎవ్వరియొక్క ఆఁడుది ఇత్యాదిగాఁ జెప్పుటచే నేకవచనాంతముపై తవర్ణకము రా (83) దన్నది. ఈసమర్థనమును బ్రబలాధారముతోడిది కాదు. ఎవ్వరిత, ఒక్కరిత యనులక్ష్యముల కీయది యర్థవివరణ మగుటచే ఎవ్వరియొక్క యాఁడుది యనురీతి నీవివరణము ననుసరించి యేకవచనాంతములపై రా దని నియమించుట యెట్లు గుదురును?

బహుళవచనాంతము లని సూత్రకర్త చెప్పినచో నమహదర్థకరూప మొక శబ్దమున కిట వారింపఁబడును. అమహదర్థమున బహువచనాంతత లేదు. అట్లు చెప్పమింజేసి తత్త్వబోధిన్యాదులు తలఁచినట్లు ఒకరిత అని మాత్రమే కాక ఒకనిత, ఒకటిత అనియుఁ గావలసివచ్చును.

పైఁగా నేశబ్దమున కమహదర్థమునందును బహువచనాంతత కలుగు. కావున నీవ్యాఖ్యలు భావించినట్లుగా బహువచనాంతము లనియే చెప్పికొన్నను వేనిత, ఏనిత యనురీతిగా నేశబ్దమున కమహదర్థమునకు బహువచనాంతముపైని గూడ యపరూపము లేర్పడక తప్పదు.

మహదర్థకబహువచనాంతము లని భావించినపుడే కొంత సమగ్రత యిటఁ జేకూరఁగలదు. కానీ యిదియు సమగ్రము కానేరదు.

సర్వ. 'ఎవ్వారి యనురూపములును ఇక్కడ పనికి రావు. వానిని వారించుట జరుగుట లే' (350) దన్నది. ఇది యుక్తమే. ఇట్లె ఒకశబ్దమునకుఁ బైని రువుగాగమముతోడి 'ఒకరువులు' అని యవును. ఒకరువులయొక్క, ఒడ్లయొక్క,

www.mohanpublications.com
(ఒండ్లయొక్క) అనువానిని గూడ వారింపవలసియే యున్న దని గుర్తింపవలెను. అనఁగా మహదర్థకబహువచనాంతము లెల్లవానిపైని తప్రత్యయ మగుట లేదు. కావున మహదర్థకబహువచనాంతము లని చెప్పినప్పటికి నయ్యది నిర్దుష్ట మనరాదు.

ఇటఁ దత్త్వ. 'సమాసగతషష్ఠ్యంతము లనఁగా సమాసగతషష్ఠ్యంతములతో సమానరూపము గల వని భావము. షష్ఠీసమాసమునం దీశబ్దము ఎవ్వరి, ఒక్కరి, అనియే వినవచ్చుచుండు' (144) నన్నది. విభక్తిలోపమున కిట్లు భావింపవలెనా? అది యవసరము కాదు. ఈవ్యాఖ్య యివి తద్ధితాంతము లని యంతకు మున్ను చెప్పినది. (తత్త్వ. 144) తద్ధితపరకత్వమున విభక్తిలోప మెట్లును నవును గాన దానికై తుల్యరూప మన నవసరము లేదు. పైఁగా నట్టియర్థము చేయుటకు సూత్రమున నాధారము లేదు. అయ్యును బైని బేర్కొన్నయపరూపములస్థితి తప్పదు.

తత్త్వ. అంతకు మున్ను విధి వైకల్పిక మని తలంపవలయు ననియు, లేనిచో ఎవ్వరియాఁడుది అనురీతిరూపము లుండ వనియుఁ బేర్కొన్నది. (144) లోపమును వారించి నిత్యవిధానము సమర్థించుటకై షష్ఠ్యంతతుల్యరూప మని పిదప వ్యాఖ్యానించిన దేమో. లేకున్న నీతుల్యరూపముపైఁ గూడ తప్రత్యయము వికల్పముగా వచ్చి, ఎవ్వరిత, ఎవ్వరి అని కావలసివచ్చును.

అస లీవిధానమే యుచితము గా దనక తప్పదు. సమాసములుగాఁ గాని లేదా తద్ధితాంతములుగాఁ గాని వీనిని సమన్వయించుట సరి కాదు. సూరియు నిట్లు భావింపలేదు.

మహతి వాచ్యం బగునే నేకత్వంబున యత్కిమర్థకశబ్దంబు ఎవ్వరిత, ఒక శబ్దమునకు మహతి వాచ్యం బగునపుడు ఒకరిత. (అచ్చి. 24) అనుసూరి వివరణము ననుసరించి, ఏ, ఒక యనుశబ్దములే మహతి వాచ్య మగునపు డిట్టి రూపము లందును. అనఁగా ఏ, ఒక యనుప్రాతిపదికములనుండి ఎవఁడు, ఎవరు ఒకఁ డిత్యాదులు మహదర్థమున నగును. ఏది ఇత్యాదు లమహదర్థము నందును నె ట్లగునో యట్లె ఏ, ఒక ప్రాతిపదికలనుండియే ఎవ్వరితీత్యాదులు సాధింపవలెను. 'ఎవ్వయు నేకార్థంబున కట్లు తిత్తిర్తులు (?) ను మహత్యర్థంబునం దగు' అని (ఆం. శ. శా.) చెప్పెను.

ఎవ్వరిత, ఒక్కరిత యనుచో ఏ, ఒక ప్రాతిపదికలు ఎవ్వరి, ఒక్కరి, యనురూపముల నందుటచేతను నియ్యది షష్ఠ్యంతస్థలమున సాధింపఁబడి

www.mohanpublications.com
యుండుటచేతను ప్రౌఢవ్యాకర్త భిన్నమార్గములో నీప్రక్రియను జెప్ప నుద్దేశించి యుండును. అయినను ఏ, ఒక యనుప్రాతిపదికలు షష్ఠ్యంతతుల్యము లని చెప్పుట కొంత నయమును, శబ్దశాస్త్రోచితము ననఁదగును. ఎవ్వారిత, ఒకొారువులత ఇత్యాదిరూపములు లేమింజేసి యట్టిప్రక్రియ సముచితముగా సాగలేదు.

1. 'మహతి వాచ్యం బగునపు డేశబ్దంబున కెవ్వయుఁ దవర్ణకంబు నగును. ఒకకు తవర్ణకంబు నిత్యంబు. సముచ్చయముచే తవర్ణకము రానిచో నెవ్వయు లేదు. (వజ్రాలు – వజ్రములు) ఒకశబ్దమునకు నిత్య మనుటచే ఏ శబ్దమునకు తవర్ణకము రాక, 'ఏది' అనురీతిగాఁ గూడ స్త్ర్యర్థమునఁ బ్రయోగింపఁదగు. ఒకకు ఒకతి యనురీతిగానే యుండును. కావున ఒకటి యిత్యాదులు స్త్ర్యర్థకములు గా వని గ్రహింపవచ్చును.

2. 'తవర్ణకంబు పరం బగుచో రేఫంబును, రేఫంబున కిగాగమంబును, విభాష నగు'. ఎవ్వరిత, ఎవ్వర్త. ఒక్కరిత, ఒక్కర్త యనురీతిగా వీని సాధింపఁ దగును.

**66. దానియత్వంబున కిత్వైత్వంబులు పర్యాయంబున నగు. ఆదేశౌత్వంబు మీఁదిదాని కెత్వంబు రాదు.**

తవర్ణకమునందలియత్వమున కిత్వమును నెత్వమును బర్యాయముగా నగును. ఆదేశముగా వచ్చిన ఓత్వముమీఁద నున్నతవర్ణకమునకు మాత్ర మెత్వము రాదు. అనఁగా నాదేశౌత్వము మీఁదితవర్ణకమున కిత్వము వచ్చు. ఓర్తి. ఆదేశాత్వము అను కు.పం.పాఠమును సుబో. తిరస్కరించుట (107) యుక్తమే. ఎవ్వతి ఎవ్వతె. మొ. ఓర్తె అని కాదు.

సూత్రమున 'పర్యాయంబున' అనుమాట సముచితముగాఁ గానరాదు. 'పర్యాయము అని యనుటచేత తవర్ణముతోడితొలిరూపము ఉండరా దేమో యను భ్రాంతి కలుగుట కవకాశము గలుగుచున్న' (351) దను సర్వ. అభిప్రాయము సమంజసమే. అయ్యది నిజమే. కావున సర్వ. పేర్కొన్నట్లుగనే విభాష (గ) నగు నని చెప్పుట యుచితము.

'ఆదేశౌత్వంబుమీఁదిదాని కెత్వంబు రాదు' అనునది యీసూత్రమునఁ గాక 'ప్రౌఢ. 69 సూత్రముకడ చేర్చిన బాగుండు' (351) నని సర్వ. పేర్కొన్నది. అది

www.mohanpublications.com
యుక్తమే. కాని సర్వ. ఒక్కొరితె, ఒక్కొరితి యనునవి కాక ఒకొతి, ఒక్కొతె యనువానిం జూపిన బాగుండెడిది. ఒకొరితె యనుచో రివర్ణముతో వ్యవధానము గలదు. ఒకొతి, ఒక్కొతె యనువానిలో ఒక్కొకశబ్దంబుల (80.శబ్ద) అనుసూత్రముచే నొత్వ మాదేశ మై దానికి తవర్ణకము పరముగా నున్నది. అయినను నెత్వ మయి ఒకతె ఒక్కొతె యవు నని సూత్రకర్త 70.సూత్రలక్ష్యములలోఁ జూపెను.

కావున ఆదేశౌత్వము అనఁగా నాదేశముగా వచ్చిన 'ఓ'కార మన్నమాట. హ్రస్వ మగు 'ఒ' కాదు (కానీ యీసంధి యాయంశమును నిశ్చయింపలేదు.) 69 సూత్రముచే నగు ఓత్వముపైనే యిక్కార్యము లే దన్నమాట. అట్టియెడల నా సూత్రముచేనె చెప్పఁదగును. పైఁగా ఓర్త యనుచో రేఫసంయుక్తతవర్ణము పర మవునపుడే ఓత్వ మొక్కాదుల కవును. అట్టిచో నీయాదేశౌత్వమునకును తవర్ణకమునకును రేఫముతో వ్యవధానము నుండును. కావున నేమాత్రము సమర్థించుకొనవలసినయవసరము లేకుండ 69 సూత్రముననే పిదప 'అగుచోఁ దవర్ణకంబున కెత్వంబు లేదు' అని చేర్చిన స్పష్టముగా నుండెడిది.

కాఁగా నిట సూత్రము 'దానియత్వంబు(లేదా తవర్ణకంబునత్వంబు)న కిత్వైత్వంబులు విభాష నగు' నని చెప్పిన బాగుండెడి దనిపించుచున్నది.

## 68. తవర్ణకంబు పరం బగుచో రేఫంబుమీఁదియిత్తునకు లోపంబు విభాష నగు.

తవర్ణకము పర మైనపుడు రివర్ణమందలియిత్తునకు విభాషగా లోపము వచ్చు నని యర్థము. ఎవ్వర్త, ఎవ్వరిత మొ.

ఇటఁ గు.పం. ఈశబ్దము లౌపవిభక్తికము లగుటచే ఊరు మొద లగువాని కను (బాల.అచ్చి.30) సూత్రముచే నిత్వ మయి- ఎవరి, ఒకరి అని కాఁగా నాయిత్తున కీసూత్రము వైకల్పికలోపము చెప్పుచున్న దనెను. (66) సుబో. దీని ననుసరించినది. (106) అది యసంగతము. ఎవ్వరు ప్రథమాబహువచనాంత రూపము. దానికి ఔపవిభక్తిక మయ్యె ననుట సంప్రదాయవిరుద్ధము. (అచ్చి.29) ఎవ్వరిత మున్నగువీనిప్రక్రియను దత్వ. స్పష్టము చేసినది. (146)

రెండు మొద లగునవి యౌపవిభక్తికము లను సూరి (అచ్చి.24) వివరణముచే దత్పూర్వమునందు నిర్దేశించినసర్వనామము లెల్ల ననౌపవిభక్తికము లని స్పష్టము. కానీ ఒకశబ్దమును నమహదర్థమునఁ గూడ ననౌపవిభక్తిక మను సూరితలంపు

www.mohanpublications.com
సముచితముగా లేదు. దీనిప్రక్రియ నిట నిరూపింపకున్నను ఆం.శ.శా.లో 'టివర్ణంబు ముపర్ణంబుంబోలె సూ కగు' ననుటచే నితరవిభక్తులలో ఒకశబ్దమునకు ముపర్ణమువలె నాగమ మని తలంచి యిది యౌపవిభక్తికము గా దని యెంచె నేమో. ఔపవిభక్తికమే యని వఝలవారు నిరూపించిరి. (వ్యా.సం.స.903) కానీ వఝలవారు ఒకఁడు ఇత్యాదు లౌపవిభక్తికము లనుట సరి కాదు. ఒకఁడు అనుపక్షమున ఒకనిని అనురీతిగనే ద్వితీయాదులం దగును. ఒకటిని అనురీతివి దుమంతము గానిపక్షమందలివి. అనఁగాఁ బ్రథమైకవచనమందు ఒకటి యని యుండుపక్షమందలివి. ఔపవిభక్తికములు ఒకంటిని అనుచో బాల.ఆచ్ఛి.32చేఁ బూర్ణము వికల్పముగా నైనది. ఒంటన్ అనుచో ఆచ్ఛి. 33 చేఁ బూర్ణము నిత్య మని గ్రహింపవలె.

ఏది యే మైనను నిచ్చోటివి యౌపవిభక్తికములే యనుట స్పష్టము.

**70. ఎవ్వరితాదులందలిరివర్ణంబునకు లోపంబు విభాష నగు.**

రివర్ణమునిత్యమునకుఁ బూర్వసూత్రము లోపము చెప్ప నీసూత్రము రివర్ణమునకే వైభాషికలోపము నుడువుచున్నది. ఎవ్వత, ఒక్కత మొ.

స్వార్థమున క ప్రత్యయము రాఁగా ఎవ్వర్తుక ఇత్యాదు లేర్పడు నని వ్యాకర్త మ ఔకయంశమును ప్రారంభించెను. నిజమునకు విపులముగా ప్రక్రియను చూపఁదలఁచిన తాను ఇట్లు చెప్పుట సరిగా లే' (353) దనుట సరి కాదు. అవి మార్గాంతరమున సిద్ధములే యవుచుండఁగా మఱలఁ బ్రక్రియను జెప్పుట పునరుక్తి యవును. ఎవ్వర్తుక తద్ధితాంతము. అది పూర్వసిద్ధము. విపులముగాఁ బ్రక్రియ చెప్పఁదలంచినను మఱల నాతద్ధితప్రత్యయము నిం కొకసారి సూత్రింపకుండుటయే సమంజసము.

సుబో. 'ఎవ్వతుక, ఎవతుక మున్నగునుదాహరణములనుబట్టి తవర్ణకము రేఫసంయుక్తము కానపుడు కూడ ఉత్వమును పొందు నని యనుకొనవలె(110) నన్నది. చింతామణి 'నామ్నః కవర్ణక స్స్యాత్ స్యా దుత్వ మపి పరే తస్మి' న్ననుట ననుసరించి కప్రత్యయ మగుచో నుత్వ మెట్లును నవును. కావున దానిని బ్రత్యేకించి చెప్ప నక్కఱ లేదు. కానీ యీయుత్వము శబ్ద. 67చే నవు నని సుబో. తలంచినది. అది సరి కా దని తత్త్వ. సముచితముగా నిరూపించినది (148). నామ్నః కవర్ణకః

www.mohanpublications.com
అనుదానిచేతనే యుత్వ మగు నన్నమాట. కావున కు.పం. ఉత్త్వ మగతిక మనుటయు నిందుకే సూరి 'ఉ'ప్రత్యయమును విధించె ననుటయు (66) సరి గావు. ఉకప్రత్యయ మనుచో కవర్ణ మచ్చుపొరపాటుచే లోపించె ననవలెను. సర్వ. ఉకప్రత్యయ మని సూత్రకర్త చెప్పవలె నన్నది. (354) కానీ యిదియు సరి కాదు. ప్రౌఢవ్యాకర్త కప్రత్యయ మనుటచే నీతఁడు బాల. ననుసరింప లే దని చెప్పవలె. బాల. ఉక ప్రత్యయమును గదా చెప్పెను. చిం. 'క' అనునదే ప్రత్యయ మనియు నది పర మగునపు డుత్వ మగు ననియుఁ జెప్పెను. కావునఁ జింతామణి ననుసరించియే వ్యాకర్త యిట్లు చెప్పెను.

వ్యాకర్త 69 – 70 సూత్రములను రెంటిని వేఱుగాఁ జెప్పుట స్పష్టతకొఱకే యనవలెను. పూర్వసూత్రమునందే 'రివర్ణంబు నిత్యంబున కేని రివర్ణంబున కేని' అని చెప్పిన సూత్రమును బ్రత్యేకముగాఁ జెప్ప నక్కఱ లేదు. 'ద్రుతస్వరంబున కేని ద్రుతంబున కేని' (బాల.సంధి.20) అని సూరి చెప్పుట స్మరింపఁదగు.

'ఎవ్వ అనుదానికి రేఫంబును, రేఫంబున కుగాగమంబును' జెప్పఁదగు (చూ. 65).

**69. కొన్నియెడల రేఫసంయుక్తతవర్ణకంబు ముందఱియొక్కాదుల కోత్వంబు విభాష నగు.**

68 సూత్రముచే రివర్ణమునందలియిత్వమునకు లోపము రాఁగా రేఫము తకారముతోఁ గూడును. అట్లు వెనుకటిరేఫతోఁ గూడి తవర్ణకము పరముగా నుండఁగా నొక్క మొద లగువాని కోత్వము విభాష నగు నని యర్థము. ఒకర్త–ఓర్త.

'కొన్నియెడల' ననుట కవిప్రయోగములు విరళము లని సూచించుటకుఁ గావచ్చును. కాని సూరి వీనిని సాధారణముగానే చూపెను. కొన్నియెడల ననుటకంటె విభాష నగు ననుటయే యుక్త మేమో.

ఒక్కాదు లనుటలో ఒక్క, ఒక, ఒక్కొ, ఒకొ, యనువాని కిన్నింటికి నీయోత్వము వచ్చు నని చెప్పుట యభిప్రాయము గావలె. ఇట సాధింపఁదలఁచినది ఓర్త ఇత్యాదులు. ఓర్త సాధింపవలె నన్న ఒకర్త, ఓర్త అవును. ఒకొ+ర్త అని యున్నను ఓర్త యని యవును. అనఁగా ఒక్కొకాదాదులలో నేయొక్కదానికి నాదేశము చెప్పినను జాలును గదా! కావున 'ఒక' శబ్దమున కోత్వము చెప్పినఁ జాలును.

www.mohanpublications.com

'ఓత్వం బాదేశం బగు' ననుట కుదురునా? ఓత్వము ఏకవర్ణము (అల్లు). కావున నంత్యవర్ణమునకే యాదేశ మవును. 'ఎనిమిదినివర్ణంబున కత్వం బగు' ననుచో నిత్తునకు మాత్రమే యత్వ మగుట యందువలననే కదా. అట్లే యిచటఁ గూడ ఒక్క+ర్త – ఒక్కొర్త అని కావలసియుండును. 'ఒకకు సర్వంబున కో యగు' ననఁ దగును.

ఇంక ఓత్వం బగు నన్నమాత్రనే యంత్యవర్ణమున కాదేశ మవుఁ గావున 'ఓత్వం బాదేశంబు' అని మఱల నాదేశ మనుటనుగూర్చి యాదేశము విశేష మనియు ఒక్కకు మొత్తమున కగు ననియుఁ జెప్పవలె. దీనికంటెఁ గూడ 'రేఫ సంయుక్తతవర్ణకంబు ముందఱియొక్కకు సర్వంబున కోత్వంబు విభాష నగు' నన్న బాగుండెడి దనిపించుచున్నది. 'అగుచోఁ దవర్ణకంబున కెత్వంబు లేదు'. (సర్వ. 353)

**67. రేఫసంయుక్తం బగుచో నొక్కొకశబ్దంబులమీఁదితకారంబున కుత్వంబు నగు.**

ఒక్కొక్క శబ్దములమీఁదిరివర్ణమునందలియిత్తు లోపించి, రేఫతకారములు సంయుక్తము లవునపు డట్టితకారమున కుత్వమును వచ్చు నని యర్థము.

ఒక్కర్త, ఒక్కర్తు ఇత్యాది.

ఒక్కొకశబ్దములపై ననుటవలన ఎవ్వర్తు ఇత్యాదిగా నేశబ్దముపై నిట్టి యుత్వము లే దని స్పష్టము. సూరియు ఎవ్వర్త, ఎవర్తు అనురీతిని జూపలేదు. (బాల.ఆచ్ఛి.24)

'ఉత్వంబును' అనుచోట సముచ్చయార్థకనుశబ్దముచే 66 సూత్రవిహితము లైన యిత్వైత్వములును గల వన్నమాట. ఒక్కర్తి, ఒక్కర్తె. అవి లేనపు డొక్కర్త. ఈ సూత్రనిర్మాణమును సరిగా లేదు.

ఒక్కొక శబ్దంబుల కనుట విభిన్నము లనియుఁ జెప్పుటచే 69 సూత్రమున ఒక్కొకాదు లనియు నీసూత్రమున నొక్కొకశబ్దము లనియుఁ జెప్పుటచే 69 సూత్రమున నాదిశబ్దముచే గ్రహింపఁబడిన ఒక్కొ, ఒకొ యనువానికిఁ బై నీకార్యము రా దని నిశ్చయింపవలసియున్నది. కానీ ప్రౌఢవ్యాకర్తయు ఒక్కొర్తు, ఒకొర్తు అనువానిం గూడ 68 సూత్రమునొద్ద ఉదాహరించియున్నాఁడు. సూరియు వీనిం

www.mohanpublications.com

జూపెను (ఆచ్ఛి. 24). ఆదిశబ్దము లేకున్నను నిట ఒక్కొ, ఒకొ యనువానిని గ్రహింపక తప్పదు. లేనిచో సూత్రకర్త చూపినరూపము లాతనిలక్షణమున కిటనే విరుద్ధము లగును. కాగా 81 సూత్రమునం దాదిశబ్దము వ్యర్థ మని దీని ననుసరించి నిర్ణయింపవలె. లేదా యిట నాదిశబ్దము లేకుంట యసంగత మనవలె. 69 సూత్రమునవలె నొక్కాదు లని యేని చెప్పలేదు.

కాని ఒక్కాదు లనియు నన నక్కఱ లేదు. ఒకశబ్దం బన్నఁ జాలును. (చూ. శబ్ద. 80) ఒత్వము ప్రాతిపదికయందే విధింపఁబడినది గావున నవి యెల్ల గ్రహింపఁ బడుటకు విరోధము లేదు.

ఇంక సూత్రమున 'తకారంబున కుత్వంబు నగు' ననుటయు యుక్తము గాదు. దీనివలన తప్రత్యయమునందలి తకారము వ్యంజనమునకే యుత్వ మగు నని యర్థ మగుచున్నది గదా. ఇంక 'తకారము' అనుదానికి 'మికారము' అను ప్రౌఢ సంధి. 15 సూత్రమునందువలెనె 'తవర్ణమునకు' నని యర్థము చేసికొని తవర్ణకము నందలియత్వమునకే యుత్వ మగు నని తలంపవలెను. కానీ 68, 69 సూత్రములందువలె నిటఁ గూడ 'తవర్ణక' మని చెప్పిన సుస్పష్టముగా నుండెడిది.

ఒకతె, ఒకతెను, ఒకతెచేత నిత్యాదిగా నీయవి యెల్లవిభక్తులయందును గలవు. అందులకే కాఁబోలును, సూరి 'ముప త్తః' అని సూత్రాంధ్రమునఁ జెప్పెను. ఇట నీభేదము స్పష్టము గాదు. కాఁగా తవర్ణకాంతము లివి స్త్రీసమము లని గుర్తింపఁ దవు. అపుడు ప్రథమైకవచనము లోపించును. కావున నిబ్బందియు లేదు. ప్రౌఢ. అభిప్రాయ మదియే యనఁదగును.

సూరి 'అవ్వత యాయింతి' (అవ్వత యామె) (ఆం. శ. శా) అని అవ్వత యనురూపము (ఆశబ్దమునుండి) చూపెను. దానిని బాల.లో సంగ్రహింపలేదు. శ.ర. సూ.ని. అవ్వత యనుదానిం జూపలేదు. సూరి యెటఁ జూచెనో.

## యుష్మదాద్యర్థకరూపవిశేషములు

సర్వనామములను గూర్చి వాని విభక్త్యంతరూపములను నిరూపించుటకు బూనుకొన్న ప్రౌఢ. 'నీనాతామన' అనునాలుగింటియొక్క ప్రక్రియను మాత్రము నిరూపింపలేదు. వీనివిభక్త్యంతరూపములను జింతామణి పేర్కొనది. సూరియు నాంధ్రశబ్దానుశాసనాదులలోఁ బేర్కొనెను. ముఖ్యముగాఁ జింతామణియందు

www.mohanpublications.com
జెప్పఁబడియుండెను గదా యనునభిప్రాయముతోనే ప్రౌఢ. వాని నిటఁ బేర్కొనలే దని యూహింపవచ్చును. ఏ లన నీవ్యాకర్త సాధించిన 'ఏను' మున్నగురూపములు నమలు లోపించు నొండె (ఆం.శ.శా.తత్స) నని సూరి సాధించినను నీతఁడు చెప్పెను. ఏను ఇత్యాదులను చిం. పేర్కొనలేదు. వి.వి. కూడఁ బేర్కొనలే దని కవిశి. ననుసరించి చెప్పవలసియున్నది. ఊరన్ ఇత్యాదుల నున్లోపమును చిం.చేతనే సాధించుటయు నిట స్మరింపఁదగును. కాఁగా వీనివిభక్త్యంతరూపములు జింతామణియం దుపదేశింపఁబడియున్నకారణమునఁ బ్రౌఢ. చెప్పలే దనఁదగును. కానీ వానిని గూడ స్పష్టము చేసిన బాగుండెడిది. సమగ్రత చేకూరెడిది. నను ఇత్యాదులను చిం. సాధించియున్నను మఱల నీతఁడు సాధించెను. ఏది యే మైనను వీనివిశేషరూపముల నిట్లు చెప్ప నారంభించెను.

### 71. నీమీనేమే హల్లులకు లోపంబు విభాష నగు.

నీవు మీరు మున్నగువానియం దున్నహల్లులు విభాషను లోపించు నని సూత్రకర్త యభిప్రాయము. కానీ యీ 'నీమీనేమే' లెక్కడివి? సర్వనామశబ్దములం దివి యుష్మదాద్యర్థములందుఁ గలవు. కాన నందలి వని తెలియవలె. లేదా లక్ష్యములనుబట్టి తెలియవలె నది యిం కొకయాధారము. సూత్రమున స్పష్టముగా లే దనక తప్పదు.

ఘం. 'ఉదాహరణస్వారస్యముచే నీలోపము ప్రథమలోనే యని తెలియవలెను. నీచేత, మీచేత ఇత్యాదులలో నమలు లోపింప వన్నమాట (86) యన్నది. ఇది కొంతవఱకు యుక్తమే. ఏ లన ని ట్లర్థము చేయుటకు సూత్రమునం దెట్టి యాధారమును లేదు. లక్ష్యములనుబట్టి ప్రథమయందే యని నిర్ణయించిన ఈకు (నీకు) ననురూము లక్షణవిరుద్ధము గావలసివచ్చును. ఈకు, నీకు, ఈకు, మీకు, (వ్యా.సం.స.883)

ఇటఁ దత్త్వ. యుష్మదస్మచ్ఛబ్దములలో నున్నవిభక్తులయందును నకార మకారములు లోపింపవు. నీచేత, నాచేత మాచేత మున్నగుస్థలములందు హల్లోపము కానరాదు. కావున నీమీనేమే యనువానిలోనిహల్లు లని సామాన్యముగా నిర్దేశించి లోపము చెప్పుట సరి కా (148) దన్నది. 'నేమే' యనునిర్దేశము సముచితమే. నేమే యనువానియందే హల్లోప మనుటవలన

www.mohanpublications.com
నాచేత, మాచేత నిత్యాదిగా 'నామా'లయందు హల్లోపము వారింపఁబడినది. కాఁగా నస్మదర్థకమునకు మాత్రము ప్రథమయందే యీలోప మవు నను విషయము నేమే నిర్దేశమువలన స్పష్ట మగుచున్నది. కావున నాచేత, మాచేత నిత్యాదులందు హల్లోప మీసూత్రముచేత వచ్చు నని తత్త్వ. చెప్పుట సరి కాదు.

అన్నివిభక్తులయందును (ప్రాతిపదికయందలి) హల్లునకు లోపము చెప్పఁ దలఁచినచో నీమి నేమే యనునిర్దేశమే వ్యర్థము. 'నీనాలన కారము కని లోపమును ప్రాతిపదికలయందే విధించినఁ జాలదా? (ఈరు, ఏము అనుచో నకారము లేని పక్షమున మకారమును రాదు.)

కానీ నీమినిర్దేశమువలన యుష్మదర్థకములందు మాత్రము పైప్రయోజనము లేకపోయినది. ఏ లన నిది ద్వితీయయందు నిన్ను, మిమ్ము నని యుండును గాక, నీమిలు లేమి నట లోపము రాదు. కానీ నీచేత, మీచేత నిత్యాదిగాఁ దృతీయాదివిభక్తులయందు మాత్రము నీమిలు నిల్చుచున్నవి. కావున నటఁ గూడ లోపము రాక తప్పదు.

అ ట్లని ప్రథమయందే యగు నన్న నీకు, ఈకు ననుచో షష్ఠియందు నిక్కార్యము కాననగుచున్నది. అట్టియెడల విభాషాపదమునకు వ్యవస్థ చేయవలె. ప్రథమ యందును యుష్మదర్థకమునకు షష్ఠియందును దప్ప నితరస్థలములం దీలోపము లే దని. ఇంతకంటె నీయంశమును విస్పష్టముగాఁ జెప్పుట యుక్తము. కావునఁ 'బ్రథమయం దస్మదర్థమునను బ్రథమాషష్ఠుల యుష్మదర్థంబునను దొలిహల్లునకు లోపంబు విభాష నగు' ననియో, 'ప్రథమయందు యుష్మదస్మదర్థకములతొలి హల్లునకు లోపంబు విభాష నగు. యుష్మదర్థకమునకు షష్ఠియందు నగు' ననియో చెప్పఁదగును.

## 72. బహుత్వంబున మేకు నే విభాష నగు.

నాశబ్దమునకు బహువచనమున నున్న 'మే' యనుదానిస్థానమున 'నే' యనునది విభాషగా నాదేశముగా వచ్చు నని యర్థము.

మేము అనురీతిగా నస్మదర్థకమునకుఁ బ్రథమాబహువచనమందు మాత్రమే 'మే' యనునది నిలుచును. కావున నచ్చటనే 'నే' యనునాదేశము వచ్చు నని యర్థము. కాఁగా నస్మదర్థకమునకుఁ బ్రథమాబహువచనమున 'మే' యనుదానికి

www.mohanpublications.com
'నే' యనునది విభాషగా నాదేశ మవు నని యర్థము. 'నేము' విభాష యనుటచే నీయాదేశము లేనపుడు 'మేము' అని యుండును. పూర్వసూత్రము ననుసరించి 'మే'లో హల్లు లోపించిన 'ఏము' అనియు నగును.

ఇట సర్వ. 'మే' బహుత్వముననే వచ్చును గావున సూత్రమున మఱల బహుత్వమున నని చెప్ప నక్కఱ లే దనియు నిది విడువవచ్చు ననియుఁ బేర్కొన్నది (355) అది యుక్తమే.

కు.పం. 'బహుత్వంబునకు' ననుషష్ఠ్యంతపాఠమును సూత్రమునఁ జూపినది. 'బహుత్వంబున' ననుసప్తమీపాఠమే యర్థవంతము.

**73. నిన్ను నన్ను దన్ను వీనియందలి ద్విత్వమున కేనియు ద్విత్వయుక్త నువర్ణంబున కేనియు మిమ్ము మమ్ము దమ్ము వీనియందలిద్విత్వమునకు లోపంబు వైకల్పికంబు.**

నిన్నున్, నన్నున్, తన్నున్ అనువీనియందలి ద్విత్వమునకు లోప మైనచో నినున్, ననున్, తనున్ అని యవును. ఈద్విత్వములోపము విభాష. కావున రానిచో నకారముతోఁ గూడిననువర్ణము మొత్తమును లోపించి, నన్, నిన్, తన్ అని యగును. ఇదియు విభాషయే కావున రానిచో, నన్నున్, నిన్నున్, తన్నున్ అనురూపములు నుండును.

మిమ్మున్, మమ్మున్, తమ్మున్ అనువానిలో ద్విత్వమునకు మాత్రము విభాషగా లోప మవును. కావున మిమున్, మమున్, తమున్ అని యగును. విభాష గావున లేకున్న మిమ్మున్, మమ్మున్, తమ్మున్ అనియు నుండును.

సూత్రమున ద్విత్వయుక్తనువర్ణ మనుమాట సరి కాదు. నువర్ణమునకు ద్విత్వము (నును)లేదు. (తత్త్వ.150) ఈతత్త్వ.అభిప్రాయ ముచితమే. కావున సూత్రమున ద్విత్వనువర్ణ మనుదళము సముచితము గాదు.

అస లీపదము లె ట్లవునో యీవ్యాకర్త చెప్పలేదు. చింతామణి ననుసరించి యీరూపములను గ్రహింపవలె నని సూత్రకర్తమత మనఁదగు. 'న్నుమ్మౌ హ్రస్వ శ్చాదే రమి శసి చ' యనుచింతామణిలక్షణమున కహోబలునివ్యాఖ్య ననుసరించి (కవిశి.563) ద్వితీయైకబహువచనములకు న్నుమ్ములు రాఁగాఁ బైని ద్రుత మాగమ మై, నన్నును, నన్నున్ ఇత్యాదు లవున న్నమాట. ఇటఁ బ్రసక్తి ననుసరించి యిం

www.mohanpublications.com
కొకయంశము గమనింతము. అహోబలపతివ్యాఖ్య ననుసరించి న్నుమ్ము లమ్మున్నుల కాదేశ మన్నపక్షమున మిమ్ము, మమ్ము అనుచో 'మ్ము' అనునది శస్సుస్థానమున నవుటచే నింక నిట లవర్ణప్రసక్తి లేదు. చింతామణి లవర్ణమును ద్వితీయగనే చెప్పి తృతీయాదుల కాగమ మన్నది (చూ. శబ్ద. 60). అట్టియెడల శబ్ద. 86 సూత్రమునఁ దఱచుశబ్దముచే నిట రురలు లే వని చెప్పుట వ్యర్థ మగుచున్నది. పైఁగా నా86సూత్రమునొద్ద వ్యాకర్త 'మీరు' అనునది చూపలేదు. అనఁగా నీ+లు అనుచో లువర్ణమునకు రువర్ణ మైన దనియే ప్రౌఢవ్యాకర్త తలఁచెనా? 86 సూత్రస్థలములందలి యావివరణము ననుసరించియే నా+లు=మేము. నా+లన్ =మమ్మున్. అనురీతిగా లులలకు ముమ్ములు చేయవలె. అపుడే లులలకు రురలు రాలే దనువివరణము సార్థకము కాఁగలదు. కానీ యది చింతామణికి భిన్న మైనప్రక్రియ. ఐనపు డీతఁడు తనప్రత్యేకమార్గమున నారూపములను సాధింపవలెఁ గదా. నన్నును అనుచో నువర్ణ మాగమద్రుత మనుటచే (సంజ్ఞా. 4) 'న్ను' అనునది విభక్తి కాదేశమె యనవలె. కావునఁ జింతామణియందలి 'అమిశసి' యనుచోటు లందలిసప్తమిచే న్నుమ్ము లాగమము లని ప్రౌఢవ్యాకర్త తలంచె ననుటకు వీలు లేదు. కావుననే 86 సూత్రమందలి తఱచు శబ్దప్రయోజనముగా సూత్రకర్త చేసినవివరణము సరి గా దని చెప్పఁబడినది. (శబ్ద. 86)

ఇంతకును నన్ను ఇత్యాదులు చింతామణి సాధించినది. కావునఁ బ్రౌఢ. చెప్పలే దనవలె. కానీ చింతామణి 'అన్యతరలు క్చ యుక్తస్య' యని సంయుక్త మైనహల్లులలో నొక్కదానికి లోపమును జెప్పియున్నది. (తన్ను) తను అనురూపము సైతము చింతామణి సాధించినది (కవిశి. 565). అనఁగాఁ బ్రస్తుతసూత్రము సాధించిన 'నను, నిను, తను, మము, మిము, తము' అనురూపములను జింతామణియే సాధించిన దన్నమాట. చింతామణి సాధించియుండ మఱల నేల సాధింపవలె. స్వతంత్రముగాఁ దానును జెప్పఁదలఁచుచో నన్ను నిత్యాదు లేల చెప్పలేదు. చింతామణి సాధించినవానిలోఁ గొన్ని యట నుండి గ్రహింపవలసి యుండఁగాఁ గొన్నింటిని మఱల సాధించుటవలన నీవ్యాకర్త యనుసరించినమార్గ మటు నిటు గాకుండఁ బోయినది. బాల.సయితము (నిను) నను (తను) అనురీతి వానిని ప్రకీ. 7 సూత్రముచేతను మము, మిము, తము అనువానిని ప్రకీ. 8 సూత్రముచేతను సాధించియే యుండెను.

www.mohanpublications.com

ఇ ట్లీసూత్రము చెప్పినదానిలోఁ జాలభాగము పూర్వోక్తమే యవుటచే మఱలఁ జెప్పుట యనవసరము. (వ్యా.సం.స.887)

ఇంక మిగిలినవి 'న్ను' వర్ణలోప మైన నిన్ నన్ తన్ అనునవి. అవి మాత్రము సాధించినఁ జాలును. విల్లు – విల్వాని ఇత్యాదులవలె నిన్ నన్ తన్ అనువానిని గూడ సాధించుకొనుటకు మార్గము లేకపోలేదు. (బాల.ప్రకీ.7,16) ఐనను స్పష్టముగాఁ జెప్పుట యుచితమే. కావున 'నిన్ను నన్ను తన్నుల 'న్ను' వర్ణంబు విభాషను లోపించు' ననురీతిగా న్నులోప మొక్కటి మాత్రము చెప్పఁదగు. నన్ మున్నగువానిలో నకారము ద్రుతకార్యము లందుటలోఁ గొంత విశేషము కలదు. ఆవిశేషమును ము.ల.కౌ. ప్రత్యేకముగా సూత్రించినది. (ము.ల.కౌ. సంధి.26. అది వ్యర్థ మని గ్రంథాంతరమున నిరూపింపఁబడును.)

### 74. తాము తమరు తారు నగు.

ఆత్మార్థకమునకు బహువచనాంతరూప మగు తాము అనునది తమరు, తారు అనియు నగు నని యర్థము.

ఇటఁ గు.పం. ఇట్లు గాక తమరు అనునదే తాము, తారు (తమ రని యిట నచ్చు పొరపాటు) అగు నని సూత్రించిన బాగుండెడిది. తమరులోని రేఫమునకు లోపమును, ఆద్యక్షరమునకు దీర్ఘముం జేయ 'తాము' సిద్ధించును. అందే మలోపంబు నాద్యక్షరదీర్ఘంబుచి 'తారు' ఏర్పడు (68) నన్నది. కానీ యీయభిప్రాయ ముచితముగాఁ దోఁపదు. ఇతఁడు చింతామణి చెప్పినదే ప్రమాణము చేసికొని విశేషములు వివరింపఁబూనె ననుట స్పష్టమే. చింతామణి 'తాము' అనునదే సిద్ధింపఁజేసినది. కావున దానికే తమరు, తారు అనునది విశేషములుగాఁ జెప్పుట యొప్పును.

కానీ యిటఁ గూడ నొకభేదము గలదు. 'హ్రస్వే టాదౌ నమవాన్' అను చింతామణిలక్షణమును వ్యాఖ్యానించుచో నహోబలుఁడు 'తారు' అనునదే ప్రముఖముగా సాధించి 'ద్వయవ దితి సామాన్యోక్తేః క్వచిత్ తాము ఇతి రూపం జ్ఞేయమ్' (565) అని పేర్కొనెను. నన్నయ 'తారు' అనునదియే ప్రయోగించి యుండుటంబట్టి (కవిశి.566 అమరేశంవారివివరణము) తారు అనునది ప్రముఖముగా నహోబలుఁడు పేర్కొనుట జరిగె ననవచ్చును. కావున 'తాము,

www.mohanpublications.com
తమరు, తారు నగు' ననుటకంటె 'తారు, తాము, తమరు నగు' ననుట యుక్తము. ఇంక నాపిదప నేని తాము శబ్దము ప్రసిద్ధము. తమరు అనునది యాధునికమే యనవచ్చును. (వ్యా.సం.స. 886) కాఁగా నాధునిక మైన తమరు అనుదానినుండి నన్నయాదులు ప్రయోగించిన తారు, తాములను సాధించుటకును కు.పం.ప్రత్యేక ప్రయోజన మేమియుఁ జూపలేదు.

తమరులో మలోపాదులనుబట్టి ప్రక్రియ గుర్తించుటకా? అట్టియెడల తారు అనుచో రువర్ణము (మేము అనుదానిసామ్యముచే) ముపర్ణ మగు నన్నఁ దాము అని యవును. (మీరు – తారు, మేము – తాము) తృతీయాదులలో నీప్రాతిపదికకు 'తమ' యనురూపము కలదు. తమచేత ఇత్యాదులప్రభావముచేతనే యట్టి 'తమ' యిటఁ జేయఁగా 'తమరు' అని యగు. ముపర్ణకపరకతలో 'తమము' అనురీతి గానరాకుంట విశేషము. తాను ప్రథమ. తనను, తమను అని వ్యవహారమునందు మాత్ర మున్నది. 'తమరు' అనుదానికే లాక్షణికాంగీకారము లభించినది. ఆధునికము లైనను గవిప్రయుక్త మవుట కారణము గావచ్చును.

ఇట సుబో. 'కుమారదేవపండితీయము ప్రక్రియయు చింత్యములు. తా అనునదే ప్రాతిపదిక (112) అన్నది. కానీ కు. పం. అట తమ అనునది ప్రాతిపదిక మనలే దని గుర్తింపవలసియున్నది. కానీ సుబో.లో 'తా' అనునది యాత్మార్థక శబ్దమున కేకవచనము (111) అనుటలో తానులో నువర్ణ మచ్చులో లోపించినదో, యవసానమందు లోపించినదో స్పష్టము గాదు.

సూత్రమున నాత్మార్థకమున కనునంశ మూహించుకొనవలసినదే. కాని స్పష్టము కాదు. పూర్వసూత్రమునఁ బ్రసక్త మగు నిన్ను ఇత్యాదులకే తాము, తమరు, తారు అనురూపము లగు నని తలఁచుట కిందు లక్షణమువలన నవకాశము కలుగుచున్నది. 'తామునకుఁ దమరు దారు నని రూపాంతరము' లని యేని చెప్పఁదగును.

సర్వ. 'ప్రౌఢవ్యాకర్తప్రక్రియను విడిచిపెట్టి రూపములను నిపతించుటకుఁ బూనుకొనెను. కాని యిదియు నవసరము కాదు. బాలవ్యాకరణము ఈమూఁడురూపములను ముందుగనే చూపియున్నది (356) అన్నది. ఇది యెంతయు యుక్తము. రూపములు చూపుపని సూరియే చేసె నిందు విశేష మేమి? చింతామణి వికృతివివేకములు చెప్పనియంశము లెల్ల నీతఁడు చెప్పలేదు. అట్టివి

www.mohanpublications.com

బాలవ్యాకరణోక్తము లని యుపేక్షించె ననవలె. కాఁగా నీరీతివిధానము ప్రయోజనవంతము గాదా.

"ఆత్మార్థకంబునకుఁ బ్రథమాబహువచనంబున రుమువర్ణంబు లగు, రువర్ణంబు పరం బగుచోఁ గొండొకయెడ తమయు నగు.' నన్నఁ గొంతనయము. తారు తాము అనువానికిఁ బ్రక్రియ స్పష్టముగాఁ (చింతామణికంటె) జెప్పిన ట్లవును. ప్రథమయందు విశేషము లేమి స్పష్టముగాఁ జెప్పకున్న నిబ్బంది లేదు. అయిన నీ నా తా మన శబ్దములప్రక్రియ నీతఁ డుపదేశించిననే సమగ్రమును సముచితము నైయుండెడి దని యింతకు ముందే గుర్తించియున్నారము.

'మన'శబ్దము రూపములం గూర్చి వ్యాకర్త యసలు ప్రస్తావింపలేదు. చింతామణి సాధించుటయే కారణ మనవలె. కానీ చింతామణి 'భూయ ఉభయార్థవాచీ యః కశ్చి ద్భవతి నిత్యబహువచనః, తస్య జసో ము శ్శసో లః' అన్నది. శస్సునకు లవర్ణవిధానమునుబట్టి తృతీయావిభక్తిపరత్వమున 'ల' అగునా కాదా? కా దని వ్యా.సం.స. (884) సూరి 'మనచేతను, మనలచేతను అని లట్టు వైకల్పికముగాఁ జూపెను. చింతామణియం దస్పష్ట మన్నను వచ్చిన నిత్యముగా రావలె. రాకున్న నసలు మానవలె. వికల్పత సిద్ధింపదు గదా. లట్టు నిత్య మని యెంచిన సూరియభిప్రాయమును సవరించి సూత్రింపవలె. వైకల్పికమే యని తలఁచినను తాము, తమరు, తారు నగు నన్నపద్ధతిచే (వీనిని సూరియుఁ జూపెను గదా) యీయంశమును గూడఁ జెప్పవలె. చెప్పఁడయ్యె.

మనకు సమకూరు (సభా. 2. 100) మనలమేనుల (ఉ.హరి. 654) మున్నగు ప్రమాణములం దిది వికల్ప మగుటను వఝలవారు నిరూపించిరి. (వ్యా.సం.స. 888)

## ఏకార్థకరూపాలు

**80. ఒక్కొకశబ్దంబులయత్వంబున కొత్వంబు విభాష నగు.**

ఒక్క , ఒక యనుశబ్దములయత్వమునకు నొత్వము విభాషగా వచ్చు నని సూత్రమునర్థము. ఒక్కఁడు–ఒక్కొఁడు, ఒకఁడు–ఒకొఁడు.

ఇట సర్వ. 'మహతి వాచ్య మైనపుడు కూడ ఈఒత్వము కలుగును. వ్యాకర్త యిక్కడ ఉదాహరణములను చూపలేదు. పూర్వమే (ప్రౌఢ. 65,66,67,68,70)

www.mohanpublications.com
ఒత్త్వముతోడి స్త్రీవాచకరూపములు ఉదాహరింపఁబడుటచే నిచ్చటఁ బురుషవాచకములను మాత్రమే ఉదాహరించుట జరిగె (362) నన్నది.

ప్రాతిపదికయందు విధింపఁబడినది. కావున మహదమహదర్థవివక్ష యవసరము కాదు. కానీ స్త్రీవాచకము లింతకు ముందు యుదాహరించి యుండెను. కావునను ఒకఁడు, ఒకొ౦ఁడు అనురీతిగా నివి మహదమహదర్థములు రెంట నవును. కావునను (స్త్రీవాచకేతరామహత్తు) సర్వ. అట్లు చెప్పుట కొంతవఱకు యుక్తమే.

ఒక్క , ఒక అనురెండుశబ్దములకును నీసూత్ర మొత్త్వమును విధించుచున్నది. సూరి యేకార్థము రూపములను జూపునపుడు ఒకఁడు ఒక్కడు అనురీతిగా రెంటిని జూపెను. దీనినిబట్టి ప్రౌఢవ్యాకర్త రెండును నేకార్థకము లయినవేర్వేఱు శబ్దములుగా నెంచె ననవలెను. కానీ యట్టియవసరము కానరాదు. సూరి యట నద్విత్వము లగు ఒకఁడు అనురీతివానిని ముందుగాఁ జూపి, సద్విత్వములను బిదపఁ జూపెను. కాఁగా నేకార్థకము 'ఒక' అనుశబ్ద మొక్కటే. ఆం.శ.శా. 'ఒక్క యన నేకం' బని సద్విత్వమునే ముందు చూపినది. కాని ఒకప్పుడు, (ఒకానొక) యనురీతిసంధి రూపముల ననుసరించి 'ఒక' యను నద్విత్వమే యాద్య మనియు దాని నూయేలాదులలోఁ జేర్చి ద్విత్వము సాధించుకొనఁదగు ననియుఁ దోఁచుచున్నది. ఒక్క యనునదే యాద్య మన్న నక్కటాదులలోఁ జేర్చి జడ్డలోపము చేయవచ్చును. కాని బాల.ప్రకీ.9 సూత్రము ననుసరించి ఒకప్పుడు ఇత్యాదిరూపము లసాధువు లనవలె. పదాదిస్వరము గూడుచో జడ్డకు లోపము లేదు గదా. కావున ఒక – ఆద్యము. ఊయేలాదులలోఁ జేరికచే ద్విత్వ మయి, ఒక్క యని యగు నని చెప్పఁదగును. అట్టియెడల నేకార్థమున రెండు వేర్వేఱు ప్రాతిపదిక లన నక్కఱ లేదు. రూపసామ్యము ననుసరించియు నివ్వాని నొకదానినుండి యిం కొకటి సాధించుట యుక్తము. అట్టియెడల 'ఒక' శబ్దమునందు మాత్రమె యొత్త్వము విధించినఁ జాలును. ఒకొ౦ అనునది యె ట్లనుసందేహ మక్కఱ లేదు. ఒక అనుదానితోపాటు 'ఒకొ౦' యనునదియు నూయేలాదులలోఁ జేర్పఁదగుఁ గదా. ఊయేలయూయాలలచాఁపునకు హ్రస్వము చెప్పి (బాల.ప్రకీ.4) సూరి యూయేలాదులలో ఊయెల ఊయల అనువానిని జేర్చుట (బాల.ప్రకీ.6) నిట స్మరింపఁదగును.

www.mohanpublications.com

బాల. నాశ్రయింప నక్కఱ లేకుండఁగా స్పష్టతకును నీతఁడు రెండింట నొత్వము విధించియుండును. కానీ యది యవసరము కాదు.

అందొఱు అనుచోఁ గూడ నిట్టి యొత్వము గలదు. (శ.ర.)

**81. ఒక్కొకాదులకు దువర్ణకంబు పరం బగునపుడు మహదర్థంబున రురువు గాగమంబులును, అవి పరం బగుచోఁ గకారమునకు లోపంబును, కకారాదులకు లోపంబుగా, దువర్ణకమునకు ద్విత్వయుక్తదువర్ణంబును, అమహదర్థంబున గకారాదులకు లోపబిందువులును విభాష నగు.**

ఒక్కొకాదు లనఁగా ఒక్క, ఒక్కొ, ఒక, ఒకొ యనునాల్గును గ్రహింపవలయు నన్నమాట. మహదర్థమున దువర్ణకము పర మగునపుడు వీనికి 'రు' మఱియు రువు అనునాగమములు విభాషగా వచ్చును. 'రు' వచ్చిన ఒక్కరుఁడు. 'రువు' ఐన ఒక్క+రువుఁడు అని కాఁగా – ఈ రురువుగాగమములు పరము లగుచోఁ బూర్వమందలికకారమునకు లోపము విభాషగా వచ్చును. ఒరుఁడు, ఒరువుఁ డు. ఇట్లే కకారాదులకు లోపము రాఁగా, దువర్ణకమునకు ద్విత్వయుక్తదువర్ణము విభాష నవును. ఒడ్డు. ద్విత్వయుక్తదువర్ణము విభాష గాన రానిచో ఒరుఁడు ఒరువుఁడు. కకారాదులలోపమును విభాష గావున రానిచో ఒక్కరుఁడు, ఒక్కరువుఁ డు మొ. అమహదర్థమున కకారాదులకు లోపమును బిందువును విభాష నగును. ఒండు. విభాష గావున ఒక్కఁడు ఇత్యాదు లమహదర్థమున నవును.

ఇందు లక్షణమునఁ బెక్కులు లోపములు గలవు.

'ఒక్కొకాదులకు' ననుట యవసరము గాదు. ఒక్కొ, ఒకొ యనునవి సైతము గ్రహించుటకయి యిట్లు చెప్పియుండవలె.

ఒక శబ్దంబునకు మాత్రమె విధించినఁ జాలును. ఒకరుఁడు, ఒకరువుఁడు అని యవును. ద్విత్వము కాఁగా, ఒక్కరుఁడు ఇత్యాదులు ఒత్వము రాఁగా ఒక్కొరుఁ డు ఇత్యాదులు నవును. (తత్త్వ. 161)

ఒక శబ్దమంబునకు నని చెప్పుటవలన ఒకొఁడు ఇత్యాదులు గా వనుభయము లేదు. ఏకార్థకంబునకు అన్న నెంతయు సముచితము (బాల. ఆచ్ఛి. 29). (సూరి యొక్క శబ్దమున కొక్కదానికే ఆం. శ. శా. లోఁ జెప్పియున్నాడు)

www.mohanpublications.com

పిదప సూత్రము 'డువర్ణకంబు పరం బగునపు' డని యున్నది. ఇటఁ బ్రథమైకవచనముగా నవునది డుఞు. కావున బిందుసాధక మైనజిత్త్వమును దొలఁగించుకొన నేల? డుఞ్వర్ణకం బనుట యుక్తము.

'డువర్ణకంబు పరం బగునపు' డనుటచేఁ బ్రథమైకవచనము పర మగునపుడు మాత్రమే యీకార్యము లవు నని నియమించిన ట్లవుచున్నది. కాని (ఒకరులు) ఒకరువులు, ఒకరునిచేత, ఒకరువులయం దనురీతి నీకార్య మెల్లవిభక్తులయందును ననఁగా నేవిభక్తి పర మైనను నగుచున్నవి.

కావున 'విభక్తి పరం బగునపు' డని సామాన్యముగాఁ జెప్పవలయను. 'సుప్పురా రు క్కొండె నగు' మున్నగురీతి సూరి చెప్పె. (ఆం.శ.శా)

ఇంక సూత్రమందలి'డువర్ణకం' బనునదే యితరవిభక్తులకు నుపలక్షక మని చెప్పవచ్చును. కానీ యట్టియవసరమును లేకుండ 'విభక్తి పరం బగునపు' డని చెప్పుట సమగ్ర మయియుండును.

'రురువుగాగమంబులు' అనుటయు సూత్రమునందు స్పష్టముగా లేదు. ఆ రురువుగాగమంబు లనుచో కకారము నిద్వర్ణముగా వువర్ణముపైఁ జేర్చెను. ఆగమంబులు అనుబహువచనముచే 'రురువు' అనునది మొత్త మొకటే యాగమ మని చెప్పరాదు. కాని 'రు' ఒకటి, 'రు' ఒకటి, 'వు' ఒకటి మొత్తము మూఁడాగమములు చేయవచ్చునే. 'రు' ను రెండుసార్లు చెప్పు టేల యన్నచో 'రురు' అనునాగమ మొక్కటి యని, 'వు' అనునాగమ మొక్కటి యనియుఁ జెప్పుట కవకాశము గలదు గదా. రెండాగమములలో నొకటి కిత్తుగాఁ జెప్పిన రెండవది యేమి కావలె? ఎచ్చట రావలె? కావున రురువు అనువానిలో 'వు'వర్ణముపైవలె నిద్వర్ణ మగుకకారమును మొదటి రువర్ణముపైఁ గూడఁ జేర్చుట యుక్తము. 'రుగ్రువుగాగమంబు' లని చెప్పవలయును.

'రుగ్రురువుకా వన్యతరస్యా' మ్మని సూరి సూత్రాంధ్రమునఁ జెప్పుట గమనింపఁ దగును.

"అవి పరం బగుచో గకారమునకు లోపంబును" అని చెప్పెను. ఇట కకారము అనగా 'క్క' వర్ణము మొత్తము గ్రహింపఁబడునా? కకారవ్యంజనము మాత్రమే లోపించి పైని స్వరము నిల్చియుండవలెను. కొక్కొలు స్వరసహితముగా లోపించుట

www.mohanpublications.com
కవకాశము లేదు. కాని లోపించు ననుట సూత్రకర్త యభిప్రాయము గావలెను. ఇట్టియనిష్టార్థము కల్గకుండc 'దుదిద్రాయికి లోపంబు' నని చెప్పcదగును.

'రుక్కు రాc దొలిద్రాయి మివులు' నని సూరి (ఆం.శ.శా.) పేర్కొనె.

'కకారాదులకు లోపంబు రా' ననునది దోషయుక్త మని వ్యాఖ్యలు పేర్కొన్నవి. కకారాదు లన లోపించున వేవి? పూర్వమున కకారమున కొక్కదానికే కదా లోపము చెప్పెను. ఇట వ్యాఖ్యలు కక్కకొక్కొ యనువానికి లోపము చేసినవి. (ఘం. 93 మొ.) అనcగా నచ్చహితమునకు. అది లక్ష్యానుగుణము. అ ట్లర్థము చేయుటకు లక్షణమున నవకాశము లేదు. పోనీ యవియే లోపించు నందము.

అవి లోపింపcగా ఒరుcడు, ఒరువుcడు అనుస్థలమున ద్విత్వయుక్తడువర్ణము వచ్చిన ఒరుcడు ఒరువుడ్డు అని కావలెను గదా యనcగాc దత్త్వ. విభాష గావున రురువుగాగమములు రానపు (160) డని వివరించినది. కానీ యిది సరి కాదు. 'అవి పరం బగుచో గకారంబునకు లోపం బగు' ననుటచే, రురువుగాగమములు వచ్చి పరముగా నున్నపుడే కకారము లోపించును. అవి రానపుడు పర మగుట సంభవింపదు గావున గకారమునకు లోపమే రాదు. అట్టియెడల 'గకారాదులకు లోపంబు రా' నని సూత్రకర్త చెప్పుచుండcగా రురువుగాగమములు లేనపు డని వ్యాఖ్యానించుట యెట్లు గుదురును?

పోనీ. అట్లే రురువులు రానపుడు, 'క' లోపించునపు డనియే యర్థము చేయుదము. అపుడు 'కకారాదులకు లోపంబు రా' ననున దెట్లు సమన్వయించును? కకారము తప్ప నిం దేమి లోపించినది? రురువులు రానే లేదు గదా. సూత్రకర్త యింతకు ముందు కకారమునకు లోపము చెప్పెనే కాని కకారాదులకు లోపము చెప్పలేదు.

కకారమునకు లోపము చెప్పి కకారాదులకు లోపము రా ననుట యెట్లు సమర్థింపవలె.

సర్వ. 'కకారాదు లనుచోటియాదిశబ్దముచేత రురువు అనునాగమములను గూడ గ్రహింపవలసియుండు' (363) నన్నది. రురువులు విభాషగాc జెప్పెను గాని లోపించు నని చెప్పలేదు. అట్టియెడలc 'గకారాదులకు లోపంబు రా' ననురీతిగా రురువులును లోపించునట్లుగా నన్వయించుట గుదురదు.

www.mohanpublications.com

రురువులు వచ్చుటయే విభాష గావున రురువులకు లోపము చెప్పవలసిన యవసరమే లేదు.

'కకారాదులకు లోపంబు రా' ననువిధానసామర్థ్యము నాశ్రయించి దువర్ణకము పరముగా నుండ ఒకరుఁడు అనుచో కవర్ణము మొదలుకొని పరముగా నున్న దువర్ణమునకుఁ బూర్వమువర్ణ కున్నవర్ణము లెల్ల లోపించు నని యర్థము చేసికొనవలసియుండును. ఇంతకంటె మార్గాంతరము, విధించుట. లాఘవము.

దువర్ణమునకు 'ద్విత్వయుక్తదువర్ణ మగు' ననెను.

ద్విత్వయుక్తదువర్ణ మన్న 'దుదు' కావలె ఒదుదు అని యుండదు. పైలోపమును వివరించి దువర్ణకమునందలిదకారమునకు ద్విత్వము వచ్చు నని యుండఁదగు నన్నది. (162) ఈసవరింపును సరి కాదు. దువర్ణక మని వ్యాకర్త చెప్పినను ప్రత్యయ మిట డుజు. దకారమునకే ద్విత్వము విధించిన బిందు వే మగును. ఒండ్డు అని కావలదా? రురువులు రానపుడు క లోపింపఁగా నని కదా తత్త్వ. వ్యాఖ్యానించినది. (ఈపక్షమున బిందువునకే దకారము విధించుకొనుట కొంత నయము) కాని యదియు సరి కాదు.

అసలు 'దు' అనుదానికి 'డ్డు' అని యైనను సూత్రకర్త ఆదేశము చేయ నేల? ఆవేశింపఁబడుదానియందు దువర్ణ మెట్లును గలదు. విశేషము దకార మిం కొకటి. అది యొక్కటే విధించుట యుచితము గదా.

దువర్ణమునకు డ్డు విధించినను లేదా తత్త్వ. వలె దకారమునకు ద్విత్వము చెప్పినను నసంగతమే. దీనికి బహువచనస్థలమున ఒక్క+లు అని లువర్ణకము పరముగా నుండును. ఇట దువర్ణకమే లేమి 'డ్డు' వచ్చుట కాని, లేదా దువర్ణమునందలిదకారమునకు ద్విత్వ మగుట గాని, యసంభవములు. కావున ఒడ్డులు మున్నగుప్రథమైకవచనేతరస్థలములందలిరూపము లసాధువు లవుచున్నవి.

మొత్తమువిూఁద ఒడ్డు అనురూపసాధనమువిధానము సముచితముగా లేదు.

ఇంకఁ దరువాత సూత్రమున అమహదర్థమునఁ 'గకారాదులకు లోప బిందువులు విభాష నగు' ననునది సైతము సరిగా లేదు.

కకాకారాదులు లేమి సర్వ. అదిశబ్దముచే రువులు గ్రహింపవలె ననియు మహదర్థకరూపమునుండియే సూత్రకర్త యిది సాధించె ననియుఁ బేర్కొన్నది

www.mohanpublications.com

(363) రురువుగాగమములు మహదర్థమున విధింపఁగా నమహదర్థమున వచ్చు టెట్లు? కకారాదు లనుట వ్యర్థమె యనక తీఱదు. లేదా తత్త్వ., ఘం. లు భావించినట్లు 'క్కకక్కొకొ'లే కకారాదు లనవలె.

ఒకఁడు అనుచో నంత్యాక్షరములోపము వేఱుగాఁ జెప్పియున్నచో నమహ దర్థమున ఒం డని యగుటకు ప్రక్రియ సూటిగా సుగమముగనే సిద్ధించెడిది. కాఁగా సర్వ. తలఁచిన ట్లిందులకై యీరూపము ఒకరుఁ డిత్యాదులకు ముందే చెప్ప నవసరమును లేదు (సర్వ. 363)

మహద్రూపమునుండి సాధింపఁదలచుటయే యనవసరము. కయిరాదులలోఁ జేర్పఁదగు. 'ఏకాదే రమహతాం చ డా వు న్న' అనుచింతామణిలక్షణము నహోబిలపతివివరణమును వ్యాకర్త దృష్టియం దుండియుండనవు. కావున డుఋన కయ్యును దీనిని మహద్రూపము నుండి సాధింప నక్కఱ లేదు.

అస లంత్యాక్షరలోపము ననవసరమే. లోపబిందువు లనువిధానమును తత్త్వ. (161) సర్వ. (362) వ్యాఖ్యలు తిరస్కరించినవి.

కానీ సర్వ. భావించినట్లు కకారమునకే లోపము చెప్పఁదగు ననుటయు సరి కాదు. ప్రథమైకవచనరూపమునే దృష్టియం దిడుకొన్నట్లు చెప్పఁజాలును. దీనికి బహువచనము లేదు (బాల. ఆచ్ఛి. 24). ద్వితీయాద్యేకవచనములం దె ట్లుండును? కావున ఒండు, ఒడ్డు అనువానిని మార్గాంతరమున సాధింపవలె.

ప్రౌఢవ్యాకర్త ఈలక్ష్యణములనుబట్టి 'యొండు' అనునది యమహద్ రూపముగనే యంగీకరించె ననవలెను. ఈతడు శ.ర.లో కూడ ఒండు అన్యము ఏకము అని యమహర్థమును మాత్రమే చూపెను. కావున నీతఁ డొండు మహదర్థకముగా గుర్తించె ననుట కాధారము లేదు.

కానీ సూరి ఒండు అనునది మహద్రూపముగాఁ జూపుటయే కాక (బాల. ఆచ్ఛి. 24) ఒండులు-ఒండ్లు అనుబహువచనరూపములు చూపెను. ఒండ్లు అనునది మహదర్థకముగా నంగీకరించెను. అట్లె ఒడ్డులు- ఒడ్లు అనువాని ననుసరించియు శబ్ద. 86సూత్రమందలి 'తఱచు' శబ్దముచే నిట లులలకు రురలు రాలే దని గుర్తింపవలసియుండు. ప్రౌఢవ్యాకర్త ఇట రుర లగుట రావు.

www.mohanpublications.com

ఇంతకును 'ఒండు' అనువహద్రూపము నంగీకరింపకపోవుట యుక్తమా? యన్న దాలోచింపవలసియున్నది.

ఇట సర్వ. 'ఒండు' అనునదీనికి మహదర్థమును బ్రయోగములు మృగ్యము లనియే తలఁచినది (364)

కానీ వ్యా.సం.స. అంతకు ముందే యిట్టిప్రయోగమును జూపినది. అమ్మహోగ్రపుమహితాస్త్ర మొండ్లకును రాదు మగుడ్పఁగ (సౌప్తి. 2.70) (వ్యా.సం.స 901) దీనికిఁ బ్రయోగములు పెక్కులు గలవు. ఒండ్లకున్ గోచర మట్లె (కర్ణ. 1.266) పెద్దవా రొండ్లు లే రైరేనియు (సౌప్తి. 2.112) వే లే దొండులన్ (ద్రోణ. 4.20) ఒండ్లవి సొమ్ములు ర మ్మనిన్ వచ్చునె (అర. 447) ఒత్తొరు వొండులవలనఁ బుట్టదు గదా (ఉద్యో. 1.278) ఒండ్లకుఁ గీ డొనరింపఁగల్గినన్ (మను. 3.50) దైవంబు దప్పించినన్ మతి వే ఱొండుల కెక్కునె (సింహా. 10.102) ఇ ట్లిది ప్రచురప్రయోగప్రసిద్ధమే. "ఒండుశబ్ద మన్యాక మై' అని వఝులవారు (వ్యా.సం.స. 90) పేర్కొనిరి. సూ.ని. ఒకఁ డనియర్థము చూపినది. ప్రయోగ మీయర్థమునఁ జూపలేదు. అందుకే వ్యాకర్త దీని నిట సాధింపలే దేమో యని సమర్థింప వీలు లేదు. ప్రౌఢవ్యాకర్త యమహదర్థముగా సాధించిన 'ఒడ్డు' అనునదియు నన్యార్థకమె. (వ్యా.సం.స. 900)

కాఁగా నిటఁ బ్రౌఢ.చెప్పినప్రక్రియ యామోదయోగ్యము గాకున్నది.

(ఆం.శ.శా.) సూరిలక్షణముల ననుసరించి యీరూపములను స్పష్టతకై పెక్కు సూత్రములుగా నిట్లు సాధింపఁదగియున్నది.

(1) మహదర్థంబున నేకార్థకంబునకు విభక్తి పరం బగుచో రుగాగమంబు విభాష నగు. (సుప్పు రా రు క్కొండె నగు. ఆం.శ.శా.) ఒక+రుఁడు.

(2) రుక్కు పరం బగుచో కవర్ణంబునకు లోపంబు విభాష నగు. (రుక్కు రా దొలి ద్రాయి మివులు) ఒరుడు (ఒక+రుడు)

(3) రుక్కునకు వు క్కగు. ఒరువుఁడు, ఒకరువుడు.

1. విభక్తి పరం బగుచో నొకశబ్దమునంత్యాక్షరంబునకు బిందుపూర్వకడకారంబు విభాష నగు.

2. 'అమహదర్థంబున నాబిందువున కెల్లెడల డకారంబు విభాష నగు. అగుచో

www.mohanpublications.com
స్త్రీసమత్వం బగు'. ఎల్లెడల ననుటచేఁ బ్రథమయందును బిందువునకు డకార మగును.

ఇందు ఒడ్డు అనుదాని కేకవచనమందు ప్రయోగము కానవచ్చుట లే దని సూ.ని. పేర్కొన్నది. ఒండు సైత మేకవచనాంతముగాఁ బ్రయోగములందుఁ గల దేమో వెదుకవలెను. ఏకవచనప్రయోగ మద్దానికి లభింపనిచో నేకవచనమున నమహదర్థమున మాత్రమె 'ఒండు' రూపము గల దని గుర్తింపవచ్చును. మహ దమహదర్థములు రెంట నీపక్షమున నిది స్త్రీసమ మని గుర్తింపవలె. ఇది యింకను నిశితముగాఁ బరిశీలింపవలసియున్నది.

**82. టివర్ణం బమహదర్థంబున నొక్కఁడాదులడువర్ణకంబునకు విభాష నగు.**

అమహదర్థమునందలి యొక్కఁడు మొద లగువానియందలి'డు'వర్ణము స్థానమున 'టి' వర్ణము విభాషగా నాదేశముగా వచ్చును. ఒక్కఁడు, ఒక్కటి మొ.

ఇట సర్వ. 'పూర్వసూత్రముచేత సాధింపఁబడిన ఒండు అనుశబ్దమును వ్యాకర్త యుదాహరణములలో చేర్చలేదు. అదియు చేర్చవలసినదే. చేర్చుట సమంజస' (364) మన్నది. ఇది సరి కాదు.

ఒంటి యనుదానికి ఒకటి యని యర్థము లేదు. శ.ర. ఏకాకిత్వ మనియు సూ.ని. ఏకాకి, ఏకాకిత్వ మనియు నర్థములు చూపినది. సూరి సైతము 'ఒంటి యొంటరి యొంటిగాఁడు నా నేకాకి యేకాంతము శూరుం డేకచరంబు నోలి నగు' (ఆం.శ.శా.) ననెను. ప్రౌఢ. దీనిని తద్ధి.15తో సాధించెను. ఒంటికన్ను అనురీతిసమాసములం దిది యేకార్థక మయియే కానవచ్చుచున్నది.

ఈలక్షణమందలియొకలోపమును కు.పం.'సూత్రమున డువర్ణకం బనుటకన్న డుజ్వర్ణకంబున కని యుండుట మే' (72) లని తెల్పినది. ఇది సమంజసము. లేనిచో టకారము పరుష మగుటచే డువర్ణము ముందఱి (జిత్వఫల మగు) బిందు వట్లే నిలిచి, 'ఒకఁటి' యనురీతిరూపము లేర్పడవలసినప్రమాదము కల్గును.

ఘం. 'డువర్ణకము డుజుగా నిర్దేశింపఁబడియుండుటచే (బాల.తత్స.22) డుజ్వర్ణకమునకే టివర్ణ మగు నని గ్రహింపనగు (94) నని సమర్థించినది. కానీ సూరియే బిందువుతో డువర్ణమున కగుకార్యము చెప్పునపుడు డు జనుట కానవచ్చును. (బాల.సంధి.49 మొ.)

www.mohanpublications.com
ఇటఁ గూడ డుజ్వర్ణక మనుట యవసరము.

ఒక్కఁడాదు లనుటయు సరి కాదు. (ఒక్కఁడ్వాదు లనఁదగు) ఒక్కడాదు లని ప్రథమాంతముగా నిర్దేశించుటచే నింతకు ముందు సూత్రము సాధించు ఒండు అనునదియు గ్రహింపవలసియుండును. ఒండు పదమున కీకార్యము లే దని విభాషను నియమించుకొనవలెను.

ఒక్కటి మొద లగునాలుగురూపములకయియే యీసూత్ర మారబ్ధము. ఈ నాల్గింటిని సంగ్రహింపవలె ననునుద్దేశముతోనే సూత్రకర్త ఒక్కఁడాదు లని యుండవచ్చును. కానీ యనవసరము.

సూరి 'ఒక్క యన నేకంబు. దానియిత్వంబున కొత్వం బగు. టివర్ణంబు ముపర్ణంబుంబోలె సూ కగు' నని చెప్పె (ఆం.శ.శా.). కాఁగా ఒకాదులకు డుజు చేయుటయు, దానికి టివర్ణము చేయుటయు, ననవసర మైనప్రక్రియ.

అంతే కాక యిట డువర్ణమున కనుటచేఁ బ్రథమైకవచనమందే యవును. ఈ సంఖ్యావాచకమున కమహదర్థకమునకు బహువచనము లే దని సూరి నిర్ణయించెను. (అచ్చి.24) కావున దీనికి బహువచన మెట్లును లేదు. కానీ ద్వితీయాదివిభక్తులం దేకవచనాంతరూపము లుండనవును. ఒకటిని, ఒకటిచేత, ఒకొటిని ఇత్యాదులు గలవు. ద్వితీయాద్యేకవచనములందును టివర్ణము గలదు. అయ్యది యీసూత్రముచే సాధ్యము గాదు. డుమంతత్వపక్షము ననుసరించి ద్వితీయాద్యేకవచనమున నిగాగమ మగును. ఒకనిని ఇత్యాదులుగనే యమహదర్థమునను డుమంతతాపక్షమున నగును. ఒక్కటి యనురూపము నీ వ్యాకర్త డుమంతమునుండి సాధించుటచే ద్వితీయాదివిభక్తులందు డువర్ణక ముండదు గావునను ఒకటిని ఇత్యాదులు వ్యాకరణసిద్ధములు గాకుండఁ బోవు చున్నవి. ఒకటన్, ఒకొటన్ మున్నగురీతివానింబట్టి (వ్యా.సం.స.903) ఇది యౌపవిభక్తికము. ద్వితీయాద్యేకవచనములయం దవున దగుటచేఁ బ్రథమైక వచనమునందు రాదు. కావున డువర్ణకమునకు టివర్ణము విధించె నేమో. కానీ డుజునకు టివర్ణము చెప్పినచో నౌపవిభక్తిక మె ట్లగును? ద్వితీయాదులం దొకనిని అనురీతిగా నిగాగమయుక్తమే కావలెను. ఇది (యనుదంత మగుతెనుఁగు) డుమంతము. నిగాగమము రాక ఔపవిభక్తిక మగుట కాధార మేది? కాఁగా డుమంతత్వపక్షమున ఒకఁడు, ఒకనిని ఇత్యాదు లవును. తదభావపక్షముననే

www.mohanpublications.com

ఒకటిని, ఒకటను ఇత్యాదు లవును. కావునఁ బ్రథమైకవచనమందలి 'యొకటి' అనుదానిం గూడ డుమంతతాభావపక్షము నాశ్రయించియే సాధింపవలె. అనఁగా డువర్ణమునకు టివర్ణకవిధానము సరి కాదు.

ఇంక సూరి పేర్కొన్నట్లుగాఁ బ్రథమైకవచనప్రత్యయముగా 'టి' అనునది యేకార్థకశబ్దముపైఁ బ్రత్యేకముగా విధించుటయే యుక్తము. 'టివర్ణకం బేకార్థకంబున కమహదర్థంబునం బ్రథమైకవచనంబున నగు' నని చెప్పఁదగు. ఓయారాదులలోఁ జేరికచే ఒక్కఁడు అని యవుట కెట్టియిబ్బందియును లేదు. కాఁగా నీవిధానమును సముచితముగా లే దనక తప్పదు.

**83. ఎక్కటి యెక్కటి.**

ఎక్కటి యనునది ఒక్కటి యనుదానికి రూపాంతర మని సూత్రమునర్థము. సు.బో. (118) ప్రయోగములు శ.ర. నుండి చూపినది.

ఉద్దేశ్యవిధేయభావము ననుసరించి 'యొక్కటి యెక్కటి' యని సూత్రమున నుండుట యుక్తము. (162) అన్నది తత్త్వ. దీనినిబట్టి వాక్యమున నుద్దేశ్యము ముందుగను విధేయము పిదపను జెప్పవలె నని యీవ్యాఖ్య భావించిన ట్లున్నది. అ ట్లుండుట తఱుచుగాఁ గాన్పించుచున్నను విధేయము ముం దుంట విరుద్ధము గాదు. వాక్య.6. వీరభోజ్యము సుమ్ము రాజ్యము. ఇందు రాజ్యము విశేష్యము ఉద్దేశ్యము. వీరభోజ్యము విశేషము. విధేయము. అని వ్యాకర్త వివరించెను. ఇందు విధేయము ముందును నుద్దేశ్యము పిదప నుండుట స్పష్టమే.

పిదపఁ దత్త్వ. వైకల్పిక మని సూచించుటకై సముచ్చయమును గూర్చుటయు నావశ్యకము. 'ఒక్కటి యొక్కటియు' నని సూత్రింపఁదగు (163) నన్నది.

'ఎక్కటి' యనురూపము గల దని సూరి సూత్రాంధ్రమునఁ బేర్కొనె. ఎక్కటి యనియె సూత్రము. రూపమును నిర్దేశించుటకంటెఁ బ్రక్రియ చెప్పుట యుక్తము గదా. నిపతింపవలయుటకు విశేషకార్యములు నిందుఁ బెక్కులు లేవు.

'ఒక్కటిశబ్దంబు నొత్వంబున కెత్వంబు విభాష నగు' నని సూత్రింపఁదగు ఎకటి, ఎక్కొటి యిత్యాదులు లే వనుటకై 'ఒక్కటి' నిర్దేశ మవసరము.

www.mohanpublications.com

## సంఖ్యావాచకములు - గువర్ణాగమము

**91. రురవర్ణకంబులు పరంబు లగునపుడు సాధారణంబుగ సంఖ్యా వాచకంబులకు గువర్ణంబు పూర్వాగమం బగు.**

89 సూత్రముచే లులలకు రురలు కాఁగా, ముందటిసంఖ్యావాచకములకు సాధారణముగా గువర్ణ మాగమముగా వచ్చు నని యభిప్రాయము. ఐదు+లు 89చే ఐదు+రు ప్రస్తుతసూత్రముచే – గు. ఐదుగురు. ఇట్లే ఆఱుగురు, ఏడుగురు మొ.

సాధారణముగ ననుటవలన ఎనమండ్రు ఇత్యాదులం దీయాగమము లే దని సూత్రకర్తయే వివరించెను. 'సాధారణముగా నగు' నన నసాధారణముగాఁ గాకుండుటయుఁ గల దని యర్థము. అది యెనిమిది ఇత్యాదులలో నన్నమాట.

ఈగువర్ణాగమస్థితి నిట్లు గుర్తింపవచ్చును. ఒక్క, ఎనిమిది, తొమ్మిది, పది, యుత్తరపద మగుసంఖ్యావాచకములకును నీగువర్ణాగమము లేదు. సూత్రకర్త యిట 'పదుగురు' అనియే చూపెను. దీనివలన 'ఐదుగురు' ఇత్యాదులందువలె గువర్ణ మగుట నిత్య మగు నని తలంప నవకాశ మేర్పడుచున్నది. కానీ ప్రౌఢవ్యాకర్తయే 93 సూత్రమునొద్ద 'పదురు' అనియు, 'పదుండ్రు, పదుగుండ్రు', చూపెను. సూరి 'పదుగురు, పదురు, పదుగుండ్రు, పదుండ్రు' అని చూపెను. కాఁగాఁ బదిశబ్దమునకు గువర్ణాగమము వికల్ప మని స్పష్ట మగుచున్నది. (పలు శబ్దమునకుఁ దరువాతఁ (బ్రౌఢ. చెప్పినది.) ఇరుగురు ఇత్యాదులలో ఇరుగు అనురీతిరూపములు లేవు. అనఁగా నిట నిత్యమే. కాఁగా ద్విప్రభృతులకును (మూఁడు, నాలుగు, ఐదు, ఏను, ఆఱు, ఏడు,) వే, పలు శబ్దములకును నీగువర్ణము నిత్యమే. వ్యస్తం బగుపదికి విభాష. (ఇతరములకు లేదు) కావున నీయర్థమే స్పష్టముగా సూత్రింపవచ్చును. (ద్విప్రభృతులకు వేయి పలుశబ్దంబులకు రురలు పరం బగుచో గుగామం బగు. వ్యస్తం బగుపదికి విభాష నగు' నని సూత్రించి ఏడువఱకుఁ గల సంఖ్యావాచకము లిట ద్విప్రభృతు లని వివరింపఁదగును.)

ఈసూత్రరచనమును సముచితముగా లేదు. ఇట సుగమ. 'సూత్రమునందు గువర్ణ మెచ్చట నాగమ మగునో చెప్పఁబడకున్నను రువర్ణకములకు ముందే

www.mohanpublications.com
ఆగమ మని గ్రహించుట భావ్య' (102) మన్నది. ఎచ్చట నాగమ మగునో చెప్పకపోలేదు. చెప్పినది సరి గా దంతె.

సంఖ్యావాచకంబులకు గువర్ణంబు  పూర్వాగమం బగు ననువిధానమును బట్టి సంఖ్యావాచకములకె వెనుక నిది రావలసియున్నది. పది+రు అనుచో 'గుపదిరు' అనురీతిగా నపరూపము లేర్పడవలసియున్న దని తత్త్వ. (169) ఘం. (98) స్పష్టము చేసినవి.

ఆలోపమును వారించుటకయి తత్త్వ. 'సంఖ్యావాచకంబులకుఁ బరంబు లగు రురవర్ణకములకు గువర్ణకంబు సాధారణముగాఁ బూర్వాగమం బగు' (169) నని సవరించి చూపినది.

ఇందు గు'వర్ణక' మనియు, నదియు నాగమ మనుటయు విశేషము.

సర్వ. తత్త్వ.నే యనుసరించి పైలోపమును దీర్చి 'సాధారణంబుగ సంఖ్యా వాచకంబులమీఁదిరురవర్ణంబులకు గువర్ణంబు పూర్వాగమం బగు' నని సూత్రరచన సాగినయెడల సుష్ఠుగా నుండు (372) నన్నది.

ఇతరవ్యాఖ్య లిట్లు చెప్పుటలో నష్టము లేదు. కాని సర్వ. పేర్కొనుట మాత్ర మసమంజసము. ఏల యన 93 సూత్రమువద్ద 'సర్వనామములకు బిందు పూర్వకడకారం బంతాగమం బగు' అని యుండవలయు (365) నన్నది. కావున నీవ్యాఖ్య సవరణము ననుసరించి రురలు పర మగునపుడు బిందుపూర్వకడకారము సర్వనామమునకే యంతమున వచ్చిచేరును. ఇట నీగువర్ణము నీవ్యాఖ్య రురలకుఁ బూర్వాగమముగాఁ జెప్పినది. గువర్ణాగమమును బిందుపూర్వకడకారమును రెండు నవునది రెండు శబ్దములకే. పలు, వ్యస్త మగుపది. పది+రు అని కాఁగా రువర్ణమునకుఁ బూర్వమున గుగాగమ మై, పది+గురు అని యగును. బిందు పూర్వకడకారము సంఖ్యావాచకమున కంతమున వచ్చు ననుటచే పదిండ్+గురు పదిండ్గురు అనురీతి కావలెను. ఈరెండింటిలో నేది ముందు (ప్రథమముగా) చేసినప్పటికిని బదిండ్గురు అనురూపము మాత్రము తప్పదు.

96 సూత్రమునొద్ద పలుశబ్దమునకుఁ బిదప గువర్ణమును విభక్తికి (ముందు) బిందుపూర్వకడకారమును సూత్రకర్త చెప్పఁగాఁ బూర్వవిధానముతో సామ్య ముండవలె నన్నది సర్వ. (376) ఈవ్యాఖ్య సవరణమున కనుగుణముగా నట్టి

www.mohanpublications.com
సామ్యమును బలు శబ్దమునొద్దను గుదిర్చినచో 'పలుండ్గురు' అనురూపమును తప్పదు. కాఁగా నిట నీవ్యాఖ్య రురలకుఁ బూర్వాగమ మన్న నయ్యది సుష్ఠుగా నుండుట లేదు. ఏ దే నొకచోట (రెండును) నీవ్యాఖ్య తనసవరణసూత్రములును సవరించుకొనవలసియున్నది.

తత్త్వ. గువర్ణము రురలకుఁ బూర్వాగమ మన్నది. పదుగురు అని యగును. కానీ యీవ్యాఖ్య బిందుపూర్వకడకారమును రురలకే పూర్వాగమ మన్నది. (171) అట్టియెడ బిందుపూర్వకడకారమును, గువర్ణమును రెండును రురలకే విధింపఁ బడుటంజేసి యేది చేయవలె. బిందుపూర్వకడకారము చేసి, 'ంఁడ్రు' అని కాఁగా నిది ప్రత్యయమే కావున దీనికి ముందును చేయవలెనా? గువర్ణమునే ముందుగా రురల కేల చేయరా దని యనుమానము సహజము. సమాధానము లేదు. బిందుపూర్వకడకారము సర్వనామముల కని సామాన్యముగాఁ జెప్పుచుండఁగా గువర్ణాగమము సంఖ్యావాచకముల కని విశేషముగాఁ జెప్పుటచే బిందుపూర్వక డకారమును బాధించి గువర్ణాగమ మొక్కటే యగు ననవలసియున్నది. పదుగురు ఆగును, గాని, పదుగుంఁడ్రు కానేరదు.

కావున నీమార్గమును సమంజస మనరాకున్నది. సూత్రములం దెట్లును నొక లోపము గల దని చెప్పక తప్పదు.

కాఁగా గువర్ణమును రురలకుఁ బూర్వాగమ మనుటకంటె సంఖ్యావాచకముల కంతాగమ మనుట యుక్తము. బిందుపూర్వకడకారమును రురలకుఁ బూర్వాగమ మనుటయే యుక్తము.

సర్వ. తలఁచిన సామ్య మిటఁ జెల్లుచున్నది. గువర్ణము నీప్రౌఢవ్యాకర్త 96 సూత్రమున పలుశబ్దమునకే విధించెను. అట్లే యిట సంఖ్యావాచకములకే యంతాగమముగా 'గు'వర్ణమును జెప్పఁదగును.

బిందుపూర్వకడకారము రురలకుఁ బూర్వాగమ మనుటతో ఓఁడులు, ఆంఁడ్రు, గండంఁడ్రు ఇత్యాదులను బోలినదిగాఁ గూడ గుర్తింప నవకాశము గల్గును.

సూరియును (అయీయేలకు డు ఙగు) తొలివానికిం బయి డు ట్టొండె నగు (శ.ల.సం.3.161) డుద్విరహంబున రవర్ణకంబునత్వం బిత్వం బగు (శ.ల.సం. 1.163) (ప్రౌఢ.శబ్ద.90) అని డుద్విధానముచే బిందుపూర్వకడకారమును ఉలకు

www.mohanpublications.com
చెప్పెను. కావున బిందుపూర్వకడకారమును జెప్పినసూత్రకర్తవిధాన మెట్లును సరిగా లేదు. కావున రురలకే యని గ్రహింపఁదగు. ఇట్లే గువర్ణమును సైతము సూరి పల్వాదే రుతో గున్ (సూత్ర) అని గుగాగమముగాఁ బ్రకృతికే విధించుటయు గమనింపఁదగును.

ఇంక ఇరుగురు ఇత్యాదులలో సంఖ్యావాచకమునకు నగువికారములు చేసిన పిదపనే గువర్ణాగమము చేయవలసియున్న దని మాత్ర మీపక్షమున గమనింప వలసియున్నది.

## బిందుపూర్వకడకారము

**93. రురవర్ణకంబులు పరంబు లగునపుడు కొన్నింటికి నిత్యముగాను గొన్నింటికి వైకల్పికముగాను బిందుపూర్వకడకారంబు పూర్వాగమం బగు.**

బహువచనలులలకు రురలు కాఁగా నయ్యవి పర మగునపుడు కొన్ని సర్వనామములకు నిత్యముగాను, గొన్నిసర్వనామములకు వికల్పముగాను బిందు పూర్వకడకారము రురలకుఁ బూర్వమం దాగమముగా వచ్చు నని యర్థము.

వా+రు, వా+రన్ అని కాఁగా నిట రురలకు ముందు బిందుపూర్వకడకారము రాఁగా, వాండ్రు, వాండ్రన్ అని యవును. ఇట నీకార్యము వైకల్పికము. ఇది రానిచో వారు. 91 సూత్రముచే వారిన్ ఇత్యాదిగ నుండును.

సర్వనామములు కొన్నింటికి నిత్యము. ఎనమండ్రు, తొమ్మండ్రు ఇత్యాదులలో ఎనమరు అనురీతిగా నిక్కార్యము రానిరూపములు లేవు. కావున నట నిత్య మని గ్రహింపఁదగును. కొన్నింటికి నిత్యముగాను కొన్నింటికి వైకల్పికముగాను అనుటలో గొన్నింటి కసలు లే దనురీతిగా నర్థము చేయుటకును నవకాశము కల దని తోఁచుచున్నది. (సూత్రకర్త యింతకు ముందు చూపిన ఎల్లరు అనుదాని కెల్లండ్రు అనురీతిరూపము లేదు ఇరువురు, వేవురు ఇత్యాదులలోఁ గూడ నీబిందుపూర్వక డకారము లేదు.

(బిందుపూర్వక) డకార మనుటచే డకారము పొల్లే యవును. కావున నిది యెప్పుడును బైనున్నరురలతోఁ గూడియే యుండును. కావున నిట ఖండబిందు వుండదు. బిందుశబ్దముచేఁ బూర్ణబిందు వైన ఎనమండ్రు, వాండ్రు అనియే యవును.

www.mohanpublications.com
అట్లు గాక ఖండబిందువే చేసినను 'సమాసపదంబునందు సంయోగంబు పరం బగునపు' డనుసూత్రముచే (బాల.ఆచ్ఛి.17) నాఖండబిందువు పూర్ణబిందువే యగును. గావున ఎనమండ్రు అనురీతిరూపములకు బాధ లేదు.

ప్రస్తుతసూత్రరచనము సముచితముగా లేదు. 'రురవర్ణకంబులు పరంబు లగునపు' డనుటచే విధింపఁబడినకార్యము రురపరక మగు ప్రకృతికే యనఁగా సర్వనామములకే రావలెను. అట్టియెడలఁ బూర్వాగమం బగు ననుటవలన తత్త్వ. పేర్కొన్నట్లుగా (171) (ఘం.101) సర్వనామశబ్దములకే పూర్వమునం దాగమము లవు నని చెప్పిన ట్లయినది. అది యసంగతము గాదా! సూత్రమందలి పూర్వశబ్దమువలన ననర్థము కలిగిన దన్నమాట. తత్త్వ. ఆలోపమును వారించుచు 'సర్వనామంబులకుఁ బరంబు లగురువర్ణకంబులకుఁ గొన్నింటికి నిత్యముగాను గొన్నింటికి వికల్పముగాను బిందుపూర్వకడకారంబు పూర్వాగమం బగు' అనురీతి సూత్ర ముండిన బాగు (171) అన్నది సర్వ. పూర్వాగమం బగుననుదాని నంతాగమం బగు ననురీతి నున్నఁ జాలు ననుటలో (35) సూత్రకర్తృవాక్యమునకు సన్నిహితముగా సవరణము సముచిత మైయున్నది.

లట్టు విభక్తి కాగమము. కావున వర్ణక మనఁదగు నననభిప్రాయముతో సర్వ. రురవర్ణకంబు లనుదాని నట్లె యుంచినట్లున్నది. తత్త్వ. సవరణసూత్రము నందును రురవర్ణకంబు లనియే పేర్కొన్నది. తప్పు గాదు. కానీ యనవసరము. 'రురవర్ణంబు' లనఁదగును గదా. 'రురలు పరంబు లగునపు' డనుట లాఘవము.

పైవివరణము ననుసరించి చూడఁ గొన్నియెడలఁ బ్రవృత్తియుఁ గొన్నియెడల వైభాషికప్రవృత్తియుఁ గొన్నియెడల నప్రవృత్తియుఁ గల దని స్పష్ట మగుచున్నది.

సూత్రమందలి'కొన్నియెడల' ననుపద మెట్లును నస్పష్టమే. అనఁగా నేశబ్దములకు నిత్యమో, వేనికి వికల్పమో, వేని కసలు రాదో స్పష్టముగా నిర్ణయించునది గాదు. అట్టియెడల 'బహుళంబుగా నగు' నన్నదానితో సూత్రము చాలవఱకుఁ దగ్గింపఁ దగియున్న దనిపించుట సహజమే.

అనఁగా 'రురలకు బిందుపూర్వకడకారంబు పూర్వాగమంబు బహుళంబుగా నగు' నని సూత్రించి కొన్నింటికి వికల్పము మొద లగునంశములు వివరింపవచ్చు.

ఇట లక్ష్యములనుబట్టి యిక్కార్య మిట్లు గుర్తింపవచ్చును. 1. ఎనిమిది తొమ్మిదులకు, నుత్తరపదం బగు పదికిని బిందుపూర్వకడకారాగమము నిత్యము.

www.mohanpublications.com
ఎనమండ్రు, తొమ్మండ్రు, ఇరువండ్రు మొ. బిందుపూర్వకడకార మగుచో వీనికి గుగాగమము లేకుంట గమనింపఁదగును. 2. త్రికమునకును, పెక్కు, పలు, ఒక్క, పదులకు వికల్పము. వాండ్రు–వారు, పదుండ్రు–పదురు, పదుగుండ్రు–పదుగురు. మొ. 3. ఇతరములకు లేదు. ఇరుగురు, వేగురు. ఇందు మొదటిరెండంశములను గూర్చి లక్షణమును స్పష్టముగాఁ జెప్పినచో మూఁడవయంశము తనంత దా స్పష్ట మగును. అపుడు సూత్రములు రెం డైనను దీర్ఘము లైనను స్పష్టత యుండును. కావున నంగీకార్య మవును.

**94. బిందుపూర్వకడకారంబు పరం బగుచోఁ దుదియిత్వోత్వంబుల కత్వం బగు.**

పూర్వసూత్రముచే నైన బిందుపూర్వకడకారము పర మగునపుడు సర్వనామ శబ్దములకుఁ దుది నున్నయిత్వమునకును, నుత్వమునకును నత్వము నిత్యముగా వచ్చును.

పెక్కు+ండ్రు – పెక్కండ్రు. పది+ండ్రు– పదుండ్రు. తొమ్మి+ండ్రు– తొమ్మండ్రు ఇత్వ మనుటచే వీండ్రు అనుచో దీర్ఘ మగుఈకారమున కత్వము లేదు. (సర్వ. 375)

ఇట సర్వ. 'సర్వనామములయొక్క తుదియిత్వోత్వములకే యీమార్పు గలుగును. కావుననే పదుండ్రు, పదుగుండ్రు మున్నగుచోట్ల ఆగమము లయినఉత్తునకు, గువర్ణమునకు ఈమార్పులు కలుగుట లే' (375) దన్నది. దీనిం గూర్చి తత్త్వ. 'పది+ండ్రు అని యుండఁగా 92చే నంత్యాక్షరలోపము రాదు. ఈసూత్రముచే నికారమునకు అత్వము ప్రాప్తించుచుండఁగా విశేషవిహిత మగుటచే 102 సూత్రముచే ఉత్వము వచ్చి, పదుండ్రు అగు' (172) నన్నది.

కాఁగా పదిలో నిత్వమున కుత్వము రావలసియుండఁగా –

**102. పదియిత్వంబున కుత్వం బగు.**

అనుదానిచే నుత్వము వచ్చును. ఈ 102 సూత్రము పదిలోనియిత్తునకే యుత్వము చెప్పుట గమనింపఁదగును. ఇట ని ట్లాదేశముగా నుత్వము చెప్పియుండఁగా సర్వ. పదుగుండ్రు అనుచో గువర్ణమునందువలెనె పదుండ్రు అనుచోట నీయుత్వము సైత మాగమ మనుట యుక్తము గాదు. ఆదేశముగాఁ

www.mohanpublications.com
జెప్పుటవలననే 94 సూత్రముచే రావలసినయత్వమున కపవాదముగా నుత్వము గ్రహించుట కవకాశ మధిక మైనది.

ఈ. 102 సూత్రమున నిత్యమున కుత్వ మగుట, రురలు పర మగునపుడే యని వ్యాఖ్యలు స్పష్టము చేసినవి. కానీ కు.పం. మాత్రము 'ఎప్పు డనుటకు విభక్తి పరం బగునపు డను జవాబును 99 నుండి యనువర్తింపఁజేసికొనవలె' (77) నన్నది. నిజ మింతియ. 99 సూత్రమున కనుగుణముగా నిట విభక్తి పర మగునపు డనియే యర్థము చేయవలె. రుర పర మగునపు డనునర్థము చేయుటకుఁ బూర్వోత్తరసూత్రముల ననుసరించి యెట్టియవకాశమును లేదు.

కానీ విభక్తి పరం బగుపు డని యర్థము చేసినచో మహదర్థమందే కాక యమహదర్థమందును నీయుత్వము రావలసియుండును. పదింటిని, పదిటిచేత ఇత్యాదిగా నమహదర్థమునం దుత్వము లేదు. 'రురలు పర మగునపు' డనియే చెప్పఁదగును. (పదుగురు అనుచోఁ గొంతయిబ్బంది కలదు. అది పైని స్పష్ట మగును) కానీ 99 సూత్రమున 'విభక్తి పరం బగునపు' డనునది యనర్థక మగుటచే నటనే యది తొలఁగింపవలసియుండెను. కావున 'రురలు పరం బగునపు' డని ప్రత్యేకముగాఁ జెప్ప నక్కఱ లేదు. అయినను 'మహదర్థంబున' ననుదళమును సూత్రమునందుఁ జేర్చిన బాగుండెడి దనవచ్చును. (పదుగురు) అయినను నీయది యిత్వమున కపవాదము గావున 94 సూత్రమునకుఁ బిదపఁ జెప్పిన బాగుండెడిది.

అయినను 94 సూత్రము ననుసరించి యిత్వమున కుత్వ మగునది ఎనిమిది తొమ్మిది శబ్దములందును, ఉత్వమున కత్వ మగునది పెక్కు శబ్దమునందును మాత్రమే యని తోఁచుచున్నది. అ ట్లని సంఖ్యావాచకము లివ్వానిని స్పష్టముగనే నిర్దేశించిచెప్పఁదగును గదా.

## అంత్యాక్షరలోపము

**92. సంఖ్యావాచకంబులకు విభక్తి పరం బగునపుడు కొన్నింటి యంత్యాక్షరంబులకు లోపం బగు.**

విభక్తి పర మగునపుడు కొన్నిసంఖ్యావాచకములయంత్యాక్షరములు లోపించు నని సూత్రమునర్థము.

www.mohanpublications.com

తొమ్మిది+లు అని యుండఁగా 89సూత్రముచే లువర్ణమునకు రువర్ణ మై, 93చే ముందు బిందుపూర్వకడకార మై, తొమ్మిది+ండ్రు అని కాఁగా విభక్తిపర మైనది గావున తొమ్మిది యనుసంఖ్యావాచకములో నంత్యాక్షర మగు 'ది' లోపించి, తొమ్మి+ండ్రు అని యగును. ఇపుడు బిందుపూర్వకడకారము పర మైనది గావున 94 సూత్రముచేఁ దుదియిత్వమున కత్వము రాఁగా, తొమ్మండ్రు అని యగును.

తొమ్మి+లు అని చేసి యాపిదప రేఫమును బూర్ణబిందుపూర్వకడకారమును జేసినను ఇబ్బంది లేదు. కానీ ముందుగనే చేయుటయు బిందుపూర్వకడకారమును విభక్తికి విధించుకొనుటయుఁ గ్రమముగా నుండు ననిపించుచున్నది. (తత్త్వ. 170)

'అక్షరంబులకు' నని బహువచన మేల? అనఁగా సూత్రకర్తయే 'అక్షరంబుల కనుటచే ఎనుబండ్రు లోనగువానియం దుపాంత్యవర్ణంబునకును లోపం' బని వివరించెను.

దీనిం గూర్చి సుబో. ఎనుబది+ండ్రు అనునెడ 'రు'కు ప్రక్కగా లేక కొంత దూరముగా నున్నను 'ది' లోపించి, ఎనుబండ్రు అయినది (124) అన్నది. అనఁగా రుపరకతయందు బిందుపూర్వకడకార మంత్యవర్ణముగా 'ది' ఉపాంత్య మైన దనియు నంత్యవర్ణము గాక యిట నుపాంత్యవర్ణ మొక్కటే లోపించె ననియు సూత్రకర్తృవివరణమునభిప్రాయముగా నీవ్యాఖ్య చెప్పిన దనవలె. దీనిని విమర్శించు దత్త్వ. పైరీతిని జెప్పరా దనియు 'రువర్ణకమునకు నాగమ మయిన ండ్-అనునది యదాగమపరిభాషచే విభక్తియే యగును. అంత్యవర్ణ మనఁగాఁ బ్రకృతియందలి యంత్యవర్ణ మనునర్థము కాఁజాల (170) దన్నది. ఇది యుక్తమే. కాని సుబో. 'ండ్రు' అనునది రలతోఁ (వ్యవధానమున) గొంతదూరముగా నున్నవర్ణము అని గదా వ్యాఖ్యానించినది. ఐనను బిందుపూర్వకడకారము నంత్యవర్ణ మనవచ్చునా? ఇది ప్రత్యయమున కాగమ మన్నచోఁ బ్రత్యయమే యగును. తత్త్వ. ప్రత్యయమునకే యాగమముగా 93 సూత్రమును సవరించినది. కానీ యట సూత్రకర్త సంఖ్యా వాచకములకుఁ బూర్వాగమముగా బిందుపూర్వకడకారమును విధించెను. అవిధాన మెట్లును బొరపాటు గావచ్చును. కాని దానిచే బిందుపూర్వకడకారము ప్రత్యయమునకే యాగమ మయిన దని నిర్ణయింప నాధారము లేదు. 'పూర్వ' శబ్దమును దొలఁగించుకొని సుబో. బిందుపూర్వకడకారమును బ్రకృతికే యాగమము చేసినది. కాఁగా నిదియు నొకమతమే. ప్రకృతి కాగమ మగుటచే

www.mohanpublications.com
బిందుపూర్వకడకారము ప్రత్యయము గదా. అట్టియెడల నంత్యాక్షర మేది. 'దిండ్' అనునది మొత్తమా? అయిన 'దిండ్' లోపింపవలె. ఎనుబండ్రు అనుచోఁ బ్రకృతి కాగమ మైన 'ండ్' లోపింపలేదు. ది లోపించినది. కావున సుబో. 93 సూత్రమునకు దాఁ జేసినవ్యాఖ్య కనుగుణముగా వివరించుట యుక్తమే. ప్రత్యయమున కాగమముగాఁ దత్త్వ. సూత్రము నవరించుకొనియుండఁగాఁ దదనుసారముగా నంతకు ముందటి సుబో. లక్ష్యమును సమన్వయించుట యసంభవము. ఇటఁ బ్రత్యయమునకా, లేక ప్రకృతికా, బిందుపూర్వకడకారము దేని కాగమము? అన్న సూత్రము సముచితము గామి నిర్ణయింప వీలు లేదు. సంఖ్యావాచకంబులకు అనుదానిని బ్రమాణీకరించుచో 'పూర్వ' శబ్దమును దొలఁగించి 'అంతాగమ' మగు ననవలె. 'పూర్వాగమం' బనుదానిని బ్రమాణీకరించిన సంఖ్యావాచకంబులకు అనక, రురలకు అనవలసియుండును. కావున నిట లోప మేదే నున్న సూత్రకర్తదే కాని సుబో.ది కా దనక తప్పదు. కానీ సర్వ. ప్రకృతి యంతమున బిందుపూర్వక డకార మగు నని 93 సూత్రమును నవరించియుండియు, 'ఎనుబది+రు అనుచో దివర్ణ మొక్కటి లోపించినది. కావున నంత్యాక్షరము తప్ప మ ఱేదియు లోపింపలే దనియు నుపాంత్యవర్ణమునకు లోప మనుసూత్రకర్తవివరణము ప్రామాదిక మనియుఁ (373) బేర్కొన్నది.

బిందుపూర్వకడకారమును జేసిన 'ది' అంత్యవర్ణము కాకుండఁ బోవు నేమో యని కాఁబోలు, నీసర్వ. రుపరకతయందే దిలోపము చేసి, ది లోప మైనపిదప బిందుపూర్వకడకారమును జేసినది. ఆసూత్రము (93) దీనికిఁ (92) బిదపఁ జెప్పుటయుఁ గారణము గావచ్చును. ఇమ్మార్గమును నసంగత మనరాదు. కానీ ఎనుబది సంఖ్యావాచక మైయుండఁగా దిలోపము చేయక ముందే బిందుపూర్వక డకార మేల రాదు? వచ్చుటకు వీలు లేదా? ఏల? అనుదానికి సమాధానము వ్యాకరణమునందుఁ గానరాదు. కావున నాలోపము సయితము వ్యాకర్తదే యనక తప్పదు. ప్రణాళిక నింకను విస్పష్టము, నిర్దుష్ట మగురీతిని నేర్పఱచుకొనవలసి యున్నది.

ఇంక సూత్రకర్తయభిప్రాయము నెట్లు గుర్తింపవలె ననఁగాఁ దత్త్వ. ఇట్లు పేర్కొన్నది.

www.mohanpublications.com

"ఎనిమిది+పది+రు అని యుండఁగా పూర్వపదమునందలి మి,ది అను రెండువర్ణములును లోపించి, ఎనుబంఁడ్రు అగును' (170). సూత్రకర్తకు నిదే యభిప్రాయము గల దని తోఁచుచున్నది. సమా.24 సూత్రమున ఎనుబది ఎనుబంఁడ్రు అనురూపములు చూపుచో 'ఎని – కెను' చెప్పెను. ఎనిమిదిలో మిది యే మైనదో వివరింపఁడయ్యె. సర్వ. ఎనుబది+రు అన్నది కాని ఎనుబది యగునపుడే మిది లోపము. అనఁగా నంత్యవర్ణముతోపా టుపాంత్యవర్ణమును లోపించిన దని సూత్రకర్త తలఁచె ననవలెను. కాఁగా సమా. 24 'మిది' విషయము ప్రస్తావింపక 'ఎని కెను'ను విధించుటచే 'మిది' ప్రస్తుతసూత్రముచేతనే లోపించు నని సూత్రకర్త తలంచె ననవలెను. అట్టియెడల నైనను దత్త్వ. పేర్కొన్నట్టి యీసమన్వయము సరి కాదు. ఎనిమిది+పది+రు అనుచో 'మిది' లోపించుట కిట విభక్తి పర మైనదా? రువిభక్తి పదిశబ్దమునకుఁ బర మైనది కాని ఎనిమిది శబ్దమునకుఁ గాదు. 'ఎనిమిది' శబ్దమునకుఁ బరముగాఁ జూపిన 'పది' విభక్తి కాదు. సూత్రము ననుసరించి యంత్యాక్షరలోపము కావలె నన్నను విభక్తి పరముగా నుండవలయు (తత్త్వ.170) నని చెప్పియును దత్త్వ. ఎనిమిదిలో 'మిది' లోపించె ననుట వింతగ నున్నది.

ఇంక సూత్రకర్తృమతము ననుసరించి 'ఎనుబది' అనురీతి ద్విగుసమాస స్థలమున ఎనిమిది+సు+పది+సు అనువిగ్రహావస్థయందును విభక్తి పరముగా నున్నది. కావున 'మిది' లోప మై, ఎని+సు+పది+సు – ఎని+పది అని కాఁగా ఎని కెను ఆదేశ మయి, సరళ మై, 'ఎనుబది' యని యవు ననవలె. ఇ ట్లేవిభక్తి పర మైనను నీయంత్యాక్షరములకు లోపము వచ్చు ననియే సూత్రకర్త యభిప్రాయ మనవలెను. లేనిచో 'రురలు పర మగునప్పు' డన్న సరిపోవుదానికి 'విభక్తి పరం బగునపు' డన నేల?

కానీ యీసూత్రకర్తయభిప్రాయమును సరి గా దనక తప్పదు. ఎనిమిది+సు అనుచో విభక్త్యంతముగాఁ బ్రయోగించునపు డెప్పుడును 'మిది' లోపించుట లేదు. ఎని (ఎనిమిది) ఎనిని, ఎనిచేత, ఎనింటికై ఇత్యాదిపదములు భాషలోనే లేవు. కావున 'మిది' లోప మనునది వ్యస్తతయం దెప్పుడును లేదు. అయ్యది ప్రయోగ విరుద్ధము. ఎనుబది యనురీతిగా సమాసములందు మాత్రము కలదు. అట్టియెడల సమాసమునం దని మాత్రమే, యదియు ఎనుబది అనురీతిస్థలమున మాత్రమే

www.mohanpublications.com
కన్పించు. (ఎనుబదినుండి మహదర్థమున నెనుబం డ్రగును) నిక్కార్యమును 'విభక్తి పరం బగునపు' డని సామాన్యముగా విధించుట యుచితము గానేరదు.

ఘం.'ఎనుబండ్రు అనుచో తుదియక్షరము, దానికి ముం దున్నయక్షరము రెండును లోపించు నని' (99) యిటఁ బేర్కొనియుఁ బిదప ఎనిమిది+పది. ప్రౌఢ. సమాస.36 చే, ఎని+పది (170) అన్నది. అనఁగా ఎనుబదిలో 'మిది' లోపించుట ఆచ్ఛికసమాసములం దైనదే (వర్ణలోపవికారమే). ప్రస్తుతసూత్రముచే నైనది (అంత్యోపాంత్యవర్ణలోపము) కాదు. కానీ ఘం. తొమ్మిది+పది శబ్ద.92చే తొమ్మి+పది (169) అన్నది. తొమ్మిదిలో 'ది' ప్రస్తుతసూత్రముచే లోపించినపుడు ఎనిమిది+పది అనుచో మిది యీ 92సూత్రముచేఁ గాక, సమా.36 చే లోపింపఁ జేయు టేలకో.

తొంబది యనుదానికి 'అన్యంబులకు సహిత' మనుప్రక్రియయే యుచితము. ఎనిమిది+పది యనుచో '(ఎ)నిమిది'కి '(ఎ)ను' విధించుకొనఁదగును.

ఇట సూత్రకర్త ఇరువండ్రు, ముప్పండ్రు అనువానిని సైత ముదాహరించెను. ఇరువది ముప్పది యనువానిమహదర్థకరూపము లివి. ఇరువది+లు–ఇరువ+ండ్రు – ఇరువండ్రు అనురీతిగా ఎనుబది+లు – ఎనుబండ్రు అని 'ది'లోపముచేతనే యవును. కావున నిట నంత్యవర్ణలోపమే కాని యుపాంత్యవర్ణలోపము లేదు.

ఇట్టియుపాంత్యవర్ణలోపము 'ఎనుబండ్రు లోనగువానియం' దనె సూత్రకర్త. ఇం కెక్కడను గానరాకున్నది. పది యుత్తరపద మగుస్థలములో నితరస్థలముల నుపాంత్యవర్ణలోప మసలు లేదు. మిగిలినవానిలో ఎనిమిది, తొమ్మిది యనుచోట్ల లేదు. కావున నుపాంత్యవర్ణలోపము భాషలో నెచ్చటను లేదు.

సుబో. సమన్వయము నాశ్రయించినపక్షమున 'ఎనమండ్రు' ఇత్యాదులలోను నుపాంత్యవర్ణలోపము కల దనవచ్చును. కానీ యిట సూత్రకర్త 'అక్షరంబు' లనుచోటి బహువచనము ప్రయోజనమును జెప్పుటకు ముందే ఎనమండ్రు, తొమ్మండ్రు, ఇరువండ్రు ఇత్యాదు లుదాహరించెను. కావున వానిలోనే యుపాంత్యవర్ణలోప ముండఁగా, ఎనుబండ్రు లోనగున వని ప్రత్యేకముగాఁ దరువాత చెప్పుట వ్యర్థమే కాదా. కావున సుబో. అభిప్రాయము సూత్రకర్తకు లే దనవలె. అనఁగా బిందు పూర్వకడకారము ప్రకృతి కాగమము కాఁగా నది లోపింపక తత్పూర్వవర్ణము లోపించు ననునభిప్రాయము సూత్రకర్తకు లే దన్నమాట. అనఁగా బిందుపూర్వక

www.mohanpublications.com
దకారము ప్రకృతికిఁ గాక, రురలకే (పూర్వమున) యవు నని సూత్రకర్త యుద్దేశించె ననఁదగును. ఆయభిప్రాయమును 93 సూత్రము సరిగాఁ జెప్పలేకపోయిన దని మాత్రము గుర్తింపవలెను.

మొత్తముమీఁద నుపాంత్యవర్ణలోప మెచ్చటను లేదు గావున నందుకై 'యక్షరంబులకు' నని బహువచనము ప్రయోగింపనవసరము లేదు. 'అక్షరంబునకు' నన్నఁ జాలును.

ఇట్లు వివరించుటచే 'విభక్తి పరం బగునపు' డనుదళము సైతము వ్యర్థ మనియు నిర్ణయింపఁదగును. ఈలోపము రుర పరం బగునపుడే ప్రవర్తించు ననునంశము ప్రకరణసిద్ధమే యవుటచే 'రురలు పరం బగునపు' డని ప్రత్యేకముగా సూత్రమునఁ బేర్కొనవలసినయవసరమును లేదు. నాలవవాఁ డన్న దెట్లును విశేషమే.

'కొన్నింటి' కని సూత్రించుటవలన అయిదుగురు, ఆఱుగురు ఇత్యాదులలో లోపము లే దని వ్యాకర్త స్పష్టము చేసెను.

లోపము వచ్చుస్థలములు మూఁడు, నాలుగు, ఏను, ఎనిమిది, తొమ్మిది, వేయి, ఉత్తరపద మగు'పది'. వీనికే రురలు పరము లగునపు డీకార్య మవుచున్నది. పైవీని నొకగణముగాఁ గూర్చి సూత్రము నింకను స్పష్టముగాఁ జెప్పవచ్చు నని తోఁచుచున్నది. ఉత్తరపద మగు'పది' యనుటచే వ్యస్తముగా నున్న పదిశబ్దమున కీలోపము లేదు. పదురు, పదుగు రనురీతి నుండుట సూచింపఁబడు. పదిశబ్దమునకు మాత్రమే గలయిట్టినియమముచే మూఁడు మొద లగువానికి వ్యస్తముగా నున్నను సమాసోత్తరపదము లైయున్నను నీకార్య మగును. మూగురు, పదుమూగురు, నలుగురు, పదునలుగురు, ఎనమండ్రు.

ఎనిమిది+ండ్రు అని కాఁగాఁ బ్రస్తుతసూత్రముచే నంత్యాక్షరలోప మై ఎనిమి+ండ్రు అని యవు. పిదప –

**101. ఎనిమిది నివర్ణంబున కత్వం బగు.**

ఎనిమిదిలోనినివర్ణమునకు నత్వము వచ్చు నని యర్థము. ఇటఁ దత్త్వ.లో సూత్రము నివర్ణకం బని యుండుట యచ్చుపొరపాటు. ఎనమండ్రు.

ఇటఁ దత్త్వ. 'ని అనునంతకును నత్వము వచ్చు నని తలంచినచో ననిష్ట

www.mohanpublications.com
రూపము కావలసివచ్చును. కాన సూత్రమున నివర్ణంబునకు అనుటకు బదులు నివర్ణంబునికారంబునకు అని యుండవలయు' (176) నన్నది. సుగమ (147) దీని ననుసరించినది. నివర్ణము మొత్తమున కిత్వము వచ్చు నని తలంచుట సంప్రదాయవిరుద్ధము. అత్వ మేకవర్ణము గాన 'ని'వర్ణములోని ఇత్వమునకే యాదేశ మగును. (ఘుం.103) కావున 'నలో కన్త్యస్య' యనులక్షణము ననుసరించి యంత్యవర్ణమునకే యిత్వ మగును. 'పది యిత్వంబున కుత్వం బగు' నిత్యాదులలో స్పష్టతకయి యట్లు చెప్పఁబడిన దనుకొనవలెను. అటఁ జెప్పుటయే యవసరము గాదు కావున నటఁ జెప్పె నని యిటఁ జెప్పఁదగు ననరాదు.

అంతే కాక తత్త్వ. అత్వమునకు నిమిత్తము సూత్రమునఁ జెప్పఁబడలేదు. నిర్నిమిత్తముగనే అత్వము వచ్చు నన్నచో -- ఎనిమిది అను అమహద్రూపము కూడ లేకపోవలసివచ్చును. కావున రురలు పరం బగునపు డని నిమిత్తము నూహింపవలయు (176) నన్నది. ఇదియు సరి కాదు. 99 సూత్రమునుండి 'విభక్తి పరం బగుచో' ననుదాని ననువర్తింపఁజేసికొనఁదగును. 'విభక్తి పరం బగునపు' డన్నది ప్రకరణసిద్ధ మనుతలంపుతోనే సూత్రమున మఱలఁ జెప్ప లే దని యెన్నఁదగును. కానీ 'విభక్తి పరం బగునపు' డన్నను దత్త్వ. చూపినయిబ్బంది తప్పదు. ఎనిమిదింటిని నిత్యాదిగా నమహదర్థమునను విభక్తి పర మగుచో నిక్కార్యము (దిలోపానంతరము?) కావలసియే యుండును. ఇంక నాసూత్రము నందే 'విభక్తి పరం బగుచో' ననునది సరి గా దనుకొంటిమి గావున 'రురలు పరం బగుచో' ననునర్థము ప్రకరణసిద్ధమే యగుచున్నది.

ఎనిమిది నివర్ణంబునకు విభక్తి పరం బగుచో లేదా రురలు పరంబు లగు నపు డన్న ఎనిమి+ండ్రు అనురీతిగా మిలోపము లేదు. కావున నివర్ణమునకు విభక్తిపరకత సంభవించుట లేదు.

కానీ యీసూత్రమునర్థమును 94 సూత్రముతోఁ గూర్చి (బిందుపూర్వక డకారంబు పరంబు) అగుచో నెనిమిది తొమ్మిదుల నిములయిత్వంబునకుఁ బెక్కునుత్వంబునకు నత్వం బగు' అని చెప్పిన స్పష్టముగ నుండును. అంతే కాక ఈ 101 సూత్రముతోఁ బనియు లేకుండెడి దనవచ్చును. అంతే కాక 93 సూత్రము 'బిందుపూర్వకడకారంబు పరం బగుచో' నన నక్కఱయు లేదు. 'అగుచో' నన్న బిందుపూర్వకడకార మయి నప్పు డనియే కదా యర్థము. 'పెక్కురు' అనుచో

www.mohanpublications.com
బిందుపూర్వకడకారము కాలేదు. కావున నత్వము రాకుండుటయు సిద్ధమే.

ఎనమనూఱు, తొమ్మనూఱు అనురీతిగా సమాసములం దిట్టిరూపములు విశేషము. (సూ.ని.) 'అష్టనవార్థయో రెనమతొమ్మౌ – నూఱౌ' అని సూత్రాంధ్రమున చిన్నయసూరి వీనికి లక్షణమును జేసెను.

## ఇరుగురు

### 87. ఇరు రెండున కాదేశం బగు.

రెండు శబ్దమునకు రురలు పరం బగునపుడు ఇరు అనునాదేశ మగును (174) తత్త్వ. అని యర్థము. సూత్రమున కి ట్లర్థము చెప్పిన తత్త్వ. ప్రక్రియలో రెండు+రు. 91 సూత్రముచే గువర్ణము. రెండుగురు. ఈసూ.చే. ఇరు ఆదేశము. (174) అన్న దేలకో. రురలు పరం బగునపుడు ఇరు రెండున కగు ననుసూత్రార్థము ననుసరించి రెండు+రు అనునపుడే రెండునకు ఇరు ఆదేశము చేయఁగా, ఇరు+రు అని కాగా (రెండున కైనది గాన) ఇరు అనుసంఖ్యావాచకమునకు గువర్ణ మాగమ మై (91.సూ) ఇరుగురు అనురూప మవు నని ప్రక్రియను జెప్పఁదగునే కదా. సర్వ.(377), ఘం.(99) ఇట్లు చూపినవి. చూ.సమాస.36. ఇట ఘం. ఈ యాదేశము సమాసమునందు నగును. అని (102) విశేషమును దెల్పినది. 'ద్వివాచిన ఇరుః' అని సూరి (సూత్ర.) పేర్కొనెను. కావున 'సమాసంబునం గొన్నియెడల నగు' నని చెప్పఁదగు. ఇరుగడలు, రెండుమాటలు. మొ.

సమాస. 36 సూత్రమునొద్ద ప్రౌఢవ్యాకర్త ఇబ్బంది (ఇరు+పంది), ఇరుచెవి (ఇరుగు+చెవి) అని చూపెను. అట రెండునకు 'ఇరు' అగుట సూచింపఁబడలేదు.

## ఇద్దఱు

### 98. ఒకానొకచో నిరుగురున కిద్ద ఱాదేశం బగు.

రెండుశబ్దము మహద్రూప మగు 'ఇరుగురు' అనుశబ్దముస్థానమున ఇద్దఱు అనునది యాదేశముగా వచ్చును. ఇద్దఱు.

సూత్రమును గూర్చి 'సూత్రమున ఒకానొకచో అని యనుటచేత కొన్ని నిర్దిష్ట స్థలములందే యగు నని యనిపించును. .... ఎప్పు డైనను రావచ్చును. వలయుచో

www.mohanpublications.com
అని యుండిన బాగుండు (377) నన్నది తత్త్వ. కానీ కు.పం.చెప్పిన ఒకానొకచో ననుట క్వాచిత్కతాద్యోతనార్థ (77) మనుమాట సమంజసము.

ఇరుగురు అనుదానికి ఇద్దఱు ఆదేశము చేయుట సముచితముగాఁ గానరాదు. ద్వితీయాదివిభక్తులలో ఇద్దఱను, ఇద్దఱచేత నిత్యాదు లవుట యెట్లు? అనఁగా ఘం. "ఇరుగు అనుదానికి ఇద్ద అనియు, ...రవర్ణకమున కుపలక్షణము. ఇరుగురును ఇద్దఱను ఇత్యాది (102) యన్నది. సూత్రమును సమర్థించుట కింతకంటె మార్గము లేదు. ఇట సుగమ. ఇరుగురు అనుపదమునకు ఇద్దఱు ఆదేశ మగును. ఇద్ద అనుదానికి రువర్ణకము కలిగి ఇద్దరు అగును. రువర్ణకమునకు ఱు ఆదేశము కాగా ఇద్దఱు అగును. (105) అనుట యసంగతము. ఇరుగురు అనుచోనే రువర్ణము గలదు. ఇద్ద అనుదానిపై 'రు' కలుగుట లేదు. ఇట్లె ఇద్ద రన్ (ఇద్దఱన్) అని యుండుటయే యసంభవము. ఇద్ద అయిన అవర్ణము గూడ నైన దనవలెను.

పైఁగా ఇద్దఱు అనునది సాధింపవలె నన్న ముందుగా రెండు+రు=ఇరు+రు ఇరుగురు=ఇద్దఱు అని చేయవలసివచ్చుట గౌరవమే. కాని ప్రయోజనవంతము గాదు. ఇర్వాదేశము గుగాగమము నేల?

'ఒక్కచో రెండున కిద్దయు, లులలకు ఱుఅలు నగు, అగుచో గుగామంబు లేదు' అని రెండుశబ్దమునుండియే సాధింపఁదగును. ప్రకరణము ననుసరించి మహదర్థమున ననునర్థము సిద్ధించును. లులకు ననుటచే రురలను బాధించి ఱుఱ లగు నని గ్రహింపవచ్చును. సూరియు సూత్రాంధ్రమున (తత్స.)నట్లు చెప్పుకొన్నను పిదప ఆం.శ.శా.లో 'మహత్త్వంబున రెండున కిద్దయు బైఱుఅలు నగు' అనెను.

## ముగురు - నలుగురు

**99. విభక్తి పరం బగుచో మూఁడు, నాలుగులదీర్ఘంబునకు హ్రస్వంబు బహుళంబుగా నగు.**

విభక్తి పర మగునపుడు మూఁడు నాలుగు శబ్దములందలిదీర్ఘమునకు బహుళముగా హ్రస్వము వచ్చు నని సూత్రమునర్థము.

మూఁడు+లు = మూఁడు+రు = మూ+రు = మూగురు = ముగురు. ఇట్లె

www.mohanpublications.com
నలుగురు అనుమొద లగువిశేషాంశములు 92 సూత్రముకడ నుక్త మని శేష ముక్త మనువివరణమునభిప్రాయము. (తత్త్వ.174)

కు.పం. 'శేష మనఁగాఁ గ్వాగమమును నలుగురు మున్నగు నుదాహర ణాంతరములు' (77) నన్నది. గ్వాగమము శేషము కాదు. ముగురు అనుచోఁ జేసియే చూపెను గదా.

నలుగురు మున్నగునవే (తత్త్వ.174) కాక మూగురు అనునది సైతము శేషాంశమె. హ్రస్వము బహుళము గాన హ్రస్వము రానిచో మూగురు అనియు నుండును గదా. ఇదియు 92 సూత్రముకడఁ జూపఁబడినది. కాఁగా మూఁ డునకు హ్రస్వము వికల్పము. నాలుగు అనుదానియెడల నలుగురు అని మాత్రమే యుండును గాన నిట హ్రస్వము నిత్యము.

సర్వ. 'ఇక్కడ బహుళ మనుట సరిగా లేదు. మూఁడుశబ్దమునకు వైకల్పికము గాను నాలుగుశబ్దమునకు నిత్యముగాను అనువిధముగా స్పష్టము చేసిన బాగుండెడి (378) దన్నది. కానీ బహుళపద మన్వర్థమే యనవచ్చును. నలుమోములు, నలుగడలు ఇత్యాదిగా సమాసములందలిహ్రస్వమును బహుళపదముచేతనే సాధించుకొనఁ దగును. విభక్తి పరం బగుచో ననుదానిచే నాలుగు+సు+ కడ+లు అనుచో విభక్తిపరకతయందు హ్రస్వ మైన దని తలంప వీలు లేదు. వ్యస్తముగా నాలుగు అనునర్థమున నలు, నలుగు ఇత్యాదిరూపములు లేవు గదా.

అంతే కాక నాలవవాఁడు, నాలవది యిత్యాదిగా 'గు'లోప మున్నది. కాని హ్రస్వము లేదు. (గులోపము నన్యకార్యముగా సాధించికొనఁదగును) ఇట్టి రూపములను బహుళపదముచేత సాధించుకొనవచ్చును.

సూత్రమున విభక్తి పరం బగుచో ననుదళము సముచితముగా లే దని తత్త్వ. ఇట్లు పేర్కొన్నది. 'ఈసూత్రమునందు విభక్తి యనుటకు రురలు అనియే యర్థము చెప్పవలయును. కానిచో మూఁడు, మూఁటికి, నాలుగు, నాలిగింటికి, మున్నగుచోట్లను హ్రస్వము రావలసియుండును. మహదర్థకప్రకరణ మగుటచేత నట్టియర్థము వచ్చెను. కాని సూత్రమున విభక్తి యనుటకు బదులు రురలు అనుట మంచి (175) దన్నది. సర్వ. దీని ననుసరించినది. (377) ప్రకరణమునే యనుసరించిన 'రురలు పరము లగునపు' డనియుఁ జెప్పనవసరము లేదు. కాని స్పష్టతకుఁ జెప్పనగు.

www.mohanpublications.com

'ఒకానొకచో ఇరుగురున కిద్ద ఆదేశం బగు' ననుదానిచేఁ బరం బగుట యన్నయంశము నష్ట మైన దని తలంపవలసినయక్కఱయుఁ గానరాదు. ముప్పది, నలువది యనురీతి పది యుత్తరపదముగాఁ గలచోట హ్రస్వము నీవ్యాకర్త ప్రత్యేకముగాఁ జెప్పియున్నాఁడు కూడ. (సమా. 25) ఇతరములు బహుళపద సాధ్యములు. మొత్తము మీఁద విభక్తి పరం బగుచో ననుదళము ప్రయోజన వంతము గాదు. కావున స్పష్టతకయి తత్త్వ. ప్రభృతులు భావించినట్లుగా రురలు పరంబు లగునపు డనుట యొప్పును.

**100. ప్రాప్తహ్రస్వంబు లగుమూడేలమీఁదివర్ణంబులకు ద్విత్వంబు బహుళంబుగా నగు.**

హ్రస్వమును బొందిన 'మూ, డే' యనువానికిఁ బై నున్నహల్లునకు బహుళముగా ద్విత్వము వచ్చు నని సూత్రమునర్థము. మూ+గురు = ముగ్గురు. డే+బది = డెబ్బది (ఘం. 103)

బహుళ మనుటచే ముగ్గురు, ముగురు అనురీతిస్థలములందు వికల్పము. ముగు రనుదాని నూయేలాదులలోఁ జేర్చిన ద్విత్వ మగును. స్పష్టతకు నిట్లు చెప్పి యుండనవు. డెబ్బది యనుచో నిత్యము.

కు. పం. మూఁడు శబ్దముమీఁదను, ఏ శబ్దముమీఁదను ద్విత్వము వచ్చు నని యర్థము. ముగ్గురు, ఎవ్వరు, బాహుళకముచే నలుగురులో ద్విత్వము రాదు (77) అన్నది. నాలుగుశబ్ద మీసూత్రమునఁ బ్రసక్తము గామి ద్విత్వమునకుఁ బ్రాప్తియే లేమి రా దని చెప్ప నక్కఱ లే దని సుబో. (127) తిరస్కరించుట యుక్తమే. కానీ సుబో. కూడ మూఁడు, ఏశబ్దములు అనియే విభాగించి వివరించినది. (127)

'ఉక్తము' అనుటచేఁ బూర్వోక్త మనునభిప్రాయముతో నీవ్యాఖ్య లిట్లు చెప్పి యుండవచ్చును. కానీ డెబ్బది అనునదియు శబ్ద. 51 స్థలమునఁ గల దని తత్త్వ. స్పష్టము చేసె. తత్త్వ. విభాగము సరి గా దన్నది. కానీ కారణములు తెలుపలేదు.

ఇట నే హ్రస్వం బగు (శబ్ద. 55) ననుచో సూత్రకర్త ద్విత్వమును విధింపనిమాట నిజమే. కాని యట ద్విత్వము వచ్చుటకై ప్రత్యేకవిధాన మనవసరము. అట్లు ప్రత్యేకించి చెప్పిన అయ్యది యిత్యాదులలో మాత్రము ద్విత్వము చెప్పవలదా?

www.mohanpublications.com

ద్విత్వమును విధింపవలె ననియే సూత్రకర్త యెంచిన నాసూత్రముననే 'అగుచో ద్విత్వంబునకు లోపంబు విభాష' యన నేల. ద్విత్వము విభాషగా నగు ననియే చెప్పెడువాఁడు.

పైఁగా నీసూత్రముచే 'ఎ' అనుదానిపై ద్విత్వ మగు నన్న ద్విత్వ మీసూత్రము బహుళముగా విధించినది గావున ముగురు అనురీతిగా ఎవరు అనురీతిగను ద్విత్వాభావముచే సిద్ధించుచునే యుండఁగా మఱల నట ద్విత్వమునకు లోపమును విభాషగా నేల విధింపవలసె? వ్యర్థము కాదా.

'ఏ హ్రస్వం బగు' మున్నగునాసూత్రమున (55) ప్రథమవాక్యము ప్రవర్తింపఁ జేసి యట నుండి యీసూత్రముచే ద్విత్వము చేసి మఱల 55 సూత్రమునందలి తఱువాతిభాగమును బ్రవర్తింపఁజేయవలసినక్లిష్టకల్పనము మాత్ర మేల? అటనే ద్విత్వము వికల్పముగా విధించినఁ జక్కగా సరిపడును గదా. తప్పు గాదు కాని యనవసరము.

కావున నిది యేశబ్దమునకు సంబంధించినకార్యము కాదు. సమా. 24 సూత్రమున ఏడు-పది యనుచో ఏడుశబ్దమునందు వర్ణవ్యత్యయమును మీఁది పరుషమునకు సరళమును జెప్పెనే కాని డే+బది యనుచో బకారమునకు ద్విత్వము విధింపలేదు. కానీ యిట విచిత్ర మే మనఁ బ్రస్తుతసూత్రమున మూ డే లనుదాని మూఁడు+ఏ అని విడఁదీసిన కు.పం.(114) సుబో.(204) డెబ్బది యనుచో ద్విత్వమును శబ్ద. 100 అనఁగా నీసూత్రముచేతనే చేయుట.

కాఁగా మూడేలను మూఁడు+ఏ యనురీతిగా విభాగింపరాదు.

తత్త్వ. మూఁడు+ఏ అనువిభాగ మసమంజస మని పేర్కొనియును సూత్రమున మూఁడేలమీఁది యనుచో ఖండానుస్వారమును జూపుట సరి గాదు. అది యచ్చుపొరపా టనఁదగు. 'మూ, డే' అని యివి వేర్వేఱుశబ్దములు.

ఇట సర్వ. మూ పైని వికల్ప మనియు డే పైని నిత్య మనియు స్పష్టము చేయఁదగియుండగా బహుళ మనుట సరి కా దన్నది (379). ఇది యుచితమే.

డే-కు పై నిత్య మనవలసినయవసరమును లేదు. సమా. 24 సూత్రముననే పకారమునకు (పరుషమునకు) ద్విరుక్తం బగుబకారమును విధించుట లాఘవము.

www.mohanpublications.com
మూగు రనుదాని నూయేలాదులలోఁ జేర్ప ముగ్గు రనునదియు సిద్ధించు. అపు డీలక్షణము ప్రత్యేకముగాఁ జెప్పవలసినయవసరము లేదు.

ఆచ్ఛికమునందలిసర్వనామములలో ఒకటి మొదలుకొని పదివఱకును, వేయి అనునవి మాత్రమే భిన్నములు. మిగిలిన వెల్ల సమస్తములే యైయుండుట గమనింపవచ్చును. అందుకే సర్వనామప్రకరణమునఁ బ్రౌఢ. వీనిని మాత్రమే చూపెను. వీనిలోఁ గూడ ద్విప్రభృతులయమహద్రూపము లిటఁ బ్రస్తావింపలేదు. అవి పూర్వవ్యాకరణసిద్ధము లవుటయే కారణము. మహదర్థమునను బహువచ నాంతరూపములే ప్రస్తావించెను. వీని నందఱ్వాదులలోఁ జేర్చి నిత్యబహువచ నాంతము లని గుర్తించుట సూత్రకర్త తలంపు గాఁబోలును.

ఇంక మిగిలిన పదనొకండు మొద లగుసర్వనామము లెల్ల సమాసములే యవుటచే వానిని సమాసప్రక్రరణమున నిరూపించెను. అం దుత్తరపదము లగు నొక్కాదులవిభక్త్యంతరూపము లీప్రకరణానుగుణముగనే యుండును. కాఁగా నవ్వానిం గూర్చి ప్రత్యేకముగా నిటఁ బ్రస్తావింప నక్కఱ లేకపోయినది. అందుచే బదునొక్కండ్వాదుల సమాసమె విశేషము. కావుననే వానిని సమాసప్రకరణమునఁ జేర్చె ననఁదగును. కానీ యటఁ గూడ వీనిసమాసమును గూర్చి చెప్పిన దేమియు లేదు. సమాస మైనపిదప జరిగినవర్ణవికారములే నిరూపించెను.

అందువలనను స్పష్టతకును నుచితముగా నుండును గాన వాని నిటనే పరిశీలింతము.

## పదునొకండు మొ.

**సమా.24. ఒకండ్వాదులు పరంబు లగుచో దఱచుగ నున్ బది కగు.**

ఒకఁడు మొద లగునవి పర మయినపుడు పదికి ఉన్ అనునది తఱచుగా వచ్చును. పది+ఉన్ +ఒకడు– పదునొకఁడు, పదునైదు మొ.

'ఉన్' బది కగు నని సూత్రకర్త చెప్పుచుండఁగా పది+ఉను+ఒకఁడు అని తత్త్వ. (283) ఘం. (168) నకారమును నువర్ణముగాఁ జూపుట విశేషము. ఇటఁ దత్త్వ. ఇట్లు వివరించినది. సూత్రమున ఉన్బది అనుచోట ఉను+పది అని ఛేదము. ఉన్–అని నకారాంతముగా నాగమమును జెప్పినచో నుత్వవిశిష్టము

www.mohanpublications.com
కానందున ద్రుతత్వ మీవ్యాకర్తమతమున సిద్ధింపదు. ద్రుతము కానిచో పదుమూఁడిత్యాదులందు లోపము సిద్ధింపక యనిష్టరూపము కావలసివచ్చును. (284) ఈయభిప్రాయముతోనే ఘం. కూడ 'ఉను' అని చూపియుండవచ్చును. సూత్రమున ఉన్నది అని కల దని తత్త్వ. పేర్కొన్నది. కానీ యావ్యాఖ్యయే ఉన్‌బది అని విడిగాఁ జూపినది. ఈతత్త్వబోధిని 'ను' అని చూపవలె నంటకుఁ జెప్పినకారణము నంగీకరింపక తప్పదు.

కానీ ఉను అనునది విధింపఁదలఁచినవాఁడు 'ఉను పది కగు' నని చెప్పక ఉన్ బది యని ద్రుతకార్యము లేల చేసెనో? 'ఉను' అని ద్రుత మన్నను 'ఉన్ బది' యని యగునా? ద్రుతప్రకృతికముమీఁదిపరుషమునకుఁ గదా సరళ మగునది. 'పరుషాః ద్రుతప్రకృతికా త్సరళాః స్యుః' అని చింతామణి చెప్పినది. ద్రుతప్రకృతిక మన ద్రుతాంత మగుపదమే యనవలయును. ఈ'ఉను'లో నువర్ణమునకు ద్రుతకార్యములు రావలయు నన్న నీయది ద్రుతాంత మగుపద మగునా? ఉను అనుపదము గానరాదు. సముచ్చయార్థకమును ఉను (తత్త్వ. 284) అని ప్రౌఢవ్యాకర్త భావింపలేదు. (శబ్ద. 116) పదుమూఁ డనురీతిగా నిట సంధి నిత్యముగనే జరుగుచున్నది. పదియురెండు అనువాని నీవ్యాకర్త సమా. 26 సూత్రముచేతఁ బ్రత్యేకముగా సాధించెను. అపద మన్న ద్రుతప్రకృతికము గామి ద్రుతకార్యము లగుట కుదురదు.

ఇంకఁ దత్త్వ. భావించినట్లు పదుమూఁడు అనురీతిస్థలములలో నకారము కన్పింపమి నయ్యది ద్రుత మని సూచించుటకయి ద్రుతప్రకృతికము గాకున్నను ద్రుతకార్యములు చేసి చూపె నని సమర్థించుకొనవలె. అట్టియెడల నువర్ణమే యనక నకార మన్నను నిబ్బంది లేదు. ఇది యెట్లును విశేషస్థలమే కదా.

ఉను అన్నచో పది+ఉను+ఒకడు అనుచో స్వరపరకతలో ద్రుతస్వరలోపము పదున్+ఒకఁడు పదునొకా డనవలె. హల్పరకత్వమున నసలు ద్రుతమే లోపించుచుంటచే నుత్వస్థితివలనఁ బ్రయోజనము గానరాదు. పదును మూఁ డనురీతి నుండదు గదా!

శ.ర.లో నీసూత్రకర్త పది ఒకఁడు లోనగునవి పర మగునపు డుదంతం బగు నని మాత్రమే చెప్పెను గాని ద్రుతమువిషయము ప్రస్తావింపలేదు. ఇంక

www.mohanpublications.com
సూ.ని. దీనికి వృత్తియందు సంఖ్యావాచకము పర మగునపుడు తఱచుగా 'ఉన్' అంతాదేశ మగు నని చెప్పినది. ఇది ప్రౌఢ. ననుసరించిన దనవచ్చును.

కానీ ఉన్విధాన మవసరమా? హల్పరకత్వమున నీనకార మసలు గానరాదు. పదున్మూఁడు అనురీతిరూపములు లేవు. అనఁగా 'ఉన్' చేసినను హల్పరకత్వమున నిత్యముగా లోపింపక తప్పదు. స్వరపరకత్వమున మాత్రమే నకారము విన్పించుచున్నది. అట్టియెడల నన్నిచోట్లను ఉన్ విధింప నేల? హల్పరకత్వమున లోపప్రక్రియాగౌరవమునకే.

సూరి 'పది కుగాగమం బేకాదులు రా నగు. దాని కచ్చు రా ను మ్మగు' (ఆం.శ.శా.తత్స) నని పేర్కొనెను. అది యుక్తము. అట్లే 'ఒకంద్వాదులు పరం బగుచోఁ దఱచుగఁ బది కుత్వం బగు. దాని కచ్చు పరం బగుచో నుగాగమం బగు' నని సూత్రింపఁదగును. దానివలన పదునొకఁడు అనురీతిగా సంధి చేయవలసినయవసరము గాని హల్పరకతలో నకారలోపప్రసక్తి గాని యుండదు.

## యువర్ణవ్యవహితత్వము

**సమా.26. కొన్నియెడల నీసమాసపదంబులు యువర్ణవ్యవహితంబులు నగు.**

పైరీతి సమాసములందలిపదములు 'యు'వర్ణముతో నెడము కలుగుట గల దని యర్థము.

పదియు రెండేడులు, పదియు నొక్కండ్రు.

'ఈసూత్రమున యువర్ణవ్యవహితంబు అనుచోట యువర్ణ మనఁగా ద్రుతాంత మగు యువర్ణ మని యర్థము చేసికొనవలయును. ఈద్రుతమునకు స్థిరము పర మగునపుడు లోపము వచ్చి, 'యు' అనియే వినఁబడును. కనుకనే పదియు నొక్కండ్రు మున్నగుచోట్ల నకారము కాన్పించుచున్న (288) దన్నది తత్త్వ. ఇది యుక్తమే. ఈయర్థము లక్షణమునందుఁ గలదా? శబ్ద.116లో అనుదంతములపై నుశబ్దము యువర్ణపూర్వకముగా వచ్చు ననె. అయినను జార్థక మిట నుశబ్దము. కావున నుశబ్దవ్యవహిత మవు నని పేర్కొనుట యుక్తము. అనుదంతములపై నయ్యది యెట్లును యువర్ణపూర్వక మగును. కావున విభాష నేని యువర్ణ వ్యవహితత్వము సిద్ధింపఁగలదు. కానీ అఱువండ్రు ఇత్యాదులలో నీవ్యవహితత్వ

www.mohanpublications.com

మసలు లేదు. కాఁగా నిట్టివ్యవహితత్వ మనుదంతస్థలముననే జరుగు నని సూచించుటకై యువర్ణపూర్వక మగు ననెనా? ఏ లన (నుదంతములపైని) నుశబ్దముతో వ్యవధానము లేదు. అనుదంతములపైని గూడ గేవలము నుశబ్దముతో ననఁగా యువర్ణకపూర్వకము గాని (విభాష గావున) దానితోడను వ్యవహితత్వము లేదు. అందుకై యువర్ణవ్యవహిత మనియుండవచ్చును. కానీ యీయువర్ణము నుశబ్దసంబంధి యనువిషయము మాత్రము స్పష్టముగా లేదు. వివరణమం దైనను జెప్పి యుండవలసినది.

పరిశీలింపఁగా నీవ్యవహితత్వము పది శబ్దమునకే యనియు, మీఁదిపదముతోనే యనియుఁ దోఁచుచున్నది.

కానీ యట్టియెడల నీసూత్రమును నింతకు ముందే చూపఁదగును (22). తరువాత లేనిచో 24, 25 సూత్రములు పది యుత్తరపదముగాఁ గల సమాసములను బ్రస్తావించినవి. కావునఁ దదనంతరము చెప్పినయీసూత్రము ఈసమాసంబులు అనుటవలన బదియుత్తరపదకసమాసములు సైతము గ్రహింపఁబడు నవకాశ మేర్పడుచున్నది. కొన్నియెడల ననుదానిచే వారింపవచ్చుఁ గాక. ఇంతకు ముందే చెప్పిన నిట్టి పదియుత్తరపదములయందు నవకాశమే లేకుండెడిది. తొంబదిరోజులు అనుచో తొమ్మిదియుంబది రోజులు అని యుండనవునా? ఎనిమిదియుం బదుండ్రు ఇత్యాదులు నుండవు గదా. కావున వీనిం గనీసము 23 సూత్రమున కైనఁ బిదపఁ జెప్పుటయే యుక్త మని తోఁచుచున్నది.

ఇంక నస లీసూత్రమే యక్కఱ లే దని సర్వ. తలఁచినది. 22 సూత్రమున ఉన్ అనునదియు, ఇక్కడి 'యు' అనునదియు నొక్కటే. ఇవి రెండును గూడ సముచ్చయార్థక మైన 'ఉను' అనుదానికి మార్పులే.... పది+ఉను+ఒకఁడు... సంధి కాఁగా పదునొకఁడు .... ఇత్వసంధి వైకల్పిక మగుటచేత పదియునొకఁడు. ఇట్టివే పదియు రెండు మున్నగునవి. కావున నిచ్చట యువర్ణము అదనముగా వచ్చె నని చెప్పుట యవసరము కాదు. (228)

ఇట్టివే పదియు రెండు, అనగా పది+ఉను+రెండు అనుచో నది సంధి రాని రూపము. సంధి యైన 'పదురెండు' కావలయును. అట్టిరూపములు లేవు.

పది+ఒకఁడు అనుచో సముచ్చయార్థక మగు 'ఉను' వచ్చి పదునొకఁడు అని

www.mohanpublications.com
యగు ననఁగా సమా. 22 సూత్రము సైతము వ్యర్థ మనియు ఉన్విధాన మనవసర మనియు నభిప్రాయము. తత్త్వ. ఇట్లే చెప్పినది. (284)

సముచ్చయార్థకము 'ఉను' శబ్ద మనుట శబ్దశాస్త్రమునకు విరుద్ధ మని శబ్ద. 116 సూత్రమునొద్ద స్పష్టము. అట్టిసమన్వయ మిటఁ గుదురదు.

వి.వి. 'ఏకాదశాదిసంఖ్యాయా మునో డు శ్చ సబిన్దుకః' అని ఉన్ అనునదే విధించెను.

తత్త్వ. సర్వ. వ్యాఖ్యలు యువర్ణసహితము లగునీరూపములు వ్యస్తము లనియే భావించినవి. కానీ యవి వ్యస్తము లనుట కుదురునా?

పదియునొక్కండ్రు రుద్రులు అనుచో ఒక్కండ్రు అనుచోట బహువచన మెట్టిది? వ్యస్త మన్నపక్షమున పది యమహద్రూపము. రుద్రులకు విశేషణ మవుటంబట్టి పదురు నొక్కండు (డు) మున్నగురీతిగా నుండవలదా? కావున వీనిని సమాసము లని యంగీకరింపక తప్పదు. (శబ్ద. 5) పదుముగ్గురు మొ. కాఁగా నీయవి వ్యస్తము లనుటకు వీలు లేదు. కావున 22-26 సూత్రములు వ్యర్థము లని చెప్పుటకు వీలు లేదు.

ఈవ్యాఖ్యలు హల్పరకత్వమున పదున్మూడు అనురీతిరూపములు సాధించుట గమనింపవచ్చును. ఇవి వ్యస్తములే యని తలంచినపుడు ద్రుత మసలు కానరా దేమి? పదున్మూడు అనురీతి నపరూపములను వారించుటకే కదా తత్త్వ. సమా. 22 సూత్రము చెప్పుచున్న ఉన్‌లోని నకారము ద్రుత మన్నది. ఉను శబ్ద మనుతన పక్షమునం దీరూపము లేల యేర్పడవు. ఇచ్చటను గానరాకుండుటకుఁ గారణ మేమి? సముచిత మగుసమాధానము గానరాదు.

కావున నీయవి (పదియు రెండిత్యాదులు) విశిష్టరూపము లనియు సమాసములే యనియు నంగీకరింపక తప్పదు. ఈవిధాన మనవసర మను నభిప్రాయము సరి కాదు.

కానీ యిట్టిరూపములను సాధించుటకు 22సూత్రస్థలముననే యొకమార్గము నేర్పఱచుకొనఁదగును.

'ఒకండ్వాదులు పరం బగుచోఁ దఱచుగఁ బది కుత్వం బగు, కొండొకచో యుగాగమంబు చూపట్టెడి. వాని కచ్చు పరం బగుచో నుగాగమం బగు' నని

www.mohanpublications.com
సూత్రించిన బాగుండును. ఈపక్షమున నుత్వమును నకారమునువలెనె యువర్ణము సైతము సామాసిక మగువికారమే కాని నుశబ్దసంబంధి కా దనియు నుశబ్దము వలన నీసమాసము వ్యవహిత మైన దనియుఁ జెప్పవలసినయవసరమును లేదు.

'వాని కచ్చు పరం బగుచో నుగాగమం బగు' ననుటవలన ఉత్వమునకే కాక యువర్ణమునకు నై 'పదియు నొక్కండ్రు' అనియు నవు. పదుమూఁడు అనుచోవలెఁ బదియురెండు అనుచోఁ గూడ ద్రుతలోపము చేయవలసినయవసరమును లేదు.

పదియురెండు అనుచో శబ్దస్వభావము ననుసరించి నుశబ్దముతో వ్యవధానమే యనుట సహజము కావచ్చును. కానీ యుగాగమ మనుట శబ్దశాస్త్రోచితము కాని ప్రక్రియ గాదు.

ముఖ్యముగా నిట నిం కొకయంశము గలదు. పదియురెండు, పదియు నొక్కండ్రు అనుచో యువర్ణముతో వ్యవహిత మైనను నీయవి సమాసములే యని గదా సూత్రకర్త చెప్పుచున్నది. అట్టియెడల సమా. 22 సూత్రముచే నిట 'ఉన్' రాకపోవుట విశేషము. ఉన్ తఱచుగా విధింపఁబడుటవలన నిట రాలే దనవచ్చును. యువర్ణముతో వ్యవధానము గలుగునపు డెప్పుడును 'ఉన్' కానరాదు. తఱచు శబ్దము ననుసరించి 'ఉన్' రానపుడే యువర్ణముతో వ్యవధానము కలుగు నని గ్రహింపవలసియుండును.

తఱచుగాఁ బది కుత్వం బగు. కొన్నియెడల యుగాగమంబు చూపట్టెడి' ననుటలో నుత్వము రా దని స్పష్ట మగును.(ఉత్వమును వచ్చుచో 'యుగాగమం బును' అని చార్థక ముపయోగింపఁదగుఁ గదా. అది లేమి నుత్తు రానపుడే యు అవు నని స్పష్టము. యువర్ణవ్యవధాన మన్నవ్యాకర్తృపక్షమున నిట్టియెడలనే యట్టి విశేషము లుంట గమనించియున్నారము.

ఇ ట్లీరెండువిధానములను (22–26) కలిపి మార్గాంతరమున సూత్రింపఁ దగు నని తోఁచుచున్నది.

**సమా. 23. పదికి రెం డిరు దొమ్మిదులు పరంబు లగునపుడు బిందుపూర్వక డకారంబును, ద్విరుక్తనివర్ణంబును, బిందువును గ్రమంబున దివర్ణంబున కగు.**

తత్త్వ. సర్వ. సుగమ. వ్యాఖ్యలు సూత్రమునందుఁ దొమ్ముదులు అనుపాఠము జూపినవి. రలడోపధనవార్ధాదిసూత్రముచే (బాల. తత్స. 53) నీనవార్ధకమున

www.mohanpublications.com
నుపోత్తమేత్వమున కుత్వము రా వీలు లేదు. కావున కు.పం., సుబో.వ్యాఖ్యలు చూపిన 'తొమ్మిదులు' అనుపాఠమే లక్షణానుగుణము.

రెండు పర మగునపుడు పది దివర్ణముస్థానమున బిందుపూర్వకడకార మగును. 'పది+రెండు = పండ్ + రెండు = పండ్రెండు.

ఇరు పర మగునపుడు పది దివర్ణముస్థానమున ద్విరుక్తనివర్ణ (న్న్) మయి 'పన్నిరుగురు' అని యగు నని సూత్రకర్తయభిప్రాయము.

పది+తొమ్మిది యనుచో దివర్ణముస్థానమున బిందు వై, పందొమ్మిది యవు ననియు సూత్రకర్త చెప్పుచున్నాఁడు.

దివర్ణమున కీప్రత్యేకవిధానములచే 22 సూత్రము ననుసరించి 'ఉన్' రా దని, 'ది' వర్ణమునకు బిందువు వచ్చునపు డాబిందువు నుడితొలిహ్రస్వము (ప) పై నుండుటచే 'అఁట,ఇఁక,చుఁడు (బాల.సంధి.28) సూత్రము ననుసరించి ఖండబిందు వుండదు కావున బూర్ణబిందు వొక్కటియే యవు నని గ్రహింపవలెను.

సూత్రమునఁ గలలోపములను వ్యాఖ్యలు పేర్కొన్నవి.

సర్వ. ద్విరుక్తనివర్ణము అని యన్నపుడు 'నిని' అని యుండవలయును. కానీ వ్యాకర్త యుద్దేశము 'న్ని' అనునది. ఇదంత మైనద్విరుక్తనవర్ణము అని చెప్పవలయు (222) నన్నది. (285) ద్విరుక్తనివర్ణ మనుట పొరపాటే. నవర్ణం బనుటకంటెఁ గూడ (ద్విరుక్త) నకారం బనుట యసందిగ్ధముగా నుండును.

సూత్రకర్త యుద్దేశించినట్లు 'న్ని' వర్ణమే యగు నన్నను, పన్ని+ఇరుగురు అనుచో సంధి యెట్లు? సుబో. అపదాదిస్వరసంధి యన్నది. (203) ఇరుగురు అనునది పద మగుటంజేసి యపదాదిస్వరసంధి కుదుర దని తత్త్వ. (285) సర్వ. (222) వ్యాఖ్యలు సముచితముగాఁ బేర్కొన్నవి.

తత్త్వ. పన్ని+ఇరుగురు. ఇకారమునకు సమాస మగుటచే నిత్యసంధి యని యూహింపవలయు (285) నన్నది. ఇది యసమంజసము. సమాస మయినచో సంధి నిత్య మనుటకు నీవ్యాఖ్య యెట్టిప్రమాణమును జూపలేదు. వెలయాలు ఎల్లయర్థము లిత్యాదులు సమాసము లైనను సంధి లేదే. సమాసమం దికారము నకుఁ బ్రత్యేకముగా నిత్యసంధి విధాన మున్నదా? వారియట్లు, దీనియంఘ్రులు ఇంటియది యిత్యాదు లసాధువులా? ఇంటిది అనురీతిగనే యుండవలెనా?

www.mohanpublications.com
కావున నీసమన్వయమును సముచితము గాదు. ఘం. పన్ని+ఇరుగు రనియే చూపియు సంధి యెట్లో పేర్కొనలేదు. ద్విరుక్తనకారము నిదంతముగా విధించుట వలన నెట్టిప్రయోజనమును లేదు. 'పన్నియిరుగు' రనురీతిరూపములు లేవు గదా. కావున నిదంతముగాఁ జెప్పుట సంధి చేయవలసినప్రక్రియాగౌరవమునకుఁ దప్ప నిం కెందుకు నుపయోగపడదు. కాఁగా సర్వ. భావించినట్లు ద్విరుక్తనకారము (222) మాత్రమే విధించిన నెంతయు సముచిత మై యుండెడిది.

సూత్రకర్త యిటఁ బన్నిద్ద రనునదియు నుదాహరించెను. దీనిం గూర్చి సర్వ. ఇద్దఱు అనునది ఇరుగురు అనుదాని కాదేశముగా వచ్చినరూపమే కావున ఇరు పర మైనపు డైనకార్యము. ఇద్దఱు అన్నది పర మైనపుడు కూడ కావలయును. కావుననె పది+ఇద్దఱు అని యుండి పన్ని+ఇద్దఱు=పన్నిద్దఱు అని యయ్యెను (222) అని సుబో. (203) ననుసరించి పేర్కొన్నది. ఇట్లే సుగమ. (173). ఈప్రక్రియ యుచితమా? ఘం. పన్నిరుగురు, పన్నిద్దఱు (శబ్ద. 98) (169) అన్నది. అనఁగా ఇరుగు రన్నది పర మైనపుడే ద్విరుక్త నివర్ణము వచ్చి, పన్ని+ఇరుగురు అని కాఁగా, నాపిదపనే ఇరుగు రనుదానికి ఇద్దఱు అనున దాదేశ మైన దన్నమాట. ఈ క్రమమే కొంత యుక్తముగాఁ దోఁచుచున్నది. అనఁగా వ్యస్తసమస్తస్థితులలో ఇరుగురున కిద్ద ఱగును. (97సూ.)

ఇరు కూడ రెండున కాదేశ మయినదే యవుటచే పన్నిరుగు రనురీతి నుండవలసినస్థలములందును దివర్ణమునకు బిందుపూర్వకడకార ముండవలసి యుండును. ఇరు పరం బగునపు డనువిశేషారంభముచే డకారము రాక, 'న్ని' వర్ణమే యైన దని గ్రహింపఁదగును.

కానీ యిద్ద పర మగునపుడును బ్రత్యేకముగాఁ జెప్పుటయే స్పష్టముగా నుండు ననిపించుచున్నది. 'ఇర్విద్దలు పరంబు లగునపు' డని సూత్రింపఁదగును.

ప్రక్రియాలాఘవము ననుసరించి ఇరు అనుదానివలెనే ఇద్ద అనునది సయితము రెండునకే యాదేశము చేయుమార్గము ననుసరించినపక్షమున నిట నిర్విద్దలు పరంబు లగునపు డనియే మనము చెప్పుకొనకతప్పదు. సూరి (ద్వావిన ఇరుః) ఇరో రిద్దః, అనియే సూత్రాంధ్రమునఁ జెప్పినను ఆం.శ.శా.లోను 'ఇరు రువర్ణకసమాసములందు' అనియు 'మహత్త్వంబున రెండున కిద్దయుఁ బై ఱుఱలు

www.mohanpublications.com
నగు' 'ఇర్వాదులు రాఁ బదికిం బ న్నగు' ననియుఁ జెప్పెను (తత్స.) అట్టిపద్ధతియే యుచితము.

ఇంక నాపిదపఁ బదికిఁ దొమ్మిది పర మైనపుడు దివర్ణమునకు బిందువు మాత్రమే ప్రౌఢ. చెప్పెను. పం+తొమ్మిది. ఇటఁ బైపరుషమునకు సరళము విధింపఁ బడలేదు. ఈలోపమును వ్యాఖ్యలు కొన్ని స్పష్టము చేసినవి. (సర్వ. 223)

ఘం. 'పది+తొమ్మిది ప్రౌఢ.సమా. 36 చే పది+దొమ్మిది (169) అన్నది. సమా. 36 సూత్రము లోపాగమాదేశవికారములు పెక్కు లనుటచే నిటఁ పరుషమునకు సరళము చేసిన విరోధము లేదు. కానీ యట్టివికారములు పెక్కు లనుటచే సరళాదేశ మొక్కటె యేల? దివర్ణమునకుఁ బూర్ణబిందువు నాసూత్రము చేతనే యాదేశించిన నిట బిందువిధానము గూడ ననవసరమే యవును. సరళాదేశము చెప్పలేదు గనుక నాసూత్రము నాశ్రయింపవలె నన్న బింద్వాదేశమును జెప్పకుండవచ్చును.

ఈ పందొమ్మిది యనురూపము బాల.సాధించియే యుండుటచే (సంధి. 39) మఱల సాధింప నక్కఱ లే దని తత్త్వ. (285), ఘం. (169) వ్యాఖ్యలు భావించినవి. నిజమే. సర్వనామశబ్దములప్రక్రియను జెప్పుట కారంభించెను గావున నంతటిని స్వయముగా స్పష్టముగాఁ జెప్పుట యీతనియభిప్రాయము గావచ్చును. కానీ యీవ్యాకర్త అభిప్రాయము సమంజసముగాఁ దోఁచుట లేదు. నీ నా తా మన శబ్దములప్రక్రియ నీతఁడు చెప్పలేదు. చింతామణి చెప్పియుంట కారణ మనవలె. చింతామణియం దారూపములు సాధింపఁబడిన వనునభిప్రాయముతోనే మానినను సర్వనామశబ్దములప్రక్రియను సమగ్రముగాఁ జెప్పన ట్లయినది. అనఁగాఁ బూర్వోక్తము గానిదానినే యితఁడు చెప్పఁదలఁచినాఁ డనవలె. కాని మొత్తము చెప్పఁదలఁపలేదు. అట్టియెడల పందొమ్మిది, తొంబది యనువానిప్రక్రియను సూరి చెప్పియుండఁగా నిట మఱల నేల చెప్పెను? చింతామణికంటె విశేషముగా బాలవ్యాకరణము చెప్పినవిషయముల నన్నింటిని ప్రౌఢ. చెప్పినదా? చింతామణి సాధించిన నినున్ ఇత్యాదిరూపములను ప్రౌఢ. తిరిగి సాధించుట గమనించితిమి. ఏది చెప్పవలె ననువిషయమునఁ ప్రౌఢ. సమగ్ర మైనప్రణాళిక నేర్పఱచుకొనలేదేమో యనిపించును.

www.mohanpublications.com

కావున పందొమ్మిది, తొంబది యనువానిప్రక్రియను జెప్పకున్నను నిబ్బంది లేదు. చెప్పిన సమగ్రముగాఁ జెప్పఁదగును.

కాఁగా 'రెండు పరం బగుచో పది దివర్ణంబునకు బిందుపూర్వకడకారంబును నిర్విద్దలు పరం బగుచో ద్విరుక్తనకారంబు నగు' అని మాత్రము సూత్రించినఁ జాలును. లేదా నేను మొద లగువానిప్రక్రియను గూడ నుపదేశించి, యిట 'పదిదివర్ణంబునకు బిందువును మీఁదిపరుషంబునకు సరళంబును, దొమ్మిది పరం బగునపు డగు' నని వేఱుగా సూత్రించుట యుక్తము. మీఁదిపరుషమునకు సరళము చెప్పుట యవసర మని తాత్పర్యము.

ఇక్కార్యములు సమాసమునందే యవుట ప్రకరణసిద్ధము. అనఁగా రెండ్వాదు లుత్తరపదము లగునపు డని యర్థము. 'తలలు పది తొమ్మి దయ్యె' ననుచోఁ 'దలలు పందొమ్మి దయ్యె' నని కాదు. ఇ ట్లితరస్థలములందును.

**సమా. 24. పది యుత్తరపదం బగుచో నేనుదొమ్ముల నుమ్ములకు బిందువును ఎని కెనును, ఏడునకు వర్ణవ్యత్యయంబును, ఆపరుషంబునకు సరళంబును గ్రమంబుగ నగు.**

పది యుత్తరపద మగునపుడు ముందటి యేనుశబ్దమునందలి'ను'వర్ణము స్థానమున బిందువును, బైపరుషమునకు సరళము నగును.

ఏను+పది. నువర్ణమునకు బిందువు వచ్చును. దీర్ఘముమీఁద సాధ్యపూర్ణము లేదు (బాల.సంజ్ఞ. 15) గావున ఖండబిందువు మాత్రమే యగును. మీఁదిపరుషము సరళ మై, ఏఁబది.

తొమ్మిది+పది, తొంబది కావలె. ఇట కు.పం. తొమ్ము పూర్వపదముగా తొమ్ము+పది = తొంబది (113) యన్నది. ఈ 'తొమ్ము' శబ్ద మెక్కడిదో యె ట్లేర్పడినదో వివరింపలేదు. సుబో. పై. కు.పం. అభిప్రాయమును విమర్శించుట యుక్తము. (205) తొమ్మి+పది అని యుండఁగా 'మ్మి'కి బిందువు. మీఁది పరుషమునకు సరళము నయి, తొంబది.

అట్లె తరువాత ఎని కెను అనుటచే ఎనిమిది+పది అనుచో ఎని కెను వచ్చి ఎనుబది అని యగు నని సూత్రకర్తయభిప్రాయము. లక్ష్యముల ననుసరించి స్పష్టము.

www.mohanpublications.com

తొమ్మిదిలో దివర్ణమును ఎనిమిదిలో 'మిది'వర్ణములును లోపించిన వని (తొమ్మి+పది, ఎని+ పది) యిట గ్రహింపవలె నని వ్యాకర్తయభిప్రాయముగా సర్వ. (224) స్పష్టము చేసినది. (శబ్ద. 92) సూత్రవివరణము ననుసరించి తొమ్మిదిలో నంత్యాక్షరమును, ఎనిమిదిలో నంత్యాక్షరముతోపా టుపాంత్యాక్షరము సైతము లోపింపఁగా మిగిలినరూపమునే గ్రహింపవలె ననియు సూత్రకర్త యభిప్రాయ మనవలెను.

92 సూత్రముచేతనే 'ది, మిది' లోపించె ననవలెను. కానీ యయ్యది సరి కా దని 92 సూత్రమునొద్ద స్పష్టము.

కాగా నెనిమిది కెను, తొమ్మిది మ్మిదికి మొత్తమునకు బిందువును విధించుకొనుట యుక్తము. 'పది యుత్తపరదం బగుచో ఏను నువర్ణంబునకు తొమ్మిది మ్మిదికిని బిందువును' అని చెప్పఁదగు. మిది యనునిర్దేశముచే మిదికి మొత్తమునకు బిందు వాదేశ మగును.

ఏడు+పది యనుచో ఏడునకు వర్ణవ్యత్యయ మయి 'డు+ఏ' యగును. సంధి యై (ఉత్వమే కలదు గావున 51) సూత్రమున విధించినట్లె వ్యాకర్త సంహిత విధింప లే దని గుర్తింపనగును. 'డే' అని అగును. పరుషమునకు సరళ మగుటవలన డే+బది అని కాఁగా 25 సూత్రముచే హ్రస్వ మయి, డె+బది అని కాఁగా శబ్ద. 100 చే మీఁదిహల్లునకు ద్విత్వము వచ్చి, డెబ్బది యని యవును.

సూత్రమున 'ఆపరుషంబునకు సరళంబును' అనఁగా నిట్టివికారము లందిన యీసంఖ్యావాచకములకుఁ బైని పదిశబ్దమందలిమొదటి పరుష మని యభిప్రాయము. పైని పదియే కదా ఉన్నది. కాఁగా మీఁదిపకారంబునకు బకారంబును అని స్పష్టముగనే చెప్పవచ్చును.

సూత్రమునఁ గ్రమంబుగ ననుదళ మనవసరము. ఏయేశబ్దముల కే యే కార్యములో స్పష్టముగా నిర్దేశింపఁబడియే యున్నవి. 'ఆపరుషమునకు సరళ మగుట' యన్నది యన్నింటియందును సమానమే. 'క్రమంబున' ననుదళము లేకున్న నెట్టియిబ్బందియును లేదు. ఉన్నఁ బ్రయోజనమును లేదు. కావున ననవసర మగు ననఁదగు.

ఈసూత్రము సాధించుచున్న ఏఁబది, తొంబది, డెబ్బది యనువానిలో తొంబది యనుదానిని బాల.(సంధి. 39) స్పష్టముగాఁ జూపినది. ఏఁబదియు నట్లు

www.mohanpublications.com
సాధింపఁ దగును. పదిశబ్ద ముత్తరపదముగా నున్నపు డితరకార్యములు జరుగుట విశేష మవుటచేఁ జెప్పవలసినదే కాని యవి చెప్పుచున్నా మని యిది చెప్పవలసిన యవసరము లేదు. స్పష్టతకే చెప్పె ననవలె.

**సమా. 26. పది యుత్తరపదం బగుచోఁ బూర్వపదంబుదీర్ఘంబునకు హ్రస్వం బగు. ఏను నేకు రాదు.**

ఏను అనుదానియందుఁ దప్ప నితరములందలిదీర్ఘమునకు పది యుత్తర పదముగాఁ గల్గుసమాసమున హ్రస్వము వచ్చు నని యర్థము.

ముప్పది యని యిట సూత్రకర్త యుదాహరించెను. మూఁడు+పది యని యుండఁగా డుఙ్లోప మె ట్లన్నది ప్రశ్నము. కు.పం. సమానాధికరణం బగునుత్తర పదంబు పరం బగునపు డను బాల.సమా. 17 సూ.చే (115) సాధించినది. సుబో. (208) తత్త్వ. (287) సర్వ. (225) ఘం. (170) సుగమ. (175) వ్యాఖ్య లన్నియును నీమార్గమునే యనుసరించినవి. కాని బాల.సమా. 17 సూత్రముచేతనే డుఙ్లోపమును జేయుచో హ్రస్వము నీసూత్రముచేఁ జేయ నేల? ఆసూత్రముచేతనే మీఁదిహల్లునకు ద్విత్వమును రాఁగా, ద్విరుక్తం బగు (బాల.సమా. 13) సూత్రము చేతనే యీదీర్ఘమునకు హ్రస్వ మగును గదా. అనఁగా నలువది, అఱువది అనుచోట్ల గలదు గావున నిచ్చుటఁ గూడఁ జెప్పె నన్నది. (170) అది సమంజసము గాదు. ప్రత్యేకముగా నిట్లు చెప్పెఁ గదా యని దీర్ఘమునకు హ్రస్వము చేసినచో డుఙ్లోపము మాత్ర మట్లు చెప్పవలదా? డుఙ్లోప, ద్విత్వ, హ్రస్వములలో డుఙ్లోపద్విత్వములు (ఘం. 170) రెండు బాల.చే రాఁగా హ్రస్వ మొకటి మాత్రము విశేషముగాఁ జెప్ప నవసర మేమి? సర్వ., ఘం. మాత్రము ద్విత్వమును గూడ బాల.చేతనే సాధించినవి కాని యితరవ్యాఖ్య లిట ద్విత్వమును (ముప్పది) శబ్ద. 100 సూత్రముచే నవు నన్నవి. బాల.సూత్రముచే డుఙ్లోపము మాత్ర మయి, యదే సూత్రమునఁ జెప్పినద్విత్వముమాత్రము రాకపోవుటయు, దానిని ప్రౌఢ. సాధింప వలసివచ్చుటయు వింత.

కానీ యిటఁ ప్రౌఢవ్యాకర్త యభిప్రాయ మట్టిదిగాఁ దోఁచుట లేదు. డుఙ్లోపము బాల.చేఁ జేయరా దనియే యీతనియుద్దేశము. శబ్ద. 92 సూత్రముచే నంత్యాక్షర లోప మైన దని ప్రౌఢవ్యాకర్తమతము గావలెను. అట నీవ్యాకర్త మూగురు, నలుగురు

www.mohanpublications.com
అనువానితోపాటు ముప్పంద్రు అనియుఁ జూపె. ముప్పది+ంద్రు అనుచో 'ది' లోపించిన దని యభిప్రాయ మనఁదగు. ఆపిదప 'అక్షరంబుల' కనుటచే ఎనుబంద్రు అనుచో నుపాంత్యవర్ణమునకును లోప మనుటనుబట్టి మూఁడు+పది యనుచో 'డు' ఆ92.సూత్రముచేతనే లోపించిన దని ప్రౌఢవ్యాకర్తమత మనవచ్చును. ఎనుబంద్రు అనుదానిలో ఎనుబది+ంద్రు అనుస్థలమే లక్ష్య మన్న నంత్యాక్షరము మాత్రమే లోపించిన ట్లవును. అంతే కాక యింతకుఁ బూర్వపుసూత్రమున ఎని కెను విధించుటచే ఎనుబది యనుచో మిది ఎట్లు లోపించినది? లుప్తశేష మన్నది సుబో. (204) లోప మెట్లో చెప్పలేదు. కు.పం., తత్త్వ. కూడఁ జెప్పలేదు. కానీ 92 సూత్రమున ఎనుబంద్రు అనుచో నుపాంత్యవర్ణలోప మయినట్లు చేసిన వివరణమునుబట్టియు సమా. 24 సూత్రమున 'మిది'లోపము చెప్పకయే ఎని కెను విధించి, ఎనుబది, ఎనుబంద్రు అని యుదాహరించుటనుబట్టియు నిట మిదిలోపము 92 సూత్రముచేత నైన దనియే సూత్రకర్త తలంచె ననవలయును. తొమ్మిది యనుచో నట 'ది'లోపము నట్లే డుజ్ సైతము 92 సూత్రముచేతనే లోపించిన దని వ్యాకర్త తలంచె ననుట విరుద్ధము గాదు. కాఁగా మూడు+పది అని యుండ శబ్ద.92 చే డుజ్లోపము. మూ+పది. ప్రస్తుత సమా.25 సూత్రముచే హ్రస్వము. ము+పది. శబ్ద.100 సూత్రముచే ద్విత్వము. ముప్పది. అని దీని ప్రక్రియ బాల.నాశ్రయింపకయే యిటఁ గుదుర్పఁబడు నని వ్యాకర్త తలఁచె నన్నమాట. అపుడే యీహ్రస్వవిధానస్థలమున ముప్పది యనియు నుదాహరించుట సముచిత మగును.

కాఁగా సర్వ. 'ప్రౌఢవ్యాకర్త డుజ్లోపము విధింపలే దనియు నీవ్యాకరణమును బట్టి ముప్పది కా దనియును బేర్కొనుట (226) సరి కాదు. ఎనుబంద్రు అనుచో మిది లోపముం గూర్చి పరిశీలించిన నిది ప్రౌఢవ్యాకరణోక్త మగుట స్పష్టపడును. పిదప సర్వ. నాలుగు+పది అనుచో విభక్తి పర మగుట లేదు గాన శబ్ద.92 చే 'గు' లోపము రా దనియు, నలువది కా దనియుఁ బేర్కొన్నది. కాని 92 సూత్రమున సూత్రకర్తయే చూపిన ఎనుబదిలో మాత్రము విభక్తి పర మైనదా? అట్టిదే యిది. కావున నాలుగు+పది అని యుండ శబ్ద.92 చే గులోప మనియే సమన్వయము.

(బహుశః సూత్రకర్త ముయ్యేడ్వాదులందు హ్రస్వద్విత్వంబులు నిత్యం (సమా.10) బనుటలో శబ్ద.92 సూత్రముచేతనే ముప్పది యనుచోటవలె

www.mohanpublications.com
ముయ్యేడ్వాదులలో మూఁడులో డుజ్లోప మవు నని తలంచె నేమో. ఇటఁ బది యుత్తరపద మగునపుడే హ్రస్వము చెప్పుటచేతను (సమా. 25), శబ్ద. 100 సూత్రమున ద్విత్వమును బహుళముగాఁ జెప్పుటను దృష్టియం దిడుకొని హ్రస్వముతో (అవసరము గావున) ద్విత్వమును స్పష్టతకై బహుళపదము శబ్ద. 100చే నిత్య మనఁదగుఁగదా) నట్లు చెప్పె నేమో. (జాగ్రత్తగాఁ బరిశీలింపవలె.)

ముప్పది ఇత్యాదులలో శబ్ద. 92 చేతనే డుజ్లోప మవును. అనురీతి నీవ్యాకర్త ప్రణాళిక యుచితముగాఁ గానరాదు. ఇందలిలోపము లాసూత్రముకడ స్పష్టము. కాఁగా నిట నంత్యాక్షరాదిలోపము సముచితముగా సిద్ధించుట లేదు. ముప్పది బాల. సిద్ధమే. నలువది ప్రభృతు లిటఁ గొంత విశేషము లనఁదగు.

శబ్ద. 99 విభక్తి పరం బగునపు డని (92 వలెనే) హ్రస్వము విధించినది గాన నాహ్రస్వ మిట నేల రాదు? విధాన మనవసరము గదా యనిపించు మూడేల భిన్నములకును అఱువది యనురీతిగా హ్రస్వము గలదు. ఆఱుగురు అనురీతిస్థలములలో లేదు. కాఁగా విశేషము ననుసరించి యీహ్రస్వవిధానము సార్థకమే యగును.

నాలుగు+పది యనుచో గులోపము శబ్ద. 92 చేఁ జేయవలె. కానీ హ్రస్వమును మాత్రము 99 చేఁ గాక యీసూత్రముచేఁ జేయవలెను. పది యుత్తరపద మైనది గదా. ఇట్లె ముప్పది.

నలువది, అఱువది యనుచో గసడదవాదేశము విశేషము. సర్వ. 'ఇచ్చట గసడదవాదేశము నిత్యముగా జరుగవలయును. ద్విగుసమాసములవిషయమున విశేషముగా విధించుకొనవలసినది. అట్టిది జరుగలేదు. ఉన్నస్థితినిబట్టి నలుపది అఱుపది మున్నగుననిష్టరూపములకు సైత మవకాశము గల్గుచున్న' (227) దన్నది. ఇది యుక్తమే. మూఁ డైనపదులు ముప్పది. నాలు గైనపదులు నలువది. అని యివి ద్విగువులే, కాని నలుపది అని సైత ముండవలె నన నలువది అనుగసడదవాదేశపక్షమందలి యొకరూపము గల దన్నమాట. అది యెట్లు? ప్రథమమీఁదిపరుషంబులకు ననుదానిచేతనే యైన నచ్చుటను బహుళపదము నాశ్రయింపవలసినదే. అట్టియెడల నాసూత్రమందలి (బాల. సంధి. 13) బహుళ పదముచే నీద్విగువులు కొన్నింట నిత్య మనియే యర్థము చేయవచ్చును.

www.mohanpublications.com
గసడదవాదేశ మిచ్చుటనే కాదు స్థలాంతరమునను ద్విగుసమాసములలో నిత్యమయి కానవచ్చును. నలుగడలు, ఒండుగడ మొద లగుచోట్ల నలుకడాదులు లేవు. కానీ యావిషయమును గసడదవాదేశసందర్భమునఁ బ్రౌఢ. స్పష్టముగాఁ జెప్పిన బాగుండెడిది.

ఘం. దీనిని సమాస 36 చే సాధించినది. (170) ఆసూత్రముచే సాధింపరాని దే మున్నది. స్పష్టముగాఁ జెప్పనిసమాసములం దగువికారము లెల్ల నా సూత్రముచేఁ జేయవచ్చును.

ఇయ్యవి ద్విగువు లయ్యు సంఖ్యావాచకము లగుటచే నమహదర్థమున నేకవచనాంతములే యవును. కాన (అచ్చి. 24) ముప్పదులు ఇత్యాదులు గావు. మహదర్థమున నింతకు ముందటిప్రక్రియ దీనికిని సరిపడును.

ఇ ట్లీవానినిరూపణముతో సంఖ్యావాచకములకుఁ బ్రక్రియ చెప్పుట ముగిసిన దనవచ్చును.

కానీ యీవిధానములు (సమా. 22 మొదలుకొని యిక్కడివఱకును) సమాస పరిచ్ఛేదమున నున్నవి ద్విగుసమాసప్రకరణమున వివరింపఁబడుటచే నీయవి యెల్ల ద్విగువులే యని వ్యాకర్త భావించియుండుట స్పష్టము.

ఇయ్యవి ద్వంద్వసమాసము లనఁదగు నని తత్త్వ. (284) అభిప్రాయపడినది. ఇది కొంతవఱకు యుక్తముగనే కానవచ్చుచున్నది. 22–23 సూత్రములచేఁ జెప్పబడినవి. ద్వంద్వము లనఁదగినవే. పదియును ఒకఁడును = పదునొకఁడు పంద్రెండు, పదుమూఁడు ఇత్యాదులు ద్వంద్వసమాసము లైన, మ ఱే వైన నిట నేకవచనాంతత యె ట్లన్నప్రశ్న లేదు. బాల. అచ్చి. 24 అమహదర్థమున నీసంఖ్యావాచకము లేకవచనాంతము లగు నన్నది కదా.

కానీ పది యుత్తరపదముగాఁ గల 24–25 సూత్రములలక్ష్యములు ద్వంద్వములుగాఁ బరిగణింప వీలు లేదు.

అ ట్లయిన మూఁడును పదియును ముప్పది, యనఁగాఁ బదుమూఁ డని యర్థ మగును. ఇట్లె తొంబది, ఏబది మొద లగునవి.

ముప్పది యనఁగా మూఁడును పదియును అని కాదు గదా. పదులు మూఁ డని యర్థము. అనఁగా మూఁ డైనపదులు, ఎనిమిది యైనపదులు మున్నగురీతిగా

www.mohanpublications.com
వీనిని ద్విగువులుగా నెంచుటయే యుక్త మనిపించుచున్నది.

ద్వంద్వద్విగుసమాసములను వీనిని సూత్రకర్త కలిపి ద్విగుసమాసప్రకరణము ననే (అట్టిప్రకరణవిభాగము లేదు. సందర్భానుసారముగా ద్విగుప్రకరణ మనఁ దగును) యీయవి మొత్తము సంఖ్యావాచకములే యనుదృష్టితో నొక్కచోటనే చెప్పియుండును. కానీ యట్లు చెప్పుట ప్రకరణోచితమా?

## పలుగుంద్రు

**96. పలుశబ్దంబునకు రురలు పరంబు లగునపుడు గువర్ణంబును, వలయుచో మీఁద బిందుపూర్వకడకారంబును విభాష నగు.**

లులల కాదేశ మయిన రురలు పర మగునపుడు పలుశబ్దమునకు గువర్ణమును బైని బిందుపూర్వకడకారమును విభాషగా వచ్చును.

పలు+లు (86) పలు+రు. పలుగుండ్రు = పలుగుంద్రు, పలుగురు. మీఁద ననుటనే గుగాగమము మీఁద నని యర్థము. కావుననె పలుంద్రు, పలురు అనురీతివానిప్రసక్తి లేదు.

ఇందుఁ గలలోపములను వ్యాఖ్యలు పేర్కొన్నవి. సర్వ. ఇటఁ గువర్ణమును రురలకుఁ బూర్వాగమముగాఁ జెప్పి సామ్యము (91) సాధింపఁదలఁచుట సరి కా దని యింతకు మున్ను సూత్రమున స్పష్టము.

తత్త్వ. 'గు, ండ్' అనునాగమములు రెండును రురలకే విధింపవలె నని తనమార్గమునఁ జెప్పినది. తత్త్వ. తనపద్ధతి కిటఁ గొన్నికారణములు చూపినది. 1. వెనుక 91-93 సూత్రములచే నీయాగమములు ప్రత్యయమునకె పూర్వాగమము లని స్పష్టపడియుండుటచేతను 'ప్రత్యయమునకె వచ్చు నని యనుకొన్నను దోష మేమియు లేనందునను' (173) అన్నది. అందలిదోషము పూర్వోక్తము. (91 సూ) పునరుక్తము చేయ నేల? ఇంక నిట విశేష మే మన 102 సూ.చే వచ్చెడి యుత్వమున కట్టిమార్గమె యనుకూల మగుటచేతను నిచ్చటఁ గూడఁ బ్రత్యయ మునకే యీయాగమమము (173) లన్నది. పది+రు అనుచో గువర్ణమును పది కాగమము చేసిన, పదిగు+రు అని యవును గావున 'గు' ప్రాతిపదికావయవమే యవును. కావున నుత్వము పదియం దె ట్లని యీవ్యాఖ్య యనుమానము

www.mohanpublications.com
గావచ్చును. 101 సూత్రమున ఎనిమి+రు అనుచో నివర్ణమునం దత్వమువలె 'పదిగు' అనుచో 'పది గు+రు' అని యున్న నిత్వమున కుత్వము చేయుటలో నిబ్బంది లేదు. ఇత్వ మున్నది దివర్ణమునందే. తత్త్వ. ఇట 92 సూత్రమును బ్రస్తావించిన బాగుండెడిది. అట సంఖ్యావాచకముల కంత్యాక్షరలోపము విధింపఁ బడినది. మూఁడు+రు అనుచో గువర్ణము నాగమము చేసిన నయ్యది ప్రాతిపది కావయవ మగును. కావున నంత్యాక్షర మనఁగా నువర్ణమే లోపింపవలసి యుండును. కావునఁ బ్రకృతికే గువర్ణాగమమును జేసిన 92 సూత్రస్థలమున నిబ్బంది కలుగు ననఁదగును. కానీ యిట నంత్యాక్షరలోపము చేసినపిదపనే గువర్ణము నాగమముగాఁ జేసినచోఁ బైయిబ్బంది యుండదు. గుగామ మైన పిదపనే యంత్యాక్షరలోపము చేయవలె నన నక్కఱ లేదు. కానీ కు.పం. సంఖ్యం దెలుపుపదములకు రురలు పరంబు లై గ్వాగమం బగునెడ నంతాక్షరంబుల లోపంబు కొన్నింటి కగు (75) నన్నది. కానీ య ట్లనుటవలన గువర్ణాగమ మైనపుడే యంత్యాక్షరము లోపించు నని యర్థ మగును. ఎనమండ్రు, తొమ్మండ్రు అనుసూత్రకర్త యటఁ జూపినలక్ష్యములలో గువర్ణాగమము లేని స్థలములందును నంత్యాక్షరలోపము గమనింపవచ్చును. కావున 'గు' ఆగమము చేసినపిదపనే యంత్యాక్షరలోపము చేయవలె ననరాదు. ముందే లోపము చేసి, పిదపనే యాగమము చేయఁదగును. సర్వ. (ఇరుగురు.372) ఘం. (99) లు లోపాది వికారము లైనపిదపనే గువర్ణాగమమును జేయుట గమనింపఁదగును. కావున నట్లు ముందు లోపము, పిదప నాగమమును జేసిన నీయిబ్బంది యుండనేరదు. కావున దీని ననుసరించి ప్రత్యయమున కాగమ మని నిర్ణయింపవలసినయవసరము లేదు.

ఇట బిందుపూర్వకడకారమును గుగాగమము మీఁద విధించెను. రురలకుఁ బూర్వమున విధింపఁదగు నని మాత్రము తోఁచుచున్నది.

ఇట సర్వ. సూత్రమునందు 'వలయుచో' అనుదానిచేతనే బిందుపూర్వక డకారము నిత్యము గా దని స్పష్ట మగుచున్నది. కావున విభాష యన నక్కఱ లే దనియు న ట్లన్న 'వలయుచో' అనుపదము తొలఁగింపవలె ననియుఁ (376) బేర్కొన్నది. అది కొంత యుచితమే.

కానీ వలయుచో బిందుపూర్వకడకార మగు నన్న గువర్ణము మాత్రము

www.mohanpublications.com
నిత్యమే యని చెప్పుట సూత్రకర్తయభిప్రాయ మనవచ్చును. సూత్రముచే గువర్ణము కూడ విభాషగా నయ్యెడిప్రమాదము లేకపోలేదు. వలయుచో ననుపదము తొలఁగించిన మాత్రమున 'గువర్ణమును బిందుపూర్వకడకారంబును విభాష నగు' నను సూత్రము ననుసరించి రెండును విభాష యవు. అపుడు రెండుకార్యములును బ్రవర్తించిన పలుగుండ్రు అనియుఁ, బ్రవర్తింపకున్న పలురు అనియుఁ గావలసి వచ్చును. శబ్ద.50 సూత్రమునవలెఁ బ్రత్యేకముగా నన్వయించిన (పలుగురు) పలురు (పలుగుండ్రు) పలుండ్రు అనియుఁ గావలసి వచ్చు నని తోఁచుచున్నది. వలయుచో ననుపదము నడ్డ ముంచిన నట్టియిబ్బంది వారిత మవు నని సూత్రకర్త యభిప్రాయము గావచ్చు. వలయుచో ననురీతివిధానము శాస్త్రపద్ధతి కనుగుణమా? 'గువర్ణం బగు, రురలకు బిందుపూర్వకడకారంబు విభాష నగు' నన్న బాగుండెడిది.

కానీ యీవిధానమే యవసరమా? తత్త్వ. పదుగురు, పదుగుండ్రు అని రెండురూపములు సిద్ధించునట్లే పలుగురు, పలుగుండ్రు అనురూపములును సిద్ధించుచుండఁగా మఱల నీయాగమద్వయవిధాన మావశ్యకము గాదు. సంఖ్యావాచకము గానందునఁ జెప్పె నని (173) స్పష్టము చేసినది. ఇది యుక్తమే. పదుగురు అనుచో గువర్ణాగమము విభాష గావునఁ బదురు, పదుండ్రు అనియు నుండును 'పలురు' పలుండ్రు అనురీతి రూపములను వారింపఁదలఁచినను సూత్రకర్త గువర్ణాగమమును నిత్యముగా విధించిన మాత్రమే చాలును గదా. గువర్ణాగమము సంఖ్యావాచకముల కని యింతకు మున్ను చెప్పెను (91). కావున పలు సంఖ్యావాచకము గామి, గువర్ణాగమము ప్రాప్తింపమిఁ బ్రత్యేకముగా విధించుట యుక్తమే. కాని రురలకు బిందుపూర్వకడకారమును విధించినస్థలమునఁ బెక్కండ్రు వాండ్రు, వీం డ్రనునవి చూపెను. అందుచే నయ్యది సంఖ్యావాచకములకే యగు నననియమము లేదు. కావున పెక్కు శబ్దమునకువలె పలుశబ్దమునకును రావచ్చును. కాఁగాఁ బ్రస్తుతసూత్రమున బిందుపూర్వకడకారమును గూర్చి ప్రస్తావించుట యనవసరము.

కానీ గువర్ణాగమవిధానము నేల? సర్వ. 'ఆసూత్రము(91)నం దున్న సాధారణముగ ననుశబ్దముచేత పలుశబ్దమును గూడ అం దంతర్భవింపఁజేసి కొనవచ్చును. అయినను స్పష్టతకొఱకై ప్రౌఢవ్యాకర్త మఱల చెప్పుట మంచిదే

www.mohanpublications.com
(376) యన్నది. స్పష్టము చేయుట కైన నా9సూత్రము కడనే వివరించుకొనవచ్చు. ఎనుబంఁడ్రు అనుచో మిలోపము మాత్రము ప్రత్యేకముగాఁ జెప్పిన బాగుండదా?

ఆసూత్రమునందే సంఖ్యావాచక, పలుశబ్దములకు ననవచ్చును గదా? అంతకంటెఁ గూడ స్పష్టముగా నిర్ణయించుటకుఁ గలయవకాశము 91 సూత్రము కడ గుర్తించియున్నారము.

మొత్తము మీఁద నీప్రత్యేకవిధానము ప్రత్యేకముగాఁ బ్రయోజనము లేని దనియే యంగీకరింపఁదగును.

## అవ కగు

### శబ్ద.104. కొన్నియెడల నవ కగు కానంబడియెడి.

'సమాసే కవ స్తు సర్వదా' యని వి.వి. 'అవ'ను విధించినది. 'సంఖ్యకుం బూరణార్థంబునం దవగాగమం బగు' నని సూరి యవగాగమమును జెప్పెను. ఇట్టిసంఖ్యావాచకములపై నగు'అవ'కు 'అగు' అనునది కొన్నియెడల గానవచ్చుచున్న దని యర్థము.

ఏ దగుపర్వము. అనఁగా నేడవపర్వము అని యర్థము. 'అవకు అగు కానంబడి యెడి' ననుటచే ముందుగా 'అవ' యనునది చేసి దానిస్థానమునందు అగు అను దానిని జేయవలెను. అగు 'అవ'యర్థమునందే యుండు నని తేలుచున్నది. అవకు విధించుటనుబట్టి యిది యగుధాతుసంబంధి కా దనియు నపదమే యనియుఁ జెప్పవలెను. శ.ర. వీని నపదములుగాఁ బేర్కొనలేదు.

ఇట సర్వ. 'నన్నయతిక్కనలతరువాతికవులు అగు తోడిరూపములు దరిదాపు పూర్తిగా త్యజించి 'అవ' తోడిరూపములే వాడుట కనుపట్టును. దీనినిబట్టి కూడ అవశిష్టమాత్ర మైన దీనిని గూర్చి ప్రసంగింపవలసినయవసరము లే దని విడనాడి యుందు (381) (సూ.ని.) నన్నది. ప్రస్తుతసూత్రమందలి 'కొన్నియెడల' ననుదళము క్వాచిత్కతనే గదా తెలుపుచున్నది.

కానీ యిట లక్ష్యములనుబట్టి 'యగు' మహదర్థమున లేకుండుట గమనింప వచ్చు. పది యగువాఁడు, పదియగుకాంత వంటిరూపములు కానరావు. కాఁగా అగు అమహదర్థమునందే కొన్నియెడలఁ గల దని నిర్ణయింపఁదగు ననిపించెడిని.

www.mohanpublications.com

'కానంబడియెడి' ననుటచే నీయది ప్రయోగానుసారముగనే గ్రహింపవలసి యుండుట స్పష్టము. దీనినిబట్టి యమహదర్థమునం దని గ్రహింపవచ్చును. స్పష్టము చేసిన బాగుండెడిది.

'అవ కగు' అనుటచే ముందుగా 'అవ' చేసికొని దానిస్థానమున 'అగు' చేసికొనవలసియుండుటచేఁ ప్రక్రియలోఁ గొంత గౌరవ మేర్పడిన దనవచ్చును. 'అవకు మాఱుగా నగు చూపట్టెడి' నన్నచో అవ చేసికొనకుండఁగనే యగు చేసికొనుటకు వీలు గల్గును.

తత్త్వ. అగు అనునది తద్ధర్మార్థకక్రియాజన్యవిశేషణ మనియు నద్దానికి పర్వము అనునుత్తరపదము విశేష్య మనియుఁ దలంచుట యుచితము. ఏడు సంఖ్య గలది యగునట్టిపర్వము అనునర్థ మిచ్చుట వివక్షితము. (177) కావున నీసూత్ర మనావశ్యక మని యభిప్రాయము. ఏడు సంఖ్య గల దగునట్టిపర్వ మను వివక్షితార్థమును ఏడు అగుపర్వము అనున దీవలె నన్న ఏడు అనునది ఏడు సంఖ్య గలది యనఁగా ఏడవది యనురీతిగాఁ బూరణార్థవిశిష్ట మనవలయును.

ఇది యుక్తముగనే తోఁచుచున్నది. (చూ.బా.సూ.)

అయినను 'అగు' క్వాచిత్కముగ మాత్రమే యుండుటయుఁ గవిత్రయమునకుఁ దరువాతివారు ప్రయోగింపకుండునుబట్టియు విశేషముగాఁ జెప్పదగినదే. అట్టిసమాసములును నసాధారణముగనే కల వన్నమాట.

## ఏఁడీ మొ.

### 87. ఏఁడేరేదేవిశబ్దంబు లర్థవిశేషంబునం దీకారాంతంబు లగు.

ఏఁడు, ఏరు, ఏది, ఏవి యనుయత్కిమర్థక మహదమహత్ ప్రథమాంత రూపము లర్థవిశేషమునందుఁ జివర ఈకారము గలిగిన వగు నని యర్థము. ఈకారమువలన నయ్యవి విశేషార్థకము లగుటచే నర్థవిశేషమునం దీకార మగు నని గుర్తింపవచ్చును.

ఏఁడీ నాబలుమానికంబుల కొటారు. ఇటఁ దత్త్వ. 'బలుమానికములకొటారు ఎవఁడు అనురీతి నెవరో తెలియఁగోరి వేసినప్రశ్నము గాదు. ఆవ్యక్తి యెవరో తెలియును. కాని యెక్కడ నున్నాఁడు మన్నగుతీరు గలయర్థముననే యాపదములు

www.mohanpublications.com
వాడఁబడుచున్న' (166) వన్నది. ఇది యుక్తమే. ఏది యేదీ యిది చాలఁ గొత్త అనుచో ఏది ఎక్కడ నున్నది యని యర్థము గుదురదు. కావునఁ దత్త్వ. మున్నగు నర్థములం దనుట యుక్తముగా నున్నది. ఎక్కడ నున్నాఁడు ఇత్యాది యనుటలో సూత్రకర్తయభిప్రాయము నిదియ. కావున కు.పం. ఎక్కడ ఎక్కడ నున్నాఁడు అనునదే యర్థవిశేష మనుట (73) సరి కాదు.

'ఇవి హ్రస్వాంతంబులు నగు' ఏఁడి, ఏరి అని సూత్రకర్త వివరించెను. సూత్రమునఁ బ్రాచుర్యమునుబట్టి దీర్ఘము చూపఁబడినట్లు గ్రహింపవచ్చును.

ఇట కు.పం. 'అయ్యర్థంబునం దారూపంబులకు నంత్యదీర్ఘము కొన్నిపట్లం గన్పట్టుచు కొన్నిపట్ల లేకయు నున్న దని సూత్రోదాహరణములయర్థ (73) మన్నది. ఇట శబ్దము సహజముగా దీర్ఘాంతము గాదు. ఈకారము విహితము (కార ప్రత్యయముచే 'ఈ' దీర్ఘము కాని హ్రస్వ మగు 'ఇ' దీర్ఘ మైన దనరాదు.) కావున 'ఈ' కారమునకు హ్రస్వము ప్రత్యేకముగఁ జెప్పవలసినదే. దీర్ఘము కనఁబడ దన్నఁ జాలదు.

ఇట సర్వ. 'ఇట్టి యేఁడి, యేఁడీ, ఎది, యేదీ అనువిధముగా ద్విరుక్తము లగుటయు అప్పుడు ఆమ్రేడితము తుదివర్ణమునకు ఈకారము వచ్చుటయు తరచుగా కలుగుచుండును. ఆవిషయమును గూడ చెప్పియుండవలసిన (308) దన్నది. ఇది విశేషమె. కానీ వ్యక్తీకరణమం దొకలోపము. ద్విరుక్త మగునపు డామ్రేడితమున కీకారము వచ్చు నన్న ప్రథమోక్తమునకు రాదు. (ఏఁడు ఏడీ) ఏఁడేఁడి యని యవునే కాని యేఁడి యేఁడీ యని కాదు. (ఏదీ యెది యన్నను దప్పు గాదు గదా.) కావున నామ్రేడితమున కీకార మవు ననరాదు.

ఇంక నీకారము వచ్చినశబ్దములే ద్విరుక్తము లవును. ఏఁడి, ఏఁడీ అని కాఁగా నిందు మొదట నుచ్చరింపఁబడినదానిదీర్ఘమునకు హ్రస్వము తఱుచుగా నగు నన్నమాట. కాఁగా నామ్రేడితము పర మగునపు డీహ్రస్వము తఱుచుగాఁ గల దని 'హ్రస్వాంతంబులు నగు' ననువివరణమునకుఁ బిదపఁ జెప్పిన బాగుండెడిది.

తత్త్వ. ఈవిధానమే యనవసర మన్నది.

'బాలవ్యాకరణమున అఆఇఈ మున్నగునవి తిజంతముల పయి నను ప్రయోగించుట విధింపఁబడెను' (166)

www.mohanpublications.com

ఇటఁ దిజంతము లనఁ గ్రియాపదము లెల్ల నని వ్యాఖ్య తలఁచి యుండక పోవచ్చును. సూరి ముజునకు మాత్రమే యెదాద్యనుప్రయోగము చెప్పె. అవి లూట్టులో మధ్యమపురుషమున మాత్రమే. మిగిలినతిజంతములకు సూరి చెప్పలేదు.

'కానీ సుబంతములపై అదాదు లందు విధింపఁబడలేదు. అందుచే నిచ్చట నీవిషయము చెప్పఁబడెను'. (తత్త్వ)

సుబంతములపైఁ జెప్పబడనిలోపము నీసూత్రము తీర్చలేదు. ఏఁడు, ఏరు, ఏది, ఏవి యను నీనాలుగే కాదు గదా సుబంతములు. పైఁగా నదాదు లన్నింటిని సూత్రము చెప్పుట లేదు. శబ్ద. 115 సూత్రము దీనికంటెఁ గొంతవఱకు విస్తృత మైనయిట్టిప్రయోజనము గలదిగా గుర్తింపవచ్చును. ఇ ట్లనుటచే బాలవ్యాకరణ మదాదుల నర్థవిశేషములందుఁ దిజంతములపైఁ జెప్పిన ట్లీవ్యాఖ్య తలంచిన ట్లున్నది. కానీ బాల. సంప్రార్థమునం దున్న ముజునకు స్వార్థముననే అదాదులను బేర్కొన్నది. అట నదాదు లేయర్థవిశేషమును గలవి కావు. ప్రార్థనార్థక క్రియా పదములపై నాయర్థమందే యైనవే.

కానీ ప్రశ్నాద్యర్థవిశేషములతో నదాదులను ప్రయోగించుట యీభాషయందు సహజము. అనుప్రయుక్తము లగుచున్నయదాదుల కనేకార్థములు శబ్దశక్తివలననే లభించును. అవి సందర్భానుగుణముగ వాక్యములందుఁ జేరును. వీనికి విధాన మనావశ్యక (166) మన్నది తత్త్వ. అనఁగా సూరి యదాదుల నను ప్రయోగములుగాఁ జెప్పుటయు ననవసరమే యని యభిప్రాయము. చింతామణి వికృతివివేకములును నీయనావశ్యకవిధులు చేసియున్నవి.

ఇట విధాన మనావశ్యక మె ట్లయినది? అర్థవిశేషమున ఈకార మవుట విధింప నక్కఱ లే దనియు ఏఁడు అనుశబ్దముపై 'ఈ' అనునది తనయర్థముతోఁ జేరుటవలన ఏఁడీ విశేషార్థక మైన దనియుఁ దత్త్వ. అభిప్రాయమా? అయిన 'ఈ' అనుశబ్దమున కర్థ మేమి? ఆయర్థమునం దాశబ్ద మిం కెచ్చట నేఁ బ్రయుక్త మవుచున్నదా?

అదాదులచేరికవలన నర్థవిశేషము సంభవించునపు డాయాయర్థవిశేషము లందు స్వతంత్రములుగాఁ బ్రయోగింపఁబడనియదాదుల ననుప్రయోగము చేయుట శబ్దశాస్త్రానుగుణమే.

www.mohanpublications.com

పైఁగా నిట ఈకారముచేరికతో ఏడు ప్రభృతులు స్వార్థమును బూర్తిగా విడిచి విశేషార్థముతో నున్నవి. కావున నీయంశము చెప్పుట యవసరమే.

## తచ్ఛబ్దము - అర్థశూన్యత

**63. పదాద్యంతగతం బాశబ్దం బమహదర్థకంబు సమస్తంబు వ్యస్తంబు నయి కొన్నియెడల నర్థశూన్యం బగు.**

సమస్తమును వ్యస్తము నై పదముమొదట లేదా చివర నున్నయమహదర్థక తచ్ఛబ్దము కొన్నియెడల నర్థము లేని దగు నని యర్థము.

పువ్వులయవ్విధంబునన్ - ఇక్కడ సమాసమందును, సత్రృతు వది మేలు అనుచో వ్యస్తతయందును నమహత్తచ్ఛబ్దము నిరర్థకమై యున్నది. అవ్విధంబునన్ అనుచో సమాసపదమున నాదియందును, సత్రృతు వది యనువ్యస్తస్థలమున పదమునంతమునను నియ్యది చేరినది.

వ్యాఖ్య లెల్ల యథాక్రమాన్వయము చేసినవి. (సుబో. 105 తత్త్వ. 142 ఘం. 82 సర్వ. 349 సుగమ. 84 ) అనఁగా సమాస మైనపుడు పదాదియందును వ్యస్తతయందుఁ బదాంతమునను నమహత్తచ్ఛబ్ద మర్థశూన్య మగు నన్నవి.

లక్ష్యములనుబట్టి సూత్రకర్తకు నిదియే యభిప్రాయ మున్న దేమో యనియు దోఁచును. కానీ వ్యస్తతలోఁ బూర్వప్రయుక్త మైనపుడు నియ్యది నిరర్థక మవుట గలదు. కొన్నియెడల నెవ్వ రది పూర్వకం బయి యుండు. అది యెవ్వ రని (శబ్ద. 47) ఇట అది నిరర్థకమే కదా. ఎవ్వ రది పూర్వక మగుటను బ్రత్యేకముగాఁ జెప్పుటచేత నయ్యది నిరర్థక మవుట యీసూత్రముచే సిద్ధింప దని సూత్రకర్తయు నెంచె నేమో. అది యనవసర మని తోఁచుచున్నది. సూ.ని. పాండవులవిభవ మది (సభా. 2) ఆదిపర్వం బది (అది. 1-35) అని వ్యస్తతలోఁ బదాంతమునఁ జేరినవే యుదాహరించినది. సూ.ని. అది యెవ్వరు అనుచో అది మహదర్థక మనుట విశేషము. ఇటఁ బ్రౌఢ. అది పూర్వక మగు ననెను. కాని యది నిరర్థక మని చెప్పకుండుట సూ.ని. వ్రాఁతకు మూల మనవచ్చును. వ్యస్తతలో నంతగత మైనపుడే నిరర్థక మని నియమింపకున్నచో అది యెవ్వ రన్నదియు నిట లక్ష్యమే యైయుండెడిది కదా యని తోఁచుచున్నది.

www.mohanpublications.com

నల్లది, నల్లనిది యనుచో సమాసమున నుత్తరపద మైనపుడు తచ్ఛబ్దార్థకము కాదు. ఇట్టివే యనఁదగిన నల్లనివాఁడు ఇత్యాదులును గలవు. వీనిని శాస్త్ర మన్యమార్గమున సాధించుటచే (చూ. తద్ధి. 2) నట్టి విట లక్ష్యములు గా దనఁ దగు. కాఁగా సమాసమునఁ బూర్వప్రయుక్త మవునపుడే యమహత్తచ్ఛబ్దము నిరర్థక మగు చున్న దనవలె. పువ్వులయవ్విధంబునన్ అనుచో ఆ+విధము అవ్విధము అని సమాసము (పిదప పువ్వులయొక్క అవ్విధము పువ్వులయవ్విధము) కావున మొదటఁ బ్రయుక్తము.

'అది యెవ్వరు' అనురీతివి గూడ నిట లక్ష్యములు చేసినచో సూత్రమున 'సనాద్యంతగతం' బనుదళము ప్రయుక్తము గాకుంట యుక్తము. (పదాద్యంత గతంబు) సమస్తంబు వ్యస్తంబు నయి యనునదియు నప్పుడు ననవసరమే. 'ఆ శబ్దం బమహదర్థకం బొక్కచో నర్థశూన్యం బగు' నన్నఁజాలును. కానీ యిట్లు నిర్ణయించుట కింకను బ్రబల మైనయాధారము దొరకలేదు. కావున సూత్ర మిది యుక్తమే.

'సమస్తంబు వ్యస్తంబు నయి' అనుచో 'అయి' అనునది సమస్తతను వ్యస్తతను విధించునదిగాఁ దోఁచుట కవకాశము కలదు. సమస్తంబు వ్యస్తంబు నయి పదాద్యంతగతం బగునాశబ్దం బమహదర్థకంబు కొన్నియెడల నర్థశూన్యం బగు' నన్న బాగుండును.

ఇది శాబ్దిక మైనవిధాన మేదియు లేనిదే కాక శబ్దశాస్త్రమునఁ జెప్పవలసిన యంశము గా దని తోఁచుచున్నది. అయినను నర్థవిశేషములతోపా టర్థశూన్యత విధింపఁబడినది. అర్థవిశేషవిధానము కొంత ప్రయోజనవంతమే. దీనికి స్పష్టతయే ప్రయోజనము. శబ్దములు పాదపూరణమున నింకను బెక్కులు ప్రయుక్త మవుట ప్రసిద్ధమే.

## నామపునర్గ్రహణము - తచ్ఛబ్దము

**75. నామపునర్గ్రహణంబున భిన్నంబు నభిన్నంబు నయి తచ్ఛబ్దార్థంబు తత్పర్యాయం బగు.**

నామమును మఱల గ్రహింపవలసివచ్చినపుడు దానికిఁ బర్యాయముగాఁ దచ్ఛబ్దము భిన్నమును, నభిన్నము నయి వచ్చు నని సూత్రమునర్థము.

www.mohanpublications.com

వాఁడె సురాసురు లెల్ల నడ్డ మై వచ్చిన నైనఁ గొనిపోవు నిన్ను. 'వాఁడె భిన్నరూపము. ఆసుదర్శనాయుధుఁ డనుట యభిన్నరూపము. సుదర్శనాయుధుఁ డు నామపదము. అని సూత్రకర్త వివరించెను. కాఁగా పైభాగవత (10.1234) ప్రయోగమున సుదర్శనాయుధుఁడు అనునామపదమునకుఁ బర్యాయముగా వాఁ డె యని తచ్ఛబ్దము భిన్నముగాఁ బ్రయుక్త మైనది.

'ఆ' భిన్నముగా వచ్చుచో అనఁగా నీతచ్ఛబ్దము సుదర్శనాయుధుఁ డనునామ పదముతో సమసించి, ఆసుదర్శనాయుధుఁడు అనియుఁ బ్రయుక్తము గావచ్చు నని భావము.

రాముఁడు శుభంకరుఁడు. వానిబాణము భయంకరము. అనుచో రాముఁ డనునామపదమునకుఁ బర్యాయముగాఁ బ్రయుక్త మైనతచ్ఛబ్ద మిట సమాసగత మైయున్నది. ఆరామునిబాణ మనియు ననవచ్చును. కాని పైవాక్యమున నామపద మగు రాముఁ డనునది ప్రయుక్తము గాలేదు. భిన్నముగా ననఁగా నామపదముతో సమస్తము గాక విడిగా ననియు, నభిన్నముగా ననఁగా నామపదముతో సమసించి యనియు వ్యాకర్త చెప్పఁదలఁచినట్లు వివరణమునుబట్టి గ్రహింపవచ్చును.

రాముఁడు రాక్షసులను గవిసెను. అందఱు హతులు గాలేదు. ఎందఱో కాని యిందఱు చావఁగాఁ గొందఱు మిగిలిరి. అనుచో నందఱ్వాదు లన్నియును రాక్షసు లనునామపదమునకుఁ బర్యాయముగానే ప్రయుక్తము లయినవి. ఇంక రామకృష్ణులు గుణవంతులు. ఇరువురును బలవంతులు. అనురీతిగా సంఖ్యావాచక ములును నామపదమునకుఁ బర్యాయముగానే యున్నవి. ఇట వా రిరువురును లేదా ఆయిరువురును అని తచ్ఛబ్దమును బ్రయుక్తము గావచ్చును. అపు డది విశేషణమే యవును. అది లేకున్నను నితరములు నామపదములకుఁ బర్యాయములే యనక తీఱదు గదా.

కానీ యిట నీయవి విశేష్యములు. రాక్షసులలో నందఱు హతులు కాలేదు. అనురీతిగా నామపదమును గ్రహించినను అందఱ్వాదులు ప్రయుక్తములు గావలసియే యున్నది. రాక్షసు లందఱు లేదా వా రంద అనురీతిగా నామమున కిటఁ బునర్గ్రహణము జరుగలే దనవచ్చును. పునర్గ్రహణముననే తచ్ఛబ్దము భిన్నము నభిన్నము నయి వచ్చునది. ఇటఁ బునర్గ్రహణమే లే దని గుర్తింపఁ దగును.

www.mohanpublications.com

## 76. ఒక్కొకచో నామంబె యగు.

నామపునర్గ్రహణమునఁ దచ్ఛబ్దము కాక యానామపదమే ప్రయుక్త మవుట యొక్కచోఁ గల దని సూత్రమునర్థము.

సురవరు లర్థు లై చూచుచుండఁగ, వేల్పు లమరకోపమునన యయ్యె అనుచో వారు, వారికోపమున, నని పూర్వసూత్రానుగుణముగాఁ దచ్ఛబ్దము ప్రయోగింప వచ్చును. కానీ వేల్పులు, అమరులు అని మఱల వేఱు నామపదములు సురవరు లనుదానికిఁ బర్యాయముగాఁ బ్రయుక్త మైనవి.

ఈవిధాన మనవసర మనియుఁ బూర్వసూత్రముననె నామపదపర్యాయముగాఁ దచ్ఛబ్దమును వికల్పముగా విధించిన నామపదమునకు నామపదము పర్యాయముగాఁ బ్రయుక్త మవుట సిద్ధించియుండెడి దనియుఁ దత్త్వ. తలంచినది. దీనిం గూర్చి ఘం. విపులముగా విమర్శించి యీసూత్రము సార్థక్యము స్పష్టము చేసినది. (ఘం. 314–315)

కాఁగా నామపునర్గ్రహణమున నదే నామము కాక దానిపర్యాయపదములు వచ్చుట విశేషము. (ఘం. 314) లక్ష్యానుగుణముగా నీవివరణ ముచితమే. ఈ యర్థము సూత్రమున లభించుచున్నదా? 'నామపునర్గ్రహణంబున నొక్కొకచో నామంబె యగు' ననుచో నేనామపదమునకుఁ బునర్గ్రహణము జరుగుచున్నదో యానామపదమే పునర్గ్రహణమునఁ బ్రయుక్త మవు నని యర్థము చేయుటకు నవకాశ మెక్కువ. ఇంకను నామంబె యనుచోటియవధారణార్థకమువలన మొదట ప్రయోగించిననామపదమునే తిరిగి ప్రయోగింపవలె ననునర్థమే కల దని చెప్పవలసియున్నది. నామపునర్గ్రహణమునఁ దత్పర్యాయముగా భిన్నము, నభిన్నము నయి తచ్ఛబ్ద మగుచో భిన్నస్థలమునందు నామపదప్రయోగ ముండదు కాన నది య ట్లుంచుదము. అభిన్నముగా నైన నీస్థలములో నామపద మయ్యదియే సూత్రకర్త చూపెను. దాని కనుగుణముగా నిట నామంబె యనఁగా నామ పునర్గ్రహణమున నదే నామము ప్రయుక్తము గావలయు ననియే చెప్పవలసి వచ్చినది. అనఁగా నభిన్నముగాఁ దచ్ఛబ్దము ప్రయుక్త మగుచున్న ఆసుదర్శ నాయుధుఁ డనురీతిస్థలములందుఁ దచ్ఛబ్దము లేకయే కేవల మానామపదమే ప్రయుక్త మవు నని చెప్పవలసియున్నదే కదా.

www.mohanpublications.com

నామంబె యనునవధారణమున కర్థ మేమి? తచ్ఛబ్దము లేక నామపద మొక్కటే యని చెప్పక తప్పదు.

తత్త్వ.లో నామంబె నామపద మొక్కటియె యని సూత్రకర్తృవివరణమె యైనట్లు ముద్రింపcబడియున్నది. కు.పం. ప్రభృతివ్యాఖ్యలలో సూత్రకర్త చేసిన వివరణములో నీయంశము లేదు. తత్త్వ. కెక్కడి నుండి లభించినదో. లేదా యావివరణము వ్యాఖ్యదే యైనను సూత్రకర్త వివరణముగా ముద్రింపcబడుట యచ్చుపొరపా టనవలెను. సూత్రకర్త యట్లే వివరింపకున్నను నట్లర్థము చేయవలసి యుండుట స్పష్టమే.

పూర్వసూత్రమును దీనిని గలిపి చూడcగా నామపదములపునర్గ్రహణములోc గేవలము తచ్ఛబ్దము గాని, లేదా యానామదపముతో సమసించినతచ్ఛబ్దము గానీ ప్రయుక్తము గావచ్చును. ఒక్కొక్కచోట నాతచ్ఛబ్దమును లేక యానామపద మొక్కటియే ప్రయుక్తము గావచ్చును. వాcడు, ఆసుదర్శనాయుధుcడు, సుదర్శనాయుధుc డనురీతి ప్రయోగింపc జను నన్నమాట.

కాగాc బ్రస్తుతసూత్రస్థలమున భిన్న మగునామపదమును గ్రహించుట యనువిశేషమునకు సూత్రమునం దవకాశము లే దనియే నిర్ణయింపcదగును.

ఇట నిం కొకయనుమానము. 'సురవరు లర్థు లై చూచుచు నుండcగ నలు వరియించిననాcటియెగ్గు దలcచి యాపదలు చేసిరో వేల్పులు' అనుచో 'అవ్వేల్పులు' అని ప్రయోగించిన నసాధు వనవలయునా? ఆసురవరు లనుటయే సాధు వనియు నావేల్పులన్న నది యసాధు వనియు నిర్ణయింపవలసినందుకుc దగిన భేద మందుc గానరాదు. అంతే కాక సురవరు లర్థు లై చేసిరో, యని సురవరులు అనుట దోషమా.

ఇంకc బూర్వసూత్రమునందే అభిన్న మనcగా ఆనామపదముతో నభిన్న మయి యని కాక, నామపదముతో నభిన్న మని యెంచcదగును. అట సూత్రకర్త తచ్ఛబ్దము భిన్నముగాc బ్రయుక్త మగుట కీలక్ష్యములు చూపెను. కావున వివరణమునందు స్పష్టతకై పూర్వప్రయుక్త మగునామపదమునే ఆ సుదర్శనాయుధుc డనురీతి చూపె ననవచ్చును. అట్టియెడల నభిన్నస్థలములలో ఆసుదర్శనాయుధుc డనియే కాక నామపదములకుc బర్యాయ మగువానితోc

www.mohanpublications.com
గూడఁ దచ్ఛబ్ద మభిన్న మయి ప్రయుక్త మవు నని గ్రహించినచో (ఆకృష్టుఁ డిత్యాదిగా నుండవచ్చును) ఇట నామంబె యనుచోట మఱల నదే నామపదము ప్రయుక్తము గావలె నని యర్థము చేయవలసినయవసరము లేకుండును.

అట్టియెడలఁ దత్త్వ. భావించిన ట్లీసూత్రమును బ్రారంభించుటకంటెఁ బూర్వ సూత్రమునే యించుక సవరించి చెప్పఁదగును. కానీ తత్త్వ. పూర్వసూత్రమునందు వైకల్పిక మనఁదగు ననుటయు సముచితము గా దనిపించుచున్నది.

నామపదమునకుఁ బునర్గ్రహణమున మఱల నామపదమె ప్రయుక్త మవుట యొక్కొకచో నని సూత్రకర్త పేర్కొనుచుండుటచే నయ్యది క్వాచిత్క మని చెప్పవలసి యున్నది. అట్టియెడల వైకల్పిక మనుటకంటెఁ దఱచుగ నగు నని పూర్వసూత్ర మునఁ జెప్పుకొనుట యుక్త మై, వ్యాకర్తయభిప్రాయమున కనుగుణ మైయుండును. తఱచు శబ్దానుసారముగాఁ గొన్నియెడల నామపునర్గ్రహణమున నామమె ప్రయుక్తము గావచ్చు నని స్పష్ట మగును. కావున నిట్లు సూత్రింప నక్కఱ లేదు. సూత్రించుట స్పష్టతకే యనఁదగును.

## నామాదిపునర్గ్రహణము – ఆత్మార్థకము

**77. నామతదేతదృత్యిమర్థంబులకుం బునర్గ్రహణంబునఁ బ్రథమాద్యంత మయి పూర్వపరంబులుగ నాత్మార్థం బభిహితం బగు.**

నామము, ఆ, ఈ, ఏ, యనువానియొక్క యర్థములకుఁ బునర్గ్రహణమున ఆనామత్రికములకు ముందు గాని, లేదా వెనుక గాని, 'తా' శబ్దము ప్రథమాద్యంతము గాఁ బ్రయుక్త మయి తత్తదర్థము లిచ్చును.

తా వచ్చె సుదర్శనాయుధుఁ డనుచో సుదర్శనాయుధుఁ డన్నది నామపదము. తాను అనున దాయర్థమునందే కలదు. ఇది నామపదమునకుఁ బూర్వమునఁ బ్రయుక్త మైనది.

విదురుఁడు తాను బ్రబోధించె ననుచో విదురుఁ డనునామార్థమున నున్న తాను నామపదమునకుఁ బరముగాఁ బ్రయుక్త మైనది.

ఈచోట్ల 'తాను' శబ్దము లేకున్న నెట్టియిబ్బంది లేదు. తా శబ్ద మిట నాత్మార్థక మన్నపుడే యన్వయమునఁ గ్లేశము కలుగు నని తోఁచుచున్నది. కావున నివి

www.mohanpublications.com
పాదపూరణమున కైన వని సూత్రకర్తయే వివరించెను. వ్యర్థ మనియే తాత్పర్యము గావచ్చును. (సర్వ.359)

తన్నుఁ బాసి యరిగిన ఉవిద కడఁగె. ఇట తన్నున్ అనునది యాత్మార్థక శబ్దముయొక్క ద్వితీయాంతరూపము. 'ప్రథమాద్యంత మయి' యని సూత్రించి యున్నాఁడు గదా. ఉవిద యనునామమునకుఁ బనర్గ్రహణమునం దిట నాత్మార్థకము ప్రయుక్త మైన దన్నమాట. ఇ ట్లితరలక్ష్యములు గమనింపఁదగును.

'కర్మములు మేలు నిచ్చును, కర్మంబులు కీడు నిచ్చుఁ గర్తలు దనకున్ గర్మములు బ్రహ్మ కైనను కర్మగుఁ డై పరులఁ దడవఁగా నేమిటికిన్' అనుస్థలమున నాత్మార్థకమున కర్థ మేమి? అనఁగాఁ దత్త్వ. ఇందు బ్రహ్మ కనునామమునకు బదులుగా దన కనునాత్మార్థకము పూర్వమున గ్రహింపఁబడెను. ఇదియు నామమునకే యుదాహరింపఁబడుట క్రమభంగముగా నున్న (154) దన్నది. అనఁగా దీనికి ముందు నాత్మార్థకము తదర్థక మైనందులకు లక్ష్య మీఁబడినది. నామమునకుఁ దదర్థకమునకు నిచ్చిన పిదప నేతదర్థకముల కుదాహృతి యిచ్చుట సూత్రక్రమమున కనుగుణము. మఱల నామమును జెప్పున దగుట క్రమభంగ మైన దని భావము.

ఘం. 'కర్తలు దనకున్ గర్మములు అనుచో కర్మములు అనునామపదమునకుఁ బూర్వమందు తా శబ్దముయొక్క షష్ఠ్యంతరూప మగు తనకున్ అనునది వచ్చిన (90) దని పేర్కొని, బ్రహ్మ కైనను దనకు అను తత్త్వ.అన్వయము సరి కా దన్నది (326). కానీ యీఘం. అభిప్రాయము సరి కాదు.

సూత్రకర్తృమతమున 'తనకు' అనునాత్మార్థకము కర్మము లనునామార్థము నిచ్చుచున్నట్లు ఘం. సమన్వయించినది. కానీ తనకు అనుషష్ఠియె యిది బ్రహ్మకు ననునామార్థాభిధాయి యని స్పష్టము చేయుచున్నది. తా వచ్చె సుదర్శనాయుధుఁ డనుచోటవలె నిటఁ గూడ నాత్మార్థకము పాదపూరకమె యనఁదగు. బ్రహ్మ కైనను (తనకు) కర్మములు కర్త లనఁగా మేలుఁగీళ్ల నిచ్చుచు బ్రహ్మ కైనప్పటికిఁ గర్మములే కర్త లగుచున్న వని యభిప్రాయము. ఈసమన్వయ ముచితమె కదా. బ్రహ్మ యంతటివానికే కర్తలు కర్మము లైయుండఁగా కర్మగుఁ డై పరులఁ దడవఁ గా నేమిటికి ననునన్వయమున ననౌచిత్యమె లేదు. ఇట నాత్మార్థకము పూర్వమునందుఁ బ్రయుక్త మైన దన్న కర్మము లనుదాని కని సమన్వయింపరాదు.

www.mohanpublications.com
బ్రహ్మకు ననుదానియర్థము గావున దానికిఁ బూర్వమునం దనియే తాత్పర్యము. కర్మము లనుదానితో వ్యవధాన మేర్పడలేదా యనవచ్చును. తా వచ్చె సుదర్శనాయుధుఁ డనుచో వచ్చె ననుదానితో వ్యవధానము లేదా? తన్నుఁ బాసి యరిగిన మొద లగునవియు నిట్టివ.

కర్మములు తనకున్ (ప్రాణికె) కర్తలు, బ్రహ్మ కైనను, గర్మగుఁ డై పరులఁ దడవఁగా నేమిటికిన్ అని ఘం. అన్వయించినది. కానీ యిట్టియన్వయపక్షమున బ్రహ్మ యైనను దడవఁగా నని ప్రథమ యుండుటయే సహజ మని తోఁచుచున్నది. షష్ఠితో నన్వయము క్లిష్టము. అది య ట్లుండ బ్రహ్మకు, తనకు, కర్తలు అను నన్వయమును ననౌచిత్యమే లేమి వ్యాకర్తయభిప్రాయము నీకారణమునఁ దిరస్కరింప నక్కఱ లేదు. కావున దీనిని 78సూత్రమునొద్దఁ జూపవలసినయవసరము (ఘం. 315) లేదు.

ఇంక నీపక్షమునఁ గ్రమభంగ మయ్యె నన్నది తత్త్వ. తద్యత్మిమర్థములను గ్రమముగాఁ జూప నెంచె నన్న నిటఁ గ్రమభంగ మయ్యె ననక తప్పదు. కాని ప్రథమాద్యంతం బయి యనుదాని ననుసరించి తాను, తన్ను, తనకు, ననురీతిగా విభక్తిక్రమము మాత్రము తప్ప లే దని గుర్తింపవచ్చును. అది య ట్లుండఁగా నామాదిక్రమమునే యనుసరించె ననఁ గ్రమభంగ మగుట విరుద్ధ మని తలఁప నక్కఱ లేదు. ఏల యన నీవ్యాకర్తయే వాక్య. 26 సూత్రస్థలమున లక్ష్యములలో నిట్టిక్రమభంగముతోఁ బ్రయోగము లిచ్చుట గల దని యటఁ దెలియవచ్చును.

పిదప నేతద్యత్మిమర్థములకు సూత్రకర్త ప్రయోగములను జూపలేదు. స్వీయోదాహృతులను దత్త్వ. చూపినది. (తత్త్వ. 155)

ఏతత్సూత్రనిర్మాణమును సమర్థముగాఁ గానరాదు. తత్త్వ. 'పూర్వపరంబులుగా ననుచోట బహువచనంబు సరి కాదు. పూర్వపదముగా నని యేకవచనాంతముగా నుండవలయు' (155) నన్నది.

కానీ యస లీదళమే యవసరము గా దని తోఁచుచున్నది. పూర్వమునందును బరమునందును గూడఁ బ్రయోగింపఁబడుచున్నపు డీనియమ మేల? పోనీ యవ్యవహితముగాఁ బూర్వపరములం దున్నదా? తా వచ్చె సుదర్శనాయుధుఁ డు, విదురుఁ డురువిషాగ్నులవలన తాను బ్రబోధించె. అట్టియెడల నీదళమును దొలఁగించినను నర్థమున కెట్టియిబ్బందియును సంభవింపదు. కావున నది

www.mohanpublications.com
యనవసరము. పునర్గ్రహణ మెచ్చట జరుగునో యట నాత్మార్థకము తత్తదర్థములందుఁ బ్రయుక్త మవుట యన్నది పూర్వపరంబులుగా ననుదళము లేకున్నను సిద్ధించును.

ఇటఁ బునర్గ్రహణ మనునది యన్వయము ననుసరించినదిగా గ్రహింపఁ దగియున్నది. లేనియెడల వాక్యమునందు మొట్టమొదట నామాదులే ప్రయుక్తము లై యాపిదప వానిని గ్రహింపవలసివచ్చినపుడే యాత్మార్థక మని చెప్పవలసి యుండును. 'తన్నుఁ బాసి యరిగిన నువిద కడఁగె' ననుచో ఉవిదఁ బాసి యరిగిన తాను గడఁగె ననియే యుండవలసివచ్చు. పూర్వపరంబులుగా ననుటలో సూత్రకర్త యీయర్థము నొకవేళ దృష్టియం దిడుకొనియె నేమో. కాని పునర్గ్రహణమునఁ బూర్వమునందుఁ బ్రయుక్త మవు నన్నుఁ బూర్వమునందే పునర్గ్రహణ ముండుట యన్వయానుసారియే యనక తప్పదు. కావున సూత్రమున నాదళము (పూర్వపరంబులు) ప్రయోజనవంతము కాదు.

'ప్రథమాద్యంతం బయి' యనుదళము సైతము ప్రయోజనవంతము గాదు. వాక్యాన్వయము ననుసరించి కర్త్రాదులలో నేది యైనఁ దదనుగుణముగా నా విభక్తి వచ్చుట సహజము. ప్రథమాద్యంతం బయి యన్నను 'తా వచ్చె సుదర్శనాయుధుఁడు' అనుచో 'తనచేత వచ్చె' నని తృతీయ యగునా? తా వచ్చె నని ప్రథమ యవుటయుఁ, తన్నుఁ బాసి యరిగిన ననుచో ద్వితీయ యవుటయు నన్నది ప్రస్తుతసూత్రమందలిప్రథమాద్యంతంబు లనుదళముచేఁ గాదు కదా. అనఁగాఁ బ్రథమాద్యంతం బగుట యన్న దీసూత్రము విధించుట లేదు. ఇట నామాద్యర్థములం దాత్మార్థక మగుటయే విధేయము. ఇంక న ట్లయినయాత్మార్థక శబ్ద మన్వయానుసారముగాఁ దత్తద్విభక్తుల నందును.

నామాద్యర్థములందు నాత్మార్థకప్రయోగ మనునది యందలిప్రధానాంశము. ఇది మాత్రము చెప్పవలసినయవసర మేమి?

ఎవ్వఁడు తనకు శ్రేయము కోరునో, వాఁడు శ్రీహరి నాశ్రయించు ననుచో దనకు యత్మిమర్థకమా? ఎవ్వఁ డెవ్వనికి క్షేమము కోరునో యనురీతిగా నిట నర్థము చేయఁదగును. ఎవ్వఁడు తనకై (ఆత్మ) శ్రేయమును కోరుకొనునో అని యర్థము. 'కోరుకొనునో' అను కొనుధాత్వనుప్రయోగమే యిది యాత్మార్థకమే కాని యితరము కా దని స్పష్టము చేయును.

www.mohanpublications.com

అట్టిస్థితి నామతదేతద్యత్కిమర్థములందే యేమి? ఇతరములం దుండదా? అందఱును దమకు క్షేమమే కోరుదురు. ఇద్దఱును దమకే వలయు నందురు. ఒక్కఁడును దాను సుఖి ననుకొనఁడు. ఈవిధముగా నిది యితరస్థలములందు నుండును గదా.

ఆత్మార్థకము సామాన్యముగాఁ బరోక్షవస్తుసందర్భముననే ప్రయుక్త మవుట సంభవము. నీవు నీ కేమి కోరవు అనుచోఁ దన కేమి కోర వనియు, నేను నాకై కోర ననుచోఁ దనకై కోర ననియు యుష్మదస్మదర్థములందు మాత్ర మాత్మార్థక ప్రయోగము కానరాదు. ఇంక విశేషస్థలమున నున్నవానిని (78) సూత్రము సాధించినది.

కాఁగాఁ బ్రస్తుతవిధానమే యనవసర మనియు నిట్టియెడలఁ దాశబ్దరూపము లాత్మార్థమునందె సమన్వయింపఁదగియున్న దనియు గుర్తింపవచ్చును.

**79. కర్తృబహుత్వంబునఁ దనతనకుఁ దమతమయు నగు.**

కర్తలు పె క్కయినపుడు 'తనతన' యనుదానికి బదులుగా 'తమతమ' యనియుఁ బ్రయోగింపవచ్చును. 'తనతన' స్థానమునఁ 'దమతమ' యనున దాదేశ మగుటయుఁ గల దని యర్థము.

తమతమ పుత్రునిగాఁ బెంచిరి.

ఈలక్షణమును వ్యాఖ్యలు పెక్కుభంగులుగా విమర్శించినవి. కు.పం. తమతమ దైవమే మేలు కలిగించు ననురీతివ్యవహారము ననుసరించి కర్తృబహుత్వమునుండి యున్నప్పు డని యర్థము చేయవలె నన్నది (158). ఇది యుక్తమె. తనతనకు కర్తృబహుత్వంబున ననుచో 'తనతన' యనుదానికి సంబంధించినకర్తలయొక్క బహుత్వ మని సూత్రకర్త యభిప్రాయ మేమో. సరిగా నన్వయింపదు గాన స్పష్టముగా సూత్రింపఁదగును.

సర్వ. కర్తబహువచనాంత మైయున్నపుడు బహువచనాంతమే కావలయును. కావున తమతమ యని వచ్చుటకు వేఱువిధి యవసరము లే (361) దన్నది. కానీ 'తనతన' యనునదే బహుకర్తృకస్థితిలో నగుచున్నది.

సత్యయు రుక్మిణియుఁ దనతనపట్టు విడువకుండిరి. ఇట్లు క్రియ బహుకర్తృక మగునపుడు ఏకర్త కాకర్త యేకత్వమునే స్ఫురింపఁజేయును. కావున తన యని

www.mohanpublications.com
యేకత్వబోధక మైనయాత్మార్థకము కలిసి బహుకర్తృకత్వమున కనుగుణముగా ద్విరుక్తముగా ప్రయుక్త మగును. అట్టియెడల 'తనతన' యనుటకు బదులుగా తమతమ యని వచ్చుటయు జరుగుచుండు (361) అని సర్వ. వివరించినది. దీనింబట్టి తన అనునదె బహుత్వార్థమున ద్విరుక్త మవు ననియు ద్విరుక్తినె విధింపవలె ననియు నీవ్యాఖ్య సిద్ధాంతము (361). అనఁగా ద్విరుక్తి యున్నపుడు తనతన యనునది బహుత్వార్థమునే బోధించు నన్నమాట. ఇట్టియెడలఁ దనతనకు బదులు తమతమయుఁ గల దన్న దీవ్యాఖ్య. సూత్రకర్త చెప్పిన దీయంశమే. కాఁగా నీవ్యాఖ్య వివరించినదానింబట్టియే బహుత్వమునఁ దమతమ యెట్లును నవును. కావున వేఱువిధాన మవసరము గా దనుట యుక్తము గా దనియే చెప్పవలెను.

ఇంక నిట్లు గాక బహుత్వమున తమతమ యెట్లును నవు ననియు తన యనునదే ద్విరుక్త మై బహుత్వార్థము నిచ్చుచున్నది కావున 'తనతన' యనునది విధింపవలయునే కాని తమతమ యనునది విధింప నక్కఱ లే దనియు నీవ్యాఖ్య చెప్పఁదలచియుండును. కానీ యిదియు నవసరముగాఁ దోఁపదు. కర్తృ బహుత్వమునఁ దనతనకు తమతమయు నగు ననుచోటినుశబ్దముచేతఁ దమతమ రాకుండ వచ్చును. అట్టియెడలఁ దనతన యనియే యుండును గదా. తమతమ రాక, తనతన యనియే యున్నపుడు కర్తృబహుత్వ మే మగును. కావునఁ దనతన యనునది సయితము బహుత్వార్థకమే యని సూత్రకర్త చెప్పిన ట్లయినది. కాఁగా తనతన యేకార్థమున విధింపలే దని సర్వ. ఇది యేకార్థకముగాఁ జెప్పుట సరి కాదు. కాఁగాఁ 'గర్తృబహుత్వమందుఁ దనతన' అనఁగా తనతనకుఁ గర్తృబహుత్వముగాఁ దమతమయు నగు నని యర్థము చేయరాదు. ఇంకఁ గర్తృబహుత్వమునం దున్న తనతన యనుదానికి (అనఁగా తనతనయే కర్తృ బహుత్వమునం దైనది) తమతమ యనియు నవు నని సూత్రాభిప్రాయము నెన్నఁ దగును. ఇంక నిట సర్వ. 'తనతన యనునేకార్థరూపము పూర్వము విధింపఁ బడలేదు. దానికిఁ బ్రాప్తియే లేదు. కావున దానికి బదులుగా తమతమ వచ్చు టన్నదియు సంగతము కా దన్నది (361). సత్యయు రుక్మిణియుఁ దనతనపట్టు విడువకుండిరి యనుచో నాత్మార్థకప్రయోగమును బ్రత్యేకముగా విధింపనే యక్కఱ లేదు. (ఎ ట్లన్నను నామార్థమున 77 సూత్రముచే విధింపఁబడినట్లె యైనది.

సూత్రమందలిలోప మీవ్యాఖ్య సరిగా స్పష్టము చేయలే దనవచ్చును.

www.mohanpublications.com

తత్త్వ. 'తమయొక్క, తమయొక్క పుత్రుఁడు, తమతమపుత్రుఁడు అని యవు ననియు, వారివారిపుత్రుఁ డనునట్లే యిది సిద్ధము గావున విధాన మనవసర మనియుఁ బేర్కొన్నది (158). ఇది యుక్తము. తనతన యనుపద్వైకదేశమునకు (తమతమ యని) విధానము సైతము యుక్తముగా లే దనియె తత్త్వ. ఎంచె ననవచ్చును. (158)

ఇంక నిద్దానిప్రయోగముం గూర్చి చూతము.

ఏకవచనాంత మయినకర్తృపద మొకటే యైనచో 'దన' యనునదే యుండు. యశోద కృష్ణుని దనపుత్రునిగాఁ బెంచెను. కర్తృపద మొకటే యయి, బహువచనాంత మయిన 'తమ' యని యుండును. వారు తమవాఁ డనుకొనిరి. ఈయవి యేకత్వ బహుత్వముల ననుసరించి సాధారణముగ సిద్ధించునవే. ఇట తనతన లేదా తమతమ యనుప్రయోగ ముండదు.

'వార లందఱు తనతనతెలుఁగు మెఱయ' అనుచో నన్వయ మెట్లు (ఘం. 316) ఇట తమతెలుఁగు మెఱయ, తనతన తెలుఁగు మెఱయ అని యుండనవును. అనఁ గా నివి మూఁడును బహుత్వార్థయుక్తములే. శబ్దము కేవలము బహుత్వార్థమునే యిచ్చుచున్నది. తనతన – తమతమ యనుచో బహుత్వార్థమే కలదు. కాని పృథగన్వయము గమనింపఁదగును. తమతమపుత్రునిగా ననఁగా నెవరికి వారు తమపుత్రునిగా ననురీతిగా నర్థము పృథగన్విత మగుచున్నది. తమతమపుత్రుఁ డు, తమయొక్క తమయొక్క అని యివి షష్ఠ్యంతము లనుట స్పష్టము. ఇవి సంబంధపదముతో సమసించినవి. బహుత్వమునం దున్న నామపదము (లేదా యేకవచనాంత మయి యనేక మయియున్నను) నీయాత్మార్థకము పైని సంబంధ పదముతోఁ బృథగన్వయము కలిగియుండుటయే తనతన మొద లగువానిద్విరుక్తి వలన స్పష్ట మగుచున్నది.

సీతారాములు హనుమంతుని తమబిడ్డగా నెంచిరి. అనుచో నిరువురును గలిసి బిడ్డగాఁ దలఁచి రని యర్థము. సీతారాములు తమతమబిడ్డగా నెంచిరి యనుచో నెవరికి వారు అట్లెంచుట జరిగిన దన్నమాట.

ఆత్మార్థకముపైని సంబంధపదముతో నిట్టిపృథగన్వయ మున్నపుడే నామాదు లకుఁ బునర్గ్రహణమునఁ బ్రయుక్త మైనయాత్మార్థకము ద్విరుక్త మయి యేక బహువచనములు రెండింట నుంట స్పష్ట మవుచున్నది.

www.mohanpublications.com

ఇట్టిప్రత్యేకాన్వయముచే నాత్మార్థక మేకవచనాంత మయియుండుట సహజము. వార లందఱు తనతనతెఱఁగు మెఱయ, వారియందఱిలో నొక్కొక్కరు వారివారికిఁ జెందినతెఱఁ గని యర్థ మగుచున్నది. ఇట్టియన్వయపక్షమున నాత్మార్థక మేకవచనాంతముగా నుండుటయే సహజము గావున తనతనతెఱఁ గనురీతిగానే యుండఁదగియుండఁగాఁ 'దమతమ' యని యగుట విశేషము. సీతయును రాముఁడును దమపుత్రునిగా నెంచి రనుచో సీత రాముఁడు అనునవి ప్రత్యేకముగా నాత్మార్థకముద్వారానఁ బుత్రశబ్దముతో సంబంధము గల్గియున్నవి. అట్టియెడ సీత తమపుత్రునిగా, రాముఁడు తమపుత్రునిగా ననురీతియన్వయమున బహువచనము కుదురునా?

సంబంధమున నీవ్యాకర్త యుష్మదస్మర్థములకు బహువచనము చెప్పెను. శబ్ద. 79. ఆత్మార్థమునకు నయ్యది సిద్ధింపదు. కావున తనపుత్రుఁడు, తనతన పుత్రుఁడు అనియే కావలెను. కాని తమతమపుత్రుఁ డని కాదు. ఇటఁ 'దమతమ' యనునది సైత మీపక్షమున నేకత్వార్థముననే యున్న దని గ్రహింపవలసియున్నది. కర్తృవాచకము లేదా యీయాత్మార్థక మేసంబంధిపదము నుద్దేశించి ప్రయుక్త మవుచున్నదో యప్పదము బహుత్వమునం దున్నపుడే యిక్కార్యము బహుత్వమం దనఁగాఁ గర్తృపద మొక్కటె బహువచనాంతము కావచ్చును. లేదా యేకవచనాంత ము లగుకర్తృపదములు పెక్కులు గావచ్చును. లేదా భిన్న మగువచనములతో నుండవచ్చును. ఎ ట్లయినను సంబంధివాచకము బహుత్వార్థమునం దుండఁగా సంబంధపదముతోఁ బృథగన్వయము వివక్షించుతఱిని నాసంబంధివాచకము నుద్దేశించి ప్రయోగింపఁబడునాత్మార్థకము ద్విరుక్త మవు ననియు, నయ్యది బహు వచనాంత మవుటయుఁ గల దనియుఁ జెప్పుకొనఁదగును. కానీ సూత్రమునం దిట్టియభిప్రాయము స్పష్టముగా లే దని మాత్రము చెప్పక తప్పదు.

కానీ యిట్టిస్థితి యాత్మార్థకమున కొక్కదానికే యగునా? వారివారిపుత్రుఁ డనియు నుండనగుఁ గదా యన్నది తత్త్వ.

వారివారివిస్ఫురితమహాధిరాజ్యములచొప్పుల (అశ్వ. 3. 29) వారివారి చిత్తంబులతెఱం గెఱింగి (ద్రోణ. 1. 60) వారివారిమందిరంబులకుం జని (ఉద్యో. 1. 230) అతనియాతనిసామ్రాజ్యము (నృ. 2. 14) మీమీకడ నున్న (శాంతి. 5. 432) మీమీసైన్యంబుతోడం గూడి (అర. 5. 383) మీమీశాస్త్రంబులలో

www.mohanpublications.com
నెవ్వండు (ఆము. 2. 85) మొద లగురీతిగా నితరశబ్దములకును గలవు. ఇందు యుష్మదర్థకము సంబంధార్థమునందు బహువచనము విధింపఁబడినది గావున నది యట్లు సమన్వయింపఁదగు. (శబ్ద. 79) కానీ తచ్ఛబ్దమునకు నిట్టిస్థితి గలదు.

కావున నివియు సంగ్రహింపఁదగినవే కదా. కాఁగా నిట్టియన్వయ విశేషంబునందు ద్విరుక్తంబు లగుతదాదులకు బహువచనము నవు నని లక్షణ మేర్పఱచుకొనుట యుచితముగా నుండు నని తోఁచుచున్నది.

## ఆత్మార్థకము - అర్థవిశేషములు

### 78. ఆత్మార్థం బొకానొకచో నామాస్మదర్థాభిధాయియు నగు.

ఆత్మార్థకము కొన్నియెడల నామార్థమును నస్మదర్థమును దెలుపుట గల దని యర్థము. తనకు మఱి తానె చుట్టంబు. తనకున్ స్త్రీ కనుట యని వ్యాకర్త వివరణము. ఇట నాత్మార్థకము స్త్రీ యనునామార్థమునందుఁ బ్రయుక్త మైనది. తన కిపు డంకితంబు ప్రమదంబుగఁ జేయుము. తనకున్ - నాకు ఇట నస్మదర్థాభిధాయి యైనది.

సర్వ. అస్మదర్థమునందు ఆత్మార్థకప్రయోగము అంత ప్రచురము గాదు. నామార్థముననే పునర్గ్రహణమునందు ప్రయోగము రూఢ (360) మన్నది. సూత్రకర్త అస్మదర్థాభిధాయి యైనందులకే పెక్కులక్ష్యములు చూపుట గమనింపఁదగును. సూ.ని. నామార్థమునను బునర్గ్రహణమునందే రూఢ మనఁగా నీవిధానము వ్యర్థ మని యీవ్యాఖ్యతలంపుగా నర్థ మగుచున్నది. 'నామముస్థానమునను ఆత్మార్థకము కలిసి పునర్గ్రహణసమయమున కూడ ఆత్మార్థకమే వచ్చుట యిక్కడి విశేష' మని యీవ్యాఖ్య (360) యింతకు ముందే దీనిప్రయోజనము వివరించినది. మఱి యిటఁ బునర్గ్రహణమునందే యనుట తద్విరుద్ధముగా నున్నది.

తత్త్వ. ఈవిధాన మనవసర మనియే తలఁచినది.

అస్మదర్థాభిధాన మప్రమాణమును, నామార్థాభిధానము 77 సూత్రముచే గతార్థము నగుటచే నీసూత్రము త్యాజ్య మని తత్త్వ. తలంపు.

ఇది 77 సూత్రముచే గతార్థము కా దనియు నిందు విశేషము కల దనియు సర్వ. చేసిన పైవివరణము ననుసరించి స్పష్టము. ఘం. (315) ఈయభిప్రాయమును

www.mohanpublications.com
దిరస్కరించినది. 77సూత్రము నామపునర్గ్రహణమందే యాత్మార్థకము నామతదేతద్వ్యత్క్రమర్థక మగుచున్న దనెను. పునర్గ్రహణమునం దనుటచే నామపద మీయాత్మార్థకమునకు ముందో వెనుకో వాక్యమునఁ బ్రయుక్త మయియే యుండవలె. తా వచ్చె సుదర్శనాయుధుఁడు, విదురుఁడు తాను బ్రబోధించె మొ. తనకుఁ దానె చుట్టంబు అనుచో స్త్రీ యనునామపద మిటఁ బ్రయుక్త మైయున్నదా? పునర్గ్రహణ మను టెట్లు కుదిరినది. కావున నీతత్త్వ. అభిప్రాయము సరి కాదు.

ఇంతకు ముం దీవ్యాఖ్య నాశబ్దమునకుఁ బునర్గ్రహణమున దాశబ్ద మెప్పుడును బ్రయోగింపఁజన దన్నది (157). అది యుచితమే. అస్మదర్థకము ప్రయుక్త మైనపుడు తత్పునర్గ్రహణమున నాత్మార్థకము ప్రయుక్త మవుట లేదు. అందుకే గదా పునర్గ్రహణస్థలమున 77 సూత్రములో సూత్రకర్త నామతదేతద్వ్యత్క్రమర్థకము లనెనే కాని అస్మదర్థమును బేర్కొనలేదు. పునర్గ్రహణమని పొరపాటుగ నన్నది కాని యీవ్యాఖ్య యభిప్రాయము తాశబ్ద మెప్పుడు నస్మదర్థాభిధాయి కా దనియే. ఆయర్థమునే తర్వాత వివరించినది. అస్మదర్థాభిధాన మప్రమాణ మనుటయు నొప్పదు. సూ.ని. దీనికిఁ బెక్కు ప్రయోగములు చూపినది. ఘం. (315) ఇంక నిట సూత్రకర్త యస్మదర్థాభిధానమునకుఁ జూపినవి సరి యైనలక్ష్యములు కా వని యభిప్రాయము.

తన కిష్టుఁడున్ సహాధ్యాయుఁడు నైనవాఁ డనునది యస్మదర్థాభిధాయి కా దనుట యథార్థమే. (తత్త్వ. 155, సర్వ. 360, ఘం. 92) నన్నయభట్టున కిష్టుఁ డనురీతి నిది నామార్థాభిదాయియే. తదర్థకమును గావచ్చు. (బా.సూ)

'తనతనుచ్ఛాయ మస్తకహీన మై తోఁచె' ననుచో నాతనుచ్ఛాయ అని సూత్రకర్త వివరించెను. ఇది నామార్థాభిధాయి యగుట యెట్లో తత్త్వ. వివరింపలేదు. ఇ ట్లస్మదర్థాభిధానమునకు నీయది లక్ష్యమే యని యీవ్యాఖ్యయు నంగీకరింపవలసి యున్నది. (ఘం. 315) తన కంకితంబు సేయు మనురుక్మాంగదప్రయోగమున నస్మదర్థాభిధానము గల దని యంగీకరించినది. కానీ యీప్రయోగ మప్రమాణ మని తత్త్వ. తలంపు. కాని పైజైమినిభారతప్రయోగము దీనికిఁ దో డైనది.

'తమసొమ్ము తమ కిచ్చె ధర్మరా జని మహీసురు' లనుచో మాత్రము మహీసురు లనునామపదము ప్రయుక్త మయియుండుటచే నీయది 77 సూత్రమునకే లక్ష్య

www.mohanpublications.com
మనుట యొప్పు నని తత్త్వ. ఘం.ల యభిప్రాయము. కానీ యది సమంజసముగాఁ గానరాదు.

మహీసురులసొమ్ము మహీసురులకే యిచ్చె నని నగరె యనఁగా నవ్వునది యెవ్వరు? మహీసురులా, ఇతరులా? ఇట ధర్మరాజు దానము సేయఁ జూచి మహీసురులే తమసొమ్ము తమ కిచ్చె నని నగరె' యని యన్వయించుట యుచితము మాసొమ్మె మా కిచ్చె నని పుచ్చుకొన్నమహీసురులు నవ్వుదు రనియే యభిప్రాయము అంతే కాని మహీసురులధనము మహీసురులకే దానము చేయఁగా నది చూచి యితరులు నవ్వుదు రనుట సమంజసము కాదు.

కావున నీయదియు నాత్మార్థక మస్మదర్థాభిధాయి యవుటకు లక్ష్యమే యవుచున్నది. కావున నస్మదర్థాభిధానమును జెప్పుట సమంజసమే.

## తదాదులు - స్వయమర్థము

**108. షష్ఠ్యంతతదేతద్యుష్మదస్మదాత్మశబ్దపూర్వకంబు లగుప్రథమాంత తదాది శబ్దంబు లవధారణార్థకాంతంబులు తఱచుగ స్వయమర్థకంబు లగు.**

ఆ ఈ ఏ నీ నా తాశబ్దము (కు) షష్ఠ్యంతము లయి పూర్వమునం దుండఁ గాఁ బ్రథమాంతము లైనయదేశబ్దము లవధారణార్థకము చివరఁ గలిగి స్వయ మనునర్థమును దఱుచుగా నిచ్చుచుండు నని సూత్రమునర్థము.

వానికి వాఁడె యనఁగా వాఁడు స్వయముగా నని యర్థము. ఇట్ల వీఁడె మొద లగునవి.

తఱచుగ ననుటచే తనుఁదాన, తారుదారె ఇత్యాదులు గ్రాహ్యము లని సూత్రకర్త తఱచుశబ్దప్రయోజనమును వివరించెను. అనఁగా 'తనుఁదాన' యనుచోఁ బూర్వమునం దున్నయాత్మార్థకము షష్ఠ్యంతము గాకుండ ద్వితీయాంత మయినది. అట్లె తారు దారె యనుచోఁ బ్రథమాంత మయినది. తనకుఁ దాన, తమకుఁ దార యనురీతిగా షష్ఠ్యంతము కాకుండుటయే తఱచుశబ్దమునకుఁ బ్రయోజనము.

తనుఁ దా నాపూర్ణప్రభల (పర. 1) ననుచోఁ బరముగాఁ బ్రయుక్త మయిన దాను అనునది యవధారణార్థకాంతము గాకుండుటయు విశేషముగ నీతఱచు శబ్దముచేత నని గుర్తింపఁదగును. అనఁగాఁ దఱచుగా ననుటచేఁ బూర్వశబ్దము

www.mohanpublications.com

షష్ఠ్యంతము గాకుండుట పరపదము ప్రథమాంతము కాకుండుటయు నన్నవి గ్రహింపఁదగును. అంతె కాక 'అతని కతండె సాటి' మున్నగుస్థలములలో సూత్రోక్త లక్షణము గానవచ్చుచున్నను స్వయమర్థము మాత్రము లేదు. కాఁగా స్వయమర్థము లేకుండు నిట్టియెడలఁ గూడఁ దఱచుశబ్దమే శరణ మనఁదగును.

ఇటఁ గూడ సూత్రరచనము సమర్థముగా లేదు. సర్వ. కు యొక్క లోపలలు షష్ఠీప్రత్యయములు గావున షష్ఠ్యంత అని మాత్రమె చెప్పుట సరి గా దనియు నిచట కువర్ణముతోఁడిరూపము మాత్రమె స్వీకార్యము. కావున 'కువర్ణకముతోఁడి అని వ్రాసిన బాగుండెడి దనియుఁ దలఁచినది (383). ఇది యుక్తమే. 'కుషష్ఠ్యంత' అని చెప్పఁదగును.

ఇంక నిందు రెండు పదములు గలవు. మొదటిది షష్ఠ్యంతము కాఁగా రెండవది ప్రథమాంతము. షష్ఠ్యంతపూర్వక మగునిది స్వయమర్థక మన్న వానికి వాఁడె యను రెండు పదములు మొత్తము కలిపి స్వయమర్థక మనవలెనా? వానికి వాఁడె యనుదానికి స్వయముగా నని యర్థము గాదు. వానికి వాఁడె వచ్చును. వాఁడు స్వయముగా వచ్చును. తానె తనకు ననురీతివ్యవహారము కుదురదు. కావునఁ బూర్వలక్షణమునకు భిన్నముగా నిందుఁ దదాదిశబ్దముల యునికిని గూర్చి పేర్కొనుట జరిగిన దని గ్రహింపఁదగును.

**109. కొన్నియెడల షష్ఠ్యంతతదాదిశబ్దపూర్వకంబులు గాకయు నవి స్వయమర్థకంబు లగు.**

పూర్వసూత్రము ననుసరించి షష్ఠ్యంతతదాదిశబ్దపూర్వకం బయినపుడే స్వయమర్థకము కావలసియుండఁగా నట్లు కాకయు నవధారణార్థకాంతతదాది శబ్దములు స్వయమర్థకము లగు నని సూత్రమునభిప్రాయము.

వాఁడే వచ్చెను. వాఁడు తనంత వచ్చె ననుట.

సర్వ. 'ఇక్కడ పూర్వమం దుండవలసిన వానికి అన్నది లోపించె నని యర్థ (383) మనుట లక్షణమున కనుగుణము కాదు. ఇంక నిది పూర్వమందుఁ జేరలే దనియే సూత్రము ననుసరించి చెప్పవలసియున్నది.

వాఁడే యనునది వాఁడు (తనంత) స్వయముగా నని యర్థ మిచ్చుచున్న

www.mohanpublications.com
దనcగా వాcడుశబ్దముపైని జేరినయవధారణార్థకశబ్దమే కారణ మని యూహింపవచ్చును.

దీనింబట్టి 118,109 సూత్రములయర్థమును మార్గాంతమునc జెప్పcదగు నని తోcచుచున్నది. 'తదేతద్యుష్మదస్మదాత్మార్థకంబులకు స్వయమర్థంబునం దవధారణార్థకంబు చూపట్టెడి. అగుచో నది కుషష్ఠ్యంతతదాదిపూర్వశబ్దంబు తఱచుగ నగు' నని చెప్పcదగు నేమో.

## అంత - స్వయమర్థము

**107. సద్రుతం బంతశబ్దంబు తనతమపూర్వకంబు స్వయమర్థకం బగు.**

ద్రుతముతోc గూడిన అంతశబ్దము తనతమ యనువానికిc బరముగాc జేరి స్వయముగా ననునర్థము నిచ్చు నని యర్థము.

తనయంతన్, తమయంతన్, తనంత దా వలచివచ్చిన. మొ. తమయంత గదల వయ్యె (పారి. 4.167) (సూ.ని.)

ఇట సూ.ని. ఇట్లు పేర్కొన్నది. 'అంత- కొన్ని సర్వనామములతోc గూడి స్వయముగా, ఇతరప్రేరణము గాని ఇతరసాహాయ్యము గాని లేక) అనునర్థ మిచ్చును. (ఈయర్థమున అంతన్, అంతటన్ అనురూపములతోనే యుండును వ్యవ. మీయంతట మీరు, నాయంతట నేను. (సూ.ని.)

ప్రౌఢ. ఈయంశమును సూచించియు నుండలేదు. వాcడు తనంత వచ్చెను. అనుచోట నీవు తనంత వచ్చితివి అనురీతి నుండదు గదా. ఇట నీవు నీయంత, నేను నాయంత యనురీతిగా అంత యుష్మదర్థముతో నన్వయము గలిగియున్నపుడు నీ యనునదియు నస్మదర్థకముతో నన్వయ మున్నపుడు నాయనునదియు నంతశబ్దమునకుc బూర్వమునం దుండును. వానియంతవాcడు, వీనియంతవీc డు. అనcగా సూ.ని. అంతట ననునదే చూపినది. అంతట వ్యవహారమునc బ్రసిద్ధ మగుట కారణము గావచ్చును. శ.ర. తమయంతట నని స్వయమర్థమున అంతట ననుదానిని గూడc జూపెను. దాని నిట నేల పరిహరించెనో స్పష్టము గాదు.

'తనతమపూర్వకంబు' అనునది అంతశబ్దము విశేషణమే. కాcగా

www.mohanpublications.com
తనపూర్వకము, తమపూర్వకముగా నున్నయంతశబ్ద మనియే యర్థము. అనఁగాఁ దన, తమ యన్నవి పూర్వమునందుఁ జేరు నని విధించునవి కాలేదు. అయినను సద్రుతం బనుచోటవలె నిటఁ గూడ తనతమపూర్వకత్వము విధింపఁబడిన దని తలఁపవలయును. లేనిచో తనంతన్ అనురూప మేర్పడినపిదప నింక నీవ్యాకరణము విధించున దేమి? ఇది శబ్దశాస్త్రము కావున తనతమపూర్వకత్వము విధించుటయే యుక్తము. కావున నీదళముచే నట్లు విధింపఁబడిన దనుకొందము.

విధింపఁబడిన వన్నచో తన తమ యనున వేమి? అపదములా?

సర్వ. 'తన అనునది ఆత్మార్థకైకవచనరూపము. తమ యనునది షష్ఠ్యంతమైన ఆత్మార్థకబహువచనరూప (381) మన్నది. సూత్రకర్తయభిప్రాయము నిదియైయుండవలె. తనతమ యనునిర్దేశ మెట్లు? అనఁగా తనయొక్క, తమయొక్క, యనుషష్ఠ్యంతపదములనే యొక్కలోపముతో నిర్దేశించె ననియుఁ జెప్పఁదగును. తనయంత, తమయంత యనురీతిగా యొక్క లోపము నిత్య మని సూచించుటకయి లోపముతో నిర్దేశించె నని చెప్పుట కవకాశము లేకపోలేదు. కానీ షష్ఠ్యంతతదేతదిత్యాది 110 సూత్రమున షష్ఠ్యంత మనియే చెప్పెను. వానియంతట అనుచో యొక్కలోపము నిత్యమే కదా. వానియొక్క యంతట ననురీతి వ్యవహార మున్నదా.

కాగా తనతమపూర్వక మనుటకంటె యొక్క షష్ఠ్యంతాత్మార్థపూర్వక మనుట యుచితము. యొక్కకు లోపము నిత్యముగా వచ్చును (కార. 16)

వీనిని గూడ సంగ్రహించుట యుక్తముగా నుండును. తనతమపూర్వకత్వము మాత్రము చెప్పుట ప్రాచుర్యానుగుణ మైనను సమగ్రము కాదు.

ఇట్టియెడలఁ గూడ నొకలోపమును దత్త్వ. ఇట్లు పేర్కొన్నది. 'ఈపద మన్వయించుక్రియయొక్క కర్త యేకవచనాంత మైనచో తనపూర్వకముగను బహువచనాంత మయినచో తమపూర్వకముగను నీయంతశబ్ద ముండు నని యెఱుంగవలెను (184). ఇది యుక్తమే.

తనతమపూర్వక మంతశబ్దము స్వయమర్థక మనుటచే తనంతన్, తమంతన్ అనుశబ్దము మొత్తము స్వయముగా ననునర్థ మిచ్చునా?

తమంత నరుగుచుండ (శ.ర.) అనుచో సర్వనామ మగు అంత శబ్దమే యిటఁ

www.mohanpublications.com
జేరినట్లు చెప్పెను. అంత యనునది ద్రుతాంతము కాదు. కాఁగా 'సద్రుతం' బను సూత్రగతపదముచేతనె చివర ద్రుతము చేరు నని చెప్పుకొనవలెను.

కాఁగా నిందలికొన్నిలోపములను వారించుచు దీనిని 110 సూత్రముతోఁ గలిపి మార్గాంతరమున సూత్రించియున్న బాగుండెడిది.

## అంతట - పృథగర్థము

**110. షష్ఠ్యంతతదేతద్యుష్మదస్మదాత్మశబ్దపూర్వకం బంతట శబ్దంబు పృథగర్థకం బగు.**

షష్ఠ్యంతములైన ఆ, ఈ, ఏ, నీ, నా, తా శబ్దములు పూర్వమందుఁ గలిగి అంతట ననునది పృథగర్థక మగు నని యర్థము.

వానియంతట వాఁ డున్నాఁడు. అనఁగా (నితరులతో సంబంధము లేక వాఁడు) ప్రత్యేకముగా నున్నాఁ డని యర్థము.

కు.పం. ఇటఁ బృథగర్థకత్వమే కాక స్వయమర్థకత్వము గూడ నగపడుచున్న (81) దన్నది. సర్వ. దీనినే పేర్కొని అంతట కిటఁ బృథగర్థము మాత్రమే నియతము చేయుట ప్రయోగానుకూలము కా దన్నది (384). శ.ర.లో నీవ్యాకర్తయు అంతట అనుశబ్దమును బ్రయోగించెను. సూ.ని. స్వయమర్థమున అంత, అంతట గల వన్నది.

కాఁగా అంతట నన్నది పృథగర్థకము మాత్రమే యనియు నంత ననునది మాత్రమే స్వయమర్థక మనియుఁ జెప్పుట సరి కాదు.

కావుననే 107, 110 సూత్రములను గలిపి చెప్పఁదగును.

'యొక్క షష్ఠ్యంతతదేతద్యుష్మదస్మదాత్మార్థకపూర్వకంబు లయి యంతనంతట శబ్దములు స్వయమర్థకంబు లగు. అట్టి యంతటశబ్దంబు పృథగర్థకంబు నగు' నని చెప్పుట యొప్పు నని తోఁచుచున్నది.

పూర్వకం బంతశబ్దంబు విశేషణముగా వర్ణించుటకంటె, పూర్వకంబులు అని యాయయిశబ్దపూర్వకత్వము విధించుట యుచితము. అంతాదులకుఁ బరిమాణాద్యర్థములు విడిగా నెట్లును బ్రసిద్ధములే.

ఈయవి సమాసము లని సుబో. (135) తత్త్వ. (186) సుగమ. (114) వ్యాఖ్యలు పేర్కొన్నవి.

www.mohanpublications.com

ఇవి సమాసము లన్న వీనిని బ్రత్యేకముగా నిట్లు చెప్పవలసినయవసర మేమి? వానియొక్క అంతటన్ - వానియంతటన్ అని సమాసపదము లేర్పడఁగా నర్థ విశేషము చెప్పుట మాత్రమే యీవిధానములకుఁ బ్రయోజన మనవలెను. అర్థ విశేషములను జెప్పుట యవసరము. అంత అనుదాని కీయర్థములే కాక యితరార్థములు పెక్కు కలవు గదా.

ఈయవి సమాసములే యని చెప్పుటకు సూత్రమునం దాధారము గలదా? ప్రస్తుతసూత్రమునఁ దత్కర్త షష్ఠ్యంత మనెనే కాని యొక్కలోపమును గూర్చి ప్రస్తావింపలేదు. యొక్క లోపము చెప్పిన (కార. 13) స్థలమునను నీవిషయ మీతఁడు ప్రస్తావింపలేదు. యొక్క నిత్యముగా లోపించు నని స్పష్టము చేయకుండుటచే నీయవి సమాసములే యని సూత్రకర్త తలంచెనా?

సమాసము లని భావించినవాఁడు 'షష్ఠ్యంతపూర్వకంబు లగు' ననకుండ 'షష్ఠీసమాసంబునఁ దదేతద్యుష్మదస్మ దాత్మార్థకములమీఁదియంతట' అని స్పష్టముగానే చెప్పవచ్చును గదా. (ఇవి సమాసములే యని కాని సమాసములు కా వని కాని నిర్ణయింప లక్షణమునం దాధారము చాలకున్నది) పూర్వకం బను విశేషణముచేఁ దత్తత్పదపూర్వకత్వము విధింపఁబడమింజేసి సమాసములే యని తలఁచె నేమో. సమాసములే యనునభిప్రాయము సూత్రకర్తకే యున్నపక్షమున నీలక్షణము శబ్దశాస్త్రమునఁ జెప్ప నక్కఱ లేదు గదా. పొమ్ము ఇత్యాదుల యర్థవిశేషములవలెనె సూత్రకర్త వీనిని నిరూపించె నేమో. సమాసము మొత్తమును గలిపి విలక్షణార్థము నిచ్చుట యిందలివిశేషముగా గుర్తింపఁదగును.

## ఒక - అల్పార్థము

**84. ఒక శబ్దం బొక్కచో నల్పార్థకం బగు.**

ఒకకొందఱు, ఒకనూఱేఁడులు అనుచో ఒకశబ్దమునకు నల్ప మర్థము. అన్య, ఏకార్థములే కాక యల్పార్థమును దీనికిఁ గల దని యభిప్రాయము.

ఒక్కచో ననుచో సూత్రమునందలి ఒక్కశబ్దము నల్పార్థకమే. ఇంతకు ముం దనుసరించినప్రణాళిక ననుసరించి యిట ఒక్కొక శబ్దము లల్పార్థకములు నగు నని సూత్రకర్త యేల చెప్పలేదో.

www.mohanpublications.com

ఒకమున్నాఱు గదల్చి తెచ్చిన అని (భాగ. 9. 262) వ్యాకర్త చూపినలక్ష్యము సరి యైనది గా దని తత్త్వ. (163) ఘం. (95) వ్యాఖ్యలు స్పష్టము చేసినవి.

రెండ్వాదులకు నీయర్థము కలదు. రెండు మాటలు విని పొమ్ము. కు.పం.(72) తత్త్వ. (163). కాఁగా తత్త్వ., ఘం.(95) వ్యాఖ్యలు భావించినట్లె సూత్ర మనావశ్యకమే. ఏక త్రి ఏకత్వరూపప్రథమసంఖ్యాన్వితే కేవలే, ముఖ్యే, అన్యార్థే, ద్వితీయే, సమానే, అల్పే చ. (శబ్దస్తో.)

ఇట్టియార్థికాంశములను సూత్రింప నక్కఱ లే దనుచునే ము.ల.కౌ. సూత్రించుట (ఆచ్ఛి. 34) విశేషము.

## అనిర్దిష్టార్థము

**85. ఒకానొకచో ననిర్దిష్టార్థమం దొక శబ్దమునకుం బూర్వాగమం బగు.**

స్పష్టముగా నిర్దేశింపఁబడినదానిని దెల్పునర్థమున ఒకశబ్దమునకుఁ బూర్వమందు 'ఒకాన్' అనునది యాగమ మవుట యొకచోఁ గల దని యర్థము.

ఒకచో ననుచో నొకశబ్ద మల్పార్థకము కావునఁ గొన్నియెడల మాత్రమె 'ఒకాన్' పూర్వాగమ మగును. అనఁగా 'ఒకాన్' అనునది లేకయు 'ఒకటి' ఇత్యాదిగా నిది యనిర్దిష్టార్థక మగును.

సూత్రమందలి యొక శబ్ద మొక్కాదులకు నుపలక్షణ మనెను. అనఁగా ఒకానొక్కఁడు ఇత్యాదిగా ఒక్కాదులకు నీయర్థమున ఒకాన్ పూర్వాగమ మగును. 'ఏకవాక్యంబు నం దొకానొక్కండు దక్క' (బాల.కార. 37) (సర్వ. 366)

పూర్వసూత్రమందలియొకశబ్దము నిట్లె యుపలక్షణ మని సూత్రకర్త యభిప్రాయము గావచ్చును. ఇట్టియుపలక్షణవివరణము లేకున్నను నిబ్బంది గానరాదు.

**ఇది శబ్దపరిచ్ఛేదము**

www.mohanpublications.com

www.mohanpublications.com

# మోహన్ పబ్లికేషన్స్‌లో లభించు

# పుస్తకముల పట్టిక
(Book List)

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద, మంత్రశాస్త్రాది
అనేక విషయాలు తెలుసుకోండి...

ఫేస్‌బుక్ **మోహన్ పబ్లికేషన్స్**
పేజ్ లైక్ చేయండి.

Like us to follow :

**MOHAN PUBLICATIONS**

Rajamahendravaram



mohan
PUBLICATIONS
ఆధ్యాత్మిక గ్రంథనిలయం

అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం,
రాజమహేంద్రవరము - 533101.
ఫోన్ : 0883 - 2462565
e-mail : mohanpublications@gmail.com

# మావద్ద లభించు గ్రంథములు



## వ్రత కథలు - పూజలు

| | | వెల రూ. |
|---|---|---|
| 1. | శ్రీ వినాయక వ్రతం | 10-00 |
| 2. | శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం | 30-00 |
| 3. | శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో) | 10-00 |
| 4. | సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం | 30-00 |
| 5. | వరలక్ష్మీవ్రతం | 10-00 |
| 6. | కేదారేశ్వర వ్రతం | 10-00 |
| 7. | త్రినాధ వ్రతం(కలర్) | 10-00 |
| 8. | త్రినాధవ్రతం(సాదా) | 5-00 |
| 9. | క్షీరాబ్ది వ్రతం | 12-00 |
| 10. | మంగళ గౌరీవ్రతం | 10-00 |
| 11. | వైభవలక్ష్మీవ్రతం ఫోటో యంత్రంతో | 25-00 |
| 12. | శ్రీలక్ష్మీకుబేర వ్రతం (ఫోటో యంత్రంతో) | 25-00 |
| 13. | కనకమహాలక్ష్మీవ్రతం (కామేశ్వరీపాటతో) | 25-00 |
| 14. | సంతోషీమాతా వ్రతం | 25-00 |
| 15. | ఏడు శనివారాల వ్రతం | 25-00 |
| 16. | సత్యనారాయణవ్రతం | 25-00 |
| 17. | శ్రీ సువర్చలాహనుమద్దీక్ష | 30-00 |
| 18. | శివదీక్ష | 10-00 |
| 19. | కాత్యాయనీ వ్రతం | 20-00 |
| 20. | సౌభాగ్య గౌరీవ్రతం | 20-00 |
| 21. | తిరుప్పావై (ధనుర్మాసవ్రతం) | 36-00 |
| 22. | స్త్రీల వ్రతకథలు | 36-00 |
| 23. | స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి) | 54-00 |
| 24. | పెళ్ళి పాటలు - స్త్రీలపాటలు (కామేశ్వరిపాటతో) | 36-00 |
| 25. | సర్వదేవతా పూజావిధానం | 25-00 |
| 26. | ఆరువ్రతాలు | 30-00 |
| 27. | రాహుకాలంలోదుర్గాదేవీపూజా | 10-00 |
| 28. | తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు | 10-00 |
| 29. | శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్ | 36-00 |
| 30. | శ్రీచక్ర పూజావిధానం(పెద్దది) | 36-00 |

| | | |
|---|---|---|
| 31. | లక్ష్మీ - గౌరీ నిత్యపూజ | 10-00 |
| 32. | శ్రీ సరస్వతీ నిత్యపూజ | 10-00 |
| 33. | శ్రీ దుర్గానిత్యపూజ | 10-00 |
| 34. | కాలభైరవ నిత్యపూజ | 10-00 |
| 35. | శివపూజ | 10-00 |
| 36. | వీరభద్ర పూజ | 10-00 |
| 37. | ఆంజనేయ నిత్యపూజ | 10-00 |
| 38. | నాగేంద్ర స్వామి పూజ | 10-00 |
| 39. | సుబ్రహ్మణ్య నిత్యపూజ | 10-00 |
| 40. | రామదేవుని కథ | 10-00 |
| 41. | శివదేవుని కథ | 10-00 |
| 42. | లక్ష్మీనరసింహపూజ | 10-00 |
| 43. | వేంకటేశ్వరపూజ | 10-00 |
| 44. | బ్రహ్మంగారి నిత్యపూజ | 10-00 |
| 45. | సూర్య నిత్యపూజ | 10-00 |
| 46. | నవగ్రహ నిత్యపూజ | 10-00 |
| 47. | రుక్మిణీ కల్యాణం | 25-00 |
| 48. | ఉమామహేశ్వర వ్రతం | 36-00 |
| 49. | శ్రీ కామేశ్వరీ వ్రతం | 36-00 |
| 50. | 16 సోమవారముల వ్రతము | 25-00 |
| 51. | పార్వతీకల్యాణం | 25-00 |
| 52. | సహస్రకమలవర్తి వ్రతము | 25-00 |
| 53. | పంచముఖ ఆంజనేయ పూజావిధానము | 36-00 |
| 54. | అష్టనాగపూజ | 36-00 |
| 55. | పూజలు ఎందుకుచేయాలి ? | 36-00 |
| 56. | ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి? | 36-00 |
| 57. | ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి? | 36-00 |
| 58. | ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి? | 36-00 |
| 59. | ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ? | 36-00 |
| 60. | హనుమద్ వ్రతం | 36-00 |
| 61. | పంచాయతన పూజ | 63-00 |
| 62. | 28 వ్రతములు | 120-00 |
| 63. | కలశపూజలు (9ఒకేసారి) | 150-00 |
| 64. | కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో) | .... |
| 65. | హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో) | .... |
| 66. | గోమాత | 40-00 |



# స్తోత్రాలు సహస్రనామములు

| | | |
|---|---|---|
| 1. | శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు<br>పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం | 45-00 |
| 2. | లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,, | 50-00 |
| 3. | లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,, | 50-00 |
| 4. | స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్) | 99-00 |
| 5. | లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మి | 63-00 |
| 6. | స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్‌సైజు)కేస్‌బైండ్ | 108-00 |
| 7. | సర్వదేవతా స్తోత్రమంజరి | 120-00 |
| 8. | సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63) | 24-00 |
| 9. | విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్) | 25-00 |
| 10. | లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్) | 36-00 |
| 11. | లలితా సహస్రనామములు | 24-00 |
| 12. | లక్ష్మీ సహస్రనామములు | 24-00 |
| 13. | దుర్గా సహస్రనామములు | 24-00 |
| 14. | ఆంజనేయ సహస్రనామములు | 24-00 |
| 15. | శివ సహస్రనామములు | 24-00 |
| 16. | విష్ణు సహస్రనామములు | 24-00 |
| 17. | గణపతి సహస్రనామములు | 24-00 |
| 18. | సుబ్రహ్మణ్య సహస్రనామములు | 24-00 |
| 19. | గాయత్రి సహస్రనామములు | 24-00 |
| 20. | లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు | 24-00 |
| 21. | శ్రీరామా సహస్రనామములు | 24-00 |
| 22. | సరస్వతి సహస్రనామములు | 24-00 |
| 23. | సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం | 24-00 |
| 24. | శ్రీవేంకటేశ్వరసహస్రనామములు | 24-00 |
| 25. | మణిద్వీపవర్ణన (పెద్దది) | 24-00 |
| 26. | సంధ్యావందనం | 24-00 |
| 27. | మంత్రపుష్పమ్ | .... |
| 28. | త్రిభాషా హనుమాన్‌చాలీసా | 15-00 |
| 29. | హనుమాన్ చాలీసా | 10-00 |
| 30. | మణిద్వీపవర్ణన (పాకెట్) | 10-00 |
| 31. | ఆరు చాలీసాలు | 10-00 |
| 32. | శివారాధన (శివస్తోత్రాలు) | 10-00 |
| 33. | వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్) | 10-00 |
| 34. | ఆరుదండకాలు | 5-00 |
| 35. | వేంకటేశ్వర గోవిందనామములు | 5-00 |

| | | |
|---|---|---|
| 36. | అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్ | 10-00 |
| 37. | దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో) | 10-00 |
| 38. | సుందరకాండ (పాకెట్) | 10-00 |
| 39. | భగవద్గీత మూలం | 27-00 |
| 40. | రామరక్షాస్తోత్రమ్ | 15-00 |
| 41. | స్తోత్ర రత్నావళి | 36-00 |
| 42. | పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ) | 10-00 |
| 43. | పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ) | 10-00 |
| 44. | పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్ | 10-00 |
| 45. | పురాణపండ ఆదిత్య హృదయం | 10-00 |
| 46. | మంత్రపుష్పం (మినీ) | 10-00 |
| 47. | శివానందలహరి-సౌందర్యలహరి | 36-00 |
| 48. | కుజదోషం | 10-00 |
| 49. | కాలసర్ప దోషం | 10-00 |
| 50. | మీ అప్పులు తీరాలా? | 10-00 |
| 51. | దృష్టిదోషాలు నివారణ | 10-00 |
| 52. | పంచసూక్తములు | 10-00 |
| 53. | సంధ్యావందనం | 10-00 |
| 54. | రుద్రనమకమ్-చమకమ్ | 10-00 |
| 55. | గాయత్రీమంత్రాలు | 10-00 |
| 56. | హయగ్రీవ స్తోత్రమాల | 10-00 |
| 57. | దక్షిణామూర్తి స్తోత్రమాల | 10-00 |
| 58. | ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో | 10-00 |
| 59. | శ్రీసూక్తం పురుష సూక్తం | 10-00 |
| 60. | నవగ్రహస్తోత్రమాల | 36-00 |
| 61. | మహాన్యాసమ్ | 36-00 |
| 62. | సుందరకాండ గానామృతం | 36-00 |
| 63. | గోమాతపూజావిధానము | 10-00 |
| 64. | ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల | 108-00 |
| 65. | ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి | 108-00 |
| 66. | ఆనందసిద్ధి-3 మానసదేవీ స్తోత్రమాల | 108-00 |
| 67. | శ్రీ కాలభైరవ రక్షా కవచమ్ | 63-00 |
| 68. | అర్చన | 40-00 |
| 69. | నిత్యదేవతార్చన | 40-00 |
| 70. | సర్వదేవతా స్తోత్ర నిధి | 99-00 |
| 71. | శ్రీచక్ర నవవరణార్చన | 63-00 |
| 72. | చండీ సప్తశతి పారాయణ క్రమం | 99-00 |
| 73. | శ్రీదేవి స్తోత్ర రత్నావళి 32 దేవి స్తోత్రాలకు తాత్పర్యంతో | 99-00 |
| 74. | వనదుర్గా మంత్రానుష్ఠాన క్రమమ్ | 63-00 |
| 75. | శ్రీ కాలభైరవ వ్రతము | 63-00 |



# శ్రీ సాయి దత్త గ్రంథములు

| | | |
|---|---|---|
| 1. | శ్రీ సాయిబాబా సచ్చరిత్ర | 120-00 |
| 2. | సంపూర్ణ శ్రీ గురు చరిత్ర | 120-00 |
| 3. | శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం | 120-00 |
| 4. | శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్) | 63-00 |
| 5. | శ్రీ గురుచరిత్ర (క్రౌన్) | 63-00 |
| 6. | నవనాథ చరిత్ర | 99-00 |
| 7. | శ్రీసాయిచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం | 63-00 |
| 8. | శ్రీగురుచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం | 63-00 |
| 9. | సత్యదత్తవ్రతం దత్తాత్రేయపూజాకల్పం,సహస్రంతో | 30-00 |
| 10. | అనఘాదేవీ వ్రతం | 30-00 |
| 11. | భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు | 30-00 |
| 12. | శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో) | 25-00 |
| 13. | శ్రీ సాయిభజనమాల | 20-00 |
| 14. | శ్రీ సాయి భజన్స్ | 20-00 |
| 15. | శ్రీ సాయిభక్తి గీతాలు | 20-00 |
| 16. | శిరిడిహారతులు (భావంతో) | 20-00 |
| 17. | "శ్రీసాయి"కోటి | 27-00 |
| 18. | "శ్రీసాయిరామ్"కోటి | 20-00 |
| 19. | శ్రీ సాయినాథ స్తోత్రమంజరి | 10-00 |
| 20. | శ్రీ సాయివేయినామాలు | 8-00 |
| 21. | శ్రీ సాయి హారతులు (పాకెట్) | 15-00 |
| 22. | శ్రీ సాయి స్తవనమంజరి | 10-00 |
| 23. | హిందీ శ్రీ సాయి హారతులు | 15-00 |
| 24. | శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం | 63-00 |
| 25. | ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు | 15-00 |
| 26. | షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం | 99-00 |
| 27. | సాయిసత్యవ్రతం | 30-00 |
| 28. | సాయి అనుగ్రహమ్ | 120-00 |
| 29. | నవగురువారాల వ్రతకల్పము | 15-00 |
| 30. | శ్రీదత్తలీలామృతము | 99-00 |
| 31. | హృదయంలో సాయి | 15-00 |
| 32. | శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్చరిత్ర) | 120-00 |
| 33. | గజాననమహరాజ్ చరిత్ర | 99-00 |



# జ్యోతిషాలు

| | |
|---|---|
| 1. 'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ) | 72.00 |
| 2. గ్రహభూమి పంచాంగము (గార్గేయ) | 108.00 |
| 3. ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి) | 63.00 |
| 4. ములుగు వారి రాశిఫలితాలు (12రాశులువారికి) | 45.00 |
| 5. ములుగు వారి రాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి | 12.00 |
| 6. కాలచక్రంజ్యోతిషక్యాలండర్ | 30.00 |
| 7. గ్రహబలం క్యాలండర్ (శ్రీనివాసగార్గేయ-భక్తిటివి) | 30.00 |
| 8. శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్ | 30.00 |
| 9. సాదా క్యాలండర్ | 5.00 |
| 10. పాకెట్ క్యాలండర్ | 15.00 |
| 11. తాజకనీలకంఠీయమ్ | 100-00 |
| 12. కేరళ జ్యోతిష రహస్యాలు | 180-00 |
| 13. జ్యోతిష బ్రహ్మ రహస్యాలు | 180-00 |
| 14. మానసాగరి జాతకపద్ధతి | 180-00 |
| 15. వరాహమిహిర జాతకపద్ధతి | 180-00 |
| 16. వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు | 99-00 |
| 17. సింపుల్ రెమిడీస్ | 180-00 |
| 18. శంభు హోరప్రకాశిక | 250-00 |
| 19. పూర్వ పరాశరి | 100-00 |
| 20. పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం | 200-00 |
| 21. ప్రశ్న సింధు | 99-00 |
| 22. నక్షత్ర విశేష ఫలితాలు | 63-00 |
| 23. సూర్యసిద్ధాంతపంచాంగగణితంచేయడంఎలా? | 180-00 |
| 24. దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా? | 180-00 |
| 25. ఆయుర్దాయ నిర్ణయం | 63-00 |
| 26. జాతక గణిత ప్రవేశిక | 63-00 |
| 27. జ్యోతిషమర్మబోధిని | 63-00 |
| 28. జ్యోతిష ప్రశ్నోత్తరమాల | 63-00 |
| 29. ముహూర్తం నిర్ణయించడంఎలా? | 63-00 |
| 30. జాతక మకరందం | 63-00 |
| 31. జ్యోతిష సరస్వతి | 63-00 |
| 32. మీజననకాల విశేషాలు | 63-00 |
| 33. ముహూర్త విజ్ఞాన భాస్కరం | 63-00 |
| 34. జ్యోతిష స్వయంబోధిని | 63-00 |
| 35. శుభముహూర్త శిరోమణి | 63-00 |
| 36. నక్షత్ర ఫలమంజరి | 36-00 |
| 37. పంచాంగం చూసే విధానం | 36-00 |
| 38. సర్వార్థ జ్యోతిషం | 36-00 |
| 39. ప్రాథమిక జ్యోతిషం | 36-00 |
| 40. నవరత్నములు శుభయోగములు | 36-00 |

| | |
|---|---|
| 41. శుభశకునాలు | 30-00 |
| 42. హస్తరేఖాఫలితాలు | 36-00 |
| 43. సంఖ్యల్లో భవిష్యత్ | 36-00 |
| 44. ముహూర్త దీపిక | 99-00 |
| 45. పుట్టుమచ్చలు ఫలితాలు | 30-00 |
| 46. కలలు ఫలితాలు | 30-00 |
| 47. జాతక చక్రం వేయడం ఎలా? | 36-00 |
| 48. మానసాగరి (ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు | 250-00 |
| 49. జ్యోతిషశాస్త్ర చిట్కాలు | 120-00 |
| 50. గుప్తా శతాబ్ది పంచాంగం (1940-2050) | 999-00 |
| 51. ప్రశ్నచండేశ్వరమ్ | 63-00 |
| 52. ద్వాదశభావ ఫలచంద్రిక | 250-00 |
| 53. జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు) | 120-00 |
| 54. అంగసాముద్రికం | 36-00 |
| 55. హస్త సాముద్రికం | 63-00 |
| 56. లాల్ కితాబ్ | 99-00 |
| 57. శకునశాస్త్రం | 63-00 |
| 58. ఆధునికప్రశ్నశాస్త్రం | 120-00 |
| 59. పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం | 180-00 |
| 60. అష్టకవర్గు (కొండపల్లి) | 63-00 |
| 61. బృహత్‌జాతకం (ప్రాచీనప్రతికిపునర్ముద్రణ) | 250-00 |
| 62. లగ్నరత్నాకరం | 63-00 |
| 63. షట్పంచాశిక | 120-00 |
| 64. 40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి | 270-00 |
| 65. 40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి | 180-00 |
| 66. 40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం | 180-00 |
| 67. 40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు | 270-00 |
| 68. 40 రోజుల్లో వైద్యజ్యోతిషం నేర్చుకోండి | 250-00 |
| 69. మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు (సాయిగణపతిరెడ్డి) | 270-00 |
| 70. కె.పి.జ్యోతిషం (పరిచయం) | 63-00 |
| 71. ముహూర్తచింతామణి | 99-00 |
| 72. సూర్యచంద్ర గ్రహణములు | 63-00 |
| 73. ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప) | 180-00 |
| 74. అదృష్టరెమెడీస్ | 144-00 |
| 75. గ్రహసంచార ఫలనిర్ణయదీపిక | 63-00 |
| 76. జ్యోతిష రెమిడీస్ | 300-00 |
| 77. జాతకమార్తాండం పాతప్రతికి యథాతథం (కొండపల్లి) | 250-00 |
| 78. జ్యోతిషవిద్యాప్రకాశిక పాతప్రతికి యథాతథం (కొండపల్లి) | 250-00 |
| 79. నాడీజ్యోతిషం | 63-00 |
| 80. నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య) | 63-00 |

| | | |
|---|---|---|
| 81. | లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య) | 63-00 |
| 82. | గౌతమసంహిత | 63-00 |
| 83. | హోరరత్నమాల | 63-00 |
| 84. | జాతకఫల మణిమంజరి | 200-00 |
| 85. | పుష్కర పంచాంగం (2013-14నుండి 2024-25) | 560-00 |
| 86. | దశాభుక్తిఫల నిర్ణయం | 250-00 |
| 87. | వింత జోష్యములు | 63-00 |
| 88. | షోడశవర్గులు | 200-00 |
| 89. | రవిగ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 90. | చంద్ర గ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 91. | కుజ గ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 92. | బుధ గ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 93. | గురు గ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 94. | శుక్ర గ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 95. | శని గ్రహ సమస్త ప్రభావములు | 99-00 |
| 96. | రాహు & కేతు గ్రహముల సమస్త ప్రభావములు | 99-00 |
| 97. | ఆధునిక గ్రహములు-ఉపగ్రహములు సమస్త ప్రభావములు | 99-00 |
| 98. | ముహూర్తమార్తాండం | 63-00 |
| 99. | లఘుజాతకం | 63-00 |
| 100. | జాతకాలంకారము | 63-00 |
| 101. | మేషలగ్న ఫలితములు | 99-00 |
| 102. | వృషభ లగ్న ఫలితములు | 99-00 |
| 103. | మిధున లగ్న ఫలితములు | 99-00 |
| 104. | కర్కాటక లగ్న ఫలితములు | 99-00 |
| 105. | సింహలగ్న ఫలితములు | 99-00 |
| 106. | కన్యలగ్న ఫలితములు | 99-00 |
| 107. | తుల లగ్న ఫలితములు | 99-00 |
| 108. | వృశ్చిక లగ్న ఫలితములు | 99-00 |
| 109. | ధనుస్సు లగ్న ఫలితములు | 99-00 |
| 110. | మకర లగ్న ఫలితములు | 99-00 |
| 111. | కుంభ లగ్న ఫలితములు | 99-00 |
| 112. | మీన లగ్న ఫలితములు | 99-00 |
| 113. | నారద సంహిత | 200-00 |
| 114. | పంచాంగపీఠికలేఖికాగణితం | 250-00 |
| 115. | తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప) | 99-00 |
| 116. | సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా) | 200-00 |
| 117. | రాహు కేతువుల యోగము | 99-00 |
| 118. | ఛాయాగ్రహములు | 99-00 |
| 119. | జ్యోతిషవిజ్ఞాన దీపిక | 63-00 |

## బి.వి.రామన్ గారి గ్రంథములు

| | |
|---|---|
| 120. జ్యోతిష విద్యారంభం | 50-00 |
| 121 గ్రహభావ బలములు | 50-00 |
| 122. కాలచక్రదశ | 50-00 |
| 123. అనుభవ ప్రశ్నాజ్యోతిషం | 50-00 |
| 124. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు | 50-00 |
| 125. పురోగామి జాతకం | 50-00 |
| 126. భావార్ధరత్నాకరం | 75-00 |
| 127. భారతీయజ్యోతిష సర్వస్వం | 75-00 |
| 128. అష్టకవర్గ పద్ధతిః | 75-00 |
| 129. జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు | 75-00 |
| 130. ప్రశ్నతంత్ర | 75-00 |
| 131. ముహూర్తం | 75-00 |
| 132. విశిష్ట జాతకములు | 125-00 |
| 133. భారతీయఫలితజ్యోతిషం | 125-00 |
| 134. 300 ముఖ్యమైన యోగములు | 125-00 |
| 135. జాతకంపరిశీలించడంఎలా ? | 300-00 |

## రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు

| | |
|---|---|
| 136. బృహత్పరాశరహోరాశాస్త్రము-1 | 200-00 |
| 137. బృహత్పరాశరహోరాశాస్త్రము-2 | 200-00 |
| 138. బృహత్పరాశరహోరాశాస్త్రము-3 | 200-00 |
| 139. బృహత్పరాశరహోరాశాస్త్రము-4 | 200-00 |
| 140. భావార్థరత్నాకరము | 100-00 |
| 141. ముహూర్త చింతామణి | 100-00 |
| 142. ముహుర్త చింతామణి-పార్టు2 | 200-00 |
| 143. స్వప్న శాస్త్రము | 36-00 |
| 144. శతయోగమంజరి | 50-00 |
| 145. వ్రతనిర్ణయకల్పవల్లి | 250-00 |
| 146. దైవజ్ఞవల్లభం | 75-00 |
| 147. వసంతరాజశకునమ్ (బృహత్శకునశాస్త్రం) | 250-00 |
| 148. వాస్తుశాస్త్రవివేకము-1 | 100-00 |
| 149. వాస్తుశాస్త్రవివేకము-2 | 200-00 |
| 150. వాస్తుశాస్త్రవివేకము-3 | 100-00 |
| 151. వాస్తుశాస్త్రవివేకము-4 | 200-00 |
| 152. అనుభవసులభవాస్తు - 1 | 50-00 |
| 153. అనుభవసులభవాస్తు - 2 | 100-00 |
| 154. పంచాంగ వివేకము | 99-00 |
| 155. వశిష్ఠ సంహిత | 360-00 |
| 156. పంచపక్షి శాస్త్రం (కేస్‌బైండ్) | 200-00 |



# వాస్తులు

| | |
|---|---|
| 1. 40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి | 180-00 |
| 2. వాస్తుశాస్త్ర రహస్యములు | 200-00 |
| 3. వాస్తునుబట్టి మీ ఇల్లు | 63-00 |
| 4. మీరూ మీ వాస్తు | 63-00 |
| 5. గృహవాస్తు చిట్కాలు | 63-00 |
| 6. వాస్తు పూజ | 63-00 |
| 7. వాస్తు సూత్రములు | 63-00 |
| 8. వాస్తుశాస్త్ర రహస్యాలు | 63-00 |
| 9. గృహవాస్తు వర్గులు | 99-00 |
| 10. విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు | 63-00 |
| 11. విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు | 99-00 |
| 12. విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా) | 180-00 |
| 13. ఆధునిక గృహవాస్తు | 99-00 |
| 14. శుభవాస్తు | 270-00 |
| 15. వాస్తుయంత్ర రత్నావళి | 120-00 |
| 16. వాస్తుశాస్త్రం | 120-00 |
| 17. హౌస్ ప్లాన్స్ | 63-00 |
| 18. గృహనిర్మాణ వాస్తు | 63-00 |
| 19. వాస్తు రెమెడీస్ | 63-00 |
| 20. గృహవాస్తు దర్పణం | 63-00 |
| 21. జ్యోతిష-గృహవాస్తుచంద్రిక | 200-00 |
| 22. వాస్తురత్నాకరం (కొండపల్లి) | 63-00 |
| 23. వాస్తుశిరోమణి ,, | 120-00 |
| 24. వాస్తుసంగ్రహమ్ ,, | 63-00 |
| 25. పంచవాస్తు పారిజాతం ,, | 120-00 |
| 26. వాస్తుడిండిమమ్ ,, | 63-00 |
| 27. వాస్తుదుందిభి ,, | 120-00 |
| 28. విశ్వకర్మవాస్తుప్రకాశిక (కేస్‌బైండ్) | 250-00 |
| 29. కృష్ణవాస్తుశాస్త్రము | 63-00 |
| 30. జలవాస్తు,శల్యవాస్తు (దంతూరిపండరీనాథ్) | 99-00 |
| 31. మయవాస్తు (గోరసవీరభద్రాచార్య) | 120-00 |
| 32. వాస్తు జ్యోతి | 63-00 |
| 33. మన ఇల్లు-మనవాస్తు | 99-00 |
| 34. వాస్తవ వాస్తుపూజావిధానము | 108-00 |
| 35. వాస్తు దర్పణం | 120-00 |



# మంత్రశాస్త్రాలు



| | |
|---|---|
| 1. మంత్రసాధన | 63-00 |
| 2. తంత్రజాలం | 63-00 |
| 3. మంత్రశక్తి | 63-00 |
| 4. దత్తాత్రేయ తంత్రవిద్య | 63-00 |
| 5. దత్తాత్రేయ మూలికాతంత్రమ్ | 63-00 |
| 6. తాంత్రిక పంచాంగం | 63-00 |
| 7. యక్షిణీ తంత్రం | 63-00 |
| 8. మంత్రానుష్ఠాన చంద్రిక | 63-00 |
| 9. సర్వదేవతా మంత్రకవచములు | 63-00 |
| 10. మంత్రాక్షరాలరహస్యం (బీజాక్షరనిఘంటువు) | 63-00 |
| 11. సర్వదేవతా మంత్రరత్నావళి | 63-00 |
| 12. సదాచార దీపిక | 63-00 |
| 13. యోగినీ-వామకేశ్వరతంత్రం | 63-00 |
| 14. ప్రపంచసారతంత్రం | 63-00 |
| 15. బదనిక తంత్రమ్ | 63-00 |
| 16. ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్ | 63-00 |
| 17. గుప్త సాధన తంత్రం | 63-00 |
| 18. గంధర్వ తంత్రమ్ | 63-00 |
| 19. సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి) | 63-00 |
| 20. యంత్ర మంత్ర తంత్ర | 63-00 |
| 21. పాశుపత తంత్రం | 99-00 |
| 22. పంచదశ మహాఖడ్గ తంత్రం | 99-00 |
| 23. రుద్రాష్టాధ్యాయః | 99-00 |
| 24. మంత్రసిద్ధి | 120-00 |
| 25. పరశురామతంత్రమ్ | 108-00 |
| 26. శ్రీలలితావిలోమ పంచదశీ | 108-00 |
| 27. శ్రీ గురు తంత్రం | 108-00 |
| 28. గాయత్రీ తంత్రమ్ | 108-00 |
| 29. మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు | 150-00 |
| 30. శ్రీ దుర్గ తంత్రమ్ | 200-00 |
| 31. మహామృత్యుంజయఅమృతపాశుపతమ్ | 200-00 |
| 32. సర్ప (నాగ)తంత్రం | 250-00 |
| 33. హవన తంత్రం | 250-00 |
| 34. షోడశనిత్యతంత్రం | 250-00 |
| 35. శాక్తేయతంత్రం | 250-00 |

| | |
|---|---|
| 36. రుద్రయామళతంత్రం | 250-00 |
| 37. లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్ | 250-00 |
| 38. హిరణ్యశూలినీ తంత్రమ్ | 250-00 |
| 39. మాయాప్రత్యంగిరా తంత్రమ్ | 250-00 |
| 40. శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్ | 250-00 |
| 41. స్వర్ణాకర్షణభైరవతంత్రం | 250-00 |
| 42. కాశీవిశాలాక్షి తంత్రం | 250-00 |
| 43. శాంతితంత్రమ్ | 250-00 |
| 44. యంత్రసిద్ధి | 360-00 |
| 45. శ్రీ లక్ష్మీ తంత్రమ్ | 360-00 |
| 46. మంత్రమహోదధి (స్త్రీదేవతాకల్పమ్) | 360-00 |
| 47. మంత్రమహోదధి (పురుషదేవతాకల్పమ్) | 360-00 |
| 48. మంత్రశాస్త్రం (గ్రంథము) | 360-00 |
| 49. ప్రత్యంగిరాకృత్యాతంత్రం | 360-00 |
| 50. కామధేనువు తంత్రం | 360-00 |
| 51. శూలినీదుర్గాతంత్రం | 360-00 |
| 52. శ్రీవిద్య రహస్యం | 290-00 |
| 53. కులార్ణవ తంత్రమ్ | 150-00 |
| 54. ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం (ఒరిజనల్) | 390-00 |
| 55. సిద్ధమూలిక రహస్యం (మంత్ర,యంత్రసహితం) | 63-00 |



## గ్రంథాలు - ఆరాధనలు

| | |
|---|---|
| 1. భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం | 54-00 |
| 2. భగవద్గీత (వచనం) | 99-00 |
| 3. భగవద్గీత శ్లోకతాత్పర్యం-కేసుబైండింగ్ | 72-00 |
| 2. గణేశ ఆరాధన 1 | 99-00 |
| 3. గణేశోపాసన 2 | 99-00 |
| 4. నవగ్రహవైభవం | 99-00 |
| 5. నవగ్రహ రెమెడీస్ | 99-00 |
| 6. నవగ్రహ వేదం | 99-00 |
| 7. శనిగ్రహారాధన | 99-00 |
| 8. ఆదిత్యారాధన | 99-00 |
| 9. సుబ్రహ్మణ్యారాధన | 99-00 |
| 10. శ్రీ శివ ఆరాధన | 99-00 |
| 11. లక్ష్మీఆరాధన | 99-00 |
| 12. హనుమదారాధన | 99-00 |
| 13. లలితారాధన | 99-00 |

| | | |
|---|---|---|
| 14. | శ్రీ చక్రారాధన | 99-00 |
| 15. | గాయత్రీ ఆరాధన | 99-00 |
| 16. | వీరభద్రారాధన | 99-00 |
| 17. | కుజగ్రహారాధన | 99-00 |
| 18. | భైరవారాధన | 99-00 |
| 19. | దైవారాధన | 99-00 |
| 20. | గీతారాధన (భగవద్గీత శ్లోకతాత్పర్యసహిత) | 99-00 |
| 21. | శ్రీవేంకటేశ్వరాధన | 99-00 |
| 22. | హయగ్రీవారాధన | 99-00 |
| 23. | లక్ష్మీనరసింహారాధన | 99-00 |
| 24. | శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం | 99-00 |
| 25. | దేవీ లీలామృతం | 99-00 |
| 26. | పురాణపండ సుందరకాండ వచనం | 99-00 |
| 27. | పురాణపండ రామాయణం | 99-00 |
| 28. | పురాణపండ భారతం | 99-00 |
| 29. | పురాణపండ భాగవతం | 99-00 |
| 30. | (సూరి) వాల్మీకి రామాయణం | 99-00 |
| 31. | కాలసర్ప యోగం | 99-00 |
| 32. | నిత్య జీవితములో రుద్రాక్షలు | 99-00 |
| 33. | నిత్య జీవితములో నవరత్నాలు | 99-00 |
| 34. | వేదసూక్తములు | 99-00 |
| 35. | వేమన పద్యసారామృతం | 99-00 |
| 36. | పండగలు పర్వదినాలు | 99-00 |
| 37. | సూక్తిరత్నాలు | 99-00 |
| 38. | హనుమచ్చరిత్ర | 99-00 |
| 39. | నవగ్రహ దర్శనమ్ | 99-00 |
| 40. | నిత్యజీవితంలో నవగ్రహాలు | 99-00 |
| 41. | సాలగ్రామములు | 99-00 |
| 42. | గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ | 99-00 |
| 43. | శనిగ్రహరెమిడీస్ | 99-00 |
| 44. | జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని | 99-00 |
| 45. | వివాహజ్యోతిషమంజరి-మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి) | 99-00 |
| 46. | మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,, | 99-00 |
| 47. | మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్ ,, | 99-00 |
| 48. | న్యూమరాలజీ రెమిడీస్ | 99-00 |
| 49. | మూకపంచశతీ | 99-00 |
| 50. | శ్రీరామకర్ణామృతం | 99-00 |
| 51. | రహస్యకుక్కుటశాస్త్రం | 300-00 |
| 52. | ఉపాసన విధానం | 99-00 |
| 53. | పంచమవేదం మహాభారతం | 99-00 |

| | | |
|---|---|---|
| 54. దేవుళ్ళు డాట్ కామ్ | | 99-00 |
| 55. గణపతిభాష్యం | | 99-00 |
| 56. యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి | | 99-00 |
| 57. నవయోగులు | | 99-00 |
| 58. ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు | | 99-00 |
| 59. సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-(180అష్టోత్తరశతనామావళులతో) | | 99-00 |
| 60. సకలదేవతా అష్టోత్తరశతనామావళులు (కేస్‌బైండింగ్) | | 216-00 |
| 61. సకలదేవతా సహస్రనామములు | | 99-00 |
| 62. ఆధ్యాత్మిక సూక్తి నిధి | | 99-00 |
| 63. బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు | | 99-00 |
| 64. సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు | | 99-00 |
| 65. శ్రీ లక్ష్మీసన్నిధి | | 99-00 |
| 66. శ్రీలక్ష్మీగణపతి హోమకల్పం | | 99-00 |
| 67. మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి) | | 99-00 |
| 68. మ్యాజిక్‌గైడ్ | | 99-00 |
| 69. చదరంగం | | 99-00 |
| 70. పంచముఖ హనుమత్ వైభవం | | 63-00 |
| 71. గరుడపురాణం | | 40-00 |
| 72. మాఘపురాణం | | 36-00 |
| 73. శివపురాణం | | 36-00 |
| 74. వైశాఖపురాణం | | 36-00 |
| 75. కార్తీక పురాణం | | 36-00 |
| 76. కార్తీక పురాణం (చిన్నది) | | 25-00 |
| 77. సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ | | 63-00 |
| 78. పెద్దబాలశిక్ష | | 50-00 |
| 79. గాయత్రీ మహిమ | | 36-00 |
| 80. వృక్షదేవతలు | | 63-00 |
| 81. యాజుష స్మార్త సంస్కార చంద్రిక | | 200-00 |
| 82. సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్ | | 150-00 |
| 83. చతుర్వేదములు | | 120-00 |
| 84. నవగ్రహారాధన | | 120-00 |
| 85. తాళపత్ర సమాహార గోపురం | | 120-00 |
| 86. మనుధర్మ శాస్త్రం (వచనంలో...) (కేస్‌బైండు) | | 250-00 |
| 87. మానవధర్మములు | | 120-00 |
| 88. వేదమంత్ర సంహిత | | 120-00 |
| 89. సహస్రలింగార్చన | | 120-00 |
| 90. శ్రీ శివగీత | | 120-00 |
| 91. ద్వాదశఉపనిషత్తులు | | 120-00 |
| 92. పురాణపండవారి సౌందర్యలహరి | (కేస్‌బైండ్) | 250-00 |
| (శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో) | సాదా | 120-00 |
| 93. బృహత్ శివ స్తోత్ర రత్నాకరము | | 200-00 |
| 94. బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము | | 200-00 |
| 95. బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము | | 200-00 |

| | |
|---|---|
| 96. కేదారనాథ్ బదరీనాథ్ యాత్రాగైడు | 63-00 |
| 97. దక్షిణావృత శంఖములు | 63-00 |
| 98. 108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని | 36-00 |
| 99. ధర్మసింధువు(కేస్‌బైండింగ్) | 270-00 |
| 100. భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని | 99-00 |
| 101. చిలుకూరి బాలాజీచరిత్ర | 36-00 |
| 102. భగవత్‌స్తుతి | 63-00 |
| 103. సూర్యోపాసన | 36-00 |
| 104. కాశీఖండం | 250-00 |
| 105. దేవీభాగవతం | 360-00 |
| 106. శ్రీ ఆంజనేయం | 216-00 |
| 107. ధర్మసందేహాలు | 216-00 |
| 108. ఆధ్యాత్మిక దైవిక వస్తువులు | 250-00 |
| 109. రామాయణం | 600-00 |
| 110. పోతన భాగవతం | 900-00 |
| 111. శివమంత్రములు | 63-00 |



# వైద్య గ్రంథాలు

| | |
|---|---|
| 1. ఆహారం ఆరోగ్యం | 36-00 |
| 2. మూలికావైద్య చిట్కాలు | 36-00 |
| 3. ఆయుర్వేద వైద్య చిట్కాలు | 30-00 |
| 4. గృహవైద్య రహస్యాలు | 36-00 |
| 5. గృహవైద్యసారం | 36-00 |
| 6. హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స) | 63-00 |
| 7. ప్రకృతివైద్యం | 36-00 |
| 8. ఆహారం-వైద్యం | 99-00 |
| 9. సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం | 99-00 |
| 10. ఆయుర్వేదమ్ | 36-00 |
| 11. ఆయుర్వేద మూలికావైద్యదీపిక | 99-00 |
| 12. దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు (వాడకం - ఉపయోగాలు) | 99-00 |
| 13. ఏకమూలికావైద్యం | 99-00 |
| 14. అష్టాంగ హృదయం (4భాగాలు) | 1200-00 |
| 15. రహస్యసిద్ధయోగవైద్యసారమ్ | 99-00 |
| 16. ప్రాథమిక హోమియోవైద్యం | 99-00 |
| 17. ఒబెసిటీ | 99-00 |
| 18. హెల్త్‌గైడ్ | 99-00 |
| 19. ఆయుర్వేదం-జీవనవేదం | 99-00 |
| 20. ఫుడ్‌థెరపి | 63-00 |

| | | |
|---|---|---|
| 21. | న్యాచురల్‌థెరపి | 99-00 |
| 22. | సంపూర్ణఆరోగ్యానికి 20ని॥ | 63-00 |
| 23. | కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే... | 99-00 |
| 24. | యోగామంత్ర | 63-00 |
| 25. | యోగా మండే టు సండే | 63-00 |
| 26. | హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే | 99-00 |
| 27. | హెల్త్‌ఫైల్ | 108-00 |
| 28. | వస్తుగుణపాఠం | 250-00 |
| 29. | రసాయన వాజీకరణ తంత్రం | 150-00 |
| 30. | వస్తుగుణ మకరందం | 400-00 |
| 31. | నాటువైద్యం -(కేస్‌బైండ్) | 360-00 |
| 32. | నాటువైద్యం (చిన్నది) | 99-00 |
| 33. | ప్రాణాయామము-యోగ | 63-00 |



## అయ్యప్ప - భవానీ రకాలు

| | | |
|---|---|---|
| 1. | శ్రీ అయ్యప్ప లీలామృతం | 30-00 |
| 2. | శ్రీ అయ్యప్ప భజనపాటలు | 63-00 |
| 3. | శ్రీ అయ్యప్ప పూజాకల్పం | 20-00 |
| 4. | శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు | 20-00 |
| 5. | హారతిగైకొనుమా | 40-00 |
| 6. | శ్రీ అయ్యప్ప దీక్ష F | 10-00 |
| 7. | శ్రీ అయ్యప్ప భజనమాల F | 10-00 |
| 8. | శ్రీ అయ్యప్ప నిత్యపూజ P | 10-00 |
| 9. | శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P | 10-00 |
| 10. | భవానీదీక్ష (శ్రీ భవానీ లీలామృతం) | 36-00 |
| 11. | దేవీలీలామృతం | 99-00 |
| 12. | శ్రీ దేవీ పూజాకల్పం | 20-00 |
| 13. | దేవీ భక్తిగీతాలు | 20-00 |
| 14. | భవానీదీక్ష P | 10-00 |
| 15. | దేవీ భక్తిమాల F | 10-00 |
| 16. | శ్రీ అయ్యప్ప భజనావళి | 120-00 |
| 17. | అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో) | 24-00 |



# భజనలు - కీర్తనలు

| | | |
|---|---|---|
| 1. | అన్నమయ్య కీర్తనలు | 20-00 |
| 2. | శ్రీరామదాసు కీర్తనలు | 20-00 |
| 3. | సర్వదేవతా మంగళహారతులు | 20-00 |
| 4. | వసుంధర మంగళ హారతులు | 25-00 |
| 5. | సౌభాగ్య దేవతా మంగళహారతులు | 36-00 |
| 6. | సర్వదేవతా భజనలు | 36-00 |
| 7. | చిట్టి పొట్టి పాటలు | 10-00 |
| 8. | జాతీయ గీతాలు | 10-00 |
| 9. | దేశభక్తి గీతాలు | 36-00 |
| 10. | పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు | 36-00 |
| 11. | గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు | 36-00 |
| 12. | అన్నమయ్య సంకీర్తనలు | 99-00 |
| 13. | పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు | 36-00 |
| 14. | భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్) | 36-00 |
| 15. | సర్వదేవతాభక్తిమణిమాల | 36-00 |
| 16. | బతుకమ్మ ఉయ్యాల పాటలు | 36-00 |
| 17. | అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు) | 270-00 |



# హిట్ సాంగ్స్



| | | |
|---|---|---|
| 1. | ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత | 36-00 |
| 2. | ఎస్.పి.బాలు భక్తిగీతాలు | 36-00 |
| 3. | ఘంటసాల సుమధురగీతాలు | 99-00 |
| 4. | పి. సుశీల సుమధురగీతాలు | 99-00 |
| 5. | ఎస్.పి. బాలు సుమధురగీతాలు | 99-00 |
| 6. | ఎస్.జానకి సుమధురగీతాలు | 99-00 |
| 7. | వేటూరి సుందరరామమూర్తిహిట్స్ | 99-00 |
| 8. | సర్వదేవతా సినీభక్తిగీతాలు | 99-00 |



# స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

| | | |
|---|---|---|
| 1. | శ్రీకాంతామణి వంటలు (వెజ్) | 63-00 |
| 2. | శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్) | 63-00 |
| 3. | శాకాహార వంటలు | 30-00 |
| 4. | మాంసాహారవంటలు | 30-00 |
| 5. | చిట్టిచిట్కాలు | 30-00 |
| 6. | అందానికి చిట్కాలు | 30-00 |
| 7. | పిల్లల పేర్లు (పెద్దది) | 30-00 |
| 8. | పిల్లల పేర్లు (చిన్నది) | 10-00 |
| 9. | లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్ | 36-00 |
| 10. | లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్ | 36-00 |
| 11. | చిన్నారులకు చిరుతిళ్ళు | 30-00 |
| 12. | పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు | 30-00 |
| 13. | పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు | 30-00 |
| 14. | వేపుళ్ళు-ఇగుర్లు | 30-00 |
| 15. | బ్రేక్‌ఫాస్ట్ వంటలు | 30-00 |
| 16. | పండుగలలో చేసుకొనే పిండివంటలు | 30-00 |
| 17. | మైక్రోవోవెన్ వంటలు | 99-00 |
| 18. | సర్వదేవతాభక్తిమాల | 36-00 |
| 19. | పిల్లలపేర్లు (బాబు) | 36-00 |
| 20. | పిల్లలపేర్లు (పాప) | 36-00 |
| 21. | మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్) | 36-00 |
| 22. | మోడ్రన్ పిల్లలపేర్లు | 99-00 |
| 23. | నోరూరించే నాన్‌వెజ్‌వంటలు | 99-00 |
| 24. | మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్) | 99-00 |

# వివిధ రకములు

| | |
|---|---|
| ఎందరోమహానుభావులు | 270-00 |
| యోగాసనాలు | 36-00 |
| సూర్యనమస్కారములు | 36-00 |
| పొడుపు కథలు (చిన్నవి) | 10-00 |

| | |
|---|---|
| హిందీ-తెలుగు-స్వబోధిని | 20-00 |
| ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని | 20-00 |
| జనరల్ నాలెడ్జ్ | 20-00 |
| నూరు ఎక్కాలు | 10-00 |
| 1-100 టేబుల్ బుక్ | 10-00 |
| 1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు) | 4-50 |
| శ్రీరామకోటి | 27-00 |
| శ్రీశివకోటి | 27-00 |
| మేజిక్ | 30-00 |
| అంకెలతో గారడీ | 30-00 |
| హృదయస్పందన (కవితలు) | 30-00 |
| వాత్స్యయన కామసూత్రాలు | 36-00 |
| ఎ.పి.టూరిస్ట్ గైడు | 36-00 |
| ఇంద్రజాల రహస్యాలు | 30-00 |
| మహేంద్రజాల రహస్యాలు | 30-00 |
| శరీరభాష (బాడీ లాంగ్వేజ్) | 99-00 |
| క్రియాయోగం | 36-00 |
| ఆనందంగా జీవిద్దాం | 99-00 |
| హరిశ్చంద్ర నాటకం | 50-00 |
| వాత్సాయనకామసూత్రాలు | 99-00 |
| పంచసాయకం | 99-00 |
| రతిరహస్యాలు | 99-00 |
| అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్) | 99-00 |
| శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్) | 99-00 |
| గాయత్రీవిజ్ఞాన్ | 99-00 |
| చింతామణి (నాటకం) | 50-00 |
| బాలనాగమ్మ | 50-00 |
| కాళహస్తి స్త్రీల వ్రతకథలు | 36-00 |
| కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి) | 50-00 |
| కాళహస్తి గోవింద నామాల భగవద్గీత | 36-00 |
| కాళహస్తి గృహవాస్తు చింతామణి | 99-00 |
| కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు) | 63-00 |
| రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు) | 90-00 |
| ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా | 10-00 |
| ఎం.ఎస్.ఆర్.సుందరకాండ | 80-00 |
| బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల) | 125-00 |
| శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం | 40-00 |
| కాశీరామేశ్వర మజిలీ కథలు | 63-00 |
| శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం) | 600-00 |

| | | |
|---|---|---|
| ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము-ఫలితజాతక సూత్రములు | | 595-00 |
| ముదుండి విశ్వనాథరాజుగారి గ్రంథములు | | |
| విశ్వకర్మ ప్రకాశము | | 80-00 |
| ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన | ,, | 250-00 |
| నారద సంహిత | ,, | 150-00 |
| వాస్తురాజవల్లభము-మూలానువాదము | ,, | 60-00 |
| మయమతము - వచనము | ,, | 80-00 |
| బృహత్సంహిత - వచనము | ,, | 160-00 |
| వాస్తువిజ్ఞానజ్యోతి | | ...... |
| పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య) | | .... |
| విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు | ,, | .... |
| వాస్తు విజ్ఞాన చంద్రిక | ,, | .... |
| మహాదశా పారిజాతం | ,, | .... |
| వాస్తు నారాయణీయం | ,, | 120-00 |
| యోగావళీఖండం | ,, | 120-00 |
| ముహూర్తసింధువు | | 150-00 |
| సర్వార్థచంద్రిక (4భాగాలు) | | 1208-00 |
| మీరే న్యూమరాలజిస్ట్ (దావూద్) | | 370-00 |
| నిర్ణయసింధు (2భాగాలు) | | 590-00 |
| సాయి... | ,, | 45-00 |
| శ్రీ దుర్గానందలహరి | ,, | 200-00 |
| ఆరతిసాయిబాబా | ,, | 11-00 |
| ప్రతిష్ఠకల్పః(సాగి నరసింహమూర్తి) | | 500-00 |
| తాజుద్దీన్‌బాబా సచ్చరిత్ర | | 100-00 |



## సుమారు 100 సం॥రాలు నాటి ప్రాచీన ప్రతులు (జిరాక్స్ ప్రింట్)

| | |
|---|---|
| శ్రీరామ మంత్రానుష్ఠానము | 300-00 |
| శ్రీరామనవరాత్రోత్సవకల్పః | 300-00 |
| సీతారామ కథా సుధ అయోధ్యకాండ | 200-00 |
| సీతారామ కథా సుధ బాలకాండ | 150-00 |
| అరణ్యకాండ | 100-00 |
| శ్రాద్ధము ఎందుకు పెట్టాలి ? షోడశ సంస్కారములు | 200-00 |
| స్మార్త కాపర్ది కారికలు | 200-00 |
| నపుంసక సంజీవనము, వైద్య శిరోమణి | 200-00 |
| విషవైద్య చింతామణి | 200-00 |
| హేమాద్రి సూరిణా ప్రాయశ్చిత్తాధ్యాయః | 300-00 |
| సర్వమూలికా గుణరత్నాకరం | 300-00 |
| ఆపస్థంబీయ ధర్మసూత్రాలు | 300-00 |
| సర్వశాంతి దర్పణం - అపర ప్రయోగ దర్పణం | 200-00 |

మావద్ద లభించు గ్రంథములు...మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమహేంద్రవరం.

| | |
|---|---|
| గణకరంజని | 200-00 |
| సంతాన దీపిక | 200-00 |
| తిథినిర్ణయ కాణ్డః | 250-00 |
| ముహూర్త దర్పణం | 200-00 |
| జ్యోతిష శాస్త్ర రత్నము (శ్రీపతిజాతక పద్ధతి) | 250-00 |
| లఘుతాచకము | 200-00 |
| శ్రీ వైఖనస పైతృమేదిక ప్రయోగః | 300-00 |
| స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం) | 400-00 |
| జాతకామృతతసారం | 300-00 |
| జాతక బోధిని | 300-00 |
| సంగీత విద్యాదర్పణం | 300-00 |
| సంగీత సర్వార్థసారసంగ్రహం | 300-00 |
| ముహూర్త మార్తాండం(టీకతాత్పర్యం) | 450-00 |
| జాతకరహస్యం | 200-00 |
| రాజమార్తాండం | 200-00 |
| ఆయుర్దాయదీపిక | 200-00 |
| వైద్యామృతం | 200-00 |
| అనుపానమంజరీ | 200-00 |
| నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః | 200-00 |
| చికిత్సరత్నము | 200-00 |
| స్వరచింతామణి | 200-00 |
| ద్వాదశలోహ భస్మవిధానం | 200-00 |
| దైవజ్ఞయశో విభూషణం | 200-00 |
| అనుపాన రత్నకరము | 200-00 |
| కాలామృతము | 250-00 |
| దైవజ్ఞకర్ణామృతము | 300-00 |
| రసేంద్ర చింతామణి | 300-00 |
| రసరత్న సముచ్చయం | 300-00 |
| వస్తుగుణరత్నాకరము | 300-00 |
| హోరానుభవదర్పణము | 360-00 |
| విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము | 250-00 |
| స్త్రీజన కల్పవల్లి | 450-00 |
| సంగీత సర్వార్థ సంగ్రహం | 300-00 |
| సంగీత సుధాసంగ్రహము | 250-00 |
| అర్క ప్రకాశము | 200-00 |
| సంగీత మార్తాండము | 200-00 |
| సంగీత ప్రథమబోధిని | 200-00 |
| వైద్యకల్పతరువు | 200-00 |
| రసప్రదీపిక | 250-00 |
| గణకానందము | 250-00 |

## మావద్ద లభించు గ్రంథములు...మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమహేంద్రవరం.

| | |
|---|---|
| శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో | 200-00 |
| నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం | 200-00 |
| శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక | 360-00 |
| సంగీతమార్తాండము | 250-00 |
| సారావళి | 360-00 |
| భేషజకల్పము | 200-00 |
| గురుశిష్య ఆయుర్వేద వైద్యచింతామణి | 360-00 |
| జాతకమణి | 200-00 |
| సర్వశకున ప్రకాశిక | 200-00 |
| యాజుష ప్రయోగ చంద్రిక | 250-00 |
| శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ | 300-00 |
| వసంతరాజ శకునము | 250-00 |
| తొట్టి వైద్యం | 450-00 |
| జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం) | 300-00 |
| సహస్ర యోగప్రకాశిక | 300-00 |
| శ్రీవిద్యారహస్యం | 290-00 |
| మహర్షుల చరిత్ర 1,3 300+300 | |
| వేంకట సోమయాజీయం అను ధర్మశాస్త్రకాండము | 250-00 |
| శ్రీఆంజనేయం | 216-00 |
| రాశితుల్యావత్సర ఫలితం | 200-00 |
| నాడి జ్యోతిష విశ్లేషణ | 400-00 |
| రహస్యకుక్కుటశస్త్రం | 300-00 |
| స్త్రీ ధర్మరత్న బాండాగారము | 200-00 |
| శైవోత్సవరత్నాకరం | 300-00 |
| యాజుషప్రయోగ చిన్తామణి | 300-00 |
| సుస్వర ఋగ్వేద ప్రయోగదర్శిని | 300-00 |
| ఆయుర్వేద వైద్య సంగ్రహం | 300-00 |
| వశిష్ఠ సంహిత | 360-00 |
| హోమియోపతి గృహవైద్యం | 200-00 |
| వ్రతచూడామణి | 300-00 |
| వైశ్యధర్మప్రకాశిక | 300-00 |
| ఆలయ నిత్యార్చన పద్ధతి | 200-00 |
| స్మృతిముక్తాఫలం | 300-00 |
| ఆపస్తంబయల్లాజీయమ్ | 300-00 |
| జ్యోతిషశాస్త్రసంగ్రహము | 200-00 |
| కర్మవిపాకాఖ్యయం | 360-00 |
| ముహుర్త రత్నావళి | 250-00 |
| సుదివిలోచనం | 300-00 |
| ఉత్తర కాలామృతం | 200-00 |
| సర్వవిషయ సర్వస్వసంగ్రహం | 200-00 |

అరుదైన పాత పంచాంగములు, వ్రతకథలు,
పురాణములు,ఆరాధన గ్రంథములు,
సుప్రభాతములు,మహాత్మ్యములు, సహస్రనామములు,
పూజావిధానములు, స్తోత్రాలు, ప్రామాణిక గ్రంథములు,
కథలు, జ్యోతిష, వాస్తు, వైద్య, మంత్ర-శాస్త్రాది ఆధ్యాత్మిక
గ్రంథములకు

మోహన్ పబ్లికేషన్స్
ఆధ్యాత్మిక గ్రంథనిలయం
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదుట,
రాజమహేంద్రవరం.

www.mohanpublications.com

From : ☎ : 0883-246 25 65

MOHAN PUBLICATIONS
Fort Gate, Opp : Ajanta Hotel
Rajahmundry-533 101 (a.p.)

mohan
PUBLICATIONS
ఆధ్యాత్మిక గ్రంథనిలయం

ఉచిత Pdf బుక్స్ కై : - www.granthanidhi.blogspot.in

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద,
మంత్ర-శాస్త్రాది అనేక విషయాలు
తెలుసుకోండి... ఫేస్‌బుక్
MOHAN PUBLICATIONS
పేజ్ లైక్ చేయండి.

grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com

Kinige.com
మా ఇ-బుక్స్ కినిగె ద్వారా కొనుగోలు
చేసుకొనవచ్చును.

dailyhunt
మా ఇ-బుక్స్ డైలీహంట్ ద్వారా
అత్యధిక డిస్కౌంట్ ఆఫర్‌లో లభించును.